TIGHT BINDING BOOK

brown book

UNIVERSAL
LIBRARY
OU_206120
UNIVERSAL
LIBRARY

OUP--730--28-4-81--10,000.

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 349.547 M 94S Accession No. T 3605

Author

Title

This book should be returned on or before the date last marked below

శ్రీ మహాగణపతయే నమః

శ్రీ శివపురాణము

శ్రీ ముదిగొండ వాగవీరేశ్వరకవి

[illegible]

[illegible]

[illegible]

సర్వస్వామ్యసంరక్షితము | 1947 | వెల రు. 00 లు

క. శంకరునిఁ గాంకరినిఁ
గాంకరినిఁ విఘ్ననాథు ♦ మైలాదిని ని
శ్శంకఁ గొలిచిన వారికి
సంకటములు సురుఁగు సకల ♦ సౌఖ్యము లమరుఁ.

శ్రీః

పీఠిక

ఈశివపురాణ మష్టాదశపురాణములలో నొకటి. దీని యాంధ్రీకర్త బ్రహ్మశ్రీ ముదిగొండ నాగభీరయ్య శాస్త్రి గారు. ఎన్నాళ్లకో మహాగ్రంథము తెలుగులోని కనునదింపఁబడుట భాషాసరస్వతి యదృష్టము. అదృష్ట మేలనగా నొకగ్రంథము నుంచికవిచేతిలోఁ బడుట పుణ్యవిశేషము. ఆకాశిపోకాళికవి కావ్యమును బాడుచేసి సమర్థుఁడు మురల ముట్టుగొనుటకుఁగూడ నొంటనున్నది చేయును. మొదటనీకవియొక్క మహాప్రతిభావిశేషము, వైదుష్యము, రచనలోని నేర్పు, అనంతమార్గముల విహరించగలయాయనపద్యరచన, పూర్వకవులయందలిగౌరవాదరము, వివుర్శనీయములు. వీనిలోఁ గొన్నిటిని స్థాలీపులాకన్యాయముగ నెత్తి చూపి తరువాత పురాణమును గుఱించి ముచ్చటించెదను. ఒకగ్రంథ మొకకవిచాయటకధికారము కావలయును. ఆ యధికార మీయనయొద్ద నెంతవఱకున్నది? అందులోనియ్యదిమహాగ్రంథము. అనంతమైన శక్తికలవాఁడు గాని యిట్టి గ్రంథము వ్రాయటకుఁ దలపెట్టఁడు. పుట కిఱువదియెనిమిది పంక్తుల చొప్పున నిది నేఁబదువందల యెనుబది పుటల గ్రంథము. సుమారాలు వేల పద్యములు.

అప్పకవి సత్కవియొక్క లక్షణము చెప్పుటలోఁ బూర్వకవీశ్వరవాక్ప్రయోగ దక్షతగూడ నొకటిగాఁ జెప్పెను. ఈకవికి శ్రీనాథుఁడు, పోతన్న, తిక్కన్న, చేమకూరి వేంకటకవి ప్రధానముగా నభిమాన పాత్రములు. వీరిలోఁ బోతన్నగారియం దీకవికిఁగల భక్తికిఁ బరిమితి లేదు. ఎన్నిచోట్లనైనఁబోతన్నగారి పద్యములు పుణికి పుచ్చుకొనును. దీని కచ్చముగాఁ బోతన్నగారియందలి భక్తియే కారణము కాకపోవచ్చును. విష్ణుపారమ్యమును బోధించు పురాణము భాగవతము. ఈపురాణము శివపారమ్యమును బోధించునది. భాగవతములో సర్వదా విష్ణుదేవునకుఁ బరమాత్కృష్టత్వము చెప్పఁబడును. ఇచట శివునకుఁ జెప్పఁబడును. రెండును భక్తిమతములే రెండును మతిల నైదికస్మృతులే. ఈగ్రంథముఁకు మాస్యము మిక్కిలి యున్నది. అందుచేత నీకవి భాగవతమునకంటె జాలజోల్లి రచన చేయుట వస్తుస్థిర్ణయమును బాటించుట యేమో! భక్తిని బోతన్నగారిల్లు చెప్పిరి.

మ. తనుహృద్భాషల సఖ్యముక్, శ్రవణముక్, దాసత్వముక్, వందనా
ర్చనముల్, సేవయు, నాత్మలోనెఱుకయుక్, సంకీర్తనల్, చింతనం

ఱును, సీతొమ్మిది భక్తిమార్గముల సర్వాత్మక హరి న్నమ్మి స
జ్జనుఁడై యుండుట భద్ర మంచుఁ దలఁతుక సత్యంబు దైత్యోత్తమా!
(భాగవతము)

గీ. శ్రవణమును గీర్తనంబునుస్మరణసేవ,నములునుదాస్యమునునర్చనయునువంది
నమును,సఖ్యంబు.సాత్మార్పణమును నవవిధాంగములుండితనర్చుభక్తి.
[శివపురాణము 94 పేజీ]

ఇది సామాన్యము.

సీ. శీతాంశుధరు నెంచు చిత్తంబుచిత్తంబు । భవుసమర్చన చేయు పాణిపాణి.
... ...

సీ. పరమశివార్చనాపదవి నొందఁగలేని । యిక్కఁగా దది పాఁపడొక్కఁగాని
... ... (శి. పు. 214, 215 పే.)

ఈ పద్యములు పూర్తిగా ప్రహ్లాదచరిత్రలోనివి. పార్వతీదేవి సరిగా రుక్మిణీదేవి వలెనే మాటాడును.

కం. పంచాననధన మగు నక । గొంచక యొండెవఁడు పెండ్లిగొనఁగలఁ డంబా!
పంచాననధనము నిలక । వంచకమతి యొక్కనక్క వడయునె యెందుక.
(శి. పు. 274 పే.)

ఉ. శ్రీయుతమూర్తి! యోపురుషసింహమ! సింహముపాలిపొమ్ము గో
మాయువు కోరినట్లు మదమత్తుఁడు చైద్యుఁడు... (భాగవతము.)

క. భూషణములు శ్రుతులకు పరి । పోషణములు దృఢవికాసభోగాగతి కా
శ్లేషణములు సుఖసిద్ధికి । తోషణములు మదికి నీమృదులభాషణముల్.
(శి. పు. 310 పే.)

మ. పొలఁతుల్ మాయలమారు లెంతెయును నప్పుల్లబోఁడు లున్నట్టిచో
నెలమిక జేరఁగరాదు బ్రహ్మసయినన్ హేలావిశేషంబునన్
కలఁతింబుచ్చి యలంత్రు గిత్తవలె లోగఁజేతు రివ్వారియ
త్తలపుల్ క్రూరము లుల్లముల్ విసము సిద్ధాత్మీణ్యలీనాతుకా. (శి పు.226 పే.)

మ. తలఁపుల్ చిచ్చులు మాట లుజ్జ్వలసుధాధారల్ ప్రియుండైన పూ
విలుతుఁ మెచ్చుర యన్నబి వలతురే విశ్వాసముక లేదు క్రూ

రలు తోడుక్ బతినైన చంపుదు రధర్మల్ నిర్దయుల్ చంచలల్
వెలయాం డ్రెక్కడ! వారివేడబము లావేదాంతసూక్తంబులా!

(భాగ. స్కం. 9)

ఈరచనలోని సామ్యము చూచునది. మతీరు శ్రీనాథుని పోకడలు.

సీ. పరుగిడు నేపేటి పడుపురివిధుజాడ । కృష్ణవేణి సరోజకిసలపాణి (శి.పు. 529 పే.)
సీ. ప్రవహించు నేపేటిపిశ్చిమప్రాకార। మొరసి గంగమ్మనాగరముమొమ్మ(కా.ఖం.)
క. కిగ్గాడి ద్రైత్యుఁ డీఁతం । డెగ్గనకయె..... (శి. పు. 452 పే.)

ఈ కిగ్గాడినేబ్దము పింగళి సూరన్నగారిది.

మఱి తిక్కన్నగారి పోకడ:—

చ. అలతులఁబోదురే గురుఁడు నభ్రిభునీతెనుజుండు చిప్పిలో
నలిగిన పిరినోర్వఁగల యూజసికుం డెవఁ డల్లకర్ణుఁడుఁ
బలియుఁడు ద్రోణజుండు పరిపంథివిదారణధీరుఁ డట్టివా
రల గెలుపొందువారలె పురద్విషుసాయము లేక పాండవుల్! (శి.పు.513పే.)

ఈకవి యెన్ని మార్గములనైన పోఁగలఁడు. ప్రౌఢమార్గమునసంచరింపఁగలఁడు అని కొన్ని తెక్కువ రచనలనంక పోడని లేదు. అల్పములైన యుమకములు, శ్లేషల యందు గూడ తన మనస్సును జొప్పించును ఈ చేమకూరి వెంకన్న ననుసరించిన యమకములు చూడుడు,

క. గంగావతరణమునకే, గంగాఁ దగ వెవరు కొంత కాలం బిటు లా
గంగావలె తోఁడుపడ,గంగా శిక్షించునాజ్ఞ గడచినవారిక్. [శి.పు.164]

క. లేమావివిరులతూపుల, లేమా! మన మెదిరి గెలువలే మా స్థిబడిక్
లేమామరునేలఁగ నా, లేమాకులజోంపములఁ గలియుఁ గన్గొనుమా !

(శి. పు. 360 పే.)

క. గంగా! మాకలుషము లడఁ,గంగా పొనరింపు మమ్మ! కారుణ్యమెసం
గంగా నీసరిధునికలు, గంగా వీని మెందునిజము కంజాతముఖీ!

(శి పు. 674 పే.)

మతి శ్లేష :—

గీ. చక్రదుఃఖావహుండైన సత్సమగ్ర, వసువును హరించినను ఘనునితఁ జెంది
ననుగ నింయోదిరివరియించెనుగలామ. కాముకులుగాంతు రేఁబంధుఁగల్మిమూఁ.

(శి పు. 344 పే.)

ఈ చూపించిన యుదాహరణలవలనయీకవి యెంతమందికవుల ననుకరించినను నీయన యభినివేశము పోతన్నగారియందె యెక్కువ. చివరకు దన వంశవర్ణనము చేయుచు,

సీ. ఎవ్వానిశుభనామ మేప్రొద్దు నుడివిన, జనులకు పాపసంచయముతొలఁగు.

(శి. పు. 6 పే.)

ఈరీతిగా నెన్ని యేనియుఁ జూపించరచ్చును. ఇది పూర్వకవుల వాక్ప్రయోగ దక్షత. ఈసుహాపురాణమునందున్న గుణములన్నియు చిట్టాగా వ్రాసిచూపించను గాని యొక్కొక్కగుణమున కొకటిరెండుదాహరణములుగా చూపింతును.

శబ్దప్రయోగౌచిత్యము :

గీ. ఎంతయేనియు శుశ్రూష హెచ్చుచుండె. చెప్పుమిప్పుడు కృపతోడ శివునితత్త్వము

... ... (శి. పు. 9 పే)

ఇఁగలి శుశ్రూషాశబ్దము వ్యుత్పత్త్యర్థములో నెంత యందముగా నున్నది!

గీ. చారుకస్తూరికాగరుచందనాను, లేపనసుగంధబంధురాటోపమెసఁగు

వాఁడురుచిరతరామూల్యనవ్యయుగ్మ, కలితుఁడగువాఁడుశంభుండు కాంచఁబడియె

(శి. పు. 278 పే)

ఇందు 'కాంచఁబడియె' నన్న ప్రయోగము మిక్కిలి యుచితముగా నున్నది. దీని యౌచిత్యము కథలో నున్నది. మేనక తన కూఁతును పార్వతిని శివున కీయ నన్నది; అతఁడు పిచ్చిబికారి యని. చివరకు విష్ణువు పోయి శివునిఁ బ్రార్థించి ప్రసన్ననిఁ జేసుకొనెను. అప్పుడు మేనక వచ్చి చూచెను. ఇంత యందగాఁడైన శివుఁ డాపెచేఁ జూడఁబడెను. ఇందు శివునియొక్క పరమేశ్వరత్వము వ్యంగ్యమగుచున్నది.

కవి పూర్వకవుల నింత యనుసరించుటచేత నాయన కొక స్వతస్సిద్ధమైన రచన లేదనికాదు. ఎచ్చటెచ్చటనో వారియందలి గౌరవముచేఁ బూర్వకవుల ననుసరించుటేగాని, కవి సహజముగాఁ దన ప్రత్యేకమైన పలుకుబడికలవాఁడు. ఈపలుకుబడి గ్రంథమందంతటను గలదు. సమర్థులైన సర్వకవులకుఁ బ్రవాహముగా తాము చేయు రచనయొక్క సాంతత్యమునొక్క సామాన్యదశ సర్వత్ర కనుపట్టుచుండఁగా నొక్కొక్కచోట నా సాంతత్యములోనుండి కొన్నివిశేషములు పర్వతమునందు

శృంగములవలె భాసించుచుండును. ఇట్టి ఘట్టములవలన పోతి మహాకవిరచనయు నాక గౌరవాధిక్యము సంపాదించుకొనును. అట్టి ఘట్టములు కొన్ని చూపించెదను.

శా. ఏనక బుత్తిక! శైవతత్వమును విశ్వాద్యుండు పద్మోక్షణుం

డేనుక నిక్క మెఱుంగఁ జాల మిఁక నెట్లే నర్కునిఁ దీవమ

ట్లేనిస్పట్ట నెఱుంగఁ జెప్పెదను విన్మీ! నాదు వైదుష్యవి

జ్ఞానశ్రీపరిమాణ మెంతపఱ కొజ్జంజేసి రంజించునో! (శి. పు. 20 పే)

పద్యరచన స్వతంత్రమైన పలుకుబడిలోనుండి ఘట్టినది. "ఒజ్జం జేసి రంజించునో" యన్నమాట పలుకుబడిలోని ప్రౌఢి కుదాహరణము.

ఉ. కోరము నీదు వాంఛితము కోమలి! నే నొడగూర్తు సంచుద

వ్వారయ కేను బల్కి తి... [శి. పు. 174 పే]

దూర మాలోచింపక యనుటకు దవ్వారయ కనుటలోఁగొంత ప్రౌఢి కలదు.

శా. అవజ్ఞాంగుఁడు పద్మజుఁ గని మహాహార్షంబునఁ బ్రొక్కి నా

నావేదోక్తుల సన్నుతుల్ సలిపి వాఁడ్నాథా! మదీయాంగనా

భావారూఢునిఁ బుత్రు నిమ్ము..... [శి. పు. 174 పే.]

' మదీయాంగనాభావారూఢునిఁ బుత్త్రుని ' మ్మనుటలో భావగాంభీర్యమును జూడుఁడు!

లయగ్రాహి:

కొంద ఱలు కొంది భృతిఁ జెంది సురబృందముల

నుం దురమునం దెదిరి మ్రింది రిక కడంక [శి. పు. 36 పే]

ఇది తారకాసురకుమారుల యుద్ధము ఈయుద్ధభాగములో లయగ్రాహి యింత మహమ్మారముగా వ్రాయుట శైలిలో నాక మృదువైన పాక మేర్పడినవాఁడుగాని వ్రాయలేఁడు.

చికురముల వర్ణన: --

గీ. నమ్మికము లైన నీలరత్నమ్ములోఘ

నమ్ములో తుమ్మెదలొ చికురమ్ము లొక్కొ!

రత్నములు నమ్మక మైన వనుట యెంత చక్కనిమాట! అన్నిటికంటె సపూర్వ మైనశక్తి యిమిడింది పద్యములయందుఁ గన్పించుచున్నది. త్రిపురాసురులు చేసెడి దుండగములు దేవతలు బ్రహ్మతోఁ జెప్పుకొనుచుండిరి,

ఉ. పొద్దు కడుక్ వడిబుడమి బోర్లగిలుక్ బురము ల్గనంబడక్
హద్దును దప్పి తారలు హిమాంశుఁడు దాఁగుచు దిర్గుచుండు రే
సుద్దియు లేక బిక్కనడి చూచుచు నుండు జముండు మేటి యా
పద్దశఁ గడ్డుచుంటి మిది పద్మభవా! కనరాదె నీకిటుల్ .

చ. ఎపుడొ దివంబు పైఁబడి సురేశులతో నిసుముం బొనర్చు ర
ట్టడపుఁడను దేటి చూచి కడు నబ్బుర మొందుచు దిబ్బ సేతు మం
చపకృతు లాడి పోవుదురు హా! యిఁక నేమి యొనర్తు మిత్తరిక్
దెపదెపలాడు మామదుల! దీనతఁదీర్పు మనుగ్రహమ్మునన్॥

(శి.పు.402 పే)

ఈపద్యములలోని వర్ణన యేపూర్వకవులును జేసినది కాదు. మిన్నస్వర్గసంతియు బూడిద చేయుదుము, దిబ్బ జేయుదుము అనుట లో నున్న యౌచిత్యము చెప్పరాకుండ నున్నది. ఈమాటలయందు దా మాదులయొక్క మాత్సర్యము పరమరమ్యమైన వ్యంగ్యభూతి మైనది. ఇందు రసము చిప్పిలు చున్నది. మొదటిపద్యముమిక్కిలి చిత్రముగా నున్నది. ఈరచన మహాకవులు మాత్రమే చేయఁగలరు. సామాన్యులు చేయలేరు. ఇది యంతయు నీకవియొక్క స్వతంత్రావదూకత్వము .

లోకోక్తిసంగ్రహము : —

లోకోక్తిసంగ్రహమునం దీకవి యుండె వేసిన చేయి. లోకోక్తిసంగ్రహణము నందే కాదు, లోకసంగ్రహణమునందును గొప్ప ప్రతిభాశాలి కుబేరునిచరితలో గుణనిధి హద్దు మీరి ప్రవర్తించుచుండెను. ఈకథ కాశీఖండములో శ్రీనాథుఁడు గూడ వ్రాసెను. ఈరెండు రచనల పోలిక తర్వాత వ్రాసెదను. ఈగుణనిధి 'చూపుల గుట్టమువలె నతఁ డేపు మెయిన్ బెరుగుచుండె' నఁట! ఈ పురాణమున ఈ చూపుల గుట్టమునంటి లోకములోని వాడుకమాట లెన్ని కావలసిననన్ని యున్నవి. ఇంక లోకసంగ్రహణము చూడుఁడు. కుమారఖండములో రెల్లుతోటలోఁ బెరిగిన కుమారస్వామిని దీసికొని రమ్మనిశివుఁడు ప్రమథగణములతోనందీశ్వరునిబంపించెను వారు వచ్చుచుండఁగాఁ గృత్తికలు వచ్చి కొడుకుతోఁ జెప్పికొనిరి. కొడు కైన కార్తికేయుఁడు మీకు భయము లేదని చెప్పును. ఈఘట్టముమిక్కిలి రమ్యముగా నున్నది. అనఁగా,లోకసహజత్వము కొట్టవచ్చిన ట్లున్నది.

మతియు, విఘ్నేశ్వరసృష్టి, శివవినాయకులయుద్ధము, శివునకుఁ బార్వతీయందలి

ప్రేమ, మఱిలఁ దన పట్టుదల, వినాయకుని తల తెగిపోయినతరువాతపడ్డదుఃఖము, ఇవి యన్నియు లోకసంగ్రహణమునకుఁ బరమోదాహరణములు. ఈగ్రంథ మంతయు లోకానుభవము గల్గిన రచన గాని వెట్టిమొట్టిరచన కాదు.

ఆంధ్రభాషాపాటవము : ——

ఈకవి సంస్కృతాంధ్రశబ్దములు సహసమ్రులు లక్షలు తెలిసినవాఁడు. ఏయే కవులలోయెచ్చటెచ్చటో ప్రయోగించిన రమ్యములైన తెలుఁగు శబ్దముల నన్నిటిని దెచ్చి వాడుఁగ. అనేకరూపములు వాడును.మోసమునకు మోస యను రూప మున్నది. తిక్కన్నగారు వాడి,ఈకవియు దానిని వాడెను.

సంస్కృతము : ——

తెలుఁగుకవులు సంస్కృతసమాసములు గూర్చుటలో సులభార్థము సులభగ్రథనము చేయవచ్చును. అట్లుగాక , అర్థవత్తుగా, తార్కికసంబద్ధముగా సమాసగ్రథనము చేయుట యొక ప్రతిభాలక్షణము

ఉ. కన్నెను గాంచి యచ్చెరువుఁ గాంచి మునీంద్రుఁడు మన్మథాస్త్రసం
పన్నమనమ్ముతో నృపతివర్యున కిట్లనె .. (శి. పు. 13 పే)

ఇచటి "మన్మథాస్త్రసంపన్నమనమ్ము"అన్నసమాసము ఇందాకటి"మదీయాం గనాభావారూఢుని"అన్న సమాసము వంటిది. ఒక విలక్షణ మైన భావము గర్భమునందుఁ గల కూర్పు. ఇట్టి సమాసములు చేయుటకుఁగవికిఁ బ్రతిభకావలయును.

తెలుఁగులు : ———

క. గెల పండిన యనటుల జొబ్బిలు పానకములఁ దనర్చు విరివగు నెమ్మా
వులఁ బండ్ల మెక్కి యుక్కునఁ జెలఁగి వదరఁ జేసె రామచిల్కలదండుల్
[శి. పు. 73 పే]

సీ. సంజ కెంజాయల జానగు చందురు... (శి. పు. 90 పే)

సీ. ఎలమావులును, నిమ్మ, లీత, చిట్టీతలు... [శి. పు. 117 పే]

ఇట్లనేకపద్యములు అచ్చ తెనుఁగుతనమునే వెలయించు కొనుచుండును.

ఉ. .....భీతచిత్తులై

ఎప్పటి కప్పుడే గడప నెంతురు కాలము కంజసంభవా!

ఈరీతిగా లోకసంగ్రహణము, తెలుఁగుపలుకుబడి, తెలుఁగుమాటల సమృద్ధి కూలంకషముగా నున్న రచన యిది.

వేదపరమార్థత : —

ఈగ్రంథ మంతయు వైదికార్థములనే చెప్పను. కాని, యొకమహావిషయమును జెప్పఁదలఁచితిని. తారకుని చేత దెబ్బలు తిని కుమారస్వామి మూర్ఛ పోయెను.

గీ. స్కందుఁ డద్దాన మూర్ఛిల్లి క్షణములోన
ఋషిగణస్తోయమానుఁడై యెఱుక యొంది [శి.పు. 350 పే]

మూర్ఛపడిన స్వామి ఋషిస్తోత్రములచేత మేల్కొనె ననుట శివతత్త్వస్ఫూర్తి మద్వాక్యము.

శిల్పము : —

శిల్పమన్నశబ్దమున కర్థమిదమిత్థమని చెప్పుటకు వీలులేదు. లోకోత్తరసౌందర్య మెచ్చట పొడసూపునో యది శిల్ప మని చెప్పవచ్చును. కథను జెప్పుటలోఁ గ్రొత్త రకముగాఁ జెప్పుట గొప్ప శిల్ప మని నాయుద్దేశ్యము. ఆంధ్రవాఙ్మయములో కథా కథనరమ్యత పలుమంది పలురకములుగాఁ జూపించిరి. ఈ కవి కొన్ని చోట్ల కథను జెప్పుటలో రమ్యతనే చూపించెను.

చివరకు శివుఁడు పార్వతి నంగీకరించెను. దివ్యస్త్రీలు పరిహాసము చేసిరి. అంత నిందిర యిట్లనియె, సావిత్రియిట్లనియె, అదితియిట్లనియె, ఆ వెంటజాహ్నవియిట్లనియె, నిట్లు దేవతాస్త్రీ లందఱు తలాయొకమాట యనిరి. ఇవి చిన్న చిన్న వచనములు. వారందరన్నమాటలు పద్యములు. ఈ రచనవలన పెండ్లిసంబర మంతయు, పరిహాస మంతయు, పెండ్లికొడుకుతో ముత్తైదువలాడు ముచ్చటలే వ్యంగ్యభూతములై కథా ఘట్టము పరమసౌందర్య మనిపించుకొన్నది. వారిట్లనిరి; వీరిట్లనిరి, అని వచనములు వ్రాసి, యన్నమాటలు పద్యములుగా వ్రాయుట, పోతన్నగారి భాగవతములోని యొక రచనాపద్ధతి. ఈ రచనాపద్ధతిని ప్రస్తుతమున నీ సౌందర్యోత్పాదనకై విని యోగ పరచుట యీ కవియొక్క ప్రతిభ. ఘరల నీ రచనాపద్ధతినే శివుఁడు తన వీర్య మేమైనదని, వెదకుటలో జూపించెను. శ్వేతాదివాయుస్వర్ణదీపసుమత్యాదులు కుమారునికథఁ జెప్పుదురు. అచటఁగూడ నీ సౌందర్య మున్నది,

ధ్వనులు :—

ధ్వనియన్న శబ్దమే విచిత్రమైన యర్థముగలది. సుకవిరచనలో రస మెప్పుడును వ్యజ్యమాన మగుచునే యుండును. కాని యల్పాల్పధ్వనులు, ఎస్తుకృతవస్త్వాదులు, శబ్దగతాదులు ప్రత్యేకముగా నుండఁ గొందఱు పండితులు వానినే చూచి యదియే

ధ్వనిమద్రచనా కావ్య మనుకొందురు . శబ్దగతము లైన మఱికొన్ని వ్యంగ్యములు చూడుఁడు.

గీ. అరయ నాధారశూన్యమా నాకసంబు నందు తెక్కలు లేని నాడెంద మనెడు
పులు గెగురుచుండె నద్దాని భూరిదయను నరసి శోచనుగాత చంద్రార్ధమౌళి
(శి. పు. 211 పే)

ఈవాక్యము పార్వతి సప్తర్షులతో నన్నది. ఇది యలంకారకృతవస్తు ధ్వని.రూపకాలంకారముచేత జీవుఁడు, ఇది శైవము కనుక నీజీవుని రక్షించుపరమేశ్వరుఁడు వ్యంగ్యభూతు లగుచున్నారు.

కం. కందర్పారికిఁ గన్నియ,నుండానము జేయఁ బూనను జుడీ!ఋషిసం
క్రందనులు మీర లెఱుఁగని చందము లే దరసి చెపుడు చదువరెదియేనిక్.
(శి.పు. 240పే)

శివునకుఁ గూతు నీయ నన్న హిమవంతుఁడు చెప్పిన మాట లివి. 'పిల్లను నే నీయను' ఈవాక్యములోని రెండు నుకారములు ద్వితీయచరణములోయతిస్థానమం దుంచుటచేతఁ బ్రిధమనుకారముమీది సముచ్చయముచేత హిమవంతునియనిష్టము వసిష్ఠాదులయం దతనికిఁ గలగౌరవము వ్యజ్యమానము లగుచున్నవి. ఇది సముచ్చయగతమై ధ్వని భాసించుట.

కం. బాగుగ బాగుగ నడిగితి వోగుణనిధి! వామదేవ! యున్నతభావా!
(శి.పు. 697 పే)

వామదేవుఁడు కుమారస్వామినిఁ బ్రిణవార్థ ముపదేశింపుమనియడిగెను. ఆహా! ఎంత చక్కని ప్రశ్న యడిగినా డని కుమారుని యానందము. 'బాగుగ బాగుగ' నన్న వీప్సచేత నీయానందము ధ్వనిత మగుచున్నది.

ఇమిడిక : —

మ. హిమశైలేంద్రుఁడు మేనకక్ జనకరాజేంద్రుండు ధన్యక్ వణి
క్కుమనుండో వ్యమభానుఁ డంతిమను మెచ్చుల్ మీఱఁ బెండ్లాడ మీ
కుమయక్, సీతయు, రాధయక్ గ్రిమముగా నుత్పన్నలై శౌర్య, న
ర్యమవంశ్యుం డగు రాముఁ, గృష్ణుని వివాహం బాడువా రిమ్మహిక్.

పాకము : —

చ. అరుణమరీచి యంత నుదయాచలపీఠము నెక్కి పర్వత
స్ఫురదసమానమంజుతరపుంజములక్ వెలయించి యూర్ధ్వని

స్మరదమలాంశుజాలముల శైలవరోన్నతశృంగపల్లలాం
తరనళినాళీ గూఢ బృసదమ్మునఁ బూయఁగఁ జేసె వాసిగ.

ఆధునికత : —

ఈకవి భావముల యందును, శబ్దములు స్వీకరించుట యందును గూఢ జాల నాధునికుఁడు.

సీ. కాలపూరుషుఁడు రంగచ్చందర్యంత్రింబునుండి దార్చిన పగిపిండి యనఁగ
ఇది వెన్నెలవర్ణన.పిండిమరఁతోఁ బోలిక. ఇట్టిని చాల గలవు. నాగా. డచ్చీలు నాకరు, తంటా, డాబులు, ఇటువంటి శబ్దములు యథేచ్ఛముగా వాడును.

సహాయము, యథార్థము, అనుకూలము ఈశబ్దములు సాహాయ్యము, యాథార్థ్యము, అనుకూల్యము అన్నరూపములకు బదులు తెలుఁగుకవులు యథేచ్ఛముగా వాడిరి. ఈకవియు వాడెను. నన్నయ్యగారు "అనుకూలవతి"అనుశబ్దము వాడెను, ఒకాయన అనుకూల్యవతి యని యుండవలె ననె నఁట! అనుకూల్యవతి యన్నశబ్దమున కనుకూలవతి యున్న యర్థమే రాదేమో! లోకములో ననుకూలవనియనియే వాడెదరు. తెలుఁగుకవులది యిది యొక ప్రత్యేకసంప్రదాయము. వీరికి సర్వత్ర పాణినీయము పట్టదు. కొందఱు పూర్వాంధ్రకవుల సమాసములలో వ్యాణినీయము ప్రకారము విగ్రహము కుదురదు. ఈసంప్రదాయముయొక్క ప్రత్యేకత తెలియని వారికిఁ జాల తప్పులుగాఁ గన్పించును.

తల్తురు, సెల్వు ఈశబ్దములలోని యుల్లోపముగూడఁ జాలమందిచేసినదే.

నే నింతనఱ కచ్చముగా గుణములే చెప్పి యీకవినిబొగడుచున్నాననుకొందు రేమో! అందందుఁబొరపాట్లును గలవు."ప్రమాదో ధీమతా మపి." ఇంత గ్రంథము వ్రాసి, యిన్ని పొకడలు పోయి, యిన్నిశబ్దముల సుష్ఠుస్వరూపము తెలిసిన యీకవియొక్క గ్రంథములో స్ఖాలిత్యములు కనిపించినచో నవిప్రమాదపతితములనుకొనక తప్పదు. ఈకవియే,

శా. ఎందెందేనియు భ్రాంతిహేతుకముగా నేదేఁ దొసం గుండుటా
స్పం దద్జ్ఞేంద్రుల కేని యంతనె యెటుల్ పోనోపు సర్వంకషా
స్పందప్రోద్ధతభారతీవిచిరశుంభద్దుంభసంరంభముల్

అని వ్రాసెను. అట్టిభ్రాంతిమూలకములు నాకుఁదోచినవి కొన్ని వ్రాయుదును. ఈ శబ్దస్వరూపనిర్ణయమున నాకే భయము. పరునిది భ్రాంతియనుకొన్నవానిదే భ్రాంతి కావచ్చును.

*1 గోత్రగ్రామణీట్ప్రతి — గ్రామణీ + ఈట్ – ఈరెండును శ్రేష్ఠవాచకములే.

2 సఖురాండు? — ఈరూపము చేయవచ్చునో చేయకూడదో తెలియదు.

3 బాలుఁడ నేన చాలు వేల్మిడిఁ గనుగొంచుముండుఁడు — బాలుఁడ నేన చాలుదుఁ - అనవలయునేమో.

4 నాతో వాదాయను — ఈత్వలీయూవిధక్తిప్రత్యయముకు హ్రస్వము రాదు.

5 నాదు గుణములందుఁ బ్రాముఖ్యతం జెంది — తెద్దిగెమ్మాఁదఁ దద్ధితఁ చేయఁ గూడదు.

ఈ చూపించినవాని స్వరూపమువలననే యివి ప్రమాదపతితములని తెలియ గలవు, ఇంత గ్రంథము వ్రాసికొనుచుఁ బోవునపుడు సమస్తాక్షున్నకైనను బొర

---

*1. గోత్రగ్రామణీట్ప్రతి — ఇట్టివి -- గిరివర్ష్మరతనూజారణ్యనోదంబు సలిపె నిర్జరులం వొగడ– ఇత్యాదులం జెక్కులు మహాకవి ప్రయోగములు సులభములు.

2. సఖురాండు? — అహోబలపండితీయము "ఇతాంబ సఃకిన్ప — (శబ్దానుశాసనము) ఈ దంతాత్కిద్విధార్థ మిదం సూత్రం - ... సఖుఁడు సంబంధి శిష్యుండు సవ్యసాచి ఇతి భారత భీష్మపర్వ వచనే సఖియ ఇత్యేవపాఠ శ్చాఛుఃఁ -- అసమానే -- అకారాంతత్వాభావాత్ – సమానే మత్సఖుఁడు ఇత్యేకం రూపం (పాణినీయము) రాజాహస్సఖిభ్యష్టచ్ -- ఇతి సమాసాంత విధానాత్" అని వ్రాసిన ఆంధ్రవ్యాకరణ కావ్యకారుఁడహోబలపండితుఁడాపెంటనే – సహశోన భర్తృత ఇతి సఖిఃఁ — ఇతి వ్యుత్పత్త్యాపా అకారాంతత్వాన్నిర్వాహాఃఁ -- యని వ్యుత్పత్తిభేదముచే అకారాంతసఖి శబ్దము నిరూపించినాఁడు. ఇపు డకారాంతసఖి శబ్దమునకు – దారార్థిత ఉడపిరఃఁ – అను శబ్దానుశాసనసూత్రమునఁ గాని – పాలవ్యాకరణ సంధిపరిచ్ఛేదమలోని 30 వ సూత్రముచే గాని ప్రాప్తివాదముగ సఖురాఁడు, సఖురాండు రూపములు సిద్ధించును.

3. బాలుఁడ నేన చాలుఁ – చాలుదుఁ – అని యనవలెననుటకు – శక్తఃఁ అను పదార్థవిపక్షలోఁ బెనుఁగున శక్తుఁడను, చాలుమను అని యనవలెను. ఇట నట్టిభావముకాదు. ఇఁక అలమిత్యవ్యయార్థ విపక్షయంచు – నేన చాలుఁ నీవేటికి యని చెప్పుట దొసఁగు కాదేమో !

తక్కినవి రెండును ప్రాయుదికములే. సవరిణలు.

4. నీవ వాదాయను.

5. ప్రాముఖ్యముఁ జెంది.

ము. నా.

పాటులు పడకతప్పవు. ఇంతమాత్రమునకే 'భారతీరుచిరశుంభద్దుంభసంరంభముల్' ఎట్లు పోనోపును?

ఈ కవియు నేనును నేక గురుపాద రేణువులము.

క. వ్యాకరణ మొక్కత్రోవ, మహాకవు లొకత్రోవ కోశమఖిల మొకత్రో
వై కస్పష్టిడునీభా, షాకావ్యమ్ములను దరచు చదివినకొలఁదిన్.

చ. తెనుగునకున్న వ్యాకరణదీపము చిన్నది. ..... (తి॥ వెం॥ కవులు.)

మేము తిరుపతి వెంకటేశ్వరుల శిష్యులము. మాసాంప్రదాయము వారిది. శబ్దప్రయోగమునందు, శబ్ద స్వరూపసిద్ధియందు, మాకు లోకము ప్రమాణము. మాకును శ్రీగిడుగు రామమూర్తిపంతులుగారి వాదమునకును చాల దగ్గర సంబంధము.

ఏవంవిధకవితారచనాబహుగుణపరిష్టుఁడైన యీకవి యీ శివపురాణము ప్రాయుట కెంతయుఁ దగినవాఁడు.

పురాణము పంచలక్షణి, పంచలక్షణి యనగా, ప్రబంధమున నష్టాదశవర్ణనల కలిమి యెంకలక్షణమో యంతలక్షణము. సర్గము, ప్రతిసర్గము, వంశము. మన్వం తరము. వంశానుచరితము, ఇవి ఐదు లక్షణములు. పురాణముల యందలి బహు కథలు వరుసగా వచ్చినవికావు. కుబేరుని కథయున్నది. ఈ కుబేరుని జన్మ పద్మ కల్పమున జరిగెను. అతఁడు మేఘవాహన కల్పములో యాజ్ఞదత్తి యయ్యెను. ఈ సర్గప్రతిసర్గములు ఒకదానితో నొకటి కలిసిపోవును. వంశము, వంశానుచరితము- వీనిలో భిన్నగ్రంథముల యందు సమైక్యము కన్పించదు. దితిగర్భమున నిద్రుఁడు దూతి గర్భస్థశిశువును ప్రక్కలించుట, హిరణ్యకశిపువధానంతర ఘట్టముగా శివ పురాణమున నున్నది. సముద్రమథనానంతర వృత్తముగా రామాయణమున నున్నది. ఇట్లే కథలలో నానేక భేదములుండును. ఇవి యుగాంత చరితల సం యోగము చేతనేమో యిట్లు సంధిగ్ధములగుట.

ఇది పురాణమైనను మహాకావ్యము. దీనియందుఁ బ్రతిపాద్యమైన వస్తువేది? అది శివపారమ్యము. ఉపక్రమోపసంహారాది షడ్విధతాత్పర్యములచేత శివపార మ్యమే యీపురాణమునందుఁ బ్రతిపాద్యమైన వస్తువు. తద్వస్త్వభ్యాసముదీనియం దున్నట్లు మఱియేపురాణమునను గన్పించ లేదు. అన్యపురాణమునం దన్యకథా తాడనము లెక్కువ. ఈపురాణమునందు శివవిరహిత మైన ఘట్టమేలేదు. శివకథా

సృష్టి తక్కినయైన కథ యీగ్రంథములో సాగరోపాఖ్యానము తప్ప నాకు మఱి యొక్కఁడు కన్పించ లేదు. ఈపురాణము పురూరవశ్చక్రవర్తికథను,సాగరులకథను విస్తరించి చెప్పి శ్రీరామచరిత్ర టూకీగా నేల చెప్పెనో తెలియదు. భారతభాగవతములలోఁగూడ నీరామకథ పెంచఁబడియే యున్నది.

ఈపురాణమునకు నాయువుపట్లు నాలుగు ఖండములు. ఒకటి లింగవైభవఖండము. తక్కినమూఁడును జివర మూఁడు ఖండములు —కైలాసఖండము, వాయవీయ ఖండము, విద్యేశ్వరఖండము.

లింగవైభవఖండ మంతయు సర్వభారతదేశమందలి సర్వశివక్షేత్రములలోని లింగోద్భవకథాసంపుటము. ఈఖండము చదివినచో సర్వక్షేత్రగమనపుణ్యము లభించుటకు నెవ్వఁడు చాలును? దక్షిణదేశమునందలి లింగములు, ఉత్తరదేశము నందలి లింగములు సర్వలింగములయొక్క కథలు నీఖండమునందు గలవు.

కైలాసఖండము నిజముగా నీపురాణమునకు బీజభూతమైనది. ఈగ్రంథము శైవాచారమ్యబోధకము. సదాశివుఁడు పరమేశ్వరేశ్వరుఁడు, మూలవస్తువు. సర్వమాయాననుండి నిర్గమించెను. ఆయనను మించినవాఁడు లేఁడు.ఆయనలోసహస్రాంశమున మహేశ్వరుఁడుదయించెను. మహేశ్వరునిలోసహస్రాంశమున రుద్రుఁడుదయించెను. రుద్రునిలోసహస్రాంశమున విష్ణుఁడుదయించెను. విష్ణునిలోసహస్రాంశమున బ్రహ్మ పుట్టెను. మహేశ్వరవిష్ణుబ్రహ్మలు వాయ్వాదిపృథివీతత్వములకధిపతులు. సమష్టిరూప మొకసదాశివుఁడే. సర్వచరాచరసృష్టి, బ్రహ్మవిష్ణుమహేశ్వరులు ఈసదాశివుని లీలావిశేషము. అనుమానప్రయోగమునకిం దనకాశము లేదు. అయ్యది ప్రతిజ్ఞాహేతూదాహరణోపనయనిగమనంబు లను పంచావయవంబులతోఁ గూడుకొనినధూమంబువొయొక్క దర్శనంబునఁ బర్వతంబున కగ్నిమద్భావంబుచెప్పు' ఇత్యాది సర్వము చూచునది.

ఈఖండములో 706వ పుట మొదలు 710వపుటవఱకుఁ జదివినచో నీశివపురాణము ప్రతిపాదించఁ దలఁచుకొన్న మహావిషయము వ్యక్తము కాఁగలదు. ఒకవిధముగాఁ జూచినచో నద్వైతమతమునకు నీపరమశైవమతమునకు భేదము లేదు. 'శివశక్తిసంయోగంబున నానంద ముద్భవిల్లును', 'బృహి ధాత్వర్థ మగు బృంహణత్వము, బృహత్వము బ్రహ్మశబ్దము పంచబ్రహ్మమయుఁడగు సదాశివునియందు విశ్వప్రతీతితో వెలయు చున్నవి'. ఈవాక్యములనూహించి తర్కసంయోజనముచేసినచో నీమతముయొక్క రహస్యము తెలియును. వేదాంతము సాంఖ్యమునుయోగమును

రెండు ప్రవాహములుగాఁ దనలో నెట్లు కలుపుకొనెనో యీశివాద్వైతము గూడ యోగసాంఖ్యములను దనలోనికిఁ దెచ్చుకొన్నది. కైలాసఖండమున యోగసాంఖ్య మతముల సంయోగముగూడ నున్నది. ఇది శివపురాణపరమరహస్యము.

వాయవీయఖండమునందుఁగూడఁ గథాంశమే యెక్కువ యున్నది. పశుపాశపతి స్వరూపము – కాలప్రమాణము – సృష్టిలయముల స్వరూపము కలదు. చివరవిద్యేశ్వరఖండము పార్థివలింగార్చనాప్రాశస్త్యము, కొన్ని శైవవిధులు భిల్వభస్మరుద్రాక్షమాహాత్మ్యములు మాత్రమే చెప్పుచున్నది. ఇవి శైవుల కనుష్ఠేయములు, పాఠ్యములు.

ఇఁక లీలాఖండమునందు శివుని సర్వావతారవైభవచరిత్రగలదు. కనుక గ్రంథములు చదువుచుండఁగా బహుపురాణగతవిషయములు తెలియక చాలసంగతులర్థముగావు. అనేకసందేహములు పొడమును. ఎన్నియో సందేహము లీపురాణపఠనమున నివారితములగును. ఒక యుదాహరణము. నేను నన్నయ్యభారతములోఁ నరణ్యపర్వములోని నలచరిత్రము చదివినపుడెల్ల నలదమయంతులనడుమ దౌత్యము నెరపిన హంసయొక్క కథ తెలియక మిక్కిలి యిబ్బందిపడుచుంటిని. ఆ హంస యెవరు? ఎందుకు వచ్చినది? సర్వజ్ఞురాలివలె మాటాడును. "అయ్యా! ఏను నీకుఁ బ్రియంబుసేసెద. నీహృదయేశ్వరియైన దమయంతిపాలికింబోయి నీగుణంబులు దానికి వర్ణించి" యిత్యాది వాక్యములు హంస నలునితో ననును. నలునికి దమయంతి ప్రియురాలని యాహంస కెట్లు తెలియును? ఈ శివపురాణము చదువువఱకును నాకీసంశయము విడలేదు. నన్నయ్యగారు తాను నానాపురాణవిజ్ఞాననిరతుఁడనని చెప్పుకొనెను. ఆయనకు శివపురాణములోని యీ రహస్యము తెలియును. నలదమయంతులు పూర్వజన్మములో ఆహుకుఁడను భిల్లుఁడును, అతని భార్యయును. వారిద్దరియందు శివుఁడు సంప్రీతుఁడై మీరు నలదమయంతులుగా బుట్టుదురు. నేను మీకు హంసనై సౌత్యము నెరపుదునని ప్రసాదించెను. ఈ హంస సాక్షాత్పరమేశ్వరుఁడు. నన్నయ్య కథారచనలోని యీ రహస్యము తెలిసెను. ఈపురాణము లీ రీతిగా బహుసంశయనివృత్తి హేతువైనది.

భాగవతమున శివునికంటె విష్ణువధికుఁడు ఇచ్చట విష్ణువునకంటె శివుఁడధికుఁడు. బాణాసురకథ యున్నది. శివజ్వరము, వైష్ణవజ్వరము యుద్ధము చేయుదురు. హరివంశోత్తరహరివంశభాగవతములలో నీకథ యున్నది. అచట శివజ్వర మోడిపోవును. ఈ పురాణములో వైష్ణవజ్వరము వచ్చి శివజ్వరమును శరణు వేడును. ఇట్లు విష్ణు

పారమ్యమును బోధించు గ్రంథముల కిది యెదురు. కృష్ణుఁడు భాగవతాదులలోఁ బరమేశ్వరుఁడు. అతఁడు సర్వవ్యాపకుఁడు. బాణుని వాకిలి కావలికాచు శివుఁడు భాగవతములో కృష్ణునిముందు నిలువలేకపోయెను. ఇచట కృష్ణుఁడు శివుని బ్రతిమాలుకొనెను. కృష్ణుఁడు శివభక్తుఁడు.

ఈ పురాణమున నంశము, వంశానుచరితము, వానికవిగా పురాణ లక్షణములు గదాయని యేమి చెప్పఁబడక, ఆయారాజులు శివార్చనవలన గర్గతిగాము లైనట్లు రచయింపఁబడుట పురాణపరమార్థప్రతిపాదకముగా నున్నది.

ఈపురాణములో శివునియొక్క పరమాత్మత్వోత్కర్షము చెప్పఁబడినను మాటిమాటికి శివకేశవులకు భేదము లేనట్లే చెప్పఁబడుచున్నది.

గీ. వెన్ను నొల్లకనన్నొల్చుచున్నవాఁడు.నన్నలగివెన్నునిఁగొల్చుచున్న వాఁడు
వీర లిర్వురు జను వీట వేగుచుందు,రంబుజహితుండుచంద్రుఁడున్నంతదనుక
(శి. పు. 123 పే)

కాని యీపద్యమునందు సదాశివపారమ్యమునకు భంగము లేదు. ఏల ననఁగా సూర్యచంద్రు లున్నంతవఱకే గదా! తదనంతరకాలము సదాశివాధీనము. తావత్పర్యంతము శివకేశవులకు భేదము లేకుండ ననుష్ఠించుట చేయఁదగినది. ఇట్లుచాల చోట్ల నున్నది.

ఇది భక్తిమత మని చెప్పితిని. భక్త్యతిశయము వలుతావుల నుద్ఘాటింపఁబడుచుండును. కాని, భక్తి జ్ఞానమునకు మార్గముగా స్వీకరింపఁబడినట్లును గలదు. ఇది చూడుఁడు. 'నన్ను భూజించు భక్తులు ఆర్తుఁడు, జిజ్ఞాసువు, అర్థార్థియు, జ్ఞానియు నను వారలై నాల్గువిధంబులుగ నన్నర్చింతురు.ఉత్తరోత్తరు లుత్తములు.అందతీయందు జ్ఞాని నాకుఁ బ్రియతముండు. అతండు నారూపుగఁ దెలియుము. నేనుజ్ఞానగమ్యుండనుగాని, తదితరములకు సాధ్యుండను గాను.' (శి. పు. 122 పే)

దీనినిబట్టి యిది భక్తిమతమా? యద్వైతమతమా? ఇది శివాద్వైతమతము. సాలోక్య, సామీప్య, సారూప్యములను దాటి జ్ఞాని పొందఁదగిన పరమేశ్వరైక్యము ఈపురాణ మంగీకరించుచున్నది. ఇది వైదికమతము.

ఉ. లేవు ధరిత్రి జన్నములు లేవు వ్రతంబులునుం దపంబులుఁ [శి.పు.179 పే.]

తారకాసురునివలనఁగలిగిన బాధలు దేవతలు బ్రహ్మతోఁ జెప్పికొనుట జన్నములు లేవనుటతోడనే వైదికమతము.

ఈ శివపారమ్యము పలువిధములుగాఁ బ్రతిపాదింపఁ బడినది. భగవద్గీతలోఁ గృష్ణుఁడు తన్ను పాసింపుఁ డని చెప్పినట్లు శివుఁ డిచ్చటఁ జెప్పెను.

సీ. అనుపులయందు బ్రహ్మవు రుద్రు లండఁదిప్పు,నీలలోహితుఁడవు నీవు దేవ!
ఘనపర్వతములందుఁ గనకాది వరయ న,క్షత్రమండలిలోనఁజందురుఁడవు

ఇత్యాది, (శి.పు.356 పే)

ఇది భగవద్గీతలోని విభూతియోగమువంటిది. ఇంకను జూడుఁడు.

గీ. దుష్టు లగు వారిఁ బోలియింప శిష్టజనుల,రక్షణముసేయు ధర్మసంరక్షణంబు
సేయుటకుఁగాదె నే నిట్లు చెన్నలగుట...

క. మీ కెప్పుడెప్పుడు బెడదలు, చేకూరిన నన్నుఁ దలపు సేయుం డపు డే
మీకష్టంబులు దీర్చెద... [శి.పు.356 పే]

శ్లో॥పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్

శ్లో॥ సర్వధర్మా న్పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ

ఇత్యాదిగీతావాక్యస్ఫోరకములుగా పైపద్యములు లేవా? ఇంత వైదికమతమై వీరశైవపువాసన లేక పోలేదు.

క. శివనిందను బొనరించిన, యవివేకిం జంపవలయు నటుదప్పినఁ ద
క్కువ లాడి తిట్టవలె... [శి. పు. 222పే.]

ఇందలి శైవమత మిరీతిగా నున్నది. ఇంతవఱకు నేను కవియొక్క ప్రతిభాది నిరూపణము చేసితిని. పురాణపరమార్థమును నిరూపించుటకుఁ బ్రయత్నించితిని. అసలు పురాణరచనమునుగూర్చి చెప్పనే లేదు.దానినిగుఱించి చెప్పక పీఠికపూర్తి చేయరాదు.ఇదివఱకు కాళిదాసు వాల్మీకినుండియే సహస్రధాగ్రహించె ననుకొనుచుంటిని. ఈపురాణము చదివినతరువాత కుమారసంభవకథనంతయు నీపురాణమునుండియే గ్రహించె నని తెలిసినది. పార్వతీపరమేశ్వరుల రతివర్ణన యనౌచిత్యముగా మమ్మటభట్టు చెప్పెను. అది కాళిదాసునిది కాదు. శివపురాణము లోని దేమో!*కాళిదాసు దీనినుండి కొన్ని గ్రహించెను. కొన్ని పరిత్యజించెను. ఇట్టివి కొన్ని యీపురాణమునందుఁ గన్పట్టుచున్నవి. సప్తర్షులు పార్వతియొద్దకుఁబోయి

---

* పార్వతీపరమేశ్వరుల రతివర్ణన కాళిదాసుకవియే వికసించి రచించినాఁడు. శివపురాణములో నొక్కడు లేదు. ము ॥ వా ॥

"పురుషోత్తముండు నీ కొప్పిదమైన భర్త యసితోత్పలమూర్తి, మనోజవిన్యలం గొప్పసమర్థుఁడు"అనియు, "కాముకకీడలఁ గౌశలుం డాహరి"యనియుఁ జెప్పదురు. ఈలాటి వన్నియుఁ గాళిదాసు తొలంచెను. అగలు కాళిదాసుని గ్రంథములోఁ భార్యతీతపఃపరీక్షకై శివుఁడు సప్తర్షులనే పంపడు.

నిజానకు నిది పురాణము. కాళిదాసునిది కావ్యము. రెంటిని బోల్చనే రాదు, ఔచిత్యము కావ్యదృష్టి. పురాణములో నానావిధములైన మనుష్యసృష్టిని నిరూపించ వచ్చును. కావ్యమున మున్నన్ని యిబ్బందులు పురాణమునకు లేవు. నే నీపీఠికాది యందుఁ జూపించిన కవిస్థితిభాలక్షణములు పురాణరచన కవసరము లేదేమో యనిపించును. అందుచేఁ దాద్రిక్స్థితిభాపాచుర్యము పురాణరచనలో సర్వత్ర అక్కఱ లేదు. ఊరకే సులభమైన పద్ధతిగా సర్వజనులకుఁ గథాంశము, నిర్ధార్య మాణవిషయము సులభగోచర మగునట్లు రచించుటయే పురాణశైలి. అందందె చ్చటచ్చటనో తొలగించిసచోఁ దకిఁపు యీసర్వగ్రంథ మట్టిశైలిలోనే నాయఁ బడినది. కుబేరుఁడు తొలిజన్మలో యజ్ఞదత్తుఁ డన్న బ్రాహ్మణునికొడుకు. అతఁడే చివరకుఁ గుబేరుఁ డయ్యెను. ఈకథ కాశీఖండమున శ్రీనాథుఁడువ్రాసెను. ఇద్దఱి రచనలు పోల్చి చూచినచోఁ గావ్యశైలికిఁ బురాణశైలికిఁగలభేదము సుస్పష్టముగఁ దెలియును. కవితాంశమునందు సామ్య ముండక తప్పదు. పైగా సంస్కృతపురా ణములోనసే యట్లుండెనో? ఈకవి శ్రీనాథు ననుకరించెనో? ఈపోలికలుచూడుఁడు

గీ. ఎడపదడపఁ దనూభవుం డెచట నుండుఁ, గానరాఁడని గృహభర్త గాంచనరుగ
నింతతడవును నాయొద్ద నిచటనుండి, యరిగె చదువంగ నని భర్త కతివ మొఱఁగు

గీ. స్నానమాడెనె వార్చెనేసంధ్య యగ్ని, హోత్ర మొనరించెనే యింతి పుత్రుఁ డనిన
స్నానమాడెనువార్చెనుసంధ్యయగ్ని, హోత్ర మొనరించెననుచునునువిదమొఱఁగు.

(కాశీ.ఖం. 178 పే.)

చ. కనపడఁడేమి పుత్రకుఁడు కన్నుల కెప్పుడటన్న నాకె బ
ల్కును బలుచూఱు లానిగమపుంజములక్ మఱి శబ్దశాస్త్రనూ
త్రనిచయముక్ గడుక్జదివి తెల్సహపాఠులతోడ నిప్పుడే
యనఘచరిత్ర! దేశికునియాలయ మేగఁగఁ బోయె నంచనుక్.

ఉ. స్నానముచేసెనే విధిగ సంధ్యనువార్చెనె భస్మపుండ్రముల్
మానకఁ దాల్చెనే సుతుఁడు మద్దనుగట్టి భుజించెనే శివ

ధ్యానము చేసెనే గురుని యంతికమొంది త్రియిం బఠించెనే
మానిని! యన్నఁ దత్సతి సమస్తమునుఁ నెఱవేర్చెకొ డ్కనుఁ.
(శి. పు. 54 పే.)

ఇవి పద్యాలకు పద్యములు. ఇట్లు చాల గలవు. శ్రీనాథునిరచనలో నొక కావ్య దృష్టి యున్నది. ఈరచనలో నొక పురాణదృష్టి యున్నది. శ్రీనాథుని రెండు పద్యములు "అతివమొఱుగు", "ఉవిదమొఱుగు" అని యంతమై రెండుపద్యముల భావములయం దున్న సామ్యమును బోధించును. మఱియు రెండవపద్యములో చివరి రెండుచరణములకు బింబప్రతిబింబభావము నిరూపింపఁబడినది. ఈ రచన కాశీఖండములో శ్రీనాథుఁడు ధారాళముగా చేసిన నొక శిల్పపుపద్ధతి. దీనిని శ్రీనాథుఁడు తన్నయ్యగారి యరణ్యపర్వములో నొక చోటనుండి గ్రహించెను. ఈరచనాశిల్పదృష్టి కావ్యకర్తయైన శ్రీనాథున కున్నది. పురాణకర్త కది యక్కరలేదు. వదలిపెట్టెను

సీ. సచ్ఛ్రోత్రియులు ననూచానులు సోమపీథులునైన కులము పెద్దలఁ దలంచి
మొదలైన శ్రీనాథుని పద్యమునకు నీశివపురాణములో "కిముధనైర్విద్యానవద్యాయది"
మొదలైన సంస్కృతములోఁ గొన్ని శ్లోకములు చొనిపిన పద్యమున్నది. రెండుపద్యములు చదివి
నచో కావ్యపురాణశైలుల తారతమ్యము విస్పష్టముగ గోచరించును. గ్రంథవిస్తర
మెందులకు? రెండుశైలుల తారతమ్యము పరమముగా విస్పష్టీకరించుచు నొక్క
యుదాహరణము చూపి మానివేసెదను.

గీ. దీక్షితాయని! యిటురావె తేగదే మ, దీయమా నుంగరము రత్నదీపితమును
పర్వమం దిచ్చె నెద్దాని ప్రభుఁడు నాకు, నీవు చేకొంటి వెద్దాని నెయ్యమునను.
(శి. పు. 57 పే.)

శా. అంగోద్వర్తనవేళ నీవు దరహాసాంకూరముల్ లోచనా
పాంగప్రాంతములం దిగుర్పు నొక సయ్యాటంబు కల్పించి నా
యంగుళ్యాభరణంబు పుచ్చుకొనవా యీయుంగరం బిప్పుడే
శృంగారింపని చేతఁ బావకునకుఁ జేయఁ హవిర్దానముఁ. (కా.ఖం.182 పే.)

ఈ భావమును జెప్పుటకు కావ్యకర్త వృత్తమును స్వీకరించెను. పురాణకర్త గీత పద్యముతో సరిపెట్టుకొనెను. అంగోద్వర్తనసమయము, ఒక సయ్యాటము, ఆయుంగరము పుచ్చుకొనుటకు కావ్యకర్త కల్పించెను. ఆయుంగరము తాల్పకుండ నేనీవూట హోమము చేయను, అన్న భావమును కల్పించెను. కావ్యకర్త రసోత్పాదనము చేయవలసి యున్నది. వ్యభిచారాదిభావములచేత రసోల్బణమునకై నిత్య

ప్రయత్నము కావ్యకర్త చేయును. పురాణకర్తకు రస మక్కరలేదని కాదు. కాని యంతకంటె కథను జెప్పుకొనిపోవుట యెక్కువ ప్రధానము.

ఈరీతిగా శివపురాణ మంతయు నాటికి తొంబదిపాళ్ళు పురాణశైలిలో నడచినది. పురాణశైలికి దానికి గల లక్షణములు దానికున్నవి. భావసంబంధమైన లక్షణములు. అవి యెట్లో పురాణమునందు గలవో చూపించెదను.

భావసంబంధముగా బురాణదృష్టి వేఱు, కావ్యదృష్టి వేఱు. పురాణేతిహాస కావ్యనాటకములు వరసగా దీసికొన్న చో నుత్తరోత్తరము రసదృష్టి యెక్కువగా ప్రతిపాదించుకొనును. పురాణమునకు రసదృష్టియే లేదు. వేదములో ప్రతిపాదింపఁబడిన విషయములే యథాతథముగానో, కొంత మార్చియో పురాణములు చెప్పును. వేదములకు రసదృష్టి యెంత యున్నదో పురాణములకంతే యుండును. అవి ధర్మబోధకములు-విషయబోధకములు. అంతకంటె నితిహాసములు కొంత ముందుకు వచ్చినవి. భారత రామాయణము లన్నచో వానియందు సంపూర్ణముగా రసదృష్టి యున్నదని చెప్పను గాని, కథాదృష్టి అనఁగాఁ బాత్రపోషణాదికములు, కొంత యౌచిత్యము, నాయకుఁడు, తద్గుణవర్ణనము మొదలైన కావ్యగుణస్పృష్టి కలదు. ఇది దాటి కావ్యము కడకు వచ్చువఱకు ప్రాధాన్యము వర్ణనయందైనను రసదృష్టి యెక్కువగఁ చున్నది. నాటకమునందు రసదృష్టి ప్రధానమైనది. వేదపురాణములు ధర్మబోధచేత లోకమును ధర్మాచరణమునందుఁబవర్తింపఁజేసి మోక్షపర్యవసాయి ఫలదాత లగుచున్నవి. కావ్యములు మోక్షవస్త్వాభాసరూపరససాధనానిష్ఠములు. కావ్యకర్తృత్వ వేరు, వాని కవి స్వతంత్రములు. పురాణములు స్వతంత్రములు కావు, వేదమూలములు. రసమున కౌచిత్యవిచారము పట్టినంత పురాణేతిహాసములకుఁ బట్టదు. కథాంశలు లోకమునందున్నట్లు యథాతథముగా చిత్రించును. కావ్యములు సీచిత్రణమును చేయును; కాని కావ్యములు లోకచిత్రణమును రసదృష్టితో నౌచిత్యదృష్టితో చేయును. అనగా కావ్యములో నున్న పాత్రలు లోకములోనున్న బహువిధములైన యనుభవములలో నేది యుచితమో అదియే యుండును పురాణమం దట్లుకాదు. వాడు శివుడైననుసరే, విష్ణువైననుసరే, ఒక మహర్షియైననుసరే, వారియందు మానవస్వభావ మెంత విపరీతపుత్రోవలో పోవునో అన్నితోవలు పోయినట్లే వ్రాయఁబడును. చెప్పఁదలఁచుకొన్న పరమార్థ మేమనగా లోకము మాయాతీతము. ఈమాయను జయించవలయును, అన్న వేదాంతరూపమైన ధర్మబోధకోసమే. పార్వతీపరమేశ్వరుల శృంగారవర్ణన, కామోపభోగవర్ణన చేసినచో

వారియందు దోషారోపణచేయుటకు గాదు. లోకస్వభావ మిది యని చూపుటకు. శివుఁడు పార్వతీని జూచి మిక్కిలి మన్మథాస్త్ర క్రీడితుఁ డయ్యెను. అతఁడు పార్వతీ వర్ణనము చేసెను. ఈవర్ణనము వీకుపద్యము లున్నవి (187వ పుటలో). ఇంతయుఁ జేసినతరువాత "భవసంభుఁ డేగ విధించి యాత్మ తాగలుషతఁ జెందినందులకు గాటముగా మదినొచ్చి క్రచ్చరక" అని యిట్లు పశ్చాత్తాపము చెందును.

ఉ. కూడని తెర్వునం డనితి కోమలిపై నటు లాసఁ జేసితిన్
కూడె నిటుల్ తెపంబునకు గొప్పగ విఘ్నము లన్నభామినిన్
బాడి సెడంగ వర్ణనలఁ బాడితి నోడితి ధర్మమార్గపున్
జాడను వీడితిన్ జడునిచందముఁ దుటిగాన వక్కటా! (శి.పు.183 పే.)

ఈశివుఁ డొక సత్పురుషుఁడైన ఋషినలె నుండెను. పరమేశ్వరునివలె లేఁడు. కాళిదాసుని కుమారసంభవము కావ్యము గనుక నందుకోఁ బరమేశ్వరుఁడు.

కావ్యము సూటిగా నొక కథయే చెప్పును. పురాణము దారిలో లఘుకథలు చెప్పికొంచు పోవును.

క. మరుఁ గాల్చినట్టి యనలం,బురవై లోకములఁ గాఁల నుంకించఁగ ని
ర్జరు లప్డు వెఱచి ధాతన్, దరిసి యటులు దెలుపఁగా సతండు కడువడిన్.

ఆ. హిమగిరికి వచ్చియద్దానినిమ్ముతోడఁ,గొలదిగానొక్కయెడఁ జేర్చిసలిలరాశి
కడకుఁగొనిపోవనంతనక్కడలియజుని,గాంచిపూఁ జింపనని యెనిక్కరణినజుఁడు
(శి.పు.193 పే)

ఇక్కడినుండి మఱికొంత కథ యున్నది. ఇది బడబానలమైన కథ. దీనితోఁ గావ్యమునకు సంబంధము లేదు. ఇందుఁ బార్వతీవివాహసందర్భములో విష్ణ్వాదులు వచ్చి శివునితోఁ బార్వతిని బెండ్లియాడుట కొప్పుకొమ్మందురు. శివుఁడు స్త్రీసంగమము బ్రహ్మజ్ఞానబాధక మనును. చివర కంగీకరించును. పార్వతిమతి విఱిచుటకు సప్తర్షులను బంపించును. వారికిఁ బార్వతి శివమహిమ చెప్పను, శివుఁడుభిక్షుకుఁ డై మేనకదగ్గరకుఁ బోవును. కొంతసేపు మేనక శివునకుఁ దనకూతు నీయ ననును. ఈయవద్దని శివుఁడు వైష్ణవవేషముతో వచ్చి మేనకకుఁ బుద్ధులు చెప్పును. సప్తర్షులు వచ్చి హిమవంతునితోఁ బార్వతిని శివున కిమ్మని బోధ చేయుదురు. వైష్ణవుఁడు హిమవంతుని మనసుగూడ విరచును. వసిష్ఠుఁడువచ్చి హిమవంతునితో శివుఁ డంతవాఁ డింతవాఁడు, తప్పకుండ నీయవలయు ననిచెప్పును. ఆసందర్భములో

ఆనరణ్యుని కథ చెప్పను. చివరకు హిమవంతుఁడొప్పుకొనును. తీరా శివుఁడు పెండ్లికి వచ్చినతరువాత శివుని పిచ్చివేషము చూచి మేనక తనకూతు శివున కీయననును. ఇ మ్మని చెప్పిన నారదుని నిందించును. శివుని నే పెండ్లియాడుదు ననన్న పార్వతిని నిందించును. బ్రహ్మాదిదేవతలు, హిమవంతుఁడు మేనక నొప్పించుటకు లక్షప్రయత్నములు చేయుదురు. చివరకు వివాహము జరుగును. ఇది యంతయు నేమి? వట్టి లోకము. లోకము లోఁ బెండ్లిండ్లు, సంబంధాలు కుదుర్చుకొనుట, వానిని జెడఁగొట్టడివారు, పొసగఁ దోర్చెడివారు, కొంతసే పౌ నని, కొంతసేపు కాదని. ఈపార్వతీవివాహఘట్టము శివపురాణములోఁ గాస్త కూస్త లేదు. నూటయేబది పుటలున్నది. నడుమ నడుమ శివమహిమనుగూర్చి యుండును. పురాణ మనఁగా వట్టి కలగలుపు కథ.

తరువాత కుమారస్వామికథ. పురాణమునకుఁగథ యెంత ప్రధానమో దేవతావిషయములు, కొన్ని మహావిషయములు చెప్పుట యంత ప్రధానము. తారక కుమారులయుద్ధము జరుగుచున్నది. వీరభద్రుఁడును, తారకాసురుఁడును యుద్ధము చేయుచుండిరి. తారకాసురుఁడు విరభద్రుని మూర్ఛ నొందించెను. వీరభద్రునకుఁ గోపము వచ్చెను. వచ్చి,

గీ. ఇపుడె సతు యింతు నిద్దెత్తు హీనచరితు
నని కడంగుడు నారదుం డతిశయమున
వచ్చి యిట్లని వాకొచ్చె వరద! యుడుగు
మీవు షణ్ముఖవధ్యుఁ డీయింద్రజైరి. [శి.పు. 343 పే]

అంత వీరభద్రుఁడు వానిని జంపఁగలిగియు నదలిపెట్టిపోయెను. వీరభద్రుఁడు చంపఁగలిగినపుడు కుమారస్వామిజననమున కింత ప్రయత్న మెందులకు? ఇది పరమ రహస్యము. చంపఁగలుగును గాని చంపరాదు. ఇదిసూక్ష్మదృష్టితోఁ జూచినఁగాని తెలిసికోరాని యర్థము. ఇట్టి రహస్యములు పురాణములయందుఁ జమత్కారము గానుండును.

ఇందులో వల్లికథ యొకటి కొత్తది. దీనికి ద్రావిడదేశమునం దున్నంత ప్రచారము తెలుఁగుదేశములో లేదు. ద్రావిడదేశమున శివభక్తికంటెను షణ్ముఖభక్తి యెక్కువ. వల్లి యొక భిల్లుని కూతురు. ఆమెను కుమారస్వామి పెండ్లియాడును. ఈకథ యొక టీపురాణమునఁ గావ్యశైలిలో మిక్కిలి రమ్యముగా వ్రాయఁబడినది.

కథయందే రమ్యత యున్నది. కుమారస్వామి యొకభిల్ల వేషముతో వల్లిని బోయి చూచును. చూచి,

క. కలికీ! వలపుల చిలుకల, కొలికీ! వలరాచవాని గొనబొ లేబూ
ములికీ! చలమూనక నా, పలుకీడేర్పుం దలంపు బద్మదళాక్షీ!
(శి.పు. 360 పే)

ఈపద్యములోని యమకము కలికి, కొలికి, ములికి అన్న తెలుఁగుమాటలతోఁ గూడి యాటవికశృంగారమునకు దోహదముగా నున్నది.

గణపతిపుట్టము — ఇచ్చట కథ యంతయు భార్యాభర్తల పట్టుదలకు సంబంధించినది. పార్వతి గణపతిని సృష్టి చేసెను. అతనితోఁ బ్రమథులందఱు యుద్ధము చేసిరి. గణపతి యందఱ నోడించెను. శివుఁడు విష్ణ్వాదులతో యుద్ధమునకు వచ్చెను. అందఱును యుద్ధము చేసిరి, కాని కుమారస్వామియు, వీరభద్రుఁడును విఘ్నేశ్వరుఁడు తమసోదరుఁ డని యుద్ధము చేయలేదు. తండ్రి యుద్ధము చేయుచున్నాఁడుఁ. కొడుకులు చేయరు. కొడుకులు తల్లివైపు, తమ్ముని వైపు. తనకొడుకులు తనతోఁబాటు యుద్ధము చేయనప్పుడు తండ్రి యాకొడుకుల నేమియు ననడు. ఇంతకన్న లోక మేమి యున్నది? కాదు. ఆశివుఁ డేల యుద్ధము చేయవలయును?

గీ. వినయమును జూపినట్లైన వెలదికేశుఁ, డోడెనని లోకు లాడెదరొక్కవరుస
నాయెడల నిగ్రహము చేయ నాతి కగునె?..... (శి.పు. 371 పే)

ఇది శివుని పట్టుదల. తా నాడుదానికిఁ జాలలేఁదు రని యీయుద్ధముచేయుట. పైగా భార్య న న్నింత యెదిరించునా? యన్నపట్టుదల. చివరకు విఘ్నేశ్వరుఁడు చనిపోయెను.

గీ. శివుఁడు కోపం బుడిగిబాలుశిరసుజూచి, వగచె నెంతయుదుఃఖైకవశ్యుఁడగుచు

ఇంతియేకాక వీరభద్రుఁడు, గుహుఁడు, యుద్ధమునకు సహాయమునచ్చిన విష్ణువు, బ్రహ్మదేవుఁడు నందఱును దుఃఖించిరి. అపుడు నారదుఁడు పార్వతియొద్దకుఁబోయి నీవు లొంగవద్దని యెక్కిలుపులు పెట్టెను. ఆబిడ గణపతిని బ్రతికించినచో తాను కోపము మానెదనని చెప్పెను. మును లందఱుఁ భార్వతిని బ్రార్థించిరి. మఱి యింకొక చమత్కారము, తనకొడుకును జంపినది తన భర్త. పార్వతి ఖంజకాళి, కరాళి, భగళాది మహాశక్తులను సృష్టించి దేవతలనందఱను బాధించెను. ఇదియేమి! భర్తమీద కోపమువచ్చి పిల్లవానిని గొట్టినట్లున్నది. బంధువులు బంధువులు పోట్లాడు

కుందురు. వీరిలో ఏ చేమియు ననుకొనరు. తోడువచ్చినవారిమీద విఱుచుకొని పడుదురు. ఇదియు లోకస్వభావమే. చివరకు విఘ్నేశ్వరుని కేనుగతలకాయ యంటించిరి అతఁడు మరల బ్రదికెను. పార్వతి ఈవికారపుకొడు కేమి యని దుఃఖించ లేదు. కుటుంబకలహ మెట్లోయొకట్లు సర్దుకొన్నదికదా యని యూరుకొన్నది కాఁబోలు. పైగా ప్రమథగణము లలోని యెనరిశిర స్సింతకంటె మంచిది!

ఇట్లు పురాణకథాపరమార్థము లోకసంగ్రహణ మని చెప్పుట కేమి యేమి యుదాహరణములఁ జూపించవచ్చును.

ఇవికాక పురాణము సూక్ష్మధర్మములనుగూడ నుపదేశించునదా! ఆసూక్ష్మ ధర్మము లీకథలలో నిమిడియేయుండును. పైకి కథగా కన్పించును. లోపల మహార్థ మిమిడియుండును. తత్త్వదృష్టితోఁ జూచినచో పురాణకథలలో నాటికి తొంబది యర్థవాదములు. ఈ యర్థవాదము లట్లుండఁగా సూక్ష్మధర్మములు గూడ కొన్ని యుండును. ఈ వినాయకుఁడు బ్రతికినతరువాత శివుఁడు గణపతిపదము చెప్పెను. వ్రతోద్యాపనవిధానము చెప్పెను. "తత్రత్యై దేవమునివరులెల్లరు ప్రత్యయమొప్పార నమ్మహావ్రతం బీశ్వరసాన్నిధ్యంబున నెరపి" ఇందులోని సూక్ష్మార్థము "ప్రత్యయ మొప్పార" ననుటలో నున్నది. కనులయెదుట జరిగినకథ, చచ్చినవానిని బ్రతికించిరి, వెంటనే యతనికి గణపతి పట్టాభిషేకము, తత్క్షణమే యందఱు సంగీకరించిరి. ఎందుకుఁబనికిరానివాని కొక గొప్పయుద్యోగము రాజుగా రిచ్చిరనుకొండు. ఆమరు నిమిషమునుండి వానికి సర్వమర్యాదలు బలియును. ఇతనికి గణేశపట్టము గట్టిరి. అంతటి కుమారస్వామికి రాలేదు. తాను భూప్రదక్షిణము చేయలేక పార్వతీపర మేశ్వరులను నిరవధియొక్కమారు ప్రదక్షిణించెను. ఈకథ యెట్టిదైనను తల్లిదండ్రి లగు పార్వతీపరమేశ్వరులను నిరువదొక్కమారు ప్రదక్షిణించినచో భూప్రదక్షిణ ఫలితము ప్రాపించునన్న ధర్మ మీకథారూపమునఁ జెప్పఁబడినది. పురాణకథల కిది యింకొకప్రయోజనము.

సర్వపురాణములు దేవాసురుల విరోధకథావస్తుప్రధానములుగాఁగన్పించును. తారకాసురునిసంగతి చూచినచో నతఁడు స్వర్గమును జయించి దేవతలను బాధించెను. తక్కిన సర్వలోకములను సుఖముగాఁ బాలించెను. అతనిని కుమారస్వామి యెందుకు జంపనలయును? ఇది దేవతలయెడఁ బక్షపాతము. విష్ణుపురాణమైనను, శివపురాణమైనను శివకేశవు లిద్దఱును పక్షపాతులే. దేవతలను వెనుకవేసికొని రాక్షసులను వధించుట. ఇది లోకసామాన్యదృష్టితోఁ జూచిన న్యాయమే. ఒక

రాచఱికమువారున్నారు. వారు కొంద ఱుద్యోగస్థుల నియమించిరి. ఇతరులు వారి నెదిరించి రాచఱికమును సాగనీయరు. పోలీసుపరిపాలకుడు వచ్చి సామాన్యప్రజలను గాల్చును. ప్రజానాయకులను కారాగారమునం దుంచును. ఇది లోకమునందు జరిగెడిదే. అట్లే యీ శివకేశవగతాధికమైన యాధ్యాత్మికసామ్రాజ్యమునందు యాజ్ఞికసామ్రాజ్యమునందు దేవత లధికారులు. మహర్భాగస్థులు వారే. అందుచే వారి నెదిరించిన ననఁగా నధికారమున కెదురుతిరిగిం రాక్షసులను శివకేశవులు ప్రమదించుట "వ్యాఖ్యానతో విశేషప్రతిపత్తి". దీని కార్య దావిడసంస్కృతార్థము కొందఱు చెప్పుచున్నారు. ఈ దేవానుచరులకు బురాణములయం దనేకస్థలములయందు ననేకభేదములు కన్పించుచున్నవి. ఈపురాణములలో చమత్కారమైన భేదము కలదు.

గీ. పొలిచిపట్టి నిశాటుల బొదివిపట్టి, యుశనుఁ డాత్మీయమంత్రంబుతోడ సురల
బ్రతుకఁ జేయుచునుండె గీష్పతియు స్మృతిసురలను బ్రతికించె నోషధీకలనమునను.

(శి.పు. 417 పే)

కొంచెము సూక్ష్మముగాఁ జూచినచో దేవాసురు లిద్దఱివి రెండు భిన్ననాగరకతలుగా కన్పించును. దేవతలది ప్రకృతిశాస్త్రసంబంధమైన నాగరకత. దానవులది దీనికి వ్యతిరేకమైననాగరకత. వైదికనాగరకత ప్రకృతిశాస్త్రసంబంధమైననాగరకత. వేదమునందు ప్రకృతిశాస్త్రవిషయము లనంతములు. ఖగోళకథ లనంతములు. వీనిలో నెన్నియో పురాణకథలుగా మార్చబడి చాలామందిని భ్రాంతులనుగా జేయుచున్నవి. బాణాసురకథలో శివజ్వరము, వైష్ణవజ్వరము, శివవిష్ణుతత్త్వముల సూక్ష్మతరవిషయములయొక్క యల్పాధికతలను జెప్పెడి విషయమునుకొందును. ఇట్లే బహువిషయములు వానివెనకనున్న సూక్ష్మమైనతత్త్వమును బోధించుటకుఁ గల్పింపబడ్డ కథలుగాఁగన్పించుచున్నవి. విష్ణువు జలంధరుని భార్య యైనబృందతో శంఖచూడుని భార్యయైన తులసితో వ్యభిచరించినట్లు వారిద్దరు విష్ణువును శపించినట్లు కథలు. ఈవిష్ణు వేమి? ఈవ్యభిచార మేమి? ఆబృందయుఁ దులసియు నోషధులు తులసి విష్ణుప్రియ మైన మొక్క. తులసి శ్లేష్మహారి. వైద్యశాస్త్రపరికారము చూచినచో దీనికిఁ గొంత సమన్వయము కుదుర్చవచ్చును. బ్రహ్మవిష్ణుమహేశ్వరులలో బ్రహ్మ రజోగుణప్రధానుఁడు. విష్ణువు సత్త్వగుణప్రధానుఁడు. శివుఁడు తమోగుణప్రధానుఁడు. ఈ మూఁడుగుణములు మానసికము లై సత్త్వరజస్తమోగుణములుగా నుండఁగా శారీరకము లై వాతపిత్తశ్లేష్మములుగా నయ్యెను. దీని కెక్కడసంబంధమో! ఆర్యమెంతయో ప్రకృతిశాస్త్రపరిశోధన జరిగి, అవియున్నియు నిశ్చితార్థములుగా

చేయఁబడి, వాని ప్రచారముఁగొఁఅ కీకథారూపము కల్పించబడియుండును. ప్రచార స్వరూపము మిగిలి వానివెనుకఁజరిగిన పరిశోధన, తన్మహార్థము లంతర్హితములై నేటి కివి పుక్కిటిపురాణములుగా మిగిలిపోయినట్లు తోఁచుచున్నవి. అంధవిశ్వాసము పండితపశులకుఁ గొంతసాహాయ్యకారి యగుచున్నది. ఇంతటి మహాపరిశోధన జరిగి యామహార్థము లన్నియుఁ గథారూపమున మిగిలిపోవుటకు నెన్ని యుగములు కావలయునో విచారింపవలయును. ఎంత వెనుకకుఁ దోసినను భాషాచ్ఛత్యాల పదివేల సంవత్సరముల లెక్క చాలునట్లు తోఁచదు.

ఇప్పటికే గ్రంథవిస్తర మైనది. ఇతరపురాణములలోఁ జెప్పఁబడిన యనేకవిషయములు దీనిలో మఱలఁ జెప్పఁబడినవి. నారదపంచూడసంవాదము భారతములోని దిందులో నున్నది. ధర్మముయొక్కచతుర్యుగములయందలిస్వరూపమిచ్చటనున్నది.

మఱియు నొక్క విషయము. ఈపురాణము లొకదానినిజెప్పి మఱియొకదానిని జెప్పవని లేదు.

గీ. చెలిమిగలవారిఁ గనఁగ నుజ్జ్వల మయి తగు
కొమరులం జూడ సరసమై కొమరు మిగులు
కామినులఁ జూచినంత వక్రి నుగుచుండు
పగఱఁ గనగ నారక్తమై పరగు నక్షి ॥ (శి.పు. 517 పే)

ఇది యేదో నేత్రిశాస్త్రమువలె నున్నది. ఇట్టిది మఱియెచ్చటను గన్పించదు. మఱియొక విషయము,

గీ. భూపఁ డాశౌచమును భాయుఁ బదిదినముల
కల్ల ఋత్విక్కులుఁడు ద్వాదశాహములకు
పదియు నైదుదినములకు వైశ్యుఁ డొక్క-
నెలకు శూద్రుఁడు శుద్ధిఁగొనెదరు భువిని ॥ (శి.పు.427 పే)

ఇది యాశౌచవిషయము. అభినవషడశీతియు నిట్లేచెప్పుచున్నది. అభినవషడశీతి నేఁడములలో నున్న ధర్మశాస్త్రము.

ఈరీతిగా నీపురాణము బహుమహావిషయరత్నఖనియై యాంధ్రజాతి కొకతీరరాని కొరఁత దీర్చినదియై పొలిచినది.

ఈకవి పురాణము కాక యొక కావ్యముప్రాసినచో నెట్లుండునో యనిపించుచున్నది. ఈయనయందుఁ గావ్యరచనాశక్తి పరమాద్భుతముగా నున్నది.

గీ. అనిరధంబెక్కియాస్థపుఁడరుగుచుండఁ, దోడనేగంగయునుసముత్తుంగభంగ
రంగదున్నతమీనతిమింగిలాహి , నకృచక్రాంగచక్రాభినందితయయి.

ఇట్టిరచన కావ్యరచన.

శ్రీముదిగొండ నాగవీరయ్య శాస్త్రిగారు నా కీగ్రంథమునకుఁ బీఠిక వ్రాయ వలసినదిగా మద్గురుపాదులు శ్రీ చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి గారి యాజ్ఞ యైన దని నాల్గునెలలక్రిందఁ బంపిరి. ఇంత జాగోర్చిన యీయనయోర్మికి నానమస్కృతములు. ఒక యొత్తిడిలో నే నీగ్రంథము కొంచె మాలస్యముగాఁ జదువక తప్పినదికాదు. ఈమహాపుణ్యకథ నాచేతఁ జదివించి యొకజనుష్పారమ్య మైన పుణ్యమును నేను బలవంతముగా సంపాదించుకొనునట్లు చేసిన శ్రీ నాగవీరయ్య శాస్త్రిగారికి భవి ష్యజ్జన్మలతోఁగూడఁ గృతజ్ఞుఁడను గాక తప్పదు.

నమఃశివాభ్యామ్.

విశ్వనాథ సత్యనారాయణ, ఎమ్. ఏ.,
ఉయ్యూరు రాజావారి కళాశాల, బెజవాడ.

వ్యయ కార్తికశుద్ధ సప్తమి బుధవారము.

శ్రీశివాయ గురవే నమః

ఉపోద్ఘాతము

ఉత్తమకవితాసన్నివేశములచేతను, ఇతివృత్తావయవసంయోగితచేతను, సమగ్ర శైవవాఙ్మయసంఘటనముచేతను శివపురాణము పురాణవాఙ్మయమున ఉత్తమ స్థానము నొందినది. శివపురాణమునకును, కుమారసంభవమునకును కథావిషయ మందును, మనోహరరచనలయందును, హృదయంగమభావములందును మాత్రమే కాక కొన్నియెడల శ్లోకములందును బింబప్రతిబింబభావము గోచరించుచున్నది. రామాయణ మహాకావ్యరసాస్వాదతన్మయుఁడై తత్ప్రణితాచ్ఛాయలు ప్రతిబింబించు నట్లు రఘువంశ, మేఘసందేశముల రచించినవిధమున నీపురాణపఠనమున నద్భో ధితుఁడై కాళిదాసు కుమారసంభవమును రచించియుండవచ్చును. సాధారణముగా పురాణవాఙ్మయమున గోచరించు సుహృత్సమ్మితోపదేశముకంటె విలక్షణమైన ధ్వనివైఖరినే శివపురాణ మవలంబించినది. పురాణలక్షణములగు సర్గప్రతిసర్గాది వర్ణనములతోఁబాటు ధర్మసందేహనిర్ణయములు సచ్చటచ్చట గోచరించుచున్నను విశేషభాగములు రసవంతములగు కథావర్ణనలతో నిండియుండుటచేఁ గావ్యమును స్మరింపఁజేయుచున్నది.

శివలీలలు తత్సతీప్రభావము, ఆమె రూపాంతరమగు పార్వతీమాహాత్మ్యము జ్యేష్ఠపుత్రుఁడగు గణేశచరిత్రము, కనిష్ఠుఁడగు స్కందుని యవతారము క్రమముగా నొక్కొక ఖండమున వర్ణింపఁబడుటచేఁ గథలో నానుపూర్వి పోషింపఁబడినది ప్రభావద్యోతకములగు కథలు వివిధములైనను సర్వత్ర శివసంబంధ మనుస్యూతమి యున్నది, శివకుటుంబవృత్తాంత మంతయుఁ బ్రతిపాదింపఁబడుటచే విపులమగు శైవ వాఙ్మయ మిందిమిడియున్నది. శివకథాజిజ్ఞాసువుల కిది యొక నిధానమైనది.

మహర్షులు యజ్ఞయాగాదులందు నిర్వృత్తకర్మలై శేషించినకాలమును సద్వినియోగ మొనర్చుకొనుటకుఁ బురాణశ్రవణ మొనర్చెడివారట. ధ్యాననిరతియందు కథాశ్రవణము, శ్రవణనిరతియందు ధ్యానము దృఢభక్తిసంపాదనకు సాధనము. భక్తిదార్ఢ్యము శీఘ్రసిద్ధికి కారణము. నిర్వ్యాపారత వ్యసనములకు మూలము. పురాణశ్రవణము నిర్వ్యాపారతను నిర్మూలించుటయేగాక దృఢభక్తిని గూర్చునది యగుటచే సత్పురుషుల కుపాదేయ మైనది.

ఆదర్శప్రాయులగు మహాపురుషుల జీవితము లనేకములు పురాణములలోఁ గన్పట్టును. వారి నడవడి సాధకుల కొజ్జబంతి. వారి యనుభవములు సందేహనివర్తకములు. వారి చిత్తస్థైర్య ముత్సాహదాయకము. వారి చరిత్రలు శ్రోతల చిత్తములపై నున్న తాదర్శముల ముద్రించును. భ్రమరకీటన్యాయమున వారిని భావించి తత్సదృశులగుటయు సంభవించును. పురాణశ్రవణ మిట్లు వీరపూజకు దీక్షాకంకణము.

వైదికవాఙ్మయమున సాక్షాత్కరించిన తత్త్వము సూత్రవాఙ్మయము నభ్యాకుర ముగ నసంధిగ్ధముగఁ గ్రమవిశేషయుతముగ నిర్మింపఁబడినది. ఆవిజ్ఞానమే పురాణ వాఙ్మయమున వివిధానుభవములతో, వివిధదృష్టాంతములతో, విపులవర్ణనములతోఁ, ఆకర్షణీయములగు నర్థవాదములతోఁ, బ్రబోధకములగు కథాసన్నివేశములతోఁ బితీర్పఁబడినది. ఆర్షవిజ్ఞానము వేదములయం దంకురించి, సూత్రములయందుఁ బల్లవించి, పురాణములందుఁ బుష్పించి ఫలించినది. అర్థవాదయుతములగుటచేతను, సూక్ష్మవిషయప్రతిపాదకములగు చర్చలు కనిపింపకుండుటచేతను సామాన్యమాన వులకై పురాణము లుద్దేశింపఁబడినట్లు తోఁచును. కాని ఉదాహరణయుతములగు కథలు, ప్రబలసందేహనివర్తకము లగుటచే మధ్యమాధికారులకును, ప్రబోధకార్థ వాదసంబంధముచే హృదయంగమములై యుత్తమాధికారులకును అభిరుచి కల్గించును. కనుకనే పురాణములు మహర్షులచేతను, ప్రవక్తలచేతను, సామాన్యమాన వులచేత నాదరింపఁబడుచున్నవి.

కొంతకాలమునుండియు పురాణవాఙ్మయముపై భారతీయులలోఁ గొందఱికి వైముఖ్యము ప్రబలినది. దీనికిఁ దగినకారణము లేకపోలేదు. సుమారొకశతాబ్దము నుండియు విదేశవిద్యాసంబంధముచేఁ బ్రజలలో భారతీయవిజ్ఞాన స్వరూప స్వభావ ములు మఱుగుపడినవి. క్రమముగా స్వవిజ్ఞానమున నపరిమాణబుద్ధియు, పరవిజ్ఞాన మున బరిత్యాయబుద్ధియు వృద్ధిపొందినవి. ఈ గ్రంథములందలి యర్థవాదములలోని గంభీరార్థము గోచరించుట లేదు. పురాణములు వారి కర్థవిహీనములై యొక జాతి జీవికకొఱకు కల్పింపఁబడిన గ్రంథములైనవి. మహర్షి రచితములు కావనితోఁచినవి. ఆధునిక పండితకర్తృకము లను వాదము బయలుదేరినది.

పురాణములలో నర్వాచీనకథలు గోచరించుట వీరి వాదమున కొకకారణము, వేదశాస్త్రవాఙ్మయములందు వలె ప్రతిపదసార్థక్యముతో రచన, బిగువు పద్ధతి నవలంబించుట పురాణలక్ష్యము కాదు. వానిని గురుముఖమున చర్చించి చదువు పద్ధతియు చిరకాలమునుండి నశించినది. అట్టియెడల సందర్భమున కుపస్కారకములగు

మరికొన్ని యర్వాచీనగాథలు వానిలోఁ బ్రక్షిప్తములగుట కవకాశములు లేక పోలేదు. ప్రబలనిదర్శనములు లేక గ్రంథములే కల్పితము లనుట మాత్రము సాహసము.

ఈగ్రంథము లన్నియు 'భూతపురాణము' లని కొందఱుఁ దోఁచుచున్నది. నీతులతోఁ బాటు భూతులును పురాణములందుఁ బొడగట్టవచ్చును. నీతు లుపాదేయములుగను, భూతులు పరిత్యాజ్యములుగను వర్ణింపఁబడియుండును. పురాణములందలి యీదాత్తవిషయములపై దృష్టినిలుపక తద్భిన్నములను మాత్రమే పురస్కరించుకొని వానిని నిందించుట, వార్తాపత్రికలలో వివాహవిషయము లనుమాత్రము వఱించి, పత్రికలు వివాహప్రయోజనములనులవంటిది.

కొందఱు పురాణములలోని కొన్ని విలక్షణాచారముల నూతగొని, ఆకాలమున యట్టి యాచారములు సర్వసామాన్యముగ నుండెఁడి వనుచున్నారు. అట్టివానిలో ద్రౌపదీవివాహ మొండు. దీనినిబట్టి ఆకాలమున స్త్రీలు బహుభర్తృకలై యుండుట ఆచారమని వాదింతురు.

అట్టి యాచారము సంఘసామాన్య మైనచో వ్యాసనారదాదిమహర్షులు పాండవులతో నాయాచార మపూర్వ మనియు దానివలనఁ గలుగు కష్టనష్టములయెడ జాగరూకులై యుండుఁ డని నీతి బోధించుటకును, గొన్నినియమముల నేర్పరచుటకును హేతు వేమియో గోచరింపదు.

జిజ్ఞాసువులై పురాణములఁ బఠించువారలకు వానిలోవివిధశాస్త్రగ్రంథగ్రంథులను వివరించువాక్యరత్నములుదొరకును. అష్టైశ్వర్యములకాకరమయ్యునుదిగంబరుఁడై భిక్షాటనమొనర్చుచు,అర్ధాంగమునసంబీకనుదాల్చియు జితేంద్రియుఁడై, యోగమునసమ్మించుచు,అంగిట విషమునుదాల్చియు మృత్యుంజయుఁడై తరుణనయస్సునొంది నిటలాక్షుఁ డయ్యును శాంతుఁడై భక్తుల కభీష్టముల నిచ్చు మహాదేవునిచరిత్రము భక్తుల కెట్టి నీతిని బోధింపదు? గుణాగుణములు తమ సహజవైరమును బరిత్యజించి పరమేశ్వరునం దనోన్యభావమున వర్తించినవి.

దేవతాస్వరూపములోని రహస్యము లేమి? ప్రతీకోపాసనము విగ్రహారాధనము అను రెంటికిని భేద మేమి? దేవతలు శక్తివిశేషములా? దేవుఁ డొక్కఁడే లేక పల్వురా? సర్వశక్తిమంతుఁడగు భగవంతుఁ డొక్కఁ డుండ వివిధప్రయోజనములకు వివిధదైవతముల నారాధింపవలయునా? దేవతలకును, మంత్రములకును సంబంధ

మేమి? మంత్రోచ్చారణమున దేవతలు సంతుష్టు లగుదురా? అను సందేహములు సామాన్యముగా కలుగును.

ఈశ్వరప్రతీక మారంభదశయందు చిత్తవృత్తినిరోధమున కొక రమ్యమగు నాకృతిగ భాసించి, ఆకర్షించుటయేగాక క్రమక్రమముగ, ఉత్తరోత్తరసోపానముల నధిష్ఠించు సాధకున కాలంబమై జ్ఞానాభివృద్ధికిని, ఆత్మసాక్షాత్కారమున కుపకరించును. విగ్రహములు శిలలతోఁ జేయఁబడినను వానిని శిలాబుద్ధితోఁ బూజించుట ఆరురుక్షువున కుపకరింపదు. లింగాకారమునుండి ఈశ్వరావతారము మార్కండేయునకు గోచరించునట్లును, స్తంభమునుండి నారసింహావతారము ప్రహ్లాదునకు ప్రత్యక్షమైనట్లును విగ్రహముల దేవతాబుద్ధితోఁ బూజించెడి యాస్తికులకు ఉపాస్యదైవరూప మా శిలావిగ్రహమునుండియే సాక్షాత్కరించును. నాటకదర్శనకాలమున నటునియందు వ్యక్తి విశేషబుద్ధికలవానికి ఆనందము కలుగనివిధమునను కావ్యమును పఠాత్మకముగా భావించు భావనావిహీనునకు రసపారిప్లవము కలుగనివిధమునను భక్తివిహీనునకు విగ్రహములచే బ్రతిపాదింపఁబడు దేవతారూపము గోచరింపదు. కామికునకు ప్రియురాలి ప్రతికృతి విరహాపనోదకమైనచో భక్తునకు విగ్రహరూపము మనసు కరగించునది కాకపోదు.

పురాణములందు వర్ణింపఁబడిన వివిధదేవతారూపములందు గంభీరార్థముండును. అర్ధనారీశ్వరరూపము నుదాహరణముగ నైకొందము. దీపమును వెలుఁగును విడదీయుటకు వీలులేనట్లు పరశివునకును, అతని మహిమ యగు శక్తికిని యెడబాటు సంభవింపదు. దీపము కదలకున్నను దానినుండి కిరణప్రసారము సంభవించినవిధమున నిష్పందతత్త్వమునుండి స్పందవిశేషములు (Vibrations) ప్రసరించును. అవి నాను రూపాత్మకముగ విభాగము నొందును. కాన నీయాదిమిథునమునుండి ప్రపంచమంతయు నభివ్యక్తమగును. కనుకనే కాళిదాసుఁడు వాగర్థములవలె నీమిథునము కలసియున్నదని, ఈరూపమహిమను అల్పాక్షరములతో నసదృశముగ వర్ణించెను.

వృషభ మీశ్వరుని వాహనము. అదినాలుగు పాదముల సంచరించుధర్మస్వరూపము. ధర్మము నధిష్ఠించి పరమేశ్వరుఁడు విహరించును. ఈశ్వరుఁడు త్రినేత్రుఁడు. తృతీయనేత్రము జ్ఞానమునకుఁ జిహ్నము. జ్ఞానదృష్టిసిద్ధించినవానికివ్యామోహము కలుగదు. కనుకనే తృతీయనేత్రమున నీశ్వరుఁడు మన్మథుని దహించెనందురు. వృద్ధిక్షయములు లేని ఆత్మకళ యితని శిరస్సునఁ జంద్రరేఖ. జ్ఞానధార నిర్మలగంగా ప్రవాహము. పంచభూతములును బంచశక్తులు. చెంగునదాటు హరిణమువంటి

మన స్నానతనిచే జిక్కినది. జాగ్రదాదిచతురవస్థలు చతుర్బాహువులు. వ్యోమకేశత నాగభూషణత దేశకాలాతీతత్వమును సూచించును. అహంకార మనుగజాసురుని జంపి గజచర్మాంబరధారియై 'మీరు నట్లొనర్చుడ' ని భక్తుల కుపదేశించుచు నటించును. నామరూపాత్మక మగు ప్రపంచమును భస్మ మొనరించి తనవిభూతిని బ్రకటించును. అతడు స్థాణువే గాడు. సర్వజ్ఞుడును.

శక్తిని దేహార్థమునం దాల్చిన శివుడు శక్తిమంతుడు. శక్తి శక్తిమంతుల కభేదము. దేవతలు బ్రహ్మాండములోని శక్తివిశేషములు. భక్తుల ననుగ్రహించుటకు కరచరణాద్యవయవములు గల రూపములనుగ్రహింతురు. స్వభావముగావారు పరోక్షప్రియులు. వివేకదృష్టిచే గ్రాహ్యులు. దృక్పథము మారనప్పుడు దైవసాక్షాత్కారము సంభవింపదు. ఇంద్రియములకు గోచరింపనందున దైవము లేడందురు. శరీరమును ధరించి దైవము ప్రత్యక్ష మైనను వివేకవిహీనుడు దుర్యోధనుడు కృష్ణునివలెఅతనిని దైవముగాదలంపడు. శ్రద్ధాభక్తులు గలవానికిబ్రహ్మాదులకువలె సర్వగతుడై వివిధశక్తులతో భగవంతుడు గోచరించును.

గోళాంతరములకేగుట చిరకాలము జీవించుట పశుపక్ష్యాదులభాష నభ్యసించుట తృప్తిపాసముల జయించుట అంతర్ధానము నొందుట హస్తిబలమును పొందుట కాయవ్యూహవిద్య నభ్యసించుట సిద్ధులను దర్శించుట దూరదృష్టి దూరశ్రవణాదుల నొందుట అష్టైశ్వర్యముల నవలంబించుట మొదలగు వర్ణనములు సామాన్యదృష్టికి అసంభవముగ గోచరించిన నవిశ్వాస్యములుకావు. యోగ సూత్రాదుల యందా యాసిద్ధులకు సాధనములు వర్ణింపబడినవి. శాస్త్ర సిద్ధములగు సత్యములను సంప్రదాయమూలమున నాచరించినవేగాని యథార్థము బయల్పడదు.

సంస్కృతభాష యందు నిజముగ నిట్టి విశేషములున్నచో మీరేల వెలువరింపరని ఆంగ్లవిద్యా విశారదులు పండితులపై దండెత్తుదురు. ఆంగ్ల భాషలోని పరమాణుశతాంశమున్నకై యొకప్రభుత్వమిశక్తులను దాచుట న్యాయ్యమైనచో పలుమతు రాక్రమణపీడ ననుభవించిన మహాత్ములీ యోగరహస్యములను దాచుటయు న్యాయ్యమే! యోగవిశేషానుభవములు సర్వ సామాన్యముగ లోకమున కందింపతలయునన్న నది యొక మానవునకు సులభ సాధ్యముకాదు. ఒక ప్రభుత్వము విశేషవ్యయ ప్రయాసముల కోడిగట్టి చిరకాలము ప్రయత్నించినసేగాని కృతార్థత కన్పట్టదు.

కనుక కేవలమునగాయదృష్టితోఁగాక న్యాయ్యదృష్టితోఁ బురాణములఁ బరిశోధించుట ప్రాచీన విజ్ఞానపునరుదయమునకుకారణము. విజ్ఞాన విశేషముల శాకరము లగుటవలననే నన్నయ్యకాలమునుండి నేటివఱకు నెన్ని నాగరికతలు మారిన నెన్ని రాజ్యములు మారినను పురాణశ్రవణాదులు నశింపలేదు. పురాణ వేత్తృత్వము వలువురాంధ్ర కవులకు యోగ్యతా విశేషముగఁ బ్రాచీన కాలమున రాజులచే స్తుతింపఁబడినది. నేడు వివిధశాస్త్రములతోఁబాటు పురాణ పరిశ్రమము కూడ నొక విద్యగా పరిగణించి విశ్వవిద్యాలయములవారు పరీక్షా బహూకరణాదుల నేల నిర్మింపరాదు ?

చారిత్రక విశేషములు గోళాంతర విశేషములు భూగోళ విశేషములు యోగ రహస్యములు ఓషధి మాహాత్మ్యములు మంత్రశక్తులు వివిధశాస్త్ర సంప్రదాయ ములు మొదలగు విజ్ఞాన రత్నములు పురాణఖనుల నుండి త్రవ్వి తీయవచ్చును. ఈ ప్రయోజనములకై పురాణములఁ బరివర్తించి సంస్కృత భాషానభిజ్ఞులకిచ్చుట పండితుల విధి. వారు వివిధశాస్త్ర విజ్ఞాన మహిమచే పురాణముల పరిశోధించుట ఆవశ్యకము. ఇట్టి విధినినిర్వహించుటకే బ్రహ్మశ్రీ ముదిగొండ నాగవీరేశ్వర శాస్త్రి గారిచే శివపురాణ మాంధ్రీకరింపబడినది.

అనూచానశైవాచార్యవంశమున జన్మించి తద్విజ్ఞానమును సమ్యగముగ్రోలుట వీరి ఆంధ్రీకరణమున కొక ప్రధానయోగ్యత. ఆంధ్రీకరణమున నన్నయాదుల మార్గమే యవలంబింపఁబడినది. రసవంతములగు ఘట్టములఁ బెంచుట, నీరసములను దుంచుట యను పద్ధతివలన తెలుఁగున పురాణములు కావ్యశోభ నొందినవి. కాని ఈమార్గమునం దొక లోప మున్నది. పురాణములలోని వివర్మనీయాంశములు సంస్కృతభాషానభిజ్ఞులకు సమగ్రరూపమునఁ బ్రకటనగుటలేదు.

శ్రీలక్ష్మీ హయగ్రీవాభ్యాం యతే.

శ్రీరస్తు చిరు ముదిగొండ నాగవీరయ్య మహాకవి నాశీర్వదించి వ్రాయునది ప్రాయము. ఆశీర్భయమశేషం బరి.

సహజకవిత లంకృతా! మిశ్రశివపురాణము నాకందిన మొదటిదినమునన్ ప్రగ్రంథమును మొదలిడి అపరిమిత్నముగ 93 దినములలో నట్లనుగునన్నను కందము "జిడ్డుపెరుగుపాయలు" అను పద్దెము నాకంటఁబడి యింతపెద్దపుస్తకమును బ్రత్యక్షరి పరిశీలనాపద్ధతితో ద్వ్యర్థముగా జూడఁగల శక్తిలేనివృద్ధుఁడనైతిఁగదా!"

అనినామనంబునకు విచారమునుగల్గించెను. మీగ్రంథమునందలి పీఠికోపోద్ఘాతము లను మున్నుడిని సాంగోపాంగముఁజదివి గ్రంథమునందుఁగూడఁగొంతవఱకు నాయూహాగములఁజదివి పరమానందమునుగొంచితిని. సహజకవితా ప్రియుఁడనగుటచే నట్టి కైతదొరికినప్పుడు దాని నామూలాగ్రమనుభవింపకపోతినని విచారమేగాని అభిప్రాయమొసంగుటకు నాయీఅనుభవముచాలు. మీపుట్టుకైతను మీజిడ్డుపెనుగు పద్యము చూచినతోడనేవడ్డించుమన్నది. కావునమీ పెట్టుకైతకాదు. అవకాశమున్నచో చూచుకొలఁది మీగ్రంథములో నాల్గవపాలంతసదభిప్రాయమీయనచ్చును. సుప్రసిద్ధులగు బ్ర॥ శ్రీ॥ విశ్వనాథసత్యనారాయణశాస్త్రి తూములూరి శివరామకృష్ణశాస్త్రి మహోదయులుప్రకాశిత పీఠికోపోద్ఘాతములకే నేనుగూడ నాదిగా సీగ్రంథమును జూచియున్నయెడల ప్రకాశింపుందును. కావున వారు ప్రకాశనవిషయమునలన్నియు మీశివపురాణమునందుగలవని నాకుదోచినది. అందుచే నాకెంటిని నేను యథార్థములని హృదయపూర్వకముగ విశ్వసించుచున్నాఁడను. ఇటను నాసొంతముగగూడ రెండుపద్యముల సీదిగువప్రకాశింపుదును.

ఉ॥ బమ్మెరపోతరాడ్విచిత ♦ భాగవతమ్మొ భవత్పురాణర
త్నమ్మునకీడుజోడనిమ ♦ నమ్మున నమ్మెదు విష్ణుశంభుశ
బ్దమ్ములఁ దీయ నీదుకృతి ♦ భాగవతమ్మయి యద్దినీపురా
ణమ్మయి గ్రాలుచుండెడును ♦ నారత మీధరనంచు నెంచెదఁ.

ఉ॥ తియ్యదనంబునందుఁగవి ♦ తిక్కనఁజక్కదనంబునందు న
న్నయ్యకవీంద్రుఁగమ్మదన ♦ మందల యొల్లనగూరి నేరిదో
యయ్య! త్రిమూర్తులీవొకఁడ ♦ వైతివహో! ముదిగొండనాగపా
రయ్య! మహాకవీ! శివపు ♦ రాణమహాకృతిసిద్ధవాగ్ధనీ.

నేనువయోవృద్ధుఁడనగుటచే నీయభిప్రాయము నాశీఃపూర్వకముగ ప్రకాశింపుము.

ఇట్లు శం—

కాశీకృష్ణాచార్యుఁ
గుంటూరు.

27-8-47

శ్రీశైలమహాపీఠాధ్యక్షులు, శతాధికగ్రంథకర్తలు, శివయోగి, మహోపాధ్యాయ బ్ర॥ శ్రీ॥ ముదిగొండ నాగలింగశాస్త్రులవారు—

సీ॥ అనఘ! నీకృతిరత్నంబు ♦ నాంధ్రశిశువు, శివపురాణంబుఁగనుఁగొంటి నాదరమున
కూర్చునేర్పున నెలకొన్న ♦ తోమలతను. నాయదికిఁ గూర్చెనిద్ధి యాఁనందగరిమ ని

గీ॥ గ్రంథబహుత్వమేయూర్ధ్వగౌరవమున, గొప్పుడై దుస్తరంబగు ♦ నిప్పురాణ
జలధిలంఘింప నలఁతులకలవియెయిది,భవవనధితోడదాఁటితి♦భవునికృపను. 2

ఉ॥ శైవుడ వాత్మవంశపర ♦ జాతుఁడవుర్వి విబుధాంధ్రభారతీ
కోవిదవాళివిఁగవివి ♦ గోపతివాహపురాణరూపసం
భావితకీర్తియైదగు భ ♦ వత్కృతి యీగతి నస్మదీయమో
దావహ మూట వింతయెటు ♦ లన్యులనే తనియించుచుండగన్. 3

క॥ అగజాపతిమహిమోన్నతి, నగణితఘననుగుణమణిగ ♦ ణాభరణంబై
నెగడుచునుండిన నీకృతిఁ, బగుగతిఁబొగడంగ నవ్వి ♦ ధాతిక్ష వశమే! 4

నీ॥ మనుజభావము విప్ర ♦ జనుపునరాతిల్లె. నద్ది శైవాన్వవా ♦ యజతి నెగడ
శైవవంశ్యతియును ♦ సాహితిచే నొప్పె, సాహితి కవితచే ♦ సఫలమయ్యె
కవితయు సన్నుతిఁ ♦ గాంచెసర్వోత్కృ, ష్టానాంధ్రశివపురా ♦ ణాఖ్యకృతిని
నీవు!సద్గుణరాజి ♦ యునోన్యభూషణ, భూమ్యతనొక్కఁడ ♦ బొగడఁగలవెవె! 5

గీ॥ నీలగళుకృప నీయుంద ♦ నిలిచెగాక, నిట్టిశుభగుణవంక్తికి ♦ హేతువైన
పూర్వపుణ్యంబునీయది♦నాగడదరి మి, యీప్సగుణపూర్తి!నాగవీ♦శేశాస్త్రి! 6

క॥ భవవిలయకారి హరివై, భవనిలయంబైసమస్త ♦ భవిశాలయళో
భవఖిలుచుండినినీకృతి, భువిపెంపుఁగాతమెల్ల ♦ పుడు గాశివలెన్. 7

గీ॥ గనుతదారుఁడవగునీకు ♦ శంకరుండు. సంపద చిరాయుపుసుఖంబొ ♦ సంగుగాత!
ధరణినీకృతియూచంద్ర ♦ తారకముగ,నిర్మలభవద్యశంబులో ♦ నిలుచుగాక! 8

గీ॥ వనచయుఁబుధపత్కృతి ♦ జదువుచుండి, గనుఫిశంబైతనర్చెదు ♦ శంభునికృప
నాయురారోగ్యయుక్తుఁడై♦యవవరతమునున్న తానందమునుబొందు♦చుండుగాత! 9

గీ॥ అనుచుముదిగొండనాగలిం ♦ గాహ్వయుండు, గసిజనతాతిహృద్యమై♦యసఁగు
నాంధ్రశివపురాణంబుగూర్చివి♦శేషమైన,తెనఁగునామోదముండెల్ల♦దద్ జ్ఞులలర 10

మిచిగొంత నాగలింగశాస్త్రి
తెనాలి.

4–8–1947

ఉపాధ్యాయపండితె పరిషదధ్యక్షులు – బ్రహ్మశ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రులవారు – భవశేశ్వరము–

బ్రహ్మశ్రీముదిగొండ నగవీ శేశ్వరకవిగారు సాదరముగా నాకంపిన నిజవిరచిత శివపురాణమను మహాకృతిలోని పెక్కు–భాగములు చదివి యెంతయుసంతోషించితిని. వ్యాసమహర్షి పేరబరగిన యీపురాణమును పేరనువదించిరన్న మాటయే

కాని యిది స్వతంత్రరచనగా సుబోధ్యము సుపాఠ్యము నై యీకవివై దుష్కవిత్వ వైదగ్ధ్యమును వెల్లడించుచున్నది. వీరియిట్టిరచనకు ముఖ్యముగా హరవిలాసాదు లాంధ్రీకరించిన కవిసార్వభౌముఁడు శ్రీనాథుని యధేచ్ఛానువాదము మార్గదర్శక మనుట తథ్యము. ఇది పురాణమేయైనను యిందలి ఖండములు ప్రబంధశైలిని కడచినవని పాఠకులు భావింపకపోరు. సంస్కృతవాఙ్మయమున శైవగ్రంథసంతతి యెంతేనికలదు. అందలి ప్రధానాంశములన్నియు నిందు కనవచ్చుట జేసి శివభక్తులకు భక్తిసర్వస్వమును, ఆంధ్రకవితాభిలాషుల కుత్తమప్రబంధమునై యీచంద్రార్కమీపురాణ మాంధ్రపని విలసిల్లునని యాసించుచున్నాను. ఈకవి యిట్టి మహాకావ్యము నిర్మించి తాము తెరి చి భక్తులను తరింపజేసిన వారైరి యనుట నిజము. ఆంధ్రవాణికిది మఱియొకమణిహారము—

18-3-47 మల్లాదిసూర్యనారాయణశాస్త్రి.

శ్రీతిరుపతి వెంకటేశ్వర ప్రాచ్యవిద్యాపీఠ ప్రధానోపాధ్యాయులు, సంస్కృతాంధ్రవాఙ్మయపరిశోధకాగ్రణులునగు ప్రకాశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రులవారు.

ఆర్య! మీచే రచితప్రకటితమైన శివపురాణమునందందు హాయిహాయిగాఁజదివి యానందించినాను. మీరు మీప్రజ్ఞను బహుకాలముడాచియుంచుకొని పరిత్రి పిపరచు కొని యీగ్రంథమునురచియించితిరి. శ్రీగురుపాదులు వెంకటశాస్త్రిగారును, మిత్రులు గుణగ్రహణపరాయణులు సూర్యనారాయణకవిగారును మెచ్చుకొన్నమీగ్రంథమును శాంభోటివాఁడు మెచ్చుట సిద్ధసాధనము, తదాపీఠమస్తు. మీగ్రంథము మహాగ్రంథము. మీరుమహాకవులు. గ్రంథయోగ్యతకుదగినరచనాయోగ్యతగలవారు మీరు. మీరచనారీతి మంచిపురాణపఠ్యానినాగినది. కుమారసంభవాది సంస్కృతాంధ్ర ప్రాచీనకృతులలోని శివకథలు మీపురాణములోనున్నవి. ప్రాచీనకవులీ శివపురాణమును జాలసంగ్రహించి తమకృతులందు వినియోగించుకొనిరి. మీగ్రంథ మీతెప్పు రాణ ప్రయోజనమును సర్వవిధములు నాంధ్రులకు సమకూర్చి గలిగియున్నది. నిర్దుష్టము, గుణవిహారమునగు మీరచన శ్రీవెంకటశాస్త్రిగారిచనువుబోలికలు గలదై నాకువేడ్కగొల్పినది. తీరిక లేమిచేఁబ్యాప్తముగా జదువులకును బరిత్రి స్తి తీరసవిమర్శముగాఁబఠింపులకును జాలకున్నాను. క్షమింపుము.

మీ సోదరుడు

వేటూరి ప్రభాకరశాస్త్రి

1-3-47 తిరుపతి

శతావధానులు బ్రహ్మశ్రీ వేలూరి శివరామశాస్త్రులవారు-

అయ్యా! నాము వయస్సుచేగనిష్ఠయ్య గుణములచే జ్యేష్ఠులు. నాయిం శివపురా
ణమును రచించి గురిష్ఠను బ్రాహ్మణులుగను, గురు పుత్రులను భ్రాతృమంతులుగను
జేసినందులకు మిమ్మభినందించుచున్నాను. అడియుటుండి. శతులపిదప బురాణ
ములు జ్ఞానభాండారముల- నాము వసిలలుపొకటి చక్కగా తెరచితిరి.
చిత్తగింపవలయును.

వేలూరి శివరామశాస్త్రి
నూరవరము - ఆత్మూరుటపా
కృష్ణాజిల్లా.

18-8-47

శ్రీభోగేశ్వరసత్యవత్యుపాఖ్యానాది మహాకావ్య నిర్మాతలు బ్రహ్మశ్రీ
ముల్లంపల్లి మల్లికార్జునశాస్త్రులవారు-

శివాయనమశ్శివాయ

ఆశీస్సు

ఆర్యా॥ ఘనిగొండనాగవీథి । శ్వరకవికృతశివపురాణకావ్యమిదం
జీయ దారవిచంద్రం । విబుధ పరితోషలాలనానాంద్రం. ౧

మ॥ కవితాచార్యుడు వెంకటేశ్వరు పరిష్కారమ్మునుంగాంచి; పై
గవిసమ్రట్టు సువర్ణ పీఠమును సింగారించు, మీ మాతృభ
క్తి విశేషమ్మరుదారిట్లు పొడపై దీపించు నీకావ్య మాం
ధ్రధూటీశుభకీర్తి పాశసుమసౌందర్యమ్ములం దిద్దుతెన్. ౨

శా॥ శ్రీవ్యూఢై జనియించినందుకు నీ జన్మమ్మె సార్థమ్ముగా
జీవుండిచ్చు కవిత్వశక్తి, జనసీ దివ్యాంఘ్రి సంసేవనక్
దావల్మూర్చి వెలార్చితి శివపురాణమ్మిం గవు ల్మెచ్చ, మే
ధావి గామణి! నాగవీరయకవీ! ధన్యుండ వీవెంతయున్. ౩

మ॥ కయుంటిన్ విరిపింప నచ్చటచటన్ విన్నాడ నీడేంతయుక్
గనగొంటిక్ భవదీయ సత్కృతిని శ్లాఘ్యమ్మయ్యె నీపూనిక, స
జ్జనశామాన్యము భక్తిబంధురము నీ సౌజన్యభాసపదా
శివమీ కావ్యము, సత్కవీంద్రసుమనస్సంతోషహేతమ్ముగుక్. ౪

ఉ॥ తీరిక చాలకున్న, నిజదేహముకంత సరిలేకయున్న, నీ
వోరిమితోడ నింతటి మహోన్నతి కావ్యము చేసి, గౌ
రీరమణుండు దాఁ దన చరిత్ర ప్రసిద్ధనహించు పొంఒ, నా
కారుణికోత్తముం డొసఁగుఁగావుత నిమఁ జిరాయురున్నతుకఁ.

మల్లంపల్లి మల్లికార్జునశాస్త్రి.
చిట్టిగూడూరు.

23—2—47

ఈ శ్రీమల్లికార్జున శాస్త్రులవారి తృతీయపుత్రులును, శ్రీకాంచీమహాత్మ్యాది గ్రంథరచయితలును, ఉభయభాషాప్రవీణులునునగు బ్ర॥ శ్రీ॥ మల్లంపల్లి వీరేశ్వర శాస్త్రిగారు.

అభినందనము.

శా॥ మామా శామహవంశ్యుఁడే యనిభసమ్మానమ్ము, నా రాశ్యభూ
సామాన్య స్మృతినూఁ, మన్యసతతాసంకోచభారమ్ముతుకఁ
బ్రేమమ్మునఁ విడనాడి మీకృతి నెడకఁ వీక్షింపఁగా, నాంధ్రభా
షామంజీరరవానుకారియగుచుకఁ సంతోషము ల్మీరెచ్చెడికఁ. ౧

మ॥ కలఁడా శైవులయందు నేమును మహాకావ్యక్రియాదక్షు, లో
మలభవ్యప్రతిభాభిరామునఁడవి వేగాఱుకఁ విచారింప నీ
విలసద్భావగభీర, మీరసగుణాస్వీతమ్ము, నానాజనుల
ఫల మీకబ్బము డెల్పె నీప్రమథభానమ్ముకఁ గవిగ్రామణీ! ౨

ఉ॥ కవులఋణమ్ముదీర్చికొనఁగల్గిన, నిన్నొకపాటివాఁడగా
గవియనరాదుగాక, శివకావ్యకథాకథనాధురీణునికఁ
గవియనఁజెల్లదే! బిరుదు కైకొన నొల్లని నీవినీతికిం
దవునిది నాగవీరయబుధప్రవరా! సుకవీ! మహాకవీ! ౩

23-2-47

మల్లంపల్లి వీరేశ్వరశాస్త్రి
Pandit N. S. College
Parnasala P. O.
Kistna (Dt)
(Via) Masulipatam.

సర్వతంత్ర కళాశాలాప్రధానాచార్యుడు బ్రహ్మశ్రీ తాడేపల్లి సాంబమూర్తి శాస్త్రిగారు – బెజవాడ.

అయ్యా! నాయభిప్రాయమును శబ్దసంక్షేపమున దెలుపుచొనుచున్నాను.

గీ॥ తేనె లొలెడి పల్కులతీపి బల్కు
వెలదిపల్కులతళుకులు వెలయు భార్య
సత్కవీశ్వరపద్ధతి జాటినట్టి
శివపురాణమ్ము నీసాంబశివుడు మెచ్చె.

తాడేపల్లి సాంబమూర్తిశాస్త్రి
బెజవాడ

22-2-47

ఆంధ్రవిశ్వకళాపరిషత్ప్రధానాచార్యులు, సాందర్యనందాదికావ్యనిర్మాతలు బ్ర॥ శ్రీ॥ పింగళిలక్ష్మీకాంతకవి ఎం. యే. గారు–

బ్రహ్మశ్రీ ముద్దిగొండ నాగవీరయ్యశాస్త్రిగారికి నమస్కారములు. మీరు దయతోఁబంపిన శివపురాణమందినది. చాలగ్రంథజ్ఞులు గ్రంథము నామమాత్రమున పురాణమేకాని రచనలో కావ్యమువలెనున్నది. అనగా పురాణోచితమైన వస్తుసన్నధారాశైలియు కావ్యోచితమైన రసదీప్తియుకలవన్నమాట. గ్రంథముచదివి నేను చాల ఆనందించితినని వ్రాయుట పునరుక్తి. చిత్రగించవలెను.

పింగళి లక్ష్మీకాంతము.
వాల్తేరు.

26-2-47

హైదరాబాదు నిజాం కళాశాల రిటైర్డ్ ప్రొఫెసరు బ్రహ్మశ్రీ కుసుగంటి సీతారామయ్యగారు. ఎం. ఏ.

కవివరా! తాము దయతో నాకిచ్చిన శివపురాణమును స్థాలీపులాకన్యాయముగా చదివితిని. మిక్కిలి యానందించితిని. పూర్వకవుల కైంకర్యమాత్రమును తీసిపోని తమవంటి విద్వత్కవుల కాలమున కూడ నచ్చటచ్చట మిగిలియుండుట మిక్కిలి ముదావహము. రసవంతమై, నిర్దుష్టమై ధారావాహికగా ప్రవహించు శైలిలో శివపురాణమును రచియించుట తమకు దక్కినది. తాము శైవులై యుండుట కూడ మరియొక విశేషము. కాక పోయిన శివపురాణహృదయమును మఱియొక వ్యక్తి గ్రహించియుండునా?

వృద్ధులయ్యు దీర్ఘకాలసాధ్యమగునిట్టి యపూర్వకార్యమును నిర్వర్తించిభాషామ
కల్లికి నూతనాలంకారమును సమకూర్చినారు. పోతన్నగారు "పల్కించెడివాడురామ
భద్రుండట" యన్నట్లు మిమ్ము నా పరిశీలుడు పల్కించినాడనుటలో నెట్టి యాశ్చ
ర్యమును లేదు. భగవత్కటాక్షము లేకయున్న నిట్టి యుద్గ్రంథ రచనము సుసాధ్య
మగునా?

గ్రంథమునందలి గుణజాలమును వీథికారచయిత లుగ్గడించిరి గాన నేనా పనికి
మానుట చర్వితచర్వణ మగుటయేగాక గ్రంథవిస్తృతియు నగును. ఈ శకాబ్ద
శూన్యార్థమున వెలువడిన యుత్తమ గ్రంథములలో తమ శివపురాణమొకటియని
చెప్పటతో తృప్తి నొందుచున్నాను. మీరు ధన్యజీవులు.

విధేయుడు

కురుగంటి సీతారామయ్య.

14—5—47.

89. బి. నాంపల్లి.

హైదరాబాదు—దక్కన్.

విద్వత్కవిరాజ, కవికులశేఖర, పాద్యసాహిత్యవిద్యాప్రవీణ బ్ర॥ శ్రీ
మారెపెల్లవిశ్వనాథశాస్త్రిగారు. ఎం. ఏ. ప్రొఫెసర్ నిజాంకళాశాల. హైదరాబాద్-ద.
అభినవపోతన శ్రీముదిగొండ నాగవీరేశ్వర కవీంద్రుని శివపురాణకృతి:

ఉ॥ శివపారమ్యము భక్తినుత్కలిక లక్షణంబుగానిండఁగాఁ
గవితావాహిని కావ్యకల్పముగాఁ గల్యాణనిష్యందినిం
బ్రవహింపంగ హృదిన్నింప పోతన మహోద్యానప్రసూనమ్ములన్
శివభావస్మృతిమాధురీరుచుల వాసింగన్నసత్కావ్యమిం.

కీ॥ శివపురాణ ముదారము నవ మతులము, నాగవీరేశ్వరకృతిఁ గనంగ నొప్పి
గుణసమంచితము హితమ్ము గురుతరమ్ము, పోతనార్యుడే నాగేశుఁ డితఁడరయ.

ఉ॥ భక్తి విరక్తి లోకహితవర్తన నిర్మలశైవదీక్షావాక్
శక్తి రసైకదక్షతయు సారవిశాలనవార్థిభావముల్
యుక్తియు నచ్ఛశిల్పము మహోదయమై తగు మీదుకావ్యమా
ముక్తిభుక్తికిఁ దగిన మూర్తి రచి చితివో కవీశ్వరా!

చ॥ వయసునఁ బెద్దలయ్య కృతివల్లభతన్ నవయౌవనుండుగా
నియమము ధార శిల్పమును నిగ్గుశబ్దము భావనమ్మ లో
నయమును బింకముక్ సరసనర్మకథార్థవిధానకల్పముక్
మెయిని దెనుంగు సంస్కృతులుమేల్ రతనంబులు మీదుకైతకున్

ఉ॥ పోకడ కూర్పు శబ్దములు పూర్వకవీంద్రులశాస్త్రగర్భమం
దేకడసెట్టిశక్తి గని యేపువహించినతీరు దిద్దుటల్
రాకల పండువెన్నెల చరాచరమోహనపూర్ణమూర్తిగా
మీకవితావధూటి దగుమేలిరుచుల్ దలఁతున్ గవిశ్రేష్ఠా!

8-8-47

"ఆనంద"
సరిపెల్ల విశ్వనాథశాస్త్రి
58 వ తరగతి హిందీ విద్యార్థి.

హైదరాబాదు ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధానాంధ్రోపాధ్యాయులు
శ్రీ॥ శ్రీ॥ రాయప్రోలు సుబ్బారావుగారు.
శ్రీ నాగవీరేశ్వరశాస్త్రిగారికి నమస్కృతులు—

శ॥ శ్రీశివపురాణరుచులు ప్రవ , హాశించెను యుష్మదుభయకావ్యవిరచనా
కౌశలమున శివవరధనా , వేశమె పాండిత్యబలమె వీరేశకవీ!

శ॥ శివ మనగ మంగళము త , చ్ఛివస్వరూపంబె యుల్లసిలు నానామా
నవసంతానశ్రీయో ! వివర్ధనకలాపమందు వీరేశకవీ!

శ॥ తొడిమెలలోమొగ్గలవలె ! నుడువులు కుదురై నయెడల నూల్లోనగనం
బడు శివునికంఠసరమట , బెడగారుచునీదుకవిత వీరేశకవీ!

21-8-47

రాయప్రోలు సుబ్బారావు.

శతావధానులు బ్ర॥ శ్రీ॥ నల్లాన్‌చక్రవర్తి శ్రీనివాస వెంకటాచార్యులుగారు—

బ్రహ్మశ్రీ ముదిగొండ నాగసీతేశ్వరశాస్త్రులవారి సన్నిధికి —

శాపమనుగ్రహించిన శివపురాణమును స్థాలీపులాకన్యాయమునుబట్టించితిని. కవితాకల్పశాఖికి కుక్కమూతిపిందెలు వేయుచున్న యీకాలమునందు ప్రతిభావ్యుత్పత్తులకు భ్యాసానుక్రమముల్లసిల్లుచుగ పురాణగ్రంథపఠనమొనర్చుగలను గోకవులుగలరని యనుందానందమునందితిని. ఎడనెడ నన్న యధిక్షేపోక్తులను సాహిత్యరీతిం జేసితిరి. రసస్ఫోరజనకమగు శ్రీ హాస్యతీవరమేశ్వరసాహిత్యము నారాధించి యీవార్ధకమును సార్థకముగాం చుకొంటిరి. నేటిసాహిత్యము మీరచన విశిష్టస్థానమలంకరింపదగినదని నాయభిప్రాయము. చిత్తగించవలెను.

వెంకటాచార్య

20-8-47 శిక్షణాభ్యాసి.

శిక్షణాభ్యాసము మద్రాసులోని ట్రైనింగ్ కాలేజీ ప్రిన్సిపాలుగారికి పంపిన బ్ర॥ శ్రీ॥ సన్నిధానము సూర్యనారాయణశాస్త్రిగారు

బ్రహ్మశ్రీ ముదిగొండ నాగసీతేశ్వర విద్వాంసులు శిక్షణాభ్యాసమును సాదరముగా రంజిలచేసిరి. దీనికిబీజకర్తలు విద్వాంసులు శ్రీ [illegible] గారే వీరికవిత్వమునందలి విశిష్టతను గ్రహించియు కవులకు ప్రోత్సాహమీయవలయునని వీరిపూర్వ [illegible] తీసి యాస్థానవిద్వత్కవులకొసంగిరి. మరియు బ్రహ్మశ్రీ [illegible] శివరామకృష్ణశాస్త్రిగారును వీరికగ్రంథము నామూలాగ్రముగా శోధించి వీరిప్రతిభావిశేషములను లెస్సగాఁజూపించియుండిరి. ఈయిరువురి వీరికలచే సత్కృతిని గతార్థమగుచున్నది. ఇతరులయభిప్రాయములు చర్వితచర్వణములే యగుచున్నవి. కావున నేనువారియిరువురి యభిప్రాయములతో నేకీభవించుచున్నానిమాత్రము తెలుపుచున్నాను.

శ్రీశాస్త్రిగారుకవిత్వమున సిద్ధహస్తులు వీరుగ్రంథమును విరచించిరి. వరమేశ్వరుడు వీరికి దీర్ఘాయురారోగ్యములొసంగి వీరిచే నింకనుశాస్త్రసేవను జేయించుగాతమని నాయాశంసనము—

సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి

25-8-47 44 వీరాకంపౌండు

శిక్షణాభ్యాసి.

శ్రీజటప్రోలుసంస్థానవిద్వత్కవులు బ్రహ్మశ్రీ వాజపేయయాజుల రామసుబ్బా రాయుడుగారు. బి. యే, స్నేహలత్కావ్యపఠనసంఘము-కొల్లాపూర్ణము.

శ్రీమత్పరదేవతాభ్యోనమః

అభినందనము.

ఉ॥ శశ్వదనంతకీర్తికరసాధనమౌ ముదిగొండనాగవి
శేశ్వరశాస్త్రిగారురచియించిన యీశివకావ్యమెన్నగన్
విశ్వమునందు వ్యాప్తమయి వేమనుబెంపును దెచ్చునట్టిదీ
శాశ్వతమైనసత్కృతిని రసజ్ఞులు మీరు తనారుచుండులన్

ఉ॥ రాజులు మెచ్చునట్లు కవిరాజులు మిక్కిలిమెచ్చునట్లు వి
భ్రాజితలీల నీశివపురాణమువ్రాసి వెలుంగుచుమీకిన్
దేజముదెచ్చినట్టి కవిధీరుడిరేం బహుళాంధ్రలోకమే
యోజనజేసినన్ జయబయోన్నతి గల్గును బారకాళికిన్

ఉ॥ కంజకుపడు దేవులెక్కాంనుగొమ్ము, గనినకల్లిదమ్ము కిదికావ్యమంచు
వినయమునిగురొక్కరాజన్యులిట్టి, వాగవిశేషుడై గుణజ్ఞుడన్న

ఉ॥ శివుని వీరెంచుమూలాలసిద్ధులది, యన్నశివపురాణంబెల్ల మిన్నగాగ,
వ్రాయువారికిగల్గునవారసుఖము, నిదువ్రాయువారికిగలుసంపదల వెల్ల.

ఉ॥ వ్రాసినకావ్య మెంత మధురంబని వల్కగనేర్తు? మేటియు
ల్లాసముగల్గు తెల్గుకళలన్ దనరారుచిరోక్తులుండె నే
వీసమునైనలోటు గనువింపదు చూతె ఘటన్నగాన్నగై
కైలాసనివాసుడీకవి కలంకృతిగ్రాసికీర్తినిచ్చుతెఱ.

వాజపేయయాజుల రామసుబ్బారాయుడు.
బి. యే.

కొల్లాపురము.

ద్రవ్యదాతలు

రూ-	మ॥ రా॥ శ్రీ॥
101	రుమాళ్ళకొండయ్య
50	వంగపల్లి వీరయ్య
25	ఉప్పలంచుబాలరాజయ్య
25	సోములపానయ్య
25	మనసానిలక్ష్మయ్య
25	బిజ్జాలలక్ష్మయ్య పద్మారామయ్య
25	తడుకశేంకరయ్య జక్కానిచంద్రయ్య
25	సాల్వేరు రామయ్య
25	తేలుకుంటవెంకయ్య
15	వారణాసిమల్లయ్య
15	నంబూరినాగభూషణంకృష్ణమూర్తి
15	మూలి రామలింగము రాములు

రూ-	మ॥ రా॥ శ్రీ॥
15	కోటగిరి తేజోలింగము
15	కోటిపల్లి గంగయ్య
15	ముచ్చెర్ల ఈశ్వరయ్య
15	పొట్టిపల్లి చంద్రయ్య
15	బచ్చు లింగయ్య
15	వంకమామిడిలింగయ్య బూచశేంకరయ్య
15	కైలాస శేంకరయ్య
15	పెద్ది రాజలింగయ్య
15	ఇరుకుళ్ళ శేంకరయ్య
15	వంగపల్లి లింగన్నగారి లక్ష్మయ్య

తప్పొప్పులు

— కీలకం —

పేజ	బంతి	తప్పు	ఒప్పు
10	11	నన్నయ్య	పెద్దన్న
24	20	నూక్ష్మ	నూక్ష్మ
25	9	పంచూడ	పంచచూడా
		— మున్నుడిలో —	
9	5	ఆర్యాదిభ్యోచ్ నుండి	ప్రజ్ఞాదిభ్యశ్చాచ్ నుండి-
		— గ్రంథములో —	
16	13	హాస్యమిద్ధరక	హాస్యతద్ధరక
88	18	భూసురులతోడ	భూసురులచేత
166	23	నరుదొప్పగా	జనవొప్పగా
317	1	ఎవ్వనికూఁతు	ఎవ్వనివు శ్రీ)
482	20	మదాంధకారము	మహాంధకారము
624	10	హిమరుణ్ముద్ధార్థకాంతంబు	హిమరుక్తోకాభిరామంబు
729	17	నాల్గువంద లేండ్లసంఖ్యం	నెన్మిదివంద లేండ్లసంఖ్యాం

దివ్యదాతలు

రూ॥	మ॥ శ్రీ॥
50	తోట అప్పయ్య
35	అన్నంరత్నయ్య అండ్ సన్స్ గార్లు
20	అమేటి పాపయ్య
15	మూసెట్టి రంగనాయకమ్మ
15	చందా రాజన్న
15	గోపిసెట్టి శంకరయ్య
15	శ్యాస చంద్రయ్య
15	బెజుగం చన్నయ్య వెంకయ్య గార్లు
15	బి. నరిసిములు కంట్రాక్టరు
15	కొమిరిసెట్టి శంకరయ్య

శ్రీ మహామహోపాధ్యాయాద్యనేక బిరుదాంచితులు, ఆంధ్రభారతకవులు బ్రహ్మశ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రులవారు — కవిసార్వభౌములు —

బ్రహ్మశ్రీ ముదిగొండ నాగవీరయ్య శాస్త్రిగారికి,

అయ్యా! మీరచించిన గ్రంథ మంతయుఁ జదువఁజాల నైతిని. అక్కడక్కడఁ గొంచెముగొంచెముగాఁ జదివితిని. కవిత్వము మిక్కిలి చక్కగా నున్న దని మనవి చేయుచున్నాను. మీరు కవితావిషయములో గొప్ప శుశ్రూష చేసియున్నారు. తత్ఫలితముగా నిట్లు సుకవిత్వ మలవడిన దని పండితులు తలంచుచున్నారు.

1–3–'47 చిత్తగించవలెను,

రాజమహేంద్రవరము శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి

—

కృష్ణాపత్రికాభిప్రాయము

శ్రీ శివపురాణము

శ్రీ ముదిగొండ నాగవీరేశ్వరకవి విరచితము, వ్యాసకృతములైన అష్టాదశ పురాణాలలోనిదగు నీయుద్గ్రంథము పురాణముల సాంధ్రీకరించిన పోతనాది మహాకవుల మార్గము ననుసరించి రచింపబడినది. సృష్టి, సతీ, పార్వతీ, కుమార, యుద్ధ, లీలా, లింగవైభవ, ఉమా, కైలాస, వాయవీయ, విద్యేశ్వరములను ఏకాదశఖండములచే నొప్పిన యీయుద్గ్రంథమును రచించిన నాగవీరేశ్వరకవి గారు పండితకవులు. శివభక్తి పారవశ్యమును బోధించు నీపురాణము వీరిచేతులలో బడి ఆంధ్రసరస్వతీహస్తభూషణమైన దని చెప్పవచ్చును, ఆరువేలపద్యముల యీగ్రంథము ఎచట చూచినను కుంటుపోని రచనాపటిష్ఠతచేత, కదళీపాకముచే, కండగల పలుకు బడిచే నొప్పారి రసము చిప్పిలుచున్నది. శ్రీ విశ్వనాథ సత్యనారాయణకవిసమ్రాట్టు రచించిన విపులమైనపీఠిక ఈగ్రంథముఖము నలంకరించుచున్నది.

19–4–1947 "శ్రీవత్స"

కృతికర్త
శ్రీ ముదిగొండ నాగవీరయ్య శాస్త్రి



కృతి పతులు

బ్ర॥ శ్రీ॥ ముదిగొండ వీరభద్రారాధ్యులు

వారి ధర్మపత్ని శ్రీలక్ష్మమ్మదేవమ్మగారు

శ్రీ శివాభ్యాన్నమః

శ్రీ శివపురాణము

సృష్టిఖండము

ప్రథమాశ్వాసము

విభుఁ డాత్మనేత్రసర ♦ సీరుహపూజనొనర్చి యేనుహా
దేవుని నుపసాదనియ♦తిన్‌గొనె సర్వసుపర్వచక్రవ
ర్తావహమైనచక్రము సు♦ధాంశుఁడుఁకెవ్వనిఁజెంది జక్కఁగా
పావధినొండె నట్టి సద♦యాత్ము శివున్ బరమాత్ముఁ గొల్చెదన్

చ. పెనిమిటిపెండ్లిడాన్ జనవు ♦ పెంపునఁజక్కఁగనెక్కి యక్కునన్
జనయగజేశునెత్తికొని ♦ తావలచేతఁగుమారునెమ్మొగం
బును దయమీఱఁబుచ్చుచున♦మోనమయంచు వచించుమాధవా
ద్యనిమితనాథశేఖరుల♦నాదటఁజూచునుమన్‌భజించెదన్. 2

క॥ సకలామరసముదయమునఁ, బ్రకటితముగఁదొల్తపూజఁబడసి ప్రమథనా
యకుఁడై కడు మాశాపిత, లకు మురుపిడుదంతిముఖుఁగొ♦లచెదన్ మదిలోన్ 3

ఉ॥ రుద్రమహోగ్రరోషమయ ♦ రూపముఁజేకొని దక్షుమూర్ధమున్
రాద్రతరార్భటిన్ దునిమి ♦ రాక్షసమర్దనముఖ్యులన్ భయో
న్నిద్రులఁజేసి భక్తుఁడను ♦ నిత్యముసాఁకెడుభద్రకాళికా
భద్రుఁడు వీరభద్రుఁడగు ♦ భంబిడుఁగావుత మాకునిచ్చలున్. 4

సీ॥ మధురసారభచారు ♦ మకరందబంధుర, శోణాబ్జ మొకకేల ♦ సొంపుచిలుక
లలితరాగాయతా♦లాపశోభితహేమ, వల్లకి యొకచేత ♦ వన్నెదొలుక
రసవస్వలంకార ♦ రమ్యభావవిశాల, పుస్తక మొకకేలఁ ♦ బొంకమొలుక
భర్తృపావననామ ♦ పరమజపోజ్జ్వల, మణిమాల యొకచేత♦మానుగులుక

గీ॥ సురభిసౌవర్ణవుమ్మక్కరాంతరమనోజ్ఞ, కర్ణికాసీనధాత్రిముఖమునవనుతు
వాణి నిర్జితశుకపికవాణి వాణి, గరిమనొసఁగ భజింతుఁ జొక్కమగుభక్తి.

సీ. షట్కాలశివలింగసమయసమర్చాభి, రాము శ్రీవేమనార్యగురుని
నిగమాగమార్ణవనిష్ణాతుఁభావన, భావుని వీరమల్లావధాని
శబ్దవిద్యాపాఠచతురుఁ జిజ్ఞావ్యూరి, వంశ్యు సీతారామపండితేందు
శతవధానమనీషి చంద్రులఁగిజ్కవి, గజకేసరుల శతగ్రంథకవుల

గీ. మతియు నేమాని రాజయన్మంత్రశాస్త్ర, వక్తమున్నగునాచార్యవరుల నాదు
చిత్తమున మేలిభక్తినర్చించి యుంచి, తొక్కలనొకండుకృతిసేయ నూహచేసి.

ఉ. శైవపురాణమిందును బశస్తము శర్వకథాసుధాభిధా
రావహసర్వభాగవిభవాస్పదధామము భూరివిస్ఫుర
ద్భావరసాభిరంజకము పాఠకకోటికి బూరుపార్థల
శ్లీలవిలసన్నివాసమని చిత్తమునందిగురొత్తువేడ్కతోన్, 7

చ. తెనుఁగొనరింపఁబూనితి సుధీప్రవరుల్ మదిఁబొంగ భారతీ
కనదురురత్నసంకలితకాంచనకాంచికలాపకింకిణీ
ఘనతరనిస్వనంబెసఁగఁగా వికసల్లలితారవిందసం
జనితనితాంతసారభలసన్మధురోక్తుల రక్తులేర్పడన్. 8

—* కవి స్తుతి *—

గీ॥ ఘనుల వల్మీకభూ వ్యాసకాళిదాస, భాస భారవి భవభూతి బాణ భట్టి
మాఘ శ్రీహర్ష బిల్హణ మల్హణాది, సంస్కృతకవీంద్రపదసార సములఁగి.

వ॥ ఆంధ్రకవులందు

ఉ. అంచితభక్తిఁగొల్తు విబుధావళి మున్నతవైభవంబునన్
బ్రాంచదమేయహర్షజనకాకరచారుపదప్రదాతలౌ
కాంచనగర్భ విష్ణు శశిఖండకిరీటులఁబోటిసేయుచున్
మించిననన్నయాదికవినేతల భారతధాతలన్ మదిన్. 10

కం॥ సోమని భీమని నాచన, సోమని శ్రీనాథబుధుని సూరన్నను బ్ర
జ్ఞామహితుఁ బెద్దనార్యుని, బ్రేమమ్మునఁగొలుతు వారిపెంపుఁబొగడుచున్. 11

శా॥ ఎందెందేనియు భ్రాంతిహేతుకముగా నేదేన్ దొసంగుండుటో
ప్పందద్ జ్ఞేంద్రులకేని యంతనెయెటుల్ పోనోపు సర్వంకషా
స్పందప్రోద్ధతభారతీరుచిరశుంభద్భుభసంరంభముల్
మందుల్ దీనినెఱుంగఁజాల రదిహే మంబాను మాకెంతయున్. 12

చ. తిరుపతివేంకటేశకవిధీరులు కావ్యములందు భారత
స్ఫురితపథానుబోధగతి ♦ సొంపులనింపిరి నేనునల్లి యా
దరమెసఁగంగ వాసువిధానవుభంగి నెఱింగి కబ్బమున్
బరఁగరచింతు దీనిపరిపాకము లోకమెఱుంగుఁగావుతన్. 13

క॥ మక్కికిమక్కిన్‌గూర్చుట, చక్కనిమార్కొంబుగాని♦చందముగుటనా
చక్కివిడనాడి నాయీ, ఘక్కిన్ బొనరింతులలిత♦పద్ధతిమెఱయున్. 14

క॥ శివలిఁగము రుద్రాక్షలు, శివలిఁగధరుండు గురుఁడు ♦ శ్రీఫలదళముల్
శివమంత్రము బూదియు నా, కవిరళభద్రంబులొసఁగు ♦ నర్థాంతస్థున్. 15

—* శైవాచార్యాది సత్కృతి *—

క॥ *పన్నిద్దఱు నూర్యులు నాఁ, బన్నిద్దఱు రేవణాది ♦ పాశుపతనుసం
పన్నిధులు బుధులు వారల, కున్నతులఁ బొనర్తునే నశంకితభక్తిన్ 16

వ॥ అందును

క॥ శ్రీకంఠుడనంగను వి, ద్యాకంఠుఁడు నీలకంఠుఁ ♦ డనునామములన్
లోకోత్తరఘనపుణ్యా, శ్లోకుండగు భావ్యకార ♦ సోమునిఁగొలుతున్. 17

ఉ॥ కొండఱు వ్యాసనూత్రములఁగన్ గనుగప్పి యపార్థకల్పనల్
బొందువడంగఁ బొత్తములఁ♦ బూన్చిన వందురుచున్న వ్యాసమా
నిం దనుపంగ నూత్రగత ♦ నిశ్చిత త్వముఁదెల్పి శైవరా
జం దనరించినట్టి గురు♦శేఖరుఁ గొల్చెద నీలకంఠునిన్. 18

సీ॥ హరుఁవొప్పఁగాంచి నే♦కామేశ్వరమున, నెవఁడబ్జముగ జని♦యించి మించె
శ్రీనీలకంఠ జే♦శికపదపద్మసే, వనమున నెవ్వఁడు ♦ వాసిఁజెందె
షడ్దర్శనంబుల ♦ సారపారముఁగాంచి, యెవఁడు సిద్ధాంతంబు ♦ లెనఁగఁజేసె
సర్వవేదార్థ ♦ విజ్ఞానంబుఁగొనితత్వ, మిదియంచు నెవఁడు దా♦నెఱుకపఱిచె

గీ॥ అతఁడు శ్రీహరదత్తుఁడా♦ఖ్యాతసర్వ, దేశరాజన్యగోష్ఠిని♦వేశకోవి
దాతిశయగేయసుయశోమ♦హామహుండు, శర్వనిభుఁడొందుఁగాతనా♦ఱన్నతులను

---

* 16 పన్నిద్దఱు రేవణాది పాశుపత మునింపన్నిధులు —
సిద్ధత్రయము : 1 రేవణసిద్ధుఁడు 2 మరులసిద్ధుఁడు 3 ఏకోరామసిద్ధుఁడు.
ఆరాధ్యత్రయము : 1 ఉద్భటారాధ్యుఁడు 2 వేమారాధ్యుఁడు 3 విశ్వారాధ్యుఁడు
పండితత్రయము : 1 మల్లికార్జునపండితుఁడు 2 శ్రీపతిపండితుఁడు 3 మంచనపండితుఁడు
ఆచార్యత్రయము : 1 నీలకంఠశివాచార్యుఁడు 2 హరదత్తాచార్యుఁడు 3 భట్టభాస్కరాచార్యుఁడు
వీరలు శైవమతి మూలాచార్యులు. వీరిలో 3 వ ఆచార్యుఁడు మొదలుకొని 9 వ ఆచార్యుని వఱకు దద్వంశ్యు లిప్పటివఱకు శైవమతాచార్య పురుషులై యేర్కొనఁబడుచున్నారు.

చ. *అలికముసన్ గృశానుతృళనండనిళంకరుఁడాఱుమోములన్
వెలయునిశక్తివాస్తుఁడు పవిత్రతపంబును గోలుపోనిక్ష్వా
కులుఁడలగాధినండనుఁడు ళాంభవభాష్యవిరాజి నాదుజో
తలఁగొను శైవపండితవిధాతృఁడు శ్రీపతిపండితుండిటన్. 20

గీ॥ ఘనభవకరాళపంకలంఘనపటిష్ఠు, బ్రహ్మవిద్యాప్రబోధన ప్రౌఢుఁభావ
నమతిఁగల్యాణపూర్వునానందయతిని, వేమఱునుతింతునాదుహృ ద్వ్యోమమందు. 21

క॥ ఆయుర్వేదకళావిధి, నైయనురాగమున నన్ను నావిద్యను బ్ర
జ్ఞాయుతుఁజేసిన నవరా, త్రేయు ములుగురామలింగ దేశికుఁగొలుతున్. 22

చ. శివపురవంశసింధుభవశీతలరశ్మి శిరీషపుష్పపే
లవహృదయుం డలంకృతిళలాలలితుండును నాకు నెయ్యుఁడున్
శివునిఁభజింపఁదత్పదముఁజెందినయట్టిడు నైనమల్లయా
ఖ్యవిబుధవర్యు నెంచెద మఁదాత్మమునందుఁదదాత్మ మెచ్చుచున్. 23

గీ॥ మఱియు నామాఁమధైర్యరమామహితుఁడు, శివపురాన్వయపాథోధిశీతభానుఁ
డాఢ్యుఁడుశివార్చనాపరమాంతరంగుఁ,డట్టిదుర్గాహ్వయునిమది యుందుఁగొలుతు. 24

గీ॥ ఘనుఁడు భోగేశ్వరాదిస తాక్ష్యసవిత,మల్లనుపలికులాబ్ధిహిమకరమూ ర్తి
మల్లికార్జునశాస్త్రి మాఁమకవిత్వ,మండనావహుఁడాత్మసమర్చ్యుఁడెపుడు. 25

వ॥ మఱియును

గీ॥ తూములూర్యన్వయసుధాబ్ధిసోముఁడిభ్య, సభ్యచరితుండుశాబ్దిక చంద్రుఁడస్మ
దీయకృతిరత్నమున్ సానఁదీర్చి నట్టి, దిట్ట శివరామకృష్ణశాస్త్రిని నుతింతు. 26

క. ఇఁక నెందఱోమనీషులు, ప్రకటితకవితాకళావిరాజితు లీమా
మకకృతికి వన్నెఁగూర్చిరి, యకలంకమతిన్ డలంతు నవ్వారిసిరిన్. 27

వ॥ పూర్వీనాచారంబుకతన నస్మదీయవంశచరిత్రంబు నొక్కించుక ముచ్చటించెద.

—* వంశానుక్రమణిక *—

కే॥ ధరణిన్ బ్రాహ్మణశాఖల, హరువగు నారాధ్యశాఖ యలరు నొకండం
దిరమగు మావంశము భా, సురభారద్వాజగోత్ర శోభితమగుచున్. 29

క॥ యాజుషశాఖాధ్యయన, భ్రాజితమై యిష్టలింగ భాస్వత్తరపూ
జాజాగరూకమై కడు, రాజిలు ననవరతమార్య రాజిస్తుతమై. 30

---

* 20 శ్రీపతి పండితారాధ్యులు : పూజ్యపాదులగు వీరు గూడ వైయాసిక మాత్రమూలకు శ్రీకర భాష్యంబును చేరితో పవిశేష శివాద్వైతభాష్యంబును రచించిరి.

వ. అందు

శా. శ్రీకాళేశ్వరలింగదివ్యకరుణా ♦ శ్రీభాగ్యజాతుండు లో
కైకఖ్యాతమహాతపోనియతదీ♦వ్యద్భవ్యతేజుండు వీ
తశోకాశల్యనిరస్తకల్యధికవ♦జ్రస్తోముఁ డొప్పొందెఁ జం
ద్రికలోపమముఁ డుద్భటార్యగురుమా♦ర్తాండుం డిలామండలిన్. 31

సీ. ఏ గరుండుండె ఖం♦డేందుమౌళిపని, వాసమా ముదిగొండ ♦ పట్టణమున
ఏ సుధీశ్వరుఁడొందె ♦ హిమగిరిజాభయా, సౌభాగ్యసుందరీ ♦ సాధ్వీపాణి
ఏ దేశికాగ్రణి ♦ యిచ్చె భోజాదిరా, జాధిరాజుల కిల ♦ నభవదీక్ష
ఏ మహాత్ముఁడు వాపె ♦ నీళశాపంబు భూ, తంబులై యున్న గం♦ధర్వతతికి

గీ. అట్టి నిరపాయగేయ వి♦ఖ్యాతపూత, విచకమలవనామోద ♦ నికరసార
కీర్తిపూర్తివిరాజితా♦ఖలదిగంత, రాళమండలుఁ డారాధ్య ♦ రాజమౌళి. 32

సీ. భంజించె బౌద్ధాది పాషండమతములఁ, బ్రతివాదు లెల్లన♦బ్రింబుఁడొంద
రంజించె పార్వతీ ♦ రమణమతంబు శాం, భవులెల్ల మేటిసం♦బరముఁ డొంద
విరచించె హరలీల ♦ వెలయసలంకార, సంగ్రహశాస్త్రంబుఁ ♦ జతురులలర
నార్జించె నిష్టలిం♦గార్చనాఘనయోగ, లబ్ధనిర్వాణక♦ల్యాణలక్ష్మి

గీ. భక్తు లుప్పొంగఁ గరతల♦ప్రాజమాన, శాంభవప్రాణలింగాను ♦ సంగశాత్మఁ
డై యనశ్వరగౌరీశ్వ♦రాధివాస, భాసురంబగు కైలాస ♦ పదముఁడొందె. 33

గీ. అట్టియారాధ్యమకుటని♦యస్వయమునఁ, బుట్టిచెలువొందిరనఘులు♦భూరియశులు
చంద్రశేఖరదేశిక ♦ చంద్రముఖ్యు, లవనిఁబలుపురు కలిదోష ♦ హారణచణులు.

వ. ఉద్భటగురుండు మొదలుచేసి వీరందఱు పెక్కుతరంబులవఱకు ముదిగొండ
యందుఁ గాపురముండుట ముదిగొండవారనంబరంగిరి. 35

క. మును రామలింగసత్కవి, జనమాన్యుం డుద్భటార్య ♦ చరితవిరచనం
బొనరించి వీరివంగడ, మున నెట్టిదో యెఱుఁగఁజేసె ♦ నందఱు మెచ్చన్. 36

వ. పడఁపడి వీరివంశ్యు లతిశయాభివృద్ధిఁ జెంది వేఱువేఱుగ్రామంబులందు వసించి
పెక్కుతరంబులు గడచుట ననోన్యస్వజ్ఞాతిధర్మంబుఁబాసి పెక్కు తెగలవారైరి.
అవ్వానిలో సుప్రసిద్ధు లనేకులు పొడమి పేరుపెంపున్గాంచినవారలందుఁ
గొందఱ నిందుఁ బేర్కొందు. 37

సీ. చిన్మయుదీక్షోది ♦ శివమతప్రగంథక, ల్పకశాఖి శ్రీవీర♦భద్రగురుఁడు
షడ్దర్శనాగమ ♦ శౌండుండు కేదార, లింగపండితరాజ ♦ పుంగవుండు

నందిగామాగ్రజ♦ స్మేందుండు వేదాగ, మాంభోధి వీరభ♦ద్రావధాని
కొండవీడున నున్న ♦ కుసుమకోమలకావ్య, కమనీయవీరభా♦గవతధాత

గీ. పాణినీయాగమాంత వి♦భాసితోరు, బాదరాయణశుకళా♦భరితమహిత
పండితస్ఫూర్తి రచితశై♦వప్రబంధ, రంగదురుకీర్తి శ్రీనాగ♦లింగశాస్త్రి. 38

సీ. ఎవ్వానిశుభనామ ♦ మేప్రొద్దు నుడివిన, జనుకుఖాపసం♦చయము దొలఁగు
ఎవ్వానిచారిత్ర♦మే శైవమండలి, కెల్లయాదర్శమై ♦ యెసఁగ మెసఁగు
ఎవ్వానిదాతృత్వ ♦ మెల్లదేశములందు, విఖ్యాతిఁగాంచి కా♦వించెఁదనివి
ఎవ్వానిసద్బోధ ♦ లెంతకాలంబేని, వినుచుఁగాంచఁదె కా♦విచు భక్తి

గీ. ఎవఁడు చేసిన మఠాళి♦కేష్టలింగ, పూజఁగావించెఁ బరులకుఁ♦బులకతతుల
నట్టిశ్రీశంకరారాధ్యుఁ♦డార్యబోధ్యుఁ, డనుపమానయశస్కుఁడై ♦యవనివెలసె

వ॥ ఇట్లు నిజాముసీమయందు నల్లగొండజిల్లాలోని నారాయణపురంబందుఁ గావురం బున్న మాతెగయందు

సీ. సహజాంధ్రపండితీ♦శాలి శివార్చనా, మానితాత్ముఁడు తాత♦మంత్రమూర్తి
* నిరతాన్నదానాభి♦నిరతుండు వీరభ, ద్రగురుండు తండ్రి స♦త్కవితయుండు
అమలగుణాఢ్యలై ♦ యలరినయట్టి శ్రీ, శరభమ్మనాగముల్ ♦ సవతితల్లు
లకలంకచారిత్ర ♦ హారితగోత్రోద్భవ, యైనలక్ష్మను మామ ♦ కీనజనని

గీ. సవతితల్లికుమారుఁడు ♦ శరభమూర్తి, యన్న శరభమ్మలాతని ♦ యనుజలిర్వు
రక్కలై నాకు వెలసిరి ♦ యమలమతులు, నాగవీరేశ్వరుండని ♦ నాదుపేరు. 41

చ. సిరులరహించు సైన్యపుర♦సీమ నసించెద నదిజాయమా
ళ్వరకరుణాప్రసాదిత వి♦భాసిత సత్కవితాయుతుండ భా
స్వరవిభవేష్టలింగగత ♦ భక్త్యతిమాత్ర పవిత్రగాత్రుఁడన్
గురుజనపూజనోత్సుకుఁడఁ ♦ గుత్సితలోకపరాఙ్ముఖాత్ముఁడన్, 42

గీ. తగరచించిథి మును సుధ♦చ్ఛావిమాహా, నాటకంబును శ్రీశైలనాథ♦దేవి
భ్రామరీశక్తి పీఠిటఁ ♦ బఠ్యశతక, మును సుపర్వోక్తి♦శివతత్త్వ♦బోధినియును.

ఉ. బమ్మెరపోతనాఖ్యకవి ♦ భానుఁడు భాగవతప్రబంధమున్
గమ్మని పూవుతేనియలఁ ♦ గ్రాలెడు మేలిమిశైలిఁదీర్చి ని
త్యమ్మగు తేజముఁ బడయఁ ♦ దామరసాక్షునకిచ్చె నార్యవ
ర్యమ్మ్ర కరమ్మ్రకాతుకభ♦రమ్మున గీతరవమ్మ్ర సేయఁగన్. 44

* మాతండ్రిగారగు ఈ శ్రీ వీరభద్రయ్యగారి షష్టిపూర్తి 70 సంవత్సరములకీతము నివాసస్థలిని వదిలి శిష్యుల యాహ్వానముచేత ఈ శకిందార్శిబాదుకుఁ గావురము వచ్చిరారు.

ఉ. పింగళిసూరనార్యకవి ♦ విజ్ఞవరుండు ప్రభావతీచరి
త్రిం గమనీయకల్పనల ♦ గమ్యతగొక్తులఁదీర్చి భక్తియు
క్తిం గృతినిచ్చెఁదండ్రికి సుధీమణు లంచితహర్షమొంద నా
రంగదుదారకీర్తికవి ♦ రాజకిరీటుఁడలంప నింపగున్. 45

వ. కావున నట్లే

—* కృత సమర్పణము *—

గీ. తల్లిదండ్రులకన్న నితరమంత్రంబు, లేదనివచించు శాస్త్రని♦నాదగరణి
తల్లిదండ్రుల కీప్రబంధంబొసంగి, ధన్యతను గాంతు నెల్లవిధములనేను. 46

ఉ. నాజనకుండు చాలఁగవ♦నంబునఁ బ్రేమముజెంది కావ్యమొ
డోజ గ్రహింప నెంచియును ♦ యోగములేక గతించె నిప్పుడా
యోజఁదలంచి తల్లికిని ♦ నొప్పగ నాదగుతండ్రి కీకృతిన్
ప్రాభాతభక్తి నిచ్చెదను ♦ భర్గుఁడు దీని ననుగ్రహించుతన్. 47

క. ఒకయాశ్వాసముఁదల్లికిఁ, నొకయాశ్వాసంబుఁదండ్రి ♦ కొసగెద నాయీ
సుకృతకృతి సిద్ధివారల, కఖలంకయశంబు నొసఁగు ♦ నాకల్పముగన్. 48

క. కృతిపతులఁటు తలిదండ్రులు, కృష్ణశ్రీవసుహపురాణ ♦ గీతంబఁటు యీ
కృతిరచయితనగు నేనిటఁ, గృతకృత్యుఁడనగుట కొంచు ♦ కృషిగావలెనే. 49

*క. ఉద్బోధకుఁ డీశ్వరుఁడఁట, సద్భావముతోడ నిద్ది ♦ సల్పుటయఁట యీ
పద్యంగము లేకయె కృతి, యున్మత్తగతి ఁబూర్తినొంది ♦ యలరుటయరుదే. 50

ఉ. మొక్కులు మొక్కి వేల్పులకు ♦ మోదముతో ననుఁగన్నయంతనే
మిక్కుటమైన రోగములు ♦ మేలొని నన్నలయింపఁ జింతతోఁ
బొక్కుచుఁ బెక్కుపాట్లువడి ♦ పొంకముఁగూరిచి పెంచి పెండిలిన్
జక్కఁగఁజేసి పెండ్లమును ♦ సంతతినిన్ననుఁ సాతుతల్లికిన్. 51

గీ. నన్నుఁగని పదమూడేండ్లు ♦ నాకునిండు, దాఁక నాకిష్టవస్తువ♦దానమున ము
దంబుఁగూర్చుచు విద్దెల ♦ ఁదార్పుఁగడఁగి, యుంతఁదాశివుఁ జేరిన♦యట్టిపితకు. 62

వ. సమర్పితంబుగా నేనాంధ్రీకరింపఁబోవు శివపురాణంబునకుఁ గథాక్రమంబు.

---

* పాఠాంతరము : ఉద్బవకరుఁ డీశ్వరుఁడఁట.

—★ గ్రంథారంభము ★—

ఉ. ఎల్లజగంబులన్ సలువ ♦ నొంచి విరించినిఁగాంచి ప్రజ్ఞతో
భిల్లఁగఁజేయు వేడములఁ ♦ బేర్మిఁగొసంగినవాని దీప్తిసం
ధిల్లసమస్తదేహులకు ♦ ధీస్ఫురణంబుఁ బొనర్చువాని నా
యుల్లమునందుఁగొల్తు నుమ♦నొప్పినడాతొడవాస నాదలన్. 53

క. శ్రీశైలసన్నికృష్టను, దేశోజ్జ్వలశివపురాఖ్య ♦ దివ్యపురభవా !
ఈశార్చనాభిరతకో, టీశారాధ్యేంద్రవరదు ♦ హితి ! లక్ష్మ్యంబా ! 54

వ. అవధరింపుము.

క. నైమిశవనమున లోక, క్షేమార్థము శౌనకాద్య♦ఋషిమానులు చే
తోమోదమొదవ సూతుని, తో మఱి గాలాపచయు♦చతురతరభాషిన్. 55

ఉ. పావనమూర్తి! నీవలన ♦ బల్మిఁ బింటిమి విస్ఫురత్పురా
ణావగతప్రమోదభరి♦తాద్భుత దివ్యకథాప్రబోధలన్
భావమునందు సంతసము ♦ పర్వెడు నైనను తృప్తిగా దదే
మో ! విన వేడ్కయేపొడము ♦ నుక్తులరక్తుల శక్తియొట్టిదో ! 56

కం. నీవలె విద్యావిభవము, నీవలె చాతుర్యధుర్య ♦ నిపుణత మఱియున్
నీవలె నవరసరుచిర వ, చోవిలసితధార లెవఁడు ♦ చూఱఁగొనుధరన్. 57

గీ. పారమేశ్వరవిజ్ఞాన ♦ భరితమూర్తి, వఖిలకల్యాణజనక నా♦నాగమార్థ
వేదివి పరాశరాత్మజు ♦ విమలచిత్త, మునకునచ్చిన శిష్యుఁడ ♦ వనఘ! నీవు.

గీ. ఎల్లవిద్యలసారంబు ♦ నెఱిఁగినట్టి, దిట్టవైనను బరులకుఁ ♦ దెలివిగలుగ
బోధసేయుకయున్నదా ♦ బొందునఘము, కలిమిగలిగియు నీయని కఠినుఁబోలె.

క. విద్యయు బోధనమును నన, వద్యాచారప్రచార ♦ వైభవముగడున్
హృద్యగతి మెఱయు నీకడఁ, బోద్యముగాదొక్కొ! యిన్ని ♦సొంపులు గుదురన్?

—★ శౌనకాదిమునులు సూతుని శివపురాణమును వినుచుమని యడుగుట ★—

ఉ. ఏది వినన్ మనంబునకు ♦ హెచ్చగుసంతసమావహిల్లి వే
ఱేది వినంగ వేడ్కజని ♦ యింపదు ముక్తిపతీ కరగ్రహం
బేదివినఁ లభించుఁ ♦ బరమేశ్వరుఁ డేదివినఁ బ్రసాదమా
పాదన సేయునట్టిది కృ♦పన్ సెలవిమ్ము మహాత్మ! మాకిఁకన్. 61

ఉ. ఎందునుగానిచూడ జగ♦ద్గీశ్వరబోధకమౌ చరిత్రమే
డెందమునందుఁ గుందడపి ♦ శ్రీవిగ మోక్షవధూటిసంగమం

బందిక నీయఁగాఁదగెడు ♦ నన్యమిఁకట్టిదిగాదు గాన మా
కిందున వేందుభృచ్చరిత ♦ మే మిన నింపగుసొంపగుఁజుమీ! 62

క. కావునను శివపురాణము, వేవేగఁ మాకు నిపుడు ♦ వినిపింపుము సూ
తా! విద్వజ్జనగీతా! నీవై దుషి దీప్తు లెంతొ ♦ నేరిమిదనరన్.

వ. అనుడు నంత సూతుం డాహ్లాదంబుతో

—* సూతుఁడు హర్షించి ప్రారంభము సేయుట *—

ఉ. ధన్యుఁడనైతి వంగడము ♦ తథ్యమబాధ్యయుశంబునొందె సా
జన్యనిధానులుఁ బుధులు ♦ సారతపోనిధులైన మీరు సా
మాన్యుఁడనైన నానుడుల ♦ మచ్చికతోవిని మెచ్చి క్రమ్మఱన్
మాన్యతతో వినన్ గడఁగి ♦ మంజుతరోక్తుల నిట్లుగోరుటన్ 64

ఉ. అందును నెల్లలోకముల ♦ కాదిమకారణుఁడై దనర్చు న
య్యిందుధరున్ భజించు నల♦యింపగు శైవపురాణరాజమున్
విందొనరింపుమంచు సర♦విన్ ననుఁగోరుట కింతయంతయుం
చుందలపెట్టరానిసిరిఁ ♦ జొక్కితి నిక్కితి సాటివారిలోఁ 65

సీ. శివపురాణముభువిఁ ♦ జేకుఱుదనుకనే, బ్రహ్మహత్యాదిపా ♦ పములు పొదలు
శివపురాణముభువిఁ ♦ జేకుఱుదనుకనే, కలిమహోత్పాతము ♦ ల్పొలుచుచుండు
శివపురాణముభువిఁ ♦ జేకుఱుదనుకనే, కాలకింకరులసం ♦ కటములొదవు
శివపురాణముభువిఁ ♦ జేకుఱుదనుకనే, శాస్త్రంబులు వివాద ♦ సరణిమించు

గీ. శివపురాణంబిఁకనుభువిఁ♦జేరుదనుక,బరమశివతత్త్వమెఱుఁగఁగాఁ♦బడదుపుడమి
శివపురాణమిఁకనుభువిఁ ♦ జేరుదనుక, దివ్యవిజ్ఞానమెంతయుఁ ♦ దేజరిలదు. 66

గీ. అట్టి శైవపురాణము ♦ నవనివినిన, జదివినను దత్ఫలంబునేఁ ♦ జాటఁగలనె?
పద్యమేనర్ధపద్యమేఁ ♦ బఠననేయ, వినినసర్వాఘవితతులు♦విడుపునొందు 67

వ. కావున నింతకన్న మేలు తెఱంగు వేఱొక్కండు లేదిఁకసత్వరం బుపక్రమించె
ద వినుండన్న నవ్వారలు హర్షంబుతో. 68

—* శౌనకాదిమునులు సూతునితో శివతత్త్వంబు తీరెఱిఁగింపుమనుట *—

గీ. ఎంతయేనియు శుశ్రూష♦ మెచ్చుచుండెఁ, జెప్పుమిప్పుడు కృపతోడ♦శివునితత్త్వ
మేమెఱుంగమగుణుఁడైన♦యీశ్వరుండు,గుణము నెట్టులఁజెందెనో♦యోవిదేంద్ర

ఉ. సర్గముకన్న మున్నుఁ ♦ బురశాసనుఁ డెట్టులనుండునింకనా
సర్గపుమధ్య నెక్కరణి ♦ జక్కఁగఁగ్రీడ యొనర్చుదానియ
త్సర్గమునం దెటుల్మరలఁ ♦ దావసియించుఁ గృపాళు! సెప్పుమా
భర్గుఁడు లోకశంకరుఁడు ♦ పన్నుగ నెట్లు ప్రసన్నుఁడయ్యెడున్. 70

చ. అతఁడు ప్రసన్నుఁడై జనుల ♦ కర్మిలినెట్టి ఫలంబొసంగు? నా
వితతదయాకరుండుగడు ♦ వేగిర మొంది ప్రసన్నుఁ డౌనటం
చతులితమౌ ననుగ్రహము ♦ నారయునంచును భక్తకోటులక్
వెతవడనీయఁడం చెపుడు ♦ విందుము విందుగఁ దెల్పుతక్కథక్ 71

గీ. బ్రహ్మ విష్ణువు రుద్రుండు♦పరమశివుని, యంశజులటంచు నందుఁబూ♦ర్ణాంశుఁడల్ల
రుద్రుఁడని వినుచుందుమూ ♦ రుచిరమూ ర్తి, విస్ఫురితలీలలను విని♦పింపుమనఘ! 72

క. రుద్రావిర్భావంబును, రుద్రాణీజన్మకథని ♦ రూపింపు విప
శ్చిద్రాజులు మెచ్చఁగవి, ద్వద్రమణా ! నీదుకీర్తి ♦ వర్థిలుభువిలోక్ 73

వ. అనిన విని సూతుండిట్లనియె.

క. ధన్యులు గృతకృత్యులుమీ, రన్యులవలెఁగాదు నిర్మ ♦ లాంతఃకరణుల్
మాన్యులు మురియుచు వినుతన, నన్యాదృశమైన ప్రమథ ♦ నాథకథనొగిన్ 74

గీ. శివకథానైష్ఠికమనీష ♦ చెలువుమీఱి, వెలసెనేనియు జాహ్నవీ ♦ సలిలమట్లు
పూతులనొనర్చు నాండ్రను♦ బూరుషులను, బృచ్ఛకుని♦విను వారిని♦వినుచువాని

క. భవరోగౌషధ మిదివినుఁ, డవిరళమోదమున నీప్సి ♦ తార్థప్రదమీ
శివచరితము నారదమా, నివరేణ్యుఁడుఁ దండ్రినడుగ ♦ నీరజభవుఁడున్ 76

గీ. సంతసంబలరఁగ నాత్మ ♦ జన్మనకువ, చించె నట్టుల మదికిరు ♦ చించునటుల
తపసులార! భవత్సన్ని♦ధానమందు, శాంకరయశంబు గానంబు ♦ సల్పువాఁడ 77

.... కథా ప్రారంభము ....

—* నారదముని తపస్సానరించుట *—

క. అని వేగమె సూతుఁడు దన, మనమునఁ బరశివచరణ స♦మర్పణమును న
ష్ఠానరించి యిట్లు పలికెను, ఘనమధురమరందసూక్తి ♦ కౌశల్యమునన్. 78

ఉ. నారదమానివర్యుఁ డొక ♦ నాఁడు మహేశ్వరభక్తియోగ దీ
క్షారతుఁడై తుషారగిరి ♦ కందరరాజమునొంది స్వర్ణ

చారుతరంగశీకరర ♦ సప్రసరప్రకరాలవాలమా
లూరరసాలసాలతరు ♦ లుంగలవంగ వనంబు నొక్కెడన్. 79

ఉ. కాంచి మునంబునచ్చియటఁ ♦ గావురమొంది వియన్నదిన్ గడున్
మించిన వేడ్కఁ గ్రుంకులిడి ♦ మేలుగ లోన 'శివోహ'మంచు మో
జించుచు నుండెనంతఁ గడఁ♦చెన్ జిరమాపయి వృత్రశేది వీ
క్షించి మునీశ్వరవ్రతముఁ ♦ జేవఁదొలంగి కలంగె నెంతయున్. 80

గీ. సంయమిదివంబుదనకై వ♦సఁబుఁజేసి, కొనఁగమదిఁబూనితపసుఁగై♦కొనియెనిట్లు
లేకయుండిన నిట్టు ల ♦ లోకదీప్తిఁ, బెద్దకాలంబొనర్చునే ♦ బిట్టుతపసు. 81

క. నేనూరకున్న నిటులే, మానకస్వారాజ్యమూడి ♦ మహితాత్మకుఁడీ
మౌనీంద్రు నొందు నిందను, మానములేదెంతయేని ♦ మదిఁ బరికింపన్. 82

ఉ. కావున నిప్డె తాపసుని ♦ గర్వమణంగఁగ నత్తపంబునేఁ
బూవిలుకాని సాయమున ♦ బూదియొనర్చెదనంచు వేగన
బ్భావజు నాత్మలో దలఁప ♦ బంచశిలీముఖుఁ డేగుదెంచి తా
దేవర! యేమి సెల్వనుడు ♦ దేవవిభుండనె నివ్విధంబుగాన్ 83

చ. మునివరుడైన నారదుఁడు ♦ మూర్ఖత, నాకధరాధి పత్యముల్
మనమునఁగోరి ఘోరముగ ♦ మంచుమలల్ దపియించుచుండె నీ
యనుచరరాజిఁ దోడ్కొనిర ♦ యమ్మున నమ్మునిఁ జేరికామవే
దనకు వశుల్బొనర్చి బలి ♦ తంపు తపమ్మును వమ్మొనర్పుమా! 84

మ. అని పంపఁ మరుఁడంతమాధవుఁ డియా ♦ పూధీశు గంధానిలుల్
దనవెంటఁ గొనిపోయి మౌనివరుచి ♦ త్తంబు త్తలంబొందిస్త్రీ
జనతాసక్తముగాఁగఁజేయఁగడఁగఁ ♦ సర్వేశ్వరాను గ్రహం
బున నమ్మౌని రవంతయేనిఁ జలనం ♦ బుఁ జెందకుండుటఁ 85

చ. కని మదనుండు భీతిఁగొని ♦ క్రన్ననినింద్రునిఁజేరి తద్విధం
బును నవబోధచేసిచనెఁ ♦ బొల్పగు నారదశక్తి కెంతయుఁ
మనమున మెచ్చెదేవపతి ♦ మౌని చిరంబు తపించి యంతసి
ద్ధిని గడియించి నానని మ ♦ దిఁ గరువంబువహించి మించుచుఁ 86

—* నారదమని, తపస్సిద్ధి యైనదనుకొని త్రిమూర్తులయొద్ద కేగుట *—

క. కామని జయించితిని యిఁక, గామాదినిఁ బోటిసేయఁ ♦ గంటినిజతపం
బీమాత్ర సిద్ధిఁజెందె నిఁ, కేమని యత్తపసుమాని ♦ హెచ్చగుకలిమిన్. 87

శా. కైలాసంబున కేగి యాత్మసుతతో ♦ గంభీరభాగ్యంబు స
ర్వాలంకారనితోడఁ జెప్పటకునై ♦ యచ్చోటికిం బోయి య
న్నీలగ్రీవునిఁ జేరి మ్రొక్కి మిగులన్ ♦ నీటూప్ప నాతోన్నతిన్
వాలాయంబుగఁ దెల్పెశంకరుఁడు "వా♦హ్వా"యంచు హర్షించఁగా. 88

చ. శివుఁడు మునీంద్రుగర్వమును ♦ జిత్తమునందు నెఱింగియున్ గడున్
బ్రవిమలమైనభక్తజన ♦ వత్సలతన్ విడనాఁకమ్మునిన్
ధ్రువధృనితోడ నిట్లనెఁ జి♦రంబు తపంబొనరించి సిద్ధివై
భవమునుఁ జెందితీవు మునివర్య! కడున్గడు సంతసించితిన్. 89

క. ఐన నొకమాట చెప్పెద, మానసమున నుంపుదీని ♦ మఱవకుమెపుడున్
మానీంద్రా! వైకుంఠుని, తో నుడువకు నీతపంబు ♦ తోరపుసిద్ధిన్. 90

క. అనిబోధించిన విని ముని, మనమున నదిలెక్కఁగొనక ♦ మఱియుఁ గమలజ
న్ముని యొద్దకేగి యట్టులె, తనకామజయంబుఁ దెలుపఁ ♦ దద్జ్ఞుఁ డతండున్.91

క. శంకరు ననుగ్రహంబునఁ, బంకజసాయకజయంబు ♦ వాటిలెమునికా
హొంకమెఱుంగకయితఁడిటు, మంకుతనమ్మొండె వదరు ♦ మాన్పెన నిట్టుల్.92

క. అనికొని నారదమునితో, ననియెఁ గుమారా! మహేశ్వ♦రానుగ్రహమ
ట్లనుపుగ మన్మథ జయము, బొనరించిన దందుఁగలుకఁ ♦ బోకుమెడందన్ 93

ఉ. మున్నట శంకరుండు తప ♦ మున్ బొనరించుచునున్న మన్మథుం
డన్నిటలాతఁ గెల్వజని ♦ యంతముఁ జెందెఁ దదీయదేవియూ
పన్నగభూషణున్ గొలిచి ♦ భర్తనసంగునిగాఁగ నొందెనా
పున్నెపుభూమి శాంకరవి ♦ భూతిజయించితి వీవుకాముని 94

క. చను మదరిపాలుఁ జెందకు, తనుజ! యనుడు నారదుఁడు హి♦తవునరయకయ
వ్వనజాతుని చెంగటకే, గిన నాతండరసి వేడ్కఁ ♦ గీర్తించెను మదితో. 95

ఉ. ఏమి మునీంద్ర! లెస్సె? యిపు ♦ డెచ్చటనుండి మదీయధామమున్
బ్రేమముమీఱఁ జేరితివి ♦ పెద్దయుఁ బ్రొద్దులు మించుఁగొండలో
నేమముమీఱఁగాఁ దపసు ♦ నెగ్గఁగఁ జేసితివయ్య! నీకు దీ
టీమహిమచ్చనే పెఱు ♦ పీంద్రులలో నొకఁడేనిఁ జూడఁగన్ 96

—* నారదుఁ డహంకరించుట *—

అ. అని బహూకరింప ♦ నమ్మని భాగ్యమునఁ, ధనధృతపసు పెంపుఁ ♦ దన్మిథిల్లి
గెలుపు హెచ్చుమీఱఁ ♦ గీర్తుచుఁ జెప్పెను, హరియు విని యొ మందహాస్యమలర.

వ. అంతఁ బుండరీకాక్షుండు,

క. విని యెందజయ్యమైన శి, వుని మాయాసరణిఁదపసి ♦ పొలుపఱియిట్టుల్
మనసిజుని నిల్వరించితి, ననిసారథోఁతలను♦గోయు నజ్ఞతబలిమిన్. 98

గీ. అనిమనంబునఁదలఁచిది♦వ్యబుషియుల్ల,మలరఁగాఁబల్కెఁమునియునుహారుసమింది
కంజసయనునితోఁనసె ♦ గాముఁడేమి. సేయఁగలఁడు మహోత్మక! ♦ చేవమాఱి.

క. అని గర్వపడి ముసీంద్రుఁడు, చనియెను దనయిచ్చకలిమిఁ♦జక్రాయుధుఁడ
మ్మునిపైఁగనుసి శివేచ్ఛన్, జనమాయను ద్రోవఁదానఁ ♦ దనరఁగఁజేయుచున్. 100

మ. హరినిన్ గాసి ముసీంద్రుఁడింగొచనఁబో ♦ నధ్వంబునంగొక్కఁచోఁ
బురమొక్కండగుపట్టుఁ గర్ధ్వరమయ ♦ ప్రోత్తుంగహర్మ్యంబు సుం
దరనారీసరసర్గసేవితము నా ♦ నావస్తుపన్నారిచం
ధుర మిష్యేష్టభవంబుమునియు ♦ గూఢాభిలాషాత్ముఁడై. 101

---* నారదుఁడు శ్రీపతిఁజూచి మోహించుట *—

మ. నగరున్ జొచ్చి నరేంద్రు నిరము నొగ ♦ దన్ గోనఁగానందు భ
వ్యగుణుం గప్పురినేలు శీలనిధియున్ ♦ ప్రఖ్యాతభూనేత రూ
పగుణాలంకృతయైన శ్రీమతియునా ♦ బాలన్ స్వకీ యాత్మజన్
దగురాజన్యున కీయఁగోరి పురమ ♦ త్యంతంబు గైసేసియన్ 102

ఆ. రాజవరులనెల్ల ♦ నోజమై బిలిపించి, తగస్వయంవరముఁ ♦ బొ సఁగఘటించి
పుత్రిహస్తమందుఁ ♦ బూదండనిడిమది, కిష్టమైనవాని ♦ కేయుమనియె. 103

ఉ. అత్తఱిమానియున్ జెదరి ♦ నట్టిమనంబున నందుఁజేర రా
జోత్తముఁ డాతఁడమ్మునికి ♦ నొప్పగ భాద్యము నర్ఘ్యమిచ్చి మేల్
ముత్తెపుగద్ది యొక్కనిడి ♦ పుత్రినిఁ దోడ్కొనివచ్చి మౌనిరాట్
సత్తము పాదపద్మములఁ ♦ జక్కఁగ మ్రొక్కఁగజేయు నాతఁడున్ 104

ఉ. కన్నెనుజూచి యుచ్చెరువు ♦ గాంచి ముసీంద్రుఁడు మన్మథాస్త్రసం
పన్న మనంబుతో నృపతి ♦ వర్యునికిట్లనెఁ బార్థివేంద్ర! యీ
సన్నుతగాత్రి దివ్యతను ♦ జాతవలెన్ గనుపట్టుచున్న దీ
చిన్నది యెవ్వతో చెపుమ ♦ చెచ్చెర ముచ్చటమీఅనాకిఁకన్

వ. అనిన నజ్ఞననాథుం డిట్లనియె.

చ. మునివర! నాదుకూఁతురు స ♦ ముజ్జ్వలరూపనిధాన దీనికి
ష్టనువుగ భర్తఁగూర్పఁగ స్వ♦యంవరమున్ బొఁసగించినాఁడ నా
తనుజకుఁగల్గుభాగ్యమును ♦ దద్జ్ఞులు మీర లెఱింగియుండుఁగా!
మనమలరన్ వచింపుఁడు న♦మస్కృతులన్ బొనరింతు మీకిఁకన్. 106

ఆ. అనుడు మౌనియనియె♦నధిప! నీకూఁతురు, కలిమిచెలువవో లె ♦ వెలయుసిరుల
విభుఁడు మరునిఁగన్న♦వెన్నుఁడే యనఁదగు, నట్టులమరుమీఱు♦హరుసమునను.

క. అనినొడివి నారదుండా, జనపతికడనుండి విష్ణు ♦ సన్నిధికివెసన్
జని యాయనఘునకారా, తనయ స్వయంవరవిధంబుఁ♦దగఁజెప్పివెసన్, 108

మ. హరి! నామానసమున్ హరించె నృపక ♦ న్యారత్న మెట్లోననున్
జరితార్థున్ బొనరించు మేల్సొబగు సం ♦ ధానింపు మాలోకసుం
దరియౌ నగ్గరితన్ బరిగ్రహము సే ♦ యంజాలనేనిన్బొరిం
బొరిఁబుప్పేషు శరాచ్చిఁగాల్పఁబడుదున్ ♦ బోనాడుదున్ ప్రాణముల్. 109

గీ. మేల్మిబంగారుబొమ్మ య♦మ్మెలఁతలక్ష్మి, తోడ నెనవచ్చు నీకైన♦తోయజాక్షి
అరమరయొనర్పకరుతయం♦దలరుదండ, వేయుఁగావున నీరూపు♦నీయునాకు.110

గీ. అనుచుఁ గడువేఁడుటయుహరి ♦ యల్లననగి,
యనియె మోమోటమరయనే ♦ యకట నీదు?
మాటనేఁ ద్రోసివేతునే ♦ మౌనితిలక!
చనుమటులె యిచ్చితిని జక్కఁ ♦ దనపురూపు 111

క. హరివచనమ్మును విని ముని, హరుసంబున నృపసుతా స్వ♦యంవరశాలన్
బిరబిరగఁజేరి యచ్చట, హిరణ్యపీఠి నివసించె♦నెంతయుఁ బేర్మిన్ 112

క. హరియొసగెన్ మునికి మనోహరమగు తనమేలిరూపు ♦ నఱుతవఱుపై
హరిశిరసున్ గూరిచెనిది,యరయక మునిగూరుచుండె♦నచటమురియుచున్ 113

ఉ. అచ్చటివారలందఱును♦నమ్మునియాకృతిఁజూచి నవ్వుచున్
బిచ్చబికారి యీతఁడిటఁ♦బెచ్చగువూనికిఁ గూరుచున్న వాఁ
డిచ్చెలిఁ బెండ్లియాడుతమి♦నీ దొరలన్ విడనాడి యీతనిన్
మెచ్చి వరించునే? యకట♦మీనవిలోచన యెట్టులేనియున్ 114

క. క్రోఁతికిఁ గొబ్బరికాయయె, యీతరుణీమణికి నాథుఁ♦డీతండైనన్
గోఁతిమొకము మునియితఁ డి,ట్లాతుర పడుచుండెఁ గన్నె♦నాసించికడున్ 115

గీ. అనుచు నచ్చటివా రను ♦ కొనుచునుండి,
రా జగన్మోహిని యనంగ ♦ నలరు రాచ
కొమిరె కూర్చుండియున్న భూ ♦ రమణవరుల,
నొక్కొకరిఁ జూచుచుం బాయు ♦ చుండెనందు. 116

క. నారదమునినిన్గని చె, న్నారెడు రూపంబువాన ♦ రాస్యముఁగని లో
గూరిమిఁజెందక తొలఁగెను, సారెకుమని యఱుతసాచి♦చక్కఁగనుఁగొనన్.

విష్ణుమూర్తి శ్రీమతినిఁ బెండ్లాడి వైకుంఠమునకుఁ దోడ్కొనిపోవుట.

క. అత్తఱిఁగమలాక్షుండా, బిత్తరియెడ వేడ్కఁజెంది ♦ పేరిమినొకరా
జోత్తముఁడై యటఁజేరుడు, నత్తలిరుంబోఁడినూచి ♦ హారము వేసెన్. 118

ఉ. అంత సరోజనేత్రుఁడు పి♦ యంబున నక్కలికిం గ్రహించి బల్
సంతస మొప్పఁగాఁదనదు ♦ సద్మముఁజేరె నరేంద్రులెల్లరున్
జింతిలి వేగ వేగముగ ♦ స్వీయపురంబుల త్రోవఁబట్టిర
ట్లంతయుఁ జూచి నారదుఁడు ♦ హా! యిదియేమి యటంచుఁ గించతో. 119

ఉ. వారిని వీరినిం దఱిసి ♦ బాలిక నెవ్వఁడు గొంచఁబోయె బం
గారుసరంబు నాయఱుతఁ ♦ గామిని వేయఁగఁబూనియుండె మీ
రారయుఁ డెందునున్నదొ ర♦యంబుననంచు మునీంద్రుఁడాడ గౌ
రీరమణప్రియుల్ మఱిమ♦ఱిక్ ముని౯గాంచుచు నిర్వరొచ్చెటన్. 120

చ. ।నగుచు నిటుల్ వచించి రల♦నాతుక నెత్తుకపోయె విష్ణు వ
మ్మగువ నినుఁ వరించునొకొ ♦ మర్కటవక్త్రుఁడ! చాలుఁజాలు నీ
మొగమును గన్నరోతవొడ ♦ మున్గడుఁ జక్కఁదనాలబాలకున్
దగుదునటంచు నెట్టులుమ ♦ నంబున నెంచితొ? కొంచకింతయున్. 121

క. బంగరువిరిసరమును నా, రంగారునురాళరాజ ♦ రాజగమనసా
రంగవిలోచన హరియఱు, తంగైసేసెను గ్రహించెఁ ♦ దన్వినతండున్. 122

ఆ. ఇటులవారు చెప్ప ♦ నీరసతోమని, వారిఁజూచిగినిసి ♦ మీరలిట్లుఁ
నన్ను వెక్కిరించి ♦ నారుగావున భువి, దనుజయోనిఁబుట్టుఁడనిశపించె. 123

క. వారలు జ్ఞానధనముచే, కూరినవారౌట మదినిఁ ♦ గుందకయెశివే
చ్ఛారీతినడచుమనని య, న్నారదునిక్ దూఱరైరి ♦ నడచిరెచటికో. 124

ఉ. అంతమునీంద్రుఁడాత్మముఖ ♦ మద్దమునన్ బరికించి విస్మయం
బెంతయుఁజెంది చక్రధరుఁ ♦ డిట్టులొనర్చినవాఁడటంచులోఁ.

—* నారదుఁడు విష్ణుమూర్తిని శపించుట *—

జింతిలిభగ్నభగ్నమను ♦ శ్రీఘ్రపురుషాగ్ని భరంబుతోనిశా
టాంతకుఁ జేరినిల్చికడు ♦ నాతతరౌద్రమయోక్తి నిట్లనెన్. 125

ఉ. మోసమటుల్ బొనర్చితి న ♦ మోఘనచక్రుఁడవంచు నెంచినే
నాసనుజెంది యట్లునిను ♦ యాచనచేసినదానికిట్లు బల్
దోసమనాకచేసితివి ♦ తుంటరి! కొంచెతనంబు చెయ్యు వి
శ్వాసవిఘాతకా! యురక ♦ సల్పినవెరము రిత్తపోవునే. 126

ఉ. పూనికతోడఁ గట్టికుడు♦పున్ నిను నీయఘమెంచిచూడు నా
మానసమున్ గరంచిన కు♦మారినిఁ జేకొని పల్వరందు నా
కీ నగుఁబాటుఁగూర్చితివి ♦ హెచ్చుగనీవిటు స్త్రీకతంబునన్
బూనెదుగాక పెన్వగను ♦ బూనెదుగాకపహాస్య మిద్ధరిత్. 127

క. మఱియుక్ వానరముఖమును, సరియైని నాకిచ్చిసట్టి ♦ చందమునకు వా
నరులే శరణంబొందురు, నరుఁడవు నీవగుచువగద ♦ నరునువుభువిలో. 128

గీ. ఇట్లుమునిశాపమిచ్చిన♦నీశ్వరేచ్ఛ, యనుచుఁబురుహోత్తముండెద్ది♦యనక కినుక
లేకయానందమననుండె♦వీడవెఱయ, శంకరునిమాయయంతన♦జ్జటిలుఁబాయ.

—* నారదుఁడు పశ్చాత్తపించుట *—

మ. మునివర్యుండు ప్రబోధమొందికినుకన్ ♦ భోగీంద్రతల్పున్ సెపిం
చిన దోసంబున కెంతయేని మదిని♦స్సీ! యంచు భీతాత్ముఁడై
వనజాతాక్షునిఁజేరి మ్రొక్కి చెడితిన్ ♦ బాపంబిటుల్ కట్టికొం
టిని సర్వామరవంద్య శ్రీవిభుని నే ♦ నిందించి కుందించితిన్. 130

ఉ. ఎట్లుమహాత్మ! నిన్ను శపి♦యించినదోసము నాకుఁబాయు నీ
వెట్లుభరించియొందఁగల ♦ వీచెడుతాపసి యేవమైనయీ
తిట్లు సహింపరానివిఁకఁ ♦ దీండ్రపుటల్కను ముక్కముక్కయా
నట్లుగ నన్నుఁజెండఁదగు ♦ నండజకేతన! చక్రధారచే. 131

క. అప్పగిది సేయవేనిన్, దెప్పరమగునిరయమొంది ♦ దిక్కఁగనకబల్
ముప్పునముతిగెదనిఁక, నాతిప్పలుపాయునటులే వి ♦ ధింపుముశిక్ష. 132

చ. అనియనినంత శ్రీదయితుఁ ♦ డల్లననవ్వినుసీంద్రుతోడని
ట్లనెమునిరాజ! యేలయిటు ♦ లాత్మమహిం గెదవంతయీశ్వరే
చ్ఛనునడుచుఁ మహీకక్రి వ ♦ శంబగునే పనిలేనియిట్టివే
దనఁగొనకమ్మహేశ్వరునె ♦ దన్ దలపోయుము పాయుమజ్ఞతన్. 133

చ. సకలముఁగాలచక్రమును ♦ శంకరుఁడేతిరుగంగఁజేయునా
యకుఁడతఁడన్ని యాత్మలకు ♦ నక్షరమూర్తి, కృపానువర్తి, మా
మకదయితుండు నిచ్చలు ర ♦ మాసతి యేనును దత్పదాబ్జముల్
దికమక లేక కొల్చెదము ♦ దివ్యమునీ! గుణుతింపు మింపుగన్. 134

ఉ. ఏననుగూడ శాంభన మ ♦ హాద్భుతమాయకులోఁగి యెప్పుడె
ట్లేనును బ్రహ్మదేవుఁడుమ ♦ హేంద్రుఁడుమోహము నొందుచుఁవగఁ
బూనుచు నుందుమట్లగుటఁ ♦ బూనిమతెన్నరుదాఁటఁజాలువా
రానియతిఁ గరంబెఱిఁగి ♦ యక్కట వెక్కసపాటు మానుమా. 135

— * విష్ణుమూర్తి నారదునకు హితోపదేశంబుచేయుట *—

ఉ. నీదగుహంకృతిఁ మలఁప ♦ నీలగళుండటు గూర్చెనీకునుఁ
నీదుముఖంబునఁ మరల ♦ నేర్పుగనాకును శాపసూక్తినా
పాదనచేసెఁ దాన గరు♦వంబు భయంబును మాను చిత్త మా
హ్లాదమునొంద నిందుధరు ♦ నన్వహముఁ భజనంబొనర్చుమా. 136

శా. దానఁ నీకఖముల్ దొలంగు సుచరి♦తఖ్యాతియేపొందు వి
జ్ఞానంబబ్బును డెందమందుఁగల నా♦నాసంకటాంకూరముల్
లోనఁ బ్రగ్గు శుభైకమూర్తివయి యీ ♦ లోకంబులఁ మింతు వీ
నీనేర్పున్ గని చేతురింక జనముల్ ♦ నిత్యంబు శర్వార్చనఁ. 137

క. మనసున వాకున గాత్రం, బున శంకరుఁగొల్చునతఁడె ♦ బుధుఁడును పుణ్యుం
డును ధన్యుండును వైదికుఁ, డును జీవన్ముక్తుఁడగుఁగ♦డున్ భేర్మిమెయిన్.

క. శివనామం బనియెడుఘన, దవహేతికి నఘవనములు ♦ దగ్ధములగునా
శివనామతరినిఁగొని యీ, భవసీరధి దాఁటవలె ను♦పాయమున ముసీ. 139

క. భవదవమధ్యంబునఁ జి, క్కువడినడచుచున్ గరంబు ♦ కుందెడువారల్
శివనామ సుధారస వృ, ష్టివలనఁ దెఱపిగొనికాంతు♪ ♦ సేమంబు భువిన్. 140

క. పలుజన్మంబులఁదవసున్, సలిపిననేగాని భక్తి ♦ శంకరునియెడన్
గలుగదు కలిగినయేని స, కలదేవులసరిగ శివునిఁ ♦ గనునట్లమరున్. 141

గీ. లాఁతివేల్పులసరిగ బా♦లశశిధరుని, యెడఁబ్రవర్తియొనర్చిన♦యేని మనసు
నందుఁజాపల్యవైఖరి♦నొందియమరు, నేని యాభక్తివితయగు♦ నెఱుఁగుమార్య!

క. వినుముని! యెందునుసామ్యము, గననిదియై చపలగుణము ♦ గననిదియై వా
సినిమెఱయు శంభుభక్తి భు, విని సర్వార్థంబులొసఁగు ♦ వేడ్కలుమించన్.

క. నుదుటను బూదియు నఱుతన్, రుద్రాక్షలునాల్కలో వి♦రూపాక్షునిపే
రొదవినచో నవ్వాఁడఘు, విదళనము నొనర్వఁగలఁడు ♦ విజ్ఞవతంసా. 144

క. పాపలసామ్ములఁదోఁచియు, పాఁపలఁగొట్టియును వేఱు ♦ పాపంబులనా
టోపంబున సల్పియు నా, పాపంబులఁబాయు శివుని ♦ భక్తిఁబడసినన్. 145

క. ఆపాదమస్తకము భ, స్మాపాదన మొందుమెప్పు ♦ డఖలాంగములం
దోపికరుద్రాక్షలఁగొను, శ్రీపంచాక్షరజపంబు ♦ సేయుము మానీ! 146

క. శివకథలఁజెప్పుమెప్పుడు, శివకథలను వినుచునుండు ♦ శివభక్తులనుఁ
శివునిన్ గొలుచుచునుండుము, శివతీర్థంబులకుఁజనుము ♦ సేమంబొనరున్. 147

ఉ. అందును వారణాసికిఁ బ్ర♦యాణమొనర్పుము దేవమౌని! ము
న్నుందుగ శంకరుండచటఁ ♦ బొంగుచు భూధరరాజకన్యతో
నందనరాజితో నమర♦నాయకముఖ్యులతోఁడ వాసమున్
బొందివసించు నయ్యదియ ♦ పూర్వము సృష్టికి శిష్టతల్లజా. 148

ఉ. అచ్చటనుండి యెల్లయభ♦వాయతధామము లీఱుచేసి సాం
పెచ్చఁగ సత్యలోకమున ♦ కేగి భవద్గురు సారసోద్భవున్
మెచ్చుగఁబూజసేసి పర♦మేశ్వరతత్త్వ మెఱుంగఁగోరుమా
సచ్చరితుండు శైవజన♦సత్తముఁ డర్సమెసంగఁజెప్పెడున్. 149

క. అనివనిచిన నతఁడునుగడు, మనమున సంతసముఁ జెంది ♦ మధుఁవైరికి వం
దనములఁబొనర్చి రయమున, ఘనపుణ్యవితానరాశిఁ ♦ గాశిన్ జేరెన్. 150

—* నారదుఁడు తీర్థయాత్ర సల్పుట *—

గీ. చేరి మిన్నేటియం దభీష్టమొంది, విశ్వనాథునిఁ దద్దేవి ♦ విఘ్నపతినిఁ
గొలిచి భైరవుఁబూజించి♦జలజనయను,మాధవునిభజియించిసం♦భరముమెఱయ

శా. శ్రీశైలేశు భజించి భ్రామరిని సం♦సేవించి శ్రీకాళహ
స్తీశున్ దత్సతిఁ బూజచేసి నటనా♦ధీశున్ దదీయప్రియన్
బ్రాశస్త్యంబుగఁగొల్చి పాండ్యవిభు ♦ దారాయుక్తునర్చించి రా
మేశున్ బర్వతవర్ధనిన్ బ్రియముమై ♦ నీక్షించి సేవించియున్. 152

గీ. ఏకసహకారవిభుని నా♦గేశుఁద్రయంబ, కేశు ఘుశ్మేశు నుజ్జయి♦నీశుఁ బ్రణవ
నాథు శ్రీభీమశంకర♦నాథు సోమ, నాథుఁ గేదారనాథుఁ ద♦న్నలినదృశల. 153

—* నారదుఁడు బ్రహ్మయొద్దకేఁగి శివతత్త్వంబుఁ జెప్పుమనుట *—

క. కొలిచి యజుఁజేరఁజని జో, తలసలిపి స్వవృత్తమెల్లఁ ♦దాఁ దెలిపివెసన్
నెలతలఁ దాల్చినదొరయ, క్కలిమిఁ దెలియఁగోరి భూరి♦కౌతుకమమరన్. 154

గీ. శివునితత్వం బెఱుఁగఁగోరి ♦ చేరినాఁడ, తండ్రి! నిన్నద్ది తెలుపుమా♦తత్త్వవేది
వీవగుట నగుణుండైన♦యీశ్వరుండు, గుణత నెట్టులఁ జెందెనో♦గోవిదేంద్ర. 155

ఉ. సర్గముకన్న మున్నుస్మర♦శాసనుఁడెట్టుల నుండునింకఁ దా
సర్గపుమధ్యనెక్కరణిఁ ♦ జక్కఁగఁ గ్రీడయొసర్చు దానియు
త్సర్గమునందెటుల్ మరలఁ ♦ దావసియించుఁ గృపాళు! చెప్పుమా
భర్గుఁడు లోకశంకరుఁడు ♦ పన్నుగ నెట్లు ప్రసన్నుఁడయ్యెడున్

చ. అతఁడు ప్రసన్నుఁడై జనుల ♦ కర్మిలి నెట్టిఫలంబొసంగు నా
వితతదయాకరుండు కడు ♦ వేగిరమందె ప్రసన్నుఁడౌనటం
చతులితమూ ననుగ్రహము ♦ నారయునంచును భక్తకోటులన్
వెతవడనీయడంచెపుడు ♦ విందుము విందుగఁ దెల్పు తక్కథన్. 157

గీ. నీవు వెన్నుఁడురుద్రుఁడా♦నిత్యమూర్తి, యంశజులటంచునందు♦బూర్ణాంశుఁడిందు
మౌళియనివినుచుందుమా♦మహితమూర్తి, విస్ఫురితలీలలను విని♦పింపుమనఘ.

వ. మఱియు నానీలలోహితుని యావిర్భావంబును, రుద్రాణీ జన్మోదంతంబును, సాకల్యంబుగ నెఱిఁగింపుమని ప్రార్థించుచుండ నంత సంతుష్టుండై విరించుం డిట్లనియె. 159

—* బ్రహ్మదేవుఁడు నారదునకు శివతత్త్వంబు తీరెఱింగించుట *—

ఉ. చాలఁగ సంతసంబొదవెఁ ♦ జక్కఁగలోకహితార్థివై యిటుల్
మేలుగ శైవతత్త్వము న♦మేయమెఱుంగఁగఁగోరినాఁడ వా
బాలశశాంకశేఖరుని ♦ భాస్వరవృత్తము విన్ననెట్టి పా
పాలసులేనిఁదత్కలుష ♦ మంటకగెంటి సుఖంతురాత్మజా. 160

శా. ఐనన్ బుత్త్రిక! శైవతత్త్వమును వి ♦ శ్యాద్యుండుఁ బద్మోద్భవుం
డేనున్ నిక్కమెఱుంగఁ జాలమిఁక యె ♦ ట్లేనర్కునిన్ దీపమ
ట్లేనిప్పట్ల నెఱుంగఁ జెప్పెదను వి ♦ న్మీనాదు! వైదుష్య వి
జ్ఞాన శ్రీపరిమాణమెంత వఱకొ ♦ జ్జంజేసి రంజించునో. 161

చ. వినుమఖిల ప్రపంచలయ ♦ వేళఁజరాచర వస్తుజాలమె
ల్లనులయమొంది నప్పుడఖ ♦ లమ్మి తమోమయమై యనర్కమై
యనలనిశాకర గ్రహధ ♦ రాంబువియత్పవమాన శూన్యమై
యనహమునై యరాత్రమయి ♦ యప్రతిమంబగు నప్రధానమై. 162

తే. పంచతన్మాత్రల వియు న ♦ ప్పట్ల వెలయ, వట్టిసూదుల బెజ్జమా ♦ నట్టిగట్టి,
బెట్టిదపు గుడ్డిచీకటి ♦ పెరిగియమర, నుండెసద్వస్తువొక్కండు♦నిండుమీఱి. 163

క. అదిమాటగు పోలికయ, ట్లాదవిన నది సదసదాఖ్య ♦ నొందును యోగుల్
సదమలచిత్తులు దీనిని, హృదయాకాశంబులోన ♦ నీక్షింపెదురున్. 164

ఉ. వాకులుడెందమాయెడను ♦ వైదుషిచాలక వెక్కసేకగుఁ బే
రేకసరాదు రూపునొక ♦ రేకయుతోఁచదు బల్పుచిక్కటల్
చీకటిలేవు పెద్దదియుఁ ♦ జిన్నదియాటయు లేదు పొడ్డునున్
గాకయుఁ బొట్టిగాక తగుఁ ♦ గానక యేదొకవర్ణవై ఖరిన్. 165

క. కలదని చెప్పిన యత్తొలి, పలుకు గడున్ జడియు యోగి ♦ భావసుగమమై
యలరెడు నవికారము ని, శ్చలము నిరాధారమగుచు ♦ సంయమివర్యా! 166

క. సత్యము జ్ఞానమనంతము, వ్యత్యయరహితంబునున్ జి♦దాత్మకమగుచున్
నిత్యానందమునగుచుఁ బ, రిత్యక్తోపద్రవ మల♦రె నొకమహామటన్. 167

గీ. అపమేయ మనారంభ ♦ మద్వితీయ, మాకృతివిహీన మవికాస♦మగుచు నిర్వి
కల్పమునునిర్గుణం బాత్మ♦కారణంబు, నగుచునిర్మాయమైయల♦రారునొకఁడు.

—* శివుఁడు సగుణుండై యేర్పడుట *—

గీ. విగ్రహము లేక యీరీతి ♦ వెలసి కొంత, కాలమైనంతఁ దనుదానె ♦ కల్పనంబు
చేసికొని యొకమూర్తియై ♦ చెలువుమిగిలె, లీలమెయిమించునేరిమి ♦ మేలుమీఱ.

వ. మఱియు సమ్మూర్తియు.

క. సర్వైశ్వర్యగుణంబుల, సర్వజ్ఞానమునఁ దనరి ♦ సర్వగమగుచున్
సర్వమునుఁ బరికింపుచు, సర్వాద్యయు సర్వనంద్య ♦ సర్వవడుగుచున్. 170

గీ. సర్వమును బోసరించుచు ♦ శాంతిశుద్ధ, రూపమైనట్టి మిథ్భంగి ♦ యేపు
మిగుల నంతనంతర్ధి నొందెఁబ ♦ రాత్మమైన, చుప్పరర్ధ మ్మయిమెల్లెడ ♦ నమరునద్ది.

క. ప్రాచీనంబయి రూఢం, బేచొప్పుమీఱట్టి బ్రహ్మ ♦ మిలుగడనుహాస,
ర్వాచీనులై వారు ప, రాచీనులు శివునిగాఁ గ్ర ♦ ఢంచేసిరొగిన్. 172

వ. అంతఁ గొంతకాలంబునకు.

—* సగుణశక్తి యేర్పడుట *—

తే. గీ. ఏకకుండయి తనయిచ్చ ♦ నెసఁగునీశ్వ
రుండుదనమూర్తినుండి యొ ♦ కొండుశక్తి
తనువుసృష్టించెనయ్యది ♦ తననుభాయ
కుండునట్టిది నీడ చు ♦ ట్లుండి కగను. 173

క. దానినెపగ్భకృతినిగాఁగఁబ, ధానముగా మాయఁగాఁగఁ ♦ దజ్ఞులనుదుర
ద్దానినె బుద్ధికి మూతను, గానెఱుఁగుము త్రిగుణకలిత ♦ గానెఱుఁగుమనీ!

క. ఆపెయె యంబికవినుమా, యాపెయె సకలేశ్వరియును ♦ నరుదొప్పఁగ న
య్యాపెయె త్రిదేవజననియు, నాపెయెయగు మూలకార ♦ ణాఖ్య కుమారా!

వ. మఱియు నమ్మహేశ్వరి రూపవిశేషంబుల గుఱించి పేర్కొనుటకు శక్యంబు
గాదు. 176

సీ. శంఖచక్రగదాసి ♦ శరకార్ముకాభయ, వరదాష్టహస్తముల్ ♦ వాసిమీఱ
ఇందుసహస్రభా ♦ యిష్ఠవిద్యుతి వొల్చు, ముఖదీధితిచ్ఛటల్ ♦ మురిపమెసఁగ
ఫుల్లారవిందవి ♦ స్ఫూర్తిమీఱెడు వాలు, కనుదోయికాంతి చొ ♦ క్కముగనిగుడ
నవరత్నమయములౌ ♦ నగలనొప్పిదమైన, తనువెంతొ మేల్మిసం ♦ తసమునీన

గీ. తలఁపఁగ నశేక్యమగు తేజ ♦ మలరుచుండ
నఖలమున కాదిహేతువై ♦ హరువుమీఱి
నొక తెయ్యెయుండి పెక్కురై ♦ యొప్పు పెంపు,
గలిగి యమ్మాయపాదలుమేల్ ♦ చెలువమమర. 177

గీ. పరమపూరుషుఁడైన య♦భర్గుఁడపుడు, ఫాలచంద్రుఁ డుమక్కంటి♦పంచముఖుఁడు
దశభుజుండును గర్పూర♦ధవళుఁడై శి, రమునగంగను జేతశూ♦లమునుదాల్చె.

క. అట్టిశిశుండును శివయును, బెట్టిదమగుపూన్కినొక్క ♦ వీడమరిచియం
దిట్టలమగుప్రేముడినొడి, గట్టి యొనర్చిరి చిరంబు ♦ కాపురమనఘా! 179

క. శివులకు నివాసమైతగి, శివనగరంబనఁగ బరగెఁ ♦ జేవమెయిలయం
బవుటనెఱుంగమిచేభువి, నవిముక్తంబనెడు నాహ్వా ♦ యంబును గానియన్.

క. ఆనందమూర్తులైన భ, వానీభవులకు విహార ♦ వనతలమైగా,
ఘానందజనకమగుటది, యానందవనంబనంగ ♦ నవనిఁ బెలసెన్. 181

క. అచ్చోట శివుఁడు శక్తియు, నచ్చపుఁదపసునను గాటమగు యోగమునన్.
హెచ్చగు విహారగరిమల, మెచ్చవసింపుచునొకప్డు ♦ మేలుగమదిలోన్. 182

శా. లావుర్జీవయు నోర్పునేర్పు బలము ♦ ల్లాసంబునుత్సాహ మొ
ప్పి వైదుష్యము చెల్మికల్మిగల ♦ నీఁబుత్రుఁబుట్టించిమా
యీవై రాజ్యవిభున్ బొనర్చిన భరం ♦ బెల్లన్ దలన్ దాల్చి, మా
కావిశ్రాంతియు యోగలీలలనపా ♦ యంబైముదంబీయుతన్. 183

గీ. అట్టులైనఁ దలఁపులను ♦ నలలు సత్వ
మనెడు రతనంబులును రజ ♦ మనెడువిద్రు
మలతయును దామసములౌమొ ♦ నలులుగలిగి
లాఁచునుల్లంపుకడలి సం ♦ కోచపఱచి. 184

ఉ. ఆతఁడె మాయనుగ్రహము ♦ నందిసృజించుఁ జరాచరంబుల
ల్లాతఁడె సర్వజంతుతతి ♦ నర్మిలిఁ బ్రోచుచునుండు నెప్పుడె
ప్లాతఁడె యెల్లలోకముల ♦ కంతము గూర్పఁగలండు నిక్కమ
ట్లీతఁటి నట్టివాని నొక ♦ యీడ్యునిఁబట్టగఁజేయుటొప్పగున్. 185

క. అవ్వాని సాయమున మే, మివ్వనమున హాయిమీఱి ♦ నింపగుక్రీడల్
నివ్వటిలంగ రహించెద, మివ్వరుసగననుచు ఘనత ♦ రేచ్చావశతన్. 186

క. ఈలాగిరువురు దృఢముగ, నాలోచనసేయ నంత ♦ నా పరమశివుం
డాలోకసుందరిని నపు, డాలోకించెను సుధామ ♦ యాయత దృష్టిన్ 187

వ. అంత

—* విష్ణుమూర్తి జననము *—

క. వేడుకతో వారలుగని, రీ డెందునులేని యంద ♦ మింపగువానిన్
మూడు జగంబులనేలెడు, పోడిమిగలవానిఁ దమ్ముఁ ♦ బోలినవానిన్ 188

సీ. ఇంద్ర నీలముడాలు ♦ నీసడింపఁగఁ జాలు, నీలంపుమై నిగ ♦ ని గలవాని
వేయి రేకులతమ్మి ♦ విరులగెల్వఁగఁ, జాలువిరివైన కనుదోయి ♦ వెలయువాని
చెనఁటుల సమయింపఁ ♦ జేవగల్గిన సాధ, నములొప్పు నాల్గు హ ♦ స్తములవాని
అమృతంబుకన్నఁ దీ ♦ యఁగనొప్పుమాధురిఁ, గురిపించు నెమ్మోము ♦ గొమరువాని

గీ. పలురకములైన రతనాల ♦ వెలసిధగధ, గలు తనర్చు కిరీటంబు ♦ గ్రాలువాని
కౌస్తుభంబను మణియెద ♦ గలుగువాని, పసిఁడిపుట్టంబుఁగట్టిన ♦ బాలునొకని

ఉ. కాంచినతోడ బాలకుఁడు ♦ గ్రక్కునడాసి ననుస్కరించి బల్
మించిన భక్తిసంపదను ♦ మేలొని యోకరుణాలవాల! కాం,
క్షించెద నీకృపాగరిమఁ ♦ జేయఁగలట్టిది చెప్పుమన్న ఁబ్రే
మించిమహేశుఁ డిట్లనియె ♦ మెచ్చుచు సారసుధామయోక్తులన్ 190

సీ. జగముల నెల్లనిం ♦ డఁగఁజాలు తేజంబు, వెలయుట విష్ణునా ♦ వెలసెదీవు
కమలంబులను బోలు ♦ కనులు గల్గుటఁజేసి, కమలాక్షుఁడను పేరుఁ ♦ గాంతువీవు
రాకాసిమూకలఁ ♦ బోకార్చుటన్ జేసి, పై త్యారి యనుపేరఁ ♦ దనరఁగలవు
బంగారుపుట్టముల్ ♦ పసమీఱఁజుట్టుటఁ, గాంచనాంబరుఁడను ♦ ఖ్యాతిగందు

గీ. వంత మొందక చెండెద ♦ వచ్చుతాఖ్య, ఁజక్రని కురుల్గలుగుటఁ గే ♦ శవసమాఖ్య
యెల్లజీవుల మనసుల ♦ నెల్లరం జ, నము నొనర్చుట హరినామ ♦ మమరునీకు

క. పురుషులలోఁగడు నుత్తమ, పురుషుఁడవై యొప్పుకతనఁ ♦ బురుషోత్తముఁడం,
చురహింతువు సిరిఁజేకొని, ధర శ్రీధరుఁడ నెడుపేరు ♦ దాల్తువువత్సా

వ. మఱియు నల్లనివాఁడ వౌటఁగృష్ణుండవనియును నాలుగు భుజంబులు నొప్పుటఁ
జతుర్బాహుఁడవనియును విశ్వంబునెల్ల భరించువాఁడ వౌటంజేసి విశ్వంభరుఁ
డవనియునుఁ బరఁగుచు నీకనుబలుపేరులనుసార్థకంబులుగానొనర్చిధరించెదవు.

—* విష్ణుమూర్తి తపస్సుచేయుట *—

చ. ఇఁకను దపింపుమాపయిని ♦ నెల్ల నొనర్తువుగాకయంచుఁ బా
యకతనయందునున్ననిగ ♦ మావళినిశ్వసితంబొనర్చిపు,
త్త్రకునకొసంగి యంబికయుఁ ♦ దాను, దిరోహితులైరి విష్ణుఁడా,
ర్యకు శివమూర్తికిఁ బ్రణుతు ♦ లల్లనఁజేసి తపించె ధీరుఁడై. 194

ఆ. పదియురెండువేల ♦ వత్సరంబులుదపం, బరుదుగానొనర్చి ♦ యబ్జనయనుఁ
డఖిలసిద్ధికరుని ♦ హరునిఁగనన్ లేక, భోగులుమండనొక్కఁ మోతపోలిచె.

చ. "మరలఁదపింపుమోపికను ♦ మానకు చాలదు నీతపంబు వే
గిరపడఁబోకు శంకరుఁ డ ♦ కిల్బిషుఁడిష్టఫలప్రదాత ని
బ్బరమునుజెంది చేకొను మ ♦ నశ్యము సర్వవిధార్థసిద్ధులన్
హరి!"యననాలకించి యతఁ ♦ డానుడియంబరవాణిగానెదన్. 196

చ. తలఁచికడుఁ బ్రపత్తిమెయిఁ ♦ దద్దయుఁబెద్దయుఁ గాలమట్లు ని
శ్చలమగు తాపసవ్రతము ♦ సల్పుడు శంభుదయన్ సుఖాత్మమై
యలరుప్రబోధమొక్కఁడుద ♦ యంబయితోఁచిన నచ్యుతుండు పె
ల్లలరి మహేశతత్త్వవిభ ♦ వాయతసిద్ధికి నబ్రమొందుచున్. 197

గీ. చిరతపంబునఁ గడునల ♦ సినతనువున
నుండి జలధారలెంతయు ♦ దండిగాను
వెలువడుచు నుండనాతఁడా ♦ సలిలమందుఁ
బవ్వళించి నిదురఁజెందె ♦ బహుయుగములు. 198

క. నీరమునఁ దడవుకాలము, చేరివసించుటను జేసి ♦ చెన్నెసలారన్
నారాయణుఁడనుపేరున, నీరజాతుండు కడిఁది ♦ నీటూప్పభవిన్ 199

క. ఈలో వెలువడె నిరువది, నాలుగుతత్త్వములు ప్రణవ ♦ నాయకునిచ్చన్
మేలగువాని క్రమముఁ బరి, శీలనగావింపు మిపుడు ♦ చెప్పెద మానీ! 200

సీ. ప్రకృతినుంచి మహత్తు♦పరిధవిల్లెను దానఁ, ద్రిగుణాఢ్యయగునహం♦కృతిజనించె
నాయహంకృతిచేత ♦ నైదుతన్మాత్రలు, పరఁగె నవ్వానిచేఁ ♦ బంచభూత
ములువానిచేతను ♦ బుట్టె నింద్రియములు, పదిజ్ఞాన కర్మసం ♦ పాదకములు,
సాత్వికా హంకార ♦ జనితమై మనమది, పొలిచె వీనినిజెంది ♦ పుండరీక

క. అప్పగిది సేయవేనిన్, దెప్పరమగునిరయమొంది ♦ దిక్కఁగనకబల్
ముప్పునముతిగెదనిఁక, నాతిప్పలుపాయునటులే వి ♦ ధింపుముశిక్ష. 132

చ. అనియనినంత శ్రీదయితుఁ ♦ డల్లననవ్వినుసీంద్రుతోడని
ట్లనెమునిరాజ! యేలయిటు ♦ లాత్మమఱుంగెదవంతయీశ్వరే
చ్ఛనునడుచుఁ మఱొక్కరి వ ♦ శంబగునే పనిలేనియిట్టివే
దనఁగొనకమ్మహేశ్వరునె ♦ దన్ దలపోయుము పాయుమజ్ఞతన్. 133

చ. సకలముఁగాలచక్రమును ♦ శంకరుఁడేతిరుగంగఁజేయునా
యకుఁడతఁడన్ని యాత్మలకు ♦ నక్షరమూర్తి, కృపానువర్తి, మా
మకదయితుండు నిచ్చలు ర ♦ మాసతి యేనును దత్పదాబ్జముల్
దికమకలేక కొల్చెదము ♦ దివ్యమునీ! గుఱుతింపు మింపుగన్. 134

ఉ. ఐననుగూడ శాంభవ మ ♦ హాద్భుతమాయకులోఁగి యెప్పుడె
ప్డేనును బ్రహ్మదేవుఁడు మ ♦ హేంద్రుఁడుమోహము నొందుచున్వగన్
బూనుచు నుందుమట్లగుటఁ ♦ బూనిమఱెవ్వరుదాఁటఁజాలువా
రానియతిన్ గరంబెతిఁగి ♦ యక్కట వెక్కసపాటు మానుమా. 135

— * విష్ణుమూర్తి నారదునకు హితోపదేశంబుచేయుట *—

ఉ. నీదగుహాంకృతిన్ మలఁప ♦ నీలగళుండటు గూర్చెనీకునున్
నీదుముఖంబునన్ మరల ♦ నేర్పుగనాకును శాపమూక్తినా
పాదనచేసెఁ దాన గరు♦వంబు భయంబును మాను చిత్త మా
హ్లాదమునొంద నిందుధరు ♦ నన్వహమున్ భజనంబొనర్పుమా. 136

శా. దానన్ నీకఖముల్ దొలంగు సుచరి♦త్రఖ్యాతియేపొందు వి
జ్ఞానంబబ్బును డెందమందుఁగల నా♦నాసంకటాంకూరముల్
లోనన్రమ్రగు శుభైకమూర్తివయి యీ ♦ లోకంబులన్మింతువీ
నీనేర్పున్గని చేతురింక జనముల్ ♦ నిత్యంబు శర్వార్చనన్. 137

క. మనసున వాకున గాత్రం, బున శంకరుఁగొల్చునతఁడె ♦ బుధుఁడును పుణ్యుం
డును ధన్యుండును వై దికుఁ, డును జీవన్ముక్తుఁడగుఁగ♦డున్ భేర్మిమెయిన్.

క. శివనామం బనియెడుఖన, దవహేతికి నఖువనములు ♦ దగ్ధములగునా
శివనామతరినిఁగొని యీ, భవనీరధి దాఁటవలె ను♦పాయమున ముసీ. 139

క. భవదవమధ్యంబునఁ జి, క్కు-వడినడచుచున్ గరంబు ♦ కుండెడువారల్
శివనామ సుధారస వృ, ష్టివలనఁ దెఱపిగొనికాంతు♪ ♦ సేమంబు భువిన్. 140

క. పలుజన్మంబులఁదవసున్, సలిపిననేగాని భక్తి ♦ శంకరునియెడన్
గలుగదు కలిగినయేసి స, కలదేవులసరిగ శివునిఁ ♦ గనునట్లమరున్. 141

గీ. లాఁతివేల్పులసరిగ భా♦లశశిధరుని, యెడఁబవ త్తియొనర్చిన♦యేని మనసు
నందుఁజాపల్యవైఖరి♦నొందియమరు, నేని యాభ క్తివితయగు♦ నెఱుఁగుమార్య!

క. వినుమని! యెందునుసామ్యము, గననిదియై చపలగుణము ♦ గననిదియై వా
సినిమెఱయు శంభుభ క్తి భు, విని సర్వార్థంబులొసఁగు ♦ వేడ్క-లుమించన్.

క. నుదుటను బూదియు నఱుతన్, రుద్రాక్షలునాల్క-లో వి♦రూపాక్షునిపే
రొదవినచో నవ్వాఁడఘు, విదళేనము నొనర్పఁగలఁడు ♦ విజ్ఞవతంసా. 144

క. పాపలసొమ్ములఁదోఁచియు, పాఁపలఁగొట్టియును వేఱు ♦ పాపంబులనా
టోపంబున సల్పియు నా, పాపంబులఁబాయు శివుని ♦ భక్తిఁబడసినన్. 145

క. ఆపాదమస్తకము భ, స్మాపాదన మొందుమెప్పు ♦ డఖలాంగములం
దోపికరుద్రాక్ష-లఁగొను, శ్రీపంచాక్షరజపంబు ♦ సేయుము మానీ! 146

క. శివకథలఁజెప్పుమెప్పుడు, శివకథలను వినుచునుండు ♦ శివభక్తులనున్
శివునిన్ గొలుచుచునుండుము, శివతీర్థంబులకుఁజనుము ♦ సేమంబొనరున్. 147

ఉ. అందును వారణాసికిఁ బ♦యాణమొనర్పుము దేవమానీ! ము
న్ముందుగ శంకరుండచటఁ ♦ బొంగుచు భూధరరాజకన్యతో
నందనరాజితో నమర♦నాయకముఖ్యులతోఁడ వాసమున్
బొందివసించు నయ్యదియ ♦ పూర్వము సృష్టికి శిష్టతల్లజా. 148

ఉ. అచ్చటనుండి యెల్లయభ♦వాయతధామము లీక్షచేసి సాం
పెచ్చఁగ సత్యలోకమున ♦ కేగి భవద్గురు సారసోద్భవున్
మెచ్చుచ్చగఁబూజసేసి పర♦మేశ్వరతత్త్వ మెఱుంగఁగోరుమా
సచ్చరితుండు శైవజన♦సత్తముఁ డర్సమెసంగఁజెప్పెడున్. 149

క. అనిపనిచిన నతఁడునుగడు, మనమున సంతసముఁజెంది ♦ మధువైరికి వం
దనములఁబొనర్చి రయమున, ఘనపుణ్యవితానరాశిఁ ♦ గాశిన్ జేరెన్. 150

—* నారదుఁడు తీర్థయాత్ర సల్పుట *—

గీ. చేరి మిన్నేటియం దభీష్టమొంది, విశ్వనాథునిఁ దద్దేవి ♦ విష్ణుపతినిఁ
గొలిచి భైరవుఁబూజించి♦జలజనయను,మాధవునిభజియించిసం♦బరముమెఱయ

శా. శ్రీనైలేశు భజించి భార్గవిని సం♦సేవించి శ్రీకాళహ
స్తీశున్ దత్సతిఁ బూజచేసి నటనా♦ధీశున్ దదీయప్రియన్
బ్రౌశస్వంబుగఁగొల్చి పాండ్యవిభు ♦ దారాయుక్తుఁనర్చించి రా
మేశున్ బర్వతవర్ధనిన్ బ్రియముమై ♦ నీక్షించి సేవించియున్. 152

గీ. ఏకసహకారవిభుని నా♦గేశుఁద్రయంబ, కేశు ఘుశ్లేశు నుజ్జయి♦నీశుఁ బ్రణవ
నాథు శ్రీభీమశంకర♦నాథు సోమ, నాథుఁ గేదారనాథుఁ ద♦న్నలినదృశల. 153

—* నారదుఁడు బ్రహ్మయొద్దకేఁగి శివతత్త్వంబుఁ జెప్పుమనుట *—

క. కొలిచి యజుఁజేరఁజని జో, తలసలిపి స్వవృత్తమెల్లఁ ♦దాఁదెలిపివెసన్
నెలతలఁ దాల్చినదొరయ, క్కలిమిఁదెలియఁగోరి భూరి♦కౌతుకమమరన్. 154

గీ. శివునితత్వం బెఱుఁగఁగోరి ♦ చేరినాఁడ, తండ్రి! నిన్నద్ది తెలుపుమా♦తత్త్వవేది
వీవగుట నగుణుండై న♦యీశ్వరుండు, గుణత నెట్టులఁ జెందెనో♦కోవిదేంద్ర. 155

ఉ. సర్గముకన్న మున్నుస్మర♦శాసనుఁడెట్టుల నుండునింకఁ దా
సర్గపుమధ్యనెక్కరణిఁ ♦ జక్కఁగఁ గ్రీడయొసర్చు దానియు
త్సర్గమునందెటుల్ మరలఁ ♦ దావసియించుఁ గృపాళు! చెప్పుమా
భర్గుఁడు లోకశంకరుఁడు ♦ పన్నగ నెట్లు ప్రసన్నుఁడయ్యెడున్

చ. అతఁడు ప్రసన్నుఁడై జనుల ♦ కర్మిలి నెట్టిఫలంబొసంగు నా
వితతదయాకరుండు కడు ♦ వేగిరమందె ప్రసన్నుఁడౌనటం
చతులితమౌ ననుగ్రహము ♦ నారయునంచును భక్తకోటులన్
వెతవడనీయడంచెపుడు ♦ విందుము విందుగఁదెల్పు తత్కథన్. 157

గీ. నీవు వెన్నుఁడురుద్రుఁడా♦నిత్యమూర్తి, యంశజులటంచునందు♦బూర్ణాంశుఁడిందు
మౌళియనివినుచుందుమా♦మహితమూర్తి, విస్ఫురితలీలలను విని♦పింపుమనఘ.

వ. మఱియు నానీలలోహితుని యావిర్భావంబును, రుద్రాణీ జన్మోదంతంబును, సాకల్యంబుగ నెఱింగింపుమని ప్రార్థించుచుండ నంత సంతుష్టుండై విరించనుం డిట్లనియె. 159

—* బ్రహ్మదేవుఁడు నారదునకు శివతత్త్వంబు తీరెఱింగించుట *—

ఉ. చాలఁగ సంతసంబొదవెఁ ♦ జక్కఁగలోకహితార్థివై యిటుల్
మేలుగ శైవతత్త్వము న♦మేయమెఱుంగఁగఁగోరినాఁడ వా
బాలశశాంకశేఖరుని ♦ భాస్వరవృత్తము విన్ననెట్టి పా
పాలసులేనిఁదత్కలుష ♦ మంటకగెంటి సుఖంతురాత్మజా. 160

శా. ఐనన్ బుత్త్రిక! శైవతత్త్వమును వి ♦ శ్యాద్యుండుఁ బద్మోద్భవుం
డేనునీ నిక్కమెఱుంగఁ జాలమిఁక యె ♦ ల్లోనర్కునిన్ దీపమ
ల్లోనిప్పట్ల నెఱుంగఁ జెప్పెదను వి ♦ న్మీ!నాదు! వైదుష్య వి
జ్ఞాన శ్రీపరిమాణమెంత వఱకొ ♦ జ్జంజేసి రంజించునో. 161

చ. వినుమఖిల ప్రపంచలయ ♦ వేళఁజరాచర వస్తుజాలమె
ల్లనులయమొంది నప్పుడఖ ♦ లమ్మి తమోమయమై యనర్కమై
యనలనిశాకర గ్రహధ ♦ రాంబువియత్పవమాన శూన్యమై
యనహమునై యరాత్రమయి ♦ యప్రతిమంబగు నప్రధానమై. 162

తే. పంచతన్మాత్రల వియు న ♦ ప్పట్ల వెలయ, వట్టిసూదుల బెజ్జమా ♦ నట్టిగట్టి,
బెట్టిదపు గ్రుడ్డిచీకఁటి ♦ పెరిమయమర, నుండెసద్వస్తువొక్కఁండు♦నిండుమీఱి. 163

క. అదిమాటగు పోలికయ, ట్లూదవిన నది సదసదాఖ్య ♦ నొందును యోగుల్
సదమలచిత్తులు దీనిని, హృదయాకాశంబులోన ♦ నీక్షింత్రెపుడున్. 164

ఉ. వాకులుడెందమాయెడను ♦ వైదుషిచాలక వెక్కసేకగుఁ బే
రేకనరాదు రూపునొక ♦ రేకయుతోఁచదు బల్పుచిక్కటల్
చీకటులేవు పెద్దదియుఁ ♦ జిన్నదియూటయు లేదు పొడ్డునున్
గాకయుఁ బొట్టిగాక తగుఁ ♦ గానక యేదొకవర్ణవై ఖరిన్. 165

క. కలదని చెప్పిన యత్తొలి, పలుకు గడున్ జడియు యోగి ♦ భావసుగమమై
యలరెడు నవికారము ని, శ్చలము నిరాధారమగుచు ♦ సంయమివర్యా! 166

క. సత్యము జ్ఞానమనంతము, వ్యత్యయరహితంబునున్ జి♦దాత్మకమగుచున్
నిత్యానందమునగుచుఁ బ, రిత్యక్తోపద్రవ మల♦రె నొకమహామటన్. 167

గీ. అప్రమేయ మనారంభ ♦ మద్వితీయ, మాకృతివిహీన మవికాస♦మగుచు నిర్వి
కల్పమునునిర్గుణం బాత్మ♦కారణంబు, నగుచునిర్మాయమైయల♦రారునొకఁడు.

గీ. ఆద్యవర్ణంబికారమా ♦ నర్క–బింబ, నిభము దక్కి–నమున,నగ్ని♦నిభముగా ను
కార ము త్తరమునను మ♦కారమిందు, మండలప్రఖ్యమై మధ్య ♦నిండుకొనియె.

క. శుద్ధస్ఫటికాకారం, బిద్ధము పరమాత్మ మమల ♦ మీడ్యప్రభమున్
సిద్ధానందము దృఢ మప, విద్ధపరిచ్ఛేదమగుచు ♦ వెలసెనటుపయిన్. 231

వ. వెఱఁగుపడి యుద్దాని నారయుచుండ నంత రాజీవాత్ముండు శబ్దబ్రహ్మాత
నుండునుం బరబ్రహ్మంబును బరమేశ్వరుండునగు మహాదేవుని గాఁ గుతితించె
నంత నాశబ్దంబునందు. 232

క. బీజముయోనియు బీజిగ, రాఁ జెల్లెడు నాతివర్ణ ♦ రాజములందున్
బీజమునలున యుకారము, భ్రూజలుసలయోని హరియు ♦ వర్ణముమానీ!233

క. వెలసెడు బీజి మకారం, బిల రుద్రుఁడుగాఁగవీర ♦ లిట్లుక్రమమునెయిన్
విలసిలుదు రఖిలసర్గం, బులరీగ మోహమునను గ్ర ♦ హాబుసలుపుచున్. 234

వ. ఈ మువ్వురికిఁ బైనఁ బ్రభాసు ప్రుముఁడీశ్వరుండగు మహేశ్వరుండు నాదా
త్మకమై యులరాసతెంచే యీత్రివిధంబులఁ బీజబీజయోనులనుగ నాత్మను
విభజించి వెలయించె. అట్టిమహేశ్వరుండే యీలింగంబు. 235

గీ. అమ్మహాలింగమున బీజ ♦ మగునకార
మాయుకారాత్మకయోని ♦ యొనియుఁదుఁజేర్చి
జడిపొడలి కొంచనాండ్రమై ♦ కరమురిచిరము
నీరమందుండె నెంతయు ♦ నీటుమీఱి 236

గీ. కైయిదేఁగ లకిడ్డని ♦ విశ్వధాత్రి
నీటినుండి యమానటుచి ♦ నూటినొక్క–
ఘాతమున రూపఁజేయఁనో ♦ కరుణఁజెక,
పాలమగుడు మిఱుఁడయ్యె ♦ నసమశక్తిగను

క. అయుండమును బరిచ్ఛిన్నం, బాయుతశ్రుతుల యుద్భవనిమ్మై ♦ నలరెడు జగములన్,
జేయును సృష్టించుటయిు, యాయజ్ఞ యోగానుసరినాది ♦ మొఱుఁగుఁడు మదులక్

గీ. ఆ యజుర్వేది మిటుసెప్ప ♦ నల్లి నిజము
టంచు ముక్కు–లు సామంబు ♦ లనియెనిన్లు
తెలిసి చేపేశుఁడగుమహా ♦ దేవుగుతీఁచి
యేముధ్యానము నొనరింప ♦నీశ్వరుండు 240

— ప్రణవరూపార్థ ప్రకటనము —

గీ. అక్షరాత్మకమగు రూప మపుడు చెంది
నగుచుమాయెట్టయెదురుగా నగుపడుడుము
దమ్మినుమడింప మేమని ద్దఱుముఁగాంచి
నార మామూర్తి నెందుఁగా నఁగదరంబె 241

సీ. అలఅకారము మూర్ధ మాకారములలాట,మతులు కుడియెడ్మ లలఇ,ఈ,లు
విలసిల్లు కుడియెడ్మ వీనులై ఉద్వయి, బుద్వయమే కపో లద్వయంబు
వలపల దాపల వనరునాసాపుటం, బులు గ్యద్వయంబయి పొలుపుమీఱె
ఏకారమూర్ధ్వోష్ఠ మైకారమధరోష్ఠ, మో,ఔ,లు రదరాజి యొప్పెనటులె

గీ. ఆ యనుస్వారము విసర్గ మల్లతాలు, యుగళి దక్షిణవామబా హులు కవర్గ
మునుడవర్గంబటులెపాద ములుటవర్గ, మునుదవర్గంబుగాఁగడు మురుపుమీఱె.

గీ. ఉదరము పవర్ణమైప్రక్క లొప్పె కుడియు,
నెడమలు ఫనర్ణము బవర్ణ మింపుమీఱ
స్కంధమలరొందెను భవర్ణ కలితమై మ
వర్ణమయ్యెను హృదయంబు వాసియుమర. 243

క. యరలవశషసా,లేడును, వరుసదనర స ప్తధాతు వర్గంబయ్యెన్
వఱలె హకారము నాభిగ, నరుదగు భ్రూణము క్షకార మైయొప్పెఁగడున్.

గీ. ఇట్లు వర్ణాత్మకంబౌ మహాశేతనువు
నేను హరియును గనివేడ్క నివ్వటిల్లఁ
దిరుగ నంతకుఁబయిఁ జూచి తిమి వరేణ్య
మంత్రమయమైనయీశ్వరు మహితమూర్తి. 245

వ. అందు నోంకారసంభవంబును గలాపంచకసంయుతంబును శుద్ధస్ఫటికాకారం బును, అష్టత్రింశదక్షరంబును, మేఘాకారంబును, సర్వధర్మార్థసాధకంబును, గాయత్రీప్రభవంబును, వశ్యకారకంబును, చతుర్వింశతి వర్ణాఢ్యంబును, చతు ష్కళాయుతంబును, బంచశతమును, గలాష్టకసమన్వితంబును, సత్యంతాభిచారికంబును ద్రింశచ్ఛుభాక్షరంబును, యజుర్వేదసమాయుక్తంబును, బంచవింశచ్ఛుభా క్షరంబును, కలాష్టక సమన్వితంబును, సుశ్వేతంబును, శాంతికంబును, త్రయో దశకలాయుక్తంబును, లోహితంబును, సుత్పత్తి వృద్ధి సంహార కారణంబును

నేకాధికషష్టిపరిమితాక్షరంబును, నవు మంత్రం బులంబరికించితిమి. అట్లు మృత్యుంజయ మంత్రంబును, పంచాక్షర మంత్రంబును, జింతామణీ మంత్రం బును, దక్షిణామూర్తి మంత్రంబును, తత్త్వానుసియను మహావాక్య మంత్ర ముును, గన్నట్టుడుభగవానుండగు నారాయణుం డేనునుజపించితిమంతనీశానుం డునుం ద్రయీరూపుండును, బురుషుండును, బురాతనుండును, నఘోరహృద యుండును, సుందరుండును, లలితపాదుండును, విశ్వతోక్షికరుండును, బ్రహ్మాధి పతియును, సర్గస్థితిప్రళయకారణుండును, వరదుండు నీశ్వరుండు నగు మహా దేవునిం గాంచి యిష్టవచనంబులతో సన్నుతులఁ బొనర్చితిమి. 246

—* శక్తివిశిష్టేశ్వర సాక్షాత్కారము *—

క. శివుడంత శక్తియుతుఁడై, త్రివిలోచనుఁడై విభూతి ♦ దివ్యన్మౌళుఁడై
వివిధాభరణతనుఁడై, యవిరళకృప దరిసెనంబు ♦ నపుడొసఁగె వడిన్. 247

గీ. అంత మేమెంతో సంతసం ♦ బపుడుచెందితి, సురల నద్దేవదేవునిఁ ♦ గరముభక్తి
నుతిఁబొనర్చితిమంత నెఱుఁగుతులకరుణఁ, బ్రౌఢమైతగు నిగమసఱ్వస్వ మిడియె,

గీ. దానవిజ్ఞానగరిమ నెంతయునుజెంది, నార మచ్యుతుఁడపుడా యుఁదార మూర్తి
గాంచి కేల్గవజోడించి ♦ వంచితనున్ను, మించి వేడుకనిట్టులఁ ♦ ర్థించి యడిగె. 249

ఉ. నీమదికెట్లు సంతసము ♦ నెక్కొనఁజేయుఁగఁజాలువారమో
యేమిట నీస్తు తెచ్చెదొమ ♦ హేశ్వర! నీదగు నర్చ యెట్టిదో
మేమెనరింపఁగాఁదగిన ♦ మేలిమికృత్యమదేమొ! యిత్తఱిన్
బ్రేముడిమీఱఁ దెల్పి మము ♦ బ్రీతులఁజేసియనుగ్రహింపవే. 250

చ. అనియడుగన్ మహేశ్వరుఁడు ♦ హర్షముతోడ నిటుల్వచించె భ
క్తినిఁ గొని మీరలిప్పగిదిఁ ♦ దేకువతోనుతిసల్పినంతకే
నను బరితోష మొందితి సు ♦ రోత్తములార! శివుండనేను మీ
మనమున జంకుఁగొంకు నను ♦ మానము మానివినుండు నానుడిన్. 251

—* శివుఁడు బ్రహ్మవిష్ణులకు లింగమును బూజించుఁడని చెప్పుట *—

క. లింగంబిది పూజింపుఁడు, లింగంబేనాదుమూర్తి ♦ లీలమెయినిటన్
రంగుసెడి జగములన్నియు, భంగంబునుజెందుకతన ♦ ఱదమది యొడవెఁ252

క. కూటమి నాలింగంబును, మీఱినయనురాగమొప్ప ♦ మీరలుగొలువుం
డారసి మీయిష్టంబులఁ, దీరుతు సందియము లేదు ♦ దివ్యప్రజ్ఞల్. 253

క. మీకెవుడిడుములఁబెన్వగ, సేకూరినమామకీన ♦ శివలింగమున
స్తోకమతి నర్చసేయుఁడు, వీఁకఁతినశియించు సర్వ ♦ విధములగు వెతల్. 254

క. పార్థివలింగము సల్పిను, ఖార్థులగుచుఁ బూజసేయ ♦ నభిమతముగ స
ర్వార్థముల నొసఁగువాఁడఁ గృ, తార్థులగుదు రెందుజనము♦ లరయుండట్లుల్

చ. తివిరివినుండు మీరలు మ ♦ దీయతనూజులు వామగాత్రమం
దవిరళతేజ! గంటి నిను ♦ నబ్జజు దక్షిణమూ ర్తిఁ గాంచితిఁ
భువనములన్ రచించు విధి ♦ పుష్కరలోచన! వానిఁబ్రోవు నే
ర్పువునటు లేనునున్ బయిన ♦ నారయుచుండెడ మిమ్ముఁనిచ్చలున్ 257

క. అని లింగపూజనక్రమ, మును మాకెఱిగించినంత ♦ మురిసితిమేమున్
వనజేక్షణుండు శంకరుఁ, గనిమరలన్ గోరెనిట్లు ♦ ఘనమగు వేడ్కన్ 258

ఉ. దేవ! వరంబు మాకిడుమ ♦ చిన్ గృపఁబూనితివేని మేమునున
భావనమైన నీకృపకుఁ ♦ బాత్రులమేని యనుగ్రహించి మా
కేవగనైనఁగాని చలి. ♦ యింపని నీ పదభక్తి నీయుమా
నీవును మాకుఁదోడుగ జ ♦ నించి యొనర్పును సాయ మన్నిటన్

వ. అని యర్థించిన మహాదేవుండిట్లనియె.

ఉ. ఇచ్చితి నాదుభక్తిఁగడు ♦ హెచ్చుగమీకు సురేశులార! పై
పెచ్చుక మీకు సూతగభు ♦ విఁ ననుఁబుట్టు మటంచుఁగోరినా
రిచ్చపొయిన్ జగంబులను ♦ నేనగచింతును బెంతుఁ ద్రుప్తులు
నెచ్చట నెట్టి సైకృతుల ♦ నెప్పుడుఁ బొందనివాఁడఁ జూడుఁడీ 259

గీ. సచ్చిదానందమహాపురుఁడ♦నత్యమూర్తిఁ, బగలు నిర్బ్రహ్మనేనుమ♦ఁగువిధములు
బ్రహ్మ విష్ణు మహార్కులఁ ♦ బరిగ్రహించి, యనఁగ నాత్మతము లోనరించు♦ టట్లులేక.

ఉ. ఒక్కటిగాఁగనుండినను♦ బెల్లూహ్యలీలమై మూఁడుమూర్తులౌ
చుక్కఁగనుంటనొప్పుఁ భిఁ ♦ నత్యము బంగరు మొక్కఁడొయ్యనన్
బెక్కులు బొమ్మలైనటి ♦ భేదము లేవి యెనంగు మృద్దా
రొక్కటి పెక్కుమూపములు ♦ నొందియుఁ బొందదు వస్తుభేదముల్. 261

—*శివుఁడు బ్రహ్మవిష్ణువులకు ప్రముఖుఁడై పుట్టెనని చెప్పుట*—

క. మీయిచ్చితంబు నిట్టిదఁ, ద్రోయంగఁ జాలనిఁకను ♦ దోయజగర్భా!
నీయలికంబునఁ బొడమెదఁ, జేయుమునామకరణంబుఁ ♦ జెలగెడు వేడ్కన్. 262

క. రుద్రుఁడనుపేరుచేకొని, భద్రాత్మకమూర్తినగుచుఁ ♦ బరగుదు నాయీ
చిద్రూపమునకు నతని ల సద్రూపంబునకు లేద♦జా! భేదమెటన్. 263

గీ. మూరలిరువు రటుల్ నాయ ♦ మేయతేజ,
మైననున్ మాయకగ్గమై ♦ యమరియుందు
రతడు ప్రకృతికిఁ గా గక ♦ యలరు నాదు
పూర్ణమగు నవతారమై ♦ పొలుచుకతన. 264

ఉ. కావున నాకు రుద్రునకుఁ ♦ గల్పనసేయకుఁ డెందు భేదపుఁ
భావము లాతనిఁ గొలిచి ♦ భద్రములొందుఁడతండు నేన నే
నావృషకేతుఁ డొజలము ♦ లగ్నులచేరికఁదాఁకరానివౌ
నావిధినేనునున్ గుణస ♦ మాశ్రేయమొందిన నొంద బంధమున్ 265

—* శిష్టుఁడు త్రిమూర్తులకుఁ గృత్యభేదంబు నిరూపించుట *—

ఉ. నీవు రజోగుణంబున జ ♦ నింపఁగఁజేయు విధాత! లోకముల్
పావని నాదుశక్తి నిను ♦ భారతిఁయై భజియించు నెప్డు రా, జీవదళాక్ష!
సత్త్వగుణ ♦ సేవధివై భువనంబులేలునిఁ
శ్రీవనితాస్వరూపమునఁ ♦ జెందును మామకశక్తి యట్టులే 266

గీ. ఇఁకను రుద్రుఁడు తామ, సం ♦ బెనసిసర్వ,
లోకముల నంతమొందించు ♦ వీఁకమెఱసి,
ఆతనిఁ జేరు నాశక్తి ♦ యతులమూర్తి,
కాళికయనాఁగఁ బేర్కొఁ బ్ర ♦ ఖ్యాతయగుచు

క. అంతస్తత్త్వుఁడు రుద్రుం, డెంతయుఁ దమమెనయువెలికి ♦ నీవును నటలే,
నంతస్తమస్కుఁడవగుచు, విగతగ సత్త్వ గుణుడవయి♦వెలసెదు వెలికిన్ 268

గీ. అజుఁడు బహిరంతరంగము ♦ లందు రజము, నే ధరించునుగానిన ♦ న్నిష్టఁగోరి
తొలిభవంబునఁదపసాంది♦కొలిచినట్టి కతనఁదత్ఫలమునఁబుట్టుఁ♦గాంతునన్నఘు!

ఉ. సాయమొనర్తు మీకిఁకను ♦ సర్వవిచారములందు మీరునున్
బాయక నన్నుఁగొల్వుఁడు శు ♦ భంబగు నంబుజనేత్ర! నీకునా
కేయెడ భేదభావమది ♦ యెప్పుడుగల్గదునేనునీవ నీ
వేయయిగానుపింతునిఁక ♦ నేనునురుద్రుఁడనై జగంబునన్. 270

చ. నలువకు మించినట్టి యల ♦ నాక విరోధుల గీటడంపుని
చ్చలు వివిధావతారములఁ ♦ జక్కఁగ నొంది జగంబులేలునీ
యలవికి మించినట్టి దను ♦ జాగ్రణులన్ సమయింతు నేను నన్
దలఁపుము సంకటంబులని ♦ తాంతము గాచెదరుద్రమూర్తినై 271

క. నీకునునాకును భేదము, లేకున్నను నెవ్వడేని జ ♦ లింపకమదిలో
లేకియయి భేదమెంచిన, చీఁకటినరకంబుఁజూతఁ ♦ జేడ్పఁడెడుహరీ! 272

ఆ. నన్నుఁబూజచేసి ♦ నిన్ననించించిన, నిన్నుఁబూజచేసి ♦ నన్నుదూఱి
సందియంబులేక ♦ శమనునిశిక్షకుఁ, బాత్రమగుదురంతు ♦ పంతులేక 273

క. మఱియుఁ ద్రిమూర్తులయెడనే, మొఱఁగైనను జెడుతలంపుఁ♦బూనినయెడ వాఁ
డరమరలేక యొచెదున, చ్చెరువిందుల లేదెఱుంగు♦శ్రీహరి! యెవ్వుడున్

—♦ బ్రహ్మవిష్ణ్వాయుల కాయుర్నిరూపణము ♦—

గీ. ఇఁకను మీకును నిర్జర ప్రకరమునకు,
మనుజులకు నాయువునుదెల్పె ♦ దను వినుండు
కృతయుగముత్రేత ద్వాపరాం ♦ కితముగ
లియు, గంబునానొవ్వ నాల్గుయు ♦ గంబులీలను 275

గీ. ఆచతుర్యుగ సాహస్ర ♦ మైన నజున, కగునహంబ్లైరాతిరి ♦ యగును మువ్వ
దిట్టి దినములొకనెల ♦ యెసఁగునివియుఁ,బదియురెండైనయొకయేఁడు♦పరిఢవిల్లు

క. అట్టిశతవత్సరంబులు, బిట్టుగనాయువగు విధికి ♦ విధియేఁడొకఁడో
నెట్టననీయొకవాసర, మట్టిదినంబుల శతాబ్ద ♦ మాయువునీకా. 277

ఆ. జలజనయన! నీదు ♦ సంవత్సరంబొకం, డగును రుద్రునకున ♦హంబొకండు
అట్టివాసరముల ♦ హాయనశతమైన, రుద్రుఁడపుడునరుని ♦ రూపుమాల్చు.

వ. మఱియువినుండు త్రిమూర్తులకు నఖిలదేవ గంధర్వ దనుజ మనుజాది దేహులకుఁ బ్రతిదినం బుచ్ఛ్వాస నిశ్వాసంబు లిరువదియొక్క వేయి యాఱునూఱులు ప్రవర్తించుచుండు నట్టి ప్రవర్తిల్లిన దినంబుల మానంబుతోనగు సంవత్సర శతంబులు వారికాయుర్దాయమగు నిఁక నుచ్ఛ్వాస నిశ్వాసంబులా తెనొక్క పలంబగు నట్టివి యఱువదియైన నొక్కఘటియగు నాఘటికాషష్టియైన నొకపవలును రాతిరియునగును. సామాన్యజనులకీ యుచ్ఛ్వాస

నిశ్వాసంబుల తెఱంగెఱింగి లెక్క పెట్టుట గడుదుర్లభంబు. యోగు లగు వారలకయ్యది సులభంబిక మీరడిగిన వెల్లఁ దెలిపిమీయభీష్టవరంబులనిచ్చి సేపిదపఁ జెచ్చెర బ్రహ్మ లలాటంబున నీలలోహిత రుద్రుఁడన్ పొడమనూపుదు మీరనవరతంబు లింగపూజనం బొనరింపుచు నా విధించినయట్లు సర్గాదుల రచించుచుండుఁడని మహేశ్వరుం డంతర్ధానంబు నొందెనంత నవ్వార లతి భక్తితో లింగంబు నర్చించిరది మొదలు లింగపూజనంబు ప్రసిద్ధంబై సర్వ జన సేవితంబై యొప్పె ననిపద్మసంభవుఁడు నారదునకుఁ జెప్పెననుడు నంత నూతునకు మునులిట్లనిరి. 280

గీ. లింగపూజాక్రమంబున ♦ లికనయమునుఁడు, జలజసేక్రునకును విరించనున కలరి
చెప్పెనంచాడితిరదియే♦చందమోహరు, లుంగఁజాలముచెప్పుమ♦నంగవతఁడు.

క. మురిసి యటులే వచించెద, వరమతులీక వినుఁడుశివుఁడు ♦ వైకుంఠునకున్
సరసిజభవునకు నుడివిన, తెఱఁగు♦నిజాత్మజులకజుఁడుదెలిపెముదమునన్. 282

ఆ. ఆసనత్కుమారు ♦ డస్మద్గురునకుప, మన్యునకును జెప్పె ♦ మాన్యమాతి
నాసతీర్థులకును ♦ నాకును మాగురుం, డాదరమునఁ దెలిపె♦వ్యాసమౌని. 283

గీ. అతులచారిత్రుఁ డుపమన్యుఁ♦డల్లకృష్ణు, నకునచించెను లింగార్చ♦నాక్రమంబు
మీకు నటులేను దెల్పెద♦మీర లెఱిఁగి, చేయుఁడుమహేశలింగార్చ♦సిద్ధులొనరు

క. నారదమునియుడుగుడు న, న్నీరజగర్భుండుచెప్పె♦నేరిమిమీఱఁ
గూరిమిఁగుమార! శివపూ, జారీతివచింపఁ దరమె♦శతసమలకునున్. 284

వ. ఇనను సంక్షేపంబుగాఁ జెప్పెదను వినుము.

క. ధర బ్రహ్మక్షత్రియ వి, ట్చరణోద్భవు లాఁడు మగలు ♦ శర్వసమర్చన్
నిరతులయి చేయఁజెల్లును, దరమారసి వారివారి ♦ ధర్మానుసృతిన్ 285

శా. ఆయుష్మంతులు వంశకర్తలును నీ ♦ ద్యప్రజ్ఞులౌ పుత్రులన్
జాయన్ బుణ్యగుణోత్తమన్ రమణి వి ♦ జ్ఞానాఢ్యయౌ విద్యనా
త్మాయత్తంబగు మేటిభాగ్యమును దీ ♦ ర్ఘాయుస్సు నారోగ్యముల్
శ్రీ యొప్పొందు మహేశపూజన మిడున్ ♦ సిద్ధంబు పుత్రోత్తమా! 286

ఆ. శివుని పూజ నెపుడు ♦ సేయని చెనఁటికి, నాల్గువిధములౌన ♦ నర్థములు ఘ
టిల్లు దెవులు లేమి ♦ డియు రాజశిక్షయు, వడిసిపోని ఋణము ♦ కొడుక! వినుము

—• శివపూజావిధానము •—

క. ప్రొద్దు పొడుచుటకు మున్నే, నిద్దురవిడి శివుని హరిని • నిజదేశికునిన్,
హృద్దేశంబునఁ బేర్కొని, యద్దివిష త్తీర్థరాజి • నాత్మఁదలఁచియున్

వ. అంత

గీ. దక్షిణాశకరిగి మం • త్రన్యసనంబొ,నరిచిద్మైదు తడవలు భూ • సురుఁడు మృత్తుఁ
బడసి పాయువుఁగడుగఁగా • వలయుగుహ్య, మొక్క–పరిశుద్ధిసేయఁగ • నొప్పునిలను

గీ. ఋతియుఁడు నాల్గుమాఱూరు • జాతుఁడును ద్రి
వారము జఘన్యజుఁడును ది • వారమాడు
వారు శూద్రునివలె మట్టిఁ • బడసి పాయు
వును గడుగవలయును గుహ్య • మునునొకవరి 290

క. ఎడమచెయి పదియుమాఱులు, ఘడిచేతిని నేడుమార్లు • కుడియెడమల నే
ర్పడు కరచరణముల నటుల్ • గడుగవలయు నొక్క–మాఱు • కల్మషమవియన్

వ. అటుపిమ్మట దంతధావనమునకై ద్వాదశాంగుళ ప్రమాణంబుగాదంతకాష్టంబుఁ గొని తద్ధావనంబు సేయవలయును. ఋత్రియ విట్శూద్రులు క్రమంబుగ నంత నొక్కొక్క యంగుళ పరిమాణంబు తగ్గించి దంతయష్టిన్‌గొని దంతధావనంబు సేయవలయు నిది ప్రతిపష్షష్టీనవమీ పర్వంబులందును, రవివారంబులందును శ్రాద్ధదినములు మున్నగు నిషిద్ధదినములందును జేయగిట్టదు. అట్టి యనర్వాదినంబులందు దంతధావనార్థంబు పదిరెండుతడవలం జలులతోగండూషంబు సేయనగు–అనంతరంబు తీర్థాదులందు సమంత్రకంబుగ స్నానమాడ వలయు నటుపిమ్మట నాచమనముచేసి తడివస్త్రంబుల విడిచి ధౌతపటంబుల ధరించి యేకాంత సుస్థలంబునం గూర్చుండి సంధ్యావిధి ననుష్ఠించి మనంబు సుస్థిరంబొనర్చి పూజాగృహంబుఁజేరి స్వాసనంబులఁ గూర్చుండి న్యాసాదికంబులొనర్చి క్రమంబుగఁ పూజావిధి నారంభము సేయవలయును.

తే. గీ. అష్టదళపద్మము రచించి • యందుముందు
భద్రకరివప్త్రిఁ గొలిచి దా • వారికులను
దిక్పతులఁ బూజచేసియెం • తేనిఁ బీఠ
పూజనముచేసి యట లింగ • మూర్తి నునిచి. 293

సీ. ఆచమనముచేసి • హస్తంబులన్ గడ్డి, కొనియుఁ ప్రాణాయామ • మును నొనర్చి
పంచవక్త్రుని దశ • బాహు శుద్ధస్ఫటి, కాకారు శంకరు • నాత్మఁగొలిచి

శంభుసారూప్యంబు♦స్మరియించి యఘమునను, దహియించి తనుశుద్ధిఁ♦బనరఁజేసి
మూలమంత్రమ్మున ♦ నోంకారన్యాస, మమ్లె యంగన్యాస ♦ మనురసల్పి

గీ. పాద్యమునకర్ఘ్యమునకును బరగనాచ,మనమునకుఁ బాత్రనవకంబు♦నొనరనిల్పి
వానిపైఁ దర్భలనుజేర్చి♦వరుసవారి,తోడనభ్యుక్షణముచేసి♦తోయముంచి. 295

గీ. షట్పాది– ప్రణవమునుస్మరియించుచుఁ ♦ పాద్యపాత్ర
యందుశీరంబుఁ జందనం ♦ బనురఁజేర్చి
జాతి కంకోల కర్పూర ♦జాతచూర్ణ
ములను నటమూలజతమాల ♦ భూజజముల
రజములను నాచమనపుఁబా ♦ త్రలఘుటించి
యన్నిటను జందనద్రవ్య ♦ మమరఁజేసి. 296

క. శ్రీ నీలగళుని సన్నిధి, లో నందీశ్వరుని నిల్పి ♦ లోలుపమతి సు
ధ్యానావాహనములచే, స్నానసుగంధాది పూజ ♦ నముఁ జేయవలెఁ

వ. అనంతరం బందు శివునకుఁ బూర్వదిశఁజుండు నణిమను, దక్షిణంబున లఘిమను, పశ్చిమంబున మహిమను, ఉత్తరంబందు గరిమను, నూర్ధ్వంబున, ప్రాప్తిని, నాగ్నేయంబునఁ ప్రాకామ్యంబును, నిరురుతిదిశను నీశత్వంబును, వాయవ్యంబున వశిత్వంబును, నీశాన్యంబందు సర్వజ్ఞత్వంబును, కర్ణికయందు సోమని, సోమునికిఁ గ్రిందుగ సూర్యుని, సూర్యాధఃప్రదేశంబునఁ బావకునిఁ బావకునికిఁ గ్రిందుగ ధర్మాదులను, సోమునికి వెనుక గుణత్రయంబును, జతుర్దిక్కులందు నవ్యక్తాదులను, క్రమంబునఁ గల్పన సేయవలయును.

మఱియుఁ బరమేశ్వరునకు సద్యోజాత మంత్రంబున నావాహనంబు చేసి వామదేవ మంత్రంబున సింహాసనోపవేశనంబును, దత్పురుష మంత్రంబున సాన్నిధ్యంబును నఘోర మంత్రంబున నిరోధానంబును, నీశాన మంత్రంబునఁ బాద్యాచమనార్ఘ్యంబుల నొసంగి పూజఁగావించవలయును. ప్రత్యుపచారంబునందుఁ బ్రణవాదిగ నమోంతముగ నర్చించవలయును. పరమశివుని సుగంధ చందనోదకంబులఁ బంచామృతంబులఁ బుష్పోదకంబుల ఫలరసంబులఁ బ్రణవముచే నభిమంత్రించి యభిషేకముచేసి శ్వేతవస్త్రంబునం దడియొత్తి, భస్మలేపనంబొనర్చి వేగిరంబుగఁ జందనం బర్పింప వలయును. అటుమీఁద సుందరంబులు నఖండతంబులగు శ్వేతతండులంబులను గుశాపామార్గ పాటలీ

కర్పూరంబులను, జాది, సంపెంగ, తెల్లగన్నేరు, మల్లె పూవులను, దుమ్మి పూవుల, జమ్మిపూవులఁ గలువలఁగ్రొత్తఁగొత్త రకంబులగు సుందర సుగంధ పుష్పంబులను, గోమల బిల్వదళంబుల నర్చించవలయును, మఱియు నభిషేకం బందు జలధార సమంత్రకంబుగనే యర్పించవలయును. ఆ మంత్రంబులను గూడ నుడివెదను వినుండు. రుద్రంబును, నీలరుద్రంబును జమకంబును, శ్రీసూక్తంబును, రాత్రిసూక్తంబును, హిరణ్యాక్షంబు, అథర్వశిరస్సు, అథర్వ♦ శిఖయు, శాంతియు, నరుణంబును, సామంబును, పుష్పసూక్తంబును, బురుష సూక్తంబును మృత్యుంజయమంత్రంబును, పంచాక్షరంబు మున్నగునవి. వీనిఁ బఠింపుచు సహస్ర జలధారలతోఁగాని ఏకోత్తరశతధారలతోఁగాని యభిషేకము చేయవలయును. అనంతరము మరల విభూతి చందనాక్షత కుసుమ బిల్వంబుల లింగమున కర్పించవలయును. పిమ్మట ప్రణవోచ్చారణంబున ముఖ వాసన లొసంగి ధూపదీప నైవేద్య తాంబూల నీరాజనంబుల సమర్పించి నానావిధధ్యాన మంత్రపఠనంబుతో మంత్రపుష్పంబిడి నమస్కరించి పునరర్ఘ్యంబిచ్చి సుందరసుమంబులం బాదంబులందుజల్లి నిలిచి దోయిలి పట్టి యిట్టు శంకరునిఁ బ్రార్థించవలయును.

క. ఎఱిఁగియెొ యెఱుఁగకయో నిన్, బరమేశ్వర! కొలిచినాఁడ♦భాస్వరకృప నీ
వరసి సఫలం బొనర్పుము, కరుణాకర! భక్తలోక ♦ కల్పపలాశీ! 299

గీ. ఇట్లు విజ్ఞాపనయొనర్చి ♦ యీశు మూళి, విరుల నర్పణచేసి భూ ♦ సురులతోడ
స్వస్తిమంత్రంబులను లెస్సఁ♦జదువఁజేసి, మార్జనముచేసి శివుని న♦మస్కరించి.

క. శివ! నీదు భక్తినొసఁగుము, శివ! నీదు ప్రపత్తినిడు స♦సిగనేజని నేన్
శివ! నీదు భక్తి నొసఁగుము, శివ! నీదు ప్రపత్తినిమ్ము ♦ చేమోడ్పులివే.300

గీ. ఇట్లు శంకరుఁ బ్రార్థించి♦యెంతయేని, భక్తితో గళనాదంబుఁ ♦ బట్టి మ్రొక్కి
హరునిపరిచారగణముల♦కెఱిఁగియర్చననుసమాప్తియొనర్పఁ♦గనుఁగొనుచుమదమున

గీ. ఇట్లుశివభక్తుఁడై యెవఁ♦డీశ్వరార్చ, నముఁబొనర్చునొయ్యాని♦కమరునఖిల
సిద్ధులును సకలాభీష్ట ♦ సిదులును న, తండు వ క్తలలోన ను♦త్తమతఁడనరు.302

క. రోగంబును వగపును హృ, ద్రోగంబును గలుషములను♦విసమును బుణమున్
బోగొట్టు శివసమర్చన, బాగుగఁగళ్యాణమిచ్చి ♦ పాలించునిలన్. 303

♦ ఈ వచనంబంబు స్పష్టార్థము కొన్ని పదంబులందు సంధి చెయ లేమ.

—* నారదుఁడుబ్రహ్మదేవుని శివపూజనుగుఱించి యింకను జెప్పుమనుట *—

అ. ఇట్లు చెప్పినాఁడ ♦ నీశ్వరార్చనవిధ, మింక నేదివినఁగ ♦ నెంచినాఁడ
వడుగుమన్ననాతఁ ♦ డలరియిట్లనె దేవ?, మఱియు జెప్పశివస♦మర్చఁగుఱించి.

వ. అనినవనజోద్భవుండిట్లనియె.

చ. వినుము కుమార! యొక్కపుడు ♦ వేడుకతో సురలన్ మునీంద్రులన్
గని యిటులంటి శాశ్వతసు ♦ ఖంబును నెవ్వరు గోరువారలో
ఘనతర సిద్ధులన్ బలచు ♦ కాముకులెవ్వరో వారనెల్లనన్
వెనుకొనిరండనాన్ గదలి ♦ వేగిరమట్టులె వచ్చిరందఱున్. 306

ఉ. అంతనె వారలేను గల ♦ శాబ్ధిని జేరఁగఁబోయి యందుఁదై
త్యాంతకు నాదిదేవు వన ♦ జాతుని డాఁసి జోహారుచేయ న
ల్లంతనెయమ్మహాత్ముఁడు ర ♦ యంబునఁగన్గొని మీరలందఱున్.
వింతగఁజేరినా రిటకు ♦ వేగవచింపుఁడు కారణంబనన్. 307

ఉ. ఏమువచించినారము ర ♦ మేశ్వర! మాకెఱుఁగంగఁ జెప్పుమా
ప్రేముడి నెవ్వనిన్ గొలువఁ ♦ బెంపఱి దుఃఖము లెల్లడుల్లునా
నా మధువైరి యిట్లయె ♦ నకట్ట యంబుజగర్భ? యేను నీ
వీమునులున్ సురల్ వినమె ♦ యింతకుమున్ను వచింతునైననున్. 308

—* బ్రహ్మకు విష్ణుమూర్తి శివలింగపూజ - సర్వార్థకారియనుట *—

చ. కనుఁగొనలేదె నీ వఖిల♦కారణకారణు నిర్ధమూర్తిఁబా
వన కరుణాధురంధరుని ♦ భర్గుని భక్తజనావనోద్యమున్
ఘనతరదుఃఖనాశకుని ♦ గంజభవా! శివలింగపూజనం
బున కరు వెందులేదదియె ♦ పోకడచున్ ద్రుటి సర్వలోకముల్. 309

వ. ఇఁకను.

ఉ. దారను బుత్రులన్ ధనము ♦ దార్ఢ్యము నాయువు రాజ్యలక్ష్మి వి
స్తారసుఖంబులన్ యశము ♦ స్వర్గము మోక్షముఁ గోరువారలేన్
గూరిమి లింగపూజనముఁ ♦ గోరి యొనర్పఁగఁ జెల్లునట్లు లె
వ్వారలు సేయకున్న నిఁక ♦ వానినిఁ గానఁగలేరు రూఢిగన్. 310

క. శివభక్తిఁ గొనినవారలు, శివలింగము నెప్డు పూజ ♦ చేసెడువారల్
శివునిన్ దలంచువారలు, భవదుఃఖంబులను గాలఁ ♦ బాయుదురెందున్. 311

ఆ. విష్ణు విట్లుసెప్ప ♦ విని వేల్పులెల్లరు, పొంగి శంభులింగ ♦ పూజనంబు
సేయఁగడఁగి వేగ ♦ శ్రీనాథుఁడిగిరి, లింగములను గడిఁగి♦లిప్పమెఱయ. 312

క. హరి యంత విశ్వకర్మను, సరగునఁ బిలిపించి శిల్పి! సత్వరముగ శాం
కరలింగములను నొనరిచి, సురలందఱ కీయుమనిన ♦ సులువుగనతఁడున్. 312

— హరిబ్రహ్మాదులు శివలింగములను ధరించి పూజించుట —

వ. అర్హత నెఱిఁగి శివలింగంబుల నిర్మించి దివ్యనరుల కీయుడు నాదరంబున నవ్వానిని శివేచ్ఛతోఁ బరిగ్రహించి యుత్తమాంగంబులం దిట్లు ధరించి పూజించిరి. 313

గీ. ఇంద్రనీలమయంబు మ ♦ హేశలింగ, మద్ధిధరియించిపూజించె ♦ నబ్జనయనుఁ
డట్టులె హిరణ్యలింగంబు♦సర్థిఁదాల్చి, పూజఁగావించెనలరి స ♦ రోజభవుఁడు

సీ. పటికంబులింగంబుఁ ♦బద్మాలయ గ్రహించి, కొలిచెనిండారెడు♦కుతుక మొదవ
బ్రహ్మాణియును రత్న ♦ భాస్వరలింగంబు, బడసి యర్చించె వి ♦ స్ఫారభక్తి
పద్మరాగమయంబ ♦ భవలింగమును గొని,పూజ గావించెన ♦ ముచినిహంత
దండధరుండు ని ♦తాంతపీతమణీర, చితలింగమొంది య ♦ ర్చించె నిష్ఠ
శ్యామలపులింగమర్చించె ♦ నంబువిభుడు, వజ్రలింగంబుఁగొలిచె ది♦వాకరుండు
కైరవామోదకరుఁడు ము♦క్తామణిమయ,లింగమునుజెందినైష్టిక♦లీలగొలిచె

క. వసువులువిశ్వేదేవులు, కుసిమెయిరౌప్యమయ మూర ♦ కూటమయముల్
పసినెలదాలుపులింగము, ల సమర్చనచేసిరొంది♦లలితాంగములన్. 316

క. పవడపులింగము భోగి, ప్రవరులు తామ్రకృతలింగ ♦ రాజము నాది
త్యనరులు దగ్రులిఁకన్బా, ర్ధివలింగముఁజెంది కొల్చి ♦ రి మునిలలామా.317

గీ. అర్చనాపద్ధతిని దివ్య♦లందఱికిని, దెలిపె విష్ణుం డమరులేను ♦ దేకువెసఁగ
జలజనయనుని సెలవొంది♦సత్వరముగ, నాత్మధామములొందితి♦మందఱమును.

వ. అంత. 319

క. పుట్టుకలందును మనుజుని, పుట్టుక శ్రేష్ఠమవునందుఁ ♦ బూతకులమునన్
బుట్టుట యెక్కుడు పుట్టియు, నట్టుగొనక జాతికర్మ ♦ నడువఁగవలయున్. 320

క. జ్ఞానం బొదవెడుదనుక న, మానంబుగ జాతికర్మ ♦ మొనరింపవలెన్
జ్ఞానము మోక్షము నిడు నను,మానము లేదించుకేని ♦ మానిప్రవరా! 321

గీ. కర్మయజ్ఞ సహస్రంబు♦కన్న దాప,సవ్రతం బది మేలగు ♦ సరణి మించుఁ
దాపసవ్రతమునకన్న, ధ్యానయజ్ఞ♦ము త్తమంబగు నది జ్ఞాన♦మొదవఁజేయు.

వ. ఆ ధ్యానయజ్ఞం బొనర్చినవానికి శిఖండు సన్నిహితుం డగును. వానికిఁ బ్రాయశ్చిత్తమక్క-ఱలేదు. మఱియు నట్టివానికి సుఖదుఃఖంబులు, ధర్మాధర్మంబులు గాన్పట్టవు. ఇఁకను లింగము బాహ్యమనియు నాభ్యంతరమనియు రెండువిధము లొప్పు. బాహ్యము స్థూల మాభ్యంతరంబు సూక్ష్మంబు, కర్మయజ్ఞంబొనర్చువారు బాహ్యలింగ పూజనప్రియులు. ఆధ్యాత్మికమగులింగంబు ప్రత్యక్షంబు గానివారలకి బాహ్యలింగంబే శరణ్యంబు– ఈ స్థూల లింగంబున వారలు సర్వోపచారంబుల నర్పింపఁజెల్లు, జ్ఞానులగువారమలంబు నవ్యయంబు నగు సూక్ష్మలింగంబు నర్చింతురు. అట్టివారికిఁ జిత్తంబందు సకలమనియు, నిష్కళమనియెడు విచారంబు గలుగదు. ఎల్ల జగంబీశ్వర మయంబై కన్పట్టు విహితా విహితంబులందు విధినిషేధంబులు గూడ నవ్వారలబాధింపవు. 323

క. సలిలంబందలి పద్మము, సలిలంబునఁజెదరిపోని ♦ చందమున మునీ!
యిలు విడువకున్న జ్ఞానియు, బలితంబగుకర్మబంధ ♦ పటలిఁజొరఁడిలన్.

వ. ఇఁకనిట్లు జ్ఞానసిద్ధివఱకుఁ గర్మలనొనర్పఁదగు నటుమీఁదనొక్క- శివపూజను మాత్ర మొనర్పందగును.

క. రవి యొక్కఁడైనఁ జెఱువుల, భువి బావులఁబెక్కుఱట్లు♦పొలుచునటులె (శ్రీ)
శివుఁడొకఁడె సదసదాత్మక, మవుసర్వజగంబెఱుంగు♦నాత్మమున మునీ! 324

వ. ఇట్టు హృదయంబున సర్వంబు సాక్షాన్మహేశ్వరునిగ నెఱుంగుటకై ప్రతిమాద్యర్చనంబు ప్రతిపాదింపఁ బడియె.

గీ. చెలఁగి యుచ్చైఃపదంబును ♦ జేరఁబోవు, నట్టివానికి యూఁత యై♦ట్లవసరంబొ
నిర్గుణజ్ఞానసిద్ధికై ♦ నియత విగ్ర,హార్చనం బవలంబనం♦బై తనర్చు. 325

వ. ఇందున నెల్లవారలకు జ్ఞానసిద్ధికై స్వజాతికర్మాచరణం బావశ్యకంబు. దేహికేశ్వరపూజనంబులేక పాతకంబు దొలంగదు. అద్ది దవులఁబాయకున్న జ్ఞానసిద్ధి యమరదు. పాపంబు దొలంగిన సర్వంబు నిర్మలంబగు. 326

క. మలినపటము రంగద్దిన, వెలవెలఁ బోయెడునుగాక ♦ వెలయునె చెలువై
మలినతఁగడిగిన పై రం,గలరెడు నమలమతి జ్ఞాన♦మలరునటు సుతా. 327

గీ. జ్ఞానవిజ్ఞానములనెల్ల ♦ సంతరించుఁ
జలనమొందని భక్తి త♦ద్విలసనమున
కారయఁగ సద్గురుఁడు మూల ♦ మట్టి గురున
కగును మూలంబు సత్సంగ ♦ మవనిలోన. 328

గీ. సాధుసాంగత్యమున నబ్బు ♦ సద్గురుండు, నతనిచే మంత్ర మద్దాన♦నమరు భక్తి
దాన జ్ఞానంబుసిద్ధించు♦జ్ఞానమదియుఁ, గూర్చువిజ్ఞాన మది భేదఁ♦గూలఁజేయు.

క. భేదము సుటఁగిన దుఃఖం,బేది యతండే మహేశుఁ ♦ డెల్లవిధములం
దీదృశుఁ డపురూపంబగు, నేదేవత లేనివాని ♦ నెన్నుదురు భువిఁ. 330

గీ. మృచ్ఛిలామయుఁ జేవు♦లమేయు నీర, మయము♦లౌ తీర్థములు జ్ఞాన♦మయునిఁబోల
వవ్వి తడవుగ శుద్ధిసే♦యంగన పు, దరిసెనమునఁ నె సాధులం♦తయు ఘటింత్రు.

వ. కావున నట్లు జానసిద్ధికై దేవతార్చనం బావశ్యకంబు, అందుఁగూడ శివలింగ పూజనం బత్యంతావశ్యకంబు. 332

గీ. అఖిలగోత్రైకమూలమూ ♦ హరుసిఁ గొలువ,
సర్వదేవులఁ గొలిచిన ♦ సరణి యమరు
జలము మూలమునంజేర్ప ♦ శాఖలెల్ల
నలరు నవి వాడ మూలమే ♦ మట్లుచెడదు. 333

వ. అనుడు నారదుండు మహాత్మా! నారాయణుఁడు సురలకందఱి కెట్లు శివపూజా విధి నెఱిఁగించెనో యద్ది వక్కాణింపుమన్న శతానందుం డిట్లనియె. 334

—* విష్ణుమూర్తి దేవతలకుఁ జెప్పిన శివలింగపూజా విధానము *—

క. అరుణోదయసుసమును మును, ధరామరుఁడు నిదురలేచి ♦ తద్దయు భక్తిన్
శిరసున నంజలిఁజేరిచి, పరమేశ్వరు నిట్లెఱుఁగునఁ ♦ బ్రార్థించవలెఁ. 335

క. శివ! ధర్మంబే నెఱిఁగియుఁ, బ్రవృత్తిగొనకుంటి నందుఁ ♦ బ్రజ్ఞనువిడి నే
శివ! యట్లధర్మమెఱిఁగియు, నివృత్తిఁగనన్నె తి నెట్లొ ♦ నేరుపు! హితవున్. 336

వ. అని యర్థించి గురుపాదుకల సంస్మరించి కాల్యావసరంబులఁ దీర్చికొని యవ కాశంబునుబట్టి నదియందుఁ గాని గృహమందుఁ గాని నియతంబుగ స్నానం బొనర్పవలెను. 337

గీ. రవిదినంబున గ్రహణ సంక్రాంతులందు,
శ్రాద్ధదినమందును నుపవాస దినమందు
సకల తీర్థంబులందు నా • శౌచమందు
స్నాన మది వేడినీళ్ళతో • సల్పఁజనదు.

వ. మఱియుఁ దైలాభ్యంగనంబుఁగూడ నిట్లే వారంబులు సూచియొనర్పఁదగును. ప్రతినిత్యంబు నభ్యంగనము సేయువారలకెపుడును గోసంబులేదు. అందునావనితోఁ దలంటుకొనువారల కొక్క గ్రహణంబునఁ దక్కఁ దక్కిన సమయంబులందు నిషేధంబులేదు. మజ్జనానంతరము దేవఋషి పితృతర్పణంబొనరించి శాతనస్త్రంబుఁ గట్టి శుచిప్రదేశంబున, మృగచర్మంబునఁగాని దర్భాసనాదులందుఁ గాని గూర్చుండి భస్మత్రిపుండ్రంబుల ధరించి రుద్రాక్ష ధారణంబొనర్చి నిత్యకర్మలను జపతపోదానంబులను సల్పి పూజాద్రవ్యంబుల నెల్ల సాన్నిధ్యమునందుఁ జేర్చుకొని గురువందనంబుచేసి సంకల్ప పూర్వకంబుగఁ బరివార దేవతాయుక్తంబుగ శివునిఁ బూజించవలెను.

గీ. ముందుగా గణనాథునిఁ • బూజచేసి, కొమరుసామిని జ్ఞానరిపులను గొల్చి
కుంకుమసుగంధచందన • కుసుమధూప, దీపనై వేద్యముల, సుమన్ • దీర్చికొల్చి.

వ. అనంతరంబున నాచమనఁ ప్రాణాయామంబుల సల్పి యఖండ దీపారాధనంబొనర్చి పద్మాసనంబునఁ గాని భద్రోత్తానపర్యంకాసనంబులందుఁ గాని సుఖంబుగఁ గూర్చుండి యనన్యమానసుండై బాణలింగంబును గాని, సువర్ణ రజతలింగంబును గాని, పార్థివలింగంబును గాని మూలమంత్రోచ్చారణంబుతోఁ బంచముద్రలఁ జూపించి యావాహన స్థాపన సన్నిధాపన సన్నిరోధనానకుంభనంబులు నొనర్చి. 340

సీ. కప్పురంబునకన్నఁ • గడు తెల్లనగువాని, నెలరేక తలపైన • నెగడువాని
జడలచొప్పెము నెంతో • చక్కఁదాల్చినవాని, వెలిబూది నుగురున • వెలయువాని
నేనుగుచర్మంబు బి • ట్టెలమిఁగట్టినవానిఁ, బులితోలు బుజములఁ • బొలుచువాని
పెనుపాపపేరులఁ • బేర్మినొందినవాని, నందిపైకెక్కుమను మి • న్నందువాని

గీ. వెండికొండను గాపురం • బుండువాని, గట్టురాచూలిఁ గట్టుకొ • న్నట్టివాని
నజగవంబను పెద్దవి • ల్లమరువాని, నెల్లజగముల కొడయఁడై • యేలువాని.

క. దాసజనంబును గడునుల్లాసంబున మనుచు వాని ♦ లలితకృపాశ్రీ
భాసురుని బరమశివునిన్, వాసిమెయిన్ బూజసేయ♦వలయును మూనీ! 848

వ. ఆసన పాద్యార్ఘ్యాచమనంబులొసంగి ससుగంధచందనోదకధారల షడంగము లతో శతరుద్రీయ చమకానువాకంబులతో నేకాదశవారము లభిషేకముచేసి శుద్ధ వస్త్రంబుతోఁ దడి యొత్తవలయును. అటుపిమ్మట నాచమనంబొసంగి వస్త్రంబుల నర్పింపవలయు నామీఁద తిలలు, యవలు, గోధుమలు, పెసలు, మినుములు, శివునికి మంత్రంబులతో నర్పించి యటుపైఁ బద్మంబులు, శంఖ పుష్పంబులు, ధుత్తూరంబులు, దుమ్మిపూవులు, మందారకుసుమంబులు, బిల్వ దళంబులు దులసీపత్రంబు లర్పింపవలయును. అన్నిటియందు బిల్వదళంబు లుత్తమోత్తమంబులు. వీని యర్పణంబున సర్వసిద్ధులు సేకూరు ననంతరము సుగంధచూర్ణముల నత్తరువుల నర్పించి గుగ్గుల్వగరు ధూపంబులు దీపంబులు నొసంగి యిట్లర్చించుచు బునరర్ఘ్యం బీయవలయును.

క. ఇమ్ము మహేశ్వర! రూపము, నిమ్ము గరీయమగుభోగ మిందుకిరీటా
ఇమ్ము శివ! కీర్తిని నా,కిమ్ము హరా! ముక్తి నర్ఘ్య మిదిగొను గొలుతుఁ.

వ. తరువాత ననేకవిధంబులగు మధురభక్ష్యంబులతో దివ్యాన్నంబు నైవేద్యంబు చేసి యాచమనంబు సేయించి సుగంధ తాంబూలంబుల నర్పించి పంచవర్తి జ్వాలలతోఁ పాదంబులందు నాలుగు మాఱులు పొక్కిట రెండుమాఱు లొక్క తడవ మొగంబందు నేడుమాఱులు సర్వాంగములందు మొత్తము పదు నాలుగుమాఱులు, దీపహారతి నటుపైఁ గర్పూర నీరాజనంబిచ్చి గురూక్త మూలమంత్రంబు జపించి వేదస్తవంబులతో మంత్రపుష్పంబు సమర్పించి ప్రద క్షిణ నమస్కారంబు లొనర్చి మఱియు నిట్లు విజ్ఞప్తియొనర్పవలెను.

క. భువిఁబదము జాఱినంతనె, భువియే యవలంబన మయి ♦ పొసఁగెడు నటులే
భవ! నీయెడనేఁ డప్పిన, శివ! నీవేదిక్కుగాదె ♦ శిశిరకరధరా

క. పరివారయుతముగా నీ, యిరవునకేగుము మహేశ! ♦ యిత్తఱిఁ గృపతో
మరల సమర్చనవేళకుఁ, బటియుము దాసజనదుఃఖ ♦ దళనప్రవణా

వ. ఇట్లర్చించి తిరిగియు, బుష్పాంజలి నర్పించి స్వహృదయంబునందు శివలింగంబును విసర్జించి తత్తీర్థంబు మూర్ధంబునందుఁ జల్లుకొని గ్రహించునది. ఇట్లు భోగ మోక్షప్రదంబు శివసమర్చన ప్రకారం బుపదేశించితి నిఁకేమి వినవలఁతు

వెఱింగింపుమనుడు మహాత్మా! పుష్పపత్రార్చనంబునందు శివుండేయేపుష్ప పత్రంబులనే యేఫలంబు లొసంగునో యెఱింగింపుమనిన ననుకంపతో నిలింప జ్యేష్ఠుండిట్లనియె.

—* ప్రత్యేక పుష్పపత్రార్చనాఫల నిరూపణము *—

గీ. పద్మములు బిల్వదళ శత ♦ పత్ర శంఖ, సుమములొకలక్ష చేతఁబ ♦ శుపతిలింగ మర్చనము సేయఁబాపంబు♦ లస్తమించు, భాగ్యములుపట్టుసందియం♦పడగఁజనదు

క. ఇరువదిపద్మములైనన్, బరఁగును బ్రస్థంబు వేయి ♦ బిల్వదళములే నరప్రస్థము శతపత్రము, లరప్రస్థము వేయియైన ♦ నరయ మునీంద్రా. 851

వ. పదియాఱు పలంబులొక్క ప్రస్థంబగుఁ బదిటంకంబు లొక్కపలమగు నీ పరిమాణంబెఱింగి యర్చింపవలయును. రాజ్యకామియగు నాతఁడీ పద్మాది చతుష్టయంబున నొక్కటనేని పదికోట్ల లెక్కతోఁ బార్థివలింగపూజ విధి విహితంబుగ నొనర్చిన శివానుగ్రహంబున రాజ్యంబుఁ బడయు మఱియుఁ బ్రాధాన్యకామి తదర్ధంబుచేతను గారాగృహబద్ధుండు లక్షయగు వానిచే రోగగ్రస్తుండు తదర్ధంబునను గన్యాకాముకుఁడు తదీయార్ధంబునను విద్యా కాముండద్దానిలో నర్ధంబునను బూజించిన నిష్టంబులఁ బడయుదురు.

సీ. కుశలచేఁ గొలిచినఁగూరుచునాయువు, నున్మత్తసుమపూజ♦యొసఁగు సుతుల కరమొందు యశమున♦గస్యసుమార్చన, నర్కపుష్పార్చ శౌ♦ర్యంబొసంగు కలువలపూజ వి♦క్రమము సంతనసేయు, వైరులఁ గడపు జ♦పాసుమార్చ గన్నేరువిరిపూజ ♦ గడఁగి రిపులనేచు, బంధూకపూజ రాఁ♦బట్టునగల

గీ. జాతిపుష్పార్చవాహన♦సంపదనిడు, మల్లియలపూజయొసఁగు రా♦మయగుసతిని మొల్లపూవులయర్చన♦భోగమిచ్చు, నవిసెపూపూజ శంభుస♦ఖ్యంబుఁగూర్చు.

వ. మఱియును.

గీ. రాజికాకుసుమార్చ య♦రాతిహరము, కడఁగివావిలివిరిపూజ♦కలుషహరము కొండగోగువిరులపూజ♦కోకలొసఁగు, దిరిసెనపుఁబూలపూజ సం♦బరముసేయు.

గీ. నువ్వుపువ్వులయర్చన ♦జవ్వనమిడు, తుమ్మిపువ్వులపూజ మో♦క్షమ్మునిచ్చు నందివర్ధనసుమపూజ♦యందమొసఁగు, నలకపరంటకకుసుమార్చ♦గలిమిఁగూర్చు

క. సంపెఁగ మొగలివిరులఁ బ్రే, మింపఁడు బాలేందుమౌళి ♦ మిగులు విరులలో నింపగు సొంపగునవి య, ర్పింపఁగఁజెందెదరమేయ ♦ వివుల ఫలంబుల్. 855

వ. వెండియును.

గీ. లక్ష బిల్వార్చనంబు మహాలక్ష్మురథున, కెవడుసేయునో యవ్వానికోరినంబు
లన్నిగూరిచి ముక్తినంత్యమునన్నిచ్చు, జమ్మిదళములపూజ మోక్షమ్ముసేయు.

—* ధాన్యపూజాఫల నిరూపణము *—

వ. ఇట్లు పుష్ప పత్రార్చనా ఫలంబును వేఱువేఱుగ నీ కెఱింగించితి నిఁక ధాన్యార్చనంబుతీ రెఱిఁగించెదను వినుము. తండులారోపణచేత లక్ష్మీ వృద్ధి యగును. తండులంబులు తొమ్మిది ప్రస్థంబుల పై రెండుపలంబులైన నొకలక్ష ప్రమాణంబగు. శివలింగంబును బూజించి సుందరవస్త్రం బొండు లింగంబుపై నునిచి పూర్వోక్తప్రమాణంబుగ లక్షోక్షత తండులంబు లర్పించి యవ్వానిపై యొక్క శ్రీఫలంబుంచి సుగంధపుష్ప ధూపదీపనై వేద్యంబులొసంగి పన్నిద్దఱు బ్రాహ్మణులకు భోజనంబిడి యవ్వారలకు దక్షిణలిచ్చి యాజ్ఞికునకు శక్త్యపంబుసేయక దక్షిణలీయవలయు నిట్లైన లక్షతండులార్చన యగును. లక్ష తిలార్చనచేత మహాపాపనాశనంబగును. తిలలు పదకొండు పలంబులైన నొక లక్ష యగు నవ్వాని తొలుతటివలెఁ బూజించి యట్లే బ్రాహ్మణులకు భోజన దక్షిణ లర్పింపవలయును. అటులొనర్చిన సమస్తాఘంబులుసమసి పోఁగలవు. లక్ష యవపూజ స్వర్గసౌఖ్యంబునిచ్చు నెన్మిది ప్రస్థంబుల పదిపలంబులు యవలైననొక లక్షయగు నవ్వానితోఁ బూర్వోక్తవిధిఁ బూజించి బ్రాహ్మణులకు భోజనంబుఁబెట్టి దక్షిణలీయవలయును. గోధూమార్చనంబుసంతాన వృద్ధికరము అర్ధద్రోణంబు గోధుములు లక్షయగును. పూర్వోక్తవిధిగ నర్చించి నొనర్చి బ్రాహ్మణులకు భోజనదక్షిణ లీయవలయును. ముద్గార్చన సుఖంబుఁ గూర్చునేడు ప్రస్థంబులపైఁ బదిపలంబులు పెసలైనలక్షయగును. పూర్వోక్త విధి నవ్వానినర్పించి పదియొక్కరు బ్రాహ్మణులకు అన్నంబుఁబెట్టి దక్షిణ లీయవలయును. ప్రియంగు పూజనంబునఁ ద్రినర్గవృద్ధియుఁ గును. కొల్తలు ప్రస్థం బైన నొకలక్షయగును. వెనుకటివలెఁబూజించి పండ్రెండుగురు బ్రాహ్మలకు సాపాటు గావింపఁజేసి దక్షిణలీయ వలయును. సార్వ పార్వణ శత్రుహింసని. ఇరువది ప్రస్థంబులావాలైన నొకలక్షయగు వెనుకటివలె నర్పించి బ్రాహ్మణుల కన్నదానంబుచేసి దక్షిణలీయవలయును. మరియు మిరియాలతో శివలింగంబు నర్చించినఁ బరిపంథిమారణం బొనరు. ఆఢకదళార్చన సర్వసౌఖ్య ఫలంబిచ్చు నిద్దిధాన్యార్చనామాన ప్రకారంబిఁకఁబుష్పమానంబులు వినుము.

శంఖపుష్పంబులొక్క ప్రస్థంబైన లక్షయగు జాదివిరులు మొల్లపూవులు పదియు నొక్క ప్రస్థంబైన లక్షయగు. రాజికాకుసుమంబు లర్ధప్రస్థంబైన లక్షయగు నిరువది ప్రస్థంబులు మల్లెపూవులు లక్షయగు నందొక్క ప్రస్థంబు దక్కువైన నువ్వుపువ్వులు లక్షయగు నీక ముప్పదియెనిమిది ప్రస్థంబులు గన్నేరు విరులైన లక్షయగు వావిలి పూవులట్లు లేయగును. కొండగోగువిరులు శిరీష కుసుమంబులు. మంకెనపూవులు పదిప్రస్థంబులైన నొక్కొక్కటి లక్షయగు. వీనిఁ దెలిసి లెక్కయెఱిఁగి పూజింపవలయు.ను

—* అభిషేకఫల నిరూపణము *—

ఇంకనభిషేకజలధారాఫలంబులవిశేదీకరించెదవినుము. జ్వరపరిలాపశాంతికై పద కొండు మాఱులు శతరుద్రీయ చమకానువాకంబులతోఁ బురుషసూక్తముతో షడంగ న్యాసములతోఁ, మహామృత్యుంజయ గాయత్రీ జపములతో శివలిం గంబును సభస్మజలధారల నభిషేకింప వలయును.

క. ఘృతధారల నభిషేకము, సుతనృద్ధిఁ గోరిసేయ ♦ సుభ్రాంశుధరుం
డతులకరుణాళుఁడై యిడు, సుతులను తేజోమహితుల ♦ శుభగుణయుతులన్.

వ. ఇంకను.

సీ. దుగ్ధాభిషేకంబు ♦ దుఃఖంబుఁ బోఁజిమ్ము, చక్కెరఁజేర్ప ని ♦ స్తరిలుఁ బ్రజ్ఞ
పాలసేకంబు ని ♦ ర్మూలించుఁ బగతుర, నత్తమునర్పింప ♦ నమరు భోగ
మానమూనియసేక ♦ మరిమర్దనముచేయుఁ, దేనెతో స్నపియింప ♦ నీనుఁగల్మి
ఇక్షురసపుసేక ♦ మెసఁగించు మోదంబు, గంధాంబుధార మో ♦ క్షం బనిచ్చు

గీ. నయుతమూనంబు కా ♦ ర్ష్ణ్యనభనలింగ, మర్చియె రుద్రపారమా ♦ ర్థ్యఫణంబు
లమర నభిషేక మొనరించి ♦ యుల్లమురుద్ర, సంఘ్యతోఁ బారాయణలక్ష జగ్ధ ♦ సల్పనవలయు.

వ. ఇట్లునంసక్షదగదేశోమాసమేతంబుగశివుని విధిప్రకారంబునమంత్రికంబుగఁ బూజించిన నఖిల భోగంబులుచెంది పుత్రపౌత్రాదులతో నానందంబునొంది యంతంబున మోక్షంబు నొందుచుమరనుడు నారదుండు మహాత్మా ! సంతసం బయ్యె నీక సృష్టిఁగూరిచి చుటుపై వృత్తాంతంబు నెఱింగింపుమనిన విధి యిట్లనియె.

—* బ్రహ్మదేవుఁడు నారదునకు సృష్టిఁగూర్చి చెప్పుట *—

చ. తరుణ శశాంకశేఖరుఁడు ♦ నానటు లంతరమొంద నేను న
ప్పరమశివాజ్ఞ మోక్షములఁ ♦ బన్నుగ సృష్టియొనర్పఁగోరి శం

కరుని మనంబునన్ గొలువఁ ♦ గాండమునందగు పట్టి నండమొం
డిరువదినాల్గు త త్త్వముల ♦ నింపుగనొందిన యద్ది నాకటన్, 361

గీ. ఆవిరాడ్రూపమునుజూచి ♦ యంతసంది, యంబునేఁజెందిదారుణం♦బై నతపముఁ
బదియురెండేండ్లు గావింపఁ♦బద్మనయనుఁ, డాదటన్ జేరి నాదుదే♦హంబునిమిరి.

క.|వరమడుగు సంతసించితి, నరమరయొక్కింతలేక ♦ యబ్జభవా! స
త్వరమిాకయుండునదిలే, దరయుము సర్వంబు నిత్తు ♦ నభవుని కరుణన్. 363

గీ. అనిననేనల్లి శివుఁడున♦న్నప్పగించె, నీకటు మహాత్మ!మొక్కెదఁ♦వీఁకమెఱయు
నీవిరాడ్రూపమగునండ♦మిాపుగనుము, జడమగుచుజ్ఞానశూన్యమై♦ యడరెనిట్లు

క. దీనన్ జైతన్యంబు న, నూనకృపన్ సంతరింపు ♦ ముజ్జ్వలతేజా!
దానక సంతసమొందెద, నీ నిరుపమ విభవమునకు ♦ నే స్తంబునకున్. 365

క. అని సన్నుతింప విష్ణుం,డనంతరూపంబుఁజెంది ♦ యండమునొందెన్
ఘనతర సహస్రశీర్షము,లును సాహస్రాక్షిపదము♦లును జెలువొందన్. 366

శా. అంతన్ జేతనయుక్తమై తనరి యా ♦ యండంబు ప్రస్ఫీతమై
యెంతేనిర్వదినాల్గు పర్వములతో ♦ నింపొందె వైకుంఠమన్
వింతౌ పట్టణ మెల్లలోకములపై ♦ విష్ణుండు నిర్మించి య
త్యంతామోదముతోడ నుండె నటలే ♦ దా వీటికేపాటునున్. 367

ఉ. నేనును సత్యమార్గబదము ♦ నెక్కొని యక్కజకంఠునానతిన్
బూనిజగంబులన్ సలుపఁ ♦ బూనికనిజెందుడుఁ బాపసృష్టినా
నేను తమోమయంబులయి ♦ యేర్పడెనంత నె స్థావరాహ్వయం
బూనినవానిసల్పి యవి ♦ బోధములేనివటంచు నెంతయున్. 368

మ. హరునిన్ ధ్యానముసేయుచుండఁగనె తి♦ర్యక్సోతమాసర్గమొం
డిరవొప్పన్ బశుపక్షి ముఖ్యగణమై ♦ యేపొందె నద్దాన సం
బరమొక్కింతయుఁగానకున్నతటి నూ♦ర్ధ్వస్రోతమా సృష్టి వి
స్తరిలెన్ సాత్వికమొప్పిరయ్యెడ సురల్ ♦ ధన్యుల్ సుఖాపాదకుల్. 369

మ. అదియున్జూచి యసాధకంబె యని నే ♦ నాత్మన్ విచారింప న
ప్పదనంచే మఱియొండు సర్గమది యూ♦ర్ధ్వస్రోతమారాజసా
స్పదమైయొప్పెను మానిసుల్ పొడమిరా♦పై భూతసర్గంబొకొం
డొదవెన్ సర్గము లిట్టులైదమరె శా♦స్త్రోదారసంపత్తిచే. 370

మ. మొదటన్ బుట్టె మహత్తు దాన నదియొ'ప్పన్ సృష్టులందాద్య మా
పిదపన్ సూక్ష్మము లైదుగాఁబరఁగి మేల్ ' పేరొందు తన్మాత్రలన్
విదితంబయ్యె ద్వితీయసృష్టి యిఁక నా ' విఖ్యాతవై కారికం
బుదగెన్ మూఁడవసృష్టి ప్రాకృతములై ' పొల్పొందు నీసర్గముల్. 371

గీ. అంతమొఁదట మనమందు'ననఘులైన, సనకముఖ్యమునులనాత్మ'సదృశమూర్తు
లైదుగురను సృజించినే'నాచరించు, సృష్టియెడఁ జేర్ప నవ్వార'లిష్టవడక. 372

క. పరమశివధ్యానంబున, మరగిన చిత్తములతోఁ గు'మారులు నన్నున్
గురిగొనకవీడి యెందేఁ, బరుగెత్తిరి జ్ఞానధీవి'భాసితులగుచున్. 373

వ. వీరి సృష్టి తొమ్మిదవదియగు నిఁక నిట్లే నీసృష్టి నవకంబందును.

ఉ. వీని యవాంతరంబులగు ' భేదములెన్నియొ పెక్కులున్నవ
వ్వానిని లెక్కసేయఁగల'వాఁడెవఁ డిందుమునీంద్ర! యప్డునే
సూనుల యప్పరాజ్ఞ్మఖతఁ ' జూచి కడున్ గడుఁ గ్రోధమూ ర్తినై
దీనతఁ జెంది యేడ్వఁగను దెప్పనరా'లిన వక్రబిందువుల్. 374

క. జలజల కన్నీ రట్టుల, నొలుకంగాఁ బుడమినుండి ' యుగ్రవిషములొ
చిలువలు వెలసిన వెంతయుఁ, బలురకములతోడఁ బొడమి ' బ్రహ్మణ్యవరా!

—* శ్రీ రుద్రోత్పత్తి *—

ఉ. వానినిఁజూచి రోసి కడు ' వందురుచున్ హరిబోధతో శివున్
ధ్యానముసేయుచుండుడు ' ఘృణాకరుఁడై శివుఁడాత్మ నాసపై
మా నెసఁగన్ బొమల్ నడుమ ' మాన్యపదంబవిముక్తమందు నెం
తేనియుఁ దేఱువంబొలిచె ' దిక్కులు దేజరిలంగఁ జక్కఁగన్. 376

మ. కనినేనాశివు నీలలోహితు జగ'త్కల్యాణ సంధాయకున్
ఘనతేజఃపటలీ విభాసిత దిశా'కాండున్ శివావల్లభున్
మనమందక్కజమొంది మ్రొక్కి పరమా ' త్మాయంబులన్ బాడి సృ
ష్టినిఁ గూర్పన్ బతిమాల శర్వుఁడు సృజిం ' చెన్ రుద్రసంఘంబులన్,

ఉ. వారలఁ గాంచి నేభువన ' వంద్య! జనుర్మరణామయార్తులన్
గూరనివీరి సల్పితివి ' కూడునె యిట్లు మహాత్మ! యింకపై
నారసి జన్మదుఃఖముల ' నందెడువారి సృజింపుమన్నన
ద్ధీరుఁడు నానుడుల్విని వి ' ధీ! యటలేను సృజింప విన్మిఁకన్. 378

గీ. జన్మదుఃఖనివగ్గులౌ ♦ జనులకెల్ల, నుద్ధరించెద గురుఁడనై ♦ సిద్ధినొసఁగి
నీవె సృజియింపు దుఃఖంబు♦ నెక్కొ-నెడు ప్ర, జలనునే నొల్లనీసృష్టి♦జలజగర్భ!

క. నాయానతిచేనిన్నీ, మాయతఱుచుచుట్టఁబోదు♦మంచిగసృష్టిఁ
జేయుచునుండుము నేనిఁకఁ, బోయెద నాయిచ్చననుచుఁ ♦ బొందుగనంతన్.

క. అంతర్ధఁజెంది వేగిర, మెంతోవైకుంఠనగరి ♦ కెక్కుడుపైనన్
వింతగఁబొలిచెడు ప్రోలున, నంత(శ్రీ)లెసఁగసల్పి♦యందువసించెన్. 881

ఉ. నేనును బంచభూతముల ♦ నేర్పుమెయిన్ సృజియించి యంతనా
నానగసింధుపల్వల వ ♦ నప్రముఖంబులనుఁ గలాఘటీ
ద్వైననికాయ మొప్పయుగ ♦ తండములన్ రచియించి యంతతో
నేనియుఁదన్విఁ జెందక మ ♦ హేశ్వరుధ్యానముచేసి వాసిగఁ. 882

—* దే వా ది సృ ష్టి *—

సీ. కనులందు నమ్మరీ♦చిని హృదయమున భృ, గుని శ్రుతులందు న♦త్రిని శిరసున
నంగిరసునిఁ దొడ ♦ లందునిన్ జాయయం, దాకర్దమునిఁ ఘ్రాణ ♦ మందు దక్షు
వ్యానంబునన్ బుల♦హముని నపానంబు, నన్ గ్రతువును సమా ♦ నమున నవ్వ
శిష్ఠసంకల్పము ♦ చేతధర్మునినుదాన, మునఁ బులస్యు మ ♦ నమున రుచిని

గీ. సృష్టిసాధకులనుగ సృ♦జించివృద్ధిఁ గోరి శంకరుఁదలఁప న♦గ్గురుకృపాబ్ధి
యర్ధనారీశరూపంబు♦నర్థిఁజూపె, నేనునట్టులేయగురూప♦మెలమినొంది. 883

క. సగముతనువు యోషగఁబెఱు, సగముతనువు బురుషుఁడుగను ♦ సొరొప్పువిధం
బుగ సంతరించిగొని చ, క్కఁగ మరల సృజించినాఁడఁ ♦ గౌశల్యమునన్,

గీ. ఘనుఁడు స్వాయంభువుం డను ♦ మనువునున్ ద
పస్వినియు యోగినియునైన ♦ పద్మగంధి
యనఘ శతరూపయనునొక్క ♦ యన్నుమిన్న
జనన మొందిరి డెందము ♦ త్సవముఁ జెంద. 885

క. వారలు పరస్పరముదమి, గూరవివాహంబు నొంది ♦ కూడి నిజతలో
ద్ధారుల నిర్వురుగొమరులఁ, జారుతనుల సుతలఁ గనిరి♦జక్కఁగముగురన్. 886

గీ. అగ్రియుండు ప్రియవ్రతుం♦డన యవీ యుఁ
డల్ల యుత్తానపదుఁడన ♦ నమరిరిఁకను

నొప్పిరాకూతియనదేవ । హూతియనఁ బ్ర
సూతి యననాహ్వాయము లొంది । సుతలు తపసి 387

గీ. రుచికి నాకూతిఁ గర్దమో । రయశునకును, దేవహూతిని నర్పించి ।ధీరుఁడల్ల
దక్షునకునా ప్రసూతిని।ధారవోసె, ఘనుఁడుస్వాయంభువుఁడనునా।మనువుప్రీతి.

శా. ఆకూత్యంగనయందు నారుచికి య । జ్ఞాఖ్యుండునుఁ దక్షిణా
ఖ్యాకస్త్రీయును బుట్టిరావురుషు స్వా । యంభూతుఁడౌ తాతపు
త్రాకారంబుగనొందె దక్షిణవివా । హంబాడెనవ్వాని సు
శ్రీకుల్ పన్నిరువుర్సుతుల్ వొడమిర । ర్చిష్మంతులవ్వారికిన్. 389

క. ఇఁక దేవహూతి కర్దము, లకుఁబొడమిరి పుత్రులు కపి । లముఖులును బ్రసూ
తికి దక్షునకుదయించిరి, సుకన్యలిరువది నలువురు । సుందరమూర్తుల్. 390

వ. అందు.

సీ. ధర్ముఁడుగొనెత్రయో । దశకన్యకలవారి, పేరులనితఁగింతు । బేర్మివినుము
శ్రద్ధ లక్ష్మ్యయు ధృతి।శాంతి తుష్టియుఁ బుష్టి, కీర్తి సిద్ధియు బుద్ధి।క్రియయు మేధ
లజ్జ వసువునావె।లయువారలవ్వారి, చెలియండ్రు పదియొక్క।రనఘమతులు
ఖ్యాతియుసతియుసం।భూతియుస్మృతియుఁ బ్రీ,తియునుక్షమయుసన్ను।తియనురూప

గీ. ఊర్జస్వాహాస్వధలుఖ్యాతి।నొందెభృగుఁడు,సతినిబెండ్లాడెనబ్బాల।చంద్రధరుఁడు
చేకొనె మరీచిసంభూతి।స్మృతిని నంగి,రసుఁడు ప్రీతిఁబులస్యుండు।రహిఁబడసిరి.

క. క్రతువు పులహుండునత్రిమ, హితతేజుండౌ వసిష్ఠ।ఋషి యగ్నియునుఁ
బితలును దక్కిన యార్వుర, గుతుకమునఁ బెండ్లియాడి । రొనిరి వరుసగన్.

క. మతియును వీరల వలనన్ । విరివిగ భువనత్రయంబు । విస్తరిలెఁ జరా
చరమటు గర్మవశంబై, హరు నానతి లెక్కలేని।యట్లు గుమారా. 393

వ. ఇఁకను గల్పభేదంబు చొప్పున నొక్కపుడు దక్షుని కఱువదిమంది కూఁతులు జనింప వారలలోఁ బదిమందిని ధర్మునకును, నిరువదియేడ్గురను జందురునకును, బదమూఁగురఁ గశ్యపునకును, నల్గురను వైనతేయునకు భృగ్వంగిరఃకృశా శ్వులకు నిద్దఱ నిద్దఱినొసంగి వివాహంబొనరించె. నవ్వారిచేఁ జరాచరసృష్టి యభివృద్ధిఁజెంది పొదలె నిలింపులు, మును,లసురులు. మానిసులు,వృక్షంబులుం బక్షులుఁ బన్నగంబులు మృగంబులు మున్నగువానితోఁ బాతాళంబు మును గొని బ్రహ్మలోకంబువఱకు శూన్యప్రదేశంబనునది లేక నిండారియుండె.

క. పరమేశ్వరి, సతియనుపే,రిరవొప్పన్ దక్షసుతగ ♦ నేర్పడి శర్వున్
బరిణయమాడెను భక్తో,ద్ధరణమునకుఁ బొడమఁజేసె ♦ భర్గుండాపెన్.

మ. సతియున్ శంకరుఁ జెట్టఁబట్టియు జడ♦స్వాంతుండు దక్షుండు దు
ర్మతియై యీశ్వరుతోఁ బగన్గొని యఁ♦ధర్మంబౌ పథంబొందఁ ద
త్క్రతువందే తన మేనుగాల్చికొని యూ♦ర్ధ్వస్థాన మొందెన్ మరు
ద్వితతుల్ గ్రమ్మరవేడ నద్రిసుతయై ♦ విశ్వేశు నొందెన్ విభున్. 396

వ. మఱియు నప్పరమేశ్వరి కసంఖ్యాత నామధేయంబులు భక్తజన భోగ మోక్ష
కరంబులుగలవైన నందు.

గీ. కాళి చండిక శ్రీభద్ర♦కాళి భద్ర, జయ మృడాని భగవతి వి♦జయ జయంతి
కామచాముండ సర్వమం♦గళ పరాంబ,దుర్గ కామద యని పిలు♦తురు విబుధులు.

గీ. పరమశివు నాజ్ఞచే సృష్టి♦విరచనంబు
చేసితిని నిట్టులేనును ♦ శ్రీపతియును
రుద్రుఁడును గుణమయులము ♦ రుక్మమూర్తి
శివుఁడొకండ గుణుఁడు గుణ♦శ్రీఁబరఁగిన. 398

క. శివలోకమున రమణియగు, శివతో రహియించుచుండు శివుఁడెల్లపుడున్
సువిదితుఁడతఁడెస్వతంత్రుఁడ,భవుఁడును పరమాత్మయరయు♦ప్రౌఢమతిసుతా!

గీ. శివుని పూర్ణావతారమా♦శిశిరకిరణ,ధరుఁడు రుద్రుఁడు శివుఁడనఁబరఁగు నిలను
అతని వాసంబు కైలాస♦మద్దియాయ,జాండమెల్లను బొలిసిన ♦ నవియెపుడు.

వ. శివుం డా కైలాస పర్వతంబున, రాజరాజగు కుబేరుని పూజలనొందుచు
నాతనియందు బద్ధసఖ్యుండై యుండె ననుడు నారదుండు నాళీకసంభవున
కిట్లనియె.

గీ. ఎపుడు కైలాసమున కేగె ♦ నిందుధరుఁడు
ఎందుఁ బొసఁగెఁ గుబేరున ♦ కీశమైతి
ఏమియొసరించె శివుఁడందు ♦ నెఱుఁగఁ జెపుమ!
వినఁగఁ గూరిమి పొడమె సం♦విన్మయాత్మ ! 401

వ. అని యడిగిన విధాత యిట్లనియె.

—* కుబేరుని పూర్వజన్మ చరిత్రము *—

క. కాంపిల్యం బనఁబడు నొక, సంపన్నిలఁజుమగు నగరి ♦ శ్రీశా సీమన్
సొంపుగ వసించె భూమిని, లింపుఁడొకఁడు విద్యలన్ బ♦లీయుఁడు మిగులన్.

గీ. సోమపీథ్యన్వయ సుధాబ్ధి♦సోమమూ ర్తి, యజ్ఞదీక్షితుఁ డుత్తమ♦ఖ్యాతకీ ర్తి
యజ్ఞదత్తాహ్వయుం డఖ♦లాంగ వేద, వేది వేదాంతవ క్త హ్మ్మా♦విభునిహితుఁడు.

క. ఆతని తనయుఁడు గుణనిధి, చేతోభవరుచిరమూ ర్తి ♦ చిన్నతనమునన్
బ్రీతిఁబెరుఁగుచుండెను సం,గాతులతో నాడుకొనుచుఁ ♦ గలయఁదిరుగుచున్.

క. గర్భాష్టకమైనంతనె, నిర్భరయశుఁ డల్ల యష్ట ని♦ష్ఠామతి నా
త్మార్భకున కుపనయన మా,విర్భూతప్రీతిసల్పె ♦ వి త్తములలరన్. 405

చ. కరమనురక్తిఁ దల్లి నవ♦కంబగు తీయనిరొట్టె లన్నముల్
బెరుఁగును నేయికూరలును ♦ వెన్నయు మీఁగడ పప్పు లప్పముల్
బిరబిరఁబెట్టి దుస్తులను ♦ బేర్మి నొసంగుచునుండు నిత్యమున్
జిఱుతయు ధూ ర్తబాలురను ♦ జేరి చరించుచునుండె నెల్లెడన్. 406

చ. మతియును గొన్ని నాళ్ళకు ♦ మారకుఁడాతఁడు ప్రత్యహంబుఁజూ
దరులగువారిఁ గూడికొని ♦ తద్దయుబంగర పుంగరంబులన్
మురుగులు మున్నుగాఁ గలవి ♦ భూషణముల్ వ్యయపెట్టుచుండె సం
కరకులజన్మలో చెలిమి ♦ కాఁడ్రనుగూడి మెలంగుచుఁ బొరిఁ. 407

క. వైదికగోష్ఠుల నొల్లం, డాదరమును గనఁడు దేవ ♦ తాలయముల సం
పాదించు మేటినే స్తం, బాదటఁబాషండ నట శ ♦ కావళితోడన్. 408

ఉ. స్నానముమాని సంధ్యలకుఁ ♦ జక్కఁగనీళ్ళొసగెన్ మొగంబునన్
గానకపోయె బూది మడిఁ ♦ గట్టఁగరోసెను వేదపాఠమున్
మానె గురున్ సతీర్థులను ♦ మానసమందున విస్మరించె నెం
తేనియు గీతవాద్యముల ♦ నెప్పుఁదవులొక్కొని యుండెనింపుమై. 409

క. చూపులగుట్టమువలెనతఁ, డేపుమెయిన్ బెరుఁగుచుండ ♦ నీతని తండ్రిన్
శ్రీపతినిభుఁడని యెఱిఁగిమ ♦ హాపరితోషమున మేటియగ్రజుఁడొకఁడున్.

క. తనయన్ సురూపశేఖ, వినయన్ శ్రీయజ్ఞదత్త♦విబుధుననుమతిన్
గొని తత్తనయున కొసఁగెను, ఘనమగు హరణములనిచ్చి♦గౌరవమెసఁగన్.

చ. తనయుని చెడ్డచెయ్వులను ♦ దండ్రియెఱుంగఁడు రాచగీముకున్
జని యట ధర్మశాస్త్రములు ♦ సచ్చరితంబులుఁ జెప్పు నెప్డు నం
దను చదువున్ గుతించి నడ♦తన్ గడుఁగూర్చియు సోమిదమ్మతో
దినదిన మర్దుచుండును బ♦దిబదిగా నతఁ డార్తచిత్తుఁడై

చ. కనపడఁడేమి పుత్రకుఁడు ♦ కన్నుల కెప్పుడటన్న నాపె చె
ప్పను బలుమాఱు లా నిగమ♦పుంజములన్ మఱి శబ్దశాస్త్రసూ
త్రనిచయమున్ గడున్ జదివి ♦ తత్సమాపాతులతోడ నిప్పుడే
యనఘచరిత్ర! దేశికుని ♦ యాలయమేగఁగఁబోయె నంచనున్. 413

ఉ. స్నానముచేసెనే? విధిగ ♦ సంధ్యనువార్చెనె? భస్మపుండ్రముల్
మానకదాల్చెనే? సుతుఁడు ♦ మర్దునుగట్టి భుజించెనే? శివ
ధ్యానము చేసెనే? గురుని ♦ యంతికమొంది త్రయిన్ బఠించెనే?
మానిని! యన్నఁ దత్సతి స♦మస్తమునుక్ నెఱవేర్చెఁ గొడ్కనున్. 414

సీ. గంగలోనికిఁజని♦కాని స్నానంబు సే,యండెన్నఁడేని కొ♦డ్కించుఁజెప్పఁ
గాలంబు దప్పకే♦కాని సంధ్యాగోష్ఠి, నొనరింపఁడాత్మజుం♦డని వచించు
నొక్కనాఁడును నాగ ♦ యొనరింపకే గురు,నొద్దన్ జదువుఁదన♦యుఁడనిపల్కు
బలుజ్వరంపడియుఁదాఁ♦గొలుచుటమానఁడు,శివలింగమునుసన♦చిరుతయనును

గీ. నేర్పుమెయి నిట్టులయ్యాజి ♦ నెలఁత విభుని
తోడఁబలుకుచుఁ ♦ గొమరుని దుడుకుసేత
లన్నియును గప్పిపుచ్చుచు ♦ నాత్మఁ గుందు
చుండు నెంతయుఁ గొమరుపై ♦ నున్న కరుణ. 415

క. సతి పల్కినపల్కులు సూ, నృతములుగానమ్మి కోవి ♦ దేంద్రుఁడుప్రీతిన్
సతమలరుచుండె గృహాకృ, త్యతతిన్ దీరికయొకింత ♦ యలవడకుంటన్. 416

వ. అంతఁ డల్లియు.

గీ. ప్రత్యహంబును గొమరు సా ♦ పడఁగఁ జేయు
చున్న సమయంబునందు ♦ నా యన్న! నీదు
తండ్రి కడుగోపనుఁడు నీవు ♦ తగవెఱింగి
మానుమీ చెడ్డపనులిఁక ♦ నేని యిపుడు. 417

క. ఇంతదనుకదాఁ చితినే, సుంతయెఱిఁగెనేనిఁదండ్రి ♦ చూఁడు! నిను ననుక్
గొంతుకఁగోయును దలఁకఁడు, పంతముతోనెవ్వరడ్డపడినఁ ♦ గుమారా!

గీ. బ్రాహ్మణులకెప్డు సద్విద్య♦పరమసాధు, వర్తనము సజ్జనులచెల్మి♦వాసిఁగూర్చు
ధనమునిచ్చును ♦ గీర్తినిఁదనరఁజేయు, నేటికో నీకు రుచియింప♦దీహితోక్తి.

సీ. వినవొగో "కిముధనై♦ర్విద్యానవద్యాయ ది," యటంచుఁజెప్పను♦ధీజనోక్తి
అరయవా?నీవు"వి♦ద్యావిహీనఃపశు"వనిపల్కినట్టియా ♦ర్యజనూక్తి
తెలియవైతివొకో! మ♦దిఁబూని,"వాగ్భూషణంభూషణ"మను గు♦ణజ్ఞులనుడి
ఎఱుఁగవైతోయెపు ♦ జేని "విద్యాఖ్యమం, తర్ధనం"బనునట్టి ♦ తద్ధ్వవచన.

గీ. మరసి దుర్జనసంసర్గ ♦ మకట!పాసి, సాధుజనసహవాసంబు ♦ సలుపుమన్న!
వేదవిద్యల నెపుడుసే♦వింపుమన్న, బ్రాహ్మణాచారమును నెడఁ ♦బాయకన్న!

క. వినుము సుతా! సచ్ఛ్రోత్రియు, లనఘులు దీక్షితులు సోమ♦యాజులు నీవం
శనిదానులైన పూర్వులు, కనవలదే వారిదైన ♦ గౌరవము మదిన్. 421

గీ. అందఱు నటుంచి కనుము నీ ♦ యాత్మజనకుఁ
డెట్టిఁడో? ప్రతిదినమున♦న్నెంతయేని
నిన్నుఁగూర్చి యడుగుచుండు ♦ నిర్మలాత్ముఁ
డాయనఘునేని భావింపు ♦ మాత్మయందు. 422

ఉ. ఆతఁడు ఖ్యాతతేజుఁడు మ♦హామహులందు మహామహుండు స
త్పూతచరిత్రుఁ డుద్యుఁడు వి♦భూషితవైధసవంశుఁ డున్నతుం
డైతగునట్టిఁడన్నిటను ♦ నట్టి గరిష్ఠున కాత్మజుండవై
నీతిఁదొరంగి యివ్విధము ♦ నీవు చరింపఁగ మేలొకో? సుతా! 423

ఉ. ఎప్పుడొ గుట్టు బైటఁపడు ♦ నెన్నిదినంబులు దాఁగియుండు మా
యప్పరో! నీదు తిప్పలిఁక ♦ నావలఁజూతము తల్లియెందుపా
ట్లప్పుడుసూడు పక్కలకు♦నైనను నక్కలకైననుండువా
ముప్పుఁదలంపఁ భీతిలెద ♦ ముందరనున్నది పండు వాత్మజా! 424

క. అరసి సుతా! "పుత్రేశ్న,త్రురపండిత" యనెడు వరబు♦ధులవాక్యములన్
గుతిగొనుమా? నెఱిఁగనుమా, యురియాడెడు నాదుమదికి ♦ నూరటనిడుమా!

క. పదునెనిమిదేండ్లుదాఁకొన్?గదా? నీకీ పడుచుగడు న♦కల్మష యిదియుం
బదియాఱేండ్లదిలేదే, కొదవ యిఁకన్ దండ్రి భక్తిఁ ♦ గొలువుము తండ్రీ!

వ. ఇంకను నీకు.

గీ. మామ సద్గుణశీల ర ♦ మామనోజ్ఞుఁ
డ తసౌజన్యనిధి వారి ♦ యాత్మజులును
నమల విద్యాధురీణులై ♦ యాతితేజి
రతులులిఁకనీదు మాతులు ♦ లన్నియెడల. 427

గీ. నేనునుంబతి పదపద్మ ♦ నిరతమతిని
శంకరుఁడుసాక్షి యిట బుతు ♦స్నానమాడి
చూడలే దెటువంటి దు ♦ ష్టుని మొగంబు
పొడమితి వదెట్టు లిభ్భంగిఁ ♦ గొడుక!దుడుక! 428

చ. అనుదినమిట్లు పుత్రకున ♦ కాయమబుద్ధులు చెప్పుచుండినన్
వినిఁమదిఁ జేర్చకాతఁడు వి ♦ వేకవిహీనతఁ జేసితొంటితె
ర్వునఁజనుచుండె వేఁటయును ♦ రోచెలి జూదము చౌర్యమాసవం
బును బిశునత్వమున్ బదరి ♦ బొంకుటసేకుఱుఁ దొల్ల వెన్నఁడున్. 429

చ. ఎదియెది మధ్యగేహమున ♦ నీక్షణగోచర మౌనొవేగఁ దా
నదియది సంగ్రహించుకొని ♦ యర్పణసేయును జూదగాండ్ర కిం
పొదవ నొకప్డు కుందనపు ♦ టుంగరమొక్కటి తండ్రిచేతి ప్రవే
లిది యెటొ దొంగిలించికొని ♦యిచ్చె దురోదరమూర్తి కొడ్డుగాన్. 430

వ. అంతనొక్కనాఁటి మధ్యందిన సమయంబునందు ద్రైవవశంబునఁ జేసి దీక్షి
తుండు రాజవీథియందు.

ఉ. జూదరి ప్రేలినున్నతన ♦ సొంపగుకెంపులపైఁడి యుంగ్రమున్
మీఁదుగ జూచిచూచితన ♦ మేలిమి యుంగరమౌటింగి కో
పోదయమూర్తియై కితవ! ♦ యుంగరమిద్దియెటుల్ లభించె బొం
కేదియులేక తెల్పు మల ♦ యించెదఁభూపతియొద్ద ఁగానిచోన్ 431

మ. అన నవ్వాఁడును దీక్షితుంగని మ♦హాత్మా! జూదమందాడి నీ
తనయుం డీయది నాకొసంగె నిది త♦థ్యం బీయదేశాదిఁకన్
వినుఁడాతండు సువర్ణభూషణములన్ ♦ విత్తంబులన్ దెచ్చి మా
కనయం బిచ్చుచునుండు నెత్తములకై ♦ యాటోపమున్ జూపుచున్. 432

ఆ. రౌప్య కాంస్య తామ్రరచిత♦భాజనముల, నారకూటకృత ఘ♦టాళి మేలి
సేలువులను మంచి ♦ చీనాంబరంబులన్, దెచ్చి యమ్మచుండు ♦నెత్తములకు.

క. అని లోకోద్ధరణార్థము, వినయమ్మున నాదిశక్తి విభునడుగఁగ ప్రీ
తినిఁ గొని శంకరుఁడిట్టుల, ననియెను దాక్షాయణీ! ప్రియంబుగ వినుమా!

ఉ. పరతత్త్వంబిది దేనినారసినచో బంధంబులన్ బాసిమో
క్షరమక్ జెందును జంతు వెప్పుడది విజ్ఞానస్వరూపంబిఁకన్వ
బరుఁడుక్ నేన న కారయక్ దగునుస ర్వంబిద్బ్రహ్మంబుగాఁ
బరమార్థైక మనంబునన్ దెలియుమీ బాటన్ సరోజాననా! 223

క. అదిదుర్లభ మత్యంతం, బది యెఱిఁగినవాఁడు చూడ నరుదగు జగతిన్
ముదితా! భక్తియనంబడు, బదిలంబగు వస్తువొకఁడు భాసిలెడు నిలన్. 224

క. పొలుపుగ భుక్తిముక్తిఫల భోగములొందఁగఁజేయు భవ్యమ్ముల నది తల్లియై పరఁగుఁ బుణ్యవతీ! భువి నెల్లవారికిన్

సులభము దాని యార్జనము ♦ చోద్యము జ్ఞానముకన్న భిన్నమై
యలరును గాని భక్తి, దయి♦వారనిచో గనలేరు జ్ఞానమున్. 225

గీ. భక్త్యధీనుఁడనై యేను ♦ బరమనీచ, జనులకేనియుఁ బాపిష్ఠ ♦ జనులకేనిఁ
గైవసంబయి వారి య♦గారములను, జేరి కొలుచుచునుందును ♦ మేరమీఱి. 227

.. ఆ భక్తి సగుణ నిర్గుణ భేదంబుల ద్వివిధంబై యలరు, నందు మొదటిది వైధి యనియు స్వాభావికి యనియు ద్వివిధంబయ్యె నా రెండును నైష్ఠికి, యనైష్ఠికి, యను భేదంబుల నొప్పి ప్రత్యేకంబు ద్వివిధంబులయ్యె, నందు నైష్ఠికి మరల యాఱువిధంబులయ్యె; అనైష్ఠికి యేకరూపయే; ఈయపి, విహితావిహిత భేదంబులతో మఱియు ననేకవిధంబులయ్యె, వాని స్వరూపంబు మఱొకమాఱు దెల్పెద నిపుడు ప్రసిద్ధంబులగు నా రెండు భక్తులకుఁ దొమ్మిది యంగంబులను బుధులు లెక్కఁబెట్టి రవ్వానిని వాని స్వరూపంబును వేటపఱుతు వినుమని యిట్లనియె.

గీ. శ్రవణమును గీర్తనంబును ♦ స్మరణసేవ
నములునున్ దాస్యమును నర్చ ♦ నయునువంద
నమును సఖ్యంబు స్వాత్మార్ప ♦ ణమును ననెడు
నవవిధాంగము లొంది త ♦ నర్చుభక్తి. 228

వ. ఇఁకను వీనిస్వరూపంబు దెలియఁజేయుదుఁ నారయుము.

సీ. నాదులీలాకథ ♦ లాదట వినుచుహా, ర్షము నొందుటయె శ్రవ♦ ణమనఁబడును
హృదయాంబరముననా ♦ హృద్యలీలలను దా,ర్కొనిపాడుటద్దికీ♦ ర్తనమనఁబడు
ననుజగన్మయునిగా♦నమ్మినిర్భయమతి, స్మరియించుచుండు టే ♦ స్మరణమగును
అరుణోదయాదిగ♦నహము రేయియు వేడ్క, చెన్నొందఁగొలుచు టే♦సేవనంబు

గీ. హృదయపీయూష రసమది ♦ యుబికి పాఱఁ
బ్రియముఁ జెందుటే దాస్యమన్ ♦ బేరుఁగాంచు
రహియనుర ఘోడశోపచా ♦ రములు దనర
ననున్నఁబూజించుటయె యర్చ ♦ నంబు వినుము. 230

శ మనువును జపించుచునుమది, ననువుగధ్యానము సలుపుచు ♦ నష్టాంగములు
ర్వినిఁజేర్చిమ్రొక్కుటే వం, దనమని చెప్పుదురు పరమ♦తత్త్వజ్ఞమునుల్

గీ. కడఁగి కష్టసుఖముల లె ♦ క్కఁగొనకెప్పు
నమ్మికొలుచుఁ జు సఖ్యము ♦ నాఁగఁజెలఁగుఁ
దనువు నెంతయుఁ బేర్మిమ్మెఁ ♦ దనకుఁ గాక
నాకు విడుచుఁ యూత్సార్వ ♦ ణంబు చెలువ! 231

వ. ఈయవి తొమ్మిదియు భక్తికంగంబులై భుక్తిముక్తి ప్రదంబులై నా కతి ప్రియంబులై యలరారుచుండు నింకను బిల్వాశ్రయాది కంబులగు నుపాంగం బులును బెక్కులుగల వవ్వాని నీవయూరయఁ గలవిట్లుసాంగోపాంగమగుభక్తి తెఱంగునీ కెఱింగించితి.

గీ. ఇద్ది వై రాగ్యమాతృక♦యిద్ది ముక్తి
ధాత్రి సర్వఫలోత్పత్తి ♦ ధాయిని యగు
నీకుఁబోటి యొనర్చు బల్ ♦ నీటుమెఱయ
నామదిఁ గరంచు పెక్కేల ♦ నలినవదన! 233

గీ. భక్తి జ్ఞానంబు విరతినాఁ ♦ బరఁగుత్రిపుటి
యందు జ్ఞానవై రాగ్యము ♦ లమరుటరిది
భక్తినొందుట సులువగు ♦ భక్తియొదవ
సర్వమిఁడేఱు నాదు వ ♦ శ్యతఁ బొనర్చు.

వ. మఱియు భక్తివశ్యుండనై యేను,

శా. పాపాత్ముండగు పక్షి కంఠనకు బల్ ♦ భాగ్యంబులర్పించితిన్
బాపన్ వేవఁగఁజూచి దండధరునిన్ ♦ బ్రాణంబులన్ బాపితిన్
సాపాటుక్ బొనరించితిన్ గరళమున్ ♦ జంకింతయున్ జెందకే
యీ పాట్లన్నియు భక్తినిన్ వలచియే ♦ యిందర్థ బింబాలికా! 235

ఉ. కావున దేవి! నే మిగులఁ ♦ గాంక్ష యొనర్చెద భక్తియోగమున్
శ్రీవిలసిల్ల భక్తులను ♦ జేరెద నెల్లపుడన్న దేవియున్
భావమునందు భక్తియె ఘ♦నంబని మెచ్చి ప్రమోదమొందె నిం
కేవియొ ధర్మమర్మము ల♦నేకములడ్డినఁ జెప్పె నీశుఁడున్. 236

వ. అవారహం బిట్లు లోకహితార్థినియై యమ్మహేశ్వరి మహేశ్వరుని నానాశాస్త్ర సంకేతవిషయంబులను వర్ణాశ్రమాచార నిబంధనంబులను స్త్రీ పురుష ధర్మం

బులను జ్యోతిశ్శకున సాముద్రిక వై ద్యేతిహాసక్రమంబుల నడ్గి సదు త్తరంబు లొంది యానంద మొందుచుండె ననుడు సూతునకు శౌనకాదు లవ్వలి కథ నెఱిం గింపుమనుటయు సూతుం డిట్లనియె.

—* ప్రయాగలో దేవమునులు యజ్ఞము నొనర్చుట *—

చ. అతుల ముసీంద్రులెల్లరు ప్ర'యాగనుజేరి మహామఖంబొకం
డతను విభూతిసల్పుచు మ'హామహులందఱు గౌరి పిల్వఁగాఁ
గుతుకముతోడ నందు నొనఁ'గూడిరి సర్వసుపర్వులున్ ఋషుల్
క్రతువది పెద్దకాలము వి'రాజిలె నెల్లరుమెచ్చ నచ్చటన్. 288

గీ. అందు బ్రాహ్మ్యసమేతుఁడై ' యబ్జభవుఁడు
భృగువు భగుఁడును బూషము'న్నగు గరిష్ఠు
లుండిరి మహేశుఁడును వచ్చి'యుండె నంత
దక్షుఁ డొకనాఁడు విచ్చేసె ' దర్పమెసఁగ. 289

క. వచ్చిన దక్షునిఁ గనుఁగొని, యచ్చటివారెల్ల లేచి ' యూహ్లాదముతో
హెచ్చగు గద్దియనిడిమది, మెచ్చునటుల్ మ్రొక్కి కొలువ'మేలుగ నతఁడున్.

ఆ. వారిగారవించి'వారిజసంభవుఁ, జేరి మ్రొక్కి గద్దెఁ ' జేరికూరు
చుండి శివునిఁగనియ 'తండు దనను జేరి. మ్రొక్కలేదటంచు ' నుక్కుమిగిలి.

క. మునులను వేల్పులఁగనుఁగొని,యనియె భవుండితఁడుమామ'కాత్మజఁగొనినా
కనువుగ శిష్యుండైనను, నొనరింపఁడు గౌరవంబు ' నొక్కింతేనిన్.

ఆ. అశుచి లుప్తకర్మఁ ' డతిభిన్నసేతువు, మాని,యీతఁడిట్టి ' వానికేన
నర్హుఁడైనవాని ' కామ్నాయవిద్యను, బలెనొసంగినాఁడఁ 'బట్టి నట్లు. 248

సీ. ఘోరంబులగు ప్రేత ' వారంబులనుగూడి, సంచరించుచునుండు ' సంతసమున
నిలువాకిలియునని ' యెంచకనిచ్చలు, కాపురంబుండును ' గాటియందు
ఉన్మత్తునిన్ బోలి ' యొడలెఱుంగక యెప్డు, నగ్నుఁడై వసియించు'నానఁదక్కి
తామసజనులకుఁ ' దావిభుండైకడు, కూరిమితోనేలు 'కొనును వారి

గీ. పేరుశివుఁడని యశివు ' డై వెలయు నిట్టి
నష్టశౌచునకెఱుఁగక ' నలిననూతి

చోదనన్ జేసి యెద్దియుఁ ♦ జూడకట్టు
సాధ్వియగు కూఁతునొసఁగితిఁ ♦ జదురుఁదప్పి. 244

—* దక్షుఁడు శివుని శపించుట *—

క. అనియిట్లుపలికి వేగమె, కనుఁగవయందగ్ను లొదవఁ ♦ గనుఁగొనియభవు
బెనుకీనుక తోడ నుదకం, బును ముట్టి శపించెనిట్లు ♦ భూతేశ్వరునిన్

క. ఇతఁడిఁకను సర్వయజ్ఞ, ప్రతతుల భాగంబులేక ♦ వందురును బహి
మ్కృతుఁడగు సురలకు మునులకు, నతీతుఁడగు నితనికేటి ♦ కాహవ్యంబుల్

గీ. ధాత మున్నగువారు వ♦ల్దనుచు నుడువు,చున్న నిట్టులఁ గొంకక♦యుద్ధతమతి
యై శపించిన దక్షున ♦ కలిగి నంది,కేశుఁడిట్లని ప్రతిశాప♦మిచ్చెవేగ. 247

—* నందికేశ్వరుఁడు దక్షునకుఁ బ్రతిశాపం బిచ్చుట *—

ఉ. ఓరి! దురాత్మ! దక్ష! విను♦మోరి! మహేశ్వరు యజ్ఞకోటికిన్
దూరముసేయ నీతరమె? ♦ దుర్మతి! శర్ముదక్కి నీవిటుల్
గారులుప్రేల నేమియగుఁ♦గాపురుషాగ్రణి! బస్తమాళివై
తీరెదుగాక వేగ నిఁకఁ ♦ దీపురమెల్ల నడంగుఁ గావుతన్. 248

చ. ఎవనిఁ దలంచినంత సక♦లైశ్వ్యలు పూర్ణతనొంది మించు నిం
కెవని నుతించినఁ జనుల♦కెల్ల నమంగళముల్ దొలంగి మే
లవు; నెవనిన్ భజింత్రు గమ♦లాతుఁడు నీ గురుఁడైన ధాత నా
యవికృతు నాదిదేవుని వృ♦థా శపియించితె! యజ్ఞబాహ్యుఁగా

క. అని తన్ను శపించిన నం,దినిఁగని దక్షుండు మిగులఁ ♦ దీండ్రపుటలుకన్
గొనియిట్టుల మరల నెపిం, చెను ముందుఁ బెనుకఁ గనక ♦ చేవదలిర్పన్

—* దక్షుఁడు నందికేశ్వరుఁడు మున్నగువారిని నెపించుట *—

ఉ. మీరలు బ్రహ్మభక్తులయి ♦ మీఱియిటుల్ చెలరేగుచున్న వా
రీరిఁక వేదబాహ్యులయి ♦ యెల్లరు వేదపథంబు వైదికా
చారము దవ్వుఁజేసి భసి ♦ తాననులై చరియింత్రుగాక బృం
దారకులున్ మునుల్ దగుప♦థమ్మునఁ జేరకయుండ్రు గావుతన్. 251

వ. అనిదక్షుండు శపించినయంత భృగ్వాదు లలరుచున్నఁ గాంచి నందికేశుండు
మరల నవ్వారికిట్లు ప్రతిశాపంబిచ్చె. 252

—* నందికేశుడు భృగ్వాదిమునులకు శాపం బిచ్చుట *—

గీ. ఎవరు శివునకు విముఖులై ♦ యేవమనక
యిట్టి తుచ్ఛోక్తులకు ముదం ♦ బెనయువారొ
యట్టివారలు వేదత ♦ త్వార్థమునకు
బాహ్యులగుదురుగాక యె ♦ ప్పట్లనేని 258

క. మతియును గామాత్మకులై, దరిద్రులయి యాచకులయి ♦ ధర్మచ్యుతులై
వెఱవక యభక్ష్యములఁదిను, దురు శూద్రులయాజకులగు♦దురునగజగములో

వ. అని శాపం బిచ్చినంత శివుండుడిపి దక్ష శాపంబున శావంత యలుగక నందికే
శున కిట్లనియె. 256

ఆ. తగునె బ్రహ్మకులుల ♦ దండింప శాపోక్తి, నేమియయ్యె శాప♦మీయనాకుఁ
బరులకోసరముగ♦బావిదూఁకుటమేలె?, తెలియుమనెడివాఁడె♦తెలియలేఁడు.

వ. అని యిట్లు నందికేశుని కందుఁబాపి సత్వరంబుగఁ బరిజనంబులతోఁ బరమేశ్వ
రుండు కైలాసంబున కేగెనంత దక్షుండు గుపితుండై భృగ్వాదులను దోడ్కొని
కనఖలక్షేత్రంబుఁ జేరి యందు శివవిహీనంబుగ వాజపేయముఖం బొనరించి
యట్టులే బృహస్పతిసవనంబుఁ జేయనెంచి సకలామరులను బరమమునుల
నందఱఁ బిలిచి యజ్ఞారంభంబు సేయుచు—

—* దక్ష యజ్ఞము *—

ఆ. కదలివచ్చె నటకు ♦ గంజనేత్రుఁడజుండు, దేవనాథుఁడాది ♦ దిక్పతులును
వారిగేహినులును ♦ వసుగణంబును ద్వాద, శారుద్రులును గ్రహంబు♦లలరివేగ.

వ. మతియు నికను విశ్వేదేవతలును మరుత్తులును బిత్రగణంబు లప్సరో
జనంబులు గంధర్వ సిద్ధ విద్యాధర కిన్నర యక్షోరగ పతంగ ముఖ్యులును
గశ్యపాగస్త్య వామదేవాత్రి భృగుభగమరీచి, నారద పరాశర గర్గ, భార్గ
వాది పరమమునీంద్రు లరుదెంచి రవ్వారి కందఱకు దక్షుఁడర్ఘ సత్కారంబు
లొనరించి విశ్వకర్మ విరచితామల గేహంబులు సమర్పించి యందుంచిన
వారంద ఱట్లుండుడు సవనంబునందు భృగ్వాదులు ఋత్విజులుగను బుండరీ
కాక్షుం డధిష్ఠాతగను బద్మజుండు ద్రయీవిధిదర్శకుఁడుగాను సర్వదిక్పా
లులు సాయుధులై రక్షకభటులుగను ద్వారపాలకులుగను నియమింపఁ బడి
రింకను యజ్ఞంబు సురూపంబై యజ్ఞశాలక్ జేరియుండె నగ్నియు నిజరూపం

బున హవిర్నిర్వహణంబునకు సిద్ధంబైయుండె నిల్లెనుబది యొనిమిదివేలు ఋత్విగ్గణంబులును, నఱువది నాలుగువేలుధాతృగణంబులును నట్లే యధ్వర్యు హోతృగణంబులును దీక్షితులై యుండిరంత దక్షుండు చారతో రచిత కౌతుక మంగళాచారుండై దీక్షితుండై యజ్ఞశాలకు జేరియుండె నందఱాత్మ కార్యపరతంత్రులై యుండిరా సభయందుఁ గపాలి యనర్హుఁడనియు నాతనిఁ జేరుట సతియు ననర్హయనియుఁ బిలువనికతమ్మున సతీమహేశ్వరులు దక్కఁ దక్కిన నిఖలామర దివ్యమునిజనంబులు, బ్రహ్మర్షులు, రాజర్షులు, మున్నగు వారెల్ల సదారంబుగ సపరివారంబుగ విచ్చేయుటఁజేసి సభయెంతయు సందడి మిగిలియుండుట నందు శైవ్యాగగణ్యుండగు దధీచి, మహేశ్వరీమహేశ్వరుల పొలపువఁ గాంచక యులికివడి దక్షునకిట్లనియె.

ఉ. అందఱుఁజేరి నారిచటి ♦ కయ్యలు నమ్మలు రాకయుండిరా
యిందుకలాధరుండు శివ ♦ యేలొకొ పిల్వఁగ లేదొవారి నిం
దిందఱుచేరియున్న సభ ♦ యెంతయు దేవుఁడు లేని జాతర
ట్లుందగియుండె నీకెదియు ♦ శోపముగాఁ గనుపట్టదే? మదిన్ 260

ఆ. ఎవనిచేత శుభము ♦ లేర్పడ్డఁగాయక, భక్తజనుల నొందుఁ బరమశివుఁడ
తండుచేరకుండెఁ ♦ దగుకతంబెద్దియో, సవము నెగ్గఁగలదె? ♦ శివుఁడులేక

ఆ. వినుసుమంగళములు♦విఘ్నముల్ రాకాసు, లెవనిఁదవులఁజూచి♦యవియువేగ,
నట్టి పరమశివుని ♦ నభవుని వెడచేసి, తేల?దక్ష!యెఱిఁగి ♦ యెఱిఁగియిట్లు

వ. ఇప్పటికేనియు

చ. పనుపు విధాతనేనియును ♦ బద్మదళాక్షునినేని వేగఁగూఁ
తును బరమేశ్వరున్ వడిగఁ ♦ దోడ్కొనిరమ్మని దక్ష! యట్లులే
ననుభవనీయ యజ్ఞము జ ♦ నస్తుతమై సిరిఁబొల్చు సిద్ధినిన్
గొనునిఁకనీవుశైవ్యమును ♦ గొందువు సర్వసుపర్వులఁమనున్ 2 ఓ

వ. అనిన విని కినిసి దక్షుండు ముని కిట్లనియె

చ. ముని! వినుమా! కపాలి గడు ♦ భూతగణంబులఁ బ్రేతనగ్నముల్
బెనఁగొని యస్థిసంచయము ♦ పేరిమిఁజేకొని కాడులందునె
ప్పును దిరుగాడుచుండు నిఁకఁ ♦ బుత్రియు నాతని చెట్టఁబట్టుటన్
మనమున వీరనవ్వలని ♦ మానితి యాగమునందుఁ బిల్వఁగా 264

చ. అనవిని యెల్లరున్ వినియ ♦ నడ్డము సెప్పక యున్నఁజూచియ
మ్మునికులచంద్రుఁ డేవమును ♦ బొందిమఖంబిది బన్న మొందు నిం
దునఁదగు వారలెల్లరును ♦ దుఃఖముఁ జెందుదు రివ్విభుండునున్
ఘనమగు నాపదన్ బొరయుఁ ♦ గాక! యటంచు శపించి వేల్మిడిన్ 265

గీ. తనదు శిష్యులతోఁగూడఁ ♦ దరలె మఖముఁ
బాసి యాతనితోఁబాటు ♦ వామదేవ
మునియు ఘటసంభవుఁడు గౌత ♦ ముఁడు శిలాదుఁ
డును గదలిపోయిరెంతయుఁ ♦ గినుకఁగదిరి 266

చ. చనిన మునీంద్రులన్ గనియు ♦ సంతసమున్ గొని దక్షుఁడిట్లు వ
ల్కెను ముదమయ్యె వీరిటుల ♦ లేచి ప్రయాణముసేయు టిందు శ
ర్వుని మతమొందినట్టి శఠ ♦ బుద్ధు లనిద్ధులు చేరరాదిఁకన్
మునులు! సుపర్వవల్లభులు! ♦ పూర్తి యొనర్చుఁడు నాదుజన్నమున్ 267

వ. అనుడునంత భావ్యనర్థ వశంబునఁ గేశవుండును బుత్రస్నేహంబునఁ బద్మజుం డును బ్రంహ్మండాధిపతియగుటన్ జేసి బుగులున నెల్ల దివ్యర్షి జనంబులును మిన్నకుండి జన్నంబున కారంభముచేసి యొనర్చుచుండి రంత రాజతాద్రి యందు సవితానంబగు ధారాగృహంబున సఖులతో సంతసంబుననున్న మహే శ్వరి యాకసంబున విమానంబులతో దక్షాధ్వరంబున కరుగుచున్న వేల్పులఁ గాంచి సఖియగు విజయంబంచి తన్ముఖంబున సర్వం బెఱింగి మనంబునం దిట్లాందోళనం బొనర్చె.

—* సతీదేవి దక్షయజ్ఞమునకుఁ బోవుటకు శివుని సెలవడుగుట *—

చ. జనకుఁడు మేటిజన్నమును ♦ సల్పెడునంట! మదంబయేని న
య్యనఘుఁడునేని నన్బిలువ ♦ రక్కట! యక్కట మేమొ యెట్టులై
ననుఁ బటకేగకుండిన మనంబు దిరంబగునే? మదాత్మనా
థుని కెఱిఁగించి సెల్వుఁగొని ♦ పొందరగా నట కేగఁగావలెన్. 269

క. అనికొని యిట్లు శివుండుం, డిన యాస్థానమును జేరి ♦ నిలిచి ప్రణతగా
ననఘుఁడు గనుఁగొని సతితో, ననె నేటికివచ్చి తిందు ♦ నరవిందముఖీ!

చ. హరుఁడిటు లడ్డఁగా సతియు ♦ నంజలిచేసి వచించె జీవితే
శ్వర! వినునాదు తండ్రి యొక ♦ జన్నము సేయుచునుండెనంట! నీ

ర్జరులు మునుల్ బుషుల్ నిఖల ♦ చారణసిద్ధపతంగ నాగ కి
న్నరు లరుదెంచినారలఁట! ♦ నామది యూరెడు నందుఁ బోవఁగా. 271

ఆ. పిలువఁడాయె నేమి♦తలఁచెనో?నాతండ్రి, మఱచెనొక్కొ! మనల♦మానసమున
నగునె? మఱచుఁ గొందు♦నల్లనిఁగూఁతును, గతమదేమొవింత♦గాదె! యిదియు.

సీ. రహి"సనాహూతోధ్వరఁగచ్ఛ"యనుసూరి, సూక్తికి మది♦గోనఁ♦జోటొసంగి
అఱువదేడులుదాఁట ♦ నల్బిడ్డనుచొప్పు, ముదిమి దక్షుని తెఱం♦గెదమరల్పి
పాయక నినుఁగొల్చు ♦ పడఁతిని భక్తనో, నాకూర్మిఁదీర్ప మ♦నంబుఁబూని
ఆడది పుట్టింటి♦కాసఁజెందుననాఁ బ్రజ, జలు వల్కనుడిమది♦జాలఁదడవి

గీ. పయన మొసరింపు దేవేశ! ♦ రయము మీఱి
నన్నుఁ దోడ్కొని ప్రమథ జ ♦ సంబుతోడ
రాఁదలఁచవేని నినుఁబంపు ♦ మాదరమునఁ
బోయివచ్చెద నీపాద ♦ ములకు మ్రొక్కి 272

క. చని యందుల కేటికి మన,లను బిల్వఁగ మానెనో త ♦ లంపెఱిఁగెద వే
గనె మఱలివచ్చెదను నా, కనుజ్ఞయిడింపు చూతు ♦ నాయుత్సవమున్ 273

క. అని సర్వేశ్వరి యడిగిన, విని శివుఁడు దక్షసవన ♦ వృత్తంబెల్లన్
మనమందెఱిఁగి యనెనీ, జనకుఁడు నన్ జిన్నచేయ ♦ జన్నముఁబూనెన్ 275

ఉ. కూళయతండు నాపయినఁ ♦ గ్రోధమునొంది దురుష్టలాడి యీ
వేళకు జన్నమంచునొక ♦ పేరిడి నన్ వెలివెట్టి సల్పెడున్
హాళిగ నందుఁబోన మృతి ♦ కన్నను నెక్కుడు దుఃఖమూఁ జుమీ
యాళిరొ! మానుమీ పయన ♦ మాత్మహితంబుగ నెంచి యిత్తఱిన్ 276

క. ఇటు లనిననుఁ జనుటకు లం, పటయ్యె యున్నట్టి తనదు♦పణతిన్ గని మీఁ
దట రానున్న యనర్థము, పటుమతి నెఱిఁగియును నటకుఁ ♦ బంపఁగనిచ్చెన్ 277

—* సతీదేవి దక్షయజ్ఞమునకుఁ బోవుట *—

గీ. వృషముపై నెక్కి యఱువది ♦ వేల గణము
గొలువ దేవేరి! యటకేగు ♦ గొంకకనుడుఁ
గడుముదం బొంది కైసేసి ♦ వడిగనెద్దు
నెక్కి జామరములు ఛత్ర ♦ మేయఁజెలులు 278

క. ఒకచెలియ గోరువంకను, నొకచెలి విరికందుకంబు ♦ నొకచెలి యద్దం
బొకచెలి వికసితపద్మం, బొకచెలి తాంబూలపేటి ♦ నొంది చవిరొగిన్

వ. కదలి యంతంత నొదవెడు దుశ్శకునంబులకు మది గొంకుచు సతీదేవి యతి
త్వరితంబునఁ గనఖలక్షేత్రంబుఁజెంది యందు దక్షయజ్ఞ ప్రాకారంబుగవను
ముందఱ వృషంబుడిగ్గి బలంబులనెల్ల నందయునిచి కతిపయ పరివారంబుతో
యజ్ఞశాలం దఱియుడు నంత వీరిణి యాత్మజాతస్గని యాదరంబున నెదురొక్కని
పీఠంబు నొసంగుటయు నక్కఁ జెల్లెండ్రును నల్లే యాదరంబుఁ జూపుటయుఁ
దండ్రియగు దక్షుండుమాత్రము దన్నుఁగాంచియు ననాదరంబున మిన్నకుండు
టయు వేల్పులెల్లరును దక్షునుమతితోఁ దన్నుఁ జూచియుఁజూడనట్లు స్వవిహిత
హవిర్భాగములందుకొనుచుండుటయు, నాత్మవిభుండగు మహాదేవున కందు
హవిర్భాగంబు శూన్యంబుఁజేయుటయుఁ గాంచి తల్లి యొసంగిన పీఠంబుఁ
దాఁకక మహాదేవి రుష్టయై క్రోధాగ్నిఁ గాల్చునదియుఁబోలె దక్షునీక్షించి
యిట్లనియె. 280

మ. జనకా! యేల మహేశ్వరున్ బిలువకీ♦చందంబు జన్నంబొన
ర్పను బూనిక్రన్ దొరఁగొంటి వీజగము లే♦భద్రాత్మచే శుద్ధిఁగాం
చునొ యయ్యాదిమదేవు నన్యులవలెన్ ♦ జూడన్ వివేకంబె య
జ్ఞునుఁడిచ్చోటికి రాకయున్నఁ జెడు యా♦గంబిద్ది నేఁజెప్పితిన్. 281

క. యజ్ఞవిదగ్రేసరుఁడున్, యజ్ఞాంగుఁడు యజ్ఞశనుఁడు ♦ యజ్ఞకరుఁడునున్
యజ్ఞేశ్వరుఁడగు నీశ్వరు, యజ్ఞంబునఁ బిలువకున్న ♦ యజ్ఞంబగునే? 282

ఉ. ఈ హరి నీ పితామహుని ♦ నీ పురుహూతుని నీ మునీంద్రులన్
మోహముతోడఁ బిల్చి యల ♦ భూతపతిన్ విడనాడితీవు వీ
రా హరుచేతనే పదవులంది ♦ యిటుల్ దొరలైరి యద్ది నీ
వ్యూహనెఱుంగకిప్పగిది నుత్పథమొందితి వజ్ఞశేముషీ! 283

—* సతీదేవి విష్ణ్వాదిదేవతల నుపాలంభించుట *—

వ. ఇట్టులడిగి నిలింపులన్ జూచి యిట్లనియె.

చ. చనునె హరీ! సరోజభవ! ♦ శక్ర! హుతాశనముఖ్యులార! స
న్మునికులవర్యులార! శశి♦భూషణుఁ డబ్జభవాండభాండపా

వనుఁ డతులుండు రానియెడ ♦ వాసిగ మీరలుచేరి పావ్యముల్
గొనుచు వసించినా రిటులఁ ♦ గొంతను జంపిను మాని యాత్మలన్. 284

ఉ. ఓయి రమేశ! నిన్ను నిటు ♦ లుద్భవమొందఁగఁజేసి మేటి యా
మ్నాయములిచ్చి దైత్యజన ♦ మారణసాధనమైన చక్రమున్
శ్రీయలరంగ నిచ్చియు న♦శేషజగత్సముదాయనాథుఁగాఁ
జేయఁగ లేదె? విస్మృతినిఁ ♦ జెందఁగ మందమనీష! యొప్పునే. 285

చ. నలినజ! నిన్నుఁబుట్టఁగ నో♦నర్చి శ్రుతిప్రకరంబొసంగి యీ
విలసిత లోకరాజి నొద♦వింపఁగఁ జేసెడు సృష్టిచాతురిన్
బలమునొసంగి సర్వసుర♦వందితుఁజేసె దయాళు నాశివున్
దలఁపఁగఁ జెల్లదే యిటుల ♦ దర్పము సర్పముపోలెఁ జెందెదే? 286

గీ. చెలఁగి నీ యైదవశిరంబుఁ ♦ జిదిమివైచి
మదముఁబోకడఁ బెట్టిన ♦ మానసమున
నదియు నేనియు దలఁపవే ♦ మచ్చరియము
పంకజోద్భవ! యిమ్మాడ్కి ♦ బాటఁదొలఁగి 287

ఆ. అమరనాథ! యేల ♦ యతిగర్వితుండవై నిక్కి పడిచిపడకు ♦ నీదుహస్త
మశనిశోడ స్తంభ ♦ మందించు టెఱుఁగవే, మరలఁగుమిటు వార్తి ♦ బిరబిరనిట

క. అనిమొదు కూఁతును గని పెను, కినుకన్ గొని యిట్లు నెనొ♦గిన్ దక్షుఁడు మా
నిని! నిన్నెవ్వరు పిలిచిరి ♦ చనునే? యిటు పిలుపులేని ♦ సదనముఁ జేర 289

ఉ. బొ౦ధిక సూరకుండు మటుఁ ♦ బోవకయుండిన, నీమ నాస్తు జ
న్మమ్ములసకేను బల్వ సుగు ♦ ణమ్మొకఁడేనియు లేదు ప్రేతభూ
తమ్ములతోడ నేస్తము స ♦ తమ్మొనరించుచు నొల్కి౦చుము ని
త్యమ్ముగనుండుఁ గళ్మలుఁడు ♦ పైవతగోత్రకిఁ బాఁపితిగ జుమీ!

గీ. అరయ కిదియెల్ల నా విరూ ♦ పాక్షునకును
నిన్నొసంగితి విధిఁబట్ట ♦ నేర్పుమాలి
అరసి యిఁక యల్క విడుము దా ♦ యమును గొనుము
నీవుమాత్రము దాక్షాయ ♦ ణీ! రయమున. 291

—* సతీదేవి దక్షునిఁ దెగడుట *—

వ. అనిన విని మహేశ్వరి దురాత్ముఁడగు నాత్మజనకుని ప్రలాపంబుల కత్యంతం
బు గనలి మనంబున నీశ్వరోక్తిందలఁచి యం దవిశ్వాసం బొనర్చిన తనదు
ననుచితంబును వరప్రదాన సమయంబునందు శంకరుఁడు దనకుఁజేసిన సమయం
బును నారసి పశ్చాత్తాపంబుఁ జెంది మనంబునం దిట్లాందోళనం బొనర్చె

ఉ. ఎట్టులఁ బోవుదాననిఁక ♦ నే విభునొద్దకుఁ జిక్కఁవచ్చె న
న్నెట్టుల నేలు సర్వజగ ♦ దీశ్వరుఁ డిందలి వృత్తమడ్గనే
నెట్టులనీ దురాత్ము తెఱఁ ♦ గేర్పడఁ ♦ జెప్పుదు ముప్పుమూఁడె ని
క్కట్టునఁ గూలితిన్ విభుఁడు ♦ గాదన మానఁగలేక పోయితిన్ 293

వ. అని తండ్రి నుద్దేశించి

గీ. జనక! శంకరు నిందచే ♦ సిన యఘంబుఁ
గుడుతుఁక సందియము లేదు ♦ గొప్ప దుఃఖ
మొందుదువు పరమందును ♦ నొందఁగలవు
ఘోరమగు నారకాగ్ని సం ♦ క్షోభపడక 294

గీ. అఖిల దేహులకెపుడు ప్రి ♦ యాత్ముఁడైన
యభవునకు నధికులును ♦ సా ♦ యాప్రియులును
లేరు; నిరై్వరు శర్వునిన్ ♦ దెలియ కిట్లు
నీవ యెడచేసి తెవ్వారు ♦ నేరరిట్లు 295

చ. పరుల గుణంబులన్ జడులు ♦ పల్కుచునుండ్రు దొసంగులంచు నే
ర్పరులు గుణంబులన్ బడసి ♦ పాటియొనర్పరు దోషబృందముల్
బరము లిఁకెప్డు దోసములఁ ♦ బ్రౌఢిగుణంబులుగా నొనర్తు రి
ప్పరసున నీ వనార్యమతి ♦ భర్గునియం దఘమెంచినా విటుల్ 296

గీ. ఉత్తమ జనాంఘ్రి రజమున ♦ నూడ్పఁబడిన
తెలివిగల ఘనపాత్మవా ♦ దులు జగమున
నుత్తముల నీసుమెదూఱు ♦ చుందు రెందు
నదియె మంగళమ్ము తన ♦ కారుఁగాక 297

క. శివయను నక్షరములు రెం, డవియించును దలఁచువారి యఘపుంజములన్
శివునిఁ బవిత్ర యశస్కుని, శివేతరుఁడ వీవు దెగడఁ ♦ జిత్రంబగుఁగా! 298

ఆ. ఎవని పాదపద్మ మేవేళ బ్రహ్మార,సాసవార్థ లర్థి డాసి హృన్మి
లిందముల నికామ మొందుదురో తృప్తి, యట్టి విశ్వబంధు నలిగితీవు. 299

చ. వినుమజముఖ్యులై యలరు వేలుపులెల్లరు నొల్కిమిట్టలో
బునకలు బూదినిగొనియు భూతగణంబులతోడ జరించు శ
ర్వుని పదపాంసులేశమును బూని ధరింతురు మూళులందు నీ
పనినయటుల్ దలంప రశివాత్మనిఁగాఁగశివున్ శివేతరా! 300

ఆ. వినుప్రవృత్తమని నివృత్తమనియుఁ గర్మ
వేదమందు వేఱువేఱుగా వి
భాగమొందియుండె రాగవై రాగ్యల
క్షణములొప్పమీఱఁ గ్రమముమెఱయ. 301

ఆ. ఒక్క కర్తయందు యుగపదాచరణంబు
కర్మయుగ్మనకు నికామవైర
మెట్టికర్మయేని యెసఁగదు బ్రహ్మాయం
దెఱుఁగు హృదయమందు నివ్విధంబు. 302

ఉ. ాయణిమాదులౌ పదవు లస్ఖటకారణముల్ మహాత్మహృ
ద్దేయము లస్మదీయములు కిల్బిషి! నీకొనగూడవెట్లు నిన్
డాయును యజ్ఞగేహములఁ దద్విహితోదన తృప్తులై కడున్
బాయక భూమవర్ష్మలగు వారలు మెచ్చు పదంబు లారయన్. 303

ఉ. ఎవ్వఁడు శంకరున్ దెగడు నెవ్వఁడు తత్పరివాదవాదమున్
గొవ్వినివినున్ సమానముగఁ గూలుదురిద్దఱు నారకాంధునన్
జివ్వున శర్వదూషకుని జిహ్వాఁదెగేయఁగఁ జెల్లుఁజాలఁడేన్
నెవ్వగఁ జావఁజెల్లునటు నీల్గనిచోవెడఁ బాయఁగాఁదగున్.

ఉ. కావున నే త్వదీయమును గశ్మలమై తగు నాదుదేహమున్
బోవిడుదానఁ జాలుఁగడఁ బుణ్యుని నిందయొనర్చినట్టి నీ
యేవపు చెడ్డచుట్టటిక మింకనునుగావుత బ్రాహ్మణ్యవా!
తావకమూర్తిజాతతను దాహముఁజేతు సుఖంతు నాపయిన్. 305

క. నను దాఁయణి యనినా, మనోవిభుఁడు పిలువ నామ నము నొచ్చునఁగన్
జనములు మెచ్చఁగ నీతను, వును గుణపమునట్టుఁబాసి పొందెద శుభముల్.

—* సతీదేవి దేవతలను శపించుట *—

క. సురలు మునులీరు వినుఁడిఁక, యరయకయనుచితపుఁగర్మ మామోదమునన్
జరుపుచునుంటిరి జడ్డులై, హరుదండమునొంది దుఃఖమందుదురు వెసన్. 307

ఆ. ఇట్లు పలికినిసి యీశ్వరియు త్తరా, భిముఖ మొప్పనట్లు పృథ్వీఁగూరు
చుండి మౌన మొంది యుదక మాచమనంబు, చేసి కనులుమూసి శివునిఁదలఁచి

క. దేవాదిదేవుఁడగు శివ, దేవునియంకతలమందుఁ దేజరిలునొడల్
గావలుఁడగు దక్షుఁ బగ, కీవిధిఁ బాయంగనెంచి యెంతయుఁ బూనిక్.

గీ. ప్రాణము నపానమును నొక పగిది నాభి
నుంచి వెడలించి హృదయమం దుంచి బుద్ధి
తో నచటినుంచి కంఠంబు త్రోవబొమల
మధ్యమునఁ జేర్చియంత శాం భవి రయమున. 308

—* సతీదేవి యోగాగ్నిచే దగ్ధమగుట *—

గీ. ఒడలియందు మరుద్వీతి హోత్రధార
ణముఁ దనరఁజేసి శివపదా బ్జములు దక్క
నన్యమెద్దియుఁ గనకుండె నపుడుయోగ
వహ్నులు జ్వలించి కాల్చెన యొడలు వడిగ. 310

క. ఆకసమునఁ బుడమిపయిన్, జోకగనున్నట్టి రద్ది చూచిపడుక హా
హాకారంబులు సెలఁగఁగ, శోకంబునుజెంది దక్షుఁ జూచి యని రిటుల్. 311

సీ. తివిరియొక్క కలకె తెల్ల వాయునెదక్షు!, మురియఁబోకుమువికొంఁదయు నొడివిరి
ఇల్ల లిక్కనంతట నేపండుగౌనొకో, కనఁబోదువని కొంద ఱనిరి మీతి
ముందఱ నున్నది ముదుసళ్ళపండుగ, అయ్యతోనందఱ కనిరికొంద
ఱిది కట్టికుడుపు నీ వెందేగఁదప్పను, కూఁతుగోడనియును గొందఱనిరి. 312

గీ. జగములీ సూర్యచంద్ర న క్షత్రరాసు
లెంతవఱ కిద్ధకాంతుల నేపుమీఱు
నంతవఱకీపు పుత్రికా హంతకుండ
వనుచు దుషిక్ర్తినొందెద వనిరి వనరి. 313

క. ఆ శివురాణిఁ దెనుకొని, యాశాలను జేరినట్టి ధ యభవానుచరుల్
శ్రీశివ సురుఁగుడు గని హా, హా శాంకరి! యనుచుదుఃఖమందిధ రయమునన్.

ఆ. పరశు శూల ఖడ్గ ధరులౌచు బిరబిర, దఱుఁ జదుపవచ్చు ధ త్వమరసి
యజ్ఞహంతృ మార ణార్థమై దక్షిణా,గ్నిని భృగుండు హవన ముఁ బొనర్చె.

వ. దానఁ జేసి

క. భూరితరబలులు ఋభు లను, వారు పొడమి యుల్కాముల ధబట్టి యురగకే
యూరుని పారిషదులతోఁ, బోరి పఱువఁ జేసిరంతఁ ధ బొంకముమీఱన్. 315

—* ఆకాశవాణి దక్షుఁ శపించుట *—

వ. అంత నయ్యవసరంబున నభోవాణి పెద్దయెలుంగుతో నచ్చటివారెల్ల రాల
కించి యచ్చెరువొంది యదరుఁజెంద నిట్లు వక్కాణించె. 316

ఉ. ఓరి మదాంధ! దక్ష! విను ధ ముగ్రునితోడ విరోధమొంది యి
ట్లాఁడి యాగమున్ గడఁగి తాత్మజనంతముఁ జేసి తేవపుం
ధీరతనొంది యింకను ద ధీచి హితోక్తి ననాదరించితౌ
రౌర! యఘంబుపై నఘము ధ నార్జనఁ జేసితివిట్లు దుర్మతీ! 317

సీ. ఏ సతీదేవి భా లేందుశేఖర పత్ని, యఖలలోక సముచ్చ యంబులేలు
ఏ సతీదేవి బ్ర హ్మేంద్రచంద్రార్క ప్ర,ముఖ నిర్జరశ్రేణి ధ పూజలొందు
ఏ సతీదేవి యో గీంద్ర మనోరాజి, బ్రహ్మవిద్యాకృతిఁ ధ బరిఢవిల్లు
ఏ సతీదేవి భ క్తేష్టంబు లారసి, భోగ మోక్షంబులఁ ధ బూన్ప నొసఁగు

తే. ఏ సతీదేవి కల్పాంత మాత్ర చేసి, సర్వసంహార మొసరించుఁ ధ జటుల శక్తి
ఆ సతీదేవి నిత్య కల్యాణమూర్తి, నా జగన్మాత నెడఁజేసి తౌర ద్రోహి!

తే. దీని ఫలమంత యిపుడె సం దియము లేక, ఘడుతు వీఁక నీ సభాస్థార కోటితోడి
నీదు మస్తంబుఁ దెగిపడు నేలమీఁద, సవనమిది భంగమున్ జెందు సత్వరముగ.

వ. మఱియును.

క. నినుఁ జేరిన యీ దివ్యుల, కనుచిత కర్మ్మలకు శాస్తియగు ధ మెండుగ వె
క్కఁటను ముందుఁగనక వీ రీ, యనువున విందులను మెక్కి రరుసంబుమెయిన్.

వ. అని యిట్లు వచించి యూరకుండుఁడు

ఉ. అంత సురల్ మునుల్ మనము లందు విషాదమునున్ భయంబున
త్యంతము నొంది ముందఱి మహాపద డాయుచునున్నయట్లుగా
నెంతయు నిశ్చయించి వన జేక్షణు సన్నిధి జేరి దేవ! క
ల్పాంతమువోలె దోఁచెడు దయామతిఁ బ్రోవఁగడంగు మిందఱిన్. 321

క. అని యర్థించిరి దక్షుం, డును జకార్యుధున కెఱిఁగి నుతిఁజేసి యనెన్
వనజాక్ష! నీదు సాయము, ననె జన్నము సేయఁగడఁగి నాఁడ మనుపుమా.

వ. అని యభ్యర్థించె నంతమీఁద.

మత్తకోకిల. పాతినట్టి గణంబులెల్లఁ గ పర్దిఁజేరఁగఁబోయి య
ఘ్ఘోరమంతయుఁ దెల్పి రంతనె కోవిదోత్తముఁడైన య
న్నారదర్షియు శర్వుఁజేరి ప్రణామముల్ పొనరించి యా
తీరునంతయుఁ బూసగ్రుచ్చిన తీరుఁదెల్పెను రోజుచున్. 328

—* శ్రీ వీరభద్ర జననము *—

చ. విని పరమాగ్రహంబుఁగొని విశ్వగురుండు కఠోర ఘూర గ
ర్జన మొనరించి యొక్కజడఁ జక్కఁ దెగన్గొని పర్వతాగ్రమే
దినపయిఁ గొట్టినంతనె యుదీర్ణతరప్రలయాభ్రఘోషముల్
దనర ధగద్ధగచ్ఛ్వలు దారొక్కని వెల్లొనరింప నెల్లెడన్. 324

మ. ప్రలయార్కద్యుతియెల్ల విశ్వముపయిన్ వ్యాపింప దివ్యాయుధో
జ్జ్వలముల్ హస్తసహస్రముల్ వెలయ దీవ్యద్విక్రమాంచత్కళా
లలితాకారుఁడు వీరభద్రుఁడు మహోల్లాసంబునన్ బుట్టె న
క్కలనన్ బొల్చెను భద్రకాళి యటులే కీర్తింప వైమానికుల్. 325

క. వారలతోడనె పొడమెను, భూరితర కృపాణపాణి భూతవితతులున్
ఘోర జ్వరములు తనువుల, తో రాజిల్లుచును దోడుతోడ రయమునన్.

ఆ. పొడమి యిట్లు వీర మూర్ధన్యుఁ డీశ్వరుఁ, జేరి సాగిమ్రొక్కి శిరసువంచి
ఏమిసేయవలయు నెఱిఁగింపు మీక నాకు, సకలభువన నికర చక్రవర్తి!

సీ. ఇంకఁగఁజేతునా? యీ సప్తసాగర, సలిలంబు లన్నియు జలధితూర్ణ!
పిండియొనరింతునా? పేర్మి నీ కులపర్వతముల మొత్తమ్ములధర్మనిరత!
ముక్కలుచేతునా? దిక్కరీంద్రంబుల, యక్కుంభతలముల ననఘచరిత!
కసవొనరింతునా? కమలజాండములెల్లఁ, గదిసి చేపట్టి గంగా జటాల!

గీ. చిదిమివైతునె? భాస్కర ◆ శీతకరుల, గరుడ గంధర్వ యక్ష రాక్షస నిలింప
సిద్ధమునిచారణోరగ◆శ్రేణిఁబట్టి, హింస యొనరింతునా? బల్జి◆ఘాంసమెఱియ.

గీ. నీ కరుణ నన్ను మించిన ◆ లోకశూరుఁ
డెందులేఁడిది ◆కుక్కుటం ◆ బిందుభూష!
ఎద్దిసెప్పిన నొనరింతు ◆ నిపుడె వేగ
సెలవొసఁగి పంపుమా దృష్టిఁ ◆ జేసి జనక! 329

వ. అనిన మహేశ్వరుం డిట్లనియె.

క. సవనముతో దక్షుఁ జదుపు, మవినీతుని నీవు మామ◆కాంశప్రభవుం
డవు నీచేఁ దెగుదురికన్, దివిజులు మునిజులునునేని ◆ దీవ్యచ్ఛక్తిన్. 330

క. అని నుడువఁగఁ బరితోషముఁ, గొని సాఁగిలి◆మ్రొక్కి సెలవుఁ◆గొని కాళికతో
ననుచరవర్గంబులతో, ఘనభూతప్రతతితోడఁ ◆ గదలె రయమునన్. 331

—* శివుని సెలవుచే వీరభద్రుండు దక్షయజ్ఞంబున కరుగుట *—

వ. అంత నవ్వీరుం డయుతసింహంబులు పూన్చిన దివ్యస్యందనంబుపై నెక్కి సింహ శార్దూల గజ తురంగబలీవర్దంబుల నెక్కి సాయుధులై వచ్చు మూడుకోట్లు రుద్రగణంబులతో వెడలుడు భేరీనాదంబులు శంఖనిస్వనంబులు పటహఝల్లరీ కాహళమృదంగఘంటావేణువీణాడమరుఘటధ్వానంబు లొనరింపుచు పారిషద బృందంబు లనేకంబులు ముందు నడచిరి. ఇంక గణపాలురగు శంకుకర్ణుండును, అమోఘుండును, కోకిలుండును, కాష్టాగూడుండును, సుమంతకుండును, కాకపాదోదరుండును, సంతానకుండును, మహాబలుండును, మధుపింగుండును, పూర్ణభద్రుండును, జతుర్వక్త్రుండును, విరూపాక్షుండును, సంవర్తకుండును, లకులీశుండును, లోకాంతకుండును, ద్వైతాంతకుండును, అశనియు, బాలకుండును, గపాలీశుండును, సందారకుండును, కుండవిష్టంభకులును, సన్నాదుండు, పిప్పిలుండును, జంద్రతాపసుఁడు, మహావేశుఁడును, కాలకాలకమహాకాలురును, అగ్నికృత్తును, అగ్నిముఖుఁడును, ఆదిత్యమూర్ధుఁడును, వికృతుఁడును, విశాఖుఁడును, సర్వాంతకుఁడును, జ్వాలావేశుఁడును, బర్వతకుండును, క్షేత్ర పాలకుండగు భైరవుండును, సుకేశీవల్లభుండగు నందీశుఁడును, సర్వసేనాని యగు జండీశుండును, మహాగణేశ్వరుండగు మణిమంతుండును ననేకకోటి ప్రమథభూత వీరసైన్యంబులతో ననుగ మించిరి. ఇంక భద్రకాళియు, విభుని

పిఱుంద సింగంబెక్కి సాయుధయై సాయుధలగు మహాకాళీ,గౌరీ, కాత్యాయనీ, చాముండా, ముండమర్దినీ, భద్రా,వైష్ణవీ, ఈశానీ,నారసింహీనామక నవదుర్గలతో శాకినీ, ఢాకినీ, కుష్మాండీ, పర్వటీ,చటికాజ్వర,బలంబులతోఁ జతుష్షష్టి యోగినీచక్రంబుతో, నాసురీ, యక్షిణీ, మోహినీ బలంబులతోననుగమించె నంత శివాజ్ఞంజేసి యవ్వారిపైఁ గల్పప్రసూన వర్షంబును సుగంధ పవమాన ప్రచారంబమరి శుభశకునంబు లేపొందెనంతఁ గనఖలంబందలి దక్షాధ్వరశాల యందు దుర్నిమిత్తంబులు పెక్కు లుత్పన్నంబులగుచునుండె.

సీ. భానుమండలముపైఁ ♦ బరివేషములు చుట్టి, తారాగణంబులెం ♦ తయునుడుల్లె
కడఁగి వెన్వెంట ను ♦ ల్కానృష్టిచెలరేఁగె, శోణితవృష్టులె ♦ చ్చొటనుమాఱె
గొప్ప సర్పంబులు ♦ గూలి కూయుచునుండె, వృశ్చికవర్షముల్ ♦ విస్తరిల్లె
ఖరవాతములెల్లెండు ♦ గా నేచివీచె ధ, వళవృశ్చికఁబులు ♦ వ్రాలిచెఱుడమి

గీ. దక్షువామాక్షియును వామ ♦ పక్షములును
బెక్కుతడవలదిరె మఱి ♦ యుక్కు మిగిలి
గృధ్రములు దక్షుతల మట్టి ♦ కెరలుచుండె
శలభములు నిండె నధ్వర ♦ శాల నెందు. 333

వ. అంత.

చ. తనరెఁ బరాగ ముత్తరప ♦ థమ్మ్రొననుండి యఖండభంగి నిం
గిని బుడమిన్ నిరంతరము ♦ గీల్కొని జీఁకటిఁ బర్వజేయుచున్
వినఁబడె వీరహుంకృతు ల ♦ విస్ఫుటభైరవరావఘోరణుల్
మునులు సదస్యులున్ విని గు ♦ ముల్గొని కంపితచిత్తులైరటన్. 334

—*ఉత్పాతంబులకు వీరిణి మున్నగువారు భయపడుట *—

వ. అందువీరిణి మొదలగు జేవీజనంబులెల్ల రాఘోరంబులన్నియుఁ గ్రమంబుగఁ గాంచి వగచుచుఁ దమలో దక్షునిఁగూర్చి యిట్లు దలంచిరి.

ఉ. కూఁతును గోలుబోయె ♦ పయిఁగూలఁగ వచ్చెవిపత్తు మోఱుకుం
డీతఁడు కాలకాలుని మ♦హేశ్వరుఁజుల్కనఁజేసి జన్నమున్
నీతిదొరంగి యిట్లు లతి ♦ నిందితభంగిఁ గడంగె నెక్కుడో
పాతకమిద్ది మిన్నకయ ♦ పాయునె డాయును గాకదోడుతోన్. 335

గీ. ఇట్టు లనుకొనుచున్నంత ♦ నేగుదెంచి, రకట వికటాట్టహాసంబు ♦ లత్యుద్భగ
భీషణధ్వానములు మీఱ ♦ పృథులవీర, భూతవర్యులు దళములు ♦ ముట్టికొనఁగ.

చ. పొడఁగని వేల్పులు న్మునులు ♦ పొంకము దప్పి కడున్ భయంబునన్
వడఁకుచు నల్లడ ల్లనుచు ♦ వాయిడి కూయుచుఁ ద త్తరిల్లుచున్
వడిఁ బరుగెత్తి పోవుచును ♦ వచ్చుచుఁ జచ్చితిమంచు నొచ్చుచున్
పడుచును లేచుచున్ మిగుల ♦ బాలిశులై విలపించి రెంతయున్. 338

వ. అయ్యవసరంబున

క. దర్పమంతయుఁ గోల్పోయి ♦ దక్షుఁడును ద
దీయ ముఖ్యానుచరులును ♦ దోయజాక్షుఁ
జేరి యభయంబు గోరుడు ♦ శ్రీదయితుఁడు
వీరభద్రుని రాక భా♦వించి మదిని. 339

ఉ. తానును జంకునొంది యల ♦ దక్షునితో నన యాజి! నీవుఁ దు
ర్మానముఁ జెంది యుగ్రు నస♦మానుఁ మహామహు నిందఁ జేసి యీ
కానని జన్న మొందితివి ♦ కిల్మషమున్ వడిఁగట్టికొంటి వి
ప్పేను గడంగినన్ విడువ ♦ దీవినిపాతము సర్వభంగులన్. 340

శా. నేనున్ ధాతయు నీతిమాలి యిటులన్ ♦ నీయాగమున్ జేరి యెం
తేనిన్ భంగముఁ జెందనుంటి మది యు♦ల్లేయూ నిఁకన్ దివ్యులున్
మానుల్ లెక్కకు వచ్చువారె దటిసెన్ ♦ నూద్యద్భటశ్రేణితోఁ
దానై రుద్రుఁడు వీరభద్రుఁ డెటులన్ ♦ దప్పింతు నీభంగముల్. 341

—* ఇంద్రాదులు వీరభద్రునితో యుద్ధము చేయుట *—

గీ. అంతలోనన నయజ్ఞశా♦లాంతరాళ
మునకుఁ జేరిన యవ్వీర♦జనులఁ జూచి
యింద్రుఁడును నగ్ని యముఁడు నై♦ఋతుఁడు వరుణ
గంధవాహు లెదుర్కొని ♦ కడఁగిరాజి. 342

క. చండీశుం డశని విశా, ఖుండును ద్రైత్యాంతకుఁడు గోకిలుఁ♦డు నమో
ఘుండు ననువారు వారల, దండిగ నెదిరించి తాఁకి ♦ దర్పంబెసఁగన్. 343

క. వారువముల నరదంబుల, సారెకు మర్దించి వారి ♦ చటులాయుధ వి
స్తారంబుల దూరంబునఁ, జూరున్ బొనరించి మెయులఁ ♦ జొనిపిరి శరముల్.

మ. మతీయుక్ బైఁబడి చంపఁగాఁ దలఁచి యమ్మాహేశ్వరగ్రామణుల్
దతీయన్ వచ్చుటఁ జూచి వేగముగ నద్దంభోళిభృన్మౌళ్యులం
దము భీతిన్‌గొని పాతిరప్పు మునులున్ ♦ దామోదరుక్ జేర న
క్కటివే ల్పాపావమొందఁగాఁ దలఁచి చక్రంబున్ నిల్వఁ జక్రంబుతోన్. 345

—* విష్ణుమూర్తి వీరభద్రునితో యుద్ధము సేయవచ్చుట *—

ఉ. శంభుసుతుండు చూచి మధుశాసన! యుద్ధమొనర్ప వచ్చితే
యంభిని నిన్నుఁబోల్పఁదగు ♦ కోవిదుఁ డొక్కఁడు గానవచ్చునే?
శంభునిఁగొల్చి తద్దయును సారభుజాబల మొంది యుక్కునన్
శుంభదరీంద్రసంఘముల ♦ స్రుక్కఁగఁజేయవె పెక్కుమార్లిలన్. 346

ఉ. ఎక్కడనుండి చక్రము రమేశ్వర! చెందితి వింత విస్మయం
బెక్కడనుండి దాపరిలె ♦ నింతయుఁ గన్గొనఁగూడదే మదిన్
జక్కఁగఁజల్వు నీదయిన ♦ శక్తినిఁ జూచెద నంతయున్ గడున్
బెక్కులు వాకులేల యిఁక ♦ వీఁకఁదొడంగు మణంగు బింకముల్. 347

శా. కనవే! దాక్షియణీపాత ♦ మనఘమూర్తి!
వినవే! మునివర్యుఁడగు దధీ ♦ చుని హితోక్తి
కడఁగిచేరి తె యజ్ఞభా ♦ గమును జెంద
గిట్టదే! నీకు శివునకే ♦ క్రేవనేని 348

ము. అనినన్ దానవవైరి యంత విని దా ♦ నాటోపమున్ జెందఁ బ
ట్టలనె రుద్రాత్మజ! భద్రమూర్తి! వినుమా ♦ యాంతర్యమున్నేను శ
ర్వు నెడన్ ద్వేషినిగాను భక్తుఁడనె నేఁ ర్వున్‌దక్కి యిట్లీ మఖం
బును జేరన్ జనుదెంచుటే యఘముగాఁ ♦ బోల్చెన్ విధిప్రేరణన్. 349

ఉ. ఈతఁడు నాకు భక్తుఁడయి ♦ హెచ్చుగ వేఁడుటఁ జేసి యీసవం
బీ తెఱఁగొందియుంటిని మహేశ్వరుఁ బిల్వమి నారయంగలే
దీతని కిప్డు బాసట వ ♦ హింపక యుండిన నాడికొందుదుక్
జేతము తీరుఁ దెల్పితిని ♦ చేయుము జేవయెసంగఁగా ననిన్ 350

శా. అవలఁగానున్నదగు విజ ♦ యంబునీక, యగును సందియమేమిలే ♦దయిననన్నుఁ
గడచి దక్షునిఁజేరు ని ♦క్కచ్చియిద్ది, దైవదూషకులకు మేలు ♦ దారసిలునె

* విష్ణు వీరభద్రుల యుద్ధము *

చ. అనుటయు వీరభద్రుఁడు ప్రి ♦ యంబెదఁజెందియు నవ్వి యూనుగా
కని దనుజాంతకున్ గదసి ♦ యర్కజమొందఁగఁ బెక్కుకైదువుల్
తనువునఁ గ్రుచ్చి యున్నతెన♦దం బొనరించె రయంబుమీఱి న
వ్వనజవిలోచనుండు శర ♦ వర్షము వీరునిపైఁ దనర్పుచున్ 352

కీ. పాంచజన్యంబు నూఁదిన ♦ పాతినట్టి, వాసవుఁడు మున్నుగాఁగల♦వారు మరలి
వీరబలములతోఁ బోర♦వెడలి రంత, వీరభద్రుఁడు చండీశ ♦ భైరవులును. 353

కీ. వీరవర్యుల గణపాల ♦ ధీరవరుల
యోగినీచక్రమునుగూడి ♦ రేఁగి సురల
నెల్లఁ బసిపట్టి మర్దించు ♦ నెడఁగి యురగ
శయనుఁ డవ్వారిపై సుద ♦ ర్శనము నేసె 354

చ. అది గని యొక్కవీరుఁడు ర♦యంబున లాగి గ్రసించుచుండ న
ప్పదనునఁ దోయజేక్షణుఁడు ♦ పర్వనవచ్చి గణోదుగిన క్ష్మిమున్
వదలిచి చక్రమున్ గొని జ♦వంబున నాత్మరథంబుఁ జేరె న
య్యదిగని వేల్పులెల్లరును ♦ నాసల బాసిరి సంగరమ్ముపై. 355

ఉ. అంత మహోత్సుఁడైన హరి ♦ యచ్చెరువై తగు యోగవిద్యచే
నంతము లేని విష్ణుల మ♦హోత్సుల శంఖసుదర్శనాంకులన్
వింతగ సంతరింపఁ గని ♦ వీరుఁడు రుద్రమయంబు న స్త్రిమున్
బొంతనఁ జేసి కాల్చె నల ♦ భూరిసుదర్శనపాణు లండఱున్. 356

క. ఆ తరువాయి నె వెన్నుని, జేతి త్రిశూలంబుతోడ ♦ జేవఁబొడువఁగా
నాతఁడు గడునొచ్చి వడిన్, భూతలమునఁ బడియె సురలు♦మునులున్

[బొగలన్ 3:7*

---

* శివపురాణే సతీఖండే సప్తత్రింశ దధ్యాయే — శ్లో॥ ఆథ విష్ణుర్మహాతేజాః । చక్రమాదాయ్య మూర్ఛితః...యయుధే భగవాంస్తేన । వీరభద్రేణ మాధవః ॥ తయోస్సుభీషణం యుద్ధం । సుఘోరం రోమహర్షణం । మహావీరాధిపత్యేన్తు । నానాస్త్ర ధరయోర్మృధే ॥ విష్ణోర్యోగ బలా త్తస్య ॥ దేవాదేవ నుదారుణాః । శంఖ చక్ర గదాహస్తాః । అసంఖ్యాతాశ్చ జజ్ఞిరే ॥ తేచాపియయుధుస్తేన । వీరభద్రేణభాషతా । విష్ణవద్బలవంతోహి । నానాయుధ ధరా గణాః॥ తాన్ సర్వానపి వీరోసా । నారాయణ సమప్రభాన్ । భస్మీ చకార భూతేన। జ్ఞాత్వా స్మృత్వా । శివం ప్రభుం ॥ తతస్తోరసితం విష్ణుం । లీలయై వరణాజిరే। జఘాన వీరభద్రోహి।

ఆ. కొంతవడికి లేచి క్రోధరక్తేక్షణుఁ, డగుచు గూఢపాచ్ఛ్యయానుఁడార్చి
వీరభద్రుపైన ♦ విసరి వేయఁగఁ జక్ర, మిట్టి సేయఁగని మహేశసుతుఁడు.

చ. శివునిఁ దలంచి చక్రమును ♦ శ్రీపుభుజంబును స్తంభమొందున
ట్లవిహతతేజుఁ డా భుజగ ♦ హార కుమారుఁ డొనర్పనట్టి కే
శవుఁడును మంత్రవేదులగు ♦ సన్మునివర్యుల మంత్రశక్తి బా
హువును గదల్చెఁ జక్రము స♦ముద్ధతిఁ జెందకయుండె స్తబ్ధమై. 359

వ. అంత నద్దానిన్‌గాంచి యచ్యుతుండు

గీ. తివిరి సశరంబు శార్ఙంబుఁ ద్రిప్పి వీర
భద్రుపై వేయ నాతండు ♦ వడిఁ దిగిశూల
ధారఁ దు త్తినియలు చేసె ♦ దాని నంత
దవులఁగని నల్వ హరిచూటుఁ ♦ దఱిసి యనియె. 360

క. కానున్నది యగు నిట నే, మేనియు నొనరింప లబ్ధి ♦ యెసఁగదు వీరల్
గానని తెఱఁగున వీండ్లకుఁ, బోనగునని హెచ్చరింపఁ ♦ బురుషోత్తముఁడున్.

వ. సమయోచితంబుగ విధివచనంబుతీ రనుష్ఠింపనెంచి సమరావనిన్ దొలంగి సూక్ష్మరూపంబు నొంది నిజధామంబుఁ జెందెఁ బద్మజుం డట్లు లె యొనర్చె నద్ది యారసియు వీరభద్రుండు శివానుమతిఁ బో నుపేక్షించె నంత.

—* వీరభద్రుఁడు యజ్ఞ శిరచ్ఛేదనంబు చేయుట *—

గీ. యజ్ఞమును భీతినొంది మృ ♦ గాకృతిఁ న
హించి యాకసమునఁ బ ♦ రుగులు టరసి

త్రిశూలం మహాబలీ ॥ తేన భూతేన సహసా । పపాతః పురుషోత్తమః । పతత్ర చతదాభూమా। విసంజ్ఞో భూమ్మనే హరిః ॥ క్రోధనక్తేక్షణ శ్శ్రీమాన్ । తత ఉత్థాయ సహసా ప్రహర్తుం చక్రముద్యమ్య। అభిపత్ పురుషర్షభః ॥ తస్యచక్రం ముఖాదాదు । గ్రాసాదిత్య సమప్రభం । వ్యష్టం భయ్యదవీనాత్మా । వీరభద్ర శ్శివాజ్ఞయా ॥ యుగే శతోఁ ప్రభాతాసు । యం యే శస్య మహాప్రభో । నచచాల హరేశ్చక్రం । పరిస్థా స్తంభితం ధ్రువం ॥ అథ విష్ణు ర్గదాపాణి । వీరభద్రేణ భాషతా । అభిపత్ స్తంభితస్తేన । శ్శూలవా నివనిశ్చలః ॥ తతోఽస్య స్తంభి తోహి । వీరభద్రేణ నారద । యజ్ఞోపసంత్రణం వధాత్ । స్తంభ నిమ్మ క్తిహేయయో ॥ శార్ఙం జగ్రాహసస్రుద్ధః । స్వధనుస్సశరం మానే । త్రిభిశ్చ ధర్షితో బాణైః। తేనఁర్జం ధనుర్ఛ్రేదేః ॥ వీరభద్రేణ తత్తావ । త్తిధాభూత్ తత్ క్షణాన్మనే । అథ విష్ణు ర్మ హాబాహ్యా । బోధితస్తం మహాగణం ॥ అసహ్యావర్చసంజ్ఞాత్వా । అంతర్ధాతుం మనోదధే । విష్ణోయుగే తైవ । దేవాశ్చ మునిభిస్సహా । వినిర్జితా గణైస్సర్వే । ఏతే యజ్ఞోప జీవనః ॥

ఱాడి సారసమున శీరభ ♦ పాతమొనరఁ
జేసె శ్రీవీరభద్రుండు ♦ వాసిమెఱయ 368

క. మునియగు నంగిరసుఁ గృశా, శ్వని ధర్మ్మ నిష్టనేమి ♦ సువిదితుడత్తుం
ఘనుఁడగు కశ్యపునిఁ బదం, బున శిరములు మెట్టి కడిమి♦పొలుపెడలించెన్.

గీ. మఱియుఁ గొందఱు మునులను ♦ మట్టగించి
రిఁకను స్వాహాదులౌ వేల్పు ♦ టిగురుఁ బోండ్లు
బుగులుకొనునట్లుగాఁ గొంద ♦ తెగిచి నగిరి
పఱచు సురలను గొందఱు ♦ పట్టుకొనిరి. 365

క. కొందఱు ప్రాగ్వంశంబును, గొందఱు పత్నీభవనముఁ ♦ గొదగొనికడిమిన్
గొందఱు సదస్యశాలను, గొందఱు నాగ్నీధ్రశాలఁ ♦ గూల్చిరి వేగన్. 366

ఉ. కొందఱు కుండమేఖలలఁ ♦ గూల్చిరికొందఱు యజ్ఞపాత్రలన్
ఖండఱ వందతోనటులు ♦ చేసిరికొందఱు వహ్నులార్పిరిం
కం దురుసైన కొందఱు ప ♦ గన్ గొని కుండములందు మూత్రమే
పొందుచుఁ జేసి రిట్లు లెదు ♦ రొక్కఁడు లేఁడయె మించుపూనికఁ మై. 367

వ. అంత వీరభద్రుండును, మణిమంతుఁడును, నందియుఁ, జండీశ్వరుండును యజ
మాన భృగు భగప్రూషలన్ బట్టికొని తిగిచి పదంబులచేఁ గంఠంబులనుమెట్టి.

—* భృగ్వాదియజమానుల శిక్ష — వీరభద్రుఁడు దక్షునిఁ జంపుట *—

సీ. భృగునిమీసల నూడఁ♦బెఱికె మణిమంతుఁ, డెవఁడు సభ్రక మీస♦లెత్తి తృళ్ళె
భగుని కన్నుల నంగి♦ట్టి కోసె శపించు, వఱలు నెన్నఁడు కంట ♦ దానలర్చె
ఘోషపుఁ బల్లునుఁ♦ దెచ్చె ♦ బూష్ణ చూ♦ పేశ్వరుఁ, డెనయఁ బేరుఁ ♦ దిప్పు♦ కెగసి నవ్వె
నక్షి నాశంబు ♦ పసిఁ♦ధారి వీరభద్రు ♦ డుగ్రుఁ డయ్యుఁ ♦ జిత్తము ♦ నందఁ జాలు

గీ. శత్రుములఁ ద్రుంపలేక ని♦స్మయముఁ బొంది
సంజ్ఞపనఁ యోగబలిమి ను♦స్తమును ద్రొంది
దక్షిణాగ్నిని వేసి ద♦గ్ధంబొనర్చె
ప్రమథనికులు సాధువా♦దములొనర్ప. 369

ఆ. పుష్పవృష్టిఁ గురిసెఁ ♦ బురహరు తనయుపై, వీరవితతిపైన ♦ వెల్లివిరిసి
జయజయ ధ్వనులు ప్ర♦శ స్తిమీఱఁగ నంతఁ, జనరి రజతగిరికి ♦ శర్వుఁ జేర.

క. సులభసంప్రాప్త విజయులై మహామోదంబుతోఁ బరమేశ్వరునిఁజేరి మ్రొక్కి విజయంబుఁ దెల్పినఁ బరమశివుండుఁ బరితోషంబుఁజెంది వీరభద్రున్ గారవించి గణాధ్యక్షు నొనర్చె నంత యజ్ఞం బట్లు భగ్నంబై ఛిన్నభిన్నాంగులైన ఋత్విక్కులమునిగణంబులన్ జూచి తక్కటివారంద అజునిఁదోడ్కొని వైకుంఠపురంబునకరిగి యురగశయను దరిసించి మ్రొక్కి యవ్విధంబెల్లఁ దెలిపి యనుగ్రహించి దేవముని రక్షణం బొనర్పుమని వేఁడుడు బుండరీకలోచనుండిట్లనియె. 371

క. తేజీయసుఁడగు పురుషుని, పై జనుఁ డపరాధియగుచు ♦ బ్రదుకునెయెందున్
దోఁపఁదగదె యిట్టుల, నే జడుఁడేనియును గడిఁది ♦ యింగితమెసఁగన్.

ము. మనమెల్లన్ బరమేశ్వరున్ మఖవిభున్ ♦ మాన్యున్ వెడంజేసి దక్షుని యాగంబునఁ జూఱగొంటిమి హవి ♦ స్తోమంబు లిడ్డైన నా
ఘనునిన్ గారుణికాగ్రగణ్యుని జగ ♦ త్కల్యాణమూర్తిన్ రయం
బున నంఘ్రుల్గొని "క్షమ్యతా" మనికడున్ ♦ బొల్పొప్పఁ వేఁడన్ దగున్. 378

క. ఎవఁడలిగినఁ జెడుజగమా, శివుని సతీవిధురు వేగఁ ♦ జేరిక్షమింపన్
స్తవములొనరించి తద్దయ,! సవనము రక్షింపవలయు ♦ సముచితమిదియా.

ఉ. ఈమును లీసురల్ నలువ ♦ యీవును నేనును బాకశాసనుం
డీమహనీయు వీర్యబల ♦ మిట్టిది తత్త్వమిఁకట్టి దంచు సుం
తేమి యెఱుంగఁజాలము మ ♦ హేశ్వరుఁడట్టిఁడు వేఱులోపతో
నేమెయిమెచ్చు నవ్వెరవు ♦ నెవ్వఁడు సేయు స్వతంత్రుపైనటుల్. 375

—* విష్ణ్వాదిసురలు కైలాసమునకుఁ బోవుట *—

గీ. అనియిటులు చెప్పి వైకుంఠ ♦ డఖిల సురల
మునులఁగొని సల్పతోవేగఁ ♦ బురహరేష్ట
వాసమై పోల్చునట్టి కై ♦ లాస శైల
రాజమునకేగి భయభక్తి ♦ లోజమెఱయ. 376

గీ. జన్మయోగతపోమంత్ర ♦ సమ్మ గోష
ధులను సిద్ధులగున్ వారి ♦ కలవియై వ
రులకుఁబోరాక దివ్యాప్స ♦ రోజనముల
సకల గంధర్వ వితతుల ♦ సంగతమయి. 377

—* కైలాసగిరి వర్ణనము *—

క. నానాధాతు విచిత్రిత, నానామణిమయశిరోఘనంబయి యింబొ
నానామృగతతియుతమై, నానాపాదప లతాభినందిత మగుచున్. 378

సీ. ఇష్టఫలములీయ నెందుద్విజులఁబిల్చు, గల్పద్రుమములు శా ఖాశరముల
సిద్ధసుందరులెల్ల చేరి ప్రియులతోడ, రమియింతు మణికంద రముల నెందు
సందడించెడు సతీ స్నానపుణ్యతరోద, యై నంద యెచ్చోట నద్భుతగతి
గప్రంబుటనఁగుల కంచెలతో నెందు, నళినీప్రపుళినము లానందమొసఁగు

గీ. ఘనమయూరంబు లెఁదుఁ గేకల నిగడ్చు
మూర్ఛనలొనర్చు మత్తాళిపుంజమెందు
దనరు సెలయేఱు లెచట వాదముల మించు
నేర్పు లెచ్చోట గిరియాన మెలమిఁజూపు. 379

వ. అట్టి శ్రీ కైలాసపర్వతంబునందు.

సీ. ఎలమావులును నిమ్మలీత చిట్టీతలు, పారిజాతములు మందారతరులు
పొన్నలునున్ సుర పొన్నలుఁ బొగడలు, గన్నేరు సంపఁగుల్ గాంచనములు
రేఁగులునున్ గంగ రేఁగులునున్ గొండ,గోఁగులుఁ బనసలు గొడిసెగములు
దబ్బలునున్ నార దబ్బలునున్ నారి,కడములక్కజూరము లక్కిముకములును

గీ. వెలగ లిప్ప లుసిరిఁలు వేపతరులు
మేడి నేరేడు మద్ది మా రేడుగములు
తాటిమ్రాఁకులు చీఁకటి తరులు మట్టి
మ్రాకులును రావిమ్రానులు జోకమెఱయ. 380

గీ. తియ్యమామిడి రసదాడి తేనెయరటి
తీయదానిమ్మ గజనిమ్మ తెగలు మఱి తు
రంజి నారింజగములు హేరాళమైన
వెదురుకోనలును బలాశ వృక్షరాజి. 381

గీ. పుష్పితాశోకములు మల్లె పొదలు జాది
తోఁపులును బండిగురివింద తోఁపు లేపు
మీఱు బంగారు తామర లెల్లిరంగు
రంగులొప్పెడు కలువలు గల సరసులు. 382

క. ఏలకితీఁగెలు తాంబూ,లీలతలు లవంగలతలు ♦ పోఁబోకలునున్
మేలిమిజాతులు పలు తఁ,కోలకముల వసులెంతొ ♦ తోసంబిడెడున్. 383

క. పలురకముల ద్రాక్షల పం దిరు లెంతయు వింతఁగొలుపు ♦ తీయనఁదగు పం
డులగుత్తులఁ దనియుచు రా,చిలుకలు విందొంది వాడ ♦ శివమంత్రంబున్.

సీ. ఇభములు సింహశరభముల పులుల్ గదు,పులు నొక్కయెడనే స్థ♦మునవసించు
అడవియేన్గుల యెురి♦పిడినొప్ప హరిచంద,నముల గాఢ్పలరించు ♦ సమరులమది
రక్తకంఠ ఖగస్వ♦రముల మేళముఁజెందు, షట్పదమండలీ ♦ స్వరసరణులు
కలహంస కులపతుల్ పడఁగిచ్చయ్యను శత,రుద్రీయ పాఠముల్ ♦ పచ్చయుగను

గీ. పచ్చలే మెట్లుగఁదనర్చు ♦ పద్మసరసు
లింపుమెయిఁ బుణ్యకాంతల ♦ కిచ్చు ముదము
పొంకమగు వెండి బంగరు ♦ పుష్పకములు
మేలి రతనాల గద్దెల ♦ మేలుమీఱు. 385

ఉ. క్రోతులు కొండమృచ్ఛులను ♦ క్రోడములున్ బులులున్ సివంగులున్
వాతమృగంబు లెల్లులను ♦ బస్తములాలును నెద్దులున్ మనుం
బోతులు సింగముల్ శరభ♦ముల్ గురుబోతులు పాడిగేదెలున్
బోతులు గోడిగల్ హరులుఁ ♦ బొంకపు నాభిమృగంబు లొప్పెడున్. 386

గీ. యోజనశతంబు పొడవు పా♦దోనముగను
పిరివి దైవాఱు శాఖల ♦ వెలసి కొండ
నెల్లఁ దఱుగని నీడ శో♦భిల్లఁదగి ము
మ్ముఱు శరణం బయినవట ♦ భూజమందు. 387

సీ. అలుకనుబాసిన ♦ యంతకుఁ బోలి సు,ఖాసీనుఁడైయున్న ♦ యట్టివాని
శాంతాత్మునై తగు ♦ సనకాది సిద్ధుల,చే సేవలనుఁ జెంది ♦ చెలఁగువాని
జక్కలకును నల ♦ రక్కసులకు దొర,యౌ కుబేరుని పూజ♦లందువాని
విద్యాతపోయోగ ♦ విభుఁడై తదీయూర్ధ్వ,మొంది విరాజిల్లు♦చున్నవాని

గీ. లవసులకు నిష్టసుగు జటా♦దండ భస్మ,చర్మముల నెలరేకను ♦ సాంధ్యగగన
రుచినలరు గాత్రమెలమిఁ దా♦లిచినవాని, విశ్వమంగళములను న♦ర్పించువాని.

—* విష్ణ్వాదులు శివుని దరిసించి ధ్యానంబొనర్చుట *—

సీ. దర్భమయంబయి ♦ తనరిన బ్రుసియందు, నుపవిష్టుడై సిరి ♦ నున్నవాని
సజ్జనుల్వినఁగ శా♦శ్వతపు బ్రహ్మంబు నా,రదునకుఁ జెప్పుచుఁ ♦ బొదలువాని

కుడితొడ జేరిచి ♦ యెడమకాలిని నెడ్మ,మోకాలిపయిఁ జెయిన్♦బూనువాని
రాణింపఁ దర్కము♦ద్రనుఁజెంది యొకచేత, నొకచేత జపమాల ♦ నొందువాని

గీ. బ్రహ్మానిర్వాణ సుఖమున ♦ బరఁగువాఁ
యోగపట్టంబుఁ గట్టి చె♦న్నొందువాని
మునులకెల్లర కాచ్యుఁడై ♦ పొలుచువానిఁ
బరమశివు సచ్యులాదులో ♦ సురలు గఁరి. 389

గీ నంది సెలవొంది డగ్గఱి ♦ వందనము లొ
నర్చి శిరసుల నంజలుల్ ♦ చేర్చి నిలిచి
రభవుఁ డిరవిందనయనున ♦ కజునకును బ్ర
ణతులొనర్చి యొసఁగె నా♦సనములంత. 390

వ. నారాయణుం డిట్లనియె.

గీ. ఎఱుఁగుదుము నిన్ను విశ్వేశు ♦ నీ జగతికి
యోని బీజములై యొప్పు ♦ చున్న శక్తి
శివులకునుఁ గారణంబయి ♦ చెన్నుమీఱు
నా నిరంతర బ్రహ్మాంబ ♦ వయ్యనీవు. 391

గీ. సరవి స్వాంశములగు శివ ♦ శక్తులఁదు
నూర్ణపద మట్లు క్రీడింపు ♦ చుండి జగము
బొడమఁగాఁజేసి పోషించి ♦ యుడఁతు నీవు
నిర్వికార చిదానంద ♦ సత్యరూప! 392

ఉ. నీవె త్రయీ సురక్షణము ♦ నెట్టనఁజేయఁగ నధ్వరంబు మున్
భావన! పుట్టచేసితివి ♦ బల్లిదమై తగు సూత్రమేర్పడన్
శ్రీ విలసిల్లు ధర్మమయ ♦ సేతువులన్ బొనరించినావు భూ
దేవులు ఎ్నినైష్ఠికమ ♦ తిన్ బొనరింతు వ్రతంబు నొందుచున్. 393

క. మంగళ!మంగళ కర్మ్మల, కుం గావించెదవు స్వర్గ ♦ కూటము ముట్టన్
బొంగర నిడెదవు పెఱులక, మంగళులకు నరక మెందు ♦ మాఱుదదియొచేకన్.

వ. అయినను

విష్ణుమూర్తి శివునితో దక్షునిబ్రతికించి యజ్ఞమునుబూర్తిచేయింపుమనుట

ము. బ్రతుకన్ జేయుము దక్షునిష్ణు భగనే ♦ త్రంబుల్ బ్రసాదింపుమా
దృతి మీసంబులనీయుమీ భృగునకున్ ♦ దెప్పింపుదంతంబు లు
న్నతకారుణ్యమయాత్మ! పూష కీకజ ♦ న్నంబందు నీచేత శి
క్షితులౌ దివ్యులు బుత్విజుల్ సుఖతను ♦ శ్రీలొందఁబాలింపుమా. 395

క. సమయించితి వలయజ్ఞశి, రము మరలసముద్ధరింపు ♦ క్రతువెవ్వనిచే
నమరు ఫలసిద్ధి వానికిఁ గుమఖులు భాగంబునీక ♦ కూలిరియట్టుల్. 396

క. ఇది గొనుము పూర్ణభాగం, బిది క్రతుశేషంబు రుద్ర! ♦ యిది నీయదియీ
ముదమున నీభాగంబునఁ, బొదలఁగ నొనరింపు సవన♦పూర్తి మఖేశా!

వ. అంత విరించి యిట్లనియె.

చ. చెడు మదినొంది భేదగతిఁ ♦ జేడ్పడి కర్మమునందె నిచ్చలున్
సుడివడువారు లాఁతుల యు♦శోధనములన్ని కుందువారు నౌ
చెడుగులు మర్మముల్ దునియఁ♦జేయఁగఁ గూయుదు రన్యులక్ వడిన్
వడి నిఁకఁ జంపరట్టివిధి ♦ వంచితులక్ మిముబోటి సత్తముల్. 398

వ. ఇంద్రుండిట్లనియె.

క. వందనము నీలకంఠున, కిందుధరున కాద్యునకు మ♦హీయసునకు నా
నందైకహేతువునకు న,మందకృపామయతనునకు ♦ మహితాత్మునకున్. 399

క. ధాతలకెల్లర కీవె వి,ధాతవు త్రిగుణాత్ముడవు సు♦ధాకరమకుటా!
నేతలకెల్లర కీవే, నేతవు పాలింపుమిఁకను ♦ నీదు జనములన్. 400

వ. దివ్యమునిజనంబు లిట్లనిరి.

సీ. ఉచితరూపునకు స♦ద్యోజాతమూర్తికి, గదికి శూలికి ధన్వి ♦ కిదియె ప్రణుతి
వామదేవునకును ♦ వామనేత్రునకును, వామమూర్తికి నిదే ♦ వందనంబు
ఘోరఘోరునకు న♦ఘోరమూర్తికిఁ బరే,శునకు వికటునకు ♦ జోత యిదియె
పురుషార్థదునకుఁద♦త్పురుషమూర్తికనాది, పురుషున కిదియె చే♦మోడ్పునేత

గీ. ఇనున కీశానమూర్తికి ♦ నీశ్వరునకు
బ్రహ్మరూపునకును బర ♦ బ్రహ్మ కిష్ట
తనునకుఁ ద్రయీతనునకు సుం ♦ దరతనునకు
భక్తిఁగావింతు మిదె యభి ♦ వాదనంబు. 401

వ. అంత నిలింపులకుఁగాంచి బాలేందుశేఖరుం డిట్లనియె.

—* శివుఁడనుగ్రహించుట *—

ఉ. మోహనుఁడైందినట్టి యల మ్ముగ్ధులదోసమునేఁ దలంపఁ బా
పోహనుడైంది తృళ్ళిన దురుద్ధతమూర్ఖులఁ శిక్షఁజేసితిన్
మోహితబుద్ధి దక్షుఁ డటు మ్ పూనిన జన్నము బన్న మొందె ని
ట్లోహరి! యో విరించి! వినుఁ మ్ డొప్పుగ సర్వము నిర్వహిల్లఁగన్ 402

కీ. అధ్వరికి బస్తమస్తకం మ్ బమరు మిత్ర
చక్షువునఁ జూచు భగుఁడు పూమ్మయజమాన
దంతములచేత నమలుచుఁ మ్ దానుఁ బిష్ట
భుక్కగు భృగుం డజశ్మశ్రుపులనుజెందు. 403

—* దక్షుఁడు జీవించుట *—

వ. మఱియు ఋత్విక్కు లశ్వినీదేవతల బాహువులచేతను, బూషహస్తంబుల చేతను బాహుహస్తంబులఁబడసి జీవింతు రట్లొనర్పుండన్న నయ్యాదిమదేవుని నుడుల కఖిలర్షి జనంబు లలరి సాధువాదంబుల ధన్యవాదంబులనొనర్చి మ్రొక్కి రంత బుండరీకాక్షుండును విరించియుఁ బరమశివుని సవనంబునకు భక్తిమెయి నామంత్రణంబు సేయుడు మహాదేవుండు హర్షించి నందీశ్వరాదులతో నందుఁ జని యట్లొనరింపఁజేయుడు నవ్వారెల్ల హరుసంబుఁజెంద దక్షుండు నిదే మేలొక్కనినట్లు లేచి కూర్చుండి ప్రబోధంబుఁజెంది ముందఱనున్న శివున్ జూచినయంత నె శరత్కాలంబు నందలి హ్రదంబుఁబోలి యకల్మషచిత్తుండై పూర్వవైరంబు మఱచి శివస్తవంబుఁ జేయఁబూనియు మృతిఁజెందిన కూఁతుఁ దలఁచి దుఃఖంబున బాష్పపూరితనయనుఁడై యెద్దియుఁ బలుకఁజాలకున్న నె ట్లో హృదయంబు బిగ్గవట్టి యిట్లు మహేశ్వరుఁ బ్రస్తుతించె.

—* దక్షుఁడు శివుని సన్నుతించుట *—

ఉ. పెక్కులు తిట్టినట్టి నను మ్ బిట్టుగ దండము చేసితద్ది దా
నెక్కడనుగ్రహంబు గనె మ్ యేర్పడె నాయెడ వెన్నుఁడీవు పెం
పెక్కఁగ బ్రహ్మబంధువుల మ్ నేనియు నన్నవసేయఁబూన రా
దక్కడ మహేశ! యెట్లు వ్రత మ్ చర్యలఁ బాయుదు వీవు పేర్మిమై. 405

ఉ. వేదము రక్షసేయుటకు ♦ వెక్కసమై యెట్టి తపోవ్రతేద్ధ వి
ద్యాదులఁ జెన్నుమీఱు భవ ♦ దాస్యమునన్ సృజియించి విప్రులన్
గాదిలిప్రేమ నావులను ♦ గట్టను వోలొని కాచు గొల్లఁ డ
ట్లేఁదుచునుందు వెల్లపుడు ♦ నెట్టియుఁ బాములఁ బాపి యీశ్వరా! 406

చ. నిను బరమాత్మ నారయఁ ♦ నేనటు లెగ్గులు పల్కినన్ మనం
బున నవి లెక్కసేయకయె ♦ పుణ్యవిగర్వ్ణజాతపాతకం
బునఁ బెనుగోతఁగూలు ననుఁ ♦ భూరికృపన్ బ్రతికించి తిట్టులన్
నినుఁ గొనియాడఁ జాలుదు ని ♦ నీదగు పుణ్యమె నిన్ను మెచ్చెడున్. 407

గీ. వరదునకు విశ్వపతి కా ♦ ర్తబాంధవునకు
జ్ఞాననిధి కీశ్వరునకు స ♦ నాతనునకు
సర్వదేవాధిపతికిఁ బ్ర ♦ శాంతమతికి
సర్వకారణునకు నమ ♦ స్కార మిదియె. 408

-- * శివుఁడు దక్షునకు హితంబుఁ జెప్పుట *--

గీ. అనియిటుల వేడి మ్రొక్కిన ♦ యట్టిదక్షుఁ
గని యనుగ్రహ మొంది యి ♦ ట్లనియె దక్ష!
వినుప్రసన్నుఁడ నైతి నే ♦ వేళ నేని
భక్తులకు లోఁగువాఁడ నే ♦ ప్రభుఁడనైన. 409

వ. నన్నుఁ బూజించుభక్తు లార్తుఁడు జిజ్ఞాసువర్థార్థియుజ్ఞానియు ననుఁ బూర్వోక్తనాల్గు విధంబులుగ నన్నర్చించుదు, రు త్తరోత్తరు లుత్తములందఱియందు జ్ఞానుఁడు ప్రియతముం డతనిఁదు నాపూర్వుఁగఁ దలంతుము, నేను జ్ఞానగమ్యుఁడను గాని తదితరంబులకు సాధ్యుండనుగాను. 410

గీ. వేదములచేత నీక్రతు ♦ వితతిచేత
దానములచేతఁ దపసుచే ♦ దక్ష! నన్నుఁ
బడయఁజాలరు కర్మఠ ♦ ప్పరులు పుణ్య
భక్తిచే జ్ఞానమునఁ బట్టు ♦ పడుదు నెపుడు. 411

వ. నీవుభక్తిజ్ఞానంబులఁబాసి కేవల కర్మఠత్వరుండవై యిట్లు బన్నంబు నొందితి వీకమీఁద జ్ఞానమార్గంబు నాశ్రయింపుము. మఱియు వేఱొండు రహస్యంబు గల దది యెఱిఁగింతువినుము. 412

క. నేనును బ్రహ్మాయు వెన్నుఁడు, పూనిజగంబులకు హేతు ♦ భూతులమైనన్
నే నీశ్వరుఁడను సాక్షిని, నేను స్వయంభాసకుఁడను ♦ నిత్యుఁడ వినుమా. 413

గీ. ఆత్మ మాయనుగుణమయి ♦ నందిజగముఁ
బొడమఁ జేయుఁదుఁ సాఁకుమ ♦ బొలియఁ జేయు
చును గ్రియోచిత నామంబు ♦ లొనరఁ దాల్చు
చుందు సీక నిందు సందియం ♦ బొదవ దెప్రతు. 414

గీ. అట్టి పరమాత్మనయిన నా ♦ యందు బ్రహ్మా
విష్ణులను భూతికోటినిఁ ♦ బిచ్చ లంమ్రి
జెలఁగి వేఱుగఁజూతురు ♦ శిరసు మొకము
మున్నయినవాని వేఱుగ ♦ నెన్నఁడెవఁడు. 415

క. సకలాత్మలమై నిచ్చలు, నొకరూపగు మా ముగురను ♦ నొండుతెఱఁగు నెం
చక సేవించుమతిండే, యకలంకంబైన శాంతి ♦ నందికొను భువిన్. 416

వ. ఇఁక నట్లుగాక,

గీ. వెన్నునొల్లక నన్ గొల్చు ♦ చున్నవాఁడు
నన్నలిగి వెన్ననిన్ గొల్చు ♦ చున్నవాఁడు
వీరలిర్వురు జమునీట ♦ వేగుచుందు
రంబుజహితుండు జంప్రుఁ డు ♦ న్నంతదనుక. 417

వ. మఱియును,

క. కొండుండా భ్రష్టిరొందగ, నండలావలి భిక్ష యెప్రుపు ♦ గలుగుఁగు వినుమా
కొండొకభ్రష్టత లేకయ, యుండెరియు నాయుండుఁ గ్రక్షి ♦ చ్చుట్టబ్రమమా! 418

వ. కావున నీవీక భేదబుద్ధి బాస జ్ఞానివై యుపాసింపుము ఈ యుమాసంబుఁ బూర్తి యెయినఁ బ్రయుసన్న నఖుం కలరి శివు నఖ ♦ శ్వసుండని తలంచి సకుటుంబముగా నగ్నించు చుజ్జంబు మనల ననుసంధానించి నేల్యులకెల్లకు భాగంబు లొసంగి పూర్ణభాగంబు మహేశ్వరునకిచ్చి తదనుగ్రహంబుఁబడసి యజ్ఞంబు సమాప్తం బొనరించె నంతఁ బరమేశ్వరుండు కైలాసంబునకరిగె. బ్రహ్మవిష్ణులును సఖిల సురమునీంద్రులు సంతసంబునఁ బరమేశ్వరుమశేశ్వరితంబు గానంబుసేయుచు నిజనివాసంబుల కరిగిరి. మహేశ్వరుం డిట్లు నిజస్థానంబుఁ జేరియు సతీదేవిన్ దలఁచి పలుమాఱు సతీ చరితంబులు గణంబుల కెఱిఁగించుచుఁ బరమాత్మ

యయ్యును బ్రాపంచిక భంగి నభినయించుచు నిర్వికారుండై యుండె, పరమేశ్వరి యగుదాక్షాయణి యిట్లు పూర్వశరీరంబుఁ బాసి దేవప్రార్థితయై దేవకార్యంబు కొఱకు మఱల హిమవద్గిరీంద్రపత్ని యగు మేనకయందు జన్మించి తపంబొంది మహేశ్వరున్ జేపట్టె నీ సతీ చరిత్రంబు నెవ్వరేనిఁ జదివిన వినిన నవ్వారు సకల సంపదలన్ బొందలుదు రనిన సూతునకు శౌనకాదులు మహాత్మా! దక్ష యజ్ఞంబం దిట్లు పుండరీకాక్షుండు శివు సరయక వచ్చి యవమతిన్ జెందుట కేమికతం బెఱుఁగఁజెప్ప మనుడు సూతుం డిట్లనియె.

—* ఋభు దధీచుల కలహ వృత్తాంతము *—

గీ. చ్యవనపుత్రుండు భృగువంశ సంభవుఁడు ద
ధీచియనుబుషి శపియింప నా చతుర్భు
జుఁడు పరాకొంది యట్లు ద ధీచుని మఖమునఁ
జేరి చిన్నతనంబొందెఁ జేవమాలి. 420

క. అనఁటికి శపియించెను, ముని పురుషోత్తముని సకల భూతశరణ్యున్
మునివర! యెఱిఁగింపు నా, ననఘుఁడు నుడువంగఁదొడఁగె నవ్వారికిటుల్

క. ఋభుఁడను వైష్ణవుఁడగునొక, నృపునకును దధీచిమునికి నే స్తంబురువా
విపులేశుండొకపరిమా, నిపతినిఁగని యిట్లుతా ననియె మత్తమతిన్ 422

చ. ఎనిమిదిదిక్కులోలిమెయి నేలెడు వేల్పులమాత్రలొంది మే
దినిపయిఁబొల్చు భూవతి మదిన్ దలపోయఁ ద్రివర్గప క్రియల్
ఘనతను మించునల్లతఁడె గౌరవభాజనుఁడన్న నంత న
మ్మునిని విని వేదపుంబధముఁ బూనని యన్నుడికల్గి యిట్లనెన్. 423

క. జనవినుత "బ్రాహ్మణో గురు", రను వచనముఁదలఁపు మదిని నఖలమునకు భా
వనుఁడే గరీయుఁడును బూ, జనభాజనుఁ డిద్ది వేదసమ్మత మనుడున్. 424

చ. నరవరుఁడాలకించి యటు నచ్చికసేయక శ్రీమదంబునన్
బొరసిన బుద్ధి యిట్లనియె భూవిభుఁడే కడుమేటి యాతఁడే
యురవగు దైవతంబీకను నుర్వరఁజెందిన విష్ణువాతఁడే
ధర నీక నగపూజ్యుఁడగుఁ దాపస! నీకటు లేను పూజ్యుఁడన్. 425

గీ. అనిన విని మునిక్రుద్ధుఁడై ♦ యాత్మగార
వం బరసి నెడ్మపిడికిట ♦ వసుమతీశు
నెత్తిపై మొత్తె నతఁడు గి♦న్కొత్తి వజ్ర
మేసి మునివరుఁ జీల్చెను ♦ దోసమనక. 426

క. మునివ్రజహతినిఁ దాను, ర్వినిఁ బడి కులపతిని శుక్ర ♦ వినయమ్మున వేఁ
డిన నతఁడు చేరవచ్చి ము, నిని సంజీవిని కలన్ మ♦నిచె నంతఁ గృపన్. 427

వ. వాత్సల్యంబుతోడ దధీచికి మృతసంజీవినీ విద్య నుపదేశించి, కుమారా! మృత్యుంజయుఁడగు నీశ్వరుని భజించుచు నీ మహామృత్యుంజయ మంత్రంబు నుపాసింపుము, దీన నీకు మృత్యుభయంబు దొలఁగి శ్రేయంబు చేకూరునని యిట్లమ్మంత్రం బుపదేశించె. 428

— * మహా మృత్యుంజయ మంత్రము * —

ధ్యానం –

శ్లో॥ హస్తాంభోజ యుగస్థ కుంభయుగలా।మద్ధృత్యతోయం శిర
స్సించంతం కరయోర్యుగేన దధతం । స్వాంకే సకుంభౌ కరౌ
అక్షస్రజ్మృగమా స మిందుజగతం । మూర్ధస్థ చంద్రస్రవ
త్పీయూషార్ద్ర తనుం భజే సగిరిజం । త్ర్యక్షం చ మృత్యుంజయం.

మనుః –

శ్లో॥ త్ర్యంబకం యజామహే । సై ర్వ్యపి తరం ప్రభుం । త్రిముండల స్యపి తరం త్రిగుణస్య మహేశ్వరం । త్రితి త్వస్య త్రిపాన్నశ్చ । త్రిధా భూతస్య సర్వతః। త్రిదివస్య త్రిభాహెూశ్చ । త్రిధా భూతస్య సర్వతః । త్రిదేవస్య మహా దేవం। సుగంధిం పుష్టివర్ధనం । సర్వభూతేషు సర్వత్ర । త్రిగుణేషు కృతో యధా । ఇంద్రియేషు తదన్యేషు । దేవేషు చ గణేషు చ । పుష్పే స్సుగంధివత్సార । సుగంధి మమ రేశ్వరః । పుష్టిశ్చ పరికృ తేర్యస్మా । త్పురుషాద్వై ద్విజో త్తమ। మహదాది విశేషాంత । వికల్పశ్చాపి సువ్రత । విష్ణోః పితామహస్యాపి । మునీనాంచ మహామునే । ఇంద్రియస్య చ దేవానాం । తస్మాద్వై పుష్టి వర్ధనః । తం దేవ మమృతం రుద్రం । కర్మణా తపసావివా । స్వాధ్యాయేనచ యోగేన । ధ్యానేన చ పరిజాయతే । సత్యేనాన్యేన మూహ్మాయా । న్మృత్యు

పాశాద్భవః స్వయం । బంధమోక్షకరో యస్మా । దుర్వారుక మివ ప్రభుః ।
మృతసంజీవినీమంత్రో । మమ సర్వోత్తమ స్సన్మృతః॥

వ. ఈయదియె సర్వోత్తమంబగు మృతసంజీవినీ మహామంత్రం బీశ్వరుని బూజిం
పుచు నిద్దాని జపించుము. మఱియు నీయది జపంబున నభిషేకంబునను హో మ
మంబునను నిమ్మూడింటఁగూడ ఫలంబొసంగు శివసన్నిధిఁజేరి యీమంత్రంబు
జపించినవానికి మృత్యుభయంబులేదు. ఇఁకనిమ్మంత్రంబునను న్యాసాదుల నొన
ర్చి జపించుచు శివునిబూజించిన మఱియు విశేషఫలం బొందనగునని యిట్లు
సక్రమం బుపదేశించి శుక్రుండు స్వస్థానంబునకరిగి నంతదధీచి శివుని సంస్మ
రించి తపంబునకై వనంబున కరిగి యందు మహేశ్వరులఁ బూజించుచు
నమ్మహా మృత్యుంజయమంత్రంబు నేకనిష్టతో బెక్కుదినంబులు జపించి
నంత భక్తవత్సలుండైన శంకరుఁడు మునిద్వారసించి వరంబడుగు మిచ్చెద
ననుడు దధీచిముని కరంబుమురిసి యిట్లనియె. 429

—* శివుఁడు దధీచిమునికి వరమునిచ్చుట *—

గీ. దేవ! నాకిడు వజ్రాస్థి ♦ దివ్యతనువు
మఱియు నమృతత్వము నదీన ♦ మతియు ననుడు
శంకరుండట్ల యగునని ♦ సంయమికి వ
రం బొసఁగి వేగ నిజనివా ♦ సంబుఁజేరె. 430

చ. మునియు వరంబుఁజెంది త్రుప ♦ భూభుజుఁజేరి పదంబుచే శిరం
బును వడిమోఁదె నాతఁడును ♦ భూరితరాగ్రహమొంది వజ్రమున్
మునియురమందువేయ నది ♦ మున్నటి యట్టులఁగాక పూరిగాఁ
గనుపడఁజేఁడు నూచిఁమది ♦ గాటపునక్కఁజ మొందియంతనే. 431

ఉ. కానకుఁ బోయి శ్రీపతినిఁ ♦ గంజదళాక్షుని భక్తవత్సలున్
బూనికతోడ నెంచి తప♦ముఁ బొనరింపఁగ దేవనాథుఁ డా
మానవనాథుఁజేరి చను♦మానముతోడ నభీష్టమడ్గఁగా
నానృపుఁ డర్సమొంది కమ♦లాక్షున కర్మిలిమ్రొక్కి యిట్లనెన్. 432

గీ. బాఁపడొక్కఁడు ననుఁ దలఁ ♦ బగులఁదన్నె
వజ్రమేసితి వితయయ్యె ♦ వరద! యతఁడు

శివునిఁ బూజించి వాంఛిత ♦ సిద్ధులొందె
వానిపేరు దధీచి ♦ యవ్వాని ఁగనుము. 433

వ. మఱియుఁ దనకును దధీచికి జరిగిన వాదంబు తెఱంగునంతయుఁ దెలిపినఁ బురు
షోత్తముఁ డవ్విధంబెల్ల నారసి దధీచియెడ ననుచితంబు లేకున్నను శుభునికై
తానద్దధీచినిఁ జెనకక తప్పమియును, దధీచిచేఁ దన కనర్థంబు రానుండుటయు
నెఱింగియును భక్తవాత్సల్యంబుఁ దోర్పిసి వేయఁజాలక దధీచితోఁ బోరనెంచి
శుభున కిట్లనియె. 434

గీ. బ్రాహ్మణు లజయ్యు లందును ♦ బాశుపతులు
కడిఁది మగలట్టివారితోఁ ♦ గడఁగ నగునె
యేమిసేయుదు నినుఁగూర్చి ♦ యెట్లుగాని
పోరుసేతు దధీచితో ♦ భూమిజాని! 435

—* విష్ణుమూర్తి దధీచితోఁ బోరవచ్చుట *—

క. అని వేగ దధీచి మునీం, దుని డగ్గఱి బవరమడుగఁ దోయజనేత్రుఁ
గని ముని యనియెను కేశవ!, నిను నెఱుఁగుదు భక్తకార్యనిష్ణాతునిగాన్.

గీ. ఐన వినుము మహేశ్వరార్చానిరతుల
కెందు నలఁదురు టబ్బమి ♦ యెంచువాఁడ
అట్లుగా కది యెుదవుచో ♦ నరసిపల్కు
కలను చేసెద నీతోడఁ ♦ గంజనయన! 437

—* విష్ణు దధీచుల యుద్ధము *—

క. లేదలమట బెద రేమియు, లేదెందుఁ బరాజయంబు ♦ లేనేలే నో
శ్రీదయిత! యనుడు గుపితుం,డై దానవహంత చక్రమారసి కనఁగా. 438

గీ. అదియుఁ జలనంబుమాలిన ♦ నమ్మునీంద్రుఁ
డరసి నగి యిట్టులనె హరి! ♦ యైశ మీ సు
దర్శనము ననుఁ దెగటార్పఁ ♦ దతీయ దన్య
సాధనములనుగొని వేయు ♦ చలముమీఱి. 439

క. అని యుల్లసమాడిన యమ్మునిపయి నందకము గదను ♦ భూర్యస్త్రములన్
వనజాక్షుఁడేసె సంక్రం,దనముఖులును దతీసి మునిని ♦ నానాస్త్రములన్.

గీ. పొదవ ముని యల్లి యొకపుళ ♦ ముట్టిఁజెచ్చి
శివునిఁ స్మరియించి విడిచినఁ ♦ జెలఁగి యద్ది
ఘనమగు శిఖరాలమై వారి ♦ కఠినసాధ
నముల నస్త్రంబులను వేగ ♦ సమయఁజేసి. 441

వ. సకల నిలింపులతో జనార్దనుని మర్దింప నేతెంచుచుండుటన్ గాంచి.

గీ. అతుల మాయాన్వితుండగు ♦ నచ్యుతుండు
తన్నుఁబోలిన చక్రిగ♦దాధరులను
నయుతమూర్తుల వెడలింప ♦ నడరి వారు
తాపసునిపైకి దుముకఁగఁ ♦ దలఁకకతఁడు. 442

క. వారందఱి శూలమునన్, జూరున్ బొనరించి యూర్వఁజూచి హరియుఁ దా
మీఱిన కినుకన్ ఘోరా,కారుండై విశ్వరూప♦గరిమన్ జూపెన్. 443

క. పదునెనిమిది లోకంబులు, నదీనదోదధులతోడ ♦ నగములతోడన్
బొదలెను భగవత్తనువున, నది గని ముని శివునిఁ దలఁచి♦యచ్చెరు వొప్పన్.

గీ. హరికి నిట్లనె నిదియేమి ♦ యచ్చెరియము
కనుము నేఁ జూపెదనటంచు ♦ గరిమమెఱయ
చ్యావనియుఁ దనయందు బ్రహ్మాండమెల్ల
జూప విస్మయమొందిరి ♦ సురలు హరియు. 445

క. అంతయెగాక జనార్దను, నెంతయు దహియించుచున్న♦ఋషిఁగని హరిబ
ల్పంతముతోఁ దలపడఁగని, చింతిలి పరమేష్ఠియటకుఁ♦జేరి రయమునన్ *446

చ. వలదు మహాత్మ! భక్తజన ♦ వత్సల! పద్మదళాక్ష! మానిపై
నలుకను మాను మీతఁడలి ♦ కాఱుని భక్తుఁడు ద్రోడయెంతయున్
గలుషము లేదు వీనియెడఁ ♦ గర్కశభావముఁ డింపు జేనికిన్
జెలిమిఘటింపు! మానియెడఁ ♦ జెల్లదు వేఱువిధంబు రూఢిగాన్. 447

వ. అనిచెప్పుట యాలకించి శుభుండు పశ్చాత్తప్తుండై తనతోసరంబిట్లు రమా
కాంతుండాఱడి నొందుటకెంతేని వందురి యథార్థంబెఱింగి వచ్చి దధీచి యం
త్రఘులందుఁ బడి యిట్లుప్రార్థించె 448

* ఇతీఖండే అష్టత్రింశోధ్యాయే—శ్లో॥ దదావా విష్ణుం । దేవేశం దధీచి శ్చైవనత్తనుం ॥

—* తుపుఁడు దధీచినర్థించి యుద్ధంబునుడుపుట *—

ఖా. మన్నింపన్ గదవయ్య! నాయఘములన్ ♦ మానీంద్రచూడామణీ!
మన్నింపన్ గదవయ్య! నా చెడుపనిక్ ♦ మాహేశ్వరగ్రామణీ!
మన్నింపన్ గదవయ్య! నామదము నా ♦ మ్నాయైక విద్వన్మణీ!
మన్నింపన్ గదవయ్య! వేగనను న ♦ స్మన్నిత్రత చింతామణీ! 449

వ. అనియిట్లు దీనుండై యనుగ్రహం బర్థించుచున్న తుపునకభయంబిచ్చి తన మదిని శివుని సంస్మరించి రమేశ్వరునితో నితరజీవతలన్ గాంచి యాగ్రహంబుతో. 450

కీ. తివిరి మధువైరి! నీవును ♦ దివిజులెల్ల
రుద్రకోపాగ్నిఁ బొగలుదు ♦ రు దుతమండె
యని శపించి తుపునిఁ జూచి ♦ యధిప! నృపుఁడు
పూజ్యుఁడేయైన బ్రాహ్మణుల్ ♦ పూజ్యతములు. 451

వ. అనిచెప్పి మునీంద్రుం డాత్మాశ్రమమునకేగె నంత విష్ణుండు చలంబు మాని సురలతో స్వలోశంబునకరిగె. తుపుండును మనకాలుష్యంబును బాసి నిజగృహంబునకరిగె నీ సమరంబు పశ్చిమోత్తరంబందలి స్థానేశ్వరంబనునెడ జరుగుటన్ జేసి యద్ది పుణ్యస్థలంబయ్యె. జను లియ్యది సేవించిన శివానుగ్రహంబు నొందుదు రిక్కతన విష్ణ్వాది సురలు మోహితులై దక్షాధ్వరంబునకేగి యట్లు భంగంబొందిరీతుపదధీచివాద చరిత్రంబు సంక్షేపంబుగ మీకెఱింగించితి నిద్దానిఁ జదివిన వినిన జనుల కపమృత్యుపీడా పరిహారంబగు రణంబునందెవ్వరేని దీనిఁ జదివిన మృత్యుభయంబుఁ దక్కి విజయంబుఁగాంతు రని సూతుండు శౌనకాదిమునులకుఁ జెప్పటయు. 452

క. మంత్రారాధ్యసుతా! శివ, మంత్రజపాత్యంత కుశల ♦ మానసహంసా!
యంత్రిత సతాక్రార్యా! దు, స్తంత్రజనవ్యూహవిముఖ! ♦ ధార్మిక సముఖా!

గద్య – ఇది శ్రీ బుధజన విధేయ ముదిగొండ నాగవీరేశ్వర నామధేయ ప్రణీతంబైన శివపురాణం బందలి సతీఖండంబు సర్వంబును సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాభ్యాం నమః

శ్రీ శివపురాణము

పార్వతీ ఖండము

ప్రథమాశ్వాసము

మదుమా శంకరపద
తామరసామోదభక్త ! తల్లజ సుకథా !
ప్రేమమతీ ! లక్ష్మ్యంబా !
మామకజననీ ! మనీషి ! మాన్యచరిత్రా ! 1

వ. అవధరింపుము, శౌనకాదిమునులు సూతునిఁ గాంచి.

—* సూతుని శౌనకాదులు పార్వతీ జన్మ చరిత్రంబు జెప్పుమనుట *—

మ. మును దక్షాధ్వరమందు మేన్విడిన యంభోజాక్షి దాక్షాయణీ
వనితారత్నము దివ్యవర్యుల యద ! భ్రపార్థనన్ జేసి పా
వనుఁడౌ పర్వతరాజమూళికిని భా ! స్వచ్ఛీలమేనాబ్జలో
చనకున్ బుట్టి హరున్ వరించెనని ప్ర స్తావించి తీవెంతయున్. 2

గీ. అరసి యేపుణ్యమున జగదంబ ననుఁగు
సుతనుగాఁ గొని రుద్రి దం ! పతులు గిరిజ
యేమి తప మొనరించిరాఁ ! గామహరుని
రాణియయ్యె వచింపు పురాణనూరి ! 3

వ. అని యడిగిన మునులకు సూతుం డలరి యిట్లనియె.

ము. మును రాజీవభవుండు నారదున కా మోదంబుతో నిచ్చరి
త్రను బుత్రాదృతిఁ జెప్పె నమ్మని నితాంత స్నేహభావంబునన్
ఘనుఁడౌ వ్యాసమహర్షికిన్ దెలిపె న క్కారుణ్యవారాశి నా
కనురాగంబునఁ దెల్పె మీకిపుడు నే నద్దాని బోధించెదన్. 4

చ. గురునకు వందనంబిడుదు గోపతివాహను శీతశైలజన్
దిరముగ నాత్మలోఁ గొలుతు దివ్యతపోనిధులార! మీరికన్
బరమశివున్ మహేశ్వరిని భావమునన్ గుదురొప్పనిల్పి భా
సురతర ధారుణిగనుఁ డశోకనిధానకథాసుధాంజలుల్. 5

—* కథా ప్రారంభము - హిమవద్గిరి వర్ణనము *—

ఉ. ఉత్తరదిక్కునందుఁ జెలువొందు హిమాలయ నామధేయ దీ
వ్యత్తర పర్వతేంద్రము మహామణి రత్ననిధాన మెల్ల సం
పత్తులకెల్ల ప్రాగపరవార్ధులఁ దాఁకుచుఁ బృథ్విఁగొల్చు లో
కోత్తర మానదండమన నుజ్జ్వలకాంతుల నొప్పు గొప్పగన్. 6

సీ. అభ్రగంగా తరంగాళి నుయ్యెలలూఁగు, రాజహంసవతంస రాజి యొందు
హేమతామరసమా లామండనముసేయుఁ, గమనీయగంధర్వ గణము లెందు
బహుమహోసవనయూప స్తంభముల లెక్క, సేయు విద్యాధర శ్రేణి యొందు
నిజబాణనిర్భిన్న గజకుంభముల ముత్తి,యము లేరు భిల్లచయంబు లెందు

గీ. జగములన్నియు నల్పిన చంద్రమౌళి
యడుగు దృఢభక్తి వైభవంబమరఁ గొల్చి
యష్టసిద్ధులఁ గొని సుప ర్వాళి మురియు
నెందు నట్టి శుభాఢ్యంబు హిమనగంబు. 7

క. ఘనసారాద్రి యనన్ జం, దనశైలేంద్రంబనంగ నవనీతనగం
బన రాజత పర్వతమనఁ, జను వలిగుబ్బలి లసద్వి శదవిద్యుతులన్. 8

గీ. స్ఫాటికశిలోచ్చయంబనఁ బరఁగుఁగాని
నీరసముగాదు శర్కరా ధారుణీ ధ
రంబనఁగఁ జెల్లుఁగాని య రయఁ బిపీలి
కాహృతముగాదు హిమవన్న గము జగమున. 9

ము. కడుధావళ్యము నొప్ప మూర్తిరమచే ♦ గంగాధునీధారలన్
వెడలన్ జిమ్మశిరమ్మచే మునిజనా ♦ భీష్టాశ్రయత్వమ్మచే
నడఁగన్‌బోని యనన్యసంచిత మహా ♦ శ్లైశ్వర్య సంపత్తిచేఁ
బుడమిన్ శంకరమూర్తిఁబోలు హిమ ♦ వధూభృద్వరం బారయన్. 10

శా. నానాదివ్యసుగంధపుష్పలతలున్ ♦ నానాఫలోర్వీజముల్
నానారత్నమయంపు గోనలును గం♦ధర్వామర స్కంధముల్
మానీందాశ్రిమముల్ సరిత్తులు భి♦ల్లస్త్రీకనద్వేణు వీ
ణానాదంబులు చెన్నుమీఱు గిరికాం♦తారంబులం దెల్లెడన్. 11

గీ. అమరఁ గేదారదేవుని ♦ యండఁజేరఁ
గిన్నరతఁ గింపురుషత భం♦గించునంచుఁ
గిన్నరులుఁ గింపురుషు లల్ల ♦ గిరినిఁజేరి
నరులు పూరుషులై యల♦రిరి యయ్యారె! 12

వ. మఱియు నప్పర్వతరాజంబు.

గీ. పసిఁడి మొదలగు లోహాల ♦ పంటచేను
మేటి యౌషధులకు నెల్ల ♦ మేల్మి పొలము
ఏనుఁగులు సింగములు వసి ♦ యించు కోన
యగుచుఁ దగు మించుఁగొండ పుణ్యములకండ. 13

క. కేదారము మోక్షౌషధి, కేదారము బదరవన మొ♦గిన్ శంకరు దా
మోదరుఁ గైవసనుఁగఁగొని, శీఁదనరుచు జగములందుఁ ♦ జెలువుఁదనర్చెన్

క. ఒకచో గంగానది యిఁక, నొకచో యమునాధునియు మ♦ఱొకచోనా గం
డకినిర్ఝరిణియునున్ వే,ఱొకచో నా బ్రహ్మపుత్రి ♦ యుదయించె నటన్.

గీ. అలకనందాసరిన్వంతి కా♦భ్యర్ణమ దు
నలరు రుద్రాక్ష తరువనం♦బుల నఖండ
బిల్వమూలాశ్రియంబుఁ గా♦వించి తపము
సిద్ధిఁగాంతురు మునులంద♦చిరమునంద. 16

క. స్థావర జంగమ రూపము, లీవిశ్వోత్తరమహాద్రి ♦ కెసఁగును తెంటన్
స్థావరమిది వేఱొకఁ డిల, దేవాకారుండు రుచిర ♦ దేహుండలరున్. 17

గీ. దర్శనీయుఁడు పుణ్యత॥త్పరుఁడు మంచి
వారలకు నెల్లఁ బ్రియమైను ॥ వాఁడు కేళ
వాంశుఁ డుద్దామ తేజస్వి ॥ యవిక్రుతుండు
రాణఁ దనరొందుఁ బర్వత ॥ రాజరాజు. 18

ఉ. ఆ నగరాజవర్యుఁడు కు॥లాభ్యుదయంబును ధర్మవృద్ధి నెం
తేనియు దేవతాపితృహి॥తేచ్ఛయు నెంచి వివాహమాడఁగాఁ
బూనుడు దేవతాగణులు ॥ పొందుగ నాత్మహితప్రయోజనా
ధీనమనస్కులౌచుఁ బితృ॥దేవులపాలికిఁ జేరి కూర్మిమిన్. 19

ఉ. మీకును నాకవాసులకు ॥ మేదినికంతకు సౌఖ్యసంపదల్
చేకురఁ జేయఁగాఁగడఁగి ॥ చెచ్చెర నచ్చితి మిందు నిత్యల
క్ష్మీకలితన్ భవత్సుతను ॥ మేనకకన్యను శైలరాజ సు
శ్లోకున కిచ్చి ధర్మవిధి ॥ చొప్పునఁ బెండ్లి యొనర్పు డిత్తఱిన్. 20

గీ. దాన సకలంబు ఫలియించుఁ ॥ గాన మీరు
సంశయింపకుఁ డిబ్బంగి ॥ సత్వరముగఁ
బెండ్లిఁ గూర్పుఁడు సురలకుఁ ॥ బ్రియముసేయు
వారలేనియు భూరి వి॥చారులార! 21

క. అనియిటు పలుకఁగ వారలువిని, తమకూఁతులకు సంభ ॥ వించినశావం
బును దెలిసియు సురకార్యుల, యనుశాసన మూరిసియుఁ దథాస్తనిరి తగన్.

—* మేనకా హిమవద్విజయము *—

శా. అంతన్ వేగమె శైలరాజవరు నా ॥ హ్వానించి దేవవ్రజం
బెంతో సంతసమొంది యుత్సవములె ॥ స్నేహంగులన్ బన్నిన
త్యంతామోదముతోడ నప్పితలు గ ॥ న్యాదానమున్ జేసి శ్రీ
మంతంపుంబసఁ బెండ్లి చేసిరి మునుల్ ॥ మన్నించి దీవించగన్. 23

క. హరియును బరమేష్ఠియునున్, ఎ రిహయుఁడును లోనుగల్గు॥ నమరులుమన్ శం
కరు మదిలోఁ దలఁచుచున, ప్పరిణయమునఁ జెందిరపుడు॥పరమ ప్రీతిన్. 24

గీ. దేవతలు మానులును బితృ ॥ దేవతలను
జాలఁగొనియాడి గిరిరాజు ॥ చనవుమెచ్చి

చనిరి తమగీములకు హిమా • చలుఁడు సంత
సమున నిలుఁజేరె మేనకా • సతినిఁగూడి. 25

క. అనిపలికిన సూతునిఁగనుఁ, గొని మేనకజన్మకథను • గొనకొని యమ్మా
నిని తోఁబుట్టుల చరితం, బును శాపవిధానమును జె • ప్పుఁడనిరి మునుల్. 26

—* మేనక మున్నగువారికి సనకాదులశాపము *—

శా. సూతుండిట్లనెఁ బద్మజాత్మజుఁడు ద • క్షుండక్ష మునీంద్రుండు వి
ఖ్యాతుం డాతని కూఁతులఱ్వురుగు ర • క్కఁజాస్యలన్ గశ్యపా
ఖ్యాతుండాదిగ నొప్పువారి కిడి క • ల్యాణంబు చేసెన్ స్వధన్
జేతోమోదము తోడనందుఁ బితరుల్ • చేపట్టి రప్పట్టునన్. 27

కీ. వారలకు నాస్వధనుబుట్టి • వన్నెఁగాంచి
రాత్మజాతలు మూఁగురా • యతివలందు
మేన తొలిచూలు రెండవ • చాన ధన్య
చివరకాన్పు కలావతి • చిగురుఁబోణి. 28

క. ఈమువ్వుర యూహ్వాయములు, శ్రీమంగళదాయకములు • చింతామణులో
ప్రేమమునఁ దలఁచువారికిఁ, గామితములనిడు నవిఘ్న • కరములు ధరణిన్.

కీ. అట్టిమువ్వురు కన్యక • లమలమతులు
ఘనతరజ్ఞాననిధులు యో • గినులు లోక
మాతలనఁ జెల్లువారుఁ సం • ప్రీతి నెల్ల
లోకముల సంచరింతురు • వీఁకమెఱయ. 30

శా. శ్వేతద్వీప మొకప్పుడీ ముగురు ల • క్ష్మీనాథు దర్శింపఁగాఁ
బ్రీతిన్ జేసి రథాంగహస్తునకుఁ బే • ర్మిన్ మ్రొక్కి మేల్ఘక్కలన్
జేతోమోదముగా నుతించి తగుచా • సిన్ బొల్చు పీఠంబులన్
జాతామోదమునన్ వసించిరి సరో • జాతాక్షుకన్నన్నలన్. 31

కీ. బ్రహ్మమానసపుత్రులు • బ్రహ్మవేత్త
లఖలలోకార్చితులు సన • కాది ఋషులు
సలువు రవు డటకేతెంచి • నలినసేతు
నాదరంబునఁ గాంచి సా • ష్టాంగపడిరి. 32

క. వారిన్‌గని యటనుండిన, వారెల్లరు గద్దియలను ♦ వదలినిలిచి కై
వారములుచేసి మ్రొక్కిరి, సారెకు భయభక్తు లాత్మ ♦ సంబాళింపన్. 33

క. హరియును మునితల్లజులను, బరమామోదమునఁ గాంచి ♦ బహుమణిగణ భా
స్వరపీఠము లెక్కుండఁడన, నరుదుగ నాసీనులైరి ♦ యమ్మానినరుల్. 34

గీ. అప్పు డటనున్న మేన ధ ♦ న్యయుఁ గలావ
తియును దైవవిమోహిత ♦ లయి ఋషులను
గాంచి గద్దియలందుండి ♦ కదలకుండి
రకట! చెడుకాలమునఁ దెల్వి ♦ యమర దెప్పుడు. 35

క. ఎదురుకొనక లేవక తమ, పదముల కెఱుఁగక యొకింతఁ ♦ బలుకక తగు న
మ్మదవతులఁగాంచి సంయము, లెదఁ గినుకన్ గొనిరి జ్ఞాను♦లే యైనఁ గడున్. 36

వ. అంత వారలలోన సనత్కుమారుం డా చంచలాళుల నీక్షించి యిట్లు
శాపంబిచ్చె. 37

చ. గరువముఁజెంది మీరు పిత్ర♦కన్యకలైనను మానులన్ మనున్
బరిభవమొప్పఁ గాంచి యిటు ♦ పల్కక లేవక మ్రొక్కకుంటి రి
క్కరణి సురాంగనోచితము♦గాదిక నాకముఁబాసి మీరు మా
గురు ధరకేగి మానిసుల♦కున్ సతులౌదురుగాత యుగ్మలుల్! 38

గీ. ఎవ్వ రజ్ఞానమోహిత ♦ హృదయు లగుచు
ననుచితము లాచరింతురో ♦ యట్టివారు
గుడుతు రకార్యఫలములఁ ♦ బుడమిలోనఁ
దప్ప దెప్ప డడేలాఁటి ♦ తెద్జ్ఞులకును. 39

చ. అని శపియింపఁగా విని భ♦యమ్మున నప్సిత్రికన్య లెంతయున్
మనములఁ బొక్కుచున్ దురభి♦మానమునుఁ బాసి మునీశ్వరాంఘ్రులం
దునఁ దలలుంచి మ్రొక్కి విన♦తుల్ బొనరించి మహాత్ములార! పా
వన మహాత్ములార! మావఁయిన ♦ పాపముఁబాపి యనుగ్రహింపరే! 40

క. "దాసులతప్పులు దండము,తో సరి"యని యరసి యువులఁ♦ద్రోయక మము వి
శ్వాసమున శాపమోక్షము, చేసి కటాక్షింపుఁడీ య♦చింత్యప్రజ్ఞుల్! 41

క. ఇదియుఁ బ్రమాదవశంబున, నొదవిన తప్పిదముగాని ♦ యుత్తముల మిమున్
మదమునఁ జులకనచేసిన, యదిగా దిఁక నరసి ప్రోవుఁ♦డచ్చరిత్రుల్! 42

గీ. అని యిటులు పెక్కుభంగుల ♦ నంజలుల్ ఘటించి ప్రార్థించు నబలలఁ ♦ గాంచి యంచి
తాదరమున ఋమించి నా♦యంబుగాఁ బ్రియంబుగ సనత్కుమారుఁ డిట్లనియె మరల. 43

—* సనత్కుమారుఁడు మేనకాదుల ననుగ్రహించుట *—

ఉ. సంతసమయ్యె మానసము ♦ చక్కనవడెన్ పితృకన్యలార ! మీ
రెంతయు ధైన్యమొ ది యిటు ♦ లెంతో ప్రియంబుగ మమ్ము వేఁడుటన్
జింతఁదొలంగు డింక ధృతిఁ♦జెందుఁడు పొందుఁడు శ్రేయ మెవ్వరేన్
వంత పొసంగినట్లు కద ♦ వందురి నుందతి బాగెఱుంగుటల్. 44

వ. మీరొసంగిన శాపంబుఁగూడ శ్రేయంబై యెసంగు నద్దానిఁ దేటపఱిచెద
వినుండు మీ ముప్పురిలో. 45

మ. హిమశైలేంద్రుఁడు మేనకన్ జనకరా♦జేంద్రుండు ధన్యన్ వణి
ప్సుమనుండో వృషభానుఁ డంతిమను మె♦చ్చుల్ మీఱఁ బెండ్లాడ మీ
కుమయున్ సీతయు రాధయున్ ప్రమముగా ♦ నుత్పన్నలై శౌర్య న
ర్యమనంశ్యుండగు రాముఁ గృష్ణుని వి♦హంబొందు ♦ రిమ్మహిన్, 46

వ. కృత త్రేతా ద్వాపర యుగంబులందుఁ ప్రమమ్మున మీరు మూఁగురును
గూఁతులవలన మిగుల గీర్తిన్ బొంది ♦ రి యనుగ్రహంబునఁ ♦గైలాస వైకుంఠ
గోలోకంబులకుఁ జనుఁ♦దెంక మీకు లగ్గయ్యెడునని దీవించి కేశవు ని
యనుజ్ఞన్ గొని యమ్మును లంతర్ధానంబునొందిరి. పిత్కన్యలును దెప్పరిల్లి
విష్ణుదేవుని వీడ్కొని తమ నెలవులకున్ బోయిరనిన సూతునకు శౌనకాదు
లిట్లనిరి. 47

గీ. మేనకాజన్మచరిత మ ♦ మ్మెలఁతపెండ్లి
యును దెలిసికొంటిమఁది రా ♦ జోత్తమునకు
యఖిల జగదంబకూఁతుర్వై ♦ యవతరించు
టయును నీశ్వరుఁ బెండ్లాడు ♦ టయును జెపుము. 48

ఉ. నావుడు సూతుఁడిట్లనె మ ♦ నఃప్రియమొప్ప నగాధిరాజు మే
నావనితన్ గ్రహించి సద ♦ నంబున కేగి మనోజభోగసా

ఖ్యావళిఁ దేలుచుఁ గడిఁది ♦ హాయనములఁ గడపెన్ నభస్స్రీవం
తీవిపుఁగ్రిమ్మ శీతలసు♦దేశవిశాలవసీతలంబులఁ. 49

- * పిష్టాన్నాది దేవతలు హిమవంతునియొద్దకు వచ్చుట *—

గీ. అంతఁగొన్ని దినంబుల ♦ నచ్యుత ప్ర
ముఖనిఖిలలేఖు లేకమై ♦ భూధరేంద్రు
కడకు నరుదేరఁగాఁగాంచి ♦ కడిఁదిభక్తి
వందనముచేసి పీఠముల్ ♦ వరుసనొసఁగి. 50

గీ. అర్ఘ్యపాద్యంబులను జంద ♦ నాఁకుతొబ్బ
మునను బూజించి కల్పక ♦ ఫలములిచ్చి
మృదుమధుర వాగ్విలాసంబు ♦ మెఱయు వినయ
వినతుఁడై యిట్లుపలికెఁ బ్ర ♦ ధ్వీనగురుఁడు. 51

ఉ. నేఁడు ఫలంబుఁ జెందెఁ జని ♦ నేఁడుఁ దపంబు ఫలంబుఁ జెందెఁ దా
నేఁడు ఫలంబుఁ జెందెసిరి ♦ నేఁడుఁ దపంబు ఫలంబుఁ జెందెఁ జ్ఞానముఁ
నేఁడు ఫలంబుఁ జెందిరి ను ♦ నీమ్మలు మాచ్చబితాళ్ళు గుంపుగాఁ
గూడి మహాత్ములీరలిట ♦ నుం జనుదెంచుటచేత ప్రాతిగన్. 52

క. ధన్యుఁడఁనైతిని రాష్ట్రము, ధన్యంబయ్యెను గొలంబు ♦ ధన్యంబయ్యెన్
ధన్యతఁజెందెఁ గుటుంబము, ధన్యతఁ జెందెను గియావి♦ధానంబెల్లన్. 53

క. తమసేవకుఁడై తగు నీ, హిమభూధరుచేత నిష్ప♦డేపనియేఁ జి
త్తమునందుఁ దలఁతురేనియుఁ, బ్రమోదమిగురొ త్తఁ జెపుఁడు♦పావనచరణుల్.

క. అని పల్కిన హిమవంతునిఁ, గని వనజాతోదు లాత్మ ♦ కార్యమునకు సి
ద్ధిని నిశ్చయించి వేగమె, యనురాగముతోడ నిట్టు♦లని రాతనితోన్. 55

గీ. వినుము గిరిరాజ! మేము నీ♦వేళ్మమునకుఁ
గడు ముదమ్మున వచ్చిన ♦ కారణమును
దెలియఁజెప్పెద మది నీకు ♦ దివిజరాజి
కఖిల లోకంబులకుఁ గుశ♦లావహంబు. 56

—* విష్ణ్వాదులు మేనా హింసువంతులను దపంబు సేయుమనుట *—

ఉ. ఆదిమశక్తి సర్వజగదంబిక మున్నల దట్టుకూఁతురై
యాదిమదేవుఁడో శివుఁడ కాలయి యాలరిదక్షుఁ డీశునం
దాదరబుద్ధి మాని దురహంకృతి నధ్వరమూనఁ నేవపుఁ
వేదనఁ జెంది దేహమును నీడుట నందఱెఱుంగు జాడయే. 57

ఉ. ఆ జగదంబ యాసమధి కాతతసత్కరుణావలంబ దా
నా జగదీశుఁభాసి యటు లాత్మపదంబును జెంద నీశ్వరుం
డోజముఁ దక్కి భూవలయ మొంటిగఁ గ్రిమ్మరి విస్ఫుర త్తపో
యోజన సేయుచుండె నిపు డొక్కట యోగులు చుట్టి కొల్వఁగన్. 58

కీ. అమ్మహాదేవి గ్రిమ్మఱి నవతరించి
యామహాదేవుఁ బెండ్లాడి నపుడు మరల
నందఱికి లెస్సలయ్యెడు నంతదనుక
సుఖము సమకూర దెందు విశుద్ధకీర్తి! 59

ఉ. కావున నీవు నీ సతియు గాటపుభక్తి వహించి యమ్మహా
దేవి గుఱించి తీవ్రతర దివ్యతపం బొనరింపుఁ డింపుమై
పావనులైన మీకు గుణవల్లభ యాజగదంబ కూఁతురై
నీవనితోదరంబున జనించును బెంచును మేటి శ్రేయముల్. 60

క. ఇది విధివిహితం బిత్తఱి, నదనెఱిఁగి భవద్గృహమున కరుదెంచితి మ
భ్యుదయ విధానముఁ దెల్పఁగ, నిదియదియని యనక సేయుఁడిఁకమాపనుపుఁడా

వ. అని చెప్పిన నప్పర్వతసార్వభౌముఁ డందులకు వల్లే యనినంత సుపర్వ్రగా
మణు లాతనికిఁ దత్సతియగు మేనకకున్ దపశ్చర్యా ప్రకారం బుపదేశించి
వారలఁ దపంబందు నియోగించి, యటనుండి వెడలి మార్గమధ్యంబున నొక్క
పుణ్యారణ్యప్రదేశంబందు మహేశ్వరిన్ గూర్చి నమస్కరించి యిట్లు ధ్యానం
బొనర్చిరి.

—* విష్ణ్వాదులు పరదేవతనుగూర్చి ధ్యానము సేయుట *—

ఉ. జగదంబా! యుమ! శంభులోక నిలయా! శర్వప్రియా! దుర్గ! యి
మ్ముగ నీయడ్డుల మ్రొక్కి కొల్చెదము వి సూచ్యర్జత్రతాపాయతా!

పార్వతీ ఖండము — ఆం ం ం

వ. పదంపడి దివిజనాయకు లమ్మహాదేవికి వినతులై నుతిశతంబు లర్పించి దర్శనం బపేక్షించియుండ. 71

సీ. చాపబాణాంకుశ చటులపాశారవిం,దములొప్పు నాల్గు హస్తములతోడ
బాలేందురేఖా విభాసితంబగుచు నం,దంబుఁజెందిన కిరీటంబుతోడ
పద్మరాగచ్ఛాయఁ బరిఢవించిన మనో,జ్ఞములైన మాల్యాంబరములతోడ
మందహాసపు రీవిమానుగులెఱుఁగు దయా,స్పదములై తగు కటాక్షములతోడ

గీ. భవ్యకాశ్మీరగంధలేపములతోడ
ముంగురులుమూఁగు కస్తూరి బొట్టుతోడ
భువనములకెల్ల భ్రమసేయు మూర్తితోడ
శంకరార్ధాంగలక్ష్మి సాక్షాత్కరించె. 72

వ. అంత నిలింపు లత్యంతసంతోషితస్వాంతులై సాష్టాంగవందనంబు లాచరించి యంబిక నిట్లు వినుతించిరి.

మ. శివ! కల్యాణి! భవాని! యీశ్వరి! జగ త్త్రేయ్య! సమస్తార్థిహృ
ద్వ్యవసాయా! నిగమంబు వాఙ్మనసగం బ్రతిభవచ్చ్రీకరం
బవుఁగాదేమి వచించెఁ దల్లి! యిఁకమా పూర్ణప్రయత్నోక్తంబులే? 74

క. వినను నీభక్తులకే, మేనిభయంబింతలేక యెట్లోభవదీ
యానూనమహిమ నెన్న భ, వానీ! దయ మెత్తుమమ్మ! పరమప్రీతిన్. 75

—*విష్ణ్వాదులు పరదేవతను మరలజన్మంబునొంది శివునిఁ బెండ్లాడుమనుట*—

ఉ. దక్షుని కూఁతురై మును సుధాకరశేఖరుఁ బెండ్లియాడి బ
ల్కక్షు మహేశ్వరున్ దెగడు కశ్మలు దక్షుని రోసి యాత్మ దే
హాక్షయమున్ బొనర్చి యిటు లాత్మపదంబును జెందితీవు ఘా
లాక్షుఁడు నీవియోగమున నార్తివహించి కృశించె నెంతయున్. 76

గీ. తల్లి! లోఁగటి యవతార దశను దేవ
కార్యసిద్ధి నొనర్పక కడపితీవు
మునులు వేల్పులుమేమెల్ల వనటఁగుంది
శరణుఁ జెందితి మమ్మ! నీ చరణములను. 77

చ. మురల ధరన్ జనింపు శశిభూషణుఁ బెండిలియాడి యీ కృపా
కరుని మనం బలర్పు పదకంజములన్ భజియించు మమ్ము వి
స్తరకరుణాతిశేకమున ♦ సౌఖ్యములొందఁగఁ జేయు విస్మయా
కరమగులీలఁ గూర్పుము జగంబులు మెచ్చ మహేశ్వరప్రియా! 78

గీ. అనుడు జగదేకమాతృక ♦ యాలకించి
హేతువెంచి మదిన్ హృదయేశు నీశు
భక్తితోడ స్మరించి దెప్పరపుఁ గరుణ
నచ్యుతాదులఁ గాంచి యిట్లనుచుఁ బలికె. 79

—— * పరదేవత దేవతలకు వరములిచ్చుట *——

ఉ. ఓ హరి! యో చతుర్ముఖుఁడ! ♦ యో పురుహూత! వినుండు యుష్మదీ
యేహ నెఱింగితిన్ వరము ♦ నిచ్చెద మెచ్చెద మీ ప్రపత్తులన్
మోహము నేనచేసితిని ♦ మూర్ఖుఁడు దక్షుని కట్లు నాఁడు సం
దేహములేక యిబ్భువి జనించెద మించెద శంభు రాణినై. 80

గీ. కలవు హేతువులఁగఁ గొన్ని ♦ కనికరమునఁ
జెప్పెద వినుండు మున్నల ♦ శీతశైల
భర్త యాతసిసతి మేన ♦ పరమసాధ్వి
నన్ను సేవించి రధిక ప్రపన్నులగుచు. 81

ఆ. ఇపుడుఁగూడ వార ♦ లెంతో భక్తినిఁ జెంది
నన్ను సుతనుగా మనసునఁ గోరి
తపసుఁ బూనిరింకఁ ♦ దథ్యంబుగా వారి
గర్భమందుఁ బుట్టుఁ ♦ గాంచుదాన. 82

వ. మఱియును.

ఉ. అక్కట! నా మనోదయితుఁ ♦ డా శివుఁడెంతయు నావియుక్తిచే
వెక్కసమైన దుఃఖమున ♦ వేమఱుఁ బొక్కుచు సృక్కుచున్ గడున్
జిక్కి దిగంబరుండయి యశేషధరన్ దిరుగాడుచుండె నా
కక్కరుణాకరున్ దలఁప ♦ నా ర్తియుగున్ హృదయంబు నీరగున్, 84

సీ. ధరియించు నాతండు తాపంబణఁప ఘోర, దర్వీకరముఁ బుష్ప దామ మనుచు
చరియించు నాతండు ♦ సంతసంబొప్ప శ్మ, శానవాటుల వన స్థలములనుచు

కొలువుండు నాతండ్రి పతుఁ డంబుతోడఁ గు, ధరకూటముల సౌధతలములనుచు
నలఁదు నాతండు శౌల్యర్థంబుగానల్ల, కాటిభస్మంబు శీ ర్ణ గంధమనుచు

గీ. ఏమనుచుఁ జెప్పుదాన నా యీవియోగ,దుఃఖభరమునఁ బొగలురు ద్రునిచరిత్ర
మక్కటా!మిక్కుటంబగు నక్కటికము, సేయు టయేరికేని యో జింపుఁడీరు.84

ఉ. నాదుశవంబు మూఁపున ఘనవ్యధమోయుచుఁ గొన్ని నాళ్ళటుల్
రోదనముం బొనర్చు పతి రుద్రునిఁ గాంచి రమాకళత్ర! నీ
వాదరమొప్పఁ జక్రమున నాశవగాత్రముఁ ద్రుంచివైచి యా
వేదుఱు మాన్పలేదె సరవిన్ సురలెల్లరు సంతసింపఁగన్. 85

చ. "అరయక తండ్రి నాకటు లనాదరమున్ బొనరింపఁ గుంది ని
ర్భరమగు రోసమొంది సతి ప్రాణముఁ బాసె నటుల్ పతివ్రతా
భరణమనాఁగ నింపెసఁగు భార్యను బాసి యెటుల్ భరింతు దు
ర్భరమగు దుఃఖమంచు" నిలుఁ బాసె గణంబులఁ బాసె భర్తదాన్. 86

గీ. ధీరుఁడయ్యాను మాయకు దూరుఁడయ్యి
నే వికారంబు లేని మహేశుఁడయ్యిఁ
బూర్ణుఁడై యొప్పనయ్యాది పురుషుఁడయ్యిఁ,
గాముకునిఁబోలి పొగలె జగంబునందు. 87

క. కాకున్ననిట్టిమోహపుఁ, జీకాకువడంగ నట్టి శివునకఁ దేలా!
లౌకికుఁడు వోలెఁదిరిగెన, లౌకికుఁడై ప్రకృతికెపుడ లక్ష్యంబైనన్. 88

గీ. నా వియోగంబు మొదలు నా నా విధోప
భోగములతోఁ నుడిగెఁ గామ భోగమతఁడు
నేన యవతార మెత్తినఁ గానిమరలఁ
బెండ్లియాడఁడు వేఱొక్క వెలఁదినెందు. 89

ఉ. కావుననింక సత్వరము గా నవతారమొనర్తు శైలప
త్నీ విమలోదరంబున జ నింతు నఘూపహులైన తాపసుల్
భావములందుఁ బొంగఁగ న పారతపం బొనరించి యమ్మహా
దేవునిరాణి నౌదుఁగడుఁ దేఱువసాఁతుదు నాకవాసులన్. 90

ఉ. పొండిక మీగృహంబులకు భూతపతిన్ శివుఁగొల్వఁడాదయా
మండనుఁ డెల్లదుఃఖముల మాన్పి సుఖంబిడు నాసుమేరుకో

దండుని పత్నినొటఁగద ♦ తద్దయుధన్యతఁ జెంది యేను బ్ర
హ్మాండమునందు వంద్యనయి ♦ యందఱఁగాచుట దేవనాయకుల్! 91

గీ. అనియిటులఁబల్కి జగదంబ ♦ యాదితేయ
నాయకులు చూచుచుండఁగ ♦ నత్తటిల్ల
తవలె నిజధామమొందఁ ద్రి ♦ దశవతంసు
లంబఁ గొనియూడి తమయిండ్ల ♦ కరిగిరెలమి. 92

గీ. మునులు సూతునితో నిట్లు ♦ లనిరి దేవ
దేవి నిజధామమొందఁగా ♦ దివ్యనరులు
తమ గృహంబులకేగ భూ ♦ ధరుఁడు మేన
యెట్లు తపసొనరించిరో ♦ యెఱుఁగఁజెపుము. 93

—* మేనకా హిమవత్తపో వర్ణనము *—

క. అనవుడు సూతుండిట్లనె, మునులార! వినుండు దేవ♦ముఖ్యులటులు బో
ధనమొనరించి చనన్ శ్రీ,తనగేంద్రుఁడు మేనయును ని♦తాంతప్రేమన్. 94

చ. పరఁగఁ దపంబొనర్చి రన♦వద్యమహూద్యమకామధామ వి
స్ఫురదసమానమానసవి♦భూతిభక్తినియుక్తులై మహే
శ్వరసహితంబుగా నుమను♦జైత్రసితప్రతివత్తు దొల్లగా
నిరువదియేడువారము ల♦హీనవిధానముగా భజింపుచున్. 95

గీ. పర్వతేంద్రుని రాణి సం♦బరముతోడ
నిరుపమానసుసంతాన ♦ నిరత యగుచు
గాంగసైకతమున మహా ♦ గౌరి విగ్ర
హమును బొనరించి పూజించు ♦ నహరహంబు. 96

గీ. తదియనాఁ డష్టమిని నితాం♦త పవిత్ర
తోడఁ బస్తుండి యమ్మఱు♦నాఁడు మోద
కాన్నముల గౌరిఁ బూజించి ♦ యవనిసురల
సాపడఁగఁజేసి దానముల్ ♦ చాలఁజేయు. 97

క. కొన్నిదినంబులు ఫలములు, గొన్నిదినంబులును వన్య ♦ కుసుమరసంబున్
గొన్నిదినంబులు జలమును, గొన్నిదినంబులును గాలిఁ ♦ గ్రోలి తపించెన్. 98

—* మేనకకుఁ బరదేవత ప్రత్యక్షమగుది *—

గీ. సప్తవింశతి వారముల్ ♦ జరుప నిట్లు
కడఁగి జగదేకమాత మే ♦ ల్కొరుణయొసఁగ
సంతసంబున మేనకా♦కాంత యెదుర
నిలిచి ప్రత్యక్షమయ్యెఁ గో♦ర్కులను దీర్ప. 99

క. మెచ్చితి సాధ్వీ! నీ భా, స్వచ్ఛచరితతపోవ్రతంబు ♦ వరమడుగు మీకన్
హెచ్చుగ నెట్టిదియే నే, నిచ్చెదఁ దడఁబాటులేక ♦ హిమశైలసతీ! 100

గీ. అంబ వాల్లభ్యమలర ని♦ట్లనుడుమేన, యంబఁగని మ్రొక్కి విజ్ఞాన♦మలమికొనఁగ
నంజలిఁబొనర్చిమధురోక్తు♦లమరనిట్లు, ధ్యానమొనరించెఁదత్పదా♦ధీనయగుచు

గీ. ఏ మహామాయ తనయందు ♦ నీ జగంబుఁ
బొడమఁజేసి ధరించు వి♦స్ఫూర్తి గరిమ
నమ్మహాదేవి నా చండి♦కాంబ నిట్లు
డెందమున గొల్చిఁ యొనరింతు ♦ వందనములు. 102

సీ. ఎల్లలోకములకు ♦ హేతువై తగుదాని, యోగనిద్రయనంగ♦నొప్పుదాని
భక్తులవలవంతఁ ♦ బాఱుదోలెడుదాని, మంచిదాసుల మురి♦పించుదాని
తల్లులకెల్లను ♦ దల్లియై తగుదాని, నానందమున నెప్పు ♦ డలరుదాని
నిర్జరీరత్నమై ♦ నీటుమీఱెడుదానిఁ, దమ్మిపూదండలఁ♦దాల్చుదాని

గీ. సర్వకార్యార్థములను సొ♦సంగుదానిఁ, బ్రాణులకు నెల్ల బుద్ధియై♦పరఁగుదాని
యతులకెల్లర కెఱుకయై♦యమరుదాని, సిద్ధమగుదానిఁ గొలుతుఁ♦బ్రసిద్ధిగాను.

చ. అనలునియందు నుగ్రకల ♦ వై హరిదశ్వనియందు దాహ కృ
ద్ఘనకలవై శశాంకునెడఁ ♦ గాటపుసంతస మిచ్చు కాంతివై
దనుజ నిహంతయందు విత ♦ తంబగు మాయవు నై సుధాంశుమం
డనునెడఁ జిన్మయాకృతిఁ గ♦నంబడు దీవె గదమ్మ శాంకరీ!

గీ. ఊర్ధ్వరేతస్కులై కడు♦నొప్పు ఋషుల, కందఱకు బ్రహ్మవిద్యవై♦యలరె దీవు
జగమునందలి సంసారి♦జనులనెడను, గోర్కెవై యొప్పుచుందువు♦కూర్మిమీఱ

క. కష్టంబేమియుఁగాంచక, సృష్టిస్థితి నాశములను ♦ జేకూర్పుటకై
స్రష్టను హరిహరులను మహి, శ్రేష్ఠమతిఁ గూర్చినట్టి ♦ యేలిక వీవే. 106

శ్రీ. తల్లి!నాబోటులేడ యుద్దామమైన, నీప్రభావంబు నెలమి వర్ణించుటేడ
శరణుఁ జేసెదనమ్మ! ప్రసన్న వగుము, యిష్టవరములనిమ్ము మహేశపత్ని!

క. ఇట్లు నుతించి భజించిన, గట్టెలికసానిఁ గాంచి ♦ కాళీసతి దా
నిట్లట్లనఁ జెల్లనిదయ, యట్లేర్పడఁ గౌఁగిలించి ♦ యూదటఁ బలికెన్. 108

ఉ. కొండలజేనిరాణి! యనుఁగుంజెలి వమ్మరొ! నాకు నీవు నే
నిండగు గారవమ్మెసఁగ ♦ నీదగుకోర్కుల నీయవచ్చితిన్
దండిగఁగోరు మొండనక ♦ తప్పక యిచ్చెద నాకు నీయరా
కుండెడి దంచు నొక్కటియు ♦ నుండదు ముజ్జగమందు నెదునున్. 100

శ్రీ. అమృతధారలఁజిందు దుర్గాంబపలుకు, సంబరంబున విని గిరి ♦ సార్వభౌమ
పత్ని దోయిలియొగ్గి యిప్పగిదిఁబలికెఁ, దల్లి! నేవర మొందఁగాఁదగిన యెడల

మ. శతపుత్రుల్ నుతిపాత్రు లిద్ద ఱొలుతన్ ♦ జైత్రుల్ చిరంజీవులున్
మతిమంతుల్ జనియింపఁగావలె నిఁకన్ ♦ మన్నించి నీవింపుమై
సుతవై నాకు జనింపఁగావలె సుర♦స్తోమంబుకార్యంబు నా
దృతిఁ గూర్పన్వలె వామదేవసతివై ♦ తీర్పవలెఁ లీలలన్.

—* పరదేవత మేనకకుఁ గోరిన వరంబులిచ్చుట *—

శ్రీ. అనుడు మేనావరంబుల ♦ నాలకించి, ముదహాసమొనర్చి బా♦లేందుమౌళి
కాళి యిట్లనె మేనకా♦కాంత! నీవు, గనెదు నూర్గురుకొడుకుల♦గరిమమెఱయ.

ఉ. అందును నుత్తమో త్తముఁ డహార్పతితేజుఁ డొకండు ముఖ్యుఁడై
ముందుగఁ బుట్టు నేనును న♦మోఘతరాదర మొప్ప నుద్భవం
బందెద నీదు గర్భమున ♦ నాత్మజనై యనిమేషకార్య మ
ర్థిందగఁజేతు నీశ్వరు వ♦రింతు నికం జను కంజలోచనా! 113

వ. అని యిట్లు వరంబిచ్చి యమ్మహాదేవి యంతర్ధానంబుఁజెంద నమ్మేనక
యద్దిశాభాగంబునకుఁ బ్రణామమ్ము లొనర్చి యత్యంత సమ్మోదమ్మునఁ
దపఃక్లేశమ్ములఁబోఁజిమ్మి జయశబ్దమ్ము లొక్కుమ్మడిఁ గావింపుచు నాత్మేశ్వరుఁ
జేరనరిగి వరసిద్ధిన్ దెలిపిన గిరీశ్వరుండును సంతుష్టుండై యయోమలాంగిన్
బెక్కుభంగులఁ గొనియాడి యక్కునన్ జేర్చి గారవించె. 114

—* మేనకకు నూర్గురు కొడుకులు పుట్టుట *—

గీ. అంత గిరిరాజదంపతులతులరతుల, సౌఖ్యమొందఁగ మేనకాసాధ్వి చూలుఁ
దాల్చిపెంపొనవేళలోఁదనయుఁగనియె, ఘనుని పైనాకనామము గణ్యబలుని. 116

క. పదఁపడి వరమహిమంబున, నుదయించిరి సుతులువారి ముదితార్కనిభుల్
ముదమునఁ బుత్రోత్సవ మా, యదనున నొనరించె భూధరాధీశ్వరుఁడున్. 117

క. గిరినరుఁడొనఁగెను దానము, లురవుగ బ్రాహ్మణులకప్పుడొడ్లకును ధనం
బరుదొప్పనిచ్చె గౌరీ, పరమేశ్వరచరణకమల భక్తి నిగడ్చెన్. 117

చ. హిమగిరి మేనయున్ జగద ధీశ్వరి పుట్టువుఁగోరి యాత్మచి
త్తమునఁ దలంప నాపెయును దా నిడినట్టి వరంబు నష్ట స
త్యము నొనరింపఁగాఁ గడఁగి దైవతకార్యభరంబు నెంచి పూ
ర్ణమయిన యంశతో హిమధ రాధరుచిత్తము నొందెఁ బొందుగన్. 118

—* పరదేవతాతేజంబు మేనకాగర్భంబునఁ జేరుట *—

క. ఆగట్టులతేఁ డత్తఱిఁ, దా గౌరీతేజ మెలమిఁ దాల్చిమిఱియుచుఁ
బాగైయమరు ముహూర్తపు, భాగంబున నద్దిచేర్చె భార్యతనువునన్. 119

గీ. తనదు పెనిమిటియెడనుండి తన్నుఁజేరి
నట్టి జగదంబతేజంబు నంది మేన
గర్భమున్ దాల్చి నిర్భర కాంతిపుంజ
రంజితాకార యగుచుఁ గరంబు మెఱసె. 120

గీ. అరగింపున నరుచి మెండయ్యె నలఁత
నిద్దురయుఁ గడుఁ బొదలె మైనెగడునగలు
సగము మూలకుఁబడియె నె మ్మొగము లోధ్ర
కుసుమసమమయ్యె గర్భరాకొమ్మ కపుడు. 121

గీ. మట్టితావులఁ జిమ్మిన మ్మగువమోము
కమ్మనలఁ జాలఁ గొనుచు నే కాంతమందుఁ
దనివిఁ గొనలేకయున్న ను దారహార్ష
భరముఁజెందె మహీధర ప్రవరుఁ డపుడు. 122

క. దోహదముఁదీర్పఁ దలఁపొని, యా హిమవంతుండు మేన∘కాత్మస్పృహ నెం
తో హరువొప్ప నెఱింగి మ, హాహర్ష మెసంగఁ గూర్చె ∘ నపు డద్దానిన్. 125

గీ. దేవతలపాలి కల్పల∘తికనుబోలు, నంబికను గర్భమునఁదాల్చి∘యమరు సతిని
రత్నఖనిగర్భమైన యు∘ర్వరనుబోలెఁ, గాంచిమురిసెగిరీశ్వరా∘గ్రణియునంత.

గీ. అభ్రితంబగు నాకస∘మట్లు ప్రసవ, సమయమొందిన సతికి ర∘క్షకులనున్ జి
కిత్సకులనేర్పఱచి గర్భ∘గేహమందు, నునిచి యంబనుదలఁచుచు∘నుండెనతఁడు.

—* విష్ణ్వాదులువచ్చి మేనాగర్భస్థయగు పరదేవతను స్తుతించుట *—

ఉ. మేనకకడ్పులోనఁ దమ ∘ మేలునకై పుడమిన్ జనింపఁగాఁ
బూనిన యంబికఁ మిగులఁ ∘ బొంగఁగఁజేయ సుపర్వనాయకుల్
మానులు దారసిల్లి యస∘మానవచస్స్తవనముల్ సెలంగఁగా
ధ్యానముచేసి రాగమని ∘ దానవిధానపథానురోధు లై. 126

ఆ. జయము జయము దుర్గ! ∘ జయము మహేశ్వరి!
జయము జయము విష్ణు! ∘ జయము కాళి!
జయము సత్యనిష్ఠ! ∘ జయము సత్యవ్రత!
జయము సత్యరూప! ∘ జయము శక్తి! 127

శా. తల్లీ! నీవలనఁగదా జగము లా∘తంకంబు లేకింతయే
నుల్లాసంబును జెంది పెంపెసఁగు నీ∘వొక్కింత దవ్వొందినన్
ముల్లోకంబులు దెల్విఁదప్పి చెడు మే∘మున్ మేటి నీసత్కృపా
వేల్లద్భాగ్యమునన్ సురక్షితులమై ∘ పేర్కొంటి మంబా! యిటుల్. 128

క. పుడమి జనియించి యిఁకమా, యిడుములఁగడ తేర్పుమమ్మ!∘యెంతయుఁబేర్మిన్
కడు నేడుగడగఁ గొని ని, న్నెడపకఁ బూజించువారి ∘ యెడఁగల కరుణన్.

గీ. మేనకాగర్భమందుఁ బే∘ర్మిన్ దనర్చు, నఖిల లోకాంబనిట్లుఁ గొ∘నాఁ∘యాడి వార
లెల్లఁ దమతమ నెలవుల∘కేగిరంత, మేనకకునిండె నెలలు దొ∘మ్మిదియునపుడు.

వ. పదియవమాసంబున నొక్క∘ శుభసమయంబున. 131

—* శ్రీ పరదేవతావతార ఘట్టము *—

సీ. ఆకసంబు ప్రసన్న∘మయ్యెను గాంతన, క్షత్రమూలాగ్రహ ∘ కలితమగుచు
గాడ్పు సుఖస్పర్శ∘ గలిగివీచెను మేలి, కమ్మపుప్పొడులను ∘ గ్రిమ్మికొనుచు

సలిలంబు దనరెఁగాసారసరోధుసీ, వితతిన్ బహుల్లార◊విందమగుచు
వసుధయొప్పెను జన◊పదవట్టణారణ్య,ముల నెన్నఁదగు పండు◊గలనుగనుచు

గీ. అగ్నిహావ్యంబునొందె స◊వ్యార్చియగుచుఁ, జందురుఁడుపండువెన్నెలఁ◊జల్లెఁబెల్లు
ప్రుష్పవర్షంబుగురిసె వి◊స్ఫూర్జిదిశలు, మెఱసె సజ్జనులెంతయు◊మురిసిరెలమి.

క. పాడిరి గంధర్వులు దివి, నాడిరి రంభోర్వశీము◊ఖాప్సరస లొగిన్
వీడిరి యలజడి వేల్పులు, వాడిరి బెగ్గడిలి వనటఁ ◊ బాపచరిత్రుల్. 133

గీ. పరఁగ శీ్రచైత్ర శుద్ధ న◊వమి నిశీథ, మందు మృగశీర్ష నక్షత్ర◊మందు శీ్రర
సాగరమునుండి యిందిర◊చాడ్పు మేన, కాతరుణి గర్భమందు శ్రీ◊కాళిపొడమె.

క. శివ యవతారము సేయఁగ, శివుఁడానందించె నింగిఁ ◊ జెలఁగుచు భేరీ
రవ మొనరించిరి వేల్పులు, రవమున్ బొనరించె మేఘ◊రాజి యనుపుగాన్.

ఆ. పుష్పవృష్టి యలరెఁ◊బొలుపుగాఁగమ్మనల్, గుప్పెగాడ్పు శీత◊కుధర నగరి
నుండు వారికెల్ల◊నూడె నుమ్మలికమ్ము, సాటిలేని సంత◊సం బెసంగె 136

—* విష్ణ్వాదిదేవతలు పరదేవతను దఱిసి స్తుతించుట *—

క. అనిమిషులు గడిఁదిహర్షం, బున నట కరుదెంచి నిఖల◊భువనాంబను గ
న్గొని యిట్లు నుతిఁబొనర్చిరి, కనదసమానాభిరామ ◊ ఘనతరఫణితిన్. 137

ఉ. అంబరొ! దేవకార్యమును ◊ నర్థిఘటింపఁ దలంపుచేసి జ
న్మంబును నొందినట్టి నిను ◊ నమ్మి భజించెదమమ్మ! యిప్డు పూ
ర్ణంబు నొనర్చి తీవు గిరి◊రాణ్మిథునోరు మనోరథంబు సి
ద్ధిం బొనరింపువేగ మిఁక ◊ దివ్యులకార్య మవక్రవిక్రమా! 138

ఆ. విష్ణు ముఖ్యదేవ◊విభులిట్లు జగదంబి, కను నుతించి మ్రొక్కి◊కడుముదమునఁ
దమదు ధామములకుఁ◊దరలిరి జగదీశ్వ, రీ దయాబొగడుచు◊నాదరమున.

క. నీలోత్పల దళకాంతులఁ, బోలినతనుకాంతి మిగులఁ ◊ బొంగిపొరలు న
కాళికదివ్యాకారము, శైలేశ్వరి గాంచి మించు ◊ సంతసమెసఁగన్. 140

చ. ఓపరమేశ్వరీ! త్రిభువ ◊ నోన్నత పూతచరిత్ర! సత్కృపా
ద్వీపవతీ! సతీ! సకల ◊ దేవనుతా! శివధర్మపత్ని! నీ
వీపగిదిన్ గృపన్సలుపు ◊ టెంతయు సంతసమమ్మ! యైన నీ
రూపముమార్చి నాసుతగ ◊ రూపము మైకొనుమమ్మ శాంకరీ! 141

క. ఇటు లాడిన మేనకనుడి, నిటలాక్షునిరాణి విని వి ♦ నిద్రప్రేమన్
గుటిలత యొకింతలేకయె, యిటు వల్కెఁ సుధారసంపు♦టిమిడిక యమరన్. 142

ఉ. మేనక! మున్ననీతపసు ♦ మెచ్చినరంబిటులిచ్చి యిప్పుడ
ద్దాని ఘటించితిన్ గుఱుతు ♦ దట్టుటకై యిటునా స్వరూపమున్
బూనితి నిప్డు దీనివిడి ♦ పుత్రికయూక్తి జెందుదాన సం
తానముదంబు నొందుఁ డగ ♦ తల్లజమూళియుఁ బుణ్య వీఫునున్. 143

గీ. దేవతలకార్యభర మిఁక ♦ దీర్చుదానఁ
బరఁగఁదరుణేందుధరుఁ జెట్ట ♦ వట్టుదాన
దుర్మతులయాస లడఁగఁటఁ ♦ దనుముదానఁ
బెనుచుదాన శుభంబులఁ ♦ బేర్మిమీఱు. 144

క. నాయందు దుహిత్భావము, సేయుఁడు ననుఁ బెంచి పెండ్లి ♦ సేయుఁడు ప్రేమన్
రాయుఁడు పాపచయంబుల, వేయుఁడు పరిత్రాణసౌఖ్య♦విజయధ్వజమున్. 145

వ. ఇట్లుచెప్పి యుప రతేపతి తపోవనంబున నాన్మీకమూలమ విశేషంబున బాలికాకృతిన్ దనరి రోదనంబుచేసిన మేనకయును దత్సంగతాళీజనంబులును ననన్య సామాన్యంబగు నబ్బాలికాతేజంబున కక్ష జంబొంది కడున్నడు సంతసంబొంది రాసమయంబున. 146

గీ. పుటుటి పానుపునందు వి♦స్ఫురితగతులఁ
బరఁగు బాలాతనుప్రభా♦పటలి నర్ధ
రాత్రమున వెల్లు దీపములి ♦ రహినిఁ దక్కి
చిత్రగత దీపములఁబోలి ♦ చెలఁగె నపుడు. 147

—* హిమవంతుఁడు పుత్రీ జన్మోత్సవ మాచరించుట *—

క. పుత్రీ జననోదంతము, నాత్రముగా వచ్చి చెప్పి ♦ నట్టి జనుల కో
మాత్రము గొనఁకక శ్వేత,చ్ఛత్రము నెలనాగుఁ గొనఁగ నం♦చలుఁడఖిలు.మునన్.

గీ. హితులగు మహీసురుల బురో♦హితులఁ గూడి
శైలపతి పుటుటింటికిఁ ♦ జని కుమారిఁ
గనియెఁ గాంతుల గృహమెల్లఁ ♦ గప్పుదాన
నల్లకలువల డాలు వో♦న్నాడుదాని. 149

చ. కని ఘనమైన సంతసము ♦ గ్రమ్మఁగొనంగ నగేంద్రుఁ డాత్మజా
జనన మహోత్సవంబెసఁగ ♦ సల్పె ననల్పములైన వాద్యని
స్వనములు వారసుందరుల ♦ చా నటి మీఱెడు నాటపాటలన్
గొనబుడనర్థి బ్రాహ్మణులకిన్ ♦ దగు దానములిచ్చె హెచ్చుగన్. 150

—* నా మ క ర ణ ము *—

కీ. జాతకర్మంబు లొనరించి ♦ శైలరాజు
మునులతో మంచి సుముహూర్త ♦ మునను సుతకు
నామకరణంబు చేసినా ♦ నాక్షణములఁ
బంచిపెట్టెను యాచక ♦ ప్రతతి నపుడు. 151

కీ. కాళి! కామేశ్వరీ! శివ! ♦ కామసుంద
రీ! లలిత! ఆర్య! చండిక! ♦ బాల! యసుచుఁ
బేరులను బెట్టి యెంతయుఁ ♦ బ్రియము మెఱయఁ
బిలిచిరా బాలికను నింపు ♦ పెంపుగదుర. 152

క. పర్వతపతియూ హిమవ, త్పర్వతమున కెలమి నిడు న ♦ పత్యంబగుటన్
బార్వతి యనుపేరునునీ, యుర్వీ గ్రైసేసె నాపె ♦ యుచితవిధముగాఁ. 153

*కీ. అఖిల జగదంబయై సము ♦ దారకరుణ
జగములన్ గాచుచుండుటఁ ♦ బర్వ నుసయ
టంచుఁ బేరును దాల్చి యీ ♦ యనసియందుఁ
బరఁగునెల్లర మదులను ♦ ముదమొప్ప నిడుచు. 154

క. నానావిధ గానంబుల, నానగతిఁ గాయకాగ్ర ♦ ణులు సల్పిరి సు
శ్రీనిధి గిరిపతి యాడికిఁ, గానక కానక సుఖంబుఁ ♦ గానుకలొసఁగెన్ 155

కీ. అంత హిమవంతుఁ డెంతయు ♦ సంతసంబె
సంగ నుత్సవమిబ్భంగి ♦ సంతరించి
కూఁతుఁ బలుమాఱుఁ గాంచుచు ♦ శ్రీతమందుఁ
బొంగెఁ బెల్లుదముగ బహు ♦ పుత్రుఁడైన. 156

* అవతిన్యాయం = గతిం మట్టిన-అవ రక్షణే

చ. వలిమల కూఁతురెంతయును ♦ వార్షికకాలమునాఁటి గంగ యు
ట్టుల శరదిందుచంద్రికయ♦టుల్ కమనీయతరాంగియై దినం
బుల నరుసన్ గడున్ బొదలెఁ ♦ బొందుగ బంధుజనంబులెల్ల న
చ్చెలువముఁగాంచి యచ్చెరువుఁ♦జెంది ముదంబును జెంది రింపునన్. 157

క. పలుపురు నందనులొప్పఁగ, గలవారైనను గుమారి ♦ కనుఁగనుచు హిమా
చలుఁడునే దత్పత్నియు ని,మ్మిలఁ ద్ర్యక్షిన్ జెందరైరి ♦ మురియుచు నెపుడున్.

చ. కలిమిగ ప్రాకులెల్ల నన♦కారునెడక్ జిగిరించి పూచి తా
వుల విలసిల్లుచున్నను ద♦వులొక్కనుఁ జూతసుమంబునందుఁ దేఁ
టులు కులశైలవల్లభుఁడ♦టుల్ గొడుకుల్ గడు నెక్కుడున్న ని
చ్చలు సుతనే కనుంగొనుచు ♦ సంతస మొంది చెలంగు నెంతయున్. 159

సీ. సంస్కారవంతమా ♦ చక్కనివాకున్న, జేజంబునొందిన ♦ ధీరుపోల్కి
మహనీయతరకాంతి ♦ మండితంబగు శిఖ, భాస్వరంబైన దీ♦పంబు పగిది
విమలోదకంబున ♦ వెలయు గంగారుచిఁ, గమనీయమైన యా♦కసమునూడ్కి
సరసకవీంద్ర వి♦స్ఫురితమై తగుగోష్ఠి, జానొందినట్టి రా♦జన్యుఁ డట్లు

తే. అఖిల జగముల కంబిక♦యైన యార్య
చేత నిఁక సర్వపర్వత♦శేఖరుండు
పూతుఁడును భూషితుండయి ♦ పొలుపుమీఱి
పుడమియందెల్లఁ గీర్తి వి♦స్ఫూర్తిఁబడసె. 160

—* శ్రీ పార్వతి బాల్యక్రీడాభివర్ణనము *—

తే. పరిబలసింహంబులను గొంతుఁ ♦ బట్టి లాగి,
తెచ్చి యొక్కొ నసుంబెల్లఁ ♦ దిరుగుఁగాళి
గున్నయేనుఁగుఁ గొనివచ్చి ♦ కొమరుఁ డనుచు
నెత్తికొని ముద్దిడును బ్రీతుఁ♦బెనక మెసఁగ. 161

వ. మఱియు నప్పర్వతరాజకుమారి బాల్యక్రీడావినోదంబులఁ దవిలితోడిపడుచులఁ
గూడికొని చదలేటి యిసుకతిన్నెలందుఁ జేరి

సీ. జననినే నిఁకనాదు ♦ సంతాన మీరని, పండ్లోగిరంబులు ♦ పంచిపెట్టు
జగములేలెడు దొర♦సానినే నీరలు, వ్రజలంచుఁ బసువొప్పఁ ♦ బనులుసెప్ప

కామధేనువు నేను • గడమసురభులీర, టంచుఁ గోర్కులను మో • జించి తీర్చు
కల్పవల్లినినేను • స్వల్పలతలు మీర, లని నిజోన్నత్యంబు • నమరఁజూపు

గీ. గురుగు లమరించు బ్రహ్మాండ • గోళ ములని
బొమ్మలను గూర్చు హరిపద్మ • భువు లనుచును
బంతులాడును రవిహిమ • భానులనుచు
శైలరాజకుమారి శై • శవముగూరి 164

ఉ. శారదవేళ హంసములు • జాహ్నవిఁజేరెడునట్లు రేయి వి
స్తారరుచుల్ మహౌషధులఁ • జక్కఁగఁజెందెడుమాడ్కి నదిజన్
జేరెఁ దమంతఁబూర్వజని • సిద్ధము లై తగువిద్యలెల్ల నం
భోరుహనేత్ర దా గురుల • పొంతఁ బఠింపుచునుండ వింతగాన్. 165

సీ. శివయని పిలువఁగాఁ • జెలువ పల్కునుగాని, యన్యోన్యాయఁబుల • కలఁతిసేయు
ఇందుశేఖరము బి • ట్టెలమిఁదాల్చునుగాని, తలఁదాల్పదెన్నండు • తమ్మనగల
గజరిపుబుషభత • ల్లజములనెక్కును, గాని యెక్కుదులాతి • గరుల హరుల
భర్మారవిందసం • భవపరాగవిభూతు, లలఁదు గాని యపు • దస్యలేప

గీ. ములను నిచ్చలుసామగీ • తులనిగాయ
నములలుఁగాని యితరగీ • తములఁ గనదు
శరధను శ్శూలములనె హ • స్తములఁ దాల్చుఁ
గాని యల్పాయుధములఁదాఁ • కందలఁపదు. 166

వ. మతియును.

సీ. బాల వివంచికా • వాదనంబొనరించుఁ, బరమేష్ఠిరాణిసం • బరముఁజెందఁ
కాళి గాత్రమున రా • గముల నాలాపించు, నిందిరహృదయం • బిందువడఁగ
లలిత నర్తనకౌశ • లంబుఁజూపించును, విద్యాధరాంగనల్ • వెఱఁగు జెందఁ
శివచిత్రము లిఖించుఁ • జెలువుగా వలరాజు, రాజ్ఞిధైర్యంబు గ • ర్వంబు నడల

గీ. అనుపమానమనోజ్ఞ కా • వ్యంబు లల్లు
నల్ల గురుకావ్యదేవులు • డిల్ల వడఁగ
బరమకళ్యాణి గిరివరే • శ్వరకుమారి
లీలలేమని లెక్కింపఁ • బోలుఁ బుడమి. 168

—* నారదాగమనము *—

ఉ. నారదమూని యొక్కసుద ♦ నంబునఁ గొండలజేని వీఁటికిన్
భూరితరప్ర మోదమునఁ ♦ బోయి గిరీంద్రునిఁ దారసించినన్
గూరిమి పేర్మి నాతఁడును ♦ గొబ్బునలేచి నమస్కరించి వై
వాఁజెయు వేడ్కఁ బీఠమిడి ♦ పాద్యము నర్ఘ్యమునిచ్చి మెచ్చుగన్ 169

గీ. తనదు కూఁతును రప్పించి ♦ వినయమెసఁగ
మునిపదంబుల కెఱఁగించి ♦ ముఖ్యకార్య
మిదియని తెలంచి విసలుఁడె ♦ యింపుగదుర
నంజలి రచించి యిట్లని ♦ యడిగెఁ బ్రీతి. 170

హిమవం[illegible]ఁ దాన్తి హస్తముఁజూపి ఫలంబులఁ దెప్పుమనుట

ఉ. ఓ మహనీయ దివ్యశరుణోదధి! యో పరమేష్ఠిపుత్రిక
గ్రామణి! మత్సుతాకరము ♦ గాంచి గుణాగుణముల్ గ్రహించి యీ
కోమలగాత్రి యెవ్వనిక♦గున్ దొరసాని మఱెట్టి సౌఖ్యముల్
దా మహిఁజెందునో చెప్పుఁడు ♦ తథ్యము మీవచనంబు ధారుణిన్. 171

గీ. ఇట్టులడిగిన గిరిపతి ♦ యిచ్చనెఱిఁగి, దేవముని కాభిహస్తంబుఁ ♦ దేటిచూచి
అఖిలశుభలక్షణంబుల ♦ నరసిమురిసి యిట్లుపల్కెను భూమిధ♦రేంద్రుతోడ.

శా. శైలేంద్రా! వినుశారదేందుకలనా ♦ సౌరొంది వర్ధిల్లు నీ
బాలారత్నము నీదుకూఁతు రఖిల♦ భాజిష్ణురేఖాఢ్య గో
త్రాలంకారముసేయు మీకుఁ బతి పు♦ణ్యశ్లోక్యమున్ గూర్చు వా
ణీలక్ష్ముల్ పొగడంగ నొప్పు సిరి రా♦ణింపంగ సొంపుంగనుక. 173

వ. వెండియు నజ్జడదారి యెలనగపుఁ[illegible] వాగ్విలాసంబు మెఱయ గిరివరున కిట్లనియె. 174

—* నారదుఁడు పార్వతికిఁ దిరంబిరజటిలఁడు మొదలగు వరుట *—

గీ. అద్రిరాజన్య! నీకూఁతు ♦ హస్తమందు, రేఖలెల్ల సులక్షణ♦రేఖ లైన
నొక్కరేఖ విలక్షణం♦బున్నకతన, దానిఫలమెఱిఁగింతు నం♦తయునువినుము.

గీ. యోగి, నగ్నుండు, కడిఁది బై♦రాగి, గుణము
లేనివాఁడును దలిదండ్రి ♦ లేనివాఁడు

అశివవేషధరుం డౌఁగ ♦ డసభిమాని
నీదు కూఁతును బెండ్లాడు ♦ నిజము వినుము. 176

వ. అనినంత

మత్తకోకిల. కాళి నారదమౌని పల్కులఁ ♦ గ్రాలుభావమెఱింగి యా
క్కాలకాలుఁడె యాత్మనాథుఁడు ♦ గాఁగలండని యెంచి లో
జాల సంతస మొంది చిత్తము ♦ శంకరాంఘ్రులఁ జేర్చి తా
నాలకింపుచునుండె వారి పి♦యాతురోక్తుల నెంతయున్. 177

క. నారదమునిపల్కుల విని, భూరివ్యసనమునఁ గుంది ♦ భూధరుఁడును మే
నారమణి యెట్లకేలకు, సైరణఁగొని యిట్టులనరి ♦ చనవున ముని తోఁ. 178

చ. అలమటఁ జెందె డెందము మ♦హాత్మ! భవద్వచనం బమోఘ మీ
యలజడి కెట్లులోర్తు మఁట♦మా! పలునోములు నోఁచి కన్న యీ
లలితకుమారికిఁ బతి వి♦లక్షణుఁ డేర్పడ మాదు జీవితం
బులు చెడు దీని మార్వఁగల ♦ పొంకము గల్గినఁ దెల్పుఁడీ దయన్. 179

—* గిరిరాజుతో నారదుఁడు పార్వతి శివపత్నియగునంట *—

ఉ. నావుడు నారదుండ ని మ♦నఃప్రియ మొప్ప నగాధిరాజ! మీ
రీవిధి కించనొందఁదగు ♦ నే! విధి చెప్పుము దిద్దఁబోలునే?
భావమునందు నేనొక యు♦పాయము నారసి చెప్పెదన్ వినుం
డీ వగపెల్లఁబాసి సుఖ♦మే సమకూరెడుభంగిగా నికన్

గీ. వినుఁడు శివునందు నేనన్న ♦విధము లెల్ల, నెల్లుఁగావున నతని కీ♦చేడె నిచ్చి
పెండ్లిఁగావింపుఁ డట్లైనఁ ♦ బేర్మియలరు, నెల్లదోషంబు లొక్కట ♦ నింకిపోవు.

గీ. ప్రభులయెడ దోస మొక్కింత ♦ వంతనిడదు
లాతియుం దనియే దుఃఖ♦హేతువగును
స్వర్ణదీపావకార్కుల ♦ చంద మిందు
నరయు మెచ్చోటనేని య♦హార్యతిలక! 182

క. కావున నీప్రియసుత యగు, నీశివ నాశివునకొసఁగి ♦ యింపుగ బెండ్లిఁ
గావింపుము కులమలరఁగ, నీవెత యంతయును దొలఁగు ♦ నెగడుసుఖంబుల్.

చ. శివుఁ డఖిలేశ్వరేశ్వరుఁడు ♦ శిష్టజనావనబద్ధకంకణుం
డవికృతుఁ డపరిమేయుఁ డఖిలామరపూజితపాదపద్మ్ముఁ డు
ద్భవనిధనంబులన్ గనని ♦ బల్లిదుఁ డిద్ధతబోధనాగ్ర్యవై
భవుఁడు సమర్థుఁ డెందు నిరకుఁ ♦ బర్వతరాజవరేణ్య! యూరయన్. 184

వ. ఇవ్విధంబునఁజెప్పి యమ్మునిప్రవరుండు వెండియు నిండువేడుకన్ గొండల
దొరతో నిశ్చితంబుగ నిట్లనియె. 185

చ. కులగిరిరాజ! నీయనుఁగు ♦ కూఁతురు రూఢిగ రాజమౌళినే
ఎలచి వివాహమాడు నిది ♦ వాస్తవమెంతయు వీరలొండొరుల్
బలితపుఁ బ్రేమబంధమునఁ ♦ బాయని తీయని చెల్మికల్మిసాం
పెలయఁగ సర్వసౌఖ్యముల ♦ నెప్పురహింతురు గాంతురెన్నికన్. 186

మ. మఱియున్ నీదుకుమారి సాధ్వియు నిలిం ♦ బ్రగ్రామణీభామినీ
శ్వరియై యీశ్వరుఁ బ్రీతుఁజేయుచుఁ దప ♦ శ్చర్యఁ హిరణ్యాభయై
ధర గౌరీప్రథఁ జెందుఁ గారుణికచే ♦ తన్మూర్తిరాణింప ని
ర్జరకార్యంబు ఫలింపఁజేయు సురలా ♦ శాసించి భాసించగన్. 187

గీ. దేవదేవునిఁ జేపట్టి ♦ దేవులైన, హరివిరించి ప్రముఖులచే ♦ నర్చలొంది
అఖిలభువనంబులకుఁ దాన♦యధికయగుచుఁ, బరఁగునీపుత్రి నీహర♦పర్వతేంద్ర! 188

గీ. పరమమై రాగ్యభావవి♦స్ఫారహృదయుఁ, డైనరుద్రునిఁ జెందియు♦నార్య తనదు
మేలిగొనములకలిమి న♦మేయతపము, బలిమిశంకరదేహార్ధ♦భాగమొందు. 189

క. ఈ కన్నెనుదక్క శివుం, డేకాంతను బెండ్లియాడఁ ♦ డిది నిక్కం బి
ట్లేకాంతముగాఁ జెప్పితి, నీ కో నగరాజతిలక! ♦ నిలుపు మిది మదిన్. 190

క. కావున నీ కన్నియ నీ, వే వేళనుగాని యొప్ప ♦ కీయఁగ మదిలో
భావింపకు మీమె మహా, దేవుని సొత్తనుచు మిగులఁ ♦ దెలియు మగవరా!

గీ. ఇట్లు నారదమును యన ♦ హిమనగేంద్రుఁ
డిట్లనియె విన్మి మౌని వ♦రేంద్ర! యొక్క-
మనవి శివుని గుఱించి నే♦వినయయట్లు
నీదు సన్నిధిఁ జెప్పికొ♦నియెద నిపుడు, 192

సీ. దాక్షాయణీసతి ♦ తనువుఁబాసిననాఁట, నుండి విరాగియై ♦ యుండెననియు
సంగంబువిడిచి నిర్జరగోచరముగాని, ఘనతపంబొనరింప♦గడఁగెననియు
నక్షయంబై శివం♦బై పరబ్రహ్మమై, యలరుస్వాత్మమున నె♦ప్డలరు ననియు
నిర్వికారంబగు♦నిజరూపముననుండి, మానసంబును దింప♦బూనఁడనియు

గీ. మున్నుసతితోడ వేఱొక♦కన్నె నెప్పుడు, పెండ్లియాడను నేనని♦ప్రియమెసంగ
బాసఁగావించెననియుఁ గై♦లాసభర్త, కిన్నరులు వచ్చిచెప్పుదు♦రిన్నగమున.

క. అట్టిశివుండు మునీశ్వర! బిట్టుగ వేఱొక్కసతినిఁ ♦ బెండ్లాడఁగ ని
ప్పట్టునఁ దలంచుఁ బెట్లని, గట్టులతోఁ డూరకున్నఁ ♦ గనిమునియనియెన్. 194

చ. గొనకొని దక్షపుత్రి ప్రతి ♦ కూలతనొందినతండ్రిమీఁదియీ
సునఁ దనమూర్తిఁ బాసి త్రిద ♦ శుల్ మెఱపెట్టిన మీఁద మీదునం
దనయయి పుట్టుఁ గాళికగ ♦ దక్షజ కీమెకులేదు భేద మీ
శునిసతియై కరంబలరుఁ ♦ జుమ్మీలుమాను ధరాధరాగ్రణీ! 195

గీ. తన కుమారిక పూర్వవృ♦త్తంబు సర్వ
మును మునీంద్రునితోఁ హిమ ♦ భూధరుఁడు వ
ధూసుతుల కెట్టిదుట విని ♦ పాసె నంది
యంబు నెల్లను దన హృద♦యంబునందు. 196

గీ. కాళి తన పూర్వజన్మంబు ♦ కథనమును ది
టంబుగా నీశుఁ జేపట్టు ♦ టయును నార
దు నుడివిని సిగ్గుచేత న♦ధోముఖయును
సస్మితాస్యయునైయుండ ♦ జనకుఁడంత. 197

చ. కని తనపీఠమం దుమను ♦ గ్రిచ్చఁజుఁ జేర్చి కపుంగలించి మో
మునఁ దనమోముఁ జేర్చి శిర♦మున్ వెస ముద్దిడి చెక్కిలం గరం
బున నరుదొప్పఁగాఁ బుణికి ♦ పొందుగ హర్షముఁ జెందియుండ న
మ్మునిని గిరిరాజుఁ దత్సతిఁ ♦ బూర్తిగఁ బ్రీతులఁజేయ నిట్లనున్. 198

ఉ. పర్వతిరాజ! నీతనయ ♦ పన్నుగఁ గొన్నిదినాలమీఁద సౌ
పర్ణ బృందకల్పిత స♦పర్యల నొందుచు నాదిమూర్తియున్
సర్వజగత్ప్రభుండు సగు ♦ శర్వుని యంకతలంబునెక్కి యా
యుర్వీదలంప రాసి కను♦లొందని వైభవమొందుఁ బొందుగన్. 199

గీ. అని ప్రియంబుగ వారల యంతరంగ,ములను సంతోషభరమునఁ బొంగఁజేసి
అమరమౌని యభీష్టంగ సరుగుటయును, వారలంత గృహంబులోఁ బలికిఁజనిరి.

గీ. కొంత కాలంబుచనినంతఁ గుధరవరుని, రాణిమేనక తనమనోరమణు గన్ని
ధానమునకేగి వేగఁబా దములకెఱఁగి,యిట్టులడిగెఁ బ్రియోక్తులనింపుగదుర.

—* హిమవంతునితోఁ మేనక పార్వతికిఁ బెండ్లిసేయు ఘట్టము *—

ఉ. నారదుఁ డట్లు మీయెదుర నాఁడు వచించిన జాడయేమొ? నే
నారయలేకయుంటిని యథార్థము స్త్రీజనచాపలంబునన్
గూరిమిపుత్రి కిప్పు డనుకూలముగా వరుఁగూర్చి పెండ్లి వి
స్తారతరప్రమోదమున సల్పుఁడు వల్పుఁడు నాధ! నావ్యధన్.

క. ధనమును బ్రాయము చక్కం, దనమును దావ్యివిపేక దాఢ్యంబులు పా
వనమైన వంగడము గ, ల్గిన నరునకుఁ గన్నె నిడవలెఁ సుతయలరన్. 203

ఉ. సుందరరూపమున్నను వచోగరిమంబది సున్న యద్దియు
న్నం దగుభాగ్య మబ్బదు ఘనంబది గల్గిన నీడుజోడునుఁ
బొందికఁ గాంచ వవ్వియును బొల్పెసలారినఁ బ్రాపనాన్వయం
బందికఁ జెందదొక్కయెడ నన్నియుఁ గూడు టలభ్యమేరికిన్. 204

వ. ఐనను

క. ఏలాఁటివానికైనను, బాలిక నీయంగఁ దలఁప వచ్చునె? తమక
న్యాలావణ్య గుణంబులఁ, బోలిక నరయంగవలదె పురుషవరేణ్యా!

చ. అలరుల సెజ్జయందు లలి తాంగిక దూఁ బవళించి నిద్ర నొ
త్తిలి పొరలంగఁ గెంపడరి దేహము గందెడుఁ గుందకోరకం
బుల నెపుడేని నెచ్చెలుల పోటికినై చిదుపంగఁ గల్కి ప్రే
ళులఁ గఱగట్టు నెత్తురిల లోఁగని నామొకొయిట్టి కన్నెలన్. 206

గీ. అనుచుఁ గన్నీరు దోఱఁగన గాధిరాజ,రమణి నాథునిపదములఁ బ్రాలియున్న
నన్నగోత్తముఁడత్యాదరమునఁ, గౌగిటన్ జేర్చియిట్లనె గారవమున. 207

చ. వినుమికదేవి! దేవమని విజ్ఞశిరోమణి చెప్పినట్టి పా
వనవచనంబు బొంకగునె? వద్దిక వేఱుతలంపు లింపుమై

దనయకు శంభుఁ గూరిచి యు ♦ దారతపం బొనరింపు మంచు బో
ధను బొనరించి పంపు నియ ♦ తంబుగ దాన శుభంబు సేకుఱున్. 208

క. అగుణములన్నియు శివు నెడ, సుగుణములై పరఁగువినుము ♦ సుందరి! యిఁకనా
యగణిత తపోనిధానుఁ, డగజను వెండ్లాడుఁ దపము ♦ నర్మిలిసేయన్. 209

వ. అనుచుఁబుని యాసీసుంతినీలలామంబు పెనిమిటి పలుకుల కలరి కూఁతుఁ దప
శ్చరణంబునకై శిక్షన్ బొనర్చు పొంచు నాపెసమీపంబునకున్ జని యనన్య
సామాన్యంబగు నబ్బాలిక సౌకుమార్యశుర్యతన్ గని తపోవ్రతం బుపదేశింప
నోడి కన్నీరుమున్నీరుగాఁ గార్చుచున్నఁగాంచి యన్నగరాజకుమారి నిజ
జననీమనోగతం బెఱిఁగి తగుభంగి నూరడించి యిట్లనియె. 210

—* పార్వతి స్వప్నవృత్తాంతము *—

శా. అమ్మా! స్వప్నముఁగంటిఁ జెప్పెదను వి ♦ న్మా! నేటి ప్రత్యూష పూ
ర్వమ్మం దొక్కతపస్వి విప్రుఁ డనుకం ♦ పన్ శంకరానుగ్రహా
ర్థమ్మై న న్నుఁ దపంబుఁజేయుమని హ ♦ ర్షంబొప్పఁగా శైవమం
త్రమ్ముఁ జెప్పి చనెన్ విచిత్రమగు వృ ♦ త్తం బిద్ది యోజింపుమా! 211

చ. కలయనరాదు నిక్కువము ♦ గా శివమంత్రముఁ జెప్పిపోయెఁ దాఁ
గల యది కాదనందగదు ♦ కన్నులు మున్నగు వానితెల్వి యే
మలరదు తల్లి! దానఁ గడు ♦ నక్కజమా మదికంచుఁ జెప్పఁగా
వలిమలరాణి బిట్టలరి ♦ వల్లభు నల్లనఁబిల్చి పేర్మిమై. 212

కీ. తనయఁగాంచిన కలఁ గల ♦ త్వమంతఁ
గాంతునకుఁ దెల్ప నాతండు ♦ గరము మురిసి
తాను గాంచిన కలతీరుఁ ♦ దన వధూటి
కిట్లు చెప్పెను సంతోస ♦ మినుమడింప. 213

—* హిమవంతుని స్వప్నవృత్తాంతము *—

ఉ. నాకల నొక్క దివ్యఋషి ♦ నాథుఁడు నారద బోధితాంగకుం
డీ కుధరోపకంఠమున ♦ కింపుమెయిన్ జనుదెంచి సంయమ
శ్రీకులు మానులెన్నఁగ గ ♦ రిష్ఠ తపోవ్రతమున్ బొనర్చఁగా
వీక్షఁగడంగ నే సుతను ♦ వేగొని యా ఘనుపాలికేగితిన్. 214

కీ. పోయి కనుఁగొని నేనల్ల ♦ పురుషవరుని
నారదోక్తవరునిగాఁగ ♦ నమ్మి మ్రొక్కి
సేవకై యుంతు నాకూఁతు ♦ సెలవొసంగు
మంచుఁ బ్రార్థింపఁగా నిషే♦ధించె నతఁడు. 215

కీ. అంత నాకూఁతునకు వారి ♦ కపుడు చాల
సాంఖ్య వేదాంతరీతుల ♦ జరిగె వాద
మవ్వ డాస్వామి నెనరొంది ♦ యాజ్ఞనొసఁగ
నుంచితిని వారికడఁ గూఁతు ♦ మించుఁబోఁడి. 216

ఉ. కూఁతురు యోగివర్యునకుఁ ♦ గూరిమి పేరిమి సేవఁ జేయుచున్
జేతము సంతసంబలరఁ ♦ జేయుచునుండె నటంచు స్వప్నమున్
రాతిరి దెల్లవాఱుతఱి ♦ రాణిరొ! కంటిని తత్ఫలంబిఁకన్
జూతము కొద్దిరాల మిది ♦ శోభనసూచనమంచుఁ దోఁచెడున్. 217

క. అని యిట్లు శైలపతి, తన గేహినితోడఁ జెప్పి ♦ తా స్వప్నఫలం
బునుగను పూనిక నుండెను, మనసున శివచింతనంబు ♦ మల్లడిగొనఁగన్.

మత్తకోకిల : సూతుఁ డిట్లు నచింపఁగా విని ♦ చోద్యమంది మునీశ్వరుల్
సూతు సద్గుణపూతు నాదృతిఁ ♦ జూచి యిట్లని రింపుమై
భూతభర్త శివుండు రాజత ♦ భూధరంబున నిప్డు తాఁ
జేతమం దిరవొంది యెయ్యది ♦ సేయుచుండెనొ చెప్పుఁడీ. 219

క. అని మునులన సూతుండిట్లనె వినుఁ డనఘాత్ములార! ♦ యభవుఁడు దాఁ బ
ట్టినిఁబాసిన యదిమొదలుగ, ఘనతర తాపానలమునఁ ♦ గ్రాఁగి వెగడునన్.

చ. తిరిగి ధరిత్రినెల్లెడ న ♦ దేవరుసన్ మరులొంది జీవితే
శ్వరిని మనంబునన్ మఱువఁ ♦ జాలక తద్గుణజాల వైభవం
బరుదుగఁ గింకరోత్తముల ♦ యాత్మలు దల్లడమొందఁ జెప్పుచున్
దిరుగ నిజాద్రిఁ జేరెమది ♦ ధీరతఁజేకొని యెట్టకేలకున్. 221

చ. త్రిగుణములన్ దొలంగి వికృ ♦ తిన్ గొననట్టి నిజస్వరూప మి
మ్ముగఁ గనుచున్ జిరం బిటుల ♦ భూరితరాతులితప్రమోద పూ
రగతమనస్కుఁడై కడు వి ♦ రాజిలె సన్ముని రాజులెల్లఁ జ
క్కఁగ నిఁకయోగమర్మములఁ ♦ గర్మఠులై తనయొద్ద నేర్వఁగన్. 222

—* శివుని లలాటఘర్మజలమునుండి కుజుఁడుపుట్టుట *—

ఆ. అట్లు చాలకాల ♦ మరిగినవెంబడిఁ, బ్రీతి మొక్కినాఁడు ♦ శివునినొసటి
ఘర్మవారికణము ♦ గ్రక్కునఁ బుడమిపైఁ, జింద బాలుఁడగుచుఁ ♦ జెలువుమిగిలె

సీ. ఆజానులంబబా ♦ హాచతుష్కమువానిఁ, బద్మరాగారుణ ♦ ప్రభలవాని
నందంబుఁజిందు మే ♦ లగుమోమునగలవాని. రాణించు వెడఁదయు ♦ రంబువానిఁ
గమనీయమైన ♦ యాకారంబు గలవానిఁ, బరులకసాధ్యుఁడై ♦ పరఁగు వాని
దివ్యతేజంబులఁ ♦ దెలివిమించెడువాని, గంభీరదృష్టులఁ ♦ గాంచువాని

గీ. జననమునుజెందియున్నత ♦ స్వనమెసంగ, రోదనముసేయువాని న ♦ త్యాదరమున
నత్తిగొనివచ్చియప్పుమ ♦ హేశునెనుట, నిలిచియుండెను ధాధర ♦ ణీవధూటి.225

గీ. నుతునిఁ గనితెచ్చి నిలిచిన ♦ సుందరీ ల, లామ తీవఁబరికించి కై ♦ లాసభర్త
మందహాసంబుచింద నా ♦ నందసాంద్ర, వచనముల నిట్లు పలికె న ♦ వ్వసుధతోడ.

చ. ధరణివధూటి! నీవు గడు ♦ ధన్యవు నాదు శ్రమాంబుజన్మఁడై
యరుదుగ నీయెడన్ బొడమి ♦ నట్టి తనూజుని వీనిఁ బెంపు మా
దరమున నిక్కమారుఁడు త్రి ♦ తాపవిహీనుఁడు సద్గుణాకరుం
డురుసుఖదాత నీకగు మ ♦ దుక్తి గ్రహించి గ్రహింపు మర్భకున్. 226

ఉ. భూమియు నట్లకాకయని ♦ పుత్రునిఁ దోడ్కొని పోయి పెంపఁగా
భూముఁడటంచుఁ బేరుఁగొని ♦ బాలుఁడు వృద్ధినిఁజెంది కాశికా
ధామముఁజేరి యందు హిమ ♦ ధామశిరోమణిఁగూర్చి నిష్ఠ ను
ద్దామతపంబుఁజేసి మహి ♦ తంబగు శంభు ననుగ్రహంబునన్. 227

క. గ్రహములలో నొకబలవ, ద్గ్రహమై భార్గవుని పదము ♦ కన్నను మీఁదన్
బహుతరవిభవాస్పదమై, రహిమీఱెడు మండలమున ♦ రాజయ్యెదగన్. 228

—* శివుఁడు హిమాద్రికి వచ్చి తపంబు సేయుట *—

గీ. జగదధీశ్వరుఁ డంతట ♦ శైలరాజ, పుత్రియై జగదీశ్వరి ♦ పుట్టుటయును
నెనిమిదేండ్లవయస్సున ♦ హించుటయును, నాత్మయందు నెఱింగియూ ♦ ల్లాదమొందె.

వ. అంతఁ గొంతకాలంబు చనుడు.

శా. గంగాభంగతరంగరంగదురుశృం ♦ గగ్రావతశీతాచలో
త్తుంగాధిత్యకయందు డెంద మలరన్ ♦ దుర్దాంతభంగిన్ దవం

బుం గావింపఁగడంగి భృంగిరిటుఁడున్ ♦ మునీంద్ర గణేంద్రాళితో
డం గూలాంతకమూర్తిఁ గొల్చి గిరిరాట్పుత్రీస్థంబు నాస్థోన్నతిన్. 230

ఆ. బ్రహ్మపురమునుండి ♦ పరమపావనియైన, గంగ యువతరించెఁ♦గడఁగి యెచట
నటవసించి తపసు ♦ నారంభమొనరించె, మౌనులలరఁ జంద్ర ♦ మౌళియపుడు.

మ. నిరపాయంబయి నిర్వికారమునునై ♦ నిత్యంబునై యాశ్రయాం
తరశూన్యంబయి జోతిరూపమయి యద్వైతంబునై సంవిదా
కరమై సర్వజగన్మయంబునయి మే♦లున్నట్టి స్వాత్మానుసం
ధు రహిన్ ధ్యానఁజే దియుండె గణసం ♦ గూఢ ఘట్టుండఁగన్. 232

ఉ. నందియు భృంగి మున్నగు గ♦ణప్రవరుల్ మఱిగొంగఱుండుఁ బా
లేందుకిరీటుఁ జిత్తసహి♦తేష్ట సపర్యలఁ గొల్చుచుండిరిం
కం దమమొప్ప భావనవిధి ♦ గాంచి వసించిరి కొందఁకింకనుం
గొందలు ద్వారదేశమునఁ ♦ గోలలఁ దాల్చి వసించిరిమ్మగన్. 233

—* హిమవ త్తుఁగు శివుని సం ర్శించుట *—

గీ. హిమగిరీశ్వరుఁ డంత స♦ర్వేశ్వరుండు, ప్రమథనాథులతోడఁ ద♦పంబుఁజేయ
నోషధిప్రస్థభూమిఁ దా♦నొందెననుచు, విని పరిజనంబుతో వచ్చి♦వేగిరముగ.

సీ. విరియఁబూసినమల్లెవిరుల మొత్తమ్ములఁ, చందమొప్పెడు మేని♦చాయవాని
గందపుంబొడికన్నఁ ♦ గరము ధావళ్యంపు, పసిమాఱు భసితలే♦పంబువాని
నెలదేఁటిదాఁటుల♦చెలువుఁగలంచునై, న్యమునిమాఱు సలుతభా♦గ్యంబువానిఁ
గెందమ్మిమొగ్గల ♦ యందంపుపెంపునై, రింపని యడుగుల ♦ సొంపువాని

గీ. నమరు నఱుమోడ్పు కనుదోయి ♦ నలరువానిఁ
బ్రౌఢ నాసాగ్రదృష్టియై ♦ పరఁగువాని
నొనరఁ బద్మాసనమునఁ గూ♦ర్చున్నవాని
నఖిలలోకేశ్వరునిఁ గాంచి ♦ హర్షమునను. 235

ఉ. సాఁగిలి మ్రొక్కి గంధ సుమ♦సారముఁ బాద్యము నర్ఘ్యమిచ్చి ని
ష్ఠాగరిమన్ మనోజ్ఞహరి ♦ చందనపుష్పఫలార్చనంబులన్
వేగనొనర్చి యచ్చమగు ♦ వేడ్కఁ భయంబును భక్తియున్ మదిన్
లోఁగఁగఁజేయ నమ్రతను ♦ లోఁగొని యంజలిఁబూని యిట్లనెన్. 236

క. దేవాదిదేవ! శంకర!, నీవెకదా! సకలభువన ♦ నికరమునకు ర
క్షావహుఁడ వారయ మహా, దేవ! కపర్దీ! గరిష్ఠ ♦ దీవ్యత్కీర్తీ!

సీ. నిర్గుణుండైనను♦నిత్యంబు భక్తుల, నాఁకఁగ సగుణుఁడౌ ♦ చతురుఁ డెవఁడు
సర్వలోకనివాస ♦ చతురుఁడైనను వెండి, కొండయందుండు నా♦థుండెవండు
దేవరాజకన్యల్ల ♦ దేవుండుతానయ్యు, యోగిరూపొప్పుచై ♦ రాగియెవఁడు
ఏకాంతలెఱుఁగని ♦ యీశ్వరుండైన భ, క్తప్రీతిఁగాంక్షించు♦ధన్యుఁడెవఁడు.

గీ. త్రిగుణములకును నాప్రళ♦యకినినీశుఁ, డై పరాజిల్లునప్పర ♦ మాత్మయెవఁడు
హరివిరించుల యూడిగ♦మందునెవ్వఁ, డట్టినీకు నమస్కార ♦ మాదిమూర్తి!

క. వాగీశరమేశులక, వ్వాగీశరమేశ్వరత్వ ♦ వైభవము నిలఁ
బాగొప్ప నిడిన దాతవు, యోగీశ్వర! నీవకాదె ♦ యుచితరకరుణన్. 239

ఉ. నీదుచరిత్ర మెన్నరజ♦నీకరశేఖర! శక్యమౌనె దా
మోదరకాంచనోదరము♦ఖో త్తము నిర్జరపాళికెల్ల నా
మోద మెసంగభక్తజన♦పుంగవకోటికిఁ జెల్లునద్ది నీ
వాదర బుద్ధివారల ర♦యంబునఁజేరుట లోకనాయకా! 240

ఉ. భాగ్యముగాదె నీవిటఁగ్ల ♦ సానిధ! యీప్రమథాళితోడ వై
రాగ్య మతిన్ దపోవ్రత భ♦రంబు వహింపఁగఁ జేరుచెల్ల నన్
యోగ్యునిఁ జేసి తిప్పుకుల ♦ మున్నతిఁగాంచె వరించె నల్ల నీ
భాగ్యరమామనోజ్ఞపరి♦భాసితచారుకటాక్షమాలికల్. 241

ఉ. ఇఁకను మహేశ! సేవకున ♦ కెద్దియునేని పనిన్ ఘటించి తా
వకపరిచారకవ్రజము ♦ వంక ననున్ గొని యీదరింపు మే
నకలుష చిత్తవృత్తి ముద ♦ మంది యొనర్చెద నీదుసేవ మా
మకహితపుత్రబాంధవ స ♦ మాజముతోడ దయామయాత్మకా! 242

గీ. ఇట్లు గిరిరాజు పలికిన ♦ నీశ్వరుండు
విని కనులువిప్పి పర్వత ♦ విభుని వాని
గణమునుఁగూడఁ దాఁ బొడఁ ♦ గాంచి యవుడు
మందహాసం బెసంగ ని♦మ్నాడిక్కుఁ బలికె. 243

చ. వినుము ధరాధరేశ్వర! పవిత్రునిగా నిను నెంచి నీదు పా
వనశిఖరప్రదేశమున ◆ బాధతపం బొనరింప వచ్చితిన్
మునులకు నిర్జరేందుల కమోఘతపస్వుల కిష్టభూమియై
యొనరు మరున్నదీసురుచిరోదకపూతము నీతటం బిలన్. 244

ఉ. చేయుదు నిందుఁ నేఁ దపము ◆ శీతమహీధర! కొన్ని నాళ్ళు నీ
వీయెడ కిష్టులౌ దిరుగ ◆ నీయకు నాదు తపోంతరాయముల్
సేయఁగనీయ కీయదియె ◆ సేవయగున్ బరమోత్తమంబుగాఁ
జేయుము తత్ప్రియత్నమిఁకఁ ◆ జేరుము నీదు గృహంబు నింబుగన్. 245

గీ. ఇట్లు జగదీశ్వరుండు గిరీశ్వరునకు, జెప్ప నిని గట్లజేఁడప్ప ◆ డొప్పుమీఱు
చనవుతోడుత నిట్లనె సంతసం బె, సంగ దేవాధినాథుని సముఖమందు, 246

క. ఏమని చెప్పుదు మీతో, బ్రేముడి నాపత్రిస్థుసకు ◆ విచ్చేసి మహా
త్మా! మధురోక్తుల నిట్లనఁ, గా ముదమగ్గలముగాఁగఁ ◆ గడలుకొనె మదిలో.

ఉ. వెగ్గలమైన నిష్ఠఁగొని ◆ వేలుపు లుగ్రతపంబుఁజేసి ని
న్నగ్గలికన్ గనన్ గడఁగ ◆ నందకయుందువు నారికట్లు నా
నిగ్గగు భాగధేయమున ◆ నీవ యిటుల్ గరుణాసమాయుండవై
దగ్గఱఁ జేరినాఁడ విటు ◆ తాపములింకె మహాత్మ! నాకిఁకన్. 248

శా. నాకన్నన్ ఘనుఁడొక్కఁ డీ జగములోనన్ లేఁడు లెక్కింపఁగా
నాకీడైన నరుండునుకఁ గలుగఁడొన్నన్ నాము ప్రస్థాపనన్
లోకాధీశ్వర! నీవుచేరి తపసున్ ◆ యోజించుటన్ జేసి య
న్నాకాధీశునికన్న మిన్నయగుదున్ ◆ నాగేంద్రచర్మాంబరా! 249

చ. పరఁగఁ దపంబుఁజేయుము సుపర్వశిరోమణి! యంతరాయముల్
దూరయునె నీతపంబునకుఁ ◆ దోరపుఁగూరిమిపేర్మి నీదు నె
కరు గిరిరాజవర్యుఁ డొడికమ్మగ సేవయొనర్చు నింక ను
స్థిరమతితోఁ స్వతంత్రతను ◆ జేకొని కైకొను నాదుసేవలన్. 250

క. అని వినయమ్మున యమదమ,నునితో నగరాజు ప్రియపు ◆ నుడికారముచొ
ప్పునఁబలికి తనదు గేహం,బున కేగి వచించె సర్వ◆మును దన ప్రియమున్.

చ. అనుచరవర్గమున్ బిలిచి ◆ యాతఁడనెన్ వినుఁడింకమీఁద స్వ
ర్ధుని దిగునట్టిచోటి కెవరుఁ జనఁగూడదు పోయిరేని శి

తీను బొనరింతు వారలను ♦ భూతుకరీతి నిజంబు నాదుశా
సనమిదియంచుఁ బ్రస్థమునఁ ♦ జాటుఁడు నెల్ల రెఱుంగునట్లుగాన్. 252

వ. అని పనిచిన నవ్వీరలు.

క. గంగావతరణమున కే, గంగాఁదగఁదెవరుఁ గొంత♦కాలంబిటు లా
గంగావలె జేఁడేపడఁ, గుఁగా శిక్షించు నాజ్ఞ ♦ గడచినవారిన్. 253

—* హిమవంతుఁడు పార్వతీ పరిచర్యలఁ గొనుచుండ మని శివు నర్థించుట *—

ఆ. ఇట్లు సాఁటుటయును ♦ హిమవంతుఁడెంతయు, సంతసమున నీశు ♦ సన్నిధాన
మునకుఁబోయె దివ్య♦పుష్పఫలంబులఁ, గొనియుఁదనదుసుతను♦గొనియుమఱియు

క. చని ధ్యానతత్పరుండగు, ననఘుని లోకాధినాథు ♦ నాదటఁగని వం
దన మొప్పఁజేసి పూల్పం, డ్లను నొసఁగి సుతనునిలిపి యొ♦డయనికెదురుగాన్.

ఉ. ఓ కరుణాపయోనిధి! మ♦హోన్నత పూతచరిత్ర! నీదు సే
వాకుతుకమ్ముతో నిటకు ♦ వచ్చె మదాత్మజ దీనిసేవలన్
జేకొనుమయ్య! ప్రత్యహము ♦ సేవయొనర్చు సఖీసమేతయై
తేఁకువతోడ నాయెడ వి♦ధించిన మేటియనుగ్రహంబునన్. 256

—* శివుఁడు పార్వతీదేవినిఁ జూచుట *—

వ. అని యభ్యర్థించిన మహేశ్వరుండాలకించి.

సీ. కనివిని యెఱుఁగని ♦ ఘనతరసౌందర్య,ధుర్యయం చాత్మకుఁ ♦ దోఁచుదాని
దక్షకన్యకకన్నఁ ♦ దద్దయుఁ జక్క–ంద,నముగల్గి శీఘ్రుల ♦ నమరుదాని
ఘనయోగులకునైనఁ ♦ గందర్పవికృతి స,ల్పంజాలినట్టి రూ♦పంబుదానిఁ
గాననంతయునుం బ్ర♦కాశింపఁజేయు ది,వ్యంబైన కాంతిపుం♦జంబుదాని

కీ. నభినవంబైన జవ్వనం♦బమరుదానిఁ, నమరుకస్తూరికాఘుమ♦ఘుమలదాని
నఖలలోకంబులకు మూల♦మైనదాని, బర్వతేంద్రకుమారియై ♦ పరఁగుదానిఁ

సీ. కలువతోకల మించఁ ♦ గలకనుంగవదానిఁ, జంద్రమండలనిభా ♦ స్యంబుదాని
గండుతుమ్మెదలట్టి ♦ కటికురుల్ గలదానిఁ, గంబునిభంబైన ♦ గళముదాని
దమ్మితూడులఁబోల్పఁ♦దగు బుజంబులదానిఁ, రమ్యమైతగువళి♦త్రయముదానిఁ
గమలకుట్మలపీన ♦ ఘనకుచంబులదానిఁ, గడుసన్నమైన నె ♦ న్నడుముదాని

గీ. మెట్టదామరలన్ బోలి ♦ మేల్మిగోమ, లంబు మీఱిన పాదయు ♦ గంబుదాని
ధ్యానులకు మోహనాస్త్రమై ♦ తనరుదాని, నవనిరమణీ శిరోమణి♦యైనదాని

ఉ. చూచి తదంగ సౌష్ఠవపు ♦ సొంపులు నింపు జనింప నంతతో
లోచనముల్ మొగిడ్చి యవి ♦ లోలము నుత్తమమైనయాత్మయం
దే చరియించుచున్న సక ♦ లేశ్వరుఁగాంచి గిరీశ్వరుండు సం
కోచముతోఁదగుల్గొనిన ♦ ముందున జోతయొనర్చి యిట్లనెన్. 259

ఉ. దేవ! మహానుభావ! శివ! ♦ దివ్యకృపాకర! శర్వ! శంకరా!
నీవె చరాచరంబులకు ♦ నిత్యముహర్ష ము నిచ్చుదాత వీ
నీ విభవంబెఱుంగుటకు ♦ నేరక వేదచయంబు శాస్త్ర మెం
తో వెరపొప్పఁ జెప్పవలఁతుల్ ♦ పరులెవ్వరిఁకన్ మహేశ్వరా! 260

క. ఏనను బరమేశ్వర! యీ, దీనుని హిమవంతుఁగనులు♦దెఱిచి ఘనదయన్
బూని భవదీయ దాసునిఁ, గా నేర్పడఁజూడుమా జ♦గన్నుత చరితా!

చ. అనుదినముఁ మహేశ్వర! మ♦దాత్మజతోఁ జనుదెంచి నీదు ద
ర్శన మొనరించి పోయెదఁ బ్ర♦సన్నమతిన్ సెలవిమ్మటన్న న
య్యనఘుని పల్కులన్ విని ♦ రయమ్మునఁ గన్నులు విప్పి చూచి యి
ట్లనె జగదీశ్వరుం డపుడు ♦ ధ్యాన మొకించుక మాని మానుగన్. 262

క. నాయొద్దకు నీవొక్కఁడ, వే యనుదిన మేగుదెంచు♦మీ! నీ తనయున్
నీయింట నునిచి రమ్మటు, సేయనిచో నన్నుఁగనుట చేకుఱదు సుమీ! 263

గీ. అని వినిశ్చితముగఁబల్క♦నమ్మహేశు, నకు గిరీశ్వరుఁడిట్లనె♦నాథ! యేమి
కారణంబున నిందురా♦గాదు నాదు, తనయ కది నీదుసేవకుఁ♦దగదొయేమొ!

క. అని యడిగిన హిమవంతున, కనియెను లోకాధినాథుఁ ♦ డాహ్లాదముతో
డను లోకాచారంబులు, గనఁజేయుచు నితర యతుల ♦ గతులఁదెలుపుచున్.

శా. మాయారూపిణులంచుఁ జేడియల నా♦మ్నాయంబు బోధించు వి
న్మా! యందున్ యువతుల్ విశేషమిఁక దా♦మవ్వారిలో సుందరుల్
బాయన్‌జేయుదు రెందుఁ జిత్తనియతిన్ ♦ బాటించి మోహోద్ధతిన్
డాయన్ జేయుదు రందుచేఁ దపము వి♦ఘ్నంబౌను సత్యంబుగా. 266

తే. బి త్తరుల గు త్తపుం జను, గత్తులనుక్ జిగిరుమోవి ♦ గ్రొందీవెలఁబోల్
మె త్తని మేనులఁ గాంచినఁ, ద త్తఱపడరొక్కొ యెట్టి♦తపసులు ఫుడమిన్.

ఉ. అందును నీదుప్రతి రుచి♦రాంగి, నవీనవయోవిలాస, పూ
ర్ణేందుసిభోజ్జ్వలానన క♦రీంద్రవరేణ్యసమానయాన నే
నిందుఁ దపోవ్రతుండను ని♦రీహుఁడ యోగికులుండ నాకు నీ
నందనతోడ నేమిపని ♦ నాగకులేంద్ర! తలంచి చూడుమా! 268

ఉ. నీవును దాపసేంద్రుల న♦నేకుల నేలెడు టోడవాగమాం
తావగతప్రబోధుఁడవు ♦ న్యాయ్యమెఱుంగనివాడవొక్కొ యీ
భావముమాను మీపగిదిఁ ♦ బల్కకుమింక నగాధిరాజ! యో
పావలియేడ! యోగుల స♦మత్వము లేడ? యెఱందఁ గాంచుమా! 269

గీ. అనుచు నిష్ఠురముగ నిస్పృ♦హంబుగాఁగఁ
బలికి విరమించియున్న న♦ప్పరమపురుషుఁ
గాంచి భయకంపితుండయి ♦ గట్లజేఁడు
మిన్నకుండె విశ్వాసంబు ♦ తెన్నుదక్కి. 270

క. హరుని వచనంబు విని గిరి,వరుచకితాకృతినిఁ జూచి ♦ పార్వతి దా శం
కరునకు నమస్కరించి మ,ధురఫణితుల నిట్టులనెఁ జ♦తురతరమతితోన్.

గీ. దేవ! నాతండ్రి కిత్తతి నీవు చెప్పి,నట్టి యంశంబునకు సరి♦యైన యుత్త
రంబు నేఁజెప్పుదానఁ గ♦రంబుగనిక,రంబమర నాలకింపు హ♦ర్షంబుతోడ.

—* పార్వతీ పరమేశ్వరుల సాంఖ్య సిద్ధాంతపథ వివాదము *—

ఉ. తాపసశక్తితోఁ దగిలి ♦ దండితపం బొనరించుచుంటి వీ
తాపసశక్తితోడనె యు♦దారతపంబున నిచ్చగల్గె నీ
తాపసశక్తియే ప్రకృతి ♦ దా నఖిలంబు రచించుఁ బెంచు నా
టోపమణంగఁ ద్రుంచెడు న ♦ టుల్ గనుమేదొ యదీవెవండవో. 273

ఆ. ప్రకృతియొకటిఁబాసి ♦ పశుపతి! లింగరూ, పమునఁనొప్పునీవు♦వసుధవంద్యుఁ
డవును బూజనీయుఁ♦డవునుధ్యానార్హుండ, వగుదువయ్యయెట్టు♦లరసిచెపుమ!

వ. అనినంత.

క. పర్వతరాజసుతోక్తుల, సర్వస్వం బరసి తనదు ♦ శాసనమును దా
నిర్వాహం బొనరించుచు, శర్వుండిటుఁవలెఁ సుప్ర ♦ సన్నాత్మ్మండై

చ. పరమతపంబునన్ ప్రకృతిఁ ♦ బట్టి యడంచెద శుద్ధమూ ర్తినై
పరఁగెద నేను సత్యముగఁ ♦ బ్రాజ్ఞులకీ ప్రకృతి శ్రేయంబు నె
ప్పరుసునఁ జెల్ల దేవికృతి ♦ పాల్పడకెందును లోకవృత్తముల్
బొరయొకయుండఁ జెల్లునిది ♦ బొచ్చెముగాదు మహీధరాత్మజా! 276

క. అనవేగనె నగిక్రమ్మఱి, ననియెను గాళికయు శశిక ♦ లాభరణునితో
ఘనతరచరితా నీనుడి, యును ప్రకృతివశంబుగాక ♦ యెయొండొకఁడగునే 277

క. అందీవెక్కితమునఁ ప్రకృ, తిందాటినవాఁడపైతి ♦ తెలుపు మఖలమున్
సందియము లేక బద్ధ మ, గుం దానన్ గాదనంగఁ ♦ గూడునె యనఘా! 278

గీ. వచన మాదానగమనములు ♦ వదలుటయును
సుఖము నొందుట వినుటయుఁ ♦ జూచుటయును
స్పర్శ మాఘ్రాణమును రస♦జ్ఞతయుఁ బ్రకృతి
కృతము లివిగాదనుట యెట్ల ♦ వితథ వచన! 279

గీ. ప్రకృదాటినవాఁడవేన్ ♦ భవ్యచరిత!, తపమదేటికి నీకిందుఁ♦ద్వమెఱిఁగి
నట్టివానికిఁ దపసున♦నవసరంబు, లేదు ఘాగ్వాదమున నేమి ♦ లేదు లబ్ధి. 280

వ. ప్రత్యక్షసిద్ధియం దనుమాన ప్రమాణంబు నెవ్వ రంగీకరింతురు? నీ వప్రకృ
తుండ వగుట యెట్లు? లోకమందు భూత లెంతవఱ కింద్రియజన్య జ్ఞానా
భవంబు గలిగియుందు రంతదనుక ప్రాకృతులౌట స్పష్టంబు.

ఉ. మాటలు వేయునేల విను♦మా యనుమానము మాని సర్వమున్
దేటయొనర్చెదన్ ప్రకృతి♦నేఁ బురుషుండవు నీవు సుంతయేనిన్
బూటక మేదిటన్ సగుణ♦మూ ర్తివి నాదయనేఁదు వీవు నా
కూటమిఁ బాసి సుంతయొనఁ♦గూర్వఁగఁలాడవె నిర్గుణుండవై. 282

ఆ. నన్నుఁజేరికాదె♦నాథ! నీవెల్లక, ర్మములఁజేయుటరయ ♦ మహిని నెపుడు
అట్లుగాక ప్రకృతి♦కన్వల నీవున్న, భయముఁబాసి నా స♦పర్యఁ గొనుము.

ఆ. ఇట్లు సాంఖ్యసరణి ♦ హిమగిరికన్య దాఁ, జెప్పినట్టి నుడుల♦నొప్పుమెఱయ
విని శివుండు పలికె♦వేదాంతమతమార్గ, గామియగుచు నిటులఁ ♦ గాళితోడ.

—* శివుఁడు పార్వతీ పరిచర్యలఁ గొనుట కంగీకరించుట *—

మ. గిరిజా! నీవిటు సాంఖ్యవాదినివి కాఁ♦క్షింపన్ నిషేధింప ని
ష్ఠురమా, నట్టులెచేయు ప్రత్యహము ని♦చ్చో నాకు శుశ్రూష నే
బరమేశానుఁడనేని మాయకు దురా♦పస్థానభూతుండనేన్
దరమే? నన్నుఁ జలింపఁజేయుటకుఁ గాం♦తాలోకచూడామణీ! 285

ఉ. ఇట్లు గాళికిఁజెప్పి శై♦లేంద్రుతోడఁ, బలికె భక్తానురంజన♦పరుఁడు హరుఁడు
నీదుస్రస్తంబునన్ దపో♦నిష్ఠనుండె, దను స్వరూపంబు నానంద♦ఘనముఁగనుచు.

క. సెలవొసఁగు నాకుఁ దపసిట, సలుపుటకై తావకాను♦శాసనమును ని
మ్ములఁగనక తపముసేయఁగ, నలవియె యిట నేరికేని ♦ నగరాజవరా!

వ. అనిన విని హిమవంతుఁ డత్యంతవిధేయుండై ప్రణమిల్లి శివునకిట్లనియె. 288

ఉ. దేవదై తేయమానుషా♦ధిష్ఠితంబు, లీ జగంబులకెల్లను ♦ నీవె యీశ్వ
రుండవై యుండ దేవ! తు♦చ్ఛుండనైన, యే నెటుల నేమి సెప్పుదు♦నిందుఁగడఁగి,

క. అనవిని హిమవంతునితో, ననుకంపదనర్పఁగా మ♦హా దేవుం డి
ట్లనియె గిరిరాజ! వేశ్మం♦బునకేగుండన్న ముడిసి♦పోయిరి వారల్. 290

—* పార్వతి చెలులతోఁ బ్రతిదినము శివునకుఁ బరిచర్యసేయుట *—

చ. ప్రతిదినమున్ గిరీశ్వరుఁడు ♦ పార్వతిఁ దోడ్కొనిపోయి శంకరున్
గుతుకముతోడఁ గొల్చి చను ♦ గోత్రవరేణ్యుఁడు రాకయున్న నం
చితమతితో సఖీద్వయము ♦ చేరికఁదాశివుఁజేరి భూమి భృ
త్సుత పరిచర్య సేయుఁబ్రమ♦థుల్ శివునానతి నాఁపరాసతిన్. 291

ఉ. పర్వతరాజసూ క్తి యెడ ♦ భర్గుఁడు గౌరవభావముంచి యప్
పార్వతితోడ నిట్టులనె ♦ బాలిక! నీవిఁక నీసఖీద్వయిన్
హార్వఁగ దోడుగాఁ గొని మ ♦ దంతికభూమికి వచ్చిభ క్తిమేల్
బర్వఁగ సేవఁజేసి చను ♦ ప్రత్యహమున్ వెఱపొంద కింతయున్.

ఆ. ఇట్లుచెప్పి శివుఁడు ♦ హిమగిరి కన్యకా, సేవనిర్వికారి ♦ చిత్తుఁడగుచుఁ
జేరొనుచు వసించెఁ♦జిత్రమా విష్ణుంబు, తెరవుఁజెందియట్టి♦తెరవుఁజొరఁడు.

క. కొండలదొర డెందంబున, నిండఁగ మోదంబుఁజెంది ♦ నిలయంబునఁ దా
నుండెఁ బ్రియంబున జగదీ, శుండట స్వాత్మమును గనుచు ♦ శోభిలెమిగులన్.

ఉ. కాళి సఖీద్వయిన్ జతగఁ ♦ గైకొని నిత్యము చంద్రశేఖరున్
వేళకుఁ జేరి తత్పదవ♦నేడము లభ్ధసుజీవనంబులన్
తోషనచేసి యచ్ఛనర♦సంబును గ్రోలు విశుద్ధవిస్ఫుర
చ్ఛేలముతోఁ దడిన్ దుడుచుఁ ♦ జెన్నుగఁ బూజలొనర్చు సద్విధిన్.

ఆ. మరల మరల మ్రొక్కి ♦ మానుగ నిత్యమి,బ్భంగి ధీరుఁడై త♦పంబుసేయు
శంకరుని భజించి♦శైలేంద్రకన్యక, మగఁడఁజేరుఁ దండ్రి ♦ మందిరంబు. 296

వ. ఇట్లు చిరకాలంబు గడచినంత నగ్గిరిరాజకుమారి శివునిఁజేరి.

సీ. ఒకనాఁడు కాళిక ♦ సకియలతో గాన,మొనరించెఁ గామవ♦ర్ధనముగాఁగ
ఒకనాఁడు కుశసమి♦ద్వికచసుమంబుల, స్వయముగాఁ దెచ్చి య♦ర్పణముఁజేసె
ఒకనాఁడు పుష్పమా♦లికల నాశ్రమమెల్లఁ, బొంకంబుగాఁ దా న♦లంకరించె
ఒకనాఁడు శివునిఁదా♦నొంటిమై జెప్పవే,యక చూచి కడువిస్మ♦యంబుఁ జెందె

గీ. అంత శివుఁడును నొంటిమై♦నపుడు తనదు
మ్రోలనున్నట్టి యాజగ♦న్మోహనాంగిఁ
గనియు భూతతనుపున నొ♦ప్పినదటంచు
దారగా గ్రహియింపఁగఁ ♦ దలఁపకుండె. 297

వ. మరలఁ గొన్ని నాళ్ళ కమ్మహాదేవుఁడు.

గీ. సంయతేంద్రియుఁడై తన ♦ చరణసేవ,నంచె మదిఁబూనియున్నన♦స్నగకులేంద్ర
పుత్రినారసి కడుకృపా♦పూర్ణమతిఁ దలంచె నిమ్మనమందు నీ♦లాగుగాను.

క. ఎపుడు గరువంబుఁ బోవిడి, తపమున్ సలుపంగఁదొడఁగు♦తన్వీమణి దా
నపు డేనును దడయక లో,లుపమతిఁ బెండ్లాడువాఁడ ♦ లోలాక్షినిటన్. 299

ఉ. ఇప్పగిదిక్ దలంచి జగ♦దీశ్వరుఁడంత నధ్యానయోగ మ
ల్లెప్పటియట్టులొంది మది ♦ నెట్టివిచారము నొంద కెంతయున్
దప్పక సేవఁజేయు వసు♦ధాధరరాజవరేణ్యకన్యఁ దా
నెప్పుడు చూచుచుండియు న♦దేమొకో చూడనియట్టులుండెడున్. 300

క. గిరిజ యనుదినము శివునకుఁ, బరిచర్య నొనర్చుచుండి♦బాగుగ నతిభా
స్వరమైన శివునిరూపం, బుఱవుగఁజూచుచు మనమున ♦ నువ్విళులూరున్.

వ. అంతఁ గొంతకాలం బిట్లు చనినంతఁ దారకాసుర బాధితులైన సురలు పర
మేష్ఠి యనుమతంబునఁ బార్వతీ పరమేశ్వర సమ్మేళనంబునకై పచ్చవిలుతుం
బు త్తెంచ నతండు పరమేశ్వరు కంటిమంటన్ గరంగుటన్ గాంచి పార్వతి
గర్వంబు దొఱంగి ఘోరంబగు తపం బొనరించినంత శివుండు సంతుష్టుండై
వివాహం బాడె ననిన విని సూతునకు శౌనకాదు లిట్లనిరి. 807

గీ. తారకాసురుఁ డెవ్వఁ డు దారబలము, వాని కెట్లులభించె ! సు పర్వులెట్లు
లంతకాంతకు మీఁదికి నలరువిల్తుఁ, బంపి రెట్లుల నాతండు పయనమయ్యె.

క. ఎఱిఁగింపుము చక్కఁగ నిక, నఱిమఱి యొక్కింతలేక యనఘాత్మక! మా
యుఱవగు దగయడఁగఁగఁ గ్ర, చ్చఱ ఘనమకరందమధుర చాతురగవిన్

వ. అనుటయు

శా. శ్రీరాజద్వరవర్ణినీసముదయ శ్రేణీప్రకర్షాఢ్య! వి
స్తారాదార్యదయారసాబ్ధిహృదయా! శైలేంద్రజా శంకరా
ర్చారాజన్మధురాశయా! పతిహిత పారంభసంరంభ! కా
శీరామేశ్వరముఖ్యతీర్థ గమన శ్రీభోగభాగ్యోదయా! 808

గద్య. ఇది శ్రీ బుధజనవిధేయ ముదిగొండ నాగవిశేశ్వర నామధేయ
ప్రణీతంబైన శివపురాణంబందలి పార్వతీఖండంబునఁ
బ్రథమాశ్వాసము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాభ్యాన్నమః

శ్రీ శివపురాణము

పార్వతీ ఖండము

ద్వితీయాశ్వాసము

మల్లికాంబికాతను
జా! మృదుమధుర ప్రసంగ ♦ షట్కాలశివా
ర్చామోదమానసాబ్జ! స
భామాన్యా! యనఘ! వీర♦భద్రారాధ్యా!

వ. అవధరింపు మక్కథకుండు శౌనకాదిమహా ముసీంద్రుల కిట్లనియె. 2

—* సూతుఁడు శౌనకాదులకుఁ దారకాసురోదంతంబుఁ జెప్పుట *—

ఉ. సారసగర్భపౌత్రుఁ డధి ♦ శక్తి మరీచిసుమారుఁ డాస్వయం
భూరుచి కశ్యపుండు పద ♦ మూఁగుర దక్షుని యాత్మజాతలన్
బేరిమిఁ బెండ్లియాడ నటఁ ♦ బెద్దదియైన దితీథయాన కా
భూరిబలుల్ హిరణ్యకశి ♦ పుండు హిరణ్యవిలోచనుండునున్. 3

ఆ. తనయులై జనించి ♦ ధాత్రియందెల్లెడ, దుఃఖకరులుగాఁగఁ ♦ దొడరనవుడు
వారి నృసింహనూక ♦ రాకారముల వారిఁ, బట్టించుపె విబుధ♦వ్రజ్రకలలర. 4

చ. దితియును ఘోరదుఃఖమున ♦ దీనతఁ బెంది నిజాత్మనాథు నం
చితమతిఁ గొల్చి చూలుఁగొన ♦ జిష్ణుఁడెఱింగి తదీయగర్భము
ద్ధతిఁ గులిశప్రయోగమున ♦ నంతనె వ్రయ్యలు చేసినన్ మహా
న్నతమగు కాశ్యపాంశ మది ♦ నాశముగాక తనర్చె నెంతయున్. 5

గీ. నిదురఁబోవుచునున్నయ, న్నెలఁతకొక్క, నాఁడుదై విక్రయోగంబు, నన్ మరుత్తు
లనెడు పేరునఁ బెక్కురు, తనయు లుద్భ, వించి నాకముఁజేరి సే, వించిరింద్రు.6

క. అందింద్రుని యనుమతితో, డం దిరముగ వారలుండు, టనుజూచి కడుగ్
వందురి దితిసుందరి దిరు, గం దనవిభుఁజేరిచెప్పి, కలవిధమెల్లన్. 7

గీ. మరల గర్భంబుఁగోరి యమ్మగువ మగని
వేఁడఁగా నతఁడిట్లనె, వెలఁది! వినుము
పదియువేలేండ్లు రాజీవ, భవునిఁగూర్చి
పావనాత్మకవై చేయు, పరమతపము. 8

క. ఆరీతి సల్పఁగా సుతుఁ,డోరమణీ! నీకుఁ బొడము, నుజ్జ్వలగాతుం
డారూఢవిక్రముఁడు జగ, దారాధ్యచరిత్రుఁ డొకరుఁ, డపుడు హితముగాన్.

—* వజ్రాంగుని యుత్పత్తి *—

ఆ. ఇట్లు కఱపి పంప, నిందీవరాక్షి దా
నత్తెఱంగు తపము, నాచరించి
వచ్చి విభునిఁగొల్చి, వరుస వేఁకటిదాల్చి
సుతునిఁ గనియె నొకని, సురుచిరాంగు. 10

క. ఆతఁడు వజ్రాంగుండని, ఖ్యాతిన్‌గొనె నాహ్వయంబు, సార్థకమొప్పన్.
జేతోమోదముఁగనె దితి, యాతంకముఁజెంది కుంది, రమరులు పెలుచన్. 11

వ. ఇట్లు దినదినప్రవర్ధమానుండై యతండు నిజజననీశాసనంబునన్ జేసి యొక్కనాఁ
డేకరథమ్మునో నాకమ్మునకేగి. 12

—* వజ్రాంగుని విజయము *—

చ. కదసి మహేంద్రు నాహవము, ఖమ్మునఁబట్టి సురల్‌గలంగఁ దో
ర్మదమెడలించి బిట్టలుక, మైకొని బెట్టిదమైనశిక్షఁ బెం
పొదవఁగఁజేసి నిర్జరస, మూహముతోఁ జెరవెట్టి యార్చె న
య్యుదనున వాసవవ్యసన, మారసి యాదితి చెందె మోదమున్. 13

గీ. దేవతలు చాలదీనులై, తీవ్రదుఃఖ, భరముఁజెందిరి తత్సుతుల్, బహులశోక
సాగరంబున మునిఁగిరా, చందమెఱిఁగి, కమలజుఁడు కశ్యపునితోడఁ, గదలివచ్చి.

క. సామోక్తుల వజ్రాంగుని, తో మానసమలరఁ బల్కి ద్రుహిణుండల సు
త్రామున్ దివిషచ్చక్రియు, తో మగుడన్ విడువఁజేసెఁ దోరంపుదయన్. 15

వ. అంత శివభక్తాగ్రగణ్యుండును బరిశుద్ధాంతరంగుండును నిర్వికారుండును నిత్య సంతుష్టుండును నగు వజ్రాంగుం డట్లు ధాత యనుమతిఁ బురుహూతాది సకలాదితేయులన్ విడిచిపుచ్చి యత్తాత కిట్లనియె. 16

మ. పరమేష్ఠీ! విను మీ బిడౌజుఁడు మహాపాపిష్ఠుఁ డెట్లీతనిన్
గరుణన్ గాంచితి వస్మదీయజననీ గర్భస్థతేజంబుఁ దెం
పరియై పర్యయలుచేసె స్వార్థపరుఁడై మాతల్లి యుల్లంబు నం
దురఁజేసెఁ బలుమార్లు నద్ది గుడిపెన్ దుఃఖంబు నిక్కం బిటుల్. 17

మ. తనరాజ్యంబును నేలుఁగాక యిఁక నీతండిప్డు లోకేశ! మ
జ్జననీ శాసనమొంది యివ్విధము శిక్షన్ జేసితిన్ నీవు నా
జనకుండున్ జనుదెంచి యివ్విధము యాచ్ఞన్ సల్పఁగా దందునే
ధనలోభంబునఁ జేయలే దిటులఁ దధ్యం బిద్ది భావింపుమా! 18

ఉ. ఒల్లను దారహారముల నొల్లను రత్నవిభూషణంబు లే
నొల్లను వాహనపరికర మొల్లను రాజ్యము భోగవైభవం
బొల్లను జేవ! తత్సమది యొక్కటిఁ గోరెదఁ జెప్పుమయ్య! తా
నెల్ల సమస్తదుఃఖముల నేర్పునఁబాపి సుఖం బొసంగునో. 19

చ. అదివిని పద్మజుండు హృది యంబున నూరటఁజెంది సత్త్వసం
పదరహిఁ జెందె నీతఁడిఁక భామిని వీనికి నేసృజింతు నం
చెదను దలంచి యప్పు డసృజి యించి వరాంగి యనాఁగ నుగ్మలిన్
ముదమునసనిచ్చి యద్దితిజ ముఖ్యునిపెండిలిచేసె వాసిగన్. 20

వ. అనంతరం బక్కాంచనగర్భుండును గశ్యపుండునుఁ దమనివాసంబుల కరిగి రట వజ్రాంగుఁడును దామసభావంబులేక సాత్వికాంతఃకరణుండై యెల్లరతోఁ నిర్వైరంబుగ సుఖంబుండె, నరాంగి వల్లభునితోడఁ గూడియుండియు సాత్వికభావంబునొందక సకామయై వివిధోపచారంబులఁ బెనిమిటి నారాధించుచుండె.

గీ. అంతవజ్రాంగుఁ డెంతయుఁ గాంతసేయు
సేవఁ గడుప్రీతుఁడై చెలువఁ గాంచి

పలికె నాతోడఁ దెల్పుశం । పాలకాంగి!
నీ మనోరథ మిఁడేర్తు । నిక్కముగను. 22

మ. అనినన్ వేగ నరాంగి దానిని మహా । హ్లాదంబుతోఁ మ్రొక్కి యి
ట్లనియెదేవా! కరుణించి దేవిఁ దనయున్ । బ్రోచిచవ్వలుక్ బాకళా
సనదుఃఖప్రదు లోక జిత్వరుఁ బ్రశ్ । స్తశ్రేయు నాఁడున్ననన్
జనియింపన్ బొనరింపుపుట్లయిన నే । సంతోసముక్ జెందెదన్. 23

క. అనియడుగఁగ బ్రియూఁ డాత్మ, బునువిని యక్కజముఁ జెంది । పురుషశ్రేష్ఠుం
డును జ్ఞానియునగు సతఁడి, ట్లని కొనియెఁ మానసంబు । నం దాకులుఁడై.

ఉ. కోరుము నీదు వాంఛితము । కోమలి! నే నొడఁగూర్తు నంచుఁ ద
వ్వారయ కేనుబల్కితి వరాంగి సురావళితో విరోధమున్
గోరివచించె నట్టులొనఁగూర్చిన లోకము లార్తిఁ జెందునే
నేరక తెచ్చుకొంటి నవినీతుఁడనై యిటుఁ బాపహేతువున్. 25

ఉ. కాదని యిష్టు మీఱుటది । కర్జమి దోసముగాదె యెక్కడన్
బోదు నెటుల్ పొనర్తు నెటుఁబోయిన ధర్మవిరుద్ధమార్గ మిం
దేది హితేతరంబు హిత మెయ్యదియంచు విచారసాగరం
బీదుచుఁ గొన్ని నాళ్ళిటుల నే కడపెన్ గడు భీతచిత్తుఁడై. 26

గీ. అంతఁ బరమేశ్వరేచ్ఛచే । నతఁడు దార
హితమునే చేయుఁదలఁచి భూ । యిష్టతపము
నజునిఁగోరి యొనర్ప న । య్యులఘుఁ డెదుర
నిలిచి నీ యీప్సితంబెద్ది । తెలుపుమనిన. 27

శా. ఆవజ్రాంగుఁడు పద్మజున్గని మహా । హర్షంబునన్ మ్రొక్కి నా
నావేదోక్తుల సన్నుతుల్ సలిపి వా । డ్నాథా! మదీయాంగనా
భావారూఢుఁడ బుత్రునిమ్మ త్రిజగ । త్ప్రఖ్యాతవిక్రాంతుఁ దే
జోవిద్యోతితదిగ్వితానుఁ సుతప । స్తోమాభిరామాత్మకున్. 28

గీ. ఇట్లుగోరిన విని పర । మేష్ఠియట్టు,లగునుగాకని పలికి ని । జాత్మమందుఁ
దలఁకుఁగొనిశివు నెంతయుఁ । దలఁచికొలిచి, చనియెవేగంబుగానిజ । సదనమునకు.

—* తారకాసురుఁడు పుట్టుట *—

ఉత్సాహవృత్తము. అంతఁ దా వరాంగి గర్భ ♦ మంది సంతసమున భా
స్వంతమైన తేజ మొంది ♦ చాలకాలమేగ రా
త్ర్యంతమందు సర్కుఁబోలె ♦ సతిశుభంపువేళన
క్కాంతగనెఁ దిలోకశూరుఁ♦గాఁగుమారు నుజ్జ్వలున్. 30

వ. అయ్యవసరంబున.

సీ. వసుమతి నణఁకెఁ బ♦ర్వతనంబుల తోడ, దిశలందు జ్వాలలెం ♦ తేనిఁదనరె
తోయదప్రకరంబు ♦ పూయనర్ష మునించె, నుప్పెనల్ చెలరేఁగె♦నుదధులందు
సుడిగాడ్పు రేఁగియె♦క్కుడురజంబులఁగుప్పెగొప్పమానులపెల్లు♦గూలెఁ బుడమి
పరివేషములుప్రభా♦కరచంద్రములఁజుట్టె, నర్ధాతపాతముల్ ♦ నెగడెమిగుల

గీ. శునకముల్ దలలె త్తి రో ♦ దనముచేసె
గుడ్లగూబలు నక్కలు ♦ గూసెఁ బసులు
కారణం బించుకేని లే ♦ కయె రయమున
నదలె మూత్రపురీషముల్ ♦ బెదరి బెదరి. 31

క. ఇటుల మహోత్పాతము లు, త్కటముగ నవుడుప్పతిల్ల ♦ గని మూఢజనుల్
పటుతరవిప్లవమేదో, ఘటిల్లెనని మనసులందుఁ♦గాంచిరి కలఁతన్. 32

గీ. అపుడు కశ్యపసహితుఁడై ♦ యబ్జభవుఁడు
వచ్చి తారకుఁ డనుచు నా ♦ హ్వయమొనర్చె
బాలునకు; బాలుఁడట మీఁద ♦ వరుసతోడఁ
గొండవలె దృఢకాయుఁడై ♦ గొప్పఁజెందె. 33

వ. అంతఁ గొంతకాలంబు చనినంత.

గీ. తారకాసురుఁ డపుడు శా♦త్రవజయంబుఁ
బడయఁ దపసానరింపఁగాఁ ♦ గడఁగి తల్లి
సెలవుఁగొని మధువనభూమిఁ♦జేరి భూరి
తపముఁ జేయఁగఁదొడఁగె ధా♦తను యతించి. 34

—* తారకాసురతపోవర్ణనము *—

సీ. ఒకయూర్ధ్వబాహుని నిలిచి బా, హుపుల బై కె త్తి ది, నేఁ్రసుఁగన్గొనుమూ♦ర్ధ్వుఁడగుచు
వూనిపాదాంగుష్ఠ♦మునఁ నే నిలిచి యల్లె, యినునిఁగన్గొనుచు మూ♦ర్ధ్వుఁడగుచు

ఒకచేతనే నేల నొంది తాఁ దలక్రిందు, లెగసి దర్పమున నూఁ జేండ్లుగడపి
ద్రుమశాఖఁ బాదద్వయమున నాలంబన, మెసఁగఁ గావించి నూఁ జేండ్లుగడపి

గీ. ఇల ననలమధ్యమందు నూఁ జేండ్లుగడపి
యెలమి జలమధ్యమందు నూఁ జేండ్లుగడపి
యనువుగా దృఢచిత్తుఁడై యనిలభక్ష
ణంబు సేయుచు నతఁడు తపంబు సలిపె. 35

ఉ. ఉగ్రతపంబు నిట్లు నియమోద్ధతిఁ జేయఁగ నప్డు వాని శి
ర్షాగ్రమునుండి యగ్నులు రయంబున వెల్వడి చుట్టి మేదురో
దగ్రతరార్చులన్ భువనదాహముచేయఁగడంగఁగా నిలిం
పాగ్రణు లెల్లఁ జేరిరి భయాతురులై పరమేష్ఠిలోకమున్. 36

చ. చని విధిఁగాంచి మ్రొక్కి కడు సంస్తుతులన్ బొనరించి దైన్యవ
ర్యుని ఘనతాపసవ్రతమహోన్నతిఁ దెల్పి తదీయ తాపవే
దన భువనంబు లన్నియును దగ్ధము కాఁగలవంచుఁ జెప్పి గొ
బ్బునఁ గరుణించి పోవుమని ప్రోవుగ బల్కిరి యుల్కినన్ సురల్. 37

గీ. అనిన విని పద్మసంభవుం డాదరమున
దైవతారి యుదంతమంతయును మంత
నమునఁ జింతించి వేలుపుగములఁ బంచి
యసుర యున్నెడ కరుదెంచి యనియె నిట్లు. 38

—* బ్రహ్మదేవుఁడు తారకాసురునకు వరంబు లిచ్చుట *—

ఉ. తారక! నీతపోవ్రత ముదారతరం బది మెచ్చి నీకిటుల్
గోరిక లీయ వచ్చితిని కోరఁగరానివటంచు లేవు నీ
వారసి తెల్పు మిచ్చితము లన్ని యొసంగెద నన్న ధాతతో
భూరిముదంబునన్ దనుజ పుంగవుఁ డప్పుడు మ్రొక్కి యిట్లనెన్. 39

తరల. సకలలోకవిధాత! నీవు ప్రసన్నభావముఁ జెంద వే
ఱొకటి దక్కనయుండునే వర మొంద నేఁ దగియున్నచో
సకలనిర్జరరాజిఁ గెల్వఁగ శక్తినిమ్ము పురారి క
ర్భకుఁడు గల్గినఁ జంపుఁగాక దురంబునం దతఁడేచినన్. 40

వ. అనుగ్రహించి నాకీ రెండు వరంబు లీయుమని యడిగినఁ బితామహుండు తథాస్తని యొసంగి నిజధామంబున కరిగె – తారకుండును నిజపట్టణంబగు శోణితపురంబుఁ బ్రవేశించి దైత్యగురుండగు భార్గవుని యనుమతితో సుముహూర్తంబునందుఁ దిగ్లోకరాజ్య పట్టాభిషేకంబుఁ జెందె. 41

—* తారక దిగ్విజయము *—

శా. అంతన్ దానవభర్త సర్వవిజయం ♦ బాసించి నాకంబు వి
క్రాంతిన్ జేరి పురందరున్ గడిఁది సం♦గామంబునన్ గెల్చి దు
ర్దాంతస్ఫూర్తి సమస్తనిర్జరుల శౌ♦ర్యం బూడ్చి నిర్జించి ని
శ్చింతన్ వారలచే నుపాయనములన్ ♦జెందెన్ మహాత్సాహియై. 42

సీ. ఐరావతంబిచ్చె ♦ హరిహయుం డడలున, నవనిధు లొసఁగెఁ గి♦న్నరులతోడు
వరుణుండు దివ్యాశ్వ♦వర్గంబు లిచ్చెను, నుచ్చైశ్రవంబుఁ బ్రొ♦ద్దిచ్చెఁదలఁకి
కామధేనువు నార్ష♦గణము సమర్పించెఁ,దొగలవిందమృతమి♦మ్ముగ నొసంగె
వసుమతియొసఁగె సు♦వర్ణసస్యంబుల, రత్నంబులిచ్చె సం♦ద్రములరాజు

గీ. ఇవ్వగిది నెల్ల రలుకున ♦ నిచ్చునట్టి, వస్తువాహనములఁగొని ♦ వైభవమున
సకలలోకములేలెఁ గా♦శలమునెఱయఁ, దారకుండు సురశ్రీ వి♦దారకుండు.

మ. ఒకనాఁ డచ్యుతుఁ గెల్వఁగాఁదలఁచి పే♦రుత్సాహ మొప్పంగ సై
నికవర్గంబులతో వడిన్జని ఘనా♦నీకంబునన్ దీవ్రసా
యకజాలంబులఁ గేశవున్బొదవఁ బ♦ద్మాక్షుండు రుష్టాత్ముఁడై
ప్రకటోద్యగ్రకఠోరధారమగు చ♦క్రం బేసి యార్చెన్ గడున్.

క. చక్రం బల్గొసిన ని, ర్వక్రంబుగ నేగి దాన♦వప్రభునఱుతన్
విక్రమముడక్కఁ సుమహా,రక్రియఁ జెలువొందె దైత్య ♦ రాజి యలరఁగాన్.

గీ. అంత శ్రీకాంతుఁ డక్కజ ♦ మంది వైరి
జయము మదినించి తత్కాల ♦ సముచితముగఁ
దారకునకు విధేయుఁడై ♦ తగులమెసఁగఁ
బలికి నిజపురి కనిపెను ♦ పాయమునను. 46

—* దేవతాపీడనము *—

గీ. తారకాసురుఁ డవుడు శా ♦ త్రవజయంబుఁ
బూర్తిగా నొంది వేల్పుల ♦ నార్తిపెట్టి

యెల్ల జగములఁ దనయాజ్ఞ ♦ చెల్లునట్లు
చేసి భోగంబులను బెల్లు ♦ చెందుచుండె. 47

వ. అంత దేవతలందఱు పరాజితులై తారకాసురుని దాస్యంబుఁజెంది యెల్ల వేళలవ్వానిఁ గొలుచుచుండిరి. 48

సీ. మారుతుం డిల్లిల్లు ♦ మార్జనం బొనరించుఁ, గలయంపిఁజల్లును ♦ గాండభర్త
వైశ్వానరుండు మేల్♦వంటకం బొనరించు, రక్షకభటుఁడై పరంగు జముఁడు
ఆశ్వినేయులుగొల్లు ♦ రమరిక వెజ్జులై, బొక్కసంబులఁబెంచు ♦ జక్కులదొర
తుంబురుం డొనరించుఁ♦దోరంపుగానంబు, నాట్య మచ్చరలు హొ♦నర్తురరసి

గీ. అనుదినం బినుఁడర్ఘహా ♦ నట్టులెండ, గాయు రేఖేఁడు నట్టులే♦కర్జమెఱిఁగి
వెన్నెలలునించునింద్రుండు♦విధముఁదెలిసి, వానఁగుతిపించుదై తేయ♦వరునకదిరి

—* దేవతలు బ్రహ్మదేవునకు ఉమామూర్తి జెప్పికొనుట *—

సుగంధి. చాల కాలమిట్లుఁ సేవ ♦ సల్పి వేల్పులెల్లరున్
జాలినొంది డీలుఁజెంది ♦ సత్యలోకమేగి యం
దోలగంబునందుఁ గాంచ ♦ నోదరుఁ బ్రభన్నులై
చాలభక్తిఁజేరి మ్రొక్కి ♦ సంస్తుతించి రెంతియున్. 50

చ. నలినజుఁడప్పు వారల మ♦నస్సితి నారసి గారవంపు పెం
పలరఁగ నిట్లుఁబల్కె హృద♦యంబుల నివ్వగఁజెందియున్న య
ట్టుల మదిఁదోఁచె దాఁచక యి♦టుల్ చెప్పుఁడయ్య నిలింపులార! మీ
యలుకుఁ దొలంగఁజేయు వితమారసెదఁ జుఁడి యెల్లభంగులన్. 51

గీ. అనిన దేవతలనిరి మ♦హాత్మ! నీకు, గోచరంబెల్లుగాదొకో ♦ గురుతరవ్య
థావిపన్నులమగు మాయు♦దంతమంత, యకట! తారక హేతుకం♦బై యలంప.

ఉ. తారకుఁడట్లు నీకడ ను♦దారవరంబులఁ జెంది పేరల
క్ష్మీరమణీయ వైభవవి♦శేషవిజృంభితదివ్యశక్తి బృం
దారకబృందమున్ గెలిచి ♦ నాకము మున్నగుచోట్లనెల్ల ది
వ్యారుల ధీరులన్ నిలిపి ♦ యూర్తులఁజేయుచునుండె మమ్మిటుల్. 53

ఉ. ఏమనిచెప్పువారమిఁక ♦ నేవములే కలవాఁడు సేయు న
భ్యాములు పద్మసంభవ! సు♦పర్వులమెల్లర మెచ్చుమాలి మా

దీమసమెల్లఁ గోలుపడి ♦ దేబెలమై కడు తుచ్ఛపుం బనుల్
మే మొనరింపుచుంటిమి యఁ♦మిత్రుల కుల్కున రాతిరింబవల్. 54

చ. కటకట యెట్టలో ర్తుమొడి♦కమ్మిన సేవ లొనర్చుచున్న న
ష్కటిలుఁ డిఁకెద్దియేని యొక ♦ కూడనికార్యముసెప్పి గొప్ప సి
ల్లట నొడఁగూర్చు నెందయిన ♦ నందకపోవుదమన్న గుండెలే
దెటులనొనర్తు మెందుఁజరి♦యింతుము చెప్పము లోకనాయకా! 55

ఉ. ముప్పదిమూఁడుకోట్ల సుర♦పుంగవు లర్వదికోటు లచ్చరల్
గొప్పముసీశ్వరుల్ నరులు ♦ ఘోరఫణాధరశేఖరుల్ నెటిక్
దప్పక తారకాసురుని ♦ దాస్యముసేయుచు భీతచిత్తులై
యెప్పటికప్పుడే గడుప ♦ నెంతురు కాలము కంజసంభవా! 56

ఉ. లేవు ధరిత్రి జన్నములు ♦ లేవు వ్రతంబులునున్ దవంబులున్
లేవు నవగ్రహార్చనలు ♦ లేవు యథోచిత దానధర్మముల్
లేవు సుఖప్రసంగములు ♦ లేవు శుభక్రియ లెందునేనియున్
లేవిటుఁ గావలుండగు ని♦లింపవిరోధి కతమ్మునన్ విభూ! 57

ఉ. ఇందఱు మిట్లు సర్వభువ♦నేశ్వర! తారకపానకార్చలన్
డింది కడున్ బొకాయుచును ♦ నీదరిఁజేరితి మిప్పు డీ వుపే
క్షిం దలపెట్టిచంపెదవొ ♦ కన్నన జాలిఁదలంచి మన్నెదో
వందనమల్ ప్రభూ! సురల♦వైశము గాఁగలఁజేర్పు మెట్టులో. 58

గీ. సకలరాక్షసలోక శి♦క్షాచణంబు, నిఖిల సుగ ముని సజ్జన ♦నికరరక్ష
కంబునై యొప్పవిష్ణుచ♦క్రంబు తార, కాసురునికంఠమునఁ బుష్ప♦హారమయ్యె. 59

క. ఆ పాపాత్ముని మంత్రులు, పాపతములు క్రోధముఖులు ♦ పటుబాహుబలా
టోపమునఁ గూర్చునాపద, లోపఁగ నశమౌ నెకాంచ♦నోదర! మాకున్. 60

క. మించిన దయామతిన్ బో, మించిన నీవే దురంత ♦ చింతాజలధిన్
ముంచిన నీవే దిక్కని, కొంచక నచ్చితిమి నెనరుఁ♦గూర్పుము తండ్రీ! 61

గీ. సన్నిపాతమహావ్యాధి ♦ సంప్రకోప
మందు మందులు నమ్మగు ♦ మాడ్కి నస్మ
దీయయత్నంబులెల్ల ద్వై♦తేయవిభుని
యందు వితలయ్యె నకట! యే♦మందు మనఘ! 62

ఉ. కన్నుల బాష్పముల్ దొరఁగఁగ నమగో త్తము లెల్ల నిట్టు లా
పన్నతఁ బొక్కుచున్ దమ వి పన్నతఁ దెల్ప నసల్పదుఃఖసం
పన్నమనంబుతో నజుఁడు వారల గోడపుడాలకించి యా
పన్నతకంధరుండయి వి చారముచూపి యొకింతసేపటుల్. 63

కీ. వేల్పులనుజూచి మీరిట్లు వెఱవఁదగునె, కాలమొకరీతిగానుండఁ గలదెయెందుఁ
గడఁగిచీఁకటి గొన్నాళ్ళు గానుపింప, వెన్నెలవెలుంగు వెనువెంట వేగిరముగ.

ఉ. నేన యొరుంగినాఁడ రజనీచరనాథునకవ్వరంబు న
ద్దానవుఁడేచి మీకిటులఁ దాపముసేయుటఁ జూడఁగాఁ గడున్
మానసమెంతో నొచ్చె యిది మంచిదె? సాధులభోష పాటిగా
వానికిఁ జేటుదెచ్చు నిఁక వందురుఁ జెందకుఁడిం దకల్మషుల్! 65

ఉ వానితపంబు లోకము ల వారణరీతి దహించుచుండఁగా
నేనటులీయకొంటిఁ బర మేశ్వరుఁ డాత్మజుఁ గాంచెనేని యి
ద్దానవు నుగ్రయుద్ధమునఁ దాఁకి వధించు నతండు గాక యి
వ్వాని జయింప లేరొరులు వారిజలోచనుఁడేని శర్వుఁడేక. 66

—* బ్రహ్మదేవుఁడు కుమారజన్మార్థమై యుపాయంబు జెప్పుట *—

కీ. మున్ను దక్షాధ్వరంబున మూర్తిఁ బాసి, నట్టిజగదంబ దా నిపు డద్రిరాజ
దారగర్భంబునన్ బుట్టి తనరె శివుఁడు, తపముసేయఁగ హిమగిరీంద్రమునుజేరె

చ. శివునకు సేవఁజేయుటకు శీతగిరీశ్వరుఁ డాత్మపుత్రియా
శివను విధించె నాపెయును సేవయొనర్చుచునుండె నిత్యమా
భవునకుఁ బర్వతాత్మజను బన్నుగఁగూర్చినచోఁ గుమారుఁడు
ద్భవమగు దాన మీవెతలు వాయు సుఖం బొనఁగూడు రూఢిగన్. 68

ఆ. ఇదియె చక్కనైన హితమార్గ మొండింక, లేదు వేఱు తెరువు లేఖులార!
కడఁగిమీరలట్టి కార్యంబుఁగూర్పఁగా, బూని రేనిమీకుఁ బొసఁగుశుభము. 69

కీ. తారకునకేను మేలట్లు దనరఁజేసి, యిప్పుడు నేఁగీడుసలుపుట హితముగాదు
విసపుక్రూరకైననున్ బెంచి విఱుగఁగొట్టఁ, దగదు మూర్ఖునకేనియు దారులార!

ఉ. ఇంకను నేను దారకున కెంతయు మంచి తెఱంగుఁజెప్పి యీ
వంకర లెల్లమాని త్రిదివంబు సుపర్వులకిచ్చి భూమిపై

హంకృతి లేకయుండుమని ♦ యారసి బుద్ధులుసెప్పివచ్చెదన్
బొంకముమీఱి మీరికను ♦ బోయి యొనర్పుడు తత్ప్రియత్నమున్. 71

చ. అని యిటు వేల్పులన్బనిచి ♦ యాతఁడు తారకపాలికేగి మ
న్ననలను వానిచేఁ బడసి ♦ నాకము లేఖులకిచ్చి సంతసం
బొనరఁగ శోణితాఖ్యపురి♦నుండి జగంబులనేలు మట్టులే
ననయము నీకు శ్రేయమగు ♦ నాయమరోత్కరమొందు నూఱటన్. 72

క. స్వారాజ్యంబేలుట నీ,కోడిన యదిగాదు నీవు ♦ గోసిన వరమున్
మీఱుక యిచ్చితి జుబ్బన, జూరఁగ నిఁక దనిఁ గోరఁ ♦ గలసురవర! దీనన్.

గీ. ఇట్లూడంబడఁజెప్పి తా♦నేగె నజుఁడు, స్వర్గనూ యాసు గ్రుఁడప్పటికి విడిచి
శోణితపురంబుఁజేరి య♦చ్చోటనుండి, సర్వలోకంబు లేలె నిష్కంటకముగ.

—* ఇంద్రుఁడు మన్మథుని రప్పించుట *—

మ. సుర లొక్కించుకఁ దెప్పరిల్లి సురరా♦జున్ జేరఁగ వచ్చి యా
దరమొప్పన్ బరమేష్ఠి సెప్పిన యదం♦తంబంతయుఁ జెప్పి ముం
దటి కార్యంబునకై త్వరన్ సలుప సు♦త్రాముండు వాచస్పతి
త్వరితాదేశమునన్ దలంచె మదిఁ గం♦దర్పున్ గడున్ ప్రీతితోన్. 75

చ. తలఁచినతోడఁ బచ్చవిలుదంట ♦ గరంబు ముదం బొలి సొంపుమీ
బిలిచి రథంబు నాయితముఁ ♦ బెట్టఁగఁబంచి రతీస మాగమ్మనై
చిలుకలు గోరువంకలును ♦ సింహనదంబులొనర్ప నైశ్వనం
బలరఁగ దేరు నెక్కి త్రిద♦శాలయభూమికి వచ్చి హేమాద్రికిన్. 76

క. ధార్మికనిలయంబైన సు, ధర్మక దగఁజేరి వేస♦నాసీనుఁడ్రో ప్రభుఁడ
చ్ఛర్మణ్వతి నరయు నింద్రుని, నిర్మలమతిఁ జేరి ప్రమోక్ష్మి నిగి యిటులనెన్.

గీ. ఏల నన్దలఁచితిని మ♦హేంద్ర! యేమి, పనిపొనంగొను నాతోడ♦బలుకు నీదు
సెలవుశిరమున♦దాల్చి నే♦జేయువాఁడ, నీదుకార్యంబు♦దడయంగ♦నిక్కముగను

—* ఇంద్రుఁడు మన్మథుని దేవకార్యంబుఁ దెలుపుట *—

మ. అన గంధర్వనివాక్యమున్ విని మహా♦హ్లాదం బెదన్ జెంది యా
ఘనుఁ బ్రీతిన్ గని నిర్జరేంద్రుఁడనియెన్ ♦గ్రాహధ్వజా! మేలుమే

లనిశం బాప్తులకార్య మీవు నిజకార్యంబట్లు భావింతు వెం
దును నీయట్టి సఖుండుగల్గునె? దివిజస్తోమంబు గాలించినన్. 79

గీ. పుష్పసాయక! నీవు దంభోళియును మ, దీయ జయసాధకంబు లెం తేనియశని
కుంఠితంబగు నపుడప్పు డొదవలేక, నీ వమోఘతేజస్వివై నెగడె దెవ్వుడు. 80

ఉ. అక్కటనన్ రమాసుత! మదాత్మసఖుండవు నీవు మాకిటుల్
వెక్కసమైన దుఃఖ మది వేఁవుచునున్నది నీసహాయమున్
గ్రక్కునఁ జెంది యిక్కడిది కాటియఁబాయవలెన్ గడంగి నీ
వెక్కువ మక్కువన్ గొని సుహృద్వ్యసనంబు హరింపఁగావలెన్. 81

శా. నీకన్నన్ బరుఁ డొక్కఁడిప్పుడని దా నిర్వాహమున్ జేయఁగా
లేకుంటన్ భవదీయ విక్రమముఁ జెల్మిన్ గోరి రావించితిన్
మా కీ యాపదయందు నేడుగడవై మన్పంగ నీభారమో
శ్రీకాంతానన! పద్మభాస్కర! మహా శృంగారవిద్రాగ్రణీ! 82

శా. ఆపత్కాలమునందు నెచ్చెలిని ఘోరాజిన్ భటశ్రేష్ఠు రో
గాపన్నుండగునప్డు పెండ్లమును నత్యంతోరు దుర్భిక్షమం
దో పేర్గొన్న వదాన్యశేఖరుని సత్కోష్ఠిన్ మహాసంకటా
టోపంబందుఁ బరీక్ష సేయఁదగు నట్లుల్ దల్తు రార్యోత్తముల్. 83

గీ. ఇప్పు డనివార్యమై మమ్ము నేఁచుచున్న
యీ మహాపదయందుఁ బరీక్ష నీకు
గాఁగలదు కాఁగలదు చెలికాఁడ! జయము
సందియములేదు సౌందర్య శౌర్యధుర్య! 84

గీ. అనిన నింద్రుని వచనంబులాలకించి, పంచబాణుఁడు ప్రేమానుబంధపూర్వ
కముగ మొగమున లేనగవమరసిట్లు లనియె న తఁడు బృథ్వీధవారితోడ. 85

ఉ. ఏల యిటుల్ వచించెద నహీనపరాక్రమ! నీనిపత్తరం
బేల? యొనర్చుకార్య మదియే చెలుపున్ విశదంబుగాఁగ డ
చ్చీలనుగొట్టి కార్యమునఁ జేవయెకింతెయుఁ జూపకున్న న
ప్పాలసుమెచ్చునే? జగము పల్మఱు మాటలిఁకేల నీకడన్. 86

క. ఐన నొకించుక వినుమా, చేనగు కార్యంబు నీకుఁ జెప్పెదఁ బురుహూ
తా! నీపదమాక్రమణము, బూన నవం డుగ్రతపముఁబూనెనొ వానిన్. 87

శా. తృణమాత్రంబున మహిలే, తృణ శృంఖలఁ గట్టిచేసి గాసి యొనర్తున్
రణరంగ రిపువిదారణ, చణమగు కులిశంబదేల ? ప్వల్పంబుశక్తై. 88

చ. సురగరుడోరగప్రథిత శూరుల నేనియు సిద్ధసాధ్యకి
న్నరనరయక్షరాక్షసక నద్భుతశౌర్యులనేని శారదే
శ్వరకమలేశ్వరేశ్వరుల సైతము నాకవిలాసినీమదో
ద్ధురకుచశైలదుర్గముల దూఱఁగఁజేసెద వాసిఁగాంచెదన్. 89

శా. సామాన్యుల లెక్కింపఁగఁ నేమి ఘన మీశన్ జగత్ర యీనాయక! యు
ద్దామమతినాకుఁ జెప్పము, నీమనమం దెవ్వఁ డడలు నెఱొక్కనఁజేసెన్ 90

వ. అనిన సూనశరునకు సునాసీరుం డిట్లనియె.

చ. సరవిగఁ జెప్పెదన్ గుసుమ సాయక! విన్మిఁక దారకాసురుం
డురుతప మొంది బ్రహ్మవర మొందె నిలింపులకెం దజేయుఁడై
గిరిశకుమారుతోడ ననిఁ గీడ్పడునట్లుగ; వానితోడనా
హరియును నేనునున్ దివిజ లందఱు మోడితి మేమి సెప్పుదున్ 91

ఆ. వె. ఇట్లుగెలిచి మమ్ము నేవంపుపనులందుఁ, బాదుకొల్పి యట్టి పనులు గొనుచు
నస్మదీయ వైభవాతిశయంబెల్లఁ, గొల్లగొట్టి మిగుల నుల్లసిల్లె 92

ఉ. అంతియెకాదు నిర్జరుల కాతఁ డనేకవిధంబులన్ గడున్
వంతలఁ గూర్పుచుండు గరువంబున వాఁడొనరించు చెట్ట లిం
తింతలటంచు నాత్మ గణియింపఁ దరంబె రతీశ ! యిట్టి మా
చింతల నెల్లఁ బాపఁగల చేవగలట్టి వలంతివీవెకా ! 93

ఉ. శంకరుఁ డిప్డు హైమగిరి సానువునందు నుదారహా తపం
బంకిలిలేక చేసెఁ హిమాచలకన్యక శర్వసేవకై
పొంకముమీఱ సన్నిధిఁ బోయి యుపాసనచేయు నిచ్చ లా
టంకము లేక నీవిఁక నటన్ జని వారలఁగూర్పు నేర్పునన్. 94

శా. శక్తి శివుల కట్టుల సంయుక్తిన్ బొసఁగించితేని యురువిక్రమ సు
వ్యక్తబలుండు కుమారుఁడు, శక్తిధరుం డుద్భవిల్లి చంపు నసురునిన్. 95

ఉ. కావున నెల్లదివ్యులకుఁ గంటకుఁడై చరియించు తారకున్
జేవయడంచి చంపుటకుఁ, జిత్తమునందుఁ దలంచి చెల్మిమి

నీ విభు డాడినట్టి నుడినే స్మరియించి యొనర్పు మిప్పనిన్
నీ విశదోరుకీర్తి లవనిన్ జెలువొందఁగ నెల్లకాలమున్. 96

చ. అనిన లకాంతచాపుఁడు భయంపడి సుంతయుఁదోఁచ కాత్మలో
వనరుచు నిట్లువల్కె సురవల్లభ! యాతకహంతయేడ? యీ
వనరుహబాణుఁడేడ? యని వార్యతపం బదియేడ? యందు మో
హనకలయేడ? సర్వము మహావిపరీతవిధాన మారయన్. 97

క. మాటలవెంబడిఁ బల్కితి, నీటున నిటలాక్షునేని నేఁగెల్చెదనం
చోటున్ బాటున్ గాంచక, చేటున్ గొనితెచ్చుకొంటి సిద్ధం బరయన్. 98

ఉ. వాడిన రాలిపోవు సుమవర్గము కాండచయంబు హుష్ణనా
నేడకొపాఱు పుల్లు లొకయేవపు వారనముల్ స్వరూపమే
జూడనులేని తెమ్మెరలు చచ్చువజీరులు దోడుకుందురే
యేఁ డబలల్ బలంబులు సరే యిఁక రుద్రునితోడఁ బోరుటల్. 99

గీ. కాన నాపయిఁ గరుణించి మాని యీ మ
హాద్యమము నిష్ఠ వేఱొక్క యూహ నెంచ
గాఁదగును మీకు దేవేంద్ర! కష్టమిద్ది
కొండనెత్తి తలన్ దాల్చుకొనఁ దరంజె? 100

క. అనిపల్కిన మరునకుఁ దా, ననిమిషనాథుండు మిత్రమా! యిట్లనుఁగా
ననువే? శివునకు వెఱవఁగ, ననుచితమేమున్న దిందు నరయుము మదిలోన్. 101

ఆ. పెక్కుకల్లలాడి యొక్కయిల్లును నిల్వఁ, జెల్లునండ్రు జనులు చెల్మికాఁడ!
పర్వతేంద్రసుతను బశుపతికిన్ గూర్చి, మంచిపనియె గాన కించనుడగు. 102

క. పదునాల్లు భువనముల కీ, యదను మహావ్యసనజనకమై యున్నది దు
ర్మదుఁడగు నసురకతమ్మునఁ, బదపడి నీవలన మేలుఁబడయుఁగ వలయున్. 103

గీ. వినుము పల్వూరు గడగండ్ల వేగుచున్న
యప్పు నాయమొనరింప నర్హుఁడయ్యు
నట్లొనర్పక యుండిన నఘముఁ జెందు
సాయమొనరించినన్ జెందు సంపదలను. 104

క. చేసెదనని వాగ్దానము, జేసిన తొలుదొల్త నిపుడు సేయకయున్నన్
వాసి చెలంగునె? నీకిన్, దోసము గాదొక్కవాకు ద్రోయఁగనాడన్ 105

క. నిన్నొక్కనిఁ బంపఁగ మే, ము న్నెఱిగఁ దలంతుమే య ♦ మోఘవచన! నీ
వెన్నంటి వచ్చెదము నీ, పన్నత జయ మొదవునట్టు ♦ లొప్పఁబలుకుచున్ 106

గీ. అనిన విని తాను మున్నాడి ♦ నట్టినుడినిఁ
దలఁచి దైవేచ్ఛతో నిజా ♦ త్మమును దిటము
చేసి యింద్రునితో నల్లె ♦ సేయువాఁడ
నని సెలవుఁజెంది హిమగిరి ♦ కరిగె మరుఁడు 107

—* మన్మథుఁడు రతివసంతులతో హిమాద్రి కరుగుట *—

వ. అంత

ఉ. ఎచ్చట మిన్నువాఁక దిగి ♦ యేపుమెయిన్ ప్రబలించు మించుగా
నెచ్చట బిల్వవృక్షముల ♦ యింపగు గుంపులు సొంపుమీఱుఁ దా
వచ్చటఁ జేసి ఘోరతప ♦ మందు విరాజిలు శర్వు జేరఁగా
వచ్చె రతిన్ వసంతుఁ బరి ♦ వారమునుఁ గొని మారుఁ డత్తఱిన్ 108

—* వసంతోదయ వర్ణనము *—

ఉ. అంత వసంతసంగతవ ♦ నాంతరభూమి నితాంతసౌరభ
భ్రాంతమిళిందబృందసుమ ♦ రాజివిరాజితమై దిగంతవి
క్రాంతతరస్ఫురన్నదవి ♦ కర్షితహర్షితమౌనిమానసో
దంతశకుంతిపూర్ణమయి ♦ తద్దయు భాసిలె దృష్టికాంతమై. 109

ఉ. కన్నులపండువై మదికి ♦ గాటపు హర్షము నిచ్చు చందురుం
డెన్నికమీఱఁ గాయు కడు ♦ నింపగు వెన్నెలపేరిదూతి య,
త్యున్నతిఁ గొమ్మలన్ మగల ♦ నొక్కటఁ దార్చుచు నొప్పుమీఱెఁ దా
నన్నువగాడ్పు వారల ప్ర ♦ యాసలఁ బాఁపుచు నుండె నెంతయున్. 110

గీ. అట్టితఱి వనవాటిక ♦ యందు మ్రోళ్ళు, గూడఁ జిగిరించిపూచి తే ♦ కువయెసంగఁ
జేతనములకె కాక య ♦ చేతనముల, రక్తిముంచెడు మన్మథ ♦ శక్తిఁ దెలిపె. 111

ఉ. ఇవ్విధి నెల్లజంతువుల ♦ కెంతయు సంతసమున్ బొనర్చుచున్
బువ్వులకానిచేఁతలకుఁ ♦ బూన్కి యొసంగుచునున్న యామనిన్
జివ్వునఁజూచి యీశ్వరుఁడు ♦ చిత్రము! కాలముగానికాలమం
దివ్విధ మెట్టులయ్యె నని ♦ హేచ్చుగ నచ్చెరు వొందె నాత్మలోన్, 112

చ. మనసున సుతయున్ వికృతి ♦ మల్లడినొందక ధీరచిత్తుఁడై
మునుపటియట్లు గాఢతప♦మునే బొనరింపుచు నున్న యీశ్వరున్
గని మదనుండు సారసమా♦కారశరంబును వింటఁగూర్చి వ్ర
క్కున నిలుచుండెఁ దోడగుచుఁ ♦ గాంతయు సుతయు నింపుఁగూర్వఁగన్.

శా. శృంగారంబును హావభావములతో ♦ నెఱతే రహిన్ మన్మథా
జ్ఞం గాటంబగుపూనికిఁ దద్విపినదే♦శం బి ప్పుడోఁ దోఁచఁ దా
నం గంధర్వులు రేఁచి కామినుల డెం♦దంబూరఁ గందర్పకే
ళిం గాఢానుపమోపభోగముల నో♦లిన్ జేలి రత్యున్నతిన్. 114

గీ. రతినసంతులతో వల♦రాజు తనము,బలఁగములన్నెల్లఁదోడ్కొని♦ భాణమాస్త్రఁ
డై విజృంభింపఁగా నెవ్వఁ♦డతనుఁ తాప,మునఁదు బాల్పడుఁడని♦స్పడమియందు.

మ. తన విక్రాంతి యిటుల్ దనర్చినను రం♦ధ్రం బించుకేనఁ భూతనా
థునియం దేర్పడకున్నఁ జూచి మనసుమా♦స్త్రిం జాత్మలోనన్ భయం
బునుజెందెన్ దరమీ లలాటతట మి♦సగ్భార్జద్ప్రభాభ్రుఁడు
చను దీవ్యత్తపోగభీరు హరు నొం♦దంగోరి యుంకించఁగన్. 116

—* పార్వతి పరిచర్యకై శివుఁడయొద్దకు వచ్చుట *—

ఉ. అంత నగాధిరాజసుత ♦ యూహ్యసభీద్వయిఁ గూడ నీశ్వరా
భ్యంతికభూమిఁ జేరి శివు ♦ నర్చనసేయుఁగ వేఁచియుండెఁ గా
లాంతకుఁ డాక్షణంబున నె ♦ థ్యానమునూనె లతాంతనాయకుం
డంతటిరంధ్ర మారసి ప్ర♦హర్షణబాణము నొంది పొందికన్. 117

గీ. తనదు యత్నంబునకు ధృఢా ♦ ధారమైన
కాళికా గపనంబును ♦ గాంచిమించి
యించువిలు లాఁగి మది సంత ♦ సించునటులఁ
బురహరుని మీఁద వేసెను ♦ బుష్ప శరము. 118

—* మన్మథాస్త్ర చోదితుఁడగు శివుఁడు పార్వతిఁజూచి వర్ణించుట *—

ఉ. పార్వతియున్ మహేశ్వరుఁడ ♦ బన్నుగఁజేరి నమస్కరించి మేల్
బల్వెడు వేడ్కమైఁగొలిచి ♦ ప్రక్కన నిల్చి సముల్లసద్వయో
గర్వవిలాస దీప్తిఁజను♦గట్టుల నొక్కట నిక్కఁజేయుచున్
శర్వు నెగాదిగఁ గని మ♦నంబొకయింత చలింప నీశుఁడున్ 119

క. ఈకాళిక చక్కందన, మేకోమలికేనిఁ గల్గఁదిది నిక్కంబౌ
నీకాంత బళిర లావ, ణ్యాకర మో మరుని మోహనాస్త్ర మొయరయన్ 120

ఉ. తమ్మియొ? ముద్దుమోమొ? కుముదమ్ములజంటయొ? కన్నుదోయియో?
యమ్మరువిండ్లొ? కనొబొనులొ? ♦ యభ్రములో? కుసులొకొ? పర్వబిం
బమ్మొకొ? మోవియో? తిలసు ♦ మంబొకొ? నాసికయొకొ? మేటిచొ
క్కమ్మగురత్న వేదికయొ? ♦ కలిక్కపీఠమొదొ? నభంబొ? కొనొకో?

మ. స్వరమో? కోయిల యెల్లొ? లేనగవొకో? ♦ చాంద్రాతపంబో? రసో
ద్ధురమూపీడ్రణమాలయో? స్మరశర♦స్తోమప్రకారంబొ? సం
చరణంబో? యసకృద్ధగద్ధగలు మిం♦చనే మించుక్రొమ్మించుసాం
పొ? రహీన్ గూర్చెడుసిద్ధ తాపసులకేఁ ♦ బూవిల్తుచేవేములన్

సీ. ఇక్కలిక్క నెమ్మేని ♦ నిక్కదనంబెన్నఁ, గారాదు పెక్కేండ్లు ♦ కష్టపడిన
ఇచ్చెల్వ గట్టిన ♦ యీవల్వలెలతయు, సింగార మొంది వా♦సిన్ జెలంగు
ఈభామ గైసేయ ♦ నింపగు నీప్రమ్మ, కామంబులొనఁగు నెం♦తో ముదంబు
ఈరుచిరాంగిఁ దా నేతపస్సునుజేసి, కనినాఁడొ ధన్యుఁ డీ ♦ గట్టుజోడు

గీ. అందమంతయు నీ సుంద♦రాంగి చనుచు
నవని జన్మించెఁగాఁబోలు ♦ నద్దిరిచ్యు'
ఇది యనన్యసమాకార ♦ యిదియె ధన్య
ఇదియె సర్వాంగసుందరి ♦ యిదియె రమణి. 128

చ. అని యిటులద్భిజాసురుచి♦రాంగకదిన్యకుకోష్ఠ రేఖలన్
మనమునఁ బెక్కుతీరులఁ జ♦నుత్కృతిగాఁ దలపోసి యక్కజం
బునఁగను దేవదేవుఁగని ♦ భూధరరాజనరేణ్యకన్య ల
జ్జనుగొని దవ్వులక్జని ని♦జస్థిరదంగములక్ మొగుడ్చుచున్. 124

గీ. మాటిమాటికి శివునిపై ♦మధురహాస, భాసు రేక్షణ కువలయ♦పత్త్రిఁగుతీయు
కాళి శృంగారచేష్టలఁ♦గాంచిశివుఁడు, కామమున నిటులాత్మఁద♦ర్కించొనర్చె.

చ. కలికిఁ జూచినంతనె సు♦ఖమ్మధికమ్ముగఁ గల్గుచుండె నీ
చెలి బలితంపు కొఁగిలియె ♦ చేకుఁజెనేనియుఁ దానఁగల్గు వె
గ్గలమగు సౌఖ్యపుం బదవిఁ ♦ గాంచుట యెట్టి తపఃఫలంబొ యీ
చెలువను బెండ్లియాడఁగల ♦ చెల్వుఁడిఁకెంతటి భాగ్యశాలియో? 126

—* శివుఁడు పశ్చాత్తాపంబునొందుట *—

చ. పలుమఱు చిత్తమం దిటుల ♦ భావన చేసి మహేశుఁ డంతలో
పల మదిఁ ద్రిప్పి బోధనము ♦ బాగుగఁజెంది విరాగియైతగన్
లలితను గారవించి భవ♦నంబున కేగ విధించి యాత్మఁదాఁ
గలుషతఁ జెందినందులకు ♦ గాటముగా మదినొచ్చి క్రచ్చుఱన్ 127

చ. సకలజగత్ప్రభుండనయి ♦ సర్వ మెఱింగి యిసీ! రతీశసా
యకవికృతిన్ గిరీంద్ర తన♦యన్ గని మోహము నేన చెందితిన్
సుకరమె యింక నన్యులకు ♦ సుందరులౌ జవరాండ్రఁ గాంచివే
లోకతెఱఁ గొందకుండఁగ ని ♦ జోన్నతచిత్తముఁ గాపుసేయఁగన్ 128

ఉ. కూడనితెర్వునన్ జనితిఁ ♦ గోమలిపై నటు లాసఁ జేసితిన్
గూడి నిటుల్ దపంబునకు ♦ గొప్పగ విఘ్నము లన్యభామినిన్
బాడిసెడన్ గువర్ణనలఁ ♦ బాడితి నోడితి ధర్మమార్షపుం
జాడను వీడితిన్ జడుని ♦ చందమునన్ దృటిలోన నక్కటా! 129

గీ. అనుచు సర్వాత్మఁ డీశ్వరుఁ ♦ డంత వికృతి
నంతఁ బోఁజిమ్మికారణం ♦ బరయుచుండెఁ
బ్రకృతి కవ్వల వెలిఁగెడు ♦ పరమశివుఁడు
పడునె మోహాంబునందు వి ♦ భ్రాంతుఁడగుచు. 130

—* శివుండు ఫాలనేత్రాగ్నిచే మన్మథుని దహించుట *—

మ. మరుఁడంతన్ శివుఁ డాపలన్ నిలిచి ప♦ద్మం బిక్షు చాపంబునం
దిరవొప్ప దగిలించి మోహనశరం ♦ బేసెన్ మహేశానుపై
హరుఁడెల్లన్ గలయంగఁజూచి తనపై ♦ నాటోపమొప్పన్ శగో
త్కరమున్ గుప్పుచునున్న మూఢహృదయున్♦గామున్ గనెన్ గర్వితున్.

పంచచామరము. కడింది నారసంబు లేపు♦గాఁగ లాఁగి ఘాతతో
వడిన్ వడిన్ మహేశుపైఁ బ్ర♦హారమొప్పఁ గుప్పినన్
బెడంద సుంతలేక వీఁక ♦ భీముఁడున్ననంతనే
యడల్ గొనెన్ మరుండు తేజ♦మంతఁ గోలుపోవుచున్. 132

క. జగమునఁ బేరొందిన నా, నిగరపు మార్గణము లిందు ♦ నీలగళునిపై
బిగిసెడి మోహములయ్యెన, దగ దెంతటివారికేని ♦ దర్పము శివుపై. 133

వ. అని యిట్లు స్వప్రయాసంబు నిరర్థకంబగుటఁ జూచి రతీకాంతుండు చింతా
క్రాంతుండై. 134

చ. తలఁకి నిలింపబృందమును ♦ దత్క్షణమందుఁ దలంపఁగా నతం
డలఘులు వారలందఱును ♦ నచ్చటి కప్పుడ వచ్చి యీశ్వరున్
విలయకృశానుభానుపరి♦వేష్టితభీకరనేత్రుఁ జూచి భీ
తిలి లవమేనియున్ బలుక ♦ తేరువలేక నతోత్తమాంగులై. 135

క. కదలక మెదలక చారలు, మదిలో నిటలాక్షుఁగూర్చి ♦ మానుగ నుతులన్
బెదరుచు నల్లుచు నుండిరి, యదనెఱుఁగనికార్య మెప్పు♦డలమటగాదే. 136

మ. పరితస్సర్పదసల్పపావకశిఖా♦భస్మీకృతాకారు మా
రు రతీకామిని సూచి మూర్ఛిలె సుప♦ర్వుల్ తీవ్రదుఃఖార్తిదు
ర్భరతన్ బిట్టుఘటించె బన్నమని యూ♦పన్నాత్ములై యోడ్చిరా
గిరిరాజాత్మజ వెల్లనై చెలులతో ♦ గేహంబుఁ జేరన్ జనెన్. 137

—* రతీ విలాపము *—

ఉ. కాంతునిపాటుఁ గాంచి రతి♦కాంతయుఁ ప్రాణముపోయినట్లులై
సుంతయుఁ దెల్విలేక పడి ♦ చూపఱు లెల్లను దల్లడిల్లఁగా
నంత నొకింత తెల్విఁ గొని ♦ హా దనుజారికుమార! వేగ నా
చెంతకుఁ జేరరావె! యనిఁ ♦ కేఁపడితేఁ యని యేడ్చె ఘోల్లునన్. 138

సీ. అభవుని గెల్వ నీ♦కలవిగాదని యంటి, హరుఁ డసామాన్యశౌ♦ర్యాఢ్యుఁడంటి
పరుల కార్యములకుఁ ♦ బాల్పడవలదంటిఁ, బరులు చంపుటకుఁదో♦డ్పడుదురంటి
రుద్రునిమ్రోల నీ♦రూపు రూపఱుసంటి, మనుపఁగఁ జాల ర♦మ్యులంటి
ఒక్కఁ తెనై నేను ♦ దిక్కుమాలెద నంటి, రా రక్కసులకు నె♦వ్వారలంటి

గీ. వేగిరమువలదంటి వి♦వేకమొందుమంటి తరమెంచుమంటి నా♦యాడుకూయి
బాటిగొనుమంటి పయనంబు♦వలవదంటిఁ, బట్టుదలనిడుమంటి నా♦భాగ్యమంటి.

ఉ. అక్కట లచ్చికట్లు! నిను ♦ నాఱడిఁబెట్టి నిలింపులింపుమై
యిక్కరకంటకంటిసెగ♦కింధనమున్ బొనరించి తా మిఁకన్

జక్కఁగ నిండ్లకేగి తమ ♦ సారసగంధులతోడ సౌఖ్యముల్
మక్కువమీఱి నొందఁజొరో ♦ మందమతిన్ జెడినాఁడ వీవిటుల్. 140

సీ. ప్రియు నెడఁబాసిన ♦ప్రేయసి కీక వేఱు, గతియున్న దే యీజ ♦గంబునందు
నినుఁబాసి ప్రాణములో ♦నిలుపఁగా నేటికి, గడఁగి యేమిఁక వేడ్క ♦ఁగాంతునాథ
పదుగురలో నెల్లఁ ♦బలుచనై పోయితి, రాణి వాసంబు వా ♦రాశిఁ గలసె
వేల్పులముదు లెంతో ♦వేడ్కఁ జెందెదనుగదా, పరవసంబున నేను ♦భంగపడితి

ఆ. దైవ మిట్లు చేసె ♦ తలరి నా కిప్పాట, నేమిసేతు నింకఁ ♦ నెందుఁజొత్తు
కనికరంబుఁ ద్రోసి ♦ కాంతను బాసితే, పలుక వేల యీకను ♦ ప్రాణనాథ!

వ. మహేశ్వరున్ జూచి

చ. అకట మహేశ! నీకుఁ దగు ♦నాలును గూర్పఁగ నా మనోవిభుం
డపటిలబుద్ధితో సుమచ ♦యంబును గుప్పినయంత నీవిటుల్
వికటకృశానునేత్రపరి ♦వృద్ధకరాళతరార్చి ఁగల్పఁ దా
వకహృదయంబునం దుచిత ♦భంగినిఁ గన్పడెఁగాఁ బశుప్రభూ! 142

ఆ. మిమ్ము నాలుమగల ♦మెలఁతువతోఁగూర్ప, వేడ్క సేయు నాదు ♦విభుఁడు నీవు
మమ్ము నాలుమగల ♦మఱి వేఱుచేసితే, దయను బాసి కఠిన ♦తరచరిత?! 143

వ. వేల్పులఁ బరికించి.

మ. తగునే నిర్జరులార! నాపతిఁ గృతాం ♦తధ్వంసిపైఁ బంపి యి
మ్మొగఁ దచ్చండతరేక్షణానలశిఖా ♦పుంజమ్మునం దాహుతిఁ
దగ నర్పించి వియోగసాగరమునన్ ♦ నన్ద్రోచి మీరల్ ముదం
బున నాకంబునుజేరి సౌఖ్యముల పెం ♦పున్ జెందఁగా దుర్మతిన్. 144

చ. అని యిట్లు లార్తిమై రతి మ ♦హావ్యసనంబున బెగ్గడిల్లి నే
లను బడి పొర్లుచున్ వడిఁ ద ♦లన్ గరయుగ్మము వాడ మోఁదుచున్
గొనబుసెడన్ గురుల్ చెదరఁ ♦ గూలుచు నిల్చుచు నేడ్చుచున్న న
వ్వనచరు లెల్లఁ జూచి కడు ♦ వందురి రాత్మములందుఁ బెల్లుగన్. 145

—* దేవతలు మన్మథుని బ్రతికింపుటకై శివునిఁ బ్రార్థించుట *—

గీ. అంత నింద్రుండు మున్నగు ♦ నమరవర్యు,లసమశరు రాణిదరిఁ జేరి ♦యాదరమున
నూఱడించి హితోక్తుల ♦ నొనర నిల్లు, వలికి రాత్మములందు న ♦భవుఁదలంచి.

చ. వగపును డించి యూరడిలు ♦ వారిజబాణునిరాణి ! పాయుమీ
యగడు లవంబు భస్మము ని♦జాంశుకమందు గ్రహించి యుంపు రూ
ఢిగ నిఁక నీమనోహరు వ♦డిన్ బ్రతికించు శిపుండు నీవు నీ
మగనినిఁ గ్రమ్మఱునీ గొనెదు ♦ మానిని ! మాని నిరంతరవ్యథన్. 147

ఉ. అమ్మరొ! విన్మి దేహులకు ♦ నారయ దుఃఖముగాని సౌఖ్యమే
నిమ్మహి నేవిధమ్మునను ♦ నేరు ఘటింపఁగలేరు వారి క
ర్మమ్మునఁ గల్లుచుండు నవి ♦ మాఱుగ వేఱొకతీరుగాఁ గరం
బుమ్మలికమ్ముతో సురల ♦ నూరక దూఱఁగనేల బేలవై 148

చ. అని యిటు పుష్పబాణునిప్రి♦యన్ విహితోక్తుల నూఱడించి శ
ర్వునిఁ దగఁ దారసించి నెన♦రున్ గొనునట్లు నుతించి పల్కఁరా
యనిమిషు లోమహేశ! శర♦ణాగతవత్సల! మన్మథుండు చే
సిన పని స్వార్థమూ నె? నిజ♦చిత్తమునన్ దగ వారియన్వలెన్. 149

చ. ఖలుఁడగు తారకాసురుని ♦ కట్టిడిచెయ్వుల కోర్వలేక లే
ఖలు భోనరింపఁజేసి రిటు ♦ గోపము మాని మహేశ! యీసతీ
తిలకము నీరతిన్ దగు గ♦తిన్ గృపఁగాంచి యనుగ్రహింపు నీ
యలుకకు నెవ్వ రడ్డము మ♦హాత్మ! తుమింపు తుమింపుమీ మమున్. 150

మ. కినుకన్ జెంది సమస్తలోకముల నీ ♦ నీర్వాణబృందంబుతో
డను సంహారముచేసె దేనియును దం♦టాలేదు నీ వొక్కనిన్
ననవిల్కానిని చంపినాఁడ విది య♦న్యాయంబు కారుణ్యనీ
రనిధీ! వేఁబ్రదికింపుమీ స్మరుసుపర్వస్తోమ ముప్పొంగఁగన్. 151

గీ. నీవు మారునిఁగాల్ప నీ♦నెలఁత యలఁతఁ, గీడ్పడియె వేల్పులెల్లరు♦చేడ్పడిరి జ
గంబులెల్లనుజెందె భ♦యంబు దేవ!, కడఁగి యీరతిదుఃఖంబుఁ♦గడపు మీఁకను.

చ. వలగొని దేవత ల్మిగుల ♦ వందురుచున్ బ్రదికింపు మిప్డు పూ
వులవిలుకాని నం చిటుల ♦ భోరునఁ బ్రార్థనసేయ శంకరుం
డలుకను బాసి వేల్పుగమి ♦ నారతినిన్ గని జాలిమై నిటుల్
పలికె సుధారసప్రసర ♦ బంధురభావవిభాసురోక్తుల. 153

—* శివుఁడు మన్మథుని మఱొకప్పుడు బ్రతుకింతునని వరమిచ్చుట *—

చ. వినుఁడు నిలింపులార! పృథివిన్ మధుకైటభవైరి ద్వాపరం
బున వసుదేవసూనుఁడయి ♦ పుట్టుఁ దదంగనయైన రుక్మిణీ
వనజదళాక్షిగర్భమున ♦ వారిజసాయకుఁ డాత్మజన్ముఁడై
జనసము నొందు నాతనిని ♦ శంబరుఁ డంబుధివైచుఁ జెచ్చెరన్. 154

గీ. అపుడు రతి శంబరునిపుర♦మందుఁజేరి, మెలఁగి మీనోదరంబున♦మెలయుబాలు
నత్తిఱొనిపోయి పెంపఁబెం♦పెక్కియతఁడు, శంబరునిఁజంపియారతి♦సతినిఁగొనును.

శా. హృద్యుండై నిరవద్యుఁడై సకలలో♦కైకస్ఫురన్మూర్తియై
ప్రోద్యద్విక్రమనిర్జితప్రబలశ♦త్రుండై జగన్మోహనై
శద్యస్వస్వుఁడునై సమృద్ధసకలై♦శ్వర్యుండునై ధీరుఁడై
ప్రద్యుమ్నుండనుపేర భాసిలు జగ♦త్ప్రఖ్యాతచారిత్రుఁడై. 156

గీ. పగతుఁ బరిమార్చి తద్ధన♦ప్రకరములను, దెచ్చివచ్చినతనయు ర♦తీసహాయుఁ
గని మనంబుల రుక్మిణీ ♦ కమలనేత్రు, లలరుచుండుదురెంతయు♦ననవరతము.

గీ. అనిన విని దివ్యులెల్లరుఁ♦దనివిఁగొనక, దేవ! యిప్పుడె బ్రతికింపు♦తిరుగమారు
జాలమెంతయు నోర్వఁగాఁ♦జాలమేము, ఏలుమేలుమనన్ బల్కె♦నీలగళుఁడు.

చ. రతిని లతాంతసాయకుఁడు ♦ రాతురులం దలరించుచన్ లనా
రత మశరీరుఁడై పుడమి ♦ రామలఁ బూరుషులన్ గరంచి సం
గతిని ఘటించిన ట్లచిర♦కాలములో వలరాచజోడు నే
బ్రతుకఁగఁజేతు సైపుఁడు సు♦రల! రతి! సుప్రత! యంతవట్టిటుల్. 159

వ అనినంత రతియును

క. నట్టేటఁ బుట్టిమునిగిన, యట్టయ్యెను నాదుచంద ♦ మమరులచేతన్
బెట్టిదమగు నీ కరుణన్, బట్టి నిలుపుదాన నేను ♦ ప్రాణము లభవా! 160

—* శివుఁడు గణములతోఁ గైలాసమున కేగుట *—

ఆ. అనుడు హరుఁ డదృశ్యుఁ♦డయ్యె గణంబుతోఁ, గొంతఁడెప్పరిల్లి ♦ కంతురాణి
వేల్పుగమియుఁదమదు♦వేశ్మంబులకుఁబోయి, రాత్మలందుఁగాల♦హరునిఁదలఁచి

వ. అంత

క. మరుఁ గాల్చినట్టి యనలం, బురవై లోకములఁ గాల్ప నుంకించఁగ ని
ర్జరులప్డు వెఱచి ధాతన్, గదిసి యటుల్ దెలుపఁగా నతండు గడువడిన్. 162

గీ. హిమగిరికి వచ్చి యద్దాని నిమ్మెఱతోడఁ
గొలఁదిగా నొక్కయెడఁ జేర్చి సలిలరాశి
కడకుఁ గొనిపోవ నంత నక్కడలి యజునిఁ
గాంచి పూజింప ననియె నిక్కరణి నజుఁడు. 163

క. హరుఁ డగ్నికంట విరివిల్, బిరుదున్ గలిచిన యగ్ని పెరిఁగి జగములన్
హరియింపఁజాలియుండఁగ, నరసి యిటకుఁ దెచ్చితిని దయన్ గను మీవున్.

ఏ. దీని నీలోన నుంపు మెం తేని సలిల
మశనముగఁ గ్రోలుచుండుఁ గల్పాంతకాల
మన సముద్రుండునున్ బడబాకృతిని బొ
దలెడు నాయగ్ని దనలోనఁ దాల్చెనపుడు. 165

క. నలువయు సంతోసమునఁ గ, డలినిన్ దీవించి చనె నిటను విడ బడబా
నలమును మున్నీటి జలం, బులఁ బీల్చుచునుండె భువన ములు సుఖమొందెన్

క. అని సూతుఁడు సెప్పిన విని, మునులనురాగమున ననిరి భూధరవరనం
దన చెలులతోడ సరనం, బుడకున్ జని యేమొనర్చె బుధనుత! చెపుమా.

—* పార్వతి భీల్లి చెలులతో గిలుజేసుట *—

వ. అనిన సూతుం డిట్లనియె.

చ. మరుఁ దహించి దండధర మర్దనుఁ డంత హిమాద్రిఁ బాసి స
త్వరముగ రాజతాచలప దమ్మ గణమ్ములతోడఁ జేరె భూ
ధరసుతయున్ గడున్ దలఁకి తెద్దయుఁ దల్లడపాటుమీఱ వే
గిరము పురమ్ములోవ నరిగెన్ జెలు లిర్వురు దోడరా వడిన్. 168

గీ. పర్వతేశ్వరుఁ డప్డు శాంభవ దృగగ్ని, శబ్ద మాలించి చాలవిస్మయముఁ జెంది
కూఁతునుఁ దలఁచి భీతుఁడై యందుచుస్ రయంబుగాఁ జేరనచ్చె భటాళితోడ.

ఆ. శివునిఁ బాసి మిగుల చింతతో వనరుచు, వచ్చుచున్న హైమవతినిఁ జూచి
కనులనీరుఁ దుడిచి గారాబమమర నె, త్తికొని చనియెఁ దనదు దీమమునకు.

చ. అంత హిమాద్రిపుత్రి వికలాత్మికయై నిలయంబుఁ జేరి శు
ద్ధాంతమునందుఁ దల్లిఁగని ♦ తా నపు డుద్భవ మొందినట్లుగా
స్వాంతమునన్ దలంచియును ♦ శర్వునిఁ బాయుట కాత్మఁగోసి వి
భ్రాంతినొనర్చు స్వస్ఫురిత♦భాసురరూపముఁ దూఱె నెంతయున్. 171

—* శివునిఁగూర్చి పార్వతి విరహాఖిలంబు నొందుట *—

ఉ. అక్కట! దేవదేవుఁ డిటు ♦ లాసమొయిన్ బఱచర్యసేయు న
న్నక్కటికన్ దలంపక మహావిరహాంబుధిఁ ద్రోచిపోయె నే
నెక్కడి కేఁగుదాన నిఁక ♦ నేగతి నీశ్వరుఁజేరుదాన నే
దిక్కుఁక నాకు నీ రుచిర♦దేహము దాహముసేయనే? యిలన్. 172

చ. అని యిటు లార్తిఁజేకొని మ♦హావ్యసనంబునఁ జిక్కుచుఁ సఖీ
జనములతోడఁ బల్కుక ని♦శల్ నిదురింపక స్నానపానముల్
గొనక దురంతతాపమునఁ ♦ గొందల మొందుచు నున్న యాత్మసం
దనఁ గని కుంది యెంతయు మ♦నంబున మేనకయున్ గిరీంద్రుఁడున్. 173

మ. తలిదండ్రుల్ సయిదోడులున్ జెలులు చే♦తఃప్రీతిఁ బోధించినన్
దలఁపా శంకరునందుఁ జేర్చి మిగులన్ ♦ దైన్యంబుతో నశ్రుధా
రల నొక్కుమ్మడి రాల్చుచున్ గడపె గో♦త్రగ్రామణీట్పుత్రి యా
గ్గలికన్ బెగ్గిలి కొన్ని ఘస్రముల నా♦కల్పంబు లల్లెంతయున్. 174

—* నారదుఁడు హిమవంతునియొద్దకు వచ్చుట *—

ఉ. ఇంద్రుని పంపునన్ మునివ♦రేంద్రుఁడు నారదుఁ డంత శైలరా
జేంద్రుని చెంత కేగ నతఁ ♦ డెంతయు సంతస మొప్పఁ గొల్చి య
చ్చంద్రకిరీటు నాత్మసుత ♦ చక్కఁగఁ గొల్పుటయుఁ ♦ శివుండు ని
స్తంద్రమతిన్ బ్రసూనశరు ♦ దాహముచేసిన యక్కథాంశమున్. 175

అ. చెప్పి యతఁడు చాలఁ♦జిన్నపోయినమోము, శోడనున్నయట్టి♦జాడఁజూచి
శివునిఁగొలువు నీదు♦చింత లెల్లను బాయు, ననిమునీంద్రుఁ డంత♦నగజఁజేరి.

—* నారదుఁడు పార్వతిని శివుఁడై తపంబుఁ జేయుమనుట *—

క, లోకోపకారమునకై, యాకాశిక♦తోడఁ బలికె ♦ నమ్మా వినుమా!
శ్రీకంఠుఁడు రాజసులకుఁ, జేరూరఁడు తపసుఁజేసి ♦ చెందఁగవలయున్. 177

ఉ. శర్వుఁడు భక్తవత్సలుఁడు ♦ సన్మునిపూజ్యుఁ డపేతరాగుఁ డా
సర్వజగత్పతిన్ గుఱిచి ♦ సల్లు తపంబిఁక విస్ఫురద్వయో
గర్వముతోడనున్న నిను ♦ గాంచి యిటు ల్విడి మారుఁగాల్చి వే
దార్వుఁడుచెందె నాత్మపద ♦ మంబ! రయం బరయంగఁబూనుమా! 178

చ. తపసానరించితేని నిను ♦ దర్పకవైరి వరించు నిక్కమా
తప సానరింపకున్న నిను ♦ దల్పుఁడు చిత్తములోన నెప్పుడున్
గపటములేక చెప్పితిని ♦ గాళిక! యొండొకనిన్ వరించి నీ
వెపుడును జెట్టఁబట్ట విది ♦ యెల్లయెఱింగియె యిట్లు వల్కితిన్. 179

గీ. అనినఁ దావిని సర్వలో♦కైకజనని,కొంచె ముచ్ఛ్వాసమొంది హర్షించి తపము
సేయఁగా డెందమం దపే♦క్షించి తపసి,తోడ నిట్టులఁబల్కె సం♦తోసమెసఁగ.

ఉ. నారద! నీదు బోధనము♦నన్ మనమందలికుం దడంగె వి
స్తారతరప్రబోధ మది ♦ దారసిలెన్ శివునందుభక్తి సే
కూరె దృఢంబుగా నిఁకను ♦ గొంకును జంకును లేక యంచితో
దారిమతిన్ బొనర్తు నియ♦తంబుగ నుగ్రతపంబుఁ జెచ్చెరన్. 181

మ. కలలో నీశుఁడు మున్ను నాకు నెఱుఁగం♦గాఁ జెప్పిపోయెఁ మహో
జ్వల పంచాక్షర శైవమంత్ర మిఁక నా♦చక్రిఁ ఘనశ్లోక! నీ
పలుకున్ వే తలఁగాల్చి చేసెద సుదీ♦ప్తంబౌ తపం బీశ్వరున్
జలితాంతఃకరణున్ బొనర్చెద వడిన్ ♦ సాధించెదన్ దత్కృపన్. 182

గీ. అనిన నారదమౌని యి♦ట్లనియె మరలఁ, దల్లి! నీకల శివుఁడట్లు ♦ దాన వచ్చి
చెప్పిపోయిన మంత్రంబు♦సిద్ధినొసఁగు, ననఁగసందియమున్న దే♦యరసిచూడు.

వ. మఱియు నఖలమంత్రరాజంబగు నప్పంచాక్షరీ మంత్రంబు తెఱం గెఱింగించెద
నాకర్ణింపుము. 184

—* పంచాక్షరీమంత్ర వైభవము *—

నీ. బాలేందుమౌళి రూ♦పము జూపు దర్పణం,బరయఁగా శైవపం♦చాక్షరంబు
బ్రహ్మహత్యాదిక♦పాపాటవీదాన, మరయఁగా శైవపం♦చాక్షరంబు
కైవల్యపుం జెలి♦కల దీవియను నౌక, యరయఁగా శైవపం♦చాక్షరంబు
ఎల్లశోర్కులను రం♦జిల్లఁదీర్చెడు కల్ప, మరయఁగా శైవపం♦చాక్షరంబు

గీ. అమరగేయంబు శైవపంచాక్షరంబు, ఆగమధనంబు శైవపంచాక్షరంబు
అఖిలసుఖదము శైవపంచాక్షరంబు, హర్షనిలయంబు శైవపంచాక్షరంబు.

ఉ. కావునఁ దల్లి! యీమనువుఁ గైకొని నిష్ఠమెయిన్ శివార్థమై
నీవు తపంబు సేయు మిఁక నీలగళుండు తనంత వెగ్గలం
బై వలపొంది వచ్చి నిను నర్మిలిఁ బెండిలియాడు నిక్కమీ
నావచనంబు సేయు మని నారదుఁ డంత యథేచ్ఛమైఁ జనెన్. 186

—* పార్వతి మేనకా హిమవంతుల సెలవొంది తపంబున కేగుట *—

చ. అరసి గిరీంద్రపుత్రిక మహాముని వాక్యము లాలకించి స
త్వరము తపంబు సల్పుటకుఁ దా మది నిర్ణయముఁ బొనర్చి యే
డ్తెఱ సఖురాండ్రతో జనకు దీమముఁ జేరి నమస్కరించి శం
కరుఁ బడయన్ దపించెద నిఁకన్ సెలవిమ్మని కోర నాతఁడున్. 187

చ. హరుఁడు తపంబుఁదక్క నిఁక నన్యగతిన్ సమకూరఁ డన్న చొ
ప్పరసినవాఁడు గావున హిమాచలుఁ డాత్మకులంబు నున్నతిన్
నిరుపమమైన కూఁతు శివ నిష్ఠయు నెంచి తపంబె వీనికిన్
సరి యని ధీరచిత్తమునఁ జక్కఁగ నిట్లనియెన్ సుమారిగొ. 188

క. అమ్మరొ! నాకిష్టమె మీ, యమ్మ నిటులె తారసించి యడిగి సెలవుఁగై
కొమ్మ సఖురాండ్రఁగొని వే,గమ్మ తపమునలిపిరమ్మ కాచుశివుఁడునిన్.

గీ. అనినయంతనె మ్రొక్కి పెల్లలరి యార్య, తల్లికడకేగి వేగపాదములకెఱఁగి
తపమునేయఁగ నడవికిఁ దరలుదాన, సెలవొసఁగుమన్న నమ్మేన దలఁకిమదిని,

చ. వలదు కుమారి! నీ యొడలు వానకు నెండకు నోర్వదమ్మ! యి
ట్లలఁత వడంగనేటికి? భయాస్పదమెందుఁ దపంబు గీములన్
బలువురు వేలుపుల్ గలరు బాగుగ వారలఁగోర నొక్కనిన్
జెలువునిఁగా గ్రహింపు మిఁక జేకురు నీకును వైన భాగ్యముల్. 191

చ. విను మటుగాకయున్నయెడ వేఁ్మనుండము వసించియే తపం
బనువుగఁ జేయుమమ్మ! మము నకట పొక్కఁగఁజేయ కీహరం
బును విడుమమ్మ! యీశ్వరుని మున్ను భజించి గడించినట్టి పెం
పును మది నెంచుమమ్మ! దలఁపున్ మలువన్ జననమ్మ కోమలీ! 192

ఆ. ఎందు వింటిమొక్కొ ♦ యిగురుఁబోడులు పతిన్
గూర్చి తపముసేయ ♦ భూరివిపిన
భూమిఁ జేరఁజనుట ♦ బుద్ధి నారయుమిఁకఁ
బర్వతేంద్రపుత్రి! ♦ భవ్యగాత్రి! 193

క. అని మేనక యనభీకుతం,బును దెల్పిన సరసి యవుడు ♦ భూభృత్సుత యె
ద్దినిఁ బలుకక కడునగపున్, గొని వనరుచునున్న సంతఁ ♦ గుధరతరుణియున్.

చ. కనులఁదొరంగు బాష్పములు ♦ కంచుకముం దడుపంగఁ గుందు కూఁ
తును బరికించి యక్కటికతోఁ జెలులన్ గొని యత్తపోవ్రతం
బును బొనరించి రమ్మటి సతీసుకుమారియున్ శశియుఁ దిగీశులున్
మనుతురుఁగాత నిన్నెపుడు ♦ మంగళ మొందుమనుగాత నీకికన్. 195

క. అని తన యనుగీకారం,బును మేప యొనరుఁగఁ గాళి ♦ త్రొక్కి చెలులతోఁ
దన మందిరమునకున్ జనె, ననిచెప్పిన లీలఁ జెప్పనానుని ముసీంద్రుల్.

శా. గిరిరాజేంద్రసుతా సుధాకరధరాంభోజాస్యా పూర్ణోల్లస
చ్చురభాంగా హృదయాంబుజాత కలహంసాస్వగాం, శ్రీ! భావని
స్మరదత్యల్పమ కావ్యసంవలన వి♦స్ఫూర్జద్వరాత్మా! రసో
ద్ధురసూక్తి ప్రథ చేష్టగోష్ఠికుశలా! ♦ దూరాబుధారాధ్వగాం! 197

గద్య. ఇది శ్రీ బుధజనవిధేయ ముదిగొండ నాగసురేశ్వర నామధేయ
ప్రణీతంబైన శివపురాణాంబందలి పార్వతీఖండంబున
ద్వితీయాశ్వాసము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాభ్యాన్నమః

శ్రీ శివపురాణము

పార్వతీ ఖండము

తృతీయాశ్వాసము

లింగమాంబికా పు
తీ! లాలితసుగుణరత్న ♦ రింఛోళీ! సా
ధ్వీ! లభ్యపుణ్యచారి
త్రా! లలితాంబార్చనాప♦రా! లక్ష్మ్యంబా! 1

వ. అవధరింపు మక్కథకుండు శౌనకాది మహామునుల కిట్లనియె.

—* పార్వతీ తపోవర్ణనము *—

కీ. పార్వతి దుకూలములఁ బాసి ♦ వల్కలమును
గట్టి మాంజిని ముప్పురిఁ ♦ గట్టె మొలను
అట్టె ముత్యాలహారంబు ♦ నవులఁద్రోచి
జింకచర్మం బతుతఁ గట్టి ♦ చెందె జడల. 2

క. జయవిజయులఁదోడ్తానికడుఁ, బ్రియమెసఁగఁ దుషారభూమి♦భృత్తనయతగన్
వియదాపగ దిగుచోటికి, రయమునఁ జనియెన్ దపోభి♦రాగంబమరన్. 3

చ. చని యట శైలరాజసుత ♦ శర్వుఁడు మున్ను తపించినట్టి చో
టును బరికించి యచ్చట మృ♦డుం డగుపట్టము కెంతో నంతఁ జే
కొని నను బాసితే యభవ!♦కోపముఁ జెందితివే యటంచు నే
డ్చెను కిలకంఠకోమల ప♦ల్చేలిమ సుస్వర వైభవంబునన్. 4

శా. చాలక్ నేపటు లేడ్చి యంత మనమున్ ♦ స్తంభింపఁగాఁ జేసి య
బ్బాలారత్నము శృంగతీర్థమను ది♦వ్యప్రస్థమున్ జేరి యో
గాలంబం బొనరించి నిష్ఠురతపం♦ బారంభమున్ జేసె ది
వ్యాళుల్ సంతస మొంది రాత్మహిత కా♦ర్యాసక్త చిత్తంబునన్. 5

ఉ. చారుఫలద్రుబీజములఁ ♦ జాలఁగనాఁకొను శైలకన్య వి
స్తారతరానురాగమునఁ ♦ దాపససిద్ధి పరీక్షకై యటన్
గూరిమి చెల్మికత్తె లను♦కూలముగా విమలాంబుసేకమున్
గూరిచి పెంచుచుండి రల♦కొమ్మపయిన్ గల చెల్మిమొక్కలన్. 6

వ. అంత

గీ. భూమి శుద్ధినొనర్చి య♦భ్భూధరేంద్ర, కన్య వేదిని విరచించి ♦ కాతుకం బె
సంగఁ దపసానరింపఁ గ♦డంగె మేటి, తాపసేంద్రులు వెఱఁగొంది♦తలలు వంప.

సీ. తలరి పంచాగ్ని మ♦ధ్యమున వసించి గ్రీ, ష్మమునఁగావించె ను♦చ్చండతపము
వర్షంబులం దనా♦వరణప్రదేశంబు, లందు నిల్చి యొనర్చె♦నమిత తపము
జలికాలమునఁ గుత్స్ం♦కలబంటి నీటిలో, నుండి సావించె ము♦హూర్త తపము
సమకాలమునఁ గర్క♦శ శిలాప్రదేశంబు, లందు నిల్చియొనర్చె♦నధిక తపము

గీ. కొలఁదిఫలభోజనంబున♦ఘోరతపము, నెలమిఁబర్ణాశనమున భూ♦యిష్ఠ తపము
అవల నిరశనయై నిష్ఠ♦నతుల తపముఁ, దవిలి చేసెను హిమధరా♦ధరకుమారి. 8

మ. శివమంత్రంబు జపంబు సేయుచుఁ గడున్ ♦ జిత్తంబు శర్వాంఘ్రిలం
దవధానం బొనరింపఁజేయుచు మహా♦స్తోదంబు రెట్టింప రే
బవ లేకాకృతిఁ బెక్కుహాయనములన్ ♦ భాస్వత్తపంబున్ బొన
ర్చె వనంబందు హరిద్విధానమును రో♦చిష్మచ్ఛవుల్ సూడఁగన్. 9

—* పార్వతి ముప్పిరిచే సపర్ణయని ఖ్యాతి గొందుట *—

చ. మునిజను లెల్లఁ బార్వతి స♦మున్నతదీక్ష నహించి పర్ణమై
నను భుజియింప కెంతయు ను♦నంబుగఁ జేయు తపంబుఁ గాంచి నె
మ్మనములఁ బేరుటక్కఁజ మ♦మర్చిన వేడ్కఁ నపర్ణచుంచుఁ గీ
ర్తన మొనరించి రాహ్వయను ♦ రాణఁదలిర్పఁగ ముజ్జగంబులన్. 10

వ. ఇంకను

చ. కడుకఠినాంగకంబులఁ బ్రకాశతపం బొనరించి మించు న
క్కడిఁదిబుషుల్ గిరీశ్వరుని ♦ కన్య యొనర్చు తపంబుఁ జూచి లో
నడలి బహూకరించి కన♦మైతిమి యిట్టి తపంబు నెందు నె
ప్పుడు నని ధన్యవాదములఁ ♦ బొల్పుగ సల్పి రనల్పవైఖరిన్. 11

గీ. ఇట్లు చిరకాలమేగుడు♦హిమసనగేంద్ర,తనయయొక్కనాఁడీశ్వరుఁ♦దలఁచిమదినొ
కింతజింతించి దేవ! యి♦క్లేల నీదు, దాసి సరయంగ మదిలోనఁ♦దలఁప వివుడు.

శా. సర్వజ్ఞుండవు సర్వనాయకుఁడవున్ ♦ సర్వాత్మవై యొప్పు నో
శర్వా! సర్వజగన్నియామక! నినున్ ♦ సర్వాత్మమై గోరి యి
ట్లుర్వీ రాని తపం బొనర్చు ననుఁ నీ ♦ వుత్కంఠమైఁ జేరి వే
నిర్వాహం బొనరింపు నా తపసు ని♦ర్నిద్రప్రబోధాకరా! 13

ఉ. నీవు దయామయాత్మఁడవు ♦ నిత్యము భక్తులఁబ్రోచుప్రోడ వీ
నీవిమలాశయం బెఱుఁగ♦నేరనిదాననుగా నిఁక మహా
దేవ! భవత్పదాబ్జములఁ ♦ దీరనిభక్తి భజించుదాన నా
సేవల నాదరించి దయఁ ♦ జేకొను దాసిగ వాసిగా నిఁకన్. 14

ఉ. ఎన్నటికేని నీదు మది ♦ కెక్కకపోదు మదీయమూ శ్రమం
బెన్నికమీఱు మచ్చికము ♦ మెచ్చుగఁ జేకొనివచ్చునంతకున్
నిన్నిఁక నేమఱన్గలనె ♦ నే కడగండ్ల గణింతునే విభూ!
పన్నగ నీవు మెచ్చని త♦పంబు ఘనంబని విశ్వసింతునే! 15

—* ద్విపదగతి రగడ *—

ఓ శివశంకరా! ♦ యురుకృపాకూపార!
శ్రీశాదినిర్జరా♦ర్చిత! వాసియేపార
నా తపంబును మెచ్చి ♦ నాకురంగటడాయు
ప్రీతిమై నీమదినిఁ ♦ బెద్ద జిద్దును బాయు
నానుడిని వినక జ♦న్మమున కేగిన దంచుఁ
బూనిన యలుక ని♦ప్పుడు విడన్ మది నెంచు
ఉడికించితిని నిన్ను ♦ నుసురుఁబాసికరంబు
బడలించితిని నిన్ను ♦ బాముఁగూర్చి తిరంబు
ఒక తప్పు సైరింపు♦టొప్పు నిది యెందైన

నీకన నొండుదొరక దీ ♦ వెఱుఁగు నాయందైన
చనిసదానికి నా సి ♦ జరిగె నిప్పటిదాఁక
మనసు నొచ్చదె? నీకు ♦ మఱే నాదు పెనుకాక
నవనీతమరయు మ♦నంబు నీయది నిజము
అవిసయంబును సైఁచి ♦ యర్పింపు పదరజము
నీ యడుగుల నొ త్త ♦ నెఱి సిరిఁ జేకూర్పు
పాయని చెలిమి నా♦పైఁ జేర్చి వెతఁ దీర్పు
జగమందు నీకెవరు ♦ సవతు తేఁకువలోన
తెగనొకో నీసేవఁ ♦ దాకొను మేలూన
అనుగనిదే పాప ♦ మంఁదు నీ దయఁ దిలుక
కడుఁగొండ కాన్పుపైఁ ♦ గనికరింబడుమొలుక
పాతతమ్ముగన నన్ను ♦ సాఁకఁగన్ జనుదేరు
శీతలమ్ముగన నిద్ది ♦ నిక్కి— యూగట్టఁ జేయు
కలలోన నీరూపుఁ ♦ గని సంతసించెదను
కలమాఱఁ జ్చిన కని ♦ కర మరిసి మెచ్చెదను.
నాదు ప్రాణం బీవె ♦ నాదు ధనం బీవె
నాదు దైవం బీవె ♦ నా విభవం బీవె
నన్నేలుదొర వీవె ♦ నా యొడయుఁడు వీవె
నన్ను మెచ్చెదు తొలి♦నాఁటి నెచ్చెలి వీవె
లడపేల రారమ్మ ♦ దాక్షిణ్యనిధి! వేగ
కనుగొప్ప నీకూర్మి ♦ గన దెన్నటను వీగ
నీకపర్దము తోడు ♦ నీబాలశశి తోడు
నీకినతొక్కోల ♦ నీలకంఠము తోడు
నందికెక్కెము తోడు ♦ నాగహారము తోడు
అందంబు లైన రు♦ద్రాక్ష వేరుల తోడు
ప్రమథవర్గము తోడు ♦ పాశుపతము తోడు
అమరిక నలఁదు భ♦స్మాంగిరాగము తోడు
కన్నియయఁట! నిన్నుఁ ♦ గాఁకఁజేసినదంట!
జన్నిగట్టెనఁట! చాం♦చల్యంబు లేదంట!
భువనమోహన! రమ్మ ♦ పుష్పేషుహర! రమ్మ
కవిజనావన! రమ్మ ♦ కారుణ్యనిధి! రమ్మ.

క. అని యాదిశక్తి యివ్విధ,మున ఘనసునఁ జింతచేసి ♦ మునుపటికన్నన్
ఘనమగు తెఱఁ గొప్పతపం,బును జేయఁగఁదొడఁగెఁగడిఁది♦పూనిక్రమెలర్పన్.

వ. అంత నవ్వనప్రదేశంబున

సీ. గున్నయేన్గులతోడఁ♦గూడి నేస్తముసల్పుఁ, గొదమసింగంబులు♦గూర్మిగదుర
మొదవులమందలు♦పులులు చన్పున నొక్క, చోట నిద్రించు నే♦ర్పాటులేక
పెనుభామ లర్మిలి♦పెంపుతోఁ బడగల, గొడుగులఁబట్టు న♦పలకులముల
మేతల నందించు♦మేటి బిడాలంబు, లెలుకల నోళ్ళకు ♦ నెసక మెసఁగ

గీ. నిట్లు జాతివిరోధంబు ♦ లెల్లఁ బాసి, జంతుసంతతి గడిఁది వి♦శ్వాస మొంది
విస్మయముదోఁప నచ్చోట ♦ కెలసె నొలసి, పర్వతేశ్వరపుత్రి త♦పంబుబలిమి.

ఉ. ఎల్ల ఋజంబులున్ ఋతువు ♦ లెల్లఁ దనర్చెఁ వైభవంబు సం
ధిల్ల నవ్యవాళముల ♦ దివ్యపరీమళ పుష్పరాసులన్
గొల్లగఁ బండి మాధురినిఁ ♦ గుప్పెడు భూరిఫలంబులన్ విరా
జిల్లె నగాధిరాజసుత ♦ సేయు తపంబు ఫలంబుఁ దెల్పుచున్. 19

—* మేనకు హిమవంతులు సపుత్రముగా వచ్చి పార్వతినిఁ జూచి పోవుట *—

గీ. అంత హిమవంతుఁ డొక్కనాఁ ♦ డాత్మయందు
గూఁతును దలంచి చాలఁగా ♦ గుంది తనదు
సతిని సుతులను గొని వన♦స్థలముఁ జేరి
పార్వతినిఁ జూచి తల్లడ♦పాటుఁ జెంది. 20

చ. అలమటమాను మింక హరుఁ ♦ డక్కట యక్కటికంబుఁ జెంది నీ
తలఁపు ఫలింపఁజేయునె? వృ♦థా యిటు లెన్నిదినంబు లిందుఁ ది
ప్పలుబడుచుందు వితపసుఁ ♦ బాసి గృహంబునుజేరు పుష్పకో
మల మగు నీదు దేహము కు♦మారి! సహింపదు మేటి తాపమున్. 21

ఉ. కామునిఁ గాల్చినట్టి కడు ♦ కట్టిడివేలుపు పట్టి! నిన్నెటుల్
ప్రేమఁడిఁజెంది మెచ్చు సతి ♦ భీషణమూర్తి విరాగి తల్లజుం
డా మహనీయచర్యఁ డిట ♦ కాగమనంబొనరింపఁ డమ్మరో!
నీమది నిశ్చయింపు మిది ♦ నిక్కము సందియ మిందు లేదిఁకన్. 22

గీ. గగనమందలిచందురుఁ♦గాంచి మెచ్చి, చేతనొడియంగనచ్చునే♦చిగురుఁబోణి!
సర్వికారితఁ బరఁగు న♦న్నీలకంఠు, నెట్లు రంజింపఁజాలెద ♦ విందుఁదలరి. 23

చ. గిరిపతి యిట్లనా నతని ♦ గేహినియున్ సుతు లల్లి వల్క ర
ప్పురుసున వారి వాక్యములఁ ♦ బార్వతి దా విని యల్లనవ్వి యా
దరమున నిట్లువల్కెఁ దలి♦దండ్రులతోడను నన్నగార్లతోఁ
దిరముగ నాత్మవైభవము ♦ దీటుకొనంగ వినంగ నెచ్చెలుల్. 24

మ. మును నీ వాడిన మాటలన్ మఱచితే ♦ భూభృద్వరా! యిప్పుడై
నను నాపూనికి నెఱుంగుఁ డిందుధరు నా♦నఁదింపఁ జేతునీ దపం
బున నత్యుత్తమ భక్తి యోగమున మీ♦రొండింద్ల కిప్పాటనే
ఘనసిద్ధిన్ గొనివత్తు మిమ్ములఁదరియంగాఁ ♦ గొంతికాలంబులోన్. 25

చ. మరుని హరించినట్టి యస♦మానుని యోగికులావతంసు నీ
శ్వరు మురిపింతు నగ్గలికఁ♦జాలఁగఁ జేకొని యిందు వేగ నా
హరుఁ డరుదేరునట్లుగ మ♦హాతపమున్ బొనరింతు మానుఁడీ
పితికితనంబు సత్యముగఁ ♦ బేర్మి గడింతు శివప్రసాదమున్. 26

మ. అన నంతన్ గుణవంతమ్మె యలరు ♦ నార్యాసూక్తి కగ్గోత్రమం
డనుఁ డాత్మాంబునఁ బొంగి వేగ సతితో♦డన్ బుత్రవర్గంబుతోఁ
జని నాత్మావసథంబుఁ జేర నిట నం♦చద్భక్తి నప్పార్వతీ
వనజాతేక్షణ యంతకంతకుఁ దపఃప్రౌఢిక్ దనర్చెన్ గడున్. 27

— * విష్ణ్వాదులు శివసన్నిధి కరుగుట * —

ఉ. అంతఁ దపోగ్నికీలలు మహాద్భుతధంగఁ జెలంగి సంగిపై
కెంతయుఁ బ్రాకి సల్లసిలి ♦ హెచ్చుగఁ బర్వ జగత్సమూహమ
త్యంతము గాల్చుచుండ విబు♦ధాప్తపుముఖ్యులు జూచి భీతిమై
జింతిలి పద్మసంభవునిఁ ♦ జేరి వచించిరి శీఘ్రధైనముల్. 28

గీ. అతఁడును విని మనమందు♦నక్కజంబుఁ, జెంది మారలతో హరి♦జేరనరిగి
యవ్విధంబెల్లఁ దెల్పఁగ ♦ నచ్యుతుండు, లోకరక్షణ మొనరింప ♦ వీకఁదొడరి.

చ. అరసితిఁ గాళికాతపసు ♦ నారసితిన్ భువనార్తిపాత మి
త్తఱిఁ బరమేశుఁ జేరి విహి♦తమ్ముగఁ గాలితపఃప్రకార మూ
హరునకుఁ దెల్పి శీతకుధ♦రాత్మజ నాలుగఁ గొన్నఁటంచు వే
గిరముగ సవ్వరం బుము కొ♦గిన్ దయసేయుమటంచు వేఁడుఁడీ! 30

గీ. అపుడు జగములకెల్ల మేలగును గాన, సత్వరంబుగ నీశ్వర ♦ సన్నిధాన
మునకుఁ బోవలెనన దేవపుంగవులుగ,డింది యుడలొందియిట్లని♦రందుహరికి.

గీ. మన్మథునిఁ గాల్చి హిమవత్కు♦మారిఁ బాసి
ప్రలయకాలాంతకాకృతిఁ ♦ బరఁగి శీత
శైలముననుండి కైలాస♦సద్మమొంది
నట్టి రుద్రునిఁ జేరఁబో ♦ నలవి యెట్లు? 32

వ. అనిన సుపర్వగ్రామణులకు రమానాథుం డిట్లనియె.

చ. చలమునఁ గెల్వఁగా జనిన ♦ శంబరవైరినిఁ గాల్చి చంపెఁ బే
రలుక మహేశుఁ డిప్డు శర♦ణార్థులమై చని యిత్తెఱంగు ను
త్తలమునఁ దెల్పి వేడిన ము♦దమ్మున శంకరుఁ డద్రికన్యకన్
వలచి వివాహమాడు నిది ♦ వా స్తవమారయుఁ డెల్లభంగులన్. 33

ఉ. ఏనునుగూడ వచ్చెద ము♦హేశ్వరుఁ జేరఁగఁబోద మిప్పుడే
దానలసర్వదేవపరి♦తాపవిభంజనుఁ డుల్లసత్కృపా
ధీనమనస్కుఁ డీశ్వరుఁడు ♦ చేటికనుంగొని యందఱన్ గృపన్
బూని యనుగ్రహించు శుభ♦మున్ బొనరించు సుపర్వశేఖరుల్! 34

చ. అని వయనంబుచేయ సుర♦లాదులు నా హరిఁగూడి శైలనం
దన తపియించుచోటికి మొ♦దలఁ జని తద్విలస త్తపంబుఁ గ
న్గొని యసమాన తేజములఁ ♦ గుప్పచు వెల్గు జగచ్చరణ్య నా
ర్యను వినుతించి మ్రొక్కిరి స♦మంచితభక్తి వినమ్రగాత్రులై. 35

గీ. కదలి యటనుండి రజతస♦గంబుఁ జేరి, సుందరుగా నందినిన్ గాంచి ♦ వందనంబు
చేసి యాందోళనంబెల్ల♦జెప్పిశివుని, దరిసెనముఁగోరి వేఁడఁగాఁ♦దడయకతఁడు.

క. మృడుఁ జేరఁబోయి జేజే, లడరుచు నటకేగుదెంచి ♦ నట్టితెఱంగుం దా
నుడివి దరిసెనము వారల, కిడుమని ప్రార్థింప నభవుఁ ♦ డీయఁగొ నెనటుల్. 37

వ. అంత శైలాది జేజేలన్ దోడ్కొని చని భద్రవటచ్ఛాయానిషణ్ణుండగు జగ
దీశ్వరున్ గాన్పించిన నవ్వారలు.

— * నిష్ణ్వాదిదేవతలు శివుని స్తుతించుట *—

సీ. మగరాల నిగనిగల్ ♦ నగఁజాలు డాలుచా,లఁగనీనుమేని సో♦యగమువానిఁ
గొమరారు నాణిము♦త్యములపే రమరికఁ,జే నతిమాలగాఁ ♦ జెలఁగువానిఁ

బదినూర్ల పడగల ♦ పాపరాజురమందు, మేల్మి జందెంబుగా ♦ మెఱయువానిఁ
గడు ముదిసినయట్టి ♦ జగదాగమికి రా, ణించుత త్వంజెఱిం♦గించువాని

గీ. నలరు నెలకూన జడలలో ♦ వెలయువాని, నెల్లజగముల దొరతనం♦బెసఁగువాని
నెట్టి వికృతులు లేనట్టి ♦ గట్టివాని, మూడుకన్నుల సామిని ♦ మురిపమునను.

ఉ. కాంచి నమస్కరించి యొడిఁ♦గమ్మగు భక్తి నుతించిరిట్టు ల
భ్యంచితతేజ! సర్వభుఁ♦నాచనదక్ష! విపక్షభీమ! భ
వ్యాంచదనుగ్ర♦హాస్యద! మ♦హాకరుణాకర! శర్వ!శంకరా!
కొంచక పెల్లుల♦ మానపు ♦ కుత్సితభీషణ! భోగిభూషణా! 40

ఉ. నీవి కదా యిగ♦ మంబులు ♦ నిర్జరసంతతి కాటపట్టు నీ
చేవయెగాదె యీ♦ కూపములఁ ♦ జేట్సడనీయక మమ్ము నిచ్చలున్
బ్రోవఁగఁ గాలియున్న యది ♦ రూఢిగ నేఁడుచునున్నవార మో
దేవర! యింతకుం♦ మూలము ♦ దీ కుపసంహరింపుసాకు వచ్చినన్. 41

క. కులపతినినియును భూతి ♦ భక్షకులపతియుఁ గా నినిశాంత♦కోవిద! సుస్థి
కులపతినినయుఁ గరుణాం♦కులపతివి యనుచు మిడి నెలుఁ♦గిందువా♦ గుదురుగాన్. 42

క. అని యిటులు దీనుఁడై కడు, వనరుచునున్నట్టి చోవ♦నిల్లభుల మొఱిఁ
విని వానిలఁ గనుఁగొని ము♦ట్లనియెను దేవాది సుర ♦ డాదరబుద్ధిన్. 43

ఉ. ఏల సుపర్వసమ్యు లిటు ♦ లెంతయుఁ జింతయొసంగఁగా విచా
రాలసులై కనం బడుదు ♦ రర్థి మెయిన్ సనఁజేసిరా? గతం
బోలి పచింపుఁడన్న నిఁక బుద్ధిపోష్టముఁ బాపటఁజొంగఁ బలెఁ, న
బ్బాలశశాంకమౌళికి వి♦భాసితవిష్టపపాళి కిట్టులన్. 44

—* విష్ణ్వాదులు శివునిఁ బార్వతిని బెండ్లాడుమనుట *—

ఉ. దేవ! మహానుభావ! గణు♦తింపఁగ శక్యముగానియట్టు లీ
దేవత లేను బద్మజుఁడు ♦ దీండ్రముగా నల తారకాఖ్యుఁడౌ
నేవపు రక్కసుండు ఘటి♦యించు దురంత నిరంతరార్తియం
దీవిధి మ్రగ్గుచుంటి మిఁక ♦ నేలుము జాలిఁదలంచి యాత్మలో. 45

వ. మఱియును.

చ. మగనిగ నిన్నుఁగోరి యల ♦ మానిని శైలకుమారి యోర్వఁగాఁ
దగని తపంబుసేయఁగ ని♦శాంతతపోజనితాగ్ను లేచి యీ

జగములఁ గాల్పఁగాఁదొడఁగె ♦ శంకర! యింక దయామతిన్ వధూ
టిగ నగరాజకన్యను వ♦డిన్ వరియించి జగంబు లేలుమా! 46

శా. నీతేజమ్మునఁ బుట్టునట్టి సుతుఁ డెం♦తే శక్తిసంపన్నుఁడై
దైతేయాగ్రగుఁ దారకున్ జదిపి మా ♦ తాపంబులన్ బాపు దే
వా! తథ్యం బిఁక శైలరాజతనయన్ ♦ హర్షించి పెండ్లాడు మా
శీతాద్రీశ్వరుఁ డాత్మపుత్రినిడి వా♦సిన్ బెండ్లిసేయున్ విభూ! 47

ఉ. దీనిని తెల్పఁగాఁగడఁగి ♦ దేవరపాలికి వచ్చినారి మీ
దీనుల నీదు సేవకులఁ ♦ దేతికనుంగొని యూర్తిఁ బాపఁగా
మానసమందుఁ బూను మిఁక ♦ మంచియొనర్పుము పూనుఁ జెచ్చెరన్
మానితదివ్యవైభవ స♦మంచిత! సర్వజగన్నియామకా! 48

—* శివుఁడు విష్ణ్వాదులకుఁ గామనిరసనంబుఁ జెప్పుట *—

క. అనిన విని లోకనాథుం, డనియెను సురవరులతోడ♦నారయుఁడీరల్
మనముల నిఁకనేఁ బెండ్లా, డిన బంధమునందుఁ జిక్కు♦కొకదా మరలన్. 49

ఉ. ఏనిఁక లోకసుందరి గి♦రీంద్రికుమారినిఁ బెండ్లియాడినన్
దా నల పార్వతీరమణి ♦ దాహమునొందిన మారుఁ డగ్నిలో
బ్రాణము లొందఁజేయును ద్రు♦పంబుగఁ బంచశరుండు మించి యీ
ధ్యానము యోగముఁ జెఱుచుఁ ♦ దాపసవృత్తి నడంచు రూఢిగన్. 50

మ. మునులున్ దాపసులున్ యతీశ్వరులు స♦మ్మోదంబుతో ముక్తికాం
తను డాయన్ జని మేటిభోగముల నా♦నందింపఁగా నక్రనే
తను భస్మీకృతుఁ జేసితిన్ మరలఁ గం♦దర్పుండు పుట్టొందఁగాఁ
జనునే యాతఁడు మున్నొనర్చిన పనుల్ ♦ సైరింపఁగాఁ గోలునే. 51

సీ. కూఁతును గాంచి తఁ♦గులొక్కఁగా మేలి, నలపు గల్గినపుడే ♦ వనజభవుకు
తోఁబుట్టువును దని♦తోఁగూడి క్రీడింప, నాత్మసల్పఁడె మరీ♦చ్యాదులకును
అన్నభార్యనుబట్టి♦కన్నుఁగానక రతు, ల్లేలంగఁజేయఁడే ♦ దేవగురుని
కాముఁ డీలాటి యఁ♦కార్యంబు లొనరింపఁ, జెలఁగి చుంబితి సుర♦శ్రేయమునకుఁ

గీ. గాన మీరెల్ల రిప్పుడ♦క్కాసు ముడిగి, ధ్యానసిద్ధచిత్తులై ♦తపము సేయుఁ
డక్షరంబైన పరమాత్మ♦మందు సతము, క్రీడ సేయుఁడు బంధమ్ము♦లూడిపోవ.

క. కామమునఁ బొడముఁ గ్రోధం, బీమహి నద్దాన మోహ మెసఁగును దానఁ
దీమసమతి తపము సెడున్, గామము నక్కఁతనఁ బాయఁ గాఁదగు మిారల్.

ఆ. నన్నుఁబోలి మీరు ♦ పన్నుగా నిట్లు త,పంబుసేయుఁ డింకఁ ♦ బాశములను
బాయఁదలఁపుఁడీ సు,వర్ణశిరోమణు,లార! వికృతిఁబాసి ♦ భూరిమతిని. 54

గీ. అనిన విని తా జనార్దనుం ♦ డాత్మమందు
వనరి యిట్లనిపలెఁ్క నో ♦ వరద! యిపుడు
కడిఁది యుమ్మలికమ్మునఁ ♦ గ్రాఁగుచున్న
మాకు దవ సెట్టు లలవడు ♦ జోకమెఱియ. 55

ఉ. ఒకయెడనుండి పార్వతి యు♦గ్రతపం బొనరించుచున్ జగ
న్నికరముఁ గాల్చుచుండెను వి♦నిద్రతరాగ్రహుఁ డల్ల తారకుం
డొకకడనుండి నిర్జరుల ♦ నూర్జితసత్త్వల నార్తి వెట్టుచున్
దికమకసేయుచుండె గణు♦తింపుము తెంపుము మాదు ఖేదమున్. 56

ఉ. ఇప్పటికేని నీమదికి ♦ నిందఱి కొండలపాటు పాటిగా
నొప్పిగఁదోఁచ కిప్పగిది ♦ నూల్కొనియుండినఁ జత్తు మిప్ప డే
తిప్పలులేక నిక్కముక ♦ దీనశరణ్య! యగణ్య! పుణ్య! యీ
ముప్పడగించి లోకములఁ ♦ బ్రోవఁగఁబూను మనూనమా కృపన్. 57

చ. అలయుట మాని మేటితప♦మంది నిరామయమైన యాత్మమున్
డెలిసి సుఖంపుసంటి పిటుఁ ♦ దేపఁ దేవ! జగద్వితానమున్
బలుమఱు పుట్టఁజేయుఁ ♦ డని పాలనసేయుఁడటంచు లోఁగడనే
సలిపితి వాజ్ఞ రెండెఱులఁ ♦ జక్కఁబడన్ మదిలోఁ దలంపుమా! 58

ఆ. ఇపుడు పొంగి పొరలు♦నీమహావిషదబ్ధి నింకఁజేసితేని ♦ యెలమి కలిమి
నీనియోగ మెందుఁ♦బూనిక చూపను, నండె సంచరింతు ♦ మనఘ! మేము 59

చ. తప మొనరించుచున్న యల♦తనిన్ని శ్రేలమమారి నిప్పుమ్మి
నిపుడు వివాహమాడ మది♦ నించి హిమాద్రికి నేగి భక్తలో
లుపమతి నవ్వరం బుసుకు ♦ తోకశరణ్య! యొసంగుమయ్య నీ
దు పనియెకాదె సర్వజన ♦ దుఃఖముఁ బాఁపుట తోకశంకరా! 60

చ. అని యిటు వేల్పులెల్లరు ము♦హావ్యసనంబున నొక్కఁ పెట్టుగా
వనరుచునున్న వారిఁ గని ♦ వైళమె శంకరుఁ డాదరంబునఁ

గని యిటు వల్కె మానుఁడు వగన్ బొగలన్ వెరవొన్కొ యిటుల్
వనరకుఁడింక ధైర్యమున వశ్యము చెందుఁడు దేవనాయకుల్! 61

వ. పుండరీకాక్షు నుపలక్షించి

చ. తిరుగ వివాహమాడు మని తేపకుఁ జెప్పుచునుంటి వీవు తా
మరసదళాక్ష! యద్దికను మా వ్యసనంబుల కాస్పదంబు బం
ధురభవకారణం బిక సతుల్ గడుమాయపునూతులందుఁ జే
రరు ఘనయోగిపుంగవులు రమ్యతపోధనులైన సన్మునుల్. 62

— * శిష్యుఁడు స్త్రీసంగము బ్రహ్మజ్ఞాన బాధక మగుట *—

సీ. అపవిత్రములలోన సగ్గిసంబగుచోటు, బొంకులకెల్లను బుట్టినిల్లు
కపటవర్తనములఁగనఁ జేయు నెఱజాణ, చెడుగోరఁ బడఁద్రోయు చెడ్డఘోటి
అనుపుగా భ్రమసేయు వైంద్రజాలికవిద్య, సమ్మోహనచోటి నాగుపాము
సాహసంబులకెల్ల జంకనట్టి పలంతి, పాయంగ నీయని పరమధనము

గీ. ఒనరఁగాఁ గట్టుకొఱకులం దుక్కుగొలుసు
తృణికసంతోష మెసఁగు క్రొత్తక్కారుతీఁగ
స్త్రీయనఁగ చూడఁతోఁ బొత్తుఁ జెందవలదు
బ్రహ్మనిష్ఠుల కెందేనిఁ బద్మనయన! 63

గీ. సంగములయందుఁ గామినీసంగ మెక్కు, డెందమందయంగ శ్రీపతి! యిరసంగ
ములను విడవచ్చు స్త్రీసంగమును విడుగ, బాల రెవ్వార లీ జగజ్జాలమందు.

క. కావున నిత్యసుఖం బది, గావలసినవార లీ జగంబందు నెటన్
బూవుంబోఁడుల జాడకుఁ, బోవవలదు దానఁ జెట్ట పొడఁగు నమేళా! 65

గీ. అనిన వనజాక్షుఁ డెంతయు నాత్మయందుఁ
దలఁకి ముసిముసి నవ్వుల తళుకు లెసఁగ
నఖిలలోకేశ్వరున కిట్టులనియె మృదుల
మధురవాక్చాతురీగతుల్ మలసికొనఁగ. 66

సీ. అఖిలతాపంబుల హరియించు నౌషధం, బార్తికంధిని దాఁటునట్టి నావ
చిత్తంబు రంజిల్ల జేయఁజాలిన విద్య, సకల సౌఖ్యములకు జన్మభూమి

ప్రతిదినంబును గ్రొత్తఁబరగుచక్కనివిందు, గొమరారుకొలమున శమరతరువు
అన్నపానంబులనఁదఁజేసెసుదైవ, మతిథిజనంబుల నరయుతల్లి

గీ. దేవయజ్ఞంబుసందు నెంతేసితోడు, కష్టసుఖములయందుఁ బాల్గాంచుజోడు
ఆత్మసతియగుఁగాపుసనందఱుకును, బెండ్లియాడంగఁదగుఁగాదె పేర్మియలర.

ఉ. ఏదెటులైన మాయఁ దరియించిన నీకిఁక గొంకదేల మా
కై దయతోడఁ జేకొనుము కాళిని లోకశరణ్య! వీఁకమై
మేదురవిక్రముఁ సుతు నమేయబలాస్పదుఁ బుట్టఁజేసి నా
నాదివిజార్తికారకు వి నాశముసేయుము తారకాసురున్. 68

ఉ. లోఁగడ నెన్నిమాఱు లిటు లోకసుఖంబునకై కడంగి నీ
వాగము మాన్పి భూదివియ నంబఱజీనిఁ బ్రతికించితయ్య తం
డ్రీ! గరళంబు పెల్లడరి డీకొని లోకములన్ దహింపఁగా
వేగముతోడఁ జేయొడిసి విశ్వపతీ! కబళించి కావవే. 69

ఉ. ఎక్కడనేని భక్తులకు నెప్పుడుగాని విపత్తి దోఁచఁగా
నక్కటికేక దలఁచి యప్పుడెప్పుడె యట్టిని మాన్పి కాతువా
చక్కపు డాత్మగాఁగొని వి చారణసేయుము మాను భాగులన్
మిక్కిలి గండుమీఱి మము క్రిందెడు రక్కసు నుక్కడంపుమా! 70

—* శివుఁడు పార్వతినిఁ బెండ్లాడుట కొడ నిగుడు *—

గీ. అనిన విని మహేశ్వరుం డాత్మనుండు
జాలిఁగొని యిట్టలనెఁ జాలు శాంతిఁగొనుఁడు
దేవతాకార్యమునకయి తిరుగ దారఁ
జేకొనెదఁ గాంచెదఁ గుమారు లోకపేరు. 71

చ. చనుఁడిఁక మీగృహంబులకుఁ జక్కఁగ నేనిఁక శైలరాజ నం
దన యెనరించునట్టి నియతంపుఁ దపంబువిధం బెఱిఁగించే
కొనఁగఁ గడంగెదన్ గుసుమకోమల యక్కట మిక్కుటంపు వే
దనబడుచుండె నాకొఱకుఁ దద్దయుభక్తిపరీతచిత్తయై. 72

—* శివుఁడు సప్తమహర్షులను దలఁచిన నవ్వారు వచ్చుట *—

గీ. అని సెలవొసంగ దేవత లంత మ్రొక్కి, సంతసంబొంది తమతమ సదనములకుఁ
జనిరి శంకరుఁడంతఁ దా సప్తఋషులఁ, దలఁపవిచ్చేసి మ్రొక్కి వా ర్పలికిరిట్లు

ఉ. పున్నెములన్నిపండె మముఁబూనికమదిన్ దలఁపంగ నిట్టులా
సన్నులమైతి మానతి నొ♦సంగు మెడేనిఁ గృపాంతరంగ! నీ
సన్ననొనర్చు మేపనియుఁ ♦ జక్కఁగ నీయెడ నీగు దాస్యమున్
గొన్న సిరిన్ నుతించుటకుఁ ♦ గోటిభవంబులకైన శక్యమే. 74

ఆ. అనిన లోకనాథుఁ♦డాదరంబున వారిఁ, గాంచి యిట్టులనె వి♦కాసమొప్ప
స ప్తఋషులు మీరు ♦ సర్వవిజ్ఞానాఢ్యు, లాత్మహితులు సతత♦మరయనాఁడు.

—* శివుఁడు స ప్తర్షులను పార్వతీ తపఃపరీక్షకై యనుపుట *—

శా. నీహారాచలపుత్రి నన్ను బతిఁగా ♦ నిండారుప్రేమంబుతో
నూహన్ జేసి మహోగ్రమైన తప మెం♦తో నిష్ఠతోఁ జేయఁగా
దాహంబొందఁ దొడంగె లోకములు త♦త్తాపానిలజ్వాలలన్
త్రాహిత్రాహి యటంచుఁ జేరిరి సురల్ ♦ రక్షార్థులై నన్నిఁకన్ 76

వ. కావున

శా. గౌరీ శృంగమునన్ దపించు నగరా♦ట్కన్యన్ దగఁ జేరిమీ
రా రాజాననతోడ నన్ గుఱిచి మి♦థ్యానిందలఁ గల్పిచే
తోరీతి స్ఫుటతన్ గనుంగొనుఁడు చా♦తుర్యంబు రాణింపఁగా
నేరంబంచుఁ దలంపఁబోకుఁ డెద సం ♦ దేహింపకుం డింతయున్ 77

క. నావను పిది సేయుండన, నాపద్మజనిభులు వల్లె♦యని సంతోష
శీ)పరవశులై హిమగిరి, కా పార్వతియొద్దకేగి ♦ రతివేగమునన్ 78

—* స ప్తర్షులు పార్వతి యొద్దకేగి శివుని నిరసించుట *—

మ. చని యందుగ్రతపంబు చేయు నగరా ♦ జన్యాత్మజన్మున్ లస
ద్ధ్యాన తేజోమయవిగ్రహున్ సకలలో♦కక్షేమసంధాయినిన్
గని దూరంబుననుండియే మది నమ♦స్కారంబు లర్పించి వే
గని చేరన్ జనిపల్కి రివ్విధ మళీ ♦ కచ్చన్న నూక్తంబులన్ 79

మ. సుకుమారీ! తపమేటికమ్మ! నిను నీ♦చ్చోనిట్లు నేమించిరే
వికటాత్ములో పగఁబూని జాదిలతికన్ ♦ వేండ్రంపుగ్రీష్మాతపో
గ్నికిఁ ద్రోయించిన యట్లుగా, నకట ♦ కుత్కీ-లాధిరాట్పుత్రి! యే
మికొఱంతన్ గొనిపూనితీవు సెపుమా ♦ మేమున్ వినన్ గూడినన్ 80

క. అని పలికిన మునులకు రయ,మున వందన మిడుచుఁ గాళి ♦ మోదంబున ని
ట్లనియెను మునికులతిలకులు! వినుఁడీ! నుడివెదను నాదు ♦ వేదుఱువిధమున్.

గీ. అపహసింపకుఁ డిందు న♦న్ననఘులార!, నీటిగో మేటిగోడను ♦ నిలుపనెంచి
నట్లు దుర్లభమగు కార్య ♦ మర్థిఁ గోరి,యుంటి నారదమూని వ♦రో క్తినొంది.

క. శివుఁ బరమేశ్వరు లోకో,ద్భవకారణు సర్వదుఃఖ♦భంజనుఁ బతిగాఁ
గ వరించి వేడ్క—మైఁ దప,మవుఁ గాదన కిట్లు పూన్కి—♦నందితి ననఘుల్! 83

గీ. అరయ నాధారశూన్యమౌ ♦ నాకసంబు,నందు తెక్క—లులేని నా♦డెందమనెడు
పు ల్లెగురుచుండె నద్దాని♦భూరిదయను, నరసి ప్రోచునుగాతఁ జం♦ద్రార్ధమౌళి.

క. అన మును లన్యోన్యంబౌ,ననములు గనుఁగొనుచు బిట్టు ♦ నగి కాళికతో
ననిరి వనజాతలోచన!, చనునే నారదుని నుడిని ♦ సంభావింపన్. 85

గీ. నారదుఁడు కూటవాది య♦న్యాయపరుఁడు
ఘాతుకాత్మకుఁ డత్యంత ♦ కపటమూ ర్తి
కను పయోముఖవిషకుంభ ♦ మనఘచరిత!
కడఁగి విను మేము సెప్పుదు మ♦క్క—ఱటివిధము. 86

ఉ. ధాతకుమారుఁడైన యల ♦ దక్షుసుతుల్ పదివేలమంది వి
ఖ్యాత చరిత్రు లాత్మజన ♦ కాజ్ఞ దపంబొనరింపు చుండఁగా
నీతఁడు వారిఁజేరి నెన ♦ రించుక లేక విరాగి భావమున్
జేతమునందుఁ జేర్చిచనెఁ ♦ జెచ్చెరఁ బాసిరి వారు దక్షునిన్ 87

చ. తనయులు రాకమానుటను ♦ దక్షుఁడెఱింగి ఘనంబుగా మదిన్
వనరి యనంతరంబ పది ♦ వందల పుత్రులఁ గాంచి వారలన్
ఘనమగు తాపస వ్రతముఁ ♦ గాంచఁగఁ బంపఁగఁ నప్డువారికిన్
మునుపటి యట్లు నారదుఁడు ♦ ముక్తిపథం బుపదేశ మీయుడున్ 88

గీ. వార లంతట మోక్షంబుఁ ♦ బడసి తండ్రిఁ, జేరకుండిన దక్షుఁడా♦తీరుఁ దెలిసి
కరము దుఃఖించి నారదు♦కపట మెఱిఁగి, చెచ్చెరశపించె నాతని♦చేవయడఁగ

వ. ఇంకను

ఉ. పూనికతో హిరణ్యకశి♦పుం డను దైత్యుని పూవుఁబోఁడికిఁ
మానుగ దానవాంతకుని ♦ మంత్రిముఁ జెప్పి కుమారు వైష్ణవున్

గా నొనరించి తండ్రికిని ♦ గాదిలిపట్టికి మేటివైరమున్
బూనిచి చంపఁజేసె దితి♦పుత్రుని శత్రునిచేత నిద్ధరన్. 90

కీ. ఎట్టివారల కేనియుఁ ♦ బట్టుఁబట్టి, యుఱక పోరాట మొదవించి♦యురులఁబెట్టు
వలఁతియాతండరయుమట్టి♦వానిజాడఁ,దలఁపఁగూడదు శ్రేయంబు♦దలఁచువారు

కీ. ఇదియె నారదచరిత మో♦యిగురుబోఁడి!
లాఁతిబిడ్డల నూరక♦నూతఁద్రోయ
ఘనుఁ డతఁడు గాన నిన్నిట్లు ♦ కానఁజేర్చి
యిడుములన్ గుడ్పుచుండె స♦హింపఁ దరమె. 92

క. తలిదండ్రు లెట్లు నిన్నీ, కలహాశను నుడినిఁబట్టి ♦ కానకుఁ బుపన్
గలిగిరి తల్లీ! వారి మ,దులు నజ్రము లనఁగ మాకుఁ ♦ దోఁచు నరయఁగాన్.

ఉ. ఇంతకు నీవు గూర్మి వరి♦యించిన కంతువిరోధి వర్ణనం
బంత నెఱింగియుంటిమి హి♦మాద్రిజ! చెప్పెద మించు మించు నొ
క్కింత మనంబునందుఁ గినుక♦కెంచక యాలకింపు మ
త్యంత మతం డయోమయుఁడు ♦ దాటినపాఁడు ధన్యప్రపంచమునకు 94

కీ. కను మహాకాలమూ ర్తి గ♦గాధరుండు, పశుపతి డిగంబరుండు క♦పాలి శూలి
అక్కటా!భిక్షుకుఁడువిరూ♦పాక్షుఁడుగ్రుఁడరయ నేఁచువిధంబుల♦ల్యాణమూ ర్తి

క. సర్వజ్ఞుండని యరుదుగ, శర్వుని నీవెఱుఁగవే మొ ♦ స్వాంతముతోనన్
బర్వతరాజకుమారీ!, యుర్వీస్యందనుఁడు స్థాణుఁ ♦ డొప్పగ వినుమా!

ఉ. మున్నల దక్షుకన్యక స♦మున్నతవాంఛ బినాకహస్తునిన్
బన్నుగఁ బెండ్లియాడి కడు♦బాములఁ జెంది మహాధ్వరంబునన్
బన్నమునొంది యోగమునఁ ♦ బ్రాణము బాసెఁ గుమారి! యెట్టి సం
పన్నతఁ గాంచి యిట్లురక ♦ పాల్పడితీవు శివున్ నరింపఁగన్. 97

కీ. ఉండుటకు నిల్లులేదు ప♦రుండ మంచ, మేనిలేదు పసాపడ♦నేమిలేదు
కట్టుటకులేదు కాటనే♦కాపురంబు, బిచ్చమే జీవనంబు చాం♦పేయగౌరి!

కీ. కాన నీవింకఁదపమును♦మానుతల్లి!, తల్లిదండ్రులకడ కేగు ♦ తప్పకుండ
మంచిసంబంధమారసి♦మగనిఁగూర్తు, మమ్మ నీమదియుమ్మలి♦కమ్మవాయ. 99

ఉ. ఇప్పుడె సెప్పవారము ర♦మేశ్వరుఁడో పురుషో త్తముండు నీ
కొప్పిదమైనభ ర్త యసి♦తోత్పలమూ ర్తి మనోజవిద్యలన్

గొప్పనమర్థుఁ డెందు ననుఁ గూలుఁడు గావున నట్టివాని నీ
వొప్పుగఁ బెండ్లియాడు సుఖమొందెదు సొందెదు వైభవమ్ములన్. 100

సీ. కల్యాణగుణనిధి ♦ కమలదళాక్షుండు, నిర్గుణుం డారయ ♦ నీలగళుఁడు
కామకక్రీడలఁ ♦ గాశలుండాహాది, కామనిర్వాపణఁకరుఁడు హరుఁడు
అసమానవైభవా♦యతనం బుపేంద్రుండు, భైక్షాశనుఁడు కృత్తి♦వసనుఁడితఁడు
కాస్తుభగైర్వేయ♦కలితవక్షుఁడు చక్రి, యురగేంద్రహార శం♦ధరుఁడు శూలి

గీ. ఇట్లు విపరీతరీతుల♦నెక్కుడైన, తారతమ్యముఁ జూడుతఁ ♦ దనరుచున్న
హరిహరులతీరుఁ దెలిసినీ♦వాత్మయందు, నెమ్మినాలోచనముసేయు♦మమ్మ! సుంత.

క. కావున హరసున్ విడి నీ, వీవిధమున గొప్ప నెడల ♦ నపుడే మేమా
శ్రీవిష్ణువు నటఁ దెచ్చి మ, హావైభవమొప్పఁ బెండ్లి ♦ నమరింతుము మా!

—* పార్వతి సప్తర్షులకు శివు మీఁదిమోహము చెప్పుట *—

వ. అనుడు.

ఉ. పక్కుననవ్వి యవ్విధుచ♦నంగజలోచన మౌనినాథ్యులన్
జక్కఁగఁ జూచుచున్ మిగుల ♦ జాదుర జాదురమొప్ప నిట్లనెఁ
నిక్కము లే తపస్వికుల♦నీరధిచంద్రములార! మీరు నూ
మిక్కిలి సారవంతములె ♦ మెప్పఁ గటిల్లఁగఁ జేయఁ నేరికిన్. 103

వ. చాలఁ గఠినుఁడైన ♦ శైలరాజేంద్రుని, కాస్పనగుటఁ జాలఁ ♦ గఠినతమము
నామనంబు దిరుగు♦నా యెన్ని జెప్పిన, మౌనులార! గుణని♦ధానులార! 105

చ. వదలను నే హరుఁ బమరి♦వంద్యుఁడు నారదమౌని సెప్పిన
ట్టిదియెవిధంబుగాఁ దపము ♦ నెంతయు నిష్ఠ నొనర్చెదన్ గుణా
స్పదుఁడని కామలోలుఁడని ♦ పన్నుగఁ గేశవుఁగూర్చి చెప్పినా
రది మది కందదెప్పుడును ♦ నా హరుఁబాసి వరింప నన్యులన్. 105

క. శివుఁగుఱిచి నిర్గుణుండని, యవినయుఁడని పేద యని మ♦హాత్ములు మీఱుల్
గవిసి వచించిరి రిట్టుల, శివతత్త్వముఁ దెలియఁగా వి♦శేషము జగతిన్. 106

క. మఱచితిరో తొలిచదువుల, మెఱచితిరో నెవరికేని ♦ వెకలుల కిలలోఁ
గఱచితిరో పెఱతోవల, నడచితిరో నాదు మనము ♦ నారయఁగ నిటుల్.

క. ఈశ్వరుఁడని సకలాత్మ, యేశ్వరుఁడని హరివిరించ నేంద్రాది నిలిం
పేశ్వరుఁడని కల్పాంతా, నశ్వరుఁడని శివుని శ్రుతు లనన్ వినరొకో?!

మ. త్రిగుణాతీతుఁడు నిర్వికారుఁడు జగద్ధేతుండు నాద్యావనా
ర్థగృహీతాకృతి వేద వేద్యుఁ డమరధ్యానార్చ్యచారిత్రుఁ డ
జ్ఞగతప్రోద్ధతభావదుర్లభుఁడు విజ్ఞానాస్పదుం డీశ్వరుం
డగు మీ చెప్పినయట్లుకాదు వినుఁడీ! యూహింపముం మానుఁడీ! 109

గీ. సకల జగదీశ్వరుండయ్య జగతిఁ దనదు
పెంపు జూపింపఁ దలఁపడు వెగ్గలంపు
భవ్య వైరాగ్యభావంబుఁ బాదుకొలుపుఁ
బరమశివు నారయుం డింక బ్రహ్మర్షులు! 110

సీ. విమలాత్మవిజ్ఞాన విభ్రాంతి నొందెడు ఘనుఁ, డరయునే యస్య వి చారములను
నిర్వికారానంద నిరతుఁడౌ ధన్యుండు, విషయవికారంపు మెట్టిదగునె
ముక్తికాంతాభోగ భోగమొందెడు పుణ్యుఁ, డన్యకాంతాభోగ మాసపడునె
స్వప్రకాశైక దర్శనచమత్కృతుఁడు మోహి, యితరాతిశయముల కింపు గొనునె

గీ. భక్తరక్షాపరుఁ డగు శర్వు సాక్షాత్కారసంపదఁ గోరకొన్న పరమపురుషుఁ
డన్యు నాశ్రయులఁ గన్నాఁడు భ్రమలోనఁ బడుచు నే మూఢుఁడుఁగాఁడు తద్జ్ఞులార!

ఉ. ఏనును భోగిసూత్రమునఁ గేయురకుండలహారకంకణ
శ్రీనిధియైన యా వృషభసింహుని ధ్యానపరుండనై యహ
ర్మానసుఁడనై సమాధిగతుఁడై యుఁడుగక్కటి నిల్చి యుండఁగా
నాద్యుఁడు సర్వలోకగురుఁడు ప్రాపగు నాకు ముదంబు నొందఁగన్! 112

గీ. యోగినగుఁడీశ్వరుం డేను యోగినగుట, యిస్థి నాపాలఁ బడియె శివుఁడుతాఁ బనుఁ నేను
అల్లసాయుఁడు మహాకాలుఁ డింపుఘిల్లఁ, బలుకుఁ బలుకుఁ జోడుగాఁ బలుకు నాను

వ. ఇంకను వినుఁడు.

సీ. శీతాంశుధరుఁ డెందు చిత్తంబు చిత్తంబు, భవు సమర్చనసేయు పాణిపాణి
ప్రణుతినాథునిఁ జేరుపదములు పదములు, శివుని సన్నుతిసేయు జిహ్వాజిహ్వ
విశ్వేశుకథ వినుఁ వీనులు వీనులు, కాలకాలునిఁ జూచు కనులు కనులు
పరమేశుఁ గొల్చెడు భాగ్యంబు భాగ్యంబు, దర్పకారికినొంచుతనువుతనువు

కీ. పురహరుఁడు గొల్వఁబూనిన బుద్ధిబుద్ధి, శ్రీశనాయకునకుఁ బ్రొక్కఁ శిరముశిరము
శంకరునిభక్తిఁబడసిన చదువుచదువు, నాగభూషణుసేవించు నరుఁడునరుఁడు.

ఉ. ఉల్లము శంకరాంఘ్రినళినయుగ్మసమాశ్రయయుక్తియం దొడల్
హాల్లకబంధుభూషణుస మర్చనమందు నుడింప మహేశ్వర
పోల్లలితాన్వయమ్ముల జపోద్యమమందుఁ దిరంబుచేసి రం
జిల్లుదు రెవ్వరట్టి సుర సేవ్యులు భవ్యులు శాశ్వత్య లిభ్భవిన్. 115

సీ. పరమశివార్చనాపదవి నొందఁగలేఁడు, యిక్కఁగా దది పాపఁడొక్కఁగాని
ఖండేందుధరభక్తి గనకయున్నట్టి యు, న్నరుఁడు గాఁ డాతఁడుపఱుఁడుగాని
శ్రీకంఠమూర్తికిఁ జెలఁగి ప్రొక్కఁగలేని, శిరముగా దది పాపభరనుగాని
భోగిభూషణపూజఁ బూని సేయఁగలేని, కేలుగా దది నెడ్డతేలుగాని

కీ. శంకరుని మదిఁజొందఁగాఁ జాలనట్టి చెలిని గా దది కడు చెడ్డ చెవులుగాని
అమ్మహేశ్వరు కొలువక్తి నుతింపరట్టి, కలిమిగా దది పేరడ్డ బలిమిగాని.

వ. ఇట్లంతరంగంబున

సీ. రా మహేశ్వరునిదక్కఁ బరాకు నొక్కఁడగమనుఁ, గైవల్యమే జాహ్నవి సిద్ధమునులు
చుట్టాలుపేరుదక్కఁ బదువులు సూచిపుఁ, బుణ్యమతి వాసనే బుద్ధిమాస్య
లాలసమ్ము సుమేధ కయిల్లు ఘోరాటవులు, సిరి పుణ్యనిధానమే సిరులవల్లి
అలవాటు భానుఁడక్కఁ బ్రయాణ మొందరి కేఁగు, కేఁగు పోకాదని యోగమే ము

కీ. సిద్ధులు వాక్సిద్ధిపడ్డ నేఁ బడ్డ, వెన్నఁ బట్టి పలుకుటకే చెవఁటినగుచు
సరసిజాతరి నాఁడు బ్రహ్మదయిత్నముఁ బడఁ, బనుపఁడేనిఁ గడుపట్టి నట్టిదొలీక.

— * మహాప్రస్థానము ప్రారంభము * —

చ. అరుణగభస్తిపైఁబడు నపారతరాగతమున మూర్ఖతన్
దిరమగు మేరుభూధరము తేలికయై నలయం బనందినన్
స్ఫురదవలంబ శైత్యమును జోద్యముగా నహిపుంగవేంద్రుఁడున్
సరసిజ ముద్భవిల్లినను శర్వుఁడదక్కఁ బరింప లాతులన్. 118

ఉ. శర్వుఁడు నా తపంబునకు సంతస మొందక యుండెనేని నే
నుర్విని లాతిపూమిషుల నొప్పి నతింతునె యమ్మహేశ్వరున్

సర్వజగత్పతిన్ మరల ♦ జన్మమునొందియునేనిఁ జెందఁగా
నోర్వఁగరాని యగ్నిఁబడి ♦ యొడ్డుగ నీయును రూఁడఁజేసెదన్. 119

గీ. అనిన మునులు జయధ్వనుల్ ♦ హర్షభర మె, సంగనొనరించి పార్వతీ♦చరణనళిన
ములకు మదిలోనజోతల♦సలిపి శివునిఁ, జేరఁజని యవ్విధంబెల్లఁ♦జెప్పి చనిరి.

-- * శివుఁడు పార్వతినిఁ బరీక్షించుటకై యతియై నేఁట *—

చ. మునికులచందు ర్వి లిట్లు హిమ♦భూధరరాజసు తామనఃపరీ
క్షను బొనరించి తెల్పిన ప్ర♦కార మెటింగి మహేశుఁ డప్పు డిం
కను బరిశోధనేచ్ఛఁగొని ♦ కల్చ్చఱి వృద్ధతపస్విరూపమున్
గొని యొక యూఁతకట్ట గొడు♦గున ధరియించి చనెఁ హిమాద్రికిన్. 121

గీ. పర్వతేంద్రికుమారి తి♦పంబునేయఁ, దాఁపసవేఁజు చెలులతోఁ♦దనరుదాని
వేదియం దనవద్యయై♦వెలయుదాని, ధర్మలతఁబోలి యిలను నఁ♦పర్ణఁగాంచి.

గీ. తారసించిన నుమ వృద్ధ♦తాపసాకృ, తిఁ దనకువిప్రి గాంచి త♦దీయదివ్య
తేజమున కాత్మలోమెచ్చి♦దివ్యసలిల పుష్పఫలముల సం♦పూజచేసి.

వ. స్వాగతంబాడి వినయవినమి యై యిట్లనియె.

ఉ. ఎవ్వరు మీర లిచ్చటికి ♦ నెవ్వరలకేగుదు రేపుజెంచినా
రివ్వనమెల్లఁ దేజముల ♦ నెగతేఁగు వెల్లఁగఁజేయుచుంటి రా
మువ్వురు వేల్పులం దొకరొ ♦ మోదమునొ నెఱి గించి మాకిఁకనే
నివ్వటిలంగఁజేయుఁడు వి♦శిష్టచతుర్భుజ మీశ్వరోపమా! 124

చ. అనిన నగేంద్రనందనకు ♦ నాతఁడనెఁ రుచిరాంగి! స్వేచ్ఛ నెం
దును దిరుగాడుచుండెదను ♦ దోయజగర్భుని వంశ్యుఁడన్ దప
మ్బనవరతంబుసేతు నన♦యంబు జగంబున కెంతయున్ హితం
బును బొనరింతు నిక్క మిది ♦ పొందుగ విన్మె సరోరుహాననా! 125

ఉ. ఎవ్వతెవీవు? రోహిణివొ? ♦ యిందిరవో? పరమేష్ఠి రాణివో?
యవ్వనజాప్తుపత్నివొ? సు♦రాధిపు నాతివొ? వేదమాతవో?
యి వ్వనభూమియం దిటుల ♦ నేటికి తీవ్రతపోవ్రతంబు నీ
వివ్విధి సల్పుచుంటి వసి♦తేక్షణ! నా కెఱిఁగింపు మింపుగన్. 126

ఉ. ఎవ్వనికూఁతు? వెద్దికుల? • మెయ్యది యూహ్యాయ? మజ్జగంధి! నీ
వెవ్వని పుణ్యఁబోఁడి? కిటు • లెంచఁగరాని తపం బిదేల? లే
జవ్వనమం దిలన్ మగని • జాడఁదొలంగి యొనర్చె దిట్లు ని
న్నవ్విభుఁ డెట్లు కాసెను? దయా గుణహీనుఁడు హీనుఁ డన్నిటన్. 127

చ. సకలముఁ దెల్పు సత్యముగ • సాధ్వి! యనన్ జగరాజరాజక
న్యక చిఱునవ్వు నెమ్మొగమ • నన్ దలుకొ త్తఁగ నిట్లనల్కఁ మూ
నికులవతంస! విన్నఁగను • నీవు వచించిన వారిలోన నే
నొకతెనుగాను బర్వతన • రోత్తమపుత్రిని కాళియందు నన్. 128

మ. తొలిజన్మంబున దక్షపుత్రినయి రు • ద్రున్ బోర్కిఁ బెండ్లాడి పే
రలుకన్ దక్షుఁడు నామనోవిభుఁ న • త్యంతంబు దూషింప ని
ట్టలమూనీసిన నాశరీరమును గా • టంబైన యోగాగ్నిచే
బొలియన్ జేసి నిలింపరక్షకులకీ • పుట్టుక దగన్ గాంచితిన్. 129

చ. శిఖరిఁడు హేమకూటమునఁ • దేయుచునుండఁగఁ దారసించి నే
నవిరళభక్తిఁ గొల్వ మదిఁ • జింతసుమాస్త్రుని రూపు మాపినన్
జివుకఁగఁజేసి చొప్పగిలి • శేఖరఁగఁబోయెఁ దపంబు చేసి యు
ద్భవుని విలోకయుగ్మమునఁ • బొల్పుసి యిట్లని పల్కఁ జేసితిన్ విభూ! 130

గీ నాతపం బమ్మహేశ్వరుఁ • చోలకుఁ బ్రీతి నొసంగి పోయి డె
మేను నేమంగఁ బుట్టి మ • మ్మెప్పుగ వారిని వీరభద్రసే
నానిగతిఁ • ననఘచరిత! 131

క. ఏజన్మంబున నన్నఁక, నా • గదీశ్వరుఁడు గానునొచ్చుకతమున నే
నీజన్మంబునుఁ గాసెదఁ, బోఁజనుమిం కింతనుండి • పురుషశ్రేష్ఠా! 132

గీ. అనిపలికి తాపసుఁడు వల • దనుచు వార
ణంబు సేయుచునున్న న • న్నలినవదన
వేగమున నగ్గి దూఱఁగ • పీతి హోతుఁ
డవుడు చందనశీతలుం • డయ్యెఁ దలఁకి. 133

ఉ. కాళిక యప్డు చేయునది • గానక యూరకవచ్చుచుండఁగా
వైళ మళీకమాని గరు • వంబున నిట్లనిపల్కె నగ్గి నిన్
గాళి! దహింపఁదయ్యె నెటు • గాంక్షితమున్ సమకూరదయ్యె వా
క్కేళిఁ దొలంగి తెల్పుము స • ఖీ! యిఁక నీదు మనోరథంబులన్. 134

వ. వెండియును.

చ. కలికి! తపంబుచేసి యిఁకఁ గాంచెదు వైభవ మెద్ది? నీకిలన్
వెలితి గనంగరాదు కడు ♦ వేదుకుఁజెంది మ్యూఢాళికోమలో
జ్వలమగు నీ శరీరమును ♦ జండతపోర్చిఁ గృశింపఁజేసి యి
ట్లలఁచుట చిల్లపెంకుఁగొని ♦ యక్కట! బంగరుఁ బాఱవైచుటే! 135

—* జయ యతికిఁ దార్వాతి రహఃకారణముఁ జెప్పుట *—

చ. అనిన గిరీంద్రకన్యక నిజాళులపల్కఁ గనుసన్నఁజేయఁ జ
య్యన జయ యంచుఁ గారసించి వినయంబున నిట్లనిపల్కె విన్మ స
న్మునికులచంద్ర! యీ రమణి ♦ భూధరరాజకుమారి కాళి శ
ర్వునిఁ బతిగా వరించి కడుఁ ♦ బూన్కిఁ దపించుచునున్నదిట్టులన్. 136

క. నారదముని పనుపున నీ, సారసదళమృదులగాతి ♦ చటుల తపం బి
ట్లారంభించి యొనర్చెడు, సారెకుఁ దాపసవతంస ♦ సంఘములలరన్. 137

గీ. కరము చిరకాలమయ్యె నిక్కలికి తపము
సేయ మొదలిడి నేటికి ♦ శివుఁడు మెచ్చఁ
డాయె నిత్తన్వి యితరాది ♦ నేయవరుల
లోన నొక్కనిఁ బెండ్లాడఁ ♦ బూనదాయె. 138

ఉ. మీరు మహాతపోనిధు లనేయదయాకరు లిద్ధమూర్తు లీ
చారుశరీమగాతి నల ♦ శంకరుఁ డెద్దియు శంకలేక వి
స్తారతరానురాగమునఁ ♦ దప్పక చేకొని పెండ్లియాడునే?
కూరిమిమీఱఁ జెప్పుఁ డెదఁ ♦ గుందెడుఁగంగఁ దగంగవేడుకల్. 139

సీ. వాగమూలపు తల్ప♦మందు నిద్రించునార్య పరుండు గఱుకైన ♦ రాలరేల
అమలకాంచన దుకూ♦లములఁ గప్పెదు బాల, నారచీరల జిగి♦మీఱఁ గట్టు
మృగనాభిపంక సం♦మ్మిళిత చందనగంధ, ములఁదు లలిత పూయ ♦ నమరబూది
కల్పపక్ష్వళాళిఁ ♦ గాంక్షించి తిను శిన, గాళ్పును మెసవు నా♦కటికి నోర్చి
ఏమి నుపవ్రుమ తుహిన గి♦రీంద్రపుత్రి!, బాలచంద్రునిగోరి ♦ ప్రబలతావ
భరముఁజెఱుపు సిల్లుండెఁ♦బరమపురుష!, శిన్ననిచి త్తంబిదేటికో♦ చెమ్మగిలదు

క. ఈ రమణి తపముసేయుట, కారంభము సేయువేళ ♦ నా యూ మొక్కల్
కూరిమివేసె నివుడు వి, స్తారఫలప్రసవరమలఁ ♦ దనరెడు నవియుఁ. 141

గీ. ఇంక నేమివినన్‌గోరు♦దెఱుకసేయు, మనినఁ గృతకయతీశ్వరుం♦డల్లనవ్వి
పార్వతినిఁజూచియిట్లని♦పలెక్కనీదు, చెలియపల్కులునిజములే♦చెలువ! చెపుమ

మ. అనఁ బార్వతి యిట్లుపలెక్క మునివ♦ర్యా! నాసభీభాషితం
బు నిజంబెక్కడు ప్రేమబంధమున నె♦ప్పుడ ఘట్టనకాయవ
ర్తన మాశంకరు కొల్వునందె సమకూ♦రన్ జేసి యిట్లీ తపో
ధనసంప త్తిఁ గొనన్ దలంచితి శివున్ ♦ దప్పేనొ యొప్పేనొకో. 143

క. అనిన విని వెక్కసంపడి, మని యిట్లనిపలెక్కఁ దెలిసె♦మొదల నిదేమో
ఘనకాంక్షిత మని యడిగితిఁ,జనఁదగు నేనిందునుండఁ♦జన దిఁకమీఁదన్. 144

ఆ. ఇట్లుపలికి చనఁగ♦నెంచిన మునినాథుఁ, గాంచి యపుడు కాళి ♦ కరముభక్తి
తోడ నిట్టులనియెఁ♦దొందర యేటికి, నిలిచి చెపుము దేవ!♦నీవుహితవు. 145

—* యతి పార్వతికి శివుని నిరసనం బుపన్యసించుట *—

వ. అనిన జటిలుం డిట్లనియె.

ఉ. నన్నిటనిల్పి నీవు శ్రవ♦ణం బొనరింపఁ దలంపు చేసిన
బన్నుగఁ దెల్పువాఁడ నిఁకఁ ♦ బథ్యము తథ్యమునైనమార్గ మా
పన్నగభూషణున్ గుఱిఁచి ♦ బాగుగ నంత నెఱింగియుఁటి నీ
వెన్నికమీఁఱి సజ్జటిలు ♦ నెట్లు వరించితివో ప్రియంబుగన్. 146

సి. గజమేఁ యొకఘోట♦కమ్మైని యున్నదే, గిటకపాఱిన ముది ♦ గిత్తగాక
శిష్యుఁడేనియును భు♦జిష్యులేనఁ గలరే ద,యాళులుఁబువల నె♦య్యములుగాక
కౌశేయమేని రా♦బ్కువమేని యున్నదే, యేనుఁగు రక్కసిచర్మ ♦ మేవగాక
ఘనసారమేనిఁ ♦ జందనసారమేని యు,న్నదియె బూది విశేష♦నంబుగాక

గీ. ఓగిరంబేనిఁ గిఱిదె నీ ♦ న్యూనమేయు, చటుల కాకోదరోరు వి♦మంబుగాక
ఏమి భోగంబులున్నవో ♦ యెఱుఁగఁబోనె, రుద్రునందుఁ బ్రభోక్షిక♦యుచిరగాత్రి!

ఉ. పూర్వమునందు దక్షుని సు♦పుత్రియు నీవలె మోసపోయి తా
శర్వుని చెట్టఁబట్టి పతి ♦ చందము గిట్టని తండ్రిచేత బి
ట్టార్వఁగరాని చిన్నతన♦మొంది మహాధ్వర భూమి వేదికన్
బర్వునఁబాసె ప్రాణములఁ ♦ బార్వతి! మింటివిగాదె యిక్కతన్. 148

క. శ్రీరత్న మీవు సుగుణో, దారుఁడు మీతండ్రి పర్వతప్రభుఁ డిలలో
భూరితరైశ్వర్యఘనుం ♦ డీ రమణీమణిరొ! తగునె? ♦ యుగ్రు వరింపన్.

సీ. వజ్రంబు నటు పాఱ ♦ వైచి పాషాణశ్రేకలముఁ జేకొని మాటఁ ♦ గట్టినట్లు
చందనాంబువు బొఱఁ ♦ జల్లి పెల్లడఁపును, బొలుపుగా నొడలెల్లఁ ♦ బూయుపోలి
బంగారుజలతెరీ ♦ పట్టపుట్టముఁ గెంటి, తోలు గట్టుటకయి ♦ తొడరుమాడ్కి
కమలమిత్రుని సెట్టి ♦ ఖద్యోతకాంతులఁ, గాంచి యానందింప ♦ నెంచు కరణి

గీ. మణినిధానం బెడసి మోహ♦మయ రజంబు
జెంది యానంద మొందెడు ♦ చందమునను
లోకపాలకులగు నల్ల ♦ పాకశాస
నాదులను బాసి రామసం♦హారు వలచుట. 150

సీ. కస్తూరికా రజ ♦ కలితచందనగంధ, మేడ? చితాభస్మ ♦ మేడ! బాల!
రమణీయనల్లకీ ♦ విమలరాగ్రగ్రామ, మేడ? శంఖధ్వాన ♦ మేడ? రామ!
లలితకాంచనమృదు ♦ లదుకూలసంచయం, బేడ? గజాజినం ♦ బేడ? కాంత!
రంగస్మనోజ్ఞ మృ ♦ దంగసంగతనాద, మేడ? డమరుఘోష ♦ మేడ? రమణి!

గీ. వజ్ర వైడూర్య భూషణా♦వళులవేడి?, ఘనశరాళ భుజంగసం♦ఘంబులేడ?
తామరసనేత్ర! నీవేడ? ♦ ఫణిసనేత్రుఁ డేడ? మోజిం పసుంతరం♦బిగితమున.

క. ఏడ సుపర్వసమూహం, బేడ విరోచానుసమితి ♦ మిడుసినిభాస్యా!
ఏడ జయశ్రీవిన్యస? ♦ మేడ గిశధ్వని? యథార్థ ♦ మెఱుఁగుము తెఱవా!

చ. తరుణిరొ! యొక్కమాట మిను ♦ దారుక చెప్పెదనిన్ను కామసం
హారునికడన్ ధనంబుగల ♦ దన్నయెడన్ బదిరుండిలో దిగం
బరుఁడయి యుండు కొట్టులొక♦వాసగృహం బది యుండెనేనియున్
దిరముగ గాటిసే తనకు ♦ దీపముసేయుట యెట్లు కోమలీ! 153

గీ. మతియువినుమొక్కమాట రా♦మాలలామ!, వరగుణగణాబులం బెల్ల♦వామదేవు
నందునొకలీనియున్నదా♦యదియెఱింగి కడఁగుమీశివుఁ బెండ్లాడఁ♦గడిఁది వేడ్క

గీ. లేదు వంగసపుంబస ♦ లేదు విద్దె, లేదు సిరియును సౌరేమి♦లేదు చూడు
లేదు తెలివియుఁ దేటయు♦లేదు నెందు, లేదునిలువాకిలియుసు కూ♦లికి♦నొకింత

ఉ. ఇంకను నీయెడన్ శివున ♦ కిచ్చయెలేకకదా రతీశు మే
నింకఁగఁజేసి నిన్నెడసి ♦ యేగెను వేఱొకచోటి కిప్పు డా

పెంకెతనంపు వేలుపును ♦ బెండిలియాడినఁ గూడ మేటియా
తంకమెగాక సౌఖ్య మెటు ♦ చారసిలున్ హిమశైలకన్యకా! 156

ఉ. కావున మంచిమాట విను ♦ కాళిక! రుద్రుని మాని యన్యునిన్
శ్రీవిలసిల్లఁగా మగనిఁ ♦ జేసికొనన్ దలఁపున్ బొనర్పుమీ
నా వచనం బమోఘమని ♦ నచ్చిక సేయము లేకయున్నచో
నీవెటు లిచ్చగించెదటు♦లే పశుభర్తను గట్టుకొమ్మికన్ 157

గీ. అనిన గిరికన్యక మనంబు♦నందుఁ గినుక
నొంది శివదూషణము సేయు♦చున్న విప్రు
జూచి జూచి పల్కె మ♦చ్చరముతోడ
వచ్చె నతఁ డెవ్వఁడో యిందు ♦ వంచకుండు. 158

—* పార్వ శివాక్షేపము లదు సమాధానములు సెప్పుట *—

ఉ. మోసముతోడ నాదు తప♦ముఁ జెఱుపన్ జనుదెంచినట్టి నీ
వేసము దెల్లమాయె నిఁక ♦ వెగలిపలుక్కులు పల్కఁబోకు నీ
వాసకు లేశ్వరుండ దెలియు♦నంతటివాడవె? విన్ము చెప్పెదన్
ఘ సిగ శైవతత్త్వము సె♦బాసని విజ్ఞులు మెచ్చుచుండఁగన్. 159

గీ. నిర్గుణంబగు బ్రహ్మంబు ♦ నియతి మిట్టు కారణాంతరమున సగుణ♦మ్మగు మొందె
నట్టి పరమాత్మ కెట్టుల ♦ నట్టిపడును, జాతి గరిమంబి.కను సుని♦చారదూర!

సీ. నిశ్వాసమున మొదల్ ♦నిగమముల్ పుట్టించి, హరిఁదుట్టించియ♦య్యవియెసంగె
సృష్టి శక్తినొసంగి ♦ సృజనాధికారంబుఁ, గమలజన్మునకిచ్చి ♦ గరుణయెసఁగ
స్వర్గరాజ్యముతోడ ♦ సర్వంగోకాధిపత్యను నిచ్చె నాపురం♦దరున కెలమి
నవనిధానములు కి♦న్నరనాథున కొసంగి, భక్తజనాగ్రీయ ♦ పట్ట మిచ్చె

గీ. ఇట్టిశివునకు విద్యయు ♦ హృద్యతరవి, వేకమును ప్రాభవంబును ♦ నిభవబుద్ధి
లేదనుచుఁజెప్ప నీదగు ♦ వాదమునకు, మొఱుకులారసి మెత్తురి♦ప్పడమిలోన.

సీ. ఎవ్వనివాకిట ♦ నెలమిఁ గాపురముండు, సిద్ధవ్రజంబు వా♦సిన్ జెలంగి
ఎవని శిరోంఘ్రుల ♦ సీఱింపలేరైరి, పద్మజన్ముండు న♦ప్పద్మనయనుఁ
డెవ్వనిపూజనం ♦ బింపుమై నొనరింప, సర్వార్థసిద్ధులు ♦ సంతరించు
నెవ్వని నొల్లని ♦ హీనుండు సప్తజ, న్మదరిద్రితన్ జెందు ♦ మదము డింద

గీ. నెవనిగాత్రంబునందు రహింపుచేత, భూతిలేశంబు నీర్వాణముఖ్యులెపుడు
తలలఁదాల్పఁగ నాసించి ధరియింపదండినిష్ఠ, నట్టి పరమేశుఁదెలియు నీకలవియగును నె

వ. ఇఁకను

గీ. నీ వనినయ ట్లొకప్పుడు నీలగళుఁడు, దాన యగళచేయుఁడై తనరియున్న
దవిలి తననామధేయంబుఁదలఁచువారి, కెల్లసౌఖ్యంబులను నిచ్చలిచ్చుచుండు

గీ. ఏన నొకమాట వినుము శ్రీకాత్మ! శివుఁడు
లీమిఁ బో భోగముల నొంద లేదయుండె
నా? యటులఁగాక వైరాగ్య మాత్మనొంది
భోగముల మానెనా? తలంపుము మనమున. 164

ఆ. ఇల్లు వెండికొండ విల్లు బంగరుకొండ, కలిమిఱేఁడు పైక ములకుఱేఁడు
కొలుచుదాసులెపని కిలవానిసిరినీ వె, ఱుంగఁదరమెపొమ్ము దొంగతపసి! 165

సీ. గంగామహానదీ కాండంబు మెచ్చునే, జలధారి యడుసొందు సైరిభంబు
అమలమాణిక్యచ యముల హర్షించునే, నత్తగుల్లల నోట నచులు కొంగ
కమలమరందసా రమున కాసించునే, బురదనుగ్రోలు దర్దుర మదెందు
అచ్చముక్తాఫలా హారంబు నడయునే, బొన్నకింకుల కేగు చున్నకాకి

గీ. అఖిలదేవాధినాథుఁడై నిఖిలవేద, సన్నుతుండగు శివుని భాస్వరచరిత్ర
మరసిమెచ్చఁగఁజాలెదే యజ్ఞహృదయ, పొమ్ము నీశుఁడనాకిఁక బోరువలదు.

ఉ. భూతసహాయుఁ డంటివిఁక బొల్పుగవిన్మ మహేంద్రిముఖ్యులా
భూతశరణ్యుఁగొల్వఁ జన భూతము లేవున వేల్పుపెద్దలన్
సీతమెఱుంగఁగాఁగుదెల నెత్తుల మొత్తుచునుండునప్డునీ
వాతగువారిదా గరువ మారసి యెట్లు గణించెదోక జీ. 167

వ. ఇఁక వినుము.

క. శివనిందను బొనరించిన, యవివేకిన్ జంపవలయు సటుదప్పినఁ ద
క్కువలాడి తిట్టవలె రెం, డివిగానిమొడన్ దొలంగి యేగఁగవలయున్. 168

ఉ. కావున నీవు భాఁపడవు గాన నవధ్యుఁడ విందునుండి పో
మ్మా వెటకేనిఁ గుత్సితమతీ! యన నాతఁ డిఁకెద్దియో యనన్
బోవఁగ వేగ నంతఁగని పోవఁడితండు వితండి చూడు మ
ద్దేవుని దూఱుఁబూనెడు న దేజయ! పోదము వేఱుచోటికిన్. 169

సీ. అని రయంబున లేచి హిమాద్రిపుత్రి, చెలులతో వేఱుచోటికిఁజేరఁ దలఁచి
యొక్కయడుగిడఁగాసస్మితోజ్వలాస్యఁ, డగుచుశంకరుఁడంతఁబెల్లాదరమున.

—* శివుఁడు సాక్షాత్కరించి పార్వతీ దేవి లాసంబునకు రమ్మనుట *—

శా. బాలేందుస్ఫురితోత్తమాంగరుచితో భస్మాంగరాగంబుతో
నీలగ్రీవముతో దయామృతఝరీనిష్యందదృక్సూత్రితో
లీలాలంకృతకోటిపుష్పశరలాలిత్యోల్లసన్మూర్తితోఁ
బ్రాలేయాచలకన్యకప్పెదుటి శుంభద్భాగసంరంభుఁడై. 171

క. ప్రత్యక్షమొంది కాళిక, నత్యనురాగమున మాసి యనియెఁ బ్రియా! నీ
సత్యప్రణయమునకు స, ప్రత్యక్షుతపసునకు ముదము నడితిన్ గడిఁదిక్. 172

ఉ. ఘోరతపోధనార్థమునఁ గోమలి! నన్ గొని తీవు సేవకున్
గూరిమి పేరిమిన్ గొలుతుఁ గోరినయట్టుల నేటినుండి నిన్
సారెకుఁ జెక్కుచిక్కుల ఘనంబుగ నొక్కి పరీక్ష చేసితిన్
దీరని చెల్మికల్మి గణుతింపక సైరపుము వేగ నన్నికన్. 173

ఉ. ఇందుముఖి! త్రిపన్ గొనెద వేటికి నేటికిఁ దీర నీక్షణం
బొందికతోడ నన్నినసి యుండవె మున్ను నిరంతరం బిఁకా
చందము డెందముందుఁగొని సందియమున్ దిగనాడి పేర్మిమై
నిందుననుండి రావ్యగిరి కేగఁగ రమ్మిపుడే రయమ్మునన్. 174

క. ఏలే యలినీలాలక! ఏలే బాలేందునిటల హృద్యతరకలా!
ఏలే యిటుపరుగెత్తుట, ఏలెమల కిట్టిప్రేమ లెఱుఁగము జగతిన్. 175

క. రమ్మా! నావెంబడి భా, రమ్మా ననుఁబ్రోచు టతిభరమ్మా నా నే
రమ్మా తతకరుణాఢా, రమ్మారయ నీదు మనము రాజీవముఖి! 176

క. సైరింపుము నానేరము, వారింపుము ఘోరవిరహభారజ్వరమున్
గారింపుము బిడియమును వి, చారింపుము దేవి! పూర్వసౌహార్దములన్.

వ. అనినంతఁ బర్వతరాజకుమారియు

సీ. తేఱిచూడఁగరాని దివ్యతేజమువాని, వలపులనించు రూపంబువాని
ఘనఘనాఘనతుల్య కంఠనాదమువాని, దలఁపఁజాలనిశక్తి దనరువానిఁ

గారుణ్యరసమునఁ ♦ గ్రాలుభావమువాని. నిష్కళంకాత్ముఁడై ♦ నెగడువాని
తనతపంబున కను♦కూల మొందినవానిఁ, బ్రేమోత్ప నలఁత మా♦న్పించువాని

గీ. నఖలజగదీశ్వరుని మనో♦హరునిఁజూచి, యతులమోహానతనువున♦కాత్మమురిసి
కూపమెల్లనుద్రోచి జో♦తలనొనర్చి,కరములుమొగిడ్చి యిట్లనెఁగరముభక్తి

—* పార్వతి శివునితోఁ దలిదండ్రుల నడిగి తన్ను బెండ్లాడు మనుట *—

చ. సకల మెఱింగియుంటి సుర♦సత్తమ! దక్షుని జన్నమం దటుల్
వికలతనొంది గాత్రమును ♦ వీడియు దేవత లొక్కతీరు తా
రకపరిభూతులై నను గ♦రంబుభజింప నిలింపరక్షకై
యకలుషుఁడైన శైలపతి♦యాత్మజనై జనియించితిన్ విభూ! 179

వ. కావున

ఉ. నాజనకున్ హిమాచలుని ♦ నాదగుతల్లిని మేనకాసతిన్
యోజనతోడఁ జేరి కడు ♦ యుక్తిగ భిక్షగ నన్ను గోరి వి
భ్రాజితవైభవోత్సవవి♦భాసితలీల వివాహమాడి నన్
రాజతశైలభూస్థలికి ♦ రాజశిరోమణి! చేర్పు మోర్పునన్. 180

శా. కన్యాదానముచేసి తత్పల మిలన్ ♦ గాంచుఁ గిరీంద్రుండు లో
కన్యాయంబిది గాన నాదు మనవిన్ ♦ గాఢానుకంపాత్మతో
నన్యంబెంచక యాదరింపుము మదీ♦యంబౌ తపంబి ట్లసా
మాన్యఖ్యాతి వహించిమించుఁ బుడమిన్ ♦మా రావలేపావహా! 181

ఉ. అన్నల దక్షునింట ననుఁ ♦ మోదముతోడ వివాహమాడుచోఁ
బన్నుగ శాస్త్రపద్ధతికి ♦ బద్ధతనొందకపోయితీవు నన్
గన్నఘనుండు దక్షుఁడును ♦ గల్పవిధాన నవగ్రహార్చనం
బు న్నెఱవేర్పకుండె వగఁ♦బొందితిఁ జెందితి దేహనాశమున్. 182

క. కావున నిపుడు వివాహ, శ్రీవిధివిహితముగఁ బెండ్లి ♦ చేసికొనుము నన్
దేవతల కార్యసిద్ధిని, భావించి మనంబునందుఁ ♦ బావనచరితా! 183

చ. అనుడు మహేశుఁ డల్లనగి ♦ యార్యకు నిట్లనియెన్ ప్రియంబునన్
వినుము వినీలవేణి! పృథి♦వీధర శేఖరుఁ జేరి నిన్ను భి
క్షను వరియించి యాచనను ♦ సల్పిన నాతఁ డనల్పకోపుఁడై
మనమున నీసుమాని యవ♦మానము సేయఁగఁబూను మానినీ! 1

పొనటు లర్థింగోరు నను ♦ నద్భుతలీలనొనర్చు కీర్తి నెం
తేనిఁ దనర్పు భూప్రజలు ♦ హెచ్చుగఁబాడి తరింప నీకతన్. 191

గీ. జన్మజన్మమునందును ♦ సతిని నీకు, భక్తను మహాత్మ! వేగ ని♦బ్బరపుకృపను
నేను గోరినయట్టుల♦నే కడంగి, తీర్పు నా వాంఛితంబును ♦ నేర్పుమెఱయ.

—* శివుఁ డంగీకరించి కైలాసంబున కేగుట *—

గీ. ఇట్లు మతిమతి యడిగి గి♦రీంద్రతనయ, యూరకున్నంత శంకరుం♦డురుతరంపు
కరుణ నల్లె యొనర్చెదఁ♦గాళి! యని త,దీయ విరహార్తుఁడై చేరెఁ♦దిరుగ నెలవు

క. అచ్చటి ప్రమథులకెల్లను, హెచ్చుగ శివుఁ డిచ్చరిత్ర ♦ మెఱిఁగింపఁగ వా
రెచ్చుగ సంతస మొందిరి ము,హూచ్ఛతరోత్సవము లప్పు ♦ డొనరించి రటన్.

—* పార్వతి వీక్షింతముచేసి తల్లిదండ్రులయొద్దకుఁ బోవుట *—

క. అంత మహేశకాంత క్రమ♦మంతయుఁ బాసి హృదంతరంబునన్
సంతస మొంది యగ్నులకుఁ ♦ జక్కఁగఁ బూజలొనర్చి తాను ము
న్నెంతయు వేడ్కనాటిన మ♦హీరుహరాజినిఁ బ్రేమఁజూచి దీ
ర్ఘాంతమునర్చి యాప్తులు జ♦యావిజయల్ మురియంగఁ బొంగుచున్. 195

చ. నగరికిఁ జేరఁబోవ గిరి♦నాథుఁడు డెత్తుగి కరంబుపొంగి య
త్యగణితవైభవంబున ని♦జాంగనతోఁ దనయాళితోఁ బ్రభన్
దగు నల పౌరభాంధవ వి♦తానముతో ద్విజరాజితోఁ బ్రియ
మ్మొగ శుభవస్తువుల్ గొని ప్ర♦మోదముతో నెదురేగె నత్తఱిన్. 196

ఏనుఁగులును గుఱ్ఱంబులు, జానగు పల్లకులునుఁ ర♦చనలఁ సొగసొ
సేనాలును నానావిధ, గానంబులుసెలఁగ జనులు ♦ గదిలిరెదురుగాన్. 197

పలఁ బట్టణమును, గాళి సమీపించి తనను ♦ గాంచ నెదురుగాఁ
గుగిడుచుఁ జేరెడు, శైలేంద్రుని కతనిసతికి ♦ సాఁగిలి మ్రొక్కెన్.

ల్సలిపి ♦ వక్షమునందుఁ గుమారిఁ జేర్చి వి
రఁ గనుదమ్ములారాల్చి కుమారి! వచ్చితే?
గ్యమును ♦ జెందితి మీదినమందు నేఁడె నిన్
లము ♦ గోటి యీకేటికి గోత్రవర్ధనీ! 199

క. ఎంత ఘనుండైనను దా, నెంతటి నెఱవాదియైన ♦ నెంతటి చతురుం
డెంతదొరయైన నింతిరో! సుంత యొకని నడుగఁబోవఁ ♦ జులకనఁజెందున్.

చ. ఇఁకను వివాహరీతి గణియించి పరిగ్రహ మొందుమంటి దా
సకలము నీమనోరథపు ♦ చక్కగనేయఁగాఁగ ధాత్రిపై
నొకటియు నిత్యమై యెసఁగియుండు నె నశ్యము దృశ్యమెల్ల నూ
రక యనుమాన మొందుదురు ♦ రాజముఖీ! జగమందకోవిదుల్. 187

వ. వెండియు నిఁక వినుము. నిర్గుణుండును, స్వతంత్రుండును, స్వప్రభాసితుండును, నద్వితీయుండును నగు పరబ్రహ్మంబు సర్వకర్తృయగు ప్రకృతితోఁ గూడి సగుణుండును, సస్వతంత్రుండును, నన్యతేజోభాసితుండును, ననేకరూపుండును నగుచు జగంబున నలరారు. అట్టి ప్రకృతివగు మహామాయవు నీవ! మాయామయంబగు సర్వజగంబు నాత్మనగు నేను కృపామతిన్ ధరియింతు. ఇఁక గ్రహంబులును, తారకాగణంబులు మున్నగునవి యెవ్వి? ప్రకృతిపురుషులనుగు మన యిర్వురచే లోకకల్యాణంబుకొఱకు గుణకార్యభేదంబున నివి యన్ని యుత్పాదింపఁబడియె. భక్తరక్షణార్థంబుగదా మన మిరువుర మిట్లు సగుణభావంబు నొందుట. నిర్గుణవయ్యును సర్వవ్యాపారపారీణత్వంబున సగుణవును సూక్ష్మంబైన మూలప్రకృతివయ్యును సత్వరజస్తమోమయవునైన మాయవు నీవు! ఇఁక నిర్వికారుండను నిరీహుండనైనను భక్తేచ్ఛాసంపాదిత విగ్రహుండనగు నన్ను సర్వభూతంబుల కాత్మగా నెఱుంగు మనిన భార్యతి ప్రణమిల్లి శివున కిట్లనియె. 188

కీ. ప్రకృతి నే నాత్మ వీవు సర్వస్వతంత్రు
లమును నిర్గుణులమునునై ♦ యమరు మనము
భక్తవశ్యులమై గుణభావ మిట్లు
పడసితిమి సత్య మీయది ♦ పరమపురుష! 189

చ. ప్రకృతికి భిన్నమై పరఁగువానినిఁగాఁ బరమాత్మగా జగ
న్నికరముఁ బుట్టఁజేయుదగు ♦ నిత్యపదార్థముగాఁగ నెందునేన్
వికృతివిహీనుఁగాఁ ద్రిగుణవేష్టన మొందని వానిఁ గాఁగ
ప్రకృతినిఁ గోరి యాకృతినిఁ ♦ గాంచినవానిగ నిన్నెఱుఁ
ఉ. ఐనను దేవ! నామనవి ♦ నారసి తప్పకుటింప కర్మిలిన్
బూని హిమాచలున్ సకల ♦ భూధరరాజవరేణ్యుఁ జేరి యిఁ

చ. అని పలుమాఱు కూఁతు వద నాబ్జము నంటుచు మేర లేని యు
బ్బునుగొని రన్నలున్ ముదముఁ బొందిరి వారి పురంధ్రులున్ గులాం
గనలును గౌఁగిటన్ బడసి ♦ గారవమున్ బొనరించి రెల్లవా
రును గొనియాడిపాడి రమ♦రుల్ గురిపించిరి పుష్పవర్షమున్. 200

ఉ. భర్మవినిర్మితంబయిన ♦ భాసురరత్నరథంబునందు స
త్కర్మరతులైన బ్రాహ్మణులు ♦ కాళిక నెక్కఁగఁజేసి వాద్యముల్
భేర్మిఁ జెలంగఁగా నగర♦వీథులఁ బౌరవధూశిరోమణుల్
నిర్మలహా ర్తికాక్షత ల♦నేకముఁ జల్లఁగఁజేర్చి రిక్కటన్. 201

ఉ. వందులు పాటగాండ్రు గరు♦వంబెసఁగన్ దమ విద్యఁజూపి యా
నందముఁగూర్చి రగ్రకుల♦నాయకవర్యులు సామగీతులన్
బొందుగ స్వస్తివాదముల ♦ భోరున నల్పిరి వారికెల్లఁ దా
వందలు వేలొసంగె హిమ♦వంతుఁడు రత్నములన్ ప్రమంబుగాన్. 202

ఆ. ఎల్లవారి కప్పు ♦ డీరీతి గౌరవం, బెలమిఁజేసి గిరిన♦రేశ్వరుండు
సంతసమునన్న ♦ జరిగెఁ గొన్నిదినంబు, లంత నొక్కనాఁ డ♦హంబునందు.

శ్రీ. మేనకాకాంత సంతస♦మూని తనయ
తోడ నందఱు కోడండ్ర♦తోడఁ జెలుల
తోడ దాసీసమూహమ్ము♦తోడఁ గొలువుఁ
దీర్చి కూర్చున్న సమయంబు ♦ తీరు నెఱిఁగి. 204

—* శివుఁడు భిక్షుకవేషంబుతో మేనాసన్నిధిని నర్తనము సేయుట *—

చ. శివుఁడొక భిక్షుకాకృతిని ♦ జేకొని వామకరంబునందు భై
రవరవసాధకంబగు దరంబును నింబుగ సవ్యహస్తమం
దవితథనాదమా డమరు♦వంది ఘనంబుగ మ్రోగఁజేయుచున్
వివిధగతిప్రభేదముల ♦ వింతగ నర్తనమున్ బొనర్చుచున్. 205

ఉ. మేనకయున్న యున్నతపు♦మేడకుఁ జేరఁగఁబోయి శంఖని
స్వానమనూనమా డమరు ♦ వాదనమున్ బొనరించె నాగర
స్త్రీనివహంబుఁ బూరుషులుఁ ♦ బిన్నలు పెద్దలు చేరినిండ వి
ద్వానిపుణత్వమేర్పడఁగఁ ♦ దాండవమున్ బొనరించె మించుగన్. 206

క. ఆ గరిమమిొఱు నృత్తము, బాగుగఁ గని గిరివరేంద్ర ♦ భామినియును నా
నాగరజనంబులును గడు, నూఁగిరి తన్మయతఁజెంది ♦ యుల్లాసమునన్. 207

ఉ. ఆ నటనంబుఁ జూచి తుహిన♦నాచలపుత్రిక మూర్ఛనొంది యొం
తేని మనంబునన్ నటు మ♦హేశ్వరుఁగా గురుతింప నంత న
జ్ఞానన కాతఁ డిందుధరుఁ♦డై బహుమన్మథసుందరాంగుఁ డై
మానితనాగరాజకుల♦మండనుఁ డై గనుపట్టె నత్తఱిన్. 208

చ, ఉమ యమితానురాగమున ♦ నోయుమురాజకిరీట! నన్ను వే
గముగ భవత్సధర్మిణిని♦గా సలుపఁ వరమిమ్మనాగ న
ర్సము దనరార శంకరుఁడు ♦ సత్వర మవ్వర మార్యకిచ్చి వి
భ్రమరమణీయతాండవ ము♦ పార్జితలీల నొనర్చెఁ గమ్మఱిన్. 209

ఉ. మేనక యంత నర్తకు న♦మేయపు నృత్యముఁజూచి మెచ్చి స
న్మానము సేయఁగాఁగడఁగి ♦ మానగుబంగరుపళ్ళెరంబులో
జానగుముత్యముల్ రవలు ♦ చాలఁగఁ గైకొని యీయఁబోవఁగాఁ
దా నవి యొల్లకే మరలఁ ♦ దాండవమాడుచు నుండె వేడుకన్. 210

వ. అంత మేనక యక్కృతక నటునకు మెప్పుసేయు వేడుక నీ వేమి వాంఛింతు
విచ్చెదననుటయు నతం డిట్లనియె. 211

—* మేనకతోఁ గృతకనటుఁడు దనపుఁ బార్వతి నిమ్మనుట *—

క. ఒల్లను ముత్యములను నే, నొల్లను గెంపులను రవల ♦ నొల్లను బంగా
రొల్లను గిరిరాజ్ఞీ! యీ, ఫుల్లసరోజాక్షి నీదు ♦ పుత్రిక నిమ్మా! 212

క. నావుడు నగమూర్ధన్యుని, దేవేరి ప్రభూతరోష♦దీప్తేక్షణయై
నీ! వెడఁగ! భిక్షుకుఁడ! యో,రీ! నదరకు మిపుడు పెండ్లి♦యేయగు నిచటన్.

క. నీ వన్నెకు నీ వాసికి, నీ వాలకమునకు మేటి ♦ నీదు సిరికి నీ
పూవుంబోఁడియుఁ గావలె,నా? వింతగు నీదు తలఁపు ♦ నట! శఠహృదయా

ఆ. తివిరి నక్కయేడ? ♦ దేవలోకంబేడ?, బడుగునటుఁడవేడ? ♦ బాలయేడ?
ఎంత యంతరంబొ ♦ యెఱుఁగకపోతివి, కనులవెట్టి నీకుఁ ♦ గలుగుకతన.

ఉ. పొమ్మిటనుండి వేగముగఁ ♦ బోవకయున్నను నిన్ను బంట్లు వె
త్తమ్ములతోడ బాదుదురు ♦ తద్దయుఁ గీడొనరింతురన్న లే

శమ్మ్రి వెఱిన్ నటించుచును ♦ జక్కఁగ నృత్తము సేయుచుండఁగా
నమ్మ్రనుజూచి యార్య డను ♦ నాతని కిమ్మ్రనియెఁ బ్రియమ్మ్రినన్. 216

వ. అంత మేనక యార్యవచనంబుల కలుకన్ జెంది మందలింప నాలోకసుందరి యుడుగక మాటికి నట్లే యర్థించుచుండ నమ్మ్రంగళాంగిన్ బెదరించి గట్టు రాణి యిట్లనియె. 217

కీ. వలదు చాముండ! యూరక ♦ వదరఁబోకు
కన్నడినయట్టి యీ యాట♦గానిఁ దగిలి
పోవఁ జూచెదవా? మంచి ♦ బుద్ధివొడమె
మంతరంబేమిచేసెనో ♦ మాయకాఁడు, 218

వ. అనునంత

క. ఆలోపల హిమవంతుం, డాలోఁగిలి కరుగుచేర♦నప్పాటఁ మే
నాలలితాంగి నగేంద్రిన, కాలాగంతయును జెప్ప ♦ నాతం డలుకన్. 219

— * మేనకా హిమవంతుల నటుని శిక్షింపఁబూనుట *—

చ. భటులిఁక వీని నావలకుఁ ♦ బంపుఁడనన్ గుమిగూడి వారలా
నటు నదలింప వారికిఁ గ♦నద్ధనతేజుఁ డతండు చిక్కఁకే
యటునిటుఁ ద్రిప్పుచున్ నిజమ♦హాద్భుతలీలల విష్ణురూపుఁడై
కటకకిరీటకుండల ని♦కామచతుర్భుజదండయుక్తుఁ డైమె. 220

చ. కనఁబడ నా హిమాచలుఁడు ♦ కౌతుకమొప్పఁగఁ గాంచుచుండ న
ర్చనమునఁ దాను శ్రీపతికి ♦ రాణఁదలిర్ప సమర్పణంబు చే
సిన సుమరాజి యష్టునుని ♦ శీర్షమునం దగుపట్టఁ జూచి విం
తనుగొని భక్తిభావమును ♦ దాల్చినయంతనె యంత నాతఁడున్. 221

ఉ. హంసము నెక్కి శోణితని♦భాకృతితోఁ జతురాస్యుఁడై సుధా
శంసదనేకవేద మను ♦ సంతతిఁ బాడుచు సర్వదుఃఖవి
ధ్వంసముసేయునట్లు గన♦వచ్చిన నచ్చెరువొంది పర్వతో
త్తంసుఁడు నూచుచుండెను ♦ ముదమ్మ్రి విధమ్మ్రి మనమ్మ్రిఁ గ్రమ్మ్రిఁగన్.

ఉ. అంతనె యాతఁ డా తనువు ♦ నంతను మార్చి జవంబునన్ వివ
స్వంతుని రూపమున్ గొని ది♦శాతతి నల్లడవెల్లఁజేయు న

భ్రాంతని తాంత కాంతుల నిరంతర తాపముఁ గ్రుమ్మరింప వి
భ్రాంతినిఁ జెందె సర్వఫల పర్వత రాజవరుం డవారిగాన్. 223

ఆ. అంతలోన మరల నా రూపమును బాసి, యుగ్మతరశ్మిరూప మంది కౌము
దీవితానములను దేవాధినాథుండు, గుప్ప నరుస మొందెఁ గుధరవరుఁడు.

మ. క్షణమాత్రం బబులుండి యంత నటరా జశ్రేష్ఠుఁ డర్ధేందుభూ
షణవిన్యూర్జితమూ జబాపటలితో శైలేంద్రకన్యాసధ
ర్మిణితో భాస్వరదివ్యతేజములతో శ్రీమించు రుద్రాకృతిన్
భ్రణతాభీష్టదరీతి నొందఁ గనియెన్ భ్రాలేయశైలుం డటుల్. 225

గీ. అంత నిమిసంబులోన నా హరుఁ డదృశ్యుఁ
డగుచు నిరుపాధికంబు ని రంజనంబు
నిస్పృహం బద్భుతంబయి నెగడుచున్న
దివ్యతేజంబు దనమోని లఁ దేజరిల్లె. 226

గీ. అట్టి తేజంబు గిరివరుం డరయుచుండ
నది యదృశ్యతఁ జెందె నటూఢిరా జ
నేకరూపంబు లిటుఁజూపి వీఁకమగుడ
భిక్షుకుండయి గిరినాథుఁ బేర్మిఁజూచి. 227

క. కన్నియ నిమ్మని యడుగఁగ, నన్నగరాజావతంసుఁ డంగీకారం
బున్నడువకున్నఁ గన్గొని, యన్నర్కుఁ డం దదృశ్యుఁ డయ్యెన్ వేగన్.

—* మేనా హిమవంతులు పశ్చాత్తప్త లగుట *—

గీ. ఇట్లు మేనా గిరీంద్రు లా యీశు మాయ
లెఱుఁగఁజాలకపోయి రా యీశ్వరుండు
గదలి చనినంత జ్ఞానంబు గలుగ మనల
వంచనముచేసి చనె శివుఁడంచు వగచి. 229

క. వారలు శంకరునెడ వి,స్తారతరావ్యాజభక్తి తత్పరు లగుచున్
గూరిమి భజించుచుండిరి, సారెకు మదిలోఁ దదీయ చరణద్వయమున్. 230

వ. అనిన విని సూతునకు నైమిశారణ్యవాసులగు వాచంయము లటమీఁది
వృత్తాంతం బెఱిఁగింపుమనుటయు. 231

ఉ. నాకధునీపవిత్రభువనప్రతిమానకబంధబంధుర
శ్రీకరగుండికాహ్వయసరిద్రసవర్ధితపుణ్యమూర్తి! మృ
దీకరసప్రవాహనిభదివ్యవచోమకరందకందసు
శ్లోకజనాతిగీతసుయశోబహుమానిత! లక్ష్మిమాంబికా! 232

గద్య. ఇది శ్రీ బుధజనవిధేయ ముదిగొండ నాగవిశేశ్వర నామధేయ
ప్రణీతంబైన శివపురాణంబందలి పార్వతీఖండంబునఁ
దృతీయాశ్వాసము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాభ్యాన్నమః

శ్రీ శివపురాణము

పార్వతీ ఖండము

చతుర్థాశ్వాసము

నారాయణపురజన
నా! నవనీతప్రతిమ మనస్సారస! వి
ద్యానందపూర! సుయశో
భానిధి! ముదిగొండ వీరభద్రారాధ్యా!

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె.

—* శివుఁడు వైష్ణవవేషముతో మేనకా హిమవంతులకడకు వచ్చుట *—

చ. శిఖిఁడును రాజతాచలముఁ జేరి హిమాచలుఁ డత్సతిన్ భ్రమా
వివశులఁజేయు పొంకు నొక విప్రనివేసముఁ బూని విస్ఫుర
ద్ధవళతరాంశుకంబులును దండము గొడ్డును బావలొంది వై
ష్ణవతిలకంబు నెన్నొసటఁ జక్కఁగ దిద్ది స్మరింపుచున్ హరిన్. 2

క. సాలగ్రామముఁ బటికపు, మాలికఁజేకొని తగన్ హిమధరునికడకున్
మేలుగవచ్చినఁ గన్గొని, హ్రాలేయాచలుఁడు గడుఁ బ్రపత్తిదలిర్పన్. 3

గీ. వందనముచేసి పాదారవిందములను
గడిగి యన్నీటిఁ దలఁదాల్చి కనకరత్న

పీఠము నొసంగి పూజఁ గాఁవింప నగ్ర
జనుఁడుగొనె వా రొనర్చిన ♦ సత్కృతులను. 4

క. కాలిక ద్విజునంజలికున్, ఫాలముసోఁకంగ మ్రొక్కి ♦ పరమేశ్వరుగాఁ
దా లోనెఱిఁగి మురిసెను, చాలఁగ దీవించె నగ్ర♦జన్ముఁడు వారిన్. 5

వ. అంత శైలేంద్రుండుమ ధరామరేంద్రుని కుశలం బడిగి.

క. ఏదేశ మేనివాసము, భూదేవకులావతంస! ♦ పొందుగ నిట మా
కాదేశింపుము నినుఁ గన, శ్రీదయితుం గాంచినట్లు ♦ చిత్తంబలరెన్. 6

మ. అన నంతన్ హిమవంతుఁ గాంచి యతఁ డత్యంతంబు సంతుష్టుఁడై
యనియెన్ బర్వతరాజ! వైష్ణవుఁడ బ్రహ్మశ్రీకుఁడన్ యోగభా
జనుఁడన్ లోకహితం బొనర్చులకునై ♦ సర్వప్రదేశంబులం
దును సంచార మొనర్చుచుండుఁ గనుఁగొం♦దున్ భూతభవ్యంబులన్. 7

ఉ. కూరిమితోడుతన్ గమల♦కోమలగాత్రిని నీదుపుత్రి నా
నీరజవైరిజూటునకు ♦ నీవిడి పెండ్లి యొనర్తువంచు నే
నారసి నీదు యత్నము ర♦యమ్మున మాన్పఁగడంగి వచ్చితిన్
మారవిరోధిదక్క యొక ♦ మంచివరుం డెవఁడేనిఁ జిక్కఁడే? 8

చ. నగలను జూచి మెచ్చితొ? క♦నందగు నందముఁ జూచి మెచ్చితో?
నిగరపుమేటి యన్వయపు♦నీటును గన్గొని మెచ్చితో? ప్రియం
బగు నవయౌవనోజ్జ్వలత ♦ నారసి మెచ్చితివో? భువిన్ బ్రజల్
నగ నగరాజరాజ! ప్రియ♦నందన నెట్లు త్రిశూలి కిచ్చెదో? 9

మ. కుల శీలంబులు లేనివాఁడు ధనమే ♦ కొంతేనియున్ లేనివాఁ
డిలునున్ వాకిలి లేనివాఁడు చదు వొ♦క్కింతేనియున్ రానివాఁ
డలసుం డందముమాలినట్టిఁడు భుజం♦గాకల్పుఁ డొంతేనిఁ గ
శ్మలకర్ముండు దిగంబరుండు తగునే ♦ శైలేంద్ర! యీబాలకున్. 10

మ. మతిమంతుండవు వైష్ణవాన్వయ శిరో♦మాణిక్యభూతుండ వీ
క్షితిభృత్సంతతి కెల్ల శాసకుఁడ వీ ♦ చిన్నారిపొన్నారిమే
నితనూజాతను నా కపాలికిఁడఁగా ♦ నీకెట్లు వేడ్కయ్యె నీ
మతి యిక్కార్యమునం దవార్యముగఁ దా♦ర్మాఱయ్యె భూభృద్వరా! 11

చ. నీ వరుసంబునొందినను ♦ నీదగు చుట్టము లెట్టులొప్పిరీ
నీ వధు వీ గుణాయతన ♦ నీతివిచక్షణ మేన యెట్లు దా
నీవిధ మొప్పి మోసపడె? ♦ నీవిక వీరికిఁ జెప్పకుండినన్
భావన! యిప్పుడేని నిజ ♦ బంధుల కాలికిఁ జెప్పిచూడుమా! 12

గీ. కాలికనుమాత్రమడుగకు ♦ కాలిచాల, రుద్రునందుఁ బ్రమోహాంబు♦రూఢిఁ జెంది
యున్నయది రోగికేవమా♦యుచితమూష,ధంబుదీయఁగనగు నవ♦థ్యంబుభువిని.

క. అని నొడివి భావఁ డట భో,జనమొనరిచి చనియె నాత్మ♦సద్మమునకు నం
తనె మేనక హిమవంతున, కనియెను వందురుచు ఘనత♦రాత్రునయనయై.

—* వైష్ణవ బోధచే మేనక శిఖనకుఁ బార్వతి నీయననుట *—

మ. వినయయ్యెఁగద నాథ! నేఁడు ఘనుఁ డా ♦ విప్రేంద్రుచే రుద్రువ
ర్తనమంతఁ మనమంత పొక్కి- పఁక నో♦ర్వన్ నా తనూజన్ ద్రినే
త్రున కీయన్ జుమి! యట్లు నీవు వినవేన్ ♦ దుఃఖంబుతో నర్ణవం
బున దూఁకన్‌గలదాన, గానఁబడియేఁ ♦ బోదున్ జుమీ యెందునేఁ. 15

గీ. కూఁతు ఘత్తుక ఘురిఁబోసి ♦ కూపమందుఁ
గూలుదాన దవాగ్నిలో ♦ గాలుదాన
చచ్చుదాన నిజం బిందు ♦ సందియంబు
లేదు ముమ్మాటి కనృతంబు ♦ లేదు లేదు. 16

క. అని క్రమ్మిచున్నదుఃఖ,మ్మున మేనక యపుడు కోప♦మునుఁజెంది రయ
మ్మునఁ గోపాలయమునకున్, జని పుడమిఁ బరుండె కడిఁది ♦ సంతాపమునన్.

—* శివుఁడు సప్తర్షుల నరుంధతితో నోషధిప్రస్థమున కనుపుట *—

శా. ఈలో రౌప్యగిరిక్ మహేశ్వరుఁడు దా♦రేచ్ఛాలసచ్చిత్తుఁడై
దా లో సప్తమహర్షులక్ దలఁప స♦ద్యస్కాల మవ్వా ర్మకో
కాలున్ జూడ నరుంధతీసహితులై ♦ కైలాసమున్ జేరి యు
క్కాలారిన్ గని ప్రొక్కి- యిట్లు నుతులన్ ♦ గావించిరంచన్మతిన్. 18

మ. శివ! సర్వామరపూజ్య! తోషితసుర♦ర్షీ! యస్మదీయంపు భా
గ్యవిశేషంబునుగూర్చి చెప్పెదము ప్రా♦గ్జన్మంబునన్ సత్తపో

ద్రవిణం బార్జనచేసినారము త్రయిన్ ♦ దథ్యంబుగా నేర్చినా
ము విధిన్ దీర్థములాడినాము సవనం♦బుల్ సల్పినా మన్నియున్. 19

గీ. వాఙ్మనఃకాయకృతపుణ్య♦వైభవంబు,గల దది యశేషమునుగూడి♦కాలదమన!
నీవు మమ్మ్రోఁ దలంచుట ♦ నివ్వటిల్లె, లేక కల్గునె యిట్లతి♦లోకలక్ష్మి కి. 20

ఉ. ఏ నరుఁడేనిఁగాని నిను ♦ హృన్నలినంబున భక్తివశ్యుఁడై
దాను స్మరించినన్ సకల ♦ తాపము లింకఁగఁజేసి వాసిగా
నీ నిరవద్యమూ కృపను ♦ నెక్కొన్ను నందు దయాసముద్ర! నీ
వే నెఱితోఁడ మమ్ము స్మరి♦యించుట యెంతటి భాగ్యమోకదే! 21

సీ. జనుపాంథుఁ డచ్చలో♦చనము లొందినయట్లు, గీతి బధిరుఁ డాల♦కించినట్లు
కుంటివాఁ డొక పెద్ద ♦ కొండ నెక్కినయట్లు, కడుఁ బేద పెన్నిధిఁ ♦ గాంచినట్లు
మూఁగయొక్కఁడు కావ్య♦మునఁ రచించినయట్లు,ఘనరోగిసౌఖ్యంబు♦గనినయట్లు
వామనుఁ డొక వృక్ష♦ఫలముఁ గోసినయట్లు, గొడ్రాలు కానుపుఁ ♦ గొనినయట్లు

గీ. ఇపుడు నీచేతఁ దలపొంది ♦ యీశ! నీదు, దర్శనం బేము సెందుట♦దలఁపరాని
కలిమిఁ జెందితిమెంతో య♦ఖలుషచరిత!, గారవంబొంది నా మెనఁ♦గాంచనట్లు. 23

క. తలఁపున దరిసెనమున మా, తలఁపుల నీడేర్చి తీఁకను ♦ దయతో నీ దా
సుల కొక పనిచెప్పి ముదం, బలరించెదె పెచ్చుగా సు♦ధాంశుకిరీటా! 24

చ. అనవుడు మానులఁ గని పి♦యంబున నిట్లనియెన్ మునుల్! జగం
బునఁ గడుఁబూజ్య లందునను ♦ బూజ్యతముల్ మఱి మీర లిప్పు డే
బనివడి మిమ్మిటుల్ దలఁచి♦నాఁడ జగత్పరిరక్షణార్థమై
యనువుగ మీర లట్టిపని ♦ నారసి కూర్చురుగాక ప్రీతిమై. 24

ఉ. తారకదైత్యుచేత విబు♦ధప్రకరంబు జగత్త్రయంబు వి
స్తారతరార్తిఁ జెందుడు సు♦దర్శనభృన్ముఖలేఖు లేకమై
కూరిమితోఁ హిమాచలుని♦కూఁతును నాతిగఁ గొన్నటంచు నన్
గోరుట కట్లొడంబడితిఁ ♦ గొంకక వారి తలంకుఁ దీర్పఁగాన్. 25

ఉ. భూజలపావకానిలన♦భోరవిశీతమయూఖహోతృ వి
భ్రాజితమూర్తులొండుటయుఁ ♦ శాయక యే నుపకారబుద్ధితో
నే జితచిత్తులార! వల♦పేమియు లేదటు లిప్డు భూమిభృ
ద్రాజకుమారిఁ గాళికను ♦ దారనుగా వరియింపఁబూనితిన్. 26

వ. ఇట్లను

శా. ప్రాలేయాచలకన్య నాఁకొఱక దఃభ్రించౌ తపంబొంద నే
నాలావణ్యనిధాన కిచ్చితి వరం ♦ బా త్మేప్సితాకారమా
శైలాధీశునిఁ దత్పురంధ్రినిఁ దనూఁజాదాన మిమ్మంటి నా
లీలన్ జక్కఁ నెఱింగి యిచ్చుటకుఁ జెఃల్మిన్ గాంచి రవ్వారలున్. 27

ఉ. అంతనె నేను వారి హృదఃయంబులకున్ భ్రమఁగూర్చు పొంచె బ
ల్వింతగ నొక్క వైష్ణవుని ♦ వేసముతోడుత వారి డాసి రా
ద్ధాంతమెసంగ నన్నుఱిచి ♦ తద్దయు నిందనొనర్చ నట్లు వా
రెంతయుఁ జింతనొంది సుత ♦ నిచ్చుట కిచ్చఁ దొలంగి రంతటన్. 28

గీ. అక్కఁతన మీఁర లిపుడు హిఃమాలయమున
కరిగి నగరాజునకుఁ దదీఃయాంగనకును
నచ్చునట్లుగఁ జెప్పి కఃన్యక నొసంగ
నీయఱొలిపి ఫలాదికం ♦ బిచ్చి రండు. 29

ఉ. మేనక కీ యరుంధతి సఃమేళపుఁ బ్రోవ మృదూక్తిచాతురిన్
మానసమున్ గఱుంచి యనుఃమానముఁ బాయఁగఁజేయఁగావలెన్
ధీనిధు లీరు భూధరసుఃధీమణికిఁ దగునట్లు చెప్పి యె
ట్లైనియుఁ గార్యమున్ శ్రమ వహించి పొసంగఁగఁజేయఁగావలెఁ. 30

క. మీ వచనంబు జగంబున, కా వేదవచస్సులోలె ♦ నధికపు విధియౌ
నేవాఁడు దాఁటనేరఁడు, పావనతేజోవిభూతిఃభాస్వరులారా! 31

క. మీదే కార్యం బీయది, మీదే భారం బిదెల్ల ♦ మెప్పుదలిర్పన్
మీదే ఘటనాచాతురి, మీదే జగమంతఁ గనుఁడఃమేయచరిత్రుల్! 32

గీ. అనిన విని మునివరులు లోఃకాఖినాశ్రు,చేతఁ బడసిన గౌరవ ♦ శ్రీసమృద్ధి
కతులితానంద పారవఃశ్యమునుజెంది, భక్తితోడుత నిట్లని ♦ పల్కిరపుడు.

శా. మేమేధన్యుల మీజగత్త్రయమునన్ మేఃమే మహాభాగ్యుల
మ్మీమాంగల్యవిరాజమానులము మేఃమే పద్మమిత్రేందుసు
త్రామాగ్నిప్రముఖార్హణార్హులము తఃథ్యం బీశ! మేమే తపః
ప్రాముఖ్యంబును గొన్నవారలము నీఃవాల్లభ్యభాగ్యంబునన్. 35

గీ. లోకసుఖజనకంబయి జోకమీఱు, నీమహాకార్యమునకయి యెలమికలిమిఁ
బంపుచుంటివిమమ్మిందుఁ బరమపురుష!, ఇంతకన్ననుభాగ్య మిఁకెద్దిగలదు. 36

క. జగములకుఁదండ్రి వీ వా, యుగరాజకుమారి తల్లి యలనెలవలె వృ
ద్ధిఁగొని కడు నెగడు యుక్తం, బగు నీసంబంధ మవని నమృతాంశుధరా! 37

వ. అని ముషు లీశ్వరునకు మ్రొక్కి యాకాశమార్గంబున వెడలి యతిత్వరితం
బున హిమగిరిఁ జేరి యందలి పట్టణంబు భాగ్యంబులకు విస్మయంబొందుచుఁ
బరస్పరం బిట్లు చెప్పికొనిరి. 38

— * ఓషధిప్రస్థపుర వర్ణనము *—

సీ. చంద్రకాంత స్తంభ సంభృతోద్దామచా, మీకరానేకహా ర్మ్యాకులంబు
ఘనతరస్వచ్ఛము క్తాఫలగుచ్ఛతో, రణమహామణిమయాంగణగణంబు
బహుదివ్యపాదవా వాసభాసురనదీ, రమణీయరాజీవి రాజితంబు
వరచతుర్ద్వారసుం దరతరాంచద్ధ్వజ, విస్తరప్రాకార వేష్టితంబు

గీ. శుకపికక్రౌంచకలహంస నికరమధుర, గానబంధుర వికసిత కమలకైర
వోత్కరమరందగంధసా రోజ్జ్వలాంబు, పూరకాసార మద్రిరా ట్పురవరంబు.

క. అలకాపురంబు విభవం, బల కాలారిపురి శోభ నమరావతి సాం
పల కాద్రవేయపురమై, చెలువగు భోగవతి కలిమిఁ జెందు నిడి సిరిన్.

ఉ. భూధరరాజపట్టణపు పోడిమిఁ గన్గొని మెచ్చివచ్చి వి
ద్యాధరరాజపుత్రులును దైవతరాజకుమారు లచ్చరల్
సాధుజనుల్ మునుల్ సకలచారణవైణికపండితేందు లీ
బాధలు లేకయుండిరి సుబా సనుచున్ రహి నెల్లకాలమున్. 41

క. హిమవన్నగరపు సొంపుల, యమరిక యెఱుఁగకయె మున్ను నమరావతిపై
భ్రమపడి పోదురు మనుజులు, కొమరగు నీనగరు గనినఁ గోరరు దానిన్.

గీ. అనుచు దివినుండి తనదెస కరుగుదెంచు, సప్తఋషుల నరుంధతీసాధ్వి నద్రి
రాజుగన్గొని మిగుల హర్షంబునొంది, యర్చ్యవస్తువులెల్ల నాయత్తపఱుప.

గీ. మునులు బహుమానపూర్వక ముగ నగేంద్రి
డొసఁగినట్టి సపర్యల నొంది పీఠ
ముల నధిష్ఠించి శైలరాట్పుంగవునకు
మంగళాశాసనములఁ బేర్మిమన్ బలికిరి. 44

మ. హిమశైలేశ్వరుఁ డాబుషీశ్వరులతో ♦ నింపొప్ప నిచ్చోప్పఁ బ
లెక్క మహామానివతంసులార! దమరీ♦లీలన్ మదీయంపుగే
హము నామోదముతోడఁ జేర సఫలం♦బయ్యెన్ మదాత్మంబు భా
గ్యముఁగంటిన్ జగమందుఁ బూజ్యపదవిన్ ♦ నైసేసితిన్ వాసిగాన్. 45

గీ. పృథ్వి"నభ్యాగతస్స్వయం♦విష్ణు"రనెడు, నడికిసార్థకముగ మిమ్ముఁ♦బడసినాఁడ
ఘనులకేపని నాయందుఁ♦గలుగకున్న, నేదియేఁ♦జెప్పి యీదీను♦నేలికొనుఁడు

—* సప్తర్షులు పార్వతిని శివున కిమ్మని హిమవంతు నడుగుట *—

వ. అనిన మును లిట్లనిరి.

ఉ. సర్వజగన్నిదానుఁ డల ♦ శంకరుఁ డాదిమపూరుషుం డిఁకా
సర్వజగచ్ఛయాంబిక తు♦పారగిరీ♦ద్రి! భవత్కుమారి యీ
సర్వమెఱింగి వేగముగ ♦ శర్వున కీ యుమ నిచ్చి పెండిలిన్
సర్వహణంబుసేయు మిఁక ♦ నిదగు పుట్టుక సార్థకంబగున్. 47

క. లోకగురుండగు శివునకుఁ, గ్రాకలుముగఁ గన్ని నిడినఁ ♦ గ్రాలేయధరా!
నీకన్న నధికు లెవ్వరు, వీఁకన్ సర్వగురుపదవి ♦ వెలయుదు విలలో. 48

చ. అనుడు గిరీంద్రుఁ డాబుషుల ♦ కంజలిచేసి నమస్కరించి యి
ట్లనియె మహాత్ములార! వినుఁ ♦ డాగ్రహమింతయు లేక మున్ను మీ
రనినవిధంబుగా శివున ♦ కార్య నొసంగఁగఁ బూనియుంటి ని
న్న నొకఁడు వైష్ణవుం డల పి♦నాకిపిఁగూర్చి వచించె నెగ్గులన్. 49

గీ. వెగటుగా నతఁ డని చన ♦ నగడుఁ జెంది
వగ శివామాత తన కూఁతు ♦ వామదేవు
నకు నొసంగననుచుఁ గోప ♦ వికల యగుచు
హాతముతో నున్న దెవఁ డేమి ♦ యనిన వినదు. 50

ఉ. నిక్కముఁ జెప్పవాఁడ నిఁక ♦ నేనును జ్ఞానవిహీన శేముషిన్
జక్కులతేనిసామియయి ♦ సన్నుతిఁగొన్నను భిక్షుఖండటం
చక్కరకంఠమూర్తికి మ♦దాత్మజ నీయఁగ మానినాఁడఁ బె
క్కక్కఱ యేటికంచుఁ బర♦మాత్మ విమోహితుఁ డాతఁడాడఁగన్. 51

చ. మనముల న మ్మునుల్ శివుని ♦ మాయకు మెచ్చి యరుంధతిన్ గిరీం
ద్రునిసతిఁ దేర్చుబంపఁగ న♦రుంధతియున్ జని శోకమూర్ఛితా

త్మను శయనస్థితన్ గుధర•తల్లజదారను జేరి వేగ ని
ట్లనె మధురోక్తి చాతురి ప్రి•యంబు హితంబును వెంబడింపఁగన్. 53

ఉ. మేనక ! సాధ్వి ! లెమ్మిఁకను • మీదగు నిమ్మునకే నరుంధతిన్
మానివరుల్ గృపాలు లస•మానులు వచ్చిరనా నరుంధతీ
మానినిసుస్వరోక్తిని స•మంచిత మైఖరి నాలకించి య
మ్మేనక దా నరుంధతికి • మేలుగ మ్రొక్కి యనేక ప్రియం బిటుల్. 54

ఉ. అక్కజ మెంతపుణ్యము మ•హాత్మ! వశిష్ఠపురంధ్రి! చేర్మి నీ
వెక్కడి కేగుదెంచుట మ•హిన్ బరితార్థతఁగంటిఁ దల్లి! నే
నిక్కడ మవత్యయు క్తముగ • నీవగు దాసిని శ్రీసమాన! యిం
కెక్కడు ప్రేమతో నుడువు • మేపనియేని మనఃప్రియంబుగన్. 54

కం. అని యరుంధతిఁ దోడ్కొని • యా గిరీంద్ర
రాణివాసము బుషు లాత్మ • రమణుఁ డున్న
యెడకుఁ జనుదెంచె స మ్మునుల్ • హితముతోడ
హిమగిరీంద్రున కిట్లని • రింపుమెఱయ. 55

ఉ. ఓ గిరిరాజవర్య! సుగు•ణోజ్జ్వల! మా పలు కాలకింపు నీ
భాగును గోరి చెప్పెదము • భర్గుఁడు యోగివరుండు దారసం
యోగముఁ గోరఁ డా హరి దు•ర్దురతారకపీడితామరో
ద్వేగముఁ బాపఁగోరి శివుఁ • బెండిలి యూఁతమటంచు వేడుటన్. 56

కీ. లోకరక్షణఁ గోరియు • నీకుమారి,కకు నొసఁగిన వరమును • గాంచియును శి
వుండు పెండ్లాడఁగోరెవే•యొంకుగాదు, భూధరేంద్ర! యసామాన్య•పుణ్యసాంద్ర

వ. కావున నిఁక భాగుమాని నీతనూజాత నా జగదీశ్వరున కిచ్చి ధన్యుండవు
గమ్మనిన నమ్మునీంద్రులకు హిమవంతుం డిట్లనియె. 58

—* వైష్ణవద్రోహచే హిమవంతుండు లక్ష్మీకరుఁ గన్యఁ జేయనమట *—

మ. పరిభూసామగి యొకింతలేదు పురమిన్ • భ్రాముష్యమున్ గొన్న మేల్
విభవంబేదియు లేదు భోగమనినన్ • వేరంచె యాత్మీయబం
ధుభటశ్రేణి వివంగరాదు యతినా•థుండెందు నిర్లిప్తుఁడా
యభపుం డాతని కిచ్చు నాతనయ నీ•యన్ జెల్లు మానీశ్వరుల్! 59

చ. భయమునఁగాని యేఁ గృపణభావముచేతనుగాని యాతత
స్మయమునఁగాని యంచిత విచారణ మానియుఁగాని చిన్నిక
న్నియ కనురూపమారయక । నెట్టన నెవ్వనికే నొసంగినన్
రయమున నాతఁ డొందెడిని । రౌరవమంచు వచించు శాస్త్రముల్. 60

వ. కావున

క. కందర్పారికిఁ గన్నియ, నుం దానముసేయఁబూన । నుజుఁడీ! ఋషిసం
క్రందనులు! మీర లెఱుఁగని, చందము లే దరసి చెపుఁడు । చదురెది యేనిన్.

— * వశిష్ఠుడు హిమవంతునకు హితము చెప్పుట *—

క. అనుడు వశిష్ఠుం డిట్లనె, విను శైలేశ్వర! మదుక్తి । విధమును నీకెం
దును హితకరమును సత్యం, బును ధర్మాబాధకంబు । మోదకరంబున్. 62

వ. శైలేంద్రా! వినుము. లౌకిక వైదిక కార్యంబులందు వచనంబు త్రివిధంబై పరంగునని శాస్త్రజ్ఞులు నిర్ణయించిరి. అందసత్యంబును దాత్కాలిక సుందరంబును నుత్తరకాలాహితంబును నగు వాక్యంబును మిటారంబొప్ప నమిత్రుండు చెప్పనయ్యది ముప్పుగూర్చు. తొలుతఁ జేదుగఁ గన్పడినను బదంపడి మేలందఁజేయు వచనంబు సాకతంబున హితబంధుజనుం డుపదేశించు. ఇఁకను వినుటతోడనె యమృతపేయంబుగ నుండునదియును సార్వకాలికసుఖసంపాదకంబును సత్యసారంబును నగు నుడి సర్వోత్తమంబై యెసంగుఁ గావున నద్దాని నారయుము. 63

చ. వెలుపలి సంపదల్ గనఁడు । విశ్వగురుం డల వామదేవుఁ డు
జ్జ్వలతరతత్త్వయోగమున । సాగరభూరివిహార ధీరుఁడై
యలరుచునుండు నాతనికి । నడ్మిలిఁగూర్చునె భావ్యవైభవం
బులు పదివేలకోట్లయిన । భూధరరాజకులైకభూషణా! 64

చ. ఇఁక నొక తోనికేనియు ధనేడ్యునకేనియుఁ బీతితోడఁ గ
న్యక నొసఁగఁ బరుం డొక ఘనంబగుముప్పునఁ గూలునప్డు క
న్యకజనకుండు భూతుకుఁ డనన్ దగియుండు శివుండు నిత్యసౌ
ఖ్యకలితుఁ డాఢ్యుఁ డాశ్రితసుఖావహుఁ డారయు ధారుణీధరా! 65

మ. ధనదుండెవ్వని కింకరుం డల మరుత్త్వంతుం డనంతుండు కాం
చనగర్భుండును జక్రహస్తుఁడు ప్రశస్తంబొప్ప నెవ్వాని చూ

వుని యాదర్మముచేసి లోకహిత మొప్పున్ జేయువా రమ్మహా
త్ముని మృత్యుంజయు నెంచితీ వసదుగా ♦ మూఢానుభావంబునన్. 66

ఉ. ఎవ్వఁడు రాత్రిలేక పవ♦లేదియులేక యసత్తు సత్తు దా
మెవ్వియు లేక చీఁకటి ర♦హించుచునుండఁ జరించు నిత్యుఁడై
యెవ్వనిఁ గొల్చుఁ దానల త్ర♦యీతనుఁ డెవ్వఁడొసంగు బోధనం
బవ్విభుఁగా నెఱుంగు మది ♦ నాదిమదేవు శివున్ ధరాధరా! 67

మ. ప్రతిజన్మంబున నీశుపత్ని యగు నీ ♦ బాలావతంసంబు పా
ర్వతి యేతజ్జనియందు నల్లెయగు న♦ప్పాటిన్ విచారించి నీ
దు తనూజన్ గిరిరాజ! శంకరుని కెం♦తో వేడ్కఁ మ్మిచ్చు నీ
మతి యట్లొప్పకయున్న నీ శివ శివున్ ♦ మన్నించి చేరున్ జుమీ! 68

క. కన్యాదాన ఫలం బిఁక, నన్యగతిన్ గోలుపోకు ♦ మఖిలాచల మూ
ర్ధన్యా! మా పలుకుల సా,మాన్యములని యెంచి చేయు♦మా! మా పనువున్.

వ. ఇఁకను.

క. అనరణ్యుం డను భూపతి, తనయన్ వరియించినట్టి ♦ తాపసునకుఁ గ
న్య నొసఁగి రాజ్యం బన్వయ,మును దననున్ గాచికొనియె ♦ మున్నగిరీంద్రా!

వ. కావున నల్లే జగదీశ్వరునకు లాఁతిఁదలంపక కూఁతునిచ్చి వివాహంబుచేసి కులంబుఁ గాచికొని కృతార్థుఁడవు గమ్మినన నమ్మునివరునకు గట్టులజేఁ డిట్లనియె. 71

క. అనరణ్యుం డన నెవఁడా, యనఘుఁడు దనకూఁతు నెవని ♦ కర్థినొసఁగెనో
మునికులతిలకా! నాకది, వినఁ వేడుక యొడమె వేగ ♦ వినుపింపు మీకన్. 72

—* అనరణ్య చరిత్ర ము *—

వ. అనిన వశిష్ఠుం డిట్లనియె.

గీ. ఇంద్రసావర్ణియనఁ బ్రభ♦నెసఁగు మనువు, వంశమందుజనించి పే♦ర్వాసిఁగాంచి
నట్టిఁడనరణ్యుఁడ నెడుమూ♦ర్ధాభిషిక్తుఁ, డీశభక్తుండుగలఁడొక♦డీడ్యగుణుఁడు.

చ. ఇభ్యుఁడు సభ్యవర్తనుఁ డ♦హీనయశఃపరిభాసమాన సౌ
రభ్యపరంపరాభర ని♦రంతరదిఙ్ముఖాంతరుండు సౌ

లభ్యముగా శతాధ్వరము'లన్ భృగువంశ్యుఁ బురోధఁ జేసి వా
ల్లభ్యమునన్ బొనర్చె నుతు'లన్ బొనరింపఁగఁ దోడిపార్థివుల్. 74

ఉ. ఆ నరపాలమౌళికి గుణాన్విత లేపురుభార్య లుండి ర
మ్మానినులందు నూర్గురు కొ'మారు లొకర్తుకకూఁతురున్ బ్రియం
బౌనటు లుద్భవించిరి ధ'రాధిపుఁ డందతికన్నఁ గూఁతు స
న్యూనతరానురాగవిధ'మొన్నతిఁ జూచుచునుండు నిచ్చలున్. 75

వ. పద్మ యను పేరం బరంగు నబ్జాలారత్నంబు శైశవంబు దఱిలి యౌవనం
బంకురింప. 76

క. సర్వాంగసుందరియ్యును, సర్వకలాసముదయ ప్ర'సాధిత యగుచున్
సర్వగుణాస్పద యగుచున్, సర్వజగన్మోహిని యన ' జగమున వెలసెన్.

గీ. అంత నవయౌవనంబున'నలరు నలరుఁ,బోణిఁ దన తనయనుగని'భూపచంద్రుఁ
డెల్లదిశలకుఁ బత్రిక ' లింపుమీఱఁ, బనిచె ననురూపవరునిఁ గూ'ర్పన్దలంచి.

—* పద్మను బిప్పలాదుం డను వృద్ధఋషి మోహించుట *—

మ. ఒకనాఁ డా లలితాంగి పద్మకమనీ'యోద్యన్మహాపద్మకం
డకలాపోజ్జ్వల పుష్పభద్రనదిలో'నన్ స్నానమున్ జేయు వే
డుకతోడన్ బరిచారికాశతము దో'డ్తోవచ్చి తా మజ్జనం
బకలంకాత్మ నొనర్చుచున్నఁ బరమే'ష్ఠ్యాత్మానుసారంబుగన్. 79

ఉ. అండజకేతనాహమిక ' కన్నువఁగూర్చిన నా దధీచి పు
త్రుండు మహాతపోరుచిర ' దుర్ధరతీవ్రమరీచి పిప్పలా
దుం డను మౌనితల్లజుఁడు ' తోయజగర్భనిభుండు మేటివ
ద్ధుం డవగాహనార్థ మటఁ ' దోఁచి కనుంగొనె రాచకన్నియన్. 80

ఉ. చందురుఁ బోలి కడు ' జానగు లేనగుమోమునీయఁ గు
ల్కుం దగు నిక్కి చక్కనగు ' గుబ్బచనుంగవ మేల్మెఱుంగు చె
ల్వుం దళుకొందు పెందొడల ' పొందిక యందము చంద మక్కజం
బుం దమకంబుఁగూర్ప విరి'బోణినిఁ జూచి మునీంద్రుఁ డార్తుఁడై. 81

వ. దానీప్రముఖల్ గాంచి యిట్లనియె.

ఉ. ఈ రమణీమణిజనకుఁ ♦ డెవ్వఁడు వంగడమెద్ది దీనికిన్
బేరగునక్షరంబు లెవి ♦ పెండిలియయ్యెనొ లేదొ యాత్మనె
వ్వారలనేన్ వరించినదొ ♦ వా స్తవమొప్పఁగఁ జెప్పఁడన్న న
వ్వారలు భీరులై నిజము ♦ పల్కఁరి కల్కఁ తెఱంగు సర్వమున్. 82

* పిప్పలాదఋషి పద్మఁ దనకిచ్చి పెండ్లిసేయు మని యనరణ్యు నడుగుట *

క. కన్నియ యడుగులకు నమ్మునిఁ, బిన్నంది నృపాలుఁ జేరి ♦ మెప్పుదలిర్పన్
గన్నియ నిమ్మనె నట్లీ, కున్నన్ మిమ్మెల్ల భస్మ♦మొనరింతు ననన్. 83

ఉ. ఆనుడి విన్నతోడ నక♦టా యని మూర్ఛనుజెంది కుంది య
మ్మానవనాథుఁ డార్తిమెయి ♦ మాఁన్పడియుండ జనంబులెల్లఁ గా
లానలతేజు నమ్మునికు♦లాగ్రణిఁ గన్గొని యుల్కుఁజెంది దీ
నానన్ముల్లె సభాంగణము♦నందు వసించిరి యెట్టకేలకున్. 84

చ. ముదిసినయట్టి యిట్టిమునిఁ♦ముఖ్యుని కర్మిలికూఁతు నీయఁగా
హృదయము దల్లడిల్లు నిఁక ♦ నీయకయుండిన నృప్తు కృద్ధుఁడై
గొదగొనిచంపు నిందఱను ♦ ఘోరకృతాంతునిక్రైవడిన్ వడిన్
బొదనిన యిట్టిచి కుక్కడిపి ♦ ప్రోచెదువా రెవరుందు రీయెడన్. 85

క. అని జనపతి పలవించుడు, జనములు విలపించి రతని ♦ సతులున్ విని
మూర్ఛనుగొని వగచిరి దుఃఖం, బున మిగులన్ బొగలి♦రతని పుత్రకులెల్లన్.

ఉ. ఆసమయంబునం దొక మ♦హామహుఁడో ఋషివర్యుఁ డా నృపున్
డాసి యిటుల్ పలించెను దృ♦ఢంబుగఁ గన్య పరార్థమేకదా
వాసిగ నేఁడొ జోపొ యొక ♦ వత్సకాలమునాఁడొ యేనికేన్
నీ సుత నిచ్చివేయు టది ♦ నిక్కము కావున విన్మ నా నుడిన్. 87

చ. పురుషవరేణ్యుఁ డుత్తమత♦పోనిధి మానికులాగ్రగణ్యుఁ డీ
యురుతరతేజుఁ డీతనికి ♦ నుర్విపతీ! సుత నిచ్చి పెండ్లి వే
గిరముగఁ జేయు మట్లయినఁ ♦ గీర్తియుఁ దేజము శ్రీయు నాయువుల్
దొరకొను మీకు నెల్లరకు ♦ దొడ్డతనం బిదియెంచు మాత్మలోన్. 88

— * అనరణ్యుఁడు పిప్పలాదమునికిఁ గూఁతు నిచ్చి పెండ్లి సేయుట * —

గీ. అనిన జననాథుఁ డాత్మజ ♦ నరసి యాపె
యిష్టముగాంచి తగఁ బురో♦హితుల హితుల

బందుగులఁగూర్చి పెండ్లి సం॥భారములెల్ల
నాయితముచేసి యొకనాఁటి ॥ యహమునందు. 89

క. ఆదరము లేకయే క,న్యాదానము చేసి పెండ్లి ॥ యమరించి పడిన్
గాదిలిసుత నల్లునితో, భూదయితుం డనిపె నపుడు ॥ మునిపల్లియకున్. 90

ఉ. తానును నగ్రపుత్రు వసు॥ధాపతిఁజేసి కొమారు లందఱిన్
సేనల నేలువారలనుఁ॥జేసి మహీశుఁడు దుఃఖతాత్ముఁడై
కానకునేగి యచ్చోటనె ॥ కాపురముండి తపంబు సేయుచున్
సూనశరాంతకున్ గడుఁ ద్రిశుద్ధిగఁ గొల్చుచునుండె నిచ్చలుఁ. 91

గీ. పద్మఁబద్మోపమను దన॥భార్యగాఁగఁ, బడసి తనయాశ్రమముఁజేరి॥పరమహాని
యనతిలంపటుఁడగుచుని॥త్యంబువిహిత,ధర్మమొనరింపుచుండెను॥ త్తమపురణి. 92

చ. జనకుఁ డరణ్యమేగుడు వి॥శాంపతియై తగు కీర్తిమంతుఁడన్
ఘనభుజుఁ డప్డు తండ్రికయి ॥ క్రాఁగి యలందురి యంత భూప్రజన్
దనయులయట్ల కాచుచు ని॥తాంతము ధర్మవుఁ దప్పకుండ మే
దినిఁ బరిపాలనంబు సుమ॥తిన్ బొనరించుచు నుండె నిండుగన్. 93

గీ. ఇదియె యనరణ్యచరితము ॥ హిమనగేంద్ర!, పట్టిఁబట్టి యతండు తా॥పసునకిచ్చి
కాచిరొ నె నన్వవాయము॥క్కరణినీవు, శివున కీశివనొసఁగి ర॥క్షింపుమొలము.

గీ. అనుడు చలిమలజేఁ డిట్టు॥లనియె మౌని,వర్య! పద్మశుభాంగి దాఁ॥బలితశీర్షుఁ
బిప్పలాదునిఁబెండ్లాడి ॥ పేర్మి నెట్లు, కాపురముచేసెనో యెఱుఁ॥గంగఁదెలుపు.

వ. అనిన వశిష్ఠుండు వినుమని యిట్లనియె.

క. అనరణ్యకన్యయును బతి, ననయంబుఁ ద్రిశుద్ధితోడ నర్చాలయ వె
న్ననిఁబోలె చాల భక్తిన్, గొని సేవలఁ జేయుచుండెఁ ॥ గూరిమి పేర్మిన్.

—* ధర్ముఁడు పద్మాదేవినిఁ బరీక్షించుట *—

మ. అరవిందానన తీర్థమాడ నొకనాఁ ॥ డభ్రాపగన్ జేరఁబో
వ రహిన్ ధర్ముఁడు రాజరూపుఁడయి భా॥స్వన్మన్మథాకారుఁడై
పరమాలంకృతగాత్రుఁడై నవవయ॥ప్రాగల్భ్యోచ్ఛిష్టుఁడై
వరరత్నోరుశతాంగయుక్తుఁడయి య॥ర్ధాంగిన్ బరీక్షింపఁగన్. 97

వ. తారసించి యిట్లనియె.

ఉ. సుందరి! యిందిరాసతినిఁ ♦ జూడఁ బురందరుమందగామినిన్
విందగు లేఁతజవ్వనపు♦వింతలఁ బంతము లాడుచున్న నీ
యందము చందముల్ గెలిచి ♦ యూరడిఁగేరడమాడి మీఱుచిం
దిందిర వేణి! యేలుమిఁక ♦ దీనుని నీ పరిచారకున్ దమిన్. 98

చ. కడుముదమై రుజన్బడలి ♦ కాటికిఁ గాళ్ళను జాచియున్న న
వ్వేడఁగుమునిన్ దగన్ గొలువ ♦ వేమఱ లేమిటనబ్బు నీకు నేఁ
బుడమిఁగొరంత రతిప్రియుఁడ ♦ భోగసపర్యఁజ నర్థినైతి నీ
కెడపక నాకుఁగాఁదనిపెమ్ము ♦ యెల్లసుఖంబులఁ గొన్మ్రి కోమలీ! 99

మ. తను వవ్యంగము భంగుపంఁబలతి యీ ♦ రూపణ్య మద్దానిలో
ఘనపుణ్యోదయ మిట్టి చక్కఁదన మీ ♦ కాంచాదిభాగంబులో
ననుఁ బ్రేమించి మనోజభోగముల నా♦నందోన్నతుల్ మీఱఁగాఁ
దనివిన్ జెంది నవజ్వరున్ గడిమిమై ♦ ధన్యంబుగాఁ జేయుమా! 100

మ. సొగసులీ గల్కొను కల్కి లెక్కఁడుగ నా ♦ శుద్ధాంతమందుండి రా
మగువల్ నీ చరితంబు లొత్తుచు నినుఁ♦ బుట్టింతు రో పొద్దు లి
మ్మొగ నీ యిష్టమువచ్చిన ట్లనిసేయుము♦ భోగపురీ ధురీణవై
దగ దీ మాని యొకాని నన్నెనయుమీ! ♦ నిశ్చింతనొందన్మనూ! 101

క. అని మీఱుచున్నతియుకఁ, బుని నరిదియు డిగ్గ వేగఁ ♦ బూఁబోఁడిం జే
గొని డాయుచున్న దన్వులఁ, జు యఱచిని యిట్లలా ♦ పాద్వి నినుకతోన్,

— * పద్మదేవ రోపించి భూమ్మీదను రాపిం చిన్చిలి —

శా. దూరంబేగుము దూరమేగుము శఠా! ♦ నన్నంటకు! బాపాత్మకా!
చీఱుర్ జేసెద నిన్ను మూకఁడుగ నా ♦ శీలాసిచే నవ్యకాల
తారక్షుండపు పాపగర్వ మవు నా ♦ నాథుఁడ జగద్వంద్యుఁడే
జోరించోలినిధాను నాఁడెదవె లో♦చ్చుల్ పిప్పలామనే ఘనుఁడా. 103

ఆ. ఎంత వేత్తనైన ♦ నెంతి యిత్తమ్ములైన, నెంత ధీరులైన ♦ నెంత శూరు
లైన నెంత బలతు♦లైన బరస్త్రీలఁ, జెఱుపఁదలఁచువారు ♦ సెడుదు రెందు.

సుగంధి. ఓరి! నాదు శాపహేతి ♦ నుక్కడంగి యిప్పు నీ
వే రహిన్ దొలంగి వేఱు♦యింతు విద్ది నిక్కమా

సారసాప్తుఁ డెంతయేని ♦ శైత్యభావ మొందినన్
వారిజారి వేడిమైన ♦ బాసదవ్వ దిద్దిపో. 105

—* ధర్ముఁడు పద్మాదేవి యనుగ్రహంబుఁ గోరుట *—

క. అని శాపంబిడ ధర్ముఁడు, విని మనమునఁ గించనొంది ♦ వేదనరూపున్
గొని నిలిచి సంయమీంద్రుని, వనజేక్షణ కిట్టులనియె ♦ వణఁకుచు నంతన్.

ఉ. తల్లి! యనుగ్రహింపఁదగు ♦ ధర్ముఁడ నేను నృపుండఁగాను నీ
యుల్లము నారయంగ నిటు ♦ లుద్యమమూని యెఱింగి మెచ్చితిన్
దల్లులఁబోలె నెప్డు పర ♦ దారలఁ గన్గొనువాఁడ నేఁడటుల్
జెల్లని చెయ్వఁబూని యిటు ♦ శిక్షనుజెందితి నర్హరీతిగాన్. 107

ఆ. చెడ్డతెరువులోనఁ ♦ జేరి నడచువారి,కెల్ల శాస్తినొసఁగు ♦ నీశ్వరుండు
మంచిమార్గమందు♦సంచరించుచునున్న, వారి కతఁడె యిడఁడె ♦ వైభవములు.

సీ. కలిమి లేములను సౌ♦ఖ్యముల దుఃఖంబుల, జనమున కెవ్వఁడొ♦సంగు నెందుఁ
జెలిమియుఁ బగయును♦జేకూర్చిశ్రేష్ఠమి,త్రులఁజేయ నెవఁడుపే♦శలుఁడుపుడమి
నీటఁ జల్లనను వ♦హ్నిన్ వేడిమిన్ జాల,మాధుర్యమెవఁడు నే♦మమునఁగూర్చు
మహాదాదికపదార్థ ♦ మండలి హేతువౌ, ప్రకృతి యెవ్వనికి లో♦బడి తనర్చు

గీ. సర్గరక్షాలయంబుల♦సలుపు నెవఁడు, ముగురుమూర్తుల కెవ్వఁడు♦మూలమరయ
నట్టి పరమాత్మ శిక్షసఱు♦నర్థితోడ, వందనమొనర్తు పురితంబు ♦ డిందువడఁగ.

గీ. అని మనంబందు ఘనతరం♦బైన లజ్జ
యును భయంబును బెనఁగొన ♦ నూరకున్న
ధర్మదేవునిఁ గాంచి యా ♦ తాపసేందు
రాణి యిట్లనె మనమందు ♦ నవ్వనొంది. 110

ఉ. నన్ను బరీక్షసేయఁగ మ♦నంబున నెంచి మహాత్మ! నీ వితుల్
జిన్నతనంబు వైఖరినిఁ ♦ జెందుటచేత నెఱుంగలేక నే
బన్నములాడి శాపమును ♦ బల్కితి స్త్రీజనచాపలంబునన్
బున్నెపువేల్పు వీవ గడుఁ ♦ బొందితిఁ జెందితి ధర్మలోపమున్. 111

క నాశాపము వొలివో దా, వేశముతో నంటి నకట ♦ వృషభస్వామీ!
నీశుద్ధతఁ దెలియుదు నా, దేశింతు వ్యవస్థ నిపుడు ♦ దెలియుము దానిన్. 112

గీ. చందురుం డెట్లు ఋయరుజన్ ♦ బెంది పాయు
నట్లు నీ విత్తెవులు సెంది ♦ యవలఁ బాయు
మెడప కొకభంగి ఋయ మొండె ♦ దేని నీదు
ఋయము సర్గంబునకు నగు ♦ ఋయము నిజము. 113

గీ. కృతయుగమునఁ జతుష్పాదా ♦ ర్మతినిఁ దనరి
త్రేతఁ జరణత్రయంబున ♦ ఖ్యాతి నొంది
ద్వాపరంబున రెండు ప ♦ థములఁ గలియు
గమున నొక పాదమున నుండఁ ♦ గలవు నీవు. 114

క. ఇది విధిచోదితమై యి, ట్లొదవెను బెనునంతఁ దీన ♦ నోరుపుఁగొను పో
యెద నేఁ బతిసేవింపఁగ, సదయత సెలవి మ్మనాఁగ ♦ సాధ్వి కతఁ డనెన్. 115

—* ధర్ముఁడు పద్మావతికి వరంబు లిచ్చుట *—

ఉ. అమ్మ! శుభంబు లొందుము ర ♦ యమ్మున నీదు విభుండు దివ్యరూ
పమ్మునను నూత్నయౌవనము ♦ భాగ్యమునన్ రతిభోగసూరతక్
రమ్మనిపల్కు మాధురి న ♦ ఖండతరాయుప్రఁ గాంచి మేటిసౌ
ఖ్యమ్మొలఁదన్పు నిన్నుఁ జిర ♦ కాలము లాలనమున్ బొనర్చుచున్. 116

సీ. అలనృకండునకుమారు ♦ వలెఁ జిరంజీవియై, ధనదునివలె మహా ♦ ధనికుఁడగుచు
అమరనాథునిపోల్కి ♦ నైశ్వర్యవంతుఁడై, గోవిందుఁడట్టుల ♦ శ్రేవుఁడగుచు
కపిలమహాముని ♦ కరణి సిద్ధుండయి, చందునిచాడ్పు హా ♦ ర్షకరుఁ డగుచు
అంగీరసునిభంగి ♦ నతిమతిమంతుఁడై, పరమేష్ఠిపగిదిఁ ద ♦ ల్త్వజ్ఞుఁ డగుచు

గీ. నీదు పాణిగ్రహీతృండట్లు ♦ నెగడు సిరుల, నీవు నిచ్చలుయువతివై ♦ నిరుపమాన
భోగసామ్రాజ్యములనొంది ♦ పుత్రదశక, మెలమిఁగ నెదుపత్రివితా ♦ తిలక! యిలను

చ. ఇటుల వరంబులీయుడు ము ♦ నీంద్రపురంధ్రి కరంబుప్రీతయై
పటుతర భక్తిభావము వి ♦ భాసిల ధర్మునికిన్ ప్రదక్షిణం
బట నొనరించి మ్రొక్కి లత ♦ యాశ్రమభూమికిఁ బోయె నంత వి
స్ఫుటముగ నాపెఁగూర్చి బలు ♦ చోటుల నెన్నుచుఁ బోయె ధర్మ్యుఁడున్. 118

గీ. ధర్మ్యుఁడొసగిన వరమునఁ ♦ దరుణుఁ డైన, విభునితో భోగసుఖముల ♦ వెగ్గలముగ
దనిసిపదుగురుతనయులఁ ♦ గనిముదమునఁ, దనరెఁబద్మావతీదేవి ♦ ధాత్రియందు

ఉ. కావున శైలరాజ! యిఁకఁ ♦ గాలిక నీశున కిమ్ము బంతమున్
బోవిడు మేడురోజులకుఁ ♦ బూర్ణకలానిధి వృత్తియుక్తుఁడై
శ్రీవిలసిల్ల రోహిణినిఁ ♦ జెంది వసింపఁగఁ బంచమంబునన్
జీవుఁడు గ్రాల లగ్నపతి ♦ చెల్వుగ లగ్నమునన్ వసింపఁగన్. 120

గీ. వినుశుభగ్రహదృష్టమై ♦ వెలసి పాపదృష్టిఁగన దీముహూర్తంబు ♦ దీనమార్గ
మానమున సోమవారంబు♦మాపునఁ శివను శివునకిచ్చిసల్వివి♦వాహమరసి.

—* హిమవంతుఁ డాలోచించి పార్వతిని శివున కిచ్చెదననుట *—

వ. అని వశిష్ఠుం డిట్లుపదేశించి మనంబునందు శివుఁ దలంపుచు మిన్నకున్నంత మేనకాకాంతుం డమ్మహాత్ముని వచనంబుల కక్కజంబునొంది మైనాకముఖ్యులగు కుమారకులను సుమేరుప్రముఖులగు నిఖిలపర్వతరాజబంధువులనుఁగాంచి యిట్లనియె. 122

ఉ. వీఁక వశిష్ఠవాక్యముల ♦ వింటిరికాదె హితంబుగాఁగ మై
నాక! మహేంద్రభూధర! కనద్ధన వైభవమందరాది! చా
మీకరగోత్ర! వింధ్యగిరి! మీ♦రలు కార్యమెఱింగి పేర్మిమై
నాకు వచింపుఁ డిప్పుడు మ♦నఃప్రియమొంది యొనర్తు నేనటుల్. 123

ఉ. అనవుడుఁ బర్వతేంద్రు లిటు ♦ లాదటఁబల్కిరి దేవకార్య మిం
పొనరఁగఁ గూర్పనే యిటుల ♦ నుద్భవమొందెను గాలి, యందు శ
ర్వునికయి తాఁ దపోవ్రత మ♦పూర్వముగా నొనరించి యీశు భ
ర్తనుగ వరంబునొందె విహి♦తంబగు నిద్ది వికర్మనార్హమే? 124

క. సందియమొందక యీక బొ,మ్మేందుధరున కిమ్ము వేఁడఁ ♦ లిగురొత్తఁగ నీ
నందన సని గిరివరు ల్మా,నందంబుగఁ జెప్పిరపుడు ♦ నగరాజునకున్. 125

చ. విని హిమవంతుఁ డెంతయును ♦ వేడుకఁజెందె హిమాద్రిజాతయున్
ఘనమగ మానసంబున ని♦కాసమునొందె నుమార్హులాత్మలో
గొనిరి ముదంబు మేనకయుఁ ♦ గొండలమాఱుఁగ నప్ససిద్ధగే
హిని ప్రియవాక్చతుర్కృతుల ♦ నంతయుఁ బ్రీతముఁ జేసెఁ జేతమున్. 126

చ. మునుల కరుంధతీసతికిఁ ♦ బొందుగ నాథునితోడ మృష్టభో
జనములఁ బెట్టి తాఁగుడిచె ♦ శైలకలత్రము శైలనాథుఁ డా

యనఘులకుఁ బిడెంబులిడి ♦ యంజలిచేసి మహాత్ములార! నా
తనువు మనం బపత్యమును ♦ ధాత్రియు బుద్ధియుఁ జంద్రమౌళి వే. 127

క. అని తనతనయను నాదర,మున నగల నలంకరించి ♦ భూధరుఁడు వశి
ష్ఠునికడనుంచి యనెఁ శ,ర్వుని సొమ్మిది నిశ్చితంబు ♦ మునివరులారా!

—* ఋషులు పార్వతిఁ బ్రధాన-ముచేసి శివునికడ కేగుట *—

వ. అనిన మును లిట్లనిరి.

గీ. శంకరుఁడు భిక్షుకుఁడు; దాల ♦ శైలరాజు;
భిక్షు పార్వతి; యిఁక నొండు ♦ పేర్మి గలదె?
ధన్యుఁడవు శైలరాజ మా♦ర్ధన్య! నీదు
భాగధేయంబుఁ బేరొక్కఁ ♦ వలనుగాదు 129

చ. ఎలసము మీఱి నిట్లని ము♦నీంద్రులు పార్వతిఁ జేతనంటి పెం
పలరఁగ దీవెనల్ సలిపి ♦ రమ్మరో! శంకరుఁ బెండ్లియాడు ని
చ్చలు సుఖదాత్రివై తనరు ♦ శర్వుని కెప్డు నలక్షపక్షమం
దలి నెలగోవలోఁ జిక్క ♦ దవ్వ! భవద్గుణరాజి రాజిలున్. 130

క. ఆశాసించి యిటుల్ మా, నీశానులు పుష్పఫలము ♦ లిడి రార్యకు శై
లేశునకు వర్ధిష్ణులు, ప్రాశస్త్యముగాఁగ నిడిరి ♦ చుఱవసమెసఁగన్. 131

గీ. అగకులేంద్రుండు మంగళా♦యసము గదురఁ
బసపు గుంకుములును గొని ♦ పరఁగఁ దనదు
మీసము లలంకరించెఁ బో♦ర్మిన్ ఋషులు వి
వాహ శుభలగ్న మప్పుడో♦ప్పఱుచి రంత. 132

వ. పరస్పరంబు సంతోష్టులై శుభప్రసంగంబు లాచరించి యున్నంత సప్తర్షు
లరుంధతీ సహితులై మేనకా నగరాజుల వీడ్కొని నిమేషమాత్రంబునఁ
గైలాసద్వారంబుఁజేరి సంది యనుమతినంది మహేశ్వరాస్థానంబుఁజేరి సాష్టాం
గం బొరగి ప్రమొక్కి యిట్లు వక్కాణించిరి 133

శా. దేవాధీశ! మహేశ! భవ్యకరుణా♦దీవ్యత్సముద్రా! భవ
త్సేవాసక్తులమైన మానుడుల నెం♦తేఁబ్రీతి నాలింపు మే
నావామాక్షికిఁ బర్వతేంద్రునకు నా♦నాథంగులన్ బోధలన్
గావింపన్ దెలివొంది నీ కుమనిడిం♦గాఁ జెప్పి రొప్పొందుచున్. 134

సీ. నాల్గుగోజుల కిఁకను లగ్నంబుదేవ!
సురలతో నీవు హిమగిరి కరిగి యందుఁ
బార్వతినిఁ బెండ్లియాడు మభంగమోద
మెసఁగఁగఁ గుమారలబ్ధికై యిచ్చమెఱయ 135

వ. అనిన విని మహేశ్వరుండు సంతుష్టాంతరంగుండై మునివర్యుల కిట్లనియె. 136

ఆ. పెండ్లియనఁగ నేమొ పేరంటమన నేమొ, నాకుఁ బరిచయంబు లేకపోయె
నిందుఁ గడఁగి చెప్పుఁడీ యేమివలయునో, నిగమవాదులార నేర్మి పేర్మి. 137

వ. అనుచు విని మునులు శివుని లౌకికవచనంబుల కలరి నవ్వుచు నిట్లనిరి. 138

క. కమలాసాధ్వులను వా, గ్రమణీధాతల శచీపురంధరుల విభూ!
సుమనోగణముల సన్మని, సముదయముల నచ్చరలను సరఁగబిలువుమీ.

క. వారెల్లనచ్చి సర్వము, నేరుపుతో సిద్ధపఱచి నెయ్యమెసంగన్
గూరుతురు పెండ్లి లోకా, ధార! యిఁకన్ బోయివచ్చెదము సెలవిమ్మా!140

—* హిమవంతుఁడు శివునకుఁ గల్యాణపత్రికఁ బంపుట *—

వ. అని సెలవొంది బుషు లారంజోతితో నిజధామంబుల కరిగి రంత నట హిమవంతుండు పుత్రమిత్రబంధుపరివారసామంతయుతుండై గర్గుండను స్వపురోహితునితోడ లగ్నపత్రికను లిఖింపఁజేసి మహేశ్వరునకుఁ బుత్తెంచినఁ బరమేశ్వరుఁడతిప్రీతుండై యద్దానిఁ బుచ్చికొని తెచ్చినవారలకు దుకూలాంబరమణిమయాభరణంబుల యథోచితంబుగ నిచ్చి యనిపిన నవ్వారు సంతుష్టులై మరల హిమవంతున్ జేరి మహేశార్పిత బహుమానంబులఁ గాన్పింపుచు హిమవంతుఁ డత్యంతసంతోషితస్వాంతుండై పరిజనంబులకు వివాహసామగ్రిన్ గూర్పఁ నాదేశించిన నవ్వారలు 141

—* హిమవత్పరిజనులు పెండ్లిసామగ్రినిఁ గూర్చుట *—

సీ. బియ్యంబు గోధుమల్ పెసలు కందులు మిన్నలలచందలును సెనగలునుగొండ
లంతేసి కూరిచి యందుఁ బెసల్ మొదల్లలనాని పప్పులు గాఁగ విసిరి
యెల్ల ధాన్యపుపిండ్లు నెసఁగించి నువ్వులా, వాలు మెంతులు మిరియాలు జీల
కర్ర యిమ్ములు నుప్ప కప్పురపుంగట్లు, చింతపండు గుడంబు చెఱుకులగమి
తే నెచక్కెర హైయంగవీనములయు, నేతులును నాల పాల్ పెర్గు నేర్పునూనె
బావులును నేతినూతులు పసపుగుట్ట, లటుకులింగువ సొంటియిం జ్లమరఁగూర్చి.

కీ. మఱియు ఖర్జూరపండ్లు గొబ్బెరయుఁ దమల
పాకుఁదోటలు పోకలమాకులును ల
వంగములు జాజికాయ ల ♦ వ్వానిపత్తి
రియును నేలకికాయల్ వెలయు నిరవులు. 148

కీ. గసగసాల్ ధనియాల్ కలకండ ద్రాక్ష, పండ్లునున్ జీడిమామిడిపప్పుచార
పప్పు కుంకుమపూవుజవాదిపునుఁగు, కుంకుమును జందురముగలకొట్లబారు

కీ. అగరుబుక్కగులాలును నత్తరువును, గోరజము కస్తురియును బన్నీరుఁ బచ్చ
కప్పురంపు గచోరముల్ గమ్మధూప, పుంబొడులుపున్నవత్తులుపొలుచుగదులు

ఉ. బంగరుపళ్లెరంబులును ♦ బంగరుబాదమటాకులున్ మణిన్
బంగరరంటియాకులును ♦ బంగరుగిన్నెలు పైఁడిదొన్నెలున్
బంగరుపంచపాత్రములు ♦ బంగరుచెంబులు పైఁడిబిందెలున్
బంగరు వీటిపేటులును ♦ బంగరుటుద్ధరణుల్ సమృద్ధిగాన్. 146

కీ. పైఁడిపన్నీరుబుడ్లును ♦ పైఁడిచంద,నంబు గిండ్లును పైఁడిక♦ప్రంబు గిండ్లు
పైఁడియత్తరుబరణులు ♦ పైఁడియుగరు,వత్తులమరించు పాత్రము♦ల్వరుసమీఱఁ.

చ. వలిపపుఁబట్టుఁబుట్టములు ♦ వన్నెల వన్నెల♦మించు పావడల్
జిలిబిలి జాళువా సరిగ♦చీరలు బంగరు పట్టుశేకలున్
జెలువపుఁ బట్టుదోవతులు ♦ చిత్రనిచిత్రపుఁ బైఁడికండువాల్
జలతరుపట్టుసేలువులు ♦ సారగురాజ్యవచేలము ల్లడునన్. 148

మ. మణిహారంబులు వజ్రపుంగడియముల్ ♦ మాణిక్యతాటంకముల్
గణనీయాముల తారహారములు ము♦క్తారత్నకేయూరముల్
క్వణదుద్యన్మణినూపురంబులును భూ♦స్వదత్నకాంచుల్ శిరో
మణులున్ గాంచనయజ్ఞసూత్రములు శుం♦భత్పద్మరాగోర్మికల్. 149

క. నవధాన్యంబులు లాజలు, నవరత్నంబులును దర్భ ♦ నవతంతులునున్
నవపంచపల్లవంబులు, నవకల్పసునుములు దగు గొనబుఁ బుట్టికలుఁ.

చ. అరిసెలు చక్కిలంబులును ♦ నప్పడముల్ వడియంబు లింపుమీ
ర్ఘరిజెలు లడ్డువంబులును ♦ గమ్మనిరొట్టెల పూపములో జవుల్
పొరయు జిలేబులున్ మణుగు♦పూవులు ఘీవరు లాసవంబులున్
బరిపరియూరుఁగాయలును ♦ పానకముల్ పలుతీరు లొప్పుగాన్. 151

వ. మతీయు ననేకప్రకారంబులైన వస్తుప్రకరంబుల నాయితంబుచేసి యమరిక మెఱయనుంచి రంత గోత్రపురంధ్రు లొక్కశుభముహూర్తంబున బొరసు వాసినీజనంబులన్ గూడికొని పార్వతికి మంగళాలంకారంబుఁ జేయందొడంగి తా మమూల్య దివ్యాంబరహరిద్రాచందనకుసుమాభరణాలంకృతలై

—* సువాసినులు పార్వతిని పెండ్లికూఁతును జేయుట *—

గీ. మంగళస్నాన మాజగన్మంగళాంగి, కనువుగాఁగూర్చి తడియొత్తియందమైన
జలతరీజిల్లుఁబట్టువల్వలను గట్టి, నుదుటఁ గల్యాణతిలకంబు గుదురుపఱచి 153

గీ. పునుఁగు నైత్తావికలపంబుఁ బూసి యతుతఁ
గైశ్యమున హరిచందన కల్పపుష్ప
దామములఁగూర్చి మణిమయో దారభూష
ణములఁ గైసేసి రుత్సవం బమరనపుడు.

—* హిమవంతుని చుట్టంబులు పెండ్లికి వచ్చుట *—

క. గిరిరాజేంద్రుఁడు కౌతుక,మరుదొప్పఁగ బంధుమిత్రు లాదటినిఁ దగన్
వరుసగఁ బిలువఁగ నంతనె, బిరబిగ వార్వచ్చి రప్డు పెంపుదలిర్పన్. 155

క. ఘనవిభవమొప్పఁ గాంతా,జనములతోఁ బుత్త్రమిత్రజనములతో వా
హనములతోఁ బరిచారక,జనములతో వచ్చిరపుడు శైలపులజనుల్. 156

ఉ. శ్రీచెలువొందురత్నములు చెన్నెసలారెడు నాణిముత్యముల్
పూఁచిన పైఁడితామర లపూర్వసుఖుల్ పవడంబుతీవెలున్
రోచనమున్ మృగీమదము రుక్మముఁ గానఁగలఁదెచ్చి రప్డు క్రొం
చాచలకాంచనాచలగ జాచలవింధ్యమహాచలేశ్వరుల్. 157

మ. మతియుఁ గే మందరచందనాయతనరా మత్కోధరంబుల్ రహిన్
గరవీరాద్రియు దర్దరాద్రియును శ్రీకాలంజరాహార్యముల్
బిరుదొప్పారెడు పారియాత్రగిరి యాన్యద్ధాచలంబున్ రమా
కరమా వేంకటశైలరాజమును వేఱొక్కఁ డచ్చి నత్యున్నతిన్. 158

గీ. ఇకఁ ద్రికూటామ్రికూట మహేంద్రికూట
గంధమాదన మాల్యవద్ధ్రీవరులు
బ్రహ్మపుత్త్రి సరస్వతీ బాహుదా శ
రావతీ సింధు శోణ భద్రా నదులును. 159

క. గంగయు యమునయు నర్మద,యుం గోదావరియు భీమ•యుం గృష్ణయునుఁ
బొంగెసఁగఁ దుంగభద్రయు,ను గావేరియును సరయు•నుఁ బ్రియమొప్పన్.

వ. ఇట్లు నసేకంబులగు గిరి నదీనదంబు లుమామహేశ్వరుల యుద్వాహంబని మహోత్సాహంబున నసేక రత్నోపాయనంబులఁ గొని నిజానుచర సముదయంబులతోడ నోషధిప్రస్థంబునకు విచ్చేయ నప్పుడప్పురంబు బహుజనాకీర్ణంబును రమణీయకేతుధ్వజవిరాజితంబును జయరంగబల విలసద్రజోవితానాచ్ఛాదితార్కాంశుసంచారంబు నైన పరంగె నతఁ డామహామనంతరం డదుదెంచినట్టి బంధుమిత్రసామంతమంత్ర్యగణికజనంబుల కెల్ల నెదురేగి యుచితరీతి సన్మానించి కాంచనసౌధంబుల నివసింపఁ జేసి వివిధోపచారంబులఁ బరితోషంబు సేయుచు స్వపురోహితుండగు గర్గుని యనుమతిఁ గల్యాణమంటప నిర్మాణంబునకై విశ్వకర్మను బిలిచి వెలవోసంగ నతండు 161

—* కల్యాణమంటప నిర్మాణము *—

క. పదివేలయోజనంబుల్, బదరిము గల్గిన నవస్థలమునఁదుదుఁ జూడం
దొడవఁగ వివాహమునకుఁ దొడసించెను గర్గకుముదగణోల్లాసితకమునీ 162

వ. అందు

శా. ప్రాకారంబులు వజ్రరత్నములతో గుసుమితా•రామ బు ల్లా బునో
ళీకోద్భాసితటాకరాజములు కే•ళీకుంజపుంజంబులుం
కేకిస్థానములున్ విచిత్రగృహముల్ • క్రీడార్థసంభారముల్
పాకాగారము లారగింపు చవికెల్ • భాండారగేహంబులున్ 163

శా. నానావర్ణకుశేశయప్రకరకాం • త క్రౌంచకాదంబని
స్వానానూనసరోవరంబులును దీ • వ్యద్భర్మ హర్మ్యంబులున్
గానాగారము లైందవాశ్మమయరం•గచ్చంద్ర శాలల్ గడున్
జానొవచ్చల తిన్నెలున్ ఘనమణి • స్తంభాంగణంబుల్ రహిన్ 164

మ. జలయంత్రంబులు నీళ్ళనాడు గదులా • స్థానంబు లంతఃపురం
బులు పూజాయతనంబులున్ మణిమయా • భోగప్రపాశాలలు
జ్జ్వల రత్నాతత శాతకుంభమయమం•చప్రాంచితాగారముల్
లలితాశ్చర్యయిత రత్నదీపవితతుల్ • రంగత్తటిజ్జ్యోతులున్, 165

క. బంగారు మేల్మి మేనా,లుం గనకపుటందలంబు'లున్ బలుతీర్థా
రంగారు రవలతేరులు, పొంగగు ముత్యాలసరుల ' పుష్పకవితతుల్. 166

గీ. మాపికాభాసనుసరుల ' భోగములును, సుస్థలాభా నాపికాస్తోమములును
చరతతిన్ బురుడించు న'చరచయంబు, చరములన్ గేశిచేసెడు'చరవితతులు.

న. మఱియును.

ఉ. కల్పితపర్వతంబులును ' గల్పితనిర్ఝరిణీనతంసముల్
కల్పితసింహాముల్ మఱియు ' గల్పితమత్తకరీంద్ర యూథముల్
కల్పితగోకులంబులును ' గల్పితసాదితుసంగసంఘముల్
కల్పితహంసపంక్తులును ' గల్పితపర్వతు ల్దలిర్పఁగాన్. 163

శా. శ్రీరోదంబున జాతమాత్ర యగు ల'క్ష్మీదేవి క్షీరావతం
భారాజీనసరంబు నిచ్చుపగిదిన్ ' హైరణ్యాలక్ష్మి మహా
శ్రీరంజిల్లఁగ స్వర్ణపద్మసర హ'స్తిశ్రేష్ఠమున్ దద్గృహా
ద్వారంబందున నిల్పె శిల్పరచనా ' దాత్కృంబు పేరొందఁగాన్. 169

క. మఱియొక్క ద్వారసీమను, నరుదుగ రాజతపురంధి ' నమరిచి నెఱిగా
నిఱుగెలఁకులసితి చామర,ధరముల రాజతగజములఁ ' దనరఁగ నిలిపెన్.

ఉ. ఇమ్ముగ లోకపాలకుల ' నెల్లర వాసుల నెల్లరన్ స్వగే
హమ్ములతోడ నాత్మదయి ' తాత్మజవాహన సైనికాప్తబృం
దమ్ములతోడ నొక్కయెడ ' దారుమయంబులఁ జేసి నిల్పె మో
హమ్మునుబెంది ప్రేక్షకు ల'హా! యని పాటికి మెచ్చునట్లుగాన్. 171

చ. ఒకయెడ హేమపద్మమున ' నొప్పగ ధాతను బల్కకల్క హం
సకులవతంసమున్ నిగమ ' సంచయమున్ సనకాది యోగిరా
ణ్మికరము నారదాదిక ము'న్నిప్రకరంబును సిద్ధసంఘమున్
రకమగసల్పి నిల్పెను గ'రంబు ప్రమోదమునొంద నాగరుల్. 172

చ. చిలువలతేని సెజ్జపయి ' శ్రీసతి పాదము లొత్తుచుండఁగా
నలువయు నాభిపుష్కరమున' శ్రుతిగానము సేయుచుండఁగాఁ
బలుఁగులతేఁడు తెక్కగవఁ ' బొందుగ సీవన వేయుచుండఁగా
నల హరినిన్ రచించి కడు ' నందముగా నమరించె నొక్కఁడన్. 178

ఉ. శ్రీవెలయంగ వాసవుఁ డశేషమరు ద్గణవహంబుఁ గొల్వ నై
రావణ గంధసింధురము ♦ రాణదలిర్పుగ నెక్కి యప్పర
స్త్రీవితతేష్ట నృత్తములఁ ♦ జెల్వుగఁ గాంచెడునట్లు నొక్క శో
భావహమౌ స్థలంబున భ♦వా! యనఁ గూరిచియుంచె నేర్పునన్. 174

ఆ. ఇట్లు దివ్యరాజి ♦ నెల్లను గడుఁ జిత్రముగ రచించి వేగ♦ముగ వివాహ
మునకువచ్చు వేలు♦పులకును మునులకుఁ, దక్కువారికెల్లఁ ♦ వగినయట్లు.

కీ. వేఁకువేఁకుగ మించిని ♦ వేశనములఁ
గూర్పఁదలకొని హరికి వై ♦ మంత్రపురము
గమలభవునకు సత్యలో ♦ కంబు హరిహ
యునకు నాకంబు నిర్మించి ♦ యుంచెనంట 176

ఉ. తక్కిన లోకపాలురకుఁ ♦ దాపసవర్యులకెల్ల మాపులో
యిక్కలనంటి సద్మముల ♦ హెచ్చుగ నేర్పడఁజేసి వానిలో
నొక్కటి దక్కఁ లేదనఁగ ♦ నుండెడునట్లు సమస్తనస్తువుల్
జక్కఁగఁగూర్చి చెల్వె హిమ ♦ శైలసుతంసుఁడు భాగుభాగనన్ 177

ఉ. పుష్పితనృత్తముల్ ఫలిత ♦ భూజములుల్ నవరత్న వేదికల్
పొప్పరసాభిమేకహిమ ♦ భానుశిలాంగణ మండలంబులా
స్తోష్పతివాటికావిధన ♦ దూషకనిష్కుటకోటియున్ రహిన్
సీమ్పతిముఖ్యకోవిదు లొ♦గిన్ భాగశంగఁ బొనర్చెమించుగన్ 178

ఆ. కడుబెడంగు గదురఁ♦గాంచన నవరత్న, రాజి యలరఁగాఁగ♦రమ్యమణిపు
వేదినిఁకనుయజ్ఞ ♦ వేదినిఁ బోనరించె, బాలచంద్రధరుఁడు ♦ భాగనంగ 179

ఆ. దేవశిల్పి యిట్లు ♦ నీర్చినమంటపం బెలమిఁగాంచి హిమసు ♦ నేంద్రుఁడపుడు
చాలసంతసించి ♦ సరగున నగరుఁగై, నేయునాగరులకు ♦ నెలవొసంగె 180

వ. అంత వారును

—* పౌరులోషధి ప్రస్థంబును సింగారించుట *—

సీ. చెలువగురంగులఁ ♦ జిత్రించి కెల్లెడ, మేడలబారుపై ♦ మెచ్చుగులుక
ముత్యాలగవనుల♦మురువొప్పఁగూర్చిరి, రాజమార్గములందు♦రాణదనర
చిత్రధ్వజపతాక♦శృంగారమాలికల్, గట్టిరి రకరకాల్♦గాంతియలర
వైద్యుతదీపముల్♦వరుసగామణిదీప, ములఁ బలుతీరుల♦నలరఁదీర్చి

కీ. రగరుపన్నీటితో రధ్యలలికిమేలి, కప్పురపుముగ్గులిడిరి చొక్కమగు కప్పు
రపుటరటిమాలికలాసృష్టర్ణములు గడుము, భావనమ్ముగ గట్టిరియన్నిదిశల.

—* శివుడు నారదముని దలంపు నెరవేఱు పద్ధతి *—

కీ. అంతఁగలధౌతభూధరాభ్యంతికమున, శివుఁడు కల్యాణపతికిఁ జేతదాల్చి
చదివివినిని సంతసంబొందిసరగ నారద, మునిని నాత్మీయసందర్శనతఁడు

చ. పరువునవచ్చి యత్తపసి భర్తుని పాదపయోజయుగ్మమం
దెఱిగి నుతింపుచున్నిలువ నీశ్వరుఁ డాతనిఁగాంచి సన్మనీ
శ్వర! వినుమదిరాజసుత చాల తపస్సునరించి నన్నుఁ దాఁ
బరిణయమాడు మంచడిగె భక్తికిమెచ్చి వరంబొసంగితిన్ 183

కీ. సప్తఋషులు తుషారాది చంద్రుకడకుఁ
బోయి సుముహూర్తనిశ్చయంబును బొనర్చి
రీకను నాల్గవనోజున నే వివాహ
లగ్నమందులకై నిన్ద లంచుటయ్యె 184

క. అనినవిని నారదుండు, త్యనురాగముతోడి పట్టు లనెనగపుసితో
ననఘచరిత! భక్తులకొ,చమున ననుకూలుండవగుట నుచి బ్రియమయ్యెఁ

కీ. ఇఁకను దాసుఁడనైన నా కెద్దియేనిఁ
దగినపనిచెప్పి చేయింపఁదగు మహేశ
యనినఁ బరమేశ్వరుం డిట్లు లనియె దివ్య
ముని! వినుము చెప్పెదను పఁ ఘనతమీఱియ. 186

—* శివుడు నారదునిచే దివ్యజగంబులనెల్లఁ బిలిపించుట *—

ఉ. దేవతలఁ ముసీంద్రులను దిక్పులనెల్లఁ గళత్రపుత్ర మి
త్రావళితోడఁ బెండ్లికి రయమ్మున రండని పిల్వఁగావలెన్
నావచనం బిదంచును జనంబులకెల్ల వచింపఁగావలెన్
నీవిటు పిల్చివచ్చి కడు నర్పునఁ గార్యముఁ గూర్పఁగావలెన్. 187

కీ. ఎవ్వరే నిన్ను నా పెండ్లి కేగుదెంచ
రేని నాత్మీయవర్గంబులోన వారి
నెఱిఁగి వెలిసేయుఁడనఁగ మునీందుఁడలరి
మ్రొక్కి సెలవొంది పోయె నభోముఖమున. 188

వ. నారదుం డతిత్వరితంబున వైకుంఠాది సకలలోకంబులకేగి దివ్యమునిజనంబుల కెల్లరకు శివకల్యాణం బెఱిగించి పిలిచి వచ్చి యీశ్వరుఁ జేరికొనియె నయ్యవసరంబున. 189

సీ. వైకుంఠమునసం డి ♦ పజనేత్రు సిం,హో నలంకృతుఁడయి ♦ తోడరివచ్చి
సత్యలోకమునుండి ♦ చతురాననుఁడు హం,సా,గలిఁగోఁ గెసేసి ♦ కదలివచ్చి
అరుణాంచితమునుండి ♦ హరిహయుఁ డిం,ద్రాణి,తో జయంతాదుల ♦ తోడవచ్చి
పావకాదికదిశా ♦ పాలకుల్ తి త్తన్ని,వాసములఁదుండి ♦ వచ్చిరెలమి

గీ. వరుసగా భాస్కరాది న ♦ వగ్రహములు
సప్తమాతృక లలనాశి ♦ ష్యప్రముఖులు
షులు మునులు దివ్యసిద్ధసా ♦ ధ్యులును నచ్చ
రలునువచ్చిరి గడుసంబ ♦ రంబు మెఱయఁ

—* దేవతలు ఫలశివు పెండ్లికొండకు బోవుట *—

వ. ఇట నసేవిద్యా చతుర్ముఖప్రభృతి విద్యాధిష్ఠాతలగు దేవతలు వచ్చి పరమేశ్వరునకు మ్రొక్కి నిలిచిరంత సుహోశ్వరుఁడును వచ్చిన వలనన్నిట్లు యథాయోగ్యంబుగ గారవించుము మీరెల్లఁ బొంగిపోరలి మహాలోకమునఁ గార్య భారంబు పహించెరపుము క్లేశంబు సుమ్ము మీబృందంబులు సంగెనం దొక్కనుఁ హూ ర్తంబుమ సప్తమాతృకలీశ్వరునను ముఖ్యాధిపేశంబుఁ గావించి యంతర్హితుఁడయ్యె నాతఁడు పుష్పంబులు వలుకారించి దీవించిరి. 191

ఆ విష్ణుఁవీశ్వరునకు ♦ విన్నపంబొనరించె, దేవ! చిత్తగించి ♦ యీ విమహా
మర్థి గృహ్యాధిగ ♦ నాచరింపుము నిన్నె, యనుసరించియెల్ల ♦ రాచరింతు 192

ఆ. అనిన దేవదేవుఁ ♦ డంగీకరింపుము, బ్రహ్మదేవుఁడపుడు ♦ ప్రౌఢినరమంటపప్రతిష్ఠ ♦ యఱియు నాందీముఖం ♦ బులనుసల్పె దివ్య ♦ మునులఁగూడి.

ఉ. గౌతముఁడున్ వసిష్ఠుఁడునుఁ ♦ గశ్యపుఁ డత్రి శిలాద కర్దముల్
ప్రీతివిభుండునున్ భృగు మ ♦ రీచి దధీచులు పైలుఁ డుత్తమ
ఖ్యాతికరుం డగస్త్యుఁడును ♦ గణ్వుఁడు మున్నగు మౌనివల్లభుల్
ధాత సమీపమందు నవ ♦ ధానముతో వసియించి మించుగన్. 194

క. దక్షతమెఱయంగ శుభా, పేక్షన్ వేదోక్తనియమ ♦ విహితసరణితో
దీక్షాబంధము లోకా, ధ్యక్షునకున్ గట్టిరెలమి ♦ దైవాఱంగన్. 195

క. మిహిరపురోగామి నవ,గ్రహమండల పూజనమును ♦ గ్రచ్చఱ విఘ్నా
పహముగ నొనర్పఁజేసిరి, బహువిజ్ఞత కల్మి బల్మి ♦ పరువంబలరన్. 196

క. వేదత్రయనూక్తంబుల, నాదరమునఁ జదివి మంగ♦ళాశాసనముల్
బ్రోదిగ నొనర్చి పెండ్లికిఁ, బోదమిఁకని విన్నవింప ♦ భువనేశ్వరుఁడున్.

—* శివుఁడు ప్రమథ దేవబలంబులతో వివాహమున కరుగుట *—

శా. నానావాద్యములెల్ల మ్రోయఁగ మహో♦నందంబుతో నప్సర
స్త్రీనృత్తంబులు గానముల్ సెలఁగ స్వ♦స్థిధ్వానముల్ సన్మునీ
శానుల్ సల్పఁగ మంచిమూరుతమునన్ ♦ జక్రాయుధాద్యుల్ జయ
ధ్వానంబుల్ పొనరింపఁగా గిరి బహి♦స్థానంబుఁ జేరెన్ సిరిన్. 198

వ. అంత నందికేశ్వరుండు శివానుమతిన్ జెంది కొందఱ గణపాలురఁ గైలాసంబు నంద యుంచి తక్కుంగల ప్రమథ భూతగణంబులనెల్లఁ బరమేశ్వరునితో హిమవన్నగంబున కుత్సవపురస్సరంబుగాఁ గదలుండని యానతి నొసంగిన నవ్వార లమితో త్సాహంబున సలంకృతులై తమ బలంబులనెల్ల మున్నిడు కొని వేఱువేఱుగ నిట్లు ప్రార్థనంబుఁ జేసిరి. 199

సీ. కోటిబలంబుఁ దో♦డ్కొని శంకుకర్ణుండు, నాలుగుకోట్ల సే♦నల విశాఖుఁ
డైదుకోటుల సైన్య ♦ మమరఁగ పాలాక్షుఁ డారుకోట్లొప్ప సం♦దారకుండు
ఎనిమిదికోట్ల వా♦హినితోడ దుందుభుఁ, డఱువై యూవేశనుఁ ♦ డఱువై వికృతుఁ
డఱువై విష్టంభకుం♦డట్టులే చంద్రతా, పనుఁడింక మేటియౌ♦పారిజాతుఁ

గీ. డెలమిఁ దొమ్మిదికోట్ల వా♦హినులతోడఁ
గేకరాఖ్యుండు పదికోట్ల ♦ మూఁకతోడఁ
గుండపర్వతకులు పది ♦ రెండుకోట్ల
బలఁగములతోడ నడిచిరి ♦ చలువమలకు 200

గీ. అగ్నిముఖుఁడొక్క కోటితో♦నరక్తమూర్ధుఁ
డొక్క కోటిఘనావహుం♦డొక్క కోటి
నాచతుర్వక్త్రుఁ జేసుకో♦ట్లల మహాబ
లుండు దొమ్మిదికోటుల ♦ దండులుండ 201

క. కరణుం డిరువదికోటులు, నఱువదికోట్లొప్పఁగాక♦యాదోదరుఁడున్
హరువగు సైన్యంబలరఁగ, నరుదుగ నడిచిరి హిమాల♦యంబునకు వడిన్ 202

వ. మఱియు సర్వాంతకుండును సంతానకుఁడును ననుగణవర్యు లిరువురొక రొక రఱువదేసికోట్ల బలంబులతోడను గాష్ఠాంగుష్ఠుండును విరూపాక్షుండును సుకే శుండును, వృషభుండును, దాళకేతుండును, మడాస్యుండును, జంచ్వాస్యుం డును, సంవర్తకుండును, జైత్రుండును, లకులీశుండును. లోకాంతకుండును, దైత్యాంతకుండును, భృంగిరిటుండును, నశనియు, భానుకుండును నొక్కరొక రఱువది నాలుగుకోట్ల బలఁగంబులతోడను మధుపింగుండును, గోకిలుండును, నీలుండును, బూర్ణభద్రుండును ననువీరపురుషులు ప్రత్యేకంబు తొంబదికోట్ల దండుతోడను సన్నాహుండును, గుముదుండును, నమోఘుండును, గోకిలస్వ నుండును, గందుకుండును, గుండలుండును, సుమంత్రుండును, మహాకేశుండును గాలుండును, గాలకుండును, మహాకాలుండును, నగ్నికుండును, ననుగణనాథులు వేఱువేఱుగా నూఱుకోట్ల యసీకినులతోడ నుత్సవంబొప్ప మహేశ్వర వివా హార్థంబై కదలినడిచిరి. ఇంక భూతకోటి శతంబులతోడను బ్రమథకోటి సహ స్రంబులతోడను జతుష్షష్టికోటి రోమజాతకదంబములతోడను శ్రీ వీరభద్రుం డును, క్షేత్రపాలుండును, భైరవుండును. మహేశ్వరప్రతినిధి యగు నంది కేశ్వరుండును నిఖలసేనానియగు చండీశ్వరుండును బ్రమోదంబుతో వారు వంబులెక్కి దత్తావధానులై ముందఱ నడిచిరందు

ఉ. అందఱు చంద్రఖండధరు ♦ లందఱు నీలగళంబుగల్లువా
రందఱు భూతిపుండ్రధరు ♦ లందఱు నందిపతాకలొప్పువా
రందఱు నక్షహారధరు ♦ లందఱు రత్నవిభూషలొప్పువా
లందఱునున్ త్రిశూలధరు ♦ లమ్మృతరూపులు శర్వసన్నిభుల్. 204

క. కొందఱు పృథివీచారులు, గొందఱు పాతాళచరులు ♦ గొందఱు ఖచరుల్
గొందఱు నాకచరులు మఱి, కొందఱు వివిధప్రదేశ♦ఖలులు సిద్ధుల్. 205

వ. ఇట్లసంఖ్యాతరుద్రచయంబు జయసంవాదంబులతో ననేకడమరుకశంఖఝంటా భేరీ దుందుభి పటహనిస్సాణ వేణువీణా మృదంగాది వాద్యశ్రేణులతోఁ బరమేశ్వర కల్యాణంబునకై ప్రయాణంబు సేయుడు వారలతోడ. 206

సీ. తప్తకాంచననిర్మి♦తంబైన పూర్ణకుంభప్పు నుత్తమాం♦గంబుతోడ
పరజనంబులకెల్ల ♦ భయము బిట్టొసఁగు ఘనంబైన ప్రేతాస♦నంబుతోడ
సర్వాంగములయందుఁ ♦ జాలఁగ వెఱపించు, సర్వాభరణముల ♦ సొరుతోడ
వికటనృత్తములతో ♦ వింతవేషకసేయు, తతపరిచారికా♦తతులతోడ

గీ. మురియుచుండిన వికృతంపు ♦ మొకముతోడఁ
దామరసములఁబోలు నే♦త్రములతోడ
శాకినీఢాకినీభూత ♦ సమితి గొలువ
భవుని చెలియలై ♦ చండిక బయలుదేఁచె. 207

క. సుమనస్సముదయ మఖిల, ప్రమథగణం బగ్రియం దు ♦ రవళి దనర్పన్
దమ తమ వారువములతో, సుమాళిమమరంగ వెడలె ♦ సాంఁపెసలారన్.

వ. అందు.

మ. దివిషత్సంఘము గొల్వఁ దార్క్ష్యనిపయిన్ ♦ దేజంబుమీఱఁ రమా
ధవుఁ డారోహణచేసి చామరము లు♦ద్యచ్ఛ్రీతమున్ శార్ఙ్గద
ప్రవరుల్ వేఱుకతోడనేయఁ బగవా♦రంబెల్ల నల్దిక్కు లు
త్సవమొప్పన్ దనుఁడాసి రాఁదరలెఁ జే♦తం బెంతో ప్రీతిన్ గొనన్. 209

చ. నలువయు నంచవారువము♦నక్ మురువొప్పఁగ నెక్కి దివ్యమౌ
నులు సనకాదినందనులు♦నున్ దనువుల్ ధరియించిసట్టి ప్రభా
బలుకులు శాస్త్రములు చెలఁగి♦బాసుగఁదన్ గొలువన్ గరంబుపెం
పలరఁ మహేశసేవనభ♦రాలసుఁడై గడలెన్ రయంబునన్ 210

క. ఏ సవుఁడై రాతతమున్, వాసి యలరఁ నెక్కి యాత్మ♦వర్మముతోడన్
భాసురగతి వెడలెను దన, తోసకలాగురులు చెలువ♦తోరాణింపన్ 211

వ. అనంతరము సర్వఋషులును నాదిత్యాదిసవగ్రహంబులును దేవమునియగు నారదుండును, వైణికశిరోమణియగు తుంబురుండును, గాయకులగు హూహూహూహూలును, నాశ్వమేయద్వయంబును విశ్వావసస్వాది గంధర్వ వర్యులును, గిన్నరులును, గింపురుషులును, జారణులును, విద్యాధరులును యక్షులును, వాసుకిప్రముఖులగు భోగిరాజ వతంసులును, భూతభేతాళనాథులును, బ్రాహ్మ్యాదిసప్త మాతృకలును, అదితిదేవహూతి మొదలగు దేవమాతృకలును, దితిమొదలగు రక్షోమాతలును, సురసాదికలగు నాగమాతలును, శతరూపయు, గాయత్రియు, సావిత్రియు, సరస్వతియు, నిందిరయుఁ జందురు మందయాన లిరువదేడుగురును బౌలోమి మున్నగు దేవపత్నులును నారంజోతి మున్నగు మునిపత్నులును, రుద్రపత్నులును, దేవకన్యకలు, నాగకన్యకలు,

మునికన్యకలు, రుద్రకన్యకలు, ఘృతాచి మున్నగు నచ్చటి మచ్చెకంటులెల్ల రును దివ్యాంబరగంధమాల్యాభరణంబులం దొడికట్టివూసి కైసేసి సిగలం జుట్టిన హరిచందనకుసుమదామసౌరభంబులయుఁ గస్తూరీసమ్మిళితమలయజ గంధసారచర్చాపరిమళంబులయు ఘుససారిపీటీచర్వణామోదంబులయుఁ బరం పర లనేకయోజనప్రదేశంబులాక్రమింపఁ బుష్కలంబులెక్కి గదలిరంత. 213

కీ. వేదములచేత బహుమాని • వితతిచేత, ధర్మదేవత యని యెద్ది • తనరు నద్ది
అతులశుద్ధస్ఫటికనిభం • బైనిశాంత, సుందరంబగు గోపాజ • మూడమప్పుడు.

కీ. చేరి నలిచిన ద్విజరాడ • శేఖరుండు, భూరి మోదముతో నెక్కి • పుణ్యసతుల
హారతులనొంది దివ్యగ • ణాళిగొలువఁ, బెల్లుగా నేమంబు గొండకుఁ • బోవ్నిదరలె.

— * శివుఁడు నారదుని హిమగిరి కనుపుట *—

క. చని హిమవద్గిరి డగ్గఱి, పనిజాటుం డంత శివుని • పసుపున సుమనో
జనముల నారసి నారద, మునివరు నంపెను దుహార • భూధరుకడకున్. 215

క. అతఁడు నలిమలకొలతయుఁ, బ్రీతిన్ జని దేవశిల్పి • విరచితమును వి
ద్యోతితబహుతరచిత్ర, ప్రాతముఁ గల్యాణమంట • పముఁ గాంచి యటన్.

కీ. మంటపంబెల్లఁగని యంద • మర్చినట్టి, కృత్రిమ నలింపమూర్తులఁ • గ్రమ్మతిమ్మి
వరులఁగృత్రిమమూర్తియై • వఱలుతన్నుఁ, బోల్చిపరికించి చమ్మెర • పోయియవ్వుకు.

— * నారదుఁడు వివాహమంటపమును జూచి భ్రమఁజెందుట *—

వ. మఱియు నవరత్నఖచితానేకహాటకుంభకుంభసంభృతంబును, గనునీయూనేక మౌక్తికస్తబకజాంబూనదాంచలాంచితవిచిత్రపట్టజాలికార్థతిరస్కరిణీపురస్కృ తబహుద్వారపరిశోభితంబును, గాలాగరుగంధసారఘననారకస్తూరికాసమధిక ధూపనిరవధికపరిమళపరంపరాసురభిళప్రదేశంబును, స్వస్తికరాస్తోకసుస్థ ప్రశస్తవస్తువిస్తారపరిపూర్ణకోష్ఠాగారసంవేష్టితంబును, భోగవతీపురంబువోలె బహుఫణిహారమణిదీపమాలికావిభ్రాజితంబును, నాదిత్యమండలంబువోలె తేజ గ్దధగితాంచచ్ఛాయావిరాజమానత్రయీమూర్తిసాన్నిధ్యసంశోభితంబును, వైకుంఠ నిలయంబువోలె పురుషోత్తమలక్ష్మీసమధిష్ఠితంబైనను విషధరేశ్వరాసధిష్ఠితం బును, సత్యలోకంబువోలె జతురాస్యవాణీసరిష్కృతాస్థానీసంశోభితంబైనను, ననధిగతదివ్యజ్యేష్ఠాశ్రయంబును, ద్రిదివంబువోలె ఘనధిషణసాచివ్యాంచద్దండ ధరపాశభృన్మహాబలబృహద్బాహువుణ్యజనేశ్వరపరీవృతసహసాక్షపరిపాలితం

బైనను, చూరికృతగోత్రభేదనావాసంబును, రాజరాజాగారంబువోలె బహుమణిగణద్రవిణరమణీయదివ్యనిధానభాండాగారమండితంబైనను, నపాకృతకిన్నరకింపురుషబృందంబును బహుయోజనాయామవిశాలంబును నద్భుతంబును నపూర్వంబును నగు పాణిగ్రహణమంటపంబును దదీయాంతరాళద్యోతమానంబగు నగ్నిప్రతిష్ఠావేదికను గనుఁగొని యమ్మణిమంటపశిల్పకలాకౌశలంబున కెక్కుడక్కుజంబొంది యొక్కింతసేపు విశ్రాంతుఁడై వచ్చినకార్యంబు మఱచి విన్నఁదనంబునఁ దెన్నుఁదప్పి చెదరి బెదరి యదరి పదరి తిరిగితిరిగి యరిగిసురిఁగి యొయ్యారిగి వలంకులఁదొలఁగి మలఁగి కలంగి యలంగి వేసరియోసరిలి యెట్టకేలకు గట్టిమదిన్ జేసి తెప్పరిల్లి యప్పుడప్పర్వతరాజవర్యున్ జేరఁబోయి బెదరుచు నాతని కిట్లనియె. 218

ఉ, పర్వతరాజవర్య! విను ♦ భర్గుఁడు పార్వతిఁ బెండ్లియాడఁగా
సర్వసుపర్వవర్యులను ♦ సన్మునులన్ గణసిద్ధసాధ్యగం
ధర్వుల నెల్లఁ దోడ్కొని ము♦దంబున నీకుధరంబుఁ డగ్గఁజెన్
హార్వ్యగ నీవిధానము రి♦యంబునఁ దెల్పు మకృత్రిమంబుగన్. 219

వ. అనిన హిమవంతుం డిట్లనియె.

ఉ. నారద! శిల్పికల్పితక♦సన్మణిమంటపదర్శనంబునన్
ధీరతయెల్లఁ గోలుపడి ♦ తీపరమొందెద వేల యింకు ర
మ్మా! రుచిరాన్నపానముల ♦ మేలుగనొంది యనుగ్రహించి నా
కూరిమిపుత్రులన్ గొనియు ♦ గోపతివాహనుఁ జేరఁ జెచ్చెరన్. 220

క. కొనితెమ్మి నాదు పురమున, కని హిమవంతుండు మౌని ♦ కథ్వర్ష్మితభో
జనమిడి పైనాకాదులఁ, దనతనయులఁ బంపె మౌని♦తల్లజు వెంటన్. 221

— * నారదుఁడు హిమవత్పుత్రులతో శివునియొద్దకు వచ్చుట —

గీ. అంత నట మాధవుఁడు మొదఁ♦లైన సురలు
దేవమునిరాక దడియుటఁ ♦ దెలిసి చిత్త
మందుఁ దత్తరమొందుచు♦న్నంత నతఁడు
శైలపుత్రులతో వచ్చి ♦ సంభ్రమమున. 22

క. శివునకు జోహారుచేసి నిలువఁగ శేషముఖనిలింపు♦లు మునితెఱఁగు శై
లవరు పమారులనఁగని, లవముదలఁకి యనిరి మునిల♦మామునితోడన్.

ఉ. ఏమి ముసీంద్ర! నీవిటుల ♦ నెంతయు విభ్రమ మొందినట్లుగా
మామదులందుఁదోఁచె గిరి♦మండనుఁ డెవ్విధినుండెఁ దత్సుత
గ్రామణు లేలవచ్చి రిటుఁ ♦ గాళిక నీశునకీయఁబూనెనో
నేమముమాని వేఱు మది♦నిన్ గొనియుండెనో తెల్పు మన్నియున్. 224

కీ. అనిన విని మౌని త్వష్టృమా♦యావిమోహి
తాత్ముఁడై విధి విష్ణుల ♦ నమరవిభుని
నేకతమ్మునఁ జేర్చి తా ♦ నిట్టులనియె
బెదరుఁ జెందిన వడువున ♦ బిరుదు దక్కి. 225

చ. వినుఁడు విధాత! మాధవ! త్రి♦విష్టపనాయక! త్వష్ట మేటికు
టిను దలపెట్టి శీతశుధ♦రమ్మునఁ గట్టెఁ వివాహమందిరం
బును నదియెల్లవారలకు ♦ మోహముపుట్టఁగఁ జేయు నట్టిదా
నిని మునుముందు నేను గని ♦ నివ్వెఱఁ జెందితి నేమి సెప్పుదున్. 226

వ. మహేంద్రుని బరికించి మఱియు నిట్లనియె.

క. నగభేది! నీవు త్వష్టకు, వగనిడితివి తొల్లి యతఁడు♦వదలక యిపుడా
పగఁదీర్చఁదొడఁగి యివ్విధ, ముగ నొనరించినట్లు లెంచఁ♦బోలుదృఢముగాన్.

వ. మఱియు నమ్మంటపంబందు

క. కృతిమహిరణ్యగర్భునిఁ, గృతిమనాళీకసయును ♦ గృతిమశకున్
గృతిమనిర్జరవహ్యులఁ, గృతిమనారమని పిలిచె ♦ గీర్వాణపతీ! 228

వ. వానిఁ గని గొని నే మిగుల బ్రమ్మనవోయి నవ్వెఱఁ జెందితి ననుఁడు మహేం
ద్రుఁడు దడబడిపడి చనుఁదెరువున కిట్లనియె 229

ఉ. నిక్కము త్వష్ట నాకు గడపు ♦ నీరజగోత్రుఁడ! యీనవీనసౌధం
బెక్కఁడణికి మనఁగఁదరి ♦ మెందులకేనును నేమి సేతు నిం
కెక్కడిపాణములో హిమగి♦రీంద్రుఁడుఁ గూడ సరాతివర్గమం
దొక్కఁడు తొక్కులనే మును ర♦యోద్ధతిఁ బొందెనె యెల్లగట్లకున్. 230

క. అని కలహోశనుకతమున, వసరుచుఁ గడుపడలుచున్న ♦ వాసవుఁగని య
వ్వనరుహనేత్రుండలనగ, వొనరఁగ నిట్లనియె బ్రహ్మ♦నందనుఁ జేగన్. 231

చ. వెఱవకు దేవరాజ! ధృతి ♦ నిసరపోనఁగ నెవ్వఁడేని నిన్
బోఁగొనునంచు నెంచకు ప్రభుం డఖిలేశ్వరుఁ డింకు నేరికే

కొఱంత పొసంగనీయఁ డిఁకఁ ♦ గుందక ముందటి కార్యమెంచు మీ
చిఱుతతలం పెవండయినఁ ♦ జెందినవాఁ డదిగాంచు రూఢిగన్. 232

క. అని నారదమౌనియునున్, జనార్దనుఁడు దివిజరాజు ♦ చాలవఱకు ని
ట్లనుమానముతో గుజగుజ,లను గల్పుడు సరసి శశిల♦లామునఁ డనియెన్. 233

ఉ. చాలఁగ యోజనన్‌గొని వి♦చారము సల్పుచునుంటి నేను దం
భోళిధరా! హరీ! యిఁకను ♦ బొల్పుగఁ దెల్పుఁడు నారదర్షి! నీ
కేల విలంబమయ్యెఁ గుధ♦రేశ్వరుఁ డింతకు నాకు రూఢిగా
బాలికనీయ నొప్పికొనెనా? యది గాదని త్రోసిపుచ్చెనా? 234

క. కొంకక నుడువుము లవమా,తంకముఁగొన కచటి కార్య♦మశ యెట్టిదియో?
పొంకముగ నీవు గనిన క,ళంకేమియొ తెలుపు మునిల♦లామా! వేగన్.

క. అనవుడు నారదుఁ డిట్లని,యెను వినయమ్ముమెఱయ జగద♦ధీశ్వర! యేత
ప్పునులేదు గట్లదొరకొడ, ననురాగముతోడ నీకు ♦ నర్పించు సుతన్.

కీ. విఘ్నభయమేమిలేదు మీ ♦ పెండ్లి కిపుడు
మిమ్ముఁ దోడ్కొనిపోవఁ బే♦రిమించి యుంచు
కొండదొర పంపెఁ దనమేల్మి♦కొడుకులను మ
హేశ! వీరలిచే వచ్చి ♦ రెలమిఁగనుము. 237

క. ఇఁక సురలకు భ్రమసేయఁగ, నొకమాయఁగడంగి మేల♦మొప్పగఁ శమనాం
తక! యొకమంటప మమరించె, రక్షనుగు నద్దానిఁగాంచి♦భ్రమసి తక్షసితిన్. 238

చ. అని మహేశు డుల్లమున ♦ హర్షమునొంది యుపేంద్రముఖ్యులన్
గని యిటుపల్కె భూధరుఁడు ♦ కన్యక నీయుట కిష్టమొందఁ ది
క్కనయవిగూర్చి నేను బరి♦కింపను మాయలతోడుతన్ బ్రయో
జనమది లేదు నాకిఁకను ♦ సత్వరమేగుదమా హిమాద్రికిన్. 239

క. అనుకూలంబుగఁగార్యం, బనువుపడఁగ వేఱుఁదలఁపు ♦ టదినీతియె చె
ప్పని యనిమేషులతోఁ దా, నని మారవిరోధి మన్మ♦థాధీనుండై. 240

కీ. అనుఁడు విష్ణ్వాదిదేవత♦లభవుసెలవు, గొనిముదంబంది వేగిరం♦బునఁ బ్రయాణ
మొనరఁగాఁ జేసిహిమవన్న♦గోపకంఠ,తలముఁ జేరిరిదివ్యవా♦ద్యములు మ్రోయ,

—* హిమవంతుఁడు శివు నెదుర్కొనుట *—

మ. పరమేశానుఁడు సర్వదేవగణముల్ ♦ భాసిల్ల నాత్మోపకం
థరమున్ జేరుట నాలకించి హిమవ♦ద్భాగ్యజన్యుఁ డప్పాట సో
దరులన్ బుత్రుల బ్రాహ్మణోత్తములఁ దొ♦ల్గన్ వారిడాయంగఁ బం
పి రహిన్ దానును జేరఁబోయి కనియెన్ ♦ బెంపొప్ప విశ్వేశ్వరున్. 243

క. దేవమునిగణబృందమున్ ♦ చేటిచూచి
యాత్మమున ధన్యతనుగంటి ♦ ననుచు నలరె
దైవతాగ్రణులును ధరా♦ధరబలంబుఁ
జూచి మది నుల్లసిల్లిరి ♦ చోద్యమలర. 243

క. డంబొప్పఁగఁ బూర్వపరా,శాంబుధులేకముగు శేవ ♦ నమరగణబలం
బుం బర్వతబలమును రొం,డుం బిరుదమరన్ గలిసెఁ గ♦డున్ సొంపలరన్.

ఆ. ఒకరినొకరు గాంచి ♦ యురుతరానందంబు, పొంగిపొరలఁ దనివిఁ♦బొందిరపుడు
శైలరాజపరుఁడు ♦ శర్వునిఁజేరి న,మస్కరించె హితస♦మన్వితముగ. 245

సీ. దశదిక్కులకుఁ గాంతి ♦ దళ్కొత్తఁగాఁ జేయు, దివ్యప్రతీకదీ♦ధితులతోడ
కలధౌతనగ మిందుఁ ♦ గదలివచ్చిన దనాన్, జను బలీవర్దయూ♦నంబుతోడ
చూడ్కులు వెరగొంద ♦ సొగసైన సన్నని, సౌవర్ణ పట్టవ♦స్త్రములతోడ
నెల్లజగంబుల ♦ కెసకమిప్పించు భా,స్వత్తరార్ధేందు భూ♦షణముతోడ

గీ. మేటి రతనాల సొమ్ముల ♦ మిసిమితోడ
నమరసుత లేయుసితచామ♦రములతోడ
ముఱుపు చిఱునవ్వుఁ దొరయు నొ♦మ్మొగముతోడ
నమరు సర్వేశ్వరునిఁ గని ♦ రందఱుపుడు. 246

గీ. ప్రభునిదాపల వలపలఁ ♦ బ్రక్కలందు, నాత్మబలములతోడ నా♦రాయణుండు
పద్మసంభవుఁడును గను♦పట్టవారి, కంజలియొనర్చి ప్రొక్కె హి♦మాచలుండు

క. వెనుకన్ ముందఱ నల్లే, మొనగొనియున్నట్టి దేవ♦మునిగణవరులన్
గని యుబ్బి ప్రొక్కలిడి వం,దనపూర్వక మిటుల శివునిఁ ♦ దాఁ బ్రార్థించెన్.

—* హిమవంతుఁడు శివునిఁ బ్రార్థించుట *—

మ. సకలాజాండము లేలునట్టి దొర వీ ♦ సర్వామరశ్రేణితో
నొకఁడో కొండలకాఁపువీటి కిటులన్ ♦ గొప్పొప్ప విచ్చేసి వా

నిఖమూరిక దయఁ బెండ్లియాడఁ దలఁపన్ విశ్వైకచిత్రంబు తా
వకకారుణ్యమయాత్మ మారయ వశం బా సర్వలోకేశ్వరా! 249

క. నిండారునట్టి దయతో, దండిగ మము నేలికొనఁగఁ దలకొంటివి మా
కొండనఁగ నేల? యొకటే, దండంబిదె తప్పులెల్ల దవ్వులఁద్రోయన్ 250

గీ. అని యిటుల భక్తితోడ దైన్యముగఁ బ్రార్థ
నము నొనర్చి శివాజ్ఞ సంధనులనంద
యునిచి హిమవన్నగాధిపుఁ డొక్కరుండు
నగరికేతెంచి ముందఱ నయముమీఱ. 251

—* శివుఁడు జూడఁగోరి మేనక నారదునిఁ బిలుపించికొనుట *—

గీ. స్నానదానంబులను సల్పి సత్వరముగ,
శివునెదురొక్కని వరబూజ నేయుపొంచె
మేనకకుఁ దెల్పనన్నాతి మిన్నయపుడు
నారదుఁడు బిల్వనంపె ఘనత దలిర్ప. 252

వ. అంత నారదుండు శివానుమతిన్ జెంది మేనకాంతఃపురంబునకున్ జనుడు
నమ్మేనక యన్మునివరునకు ప్రొక్కి యిట్లనియె. 253

గీ. ఈశ్వరుని దివ్యరూపంబు నీక్షసేయఁ, గడఁగియున్నట్టిదానను ఘనమునీంద్ర!
ఎంతయుజ్జ్వలరూపమో యిగురుఁబోఁడి, కాశితపమొంది యద్దాని గారవించె

క. అని యజ్ఞానంబున శివుఁ, గనఁగోరి గిరీంద్రదేవి గ్రక్కున ముని తో
డను జంద్రశాలపైకిన్, జని యటఁ గూర్చుండెఁగడిఁది సంబరమొప్పన్ 255

—* శివుఁడు బలంబుల వేయువేలుగా వగయుకుఁ బంపుట *—

వ. శివుఁడును మేనకాభిప్రాయం బెఱింగి యమ్మదవతి యహంకారంబునకు గినిసి
యాపె కజ్ఞానం బినుమడింపఁజేసి హరి విరించుల కిట్లనియె. 256

క. మీ మీ సేనలు గొలువఁగ, నేమముతో నొక్కరొకరు నేర్పున గిరిసు
తామునిపురమున కరుగుం డామీఁదట నేను వత్తు నభిమతమొప్పన్. 257

ఆ. అనిన హరివిరించులభవు నభిప్రాయ, మెఱిఁగి సైన్యమెల్ల నొఱపుమీఱ
వేఱువేఱదీర్చి వేగంబె సురలతో, సాగుఁడంచు నంత నన్నసేయ. 258

—* చంద్రశాలయందు మేనకకు నారదుఁడు దివ్యులనెల్ల నెఱింగించుట *—

క. ముందుగ గంధర్వులు సొగ, సుందర మలరార వీలువ♦సొమ్ములు దుస్తుల్
పొందుగఁదాల్చి వెడలిరి ప, సందుగ నచ్చరలు దమదు♦జతతో నడువన్.

క. వారువము లెక్క పరిపరి, తీయల వాద్యముల మ్రోఁత ♦ దిశ లలముకొనం
గా రహిఁగూర్పుచు జెండాల్, చేరంబిలవచ్చిరెంతొ ♦ సింగారముగాన్. 260

గీ. వారికందఱికొండయఁడై ♦ వైభవముగ, వచ్చువిశ్వావసునిఁగాంచి ♦ పర్వతేంద్రు
రాణి సంబరమునమునిఁ♦రాజఁజూచి, యితఁడెకదశంకరుఁడుపచి♦యింపుమనుడు

క. శంకరునిఁగూర్చి పాడెడు, కింకరు లీత వీరు వినుము ♦ గిరిరాజసతీ!
శంకరుఁడేతన్మాత్రుఁడె, సంకటహరుఁ డెందు సర్వ♦శాసకుఁ డబలా! 262

క. అనిన విని మేనగ్రమ్మఱి, గనుచుండఁగ యట్టు లేపు♦గడలుకొనఁగఁ ద
జ్జనపతియైన మణిశ్రీ, వునిఁ గని హిమవత్పురంధ్రి ♦ పొంగి యిటులనెన్.

క. ఇతఁడే నాశివుఁడనఁ గా, డితఁడని నారదుఁడు నుడువ ♦ నింతట ననలుం
డతులితవాహినితోరా, గుతుకముతో నడిగె నితఁడొ♦కో! శివుఁడనుచున్.

క. కాఁడని మునియన నాలో, వేఁకువతో ధర్మరాజు ♦ విచ్చేయుడు నా
జూడఁగని మేనయనె ముని. చూడు మితండేమొ శివుఁడు ♦ నొలధరుఁడిటన్.

క. నావుడు కాఁడన నైరృతుఁ, డావెంట బలంబుతోడ ♦ నరుదేరఁగ నా
పూవుంబోఁడి యడిగె నితఁడా? వచియింపుమని యాతఁ♦డనె కాఁడనుచున్.

మత్తకోకిల. అంతలో వరుణుండు రత్నమ♦యాప్రభూషలు గ్రాలఁగా
సంతసం బిగురొత్తరా గని ♦ శైలపత్నియు మెచ్చుతో
మంతనంబున నీతఁడైనఁ గు♦మారి ధన్యయె యంచుఁ బ
ల్వింతదోఁపఁగ మానితో ననె ♦ విశ్వభర్త యితండెకా! 267

తరల. అనుఁడు కాఁడన నంతలోన చు♦హాబలుండు బలంబులన్
గొని హుటాహుటి రా గనుంగొని ♦ కూర్మితో గిరికాంత దా
గనుము మాని యితండొ శివుఁడనఁ ♦ గాఁడనంగ లతాంగియున్
ఘనుఁడిఁకెట్టిఁడొ నాదు పుత్రికిఁ ♦ గాంతుఁడంచెద నెంచుచున్. 268

క. జక్కులదొర కొమరునితో, నక్కజమగు సేనతోడ ♦ నరుదేరఁగఁ బె
న్మిక్కువ నలకూబరునిన్, గ్రక్కునఁగని మురిసి యితఁడె♦గద శివుఁడనినన్.

ఉ. కోడని మానిచెప్ప సుర కాండముతోడ మహేంద్రుఁడత్తతిన్
బోడిమిదోఁపఁగా నడువ భూధరరాట్సతి గాంచి పొంగుచున్
వీఁడెగదా శివుండనుడు వృత్రహరుం డితఁడంచు నారదుం
డాడ నఁకెవ్వఁడో శివుఁడటంచు మదిన్ దలపోసె మేనయున్. 270

పంచచామరము: ఇటుల్ తలంచుచుండ నోష ధీశుఁడెంతో నీటుగా
దటాలునన్ బలంబుతోడఁ దారసింపఁగట్టరా
మిటారి సంబరం బెసంగ మిన్నుముట్టి యిట్టులన్
జటాలుఁగాంచి యీవలంతి శర్వుఁడేమొ కన్మనెన్ 2 1

ఆ. చందురుండితండు శర్వుండుగాఁడని, పల్కఁ దపసియంత భాస్కరుండు
కనులఁగప్పి వేయు ఖరమరీచిసహస్ర, మడరి వెలుఁగరా భయంబునొంది. 272

ఆ. ఇతఁడె యితఁడెచూడు మీశ్వరుండనమేన, మానిశివుఁడుగాఁడు భానుఁడనుడు
బ్రహ్మబుషులు మునులు పరిభవంబుగఁగొల్వ, నాహిరణ్యగర్భుఁడరుగుదెంచె

వ. కనుంగొని మేనకయును దాపసనాయకునితో.

వనమయూరవృత్తము: దేవముని చూడుమిఁక దేతియిటునింపొ
పావనకలామయుని బ్రహ్మమునిగేయున్
బూవిలుతుఁగెల్చిన విభుండొకొయనన్ రా
జీవభవుఁ డీతఁడని చెప్పె మునియంతన్ 274

సీ. కోటికందర్పుల కొమరారు సొగసుద్రో, యఁగఁజాలు మేల్మిసోయగముతోడ
శంఖచక్రగదాది సాధనంబులనొంది, తనరారు నాల్గు హస్తములతోడ
కట్టిన మేల్మి బంగారుపుట్టంబుల, దట్టంబులౌ తళతళ్ళతోడ
నురమందు రవికాంతి నొప్పారుచున్న ది,వ్యంబైన యల కౌస్తుభంబుతోడ

గీ. డంబుమీఱిన మణిమకుటంబుతోడఁ, గడుమనోహరమైన ముఖంబుతోడ
దయను వెదజల్లు వనజనేత్రములతోడ, విష్ణుదేవుఁడు వచ్చేసె వేల్పులలర.

క. కనుఁగొని మేనక పెనుముద, మున నఱలే దితఁడెశివుఁడు మునినాయక! క
న్మనుఁడు నతఁడితఁడు కేశవు, డనఘుఁడు శివుఁ డింతకన్న నధికుండుచెలీ!

ఉ. ఆతనికన్న మిన్నొకఁడ డైనను లేఁడిఁక నాతఁడే జగ
ద్ధ్వాతములేలువాఁ డఖిల పాలకపాలకుఁడిద్ధ వైభవుం

డాతతదేవతాసముద ♦ యార్తిహరుండు హరుండు ధాత్రిలో
నాతనిఁజెప్ప గిప్పఁదర ♦ పూనొకొ! నల్వకునేని మానినీ! 277

గీ. అనిన వలిమలదొరసాని♦యాత్మమందుఁ
దనదుసుతఁగూర్చి యేకొఱంత♦తయును లేని
మంచి శ్రీమంతురాలని ♦ యెంచి తనకు
సవతు లేదని తలఁచె ము♦జ్జగములందు. 278

వ. వెండియు నంతరంగంబున.

ఉ. ధన్యుఁడిఁకన్ గిరీశ్వరుఁడు ♦ ధన్యను నేను నిజాన్వయంబునున్
ధన్యతరంబువైభవము ♦ ధన్యతమంబిఁక నిట్లనన్యసా
మాన్యవిభూతిలన్ దగు న♦మర్త్యులు భృత్యతఁగొల్చురాజమా
ర్తన్యుఁడు నాదు పుత్రికను ♦ దారనుగాఁగొనుటన్ జగంబునన్. 279

గీ. వేడ్కతోఁ మేన యిట్లు భా♦వింపుచుండ, సర్వజగదేకనాథుండు ♦ సత్వరముగ
నగసతీగర్వనిర్వాప♦ణప్రమేయుఁ, డగుచు వెలువడెఁ నిజగణం♦బలరికొలువ.

—* పరమఁడు మేనకకు శివునిఁ జూపుట *—

క. పొడగాంచి మహానయనె న,ల్లముగో! గోరాజకేతుఁ ♦ డబ్జకిరీటుం
డొడఁకువతోఁ బలుసిలుగుల,వడెఁ నెవ్వనిఁ గోరి కాళి ♦ పర్వతజేసీ! 281

వ. అనఁ జంతతోఁ సమ్మహాదేవగణంబులనేకవిధాకారములతోడ వెలువడిరందుఁ
గొందఱుగూపధరంబులగు వాత్యసమూహంబులనొప్పి రిఁకను గొందఱుపతా
కామర్మరిధ్వానులును మరికొందరునక్రతుండులును గొందరునక్రతుండులును
గొందరునక్రతుండులును గొందరుశక్రతుండులును గొందరుకురూపులును గొం
దరుసురూపులును గొందరుకరాళులును గొందఱరాళులును గొందరుగోముఖు
లును గొందరుహరికేశులును గొందరుముద్గరహస్తులును గొందరుధనుశ్శరహస్తు
లును గొందరుపరశుహస్తులును గొందఱసిహస్తులును గొందరుశక్తిహస్తులును
గొందరుగదాహస్తులును గొందరుముసలహస్తులును గొందరుహలహస్తులును
గొందరుశూలహస్తులును గొందరుభిండివాలహస్తులును గొందరుచక్రహస్తులును
గొందరుక్రకచహస్తులును గొందరువేత్రహస్తులును గొందరులవిత్రహస్తులును
గొందరువిరుద్ధవాహనులు గొందఱనిరుద్ధవాహనులునుఁ గొందరుశంఖవాదులును
గొందరుగోముఖవాదులును గొందరుఝంటావాదులును గొందరుడమరువాదు

లును గొందరువీణావాదులును గొందరువేణువాదులును గొందరుభేరీవాదులును గొందఱుల్లరీవాదులును గొందరుమృదంగవాదులును గొందఱుఘటవాదులును గొందఱుకాహళవాదులును గొందరుముఖవాదులును గొందఱుఛత్రధరులును గొందరుచామరధరులును గొందరుయష్టికులును గొందరునైష్ఠికులును గొందరు సుముఖులును గొందరువిముఖులును గొందరుచతుర్ముఖులును గొందరుబహుముఖులును గొందఱుకరులును గొందరసుకరులును గొందరుచతుష్కరులును గొందరుబహుకరులును గొందరుత్రినేత్రులును గొందరుబహునేత్రులును గొందఱుకర్ణులును గొందరుఖహుకర్ణులును గొందరులంబకర్ణులును గొందరుగజకర్ణులును గొందరుగజముఖులును గొందఱుజముఖులును గొందరు భుక్షముఖులును గొందరుహర్యక్షముఖులును గొందరుస్మగాలముఖులును గొందరుశార్దూలముఖులును గొందరుశరభముఖులును గొందరుఋషభముఖులును గొందరుతురంగముఖులును గొందరుకురంగముఖులును గొందరుశుకముఖులును గొందరుపిక ముఖులును గొందరుబకముఖులును, గొందరువృకముఖులును, గొందఱేకపాదులును, గొందరుద్విపాదులును, గొందరుబహుపాదులును, గొందరువ్యాఘ్రపాదులును, గొందఱంజనవర్ణులును, గొందరుకాంచనవర్ణులును, గొందరుధూమ్రవర్ణులును గొందరుశ్వేతవర్ణులును, గొందరులోహితవర్ణులును, గొందరునీలలోహితవర్ణులును, గొందరునానావర్ణధరులును, గొందరునానావేషధారులునునయి యసంఖ్యాత మహావీరు లద్భుతభయావహంబుగఁ గదలిరా నారదమునీంద్రుండంగులితో సవ్వారి వేఱువేఱుగఁ జూపుచు మేనక కిట్లనియె.

గీ. చూడుప్రమథగణంబులఁ జూడుభూతపైశ్యములఁజూడుమిఁకవీరపైశ్యములను
జూడుమర్ధేందుభూషితఁచూడుఁబేర్మి, సర్వపర్వతమూర్ధన్యసాధ్వి! యిపుడు.

—* మేనక శివునిఁజూచి భయపడి యార్తిఁజెంచుట *—

శా. చూచెన్ మేనకయంత భీకరగణ స్తోమంబుతో భూతపై
శాచవ్యూహముతోడ వచ్చునభపున్ శార్దూలచర్మాంబరున్
శోచిష్కేశశరాశరాసనయుతున్ శూలాయుధున్ గోరథున్
రోచిర్జ్వలదగపాలహస్తు సుకపర్దున్ భస్మదిగ్ధాంగకున్ 284

ఉ. చూచినయంతనే వణఁకు చొప్పడ గాప్పునఁ గూలినట్టి యిం
పొ చిఱ్ఱురాకు తీవవలె నద్రివరాంగన నేల మూర్ఛిలన్

జూచి చెలుల్ గడుసొదగిన ♦ చొవ్వున సేవల నొప్పసల్పుడున్
లేచి గిరీంద్రపత్ని యిటు♦లే విలపింపఁదొడంగె నోజుచున్. 285

ఉ. ఎక్కడిరుద్రుఁ డీతఁ డిటు♦లెంతయుఁ జూడ్కికి ప్రేఁగొనర్చె సం
కెక్కడి దిక్కు నాతనయ ♦ కెక్కడ దాపరమయ్యె నీతఁ డిం
కెక్కడి యాస పుత్రిక యిఁ♦కెక్కడ యెక్కడిపెండ్లి యంచుఁ దా
వెక్కసమైన దుఃఖమున ♦ వేఁగుచు వీఱిఁడియై యలందిరెన్. 286

క. కోపంబునుఁ దాపం బా,టోపంబును గదురఁగాఁ గడున్ గటువొప్పఁ
బాపంబని వెనుదీయక, తాపసవరుఁ దిట్టఁదొడఁగెఁ ♦ దగవ్వుఁ దొలఁగుచున్.

—* మేనక నారదుని నిందించుట *—

క. ఓరీ! యుక్కువపుంజడ,దారీ! నీవెంతకేని దగుదువు బళిరే!
వేరంబునూనుకొని నా, గారాబుకుమారిఁ జంపఁ ♦ గడఁగితివిటులన్. 288

ఆ. చిన్ననాఁడె నీవు ♦ శివున కీ శివ నీయుఁ,డించుఁజెప్పి తప్పు♦డప్పగింతఁ
బెట్టివచ్చె గూఁతు ♦ గట్టులదోర తోడ,నే జనించె బెడఁద ♦ యెంతయేని.

క. మరల సుత కీవు రుద్రుని, మరలుకొనన్ జేయఁజాలు ♦ మంతరమిడి దు
శ్చరతపముసేయఁ బంపితి,వరే! యీవిధమైన ఫలము ♦ నమరించుటకై.

గీ. దాఁగి రిపుడెందుఁ దెల్లగ♦డ్డాల మేలి, యయ్యవారలు పెఱుకుదు♦నార్తిదఱుగ
వారి గడ్డంబులను; నెట ♦ జాతిపోయె, మాయలాడి ముసలిసాని ♦ మాటలాడి.

వ. అని కుమారిక జేరఁబిలిచి కటకటంబడి విలపించి యిట్లనియె. 292

—* మేనక పార్వతిని నిందించుట *—

చ. అకట కుమారి! నాకడుపు ♦ నాఁబడిపెట్టితి నదివంశమున్
వికలతనొందఁ జేసితివి ♦ విశ్వవిమోహకమైన నీదు పు
ట్టుకయును నందచందము లె♦ట్టో వసధిన్ బడఁద్రోసి తోసి తా
వక మవివేక మెంతటి య♦వస్థలు దాఁగొనఁ జేసె మాకిటుల్. 293

సీ. రాజహంసమునుబో♦లిఁగదోలి వాయసం,బునుఁగేలఁదాల్పఁగాఁ♦బూనుమాడ్కి
దంతావళముఁ బో♦ఁదగదిమ్మివెచి నిక్షిప్త, జంబుకంబునుజేరఁ♦జనెడుచాడ్పు
తండులాన్నముఁ బాసి♦తవిటికొల్లెనుగాల్చి, మెండుగా వేడ్క♦తోఁ మెసవుపోల్క
హైయంగవీనంబు♦నవలఁబోఁడల్లి కా, నుగునూనెఁ ద్రావన్ గ♦డంగువిధమున

గీ. బ్రహ్మవిద్యనువిడనాడి పామరోక్త, కుత్సితపుగాథలను వినఁగోరుమాది
దేవవరులనుదిగనాడి తేఁకువెడలి, రుదురఁ బెండ్లాడఁబూనఁట రుచిరగాతి!

ఉ. నిందితమయ్యె నీమనము నిందితమయ్యెను నీచరితమున్
నిందితుఁడయ్యె నారదుఁడు నిందితులైరి భవత్సఖమణుల్
నిందితనైతి నేనకట నిందితుఁడయ్యె గిరీశ్వరుండునున్
నిందితమయ్యె సర్వమును నీరజలోచన! నీకతంబునన్. 295

వ. ఇట్లు పరిపరివిధంబుల మిడుకుచుఁ బుడమిన్‌బడి మూర్ఛిలుచు లేచుచుఁ బ్రబల వ్యాకులయై యమ్మేనక హాహాకారంబులెసంగ నేడ్చుచున్నంత వివాహార్థంబై యిరుగెలంకులవచ్చిన నిఖిల్ల శైలసురమునిగణంబులును జేరవచ్చి యోదార్చుచుండ నారదుండు సాంత్వనంబున నిట్లనియె. 296

చ. అలజడిమాను శర్వుని యథార్థపురూపముఁ జూడవైతి పు
జ్జ్వలతరమద్ది మాయల నెసంగ ధరించిన రూపమిద్ది యిం
దులకయి యల్కఁబాసి పరితోషమునన్ శశిమౌళికి శివన్
దలఁపులెసంగఁగా నిడి ద్రుతమ్ముగఁ బెండ్లియొనర్పు నమ్మకో! 297

—* బ్రహ్మేంద్రాదిదేవతలు మేనకకు సమాధానము చెప్పుట *—

క. అనిన నిని మేన మునిఁగన్గొని దవ్వులకేగు మీకను గుటిల! యనుమఁ జ
య్యన సంక్రిందినముఖు లిట్లనిరద్రీశ్వరుని సతికి సతివినయమునన్ 298

గీ. మేన! విను మాచమనుఁడిని నెమ్మిన్‌శివుండు పరమసుఖదాతనీకుఁగాఁగ భవ్యతపసు
మెచ్చి వరిసెనమిచ్చి యిట్లిచ్చెవరము, లేఁపడయఁగవచ్చునేలోకనాథు.

గీ. అనుడువిని మేనచాలఁగ భగ్నటీకమూ, దోపమిడుకుచు సనియెయేఁదొడ్డమైన
నుగ్రతపసుఁడగు రుద్రునకొనఁగనాత్మ, జాతిను జనుండుమీకేమి సమ్మెయిచట

క. అనస ప్తర్షులు డగ్గతి యనిరిట్లు గిరీంద్రపత్ని! యరుఁగుము గార్యం
బనుకూల పఱుపవచ్చితి, మనఁదగునే యిట్టులరయ కనుచితవాక్కుల్.

గీ. ఆర్థియై జగదీశ్వరుం దరుగుదెంచె, నీదుగేహంబునకు మేన! యాదరమున
నాత్మజనొసంగి పాణిగ్రహణముఁజరిపి,పంపు మొండనకిపుడువై భవముదనర

క. అనినన్ మేనకయనెమీ, మనసొప్పఁగ టారిచేఁగు మారీదునుముదా
ననుగాని శివునకీయను, చనుఁడిఁక దవ్వులకు నాదుసముఖము విడుఁడీ! 303

—* హిమవంతుఁడు మేనకకు సమాధానము చెప్పుట *—

మ. అనసంతర్ గిరినాథుఁ డాత్మసతిఁ డా'యన్వచ్చి యోదార్చి యి
ట్లనియెన్ బేలవిదేల యెట్టిఘను లా'త్మాగారమున్ జేరిరో
కన కవ్వారల నెగ్గులాడఁ దగునే ' కల్యాణి! సర్వేశ్వరుం
డనఘుం డాతనిరూప మారయఁగ శ'క్యంబౌ నీకెంతయున్ 305

క. నానావిధ రూపంబులఁ,బూని జనులమోసగించు ' ముద్దేందుధరుం
డానీతి నీవెఱుంగక, మానిని! యిటువంతనొంది ' మఱుఁగుటమేలే?

ఉ. మాను వారంబు శోకమును ' మానుము లెమ్ము రయమ్మునన్ ప్రియం
బూని వివాహమున్ సలుపు ' మున్నతియొప్పఁగ మున్ను నీవునున్
నేనును గూఁతు నీశునకు ' నిక్కముగా నొసఁగంగఁజెప్పమే
ప్రాణసతీ! మదినీ దలఁపు ' పన్నుగ నావచనంబు నీయెడన్. 306

వ. అనిన విని మేనక కినుకమానక హిమాచలున కిట్లనియె.

ఉ. నావచనంబు విస్మృతిను ' నాథ! గతించినవ్రాఁతకాఁటి యే
భావినినైన వేయుమిఁకఁ ' బార్వతి నంతియెకాని పూర్వకృ
తావలెనంచు నీయఁజుమి! ' గంగనుగా సముదీర్ణ మూర్ధ్వ సం
సీ విడు మట్లొడ్డి మన ' మిందు సుధాముద్గరమ్ము నాకమ్మునన్. 307

ఆ. అల్లఁగాకి దక్ష ' యజ్ఞంబు సంహరియించు, బ్రియుఁడ పినపు ' డూహింపఁగాను
కాయ మేను చాఁ ' గాఁబడదానను, బిలిచియుమ్మ త్రిశ్ ' రుద్రుఁ దెల్లముగను.

వ. అని పలికి దుఃఖిస్తుడుస్న తల్లికిఁగాంచి యుల్లసద్ బాష్పకణ యుక్తులనియె. 309

—* పార్వతి మేనకకు సమాధానము చెప్పుట *—

ఉ. తల్లి! యిదేల నీదుమతి ' తద్దయు మాఱెను దల్లక్రియగా
నెల్లెడ ధర్మమర్మము ల'నేక మెఱింగినదాన వీవిటు-కి
ట్లుల్లగ ధర్మమున్ విడువఁ'బోలునె? శంకరుఁ డప్రమేయుఁ డీ
యెల్లసురాళి నేలెడు మ'హేశ్వరుఁ డల్పుఁడటంచు నెంచితే? 310

వ. ఇఁక నందగాఁడు గాడందువేని వినుము.

కీ. లీలచేఁ బలుతెఱఁగుల'బాలచంద్ర, ధరుఁడు గనుపట్టు నీవిటు'తత్తరంబుఁ
జెందవలదిఁక వేగనన్'శివున కిచ్చి, పెండ్లిచేసి యిలన్ బేరు'పెంపుఁ గొనుము.

క. అటుసేయకతక్కిన నే, నిటలాక్షునిఁదక్క నన్యునిన్ జేపట్టన్
స్ఫుటమిది త్రికరణపూర్వం, బిటు చెప్పితి లాఁతియొక్కఁ డించకుతల్లీ! 312

వ. ఇట్టుగాక యెట్టకేలకీవు దిట్టతనంబున రట్టడికోర్చి బెట్టిదంపుపట్టుతో నన్నుఁ
బెరవానికిఁ గట్టఁబూనిన నది యెట్టుకడముట్టు నారయుము. 313

క. పంచాననధనమగు నన్, గొంచక యొండెవఁడు పెండ్లిఁగొనఁగలడంబా!
పంచాననధనము నిలన్, వంచకమతి యొక్కనక్కఁ బడయునె యెందున్. 314

వ. అవిసవిని మేనక మిగుల విచారంబునొందిం.

గీ. కన్నకడుపొట నెక్కుడు కక్కురితిని, గాసిపడియిట్టు లలమటఁగాంచుటయ్యెఁ
గాకయొక్కరి కాన్పైన లోకులట్లు, లేనునఁ మిన్నకుండనే యెల్లఁగనుచు

ఉ. వేదుఱుగొన్న బాలయిది ♦ వేడ్కవరించెఁ గపాలినెట్టులో
కాదను ధీరు లెవ్వరును ♦ గన్నడ రెందును నేమిసేతునం
చేదయినన్ గుణంబొకటి ♦ యేనియు లేదిఁక సాటివారిలో
నాదువిభుండు నేనుఁగడు ♦ నవ్వులపాలగువార మక్కటా! 316

ఆ. మిగుల బుగులుసేయుఁదనునొడలిబ్బంగిఁ, గరముచూడ్కిఁకధిక♦ధరముఁగూర్ప
వెలయునీ త్రిశూలి♦కిల నేబెడఁగుఁజూచి, యిగురుఁబోణిఁబట్టి♦యీయవలయు

ఆ. మేన యిట్లు మేర♦మీఱి దుఃఖంబుతో, నగడుఁజెందు పొగుల♦నబ్జభవుఁడు
చేరవచ్చియిట్లు ♦ చెప్పె మేనా! విను, మేను శంభుతత్త్వ ♦ మెఱుకపఱుతు

ఉ. సర్వజగన్నిధానుఁడయి ♦ సర్వజగత్పరిపోషకుండునై
సర్వజగన్నిహంతయయి ♦ సర్వజగత్పరిపాలకుండునై
సర్వజగన్మయుండునయి ♦ సర్వమయాత్మకుఁడై లసద్భ నా
శర్వునిరూప మూహయఁగఁ♦ జాలెదవా? యిటు జాలినొందఁగన్. 319

క. మది నిట్లుదెలిసి శివునకు, ముదమున శివ నిమ్ము గోర♦మున్ విడుమిఁక బెం
పొదవఁగ ననియన పినగరఁ, బొగలుచు నగరాజసుని♦బోటి యిటులనెన్.

ఉ. ఏటికి భీత! యిట్లు తగ♦వెంచక చెప్పెను దీనిరూప మా
యేటికి ధారవోయుటకు ♦ నెంచితి పట్టులగాక దీనిచే
యేటికిఁ ద్రోయరాదె? వినుఁ ♦ మాయను రుద్రున కేను బుత్రికన్
గోరు లిలుల్వచించినను♦ గోవిదు లెంతకునైన దంటలే. 321

—* సనకాదులు మేనకకు సమాధానంబు సెప్పుట *—

శీ. అనుడు సనకాదిసిద్ధు లిట్లనిరి మేన!
పట్టుదల విడు శంభుండు ♦ పరమకృపను
నీదు కూఁతును మెచ్చి మ♦న్నించి యిట్లు
పెండ్లియాడంగ వచ్చె భా ♦ వింపు మదిని. 322

శీ. అనినవిని మేన వనదుచు ♦ ననియె నిట్లు
నుగ్రునకు నాదు కూఁతు నే ♦ నొసఁగనెపుడు
మాగొడవ యేటి కీఁక మీకు ♦ మానిపొండు
సిద్ధులార! త్రిశూ♦కపా♦సిద్ధులార! 323

ఆ. అనినయంతఁ బద్మ♦జాదిసిలింపులు, మునులు చకితులగుచు ♦ మూర్ఖురాలి
యుల్ల మెట్లు చక్క♦నొందింపనగునని, కలఁకఁజెంది వెఱఁగు♦గాంచిరంత.

—* విష్ణుమూ ర్తి మేనకను మరల శివునిఁ జూడుమనుట *—

ఉ. మాటలపొం దెఱింగిన ర♦మాపతి యంత నెఱింగి వచ్చి య
ప్పాటలగంధి కిట్లుపరు ♦ వంచుగఁ జెప్పెఁ బురంధ్రిరత్నమా!
బూటకమాడ నే నిఁకను ♦ బొల్పుగ విన్మి మదుక్తిఁ గన్మి నీ
పాటికులాంగనల్ గలరె ♦ ప్రాభవ మందును భాగ్యమందునన్ 325

చ. ఒకనుడి యాలకింపుము గు♦ణోజ్జ్వల! మానులుగాని పద్మజా
దికసురవర్గమేనియు మ♦దిన్ బగఁదాల్చి యిటుల్ నచించిరో
యకుటిలమైన ప్రేమమున ♦ నారసిచెప్పిరో యెప్పుఁగాంచుమీ
సకలమెఱింగినట్టి గుణ ♦ శాలిని పీవగరాజగేహినీ! 327

ఉ. ఐనను సుంతవిన్మి శివుఁ ♦ డద్భుతలీల సనేకరూపముల్
బూనిచరించుచుండునొక ♦ పోనడిఁ బోయెడుమార్గ మాడి.శన్
మానిని! యెట్లసూచి యను♦మానము నొందితిగో యహేశ్వరున్
మానుగఁజూపుమా ♦ మరల ♦ మానసమందుఁ బ్రమోదమేర్పడున్ 328

ఉ ఇత్తఱి నీకుచిత్తమున ♦ కెంతయు నచ్చిన నిమ్మి ప్రతిక్ర
హ త్తరయిండె నీయనుచు ♦ నన్నఁ మెనీకిఁక మానినేయుమీ
యుత్తమమైన మార్గమిది ♦ యూరక యేటికి నామలాడ భా
స్వత్తరదివ్యదీధితివి♦భాసితమూ ర్తి శివుంచు చూడుమా! 329

గీ. వామదేవుఁడు గాఁడమ్మ ♦ వామదేవుఁ
డతఁడు రుద్రుఁడు గాఁడమ్మ ♦ యతఁడు రుద్రుఁ
డాతఁ డభవుఁడుగాఁడిఁక ♦ నతఁ డభవుఁడు
దెగడకారయు నగరాజ♦దేవి! మదిని. 329

వ. మఱియు నొక్కమాట వినుము.

గీ. నిర్గుణుండయిభాసిల్లు♦నిత్యపురుషుఁ, డిట్లు లోకహితమునకై♦యెలమినవత
రించె నీతఁడెకాఁడె పు♦ట్టించెజగము, లెల్ల వేదంబులను నెల్ల♦నెఱుఁగు మబల! 330

ఉ. ఈతనిచేతనే పొడమె ♦ నీశ్వరశక్తికృపాళువీ జగ
న్నాథ యజుండు నేనిఁక న♦మర్త్యులు మర్త్యులు సర్వభూతముల్
ఖ్యాతిగ నీతఁడే భువన ♦ కాండములన్నియు నేలుఁజేడు నీ
వాతురతన్‌దొలంగి నిజ♦మారసి భద్రములొందు మమ్మకో! 331

— * మేనక మరల శివునిఁజూచుట కొప్పుకొనుట *—

ఆ. పద్మనయనుఁ డిట్లు♦పలుకఁగ విని మేన, మదియెయొకింతబెదరు ♦ మాని కుదుట
కొనఁగ నిట్టులనియె ♦ గోవింద! యిపుడేను, మరలఁజూచుదాన♦మారహరుని. 332

క. ఈమాఱైనను శివుఁ డభి, రామాకృతిఁ దనరెనేని ♦ రామనొసఁగివే
ప్రేమమున బెండ్లిచేసెద, నేమాత్రము బొంకులే ద♦హీనచరిత్రా! 333

ఆ. అట్లుగాకయున్న♦నచ్యుత! మీరెల్ల, కోటియత్నములను♦గూర్చినను మ
దీయతనయనీయ♦దిటమిది నామాట, వినుఁడు దీనికన్న ♦ వేఱులేదు. 334

క. అనుడు వనజాక్షముఖులగు, సనిమిషవరు లనుమతించి♦యభవునిచేరన్
జని రన సూతుని గని మును, లని రవ్వలికథను జెప్పు♦మనుచున్ బ్రీతిన్.

శా. నానాశైవపురాణవృత్తనిచితా♦నందోల్లసన్మానసా!
సూనాస్త్రాంతకలింగపూజనలస♦చ్ఛుభ్రాత్మనాగాంబికా
ధీనాంతఃకరణా! దిగంతవిలస♦ద్దివ్యద్యశోమండనా!
దానాగ్రేసరదన్న దానకుశలా! ♦ ధైర్యాతిహేమాచలా! 336

గద్య. ఇది శ్రీ బుధజనవిధేయ ముదిగొండ నాగవీరేశ్వరనామధేయ
ప్రణీతంబైన శివపురాణంబందలి పార్వతీఖండంబునఁ
జతుర్థాశ్వాసము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాభ్యాన్నమః

శ్రీ శివపురాణము

పార్వతీ ఖండము

పంచమాశ్వాసము

మత్త్రిపురాంతకభూ
సామీప్యవిరాజమాన శైవపుర భవా!
హ్మామరశశికోటీశసు
తా! మామకజనని! లక్ష్మీమాంబా! సుమతీ!

వ. అక్కథకుండు శౌనకాది మహామునుల కిట్లనియె.

ఉ. శ్రీవిభుఁ డంత శంకరునిఁ జేరి ప్రణామముచేసి మేనకా
దేవివిధంబుఁ జెప్పి యిఁక దేవహితంబునకై మహాత్మ! నీ
వావనజాక్షి మెచ్చునటు లారసి చక్కఁదనంప రూపమున్
శ్రీవెలయన్ ధరించి యుమఁ జేకొని పెండిలియాడు మర్మిలిన్. 2

—* విష్ణు ప్రార్థనచే శివుఁడు దివ్యసుందరరూపంబు గొనుట *—

గీ. అనుచు హరి యిట్లు లర్థింప నబ్జచూడుఁ, డమరకార్యచికీర్షతో నతిమనోజ్ఞ
మైన యుజ్జ్వలరూపంబు నంది చూడ్కి, కెలమికలిమిపొసంగఁగ నెనకమేనఁగె.

వ. అంత నమ్మహాదేవునిదివ్యరూపంబుఁ జూచి పుండరీకాక్షుండు పరవశుండై శిరఃకంపంబుచేసి మెచ్చి యమితానందంబున నారదున్ జూచి మేనక నిటకు దోడ్తెమ్మనుడు నతండు మేనక కేఁజేరఁబోయి యిట్లనియె.

గీ. రమ్మ మేన! విశాలాక్షి! ♦ రాజ చూడుఁ
జూడు కరుణామయాత్మునిఁ ♦ దొరుచిరంపు
రూపుఁ గైకొనియున్నవాఁ ♦ డేపుమీఱు
నీయవిద్యాతమం బది ♦ పాయు నిప్రకు. 5

— * మేనక శివునిఁ జూని యాసంచించుట * —

వ. అనిన విని మేనక యత్యంత కుతూహలస్వాంతయై సంతసంబునఁ బరిచారికా శతంబుతోడ వచ్చి దవుదవ్వులనుండియే మహేశ్వరునిఁ జూడఁదొడంగుడు.

సీ. కోటిమన్మథలీలఁ ♦ గొనఁజాలు చక్కఁదనంబు మేలొందు రూపంబువాఁడు
కోటిసూర్యులకాంతిఁ ♦ గొఱతఁబెట్టించు దట్టంబైన కాంతిమండలమువాఁడు
కోటిచంద్రమసుల ♦ కోమలకళల ర,మ్యంబైన నగులేమొగంబువాఁడు
కోటీంద్రవిభవంబుఁ ♦ గుదువపెట్టుకొను ది,వ్యంబైన మణిమండనంబువాఁడు

గీ. చారుకస్తూరికాగరు ♦ చందనాను
లేపనసుగంధబంధురాంగోప మెసఁగు
వాఁడు రుచిరతరామూల్య♦వస్త్ర యుగ్మ
కలితుఁడగువాఁడు శంభుండు ♦ గాంచఁబడియె. 7

ఉ. పూఁచినచంపకప్రసవ♦ముస్ పరసించెడి మేనిచాయవాఁ
డేచినతేఁట్లనిగ్గుల జ♦యించు కచప్రచయంబువాఁడు కాం
తాచతురేక్షణంబులకుఁ ♦ బావఁడమై యలరారువాఁ డపా
ర్థాచిరసంభృతో త్తమధ♦నంబగువాఁ డగుపట్టె నేనకున్. 8

సీ. గంగాయమున లింపు♦గదసి యిర్వంకలఁ, జామరంబులసేవ ♦ సల్పుచుండ
సూర్యచంద్రులు గడు♦సుందరంబగుసితి, చ్ఛత్రంబు వేడ్కతో ♦ సంతరింప
సిద్ధస్థకంబు వా♦సిన్బొంగి నుండఁగ, జెలువుగ నృత్తంబుఁ ♦ జేయుచుండ
శక్రాదికేశవుల్ ♦ సంతసం బిగురొత్త, జయనినాదంబుల ♦ సంపడింప

గీ. పరఁగ విశ్వావసుండు నా♦చ్చరలు త్రోల
భాగుగా మృదుగీతులఁ ♦ బాడుచుండ
మునులు వెనుకొని యామ్నాయ♦ములను జదువ
నలరు శంకరుఁ గాంచె శీ♦తాద్రిపత్ని. 9

క. నందియుఁ బుత్తడిబెత్తము, నంది పసందొప్ప మ్రోల ♦ నలరుచు నిలువన్
గందువఁబ్రమథు లమర భా, లేందుధరునిఁజూచె మేన♦యింపలమిగొనన్. 10

గీ. కాంచి మేనక దా విస్మ♦యించి కడుభ్ర,మించి హర్షించి మదినిభా♦వించెనిట్లు
ధన్యనాపుత్రి నేనును♦ధన్యనిఁకను, ధన్యుఁడు గిరీంద్రుఁడింతయుఁ♦దథ్యముగను.

—* మేనక తన యపచారంబున సైపుమని శివునిఁ బ్రార్థించుట *—

క. అని మును శివదూషణ చే, సినదానికి నొచ్చుకొనుచు ♦ శివునకుఁ దా జో
తఁజేసి వినయమునఁదన, యనుచితమును సైపుమంచు ♦ నంజలి చేసెన్.

గీ. శివు నెదుర్కొనివరపూజ♦సేయుపొంతఁ, దనదువిభునాజ్ఞనాత్మీయ♦ధామమునకు
మేనచనుదుశివుం డుగ♦స్నానవాద్య, ములుసెలఁగఁగ♦ రాజేహా♦సునకుఁదరలె.

—* నాగరస్త్రీలు శివునిఁ జూచుట *—

క. మేళంబులమ్రోఁతలు విని, కాళికకగు మగనిఁజూడఁ♦గా నాగరలో
నాళీకనేత్ర లెంతయు, వైళంబుగఁ బనులు వదలి ♦ వచ్చిరి తోడ్తోఁ. 14

చ. చెలువ యొకర్తు మజ్జనము ♦ సేయుచుఁ గుంతలబృందముందుఁ దా
ఫుల విలసిల్లు చూర్ణమును ♦ బొందుగఁ జేర్చినవేళ మేళముల్
సెలఁగుచుమ్రోయ శంకరుఁడు ♦ చేరఁగవచ్చినటంచు మేల్కుతూ
హలమునఁ జాలమార్గమున ♦ నబ్జకిరీటునిఁ గాంచె వేడుకన్. 15

ఉ. రామయొకర్తు పావని నుఁరమ్మనఁ జేరిచి సవ్యమిచ్చుచున్
సోమకలావతంసునిఁ గ♦నుంగొనఁ గుబ్బలి డించి నంద్రశో
లామహిఁజేరి నిర్భ్రమవి♦లాసవిశేషములొప్పఁ గన్గొనెఁ
గోమలకాంతియండనుచి ♦ గోపతిశేఖరశేఖరున్ దమిన్. 16

ఆ. పడఁతియొకర్తె చేస్తు♦పజ్జ జామరమును, జేతఁదాల్చి తనదు ♦ చెలియతోడ
వీచుచుండి శివుఁడు ♦ నిచ్చేసెననఁగనే, యుట్టిపడి వచ్చినూచె ♦ నధిపుఁబాసి.

మ. పులినశ్రోణి యొకర్తు జిల్లువలువన్ ♦ బొంకమ్మగాఁ గట్టుచున్
గులశైలేంద్రసుతామనోవిభునిఁ గ♦న్గొనెంచి యాత్రంబునన్
వలచే సీవిని వామపాణి రశనఁ ♦ వాటంబుగాఁబట్టి య
గ్గలికన్ జాలమునుండి కన్గొనియె న♦క్కందర్పదర్పాపహున్. 18

ఉ. కామినియోర్తు సాపడఁగఁ ♦ గాంతుఁడు లోఁగిటఁ గూరుచుండఁగాఁ
గామవిభంజనప్రమథ♦కాహళతూర్యము లాలకించి స్వ
స్వామికిఁమ్రొక్కి సెల్వుఁగొని ♦ చావడి బల్వడిఁ జేరిచూచెఁ గాం
తామధురాంగసుందరు సు♦ధాధరశేఖరుఁ గోర్కిలూరఁగన్. 19

చ. కలికియొకర్తు కన్నులకుఁ ♦ గాటుక దిద్దికొనంగఁబూని యి
మ్మిల నొకకంటఁ గజ్జలముఁ ♦ బొందికఁగూర్చి శివుండు వచ్చెనం
చలుకుడు నాలకించి యొక ♦ హస్తమునందు శలాకఁదాల్చి వె
గ్గలపుఁ దమిన్ గవాక్షమునఁ ♦ గామమదాపహుఁ గాంచెఁ జెచ్చెరన్. 20

క. పెదవికి లాక్షను గూర్చుచు, నదనున నొక యందకత్తె ♦ యగు జవరా ల
య్యెడ శివుఁడువచ్చెనని విని, ముదమున మొగసాలఁజేరి♦చురిసెఁగనిహారున్

ఉ. సుందరియోర్తి పాదముల ♦ సొంపెసలార నలక్తకంబు చే
తం దళుకొందురంజనముఁ ♦ దా రచియించుచు వాద్యనిస్వనం
బుం దమకంబుతోఁ విని ప్ర♦మోదముతోఁ గిటికీసఁజేరి చూ
చెం దరుణేందుశేఖరునిఁ ♦ జెన్నుగఁ జన్నులు పుల్కరింపఁగనే. 22

గీ. ఒక్కకప్పురపుఁగంధి ♦ యొడయఁడించు
విల్తుకేళికిఁ బైకొను♦వేళ శివుని
మేళములమోఁతఁ వీతెంచ ♦ మెలఁత మగనిఁ
ద్రోసికొనివచ్చి వేగ నిం♦దుధరుఁ గనియె. 23

సీ. స్తనమండలమునఁ జం♦దనములందుచునీశుఁ, జేరికిన్గొనె నొక్క♦చిగురుబోఁడి
వేనలిఁగేదంగి♦విరులఁగూర్చుచుశివు, డాసి కన్గొనెనొక్క♦భాసురాంగి
మొగమునఁగస్తూరి♦బొట్టుదీర్చుచు శర్వుఁ, గదిసికనియె నొక్క♦కలువకంటి
పుక్కిటఁగప్పురం♦పున్ విడెంబేయుచు, హరుఁజేరికనె నొక్క♦యసమ్మిన్న

గీ. కొప్పుదీర్చుకొనుచు నొక్క♦గుబ్బలాఁడి, తివిరిభాలేందుశేఖరుఁ♦జేరిచూచె
పుష్పరజమునఁ మేనిండఁ♦బూసికొనుచు, వచ్చిశంకరుఁగనెనొక్క♦ఁబాలుగంటి.

సీ. వీణెమీటుచునొక్క♦వెలఁదిఁ దోయసనం,బుననుండికాంచె శం♦భుని ముదమున
చిత్రంబుఁ వాయుచు♦సింగారియొకతె ముం. గిలిఁజేరిచూచెఁగో♦స్థులమహేశు
బంతులాడుచుమేడ♦పయినుండికాంచెగు, బ్బెతయోర్తి శివుఁదళ్కు♦బెళ్కులెసఁగఁ
గవనమల్లుచుఁజేత♦గంటంబుఁదాల్చియు, ప్పరమెక్కిశివుఁజూచెఁ♦భామయోర్తు

గీ. ఇట్లు పనులెల్ల మాని తా మిగురుఁబోణులె, ల్లఘుంటాపథంబందు హిమగిరీంద్ర
పుత్రికాహృదయేశ్వరుఁ బొంగిపొరలి, కాంచిరంతయువిస్మయాక్రాంతలగుచు

వ. మఱియొక ముందటిపీఠిలో

సీ. తననవ్వుఁబోలు నందపుమేల్మిమగరాల, శివునిపైఁ గురిసెను జెలువయొకతె
తనమోవిఁబోలు నెఱ్ఱనమించుకెంపుల, హారుపదంబులఁ గుప్పెనతివయొకతె
తన మేనిచాయఁబోలిన ఘుందనపుఁబూల, భవుమీనరాల్చెసు భామయొకతె
తనకురులనుదీటు కొనునీలముల నలి, గళుమెడఁజేర్చె సింగారియొర్తు

గీ, తనదుచూపులబోలు నిద్దంపుటాణి, ముత్యములనొక్కనుదిరాక్షి ముగ్ధచంద్ర
ధరుకిరీటంబుపైఁ జల్లెఁదలిరుఁబోఁడు, లెల్లమేడల నిట్లు రంజిల్లిరపుడు. 25

వ. వే ఱొక్కపేటయందు

క. శివమూర్తిని హృదయంబుల, నవధానముఁజోడఁ దాల్చి యబ్జాతముఖుల్
వివిధవచోరచనల నిటు, భవుఁగూర్చి ప్రశంసనములఁ బరపిరి వేడ్కన్.

—* నాగరస్త్రీలు శివునిఁ బ్రశంసించుట *—

సీ. ఈ ధన్యుఁడేకదా యీ జగంబులకెల్ల, నాదికారణమైన యనఘమూర్తి
ఈ మాన్యుఁడేకదా యీ హరిబ్రహ్మాది, నిలింప చక్రంబు నేలు తేఁడు
ఈ చతురుఁడేకదా యీ ప్రపంచములఁ బంగకృత్యముల దోఁచు దంట
ఈ కుశలుఁడేకదా యిమ్ముగా షడ్గుణైశ్వర్య సమృద్ధిఁగోరఁ బరఁగు మేటి

గీ. ఈ సరసుఁడేకదా మన హిమనగేంద్ర, బాలికాచేతమును బరిపవిధములఁ
జాలఁగాఁ బరిశీలించి మేలివరము, నొసఁగి పెండ్లాడవచ్చిన యుర్జితుండు.

వ. వెండియుం గొందఱు మెఱుంగుబోణులు మిద్దియలం గాచికొని తమకురంగటఁ
గదలిపోవుచున్న సారంగభృచ్చూడామణిం గనుంగొని పొంగుచు నిట్లనిరి.

సీ. హాలాహలముఁ ద్రావి యఖిలలోకంబులఁ, గాచిన ఘనదయాకుఁడితండె
త్రిపురదైత్యులఁగాల్చి త్రిభువనంబులనెల్లఁ, బ్రోచినమగసిరి ప్రోడయితండె
దక్షాధ్వరంబు విధ్వంసంబొనర్చి జే, జేల శిక్షించిన జెట్టి యితండె
కమలజ విష్ణుల కలనెడఁజేసి లిం, గాకారుఁడైన మహాత్ముఁడితండె

గీ. చెలిమియలరఁగ నమ్మెట్టి చెట్టుక్రింద, సనకముఖ సంయములకు సత్కరపదార్థ
బోధనంబొనరించిన బోద్ధ యితఁడె, విశ్వములనెల్లఁ బోషించువిభుఁడితండె.

ఉ. ఎంతతపంబుఁజేసిరొ గిరీంద్రుఁడు మేనకయున్ గుమారి కీ
కంతునిగెల్చినట్టి దొర ♦ కాంయ్యడుగా నొనఁగూఁడు కల్మి క
ళ్యంతికమందు నున్న మన ♦ మందఱి మొక్కులయి నోచినామొ! య
త్యంతము గన్నులొందె సుఖ ♦ మబ్బెను జన్మము ధన్యతాగతిన్. 31

క. వారే సిరిగలవారలు, వారే చెలుపుగలవారు ♦ వారే వలఁతుల్
వారే చదువరులిట నే, వారలు శంకరునిఁ గనులఁ ♦ బడయఁగలిగిరో. 32

వ. ఇంకను గొందఱు మచ్చికంటు లిచ్చమెఱయ నిచ్చొప్పున హెచ్చుగ నుచ్చరించిరి.

చ. కువలయనేత్ర కీ యుమకుఁ ♦ గోరినయట్టుల రాజశేఖరున్
సుహితభంగి వల్లభునిఁ ♦ జొప్పడఁ జేసిన దైవ మెంతయున్
స్తవమున కర్హమయ్యె నిఁక ♦ దప్పి మఱొక్కఁ తెఱుంగుచేసినన్.
కవకవ దిట్టరొక్కొ! కల ♦ కాలము భూప్రజలెల్ల గొల్లునన్. 34

క. ఇందిర హరిన్ బడసి వా, ఱిందరి పరమేష్ఠిఁబడసి ♦ సొంపొంది రెటుల్
కందర్పజయునిఁ జేకొని, యెందుసమటులె చిరసుఖంబు ♦ లుమ తమలోనన్.

గీ. అనుచు నాగరకాంగన ♦ లతిశయమునఁ, జాల కైవారములుసల్పి ♦ శర్వుపైని
ముత్తియంబుల రవలఁ గెం♦పులను బుష్ప, ములనుసేసలనున్ జల్లి ♦ మురిసిరంత.

క. భూరితరవైభవంబున, నూరేగుచు జగదధీశుఁ ♦ డురువిభవాలం
కారంబగు గిరిరాజా, గారద్వారంబుఁ దఱియఁగాఁ జనుదేఱున్. 37

—— *హిమవంతుఁడు వరపూజచేసి పెండ్లికారిని విడిసినోఁ బ్రవేశపెట్టుట *——

మ. పరివారంబులతోఁ సుమేరుముఖవి♦ భ్రాజద్గిరీంద్రాళితోఁ
పురవాసాగ్రజనుప్రకాండతతితోఁ ♦ బుత్రప్రధానాళితోఁ
సరవిన్ శర్వున కర్థిమీఱి వరపూ♦జన్ జేయఁగావచ్చిన
గ్గిరిరాజేంద్రుఁడు ద్వారభూవికి వడిన్ ♦ గీర్వాణు లుప్పొంగఁగాన్ 38

క. మేనక సువాసినీతతి, నిఖిలేశ్వరునకు శైలనిధితోఁ గుమ్మమునన్
హానీరాజనమిడ స, న్యానామోదమునఁ బవచ్చి ♦ యుతాన్యోన్యమునన్ 39

గీ. మరలఁజూచెను శివు నన♦మానతరుణ, దివ్యకోమలమోహన♦దేహుఁడుహిన
భానుశకలావతంస వి♦భ్రాజమానుఁ, గాంత సంతానసుముదామ♦శలితవభు 40

క. కనుఁగొని చూడ్కి మరల్పఁగఁ, దనవలనన్ గాకయున్న ♦ దన్వీమణి చి
త్రనిచితమూర్తివలెన్ దగి, యొనరించె నెట్టలో నివాళి♦యిత్తునకతియై 41

క. మును గాళిఁ దపంబో జె,స్పిన విధమునకన్న మిగుల ♦ బ్రియమునఁ జక్కం
దనమునఁ దనరెను శివుఁడుఁ, మనమలరఁగ నిమ్మొఁజేరె♦మానినియంతన్ 42

గీ. తోడవచ్చిన యుచితులు♦తుహినకిరణ,మౌళిఁగని సంతసించియి♦మ్మాడ్కిఁబలికి
రహహా!గిరిప్రతిష్ఠాగ్యమే♦మనఁగవచ్చు,నెంతయందంపుఁబతిలభి♦యించెఁదనకు 43

క. ఎంతైనను గంటిమె చ,క్కందనమును నీడుజోడు♦గరగరికయు హె
చ్చుందగు కల్మియుఁటులన్, బొందికగల వరు నటంచు♦భోరుమొనిరొగిన్. 44

వ. అయ్యవసరంబున

తరల. గిరివరేంద్రుఁడు ద్వారభూమి నొ♦గిన్ బురోహితయుక్తుఁడై
స్థిరమతిన్ వరపూజ సల్పెను ♦ శీతరశ్మికిరీటి క
వ్యరుసవాద్యము లెల్ల మ్రోయఁగ ♦ వారితోడ గిరీంద్ర మం
దిరముఁజేరె మహేశుఁడత్తఱి ♦ దివ్యసంఘము గొల్వఁగాన్ 45

కవిరాజ విరాజితము. } అమను నూత్నవినిర్మితమై తగి♦నట్టి వివాహపుమందిర మం
దిందుధరుండు గణావళితోడ ము♦నీంద్రతతో నమరావళిశోఁ
బొందుగ సర్వవిధిన్ దగు శ్రీపుర♦భూజితుఁడై నివసించెలలిన్
విందులు సేయుచుఁగొల్చెనికామి♦వ్రితచరిత్రుఁ డగేంద్రుఁడటన్

—* పార్వతి కులాంగనాపూజార్థమై వెడలుట *—

ఉ. అసమయంబునందుఁ దుహి♦నాచలకన్య నిజాన్వయాంబికా
వాసముఁజేరి పొల్చులతు ♦ వాద్యము లొక్కట మ్రోఁగఁగాఁజెలుల్
దాసజనంబులున్ దనరు ♦ తల్లియు విప్రసువాసినీసుతుల్
వాసిగఁజేరి రాఁబసిఁడి ♦ పల్లకినెక్కి చనెన్ ముదంబునన్. 48

గీ. అంబికాపూజనమునకై ♦ చనుగుదెంచు,నట్టి జగదంబికనుగాంచి♦యఖిలమునులు
నసమిషులు విస్మితాస్యులై ♦ హర్షభరమ్ముసనఁ బ్రశంసనములఁ బ్రవ్ప♦ననుపుపడక

సీ. అల్లనేరెమపుఁజల్ల♦చనవమ్మొఁగజాలు, కిన్నెగ్రాలు వైనిగ♦నిగలవాని
చిఱునవ్వులొలకాఁపుఁ♦జెంగురాతిలకార, మ్యంబైన ముద్దుమొ♦గంబుదాని
మందారసుమము ల♦మరిన్చి పుంచిన లలి, తంబైన కబరీభ♦రంబు దాని
నాణిముత్యంబుల♦హారముల్ రత్నహా, రంబులు దనరు వ♦క్షంబుదాని

గీ. చారుతరరత్నకంకణసంకలితక, రద్వయం బొప్పుదాని వ్రములకమ్మ
లొప్పవీఁదోయిదళ్కుల నొసఁగుదాని, శివునకగుసురతాణి జేజేలుగనరి.

క. కనుఁగొని మదిలోఁ దత్పద, వనజములకు మ్రొక్కిలొసఁగి వారనిభక్తిన్
బెనఁగొను ముదమునఁబొదలుచు, మనములఁదాపంబులెల్లమానిరి కడఁకన్.

క. జగదీశ్వరుండు నత్తఱి, జగదంబను వికసితాక్షిసారసముల ని
మ్ములఁగని విరహాజ్వరమున్, దిగనాడె మనంబులోని దిగులెల్లఁ జనన్.

గీ. అంత గాళికులాంబాసమర్చనంబు, కరము పేరిమిసల్పి సింగారమమర
వైభవం బెపుమీఱఁగ వచ్చె మరల, గిరివరేశ్వరు మంగళ గేహమునకు,

క. హిమవంతుని ప్రార్థనమునఁ, గమలాక్షముఖామరాగ్రగణ్యులు వేగన్
గొమరగు వివాహమంటప, మమితోత్సాహమునఁజేరి యందు రయమునన్.

—* దేవతలు మహేశదత్తభూషణంబులఁ బార్వతి నలంకరించుట *—

గీ. వేదమార్గానుసరణిఁ బృథ్వీధరాత్మ, జాతను మహేశదత్త విస్తారభూష
ణావళిన్ గయిసేసిరిబ్జాలయాది, కమలగంధులు నీరాజనములనిడిరి. 54

వ. ఆసమయంబున.

క. శైలేంద్రుఁడు బాఁపలకున్, జాలఁగ దానంబులిచ్చి సన్మానించెన్
మేలుగఁ బేదలకును ద్ర,వ్యాళిన్ గడుఁ బంచిపెట్టి నామోదమునన్. 55

గీ. అంతటఁ బురోధసుఁడు జ్యోతిపాగమప్ర,వీణుఁడును నగు గర్గుండువేగ శైల
పతినిఁగనిపల్కెనధిప! సాంప్రతమువడిగ,శివునిదో డ్తెమ్ముపెండ్లికి సిద్ధముగను

వ. అనినవిని యంత హిమవంతుండు సుముహూర్తంబు ప్రత్యాసన్నంబగుటారసి సంతోషితస్వాంతుండై మేర్వాదిగిరివరులను గుమారుల సగ్రజన్ములతో శివునిదోడ్తేరఁ బనుపుడు వారలనేకవాద్యపురస్సరంబుగ శివసముఖమునకుఁ జేరిబోవుడు నందలి ప్రమథ దేవమునిగణంబులాసందంబుతోఁ బాడి నెదురొక్కని గారవింపుడు నవ్వారలు శంకరునకు మ్రొక్కి కన్యాదానోచితసమయంబాసన్నంబయ్యె వేవేగ విచ్చేయుండని యర్థింపఁ బరమేశ్వరుండును హృదయంబునఁబొంగి.

గీ. మంగళ ద్రవ్యములతోడ మజ్జనంబు
సలిపి శుద్ధదుకూలముల్ జక్కఁగట్టి

తిలకమును దిద్ది వృషమెక్కి ♦ దేవమునిగ
ణములు గొలువఁగ దివ్యవాద్యములు సెలఁగ 58

—* శివుఁడు కళ్యాణమంటపమునకు వచ్చుట *—

క. శ్వేతచ్ఛత్రంబును వి,ద్యోతిత చామరయుగంబు ♦ నొప్పెడుపావల్
ప్రీతి సురవరులు పూనఁగ, గీతుల గంధర్వులలరి ♦ కీర్తనసేయన్ 59

క. రంభాప్రముఖాప్సరసలు, శుంభద్గతి నృత్తగరిమఁ ♦ జొక్కింపఁగనా
జంభారియుఁబరమేష్ఠియు, నంభోజాతుండు సగ్గి♦మందు నిలువఁగాన్ 60

గీ. అదితి మొదలగు బృందార♦కాంబ లెలమిఁ
బువ్వులన్ జల్లుచుండ శం♦భుండు పరిణ
యంపుమంటపమున్ జేర ♦ నరుగ నగవ
రులు వృషమునుండి దింపి శ♦ర్వునిఁ బ్రియముస. 61

క. కొనిచని మణిమయపీఠం,బును నెక్కఁగఁజేసి ప్రమోక్షి ♦ పొంగుచు నీరా
జనమొసఁగి తోడనచ్చిన, ఘను లందఱి కందుఁ బసిఁడి♦గద్దె లిడి రొగిన్. 62

క. హిమవంతుఁడు మేనకతో, నమితామోదమున డాసి ♦ యుభవునకుఁ బ్రణా
మముచేసి దేవమునులకుఁ, గ్రమముగ వందనముచేసి ♦ గౌరవమెసఁగన్.

గీ. కృత్యవిదుఁడో పురోధస♦త్కృతి యొసఁగ
నపుడు పుణ్యాహమునుబాడి ♦ యగకులేంద్రి
తల్లజునితోడ గన్యకా ♦ దానమునకుఁ
జెలఁగి సంకల్పమొనరింప♦జేయ నతఁడు. 64

వ. పురోహితోక్తప్రకారంబున.

క. రత్నోబంధనము జగ,ద్రక్షకునకుఁ గట్టి రెలమి ♦ రాణింపంగాఁ
జక్షుశ్శ్రోత్యుపవీతికి, వక్షంబున యజ్ఞసరము♦వైచి రయమునన్. 65

గీ. హేమకలశోదకంబును ♦ ప్రేమమీఱ
మేనకాదేవి వంచ నీ♦శానచరణ
కమలయుగమును గడిగి త♦త్కాండధార
శిరసునన్ జల్లుకొని చాల ♦ మురిసె భక్తి. 66

వ. అంత.

క. వాచస్పతియును నా గర్గాచార్యుండును మహార్ష మరయుచు ఘటికా
సూచకయంత్రముఁజక్కఁగఁ, జూచుచుఁబ్రణవంబునుఁ బుచునునుండిరొగిన్.

గీ. అఖిలలోకైకజననియగు నార్య నొక ప
సిండి పుట్టికయందుఁ గూర్చుండఁజేసి
యవనికాంతర్థియందుఁ బ్రియంబుతోడఁ
దోడుకొనివచ్చి యుంచి సంతోస మెసఁగ. 68

వ. కన్యాదానంబుఁ జేయంబూని.

మ. గిరిరా జప్డు పురోహితానుమతిఁ బ్రత్యక్ష శంకరున్ జేరి ని
ర్జరనాథాగ్రణి! తండ్రితాతలను గోత్రంబున్ దగన్ జెప్పనాఁ
దరహాసం బొనరించియున్న యభవున్ దాఁగాంచి యంచన్మతిన్
వరమూనీంద్రుఁడు నారదర్షి యిటులన్ వాక్కుచ్చి మెచ్చొప్పఁగన్. 69

—* నారదుఁడు హిమవంతునకు శివుని యనాదిత్వంబుఁ జెప్పుట *—

ఉ. ఆదికి నాదియై యలరుచున్నట్టి దెవండు? గిరీంద్ర! పంచభూ
తాది యెవండు? మాయ కిల నాశ్రయమెవ్వఁడు? బ్రహ్మ విష్ణు సం
పాదకుఁడెవ్వఁ? డట్టి శివు భావమునందు నెఱుంగలేక గో
త్రాదులఁ దెల్పువుం చిటులనాఁగుట పాడియె? చూడు మాత్మలోన్. 70

క. ఆకృతిని వికృతినేని గు, ణాకారంబిని నొందనట్టి యాదిని దేవుం
డీకరణి ధర్మరక్షకు, నై కారుణ్యమున నగుచుఁ గనుమా! 71

వ. ఇంకను.

ఉ. నీదును తాతపోనియత నిష్ఠము లోఁబడి మెచ్చి రచ్చె ని
ట్లీ దురితాపహుండు ధర నెవ్వని కేనియు నిట్టి భాగ్యసం
పాదనమబ్బు? యీశ నమర్త్యులోన మునీంద్రులందునేఁ
బాదుగ నీశ్వరున్ దెలియు పండితుఁ డెవ్వఁడొ యెంచిచూడుమా! 72

వ. అనినంత,

నీ. నారదోక్తి నిజంబు నమ్మి మనియె హరి, తగవిది యంచు విధాత చెప్పె
ఉచితంబనుచు నన్న ముచికుందుఁడువల్కెఁ, బొగిడియనియె నస్థిరసనుండు

సందేహమేమని జముఁడు వక్కాణించె, కర్జమిద్దియని రక్కసుఁడువల్కె
పాయసంబియమని ♦ పాశియు వాక్రుచ్చె, భక్ష్యంబిదని మహాబలుఁడనుడివె.

గీ. దైవమందిట్లు కొఱగామిఁదలఁపఁజెల్లు,నొక్కొ! యనెజక్కలేలిక♦యుక్కమెఱయ
భాస్కరుండును గువలయపతియు జాగు, సేయనేటికి నీకనని ♦ చెప్పిరపుడు

వ. మఱియు వశిష్ఠాదిమును లిట్లనిరి.

ఉ. ఎవ్వనిచేత నీజగము♦లెల్ల విచిత్రముగాఁ దనర్చెఁదా
నెవ్వఁడు బోధరూపుఁడయి ♦ యెప్పుడు నొప్పలకున్ స్వతంత్రుఁడై
యెవ్వఁడు సర్వవంద్యుఁడయి ♦ యేలుజగంబులనెల్ల లీలగా
నవ్విభునిన్ గుతించియిటు ♦ లారయఁజెల్లునె శైలతల్లజా! 74

వ. అని చెప్పినంత హిమవంతుం డవ్వారలబోధనంబున నవగతసంశయుండ
య్యును జిత్తంబున నొక్కింత.

క. గోత్రపతియయ్య నీతఁడ, గోత్రున కెట్లీయ గూఁతుఁగూడునె? యని యే
మాత్రము నూఁకక కొండఱు పాత్రులనెదలోమొ చనుమఁథయమెదఁజెందెన్.

వ. అప్పుడు సుమేరుప్రముఖనిఖలోర్వీధరరాజకన్యా లాతని తలంపెఱింగి యిట్లు
నొక్కిం చెప్పిరి. 77

క. అనుమానమెల్లఁబోనిడి, చనుమానము మొఱఁగు నునుఁశర్వున కిడి శ్రీ
యను శ్రేష్ఠుముఁ గీర్తియున్, ఘనముగఁ గొనుమా! తలంకఁగాఁబూనకుఁకన్

గీ. ఇగుడెఱఁగులవా రిట్లు ♦ హితపు మొఱఁగు
నొక్కిం చెప్పినఁ దుహినవంతుండు గలఁక
నంతిఁబోఁడిమ్మి పాణిగ్రఁహాణము గూర్చఁ
గాఁ బురోధస్సహాయుఁడై ♦ గడఁగి చనుప్రుసు. 79

—* శ్రీ పార్వతీ పరమేశ్వర వివాహము *—

క. ఈకన్నెను బరమేశ్వరు!, నీకిచ్చెద భార్యగాఁగ ♦ నీపు గొనుము లో
కైకేశ! త్రిపర్ణముసఁ, దీకన్నె నతికిమించ ♦ కెపుడును దయలోన్. 80

గీ. అని శివాకరమును శివ♦మా స్తనుంచు, నద్రిపతియుంచి తీర్ణకా♦మార్థియయ్యె
శంకరుండది జాపాఁ♦పారసఁబు, స్వీకరమునఁదాగ్రహించెఁబ♦సన్నుఁడగుచు

గీ. ఆర్యను గ్రహించి "దేవ్యస్తు" ♦ యనెడు మంత్ర
మును శివుఁడు లౌకికాచార♦ముగను జదివి

పల్కె "నాతిచరామి"యఁ । బలుకుఁ బ్రకృతి
పురుషులగు తమ కొండుతీఱ్పొసగుఁజెల్లు. 82

క. జీరకగుడంబు లగక, న్యారాజకలాపు లిరువు । రన్యోన్యముగా
భూరిప్రీతిన్ శిరసులఁ, జేరిచి యానందభరముఁ । జెందిరి వేడ్కన్, 83

క. యవనికను దీసివేసిరి, శివుఁ డవలోకించె శివను । శివుని నటులనే
శివయును నవలోకించెను, నవిరళభావోపలబ్ధిహర్షోన్నతులన్. 84

క. రంగారు మేల్మిబంగరు, మంగళసూత్రంబు రాజమండనుఁడు జగ
న్మంగళయగు శివగళమునఁ, బొంగుచుఁ గట్టెను సమస్తభువనహితేచ్ఛన్.

ఉ. ఎల్లసురల్ మునుల్ ప్రమథులెల్ల శిలోచ్చయనాథు లెల్లరున్
జల్లనికొండవీటిఁ గల । సర్వజనంబును నప్పు వేడ్క రా
జిల్లఁగఁ బెల్లు సంతసముఁజెంది జయధ్వనులన్ బొనర్చుచున్
ప్రోల్లసదిష్టవైభవసముల్లసితాత్మకులైరి భూరిగాన్. 86

శా. శైలాధీశవతంసుఁ డల్లునకు నిచ్చల్ హెచ్చఁ బచ్చల్ రవల్
సీలాల్ కెంపులు పుష్యరాగములునున్ । నిద్దంపుముత్యంబులున్
మేలౌనేవళముల్ గడింది నకిషీమిన్ జాళువాభాండముల్
చాలొప్పన్ హరణంబొసంగె సుమన స్సంఘంబు లగ్గింపఁగాన్. 87

వ. మఱియును,

ఉ. లక్షగజంబులన్ మఱి ద్వి లక్షమహాజవసైంధవంబు లేన్
లక్షలపాడియావులను । లక్షమదోద్ధతిమీఱు కెద్దులన్
లక్షబిటారిచేడెలను । లక్షపసిండిరథంబు లింపుగా
నాక్షణమం దొసంగె నచలాధిపతల్లజుఁ డబ్బమూలికిన్. 88

గీ. అణిముత్యాలరాసుల । నంది యొసఁగ
నపు డుమాశివు లంచితాస్పదమెసఁగఁ
గాఁ దలంబాల నొకరికొకరు శిరసులఁ
జల్లుకొని పొంగిరెంతయు । సంతసమున. 89

శా. భేరీనాదములున్ మృదంగపటహాభీక్ష్ణధ్వనుల్ దివ్యవా
ద్యారావంబు లనేకముల్ సెలఁగె రంభాద్యప్సరఃకామినీ

వారాంచత్తర నృత్తముల్ దనరె దీ॰వ్యచ్చారుగంధర్వశ్రేం
గారానుత్తమగానముల్ పొలిచె రం॰గద్భంగిగా నత్తఱిన్. 90

క. గిరిపత్నులు మునిపత్నులు, సురపత్నులు సర్వలోక ॰ సుందరుల కుమా
తరుణేందు ధరుల కొనఁగిరి, సురుచిరనీరాజనములు॰శోభన మొనరన్. 91

— * ఇవ్వీఁడ పార్వతితో స్థానీపక హోమాదులు చేయుట *—

వ. అంత హిరణ్యగర్భుండును నసిష్ఠాదిమునీంద్రులును, భాగ్యవిపరమేశ్వరుల యజ్ఞశాలయొద్దకుం దోడ్కొనిరని దేవతలకు నెఱింగించుఁజేసి వేదిన్ దర్భా స్తరణంబొనర్చి దివ్యాజ్యస్థాలీ ప్రోక్షణ పూర్ణపాత్ర ధర్మప్రవంబుల నూర్చి యగ్నిప్రతిష్ఠ బొనరించి సమిదాజ్యాంతరపరిస్తరణ పవిత్రంబులచేఁ బ్రధానహోమంబును బ్రజాపతి హోమంబును స్థాలీపాక మనుమంత్రంబుల విధిప్రకారంబున నొనరించి యాసీ లోకాచారప్రకారం బగ్నిప్రదక్షిణంబునేయ నియోగించిన నాచార్యమహేశ్వరుం డద్దానిం బరిపూర్ణంబుచుండ నత్తఱి శివమాయా విశేషంబున. 94

గీ. మెట్టదామరఁ బీఠిడుండ॰ మెఱయుచున్న, పీఠికోర్ధ్వ మాట్టల ॰ నందర్పితాన
లోపనం దిపిపాత్ర ॰ భాసిలాసీ స్థలంబై వెలుంగు చిలుకఁ బై ॰ భాసమొంది. 93

ఉ. చూచినయట్టి యట్టనని ॰ చూపఱపోకొన్న నసేవిగ్నమానుగా
జూచుచునున్న నాక్షణము ॰ పొక్కిరిపోవు మెయిన్ముచేవ నిద్రయుఁ
దోచక యుల్లమ్మునఁ గనెడు ॰ తోయజగర్భుని సన్నిధానమై
చూచి కనస్థలోలమున ॰ జూరొనరింపఁ బలుపఁ గాయ్యెడిన్. 94

క. హాహాకారంబు మునిస్వాహాసతిదనసమూహములు గిరి
వ్యూహం బొనరెచ్చి వినలేమి, శ్లోకమాలికాంతరమునన్. 95

క. దేవాదిదేవ! శివ! పర, దేవా! పరమేశ! శర్వ! ॰ దీనజనయర
క్షావశహృదయ! జనన్మర, ణావ్రము సర్వగ! నమో! ॰ నావ్రము నలువన్. 96

క. నీవే సర్వాత్మవు శివ నీవే సర్వసృచయితవు ॰ సమమవిభవా
నీవే సర్వేశ్వరుఁడవు, నీవే యిటు దలఁపవలయు ॰ నిగ్రహమథవా! 97

క. లే వాద్యంతము లింకను, లే వింతిర్వాహ్యములును ॰ లీలాకారా!
లే వే వికృతులు నీకిల, గేవలచిద్బ్రహ్మమీవు ॰ నిర్వాణవిభూ! 98

ఆ. ముక్తికాములైన ముకులు సంగముఁ బాసి, నీపదములెఱిఁగి నిష్ఠమెఱయ
శరణనుని యుపాస్తి సల్పుచుందురు, నిర్వికల్పభాగ్య నిపుణమూర్తి! 99

కీ. వరద! కన్నడునదియుఁ గన్నడకయున్న
యదియు నద్వయమయి యుల రారు నీవె
శుద్ధమెనట్టిదియును వస్తువుల నొప్ప
నదియు నగు పైఁడి యొక్కండె యగునుగాదె. 100

కీ. భువనసృజనావనాలంబ భూరికృతుల,యందు ముఖ్యనిదానమువగుచు నెప్పు
నాథ!తదపేక్షఁబొదలుచున్నపుగాని,యరయుననపేక్షుఁడపుపర మాత్మ!నీవు.

కీ. ఆదివయ్యును నరయ నాదివే స
గురుఁడవయ్యును గనఁగ నిర్గుణుఁడ వెందుఁ
బ్రకృతి కవ్వల వెలయు న ప్పరమపురుషుఁ
డవు పరాత్పరుఁడవు జగద్ధవుఁడ వనఘ! 102

క. నీదరిసెనమున గరిక,న్యాదారా! ధన్యజనుల మైతిమి కడిమిన్
నీదృఢ భక్తజనమునకు, మోదం బిడువాఁడ వజుని బ్రోవుము దీనుఁ.

వ. అనినంత వశిష్ఠాదిమును లిట్లని ప్రార్థించిరి.

ఉ. నీదు రజోగుణాంశమున నీరజసంభవుఁ డుద్భవిల్లెఁ దా
నీదగు సాత్వికాంశమున నీరజనేత్రుఁడు పుట్టె దిట్టయై
నీదు తమోగుణాంశను జనించెను గాలమహాగ్ని రుద్రుఁడుఁ
నీదు తురీయతత్వ మిఁక నిర్మల మక్షర మద్వయం బొగిన్. 104

ఆ. వ్యక్తముగ మహత్తు పంచభూతములు త
న్మాత్ర లింద్రియములు మనమహంకృ
తియును బ్రకృతిగలసి తీడించు నీయందు
విశ్వమూర్తి! వేద వినుతకీర్తి! 105

ఉ. అంబుధులేడు వల్వలు దశాశలు భూరిభుజంబులంతరి
క్షంబగు పొక్కిలా మిహిర చంద్ర హుతాశనులుఁ గనుల్‌సమీ
రంబగు నాస నాకము శిరస్సు కృపీటధరంబులౌ కురుల్
భంబులునున్ గ్రహంబులు కృపానిధి! నీకు సుమంబు లింబుగన్ 106

క. నీకెటుల నుతులమోదము, చేకూరఁగఁ జేయఁగలము ♦ శివ! పరమేశా!
వాకులకేనియు మదికే, ప్రాకటముగ నందకెందు ♦ భాసిలుదువజా! 107

గీ. అనఘ! కడుబాలిశుండైన ♦ యజ్ఞగర్భుఁ, గనికరంబున మన్నించి ♦ కావుమెడయుఁ
బావు నీకెదుఁ జే యెందుఁ, బరమపురుష! భక్తవాత్సల్యమాత్మని ♦ స్థాపనవిడకు

వ. ఇంద్రాది లోకపాలురిట్లు వినుతించిరి.

గీ. కోటిసౌదామినీప్రభా ♦ కుశల మష్ట, కోణము సుశోభనంబయి ♦ రాణఁదనరు
రూపము ధరించి లోకమం ♦ దేపుమీఱి, వెలయు నీకు నమస్కార ♦ ములివె దేవ!

క. పంచాస్యున కభవునకును, బంచాశత్కోటిమూర్తి ♦ భాస్వరునకు ది
వ్యాంచితవిద్యుజ్జ్వలా, చంచద్రూపునకు నిత్య ♦ సత్యునకు నుతుల్ 110

క. విద్యాతత్త్వమయునకు న, విద్యాభంజనున కఖిల ♦ విభునకు భీష్మ
ప్రద్యోతితాగ్నివర్ణున, కాద్యునకును శంభునకు జో ♦ హారు లివె శివా! 111

క. రుద్రునకు భక్తసుదయ, భద్రప్రదునకు నవాచ్య ♦ వైభవునకు ని
ర్ణిద్రప్రబోధునకుఁ దుహి, నాద్రిసుతాహృదయపుష్క ♦ రార్కునకు నుతుల్.

వ. దేవా! అనుగ్రహింపు మనుగ్రహింపు మనుటయు.

శా. నాళీకాక్షునిఁ దొట్టి నిర్జరులు నా ♦ నాదివ్యమౌనీంద్రులున్
నాళీకోద్భవుఁ గావుమం చిటుల దీ ♦ నత్వంబుతో వేడఁగాఁ
గాళీనాథుఁడు గిన్కఁ బోవిడి కడున్ ♦ గారుణ్యముం జెంద న
వ్వేళఁ గాంచి విరించి మ్రొక్కి నుతిఁ గా ♦ వించెన్ విధేయాత్ముఁడై. 113

క. కరుణాసాగర! శంకర!, వరదాభయహస్త! దేన ♦ వంద్యపదాబ్జా!
కరుణించి ప్రోవుమీ నను, దురితము సైరించి వేగ ♦ దుహినాంశుధరా!

క. నీలీలేచ్ఛఁ జరాచర, జాలం బీ భువన మలయ ♦ శంకర! త్రాటన్
మేలుగఁ బసరంబులక్రియఁ, జాల నెఱింగితి మహాత్మ! ♦ క్షమియింపుమీకన్.

గీ. అని కృతాంజలియై మ్రొక్కి ♦ యజుఁడు నిలువ
శర్వుఁ డభయవరం బిచ్చె ♦ సర్వమునులు
సురలు గిరివరు లందఱు ♦ కరము సంభ
రమునఁ బొగడిరి తొడరి సంహర్షు నపుడు. 116

గీ. అంత ధాతృవిమర్దితం ♦ బైన వీర్య, మపుడు కణికాసహస్రమై ♦ యమరవాని
చేజనించిరి పెక్కండ్రు ♦ చెలువుమీర, వాలఖిల్యమునుల్ పసు ♦ వంపుగ్మృణుల

వ. అవ్వారిన్ గాంచి నారదుండు శివానుమతి నిట్లనియె

క. చనుఁడీరు గంధమాదన, మునకంపుఁ దవంబుచేసి♦మునిముఖ్యులరై
యొనరుండిది విధి యనినం♦తనె చనిరచ్చటికి వారు♦త్వరితగతులతోఁ 118

మత్తకోకిల. తోయజోద్భవుఁడప్పు మానుల ♦ తోడ శర్వువివాహ మ
త్యాయతంబగు భక్తిఁబూర్తిఁ గ♦నాచరింపఁగఁజేసి యా
రేయియంద ధ్రువేక్షణంబునె♦ఱిక్ బొనర్పఁగఁ జేసిబల్
మ్రోయఁజేసెను స్వస్తిపాఠము♦మోదమిం పెసలారఁగానికి 119

క. పొందుగ మునులముదలనా, నందముతో శంకరుండు♦సగజశిరసునకున్
సిందూరమిడియె దానన్, జెందెను గోజంబు మిగుల♦శివ ముపపొప్పన్ 120

గీ. అంతనొక పీఁటబేర్మైమె ♦ నధివసించి
యున్న శివులనుగని సుర ♦ లుబ్బిరెంతో
పరిణయమహోత్సవంబిట్లు ♦ జరుగ నెలమి
బ్రహ్మకిడెఁ బూర్ణపాత్రంబు ♦ భర్గుఁడపుడు. 121

క. గోదానము యాజ్ఞికునకు, సాదరమతి శంభుఁడొసఁగి♦సకలాంచద్రవ్యో
దాయకంబులైన మ, హాదానములొసఁగె నగ్ర♦జాగ్రణులకొగిన్ 122

క. వరుసగ వేఱ్వేఱుగ భూ, స్వరదక్షిణలను రాంక♦నపుసాలుప్రులకి
దరుణేందుమౌళి విప్రుల, కిరవుగ సంభావనలను ♦ నిచ్చె బిబుబిబున్. 123

గీ. అపుడు వేలుప్రులును మును ♦ లన్యులును మ
హాపమోదంబునొంది జ♦యధ్వనుల నొ
నర్చి రచ్చరగములు గం♦ధ్వాజనము
లలితనర్తన గానముల్ ♦ సలిపె నెలమి. 124

వ. మఱియు భేరీమృదంగ వేణువీణానిస్వాణకాహళధుల్లరీతూర్యవాద్యఘోషంబులు
మ్రోసి మహోత్సవసంబయ్యె నయ్యెడ హిమవంతుండు డాసి మహేశ్వరునకు
మ్రొక్కి హరివిరించనాదులకు వినతుండై భోజనసమయంబెఱింగించి యాదరు
నామంత్రణంబుచేసిన నవ్వారందఱుం గీకరించి సముచితాయామవైశాల్యంబును
సుప్రభాక్తముక్తాఫలానేకాచ్ఛగుచ్ఛాంతరాళసంయోజితానుపమసేఫాలికా
కుందమందారవకుళచంపకాశోకసుమమంజరీపుంజరంజితపటానప్రతానవిభాజి
తంబును క్షీరసాగరంబుబోలె నుత్పాదితమహాలక్ష్మీవైభవంబును మహేంద్ర

భవనంబువోలె నమృతరసోపపాదితానేకవిధాహారసంపన్నంబును మేఘుద్వా
రంబువోలె ప్రదీప్తితద్వ్యవణివిద్యుజ్జ్యోతిర్విభాసితంబును గ్రహమండలప్రదే
శంబువలె సమధిగతకావ్యవాచస్పతిరాజహంససౌమ్యకుజమందమరుద్విలసితం
బును మహారమణీయంబునగు భోజనాయతనంబుఁ బ్రవేశింపుటయునందు. 125

—* వరవర్ణ భోజనములు *—

క. కనదురురత్నాంచితకాం, చనపీఠములందు వారిఁ ♦ జక్కఁగఁ గూర్చుం
డ నివేదించిన వారలు, ఘనమగు సంతోసమొప్పఁ♦గా నచటఁ దగన్. 126

ఆ. ప్రమథవర్యు లొక్క♦బంతి భూతచయంబు, లొక్కబంతి గణము♦లొక్కబంతి
వీరభద్రముఖ్య♦ధీరులు నొకబంతిఁ, గూరుచుండి రెలమిఁ ♦ గొనలుసాఁగ.

క. నారాయణుండు బ్రహ్మయు, నారదుఁడున్ గశ్యపుఁడు స♦నకముఖ్యులు బృం
దారకగురుఁడు వశిష్ఠము, ఖోరుతపోనిధులు మాను ♦ లొకబంతియెడన్.

గీ. వరుస నింద్రప్రముఖలోక♦పాఁలురును న,వగ్రహంబులు నొకబంతి ♦ వాసుకిప్ర
ముఖనిఖలపన్నగేశ్వర♦ముఖ్యు లొక్క,బంతి గంధర్వవరు లొక్క♦బంతిగాను.

వ. వెండియు వసువులు విశ్వేదేవత లాశ్వినేయులు మున్నగువా రొక్కబంతిగను
గిన్నరకింపురుషచారణవిద్యాధరోపనోయక్షరక్షోగరుడగంధర్వగణంబులు
వేఱువేఱుబంతులుగను గూర్చుండి రాసమయంబున. 130

క. బంగారుపళ్ళెరంబులు, బంగరుచెంబులును బంచ♦పాత్రలు మఱియున్
బంగరుటుద్ధరణులునున్, బంగరుగిండ్లమరిచి రటఁ ♦ బర్వతభృత్యుల్. 131

క. సురభిళధూపద్రవ్యము, లురువుగఁ దగు పాత్రలందు ♦ నునిచి సుగంధ
స్ఫురణం బెసఁగించిరి నగ, పరిచారకవర్యు లచట ♦ భాసురగతులన్. 132

ఉ. చామరంబులు సురటీల♦జారుతరము, గాఁగవిద్యుద్వ్యళములఁజ♦క్కఁగనమర్చి
యుంచి రీతిసిరులను♦దంచితమయి, లీలనొప్పారు భోజన♦శాలయందు. 133

క. పలురకముల పక్వాన్నము, లలరెసుబియ్యంపుటన్న ♦మహదగుశాకం
బులు నూపంబులు నప్పడ, ములు వడియంబులును నేయి♦పులుసులు చేరుల్.

క. జిడ్డుపెరు గూరుఁగాయలు, నడ్డంకి యొకింతలేక ♦ యరయుచు బంగా
రొడ్డాణంబులు మెఱయఁగ, వడ్డించిరి యువతు లవుడు ♦ వాసిగఁదోడ్తోన్.

క. మేనకయనుమతిఁ బరమే, ళానుని లక్ష్మీపురోగ సాధ్వీమణు లా
ర్యానలినేక్షణతో శ, య్యానిలయముఁ జేర్పి రప్స ఁ డానందమునన్. 136

క. పరమామోదముతోడ ము, ధురహాస్యాలాపచయచ తురిమ దనర్పన్
సిరిమీఱ భోజనము చే, సిరి సర్వజనంబు లప్డు శివునిఁ దలఁచుచున్.

గీ. పిదప నాచమనముచేసి పేర్మితోడఁ, బచ్చకర్పూరతాంబూలపత్రములు
తమ్మిలముఁగొనివిశ్రమార్థమునంద, ఱొగిఁజనిరి వారువారుము న్నున్న యెడకు

వ. అంత

సీ. మణిదీపశతము ల మర్చికూర్చినచోట, ముత్యాలమాలికల్ పొలుచుచోట
రత్నదర్పణపంక్తి రాణమీఱినచోట, ద్రాక్షతీఁగెలగెలల్ తనరుచోట
నానాసుగంధవి తానంబు గలచోటఁ, బుష్పితాశోకముల్ పొదలుచోట
మరకతమణికుట్టిమంబులు గలచోటఁ, బూవుసెజ్జలు రహిఁ బూన్చుచోట

గీ. వివిధశృంగారరచనలు వెలయుచోట, పంచభక్ష్యాన్నపాత్రలే ర్పడినచోట
రత్నపర్యంకమాత్మఁగ రచుచోట, ననుపమైశ్వర్యధుర్యమై యలరుచోట.

క. తరుణేందుధరుఁడు భూభృ, ద్వరకన్యకతోడ నందు వైభవముగ భా
స్వరరత్నపీఠతలమున, హరుపుగఁ గూర్చుండియుండ నాసమయమునన్.

చ సుకుచిరనూత్నయౌవనము శోభిలువాని మనోజ్ఞహాససుం
దరమగుమోమువానిఁ బ్రమదాజనమోహనుఁడైనవాని భా
స్వరలలితాంబరంబులను సొరుగఁగట్టినవాని దివ్యమే
దురమణిభూషలన్ బెడఁగుదోఁపఁగఁ దాల్చినవాని నీశ్వరున్. 141

ఆ. కాంచి శైలరాజకాంతలు గడుఁ బ్రభం,సించి సంతసించి శివులకపుడు
గ్రంథిమోచనంబుఁ గావించి నవదంప,తులను జూచుచుండి రెలమికలిమి.

వ. అయ్యవసరంబున.

ఉ. చేరఁగవచ్చి రచొచ్చటికి శ్రీసతి వాక్పతి సూర్యపత్ని బృం
దారకరాజపత్నియును ధాత్రి యరుంధతి స్వాహ రోహిణీ
నీరజగంధియున్ దులసి నిర్జరమాత యహల్య జాహ్నవీ
వారిజనేత్ర మన్మథుని వల్లభయున్ శతరూపయున్ రహిన్. 148

గీ. పరఁగ సావిత్రి కుంభసంభవునిరాణి, వాసముమఱొందఁగా దివ్యభామలును ఫ
ణీంద్రకన్యకలును సన్మునీంద్రకన్యకలును జేరి లెక్కింపఁగానియట్లు. 144

వ. పసిండిగద్దియలం దెల్లరుఁగూర్చుండినపిమ్మట వారలలో సరస్వతి పరమేశ్వరున్ దిలకించి పరితోషంబుతో నిట్లనియె. 145

—* దివ్యస్త్రీల పరిహాసోక్తులు *—

చ. దొరకెను జీవితేశ్వరి విధుప్రతిమంబగు నీప్రియాస్య మ
బ్బురముగఁగాంచి సేగివిడి । భూధరజాపరిరంభపూర్వకో
ద్ధురసుఖలీలఁ బ్రొద్దులను । ద్రోయుము సంతత మీపెతో నిఁకన్
విరహముగల్గ దెన్నఁడును । విశ్వజనీనముగా మహేశ్వరా! 146

వ. అంత నిందిర యిట్లనియె.

క. బిడెమున్ బోవిడి శివ! యీ, పడుచున్ గౌఁగిటను జెంది । పాలింపు మిఁకన్
బిడియంబేడది యేపెను, విడినన్ ప్రాణములు దవుల । వెడలునొ వేగన్.

వ. సావిత్రి యిట్లనియె.

గీ. ప్రియకు మధురాన్నములు దిని।పించి యంత
నీవును భుజించి వే మంచి । నీట నాచ
మనము నొనరించి మృగమదం।బొనరు విడెము
నొసఁగు మీశ్వర! యాదరం । బెసఁగ నివుడు. 148

వ. అదితి యిట్లనియె.

క. ఉమ యూరగించినంత మొ, గముఁ గడుగుటకొఱకు వేగఁ।గాముకవర నీ
రము నిమ్ము దంపతుల ప్రే, మ మసాధారణము గనఁగ।మహిదుర్లభమా.

వ. ఆవెంట జాహ్నవి యిట్లనియె.

గీ. మేల్మిబంగారుతళుకుల।మించిమెఱయు, శ్రీలజాకుంతలములఁ బ్ర।సాధనంబు
సేయుమీశ్వర! భక్తులు।సేయుసదుప, చారమొనరించుఁ గామినీ।జాతి కెలమి.

వ. చెలికారంబుతోడఁ బౌలోమి యిట్లనియె.

క. సతిగాత్రము మూఁపుననిడి, యతులితశోకమునఁ బుడమి।యంతఁ దిరుగుచున్
వెతపడిన నీకెటుల సి, బ్బితి గల్గును గల్కినేలు । పేర్మి మహేశా! 151

వ. ఆపిమ్మట లోపాముద్ర యిట్లనియె.

గీ. అలరుఁబోండ్లకు శయ్యాగృ।హంబులందు
భోజనావాసములయందుఁ । బూజ్యపదము

గలదు గావునఁ జెప్పుదుమీ ♦ కల్కిపడుచు
నకు విడెంబిడి రమియింపు ♦ నాగభూష! 152

వ. అరుంధతి యిట్లనియె.

క. నీ కొసఁగఁ దల్లియొప్పని, యీ కన్నెను నేనుగాదె ♦ యిప్పించితి నీ
వాకతనఁ దోయపున్నుడి, జేకూరఁగఁజెప్పి ♦ రతులఁ జెందుము జీవా! 153

వ. అనంతరం బహాల్య యిట్లనియె.

ఆ. విను పురాణపురుష! వృద్ధవేసముఁ బాసి, నిత్యతరుణుఁడవయి ♦ నెగడుమిటులె
కూఁతుకొఱకుమిగుల ♦ గొణఁగుచుండెడుమేన, నిన్నుఁగాంచిమదిని ♦ నెమ్మిఁగాంచు

వ. పిదపదులసి యిట్లనియె.

ఆ. మున్ను నుమను గొనక ♦ పువ్వుటమ్ములబంటుఁ, గాల్చినట్టి నీవు ♦ గడఁగి యెటుల
నాఁశిష్టముఖుల ♦ సారుంధతీకులఁ, బంపితయ్య చెపుము ♦ భార్యకొఱకు, 155

వ. స్వాహాదేవి యిట్లనియె.

క. స్థిరమతి మాసల్లాపము, ల రహిన్ వినుమిపుడు కడువి ♦లాసం బెసఁగన్
బరిణయముల నువిదలకున్, బరఁగెడుఁ గడుగరువతనము ♦ బాలశశిధరా!

వ. మందహాసముతో రోహిణి యిట్లనియె.

గీ. కామశాస్త్రవిశారద! ♦ కాళికామ, మీకను దీర్పము తడవింత ♦ యేనిలేక
కాముకుఁడవీవు కామినీ ♦ కామసాగ, రమును బారంబునొందింపు ♦ రహియెసంగ

వ. మురిపంబుమీఱ వసుంధర యిట్లనియె,

సుగంధివృత్తము. కామపీడితాంగనాని ♦ కామభావమెంతయున్
నేమమొప్పఁగా నెఱుంగు ♦ నేర్పుకాఁడ వీవఁకన్
మేము చెప్పనేల చాల ♦ మేరమీఱి యిట్టులన్
సామి! నీవు జాణవెందుఁ ♦ జక్కనన్ని జాడలన్. 158

వ, తర్వాత శతరూప యిట్లనియె.

క. స్త్రీ కేమిట సంతోసము, చేకూరునొ యదియెఱింగి ♦ సేవింపు శివా!
ఆఁకట డస్సినవారికిఁ, జేకుఱ వన్నము వినాగ ♦ క్షితిఁబెఱసురమల్. 159

వ. చనవుమెఱయ సంజ్ఞ యిట్లనియె.

ఉత్సాహవృత్తము. బాలమేల యమ్మలార! ♦ షడ్రసాన్నవర్గతాం
బూలములను బూవుసెజ్జఁ ♦ బొందుపఱిచినార మీ
బాలచంద్రమౌళికిందు ♦ బాలనప్పగించి గే
హాలకున్ బదుండు పదర ♦ కాగడంబు మానుచున్. 160

వ. వానియమర వరుణాని యిట్లనియె.

ఆ. వేగిరింపఁబోకు ♦ వేఁగించఁబోకుమా, ముద్దరాలినెంతో ♦ బుజ్జగించి
నేర్పుమీఱఁదేర్చి ♦ నెయ్యంబు తియ్యంబు, సెందనొందుమిందు ♦ చేడెవిందు.

వ. అనినంతఁ బరమయోగీంద్రవందితుం డగు పరమేశ్వరుండు దివ్యనారీశిరోమ
ణుల వచనంబుల కిసుమంతయేనిఁ జలింపక నిర్వికారుండై యవ్వారలకిట్లనియె.

గీ. నాయెదుర నిట్టి నుడుల ♦ నంగఁదగునె?
లోమరునం దెట్లు చావల్య ♦ గుణము దనరు
నిఖలలోకైకకల్యాణ♦నిలయలార!
తల్లులార! పురంధ్రీమ♦తల్లులార! 163

క. అనుడు శివవచనముల విని, మనముల లజ్జించి దివ్య ♦ మహిలామణు లె
ద్దినిఁ బలుక కూరకుండిరి, యనువుగఁ జిత్రగతపుత్రి ♦ కాకృతు లమరన్.

వ. ఆసమయంబున.

గీ. మధురభక్ష్యాన్నములను ♦ మాసహాయుఁ
డై మహేశుండు భుజియించి ♦ యాచమనము
చేసి మణిపీఠమున సుఖా♦సీనుఁ డగుచుఁ
గుతుకమున వీడియము వేసి♦కొనుచునుండ. 165

వ. తక్కిన దివ్యవనితలందఱుఁగించి వీడియంబులు వేయుచున్న సమయంబుఁగాంచి
యనుకూలసమయంబగుట నెఱింగి రతీకాంత శంకరున్ డగ్గరి మ్రొక్కి యిట్లు
ప్రార్థించె. 166

—* రతీదేవి మగని బ్రతికింపుమని శంకరుని వేడికొనుట *—

చ. గిరిజను బెండ్లియాడి యిటుఁ ♦ గేళివిహారముతోడనుంటి వ
ప్పురుసున మిమ్ముఁ గూర్చుటకె ♦ పాల్పడి నాదయితుండు నిర్జరో
త్కరముల పంపునన్ దటియఁ♦గా నటు మల్పితివేల? తండ్రి! వే
గిరముగ నా మనోహరు నొ♦గిన్ బ్రతికించి సుఖంబుఁ గూర్పుమా! 167

ఉ. నీదు వివాహమం దిచట ♦ నెయ్యొకనట్టి జనంబు సర్వమున్
మోదముతోడ నొప్పెడు న♦మోఘవచోఘున! నే నొకరైనే
ఖేదముతోడ నుంటినిఁగఁ ♦ గేరడమున్ విడి నాఁటి నీనుడిన్
బాదుగ నాత్మలోఁదలఁచి ♦ భర్తృమతిన్ ననుజేయు మీశ్వరా! 168

క. నీవొకఁడుగాక జగముల, లోవేఱొక్కండు గలఁడె♦లోకేశ్వర! యీ
నావెతఁ దీర్పసమర్థుఁడు, భావించి యనుగ్రహంబుఁ ♦ బరపుము దేవా! 169

క. సకలజనోత్సవదము తా, వకముద్వాహంబు దీన♦వత్సల! దీనన్
బ్రకటముగ నాకుఁగూడఁ గ, నికరంబున సుకముఁగూర్పు♦నిరుపమవిభవా! 170

క. పరమేశ్వరుఁడవు సచరా, చరభువనములెల్లఁ బ్రోచు ♦ సామివి ఘనదు
ష్కరకార్యకర్తవిట నా, కిరవుగఁ బతిదానమొసఁగు ♦ మీశ!రయమునన్. 172

ఆ. అనుచు నాథ! నాథ!♦యనిదురపిల్లుచుఁ, జెఱుగుముడినివిప్పి ♦ చెలువకామ
భస్మ మీశ్వరునకుఁ♦బదిలంబుగానిచ్చి, వెక్కివెక్కియేడ్చె♦విభునిఁగోరి. 173

క. ఇందిరమున్నగు దేవీ, బృందం బపు డెంతయేని♦బెట్టిదమగునా
ర్తిం దవిలియేడ్చి శివునకు, వందనమిడి యిట్టలనిరి ♦ వారనిశరుణన్. 173

క. ప్రతికింపు మరుని శంకర!, వితతదయానిధి! ప్రసన్న♦బృందావన! నీ
వతికారుణ్యమయుండవు, రతిసతిఘోరార్తిఁ బాపు♦రాజకలాపా! 174

—* శివుఁడు మన్మథుని బ్రతికించుట *—

క. ఏకగ్రివముగా నిటు, శ్రీకాంతాదిమలు యూచ్న ♦ సేయుడు రతిబల్
వ్యాకులముఁ దీర్ప శంకరుఁ, డాకాంక్షించెన్ మరున్ సు♦ధాయతదృష్టిన్. 175

గీ. పూర్వమునకన్న నెక్కుడ♦పూర్వమైన
రూపలావణ్యములతోడ ♦ నేపుదనరి
పొడమి కాముఁడు శివునకు ♦ మ్రొక్కి "మాంత
మస్వశంకర! ఘనదయా♦మండన!" యనె. 176

మ. శరచాపంబులఁ దాల్చి దివ్యతనురా♦జత్కాంతు లింపొందఁగా
స్మరుఁ డారీతిని చేరఁగాఁ గని రతీ♦సాధ్వీశిరోరత్న మీ
శ్వరపాదంబుల వ్రాలి మేలినుతులన్ ♦ సల్పెన్ గడున్ భేర్మి నా
దరమొప్పన్ రతిన్ మరున్ గని జగ♦త్కారుం డుదారాత్మఁడై. 177

ఉ, రాతురులందు నెవ్వఁడ రతీరాజ! భవస్మృతి కిద్ధమూర్తివై
ప్రీతియొనర్చుచుండు మశరీరుఁడవై పతులన్ బణంతులన్
జాతురితోఁ బరస్పరము ♦ సంగత మొందఁగఁ జేయుచుండుమీ
రాతిరియందు నందఱకు ♦ రాణ బలిర్పఁగఁ గానుపట్టుమా. 178

వ. ఇఁకను

క. మీనుతుల కెంతో సంతస, మూని ప్రసన్నుండనైతి ♦ నొసఁగెద వరముల్
మీనధ్వజ! యెఱిగింపుము, నీ నిర్మలవాంఛితముల ♦ నెయ్యంబలరన్. 179

ఆ. అనుడుఁ బుష్పబాణుఁ ♦ డనియెను దేవ! నా, యెడఁ బ్రసన్నభావ♦మించితేని
నాథ! వరము మదప♦రాధక్షమ యొకండొ, కండు నీదు భక్తి ♦ గరిమ నిడుట.

వ. అనిన శివుం డామోదంబునఁ దథాస్తని మన్మథున కిట్లనియె.

ఉ. కామ! ప్రసన్నుఁడన్ వినుమిఁకన్ వెఱవున్ విడనాడు మచ్యుతున్
ప్రేమముతోడఁజే రిఁకను ♦ వెల్పల నుండుము పొమ్మటన్న నా
కామరసాక్షనందనుఁ డుదారమతిన్ శివు భక్తిమొక్కి యా
ధ్వామమునుండి వెల్పలికిఁ ♦ దత్క్షణమే చనుదెంచి ప్రీతిమై. 181

క. సరసిజనాభుని చేరువ, కరిగి తదంఘ్రులకు మ్రొక్కి ♦ యాతోడ్మదంతం
బరుదొప్పఁజెప్ప నతఁడును, సురలెల్లరు మురిసి శివుని ♦ స్తుతియించిరటన్. 182

గీ. రతియుఁ మన్మథుఁడును దన ♦ రాజబంధు
వులును దనయింటి జనముతో ♦ భూధ్రజేందు
డారగించెను బరిజను ♦ లపుడు సాప
డిరి విడెంబులనొంది రం♦దఱు ముదమున. 183

—* లోకరక్షార్థమై శివుఁడు పార్వతీదేవిన్ గూడుట *—

గీ. అంత నిందిర మున్నగు ♦ నమరవత్ను
లేదొ నెపమాడి పడకింటి ♦ కెడగనేగి
రతిజను వామభాగంబు♦నందుఁ జేర్చి
కామసుఖములఁ దన్పె శం♦కరుఁడు రహిని. 184

— * ప్రభాత వర్ణనము *—

క. చిరకాలమునుండి కడున్, విరహముతో నేగుచున్న ♦ విశ్వగురుండు బం
ధురకామగతులఁ బెనఁగ న, చిరమునఁ దెలవాతె యామ♦శీలనకేకీ. 185

క. ఉవ్విళ్ళూరుచుఁ బతికై, నెవ్వగఁబాపికొని సుఖము ♦ నొక్కొనతటి లేఁ
బువ్వంబోండ్లకు వెగటుగఁ, జివ్వనఁ దెలనయ్యె దెసలు ♦ చెలువలకారన్.

క. చిగురైన మగలకొఁగిళ్ళు, లఁ గడున్ సొలపొందియున్న ♦ లలనలు నెట్లో
వగతో వదలిచికొని యి. మ్ముగఁ బడకగదులను బాసి♦పోయిరి వేగన్. 188

చ. అరుణమరీచి యంత నుద♦యాచలపీఠము నెక్కి సర్వత
స్స్ఫురదసమానమంజుకర♦పుంజములన్ వెలయించి యూర్ధ్వని
స్సరదమలాంశుజాలముల ♦ శైలవరోన్నతశృంగపల్వలాం
తరనళినాళిఁగూడఁ బ్రభ♦దమ్మినఁ బూయఁగఁజేసె వాసిగన్. 188

చ. మునులును సిద్ధులుఁ సురలు ♦ మున్నగు దివ్యవచేణ్యులవ్వియ
ద్ధుని నవగాహముల్ సలిపి ♦ తోయజమిత్రున కర్ఘ్యమిచ్చువా
రును జవయజ్ఞముల్ గడుఁ ది♦రోహితదృష్టి యొసంగ సల్పువా
రును నిగమానువాకముల ♦ రూఢిఁ బఠించెడువారలైరొగిన్. 189

గీ. కర్మశాగ్రసరుల్ ద్విజా♦గ్రణులు వేగ
హవ్యముల జాతవేదున ♦ కమర నొసఁగి
హోమ మొనరించి రంతనా ♦ ధూమపుంజ
మాజ్యగంధంబులను జిమ్మె ♦ నవని నెల్ల. 190

క. ఈలో మహేశ్వరుఁడు వై, తాళికసంస్తుతుల నొంది ♦ తానును శయ్యా
శాలన్విడి శాల్యాచా, రాళిఁగడపి చనియె నిర్జ ♦ రాంతికమునకున్. 191

—* శివుఁడు దేవతలకు దర్శనంబిచ్చుట *—

వ. అంతనచ్చట మహేశ్వరదర్శనం బపేక్షించి మహాభక్తితో ధ్యానంబు సేయు
చున్న జనార్దనప్రముఖులు దారసించిన మహేశ్వరునిఁగాంచి పొనఃపున్యం
బుగఁ బ్రణామంబులుచేసి యిట్లు వినుతించిరి.

క. జయ విశ్వేశ్వర! శంకర!, జయ నిఖలాధార! శర్వ! ♦ జయ సర్వేశా!
జయరుద్ర! మహాదేవా!, జయకాళీపతి! మహేశ! ♦ జయప్రళయేశా!

క. జయనిష్కామా! నిర్గుణ!, జయలీలానిఖలనిలయ! ♦ జయసర్వగతా!
జయకారణాతిగామి!, జయభక్తిప్రీత వితరణ ♦ చణకరుణాఢ్యా! 194

క. జయ వాఙ్మనసవిదూరా!, జయ వాత్సల్యనిధి! నిత్య♦సత్యచరిత్రా!
జయ దీనబాంధవ! శివా!, జయ వికృతివిహీన! దేవ! ♦ జయ సర్వాత్మా!

క. అని వినుతింపుచు మ్రొక్కిన, యనిమేషాధిపుల శర్వుఁ ♦ డంచితకరుణన్
గని యిష్టగోష్ఠి సంతస,మున సంభాషించుచుండ ♦ భూధరుఁ డంతన్. 196

ఆ. చేరి జగ్ధి వేళఁ ♦ జెచ్చెర నతిశయించి, పిలుచునంత వారు ♦ ప్రియముమీఱ
నరిగి శివునితోడ ♦ సభ్యవహారంబుఁ, జెంది వీడెములను ♦ జెందిరంత. 197

మ. పరమేశానుమతోడ మూను లనుగుల్ ♦ ప్రాలేయశైలేంద్రభా
స్వరసంయోజితనూత్నమంటప మహోర్వ్యచ్ఛప్రకారంబులన్
బరమాశ్చర్యమెసంగఁ గన్గొని మహా♦నందంబునన్ బొంగి య
గ్గిరిరాజేంద్రుని దివ్యసూక్తులతులన్ ♦ గీర్తించి రెంతేనియున్. 198

—* మాయ కొండ వర్ణనము *—

ఉ. అంత దినాంతమై యులర ♦ నర్యమ కేవుఁ డపూర్వదిక్కుతిన్
సంతసమొప్పఁ జేర నది ♦ జానుగ మానసకపున్ నివాళి న
త్యంతముదంబుతోఁ గడిన♦నారతనంబుల దీప్తితీరనా
వింతగ సాంధ్యరాగమరిచి ♦ విశ్వవిమోహనమూర్తి భాసిలెఁ. 199

కీ. గగనమనుమల్లెపొదరి♦న ♦ గరిమమెఱయ
విరియఁబూసిన పుష్పప్ర♦కరమనంగఁ
దారకాబ్బంద మొంతేని ♦ ధాళధళ్య
మెసఁగఁ దనరారె దశదిశ ♦ లెసకమెసఁగ. 200

కీ. తనదువిభు వివాహమం♦దనువుగా స మస్తజనమరుదెంచిసం♦బరముఁగాంచు
చుండిరిఁక వారికందఱ♦కుబ్బుఁగూర్చు, గాముఁడువుమీఱఁ జందుర♦మామయమరె

సీ. స్మరునాజ్ఞభామినీ ♦ సమితిపై జాబిల్లి, చల్లిన వశ్యభ♦స్మంబనంగ
కాలపూరుషుఁడు రం♦గచ్ఛాద్రియంత్రంబు, నుండి జార్చిన వరి♦పిండియనఁగ
చారునిశాంగనా♦జఘనస్థలిన్ వారి, జారి కట్టిన చల్వ♦చీరయనఁగ
దర్పకాగతి వేళ♦ధరణీజంద్రుఁడు గూర్చి, నట్టిముత్యాలమేల్♦కట్టనంగ

కీ. సమయుథక్తుండు పార్థివ♦శర్వలింగ, మును శశిహిరణ్యకలశంబు♦బూని దుగ్ధ
మర్థినభిషేక మొనరించె♦ననఁగమిగుల, వెన్నెలదనర్చె జగమెల్ల♦వెల్లివిరియ.

కీ. శైలమహిలామణుల్ శివన్♦జక్కఁగా న, లంకరించి శివునితో వి♦లాసమెసఁగ
వాసమందిరమునుజేర్చ♦వాముదేవుఁ, డార్యఁజేకొని వేడుక ♦ లనుభవించె.

ఆ. అంత రజని డఱుఁగఁ ♦ నాకసం బెట్టిన్నై, యుందగించె దీపి♦కాంతువితతి
వెల్లనయ్యె వేఁడి♦వేలుపుపొడనూపి, మింటికెగసెఁదము ♦ తంటవాసె. 204

వ. మంగళవాద్యఘోషపురస్సరంబుగ నాఁ♦డై తాళికప్రార్థితుండై మహేశ్వరుండు. వాసాగారంబుఁబాసి కాల్యకృత్యములఁదీర్చుకొని జనావాసంబుఁజేర నంతము న్ను నుస్నాతులై ప్రాతర్విధులఁ దీర్చుకొని కైలాసగమనకాంక్షులై పరమేశ్వరాగమనంబుఁ బ్రతీక్షించుచున్న యధోక్తజాతిదేవాధ్యక్షులు మహేశ్వరునకుమ్రొక్కి ప్రయాణంబపేక్షించువుడు మహేశ్వరుం డంగీకరించినంతఁ గులాచలేశ్వండు దారసించి యిట్లభ్యర్థించె. 205

ఆ. పేదవారలనక♦ప్రియముతోఁ గొన్నిది,నములు దేవమునిగ♦ణములతోడ
నాదుమందిరమున♦నామనం బానంద, మొందనుండి చనుట♦యొప్పదేవ! 206

వ. ఇట్లు ప్రార్థించిన మీఁదట స్వల్పదినంబులుమాత్ర ముండి పరమేశ్వరుండు సకలనిర్వాణమునిచోదితుండై యొక్కనాఁడు జగమిమన్ బూని సప్తర్షులను హిమవంతుని పాలికిం బంచినంత.

—* పార్వతీ పరమేశ్వరుల కైలాస గమన సన్నాహము *—

క. వారలు గిరివరునకుఁ ద, ద్దారకు శివయాత్రఁ దెలుప ♦ దైన్యంబున న
వ్వారలు దుస్సహచింతా, భారంబున నపుడు మూర్ఛ♦బడిరి బడలుచున్ 208

ఆ. కొంతవడికిఁ దుహిన♦కుధరుండు దెలివొంది, తనదు సతినిఁ దేర్చె♦దాగిరీంద్ర
పత్ని వేగశివుని♦పాదంబులకుమ్రొక్కి, యిట్లువిన్నవించె ♦ హితవుమెఱయ

కవిరాజ విరాజితము
పరమ కృపానిధి!♦పాలనసేయుము♦పార్వతి నెంతో కృ♦పామతివై
యరయుచు దోమస♦హ్రములందును♦నాదటనోరుపు♦నందు తగన్
బరఁగభవంబు భ♦వంబున నీపద♦భక్తినిఁగాంచిన♦బాలవిభూ!
నిరతము స్వప్నము♦నెక్కొనినన్ శివ!♦నీకుభనామము♦నేమరకుఁ

సుగంధి మేనయిట్లు చాలజాలి♦మీఱఁబల్కఁ కూఁతు నీ
శాను కప్పగించి వగచెఁ ♦ జాలసేపు దీనయై
తానగేంద్రుఁడాపెకప్డు♦తాల్మిఁగూర్చి యంతయూ
త్రానుకూలపుం బ్రయత్న ♦ మాచరించె ధీరుఁడై 211

గీ. ప్రమథ భూతగణములు ను ♦ పర్వవరులు
మునులు మున్నగు వారలు ♦ మోదమొప్ప

స్వగణములతోడఁ బయనంబు ♦ సల్పియచటి
యువవసమునఁజేరి శివులకై ♦ యుండిరందు. 212

ఉ. అల్లనియింటి కాత్మసుత ♦ నంపఁగఁ జిత్తము గట్టిచేసి ప్రో
ద్యల్లలితాంబరంబుల న♦నర్ఘ్యసుమాల్మలఁ గూఁతు నద్రిరా
ట్పుల్లసరోరుహాక్షి గడు ♦ పొందికయొప్ప నలంకరించి భా
సిల్లఁగ నుత్సవంబొనరఁ ♦ జేసెను బంధుసతీచయంబుతో. 213

—* విప్రసువాసిని పార్వతికిఁ బతివ్రతాధర్మంబు లెఱింగించుట *—

గీ. అంతనొక పౌరవిప్రోత్త♦మాంగనామ
తల్లి మేనాత్మమెఱిఁగి భూ♦ధరకుమారిఁ
జేరి సాధ్వీవ్రతం బిట్లు ♦ చెప్పఁ దొడఁగె
మంజుతరసూక్తిమాధురీ ♦ రంజితముగ. 214

ఉ. తల్లి! పతివ్రతావ్రతవి♦ధానముఁ దెల్పెద నాలకింపు రం
జిల్లెడు నీవ్రతంబె శ్రుతి ♦ శీర్షములందును ధర్మసూక్తులం
దెల్లెడ నుత్తమంబనియు ♦ నిభ్యతమంబని పేరుచెందె ము
న్నెల్లకులాంగనాజనము ♦ లీవ్రతమే యొనరించి రిమ్మగన్. 215

*మ. అల సావిత్రి యరుంధతీసతియు లో♦పాముద్ర శాండిల్యయున్
జలజావాసయు సంజ్ఞ భారతి సతీ♦స్వాహానుసూయాశచీ
నలినాస్యల్ శతరూప మున్నగులస♦న్నారీవతంసల్ హిమా
చలుఁ జేపట్టినమేన యీవ్రతము ని♦శ్చల్ సల్పువా రమ్మరో! 216

క. వారందఱి పతివ్రత, మారాధనచేసి మిగుల ♦ నవనీస్థలిపైఁ
బేరును బెంపును గాంచిరి, శ్రీరంజిల సకలలోక ♦ సేవ్యచరితలై

సీ. విభుఁ డారగించిన♦పిదపఁ దత్పరిశిష్ట, మర్థి భోజనము సే♦యంగవలయు
మగఁడునిద్రించిన♦మఱియంతనిద్రించి, మనుముందుఁ దానమేల్♦కొనఁగవలయు

---

* టిప్పణి:— ముదం రాతీతి ముద్రా–రా ఆదానే – సానభవతీత్యముద్రా– విరహే పతి
శుశ్రూషాలోపే–అముద్రా–ఆసంతుష్టా–లోపాముద్రా–ముద్రయనఁగా సంతోషముగలది – భర్తృ
విరహకాలమందుఁ బతిశుశ్రూష లేమిచేత సంతసము లేనిదిగనుక లోపాముద్ర.

గురుబాల ప్రబోధిక.

ఆకారప్లేషవలన విశ్లేషము చేయఁబడినది.

పెనిమిటి గొట్టుచోఁ బెనఁగక విభు!దయ, సేయుమా యనుచు యాఁచింపవలయు
పతి దమ్మఁబిలిచినఁ బనులన్ని వదలి సాం,జలిబంధముగఁ జేరఁ బనఁగవలయు

గీ. భర్త పెప్పినవనిని సంభరముతోడ, నాఁజణమునందె పూనిసే యంగవలయుఁ
దొడరి పూజోపకరణ వస్తువులెల్లఁ, జెప్పఁబడకయె తానయో జింపవలయు

ఉ. మండనమున్ బొనర్పకయె మానిని భర్తను జూడఁ గూడదా
మండన మొందఁ గూడదు కుమారిరొ! దండ విభుండు లేనిచో
దండిగ భర్త దిట్టినను దా మది రోసమునొందఁ గూడదో
యండజయాన! వాకిటఁ గులాంగన నిల్వఁగఁగూడ దెన్నఁడున్ 219

మ. పరగేహంబుల కేగరాదు తమత స్త్వంబించుకే నొడ్ల కె
వ్వరికిన్ దెల్పఁగరాదు నాథుఁడి ది వ్యక్షేత్రతీర్థానుసం
చరణంబున్ బొనరింపఁగూడ దుపవా సంబుల్ వ్రతంబుల్ నిజే
శ్వరనిర్దేశములేక సేయఁదగ దో చంద్రార్ధబింబాలికా! 220

క. తీర్థార్థినియేన్ బతిపద, తీర్థంబును గ్రోలవలయుఁ దెఱువ సకలస
తీర్థంబులందె వెలయు య, థార్థంబిద్దాన సంది యము లేదంబా! 221

క. తివిరి సమాజంబులకు, త్సవములకుఁ జేరఁబోవఁ దగదెన్నఁడునే
నవసరము లేకసుంతయు, ద్రవిణంబును వెచ్చపెట్టఁ దగదుకుమారీ! 222

గీ. తెంపుతో దేవపిత్ర తిథిజనములకు
బంధుపరిచారబిత్తుగో వ్రాతమునకు
భోజ్యములను విభాగించి పూవుఁబోఁడి
దాను బోసేయవలయు ని త్యమును వినుము. 223

చ. పెనిమిటి పేదయైనఁ గడుఁ బెల్లుగ వ్యాధితుఁడైన వృద్ధుఁడై
నను గడుఁగృద్ధుఁడై యొనరి నఁ నెఱతుంటరియైన నబ్జలో
చన విడువంగఁ బోలదిఁక సర్వవిధంబుల భర్తృశేయమే
యనుదిన మర్థిఁగోరుచుఁ బ్రయత్నముసేయుట యొప్పు మానినీ! 224

గీ. హాయిగాఁ గూరుచుండి యే దోయభీష్ట
కేళియైయున్న విభునిఁ దా వేళఁ గనక
లేశపుంబని కోసమై లేవదీయ
వలవదెప్పట్ల సతికి బర్వతకుమారి! 225

సీ. చెఱఁగు మాసిన మూర్ణాళ్ళు ♦ చెలువ మగని
సముఖమునకేగి చూడఁగఁ ♦ జనదు తనదు
పలుకు పతివీనులకు వినఁ ♦ బడఁగఁ బలుకఁ
జనదు ముగ్ధేందుశేఖరు♦సాధ్వి! వినుమ. 226

క. నాలుగవ రోజున నుషఃకాలంబున జలకమాడి ♦ ప్రక్కున మగనిన్
బాలించి కనుటయెంతయు, మేలటుగాకున్నఁ గమల ♦ మిత్రుఁ గనఁదగున్.

సీ. పరగ సిందూరంబు♦పసుపు కుంకుమును శ్రీ, చందనం బగరు క♦ర్జలము లాక్ష
తమ్ములంబును గమ్మ♦తావిపూల్ దువ్వెన, యద్దంబు గంకణా ♦ లంది యలును
మాంగల్యతంతువు♦మట్టె లొడ్డాణంబు, ముంగెర తాటంక♦ములును రత్న
ములపేరులును ముత్య♦ముల పేరులును జడ,కుప్పెలు సవరముల్ ♦కొప్పనగలు

గీ. రైకలును మేలిముసుఁగులు♦రాజముఖికి,నిత్యసేవ్యంబులై యొప్ప♦నెలఁత మగని
యాయురభివృద్ధికై వీని♦హర్షమెసఁగ, సతము దాల్పఁగవలయుఁబ♦ర్వతకుమారి!

ఉ. చాకితతోడ నెప్పుడును ♦ సైరిణితోడ నుదగ్యతో విభున్
బైకొని పోరుసేయుచెడు ♦ భామినితో విధవావధూటితో
జోకగ సర్వమున్ దొరఁగి ♦ జోగిగఁ గ్రుమ్మరు నాతితోడుతన్
జేకొనరాదు విన్మిఁకను ♦ జెల్మి కులాంగన లీశ్వరప్రియా! 229

గీ. ఒంటిగా నెందునిలుచుండు♦టొప్పదెపుడు,నగ్నయైతీర్థమాడఁజ♦నదు వెలఁదికిఁ
గడవఁ దిరుగలి రోలు రో♦కలిని సాన,రాతి నసిపీఠిఁ గూర్చుండ♦రాదుసతికి

ఉ. అచ్చికబుచ్చికొప్ప మగఁ ♦ డక్కునఁ జేరిచి వేడ్కసేయఁగా
నచ్చట ముచ్చటల్ గనుచు ♦ హాయిమెయిన్ రహియించుచుండినన్
హెచ్చుగ నిక్కుఁజెంది విభు ♦ నెల్లిదమాడఁగఁ గూడదెంతయున్
నచ్చునటుల్ మెలంగవలె ♦ నాథుని నెమ్మది కెల్లప్రొద్దులన్ 231

గీ. భోగసమయంబునన్ దక్క ♦ పొలఁతికెపుడు
ప్రౌఢిఁజూపింపఁదగదాత్మ ♦ పురుషునెదుట
భర్తకెచ్చోట మోదంబు ♦ పరిఢవిల్లు
నండె యనురక్తయైసతి ♦ యమరవలయు

క. పెనిమిటి సంతసమునకుం,దినఁ జేడియ సంతసమున ♦ నెగడవలెన్ గుం
దున వందురుచుండినఁదా, నును బరితాపంబునన్ ♦ గనుట దగుఁగొమయున్

క. ఆపత్సంపత్తులయం, దోపికతో నొక్కపోలి కనుడఁగవలయున్
గాఁపురము పేదయైనను, రాపొందక ధీరయగుచు రంజిలవలయున్ 234

గీ. ఉప్ప నేయియుఁ దైలాదు లెప్పుడేని
శూన్యమగుడుఁ బతివ్రతా సుందరాంగి
మగనితో నవిలేవని మనసునొచ్చఁ
జేయరా దాఱడింబడఁ జేయరాదు 235

ఉ. ఉన్నతపీఠమెక్కి సతి యుండఁగ రాదిఁక దుష్టసన్నిధిన్
బన్నుగ నిల్వరాదు తన భర్తకుఁ గాతరవృత్తబోధనం
బెన్నఁడు సేయరాదు కడు హెచ్చుగఁ బెద్దలయొద్ద భాషణం
బున్నగు సేయరాదు వువుఁబోండ్లకు భూధర రాజకన్యకా! 236

క. అరవిందభవునికన్నను, సరసీరుహనయనుకన్న శర్వునికన్నన్
గరమధికుఁడు దనవిభుఁడని, కడివరనిభయాన యెఱుఁగఁ గాఁదగుమదిలో

ఉ. దవ్వులనుండి వల్లభుఁడు ధామముఁ జేరినయంతనే కడున్
జివ్వున స్నానమున్ సలుపఁ జేసి లసద్రుచిరాన్నపానముల్
మవ్వము గా నొసంగి కడుమానగుమస్తుల మేల్మిపేడెమున్
జవ్వని యిచ్చి పాదములఁ జక్కఁగ నొత్తవలెన్ మహేశ్వరీ! 238

క. మితముగ నొసంగుజనకుఁడు, మితముగనిడుఁదోడఁబుట్టు మితముఁగొడుకిడున్
హితముగమగండొసంగున, మితముగసౌఖ్యములఁబేర్మిఁ బొయి నిదిగనుమా!

గీ. విభుఁడె దైవంబు సతులకు విభుఁడె గురుఁడు
ధర్మతీర్థ వ్రతములెల్ల ధవుని కొలువె
యనుచు సర్వము విడనాడి యలరుఁ బోఁడి
విభుని నొక్కని భక్తి సేవింపవలయు. 240

సీ. పెనిమిటిఁ బాసియో దనముమెక్కినయోమ, మేపియైచరియించు మేదినిపయి
పరునిన్ మరగి మరు వనికిలోనైనయ, క్కోమలి ఘూకమూ కోటరమున
భర్తదన్ గొట్టిన బదులు గొట్టినారి, భూరిబిడాలమై పొడముఁబుడమి
పతితో జగడమాడి ప్రత్యక్తినిచ్చిన, పొలతుకగుక్కయై పుట్టుభువిని

గీ. పరునిఁ బ్రీగంటఁజూచిన పణఁతిగిల్ల, కన్నులొందిజనించుజ గంబునందు
నివుననీవని నాథుని నీతిమాలి, దెగడెడుగయాళిమూగయై తగజనించు. 241

క. ప్రాణంబు లేనిదేహము, మానుగ నెట్లశుచియగునొ ♦ మగనివిడినయ
బ్బానన యటు లశుచిత్వముఁ, బూను♦ననుచుఁ జెప్పశాస్త్ర♦ములు శివురాణీ!

క. ఆపెజనయిత్రిధన్యయు, నాపెగురుఁడు ధన్యుఁడీధ♦రావాసముపై
నాపెపతి ధన్యుఁడెంతయు, నేపె పతివ్రతయొ పుడమి ♦ నిండునిభాస్యా! 243

క. పితృమాతృవంశజులునున్, బతివంశ్యులు సాధ్విపుణ్య♦భాగ్యంబున స్వ
ర్గతిఁజెంది మేటిభోగము, లతులితముగనొందఁగలరు♦హరువిరిఁబోణీ! 244

గీ. శీలభంగం బొనర్చిన♦చేడె మాతృ, పితృకులమ్ములవారిని ♦ విభునికొలము
వారినిన్ బడదోయు న♦వారణంబు, గా నధస్థలమందు శం♦కరవధూటి! 245

గీ. ఎచ్చ పెచ్చటసాధ్వియూ♦నింతియడుగు,లీధరాభాగమునుస్పృశి♦యించు నెలమి
నచ్చటచ్చటఁబావనం♦బైసమస్త, దోషహరణక్షమంబయి♦తోఁచుఁబుడమి.

చ. పరమపవిత్రుఁడైన యల♦భాస్కరుఁ డాయమృతాంశుఁ డామరు
ద్వరుఁడగు గంధవాహుఁడు న♦వశ్యముగాఁ దమ శుద్ధిఁగోరి యి
ద్ధరను బతివ్రతాతనువుఁ ♦ దాము స్పృశింతురు నిక్కమింక న
ట్లుచువుగ నాసచేయు శుచి♦యున్ సలిలంబులు సాధ్వి తాఁకుకై. 247

క. పతివ్రతాదేహమందు లలితా, కృతు లింతులు చాలఁగలరొ♦గిన్ వినుము పతి
వ్రతయగు నాలుమహేశ్వరు, నతులితకారుణ్యసిద్ధి ♦ నమరున్ ధరణిన్. 248

క. గంగావగాహమును జే, యంగా దేహంబు పూత ♦ మగునెట్లుల న
ట్లుంగాదె సాధ్విఁగన్గొని, సంగల్మషమవియుఁ బావ♦నంబఖిలమగున్. 249

క. పతిదేవత యుమ యగాపెకుఁ, బతియగువాఁ డీశ్వరుండు ♦ పన్నుగనీదం
పతులను గొల్చునసీమ ని, రతమిష్టములొందిపుడమి♦రాజిల్లుఁగడున్. 250

గీ. నిగమము పతివ్రతానారి ♦ యగును బ్రణవ
మీశ్వరుఁడు క్షమసాధ్వియూ ♦ నిగురుబోఁడి
తపము పశుపతి సత్క్రియ ♦ ధరనపాంసు
లయువిదఫలంబు శివుఁడు క ♦ ల్యాణమూర్తి! 251

వ. ఇవ్విధంబునవ్విప్రాంగన పతివ్రతాధర్మంబులును దన్మాహాత్మ్యంబులు నుప
దేశించి వెండియుఁ దద్భేదంబుల నెఱింగింపఁ గడంగి యిట్లనియె. ఆర్యా!
వినుము పతివ్రతలు త్తమ మధ్యమ కనిష్టాధమ భేదంబులనాల్గు విధంబుల
బరంగుదురందు. 252

ఆ. పతినిఁ దక్కఁ నెవుడు । పరపురుషునిఁ గల, నేనిఁ దలఁప కన్యు।నీడుణంబు
చేయనట్టి సాధ్వి । చెన్నుగాను త్తమ, యనఁగఁ జెల్లు నవని।హరుమిటారి! 253

క. సుతువలెఁ దోబుట్టులవలెఁ, బితవలెఁ బెఱవారిఁగనుచుఁ।బెనిమిటియందఁ
ప్రతిమముగు భ క్తి నెఱపెడు, సతి మధ్యమయునఁగఁ జెల్లు । శైలవరసుతా! 254

క. వ్యభిచారము కులభామిని, కభిరూపము గాదటంచు । నాత్మ నెఱిఁగితా
విభుని భజింపుచు నుండిన, యిభయాన కనిష్ఠయనుచు । నేర్పడుఁబుడమిన్

క. పెనిమిటిభయంబుననను గుల, జనులభయంబునను బరుని।సాంగత్యము స
ల్పని వధు వధమాధమయని, యనుదురు ప్రజలెల్ల ధాత్రి।నగరాజసుతా ? 256

వ. ఇట్లనేక ధర్మసూక్ష్మంబు లెఱింగించి.

గీ. ఇత్తెఱంగునఁ బతిభ క్తి । నెఱిఁగినదువు, మమ్మిరో! సర్వవేదప్రి।యంబుగాఁగ
నఖలజగదంబ వీవతఁ।డభవుఁడిఁకను,నినుఁదలఁచి సాధ్వులౌదురు।నెలఁతలిలను

వ. నేను లోకాచార ప్రకారం బింతవట్టు నీకెఱింగించితి నని యూరకున్నంతఁ
భార్వతి పరమామోదంబునొందె. మేనకయు సమయోచితం బారసి ధైర్యం
బుచేసి ప్రయాణసన్నాహంబుఁ గావించి పార్వతి నాలింగనంబు నొనర్చి
కన్నీరునించె, పార్వతియుఁ దల్లిన్గాంచి కృపావచనంబు లుచ్చరింపుచుఁ
బెల్లుగ నలందురే గుసుమకోమలయగు పార్వతి రోదనంబుఁగాంచి బాంధవ
స్త్రీలును నాగరకాంతలును దేవపత్నులు మున్నగువార లెల్లరు చింతాదంతు
రాననలైరి సర్వజగత్ప్రభుండగు మహేశ్వరుఁడు నవ్వారి దుఃఖభరంబుఁజూచి
తానును గంటఁ దడిఁబెట్టె.

గీ. ఇట్టిసమయంబునందుఁ దు।హినగిరీంద్రుఁ
డాత్మజులతోడ నరుదెంచి । యార్యఁగాంచి
వెక్కసంబగు దుఃఖంబు । వెలయనాపెఁ
దనదు వక్షమునన్ జేర్చి।కొని రయమున 250

ఉ. తల్లిరో! యెట్లుబోయెదవు । తల్లినిఁ దండ్రిని నన్నదమ్ములన్
బెల్లుగ బంధువర్గమును । వేళ్మమునున్ విడనాడి యిప్పుడీ
యెల్లరునిన్నుఁ బాయఁగల । రెట్లు కనుంగొను జిన్నవోయెనీ
యిల్లును బట్టణం బివుడె । యే నెటుసైతు వచింపు మమ్మిరో!

గీ. అనుచుఁ గన్నీరుదొరుఁగమ♦హావ్యసనము,తోడవందురుచున్నట్టి♦తుహినభూమి
ధరున కధ్యాత్మత త్త్వంబుఁ♦దజ్ఞుఁడగుపు,రోధ బోధించె నాత్మని ♦రూఢిదనర

ఉ. పార్వతి తల్లిదండ్రులకుఁ ♦ బన్నుగఁ బెద్దల కెల్లవారికిఁ
గర్వములేక మ్రొక్కి కడు ♦ కన్నుల నీరొలుకంగఁ జింతిలన్
సర్వపురంధ్రు లద్రివరు ♦ సాధ్వియుఁ బుత్రులుఁ దద్వధూమణుల్
పర్వతశేఖరుండును గృ♦పన్ విలపించిరి కించతోఁగడున్ 262

ఆ. విప్రులంత మరల ♦ విజ్ఞానబోధంబు,చేసి లగ్న వేళఁ♦జెప్పనపుడు
ధైర్యమొంది తుహిన ♦ ధరుఁడు రప్పించెఁబ,ల్లకినిఁ గాళియెక్కి♦టకయి వేగ

—* శిష్యుడు పార్వతీదేవిన్ దోడ్కొని కైలాసంబున కేగుట *—

ఆ. పుణ్యకాంత లుమకు ♦ భూరిగా దీవెన, లిచ్చి యందలంబు ♦ నెక్కఁజేసి
రార్య మరల గురుల♦కందజేసిని మ్రొక్కి, వయనముఁ బొనర్చె♦భర్తవెంట

క. రాజోపచారముల గిరి,రాజు సుతకుఁ దనరఁజేసి♦రాణదలిర్పన్
బూజార్హములగు వస్తువు, లోజంగూరిచి యొసఁగి ♦ యుద్యత్ప్రేమన్ 265

గీ. తానుమేనయుఁ గొడుకులుఁ ♦ దత్సుతులును
నందొఱు విహార వనివఱ ♦ కరుగుదెంచి
వీడుకొల్పిరి బహువిధ ♦ విభవమెసఁగ
శివుఁడుచేరెను రజతాద్రి ♦ శిఖరమునకు. 266

క. అందలి గణవరు లమితా,నందముతో నెదురువచ్చి ♦ యధికోత్సవ మొ
ప్పం దుహినగిరిసుతాశివు, లం దగఁ జేర్చిరి మనోజ్ఞ♦లలితభవనమున్

వ. అత్తఱి మహేశ్వరుం డార్యాచిత్తంబునందలి గుహజనవియోగజన్యంబగుకుందుఁ
బాఁపంగడంగి,

గీ. పార్వతినిఁజూచి యిట్లనెఁ♦బ్రాణదయిత!, చూచితే వెండిగట్టు ల♦ట్లుల్లకుపట్టు
తలఁపువచ్చెనె యిచ్చోటు♦తలపునచ్చె, నే మనవిహారభూమి ప♦ర్వేందువదన!

క. హెచ్చగు పచ్చలతిన్నెలు, నచ్చపు వజ్రంపుగోన ♦ లల్లవె కనుమా!
మెచ్చులు గులుకుచు నడలన్. గ్రచ్చఱ నిటువచ్చెఁజూడు♦కలికి! నెవళ్ళన్.

క. నెత్తావులఁ బుత్తెంచుచుఁ, బొత్తుఁదెలుపు జాదిపొదల♦పొలపువఁగంచే
గుత్తులు గుత్తులు వండ్లివె, యెత్తుమనుచుఁ జూపుఁగాంచు♦మెలకల్వతరుల్.

క, పొందక్కుల్లలఁ జెంగలువల, నందమ్ములై యంచగముల ♦ హాళహిరవళిన్
విందుల్లకుఁ బిలుచుఁగొలకులు, విందువుగాఁ దే యొయారి! ♦ వేడుక నిచటన్.

క. రంగులరంగుల తామర, లుం గలువలు నలపు నంచ♦లున్ గ్రొంచములున్
రంగులరంగుల చిలుకలు, పొంగిపడెడునందుఁజూడు♦పుష్కరిణు లుమా! 273

క. అవి నొడివిన విని శంభున, కనిశంబును దయితయైన ♦ యఖలేశ్వరి యి
ట్లనె దేవ! మఱతునే నూ తనమేదిట నేను గొ♦త్త♦దానినె నీపున్. 274

క. ఏనను లోకాచారము, బూని నడువవలయుఁ గానఁ ♦ బుణ్యచరిత! నీ
వా నియతిఁ దలఁచి కడుదయ, తో నడువుము కార్యమెల్లఁ ♦ దుష్టిమెసంగన్

—* శివుఁడు దేవత లందఱికిఁ గట్నము లిచ్చి పంపుట *—

వ. అనిన మహేశ్వరుండు సుధాధారాస్వాదంబగు ప్రాణప్రియావచనంబున నమం
దానందంబునొంది యిట్లనియె. దేవీ!

క. భూషణములు శ్రుతులకుఁ బరి, పోషణములు దృఢవికాస ♦ బోధాగతికా
శ్లేషణములు సుఖసిద్ధికిఁ, బోషణములు మదికి నీ మృ♦దులభాషణముల్. 277

వ. అనుచున్నంత గణపాలుఁడు నానావిధమధురభోజ్యపదార్థంబుల నాయితంబు
చేసి వడ్డింపుడు నందఱు ప్రియంబంది భుజియించి విడెంబులనుగొని మహే
శ్వరునకు నమస్కరించిరి. పరమేశ్వరుండును యథాయోగ్యంబుగ నంద
ఱకుఁ గానకదుకూలాంబరమణిమయభూషణంబుల నుపాయనంబులిచ్చి లోకా
చారంబు ననుసరించి హరివిరించులకును వసిష్ఠాదిబ్రహ్మర్షులకును వందనంబు
చేసె. బ్రహ్మర్షులును బితామహాచ్యుతులును లౌకికమర్యాద ననుసరించి
పార్వతీపరమేశ్వరుల కాశీర్వచనంబు లొసంగిరి. వివాహంబున కరుదెంచిన వా
రందఱును హరివిరించనాదులతోఁ బరమేశ్వరానుజ్ఞ గొని తమతమ నివాసం
బుల కరిగిరి. మహేశ్వరుండును గణపాలుర మందిరద్వారంబును నియమించి
తాను మహామాయయగు నార్యతో విహారమందిరంబుఁ జేరి సుఖంబుండె. ఇట్ల
ఖల కల్యాణకారణంబును, శోకఘ్నంబును, నాయుర్ధనవర్ధనంబును బ్రమోద
కరంబును సకలజగజ్జేయమానంబును నగు పరమేశ్వరకల్యాణంబు మీ కా
మోదంబునఁ జెప్పఁబడియెనని సూతుండు శౌనకాదిమునీంద్రులకిట్లనియె.

—* ఫ ల శ్రు తి *—

క. ఈ సుచరిత్రం బద్భుత, మై సర్వారిష్టశమన♦మై యాయుష్యం
బై పర్వకామదంబై, భాసిల్లు యశస్యమగుచుఁ ♦ బాఠకుల కిలన్. 279

సీ. ఎడఁబాటులేక పెల్లడరుచుండెడిదీర్ఘ, రోగియౌమనుజుఁడా రోగ్యమొందు
జోడుసేకుఱక సంక్షోభంబుతోనున్న, పురుషుండు పెండ్లాడుఁ బుణ్యసతిని
సంతానమేలేక చాలఁగృశించు దం, పతుల కిష్టంబుగా నుతుఁడుపొడముఁ
గుడువఁగూడును గట్టఁగోకయులేని శు,ష్కదరిద్రుఁ డతులభాగ్యంబుఁజెందు

గీ. ప్రబలదుఃఖాకులుండగు వాఁడు దుఃఖ, శాంతినిన్ గొను నపమృత్యు చకితుఁడైవ
వాఁ డకాలపుమృత్యువు వాతఁబడక, మను నెవండీకృతినిఁ జది వినను వినిన.

క. వినుపించు నెవఁడు నిత్యము, జనములకీ శివవివాహ చరితము శుచియై
వినునిత్య మెవఁడు శుచియై, చనఁగల రవ్వారు తుదకుశర్వునిపదమున్

వ. అనిచెప్పినంత శౌనకాది మహామును లవ్వలికథను జెప్పుమనుటయు

మ. చరగుర్వీశ్వరపూజనాభిరతభా స్వద్దివ్యచేతోంబుజా!
హరనీహారపటీరహారశరద భ్రాదభ్రకీర్తిప్రభా!
నిరతాన్నోదకదానతోషితజనా! నిత్యప్రియాలాపనా!
యురుగానోచితవర్తనా! హరితగో త్రోద్భూత! భాస్వద్గుణా!

గద్య. ఇది శ్రీ బుధజనవిధేయ ముదిగొండ నాగపీరేశ్వరనామధేయ
ప్రణీతంబైన శివపురాణంబందలి పార్వతీఖండంబునఁ
బంచమాశ్వాసము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాభ్యాన్నమః

శ్రీ శివపురాణము

కుమారఖండము

పర్వమాశ్వాసము

నిగమాగమసముదిత
మానితధర్మాచరణస॥మాహిత హృదయా!
నానాశిష్యాప్తమో
ఘానూ! శివమూర్తి! వీర॥భద్రారాధ్యా!

వ. అక్కథకుండు శౌనకాది మహాముల కిట్లనియె,

గీ. గిరిజఁ దోడ్కొని క్రైలాస॥గిరికి శర్వుఁ
డరుగుదెంచి సుఖంబుగ ॥ నచట నేమొ
నర్చె నాకెతీఁగింపుము ॥ నలిననూతి!
యనుచు నారదుఁడడుగ ని॥ట్లనియె నజుఁడు 2

క. నారద! చెప్పెదవిను చె.న్నార దయావిభవుఁడైన ॥ యభవునిచరితన్
దారకదనుజవధార్థము, దారకు నసమానశక్తి ॥ ధరుఁగనుటయునున్ 3

క. సురలెల్లరుఁ దమనగళుల, కరుగుడుఁ జంద్రార్ధమౌళి ॥ యమరుల బాధల్
పరిహారము సేయఁగ మది, నరసి కృపావిశేషుఁడగుచు॥నంత రయమునన్. 4

—* శివుఁడు మణిభవనంబందుఁబార్వతితో సౌఖ్యమొందుట *—

చ. అనుపమదివ్యరత్నముల॥కాస్పదమై యలరారుచోటఁ జం
దనరసకేళికాస్పదవ॥దాతమణీమయమైనచోట నూ

తనవికచప్రసూనదళ◆ తల్పవిభాసితమైనచోటఁ బా
వనతరుమంజరీప్రకర◆బాలసమీరము లొప్పుచోటునన్

క. భోగసుఖదోపకరణ, శ్రీగరిమనెసంగుచోటఁ ◆ జేతోజక్రీ
డాగతుల కర్హతరమై, రాగిలుచోటన్ మనోహ◆రంబగు చోటన్

క. గిరిరాజరాజతనయయు, బరమేశ్వరుఁ డతనుభోగ◆పారీణుండై
సురతక్రీడలఁ దేల్చెను, సరవిగ నొకవేయిదివ్య◆సంవత్సరముల్ 7

క. శివదేహస్పర్శంబున, శివుఁడు బ్రమోహాంబుఁ జెందుఁ ◆ జిరకాలం బా
శివుదేహస్పర్శంబున, శివయుఁ బ్రమోహాంబుఁ జెందు ◆ జిరకాలంబున్. 8

ఆ. చాలఁగాల మిట్లు ◆ జరుగఁగా నద్రిజా, శంకరులకు నొక్క ◆ క్షణముపోలె
నరిగెనంత దివ్య◆వరులు మేరువుఁజేరి, గొడఁగఁదొడఁగిరవుడు ◆ గొడవయడర.

చ. చలనమొకించుకేనిఁ గనక ◆ స్వాత్మమునందు రమించు నీశ్వరుం
డిలమన కార్యసిద్ధికయి ◆ యే గిరికన్యను బెండ్లియాడి వె
గ్గలముగ నాపెతో సతము ◆ కామసుఖంబులఁ జెందుచుండె వే
ల్పుల కడగండ్లఁబాప నొక ◆ పుత్రకుఁ గాంచకపోయె నింతకున్. 10

క. అనియిటుల శైలకన్యా, మనసిజ హరసంగతుల న ◆ మరకుల తిలకుల్
వినుచుఁ దడవౌట కెంతయు, వనరుచు గుమిఁగూడియొక్క ◆ వాసరమందున్.

—*దేవతలు కుమారోత్పత్తికై విష్ణుమూర్తిఁ దపఃకష్టంబులఁ జెప్పికొనుట*—

గీ. అజునిదోడ్కొని నారాయ◆ణాంతికమును, జేరివందన మొనరించి◆భూరిదుఃఖ
భరముచేఁగడుపొగులుచుఁ◆బరగనిట్లు, చెప్పికొనిరార్తమూర్తులై◆శ్రీవిభునకు

క. హరి! వేయిదివ్యసంవ, త్సరములనుండియును శివుఁడు◆శైలతనయతో
సురతక్రీడలఁ బెనఁగెడు, విరమింపఁడు మాన్పఁ డకట◆వేల్పులవెతలన్. 13

ఆ. పుండరీకనయన! ◆ పోలునే! నీవును, దయను దప్పి మమ్ముఁ ◆ దలఁపకుంట
రమ్మి పోదమివుడు◆రాజతగిరి కుపా, యమ్మునరయు శివుద◆యన్బడయఁగ.14

వ. అనిన నిలింపులకు వైకుంఠుండిట్లనియె.

చ. అలమట మానుఁడింకఁ గరు ◆ ణాత్మకు శర్వు భజింపుఁ డిప్పుడా
యలఘుననుగ్రహంబున ర ◆ యంబుగ భద్రముగల్గు నీశ్వరున్

గొలిచెడు వారికెప్డు సమ । కూరు శుభంబులు వాయుదుర్గతుల్
పోలియుదు రాయతానలని । భూల్ దివుపీరు లుదగ్రకోపనుల్. 15

గీ. తీవరముసేయఁదగ దిప్డు । దివ్యులార!, కాలపరిపాకమొందిన । కార్యమెందు
సిద్ధిఁగాంచుఁ దదన్యంబు । చెడును దీని, నెఱిఁగి యోచిమిఁగావింపుఁ । డిద్ధమతులు!

వ. వెండియును.

గీ. శంకరుం డిప్డు సంభోగ । సక్తుఁడగుచు, నవవరతము రతంబుల । నలర నెవఁడు
భంగమొనరింపఁజాలెడు । ప్రభుఁడె పూర్ణ, వర్ష సాహస్రమున రతి । వదలునిజము,

క. శక్తిశివుల సంయోగము, యుక్తం బది సకలవిష్ట । పోత్కరసుఖమున్
వ్యక్తముగఁగూర్చు నిది సు, వ్యక్తము పరికించి పాయుఁ । డాత్మవ్యథలన్.

వ. ముఖియును.

క. స్త్రీపురుషసురతభంగపు, రాపంబున కెవ్వఁడేనిఁ । బాల్పడు భువినా
కాపురుషుఁ డొందు నిరయము, స్త్రీ పుత్రులఁ గోలుపోవు । సిద్ధంబు సురల్!

క. మున్నల దూర్వాసుం డను, సన్నుతుఁడు ఋషీశ్వరుఁడు । శక్రుని రంభా
పున్నాగగతి సురతసం, పన్నుని విడఁదీసి కుడిచెఁ । బ్రతిఫలము వెసన్. 20

గీ. భార్య గడతేఱి వేఱొక । పడఁతిఁ బెండ్లి
యాడి యొకవేయి దివ్యహా । యనములకు వి
యోగజనితజ్వరముఁ బాసి । యూరటఁగొనెఁ
బలుపు రిబ్బంగిగాఁ బ్రతి । ఫలముఁ గనిరి. 21

క. సకలమునిసేకసాధ్యం, బకలంకముగాఁగ సృష్టి । కాధారం బీ
యొకటియొకఁడ! యిద్దానికి, వికలతఁగూర్పంగఁ దగునె । విబుధప్రవరుల్. 22

వ. కావున త్వరపడక మీ మీ నివాసంబుల కరుగుఁడు. సంపూర్ణవర్షసహస్రం
బందుఁ గైలాసంబున కేగి యమ్మహాదేవుని వీర్యంబుఁ బుడమిపయిం బడఁ
జేయుం డవుడు స్కందుడనఁ గుమారుండు పొడము దాన మన కభీష్టసిద్ధియగు
నని జనార్దనుం డుపదేశించి యంతఃపురంబున కరిగె. బ్రహ్మాదు లెల్లఁ దమనివా
సంబులకేగి రంతఁ గొన్ని నాళ్ళకు శక్తిశక్తిమంతులసంతత విహారంబునకు
సశేషగజకచ్ఛపంబగు ధరాతలంబుపీడితంబై జగత్త్రాణంబగు సమీరణంబు
స్తంభింపుడుఁ ద్రిలోకజనంబు భయాక్రాంతంబై పితామహున్ జేర నతండు

నారాయణున్ బురస్కరించికొని దేవతలతోఁ గైలాసంబుఁ జేరుడు నంతఁ గమలాకాంతుండు శివద్వారంబుననున్న గణపాలురకు మ్రొక్కి యిట్లనియె.

క. శంకరకింకరులారా!, సంకటహరులార! శర్వ ♦ సాన్నిధ్యం బా
తంకమున వనరు మాకిట, శంకింపక కూర్చుఁడయ్య ♦ సత్వరము కృపన్. 24

వ. అనిన గణాధీశ్వరు లిట్లనిరి.

క. హరి! వినుము సర్వలోకే, శ్వరుఁడు హరుం డిందు మమ్మ్ ♦ స్థాపించి మహే
శ్వరితోఁ బరంప నంతఁ బురమున నివసించె నివుడు ♦ పోరా దటకున్. 25

వ. అనిన విని చేయునది లేక చింతాగ్రస్తుండై నారాయణుండు శివగణంబులకు వినతుండై మ్రొక్కి యొక్కించుక సెలవొంది దేవతలతోడఁ బ్రతీహారంబు దుండియే యూర్తవాక్కులతోఁ దారస్వరంబున నిట్లఖిలలోకేశ్వరు నుద్దేశించి మ్రొఱవెట్టుకొనియె. 26

—* విష్ణ్వాదులు కైలాసమణిభవనద్వారమందుండి మొరవెట్టుకొనుట *—

గీ. ఏల వందారుకల్పక! ♦ యిప్పటికిని, మాదువెతలనుదీర్పఁగ ♦ మఱచియుంటి
వసురపీడితబృందార ♦ కాళికీవె, శరణ మేజాగుసేయక ♦ సాఁకుమిఁకను. 27

క. సురసిద్ధసాధ్యమనుజా, సురయక్షపతంగదంద♦శోకనికరభా
సురగీతపుణ్యచరితా!, సురచితసకలాబ్జజాండ! ♦ చూడుమిఁక దయన్. 28

వ. ఇట్లు బహుప్రకారంబుల వినుతిపూర్వకంబుగ దేవతలంద ఱొక్కమ్రొఱుంగున మ్రొఱవెట్టుకొనుటయు నెక్కుడు కోలాహలధ్వనియగు టాలించి భక్తవత్సలుండగు పరమేశ్వరుండెఱింగి సంభోగవిరతిన్ జేయనెంచి పార్వతీ భయంబున సంకోచించియు నెట్టకేలకు సురతంబుమాని గృహద్వారంబుఁ దటియఁజొచ్చి బృందారకులకు దర్శనంబొసంగి యిట్లనియె. 29

— * శివుఁడు దేవతలమొరవిని యోగముచే వీర్యంబుఁజార్పుట *—

గీ. ఏమివచ్చితి రిచటి కు ♦ పేంద్ర! పద్మ, సూతి! నై లింపగణముతో ♦ సుఖమెయిమీరు
చిన్నవోయిన మొగములు ♦ చెన్నుదటిగి, కానిపించునున్నవ ♦ క్కటకు మేవుఁడు.

వ. అనిన గోవిందప్రముఖులగు బృందారకులంద ఱిందుధరపాదారవిందంబుల కానందంబుతో వందనంబు లొనర్చినయంత. 31

గీ. దూయమాన మనంబుతోఁ దోయజాతుఁ, డిట్టులనియెమ హేశ! నీకెఱుఁగరాని
వృత్తమున్నదె సకల హృద్వేశ్మవాసి, వగుచు మమ్మడుగంగ నీ కవసరంబె?

చ. కొమరునిఁ గాంచకుంటి విటు ఘోరపురక్కసుబారిఁ జిక్కి పా
రము గనరాని దుఃఖమున రాపిడిఁ జెందుచు నుంటి మింక శీ
ఘ్రముగఁ గుమారుఁగాంచు యమరప్రియమున్ బొనరింపు దుర్మదో
ద్యమునిఁ వధింపు తారకునిఁ దత్పరివారము లోకరక్షకై. 33

చ. అనిన హరుండు చిత్తమున నక్కటికంబునుజెంది యిట్లనెఁ
దనుష్మ ముకుంద! మామకపు వీర్యము మస్తకమందె యున్న దై
ననుఁ గ్రహియించువారలఁ గనన్ దగు నిప్పుడె యోగశక్తి మో
చన మొనరింతునం చపుడు జార్చెను శుక్రము స్వర్ణవర్ణముగ. 34

చ. అనలుఁడు నిర్జరానుమతి నా శివవీర్యమునున్ గపోతమై
యొనరఁగ మ్రింగె నంత నమనోత్తములందఱుఁ గొంతకొంత భా
దనమొనరించి రప్డు వసుధాధరపుత్రి విభుం డటన్ విలం
బన మొనరించు టూరసి జవంబునఁ జ్చి కనెన్ సురావళిన్.

—* పార్వతీదేవి దేవతలను శపించుట *—

ఉ. ఓరి దురాత్ములార! వినుఁ డో యసురాధములార! మీరిటుల్
నారమణున్ హరున్ గొలిచి నాదు విహారము వమ్ముచేసినా
రోరిమిఁదక్కి స్వార్థపరతోఁ నన్ను డిగింపఁ జేసి యే
తీరున శ్రేయమొందెదరు? దీర్ణతరార్తిమతుంగకీ ధరన్. 36

క. నను వంధ్యనుజేసిన యఘ,మున నిప్పటినుండి మీరు పొలఁతులు చూలున్
గొనకుందురుగావుతఁ గడు, ననరుదు రెంతయును బుడమి వంధ్యాత్వమునన్.

గీ. ఇట్లు నిర్జరులను శపియించి పావ,కునిఁ గనుంగొని యత్యంత కుపితయగుచు
శాపమిడె నోరి! శివవీర్యజగ్ధి! సర్వ,జగ్ధివగు దీవు భువి జనుప్పన్ దొరంగి,

చ. అని యిటు శైలకన్యక హుతాశనుతో సకలామరవ్రజం
బును శపియించి నాథుఁ గొనిపోయెఁ దదీయవిహారమందిరం
బున కటమీఁద శంకరునిఁ బొందికఁగొల్చి గణేశుఁడన్ గుమా
రునిఁగని తాపమున్ విడె మరుద్గణ మెల్లరు భాగు భాగనన్.

సీ. అక్కతను సర్వమును వేఱొకప్డు చెప్పు వాఁడ నిపుడు వినుం డిఁక బాహులేయ
జన్మచరితంబు దైతేయసంహృతియును, దేవతలకెల్ల దుఃఖంబు తీఱుటయును,

ఉ. వేలుపు లంత నీశ్వరుని వీర్యము క్రిందుగుటచేతఁ జాలఁగాఁ
గాలుచు నిల్వఁజాలక జగద్గురు శంకరుఁగూర్చి యెక్కుడౌ
జాలిదవర్పఁ బ్రార్థనము సల్పఁగ స్వల్పితకల్పశాఖ యా
కాలహరుండు వాకిటికిఁ గ్రచ్చఱవచ్చి కనెన్ నిలింపులన్. 41

వ. అంత దేవత లీశ్వరున్ గాంచి యాతురులై మ్రొక్కి యిట్లనిరి.

ఉ. దేవ! మహానుభావ! భవదీయ మహోజ్జ్వల వీర్యమున్ మహా
శావళిచిత్తత మెసవఁ జాలదహించుచునుండె నద్ది మా
కీవిధముఁ భరింపఁ దర మెట్లు కరంబు భరంబు తండ్రి! నీ
వీ వగఁ బాపి యెట్లయిన నేలుము బాలశశాంకశేఖరా! 42

క. లేకున్నఁ జత్తు మిత్తఱి, లోకేశ్వర! నీవుగాక లోకంబున నీ
నాకనివాసుల యలజడిఁ, బోకడఁచు ఘనుండొకండు పొసఁగునె యెందున్.

ఆ. అని దహింపఁబడుచు నార్తిచే దహతహ, పడుచునున్న నాసుపర్వవరులఁ
గాంచి వేగసపుడు కారుణ్యమెదనెంచి, భక్తవత్సలుండు పలికె నిటుల.

క. ఓహరిసాయ! యోయమ! యో, వాహీకృతమకర! యోసుపర్వవరేణ్యుల్!
మోహమునఁదిసిన వీర్యము, బాహిరమునఁ గగిక్కుఁడవని బాముదొలంగున్

చ. అనుడు నిలింపు లంత పడి నా శివవీర్యముఁ గగిక్క నద్ది కాం
చనమయి యంబరం బెగసె సర్వసువర్వులు బాముఁ బాసి శ
ర్వుని వినుతించి గీములకుఁ బోయిరి పావకుఁ డొక్కఁ డప్డు శం
భుని యనుకంపఁ జేకొనఁ భూరితరార్తి వహించి భీతిమై. 46

ఆ. శివునిఁ జేరఁబోయి చెమోడ్పురచియించి, నేరమికిని సైచు నిష్ఠఁజూపి
దాహమార్పు దేవ! దానుఁడఁగానొకో, కరుణఁబరపుఁ మెగ్గుఁగడపుమిఁకను

—* అగ్నిదేవుని క్షోభం బారసి శివుఁడుపాయము సెప్పుట *—

వ. అని యిట్లు దీనుండై యర్థించిన యగ్నిన్‌గని కనికరంబుతో మహేశ్వరుండు
మోఁజించి యిట్లనియె. 48

క. అనుచితగతి నా కేత, స్సును మెక్కితివట్లు వెరుగఁ ♦ జూడక యగ్నీ!
ఘనతరదావాం బివుడి, ట్లొనఁగూడిన దైనదలఁకు ♦ నుడిగి వినుమిఁక నీ. 49

వ. ఎలనగవుతో.

క. కొలఁది దినంబులలో ను, జ్జ్వలతరమీ వీర్య మొక్క ♦ చక్రస్థనిని
ర్మలగర్భ మొందు నాతఁడు, మలమటచను నీదు దాహ♦మాఱు హుతాశా! 50

ఉ. నావుడు మొక్క యాత్మసద ♦ నంబునకున్ జని యీశ్వరోక్తులన్
భావమునందు నిల్పికొని ♦ భామ యదెవ్వతో నాదు ప్రాణర
క్షావహమూ ర్తి యంచుమదిఁ ♦ జాలఁదమిన్ దలపోయుచుండఁగా
దైవయు క్తి స ప్తముని ♦ తల్లజులొక్క యహంబునందొగిన్. 51

ఉ. చేడెలతోడ స్వర్ధునికిఁ ♦ జేరి ప్రియంబున నందు మజ్జనం
బాడి సమ స్త దివ్యులకు ♦ వాయ్యము లీయఁగ స ప్తజిహ్వునిన్
బోడిగఁ జేర్చి యూహాతులఁ ♦ బొందుగఁ దన్ముఖమం దొసంగఁగాఁ
దోడనె యగ్ని వేల్పులకుఁ ♦ దుష్టిగ వాని నొసంగె నయ్యెడన్. 52

—* అగ్ని స ప్తర్షులభార్యలఁజూచి మోహించుట *—

ఉ. ఆసమయంబునందు రుచి♦రాంగవయఃస్సునిలాసహాసశో
భాసముదీ ప్త లామునుల♦భార్యలు మానులకేవలక్ సము
ల్లాసవిభాసితాకృతి మొ♦లంగ ననంగశరాతితార్తివి
త్రాసితచిత్తుఁడై వడి స♦దాగతిమిత్రుఁడు బాళిమీఱఁగన్. 53

ఉ. ఎందునునేనిఁ గాంచితినె ♦ యిట్టి యపూర్వవిలాసవిస్ఫుర
త్సుందరకామినీమణులఁ ♦ జూచిన నేమిఁక భాగ్య మిట్టివ
ర్షేందునిభాస్యలక్ గలిసి ♦ యింపుజనింప రమింపకున్న నా
డెందము కుందడంగునె ఘ♦టిల్లునె మోద మభంగభంగిగాన్. 54

ఉ. అన్ననవిల్తు విభ్రమము♦లాకృతులన్ ధరియించి యిట్టు లా
సన్నములయ్యెనో యనఁగఁ ♦ జక్కని సన్నని కౌను లందమా
యున్నత పీవర స్తనము ♦ లుద్ధతచారునితంబబింబముల్
కన్నులఁదన్పు ముద్దుల మొ♦గంబులు గల్గినవార లీ సతుల్. 55

ఉ. ఏనిఁక వీరి కొగిళుల ♦ నెవ్విధిఁ జేకొనువాఁడ నెట్టు లీ
మానిను లాత్మనాథుల స♦మర్థులఁ బాసి ననున్ వరింతు రె

ద్దాన మదీయమా నతను తాపము పాయు నిఁకేమొనర్తు నా
మానస మెక్కుఁ డా ర్తిమెయి ప్రమగ్గుచునున్నది యొక్కతీరుగన్. 56

గీ. అనుచు నక్కాంతలను స్వశిష్యాగ్రములను
డాయఁగా నెంచు మునులదృష్టపర్దీప్త
తేజములఁ గాంచి చకితుఁడౌ దీనదశను
జెంది యేమి యొనర్పఁగఁ జేవదక్కి. 57

క. మునివరుల హోమకృత్యం, బనువుగ నెఱవేఱ నగ్ని యాస్థలివిడి పా
వనమైనయొక్క వనతల, మును జేరి కడున్ విరాళిఁ బొగలుచు వేగన్.

వ. అందు జలంబుల మునింగి ప్రాణంబులఁ బాఁపికొన సమకట్టుడు నంతఁ బరమ పతివ్రతయును దత్పత్నియు నగు స్వాహాదేవి విభునియాశయం బెఱింగి తన యోగబలంబున సప్తర్షులలో నొక్కఁడగు యంగిరసుని కళత్రంబురూపంబుఁ జెందివచ్చి పావకున కిట్లనియె. 59

* స్వాహాదేవి యాగ్నిఁ మునిభార్యారూపంబున నగ్నిదేవునితోఁ గ్రీడించుట *

క. మునితల్లజుఁడగు నంగిర,సునిదారను మొన్న నిన్నుఁ జూచినది మొదల్
గొని యేను నాదు చెలులును, ఘనతరమగు మన్మథాగ్నిఁ గ్రాఁగితిమి విభూ!

చ. చెలువుఁడ! నీవయిఁ దగిలె చిత్తము నాకును నా వయస్యలా
చెలువల కట్లు నీమదియుఁ జెన్నుగ మాయెడ బాళిఁగాంచుటన్
దెలిసి భవత్సదేశమును దెంపునఁ జేరినదాన మించుపో
కల వెరి వేకిఁబోకఁడచి కామసుఖంబులఁదన్పు నన్నిఁకన్. 61

గీ. నన్నతనుసౌఖ్యములఁ దేల్చి నాదుచెలుల, నట్లుదన్పుము భవదధీనాత్మలగుచు
వారలున్నారిచట హవ్య వాహా! నీవిఁ, కన్యమించినఁ బ్రాణంబు లాసివడము.

వ. అనినంత

క. కడుఁబేద పెన్నిధానముఁ, బడసినయటు లాపెఁగాంచి పావకుఁడు మదిన్
గడుమురిసి కామకలలన్, దొడరి సుఖించెను గరంబు తుష్ట యెసంగన్. 63

వ. అనంతరంబందు స్వాహాదేవి తక్కిన యేవుర రూపంబులతో నగ్నిభట్టా రకునిఁ గలిసి సుఖించి యవల నరుంధతీ రూపం బలవడకున్న మిన్నకుండె. వీతిహోత్రుండును దనయందున్న మహేశ్వర వీర్యంబంతయు మునిపత్నుల

రూపంబుననున్న స్వాహాదేవియందుంచి దాహంబుఁబాసె. స్వాహాదేవియును భర్తృవిముక్తంబును నతిదుస్సహంబునునగు పారమేశ్వరవీర్యంబు నిజగర్భంబందు భరింపఁదగ్గ శ్వేతాద్రి శిఖరంబునఁ జార్చి వేదనఁబాసె. శ్వేతాద్రియు నవ్వేఁడిమికోడి మరుత్సహాయంబున నద్దాని వియన్నదినిఁ బడఁద్రోచె.

క. గంగయు దుర్భరమైన భు, జంగవిభూషణుమ హోగ్రసమధికతేజ
స్సంగమున ఘోర్వఁజాలక, భంగంబుల దానిఁగాశ వనిఁబడఁజిమ్మెన్. 65

వ. అందమ్మహాతేజంబు పెద్దకాలంబునకుఁ బరిపాకంబగుడు. 66

—* శ్రీ కుమారస్వామి జననము *—

క. శ్రీమార్గశీర్ష సితమ, ష్టీమానిత సమయమందు శివతనయుఁడు తే
జోమండితసర్వాశా, స్తోముఁడు జన్మించె సకల సురలుప్పొంగన్. 67

క. చారుమణిమూళులొప్పెడు, నాఱుమొగంబులును నాయు ధాఢ్యములగురెం
డాఱుకరంబులు రవిశత, భారంజితగాత్రమమరి బాలుండలరెన్. 68

శా. శ్రీమంతుండయి సుందరుండయి జగత్పూజ్యోదయోపహుండై సుర
స్తోమాపద్వినివర్తనక్షముఁడు నై శూరావతంసుండునై
భీమాత్యుత్తమవిక్రమాస్పదుఁడునై విస్ఫూర్జితాశాంవ్రజుం
డై మృత్యుంజయనందనుం డలరె నైశ్వర్యాత్మంబు లల్లాడఁగన్. 69

క. దివినుండి పుష్పవర్షము, లవిరళగతిఁ గురిసి రమరు లత్యద్భుతవై
భవమొప్పఁగ సంగీత, తన్నవముల గంధర్వవరులు సల్పిరి వేడ్కన్. 70

వ. అంత.

చ. జనులు మునీంద్రగేహినులు సత్వరసజ్జ వరించి వచ్చి యి
వ్వని సురతంబులోంది యొక పాపనిఁ గాంచిరనన్ మునీశ్వరుల్
మనములఁ గించనొంది యవమానమతిన్ దమ పత్నులన్ రయం
బున విడనాడి రాసతులు పొక్కఁగ భూరివిషాదవేదనన్. 71

గీ. ఆత్మనాథులచేఁ బరిత్యక్తలైన, మునిసతులఁ గాంచి యగ్నిభామిని వనరుచు
మునులకడకేగి నేనమీబోఁట్లబోటి, బోటినై యలరితి నా వి భుసముఖమున.

వ. తావున.

క. అకలుషచరిత్రలగు నా,త్మకళత్రంబులను బాయఁ దగునే విఁరల్
సుకృతాత్ములార! వేగఁ గి,నుకమాని కొనుండు గేహి నుల జనములరన్. 73

క. అని బ్రతిమాలిన విని తమ, మనముల నిక్కఁబెట్టఁగియు ♦ మానివరులు భూ
జనుల దురుక్తుల కాత్మం,బున రోసి గ్రహింపరైరి ♦ పొలఁతుల మరలన్. 74

—* షట్‌కృత్తికలు కుమారునియొద్దఁజేరి స్తన్యంబు లిచ్చుట *—

వ. అంత నా యతివలు.

గీ. గాంగతీరంబునన్ శర♦కాండమందుఁ
బొడమిన కుమారుఁ గాంచఁగఁ ♦ బుణ్యసతుల
చనుమొనలు పాలుచేవుడుఁ ♦ జక్కనవుడు
బాలునకుఁ బాల్‌గుడువఁ బ్రేమ♦భరితలగుచు. 75

గీ. అందఱొక వేళయందె♦ స్తన్యంబొసంగ, రాకుమారకుఁ డాఱు వ♦ క్త్రములతోడ
నాఱుగురుకృత్తికలమదుల ♦హరుసమొందఁ, బాలుఁద్రావెను లోకక♦లీలమెఱయ

వ. అవుడు జగన్మంగళవిగ్రహుం డగు నక్కుమారున్ గాంచి యవ్వార లిట్లనిరి.

ఉ. అన్న! కుమార! మేము కుల♦టాకృతి నగ్గికి నిన్నుఁగంటిమం
చు న్నెఱిమోఁతి దుర్జనులు ♦ చూడక నాడిన నిందకై విభుల్
బన్నములాడి మమ్మిటులఁ ♦ బాసిరి మాకిఁక దిక్కు నీవె మ
మ్మెన్నికమాఱు దల్లులుగ ♦ నెంచి కృపామతిఁబ్రోవు మిమ్ముగన్. 77

ఆ. అనుడు శంభుసూనుఁ ♦ డనియెను వారల, కనఘు లీకృతల్లు ♦ లాత్మజుండ
మానుఁడింకఁ బెతలఁ ♦ బూనుఁడు సంబరం, బంబలార! గుణక♦దంబలార! 79

వ. అని వగనుడిపి వారలనోదార్చి తనచెంతనుంచికొని శరంబు గారవించుచుండె.

ఉ. అత్తఱిఁ బద్మజుం డతిశ♦యమ్మగు హర్షముతోడ వచ్చి యా
చిత్తజవైరిపుత్రునకుఁ ♦ జెల్వుదలిర్పఁగ జాతకర్మమున్
హత్తినవేడ్కఁ జేసి సలిపె ♦ నగ్నియు బాలునిఁ దారసించి దీ
వ్యత్తరశక్తి శక్తినిడె ♦ హర్షభరంబున మిన్నుముట్టుచున్. 81

వ. అంత హిరణ్యగర్భుం డాబాలకుని కివ్విధంబుగా నామకరణం బొనర్చె. 82

సీ. సురలకై ముక్కంటి♦శుక్రంబుస్కందమై,యవతరించుటస్కందుఁ♦డనఁగబరఁగు
నగ్నిగర్భంబునం ♦ దమరి జన్మించుట, నగ్నిభువుం డను ♦ నాఖ్యనమరు

గంగామహానదీ గర్భజాతుండౌట, గాంగేయుఁడనెడువి ఖ్యాతిఁజెందు
శరవణస్థలమున ♦ జననంబునొందుట, శరజన్ముఁడనియెడు ♦ సంజ్ఞఁగాంచు

గీ. కృత్తికల పాల్గొనుటఁ గార్తి ♦ కేయనామ
మొందు వారలు పలువురై ♦ యొప్పు కతన
బాహులేయుండనుచుఁ గడుఁ ♦ బ్రభ నెసంగుఁ
బార్వతీ నందనుఁడు జగ ♦ త్పావనుండు. 83

వ. మఱియును

గీ. దేవసైన్యంబునకు నెల్లఁ ♦ దేజమెసఁగ, నాయకుండయి దేవసే ♦ నాని యగుచు
నాత్మకీయచమూరథ ♦ నాథ్యుఁడైన, హుండనుచునొప్పుమేరుశృం ♦ దండసుతుఁడు

వ. వెండియు

క. ధారుణిఁ గుజనుల గూల్చిన, మారుండను నామధేయ ♦ మండితుఁడౌ వి
స్తారముగ నెమలిపై సం, చారము సేయుచు విశాఖ ♦ సంజ్ఞన్ బడయున్. 85

వ. ఇంకను గ్రౌంచాచలంబు భేదించి క్రౌంచదారణుం డనియును మహాసేనతో
నొప్పి మహాసేనుండనియును దారకాసురుఁ బరిమార్చి తారకజేత యనియును
నివ్విధంబుగ ననేకాహ్వయాంచిత నలంకరించునని వాగీశుండు నిజనివాసంబున
కరుగుడు నంత బాలుండు దినదినప్రవర్ధమానుండై. 86

మ. ఒకనాఁ డాయలికాత్మనందనుఁడు లీలోల్లాసకేళీవశా
త్మకుఁడై శ్వేతనగంబుఁ జేరి యటఁ బ్రభోద్యన్మత్తమాతంగయూ
థకరంబుల్ పెనవేయుచున్ బటుమృగేంద్రవ్యూహ దీవ్యత్సటా
ప్రకరంబున్ గొని స్కంధమెక్కి నిబిడ ♦ ప్రౌఢోద్ధతిన్ దిర్గుచున్. 87

ఉ. మున్ను పురత్రయంబును స ♦ మున్నతవైఖరిఁ గాల్చిదాన పే
రొన్నికమీఱు చావమట ♦ నీశ్వరుఁ డుంచుటఁజూచి యొక్కచో
నున్న తదున్నతంపువిలు ♦ నుద్దవిడిన్ గొని యెక్కవెట్టి తా
నున్నతమౌ తదద్రిమకు ♦ టోజ్వలశృంగముఁ ద్రుంచె వెఱ్ఱినన్ 88

వ. అంతఁబోక.

— * క్రౌంచగిరి భేదనము * —

క. క్రౌంచమహీధ్రము నొక్కయు, దంచత్తరతీవ్రదర్ప ♦ రాశుగమున భే
దించి మహోత్సాహైక, ప్రాంచన్నద మమరనార్చెఁ ♦ బ్రబలయుగాంతగతిన్. 89

క. దిక్కుంభికుంభనిచయం, బుక్కటి భేదిల్లె నుదధు ♦ లొక్కటఁగలఁగెన్
గ్రక్కున రిక్కలుడుల్లిన, వక్కుంభిని వడఁకెఁ జకిత ♦ యగుచు రయమునన్.

వ. అంత.

గీ. క్రౌంచగిరి గహ్వరమునవ♦సించిమించు, ఘోరరాక్షస కోటు లు♦దారనినడ
ముప్పతిల్లఁగ బాలుపై♦గుప్పతెప్ప, లుగశరంబులఁగురిసియా♦ర్వఁగనతండు

క. ధీరుఁడై వజ్రినిష్టుర, నారాచక్రూరధార ♦ నక్తంచరవి
స్తారనికరములఁజెచ్చెర, మారణము పొనర్చె ధరణి ♦ మండల మద్రువన్. 92

ఉ. అంత నిలింపు లెంతయుఁ భ♦యంబు రయంబును జెంది కుంది భా
స్వంతులకోటులల్ బటుని♦జద్యుతి మీఱఁగఁ జాలువానిఁ గా
లాంతకనూను నెమ్మనము♦లందు నెఱుంగఁగలేక వే మరు
ల్వెంతునిఁ జేరఁబోయి యిటు ♦ వలిక్రి యుల్కుచు నేకకంఠులై. 93

చ. విను మమరాధినాథ! యొక ♦ విక్రమధుర్యుఁడు బాలుఁ డీ జగం
బున జనియించి యంతనె య♦పూర్వఘనప్రథమానశౌర్యవ
ర్థనుఁడయి సర్వసత్త్వముల ♦ దర్ప మణంపుచు నార్చుచున్నవాఁ
డనికిఁదొడంగి వానిఁ బరి♦మార్పము తేర్పము భూజనంబులన్. 94

గీ. క్రౌంచగిరిఁ బాయకుండు ర♦క్షఃకులంబు, నెల్లఁబొల్లొనరించె బం♦ధిష్ఠమైన
యన్నగంబునుఁ భేదించె♦నంతికన్న, మున్న శ్వేతాద్రిశిఖరంబు♦బుడమిఁగూల్చె.

క. ఇఁక సురలచేవఁ గనఁగన, చకితుండై వచ్చు నిటకు♦సరగున ముస్నీ
వె కడంగి భంగపఱుపుము, ప్రకటితభుజశౌర్య మది వి♦భాసిలఁగ విభూ!

— * కుమారస్వామి మహేంద్రుని జయించి ప్రాణదానంబు సేయుట *—

క. అన విని యాతండును గ్రిం,దునుమీఁదును గనక కడిఁది ♦ దోర్మదమునఁ బా
పని దారసించి యళినిన్, గొని యురమున వేసెఁ జండ♦కోపనుఁ డగుచున్. 97

చ. అశని శితాత్మజన్మహృద♦యంబునుఁ దాఁకిన యంత మొక్కవో
యె శిపకుమారు వక్షమున ♦ నీడ్యబలుండు విశాఖుఁడన్ రిపు
ప్రశమనుఁ డుద్భవించె నిరు ♦ ప్రక్కలయందును శాఖనైగమా
ఖ్య శుచిరుచుల్ జనించి విపు♦లాగ్నివిగ్నిహులై రయంబునన్. 98

క. వారు మునురు గుహుఁడును బృం, దారకనాథుని వధింపఁ దలఁపడ నతఁడున్
ధీరతఁగోల్పడి యడలి కు, మారున్ శరణం బడిగె సమంచితఫణితిన్. 99

ఆ. అంత శంభుపుత్రుఁడతిదయామతి హరి, హయుని తప్పిదంబుఁనవలఁద్రోచి
ప్రాణదానమొసఁగి ♦ పరమహర్షంబున, నరిగె గాంగతీర♦మతిరయమున. 100

ఉ. అచటఁ గుమారురాకకయి ♦ యాత్రిము నొందుచునున్న కృత్తికా
వచికిలగంధు లాగుహుని ♦ వేగని సంతసమొంది ధారలో
ల్కుచుఁ గడుఁచేఁపుదుగ్ధములఁ ♦ గూరిమితోఁ గడుపారనిచ్చి మె
చ్చుచుఁ దనివార ముద్దుఁగొనుఁచున్ ముదమొందుచు నుండిరెంతయున్. 101

శ్రీ. ఇవ్విధము గొన్నిఘస్రంబు♦లేగనంత, సర్వజగదేకరాజ్ఞి తుషారశైల
రాజనందన యొకనాఁడు♦రాజహాళి, తోడఁగొలువున్నవేళ సం♦తోషమొదవ.

చ. కరములుమోడ్చి స్మేరముఖ♦కంజముతో విభుఁగాంచి పల్కె దు
ష్కరమహిళాజవంజవి♦కారనిరాకరణాభ్యులైన భా
స్వరతరదివ్యయోగులకు ♦ సైతము దుర్లభమూర్తివైన యీ
శ్వరు నిను భర్తగాఁగొని య♦పారమహోన్నతిఁ గంటి నీకృపన్. 103

ఉ. అతులతపస్సమాధినియ♦తాత్ముఁడవై మరునిన్ దహించి యా
తతనిజభోగభంగుల ను♦దాత్త నొప్పెడు నీవు నాదుసం
గతి రతులొందుచున్ బ్రబల ♦ కాముకరీతిఁ జెలంగుచుండ దు
ర్మతు లమరాధములా రతిని ♦ మాన్పిరి స్వార్థపరాయణాత్ములై. 104

శ్రీ. లోకకల్యాణకారణం♦బై కరంబు
మెఱయు నీతేజ మది నా యు♦దరమునందుఁ
జెందక భువిన్ బడియె నేమి♦చేసిరో సు
రలు మహాత్మ! యమోఘవీ♦ర్యంబు నపుడు. 105

శ్రీ. మోఘమై యెందుడిందదు ♦ పుత్రోదయ
మందియుండు మతెంచేని ♦ ననఘచరిత!
అరయు తర్జించి భర్జించి ♦ యమరవరుల
నాదు పుత్రికుఁ దెప్పింపు ♦ నాథ! యిటకు. 106

—* శివుఁడు దేవతలను గుమారుఁజూడలఁడుగుట *—

ఉ. నావుడు శంకరుండమర ♦ నాథుల మానులఁ బిల్వఁజేసి తా
నీవిధమొప్పఁగా నడిగె ♦ నెల్లరునున్ వినుఁ డేనునాఁ డప

శ్యావహమైన తేజమును ♦ నాదటఁజేపితి యుష్మదర్థమై
మీపశమయ్యె నయ్యదటు ♦ మీఁదటిమాట నెఱుంగఁ జెప్పుఁడీ' 107

క. ఎటఁబొడమె నాదునందనుఁ, డెటఁజెరుఁగుచునుండెఁదేజ ♦ మేమయ్యెను మీ
రిటులెఱిఁగింపఁ దాఁచినఁ, గుటిలత యడఁగంగ శిక్షఁగూర్చెదనిపుడే. 108

గీ. అని కినుక దోఁప దృఢముగా ♦ నడుగ దివ్య
లడలి యొఁడొరు లంతంత ♦ నరసికొనుచు
నొడయనిన్ గాంచి యొకొక్క ♦ రుక్కుదక్కి
తడఁబడుచు నిట్లుపల్కిరి ♦ తథ్యముగను. 109

వ. అందు విష్ణుండిట్లనియె.

క. గురునిందసేయునట్టిఁడు, గురుదారరతంబు సల్పు♦కుత్సితుఁడు మృషా
కరవచనుఁడు నీశుక్రము, నిరవుగ నాచ్ఛాదపఱుచు ♦ నీశ్వర! వినుమా! 110

వ. ఇంద్రాది లోకపాలకులిట్లనిరి.

గీ. ప్రబలపాపం బొనర్చిన♦పాతకునిఁజె,లిమిఁగొని నిరంతరమును బు♦డమిఁజరించు
వాని దారుణపాపంబు♦బడయు నీదు, శుక్రమునుదాఁచినట్టిఁడు♦శూలపాణి! 111

వ. తక్కుంగల సురర్షులిట్లనిరి.

గీ. పట్టుదలతోడ నెవ్వఁడు ♦ ప్రతినఁజేసి,వూర్తి యొనరింపఁజాలక ♦ పోవునట్టి
వాని పాపఫలంబుఁదా♦నూను నీదు,వీర్యమును మాటుచేసిన♦వెడఁగువుడమి.

వ. దేవపత్నులిట్లనిరి.

ఉ. ఎవ్వఁతె యాత్మభర్తను య♦థేచ్ఛగ దూషణమున్ బొనర్చుఁదా
నెవ్వఁతె యన్యునిన్ వలచి ♦ యిష్టశరాసనకేళిఁ గూడు నిం
కెవ్వఁతె సంతు పెన్మిటియు ♦ నెవ్వరులేకయె యేకయై మనుఁ
జివ్వనియద్ది శావకల♦స్తరతేజము దాఁచె నీశ్వరా!

వ. బ్రహ్మవృత్తులగు వసిష్ఠాదులిట్లనిరి.

గీ. జగతి నీతేజమెవ్వఁడా♦చ్ఛాదనంబు, చేసె నవ్వాఁడు రూఢిగా♦శివ! భవత్స
మర్హణం బొనరింప నా♦నర్హుఁడగు న, నర్హుఁడగు నీదుభక్తజ♦నార్హణమున.

—* అగ్నిప్రముఖులు శివునకుఁ గుమారుని జాడలు చెప్పుట *—

వ. అగ్ని యిట్లనియె.

మ. పరమేశా! భవదీయవీర్యమును దీ వ్యద్భానినీభాస్వరో
దరమం దుంచి రయంబునన్ హృదయసం తాపంబు బోనాడిన్
భరభ్రూ నీధురితంబు సైచుటకు నీ పాదాంబుజాతంబులన్
గరమర్థిన్ భజియించుచాఁడఁ గనుమీ కారుణ్యభావంబునన్. 116

వ. స్వాహాదేవి యిట్లనియె.

ఆ. భర్తనిహితమైన భాస్వరవీర్యంబు, నేనఁదాల్చి యోర్వ నేరకర్జు
నాద్రిశిఖరతలము నందు విడిచితిని, నంతమీఁద నెఱుఁగ నభవ! నేను.

వ. శ్వేతాదిసమీపించి యిట్లనియె.

ఉ. పావకదేవి జార్చిన వి భాస్వరమౌ భవదీయవీర్యమున్
దేవర! తాల్పఁజాలక స దేశమునన్ బ్రవహించు స్వర్ణదిన్
నే వగతో మహాబలుని నిండగుసాయముతోడఁ జిమ్మితిన్
గావుము నన్ దయామతి! న కార్య మెనర్చినవాని బాలిశున్. 117

వ. వాయుదేవుండిట్లనియె.

క. శైలవరుప్రార్థనంబున, జాలిన్గొని తావకాతిశయవీర్యము గం
గాలహరిఁ జిమ్మితిని నే, నాలరినై నన్నుసయింపుమయ్య! మహాత్మా! 118

వ. స్వర్ణదియిట్లనియె

ఆ. దేవ! తావకీన దేదీప్యమానాతి, దుర్ధరోరువీర్య దుర్భరోగ్ర
వేదనన్ దపించి పీచుల శరవణం, బందుఁద్రోచితిని ద యాళు! కనుము!

వ. అంత వసుశ్రుతియిట్లనియె.

గీ. శరవణంబందుఁజేసిన చటులతేజ
మునఁ గుమారుండు పొడమె మణ్మౌళుఁడు ద్వాద
శకరుఁడుద్యత్సహస్ర భాస్వన్మరీచి
మండలుఁడు బాలచంద్ర మౌళి వినుము. 120

వ. అనంతరంబ భాస్వంతుండిట్లనియె.

గీ. శరవణినిబుట్టి యేడ్చుచు స్వచరణాంగు
లినిఁ గుడుచుచున్నలోక మోహనుని నీదు
తనయునిన్ గాంచి చాల సంతనముఁజెంది
యీశ! దివసావ సానమా టేగితిఁబయి. 221

వ. ఆవెంటఁ జందురుం డిట్లనియె.

గీ. కృత్తికలు పచ్చి శిశువఁగాంచి ♦ కేరిముద్దుఁ
గొనుచు స్తన్యంబొసంగిరి ♦ పతుక మొప్ప
తేయియం దేను నొకపది ♦ తెండుఘటిక
లవఱుకుండి కన్నుంగొంటి ♦ శివ! యరయుము. 122

వ. రాత్రి యిట్లనియె.

క. తెలవాఱువఱకుఁ గృత్తిక, లలరుచు నీపట్టిఁబట్టి ♦ యధిక ప్రేమా
కులలై కాఁచుచునుండిరి, తెలిపితి నే గన్నవిధము ♦ దివిమన్మౌళీ! 123

వ. సంధ్య యిట్లనియె.

గీ. బదరికాశ్రమభూమికి ♦ బాలునెత్తి, కొని చని ప్రియంబుతోవాఁడు ♦ గొమ్మరుఁబోలె
నతులవాత్సల్యమమరఁగా ♦ నందునీదు, కొమరుఁ బెంచుచునుండి రే ♦ కొదువలేక. 124

వ. వాసరం బిట్లనియె.

క. అసమానప్రేమమెయిన్, బిసముహృదళినేత్ర లట్లు ♦ పెంచుచుమన్నా
రసమశరహార! భవత్సుతు, నసమానవిభావిరాజి ♦ తాద్భుతగాత్రున్. 125

వ. విధాత యిట్లనియె.

శా. దేవాధీశ్వర! నీదుపుత్రునకుఁ బ్రీతిన్ జాతకర్మంబులన్
నే విధ్యుక్తవిధిన్ బొనర్చి మునిప ♦ త్నీస్తన్యపానాంచితుం
డై వర్ధిల్లుటఁ గార్తికేయుఁడను ది ♦ వ్యాభిఖ్యయున్ దేవసే
నావాల్లభ్యము నొందువాఁడవుట నే ♦ నాన్యాఖ్యయున్ గూర్చితిన్. 126

వ. ఇంక నిట్లే కొన్ని యస్వర్థంబులగు నామ్యాయంబులన్ బిలిచితి ననుఁ జంత
నారదముసీంద్రుం డిట్లనియె. 127

చ. వినుము మహేశ! నీసుతుఁడు ♦ విక్రమధుర్యుఁడు శ్వేతపర్వతం
బున నొక తుంగశృంగమును ♦ భూమిపయిన్ బడనేసెఁ గ్రౌంచభే
దన మొనరించె నందమరు ♦ దానవకోటులఁ జక్కడంచె ను
క్కున నెదుర్కొన వాసవునిఁ ♦ గొంకక కింకరుఁజేసె వాసిగన్. 128

వ. అదరుచు నింద్రుండిట్లనియె.

ఉ. నీసుతుఁ డంచు వేల్పులను ♦ నెట్టనసాఁకెడుదట్టుఁ డంచు నే
వాసియొజుంగలేక పెఱ ♦ వారలు సెప్పిన కిల్బిబోక్తులన్

రోగముఁజెంది పోరుటకు ♦ రోజుచుఁబోయి తదాజి నాజగ
ద్భానుర తేజు చేతఁబడి ♦ ప్రాణముదానముఁ గొంటిఁదత్కృపన్. 129

చ. అనవిని శైలరాట్తనయ ♦ హర్షముతో నవరత్నరాసుల
గనకమునున్ ధనంబుల న ♦ ఖండముగానొసఁగెన్ మహీసురా
గ్రణులకు వాణి యచ్యుతుని ♦ రాణియు రోహిణియున్ బులోమజా
ద్యనిమిషపత్నులున్ ద్రవిణ ♦ మల్లెయొసంగిరి విప్రకోటికిన్. 130

—* శివుఁడు కుమారునిఁ దోడ్తెర నందికేశ్వరుని బదరీవనంబున కంపుట *—

వ. అంత జగత్ప్రభుండు తనయునియుదయాభ్యుదయవార్తల కానందించి యూని
మేషంబున నాత్మజునిఁ దోడ్తెర వీరభద్రాద్యాత్మీయులను నందికేశ్వరమహా
కాలాదిగణనాథశ్రేష్ఠుల నింకఁ బ్రమథభూతగణంబుల నసేకకోట్లన్ బుత్తెం
చిన నవ్వారలు వేగంబున బదరీ కాననంబుఁజేరి యందలి షట్కృత్తికాశ్ర
మంబునకుఁ బరివేషం బొనర్ప నవ్వారలుగాంచి చకితలై గుహుఁజేరి యిట్లనిరి

గీ. కొడుక! లెక్కింపరానట్లు ♦ ఘోరసైన్య
ములు మనకుటీరమును జుట్టుఁ♦గలయఁగాంచి
తే? మహాభయమిట్టు లే♦తెంచెఁగడఁగి
యేమిసేయఁగఁ గలవార ♦ మిందుఁజెపుమ! 132

వ. అనినంతఁ గార్తికేయుం డవ్వారల కిట్లనియె.

చ. వెఱవకుఁ డమ్మలార! రణ♦వీరులు ధీరు లిఁకెందఱేని స
త్వరము దురంబుసేయుటకు ♦ వచ్చిరయేని యుదగ్రజాగ్రదు
ద్ధురభుజదర్ప మేర్పడఁగఁ ♦ దూలెచ్చదఁ బేల్చెద వాహినీతతిన్
గరము దిరంబుఁజెంది కుతు♦కంబున నుండుఁడు మీర లీయెడన్. 133

— * నందికేశ్వరుఁడు కుమారునిఁ గైలాసంబునకుఁ దెచ్చుట *—

వ. ఇట్లు కుమారుండు సెప్పుచున్నంత

గీ. ఇంతలో నందికేశ్వరుం♦డెలమికలిమిఁ,గార్తికేయునిఁగాంచి డ♦గ్గఱి యనువునఁ
గూరుచుండి కడుఁగూర్మి♦గూరనిట్లు, పలికెఁబలుకులఁజక్కఁర♦లొలుకనపుడు

గీ. అన్న!వినుకృత్తికామాత♦లాలకింపుఁ,డఖిలలో కాధినాథుఁడౌ♦యభవుఁడిటకుఁ
బనిచె మము మిమ్ముఁదోడ్తెరఁ♦బార్వతీకు,మార!పయసంబుసేయుము♦దారలీల

వ. నీవు పార్వతేయుండవుగాని కార్తికేయుండవు గావు,

క. దేవతలకార్యసిద్ధికి, నై పిశ్వేశ్వరుఁవీర్య ♦ మార్యవినాఁగఁ
దా వెలువడఁగా నందీ, వాఁవిర్భావంబుఁ జెంది ♦తత్క్షణమాతా! 186

ఉ. కావున నీదుతేజ మది ♦ కప్పుగఁశక్యమె యెవ్వఁడేని నిన్
జే పహియించి దాఁచఁగల ♦ చేవఁగనున్ గలహంసయేవమా
భావినిఁ గూలరాజిలుని ♦ పన్నుగఁ గృత్తికలేడ వారి ప
ర్ణావసథంబులందు విమ♦లాత్మిక! నీవు వసింపుచేడగున్. 187

క. రాజతగిరి నిఖలామర, రాజతతాస్థానభూమి ♦ రాజకిరీటుం
డోజఁ గొలువున్నవాఁడట, కోజననుతతేజ! కదలు ♦ ముత్సాహమునన్. 188

క. గొనములకును దేజములకు, ననయము ప్రోపీవు నిన్ను ♦ నరయనివారల్
వనజంబులతో నొక్కెడ, నుఁకినమరు కప్పలనఁగ ♦ నొప్పఁగాదే! 189

వ. అని చెప్పిన నందికేశ్వరునకుఁ గుమారుం డిట్లనియె.

గీ. అన్న! త్రైకాలికజ్ఞాని♦వరయుమీవు,జంతువులు కర్మకనుగుణ♦జన్మమొందుఁ
గృత్తికలుయోగినులును బ్ర♦కృతికలలుమ,దీయమాతలుగామది♦నెంచుమిఁకను

క. స్తన్యంబొసంగి పెంచిరి, మాన్యచరిత్రాఢ్య లీయ♦మాయికమూర్తుల్
ధన్యమనీపా! యివుడొక, యన్యులవలె వీరిఁబాయ ♦ నగునేనాకున్. 141

మ. నగరాజేంద్రకుమారి వీరివలెనే ♦ నాతల్లి పిశ్వేశుఁ డి
మ్మగ నాతండ్రి యథార్థమాయిరువురున్ ♦ బూజార్హు లీనాకు వే
ఱుగ నీకృత్తికలన్ దొరంగుటయుఁ గూ♦ర్చుం దోస మార్యా! ప్రియం
బుగ నివ్వారినిఁగూడఁ దెత్తునట కి♦ష్టు న్నీకటుల్ నచ్చినన్ 142

వ. అనినవిని నందికేశ్వరుం డల్యంతానందంబున నామోదించి నతఁ గుమారుండు
ప్రయాణోన్ముఖుండయ్యె నయ్యనగరంబునఁ బరమేశ్వరప్రేరితంబై విశ్వకర్మ
నిర్మితంబునుగాంచనానేకరత్నసంఘటితంబును శతచక్రంబును బార్శ్వద్వ్యశ్మ
వేష్టితంబునునగు నొక్కపుష్పకస్యందనంబు సమీపించినఁగని కృత్తికలు
స్కందయానంబు మోజించి దుఃఖాక్రాంతలై యడలుచు నక్కుమారున
కిట్లనిరి.

చ. మము విడనాడి పోయెదె కు♦మార! సమంజనమే కడున్ ప్రమో
దమున నినున్ దనూజునిగఁ ♦ దద్దయు నమ్మికఁజెంది ప్రేమయు

క్తమతినిఁ బెంపుచేసితిమి ♦ తల్లుల మమ్మిటు లీవు పాయ దై
న్యముఁగొని యెందుఁ జేరిదము ♦ స్వాంతమునన్ దలపోయు మీయెడన్ 144

ఆ. అనుచు నక్కుమారు ♦ నాత్మనక్షములందుఁ, జేర్చికొని కరంబు ♦ చింతనొంద
నక్కందుఁ డాలకించి ♦ సంతాపమణఁగ న, థ్యాత్మసూక్తివారి ♦ నంతఁ దేర్చి 145

క. ప్రమథగణం బలర శతాం,గముఁ దల్లులతోడ నెక్కి ♦ కల్యాణధ్వా
నములు సెలఁగంగ శివనగ,రముఁ జేరఁగ వెడలెఁ గ్రౌంచ♦రంధ్రకరుఁడొగిన్

ఉ. నందియు వేత్రహస్తుఁడయి ♦ నంద మిసుంగ,గఁదోడరా మరు
ద్బృందము వీరభూతగణ ♦ బృంద మమందముదంబుఁ జెందుచున్
ముందఱఁ గొల్వఁగా శివని♦భుండు ఘనుండగు వీరభద్రుఁడా
నందముతోడ లాలన మొ♦నర్ప గుహుండుచనెన్ శివాద్రికిన్ 147

శా. భేరీనాద ముదారభంగిఁ జెలఁగెన్ ♦ బ్రేమోధ్వనిన్ దూర్యవి
స్తారంబుల్ విలసిల్లె మేల్మిగతులల్ ♦ దార్యత్రికంబొప్పెగం
భీరాంచత్తరగుంభసంభరితవా♦గ్బృందంబులన్ స్తావక
స్ఫారస్తోత్రరవంబు లింపెసఁగె భా♦స్వద్భంగిగా నత్తఱిన్. 148

—* కుమారుఁడు కైలాసముఁజేరి తల్లిదండ్రులను సేవించుట *—

చ. కొమరుఁడు వచ్చునంచుఁ గడుఁ ♦ గూరిమితో గిరిరాజకన్య మా
ర్గములను గెంపుఱాల మగ♦ఱాలను బచ్చల పెచ్చుమీఱు ము
త్యములను బూల బాలుపయి ♦ నల్లనఁ జల్లెడునట్లు ఖేచరో
త్తములను బంచగా నపుడు ♦ దండిగ వా రొనరించి రట్టులన్.

ఆ. హరి విరించి ముఖసు♦రాధినాథులు వెండి,కొండఁ జేరినట్టి ♦ కొమరుసామిఁ
గాంచి కరముమురిసి ♦ ఘనతరోత్సాహంబు, మించి వే నమస్కా♦రించిరంత.

క. తనుజేందుమౌళియును బం,ధురహర్షాతిశయభరము♦తోఁ బ్రమథులతో
బిఱబిఱఁ గోటమాజారముఁ, దరియంగా వచ్చి చూచెఁ ♦ దనయుని వేడ్కన్.

క. శివులను జగత్కుటుంబవి,భవులను గని తేరుడిగ్గి ♦ పర్వతజాసం
భవుఁ డవిరళభక్తి♦ పదం,ప్రివనేజంబులకు ప్రొక్కెఁ ♦ గీర్తింప సురల్.

ఉ. శంకరుఁ డంతఁ బుత్రకునిఁ ♦ జక్కఁగ నక్కునఁ జ్రుచ్చి కొంగిటన్
బొంకముతోడఁ జేర్చికొని ♦ మూర్ధనుగంధము లాని పూర్ణిమై

ణాంకునిమీఁదు నెమ్మొగము నందుఁ గడునీ గడు ముద్దులాడి య
డ్డంకి యొకింత చెందని దృఢప్రమదోన్నతి నొందె నెంతయున్.

ఉ. పార్వతి పుత్త్రునెత్తికొని పర్వున స్తన్యము చేపునంతనే
యార్వురపాలుఁద్రావెడు నిజార్భకు నొక్కఁ డె ద్రావఁజేసె గం
ధర్వులు గీతముల్ మును లుదారముగా శ్రుతిఘోష సల్పఁగా
సర్వసుపర్వగేహినులు సన్మణిహారతు లిచ్చి రెచ్చుగన్. 154

గీ. అభవుఁ డుత్సవ మొప్పఁగ నాత్మసుతుని
భర్మహర్మ్యసభాలయాభ్యంతరమును
జేర్చి సింహాసనం బెక్కి స్వీయ దక్షి
ణాంకమునఁ బుత్త్రు వహియించి యలరె మిగుల. 155

క. రత్నమయపీఠమున నవ,రత్నమయాభరణరాజి రాజిలఁ గాంతా
రత్నముతో శివుఁ డాత్మజ,రత్నముతో నలరె దివిజరత్నము లలరన్. 156

చ. గళముననున్న వాసుకినిఁ గంఠమునొక్కిన పుత్త్రు సర్వమం
గళ మది పొంగులాగు గనఁగా నొనరించి ప్రమోదమొంది శ్రీ
గళుఁడు మతొక్కదివ్యమణికాంచనపీఠమునందు బంధురో
జ్జ్వలతరతేజు నా గుహుని వైభవమొప్పఁగఁ జేర్చి పేర్మిమై. 157

గీ. నలువతోడుత నుపనయనంబుసలుపఁ, జేయ నాతండు గురునకుఁ జెలఁగియజ్ఞ
సూత్రమును వేదములను గాయత్రిఁగుండి, నరిపిదారిణివిద్యబ్రహ్మోన్మ్రమిచ్చె.

గీ. అంత జగదీశ్వరుండు నిజాత్మజనకు, శూలముఁ బినాకమును బరశువునుశక్తి
బాశుపతదివ్యశరమును బ్రహ్మవిద్య, నొసఁగి యానందమొందెనుపమముగను.

—* విష్ణ్వాదులు కుమారున కుపాయనంబు లిచ్చుట *—

క. నవరత్నకీలితములగు, ప్రవిమలమకుటాంగదములు నవమాలయు దా
నవమూరకమగు చక్రము, శివతనయున కొసఁగెఁ జక్రిచేతఃప్రీతిన్ 160

చ. తపనుఁడిడెన్ మనోజవరథంబు సుధాంశుఁడిడెన్ సుధాఘటం
బవరిమితార్ధరత్నముల నబ్ధి యొసంగె హిమాలయుం డిడెన్
విపులమణిప్రకాండముల విస్ఫురదుత్తమభూషణాళిఁ గాం
డవతి యొసంగె ఘోటకగణంబు ఘనంబుగ శంభునూతికిన్ 161

చ. గరుడుఁడు వాహసార్థమొక ♦ శాంతతరవ్యగు నెమ్మి నిచ్చె న
య్యరుణుఁ డిడెన్ ధ్వజార్థ మొక ♦ యందము జిందెడు తామ్రచూడమున్
గిరిజ యిడెన్ జిరాయువును ♦ గీర్తి వహంబగువైభవంబు నిం
దిర యిడె భోగభాగ్యముల ♦ దివ్యమనోహరరత్నహారముల్. 162

క. శారద యొసఁగెను నిండగు, కూరిమితో విద్యలెల్లఁ ♦ గొనబుగ సుమన
స్త్రీరత్నము లొసఁగిరి తమ, చే రాజిలు వస్తువులును ♦ శివతనయునకున్.

వ. అంతఁ బురుహూతుండు

చ. అరయక నాఁ డెదురొక్కని ర♦ణాంగణమందటు వజ్రధార శం
కరసుతుఁ గొట్టినట్టి ఘన♦కల్మష మెట్టులఁబాయు నెట్టులీ
స్మరహరనందనుండు నను ♦ శాంతిమెయిన్ దయఁజూచు నూరకే
మఱుతురె లాతివారి యప♦మానపుఁ జెయ్వుల శూరులెమ్మియిన్ 164

గీ. సామమున మున్ను బతిమాలి ♦ శరణుఁజెంది
పాణముల నిల్పుకొనఁగంటి ♦ పరఁగ నిప్పు
డుత్తమంబగు కానుక ♦ నొసఁగి దయకుఁ
బాత్రమూటకు సమయమే♦ర్పడియె నాకు. 165

వ. మణికాంచనముక్తాభరణవస్తువాహనప్రాజ్యసామ్రాజ్యాదు లన్నియు నాకుఁ
బరమేశ్వరానుగృహీతంబులే కాని యన్యంబులుగావు. దాన నవ్వాని నొసం
గుట ప్రమోదావహంబుకానేర దీకను 166

—* ఇంద్రుఁడు దేవసేనను కుమారునకిచ్చి పెండ్లిసేయుట *—

చ. కలదుగదా కుమారి త్రిజ♦గద్వరణీయ మనోజ్ఞమూర్తి పే
శలసుగుణాలవాల సుర♦సంస్తుతిభాజన దేవసేన యా
లలితకుమారి నీ శశిల♦లామకుమారున కిచ్చినన్ ప్రియం
బలవడఁ బెండ్లియాడు ననుఁ ♦ నర్మిలి నేలఁగలండు రూఢిగన్. 167

క. అని తలఁచి చని కుమారిని, ఘనరత్నాభరణరాజిఁ ♦ గైసేసి ముదం
బునఁ దోడ్కొనివచ్చె సభాం,గనమున కటనున్నవారు ♦ గాంచి యలరఁగా.

వ. అపుడు కుమారుం డక్కన్యయనన్యసామాన్యరూపలేఖావిభ్రమంబులఁ జూచి
హర్షించి యంతరంగంబునం దిట్లూహించెఁ. 169

ఉ. ఈ రమణీలలామను మహేంద్రుఁడు దోడ్కొనివచ్చె దీని తీ
రారయఁ గన్యగాఁ గనఁగనయ్యె మదర్థమె తెచ్చియుండెనో
మారునిగెల్తు నట్లయిన మానినచో నిఁక గార్యమెద్ది? యే
తీరుననేని దీని నిఁక దేవినిఁగాఁగొనఁగాఁ దలంచెదన్ 170

క. ఏయవయవంబుఁగాంచినఁ, బాయదు నాడెంద మందె భాసిల్లుఁదమిన్
డాయన్ జేయఁగఁజాలెడుఁ, గాయజునకుఁ గైవసంబుఁ గావించెనగున్ 171

క. బింబమువా తెఱ హిమకర, బింబమునెమ్మోము భూరివిలసితమదరో
లంబమతుఱుము రతీశా, లంబమువిరిబోఁడి భూతలంబందరయన్ 172

క. ఖంబునడు మతనురథచ,క్రంబు పిఱుందలరు నాదరంబుకుతుక శై
లంబు చనుదోయి సుమ్మణా,శంబు బజంబులు లలన్న శంబడుగులగున్ 173

ఉ. అని యిబ్భంగి సభక్తి గుమారుఁ డమర్చేంద్రాత్మోద్భవాసక్తిమై
ఘనమోహోన్నతిఁ గాంచుచున్నతతీ నశక్యన్యాయుణీపాణి సక్తం
దునిహస్తంబునఁజేర్చి నాకొమరితక్ దుర్దాత్మజా! నీకు భా
ర్యనుగా నిచ్చితి నర్మిలిక్ గానుమనెన్ నాకేశ్వరుం డాదటన్ 174

శా. సక్తందుం డప్పుడు పార్వతీశ్వరుల యాజ్ఞ బెండ్లియాడెన్ మహా
నందం బొప్పఁగ దేవసేనను మరున్నాళీకపత్రేక్షణా
బృందాభ్యంచితయమాన సుగుణశ్రీభాసమానక్ దమిన్
సౌందర్యోజ్జ్వలతాసమాన గజయానక్ బూర్ణచంద్రాననన్. 175

ఆ. పెండ్లియాడి యొక్కపీఠిఁ గూర్చుండిన, శక్రిజాగుహులను జక్కఁగాంచి
ప్రమథదేవమానిరాజి యత్యంత ప్ర, మోదమొంది పొదలెనాదరమున. 176

క. కొమరునకుఁ దగిన గేహిని, రమణీయతరాంగి దేవరాజతనయ యి
ట్లమరుటఁ గని యగజాశివు. లమితానందంబుఁ జెంది రాత్మములందున్.

మ. పరమోత్సాహముతో మహేశ్వరుఁడు గీర్వాణావళిన్ గాంచి ని
ర్భర కారుణ్యముతోడ నిట్లనె హరీ! రాజీవజన్మా! పురం
దర! దివ్యర్షివరేణ్యులార! చెపుఁడీ నాకిష్ట మీయిష్టములో
నెఱవేఱున్ వరమిత్తు నిక్క మిది సందేహింపకుం డెంతయున్. 178

క. అన విని మునులును ననిమిషులును మనముల నలరి యనిరి లోకావన! పా
వనచరణనలిన! మా వనటను దీర్వ నిదే యదను గడంగుము కరుణన్.

చ. కొడుకును బంపి తారకునిఁ గూల్పఁగఁజేసి జగత్త్రయంబు పే
రుడుకును దీర్చు మిప్పుడ దయోన్నతి నెప్పటినుండియో యిటుల్
గడపితి మింతకాల మిఁక స్కందుని కాజ్ఞయొసంగి పంపు తృ
ళ్ళెడలఁగఁజేసి వైత్యు సమయించు నితం డిటులుగా వెసన్. 180

— * శివుఁడు తారకవధార్థమై మిమ్మోయని దేవతలతో బంపుట *—

గీ. అనిన నంత దయామయుండగు శివుండు
దత్తుణం బప్పగించెను దనయు నమర
వల్లభుల కష్ట వారలు పెల్లుమిరిసి
గుహునిఁ దోడ్కొని కైలాసగుధర మెడలి. 181

చ. ఒకయెడఁజేరి త్వష్టను సమున్నతరీతిఁ దలంప నాతఁడు
త్సుకుఁడయి తారసిల్ల శివసూనునికోసము రమ్యమా పురం
బొకఁడు రచింపు మంచు హరి యొప్పుగఁజెప్పిన నాతఁడప్పు శి
ల్పకుశలభంగు లేర్పడఁగఁ బట్టణమట్టులె కట్టె నేర్పునన్

గీ. అందుఁబ్రమథులకుఁ నిర్జరాగ్రణులకు, వేఱువేఱుగ భవనముల్ వెలయఁగట్టి
మధ్యమంబురచించెఁ గుమారభవన,మందు సర్వంబు రత్నమయముగఁజేసె.

— * దేవఁడు మయూరశ్వమిచి బ్రహ్మాండాధిపత్యంబుఁ గట్టుట *—

గీ. అంత విష్ణువు రత్నసింహాసనమున, శివసుమారునిఁగూర్చుండఁ జేసి సర్వ
తీర్థజలసేక మొనరించి తిలక మొసఁగి, కమలజాండాధిపత్యంబుఁగట్టెనపుడు.

క. వరుసగ నత్తతి హారియును, సరసీరుహసంభవుండు జంభారియునున్
సురలెల్లను హరసుతునకుఁ, గరమర్మిలి మ్రొక్కినుతులు గావించిరొగిన్

శా. ప్రాంచద్భంగి మహోత్సవంబునిటులన్ బన్నించిసేవించున
య్యంచన్నిర్జరవర్యులన్గని మహాహ్లాదెకచిత్తంబుతో
గ్రాంచారాతి యిటుల్ వచించెఁగడువేఁగన్ దారకున్ మిత్తిక
ర్పించన్గా గలవాఁడ మీకభిమత శీలిచ్చువాఁడన్ సురల్!

వ. అనిన విని యనిమేషులెల్ల రాత్మంబులం బొంగియోంకారధ్వనులును జయ
ధ్వను లొనరించిరనిన సూతునకు శౌనకాదిమును లామోదివృత్తాంతంబు
సెలవిమ్మనుడు.

మ. శరభాంబాహృదయాబ్జహేళివిలసచ్చంద్రార్ధకోటీరప
త్సరసీరుడ్భవసలాయమానహృదయా! శైవాగమప్రీపూజనో
ద్ధురదీక్షావరతంత్ర! బంధుజనసంధోహతిసంతోషకృ
న్నిరతాచ్ఛాశయ! సత్యసత్యవచనా! నిర్మూలితాంహశ్చయా! 188

గద్య. ఇది శ్రీ బుధజనవిధేయ ముదిగొండ నాగవీరేశ్వరనామధేయ
ప్రణీతంబైన శివపురాణంబందలి కుమారఖండంబునఁ
ప్రథమాశ్వాసము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాభ్యాన్నమః

శ్రీ శివపురాణము

కుమారఖండము

ద్వితీయాశ్వాసము

వీరభద్రగురురవి
సేవాసంపుల్లహృత్కు'శేశయ! చిరసం
భావిత పశుపతిచరణా!
పావనగుణమణికరదంబ'వని! లక్ష్మ్యంబా!

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె.

ఉ. శంభుకుమారుఁ డంత దివిష'ద్వరులక్ గని సత్కృపాత్త సం
రంభముతోడ నిట్లనియె ' రక్కసిరాయనిపాలి కొక్కనిన్
సంభృతనీతిశాస్త్రనువి' చారువిహారదు దూత నంపి యి
క్కుంభినిఁబాసి పొమ్మనుఁడు ' గూఢపదాలయభూమిఁ జేరఁగాన్. 3

క. అటు లరుగక తక్కిన మ,త్పటుతరభుజశక్తి వానిఁ ' బరిమార్తు దృఢం
బటుసేయుం డన నమరో,ద్భటులు గడున్ బొంగి శక్తి'ధరున కని రిటుల్. 3

చ. వెఱవక తారకాసురని'వేశనభూమికిఁ జేరి వాని కి
ట్లెఱఁగు వచింపఁగాఁ దగిన ' ధీరులు మాయెడలేరు మీరలే
యటమరలేక యొక్కనిబ'లాఢ్యుని నర్హనిఁజూచి పంచి యి
ట్లిఱుఁగఁగఁజెప్పిరమ్మనుట ' యెంతయు శ్రేయము శర్వనందనా! 4

—* శ్రీ కుమారస్వామి వీరబాహుఁ దారకునియొద్దకు నంధికై పంపుట *—

గీ. అనిన విని శంకరాత్మజుం ♦ డపుడు వీర
బాహుఁ డను తనయనుచరి♦ప్రముఖు నొకనిఁ
బంపి తగురీతి ననురకు ♦ బ్రీతుకుతెర్వు
జెప్పిరమ్మన నాతఁడు ♦ చెలఁగివేగ. 5

క. వైహాయసరథమున మహి,ఁ బోహగతి శోణితపురి ♦ కరువేగమునన్
దా హర్షంబునఁ జేరి సు,బాహుండౌ వీరబాహు ♦ భటభాస్కరుఁడున్. 6

సీ. బహుపుష్పఫలభార♦భాసురాశోకసం,తానప్రముఖదివ్య♦తరువనంబు
స్వర్ణారవిందబి♦సగ్రాసమత్తమ,రాళకేళీసరో♦రంజితంబు
రవిహయజయు*జూహు♦రాణపర్వతమున, గంధసింధురరాజ♦బంధురంబు
శమనమనస్సాక్ష్య♦సత్పదబహుమీర,పురుషప్రకాండవి♦భూషితంబు

గీ. చంద్రమండలసంచర♦చ్చంబరీవి
లోకనవిశేషదేశికా♦లోకనోత్స
లేఖణాలంకృతోత్తుంగ♦హేమహర్మ్య
సముదయముఁ దత్పురముఁ గాంచి ♦ సంతసమున. 7

క. తగుగతిఁ దారకు సొండో,లగమునకున్ జని సురారి♦లావున్ జీవన్
దగఁగని బాగనుకొని యి మ్మగ నాతనితోడఁ బలికెఁ ♦ బొలుపుగ నిటులన్.

చ. వినుమసురోత్తమా! భువనవీరుఁడు శంభుకుమారుఁ డిందు నన్
బనిచెఁ గ్రపాళుఁడై యతఁడు ♦ నన్నిల నీకు వచింపనున్న వా
ర్తను వినిపించెదన్ విబుధ♦రాజనిఁబట్టి పలార్చి వారివా
హనధనవస్తువర్గముల ♦ నాక్రమణం బొనరించి తేపునన్. 9

క. పెక్కేండ్లనుండి వారల, యుక్కడఁచి యధఃకరించి ♦ యురుతరగర్వం
బెక్కి యిటు నిక్కచుంటివి. దక్కదు నీకింక దివిజ♦ధన మించుకయున్.

గీ. కట్టుబట్టలతో లేచి♦కాదిచేయ, లోకమున కాత్మజనముతో♦వీఁకదఱిగి
యరుగు మట్లైనఁ బ్రాణంబు♦లాసఁగాంతు, దప్పితవయేని మిత్తికి♦దారవోతు.

క. అని నీకు హితవు సెప్పెను, ఘనుఁ డాతం డసురరాజ! ♦ కార్యమెఱిఁగి నీ
వనుకూలముగ రసాతల, మున కరుగుట లెస్స లెస్స ♦ బుద్ధి నరయుమా! 12

---

* టిప్పణి = జూహురాణము = సృష్టము.

—* తారకుఁడు సుధిని నిరపించుట *—

ఉ. జంగొకయింత లేక తన ♦ సన్నిధిఁ జేరి కటూక్తులాడు నే
జేణాంకకిరీటపుత్త్రికుథ♦టాగణిఁ గన్గొని తారకుండు నా
తంకమతిన్ బ్రహాసభరి♦తస్కరదాననుఁడై యుపాత్తరో
షాంకితవృత్తి నిట్లనియె ♦ నంబుధరార్భటిఁ గ్రిందుసేయుచున్. 13

శా. ఏమేమిూ? నను మిత్తి కర్పణము సే♦యింపంగ నైశాని యి
ట్లామోదంబున నించి నిన్ బనిచెనా? ♦ యాదిత్యరథ్యార్థమై
భూమిన్ బోవిడి కట్టువుట్టములతో ♦ భోగీంద్రలోకంబు నే
నీ మాటన్ విని వేగఁ జేరవలెనా? ♦ నీకింత వాత్సల్యమా? 14

ఉ. ఈశునకేనిఁ దత్సుతునకేనియు మే మొనరించినట్టి దే
లేశముదోసమున్నదియె♦లేఖులకై యిటులెత్తివచ్చియా
వేశముతోడఁ జంపెదను♦వేపెదనం చదలించినంతనే
దేశముఁ బాసిపోవ్రటకు ♦ దేబెలమంచుఁ దలంచెనేమదిన్ 15

ఛ. సురలకు మాకు నెప్పుడును ♦ జొప్పడుఁబోరిత మిప్డు వారికై
దురమున కీర్డఁగుటది ♦ దూఱగు మానుఁడు మానరేని ని
బ్బిరుదుమగండు తారకుఁడు ♦ భీతిలిపాఱఁడు నిక్కమింక సం
గరమున కేగుదెమ్మనుము ♦ కాయజవైరితనూజ నిమ్మొగన్. 16

వ. మఱియును

చ. వననిధులింకినన్ నభము ♦ వ్రాలిన భూమితలంబునందు స
వ్వనజహితుం డరాళగతిఁ♦బట్టిచరించిన నెన్నఁడేనిఁ దా
ననలము చల్లనైన నమ♦రాంతకుఁ డీశ్వరుఁడు తారకుండు శ
త్రునివెఱపొంది పాఱుటది ♦ దుర్లభమంచుఁ దలంపు రూఢిగాన్. 17

క. అని యహమికతో నాదూ♦తనుగని యిటుచెప్పుమనుచుఁ♦దారకుఁడంపన్
ఘనభుజుఁడాతఁడు వీనికిఁ, జనునే హితబోధయనుచుఁ ♦ జనియెన్ వడిగాన్. 18

ఉ. తారకుఁ డప్డు మున్ దనకు ♦ ధాత యొసంగిన మేల్ నరంబునా
కారముసెంచి నిక్కముగఁ ♦ గ్రౌంచవిభేదకుఁ డాత్మపంచతా
కారణమంచుతీంగియు ని♦కామభుజాతతగర్వధూర్వహుం
డై రహిఁబోర నించి వృత♦నావళి సిద్ధముచేసె నుద్ధతిన్. 19

గీ. వీరభాహువు చని తన ♦ విభునిఁజేరి, తారకాసుయముందఱఁ ♦ దా నొడివిన
యట్టి నుడులను వానికి♦నసురవిభుఁడు, గినిసి యాడిన తెఱఁగు వే♦గిరముదెలిపె.

చ. శివతనుజన్మఁ డప్పు సుర♦సేనలకెల్లను నెల్లి వేగ నా
హవమున కెత్తఁగావలయు♦నంచు నెఱుంగఁగఁజాటఁబంచె ది
వ్యనరులు పార్వతేయునిమ♦హాభుజవీర్యసమాశ్రియంబునన్
బవరముసేయఁ చారకుని ♦ పట్టణమేగఁగఁబూని రున్నతిన్. 21

-* కుమారస్వామితో దేవతలు తారకాసురునిమీఁదికి యుద్ధంబునకు వెడలుట *-

గీ. అంత మఱునాఁటి వేకువ♦యందునదితి,నందనులు శైలనందనా♦నందనుని బు
రస్కరించి వరూధినీ♦రాజితోడ, దండయాత్రకు వెడలిరి ♦ తారకుపయి. 22

ఉ. అత్తఱి శంకరానుమతి ♦ నంబరభారతి యిట్లువల్కె భా
స్వత్తరవిక్రమున్ గుహుని ♦ వాసిగఁ దోడ్కొనిపోఁ డితండు దు
శ్చిత్తునిఁ దారకున్ గెడపి ♦ శీల నొసంగఁగలండు మీకు సం
పత్తులఁ జెంది యెల్లపుడు ♦ భాగుగ నుండుదు రింక నిర్జరుల్! 23

క. అను నభ్రవాణివచనము, విని సుర లౌత్సుక్యమొంది ♦ వీరధ్వనులన్
బొనరింపుచుఁ బెనుపెనఁకువ, దనుజునిఁ బెనకంగఁ దెగువఁ ♦ దాల్చిరి వీఁకన్.

క. దండడి దగఁ దామొందిన, వండుఱుఁ దీర్పంగడంగి ♦ వైభవమున మి
న్నందుచు సేనలతో సుర,బృంద మసురపురముపొంత ♦ విడిసెఁ గడిమిమై.

క. గుణఘోషంబులతో భీ, షణతరవిలయాంబువాహ♦చటులధ్వనులౌ
రణభేరుల నరిమారణ, చణులై మ్రోగించి రవుడు ♦ సమధికలీలన్

—* తారకుం డసురసైన్యముతో యుద్ధంబునకు వచ్చుట *—

చ. అదివిని తారకాసుఁడ♦హంకృతిమీఱి సమస్తసైన్యముల్
పొదలఁగ వజ్రవర్మమును ♦ భూషణముల్ మణిమాళిఁదాల్చి యిం
పొదవఁగ హేమపుంఖవిశి ♦ ఖోజ్జ్వలతూణముఁ జంద్రహాసమున్
గదను శరాసనంబుఁగొని ♦ కాంచనరత్నరథాధిరూఢుఁడై 27

క. వైణికులు మౌరజికులును, వైణవికులు పటహపణవ♦వాదిత్రులు ని
స్వానధరమగధవంది, శ్రేణులు ఘననినదములను ♦ జేయఁగ వేడ్కన్ 28

క. చామరము లిరుగెలంకుల, నామోదముతోడఁగొని సు•ధారులుగొలువం
గా మహితదర్పమున నే, నాముఖమునఁ బొలిచెఁగడు ఘ•నద్యుతిమెఱయన్

క. గొడుగులు పడగలు నిగుడఁగ, వడివడి వాహువములెక్కి • వరవీరభటుల్
గడిదిమగంటిమి వెలయఁగ, నడిచిరి తారకుఁగ్రమోల • నయమెసలారన్ 30

ఉ. పర్వతసన్నిభంబులని•భంబుల సింధుతరంగమాలికా
గుర్వనపాయభూరిజవ•ఘోటకబృందములన్ గరిష్ఠగం
ధర్వవహంబులై తగుర•థమ్ముల నుద్ధతవీరయోధులన్
దుర్వహభారమొంది కడుఁ • దూలుచునుండె ధరిత్రియత్తఱిన్

ఉ. మొగ్గరమొంది నిర్జరుల•మోహతరార్భటి నెందుఁజేరి పో
రగ్గివలెన్ బొవర్వఁగఁ బ్రి•యంపడుచుండిరొ యందు వేగఁ బే
రగ్గివలెన్ గృధాయలశి•ఖాకులితాకృతియై మహోద్ధతిన్
డగ్గఱి తారకాసురుఁ డు•దాయుఁ డొనర్చెను సింహనాదమున్. 32

క. తోడనె తక్కిన జోదులు, గూడ దిగంతాంతరాళ•మంభిని యదుర్వన్
గాఢతరగర్జనంబులఁ, బూఢంబుగసల్పి రభుజు • ప్రౌఢిదలిర్పన్. 33

గీ. విబుధు లవ్వాని విని కడు•వేగ ఘనద,ణాభికాంక్షతనేకవ•ధ్యమున నెదురు
చనిరివ్రుసహూతుఁడద్రిజా•తనయుఁడనదు.ధనళ నారణమెక్కి•ప్రార్ధనయొనర్చె

గీ. వివిధరత్నోజ్జ్వలంబును•వితతసర్వ, సమరసాధనయుగు విమా•నము శివాజ్ఞ
దారసించినఁదానిఁ•గుమారుఁడెక్కి,యింద్రు నైరావణగజంబు•నెక్కుమనియె.

మ. గుహునాజ్ఞన్గొని యిందుఁడెక్కె గజమున్ • గోవిందుఁడెక్కెన్ ఖగో
ద్వహుఁ దక్కంగల వేల్పులెక్కి రెలమిన్ • దత్తన్మహాతూనముల్
బహుభేరీమురజాదినాద్యరవముల్ • భాసిల్లె నభ్రస్థలీ
విహరద్దుహ్యకరాజి గూర్చె సుమనో•వృష్టిన్ గరిష్ఠంబుగన్. 36

చ. హరిహయుఁ డగ్నిభాగమున • నాత్మబలంబులతోడఁ జేరె నా
హరియును వీరభద్రుఁడు పి•యంబుగ మధ్య వసించి రింక శం
కరతనయుండు మూలమునఁ • గావుగ నిల్చెను బ్రక్కలందుఁ జా
మరములు చాల్చి వేల్పులు స•మంజస మైఖరి వీచుచుండఁగన్. 37

వ. అంత

కీ. ఉభయసేనలు భోర మొండొండుదాఁకఁ
చుండఁగానప్పు సంద్రమం ♦ దెండుగలియు
పోల్కినగుపట్టెఁ దద్ధ్వాన♦మును సముద్ర
ఘోషమన మొప్పెనిలయు ♦ గొప్పగాను.

—* దేవ సుర యుద్ధము *—

క. కడఁగి బలోన్మత్తులు గడు, బెడిదపుమచ్చరము నిగుడ ♦ భీషణగతులక్
దొడరి పరస్పరము దుగం, బొడిచించిరి యుద్ధసమున మహాద్భుతభంగిన్ 39

కీ. భూమియంతయు ముండలమ్ ♦ మొండెములును
దెగిపడినకాలుసేతులు ♦ దెగిపడినర
ధములునుం గూలినట్టి గుఱ్ఱములుఁగూలి
నట్టి యేనుంగు లగుపట్టె ♦ గుట్టలట్లు 40

ఉ. గొందఱిభా హపుల్ పడియెఁ ♦ గొందఱి యూరువులున్ దెగెన్ మఱిన్
గొందఱిపొట్టలుం బగిలెఁ ♦ గొందఱికంధర లూడె నింకనున్
గొందఱు నెత్తు టీర్చిలుఁ ♦ గూలిరి గొందఱు క్రుంది రంతయున్
గందరగోళమయ్యె ఘణ♦కాలములో లయకాలనుబ్బులన్ 41

క. మెఱసెడు కొమ్మేయకములు, పిరవగు బల్లెంప్రగములు ♦ నీకులుబా
కుల్ విఱిపైన మద్గరంబులు, పొరిగొనుచు డెను నడిఁక జ♦మూతతి నెల్లన్ 42

క. ప్రనహించె రక్తవాహిను, లవనిం దొరఁగాడె నుత్త♦మాంగంబులునున్
వివిధభంథిములును దా,నవకో♦ట్యక్షకుట్ట ♦ నంబులచేతన్. 43

కీ. భూలములునఁ బిశాచముల్ ♦ పేతిములును
గాకులును గంకములును ♦ కములు జంబు
కములు గుంపులుగాఁ గూడి ♦ కవ్యథఱ
ణంబొనర్చుచుఁ గూసెఁ బ♦ల్సంబరమున. 44

ఉ. తారకుఁ డప్పుసూచి కడు ♦ దర్పమునన్ సురలఁ బలార్పఁగాఁ
దారసిలంగఁ గాంచి విబు♦ధప్రభుఁడేచి యెదుర్కొనన్ మహో
దారులఁ దక్కు దైత్యకుల♦తల్లజులన్ సురవర్యులాగి దో
స్సారవిశేష మేర్పడఁగ ♦ జన్యమునల్పి రనల్పవైఖరిన్, 45

గీ. తారకునితోడ శతమన్యుఁడంభుతోడ, సప్తజిహ్వుండు జంభుతోఁజముఁడుబలుని
తోడ నాశరుఁ డతిబలుఁతోడఁ బాశ, పాణియును బెట్టిదంబగు ♦ బరవసముగ.

గీ. కరువవిసుపీరుతోడఁ గిన్నరవిభుండు
శంభదైత్యునితోడ నీశానమూర్తి
శుంభుతో సూర్యచంద్రులు ♦ కుంభకుంజ
రాసురులతోడ ననిఁ బూని ♦ రక్కసుమెయి. 47

చ. గొడగొని స్పర్ధతో నసుర♦కోటియు దివ్యసమూహ మిట్లు దో
ర్మదమొదవన్ బరస్పరమ♦మర్షపరాయణులై మహోగ్రమా
కదనము సల్పుచుండిరి నిశామబలాఢ్యులు ధీరులెంతయున్
ముదమెదఁజెందఁ బాద లిక ♦ భూరిభయంబునఁ గుంది పాఱఁగన్. 48

చ. కడువడిఁ బోరుచున్న బల♦ఘస్మరుఁ గన్గొని తారకుండు గి
న్కఁడరి కరిన్ నిశాతవిశి♦ఖమ్మునఁ దూలఁగనేసి వాసవున్
బిడుగులఁ బోలి బాణముల♦బిట్టుగ వక్షము నాటనేయఁగా
బడలి యతండు మూర్ఛనడెఁ ♦ బామ్మములన్ విడువన్ మమద్వరుల్. 49

చ. అనలునిఁదొట్టి నిర్జరవ♦రాగ్రణులున్ జలమేది యుద్ధతిన్
దనుజులతోడఁ బోరితము♦దారుణభంగి నొనర్చి త
ద్భగతరవిక్రమోన్నతి నిశాంతము దుస్సహమాట డస్సి వే
దనఁ గొని యమ్మొనన్ దొరఁగి ♦ ధావనచేసిరి భీతచిత్తులై. 50

— * పీఠభద్రుఁడు తారకునితో యుద్ధము చేయుట * —

గీ. వారిఁగని దైత్యవర్యు ల♦ఎర్యపటిమ, సింహనాదంబు లొనరించి♦చెలఁగనంత
వీరభద్రుఁడుగన్గొని♦వేల్పుగములఁ, దెప్పుచుఁబోరాగ్ని గణనేన♦వెలయఁజేరె.

క. ప్రమథగణంబులతోడుత, సురరంజను కాశిఁడిట్లు ♦ చనుదేరంగా
సమకలు గ్రమ్మఁతి యుగ్రా హుముఖాఖ్య రణాభికాంక్షు♦లై తొడరుటయున్.

చ సురలఁ బిలుచుందఁజేర్చుకొని ♦ శూరవరుండగు వీరభద్రుఁ డు
ద్ధురతరరోషవేగమున ♦ దోర్బలమేర్పడ రాక్షసావళిన్
బోరిఁబోరిఁ జంపుచున్ దదధి♦పుండయి ఘూర్ణిలుతారకాసురున్
బోరిగొనఁగాఁ ద్రిశూలమున ♦ మోఁదె నురమ్మున ఘోరభంగిగాన్. 53

గీ. దాన నసురుండుమూర్ఛిలి తా రథంబు,నందొరగె నంతకాలంబు నమరవరులు
సంతసంబొంది యార్వఁగ వంతఁగొని, రారులొక్కింతసేపు దైన్యంబుఁ జెంద

వ. అంత

ఆ. భయదశూలపాశపరశుపట్టిసములు, ఖడ్గములగదలు గరముమెఱయఁ
బ్రమథవీరవరులు రక్కసు లొండొరుల్, పోరి రనుపమాన భూరిశక్తి.

ఉ. దైత్యవరుండు దెప్పలిలి దానవసంఘముపొంగ నాతత
స్తుత్యసపత్నవీరచయసూదనమై తగు శక్తి వీరుపై
నత్యరువిక్రమార్భటుల నార్చుచు వైవ నతండు దానినై
యత్యుగ్రశక్తిఁగొని యంతనె వ్రయ్యలు చేసి ధీరుఁడై. 56

గీ. ఇపుడె సమయింతు నిద్దైత్యుహీనచరితు, ననికడంగుడు నారదుండడిరయమున
వచ్చియిట్లని వాక్రుచ్చె వరద! యుడుగు, మీవు షణ్ముఖవధ్యుఁడీయింద్రవైరి

వ. అనినంత

క. కోపోద్దీపితుఁడై యా టోపంబున రక్కసుండు దుడుపఁబూనియుఁ దా
నోపిఁకగొని మరలెను ముని, యాపాయికమైన వచనమందలి పేర్మిన్. 58

గీ. అంత మరలఁ గడంగిన యసురవర్యు, లొక్క పెట్టు నిశాటుపై నురవడించి
యంపవెల్లినిఁ బరిగింప నాతఁడలిగి, ప్రతిహతము చేసి యద్దాని వాసిమెఱయ.

ఉ. అందఱి గన్నిరూపులయి యాతతశక్తి మహాచరేశ్వరుం
డందఱి కొక్కమాఱె విలయంబు ఘటింపఁ గడంగి బాణరా
జిం దపహేతులల్లడిరిఁ జేయఁగ నేయఁగ సామమున్ర్యు ల
ప్డొండఁగరాని వేదనను నొంది యలంతిరి కుమ్ముచున్ గడున్. 60

— * మారక సైన్యవేష్టన యుద్ధము * —

శా. వైతుండం బిడె నాంచి యోర్వ భుజాటోత్కటుల్ మేపార న
న్నాకాధీశ్వరివైరి డగ్గఱి బ్యూహన్నారాచధారాతతిన్
జీకాకుల్ బడఁజేసి యూర్చిన శునాసీరారి రూపాఢ్యుఁడై
శ్రీకాంతున్ ద్రిశిఖంబునన్ గదిసి మర్దించెన్ సురల్ వందురన్. 61

చ. సొలయక యంతఁ జక్రి సుర సూదనుపై గద వైవ నాతఁడ
త్యలఘురయంబునన్ సునిశితాశుగయుగ్మము తోడ దాని వ్ర

య్యలు పొనరించె యార్చి ఘన మై భయదంబయి యొప్పళ క్తి బి
ట్టలరగ విష్ణుపై విసర నద్ది కఠోరముగాగ దారకగర్జ. 62

—* తారక విష్ణు లోకరిచే నొకరు మూర్ఛితు లౌట *—

ఆ. క్షోణితంబుదొరగ సుడివడిహరి మూర్ఛ, గొని సుపర్ణబాధ గూలె గరుడు
డాకసమున కెగసి యూహావంబున కెడ, గాగ జేర్చె నంత గంజనయను.63

చ. మురరిపుఁ డప్డు మూర్ఛవిడి మోహర మొంది కడిందిచేవ ని
ర్జరరిపుఁ జూచి నందక మురమ్మున నాటగనేయ నాతఁ డ
త్యురుతరతత్పరాహారమున నొడ్డునబాలె రథంబునంము నె
త్తురు వఱదల్ తొరంగఁ గడు ముఖము నొంది తలంక రక్కసుల్. 64

ఉ. చెచ్చెర లేచి తారకుఁడు చిచ్చువితమ్ముగ మండుచుఁ వడిన్
బచ్చనివల్వవేల్పు పయి బాణశతంబులఁ గుప్పె నాతఁడున్
హెచ్చగు పౌరుషంబున సహింపక నింపె సహస్ర మమ్ములన్
మెచ్చగు వీర లిర్వుర సమీకము దర్శనయోగ్యమై తగెన్. 65

తే. ఔజసికవరుఁడైన దైత్యాధినాథు, విక్రమం బంతకంతకు విస్తరిల్లె
విష్ణువునువెన్కద్రొక్కవెక్కసముగ, బోరుచుండెను మొగసిరిపొంకమొప్ప

వ. అంత దినాంతంబగుడు నిరుగెలంకులవార లాయోధనంబు విరమించి నిజనివా
సంబుల కరిగిరి. 67

ఉ. చిత్రమగున్ బ్రబోధమునఁ జేవయెసంగఁ దమోనిశాటుఁ డీ
ధాత్రి సమస్తదేశముల దక్కొని యాక్రమణంబు సేయుడున్
జైత్రుఁడు రాజు వాని బహుసత్వకరంబుల గెంటివైచి స్వ
శ్రోత్రముఁ జూపి వచ్చిన యశంబను రీతినిఁ గుప్పెఁ గౌముదిన్. 68

తే. చక్రదుఃఖావహుండైన సత్సమగ్ర
వసువును హరించినను గురువనితఁ జెంది
నను గువలయేందిర వరియించెను గలాదుఁ
గాముకులు గాంతుఁ రే యెందుఁ గల్మషములు. 69

క. కావలయశ్రీరతి లే, జోవినియోగమున స్రుక్కుచుఁ గలాదుండున్
వేవచ్చు విశ్రమనుఁ గని, తా వేగన్ గడలిఁ బడియెఁ దలఁకుచు నంతన్

క. పారిపోరే దేవాఱుగఁ జా, మరసభవుం డడుగఁదొంచి ♦ మకరధ్వజసం
హారతసయున కెఱిగి చ, ఱుల్, పరమప్రశ్రేయమొసంగఁ జలికెన్ గలఁకన్.

—* బ్రహ్మదేవుఁడు తారకసంహారార్థమై కుమారస్థానమునుఁ బ్రార్థించుట *—

శా. ఓ పందారుజనావనోద్యమనిబద్ధోద్యన్మహాశంకణా!
ఓ విశ్వోత్తరశౌర్యధైర్యవిభవా! ♦ యో దేవదేవోద్భవా!
నీ వాలంబును బూని దైత్యునిఁక ఖండింపంగ భానింపుమా!
దేవాత్మన్యధదీర్ఘఁగా గడఁగుమా! ♦ దీనత్రాణాపాంభోనిధీ! 72

శా. ఈవిష్ణుండల జిష్ణుకిమన్ మతియు వహ్నిప్రభ్నకాలాదులా
దేవారాతిని గెల్వఁజాల రిటసం♦దేహం బూకింతెనే లే
దీవిక్కార్యముఁ దీర్పఁబుట్టితివి సుమ్మా! లెమ్మిఁకన్ దారకా
భావంబున్ బొసఁగించి మాకుదయసౌభాగ్యంబుఁ జేకూర్పుమా! 73

కీ. అనిన శాంభవి ప్రియమంది ♦ యనికినై యగ్నికిఁకి సెలకీయ నస్త్రోత్తదీప్తి
ప్రమథవిబుధసులే పటు♦భయదతూర్యరవము లెసఁగఁగ సంగరారంభులైరి.

—* రెండవ వాటి యుద్ధము *—

మ. హయహేమేల్ గరిబృంహితంబులును ఘంటారావముల్ శింజినీ
భయదధ్వానములుక్ శతాంగతురగస్ఫారోల్లసత్కింకిణీ
చయసుకేంకృతులుసు రథాంగఘటితస్వానంబులున్ దోధసం
చయవీరధ్వనులుఁ జెలంగె దశదిక్చక్రంబు దూటాడఁగన్. 75

కీ. అడరిసైన్యంబు లొకతేవ♦నవనిరణరంగ, మొగ్గరముబ్బియూర్వి♦బుధసవత్నుఁ
డాత్మకీయచమూరజం ♦ బంబరంబుఁ, గప్పఁగా నపుడెంచి శం♦ఖంబు నూఁదె.

చ. గుహుఁడును బూన్కితోఁ దనజ♦కు జరుఁ దీవ్రగఁబూని యుల్లస
ద్బహుగణసన్నుతుల్వెలయఁ ♦ బన్నగ వ్యూహముఖంబుఁ జేరఁగా
మిహిరసహస్రవిద్యుతుల ♦ మీఱిన తేజముతోఁ బ్రభ్వల
ద్దహనదృగాత్మజాతుఁ గని ♦ తారకుఁ డాత్మదలంకి యుల్కొనన్. 77

ఉ. ఈతనిఁజూడఁగా జగము♦లెల్లను నొక్కనిమేషమాత్రలో
నాతతశక్తిఁద్రుంపఁగల ♦ యీజసికుండనిఁజూచు నీతఁడే
ధాతవరప్రకారమిటు ♦ దారసిలెన్ నిజమాతతాయియై
యీతతియుద్ధమందు ♦ జయమెట్లొనఁగూడు నిలింపరాజితోన్ 78

క. పరమేశ్వరుఁ డీతనిఁగని, ధరణిన్ జరితార్థుఁడయ్యెఁ ♦ దానీతండే
పరిమార్చునన్ను దృఢమతి, సురలకుఁ గడుసంతసంబు♦చొప్పడునకటా! 79

చ. అని తృటికాలమిట్లు హృదయంబున నెంచి యసాంతరంబెపా
యని యెనలేని విక్రమము ♦ నారసి యీసున నిద్దె యీతనిన్
జెనకెద నేమిలెక్కయని ♦ సింహరవం బొనరించి దివ్యులఁ
గని యిటువల్కె గర్జిలుచుఁ ♦ గాటపునేటగు నల్కయొల్కఁగన్. 80

—* తారకుఁడు విష్ణ్వాదుల సుపాలంభించుట *—

చ. మగతన మింతలేక సుకు♦మారుఁ గుమారునిఁ దోడుతెచ్చియి
మ్ముగ రణ మాచరింపుటకుఁ ♦ బూనితి రోరిసురాధములా! చలం
బుగ నిటువన్నినన్ బ్రతికి ♦ పోవుదురెట్లు మదీయశక్తిచే
దెగుదుము మీరలిందఱును ♦ దొప్పుననిల్వ్వాఁడు సంగరంబునన్

వ. హరిన్ బరికించి

ఆ. కమలనయన! నీవు♦కాంతాకృతిఁగాక, పగఱఁగలనఁజెనక ♦ బలముగలదె
ఎవరినెదిరినాఁడ ♦ వేనాఁటియిద్ధంబు, జేసినాఁడపీవు♦చెప్పుమిపుడు 82

చ. అల మధుకైటభాసుర ♦ నంబుధి మార్కొనఁ లేక లేకివై
యలఁతితనంబనాక యొక ♦ యర్థివిధంబున దేవురించి య
ట్లాలసి వధించితీవు మతి♦యొక్కపు డొక్క నిలంతివై సురా
రుల కమృతంబు సీయకయె ♦ రూపడిగించితి వౌర! వారలన్. 83

శా. ఈసంక్రందనుఁ డొక్కవాటి యతఁడా♦హీనాత్మ్యుఁ డన్యూనమా
దోసంబుల్ బొనరించె జ్యేష్ఠజననీ ♦ దోషంబు ఖోషింప వ
చ్చీసంతానపుపేశికోశముల వి♦చ్ఛేదించె వ్యర్థాసుగున్
మోసంబునఁ బొనరించి చంపె నకటా! ♦ మూఢాశయుండై యటుల్. 84

క. అని ముప్పిరిగొను కినుకన్, గొని తారకుఁడాదితేయ♦కోటిన్ జదిపెన్
గనలేక నాకనాయకుఁ, డనుపమమతి వజ్రధార ♦ ననురను మోఁదెన్. 85

గీ. దానఁ గడుడస్సి తారుండు♦దారనినద,మడర నైరావణగజంబు♦నవనిఁగూల్చి
శక్తిచే నింద్రువక్షంబు ♦ జర్జరితము,సేయ సుర లాస వదలిరి ♦ విన్నపైన.

— * విష్ణుపు తారకునితో యుద్ధముచేసి మూర్ఛిల్లుట *—

చ. అదిగని చక్రి బిట్టలిగి ♦ యంతనె రాత్రిచరేంద్రమూళిపై
నదటునఁ జక్రిమున్ విసర ♦ నయ్యది ఘోరనిపాతతన్ దురా
స్పదుఁడగు తారకాసురుని ♦ సంధులు వెల్వడఁజేయ నాతఁ డ
ప్పదనుననే హరినిఁ గవిసిపట్టి యు♦రంబునఁ గొట్టె శక్తిచేన్. 87

గీ. శక్తిహతిఁ గమలాక్షుండు♦చటులతరని, పీడితుండయి భువిఁబడ♦బీరువోయి
యమరసేనలు పాఱఁగఁనంతఁజూచి♦వీరభద్రుండు ఘనరోష♦వివశుఁడగుచు

క. కరతలశూలముచేత న♦సురవరుబిట్టేయ నతఁడు♦శూలహతిధరన్
దొరఁగియు సరకుఁగొనక క్ర,మ్మఱలేచి ప్రచండకోప ♦ మండితుఁడగుచున్

గీ. శక్తిచే వీరభద్రుని, చటులపాత ♦ మొనర దురమునఁ దాడింప♦నుక్కుదక్కి
భూతలంబునఁబడిమూర్ఛ♦బొందెవీర, భద్రుఁడెంతయుఁబ్రమథులు♦భాష్పములిడ

— * వీరభద్రునిచూచి కుమారుఁడు యుద్ధంబినకుఁ బూనుట *—

ఉ. అంత సమేఘమాత్రమున♦నద్భుతవై ఖరి లేచి నైరిసీ
రాంతరమూర్తి యుజ్జ్వలత ♦ రాయతతేజుఁడు వీరభద్రుఁ డ
త్యంతరయోద్ధతిన్ బరమ ♦ దావహభూరివిభావిభాసితా
శాంతము భాస్కరేందుదహ♦నాత్మికముజ్జ్వలమున్ త్రిశూలమున్ 91

క. బిఱబిఱగొని తారకులల, సిఱుకుమనని యుద్ధవిధిఁజ♦నన్ షణ్ముఖుఁడ
స్తికి రయమున నప్పుడన, దఱుముఁగా వచ్చియూఁగి ♦ తా నిట్లనియె్ర. 92

వ. ఓముగుము సోదరా! యసుర ♦ నుక్కడఁగించి వధింతు నీవిటుల్
దొడరఁగనేల వీనికయి? ♦ యొడ్డవు బాలుఁడ నేనచాలు వే
ల్మిఁజి గనుగొంచునుండుఁ డిఁక ♦ లేఖులు నీవును వీనిదైన యీ
దుడుకరసంబు దీర్చు పరి♦తోషముఁగూర్చ నిలింపకోటికిన్. 93

గీ. అని కుమారుఁడు దత్క్షణ♦మందు నాత్య
యికమతిఁ నెమ్మనంబున ♦ హిమగిరీంద్ర
జాముహేశ్వరపదములఁ ♦ జక్కఁగొలిచి
తారకాసురవధను ద్రు♦తమున నెంచి. 94

క. భ్రమపడి యజాండమద్రువఁగ, నమితపు గర్జనముచేసి ♦ యసురపరివశే
ట్నముఖమునుజేర్చ నారదము, నమర్ష మొప్పంగఁ జూచి ♦ యతఁ డిట్లనియెన్.

—* తారకుఁడు కుమారుని యుద్ధంబుసు మానుమనుట *—

ఉ. బాలుఁడ వీవు దుర్మతులు ♦ బాసటగాఁ గొని తెచ్చిపిట్లు ని
న్నాలముసేయ నీ కలవి ♦ యూనొకొ యీ సురలెల్ల నా కనిన్
జాలక మోడి యూడిగము ♦ సల్పుచు నుండిరి యింతవట్టిటుల్
జాలవు నీవు చేరు మిఁక ♦ సత్వర మా రజతాద్రిభూమికిన్. 96

క. మీజోలికి మీప్రోలికి, మీజాడకు నెప్పుడేని ♦ మేమరుదెంచం
గా జతనం బెదసేయము, రాఁజనునే యెత్తి యిట్లు ♦ రాణువతోడన్. 97

వ. వచ్చినను గూడ నిప్పుడు.

గీ. చిఱుతపాపనిఁబంపిన ♦ సిగ్గుమొడము, నగెడు జంకొండెగానిలేఁదరయు వేఱు
తెఱఁగు గొఱుమాలిచెడుగులీ ♦ సురలునిన్ను, నూఁతగాఁ దెచ్చిరిచ్చటి ♦ కువిదలట్లు

చ. అనినఁగుమారుఁ డల్లనగి ♦ యాతని కిట్లనియెన్ బిభీషికల్
పనివడ విప్పుడాలమున ♦ బంటుతనంబున నిల్వ లేకనీ
తనుజగణమ్ముతోడ నిజ♦దారయుతమ్ము రసాతలమ్ముఁగ్ర
క్కునఁ జనియందయుండు మిఁక ♦ గొందలమొందక యెల్లకాలమున్ 99

క. మా తెరువు రాశయున్నను, నీతిఁదొరఁగి సురలకలిమి♦నీవుకొని యిట్టుల్
కాతరులఁజేసి వారల, ఘాతుక! వేధింపుచుండఁ ♦ గాంచుదుమెట్టుల్. 100

వ. మఱియు.

క. ననుబాలునిగాఁగఁ దలం,చినఁబోడనుగాఁ దలంచిన ♦ జింతెయొనరది
ట్టనిఁజూతురు లావంతయుఁ, దినఁబోవుచు రుచులనడుగఁ ♦ బెఱఁగేయెందున్.

—* కుమారతారకుల యుద్ధము *—

గీ. అననవిని దనుజేశ్వరుం♦డాగ్రహమున, నడరి నిశితశరమ్ముల ♦ నంబికాత
నూజుపైఁబరపినఁగుహుం ♦ డోజమెఱయఁ బానినన్నిటి నమమునే♦వమ్ముచేసి

క. పెనుబాములవలెఁ జెలఁగెడు, ఘనసాయకముల నురంబు♦గాడఁగనేయన్
బెనుకినుక తారకాసురుఁ, డనువుగశతకాండములఁ బ్ర♦హరించెఁగుహున్ 103

వ. అంతఁ గుమారుఁ డలఁతినవ్వోలయ.

చ. శిరసున ఫాలమందు గళసీమ నురంబున బాహులందు ని
ష్ఠురతరతీవ్రబాణములఁ ♦ జొన్పి సిడంబును ద్రుంచి విల్లుఁబో
విఱిచి హయంబులన్ దునిమి ♦ వేచిన తారకుఁ డుక్కుఁడక్కి స
త్వరముగ శక్తి నూఁతఁగొని ♦ పార్వతిపుత్త్రునిఁ దాఁకి వీఁకతో. 104

చ. హరసుతుఁడున్ రయోన్నతి శ♦తాంగముఁ బాసి పదాతియై ద్విష
ద్ధరణశమైన శక్తిఁగొని ♦ దానవనాథు నెదిర్చి యార్చి న
ప్పరుసున నొండొరుల్ చెలఁగి ♦ ప్రౌఢిగ శక్తులఁ బోరుసల్పి రా
దురమును జూడనెంచి కడుఁ ♦ దోష మెసంగఁగ నాకసంబునన్. 105

—* కుమార తారకుల శక్తి యుద్ధమును వైమానికులు చూచుట *—

కీ. గరుడగంధర్వసిద్ధకి♦న్నరులు సాధ్య
వరులు విద్యాధరాప్సరో ♦ వర్గములును
ఘనతరవిమానముల నెక్కి ♦ కాంచుచుండి
రెలమి బలతారతమ్యంబు ♦ లెన్నుకొనుచు. 106

ఉ. తారకకార్తికేయు లతి ♦ దర్పమెసంగఁగ శక్తిహస్తులై
సారెకుఁ దీవ్రభూతముల ♦ సల్పుచు నొండొరు లేకవీరులై
నేరిమి శూరతాగరిమ ♦ నెక్కొన నొంచుచు మించుచున్ గడున్
ఘోరముగాఁగఁ బోరిత మ♦కుంఠితరీతి నొనర్చి రెంతయున్. 107

మ. తలపై నెన్నొసట హనుద్వయిని స్కం♦ధంబందు బాహుద్వయిన్
గళమందున్ గయిదోయియం దుదరభా♦గంబందుఁ బార్శ్వద్వయం
బుల ననోన్యవధేచ్ఛులై పటునదం♦బుల్ సేయుచున్ వీఁకతో
బలవద్ఘాతములన్ బొనర్చికొని ర♦ప్పాటన్ మృగేంద్రాభులై. 108

క. పిఱుఁదివియక యొకరేనియుఁ, బిఱబిఱ నింగి పయి కెగసి ♦ బిట్టుగ శక్తి
స్ఫురదురుపాతంబుల నె, త్తురువఱిదలుఁ బిశితములును ♦ దొరఁగించి రిలన్. 109

వ. అయ్యవసరంబున ననన్యసామాన్యవిక్రమధుర్య లగు నవ్వీరవర్యులన్ గాంచి
వైమానికతల్లజులు సాశ్చర్యులై యిట్లు మోఁచిరి. 110

ఉ. ఇద్దఱునున్ సమిద్ధబలు ♦ లిద్దఱు యుద్ధపటిష్ఠులైన వా
రిద్దఱు దివ్యశక్తిధరు ♦ లిద్దఱు విక్రమధుర్యులైనవా

రిద్దఱు సింహసంహనను ♦ లిద్దఱు ధీరమనీషు లిప్పుడీ
యిద్దఱిలో నెవం డని జ♦యించునొ త్రుంచునొ మార్తు నేఁపునన్. 111

వ. అని యిట్లు మోజించుచున్నంత నభోభారతి యవ్వారల కిట్టులనియె. 112

ఉ. ఖేచరులార! కాంచుఁడిఁకఁ ♦ గిల్బిషవర్తను దారకానుగున్
నీచుఁ గృతాపరాధు నవి♦నీతు హరాత్మజుఁ డీకుమారుఁ డీ
రూచిచునుండ శక్తిహతిఁ ♦ జొప్పడఁగించి వధించు నిష్ఠ సం
కోచము మానుఁ డుల్లములఁ ♦ గుందఁడుగున్ భువనత్రయంబునన్. 113

ఆ. అనిన దివ్యులెల్ల♦రాత్మంబులన్ బొంగి, రంబికాతనూజుఁ♦డపుడుశక్తిఁ
దారకాసురేంద్రుఁ ♦ దఱిమి యురంబున, మోఁదె నశనిశతస♦మూహనిహతి 114

క. దానఁగడు బడలి యసురుఁడు, దీనుండై యంతలోనఁ♦దేఁకువఁగొనియెం
తేనలుక నాత్మశక్తి న, నూనప్రహరణమొనర్చె ♦ నుద్దవిడి గుహుఁన్ 115

— * తారకతాడితుండైన కుమారస్వామి మూర్ఛిల్లుట *—

గీ. స్కందుఁడద్దాన మూర్ఛిల్లి ♦ క్షణములోన
ఋషిగణస్తూయమానుఁడై ♦ యెఱుకఁ జెంది
గంధసింధురవరముపై ♦ గడఁగునట్టి
కొదమసింగంబ నాదైత్యుఁ ♦ గొట్టశక్తి. 116

క. ఇవ్విధి నిరువురువీరులు, చివ్వన్ జెలరేఁగి విజయ♦చింతాలసులై
క్రొవ్వునఁ బోరుచునుండిరి, నివ్వెఱపాటొందెద్రిప్త♦నికరము చదలన్ 117

క. పవమానుఁ డచలుఁడయ్యెను, రవి తేజుఁదొరంగె నుర్వ♦రయు నానాశై
లవనగ్రామంబులతో, డ విచలితంబయ్యె నెదగ♦డలు కొనఁగఁగడున్ 118

గీ. అపుడు తుహినగిరీశ్వరుఁ♦డతిరయమునఁ, దనజనంబులతో రణ♦స్థలినిఁ జేరి
యాత్మదోహిత్రుఁగాంచిపె♦ల్లడరుచున్న, నంతఁగనికందుఁ డతనికి♦ట్లనియె వేగ

చ. అడలకుఁ డద్రిరాజ! హృద♦యంబున నెవ్వగఁ జెందఁబోకుఁ డి
ప్పుడ కడతేర్తు నిద్దనుజుఁ ♦ బూజ్యులు మీరలు గాంచఁగానిఁక
బుడమిజనంబు సంతసము ♦ పొంపిరివోవరహించుఁగాక నా
కడిఁది భుజాబలంబు గల♦కాలము కీర్తి వహించుఁ గావుతన్. 120

క. అని మనమున గిరిజా శివు, లను భక్తియెసంగఁగాఁ ద♦లఁచి క్రమొక్కి విరో
ధినిఁ జంపఁబూని కినుకన్, గొని ఘనశక్తిన్ నితాంత ♦ తుళలోన్నతియై.

—* కుమారస్వామి తారకాసురునిఁ జంపుట *—

క. భైరవరవ మొనరింపుచు, దారుణతరశక్తిధారఁ ♦ దారకు మోఁదన్
భూరికుల్మశైల మట్టుల, ధారుణి యద్రువంగఁగూలెఁ ♦ దారకుఁడు వడిన్.

చ. కడునిశితప్రహారమున ♦ గాత్రము ఖండితమై నిశాటుఁ డ
య్యెడఁ బుడమిఁ బడంగ నిఁక ♦ నేమియుసేయకయుండె షణ్ముఖుం
డడరి జనంబులెల్లఁగన ♦ నద్దనుజుండు లయంబుఁ జెందెఁ గీ
డ్వడి పలలాశు లెంతయును ♦ బాఱిరి నల్లడఁ గాందిశీకులై.

లయగ్రాహి : కొంద ఱులుకొంది ధృతిఁ ♦ జెంది సురబృందముల
నుం దురమునం దెదిరి ♦ మ్రోందిరి కడంకన్
గొంద ఱదరొంది గుహు ♦ సుందరపదంబులకు
వందనముచేసి శర ♦ ణొందిరి పవిత్రిన్
గొంద ఱెదఁ గుందుచుఁ బి ♦ ఱుందఁ గనుఁగొనుచు బలి
మందిరముఁ జొచ్చి యట ♦ నొందిరి నివాసం
బిందుధరనందనుఁడు ♦ పొందుగ నిటు ల్జయము
నొందె ముదమందిరి ము ♦ కుందముఖలేఖుల్. 124

క. అంతఁగని ఖేచరులుగడు, సంతసమున గుహునిజయము ♦ శ్లాఘింపుచు న
త్యంతము గానముచేసిరి, వింతగఁగురిపించి రలరు ♦ విరులసువృష్టిన్

—* పార్వతీపరమేశ్వరులు రణభూమికివచ్చి కుమారునిఁజూచి యానందించుట *—

ఉ. శీతనుయూఖశేఖరుఁడు ♦ చెచ్చెరఁ బుత్రజయోత్సనోన్నతిన్
జేతమునందుఁ దా నెఱిఁగి ♦ శీతనగేంద్రకుమారితోఁ గణ
వ్రాతముతోఁ రణావనికి ♦ వచ్చి కుమారు నిజాంకమందు సం
ప్రీతియెసంగఁ జేర్చికొని ♦ ప్రేమనముఁ బొనరించె మించుగన్ 126

తే. చాలఁ బ్రేముడితోఁ హిమశైలరాజ
తనయ సుతు ముద్దుచేసి యం ♦ కమ్మునధరించెఁ
గుహుఁడు తలిదండ్రులడుగుల ♦ కున్ ప్రియమున
శిరము సోఁకఁగ మ్రొక్కి సం ♦ భరముఁ గాంచె. 127

క. హిమగిరివరుఁ డత్తఱిఁ దన, కొమరులతో బంధుమిత్ర ♦ కూటముతోడన్
హిమకరకిరీటు నార్యను, గొమరునిఁగని కొనియెవెల్లి ♦ కొల్లగముదమున్ 128

క. దేవతలందొయు శివుఁ డద్దేవిఁ గొమరునిఁ గడున్ నుతించిరి గంధ
ర్వీవిసర మప్సరోగణ, మావేళ ముతోడఁ బాడి ♦ యాడిరి ప్రీతిఁ

వ. అంత హరిహిరణ్యగర్భాద్యఖిలసీర్వాణశిరోమణులును దేవర్షిప్రవరులు మునిముఖ్యులు మున్నగువారెల్ల రమితామోదంబున మహోత్సవంబు సంతరించి నానావిధగీతవాదిత్రఘోషసంయుతంబుగ బ్రహ్మఘోషపురస్సరంబుగ నుమామహేశ్వరులకుఁగుమారునకు విజయసీరాజనంబులుచేసి వినుతించి యర్చించిరి. పరమేశ్వరుం డవ్వారినందఱి నభినందించి జగదంబికను దోడ్కొని ప్రమథగణంబులతో కైలాసపదంబుఁ జేరెనంత

—* బాణాసుర ప్రలంబాసుర సంహారము *—

క. బాణాసుర పీడితుఁడై, ప్రాణార్థం డగుచుఁ బొగిలి ♦ క్రౌంచాద్రి యని
ద్రాణపరాక్రము షణ్ముఖు, ద్రాణార్థముచేరి తత్పదముల కొరఁగుచున్.

ఉ. దేవర! నీదుయుద్ధమునఁ ♦ దేఁకువదక్కి పలాయమానుఁడై
యేవలనో వసించి యివు ♦ డివ్విధి బాణదనూజుఁ డుద్ధతిన్
నా వెనువెంటఁబొచ్చి నిధ♦నం బొనరింపఁగఁ జూచుచున్నవాఁ
డీ వెడఁగున్ వధించి నను ♦ నేలుము శంభుకుమార! కూరిమిన్. 132

వ. అని దీనుండై యర్థించినంత.

ఆ. తారకారి దృప్త♦దైత్యఘ్నుఁడును శర,ణాగతావనుండు ♦ నగుట నపుడు
బాణు గుఱిఁచి వైచె♦బటుతరంబగు స్వీయ,శక్తినదియుఁబని ని♦శాటుఁ జదిపి.

క. వాని బలగముల నెటకుఁ, బోనీయక తఱిమిచంపి ♦ పొందికతోఁ నా
ర్యానందనుకర మొందెను, నానాదివిజులు మునులు ఘ♦నంబుగఁ బొగడన్.

గీ. క్రౌంచుఁ బరికించి షణ్ముఖుం ♦ డంచితమగు
కరుణ దొరయంగ నిట్లనె ♦ ఓ మ్మాధకేంద్ర!
నిరవశేషంబుగ నశించె ♦ నీ పగతుఁడు
బెగడుడిగి చేరఁజను సుఖం♦బుగ మనికికి. 135

వ. అనిన నతండు ప్రీతుండై దయాసముద్రుండగు పార్వతేయుని యనుగ్రహంబున కలరి మ్రొక్కి నిజధామంబుఁ జేరె నంతలోన. 136

క. ముముదుఁడను నాదిశేషుని, కొమరుండు ప్రలంబదైత్య♦కుంజరుచేఁ బ్రా
ణములు పొలిపోవకుండుట, కమరశుభావహునిఁ గిల్బి♦పాపహు గుహునిన్.

గీ. చేరి మ్రొక్కి జీవితఁ జెప్పితొనియె, తండ్రి! నీయాజ్ఞబఱచి పా
తాళబిలముఁ జేరిన ప్రలంబదైత్యుండు తారకాను, చరుఁడుదలఁపడెనన్ను హింసన్ బొనర్ప.

క. దీనజనబాంధవుఁ డవ, న్యూనదయాసింధుఁడవు మహాగ్రాతి
ప్రాణశమనుఁడవు సాంప్రత, మీనను శరణార్థ మనువుమీ కడపి రివున్.

గీ. అనినయంతనె హరసూనుఁ డాత్మయందు, శివులనుదలంచి సరగున స్వీయశక్తి
నలప్రలంబాసురునిఁజంపఁబంపనదియు, సబలముగవానిఁదెగటార్చి స్కందుఁజేరె

తరల. కుముదుఁ గన్గొని యంతఁబల్కెను గోపతిధ్వజపుత్త్రుఁడా
కుమతి దైత్యుఁడు గీటడంగెను గుందడంగెను నీవు త్రా
సముఁ దొలంగి గృహంబుఁ జేరుము సర్పరాజకుమార! నాఁ
బ్రమదమొంది యతండు చెండె బిరాన నాత్మనివాసమున్. 141

—* కుమారస్వామి శివలింగస్థాపనము సేయుట *—

క. రత్నోపశసనమొనరిన, యాక్షేత్రంబందు సమ్మహాసేనుఁడు పా
పఘ్నయదములై యమరు మహాష్టధ్వజలింగములను నొప్పిన భక్తిన్. 142

గీ. స్థాపనము సేయఁగానెంచి సర్వదేవ, రాజి గొలువఁగ మంచిమూహూర్తంబునందు
శైవలింగచతుష్టయస్థాపనంబు, చేసె నార్షిజ్యమును మునుల్ మెచ్చియలర.

వ. ఆలింగచతుష్టయంబందలి లింగత్రయంబునకుఁ గ్రమంబుగఁ బ్రతిజ్ఞేశ్వరుండనియును, గపాలేశ్వరుండనియును, గుహాశేశ్వరుండనియును, జయస్తంభోపకంఠ ప్రతిష్ఠితంబగు నాల్గవలింగంబునకు జయ స్తంభేశ్వరుండనియును నామధేయంబు లర్పించి యర్చించె. హరిబ్రహ్మాది నిఖల నిలింపప్రముఖులల్లి యచ్చోట శివ లింగంబులఁ బ్రతిష్ఠించి పూజించిరని సూతుండు శౌనకాదిమునుల కిట్లనియె.

మత్తకోకిల : తారకక్రధనంబు శైలసుతాకుమార జయంబు మీ
ర్దోరినట్లుగఁ జెల్వితిన్ గడుఁ గూర్మి నెవ్వఁడు దీని వి
స్తారభక్తిఁ బఠించినన్ విన సంతసం బరుదొందఁగా
భూరిభోగములొందు మోక్షముఁబొందు నంతమునందునన్.

గీ. అనిన శౌనకముఖ్యు లిట్లనిరి సూత!, పరమవిజ్ఞానభాగ్యవైభవవిధాత!
గుహునిలీలల నింకను గొన్నిచెప్పు,మనినఁ బౌరాణికుం డిట్టులనియెఁబ్రీతి.

క. తారకసంహారంబిటుఁ, గూరిచి జయమొందియున్న ♦ గుహునిన్ గని బృం
దారకులందొయ్యొక్కిఁ, దామధురోక్తులు దలిర్ప ♦ ధ్యానించిరిటుల్.

—* దేవతలు కుమారస్వామిని స్తుతించుట *—

సీ. విశ్వమంగళునకు ♦ విశ్వబాంధవునకు, విశ్వభావనునకు ♦ విశ్వగతికి
తారకద్వైత్యహం ♦ తకునకు బాణాసురఘ్ననకును బ్రబలం♦బఘ్ననకును
కల్యాణమూర్తి క ♦ కల్మషాకారున, కీశ్వరపుత్త్రున ♦ కిద్ధమతికి
దేవరక్షకునకు ♦ దివరంబకునకుఁ దేవసేనానికి ♦ దివ్యకీర్తి 148

గీ. కళలలోకైకపతికి భ♦క్తాభిరతికి, నతుల కరుణాసముద్రున ♦ కభయమునకు
వీరమౌళికిభంజిత ♦ విద్విషాళి, కంజలియొనర్చి మ్రొక్కిద ♦ మనవరతము

ఉ. దేవ! విపత్సముద్రమునఁ ♦ దీఱనితీరున నంగలార్చుమ
మ్మీవిటు లుద్ధరించితివిఁ ♦ కేమని నిన్ గొనియాడఁజెల్లుమా
కీవె హితుండ వీశ్వరుఁడ ♦ వీవె గురుండవు నీవె తల్లి దం
డ్రీవె మహాత్మ! జోతలివె ♦ యేలుము దీనజనావనక్షమా! 149

క. అనిమ్రొక్కి యభినుతించిన, యనిమేషాధిపులకెల్ల♦నభినవవరముల్
ఘనకృపనొసంగి శివనం,దనుఁ డమితానంద మపుడొ♦నర్చెను బ్రీతిన్ 150

గీ హిమగిరీంద్రుని సర్వగి♦రీశ్వరులను గాంచి శైలంబులెల్లను ♦ గలుషభారము
లై తపస్సంశ్రయంబులై♦యలరుఁగాత. దాతయగుఁగాతనాతాత♦తాపసులకు

మ. అనియిట్లందఱికిని వరంబులొసంగి యున్నంత హరిపురోగములు పార్వతీయుపకుఁ
గైలాసగమనయత్నంబు నివేదించి యమ్మహాత్ముండంకరించినంత మహా
త్మనంబుతోడఁ బ్రయాణంబుచేసి.

—* కుమారస్వామి దేవతలతోఁ గైలాసంబున కేగుట *—

గీ. పుష్పకారూఢుఁడైన శం♦భుతనయునకు
హరియును హిరణ్యగర్భుండు ♦ హర్షమెసఁగఁ
జామరంబులు వట్టిరి ♦ జంభభేది
పట్టె ధవళాతపత్త్రంబుఁ ♦ బరమభక్తి. 153

క. గంధర్వులు స్వర్వేశ్యా, గంధద్విపయాహులెల్లఁ ♦ గౌతుకమెసఁగన్
బంధనములు విడి చేసిరి, బుధుర గానములఁ దాండ♦వంబులు లలిగాన్. 154

చ. అమరసమూహ మిట్లు పర॥మాదరపూర్వసుఖోపచారముల్
సనుధికలీలఁ జేయుఁగ వి॥శాఖుఁడు లేఖులతోడ రాప్యభూ
ధ్రము వడిఁ జేరి తల్లికినిఁ ॥ దండ్రికినిన్ బ్రణమిల్ల నవ్వు వా
రొక్కమరునిఁ గ్రుచ్చి యెత్తి యుప॥గూహనముల్ బొనరించి రర్మిలిన్. 155

మ. దివిషద్రాజియు రాజశేఖరునిఁ ద॥ద్దేవిన్ వెసన్ గాంచి భ
క్తినతో॥ ప్రీతికముతోఁ దదంఘ్రిలఁ దలల్ ॥ లించి సేవించి సం
స్తవముల్ చేసిరి పెక్కుభంగుల లస॥త్సాహిత్యసౌహిత్యవై
భవభావస్ఫురితార్థకల్పనలు దీ॥వ్యద్భంగి శోభిల్లఁగాన్. 156

— * దేవతలు శివుని స్తుతించుట * —

సీ. తవిచితాభస్మ॥ధారియు శివుఁడునై, తనరు ధన్యునకు వం॥దనము లివియె
రూపయుక్తుఁడు విశ్వ॥రూపుఁ డరూపుఁడై, పరఁగుమాన్యున కభి॥వాదనమిదె.
కర్తయు భర్తయు॥హర్తయై జగముల, నలరు విశ్వాత్మున ॥ కంజలులివె
స్థావరజంగమ॥సర్వాత్మయైయేని, కందని ధీరున ॥ కభినుతు లివె

గీ. శూలదండకృపాణమా॥స్తునకు నభయ,హస్తున కభీష్టవరదాన॥హస్తునకును
అభ్రగంగాజటాలున ॥ కగ్నినేత్రు,నకుఁ బొనర్చెదమిపుడు ప్ర॥ణామములివె.

క. నిరతము మముఁ రక్షింపుము, పరమేశ్వర! సర్వలోక॥పాలక! శివ! నీ
చరణము లేమఱకుందుము, కరుణాపార! సర్వ॥కల్యాణకరా! 158

సీ. అమరులయందు బ్ర॥హ్మవురుద్రులందెప్డు, నీలలోహితుఁడవు ॥ నీవు దేవ!
ఘనపర్వతములందుఁ ॥ గనకాద్రివరయ నక్షత్రమండలి॥లోనఁ ॥ జందురుఁడవు
ఋషులలోన వశిష్ఠ॥ఋషివి దిక్పాలుర, యందు వాసవుఁడ వీ॥వనఘమూర్తి!
అఖిలభూతములలో॥ నాత్మవు సాంఖ్యమ,తమునఁ బూరుషుఁడ వీ॥వమల తేజ!

గీ. అభవ! నీ రూపకోటిస॥హస్రములను, రూపకోటిశతంబుల॥నోపి పార
మొందనేర్తుమె? లోకహి॥తోద్యమా! మ, హేశ! సర్వేశ! సకలని॥వేశ! యీశ!

— * దేవతలకు శివుఁడు వరంబు లిచ్చుట * —

గీ. నమ్రులై యిట్లు నుతియించు ॥ నాశ్చరుల
సర్వదేవేశ్వరుఁడు గాంచి ॥ సంతసమున
నిట్లు పల్కె దయాళుఁడై ॥ యింపుగదుర
సజ్జనుల కెందు సౌఖ్యంబు॥ శాశ్వతంబు. 160

గీ. దుష్టులగువారిఁ బొలియింప ♦ శిష్టజనుల, రక్షణముసేయ ధర్మసం♦రక్షణంబు
సేయుటకుఁగాఁ దె నేనిట్లు ♦ చెన్నలరుట, దివ్యులార! మహాతపో♦ధవ్యులార!

క. మీకెపుడెప్పుడు బెడఁదలు, చేకూరిన నన్నుఁదలఁపు♦సేయుండవుడీ
మీకష్టంబులు దీర్చెద, శ్రీకరసౌఖ్యంబు లెసఁగ♦జేసెదవేగన్ 162

గీ. అనిన నా పరమేశుద♦యకునుసాఖ్య
మునకు సంబరమునుజెంది♦మ్రొక్కి హరిము
ఖామరులు సెలవొంది త♦ద్ధామములకుఁ
బోయి సుఖముండి రెంతయు ♦ హాయియమర 163

వ. పార్వతీపరమేశ్వరులు దేవసేనాగుహులతోఁ గైలాసాచలంబందు సుఖంబున నున్నంత

—* నారదుఁడు కుమారస్వామికి వల్లీసౌందర్యంబును జెప్పుట *—

ఉ. నారదుఁ డొక్కనాఁడు శివ ♦ నందనుఁ డిష్టులతో విహారకే
ళీరతుఁడై రహించునెడ ♦ లీలగఁజేరి సమస్తలోకసం
చారమునందుఁ గాంచిన ప్ర ♦ శస్తరాద్భుతవస్తువృత్తముల్
గూరిమిఁ జెప్పఁచుండెఁగడు ♦ కోర్కెమెయిన్ వినుచుండె స్కందుఁడున్ 165

ఆ. చాలసేపుచెప్పి♦జటిలుఁ డంతటఁజెప్పె, వినుము శంభుతనయ! ♦ విన్నవింతుఁ
గంటినొక్కచోటఁ♦గన్నులపండువై, మనమునలరఁజేయు♦మంచితోడవు 166

క. భిల్లపురి నొక్కరుఁడు శో♦భిల్లుచుఁ దనరారు సిరులఁ ♦ బృథ్వీస్థలిపై
భిల్లులకెల్లమీఁడై స్థం, భిల్లఁగఁజేయును జగంబు♦భీషణదృష్టిన్ 167

చ. శివుఁడను మానితల్లజుఁడు ♦ శ్రీదయితాంశుఁడొకండు లోచనో
త్సవనవయౌవనన్ హరిణిఁ ♦ జక్కఁగఁగాంచి భ్రమించి స్వీయవుం
బ్రబిమల వీర్యముఁ విడువ ♦ బాగుగ నద్ది గ్రహించి బాలికన్
నవనళినోమలన్ గని వ♦నంబునఁబాసి చనెన్ యథేచ్ఛమై 168

ఉ. మానియు వీర్యపాతమున ♦ మానసమందుఁ గలంతనొంది యెం
తేనియుఁ జింతసేయుచు నె♦ట్టేఁజనె భిల్లవతంసుఁడాస్థలిన్
మానుగఁజేరి బాలను స♦మంచితబాలశశాంకఫాల న
న్యూనగభ స్తిజాలఁ గని ♦ యుత్సుకుఁడై గొనిపోయె నాదృతిన్. 169

గీ. ఇట్లు దోడ్కొనిచని తన ♦ యింతికొసఁగఁ
బెంచె గారాబమెసఁగ న♦మ్మించుఁబోఁడి
యిపుడు బాల్యదశను వీడె ♦ నించుమించు
గా నెఱిఁగింతు వినుమ య♦క్కల్కితీరు. 170

గీ. కలికి దీనులపాలిటి ♦ కల్పవల్లి, సకలజనమోహనాతను ♦ చాపవల్లి
వీసుకృతశ క్తిధునకో♦హృదయవల్లి, తన్వియూహ్యాయమరయు సౌం♦దర్యవల్లి.

ఆ. బాలయొడలిచాయ ♦పస కోడి యపరంజి, యప్పు చెంది స్వర్ణ♦మయ్యెఁ బుడమిఁ
దగినవారితోడఁ ♦ దగుఁగాక మచ్చరం, బధికులందునొంద ♦ హానిగాదె.

సీ. తమ్మిలో చివురుమె♦త్తమ్మిలో కోకన,దమ్ములో కొమ్మపా♦దమ్ములొక్కొ?
నిమ్మిలో చక్రవా♦కమ్ములో భర్మఘు,టమ్ములో కలికి కు♦చమ్ములొక్కొ?
అమ్ములో నీఁగుత్పా♦లమ్ములో చపలమీ,నమ్ములో చెల్వనే♦త్రమ్ములొక్కొ?
భమ్ములో నవమా క్తి♦కమ్ములో మేలికుం,దమ్ములో నవలార♦దమ్ములొక్కొ?

గీ. నమ్మకముగాని నీలర♦త్నమ్ములో? ఘ
నమ్ములో? తుమ్మెదలో? చికు♦రమ్ములొక్కొ?
ఆ హిరణ్యోదరునకు శో♦భాహికేనిఁ
దరుణిరమణీయతను దెల్పఁ ♦ దరమె ధరణి. 173

క. కమలము కమలము శశిబిం,బము శశిబింబమ్ముగాక ♦ సరియగునె భువిన్
కమనీయకోమలంబగు, రమణీమణిమోముతో న♦రాతివిభూతీ! 174

క. మంకెన మంకెన యూటన్, జంకెనసి విరిసెవరిష్ఠ ♦ జపయును విరిసెన్
సంకుమదగంధివా తెఱు, బింకపురుచికోడి క్రొంచ♦భేదన వినుమా! 175

మ. తరుణీకేశికకృష్ణసంపదను జెం♦దన్ బర్హిభోగీంద్రముల్
చిరకాలం బటపీబిలస్థలులఁ దా♦ల్మిన్ దాపమున్ జెందఁ గా
ర్ష్ణ్యరమఁ గాంచెను దందశూక మిఁక నా♦ట్యాసక్తమక్కేకి తా
భూరయన్ జాలక కుండలీంద్రతతులన్ ♦ బొక్కున్ ధరామండలిన్. 176

గీ. *అతనువైభవమున నొప్పు ♦ నాకెనుకుచ
కటితటులఁబోలలేక య♦క్కసున నడుము

---

* టిప్పణి :— అతనువైభవమున = 1 మన్మథవైభవమున, 2 విస్తారవైభవమున
కుచకటులఁబోలలేని నడుము లేనవంబొందెనందురు (కృశతనొందినదని యందురు).
కాని యట్లుకాదు. అదియూ — అతనువైభవముచే 1 (మన్మథవైభవముచే)
2 నవిద్యలే తను (సూక్ష్మం) యస్మాత్తదతను – తస్యవైభవ మను విగ్రహ
మున అతనువైభవముచే కాంచెన్ (చెందె) నని యన్వయము.

తానవంబొందె నందురు । దృష్టలట్లు
కా దతనువైభవంబునే । కాంచెనదియు. 177

గీ. అధిప! చందనగంధిదే।హంబుసౌర, భమున కలగిప్రచండస।ర్పములు చేరి
పాయకున్నవి యేవేళ।బణతియూరు, వేణియనుదంభమునఁగడు।వేడ్కమీఱి

గీ. తావిచైతన్యమలరుకుం।దనపుబొమ్మ, స్థైర్యమవయవములుగల్గు।చపలయెవుడు
కుందునొందక యలరారు।నిందు రేఖ, అరయ నఖిలజగన్మోహ।నాంగి రమణి.

చ. కమలజుఁ డొక్కనాఁడు కుతు।కమ్మున సర్వజగత్సృష్టభా
గ్యములను జెప్పుచున్ దొడరి । కాంతతరాంగకవల్లి క్రొంచభి
ద్రమణియగున్ జుమీ యనియె । రాజకిరీటకుమార! మీటిసా
ళ్యముమెయిఁ బల్కినాఁడ వినుఁ । హర్షగ నీకడ నింతవట్టునున్. 180

చ, అని యవియవ్వి కొన్ననుడు । లట్టులె పల్కి మునీశ్వరుండు చ
య్యన నగజాకుమారకుని । యానతిఁ గైకొని పోయె నిందుమం
డనతనయుండు చిత్తమున । నారదసూక్తుల నావటించి వ
ల్లిని సతిఁగాఁ గొనఁ బురుడు । లేని తమిన్ గొనె నెంతయేనియున్. 181

— * నారదుఁడు భిల్లపురంబున కేగుట *—

క, కొన్నిదినంబుల కా ముని, సన్నుతుఁడు పులిందపురముఁ । జక్కనరిగి సం
పన్నిధి యగు భిల్లవరున్, గన్నంత నతండు మ్రొక్కి । గారవమొప్పన్. 182

గీ. తేనియను జారపప్పను।దీయనివలు, ఫలములను బూవులను దెచ్చి।భక్తితోడ
నిచ్చి సేవించి నిలిచిన।యెఱుకతోనిఁ, గాంచిహర్షించియనియె ని।క్కరణిమాని.

ఉ. నేనుమె నీకు నీసతికిఁ । జెల్వగు నీసుతయైన వల్లికా
తామరసోద్భవుండు నిను । ధన్యునిఁజేయఁ దలంపుతోడ నీ
శ్రీమతి నీకు బుత్రికను । జేసెఁ బ్రియంబుగ వ్యాధనాథ! మి
మ్మీమె భవాంబురాశిఁ దరి।యింపఁగఁ జేయును నమ్మి నా నుడిన్. 185

గీ. అనినయంతనెయాభిల్లుఁ।డాత్మసుతను, దెచ్చిమునికిమ్రొక్కించి।యిచ్చమెఱయఁ
బేర్మితనతోడఁగూర్చుండఁ।బెట్టుకొనిము, నీంద్రునకునిట్టులనియె నెం।తేనిఁ బ్రీతి,

క. దేవర! నాసుతకు మగం, డేవాఁ డెట్టిండగునొకొ । యెఱిఁగింపుము పెం
ద్లేవేళ యగునొ మీనుడి, యీ వేదము పగిది । సత్యమందుము గఱువల్.

—* నారదుఁడు వల్లికి కుమారస్వామి భర్తయగు నని చెప్పుట *—

వ. అనిన నారదమునీంద్రుం డిట్లనియె.

చ. శివునకు గట్టురాసుతకుఁ ♦ జెల్వగునందనుఁ డాదితేయసై
న్యవిభుఁడు తారకాసురని♦హంత ప్రలంబవిభూతి బాణుఁడై
త్యవధకరుండు క్రౌంచగిరి♦దారణుఁ డాఢ్యుఁడు కార్తికేయుఁ డీ
లవలిని రాణిగాఁ గొనఁగ♦లండు దృఢంబు వనేచరాగ్రణీ! 187

క. పూర్వజనినుండి వీరల, కిర్వురకుఁ బరస్పరేచ్ఛ ♦ యెలరినదొటన్
శర్వకుమారుండే యీ, పర్వేందుముఖిన్ వరించుఁ ♦ బరమప్రీతిన్. 188

వ. వివాహంబు నచిరకాలంబులోనగునని యమ్మునియభీచ్ఛనుఁ జనియెనంత సాం
దర్యవల్లియు నుల్లంబున నుల్లసిల్లి పరమేశ్వరకుమారలీలల నభినందింపుచుఁ
దత్పాణిగ్రహణంబునకై నిరీక్షించుచుండె నంత నొక్కనాఁడు. 189

క. నారదముని చెప్పినటుల్, సీరజముఖ వల్లిరామ♦ణీయకతను జే
తోరాజీవంబునఁ గడు, ధారణయొనరించి క్రౌంచ ♦ దారణుఁడు దమిన్. 190

క. సింగారమునకు నిధియఁట!, రంగారు వనేచరాధి♦రాట్సుతయఁట! నా
కుం గేహిని యగునని చ, క్కింగశశాంగుండు చెప్పె♦నఁట దన సుతతోన్. 191

క. కావున నే నా వల్లిని, దేవిన్‌గాఁ గొనకయున్నఁ ♦ దేజుగలదొకో ?
యేవిధముగనైనను వ, ల్లీవనజేక్షణను బెండి♦లిన్ జేకొనెదన్. 192

—* కుమారస్వామి చిల్లయువకరూపముతో వల్లిఁ జేరవచ్చుట *—

క. అని యొక నిపాదరాజ్ఞం, దనుఁ గూపముఁ జెంది భిల్ల♦తల్లజు వురికిన్
జని యటఁ బ్రియంగునదిఁ గా, పునొనర్చెడు వల్లిఁ గాంచి ♦ భూరిప్రీతిన్.

చ. స్తుతియనుకొంటి నారదుఁడు ♦ చోద్యముగా వచియించినట్టి యీ
యతులితమోహనాంగివిధ ♦ మాతఁడు సెప్పినదింతచాల దీ
సతిరుచిరాంగకంబులకు ♦ సాటియొకం డిల లేదు నిక్క మీ
శ్రీతి పరమేష్ఠిసృష్టి కిది ♦ సేయు నపూర్వపు గర్వసంపదన్. 194

ఉ. ఇంచుక దవ్వులన్ నిలిచి ♦ యిట్లు మదిన్ దలపోసి యంతనే
మించుపసిండిబొమ్మ యగు ♦ మీనవిలోచన చెంతకేగి మో

హించి యిటుల్ వచించె రమణీ! నినుగోరి భవత్పురం బిటుల్
కొంచక యేగుదెంచితిని ♦ గోమలి! నాపయిఁ జూపు పేమముడిన్. 195

ఉ. రాజవతంసనందనుఁడ ♦ రాజముఖీ! నిను భార్యగా వచో
రాజు విధించె నాకు రతిరాజు మఱిన్ ద్వరపెట్టుచుండె నీ
రాజదుదారభావము వి♦రాజిలఁగా వరియింపు నన్ హరి
దాఁజియు నీవెలుంగు దిన♦రాజముఖుల్ గురుతింప నింపుగన్. 196

క. కలికీ! వలపులచిలుకల,కొలికీ! వలరాచవాని ♦ గొనబోలేఁబూ
ములికీ! చలమూనక నా, పలు కీడేర్పన్ దలంపు ♦ పద్మదళాక్షీ! 197

క. అనుమానింపక మచ్చిక, గొనుమా! నా నుడిని మిగుల ♦ గుణవంతముగాఁ
గనుమా! వినుమా! నిను మా,నిని! మాన్యతఁ జేకొనెదను ♦ నిక్కంబునుమా!

క. లేమావివిరులతూపుల, లేమా! మన మెదిరి గెలువ♦లేమా ర్తిఁబడన్
లే మామరునేలఁగ నా, లేమాకుల జొంపములఁ గ♦లియఁగన్గొనుమా!

క. అను కృతకభిల్లపతిసుతుఁ, గని దిగ్గునలేచి బ్రమసి ♦ కొతుకమున ని
ట్లని తన మనమున యోజిం,చెను వల్లి నితాంతవిమల♦శీలముతోడన్. 200

శ. నారదముని చెప్పిన సొం, పారయ నీ తరుణపురుష♦నం దొప్పెడు మేల్
కూరిమి నా మది కీతని, పై రంజిల్లెడు నితండె ♦ భర్గసుతుఁడొకో! 201

క. ఏమైనను నిటుఁ జెప్పెద, నామీఁదన్ దెలియవచ్చు ♦ నని వల్లియుఁ దా
నామోదంబున ననె బ్రదా,క్షీమధురిమధరవచఃప్ర♦సాదం బమరన్. 202

గీ. కన్నియను దలిదండ్రులు♦గలరు భిల్ల, దంపతులు నాకు నదిగాక♦తరుణరాజ
భూషణకుమారు నాత్మవి♦భునిగఁ గోరి, యర్పణముచేసితిని హృద♦యంబతనికి

వ. కావునఁ గరుణించి మన్నింపుఁ డనుటయు

తరల. అనినయంతనె యక్కుమారకుఁ ♦ డాత్మరూపముఁ జూపి మా
నిని! యిఁకఁ వరియింపుమీ ననుఁ ♦ నేస్తమొప్పఁగ నీస్థలిన్
వనజబాణునియవ్వఁ దీర్చెద ♦ వాస్తవంబుగ నిష్ణనా
వనజలోచన! పొంగి బ్రమొక్కె న♦వార్యహర్షవికాసమై. 205

....* భిల్లుఁడు వల్లిని గృహంబునకుఁ గొనిపోవుట *....

వ. అంత మధ్యాహ్నకాలంబగుట నప్పుళించేశ్వరుండు నిజకుమారీసందర్శనత్వరా
యమాణమానసుండై పరిచారకవ్రజంబులతో నచ్చటికివచ్చుటం గాంచి శక్తి

ధరుం డొక్కసవాకారకుజంబై నిలిచియుండ భిల్లుండుచేరి యద్దానినలవోక నవ
లోకింపక కూఁతునుపలాలించి మధురఫలంబులిచ్చి తోడ నబ్బాలికన్‌దోడ్కొని
నిజనివేశనంబునకుఁబోయె నంత షణ్ముఖుండు

—* కుమారస్వామి విరహము *—

చ. తొలుతటిమాఱె కన్నియను ♦ దొందరసేయఁగఁ గూడ దంచు ని
మ్ములఁ జెలిమిన్‌బొనర్చి మదిఁ ♦ బొందికఁగూరిచి తన్వీఁ జేకొనన్
వలయునటంచు నెంచఁగ ♦ నవాంతర మిట్లొనఁగూడె నెట్లఁకఁ
గలికినిఁ జేకొనన్‌గలను ♦ గట్టిఁడిదైవమ! చెట్టఁగూర్చితే! 206

సీ. రంగారు చనుకట్టు ♦ రాణ కుబ్బితఁగాని, చెలినొక్కమా ఱుక్కుఁ ♦ జేర్పనైతి
కెంపువాతెఱఁ జూచి ♦ యింపుఁజెందితఁగాని, యార్తిదీరఁగఁ దేనె ♦ నాననైతి
శ్రీమించు నగుమోము ♦ సిరికిఁబొంగితఁగాని గోర్కులూరఁగముద్దుఁ ♦ గొనఁగనైతి
ఘనమైన జఘనంబు ♦ గరిమ మెచ్చితఁగాని, తొడఁజేర్చి లాలింపఁ ♦ దొడరనైతి

గీ. ఘుమఘుమంఘుమఘుంఘుమల్ ♦ గుప్ప సురభి
శాంగలతికను గన్గొని ♦ యాసపడితిఁ
గాని రయమున బిగ్గరఁ ♦ గౌఁగిలింప
నైతి ననభిజ్ఞహృదయుఁడ ♦ నైతి నకట! 207

ఆ. కొట్టఁచేను నాకుఁ ♦ గొట్టుచేనయ్యె ని, ప్పేమిదలఁపఁగలుగు ♦ నేమిలాభ
మనుచు సాంధ్యవేళ ♦ యగునంతవఱ కటఁ, గడపి తత్పురాంతి ♦ కమునుజేరి.

క. ఒక పద్మాకరనికటమ, చకితుండై చేరి నిలిచి ♦ సమయదిదృక్షా
త్మకుఁడై యుండుడు జైవా, తృకముఖవల్లియు నితాంత ♦ దీనతతోడన్. 209

—* సౌందర్యవల్లీ విరహము *—

సీ. అవధూతయై పృథ్వి ♦ యంతఁ గ్రుమ్మరువేల్పు, జడదారి యేటికి ♦ చ్చటికివచ్చె?
వచ్చిన నామాట ♦ హెచ్చరించి ♦ గుహుండు, పతియగునం చేల ♦ పదిరిపలికె?
పలికినప్పటికి నా ♦ భావమాయనఘుపై, ననురాగభర మేల ♦ యలముకొనియె?
అనురాగవతినైన ♦ నమ్మహాత్ముఁడు గని, కరమెంచి యిటకేల ♦ కదలివచ్చె?

ఆ. వచ్చి తన్నుఁదెలిపి ♦ ముచ్చటించినయంత, జనకుఁడరుఁగుదెంచి ♦ చనవుమీఱి
మందిరంబు నన్నుఁ ♦ జెందింపు టదియేల?, దైవ మేల తప్పుఁ ♦ దలఁచె నిట్లు?

ఆ. అలుకఁ జెందెనొక్కొ! యాడిపోసెనొకో! మ,నసున విసిగెనొక్కొ!నమ్మకంబుఁ
బాసెనొకొక్కొ! మరలఁ బయనమై హరుగిరి,కేగెనొక్కొ! కాంతుఁడేమినేతు?

వ. అని వితర్కించుచు.

ఉ. దాయనుబోలెఁ బాపితిగ దా యను వేఱొకమాట దోఁచలే
దాయను నందె యుండవల దాయను బూవిలుకాఁడ? నాతొ వా
దాయను గన్నసేచబిరు దాయను నేరికి నిష్టు జాలిగా
దాయను నాదు భాగ్యముగ దా? యను వేఁగుచు వెక్కసంబునన్. 212

ఉ. దైవమ! మేలుసేఁత తగ దాతగదాఁకొనఁజేయు! నాథు న
స్నివిటుఁ గుందసేయఁదగు నే తగు నేర మదేమిచెప్పవే? మిం
కీ వడుపొప్ప వంత నల యించిన యెంచన రానివేసటన్
బోవిడుదావఁ బ్రాణములఁ బూనికఁబూని కరంబు చెచ్చెరన్. 213

గీ. అనుచు నెనలేని విరహార్తి నాత్మఁ బొగులు
చున్న యన్నులమిన్న మొహాన్నతంపు
టూర్తి గన్గొని నెయ్యంపు టతివ లపుడు
వగచి రెంతేనిదోఁచక వనటమీఱి. 214

—* చెలిమికత్తె వల్లిక గొనిపోయి కొమరుసామి కప్పగించుట *—

ఆ. చతురమతియనాఁ బ్రభస్తి వహించిన, పణతి యొకతె దా ను పవ్వారంబు
సరసి వల్లిహృదయ మరసి యుత్తలపాఁటింగి యిట్టులనియెఁ బ్రియముమీఱ.

ఉ. చక్కెరబొమ్మ! యేల? యిటు జాలిమునుంగఁగ నేనపోయి యా
చక్కనివాని నిచ్చటికిఁ జక్కఁగఁ దెచ్చెదఁ గాకయున్నచో
నక్కడి జాడగాంచి నిను నచ్చోటికే కొనిపోదు నేఁడు నీ
యక్కఱఁదీర్తు నెట్లయిన నమ్మరొ! యుమ్మలికమ్మఁ బాయుమా! 216

క. నినుఁ బెండ్లాడఁగ వచ్చిన, ఘనుఁ డప్పుడె చనఁడు దనయ గారంబున నిం
దు నెలేనిఁ బొంచియుండెడు, వనజేక్షణ! వాని వెదకి వచ్చెద వేగన్.

గీ. అనిపలికి కల్కి యవరోధజనము లెవ్వ
రెఱుఁగనట్లుగఁ జని దొత్య మెలమికొనఁగ
పద్మసరసికడన్ గల పార్వతేయుఁ
గాంచి లక్షణముల గురుతించిమించి. 218

వ. అల్లనల్లన డాయంబని.

వ. ప్రహ్వీభూతయై బొ హారుచేసి తన్నుదాఁదెలిసికొని వనచరేశ్వరుండు ప్రియంగు వనినుండి వల్లిన్ దోడ్కొనిచనినదిమొదలు వల్లీదేవి తనకై విరాళినొంది మద నునిబెదరింపులకదరి యుదిలకొనుచున్న యుదంతంబంతయుఁ జదరుగ నెఱింగించి యియ్యదనున వల్లిన్ గాఁచుభారము తనయదిశావిన్న వించినఁ గ్రౌంచదారణుం డలరి వేవేగనాపూర్వుఁబోఁడిన్ దోడ్కొనిరమ్మొపొమ్మనిన నబ్బిల్లపల్లవాధరి వల్లిన్ జేరి స్కందునివిధంబంతయు నెఱింగించి రహస్యంబుగ నక్కన్నెమిన్నన్ దోడ్కొనివచ్చి యమ్మహాసేనునకు సమర్పించి యీ హొన్నుతీవ, నీధనంబు దీనినెల్లకాలంబెదఁ జెంది దయతో నేలుకొమ్మన్న నక్కొమ్మ చెలికారంబున కలరి యుమాసుతుం డిట్లనియె. 219

కీ. ఇందుముఖ! యెంతదానవీ ∘ విట్లుచెప్ప, వలెనెయనభిజ్ఞుఁడనెపలు∘పలుకులేల? ఆణిముత్యాలపేరునా∘యఱుత నీదు, చెలియ సత మిఁక దీనికై ∘ చింతవలదు.

—* కుమారస్వామి వల్లీదేవితోఁ గ్రీడించుట *—

కీ. అన నిదిగొ వత్తునని ధవ∘శాక్షిపురము, జేరె నిర్భీతితోడఁ గు∘మారుఁడవుడు వల్లి నెదఁజేర్చితేర్చె భా∘వజసుఖముల, వికచకైరవగంధముల్ ∘ వెల్లివిసర.

వ. అంతఁ బ్రభాతంబగుటయు.

క. వల్లిఁగానక యాబిడ, తల్లిగృహంబంత వెతకి ∘ దైన్యముతోఁ ద ద్వల్లభునితోడఁ జెప్పుడు, భిల్లాధ్యక్షుఁడు విపక్ష∘భీషణుఁడు వడిన్. 222

—* భిల్లులు వల్లీకుమారులఁజూచి కుమారునితో యుద్ధముసేయుట *—

శా. ఘోరాకారుల దుర్విచారుల మహా∘క్రోధైక సంరంభుల నీరంధ్రాభ్రసమానవర్ణుల మదాం ∘ ధీభూతచేతస్కులన్ కైరాతాన్వయముఖ్యులన్ గొని దెసల్ ∘ బాలింపుచున్ వచ్చికాం తారంబందాకచోటఁ గాంచె లవలీ ∘ నాళీకనేత్రన్ గుహున్ 223

చ. కనిమునమైన కిన్కఁగొని ∘ కాండములన్వలుఁగూర్చి యోరి! నా తనయను మోసగించియిటు ∘ తస్కరణంబొనరించితేర! నీ తనువిదెకూల్తుఁజూడుమని ∘ దారుణభంగిశరమ్ము లేయఁగా ననువరులున్ జెలంగి వివి∘ధాయుధధారల మోఁదిరాతనిన్

—* కుమారస్వామి భిల్లులి నిద్రావశులన్ జేయుట *—

చ. నన లెదఁ దాఁకినట్లు వెస నారసముల్ వివిధాయుధంబులున్
దనువునఁదాఁకషణ్ముఖుఁడు తన్వికి ధైర్యముఁజెప్పి యూపె నె
మ్మనమును గందకుండ నస మానమహామహిమాస్పదంబు మో
హనశరమేసి యార్చె శబరావళిపైఁ గనుమూసిరందొఱున్ 225

మ. ఒకయామంబున కాకిరాతకులు దరోద్రేకముఁ దక్కియు
త్సుకతన్ బోవిడినీల్గుచున్ బొరలుచుఁ దూఁగాడుచున్ లేచుచున్
వికలాకారతనున్న వారలకు మేల్విజ్ఞాన భావంబుఁ గూ
ర్చికటాక్షించె గుహుండు భిల్లులును సంప్రీతాత్ములై యత్తఱిన్ 226

—* భిల్లులు జ్ఞానముఁజెంది వల్లిన్ గుమారునకిచ్చి పెండ్లిచేసి యంపుట *—

చ. గుహునిగ నాత్మలోఁ దెలిసి కొంకుచుఁ జేరి నమస్కరించివే
బహుతరరత్నరాజిఁ బరిబర్హముగానిడి వల్లిదేవికేల్
గుహునికరంబునందునిచి కూరిమిఁబెండిలిచేసి దేవ! మా
యహితవిధానముఁ సయిపుమంచు వచించిరి యొక్కతీరుగన్ 227

ఆ. అంత భార్యతేయుఁ డవ్వారల ననుగ్రహించి వల్లితోడ నిమ్మునఁజేరి
దేవసేనకడకుఁ దెల్విమైచనిమొక్కి, మనుచువల్లినంపె నాపె ప్రీతి 228

క. చని దేవసేనకెఱిగిద, యనుభావము నీదుదాసినమ్మయనుఁజ
య్యనసర్వమెఱిగియాపెయు, ననురాగమెసంగ వల్లినక్కునఁజేర్చెన్ 229

—* పార్వతీశ్వరులు దేవసేనయు వల్లిన్ జూచి యానందించుట *—

గీ. షణ్ముఖుఁడుపురందరజాతకెలమి, వల్లితెఱఁగెఱిగించియంబామహేశ్వ
రులకువల్లియుఁదాజోతసలిపివారి, యనుమతివసించెఁబత్నీద్వయంబుతోడ

క. ఈ కొమరుసామిచరితము, లోకగఁజదివిన వినినను జొప్పడు శుభముల్
సేకూరువైభవంబులు, శ్రీకరవిఖ్యాతిచేరుఁ జింతలు దీఱున్. 231

వ. అనవుడు సూతునకు మునీంద్రు లిట్లనిరి.

—* శౌనకాదిమునులు సూతుని గణపతిచరిత్రంబుఁ జెప్పుమనుట *—

క. సంబరమొందితి మిఁక హే, రంబుని చరితంబుఁజెప్పి రమ్యోక్తుల డెం
దంబందలి కొఱఁతను దీ, ర్పంబూనుము సూత! పరమపావనచరితా! 232

వ. అనుటయు.

ఉ. విశ్వజనాభివంద్యపదవీపరిశోభితమూర్తి! సిద్ధమ
ల్లేశ్వరలింగపాలితమహీతలశోభితశైవపూర్ణవా!
శశ్వదుమాశివాంఘ్రిజలజృంభమరాయితచిత్తవీరభ
ద్రేశ్వరసాధ్వి! సద్వినుతహృద్యచరిత్రి! పవిత్ర! లక్ష్మమా! 283

గద్య. ఇది శ్రీ బుధజనవిధేయ ముదిగొండ నాగమీశ్వరనామధేయ
ప్రణీతంబైన శివపురాణంబందలి కుమారఖండంబునఁ
ద్వితీయాశ్వాసము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాభ్యాన్నమః

శ్రీ శివపురాణము

కుమార ఖండము

తృతీయాశ్వాసము

పతివండితవంశా
కూపారసుధాంశుతర్క-కోవిదవరగో
ష్ఠీపత్యంబయబుధభా
వా! పాపాంభానుజాత ! భవ్యచరిత్రా!

వ. అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె.

— * పార్వతీదేవి గణపతిని సృష్టించి ద్వారమందుంచుట *—

చ. ఒకదినమందు హైమవతి యొద్ద జయావిజయల్ వినోదకే
లికలితసుప్రసంగముల ! లీలగ నిట్లని రక్క! యొక్క పొం
దికనుడి విక్కి ద్వారమున ! నెవ్వొక్కను కింకరులెల్ల నీదు నా
యకవశవర్తు లొక్కభటుఁడైనను లేఁ డిట నస్మదీయుఁడై. 2

చ. శివునివశంబునన్ గలుగు ! చేటకులెల్లరు నస్మదీయులే
శివయయినన్ మనంబలరి ! చేరదు వారల నీయనుజ్ఞచొ
ప్పవహితవృత్తి ద్వారతల!మం దొక దక్షకుఁడుండెనేని వై
భవము గడున్ గడున్ జెలఁగు ! భావమునందుఁ బ్రమోదమేర్పడున్. 3

క. కావున నొక్క సమర్థుని, శ్రీవెలయ సృజించి ద్వార!సీమ నునిచినన్
సేవించునతఁడు జాగర, భావముతో నీదు సెలవు ! పరమేశానీ! 4

క. అనుడు మనోహరమై నుడి, కనుపడఁగా నలరి యవుడు ♦ కాళిక యటులే
యొనరించెదనని వారల, కనె నంతటఁ గొన్ని యహము ♦ లరిగినమీఁదన్.

గీ. అఖలజగదంబ మజ్జనం♦బాడుచుండ, ఖండశశిమౌళి నందినిఁ♦గదిమివేగ
లోనికేతేరఁగాఁ జూచి♦లోకజనని, లజ్జితాత్మయై లేచి త♦లంచె నిట్లు 6

క. చెలులాడినవచనము గడు, ఫలవంతంబట్లుసేఁత♦భావ్యం బొకఁడెన్
బలవంతుండు మదీయుఁడు, గలఁడేన్ద్వారమున నిట్టి ♦ కష్టంబెటులొ 7

క. భాసితబలవిక్రము గుణ, భాసురు నొక్కని స్పజించి ♦ వాకిటనుంచన్
నాసెలవు గీటుదాఁటక, దాసుండై యెవుడునాదు ♦ ద్వారముఁగాయున్ 8

గీ. అనితలఁచి యొక్కనాఁటియ♦మునజలక,మాడ నుద్వర్తనముచేసి♦నట్టిమకిల
చేతనొకబాలు నిర్మించె ♦ నాతతబలు, సర్వలక్షణసంయుతుఁ ♦ జారుగాత్రు 9

చ. అమలహిరణ్యవస్త్రముల ♦ నచ్ఛతరోన్నతరత్నభూషల
హిమగిరిజాత పుత్త్రికున ♦ కిచ్చి చిరాయువుగమ్మటంచును
త్తమముగ దీవెనల్ సలిపి ♦ తల్లినినేను సుతుండవీవు ప్రే
మమున మదాజ్ఞపర్తిలు కు♦మారక! యంచువచింప నాతఁడున్ 10

క. జననీపదవనజములకు, ఘనభక్తినమస్కరించి ♦ కడునమ్రుండై
జనుఁడీతఁడేమిసేయఁ, జనుఁజెప్పుముతల్లి! యనిన ♦ శైలజవేగన్ 11

క. నాదు గృహద్వారంబున, సాదర మతినుండుమెప్పు ♦ డవధానముతో
నాదుసెలవొంద కేరిని, నీదృష్టిన్ మాఁఅనీకు ♦ నిపుణనునీపా! 12

చ. అనిదృఢమైనయష్టినొకఁ ♦ డాతనికిచ్చి హిమాద్రిజాత నం
దనురుచిరంపునెమ్మొగము♦నన్ దనివారఁగ ముద్దులాడి య
క్కునఁగొని కౌగిలించి కడు♦కూర్మియెసంగఁగ నిల్పె వాకిట
గొనబుగనాతఁ డుండెన వి♦కుంఠితవైఖరియష్టిపాణియై. 13

—* గణపతి ద్వారమందు శివుఁడ్డగించుట *—

ఉ. అంతఁద్రిలోకమాత గృహా♦మందు యథేచ్ఛ జలంబులాడుచు
న్నంతశివుండు దారసిలి ♦ యాలయమేఁగఁగరా గణేశుఁడా
యంతకపాంత నారయక ♦ యడ్డమువచ్చి మహాత్మ! మందిరా
భ్యంతరమందు మజ్జనము ♦ నాడుచునున్నది మాత యీతఱిన్ 13

క. ఆయమసెలవున్ గొనకయె,డాయఁగఁ బోరాదటకు దృఢంబిదియూటన్
వే యరుగు మరలి వెలుపలి, కీయదనున ననుడు రుద్రుఁడిట్లనిపలికెన్ 15

క. ఎవరని మరలించెదవీ, వవినయగతి మూఢబుద్ధి! యజ్ఞానమునన్
శివుఁడ ననిదాఁటుచుండఁగఁ, గవిసి గణేశుండు మోఁదెఁ గనతరయష్టిన్ 16

వ. అంత

క. కినుకఁగొని శివుఁడు మూర్ఖుఁడ!, ననునెఱుఁగక మోఁదితీవు నాథుఁడ నాయి
మ్మున కేగుచుండ నిటు వల, దని రోధించెద విదేమహంకారమునన్. 17

క. అని తిరిగిపోవుచుండఁగఁ, గని గణపతి దండధారఁ గఠినముగా బాఁ
దిన నొచ్చి శంకరుఁడు ప్రమథనికరమునుజూచి పలికె దరోద్ధతుఁడై. 18

—* శివుఁడు ప్రమథులను గణపతిపైకిఁ బంపుట *—

చ. ఎవ్వఁడొ వీఁడు మూర్ఖుఁ డొకఁయించుక జ్ఞానములేక ద్వారమం
దివ్విధిఁ గ్రొవ్వునన్ నిలిచి యెంతయు మీఱుచునున్న వాఁడు మీర్
జివ్వన నారయుం డనుచుఁ జెప్పి శివుండు బహిస్థులంబునన్
దవ్వున నిల్చియుండెఁ బ్రమథప్రవరుల్ గడుఁ గ్రోధమూర్తులై. 19

ఉ. బాలునిఁజేరి యిట్లనిరి బాలక! యెవ్వఁడ? వేల యిట్టు లీ
యాలయభూమిఁ జేరితి?వహంకృతి మృత్యువశంబుఁ జెంద కే
వైళమ దూరమేగు మన వారలఁగాంచి హసించి బాలకుం
డేల ప్రలాపములే? మరలుఁ డెవ్వఁడనైనను నేమి మీకిఁకన్. 20

క. మీరెవ్వ? రేటి కిచటికిఁ, జేరితిరి? చనుం డనంగ శివకింకరు లెం
తే రహి హాస్యముసేయుచు, ధీరత నిట్లనిరి గణప తికి వేగమునన్. 21

చ. శివునకు ద్వారపాలురము చెచ్చెర నిన్నిటనుండి యంపగా
శివుని యనుజ్ఞచే నిటకుఁ జేరితి మీవిఁక వీఁకఁబాసి పొ
మ్మవితథమైనపల్కిది వృథా యిటు ప్రాణముఁ గోలుపోకు శాం
భవులు మదాంధచిత్తులను బాలనసేయరు విమ్ము రూఢిగన్. 22

క. ఇరవుగ నాథుఁడు నిజమం, దిరమున కరుదేర నీకు దీండ్రమఁటేలా!
మరలుము బిరాన మానిన, నఁటపడదిఁకఁ జేటుమూఁడు సత్వరమరయన్ 23

వ. అనిన గణేశుండిట్లనియె.

ఉ. నాథుఁడుగాని సర్వసుర నాథుఁడుగాని మహోత్కుఁడౌ జగ
న్నాథుఁడుగాని యీ యముకు ♦ నాథుఁడుగా నివు డిమ్మఁజేర సం
రోధముసేయువాఁడ నవరోధముఁజేరఁగ వేళగాదు పొం
డోధిషణాడ్యులార! చన కుండిన నిందఱుఁ జత్తు రిత్తఱిన్. 24

ఆ. చేటు మూఁడుననుట సిద్ధమెవ్వరికేని, యిపుడు నాకొ మీకొ యెఱుఁగవచ్చు
ననుచుఁగదలకున్న ♦ నాప్రమథేంద్రులఁ, బట్టి కొట్టి గట్టి ♦ దిట్టయగుచు.

ఉ. అంతట వార లొక్కమొగి ♦ నాగణనాథునిపైకిరా నతం
డంతములేని విక్రమము ♦ నందుచు నందఱి కన్నిరూపులై
యంతకమూర్తివోలె భయదార్భటులన్ బొనరింపుచున్ పడిన్
దంతులపైఁ జెలంగు సముదారహరీంద్రమువోలె లీలమై. 26

క. కొందఱి మోకాళ్ళను మఱి, కొందఱి పిక్కలను మఱియుఁ ♦ గొందఱి తొడలన్
గొందఱి నడుములనిఁకనుఁ, గొందఱి మూఁపులను విఱుగఁ ♦ గొట్టెన్ యష్టిన్.

—* శివుఁడు చండీశ్వరాదులను యుద్ధమునకుఁ బంపుట *—

వ. అంతఁ బ్రమథు లాతని విక్రమంబున కోహాటించివచ్చి యీశ్వరుని కాయుదం
తంబంతయు నెఱింగించిన నమ్మహేశ్వరుండు క్రుద్ధుండై యవ్వారలకిట్లనియె.

ఉ. క్లీబులవోలె వచ్చితిరి ♦ కీడ్వడి సిబ్బితిలేక యిందఱి
ట్లాబిరు దెవ్వఁడో యరయ ♦ రైతిరి వాఁడిట కేలవచ్చెనో
డాబులు కొట్టుచుందురు కడంకయు లావదిలేక యీరకే
దేబెలు మీరు పొండిఁకను ♦ ధీరతలేదు రవంతయేనియున్. 28

క. చండీశ్వరుఁ జేర్చల, దండిమగలఁ బ్రమథభూత ♦ ధ్వాంక్షేయుల ను
ద్దండులఁ దోడ్కొని యచటికిఁ, బొండావలికనుపుఁ డిఁకను ♦ బొంగఱి వానిన్.

వ. అనుడు నందికేశుండు మున్నగువారు చండీశ్వరాదులన్ దోడ్కొని గణపతిన్
దారసించి యిట్లనిరి.

క. చనెదవ? లేదా? యీ యద, నున మిత్తినిఁ జేరెదవు క నుంగొను మిఁక నీ
ఘనత యది సాఁగిరాదన, విని యతఁడు మదిన్ దలంచె ♦ వేగపడకిటుల్.

గీ. తన సెలవు లేక యొరులను ♦ ద్వారభూమి
మీఱనీయకు మనెఁ దల్లి ♦ మేరమీఱి

వీర లీలితి చాడికి ♦ వెడలుచుండి
రకట! కర్తవ్య మెద్దియో ♦ యరయఁజాల. 38

—* ద్వారమందల యున్నయట్లు విజయు పార్వతిదేవికిఁ జెప్పుట *—

వ. అని తలంచుచున్నసమయంబున ద్వారదేశంబందలి కోలాహలంబాలించి గిరిజాప్రియసఖుఁడగు విజయ యు ఁదెంచి యచ్చటి వృత్తాంతంబంతయు నరసి మురిసి మహేశ్వరికడకేగి యవ్విశేషంబశేషంబుగ నెఱింగించి యిట్లనియె.

కీ. శంకరుఁడు తద్గణంబులు ♦ శంకలేక, మన గణాధీశుఁ బొదువనఁగఁ ♦ దనరి రిట్లు
భవదవసరంబుఁజూడక ♦ పాడిఁదప్పి, హరముతో బారు చేరు టిం♦దనుచితంబు.

క. మనగణపతి యొక్కనినై,ననుఁ జొరసీయండు శివగ♦ణము లెంతయు రం
తొనరఁగ హుంకృతిసేయుచు, నడికిఁ దొడరుచున్నవార♦లరయు మీక శివా!

కీ. ఎల్లవిధముల గణపతిన్ ♦ డిల్లపఱచి
భవనమొందుదు రీక శివ♦ప్రమథవరులు
అదియు నున కెంతయును జగు♦ప్లావహంబు
అరసి వర్తింపు మిందుఁ బ♦ద్మాయతాక్షి! 37

చ. శివుఁడును జాపలాత్మోఁడయి ♦ చేరఁగవచ్చెడు మాటి కిమ్ము నీ
యవసరవేళఁ గన్నొనఁ డ♦హంకృతిఁ జూపుచునుండు నిప్పు డీ
యవినయమేల ♦ బాలకుని ♦ నల్లరిపెట్టుట యేటి శల్యమా
వ్యవధికి నోర్వలేఁడొకో! భ♦వాద్యశ లీయుది మెత్తురే శివా! 38

—* పార్వతిదేవి యుద్ధమునకు సిద్ధమగుట *—

చ. అనిన గిరీంద్రపుత్రి మృదు♦యంబుగఁ బల్కెము పట్టి భర్త యు
ద్దానరిచిపట్టి పట్టుదల♦యున్ బ్రమథేశ్వరుల దొమ్మిమోటువ
ర్తనము నెఱింగి సభ్యభిమ♦తంబును నూరసి కాఁగలట్టిదో
నని యనిపెన్ జెలిన్ నిజగ♦ణాగ్రణి చెంగటికిన్ రయంబునన్ 39

ఉ. పోయి రయంబు మీఱఁగదె ♦ నా గణమూర్తికి మేలుచేసితీ
వీ పురుషుల్ వినుఁ జెనక ♦ నెంతురె యెంతటివారు వీరియా
టోపము సాఁగివచ్చునె యిటుల్ జయధుర్యుఁడవైన నీకడన్
రూపతి పోదు రిద్ది యను♦రూపము నీకుఁ గుమారచంద్రమా! 40

గీ. అనుడు గణపతి యానంద మతిశయిల్లఁ, బొంగి తలపాగఁదీర్చితొడంగియనికి
నఁకమాస్థలనమొనర్చి యభవగణముఁ బిలిచియిట్లనెబీరంబు పెంపువెలయ.

మ. గిరిజాసూనుఁడ నాను మీర లహిరా ట్కోయారయోధాగ్రణుల్
దరమెనఁ ననుగెల్చి పొం డవలకున్ దర్పంబు లేకున్న నీ
శ్వరుఁ జేరన్ జనుఁ డిద్ది నిర్ణయము ద్వాస్థశ్రేష్ఠులారా! మహే
శ్వరిదౌవారకుఁ డీశుఁ డీరలు శి ఖాజ్ఞాపాలకుల్ బల్లిదుల్. 42

మ. పలుజన్యంబుల నారితేఱినభుజుల్ ప్రౌఢాత్మకుం బెక్కురీ
రలు నే నొక్కఁడ బాలకుండ సమరారంభానభిజ్ఞుండ ని
క్కలహంబందిఁక నాకు లోటొదవినన్ గాదేరి కఖ్యాతి మీ
ఎలనఁ బాటిల మీకు శంకరున కంబాదేవికిం జేకుఱున్. 43

క. అది దెలిసికొని దిటబుగఁ, గదనమునకు దిగుఁడు సమర కోశలులని పెం
పొదవఁగఁ జెప్పిన లజ్జా, స్పదులై మా రీగుఁడకుఁ జని యని రిట్టుల్. 44

గీ. అంబికాపుత్రుఁడఁట జవ యనుపమాన
బలుఁడు బాలుఁడు పెచ్చుగఁ బ్రబలియున్న
వాఁడు ఘోరాజి నోర్వఁగ బలయుఁగాని
వాని సలఁతుల దీర్పఁగ నశముకాదు. 45

క. అని తెగఁజెప్పిన విని శివు, ఁడను యతియోజించి నివనిటులె యన్యముగా
దు నగేంద్రతనయ చేసిన, పని యిది యిప్పు డేమిసేయఁబలయునొ యరయన్.

గీ. వినయమును జూపి యిట్లనె వలదంచు నీవు యీయాపదలకోకు లొక్కపరుస
నాయెడలనిట్టి మాయానీ [illegible] నెఱుఁగ నెఱుఁగనాకష్టులు బొంకుమనగజ నిజము

క. కాదున్నది నాఁగల దిక, నేనలలోఁ మీరెల్లఁ బోరి యనీకం
బే నడుపుఁడు మీరయముం, డెదఁ దెనేనన నారిలెల్ల బలిసినచేవన్ 48

గీ. ప్రమథిగణాలగణనుఁ దోసి బల్లిదులగు, మోసులను మోసుకొనియుమా సూనువీర
భటుని మూపుకొని నిలువఁడిగ రాని, పనిముఖంగాను నగ్గణ వసనిఁ జేరి.

చ తెలివిఁగనేల బాలకు నుదారతఁ బట్టుఁడు కొన్నుఁ డిప్పు డీ
తెఁడు పొసరించెదేమొకో యుదారపదాగ్రణియంచు హెచ్చుగా
దుడుకుఁదనంబు మీఱఁ గడుతొందరతోఁ జెలరేఁగి యార్చుచున్
బుడుతనిపై వడిన్ బడిరి భూరికృపాణగదాప్రహస్తులై. 50

—* పరిమథ గణపతుల యుద్ధము *—

చ. అతఁడును సింహపోతమటు ♦ లమ్మెతరీతిఁ దొడంగి నింగి ను
ద్ధతగతిఁజేరి ఘోరతర♦దండహతిన్ బ్రమథోగ్రసైన్యసం
హతుల నదల్చుచున్ జదిపె ♦ నష్టునవిక్రముఁ జేతిచూడనే
మతిసారదయ్యె నెవ్వరికి ♦ ప్రాపున్పడుచుండరి యొక్కతీరుగన్. 51

వ. మఱియు నగ్గణాధీశ్వరుండు

క. కొందఱి పొట్టల మఱియును, గొందఱి చెట్టలను మఱియుఁ ♦ గొందఱి తలలన్
గొందఱి యక్కుల నీఁకనున్, గొందఱి ముక్కులను బగుల♦గొట్టెన్ యట్టిన్.

క. కొందఱు మడిసిరి మఱియుం, గొందఱు ప్రాణాంత్యదశను ♦ గొనియుండి రిఁకన్
గొందఱు నురుమై సురిఁగిరి, కొందఱు భిన్నాంగులగుచుఁ ♦ గూలిరి పెలుచన్.

ఆ. ప్రబలదండధారఁ♦బ్రమథభూతగణంబు, నోలి నేలఁబెట్టి ♦ కాలఁజమురు
చున్నఁ దెరలిమరలి♦యువ్వెత్తుగా వెఱ, చఱచి యొక్కఁ్రకేవఁ♦బఱచుచుండ

క. చని షణ్ముఖుండు వారలఁ, గని యొక బాలకున కెదురు♦గా నిబ్భంగిన్
బెనుకూటముతోఁ జేరియు, వెనుకొని పాఱెదరె యుదరి ♦ వీఱిఁడులారా! 55

ఉ. చావరె యెల్లకాలమిటు ♦ శాశ్వతమే యొడ లిట్లు పాఱినన్
బోవదె తేజము యశముఁ ♦ బుణ్యము సర్వము భీరులార! మే
ల్గావలదే పదండిఁకను ♦ గావఁగ వచ్చెద నేను ధీరసం
భావితవృత్తిఁ గైకొనుఁడు ♦ భద్రము లొందుఁడు రండు పూనిక్కమై. 56

గీ. అనుచు వారల మరలించి♦యద్రిజాకు, మారు డత్తఱి గణనాథుఁ ♦ దారసించి
విక్రమోన్నతిఁ గన్గొని♦వేడ్కఁ జెంది, డెందమం దెంతయేని నా♦నందమొంది.

ఉ. ఈతనిఁ జూడఁ దోఁచు మది ♦ కెంతయు మచ్చికఁగ్రుచ్చి కొఁగిటఁ
బ్రాఁతిగఁజేర్చ సన్నిహిత♦బాంధవవర్యులకన్న మిన్నయై
యీతఁడు గానుపించు నిఁక♦నెట్టుల నీతనితోఁడఁ బోరుదున్
జేతము చెమ్మగిల్లె నిఁకఁ ♦ జేసెడిదే మిపు డాతురంబునన్. 58

గీ. లోకనదతుల్యమై మేల్మిఁ♦గొమరుమీఱు, వీనిమేనున బాణముల్ ♦విడుచుటెట్లు
లేకయుండిన నీతఁడ♦లోకశక్తి, నివుడు నన్నేచు నేమొకో ♦ యేపుసూపి. 59

క. ఇల "హ్రాంత్యాభీరు" వనెడు, వలుకుక్ దలఁపంగ యుద్ధపద్ధతియె కడున్
జెలువుగఁదోఁచెడు నైనను, బలికెద నిటు లితనితోడఁ ♦ బ్రౌఢిదలిర్పన్. 60

—* కుమారస్వామి గణపతినిఁ దారసించి సంభాషించుట *—

ఉ. ఓ గణనాథవర్య! వినుఁమో ఘనవిక్రమధుర్య! యిట్టు లీ
సీగణసైన్యమున్ బదుప ♦ నేరిమియూనొకొ! చూఁడు వచ్చితిన్
నే గరిమంబు శోభిలఁగ ♦ నీవిఁక నన్నిట డాయు మగ్గిలో
బాగుగ నగ్గి లేదరిలు ♦ వల్మెలు చూవలు లుగ్గడింపఁగనీ. 61

కీ. అనినవిని గణనాయకుం ♦ డంబికాత
నూఁజఁ గన్గొని తత్సూక్ష్మోజ మెంచి
దురము చాలించి స్కందు నుదురును గాంచి
యిట్లు తలపోసె జిత్తమం ♦ దింపుగదుర. 62

కీ. తోడఁబుట్టువువలెనాకు ♦ దోఁచెనీతఁ,డీతనిన్ గనఁగొఁగిట ♦ నెనయుపొంచె
యువతపించుచునున్నది ♦ యుల్లమకట, పోరుమానెదనిఁకవీని ♦ పొందుఁగోరి

వ. అనితలఁచి మహాసేనువచనంబులకుఁ బ్రీతుండై యొక్కింతమిన్నకున్న నత్తత్ గణసైనికులుఁ గుమారావలంబనంబునసేచి దండతోమరపరశుకృపాణపాణులై యొక్కవంకఁ గుమారుండదల్చి మరలించుచున్నను, మరలక గణనాథుఁ బొదువఁబోవుచున్న నతండు మరలఁ గుపితుండై యంబరంబునకెగసి ప్రలయమార్తాండుని పగిది దుర్నిరీక్ష్యుండై.

—* గణపతి ప్రమథసైన్యంబులను వధించుట *—

చ. కసియెసఁగన్ సుపర్ణుఁ డురగమ్ముల బిట్టరఁజీల్చినట్టు వే
ర్కసమగు నేడ్తొఱన్ గవిసి ♦ కాలనుజేతను దండధారనున్
గసవొనరింపుచుండె గణ ♦ కాండము నయ్యెడ మణ్మ్రుకుండు సం
తసమెనఁగంగఁగాంచుచు ను ♦ దారతమై బొగడెన్ గణాధిపున్. 65

చ. ఎరగలిచిచ్చు పెచ్చడరి ♦ యెంతయుఁగానసభూజరాజి ను
ద్ధురగతిఁగాల్చుతేవఁ గడు ♦ దోర్బలధుర్యుఁడితండు సేనలన్
దరమిడి కూల్చుచుండె బెడి♦దంబగు దండమాత్ర రయంబునన్
గురుతరతేజుఁడీతఁడ వి♦కుంఠితవిక్రముఁ డెల్ల భంగులన్ 66

క. తుఱక తరవాయిఁగొని యుదయి నివ్విధిఁ బ్రుందఁజేయుఁదఱుని తని ని
త్తఱిఁదఱిసి యెదురనేనియుఁ, బోఱిఁగొను నితఁడెల్లఁ బ్రమథభూతగణములన్

—* విష్ణ్వాదిదేవతలు శివసహాయార్థమై యుద్ధమునకు వచ్చుట *—

వ. అని శక్తిన్‌గొని సమరంబునకుఁదొడరుచున్నంత నత్తఱి నారదప్రబోధితులై హరిహిరణ్యగర్భాద్యఖిలనిర్వాణశిరోమణు లాత్మసైన్యంబులతో మహేశ్వర సహాయార్థంబై వచ్చితదీయాంఘ్రిపద్మంబుల కెఱఁగినిలిచిన పరమేశ్వరుండుఁ బితామహున కిట్లనియె. 68

ఉ. ఒక్కఁడు దుండగీఁడు కమలోద్భవ! మద్గృహతోరణంబునం
దుక్కునఁజేరి యడ్డుపడి, యుద్భటభూతగణాధినాథులన్
జక్కడఁగించుచుండె భుజసార మపార మదీమిచెప్పుదున్
గ్రక్కున వానిఁజేరి యొడిసికమ్మునఁ దేర్వఁగబూను మీవిఁకన్. 69

ఆ. అనుడు దేవ!యల్లెయని పితామహుఁడు ద్వాస్థనలినిఁజేరిప్రమథదమనుజూచి
తటియఁబోవుచుండ, దండంబునన్ మోఁది, దాడిఁబెరికి యీడ్చి ధాత్రిఁద్రోసె.

క. దివిషత్సైన్యంబులునున్, నవసవగాఁ జేరుచున్న, జూడఁగని జయా
సువధూటి యుమకు ద్వారస్థవిశేషములెల్లఁ దెలువ, శైలజ యంతన్. 71

—* గణపతికిఁ బార్వతీదేవి యాయుధంబులను శక్తిద్వయి నంపుట *—

గీ. కొమరునకు యుద్ధమొనరింపఁ, ఘోరఖడ్గ
మొకఁడు గద యొండు బంపి యత్యుత్కటాగ్ర
హం బినుమడింప శక్తిద్వయంబు సృష్టి
చేసి యంపెను సుతునకు, భాసటగను. 72

వ. అట్టి శక్తిద్వయంబునం దొక్కతె యంజనాద్రిసంకాశయై విశాలంబగు ముఖ గవ్వారంబువిప్పి ప్రమథదేవసైన్యంబుల ప్రమింగుచుండె మఱియొకతె విద్యు త్పింగళాకృతియై బహుహస్తసమాన్వితయై భయంకరయై యాదితేయ ప్రయుక్తా యుధంబులనెల్ల గ్రహించి వాని మరల దివిజులపైఁ బడవేయుచుండె నంత గణేశ్వరుండు సంతప్తుండై మాతృప్రేషితంబులగు గదాకౌక్షేయకంబులఁగొని పరమానందంబునఁ బ్రమథామర వాహినుల నాహోశనంబుఁ గొనుచుండె నయ్యవ సరంబునఁ బ్రమథామరవర్యులెల్ల రాత్మంబులందు.

క. పోరఁగలే మీతనితో, ధీరుండితఁ డొకఁడెగలఁచి ♦ తీరున్ మమ్మున్
బారావారము నెల్లను, గారింపదె మందరం బొ♦కఁడు పూర్వమునన్ 74

క. ఎండైనఁ బోదమనినన్, సందగు పడదితని యెదురఁ ♦ జాలేశరణం
బిందనుచు వందురుచు మృతిఁ, జెందిరి గణనాథుని గద♦చే నొక్కమొగిన్ 75

గీ. అచ్చరలు పుష్పచందన♦హస్తలగుచుఁ,
జదలనిలిచిరి సంగ్రామ ♦ జయమరయుచు
మునులుగంధర్వులును మహా ♦ మోదమొదవఁ,
జూచుచుండిరి కలను బల్ ♦ చోద్యమెసఁగ.

వ. ఇట్లుప్రలయకాలాభీలంబైయున్న నయ్యుద్ధంబునం దించుకదవ్వులనున్న సైనిక ప్రవరులు గణేశ్వరుని మహాహవప్రకారంబును షణ్ముఖవీరభద్రుల యూదా సీన్యంబునుగాంచి గణనాథాగ్ని కింధనంబులుగాఁ జాలకప్రాణాతురులై హరున్ జేరి యవ్విధంబంతయుఁదెలుపన త్తత్తీనారదర్షిసమీపించి మహాదేవునకిట్లనియె.

గీ. దేవ! నీలీలగాదెయీ♦తీరు సకల, మఖిలభూతప్రమథగణా♦హంకృతిన్ హ
రించుపొంచె రచించితి ♦ వెంచియిట్లు, కావుమిఁక బ్రమథామర♦గణమునెల్ల.

—* శివుఁడు విష్ణ్వాదులతో యుద్ధమునకు వచ్చుట *—

వ. అనుచెప్పి చన నంత రుద్రుండమర్షితుండై నారాయణప్రముఖ నిఖలామరమూల బలంబును బ్రమథమూలబలంబునుగొని యాలంబునకు నడిచినంత వారంద ఱాగణపాలున్ జుట్టుముట్టి వివిధాయుధపరంపరలఁబొదువ నతండాభీలుండై నిప్పులురులు కన్నులతో నేరికిఁజూడరానితేజంబుతో నందఱకు వెగడుఁ బుట్టింపుచుఁ గృపాణగదాదండధారల బలంబులనెల్లఁ బీనుఁగు పెంటలఁజేసి నారాయణుఁగదిసి.

ఉ. ఉరమున నొక్కపెట్ట గద ♦ నుద్ధతిఁ వైచిన నాతఁ డల్గి ని
స్సురితశరంబులన్ బొదివి ♦ భూరినదంబునఁబేర్చి యార్చినన్
మరల గణేశుఁ డుగ్రుఁడయి ♦ మండుచుఁ జండగదాగ్రధారతో
సరసిజనాభు గుండెఁ బెలు♦చన్ బగిలించె సురల్ జలింపఁగన్. 80

వ. అంత వెన్నుండు విషణ్ణుండై హరున్ జేరి యిట్లనియె. 81

చ. బిరుదుమగండు పోరు గడు ♦ బెట్టిద మీతనితోడ సత్యసం
గరమునఁ గెల్వఁజాల మిది ♦ కార్యముగా దిఁక గుట్రఁబన్ని యే

లెఱఁగునసైనఁ జంపవలె ♦ దేవ! యనంగ ననంగవైరి యు
చ్చెరువునుఁ జెంది యిట్లనియె ♦ శ్రీపతి కేపుఁదనర్పఁజేయుచున్. 82

—* శివుఁడు గణపతితో ఢీకొనుట *—

మ. విసుమానంబగుఁగాదె యొక్క శిశు వీ ♦ బృందారకశ్రేణి ని
ట్లసకంబొప్ప నెదిర్చి తూలెఁ బ్రమథాహీనప్రతాపాగ్ని నీ
రసమొప్పన్ బొలియించెఁ దావకము♦హేరూగ్రస్ఫారవీర్యంబు నీ
రసమున్ జేసి కలంచె నేన యిఁకఁ గర్జంబొప్ప నిర్జించెదన్. 83

వ. అనిన విని శార్ఙ్గపాణి లజ్జితుండై

క. కైలాటంబునఁ దక్కఁగ, బాలునిఁ గెలువంగఁ దరమె ♦ భర్గ! యనుచు న
న్నాళీకాక్షుఁడు శక్తుల, నోలం బొనరించి మరల ♦ నుద్ధతిఁ గవిసెన్. 84

చ. గణపతి యంతఁ గేశవునిఁ ♦ గ్రక్కున ఘోరగదావ్రియు క్తభీ
షణతరపాతమొప్ప భుజసంధుల మోఁదిన వైరివీరమా
రణచణమైన చక్రమున ♦ రాక్షసమర్దనుఁ డగ్గదన్ మహా
రణనమొసంగఁ ద్రుంచె నమరప్రకరంబు కరంబు పొంగఁగన్. 85

గీ. గణవరుండల్లి యగ్గదాఖండములను, దిరుగ విష్ణునిపై వేయఁగరుడుఁడొడిసి
పెక్కుతునియలఁజేసి పేరుక్కు మెఱసె, నర్భకుండంతఁనాగ్రహనిర్భరుఁడయి

చ. ఎగసి కరస్థయష్టిహతి ♦ నేడ్తొఱఁ బత్రరథేంద్రుమూర్ధమున్
బగిలిచి కైటభాంతకుని ♦ ఫాలము వ్రయ్యలుసేయ నాతఁ డె
చ్చుగ మెయి నొచ్చి నేలఁబడఁ ♦ జూచి పినాకధరుండు శూల మె
త్తగ గణభర్త యష్టిహతి ♦ దాని ధరన్ బడవేసె నుద్ధతిన్. 87

ఉ. అంతనె యంతకాంతకుఁ డహంకృతిమీఱఁ బినాకమెత్త ర
వ్వంతయు వంతలేక యవధాలాధిపనందనకూర్మిపట్టి బ
ల్వింతగ దానిఁగూడఁ బడ♦వేసి భువిన్ బరమేశు మోఁదె దు
ర్దాంతతరోరుదండహతి;♦దాన హరుండు కరంబు రుష్టుఁడై. 88

—* శివుండు త్రిశూలముచే గణపతి తలనఱుకుట *—

క. అమితోద్ధతిఁగదిసి త్రిశూ,లముచే గణనాథుశిరము ♦ లాఘవముగఁ ద్రె
ళ్ళముచేసి యార్చె జయ ఘో,షముచేసిరి ప్రమథదేవ ♦ సత్తములంతన్ 89

క. తప్పెటలు మృదంగంబులు, డప్పులు కాహళములును ఘళంబులుఘంటల్
గొప్పగ వాద్యముచేసిరి. యప్పరమేశ్వరుని రణజయా శంసముగాన్ 90

గీ. శివుడు కోపంబుడిగి బాలు శిరసుఁజూచి
వగచె నెంతయు దుఃఖైక వశ్యుఁడగుచు
వీరభద్రుఁడు గుహుఁడును విష్ణువజుఁడు
గూడనాత్మములందుఁ బల్ కుందిరపుడు.

—* నారదుఁడు పార్వతికి గణపతిమరణంబుఁ జెప్పుట *—

గీ. నారదుండవు డంబికన్ జేరి మొక్కి, సర్వమెఱిఁగించి యిట్లనె జనని! యివుడు
పట్టువిడువకు మెందేని నిట్టిఘోర, చరితములఁగని నామె యిజ్జగమునందు.

వ. అనిచెప్పి యంతర్ధానంబుఁజెంద నంత నమ్మహాదేవి 93

గీ. తగు నెయిటు దుర్నయముసేయ ధవుఁడు ప్రమథ
వరులు సురలును గూడియి వ్యాజమున నిప్పు
డేమిసేయఁగదగు నెట కేగవలయు
ననుచు మనమున వనరి హిమాద్రితనయ. 93

మ. తగునే సోదరతుల్యుఁడై యలరునా దామోదరుం డివ్విధిన్
బగతో నాదుకుమారకున్ జదుపఁగా బల్ పన్నికన్ బన్నిమా
రగ జేజేలఁ బురస్కరించికొని దుష్కార్యం బిటుల్ సల్పు టి
మ్ముగ నీ పాపఫలంబులక్ గుడువరే పొంగార కంగారునన్. 95

వ. అని తత్క్షణంబున

గీ. వేలుపులనెల్ల వేవేగ వెతకి చంపుఁ, డనుచుఁ బుట్టించె శక్తుల నాక్షణంబు
నమితసంఖ్యగ నవ్వార లాయుధముల, గొనిచనిరి ద్వారభూమికి ఘోరరీతి,

వ. అంత.

క. జయమేలని యగ్గించె వి,జయలగ్నోన్నరించితనియె సకలాళిజనుల్
జయశబ్దము లొనరింపుచు, నయముగఁ గొండాడి రద్రినందన ఘనతన్. 97

చ. శివుఁ డటఁ దానొనర్చిన యుచ్చేష్టకుఁ జాలఁగఁ జింతచేసి యు
ద్భవమగుచున్న దుఃఖమును బాఱఁగఁదోలి గిరీంద్రకన్యకా
భవనముఁ జేరఁబోవకయె పన్నుగఁజేరె సభాలయంబు నా
దివిజులు గ్రమ్మరన్ బయలు దేఱుచునుండఁగ నొక్కపాటునన్. 98

గీ. ఖండ కాళి కరాళి బ॥గళయు ఛిన్న,మస్తయు విలంబమస్త ధూ॥మవతి సిద్ధ
విద్య మాతంగియును దార॥ద్య కుబ్జ,ఆమన॥విద్య మున్నగు॥నాహ్వాయముల.

గీ. వెలయు శక్తులు వేనవేల్ ॥ వింటికెగసి, క్రోధభూర్ణితమూ ర్తులై ॥ ఘోరరీతి
నగ్నిదరికొని మూడెము ॥ నట్టులేచి, సకలదిక్కుల నరయుచు ॥ సత్వరమున.

చ. నటకుండు త్రుంచుఁ డడ్డపడి ॥ నాకచరాధములందు నొక్కనిన్
బఱవఁగనీయకుండుఁ డిటఁ ॥ బట్టిపలార్చుఁడటంచు శక్తులే
డె ఆ నలుమూలలన్ గవిసి ॥ తేకువ మూకలఁ జుట్టుమూట్లుగా
మఱుకువనొంది నాకచర ॥ మండలి యొండెడఁ గాంచకార్తులై 101

చ. ఒదుగుటకైనలేదు తెకు॥వొండెడ వీరలనోటఁ గూలనే
యదనుఘటిల్లె నిప్డు ప్రల॥యంబగు కైనడిఁదోఁచె నెట్టులీ
యది గడువంగ నేర్తుమని ॥ యూర్జితిఁ గుంది పురందరాదులుఁ
బెదరుచు నాల్గుమూలలకు ॥ పీఱిడులై పరుగెత్తిరత్తఱిన్. 102

క. ఎచ్చోటకేగి కనుఁగొనఁ నచ్చోటనాశక్తులడరి ॥ యాస్యకుహరముల్
విచ్చి సురావళినెల్లనుఁ విచ్చలవిడి క్రమింగుచుండ ॥ వెఱపొందికడున్. 103

క. మొఱ్ఱోయనియెడి వారలు, కుఱ్ఱులనిఁకఁ జూడమనుచు ॥ గొణఁగెడు వారల్
దుఱ్ఱునఁ జెదరెడు వారలు, మిఱ్ఱుఁ బల్లంబుఁ గనక॥మిడికెడువారల్

—* ఏష్ణ్వాదులు మునులచే దాస్యత్వేదీయొద్ద కరుగుట *—

చ. గొదగొని శక్తులిట్టు లతి॥కోపనలై ప్రమథామరావళిన్
గదిసియుదీర్ణభంగి సుర॥గంగనొనర్చు నార్చుచున్ గడున్
మనమున వీరస్పత్తము ల॥మర్చుఁ గేరుచు సంహృతిక్రియా
స్పదలయి మీఱుటన్గని య॥జ్రపుఖామరవర్య లేఁకమై 105

గీ. తలరి యంబిక చేసె నీ ॥ దండనంబు, మనకు నెల్లరి కిద్దాని ॥ మాస్పదమొ?
ఆ జగన్మాత కెప్పు డీ ॥ యులుకదీరు, సంతవట్టిటు సంక్షోభ॥మమరియుండు.

చ. అనియుఁ బరాంబఁజేరుటకు ॥ నాత్మమునం దగు దీములేక తా
ర్కునులను నారదున్ బిలిచి ॥ భూధరరాజసుతాగ్రిహంబుఁ దీ
ర్పను బనుపంగ వారలు గ॥రంబు భయంబును భక్తిగ్రాల న
జ్జననినిఁజేరి క్రమొక్కి యిటు ॥ సాంత్వనమొప్పఁగఁ బల్కి రిమ్ములగన్. 107

—* మునులు పార్వతీదేవిని శాంతింపుమని స్తుతించుట *—

చ. శివ! జగదంబ! చండిక! విచిత్రకళామయమూర్తి! దివ్యవై
భవ! శుభకీర్తి! శక్తి! శివభామిని! నీవ జగత్ప్రసూతివై
యవనసమర్థవయ్యుఁ బ్రబలయావవావౌదువు తల్లి! శాంతిఁగొ
న్మ్మ! వికలమయ్యె సర్వజగమున్ బ్రతికింపు! భృణాస్వరూపిణీ! 108

గీ. ఇట్లు నుతియించి ప్రొక్కిన యీశురాజ్ఞి
దివ్యమునులను గనియు నొద్దియును బలుక
కున్న నంబనుగని జోహారొసఁగి మరల
నంజలులఁజేసి యిట్లని రవుడు మునులు. 109

క. తుమియింపుము పరమేశ్వరి!, తుమియింపుము సకలలోకజననీ! యిక నే
రములకు దావకసంతా,నమెకద! యీ జగమఖిలమనఁగ శివ యంతన్.

—* పార్వతీదేవి గణపతిని జీవింపఁజేసి శాంతిఁ గావించు నట్టుట *—

క. ఇంచుక కనికరమున మ, న్నించి యిటుల్ మునులతోఁ నతినెయొ నాదు సుతుం
డించిశము జీవితుఁడై, మించిన తేజంబు మిఱుఁగు మొలగెడు నేనిన్. 111

క. వానిని మీరెల్లరు స, న్మానముతోఁ గొలుచునెడల మాన్పెద నీ మీ
దీనత యని నుడువఁగ న, మ్మానులలరి చెప్పిరా యమరవర్యులకున్ 112

గీ. వారలును సంతసించి యవ్వామదేవు, కడకుఁజని యవ్విధంబెల్లనుడివి మ్రొక్కి
దయనుగోరిన నాతఁడు తారబుద్ధి, తోడ నిట్లనివలెఁ సంతోషమొదవ. 113

గీ. జనుఁడు దద్దిశఁగూరిచి చక్కనందమఁ, దొలుతనేజంతు వగుపడుఁదొడరిదాని
శిరసుఁదెగ వేసి యిక్కడ శేబరమునందుఁ,గూర్చుఁడద్దానఁగూర్తులుగొనలుసాగు

క. అని సెలవీయఁగ నిరుదా, ద్యనిమేషులు బాలువిగ్రహముఁదెచ్చి రయం
బునసీటఁగడిగి యర్చన,మునుజేసి నితాంతహర్ష పూర్ణాత్మకులై 115

ఆ. ఉత్తరాశకై మహౌద్యమంబున నేగఁ, గరటి యేకదంతకంబొకండు
గానుపట్ట మస్తకంబుఁజేదించి య, చ్చటికిఁదెచ్చి కూర్చి శంభుఁజూచి 116

—* శివుఁడు గణపతిని జీవింపఁజేయుట *—

ఉ. దేవ! జగంబులెల్ల భవదీయ మహాజముచేతఁ బుట్టి సు
శ్రీవిలసిల్లుఁగాదె యిటు చెల్వగు తావక తేజమిందు సం

భావితరీతిఁ జేర్చియిఁక ♦ బాలుని జీవితుఁజేయుమన్న భ
ద్రావహమూ ర్తి తత్తనువు♦నం దమృతాంచిత దృష్టినించుడున్ 117

గీ. అంత నిద్దురమేల్కాంచి♦నట్లు బాలుఁ, డలఁత యొక్కింతలేకయె ♦ హాయియలర
జీవితుండయి కూర్చుండె♦జెలఁగిదివిజ,వరులు మునులును సంతోష♦భరితులైరి.

—* పార్వతీదేవి శక్తుల మురిపాట *—

క. గిరిజాదేవికి బాలుని, సరగునఁ జూపింప నాపె ♦ సంతోషమునన్
గరమలరి సురలఁ బ్రమథులఁ, గరుణాలోకనములొప్పఁ♦గాంచెఁ బ్రియమునన్.

చ. కడువడి సంతసంబెసఁగఁ♦గా సుతు నక్కునఁజేర్చి మోము ము
ద్దిడి రుచిరాంబరంబులను ♦ నిర్ధమణీమయభూషణంబులన్
బెడఁగుగనిచ్చి దీవెనలఁ ♦ బేర్మి నొసంగెఁ దదాజ్ఞతోడ ము
న్నడరిన శక్తులెల్లరు ద♦యాస్పదలౌచుఁ దొలంగిరష్టనిన్. 120

మ. సురలష్టీశ్వరుఁ దోడిచెచ్చి సుతునిన్ ♦ జూపించి రంతన్ మహే
శ్వరి యానందితచిత్తయై సుతు నిజే♦శానాంకమందుంచ న
ప్పరమేశుండును దచ్ఛిరంబుపయి దీ♦వ్యత్ప్రేమబంధంబునన్
గరమున్ జేరిచి ముద్దుబిడ్డఁడని బ♦ల్గారాబమేపారఁగన్. 121

....* శివుఁడు గణపతికి బ్రహ్మదేవునితో నుపనయనము సేయించుట *....

గీ. వీఁడు పరిమథగణేశుఁడై ♦ వెలయునని తి
శూలము నొసంగి బమ్మను♦జూడ నతఁడు
శివుని చిత్తమెఱిఁగి వే♦దవిహితపరి
కారముగ నుపనయనంబు ♦ గరిమఁగూర్చి. 122

వ. నిఖలామ్నాయచయంబుతో గాయత్రినిచ్చి కుండికయు నక్షమాలయు నొసం
గఁబరమేశ్వరియు సమూల్యరత్నాభరణంబులతో సశరచాపగదాఖడ్గంబుల
నొసంగి గారవించె. దామోదరుఁడు నామోదంబున నిభ్యసౌరభ్యవిభా
సితంబగు వనమాలయుఁ బ్రకటంబునొసంగి మన్నించె నంత సకలామరప్రమథ
వర్గంబెల్ల నగ్గణాధీశున్ గాంచి నమస్కరించి యనేకరత్నోపదలర్పించి
యర్చించిరంత గణేశుండుసంతుష్టుండై నిజజనకాంఘ్రిపద్మంబులకుఁ బ్రణమిల్లి
హరివిరించనులకును నారదాదిదివ్యమునులకును వందనంబిడిన వారందఱానం
దితులై పెల్లుగ నాశీర్వదించి ప్రేమించిరంత శివుండు వుత్త్రిన్ జూచి 123

గీ. బాలకుఁడవయ్యు నీవిట్లు ♦ ప్రౌఢవిక్ర, మంబు నెఱపితి శక్తి కొ♦మరుఁడవౌట
నిఁకఁజిరంజీవివౌచుఁగ♦నేఁడవయి,సుఖములొందుమునిచ్చలు♦సుభగమూ ర్తి

....* శివుఁడు గణపతి కగ్రిపూజ్యత నొసంగుట *....

వ. మఱియును

ఉ. నేనును విష్ణు వీనలువ ♦ నెట్టన లోకమునందు సర్వస
న్మానముతోడఁ బూజలను ♦ మానుగఁ గొందుమొ యట్లు నీవుకున్
శ్రీనెఱయంగ సర్వసుర♦సిద్ధవిశాచరమానుషోరగా
ధీనియతార్చనంబులను ♦ లీలగనొందు మనింది తోన్నతిన్. 125

వ. అందుఁగూడ.

క. మాకన్నను దక్కిన సుర,లోకంబునకన్న నీవు ♦ లోకమున మొదల్
చేకొనెదుగాక,పూజల, శ్రీకరగుణసాంద్రి! సర్వ♦సిద్ధగణేంద్రి! 126

క. విను మఖలకార్యముల నా,దిని నిను బూజించి జనులు ♦ దృఢతఁ గ్రియాసి
ద్ధినిఁగొనెదరు విఘ్నంబులఁ, గనకుండెద రెపుడు దేవ♦గణపతి! జగతిన్.

—* శివుఁడు గణపతివ్రతంబుఁ జెప్పుట *—

గీ. భాద్ర శుద్ధచతుర్థి ను♦ద్భవముఁ జెంది, నాఁడవగుట నాదివసంబు♦నన్ ద్వదర్చ
నంబు నేమంబుగాఁగ నొ♦నర్తు రెల్ల,వారు వారికి మేలు సే♦కూరఁగలదు.

గీ. సింధురాన్యుఁడవౌటచే♦సిందురమునఁ, బూజితుఁడవయిమిక్కి లి♦హొంగుఁగాంతు
వల్లదూర్వాబ్జ్ఞారార్చల♦నధికమైన, హర్షమొందెద వార్యాము♦ఖాబ్జపాళి!

క. ప్రతివత్సరమున భవదప,చితి నిత్తిథియందు భక్తి ♦ జేయఁగవలయున్
బ్రతిజనుఁడును జేయనిచో, వెతవడు నవ్వాఁడు విఘ్న♦వేధితుఁడగుచున్.

అ. ఈ చతుర్థినుండి ♦ యేడాదివఱ కిట్లు, నీ సమర్చనంబు ♦ నిత్యమును నొ
నర్చు టిది వ్రతంబు ♦ నగజాకుమారక!, సర్వసిద్ధిదంబు ♦ శర్మకరము. 131

వ. అద్దాని విధానం బెఱిఁగింతు వినుము.

అ. భాద్రసితచతుర్థిఁ ♦ బ్రాతరారంభకా,లమున వేగ మజ్జ♦నము నొనర్చి
నిత్యకర్మములను ♦ నెఱవేర్చి విజ్ఞులౌ, బ్రాహ్మణులను బిల్వ♦వలయు భక్తి.

క. మృత్తికతో నేనియు భా, స్వత్తరధాతువులనేనిఁ ♦ బవడముతో నేన్
జిత్తాకర్షకముగ గణ, సత్తమ! నీ విగ్రహంబు ♦ సలుపఁగవలయున్. 138

ఆ. మంటపం బమర్చి మించిగ నీవిగ, హముఁ బ్రతిష్ఠచేసి ◆ యర్చనంబు
సల్పవలయు బోడ శపత్రికారోపచా, రముల మంత్రపూర్వ◆కముగ విధిగ. 136

సీ. మల్లె మొల్లయు బొండు మల్లె సంపఁగి జాజి, విరజాది నాగ◆కేసరము గొండ
గోఁగుమోదుగు రేల గోరంట సురపొన్న, పొన్నమంకెన తుమ్మి పొగడగడియ
మొగలిమున్నగువాని పూలఁబొందమ్ములఁ, జెందొవప్రోవుల ◆శీతులసియ
మాజేడు జమ్మి యమ్మాచి విష్ణుక్రాంత, యుమ్మెత్త దానిమ్మ ◆యుత్తరేణి

గీ. రేగు జిల్లేడు వాకుడు ◆ రేల దేవ, దారి వావిలి రావి గన్నేరు మద్ది
మామిడియుజాజిగలిజేరు ◆మరువము మొద, లగుతరులపత్రిఁబూజసే ◆యంగవలయు

వ. మఱియు నిఁక దూర్వాఙ్కురార్చనంబందు వితస్తిమాత్రప్రమాణంబులుగను
త్ర్యంగంబులుగను మూలవర్జితంబులుగనుండుదూర్వాఙ్కురంబుల నూట
యొక్కటిఁగానిఁ బఱియొంతరంబందు నిరువదియొక్కటిఁగాని యర్పించి పూ
జింపవలయును.

గీ. చెలఁగి యిరువదియొక కుడుములను నరటి
పండ్లు కొంకాయలును జామపండ్లు వెలగ
పండ్లు చెఱకులు నేరేడు◆వండ్లు దాళి
పండ్లు నైవేద్య మిడవలె ◆ భక్తి మెఱయ. 137

వ. అనంతరంబందు.

గీ. భర్తృభోజ్యాదియుతముగఁ ◆ బ్రణవ ముచ్చరింపుచు మహానివేదనం◆బింపుమీర
చింపవలెనంత్రబ్రాహ్మణ◆శ్రేణితోడ, నాప్రసాదంబు భుజియింప◆నగుజగమున

వ. ఇట్లొకసంవత్సరంబు పూజించి వ్రతంబుసల్పి యవ్వల నుద్యాపనంబుసేయవలయు
నద్దాని విధంబెఱిఁగించెద.

—* గణపతి వ్రతోద్యాపన విధానము *—

గీ. ఆసతో వటువాతఁ దో◆యంబులాడి, మంటపంబునఁ గలశంబ◆మర్చి స్వర్ణ
ఘటితమాభవదీయవి◆గ్రహమువన్న్రు,యుగ్మముననుంచిపూజించు◆టొప్పనంత

గీ. స్థండిలముఁ గూర్చి యం దష్ట◆దళమునందు
సగ్గిని ప్రతిష్ఠచేసి వే◆దాభిహిత వి
ధానముగ హవనముచేసి ◆ ద్వాదశాగ్ర
జన్మలకును సువాసిసీ ◆ జనములకును. 114

గీ. వటుయుగమునకుఁ దనివిగ ♦ భక్ష్యభోజ
నమును దాంబూలదక్షిణల్ ♦ క్రమముగా నొ
సంగి రే వేగి యమ్మఱుసటి యహంబు
నందు నుద్వాసనంబు సే♦యంగవలయు. 142

వ. అటుపిమ్మట నక్కలశంబును సవస్త్రయుగ్మంబైన సౌవర్ణప్రతిమను దక్షిణతో నాచార్యునకొసంగి యాశీర్వచనంబుఁ బడయవలయు నీయది యుద్వాసనవిధా నంబిత్తెఱం గెవ్వరాచరింతు రట్టివారు విఘ్నలేశంబేనిఁ గాంచక సర్వసిద్ధులన్ బొంది యఖిలసుఖంబులఁ దనియుదు రిదిసత్యం బెల్లవర్ణంబులవారలు స్త్రీలు పురుషులీ వ్రతంబాచరించి వాంఛితార్థంబు లొందుదురుఁగాకయని యంతఁ దత్రత్యదేవమునివరులెల్లరుఁ బ్రత్యయ మొప్పార నమ్మహావ్రతం బీశ్వరసాన్నిధ్యంబున నెరపి గణనాథు ననేకనువస్తువిస్తారంబుల నర్చించి కృతార్థులగుడు నమ్మహోత్సవంబెల్ల నీక్షించి యమ్మహాదేవరాజ్ఞి యత్యంతానందంబునఁ బొదలె నయ్యవసరంబున దేవదుందుభిధ్వానంబులేపు మిగిలిసెలఁగె గంధర్వాప్సరోగీత నృత్తంబులు బహుభంగుల వెలసెఁ బుష్పవర్షంబులు గురిసె నంత నారాయణప్రముఖాఖిలశీర్షాణశిరోమణులును మునులును దమపరిజనములతోఁ బరమేశ్వరానుమతి స్వస్థానంబుల కరిగిరి మహేశ్వరుండును సంతుష్టయగు మహేశ్వరిన్ గారవించి లోకరక్షార్థ మఖిలసౌఖ్యంబులఁ బొందుచుండె నని సూతుండు శౌనకాదిమునులన్ గాంచియిట్లనియె. 144

క. ఈవిధ్నేశానజనుఁ, బావనచరితంబుఁ గూర్మిఁ ♦ బఠియింప వినం
గా వఱలున్ సిద్ధులు నా,నావిధవోన్నతులతోఁ జ♦నంబులకు భువిన్. 144

క. అనవిని మునివరు లపు డిం,కను శుశ్రూషలయి యని ర♦కలుషచరిత! నీ
కనదమృతరసమయోక్తుల, వినిపింపుము మీఁదికథను ♦ వేడుక నిటులే.

చ. గిరివరకన్యకాశివు లొ♦గిన్ సుతయుగ్మముతోడ సంభరం
బురువుగ నొందుచున్ గరము ♦ నున్నతినుండిరి తారకారిసం
ధురముఖులున్ బరస్వరము ♦ తోసము నివ్వటిలంగఁ బ్రేముడిన్
వఱలుచు నుండి రెంతయు సు♦పర్వవరుల్ దముఁగాంచి మెచ్చఁగన్. 146

క. సర్వగణేశ్వరపట్టము, శర్వుం డార్యయును స్వాత్మ♦జన్ములయిన నా
యిర్వురలో నొకనికిఁ గడు, హర్షంగఁ గట్టఁదలంప ♦ నంత రయమునన్.

క. శరజన్ముఁడు దనకనియున్, గరివదనుఁడు దనకె యనియు ♦ గాఢస్పర్ధా
భరులై తలిదండ్రుల వే,సరఁజేయఁగ నరసి యొక్క ♦ చక్కటివారల్.

—* శివుఁడు గణాధ్యక్షపదమునకు భూప్రదక్షిణంబు ఫణంబుగా నేర్పఱచుట *—

గీ. కొడుకులను బిల్చి యని రిట్లు ♦ గొంకులేక
యెవఁడు మీయిద్దఱందు భూ♦యిష్టశక్తి
భూప్రదక్షిణ మొనరించి ♦ మొదట నిటకుఁ
జేరు వానికిఁ బట్టంబు ♦ చెందఁగలదు. 149

క. ఇది మేమొనరించిన వ,న్నిద మీయది మీర లెవరు ♦ నెఱవేర్చిన న
య్యది వానికిఁ దమనఁ బే,ర్మిదమునఁగదలెను గుహుండు♦వుడమిందిరుగఁగాన్.

వ. అంత నవ్విధంబారసి హేరంబుండు లంబోదరుండొంటకు మిగులఁ జింతించి.

చ. అటమటఁజెంది కుంది తన ♦ కయ్యది దుర్లభమంచు నమ్మదో
త్కటముఖుఁ డప్డు సేయునది♦గాంచక యొక్క యుపాయమెంచి యూ
రటఁగొని తల్లిదండ్రులఁ ద్వ♦రన్ దరిసించి కడున్ బ్రవ త్తిలం
పటుఁడయి మ్రొక్కి యిట్లనియె ♦ మంజుతరోక్తుల యుక్తిపెంపునన్. 152

శా. తల్లీ! తండ్రి! భవత్పదాబ్జముల ను♦ద్యద్భక్తిఁ బూజింప నే
నుల్లంబందుఁ దలంచినాఁడఁ గరుణన్ ♦ మోజించి యద్దాని నా
పల్లాసం బిడుఁడంచు నాజ్ఞఁగొని ర♦థ్నోదా త్తపీఠి న్ విరా
జిల్లన్ వారలఁజేర్చి కొల్చి ప్రణుతి ♦ స్తోమాభిరామాకృతిన్. 153

గీ. వెరవునఁ బ్రదక్షిణంబుల ♦ నిరువదొక్క
మాఱు లొనరించి మ్రొక్కి యి♦మ్మాడ్కిఁ బలికె
గట్టుఁ డిఁక మీరు నాకు సా♦కతముమేఱయ
సకలగణనాథపట్టంబు ♦ సత్వరముగ. 154

మ. అనినన్ వారలు నీవె ముందు సకలా♦హార్యాటవీతీర్థప
త్తనవిస్ఫూర్జిత భూస్థలిన్ దిరిగి రా♦తథ్యంబుగా నీకె య
ఘ్ఘనపట్టంబు నొసంగువార మన న♦గ్గంధేభవక్త్రుండు పా
వనహా నాకృతి సల్పినాఁడ నసకృ♦ద్వారంబు లంబాపితల్!

ఆ. అనిన నిందయుండి ♦ యవనినెట్టులఁజుట్టి, వచ్చినాఁడవనిన ♦ వక్రతుండుఁ
డనియెయుష్మదంఘ్రి♦పనరుహార్చనమును, దమప్రదక్షిణములఁ♦దలఁపుఁడాత్మ

చే, ఱరువదియొక్కమాఱు తమకిష్ట ప్రదక్షిణ వందనంబులన్
సరవిగ నల్పి భూభ్రమణ ♦ సత్ఫల మిర్వదియొక్కమాఱు నే
వెరవునఁగొంటి శాస్త్రములు ♦ వేదము లిక్కరణిన్ వచింపఁగా
నరయరె యేటి కిత్తెఱఁగు ♦ నాలముసేయ జగత్కుటుంబకుల్! 157

కీ. తల్లిదండ్రుల సన్నిధి ♦ నుల్లసిలుచు, వేఱుభూముల కేగుట ♦ వెట్టిగాదె!
వెరవిడి కుమారుఁడిప్పట్ల♦పెరిమెయమరె, నాకు మీకృప నిట్లు సు♦శ్లోకులార! 158

సీ. తల్లిదండ్రుల పసో♦దకముఁ బోలంగలే, దాకాశగంగా మ♦హాజలంబు
మాతాపితలతో స♦మానతఁ గనజాల, రఖిల నీర్వాణచూ♦డామణులు
జనసీజనకుల పూ♦జనముతో సరిఁబోల, దేదేవపూజనం♦బేనిఁ బుడమి
పూర్వపుణ్యములేక ♦ పొసఁగునే యెవ్వారి, కవ్వారి పూజనం♦బడ్డిలేక

కీ. తమకు నఁదెప్పవాఁడనే ♦ తథ్య మరసి
సరళమతి యుష్మదు క్తి సౌ♦ష్ఠవము నెంచి
సేయుఁ డిఁక గణమూర్ధాభి♦షక్తుఁగాఁగ
జాగుసేయక ననుఁ గృపా♦జలధులార! 159

—* పార్వతీపరమేశ్వరులు గజాననునకు గణేశపట్టంబుఁ గట్టుట *—

వ. అనినంత,

క. నూటియగు సామజాన్యుని, మాటలను దదీయబుద్ధి ♦ మత్కృతిని మదిన్
బాటించి పార్వతీశివు, లాటంకములేక వూని ♦ రట్లొనరింపన్. 160

కీ. నగరుఁ గైసేయఁబంచి గ♦ణములఁ బిల్వఁ
బంచి యాతఁ డణమందు ని♦బ్బరపు వూనిక్
గంధసింధురవదనునిఁ ♦ గరుణతోఁ గ
నత్కనకపీఠి నుంచి గా♦నములుసెలఁగ. 161

వ. దివ్యగంగాకృపీటంబుల నభిషేకించి దుకూలపరిధానోత్తరీయంబులఁ గట్టి నివ్చి నవరత్నఖచితాప్తాపదకిరీటకుండలోర్మికల ముక్తాహారంబుల వివిధమణి భూషణంబుల నొసంగి యఖలగణాధినాథపట్టంబుఁగట్టి రాసమయంబున సర్వామరులును బ్రమథభూతగణంబులు హేరంబు నసేకవిధంబులఁ బూజించి కొలిచి రంత షడాస్యుండు వేగంబున నిలామండలం బెల్లఁదిరిగి నోజుచువచ్చి తల్లిదండ్రుల కెఱిఁగించినఁ గ్రౌంచారి కవ్వారలట జరిగిన వృత్తాంతంబంతయుఁ

దెలిపిన సతండు బమ్మెరపోయి యఖిలక్షోణీప్రదక్షిణాయాసక్షోభితుండైనను బిళ్ళాటిబుద్ధివైశద్యంబున కలరి తితీక్షన్‌గొని మిన్నకున్నంతఁ గొన్నిదినంబుల మీఁదట.

—* విశ్వరూపుఁడు తనకూఁతులి నిర్వురను గణపతికిచ్చి పెండ్లిసేయుట *—

గీ. విశ్వరూపప్రజాపతి ♦ విఘ్ననాయ
కునకుఁ దనపుత్త్రికల నీయఁ ♦ గూర్మితోడ
వచ్చి శివునర్థిఁగోరుడు ♦ వామదేవుఁ
డనుమతింపఁగ నాతఁ డా♦హ్లాదమొంది. 163

చ. హిమగిరిజాశివానుమతి ♦ నీడ్యుఁడతండు మహోత్సవంబుఁ బె
ల్లమరిచి సిద్ధిబుద్ధియను ♦ నాత్మజలక్ గణభర్తకిచ్చి యు
క్తముగ వివాహమున్ సలిపెఁ ♦ గాంచనగర్భునిదొట్టిమేటులౌ
నమరులు మానులున్ ఋషులు ♦ హర్షమునొంది చెలంగిరెంతయున్ 164

చ. తళుకు మెఱుంగు చూడ్కులును ♦ దద్దయుముద్దులు గుల్కునెన్నడల్
బెళుకుశృంగారంగు బంగరపు ♦ బింకపు గుబ్బకవల్ గడున్ గడుక్
హుంకిగదోఁచు నెన్నడుము ♦ లొప్పెడునొప్పుల కుప్పలౌసతుల్
బలితపుబాళిఁగొల్వ గణ ♦ పాలకుఁ డొందెఁ గడిందిసౌఖ్యముల్ 165

—* గణపతి కిద్దఱు భార్యలం దిద్దఱు పుత్రులు జన్మించుట *—

గీ. కొంతకాలంబు జరుగ నా ♦ కోమలాంగు
లందు సిద్ధికి క్షేమాఖ్యుఁ ♦ డల్లబుద్ధి
కమరలాభాఖ్యుఁ డాత్మజు ♦ లవతరించి
మించి రంచితవైభవా ♦ మేయులగుచు. 166

వ. అటమీఁదఁ బార్వతీపరమేశ్వరులు వధూద్వయంబులతోడనొప్పు పుత్త్రద్వయంబుతోడను నిరతిశయనిత్యానందంబునఁ బొదలుచుండి రిచ్చరిత్రం బఖిల పాపఘ్నంబు భోగమోక్షప్రదం బిద్దాని నాదరంబునఁ జదివిన వినినవారలందు

—* ఫలశ్రుతి *—

సీ. విద్యార్థియగువాఁడు♦విద్యనుఁజెందు ద్రవ్యార్థియౌనతఁడు ద్రవ్యంబుఁజెందుఁ
గన్యార్థియగువాఁడు♦గన్యనుబెండ్లాడుఁ, బుత్త్రార్థియగువాఁడు♦పుత్త్రులఁగను

భోగార్థియగువాఁడు భోగములన్ జెందు, మోక్షార్థియగువాఁడు ముక్తినొందు
రాజ్యార్థియగువాఁడు రాజ్యమార్జించు యశోర్థియైనాతఁడు యశముఁబడయు

గీ. రుగ్ణుఁడై కుందునట్టిఁ డారోగ్యమొందు
ఋణభరాక్రాంతుఁ డొందును ఋణవిముక్తి
గొప్ప యిక్కట్టులందు గష్టోలుపడెడు
వాఁడు నిర్వృతిఁజెందును వాస్తవంబు. 169

వ. అనిచెప్పిన సూతునకు శౌనకాదిమునులు మహాత్మా! యింకను భార్గవతీర్థ్వ
రులలీల వేఱొక్కఁ డెఱిఁగింపుమనుటయు నతం డిట్లనియె.

క. శుంభద్భుజవిక్రమసం,రంభులు జంభారిముఖసురభయంకరులౌ
శుంభనిశుంభాసురులు వి,జృంభించి జగంబులేఁచ సేగిఁగొని సురల్. 170

—* బ్రహ్మదేవుఁడు శుంభనిశుంభ వధకై శివునియొద్దకు వచ్చుట *—

గీ. ధాతకడకేగి యవ్వారి దౌష్ట్యమెల్ల, నుడువ నాతఁడు గనలి యసూన్యమైన
వారివరబల మారసి మాయఁదెచ్చి, వలని కేతెంచి వారి కా వరముఁదెలిపి.

ఉ. వీరల కేను మున్ను పృథివీధ్రసుతాప్త! వరం బొసంగితిన్
బూరుషులేరు వారలను బొంకమణంపఁగఁజాలనట్లుగా
సారసగంధి పూరుషుల సంగతిఁజెందని జోటివారలన్
మారణమున్ బొనర్చినటు మంటయదయ్యె జగత్త్రయంబునన్. 172

చ. ఇలఁగల పైదలుల్ గలుపు జెంతయు దుర్లభ మిట్టికార్య మీ
లలిత భవత్పురంధ్రియె లలిక్రుణామతి యొక్క కన్యయై
చెలఁగి వధింపఁగావలయుఁ జెచ్చెర ఘోరనిశాచరద్వయిన్
ఛలమెదియేనిఁ బన్ని క్షితిశపిత్రియనున్ బొనరింపు మీశ్వరా! 173

—* శివుఁడు పార్వతీదేవినిఁ గాళియని నామెగిసి నిమ్మరోక్తులాడుట *—

గీ. అనుచు ప్రార్థించినట్టి స్వయంభుమూర్తి, కవ్వరంబిచ్చి పంపిన జాత్మమందు
వెరవుసరయుచు నొకనాటి వేళఁగాళి, యనిహసించెనునిందించినట్లు లుమను

ఉ. అనుడి విన్నతోడనె యగాత్మజ వెగ్గలమైన యల్కదన్
బూని మహేశు రోషభర పూరితదృష్టులఁజూచి యిట్లనెన్

గానవె నాటనుండి ననుఁ ♦ గాళిగ నీకిటుఁ బ్రీతిలేనిచో
మానక యిన్ని నాళ్ళిటుల ♦ ప్రమాన్పడనేల కలాదభూమణా ! 175

ఉ. కూరిమిలేని నాదురతిఁ ♦ గోరుదువీవెటు లిక్కతానసే
మారునిఁగాల్చిపోయి తను ♦ మానముసేయక నేని ముగ్ధనై
చేరితిఁ బట్టుఁబట్టి యిటు ♦ చెల్వగు నేచెలియేని దానయై
పూరుషుఁగోరి చేరు నది ♦ పొందు నపజ్ఞ దృఢంబుగా ధరన్ 176

చ. మగనికిఁ బ్రీతిలేని యల♦మానిని జవ్వనమేనిఁ బెల్వమే
నగు వనిఁగాయువెన్నె లటు ♦ లక్కట! యెట్టిసుఖంబులేనియున్
మగువల కింపొనర్పవిఁక♦ మంచిగఁ గాంతుఁడు గారవించకే
వెగటుఁగొనంగ నిక్కముగ ♦ వెక్కసమా తను వెంచి చూడఁగన్ 177

గీ. కానఁబాసెద వేగనీ♦కాలవర్ణ, తనువు వేరొకఁడేనియుఁ ♦ దనువుఁదాల్తుఁ
దాల్పకుండిన నేమని♦తల్లడిలుచుఁ, బాన్పువిడియవ్వలకునేగి ♦ పద్మగంధి 178

ఆ. వెక్కవెక్కఁ యేడ్చి ♦ విభునకిట్లనుదేవ!, సెలవుచేయు తపముఁ ♦ జేయుదాన
ననుచు గద్గదస్వ♦రాంచితయై వేఁడు,కొనఁగఁజూచి విశ్వ♦గురుఁడు వెఱచి.

—* శివుఁడు పార్వతీదేవిని బ్రతిమాలుట *—

ఉ. కెందలిరాకుఁబోఁడి ! యిటు ♦ కేళిగ నాడిన నా నుడిన్ మనం
బందుఁ దలంచి యల్గెదవె ? ♦ యందముఁ జందమునందు నీకు నే
సుందరి యీడురాఁగలుగుఁ ♦ జూడఁగఁ దప్పెదయేని నాదు వా
క్కందుఁ గనన్‌బడన్ సయివు ♦ మంత్రములవ్రాలి యొనర్తు సేవలన్. 180

ఉ. నీయెడ నాకు వేడుక జ♦నింపకయున్న నిఁకెందుఁగల్గునో
పాయకయెంచు మాత్మమున ♦ భామరో ! వేమఱు చెప్పనేల ? యీ
స్థాయదనంతవిష్టపవి♦భాసితసంతతి కీవు తల్లివై
శ్రీయలరాడుచుందు విఁక ♦ సిద్ధము తండ్రిని నే నెఱుంగుమా ! 181

గీ. అల్లగుటఁజేసి నీయందు♦నరతి నాకు, నెట్టులేర్పడు నిఁక మన ♦ యిద్దఱందు
సురతలాలస మరునిచే♦జొప్పడినది, కా దతనికన్నమున్న జ♦గంబుపొడమె.

గీ. విను పృథగ్జనరతి కలి♦వేణి! పంచ,బాణుఁ గారకుఁగాఁగ నే♦ర్పఱిచినాఁడ
నటులుగాకున్న మన్మథు♦న స్తమింపఁ, జేసి నినుఁ బెండ్లియాడుట ♦ సిద్ధమగునె !

క. మరుఁడును నను వేల్పులతో, సరిగఁదలఁచి కలఁచి భస్మ॥సాత్కృతుఁడయ్యెన్
గిరిజ! జగత్త్రాణార్థం, బరయుము మన యిర్వురకు వి॥హారం బవనిన్. 184

ఉ. ఇత్తఱిఁ బల్కుఁగూడ నిఁక ॥ నేదియొగాని జగచ్ఛుభార్థమే
హత్తఁగఁ దోఁచునద్ది భవ॥దాత్మవశంబయి పొల్చు నింతలో
బిత్తరి! రిత్తయల్క నిఁకఁ ॥ బెంపొనరింపకు సాకతమ్ముగన్
జిత్తమునందు నీ చరణ॥సేవకుఁగాఁగ నెఱుంగవో ననున్. 185

కీ. ఇట్లు పరిపరివిధముల ॥ నీశ్వరుండు, గట్టురాచూలి కాత్మ॥వై॥కల్యమణఁచఁ
జాల వాచాలత దనర్ప ॥ సాంత్వనంబు, చేసినను దేఱ నిశాంత ॥ చింతతోడ.

కీ. వేఁడినిట్టూర్పు విడిచి పూఁ॥బోఁడి యనియె
యిచ్ఛకములాడి నన్నింక ॥ నేచఁబోకు
నీదు చాటూక్తులకు లోఁగి ॥ నేను దెలివి
మాలి వంచింపఁబడితి నీ॥లీల నిపుడు. 187

కీ. మగనికిన్ ప్రియగాకున్న॥మగువ ప్రాణ, మను బాయఁగఁదగునట్లు॥పూనకున్నఁ
దెగినదని యెల్లవారలు॥నగుదురెందు, నవని యున్నంతకాలంబు॥హలహలగళ!

ఉ. ఎంతయు నీకు నాతనువు ॥ హేయముగాఁ గనుపట్టకున్న ని
ష్టింతటి కోర్చి నన్నిటులఁ ॥ నెల్లిదమాడెదె కాళియంచు? నే
నింతటి నల్పదానగు ॥ టింతయు దోసము నీదిలేదు త
న్వంతముసేయుమున్ జదురు॥లాడకు నీవిఁక మేటి మచ్చికన్. 189

— * పార్వతీదేవి తపంబుసేయుటకై శివుని సెలవడుగుట *—

కీ. స్త్రీలయందిట్లు కార్ష్ణ్యంబు॥చెడ్డయనుచు, ఘనులు వలుకుదు రద్దాన॥గాఢతపము
చేసిపాయుదు నైల్యంబు॥జెలఁగియిచట, నుండఁగానోపయడ్డంకి॥యుడుగుమార్య!

కీ. అనినవిని శంకరుఁడు దర॥హాస మధుర, నిట్టులనె విరిఁబోణినీ॥కేల తపను
పాయఁగాఁజేతుఁగార్ష్ణ్య మి॥ప్పాటనేను, లేక నీవేనిఁ బాయఁగఁ॥లేవె చెపుమ.

వ. అనిన మహాదేవి యిట్లనియె.

ఉ. ఒల్లను నీసహాయ మది॥యొల్లను నాదు విభూతి నొందఁగా
నుల్లము శాంతినొంద దటు ॥ లుగ్రతపస్సొనరించి కాలమున్
బొల్లుగ నుజ్జగించెదను ॥ బొచ్చెముజోలిఁ దలంప నీకిఁకన్
జెల్లదు దేవ! వేగ దయ॥సేయుము సెల్విఁక జోతచేసెదన్. 193

గీ. అనుడుఁ దప సెవ్వరినిఁగూర్చి ♦ యాచరింతు
వబ్జముఖ! యన్న నామె ♦ యిట్లనియె మరల
దేవ! నినుఁగూర్చియే చేతు ♦ దివ్యతపముఁ
గాంచెదన్ గాంచనాకార ♦ గాత్ర మేను. 193

—* శివుఁ డెలివొంది పార్వతీదేవి తపం బొనరింప హిమాద్రి కేగుట *—

క. అనిన మహాదేవుఁడు నీ, వినిఁ గని చిఱునగవు నగుచు ♦ వేల్పుల కార్యం
బును ఘటనసేయుటకు వల, దని నిర్బంధింపకున్న ♦ నార్య! రయమునన్. 194

క. క్రందుకొనునట్టివగతోఁ, గందిప్రదక్షిణముచేసి ♦ కాంతుని విరహా
ర్తిం దవులచేసి హిమనగ, ముం దఱిసి గిరీంద్రమిత్తునఁ ♦ మును గని ప్రీతిన్.

క. వందనముచేసి వారల, కుం దన తెఱఁగెఱుకచేసి ♦ కూఁతిమొ ము
న్నెందుఁ దపం బొనరించెనొ, యందే వాసంబుచేసి ♦ యాదర మొప్పన్. 196

—* పార్వతీదేవి తపస్సుచేయుట *—

గీ. భూషణంబుల విడనాడి ♦ పూవుఁబోఁడి
గగనభూసిఁ దానమాడి వ ♦ ల్కలముఁగట్టి
నియతసంకల్ప మొనరించి ♦ నిష్ఠమెఱయ
శైవలింగార్చనంబుఁ ద్రి ♦ సంధ్యలందు. 197

క. సలుపుచుఁ దపసొనరించెను, ఫలదళజలభక్షణముల ♦ బహుకాలము నె
చ్చెలులలరి కెలన నేపలఁ, గొలువఁగఁ జలిమలయనుంగు ♦ కూఁతుప్రీతిన్.

....* వ్యాఘ్రము పార్వతీదేవియొద్దకు వచ్చియుండుట *....

క. ఇటులఁ జిరకాల మరుగుడుఁ, గుటిలాత్మక మొక్కఘోర ♦ గోవారి యుమ న
చ్చటఁబొడఁగని యశనేచ్ఛన్, జటులగతిఁ డాయ శైల ♦ జయుసాడముగాన్

గీ. చెలులతోఁబాటుఁగని దాని ♦ నలుకులేక
తొంటివలెనుండ వ్యాఘ్రమా ♦ తుహినశుధర
జాతనూద్భూతరోచుల ♦ స్తబ్ధతను వ
హించియుండెఁ గరమువిస్మ ♦ యించి యందు. 200

వ. అంత.

చ. ప్రబలబుభుక్షుఁ గొల్పులి ధరాధరపుత్రిని డాసియున్ దదా
త్మబలవిధూతతాపయయి ధ్వస్తమలత్రయయై పరాంబికన్
నిబిడతరేహఁగొల్చుచు వనేచరభూతుక సత్వరాజి కెం
దు బిరుదుమీఱు శాస్తయయి దోఁచెను నిచ్చలు గాపుసేయుచున్. 201

చ. గిరిజయు దానిపైఁ గరుణఁ జొక్కనఁజేసి యపత్యబుద్ధి వి
స్తరిలఁగఁజేసెఁ దత్సఖులు దారును నెగ్గుదలంపరైరి గో
హరియును నంత నాత్మకుఁ గృతార్థతనెంచి యహర్నిశంబులున్
నిరుపమభక్తి లోకజనతానిన్ భజియించుచునుండె దండిగన్. 202

కీ. దుష్టసత్త్వంబులకుఁ గాని దుర్మతులకుఁ
గాని యత్తెత్తి చూచుట కేని వలను
గాకయుండెను జగదీశ కాంత యెదుటఁ
గడఁగి శార్దూలరాజంబు గాపుఁగొనుట. 203

క. అంతఁ బరమేశకాంత నిరంతర తప మెంతయేని రాజిలెఁ గడు దు
ర్దాంతులగు దైత్యవరుల నిశాంతశ్రమ డస్సి సురలు భీతను వేడన్. 204

-* బ్రహ్మదేవుఁడు పార్వతీదేవియొద్దకు వచ్చి మొక శక్తిఁ బుట్టింపమనుట *-

క. ఆతఁడు వెనుపున నమర, వ్రాతముతోఁ దుహినగిరికి వచ్చి త్రిజగతీ
మాతను మృడాఁడగని సం, ప్రీతమెయిన్ మ్రొక్కి నుతులఁ బెల్లుగ సల్పన్.

చ. కని గిరిరాజపుత్రి కడు గారవమొప్పఁగఁ దమ్మిచూలికిన్
గొనబుగ నర్ఘ్యపాద్యములఁ గూరిమి స్వాగతముఁ బొనర్పఁగా
వనరుహసంభవుండలరి వారనిభక్తి దలిర్పఁ నంజలిన్
గొని యిటు పల్కెఁ నజ్ఞగతి కోమలపేశలమంజులోక్తులన్. 206

శ్రీ. తల్లి! యిదేటి కిట్లడరి దారుణతాపముఁ జెందుచుంటి వీ
వెల్ల జగంబులేలు పర మేశ్వరి యొక్కటి నీకుఁదక్కఁ వే
పెల్లుగ ముక్తి దపించి యలవిశ్వగురున్ విభుఁగాఁగఁగొంటి వీ
వల్ల సుధాంశుమౌళివిర హంబెటు సైవఁగనోపితీయెడన్. 207

కీ. అనిన వనజాతలోచన యనియె నలువ
కాదిసర్గంబునఁ బరమాత్మ శివుఁడు

నిన్ను సృజియించుటన్ జేసి ♦ నీవునాకు
సుతుఁడవై చెలువొందెద ♦ పతులచేఁజ! 208

క. మరలఁ బ్రజాసర్గమునం, దిరవుగ నీయలికమున మ♦హేశుఁడు పొడమన్
గురుతఁదగుళ్వశుఁడవు భూ, ధరునకుఁబితవౌటనాకుఁ ♦ దాతవు ధాతా!209

వ. కావున రాణినాసంబు ముచ్చటనెట్లు నీయెట్ట యెదుర గుట్టువీడి రట్టడిగోర్చి మునుముట్టన్ దెలుపుదు నైన నొక్కనక్కటి యూలకింపుము.

ఉ. నాదుశరీరమిద్ది కడు ♦ నల్పుగనుండుటఁ జేసి దీనిపై
నాదరబుద్ధి మానితిని ♦ నచ్చపుపైఁడియుఁగూడ నీదురా
లేదనుమేను నూన నొక ♦ లీలఁగ నిట్లు తపించుచుంటి నీ
నీదు సమాగమం బిపుడు ♦ నిక్కము హేతువు తద్విభూతికిన్. 211

గీ. అనిన చిసరుహభవుఁ డిట్లు ♦ లనియెఁ దల్లి!
యింతమాత్రమునకె తపం ♦ బిట్లు దుస్స
హముగఁ జేయంగవలయునే ♦ యైన నీదు
లీల లొకహితార్థమై ♦ కాలుఁగాదె? 212

క. శుంభనిశుంభానురులు వి,జృంభితులై సకలసురల ♦ చేవయడఁచి యి
క్కుంభినిఁ గలంచుచుండిరి, గంభీరకృపాంబురాశి! ♦ కడపుమువారిన్. 213

ఆ. శక్తివీవుదక్క♦నక్తంచరేంద్రులఁ, బెరలుచంపఁజాల ♦ రరయుమంబ!
వరము వారికిడితిఁ ♦ బురుషవధ్యులుగాక, కన్యయువతిచేఁబొ ♦ కారునట్లు.

వ. కావున.

ఉ. నిర్మలబుద్ధి నీపదవ♦నేజములన్ భజియింతు నీజగ
చ్చర్మముఁగోరి నీవికను ♦ సత్వర మానలుబొప్పియున్న యీ
చర్మముపేరితోఁ జిఱుత ♦ శక్తిని వీడి మదంబ! దాన నీ
దుర్మతులైన రక్కసులఁ ♦ ద్రుంపఁగఁజేసి జగంబులేలుమా! 215

—* పార్వతీదేవి కాలతనయునఁ గౌశికిబుట్టించి తాసుగొరియగుట *—

క. అనియజుఁ డభ్యర్థింపఁ దు, హినగిరిసుత చర్మకోశ ♦మెలమిఁవిడిరయం
బునఁగనకకేతకీసుమ, కనదుత్తమగౌరియై ని ♦ కాయంబలరెన్. 216

గీ. అంబ త్వక్కోశమునఁ బ్యక్త♦మైన శక్తి, కౌశికీనామధేయయై ♦ కాలమేఘ
నిభశుభాకారకన్యయై ♦ నీటుమీఱి, మెఱసెఁ దామరచూలి య♦లరెఁగరంబు.

సీ. శంఖచక్రగదాది సకలసాధనసంయు, తాష్టమహాభుజ యైనదాని
ఇంద్రనీలంబుల నెకసక్కెమాడు ర,మ్యంబైన కృష్ణగా తళింబుదాని
సూర్యచంద్రాగ్నుల సొంపుఁగన్పింపు దీ,వ్యద్దివ్యనేత్రత్రి యంబుదాని
నవరత్నఖచితస్వ ర్ణవినిర్మితోజ్జ్వల,తక్కలిత చందార్ధశేఖరముదాని

గీ. మేల్మి బంగరువలువల మెఱయుదాని, సుందరీతిలకంబయి చొక్కుదాని
పూరుషస్పర్శ నెఱుఁగని పూవుఁబోణి, నంబ యిడెదేవకార్యార్థ మజునకవుడు.

వ. అంతఁ గాంచనగర్భుండు ప్రీతుండై యమ్మహాదేవికుఱుంగట మెలఁగుచున్న శార్దూలవరంబున్ గాంచి విస్మితుండై యద్దానిపై వెగ్గలంబగు వాత్సల్యంబుఁ బఱవు నప్పరమేశ్వరి కతం డిట్లనియె. 219

ఉ. అమ్మ! యిదేల క్రూరమృగ మం దిటు లక్కటికా బొనర్చెదీ
విమ్మహి నాగుఁబామునకు నింపునఁ బాలను బోసినట్లు ని
శ్శమ్మగు క్రూరసత్త్వమును గా దిది యొక్క నిశాటభూతకుం
డిమ్మెయి దీనిపై నెనరు నించ జనించు విపత్పరంపరల్. 220

ఉ. ఎన్నియొ గోవులన్ దినియె నెందఱనో ద్విజులన్ వధించె నిం
కెన్నియొ బన్నములిచ్చెనో యిఁక నిట్టి నీచుపైఁ
జన్నె భవత్కృపాసుధను జల్లఁగఁ దల్లిరొ! యివ్విధంబునన్
మున్నొనరించినట్టి యఘమున్ గుడిపింపఁగఁ జెల్లు పీనికిన్. 221

వ. ఇంతకు నిసర్గదుష్టుండగు వీనితో నీకుఁ బనియేమనిన నమ్మహేశ్వరి తమ్మిచూలి కిట్లనియె. 222

— * పార్వతీదేవి తనను సేవించుచున్న వ్యాఘ్రమును గణింతుననుట *—

ఉ. నీవనినట్లు లెట్టి యవినీతుఁడుగాని యితండు మున్ను న
న్నీవిపినంబునన్ దపసి యెంతయు భక్తి భజింపుచుండె నే
కావలుఁడైన నవ్విధముఁగాంచను నేనిట దుష్టసత్త్వవి
ద్రావకుఁడై ననున్ గొలిచె రాతిరియుం బవ లేకధీకతన్. 223

ఉ. కావున వీని నాత్మసుతుఁగాఁగని నా నిలయంబునన్ మహా
దేవుని యాజ్ఞతోడ నొక దివ్యగణాగ్రణిఁ జేసెదన్ సుహృ
ద్భావము చెల్లునట్లయినఁ బన్నగ నింతటికన్న మిన్నలే
దీవిధమేని నాకుఁ బ్రియమొంచుము దీనిఁ బయోజసంభవా! 224

ఆ. అనిన బ్రహ్మదేవుఁ డనియెను జనని! నే, నెఱుఁగ కిపుడు నీని యింగితంబు
దొంటివృత్త మిట్లు దొడరిచెప్పితి నీదు, భక్తిఁజెందెనేనిఁ బరపుదయను.

క. పుణ్యంబు లేమిసేయును, గణ్యంబగు నీదుభక్తిఁ గాంచనియెడఁ గా
రుణ్యమతి! శాపకాంక్షి శ, రణ్యుండగు భక్తుఁజెందు రవ్వగనఁడిలన్. 226

—* బ్రహ్మదేవుఁడు పార్వతీదేవినిఁ బ్రశంసించుట *—

సీ. నీయధీనముగదా నిఖిలజంతువులకు, బంధమోక్షముల సంపాప్తి భువిని
పరమశక్తిని నిన్నుఁబాసి యేకర్మంబు, లందు సిద్ధినిఁజెందు? నవని జనుఁడు
సర్వభావములందుస్వయమధవవున్నైన, నీవె యుూఁతప్రగదా నిత్యమూర్తి!
అంబుజాక్షుఁదిదివ్యాంఘ్రియుగమునకు నీ, యాజ్ఞ యైశ్వర్యభాగ్యవహంబు

గీ. కడచి రెందఱో నీయాజ్ఞఁగరుడకేత, నాబ్జభవు లిఁక రాఁగల రట్టివారు
నిన్నుఁగొలువక పురుషార్థ మెన్నఁడేనిఁ, జెందఁజాలము గృధమిది శివునిరాణి!

క. శక్తివిహీనుఁడు పుడమి న, శక్తుం డేపనినిఁజేయఁ జాలం డరయన్
వ్యక్తమగు సిద్ధి యే యవ్యక్తులకుఁ గూడ విష్ణుపతివ్రయజననీ! 228

క. నీ వలిగినయెడ బ్రహ్మాను గావింతువు గనవుగాఁగఁ గరుణగలిగినే
నేవెడఁగునైన జేసెదు, శ్రీవిభునగ నీదు మహిమ చిత్రం బంబా! 229

గీ. అఖిలజగదీశ్వరుఁడుఁ బరమాత్మయు నగు, శివుని కీవిఱక బుట్టుక చేటు లేని
యా సనాతనశక్తివి యైనతోక, యాత్రకె యొక్క రూపబు నందితిట్లు. 230

వ. ఇట్టి నీవిభూతిప్రభావం బెవ్వరెఱుంగఁగలరు? దుష్కృతకర్మంబైనను నీశార్యా
లంబు నీయనుగ్రహంబున మహోన్నతసిద్ధినిఁ బొందె నిందుఁ బ్రతిబంధకంబు
లేదనిన సర్వజనసంభవ్య నీనుగ్రహించి యంబికాదేవి కౌశికిన్ దేవకార్యంబు
సల్పుమనుటయు 231

—* కౌశికి శుంభనిశుంభవధము జుఁడి వింధ్యగిరియం గుండుట *—

ఈ. తల్లికి జోతచేసి ప్రమదంబున నాపెయనుజ్ఞ గౌశికీ
హల్లకపాణి రక్కసుల నంతముసేయఁగఁబూని ధాతతోఁ
బెల్లుగ వింధ్యశైలవర వృథ్వినిఁజేర నజుండు పేర్మి సం
ధిల్లఁగ నొక్క సింగమును దేవికి వాహన మిచ్చె మచ్చికన్. 232

క. అసవములఁ బలములఁ గడు, మిసరపుంజలజములన ♦ మేయూవూపో
ద్భాసితదివ్యన్నంబుల, వాసిగ నిడి కొల్చి పంప ♦ వరద రయమునన్.

ఆ. తా నసేకశక్తి ♦ తెండంబుఁ బుట్టించి, వారితోడ సమర♦నసుధఁ జేరి
దైత్యవరులఁ బిలిచి ♦ దర్పంబునఁ జంపె, శరవితతులఁ గాము♦శరనిహతుల.

వ. లోకకంటకులను నాదైతేయగ్రామణులమరణంబున కలరి నలినసంభవుండు జేజేలతోఁ గౌశికిన్ బలువిధంబులఁ బూజించి యవ్వింధ్యాచలాధిపత్యంబిచ్చి యంద కాపురంబుండ నర్థించి యుంచె. 235

—* శివుఁడు పార్వతీదేవియొద్దకువచ్చి కోపోపశమనంబు చేయుట *—

క. అంత శివుఁ డమనుసుఖస్ప్సంగతిహీనకార్య కులమిఁ ♦ జక్రపఱచి యత్యంతము కాంచకాంచన, కాంతాంగిశయగుట యరసి ♦ కడువేగమునన్.

ఆ. డాయనచ్చియునెఁగ♦నాసిలొమ్మిరో! నుదిగుదువడెఁదపంబు ♦ గొప్పఁజెందె రమ్మ! పోదమిప్రుడు ♦ రాజతాద్రికివేగ, నను చు గౌరి బిగ్గ ♦ నక్కఁజేర్చె.

ఉ. పలలితాంగిఁ గనఁ బిభుఁ ♦ డంఘ్రులకున్ ప్రణమిల్లి యంతనే యాలముతోడఁ గాంచె ♦ మెఱయై మెడపంచి నిలన్ బడంగ న బ్బాలశశాంకశేఖరుఁడు ♦ భామను డాసి కరంబు కొఁగిటన్ మెలుగఁజేర్చి యెత్తికొని ♦ మిక్కిలి ముద్దిడి పల్కె నిట్టులన్. 238

గీ. వినుము సర్వాంగసుందరి ♦ కరుణఁజూడు
గడచె నాకాశ యెద్దాన ♦ గాట్టనెసి
యనుపమతపోపాయ నుదితము ని♦రర్థకంబు
గా నుపాఁగనిలక్ష భార్వణ ♦ సోమముఖరో! 239

సీ. రమణిరో! స్వేచ్ఛావి ♦ హారజాతాయత్తమై, పరమభావంబును ♦ మఱిచుటెట్లు
కలుగ నెప్పుడుచి త ♦ శాలుష్యహేతువు, లరయ నుందరిరో! త♦థ్యంబుగాఁగ
పెఱిఁ బరికల్లు వి♦ప్రియకారణముమన, కన్యోన్యమొదవఁగా♦నడఁగు జగము
వాగమృతంబెల ♦ నాగ! నివచ్చమా, సద్ధామృతంబునే ♦ నవనియందు,

గీ. అరయు నాగర్భమయము ♦ న్మృత్కులలోక
మిందు నీ యమృతద్వయం ♦ బెవ్విధమున
విపర్యుక్తంబగుట కోపు? ♦ విదుషీమోష్మి!
శాస్త్రయుక్తిపరిసిద్ధ మీ ♦ జాడఁ దెలియు. 240

క. అగ్నిశిరోనిష్ఠుఁడఁ గృతు,భుగ్నుత! విను మేను నిక్క-ముగ సోమశిరో
భాగ్నిలయ వీవు విశ్వం, బగ్నిసోమాత్మకముగ ♦ నరయు మఖిలమున్.

క. విద్యవు నీ వబ్జముఖీ !, వేద్యంబగు జ్ఞాన మేను ♦ విశ్వంబం దీ
విద్యావేద్యాత్మలమై, హృద్యగతిన్ వెలయుచుందు ♦ మెడఁబాఁటులో.

చ. జగముల నే సృజింపుటయుఁ ♦ జంపుట వేఱొకకర్మచేతఁగా
దు గణుతిసేయు మీవ యిటు ♦ దోఁచఁగఁజేసెదు మామకాజ్ఞవై
నిగరపుటాజ్ఞయే బలిమి ♦ నేతకు నిచ్చలు వద్దివాయుచో
దగు నెటు పాఁపభవంబుఁగను ♦ తామరసాయతలోచనా! యిఁకన్. 243

ఆ. ఎందుఁగాని మనకు ♦ నెడఁబాటులే దెప్ప, డట్టి మన వియోగ ♦ మద్భుతంబు
లోకరక్షకొఱకుఁ ♦ జేకొంటి మాకృతు, లస్మదీయలీల ♦ యగునె వృథగ !

. దేవతలకార్య మెదలోఁ, భావించియె కాళి యంటి ♦ భామామణి ! ని
న్నావిధము నీవెఱుంగని,దై వెలసెనె యలుగనేల ! ♦ యందుల కిటులన్.

క. అది యిటు జగదవనార్థం, బొదవెను నీయందికన్య ♦ మొదవదు ప్రేమా
స్పదమతి ! యరయుమనఁ బ్రియం,వదుఁడగు విభునూక్తులరసి♦వాసిగ నంతన్.

....* పార్వతీదేవి యలుకఁదొలఁగి శివునకుఁ గౌశికీవృత్తాంతంబు జెప్పుట*....

గీ. సకలశృంగారభావైక♦జన్మభూమి
గౌరి తథ్యం బెఱింగి య ♦ ల్లఁ దొలంగి
మందహాసంబు లజ్జయు ♦ మల్లఁ డింపఁ
బలికెఁ గౌశికి నెన్నుచుఁ ♦ బ్రభునకిట్లు. 247

ఉ. దేవర! చూడవైతి వతిదివ్యతనూజ్వలమైన కౌశికిన్
దేవహితార్థమై సలిపి♦తిన్ భువనంబులలోన నెందునే
నావనితాకృతిన్ గనఁగ ♦ నౌనొకొ దానవవీరవర్యులన్
గావలులన్ వధించితగఁ ♦ గాపుర మొందెను వింధ్యభూస్థలిన్. 248

వ. అద్దాని రూపసామర్థ్యాతిశయంబు లెల్లఁదమకుఁ జతురాననుండే యెఱింగింపఁ
గలండని యాళీజనంబులకు శార్దూలానయనంబునకై సెలవొసంగ నవ్వారలు
వ్యాఖ్రుంబుండెచ్చి యెదురనిల్పఁగాంచి యమ్మహా దేవి విభునకిట్లనియె.

— * పార్వతీదేవి శివుని వ్యాఘ్రమునుదొలగింపఁజేయుమనుట *—

ఉ. నాథ! యుపాయనం బిది క । నన్దగు వ్యాఘ్రము దీనితోసముం
డీధర నాకుభక్షుఁడొకఁ । డేనియుఁజేఁడు దివానిశంబు లీ
భూధరభూమి నా నిలయ । మున్ దగఁగాచెను ఘోరసత్త్వదు
ర్బాధలులేకయుండఁ గడు । భక్తి నతండ్రితమై మెలంగుచున్. 250

శా. నాయం దెక్కుడుప్రేమ యున్నయెడలన్ । నావేడ్కఁ జెల్లించుచో
నాయంతఃపురమందుఁ గావలిగ నన్నందీశ్వరాజ్ఞన్ గడున్
బ్రబేయోవెఖరి దీనినుంపు ముడుపుల్ । బెగ్గిల్ల బొసంగించి దా
నేయవ్యాతముతోఁ బ్రియంబుగఁ గృపాసింధూ! జగద్రక్షకా! 251

— * వ్యాఘ్రము భక్షణప్రధానుఁడగు భృగుమహుఁడగుట *—

కీ. మధురమును బ్రణయోదర్కమంజులంబు । నైన దేవీవచనమును । నాలకించి
ప్రీతి నొందితినని శివుం । డాతతాద్భుతమున నద్దానిఁజూడ వే । గమున నడియు.

కీ. మేల్మి బంగారుఁ బెత్తంబు । మెఱయు నాగుఁ, బాముఁబోలిన వాలును । భాసురంపుఁ
గనకరత్నవిచిత్రసూ । కంచుకంబు, గలిగి యొప్పొందె రక్షకాగ్రణిగ నపుడు.

వ. వానికిఁ బరమేశ్వరుండు సోమనంది యని నామధేయంబొసంగె. పరమేశ్వరియు నపురూపంబుగ నవ్యానిఁజూని మేరలేక యానందంబునొందె నా జగత్సుందరి కిట్లు ప్రియంబుచేసి యర్ధేందుభూషణుం డమూల్యవస్త్రాభరణాంబులఁ బ్రత్యగ్ర హరిచందనకుసుమదామంబుల దేవి నలంకరించె నయ్యవసరంబున. 254

క. మేనాకియు శైలేశా, నుఁడు తమ కూఁతుతపసు । చక్కఁబడటయున్
మానుగ గౌరీతనువుల్, దానొందుటఁ దెలిసి యటకు । దటిసి ప్రియమునన్.

జగద్రక్షణార్థమై పార్వతీ పరమేశ్వరులు మణిభవనంబున
నిత్యసుఖంబు లొందుచుండుట

వ. కూఁతు నల్లునిఁ గాంచి యంచితామోదంబున దుకూలపరిధానోత్తరీయాదుల నానేకమణిమయాభరణముల నుపాయనంబులిచ్చి యానందించి రంత జగత్కారకులగు పార్వతీపరమేశ్వరులద్రిదంపతుల వీడ్కొని జయావిజయలతో సోమనందిన్ దోడ్కొని రాజతాచలంబుఁజేరి సోమనంది నంతిపురంబునఁ గావలి

యుంచి ప్రమథజనంబులర మణిభవనంబునఁ బ్రవేశించి లోకరక్షార్థంబై నిచ్చలు సౌఖ్యంబులఁ జెందుచుండిరని సూతుండు శౌనకాదిమహామునుల కిట్లనియె.

క. ఈచరితం బెవ్వఁడుగా, నీ చదివిన వినినఁ జెందు ధరుపమవిభవ
శ్రీచెలువుమీఱు సౌఖ్యము, లాచంద్రార్కంబు యశము నభవపదంబున్.

మ. ఘసదుర్భిక్షమహావ్యధాసమయజాగ్రద్ధాతృతాతుష్టశై
వనికాయా! సుమనోమనఃప్రియతమా! భర్తృవ్రతాచారపా
వనలక్ష్మ్యాహ్వాయగేహినీనయనజీవంజీవజైవాతృకా!
వనజారాతివిభానిభోత్తమయశఃప్రారజ్జదాళీవ్రజా! 358

గద్య. ఇది శ్రీ బుధజనవిధేయ ముదిగొండ నాగవిశేశ్వరనామధేయ
ప్రణీతంబైన శివపురాణంబందలి కుమారఖండంబునఁ
దృతీయాశ్వాసము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ



శ్రీ శివాభ్యాన్నమః

శ్రీ శివపురాణము

యుద్ధఖండము

ప్రథమాశ్వాసము

మద్ధవళపురీప్రభు
తామేయరమాద్యసుంద రాంబావిద్యాం
బామానినీసహోదరి!
హైమవతీశార్చనార తా! లక్ష్మ్యంబా!

వ. అవధరింపుము. శౌనకాదిమహామునీంద్రులు సూతునితో నిట్లనిరి. 2

క. కొమరులునుకీ గోడండ్రు మనుమ లొప్పగ రాజమండనుం డగసుతతోఁ
బ్రమథులు గొలువఁగ నలరుచు, నుమ నేమేమి యొనరించెఁ జక్కఁగ జెప్పుమా.

గీ. త్రిపురముల నొక్కశరమునఁ దిగిచి యల్ల, నల్లదావెడు దొరలను బొల్లుచేసె
నని వినెద మెట్లొకమ్మున నభవుఁ డట్లు, సలిపెనో తెల్పు మాకీవు సత్యవచన!

వ. అని యడిగిన సూతుం డిట్లనియె.

—* త్రిపురాసుర చరిత్రము *—

ఉ. మున్నల తారకాసురుని ముమ్మొనవాల్ దొరపట్టి చంప నం
త న్నెగులున్ దొరంగి సుర తల్లజు లెప్పటియట్లు శ్రీలతో
నున్నతిమీఱి యుండిరి ద నూద్భవకోటి రసాతలంబునన్
బన్నమెసంగనుండె సిరి బాసి యలందుచుఁ గొన్ని నాళ్ళటుల్. 6

వ. అంత.

గీ. తారకాసురసుతులు గొంతవడి కెదిగి,పొదలిరవ్వాకు మువ్వురుపోటుమగలు
లావు చేవయు వెరవు చలంబుగల్గు, వారు దండ్రిని మరపించువార లెందు.6

వ. అవ్వారికిఁ దారకాక్షుఁడు కమలాక్షుఁడు విద్యున్మాలి యను నామధేయంబులు
సుప్రసిద్ధంబులై తనరె నంత సచిరకాలంబున నవ్వారు,

గీ. కనకశైలగుహాన్తరి కరముతపము
ధాతను గుఱించి యయుతవత్సరము లొంద
నలువ దఱిసి వరం బిత్తుఁ దెలుపుఁడన్న
మ్రొక్కి వారలు దోయిలిఁ బూని యనిరి. 7

క. దేవా! వరంబు నిడునెడ, నేవడువున మాకు మిత్తి యేర్పడనియటుల్
నీవరసి యిమ్మన నా, దేవజ్యేష్ఠుఁడు నగసించి దితిజుల కనియెన్. 9

చ. కనుపడునట్టి దెద్దియు జగంబున శాశ్వతమై యెసఁగ దీ
యనువున సర్వలోకములు నబ్జహితేందులు సర్వలోకశా
సనులును వారికర్మఫలసంచితభోగము లొంది యంతముఁ
గనుదురు మీర లెట్లు లది గాంచకయుందురు వేఱుఁ గోరుఁడీ! 10

గీ. ఎద్దియేనియు దుర్లభంబెంచి యొక్కఁ, డాకు నడ్డిడి మిత్తి పోసంగనట్లు
వరముఁ గోరుం డొసంగెదవసుసనుడు, వార లించుక చింతిలి బ్రహ్మకనిరి.

—* త్రిపురాసురులు బ్రహ్మదేవుని వరంబు లడుగుట *—

చ. సరసిజనూతి! నీవు గడు సంపద లిచ్చిన భాగ్యమిచ్చినన్
దిరముగు నాయువున్నఁగద దేకువ నేకటదీర భోగముల్
మురియుచు నొందఁజెల్లు నది భూరిగ లేనియెడన్ జనుండు సం
బరపడి యేమి బావుకొనువాఁడొ! యెఱుంగుము నీ మనంబునన్. 12

ఉ. ఐనను నీవు కాదనిన నక్కట యేమి యెనర్తుమిప్డు నీ
మానసపుంబ్రకారమె యమర్చికొనన్దగు పైఁడి వెండి యి
న్మ్మై నగరంబులన్ మువుర కాదటఁ గూరుపు మవ్వి నేలపై
యానక మింటఁ దిర్గుచు విహారముసేయుచు నుండఁగావలెన్. 13

గీ. ఒక్కొక పురంబునందు మే మొక్కొక్కరము
వాసమెనరించెద మిఁక సర్వసురమయుడు

తేరుగానట్టి తేరనెం ♦ తేవసించి
విల్లుగానట్టి యొకవింతఁ ♦ విల్లుఁ దిగిచి. 14

క. వాలముగాకయె తగునొక, వాలమ్మున ముప్పరములఁ ♦ బడసి యొకయెడన్
గాలిచి చంపవలెన్ మము, మేలుగ సంతపఱు కిమ్మ్ ♦ మేలియుసురులన్. 15

వ. మఱియు మాకు సమృద్ధతేజోబలవిద్యాధనై శ్వర్యత్యాగభోగయోగంబు
లనుమానింప కిమ్మ్ సర్వదేవమయుండగు శంకరుండు కింకరులగుమమ్మ్ సమ
యింపనేరఁడీకఁడై నఁగానున్న యట్లగు ననిన విరించి తథాస్తని విశ్వకర్మ
యగు మయునిఁబిలిచి వారియభీష్టానుసారంబుగఁ బురంబులనిర్మించి యొసంగు
మన్న నవ్వాఁడట్లు హైమరాజతాయసపురంబుల సమృద్ధైశ్వర్యశోభితంబుల
గామగమనంబుల నిర్మించియిచ్చిన నందు జ్యేష్ఠుండు భర్మపురంబును ద్వితీ
యుండు రాజతంబును గనీయుం డాయసపురంబును గొని యందుఁ బ్రవేశించి
యుండిరి మఱియు నాపురంబులు మూఁడును. 16

సీ. పద్మరాగమణిసు♦ప్రాసాదములచేతఁ, గల్పవృక్షదంబ♦కంబుచేత
తుంగమాతంగతు♦రంగరాజులచేత, బహుగోబలీవర్ద♦పాళిచేత
అరవిందహల్లకా♦యతసరస్సులచేత, వాపీతటాకకూ♦పములచేత
సకలవస్తుప్రశ♦స్త సమూహములచేత, గంధర్వసిద్ధని♦కరముచేత

గీ. అతులవిద్యాధురీణాగ్రజాళిచేత, సమరవిక్రాంతదైత్యజ♦సములచేత
విలసితపతివ్రతాంగనా♦వితతిచేతఁ, బ్రతిగృహస్థశాలయ♦ప్రతతిచేత.

క. రమణీయములై ప్రతిగే,హమున మఖాగ్నులను గొయ♦నట్టివియై చె
ల్వనురుచుఁ దిరుగుచునుండును, ద్యుమణిపదవినుండి యహిప♦రోకముదనుకన్.

గీ. ఇట్టి త్రిపురంబులందు మ♦హీయులైన, దైత్యవరు లేపుమిగిలి మూ♦ర్ధాండమండ
లంబుదొరకొని శేషవే♦శ్మంబవఱుకుఁ, బురులతో సంచరించుచు ♦ భూతకోటి
కెల్ల హింసయొనర్చుచు ♦ నుల్లసిలుదు, రురుఁగుచుండిరి జనములె♦చ్చోటనేని.

ఆ. వారిఁజెనకలేక ♦ వాసవుండును దక్కఁ, వేల్పులెల్ల వెఱచి ♦ విన్నఁదనము
తోడ మూఁకలగుచుఁ ♦ దోయజగర్భుని, సన్నిధానమునకుఁ ♦ జక్కనేగి.

క. క్రమ్మొక్కి యిటు విన్నవించిరి, దక్కఁగలేమింక త్రిపుర♦దానవవీరుల్
నిక్కుచు నెల్లజగంబులఁ, జక్కాడుచు నున్నవారు ♦ సరిలేకెందున్. 21

ఉ. ప్రొద్దు కడున్ వడిన్ బుడమి ♦ బోర్లగిలున్ బురముల్ గనంబడన్
హద్దునుదప్పి తారలు హి♦మాంశుడు చాగుచు దిర్గుచుండు రే
సుద్దియులేక బిక్కవడి ♦ చూచుచునుండు జముండు మేటియా
పద్దశఁగడ్పు చుంటిమిది ♦ పద్మభవా! కనరాఁ జనీకిటుల్. 22

చ. ఎపుడో దివంబుపైఁబడి సు♦రేశులతో నిసుమున్ బొనర్చు ర
ప్పపుడుఁ దెతీచూచి కడు ♦ నబ్బుర మొందుచు దిబ్బసేతుమం
చపశృతులాడి పోవుదురు ♦ హా యిఁక నేమి యొనర్తు మిత్తఱిన్
దెపదెపలాడు మానుడుల ♦ దీనతదీర్పు మనుగ్రహమ్ముగన్. 23

చ. అనిన విరించనుండు హృద♦యంబున నారసి యవ్విధంబుఁ దా
ననిమిషరాజి కిట్లనియె ♦ నక్కట! యేమియొనర్పఁ జెల్లు వా
రనఘులు శంభుపూజనప♦రాయణు లిద్ధచరిత్రు లట్టివా
రిని గెలువం దరంబగునె ♦ వ్రేటున మార్కొని యెవ్వరేనియున్. 24

గీ. వరము వారల కిడితి దె♦ప్పరము గాఁగ
వరబలంబును నాత్మీయ♦బలము శంభు
పూజనఫలంబు నేఁ జెప్పి ♦ పొంక మొప్పె
నరిది వారల గెలువంగ ♦ నగునె మనకు. 25

—* త్రిపురాసురులబాధ దెలుపుటకై బ్రహ్మ కైలాసాద్రికేగుట *—

ఉ. పోవుద మిప్డు శంకరుని ♦ పొంతకు దైత్యులఘాతుకక్రియన్
దేవవిమానసంబునకుఁ ♦ జేటపడన్ వచియింత మాతఁడే
కావఱ మొంది మీఱు బల♦ఖాదనులన్ దెగటార్పనోపు నీ
మీవగఁ బాపనోపునని ♦ మెచ్చి ప్రయాణము చేసి వారితో. 26

గీ. రజతగిరిఁ జేరి సందిత♦రంపు సెలవు
గొని మహేశ్వరు దరిసించి ♦ కుతుక మొప్ప
ప్రొక్కి తలపయి దోయిలిఁ ♦ బూని యిట్లు
ప్రార్థన యొనర్చె నెంతయుఁ♦ బ్రౌఢఫణితి. 27

మత్తకోకిల : ఈవె యింద్రుఁడ వీవె చంద్రుఁడ ♦ వీవు పేంద్రుఁడ వీశ్వరా!
ఈవె నల్వపు దీవె చిల్వపు ♦ దీవె ప్రొద్దు పుమేశ్వరా!

ఈవె మిత్తివి నీవె సత్తివిఁ ♦ కీవె ముత్తివి శంకరా!
ఈవె యాకస మీవె యా రస ♦ మీవె యగ్గి మహేశ్వరా! 28

చ. పొరిఁబుర దానవోత్తముల ♦ భూరిభయం బెదఁజెంది కుంది నీ
దరి కిటు జేరినాము మముఁ ♦ దప్పక ప్రోవఁగదయ్య! యీవుద
గ్గొఱరు లిఁక మన్నఁజాల రిది ♦ యోజనచేయుము దివ్యచిత్తమం
దురుకరుణాపయోధి! యిడు ♦ మోడక మా కభయంబు నింబుగన్. 29

క. చిక్కమొగమొంది వేలుపు, లొక్కవితం బిట్టు బిట్టు ♦ను దిలకొనుచు బల్
పొక్కుచు భువిఁబడి నీవే, దిక్కని విన్నపముసేయ ♦ దేఁకువమెఱయన్.

— * శివుఁడు త్రిపురాసురులు భక్తులైనందున వధింపననుట *—

కం. క్రొన్నెలవూవు దాల్పుదొర ♦ కోవిదులార! యిటుల్ తలంకఁగాఁ
జన్నె? నగన్ దొరంగుఁడు ని♦ళాచరవీరులు భక్తులెట్లువా
రిన్నశియింపఁజేతు నిఁక ♦ శ్రీపతియొద్దకుఁబోయి చెప్పుఁ డా
మిన్న యెదేని మాయఁగొని ♦ మీ పరితాపముఁ బాపు రూఢిగాన్. 31

క. అనిచెప్పినవా ర్ని ముసము, ననె వైకుంఠమును జేరి ♦ నళిననయనుఁ దీ
రనిభక్తి మొక్కి నుతులఁ, గొనబుగఁ బొనరించి తెల్పి ♦ గోడిల్లఁదగన్. 32

చ. తడవొనరింప రాదిఁక సు♦దర్శని! యప్పరముల్ గడుం బడిన్
బడి ప్రతిదివంబు రూపడఁచుఁ ♦ బ్రత్యహముఁ బెదరించుచున్నవా
రడలున నీదుసన్నిధికి ♦ నందఱ మిట్లరుదెంచినాము మా
యడ రడపంగఁ బూనుము మ♦హాత్మ! కృపామయమూర్తి! చెచ్చెరఁ. 33

క. అని యర్థించిన గమలన, యనుఁ డారసి యవ్విధంబు ♦ నంతయు శివభ
క్తిని నాయసురలకుఁ దదం, గనలకుఁ బతిభక్తిమాన్యఁ ♦ గడఁగిరయమునన్.

గీ. అట్లుగాకున్న నవ్వారి ననిఁ ♦ జెనఁగఁగ
రాదని యెఱిఁగి మునుల సు♦రలను వేగ
జతనమొనరింతునని యన్పి ♦ సరగ నొకని
సృష్టిచేయఁగఁ దలఁప నశ్చెరియ మొప్ప. 35

— * విష్ణుమూర్తి అరిహస్మనిని బుట్టించుట *—

ఉ. ముండితమైనయట్టి శిర♦మున్ గడుమాసిన యట్టివల్వలున్
దుండమునందుఁ బేల్కడయును ♦ దోస్థలి బుంజికయున్ దలిర్పఁగా

దండిగ 'ధర్మ ధర్మ' యని । దా స్మరియించుచు నొక్కఁ డచ్యుతుఁ
నిండగుభ క్తమైఁ దపిసి । నెయ్యొక్కనిమొక్క యనుజ్ఞ నడ్గుడున్. 36

గీ. శేషశయనుఁడు వాని దృష్టించిచూచి
మెచ్చి తలయూఁచి యిట్లనె । మేలుమేలు
బుద్ధిమంతుఁడ! నాయందుఁ । బొడమితీవు
నేను పనిచిన కార్యంబు । నెరవు మీఱను. 37

వ. అరిహన్నామముఁదాల్చి, హరువొప్పము చోటు నీకు । నమరించెద ముం
దరసి పదియాఱు వేలుగ, నరుదగు నొక మోహశాస్త్ర । మమరింపు వెసన్.

గీ. కరమప్రభంశమయమును । గర్మవాద
మయము మాయామయంబునై । పియము సేయ
వలయు నయ్యది యటుగూర్ప్ । వలఁతివీ వ
నుచుఁ దెలిపెఁ దదీహస్యంబు'నున్ వెరపుగ. 39

—* అరిహ-మాయాశాస్త్రంబుల రచించుట *—

వ. అనిన నతండట్లు నిర్మించి తెచ్చి చూపించిన హరి యుప్పొంగి సత్వరంబుగ నీ
వీక దైత్యపురత్రయంబుఁ జేరి యవ్వారల మోహపెట్టి శ్రౌతకర్మలఁబాపు
మద్దాన వారుహతులయ్యెదరీక నీకు ముందుగఁ బ్రివేశంబుఁగూర్పఁగా నారదు
నంపి యవ్వారికి నీయందు భక్తిఁబుట్టింతు నశ్రమంబుగ వారికి మోహంబుఁ
గూర్పుమని నారదుందలంచి యమ్మునికిఁ దత్కాలకల్యం బెఱిఁగించి యరిహను
నకు ముందు దైత్యులఁజెంది యవ్వాని నందఁ బ్రవేశపెట్టుమనిపంచి యరిహ
నునకు నలువురుశిష్యులంగూఱిచి వారికి ఋషియత్కాక్యోపాధ్యాయు లను
నామంబు లేర్పఱచి వారితోఁ ద్రిపురంబులకేగు డనియుఁ ద్రిపురసంహారం
బాదిగఁ గలియుగంబునటకు నెందేని మహస్థలి నొదిగియుండుఁ డనియుఁ గలి
యుగంబున మీరు యథేచ్ఛతో నన్ని దేశంబులందు విజృంభించి చరింపుఁ డని
యును జెప్పి పనిచె నంత నారదుండు ముందుగఁ బుండరీకాక్షుని యుక్తిప్రకా
రంబు వేసంబు మార్చుకొని హిరణ్యపురంబున కేగి తారకాక్షుందటీయుఁడు
నతండు మునిం గాంచి.

గీ. మూఢికడ పేల్కయేమి! యీ । ముఖీకపటము
లేమి! యీ మంచెయేటికి? । ఋషివరేణ్య!

క్రొత్తవేసంబు వింతగాఁ ♦ గొంటి వేటి
కెఱుఁగఁజెప్పుము మాకు బొం♦కేమిలేక. 41

వ. అనిన దానవేంద్రునకు నారదముసీంద్రుం డిట్లనియె.

గీ. అసురనాథ! యొకండు మ♦హానుభావుఁ
డగుపడియె యాతఁడొసఁగె యీ ♦ యతులదీక్ష
యిదియె నిర్వాణకారణ ♦ మిదియె సకల
భోగసంపన్నిదానంబు ♦ పుడమిలోన. 42

క. దీనికి మించిన దెందును, గానఁగఁబడ దరసినాఁడఁ ♦ గౌశల్యమునన్
దీనికిఁ గ్రిందివె యన్నియు, మానితి తొలినాఁటి వెట్టి♦మతముల నెల్లన్. 43

వ. అనిన నవ్వాఁడును గాలచోదితుండై యిట్లనియె.

గీ. అట్లయిన మేమునుం గొందు ♦ మట్టి దీక్ష
నా ఋషి యెవండొ చెల్పు మే ♦ మతనియొద్ద
కరుగఁగలమన్న జడదారి ♦ యనియె నతఁడె
యేడవదినం బిటకువచ్చుఁ ♦ జూఁడు మధిప! 44

క. ఆయనఘదీక్ష నొందిన, నీయట్టి ఘనుండు నుడుప♦నేర్తునొకో? నీ
వే యీమ వీశుఁడవు నీ, వే యీదువు శ్రీశుఁడవు మ♦హిన్ దైత్యవిభూ! 45

వ. అనినుడివిచనినంతఁ దారకాక్షుండునారదో క్తప్రకారంబుదీక్షఁగొనంబూనిదేశి కుని యాగమనంబునకై ప్రతీక్షించుచుండె నంత నరిహా♦యతియును శిష్య చతుష్టయంబుతో హిరణ్యపురోపవనంబుఁజేరి యందు మాయాఁవాదం బుపన్య సింపుచున్నంతఁ దెలిసికొని తారకాక్షుండు వచ్చి పాదంబులకెఱఁగి యిట్లు ప్రార్థించె. 46

క. నాకిమ్ము దీక్ష యతిపతి!, చేకొనెదను నేను దమము♦శిష్యుఁడ ననుడున్
శ్రీకాంతునియవరాకృతి, నై కరమొప్పిన యతీంద్రుఁ ♦ డనురక్తి నిటుల్.

క. నాయాజ్ఞ మీఱనట్టిఁడు, నాయం♦తేవాసి యగు నఁనన్ దనుజుఁడు దా
నేయుఁడనై సేవించెద, మీయానతి యతివతంస! ♦ మీఱను గనుమా! 48

—* అరిహన్మని త్రిపురాసురులకు దీక్షనిచ్చి స్వధర్మముఁ జెప్పుట *—

వ. అనిన నవీనయతి యంగీకరించి దైత్యరాజునకును దత్సోదరులకును విధివిధా నంబుగ దీక్ష నొసంగె నామీఁద దనుజులెల్లరుఁ గ్రమంబుగ దీక్షఁగొనినంత యతీంద్రుండు శిష్యమండలి కిట్లు స్వధర్మంబు లుపదేశించె. 49

ఆ. వినుఁ డనాదియగుచు ' వెలయు నీసంసార, మిద్ది కర్తృకర్మ్మ'హీన మరయుఁ
డిద్ది తనకుఁదాన ' యేర్పడునట్టులే, తనకుఁదాన పొలియుఁ ' దథ్యమిద్ది.

ఆ. బ్రహ్మ మొదలు గడ్డి'పరకవఱకును నా,త్మ్మయె యొకండు వేఱు'దలఁపఁ గనము
హరిహరులు విరించి'యను పేర్లు మనపేరు, లల్లె యిందుభేద'మరయనగునె.

ఆ. బమ్మ మొదలుదోమ'వఱకును దేహంబు, నురుఁగు నియతమింత'నూటిగాను
సకలజీవులకును ' సమమె యాహారని,ద్రాసురతభయములు ' తలఁచిచూడ.

గీ. దప్పిగొని మన మొట్టు లు'దకముఁజేరి
త్రావి పడఁబాయుదుమె యట్లె ' తక్కినవియు
దూపఁజెంది పడిన్ వడిఁ ' దోయమొంది
త్రావి నిట్టూర్పు విడుచునుఁ'తథ్యమరయ. 53

క. చెలువలు వేయుగు రున్నను, చెలువ నొకర్తెను నొకండు ' చెందును నటులే
పలుగుట్టములున్నను ని,మ్ములకొకగుట్టమునె యొక్కఁ'బుడమి నొకరుఁడున్.

సీ. మంచమందుఁబరున్న 'మహిఁబడున్నను నిద్ర, యొక్కతీరుగసౌఖ్య'మొందఁజేయు
బ్రహ్మకేని కొలందిపాటి'కీటమునకేన్, జావన్న కడువెఱ'పావహిల్లు
హింస సేయఁగఁ బోల'దేజంతువునుగాని, భువి నహింసయె గడు'భూరిధర్మ
మిద్ధటనే స్వర్గ'మిచటనే నరకంబు, సుఖదుఃఖములె వాని'చొప్పులరయఁ

గీ. గలవు ధర్మములును దాన'ములును బుడమి
స్వల్పఫలదము లయ్యవి ' చర్చసేయ
హింసయం డేగు నరకం బ'హింసయుండు
చనెడు స్వర్గం బిటట లేదు ' సందియంబు. 54

వ. మతియునినుఁడు.

గీ. సకలనిగమాగమాంతశా'స్త్రములసార
మరసి చెప్పెద రెండు వా'క్యముల వినుఁడు
లేదహింసను నెందుఁబో'లిన సుకృతము
లేదు హింసను నెందుఁబో'లిన యఘంబు. 55

వ. ఇఁక నుత్తమదానంబులు కొన్ని గలవు. చెప్పెద వినుము.

క. భీరున కభయం బాఁకట, గారింపఁబడిన జనువకు ♦ గాసము లెవులుకొ
గూరిన వానికి నౌషధ, మూరసి విద్యార్థి కొసఁగుఁ ♦ దథిమతవిద్యన్. 56

వ. అందులకుఁగాను

క. ధనమార్జనంబు చేయుఁడు, ధనమేకద మూల మెల్ల♦ధర్మమ్ములకున్
ఘనమగు సౌఖ్యంబులకును, ధనముఁ బడసి పదియురెండు ♦ దనువ్వుఁడు ప్రీతిన్

గీ. ఐదు జ్ఞానేంద్రియంబులు ♦ నైదు కార్మి
కేంద్రియంబులు మనము బు♦ద్ధీంద్రియంబుఁ
బదియురెం డగు నివ్వాని ♦ ముదము గదురఁ
గొలుచుట హితంబు వేఱగు ♦ కొలుపు లుడిగి. 58

గీ. ప్రాకులను గొట్టి జీవాల ♦ మట్టుపెట్టి
నెత్తురులు గాల్వ లొదవఁగ ♦ నేర్తు మనుచు
నేయి తిలలును నగ్గిలో ♦ వేయుచుండ్రు
జన్నము లటంచుఁ గొందఱు ♦ జంపులేక. 59

వ. మీరలవ్వాని మానుండఁకను.

గీ. ఎవుడొ పడిపోయెడు శరీర ♦ మెఱిఁగి వేగ
యావి యున్నంత కేఁకట ♦ యతిశయిల్ల
బెల్లుగా భోగములఁ జెంది ♦ యుల్ల సిల్ల
వలయు నవ్వలనేమి గ♦న్పట్టు? గనుఁడు. 60

గీ. లెంపుమై యాచకుల కిల ♦ దేహమేని
యొసఁగి కోరికెఁ దీర్పఁగా ♦ నొప్ప యాచ
కులకుఁ దృప్తియొనర్పని ♦ కుజనులిలకుఁ
బరువు సేయుదు రెక్కు♦డో వంబుగాఁగ. 61

క. ఎంతకు ముదిమి దవీయం, బెంతకు దార్ఢ్యమున నొప్ప ♦ నింద్రియవర్గం
బెంతకు స్వస్థం బీయొడ, లంతకు సౌఖ్యములఁ జెందుఁ ♦ దరసి యథేచ్ఛన్.

గీ. ఆయువడఁగిన పిమ్మట ♦ నకట! దేహ, మిలను నక్క♦ల కల్లకా♦కులకు భోజ్య
మగునదియెఱిఁగిభోగింపుఁ♦డర్థులకును, నొసఁగుఁడిష్టంబు లెంతయు♦నోర్వు మిగిలి.

వ. ఇఁకను బ్రాహ్మణాదిజాతిచతుష్టయంబు కల్పితంబుగా నెఱుంగుఁడు.

గీ. సృష్టియొనరించెను విరించి శ్రీష్మఁ డతని
సంతతి మరీచిముఖులు తత్సంతతిన్ బొ
డమిన మనయందు జాతిభేదము పొసఁగునె?
యురక యేదో వచింతు గొంత ఱది విడుఁడు. 66

గీ. ఇట్లు బోధింప నవ్వార లెంతయేని, సంతసంబొంది చెలరేఁగి శంభుపూజఁ
బాసి వేదోక్తధర్మంబుఁ బాసి యర్థకామముల నాశ్రయించిరి కడిందివేడ్క.

సీ. వావివర్సలఁబాసి పసరంబులట్లు రే, బవలు భామలఁగూడి వరఁగు పురుషు
లెదఁగొంకుమాలి తా మెదురిచ్చివిటులతో, సురత కేళుల నెప్పు చొక్కఁ బెలఁదు
లిది పవిత్రంబు కా దది పవిత్రం బంచు, నరయ కన్నియ మెక్కఁ నట్టి పాప
లెక్కఁడు పొగరుతో నెగిరి దోసము లేని, పెద్దలపైఁ గాలు విసరు మొరకు

గీ. లెట్టి దోసఁగుకు వెనుదీయ కెల్లప్రొద్దు
కాసులనె గూర్చుచుండెడు దోసకాండ్రు
దేవుఁడెవఁడని పదిరి నిందించు చెడుగు
లారితీఱి త్రిపురంబులందు నిండి. 67

క. స్త్రీలుం బూరుషు లిట్టులు, పాలింపక పూర్వధర్మపదవీచ్యుతులై
రేలు పవల్ ధనకామేచ్ఛాలాలసులైరి తత్కిరాత సత్త్వంబెల్లన్. 68

గీ. అంతయునుగని వేల్పులు సంతసిల్లి, హరివిరించులఁ దోడ్కొని యభవుదండ
కరిగిసాష్టాంగ మొందియయ్యసురవరుల, తెఱఁగునంతయుఁ దెల్పితి వరముఁజూచి.

—* ధర్మచ్యుతులైన త్రిపురాసురులఁ జంపుమని సురలు శివునిఁ బ్రార్థించుట *—

ఉ. జాగొనరింప కీవిఁకను జాల్మిల యప్పురము ల్దహింపు వే
వేగ జగంబులన్ మనుపు విశ్వవిభూ! కరుణింపు లెమ్మనన్
భాగుగ దైత్యవృత్తముల భర్గుఁ డొకింగి జగద్ధితార్థమై
సాఁగెద నట్లు సేయ రణసాధనముల్ సమకూర్పుఁడంచనెన్. 70

వ, అంత దేవత లాయసురులవరంబు లెఱింగియుండుట నరదంబుగానియరిదంబును
విల్లుగాకయెసంగువిల్లును బాణంబుగాక తగుబాణంబు మున్నగువానిఁగూర్చు
గడంగి విశ్వంభరను రథంబుగను నద్దానికి సూర్యచంద్రులద్వాదశార
షోడశారంబులఁ చక్రంబులుగను ఉదయాస్తాచలంబులను నొగలుగను మం

త్రంబులు ఘటంబులుగను ఋతుషట్కంబు నేములుగను మందరాద్రి చోటుగను నాకసంబు టెక్కెంబుగను స్వర్గమోక్షంబులు ధ్వజంబులుగను షడంగవురాణ మీమాంసాధర్మశాస్త్రంబులు తేరినగలుగను దిక్కులు పాదంబులుగను ననం తుండుబంధముగనుసంద్రంబులేడునురథకంబలంబులుగను గంగాదిసరిన్మతల్లులు స్వర్ణకంకణకరభూషితలగు చామరగ్రాహిణులుగను లోకాలోకాచలంబుసోపా నంబుగను, విధిని సారథిగను దొలిపల్కులు తేజులుగను బ్రణవంబును గొర డాగను దర్వీకరంబులు పగ్గంబులుగను వేల్పులు రశ్మిధాసులుగను అకారంబు గొడుగుగను బాగరుకొండ విల్లుగను శేషుండు నారిగను సరస్వతి ఘంటగను నారాయణుండు బాణంబుగను అగ్ని శల్యంబుగను తారలు తురంగభూషణం బులుగను మహర్షులు గుఱ్ఱపుదొతులుగను వివస్వాయువులు సైనికులుగను సంత రించి సర్వదేవమయుండగు మహేశ్వరున కొసంగి రథారోహణంబు చేయుమని ప్రార్థించిన శంకరుం డామోదించి రయంబున స్యందనంబెక్కి నవ్వు వేదహయం బులు తుండంబులఁదెఱిచి కనుగ్రుడ్లు మిడికించి వుడమిఁగూలుడు రథంబు చలించి ముందునకుఱ్ఱెగ్గి గులపర్వతంబులు చలించె. శేషుండు వడఁకె నయ్యది యంతఁగాంచి విష్ణుం డొక్క మహాస్వనంబై తేరు పైకెత్తి హయం బులకు బాసటయై నిలిచె నవ్వు డమరులెల్లఁ దమకుఁ బనుత్వంబునుఁ బరమేశ్వ రునకుఁ బశుపతిత్వంబును గోరి వడసి రంత శివుండు

—* శివుఁడు త్రిపురంబులి దహించి త్రిపురాసురులఁజంపుట *—

క. ప్రత్యాలీఢపదుండయి, యత్యాశ్చర్యముగ డెూగ నురసి యొక యెడన్
దైత్యపురత్రయిఁగూరిచి, సత్యేచ్ఛం డేసె లాఁగి శర మొక్కండున్. 72

చ. అశనిసహస్రపాతజని తాయతభూరికఠోరఘోష మా
దిశలఁ దనర్చునేనికలతీరగు పీనులఁ దూటుబుచ్చఁగా
దశశతభానుదీధితివి తానవిరాజితమైన బాణ మా
పిశితపుఁదిండ్ల యప్పురుల బిట్టుగ బూదియొనర్చె నంతలో. 73

గీ. తారకాత్ముండు నిజసహోదరులతోడ, నార్వురాసట్టి యట్టి మహాగ్ని వాతఁ
బడి దహింపఁబడుచువేగఁ బరమశివుని, శంకరునిఁ జూచిమదిని విజ్ఞప్తిచేసె.

క. ఎఱిఁగితి శంకర! నిను నే, మురిసితి నీచేత నిట్లు పొలయుటకుఁ గడుఁగ
రమరుదగు నిది యేరికిఁ, బరశివ! నీభక్తి నొసఁగు ప్రతిజన్మమునన్. 75

క. అనుచున్ దమ్ములుఁ దానును, మనమునఁ బ్రీతియుఁ బ్రపత్తి మూర్ధము విడి పా
వనచరణ! భక్తశరణా!, పినాకి! యన వారితేజు భీముఁడు దెండెన్. 76

గీ. రక్కసులతోడఁ ద్రిపురంబు లుక్కుమాలి
కాలి బూడిదయై భువిఁ గూలె నంత
దేవదుందుభి నాదముల్ మ్రోయఁజొచ్చె
హరునిపైఁ బుష్పవృష్టి పెల్లడరి కురిసె. 77

గీ. త్రిపురదావాగ్ని బొనర్చి యెంతేని రౌద్ర
వదనమున నొప్పుచున్న నవ్యగ్నినయనుఁ
గాంచి భీతిలి విష్ణు విరించిముఖులు
సాగిలన్‌బడి సన్నుతు లల్లిరిట్లు. 78

—* శివుని దేవతలు స్తుతించుట *—

మత్తకోకిల: భక్తవత్సల! జీవదేవ! కృపాళు! సర్వనిధాన! చి
చ్ఛక్తిభూషిత! సాధనామయ! శర్వ! ధార్మికపాలనా
సక్త! మంగళమంగళాత్మక! శంకరా! యిక మాదు దీ
నోక్తులాలసి సుప్రసన్నత నొందుమయ్య! మహామతీ! 79

క. అని యిట్లు లడుగులఁ బాలిన, యనిమిషులకు నభయ మొసఁగి యఖిలేశ్వరుఁడం
తన వెండికొండ కింపునఁ, జనుదెంచె సురలెల్లఁ జనిరి స్వపదముల కొగిన్.

వ అరిసమనుండు విష్ణ్వాజ్ఞచేఁ గలిగుగఁబను బ్రభీక్షించుచు నంతేవాసులతో మహస్థలంబునఁ గాలంబు బుచ్చుచుండె. మహర్షులారా! మహేశ్వరుండిట్లు త్రిపురదాహం బొనర్చి త్రిలోకనిర్వాణం బొనరించినట్టి యీ చరితం బెవ్వరేని చదివిన వినిన నవ్వారు సకలదుఃఖంబులఁ బాయుదు రనిన సూతునకు మునులు మహాత్మా! పంతసింపఁ తి మిఁక బాల ధరనధోపాఖ్యానం బెఱింగింపు మనుటయు సూతుం డిట్లనియె. 81

—* జలంధరాసుర చరిత్రము *—

చ. ఒక దినముండు దేవవిభుఁ డొజ్జను దోడ్కొని వేడ్క వెండికొం
డకుఁ జని యుండు శంభుసదనమ్మున కేగుచునుండ నంత నం

తకహారుఁ డద్ది యూరసి ముఁదమ్మిన వారిఁ బరీక్షచేయఁగా
నొక జటిలాకృతిన్ దనరి ♦ యొప్పగ నధ్వపుమధ్య నుండుడున్. 82

చ. కనుగొని దేవరాజు పుర♦ఘస్మరుఁ డంచు నెఱుంగ కింత వే
గన యిటు లడ్డి మార్గ మరి♦కట్టి పసించితి వేటి కాహుతా
శననయనుండు గీముకిడఁ ♦ జక్కఁగ నుండెనొ లేక యెందునేన్
జనియెనొ చెప్పనా నతఁడు ♦ జంకక పల్కఁగయున్న నత్తఱిన్. 83

ఆ. మరల నడిగెనట్లె♦సురపతి జటిలుని, నతఁడు వినియు వినని♦యట్టలుండె
కినుకనొంది మరల♦ నీర్ష్యావిభుఁడడ్గె, నేమి చెప్పకుండె ♦ నీశ్వరుండు. 84

క. ముమ్మా ఱిట్టులె యడిగిన, నమ్మహితుని లెక్కఁగొనక ♦ యాతని నుడులన్
సమ్మతి నాలింపక తా, నెమ్మిన్ దొంటివలెనున్న ♦ నిర్జరవిభుఁడున్. 85

మ. కని దర్వీకరమల్లు నోజుఁడు దిర♦స్కారంబుఁ గావింతువా
నను గావూరుష! కాంచు మిప్డె యని కి♦స్కన్ జంప వజ్రంబు నె
త్తిన నుగ్రుండు మహాగ్నిహం బొదవ న♦ద్దేవేందు హస్తంబునం
తనె నిమ్పంద మొనర్చుచున్ నిటల నే♦త్రజ్వాల లొక్కమ్మడిన్. 86

క. తపసి పురందరుఁ గాల్పఁగ, నొనరినఁగని గురుఁ డెఱిఁగి ♦ యుదురాజధరుం
డని తెలిసి వినతుఁడై యిం,ద్రుని సాఁగిలఁబడ నొనర్చి ♦ రోజుచు ననియెన్.

—* ఘోరనేత్రాగ్నిచే నింద్రుని నిఁగాల్పవలదని గురుఁడు శివుని సన్నుతించుట *—

క. శరణు మహేశ్వర! శర్వా!, శరణు నిరూపాక్ష! రుద్ర! ♦ శంకరమూర్తీ!
శరణు మహాదేవాణ!, శరణు పినాకీ! కపర్ది! ♦ సర్వవ్యాపీ! 88

శా. నీవే విష్ణుఁడ నీవె పద్మజుఁడవు ♦ నీవే యహీంద్రుండవున్
నీవే సిద్ధులు దివ్యులున్ మునులునున్ ♦ నీవే జగద్దోషముల్
నీవే కర్తవు నీవె భోక్తవు మఱిన్ ♦ నీవేగదా భూతముల్
నీవే నేతవు శేషనేలు కరుణా♦నీరాకరా! శ్రీకరా! 89

క. అడుగులఁబడిన మహేంద్రుని, నడఁచుచు నుతిసేయుచున్న ♦ నంగిరసుని శ
ర్వుఁడు గని యభయంబిడి తా,నడిగె బృహస్పతిని పట్టు ♦ లాదర మెసఁగన్.

క. సురపతిఁ గాల్పఁగ వెడలెను, ఖరలోచనపతి మహాత్మి ♦ గాఢజ్వాలల్
గరమరయు మెవట వీనిన్, బరిత్యజింపంగఁ జెల్లుఁ ♦ బో శివసఖా! 91

క. అనుడు గురుఁ డరసి చెగడుచు, నన దేవాధీశ! యితని ♦ కభయమిడితి గ్ర
న్ననఁ గావు మనలకీలల, వననిధిలో విడిచివుచ్చి ♦ వైళం బనినన్. 92

— * గురుని ప్రార్థనచే శివుఁడు హాలహలాగ్నిని సముద్రమందు వేయుట *—

క. విని యో మని శంకరుఁ డా, యనలజ్వాలలను సంద్ర♦మందు విడిచి యిం
దునిఁ బ్రోచి దేవగురునకు, నన జీవమవైతి విప్ప ♦ డమ రేందునకున్.

క. ఇది మొదలు జీవసంజ్ఞన్, బొదలు బృహస్పతి! యనంగఁ♦బొంగి గురుండున్
ముదమున శివుని నుతించెను, బెదరుడిగి నుతించె గోత్ర♦భేదియు నీశున్. 94

గీ. ఇట్లు గండము దాఁటి మ♦హేంద్రుఁ డపుడు
శివున కభివందనము చేసి ♦ సెలవుఁ జెంది
బ్రదికితి నటంచు గురునితోఁ ♦ బదిలముగను
త్రిదివమున కేగె రయమున ♦ దీము మెఱయ. 95

— * జలంధరుని జననము *—

చ. కడలినిఁ జెందినట్టి యల ♦ కాలకిపూదనునేత్రవహ్ని య
ప్పుడె యొక బాలుఁడై పొడమి ♦ భోరున నేడ్చుచునుండఁ దద్గిరం
బడరి లయాభ్రభూభృమటు ♦ లక్కట! సర్వజగంబులందు బి
ట్టడలు దనర్పఁగా విని సు♦రాగ్రణు లబ్జజుఁ జేరి చెప్పుడున్. 96

వ. పద్మజుండును నక్కజంబున నంబురాశిన్ జేరి యందు.

గీ. చెలఁగిచదలేటితోఁబొత్తు♦చెందినట్టి, కడలి యుత్సంగమునఁబొడి♦కంబుమీఱఁ
గూరుచుండిన యట్టికు♦మారుఁగాంచి, తారసించినయవుడ కూ♦పారవిభుఁడు.

చ. వనజజుఁ గాంచి భక్తిమెయి ♦ వందనములు పొనరించి యున్న తా
సనమిడి వేడ్కతోడఁ దను♦జన్మునిఁజూపి, మహాత్మ! వీఁడు నా
తనుజుఁడు వీనిజాతకవి♦ధమ్ములఁదెల్పి యనుగ్రహింపుమా
యన నదియెల్ల నారసి ప్రి♦యంబున నబ్జజుఁడబ్ధి కిట్లనెన్. 98

ఉ. వీఁడు కడున్ సమర్థుఁడయి ♦ విశ్వముమెచ్చఁగ శౌర్యశాలియై
మూఁడుజగంబులన్ గల స♦మున్నతశూరుల నోడబుచ్చి బల్
పోడిమి మించుఁ బెంచు యశ♦మున్ సరియెవ్వరు లేనియట్లుగాఁ
బాడుదు రచ్చరల్ దొడరి ♦ బాగుగ వీనిచరిత్ర మీయెడన్. 99

కీ. సర్వలోకాధిపత్యను♦చ్ఛత్ర మొందుఁ
గడుఁ బతివ్రతయై యొడి♦కమున మించు
మచ్చెకంటి ద్వితీయయూ ♦ హెచ్చుమీఱు
భోగములఁ జెందుఁ దనివిగ ♦ భువనరాశి! 100

మ. అనుచుండన్ బుడుతండు బిట్టెగసి బ్రహ్మర్షినున్ బట్టి నె
ట్టనఁ బీడించెఁ దొలంగలాఁగుటకుఁ గ♦ష్టంబయ్యె నాలోన లో
చనయుగ్మంబుననుండి యశ్రులురలెన్ ♦ బ్రహ్మాంగవాహుండు బా
లుని బీరంబును జూచిమెచ్చి యనియెన్ ♦ బాథోధి కిష్వాకిరిన్. 101

క. జలబిందువులన్ బాపఁడు, జలజలనాకనులనుండి ♦ జాఱఁగజేయన్
గలుగుట జలంధరాహ్వయ, మలరెడు సీతనుజునకు మ♦హార్ణవ!భువిలో.

క. అనినుడివి సముద్రుని ప్రా,ర్థన శిశుసకు జాతకర్మ ♦ దగునుపనయనం
బును గలిపి యసురరాజ్య వి,భుసిగాఁ బట్టంబుగట్టి ♦ పోయెన్మరలన్. 103

వ. అంతఁ గడలియు.

ఉ. కంటికి రెప్పవోలె సుతుఁ ♦ గాటపు వేడుకతోడఁ బెంచుచున్
దంటయుఁ దద్భుడై యలరు ♦ దైత్యగురుండగు భార్గవార్యుచే
వింటను విద్దెలఁ గడిఁది ♦ విజ్ఞునిఁజేసి కరంబు పొంగి మి
న్నంటెఁ గుమారుఁ డెంతయు న♦నన్యపరాక్రమశాలియై తగన్. 104

—* జలంధరుని వివాహము *—

కీ. కాలనేమియనా నొక ♦ కడిఁది దైత్యరాజపుత్రిని బృందయన్ ♦ రమణి నరసి
కొడుకునకుఁ దగు సతిగాఁగఁ♦గూర్చి పెండ్లిచేసె సరివారలెల్ల సె♦బాసనంగ.

క. ఆసతి మిక్కిలి రూపసి, శ్రీసతికిన్ బోటి వచ్చు ♦ చెలువ గుణశ్రీ
భాసిత పాతివ్రత్యవి,భాసిత యొడయనికిఁ జేయు ♦ పండువ నిచ్చల్. 106

కీ. వారి దాంపత్య మెంతయు ♦ వాసిమీఱి, చూడసొంపయి తనరె న♦సురవరేణ్యు
బాసటన్గని పాతాళ♦వాసులైన, పొలసుదిండ్లెల్ల విచ్చేసి ♦ రెలమి మరల.

కీ. అంత నొకనాఁటియెడ సభా♦భ్యంతరమున
నున్న రాహును బరికించి ♦ యశను నడిగెఁ

గత మిదేమి? మహాత్మ! యీశ్వరుని నుసికి
కనుడు భార్గవుఁ డతని కిట్లనియె మరల. 108

—* శుక్రుఁడు జలంధరునకు రాహుపుని గుఱించి చెప్పుట *—

ఉ. మున్ను నిలింపు లెల్లరును ♦ బూర్వసుపర్వుల సాయ మొంది సం
పన్నతతోడఁ బాల్కడలిఁ ♦ బట్టి మథించి యపూర్వరత్నముల్
చిన్నెలవన్నెలన్ దనరు ♦ చెల్వల నచ్చరలన్ సుధాఘటం
బు న్నెఱిమిన్ జూఱగొని ♦ మోసముఁ జేసిరి దైత్యకోటికిన్. 109

కీ. మొదలఁ బొడమిన విషమును ♦ మూఁడుకనుల
సామినిన్ ద్రావఁ జేసిరి ♦ సాహసమున
జంకులేకయె యాదొర ♦ భటులకాల
కూటమును దాఁవి జగముల ♦ కుందు మాన్పి. 110

ఉ. మాయలమారియైన యల ♦ మాధవుఁ డొక్క మిటారిచేడియై
యాయెడ కేగుదెంచి దను♦జాగ్రణులన్ నిజహావభావలీ
లాయతదృష్టులఁ గరఁచి ♦ యాసుధఁ జేకొని దివ్యరాజికిన్
బోయుచునుండ వీఁడరిగి ♦ పొత్తుకుఁ జేరుటఁ జూచి యంతనే. 111

ఉ. జాబిలి తేలుకొండివలె ♦ స ప్తతురంగుని కద్ది తెల్ప నా
భా బరవింద మిత్రునకుఁ ♦ బన్నుగ సన్నయొనర్చె నాతఁడున్
వే బిరుదొప్పఁగా మిగుల ♦ వెల్గు సుదర్శనధారతోడఁ దో
డ్తో బడవేసె నా సుధను ♦ దోసిటఁ ద్రావెడు వీని మూర్ధమున్. 112

కీ. అమృతయోగమునన్ జేసి♦యకట! వీని,శిరసు మొండెమునుఁగూడ♦జీవయుక్తి
నుండఁగని నాగుఁ బామును♦రెండుచేసి, యతికిఁయిరునుర♦జేసి ది♦వ్యపద మిచ్చె.

క. ఆ పగతో వీరివుర, నే పర్వములందు సూర్య ♦ హిమరశ్మి లెటన్
జేపడిన విడక మ్రింగుదు, రేపడతురు వీని చరిత ♦ మిదియె కుమారా! 114

కీ. అనిన విని యాజలంధరుఁ♦డొడుగఱచి, యారా!యెంతటియపకార♦మాచరించి
రమరులును వారి యధిపతి♦యైన విష్ణుఁ, డెట్లుసైఁచెద వారి ని♦క్కట్లు గనుచు.

కీ. అనినొడివి ఘుస్మరుండను♦ననురనొకనిఁ,బిలిచి యవ్విధమంతయు♦వినిచి యింద్రు
నొద్దకుంబని నానుడు♦లుచితభంగిఁ, జెప్పు మిప్పోల్కినటుమీఁదఁ♦జేతమరసి.

—* జలంధరుఁ డింద్రుని యొద్దకు ఘస్మరుండను దూతను బంపుట *—

క. మాతండ్రి నట్లు మోఁతకు, లై తఱిచి యనంత రత్న ధనములఁ బడయన్
నీతియొకో వానిని నిపు, డే తెఱఁగిక నిండుతిరుగ ♦ హితవెఱిఁగి మదిన్. 117

గీ. అట్టు లీకుంటి రేని యీ ♦ యబ్ధిపుత్రుఁ
డుడుగఁ డవ్వానిఁ గ్రక్కించు ♦ ను త్తలమున
బై సిమాలుదు రీరలు ♦ పరువెఱుంగుఁ
డని నుడివి యారయుము వారి ♦ యాశయముల. 118

క. తడయక చని రమ్మని య, ప్పుడె వానిని బనుప నతఁడు ♦ పొంగి కడువడిన్.
వెడలి యమరావతికిఁ జని, బీడొజ్జఁదగఁదారసించి ♦ పేర్మిన్ బలికెన్

చ. వినుము సురేశ్వరా! భువన ♦ వీరుఁడు సింధుకుమారుఁడిందునన్
బనిచినతీరు మీరు మును ♦ పాల్కడలిన్ మథియించి రత్నరా
జిని మదనాగపీతులను ♦ చెన్నగునచ్చరలన్ సుధారసం
బును గొనిపోయియుంటి రవి ♦ పొల్పుగనిండిపు డొక్కపెట్టునన్. 120

అ. ఇచ్చి రేని సరియె ♦ యీఁకున్నమిమ్మిల్ల, బట్టి తిగిచి యెగిచి ♦ మట్టగించి
చేలొనంగఁదలఁచి ♦ చెప్పియుండితి నిట్లు, తెలిసి యెందునేని ♦ దెగువఁగొనుఁడు

క. అని చెప్పియుంపె ననుఘన్, గనుగవలన్ నిప్పులురల ♦ గనలి మహేంద్రుం
డును నిట్లు చెప్పెదూతన్, గని చని వాక్రుచ్చుమిక్లి ♦ కంధినుతునిలోనన్. 122

—* ఇంద్రుఁడు జలంధరునకుఁ బ్రత్యుత్తరంబుఁ బంపుట *—

ఉ. కొండలనెల్ల తెక్కలను ♦ గొట్టుచునున్నపు డేను వీఁక నీ
తండిరి గొవ్వగట్టులని ♦ తాంతములోఁగొని దాచియుంచెఁ దృ
ప్తుండయి యింకనారిపుల ♦ దుష్టనిశాటులఁ గుక్షిలోపలన్
మెండుగ దాఁచె నుదులకు ♦ మేలొనియట్లు నధింపుటయ్యె మున్. 123

గీ. బలిసి నీవిట్లు మీఱి మా ♦ పైకిఁ గాలు
త్రొవ్వ లెక్కయొనర్చుమే ♦ 'త్రోసిరాజు'
చేసెదమొక్క యీలాటి ♦ చిందు లుడిగి
మిడిసిపడకుండుమా ! యిఁక ♦ మీఁదనేని. 124

క. అని యిటులెచెప్పి చనుమన, ననంతరం బతఁడు వేగ ♦ ననుఁ జేంద్రుని కొ
ల్వ్వన కేగుదెంచి యటుచె,ప్పిన నాతఁడు ప్రేటువడిన ♦ పెనుఁబాముపలెఁ.

మ. విసమున్ ప్రక్కెడునట్లు మేటిబుసలన్ ♦ వేమాఱు గావించుచుఁ
మసిజేతున్ ద్రిదశాలయంబు సురలన్ ♦ మర్దించెదన్ మించెదఁ
వెస నానావిధసైన్యములఁ వెలయఁ గా♦వింపుండు యాత్రోత్సవం
బసురశ్రేష్ఠులకెల్లఁ దెల్పుఁడు రథం ♦ బాయత్తముఁ జేయుఁడీ! 126

వ. అని యాజ్ఞాపించి

క. ఘనుఁడగు శుక్రుని రణమం,త్రిసిగా నొనరించి యట్టి ♦ దేశిక శుభశా
సనములఁ జేకొని యాహవ,మున కేగె జలంధరుండు ♦ పుడమి యదుర్వఁగాఁ.

క. చనివేగ నాకలోకం,బును నెక్కొని ముట్టడించి ♦ పొల్పుగ రణభే
రిని మ్రోఁగఁజేసె సురలకుఁ, బెనుబెగడును నగడుపొడమి ♦ బీరంబెడలఁ.

చ. విని యమరేంద్రుఁడున్ గినుక ♦ విస్తరిలంగ దిగీశముఖ్యులా
యనిమిషవర్యులన్ గొని యు♦దార భుజాబలమేర్పడన్ వరూ
ధినిని నమర్చి యభ్రికరిఁ ♦ దేఱున నెక్కి పవిన్ధరించి బి
ట్టనికిఁగడంగి తా వెడలె ♦ నద్భుతమొందఁగ దైత్యసైన్యముల్. 129

క. గురుడుఁను వెనుకొనియనిమం. తిరియై నడచెను సమస్త ♦ దివ్యశ్రీమ్ములఁ
మునుకొని నడచిరి యనికిన్, బెనరజ మంబరతలంబు ♦ బిట్టెగయంగన్. 130

—* దేవాసుర యుద్ధము *—

గీ. కడఁగి యన్యోన్యసైన్యముల్ ♦ గండుమీఱి
యొడిసి యుద్ధం బొనర్చిరి ♦ యులుసుడీఱ
ఘనగదాశక్తితోమర♦ఖడ్గముసల
హలపరశుపుల నెంతయు ♦ నక్కజముగ. 131

క. సంకులసమరం బలర న, శంకితులై యోధవరులు ♦ సాహసమెసఁగన్
బొంకముగ ద్వంద్వయుద్ధము, హుంకారార్భటులు సెలఁగ♦నొదవించిరొగిన్.

ఉ. అంత జలంధరుండు దివి♦జావళి కందఱి కన్నిరూపులై
పంతముతోఁ దిశూలమును ♦ బట్టి సుపర్వులఁ ద్రెళ్ళఁజేయుచున్
దంతులఁ జెండుచుఁ హరులఁ ♦ దద్దయుఁ జీల్చుచు స్యందనంబులన్
వింతగ నుగ్గుసేయుచును ♦ వీరవినోదము సల్పె నాజిలోఁ. 133

గీ. యమునిపొట్టఁబగిలెచ్చె నయ్యగ్గినవయఁ, జేసెఁ బాశిని నడలొందఁ జేసె నమ్మ
హాబలుని రూపుమాపె బిడ్డఁజు డాసి, యల్ల యైరావణగజంబు ఁ డిల్లపఱిచి

క. వాసవుమస్తముఁ బగులఁగ, వేసిన నాతండు నొచ్చి ఁ భిదురముఁ గొని పె
ల్లీసున ననురను మోఁదుడుఁ, దా సరఁగొనరింప కసుర ఁతల్లజుఁడంతన్. 135

గీ. వాఁడియమ్ములఁ బిలుగూర్చి ఁ వాసవాన,నంబుఁ బగులఁగఁ జేసిన ఁ నగవిరోధి
రోసమున నట్టికెదువు ఁలేసె ననుర, నిరువు రేనుఁగులట్లు బ్రోఁకిరి చలమున.

క. ఇరువురఁ బాసటగా, సురలును ననురులును జేరి ఁ శూరతఁ జూపఁ
బురుహూతుఁ డసుగుల జలం,ధరుఁడు సురలఁ జంపి రధిక ఁదర్పముమెఱయన్.

గీ. పొలిసినట్టి నిశాటులఁ ఁ బొదిగిపట్టి
యుశనుఁ డాత్మీయమంత్రప్ర ఁయుక్తి మరల
బ్రదుకఁజేయుచు నుండె గీ ఁప్పతియు మృతసు
రలను బ్రదికించె నోషధీ ఁకలనమునను. 138

గీ. ఆదియుఁగని రజనీచరుం ఁ డడిగెఁ గావ్య, నార్యసంజీవినీవిద్య ఁ యమరినట్టి
తాము ైదెత్యులబ్రదికింపఁ ఁదానునల్లె, సురల జీవుండు బ్రతికించు ఁచొప్పదెట్లు?

క. అని యడిగిన ద్రోణగిరిన్, ఘనమగు నోషధులఁ దెచ్చి ఁ శ్రీతుభుక్కులఁ జే
తనయతులఁ జేసె ననుడున్, విని యామలఁ దెచ్చి కడలి ఁవేసి రయమునన్.

చ. మరల సువర్ణలండఱను ఁ మారణమున్ బొనరించి యప్పరం
దరుఁ బరిమార్పఁబూనె మృత ఁతండములన్ బ్రదికింపఁగా మరు
ద్గురుఁ డల ైశైలమున్ గనఁ ఁ దుష్టనిశాటకృతం బెఱింగి వే
గిరము మహేంద్రుతో ననియెఁ ఁ గిమ్మన కొండెడ కేగుఁడీ వెసన్. 141

అ. అనువుదప్పినట్టి ఁ యనసరం బీక్షించి, నేరువరి యొకింత ఁ నెగులు మాని
చెడ్డకాలమంతఁ ఁ జెల్లించి యటమీఁద, సిరులఁ జేరవలయుఁ ఁ జెలఁగి తిరుగ.

—* దేవతలు పరాజయంబునొంది పాటిపోవుట *—

క. అని చెప్పిన దేశికునుడి, విని పఱచె మహేంద్రుఁ డతని ఁ వెనుకొనిచనిరా
యనలముఖామరులెల్లరు, వనరుచు నాకంబు విడిచి ఁ వైళంబొప్పన్. 148

గీ. వాఁడలండఱు వరుసగాఁ ఁవలసఁబోవు, టరసి యసురుండు త్రిదివంబు ఁనాక్రమించి
స్వప్రతినిధానులకుఁ ైనవ ఁసంబుచేసి, తన నగరుఁ జేరి యేలుచుం ఁడెనుజగముల

చ "పురపురఁబొక్కి" వేలుపులు ♦ భోరున నేడ్చుచుఁ బద్మలోచనున్
డటీయఁగఁబోయి ప్రొఁకుక్కలిడి ♦ దానవభంజన! దీనరంజనా!
మురల నొకఁడు గండఁడయి ♦ మమ్మ్మి దివంబునకుండి పాపె ము
మ్మరుఁ డసురుండు వాని కనిఁ ♦ జాలకపోతిమి దోర్బలంబునన్. 145

సీ. కడలి-గాపల మఘు♦కైటభులన్ గిట్టి, యజుని రక్షింపవే ♦ యమృతులకృణ
నమృతంబుఁ ప్రగ్యాదు♦లపహరింపఁగ వారి, వంచించి యిడవె ను♦పర్వతికి
నాహిరణ్యాక్షుఁ దఁదగ్రజుఁ♦బరిచూర్చి, జగములకంతకు ♦ శాంతినిడవె
బలి యుఁడై నట్టి య♦బ్బలిని మోసముచేసి, వేల్పుల కిడవె తి♦విష్టపంబు

గీ. చక్రధర! నీవు చేసిన♦సాయములను, మఱతుమే యెన్ని నాళ్ళకు ♦ మానసమున
మరల దయచేసి యీదుష్టు♦మడియఁజేసి, సాఁకుమాయిఁక భక్తుల♦సాకతమున

క. అని యిట్లు లర్థివేడుడు, ననుకంపన్ వనజనయనుఁ ♦ డారసి యల్లే
యని ప్రవ్యామున్ గడపెద, వనరకుఁ డీకమీఁద మీరు ♦ వాసముఖ్యుల్!

—* విష్ణుమూర్తి జలంధరునితో బోరుట *—

గీ. అని రయంబునఁ దార్క్ష్యునా♦యత్తపఱచి, యసురవర్యునికడకేగి♦యనిఁదొడంగి
సింగమట్టులఁగడఁగి వా♦సిందొడంగి, వాసితోఁ బోరె నెన్ని యో♦వాసరములు.

క. కామోదకీ మున్నగు ను, ద్దామమహాసాధనముల ♦ దైత్యుని మోఁదన్
భీమబలుఁడైన నాతం, డేమియు నఱసేయ కమ్మ్మి ♦ లేయుచునుండెన్. 149

గీ. అంత వేసారి నక్తంచ♦రాంతకుండు, వనధిసూనునిఁ గని యిట్లు♦లనియెనోయి
దైత్యవర్య! ముదంబయ్యో♦తగినవాఁడ, విట్టి జెట్టితోఁ బెనఁగలే♦దెపుడు నేను.

క. నీతోడిన వరమిచ్చెదఁ, జేకొను మెఱిగింపు మిచ్చ ♦ సింధుజ! యనుడున్.
నాకేటికి నీవరములు, వైకుంఠుఁడ! యైన నిమ్మ్మి ♦ వర మిప్పగిదిన్.

గీ. నీదుపురిఁ బాసి వేగంబె♦నాదుభగిని, తోడ నాయింటనుండు సం♦తోస మొప్ప
నిదియె వరమగు వేఱొకం♦డేదియేని, వెలితి లేదెందు నాకెప్డు♦జలజనయన!

—* విష్ణుమూర్తి లక్ష్మితో జలంధరు నింట నుండుట *—

వ. అనినఁ దథాస్తని నారాయణుం డిందిరతో జలంధరావాసంబున కేగి యందే
సుఖంబుండె నంత బృందారకు లాతురులై కైలాసంబున కేగి శైలాదిసెలవులో

శివునిఁజేరి కాంచి యసురవృత్తాంతంబును దమదుపరాజయంబును, వైకుంఠుని యపజయంబును, మఱియు వెన్నుండు సదారుండై జలంధరుని కైవసంబైయుండుటయు సవిస్తరంబుగాఁ దెల్పి యద్దైత్యుని వధించి తమ్మునుఁబాలింపు మని యర్థించుటయును నాలించి బాలేందుశేఖరుం డచిరకాలంబున నట్లు సేయుదుఁ బొండని వారింబనిచి నారాయణుం దలంచిన నతండు దమీయుము నాయసుర వృత్తం బడిగిన నతం డిట్లనియె. 153

తే. దేవ! జలంధరాసురుఁడు ♦ దేవరపాలవిలోచనాగ్నిచే
నావనధిఁ జనించి పెనుఁపై సురలందఱ నోడఁబుచ్చి దు
ర్భావమునన్ దివంబు నిజపత్నులకైవసమున్ బొనర్చె నే
నావెడఁగున్ వధింపఁజని ♦ యక్కట వానికి లోఁగిపోయితిన్. 154

తే. పెక్కురోజులు వానితో ♦ నక్కజమగు
పోరుసల్పితి గెల్వేమి ♦ పొసఁగదయ్యె
చుట్టఱిక మారసి యతండు ♦ పట్టఁబట్టి
సిరిని నన్నును దనయింటఁ ♦ జేర్చికొనియె. 155

క. అనినన్ శివుండు నగి వె, న్ననిఁ బొమ్మని నారదు నెదఁను దలఁప నతఁ డం
తనె వచ్చి మొక్క నమ్మని, కనియెను లోకాధినాథుఁ ♦ డాలోచనతోఁ.

క. మానీ! జలంధరుఁడను నొక, దానవుఁ డేపొంది సురలఁ ♦ దటిమి దివంబున్
దానుగొని తనదువారల, కానాకం బప్పగించె ♦ నతిదుర్మదుఁడై

క. వానికడ కీవు చని యే, దేనియు భేదంబుఁ బన్ని ♦ యింకగఁ జేయన్
గానొప్పుజతిన మమరుపు, పైనంతయు నేనొనర్తు ♦ బ్రహ్మజ! యనినన్.

వ. తాపసుం డతిత్వరితంబున జలంధరునిఁజేరి తత్కృతోపచారంబులఁ బ్రీతుం డైనఁత నతండు దేవర్షీ! యెచ్చటనుండివచ్చితి వెచ్చటికేగెదవు? నా యైశ్వర్యంబుఁ గని మెచ్చితివే? 159

సీ. హంసయుక్తవిమాన ♦ ముపహరించితి నిదే, చూడుమురాజీవ♦సూనునొడిసి
ఐరావతంబిది♦హయరత్నముచ్చైశ్శ్ర, వంబది కనుమిందుఁ ♦ బాపి కొంటి
పద్మాధినిధు లన్వి ♦ భాండార మటుఁజూడు, సంతరించితి శ్రీదు♦పంతమడఁచి
బంగారుఁవర్షించు ♦ పాండురచ్ఛత్రంబుఁ, గను మిది కొంటిఁబా♦శిని నదల్చి

గీ. కాలదండంబుఁ గయికొంటిఁ ; గాలు నోర్చి
కల్పవృక్షంబులను దెచ్చి ; నిల్పితి నవె
పెరడునన్ జూడు; మింకను ; సిరిని హరిని
యింటనే యుంచినాఁడ ము ; నీంద్ర! కనుమ. 160

గీ. ఇఁక నివియుఁగాక దక్కు-వే ; దేని నీకు, మదికి ముదమిచ్చునట్టిదా ; మంచిరతన
మున్నఁదెల్పుము వేవేగ ; నుద్దవిడినిఁ, దెచ్చికొనియెద యెందున్న ; దివ్యమూని!

వ. అనుటయు నసురేంద్రా! నీవు చెప్పినయంత సేయఁగలవాఁడవే, నీ యైశ్వర్యంబునకు సంతసించితి నైన వినుము. నేనిపుడు కైలాసంబుననుండి మహేశ్వరుం దరిసించివచ్చితి నతండు మహేశ్వరుం డనుటకుఁ దగినవాఁడు. 162

గీ. కాటిబూదిని నలఁదియుఁ ; గాటనున్న, దిసమొలన్ దిర్గుచుండినఁ ; దిండిలేక
విసముమెక్కి-నఁబాములఁ ; వేసికొనిన, శివనుగొనియమ్మ హేశితఁ ; జెందెహారుఁడు.

ఉ. కావున సర్వమంగళను ; గైకొని సర్వసమృద్ధులన్ మహా
దేవపదంబు మున్నయిన ; దివ్యపదంబుల నొందె శూలి నీ
వా పెరవొప్పినట్టి యొక ; యన్నులమిన్న నదృష్టశాలినిన్
దేవినిగాఁగొనన్ మిగులఁ ; జేజముఁ నొందెద వింతకున్ భువిన్. 164

గీ. ఇపుడు నీదేవి బృంద యెం ; తేనిసాగసు,దనమునఁ బతివ్రతంబునఁ ; దనరు నైన
నల్ల పార్వతియట్టి ; యనన్యభాగ్య, గాకయుండుట కొఱఁతయై ; గానుపించె.

క. అనిసంతనె శివఁబోలిన, దనసేటికి యాపె ; నే వృషాంకు గెలిచి తె
త్తును జూడు మునివరా! యని, తనసేనకుఁ దెలిపె దాడి ; ధవళగిరిపయిన్ 166

వ. తదనంతరంబున

....* జలంధరాసురుఁడు కైలాసగిరిపై దండెత్తుట *....

చ. తగినవజీరులన్ గొని యు ; దాత్తగతిన్ రజతాద్రి కేగి బి
ట్టుగ రణభేరిఘోషము గ ; డుగ్గఁగడు సల్పఁగ నాలకించి ప
న్నగపతిహారుఁ డంతయు మ ; నంబున నారసి యొక్క-వృద్ధుఁడై
యొగి దనుజాధిపున్ దఱియ ; నుద్ధతుఁ డాతఁడు నూచి కృద్ధుఁడై. 167

చ. ముదుక! వారుండు లేడె యెటఁ ; బోయె నెఱుంగఁగఁజెప్పు మున్నచో
బదిలముగాఁగ నీవరిగి ; పార్వతినిమ్మను జోగకేల సాం

పొదవెడు చెల్వ నాకు సరియొప్పను దప్పదు కొందు నెట్టులే
నిది తన మేలుగా నుడువు ♦ మీరసమొందిన నేన తీర్చెదన్. 168

చ. అను దనుజాధమో క్తి విని ♦ యంతకశాసనుఁ డాగ్రహంబునన్
బొనరియు నోయి వీరవర! ♦ పొంకముగల్గినయేని నీ సుద
ర్శనమును నెత్తి నెత్తిపయిఁ ♦ జక్కఁగ జేరుపు మట్లయైన నీ
వనలవిలోచనున్ గెలువ ♦ నర్హుఁడవన్న నతండు గిన్కమై. 169

ఉ. నానుడి కడ్డనల్క యిటు ♦ నన్నుఁ బరీక్షయొనర్ప నెంచెదే
కానక నీవు సెప్పవని ♦ కర్జమెసంగఁగఁ జేయ జెల్లునే
నీ నుడు లెల్లమాని యిఁక ♦ నేరుపు గీరువుఁ గట్టిపెట్టి చ
న్నీ నుడిసేయవేని యిపు♦డే కడతేర్చెద నిన్ను నావుడున్. 170

—* శివుఁడు సుదర్శనంబున జలంధరాసుర జంపుట *—

గీ. నీటిలోఁ గాల్చివేలున ♦ నేర్పువిూఱి, వ్రాసిన సుదర్శనంబెత్తి ♦ రక్కసిపయి
వేసిన యతండు రెండయ్యె ♦ వేగయతని, తేజమీశ్వరునొందెను ♦ దీప్తులలర.

క. సైనికు లడరిన వీర, శ్రీనిధి యుల కువలయేశ♦శేఖరుఁడు కడున్
బూనిక నలికాత్రొగ్గల, చే నశియింపంగఁజేసె ♦ జేజే లలరన్. 172

క. కురిసెఁ బువ్వులవర్షము, మొఱసెఁ దిశలెల్లఁ గాంతి ♦ మేళొని వీకన్
బొరసెఁ దుందుభిరవములు, విరిసెన్ రక్కసుల తెగల ♦ వేడుక లెడమై.

ఉ. అంతకుమున్నె శ్రీశుఁ డసు♦రాధిపుసేహినియైన బృందచె
ల్వెంతయుఁ గోర్కెలూర్చ గని ♦ యెట్లు లభించుఁ దదీయభోగమ
జింత మునింగి యట్లసుర ♦ చేడ్పడు టారసి వానిఁబొంది య
త్యంతము నాసఁ జేకొని ర♦యంబున నొండెడదాఁచి చెచ్చెరన్. 174

గీ. వృద్ధుఁడగు నొక్క యతినాథు ♦ వేసమొంది
రెండు కోర్కెలఁ జేకొని ♦ దండిగా శి
వోహ మంచు జలంధరు ♦ నూర నొక యు
పవనమున్ జేరి యుండె న♦ప్పట్ల నంత. 175

చ. తన మగఁ డంతకాంతకుని ♦ దర్పముతోఁ జెనకంగఁబోయెఁ దా
వనువిది కాదు పోకుమని ♦ యన్నను మానకయుండె రాకయుం

డెను గతమేమొకోకి యనుచు ♦ డిల్లఁదనంబునఁగ్రాఁగి పోవుచున్
దనచెలికత్తెయల్ గొలువ ♦ దైత్యునిరాణి వనంబుఁ జేరి తాన్. 176

గీ. దేవసంస్మరణముల నెం♦తేని యూర
కించి యుద్దెసకేగి వీ♦క్షించి యతిని
సాఁగిలన్‌బడి విభుని కు♦శలము నడుగ
సామి కపులకు నొక్కిం♦త సంజ్ఞ చేసె. 178

వ. వానరంబులు వేవేగచని యతిత్వరితంబుగ నాతుఁడెంబులఁదెచ్చి యచ్చెడియ ముందఱఁబెట్టిన నయ్యరవిందనేత్ర విభునిమృతియెఱింగి దుఃఖభరమ్మున మూర్ఛితయై కొంతతడవునకుఁ దెలివొంది కన్నీరు మున్నీరుగా విలపించుచు యతీంద్రునిపదంబులఁ బడి నాథునిజీవితం బర్థింప నతండు. 178

ఆ. ఈ కళేబరంబు ♦ నింటికిఁగొని చని, కడిగి తడిని యొత్తి ♦ గంధలేప
నము నొనర్చియొకట♦నమరించి యుంచుము, జీవితంబుఁ జెందుఁ♦ జిగురుఁబోఁడి.

—* విష్ణుమూర్తి జలంధరుని తనువుఁ జెంది బృందతో సుఖించుట *—

వ. అన నాపె తద్వచనంబున నద్దేహంబు దాసీజనంబులతోఁ నిజగృహంబునకుఁ గొని పోయి యతివరుండు చెప్పినట్లొనర్చి నిరీక్షించుచున్నంతఁ బుండరీకాక్షుండు గ్రోతుల విడిచివుచ్చి యోగబలంబున జలంధరదేహంబునఁ బ్రవేశించి కనులు దెఱచి కదలిన నమ్మోదిత ముదితయై పెనిమిటియని తలంచి గాఢాలింగనం బొనర్చె నంత విష్ణుండు సంతసంబున నాపెతో నహర్నిశంబులు క్రీడించుచు సుఖంబులొందుచున్నంత నొక్కనాఁడు యదృచ్ఛఁ జేసెన్నుం డొంటిగఁబరుండి యున్నతతీ బృందాదేవి యలంకరించుకొని యందుఁజేరుడు జలంధరదేహాకలం బుల మధ్య మేచకచ్ఛాయలనొప్పు నప్పలుంగురొమ్ము గాంచి యదరిపడి యేవంబునొంది విన్నదనంబున ఖిన్నయై మరగుచుఁ బదతాడితభుజంగివోలె మించుటల్కతోఁ జురచురఁజూచి యిట్లనియె. 180

గీ. ఓరి పోకిరి! తుంటరి!♦యోరి తులువ!, యోరి పరదారగామి! వి♦న్తోరి! మాతి
చెఱచితివి నన్నుఁ బరసతిఁ♦జేటుమాడు,నని తలంపక కనుకని ♦ ననుచితముగ.

క. పతిభావముతో నీసం,గతిఁ జెందితిఁ గాని వేఱుఁ♦గా దెప్పుడు నా
మతి యంటువడదు నీ దు,ర్గతిఁ గను మిఁక నదరిపాటు ♦ గంగన్ గలియున్.

—* విష్ణుమూర్తిని బృందాదేవి శపించుట *—

క. నీ యా లొళ్ళని కిట్టుల, నే యనుపుగఁ జిక్కఁగలదు । హేయపువాదుల్
సేయుదురు లోపలెంతయు, నీ యుల్లము గడిఁది వగను । నెక్కొని పొగలన్,

వ. మఱియుఁ గపులతోఁగూడి యిచ్చెడుపని యెయనర్చితివి గావున నీకుఁ గపులే తోడయ్యెదరని శాపంబిచ్చి పతిదేహఖండంబులఁ జితియందుంచి యా నిము సంబునఁ దా నా చిచ్చు నురికి ప్రాణంబులు వదలె నంత దామోదరుండు బృందావిరహంబు సోర్వక జేఁబవలా చితియందుఁబడి యన్యంబుఁ దలఁపకుం డుటఁ గాంచి యిందిరయుఁ దక్కువేల్పులును బరమేశ్వరునిఁ గానఁబోయి యచ్చరితంబుఁ దెలిపి యనుగ్రహింపుమని యర్థింప నద్దయాకరుండు సర్వజగ న్మోహినియును మూలప్రకృతియును మహామాయయు నగు నంబికను నిమో గించిన నాజగజ్జననిశక్తిమయంబులగు మూఁడుబీజంబుల నొసంగి వీని విష్ణుం డున్న బృందాచితిప్రవేశమందుఁ జల్లుండు మీయిష్టసిద్ధియగు ననుడు వారట్లు సేయ నందు ధాత్రీ తులసీ మాలతీవృక్షంబులు పొడమిన నవ్వాని సారభ్రగహ ణంబున విష్ణుండు మోహపరితాపంబుఁబాసి వైకుంఠంబునకేగి సుఖంబుండె నీ వృక్షత్రయంబునందుఁ బూర్వపూర్వము శేషపున కెక్కుడానందదాయకంబై యెసంగునట్లగుటకుఁ జేసి కార్తికమాసంబందీ ధాత్రీ తులసీ పూజనంబు తక్కు వేల్పులకన్న విష్ణుదేవున కెక్కుడుప్రియం బంత సకలామరులానందంబున స్వ పదంబులఁజెంది రిది జలంధరవధోపాఖ్యానంబు దీనిఁ బఠించిన వినినవారలకు సర్వాపహయంబై శ్రేయంబులొందు నిఁక శంఖచూడవధోపాఖ్యానంబువినుం డని సూతుం డిట్లనియె. 184

—* శంఖచూడ చరిత్రము *—

క. మునివరుఁడగు కశ్యపునకుఁ, దనుజుండగు వివ్రచిత్తితనయుఁడు దంభుం
డనువాఁడు గొడుకుఁబడయఁగఁ, బెనుతపసున్ జెందియుండెఁ బెద్దయుఁబ్రొద్దుల్

గీ. కొంతకాలంబునకు వాని । ఘోరతపము, చే శిరసునందు నగ్నులు । చెంగలించి
మంట లేపొందినంత ర । మాసహాయుఁ, డరసి పొడగానవచ్చె దై । త్యాధిపతికి.

క. వరమడుగుమనుడు హరి యతఁ, డరవిందాతునకు ప్రొక్కి । యడిగెను దనయుం
డురువైన బలముగలవాఁ, డరాతినూదనుఁ డజయ్యుఁ । డమరావళికిన్. 187

క. నీయందు భక్తుఁడైకడు, శ్రేయంబులఁ జెందువాఁడు ♦ శ్రీరమణీశా!
గేయగుణాఢ్యుఁడు పొడమఁగఁ, జేయుము కృపఁజేసి సంత♦సింతుననంగన్.

—* శంఖచూడుని జననము *—

గీ. హరి 'తథాస్తు'ని వరమిచ్చి ♦ యరిగె నతని
సతికిఁ జూ లేర్పడియె శుభ ♦ సమయమందు
గొమరుఁడు జనించె గోలోక ♦ గోపుఁడౌ సు
దాముఁ డారాధికాశాప♦దానవిధిని. 189

గీ. అల్ల శిశువున కొనరించి ♦ రపుడు జాత
కర్మమును నామకరణంబు ♦ గరిమదనర
శంఖచూడుఁ డనుచు మేల్ ప్ర♦శస్తిదనరె
నాహ్వయం బెల్లజగముల♦యందు నిండి. 190

క. ఆ చిఱుతయు దినదినమున, కేమచు వర్ధిల్లి కళల ♦ నేపువడసి యెం
తో చనవున జైగీష, వ్యాచార్యునియొద్దఁ బడసె ♦ నభిమత మనువున్. 191

గీ. అంతఁ దలిదండ్రుల యనుజ్ఞ♦నంది ప్రమ్మ
రం బనెడు తీర్థతలమొంది ♦ సంబరమున
పెక్కువర్షంబులు తపంబు ♦ నొక్కతీరు
సల్పె దృఢమై యెసంగు సం♦కల్పమునను. 192

వ. అంత నొంతకాలంబునకు.

ఆ. తమ్మిచూలి దటిసి♦సమ్మదమ్మున శంఖ,చూడుఁజూచి యనియె♦శూర! వరముఁ
గోరుమిత్తుననుడుఁ ♦ గుతుకంబున నతండు, మ్రొక్కిప్రస్తుతించి ♦ చక్కనియె.

చ. అనిమిషదానవాహిమను♦జాధిపు లందఱి నోడఁబుచ్చఁ జా
లిన బలవిక్రమంబులు ద♦లిర్పఁగఁజేయుము సర్వశక్తినూ
దనునిగ ముజ్జగంబులను ♦ దక్కొని నేలఁగఁజాలువానిఁ గా
నను బొనరింపుమీ తగ న♦నంతకృపాజలధీ! విధీ! యనన్. 194

వ. అనిన నతండు.

—* శంఖచూడునకు బ్రహ్మ వరంబు లిచ్చుట *—

క. కోరిన కోరికలన్నియు, భూరిగ ఫలియించు నీకు ♦ భోగములను వి
స్తారముగ నొందుదువు బల్, గీరితినిన్ జెందఁగల వొ♦గిఁ దనుజసుతా!

వ. మతియు నొక్కవిశేషంబుఁ జెప్పెద నాలకించి యట్లు సల్పుము.

క. బదరీవనమున నొకతుక, సుదతీమణి కన్నె తులసి ♦ సుందరి తప సా
ప్పుదలిర్పఁజేయుచున్నది, ముదమున నీవిప్పు డందుఁ♦బోయి కను మీఁకన్.

గీ. ఆపడుచు విన్మి ధర్మధ్వ♦జాఖ్య నమరి,నట్టి నృపుతనుజారత్న ♦ మన్నుమిన్న
నిన్నుఁ జూచి వరించును ♦ సన్నుతాంగి, నీకుఁ దగిన మిటారియా♦నేర్పులాడి.

వ. కావున.

చ. చనుమిఁక సత్వరంబటకుఁ ♦ జందనగంధినిఁ జెంది పెండ్లిఁజే
కొనుము నితాంతభోగములఁ ♦ గోమలితో సుఖియింపు మింపుమైఁ
జెనుపుము ధర్మమున్ దిశలఁ ♦ బెంపొనరింపుము కీర్తిచంద్రికన్
దనుజులకెల్ల సంతసము ♦ దారొక్కనఁజేయు మజేయవిక్రమా!

క. రత్నము సుమి యక్కాంతా, రత్నము నీవైనఁ బురుష♦రత్నంబవు దా
రత్నమునున్ జేకొనుమిఁక, రత్నము రత్నంబు సరస ♦ రాజిలునన రే. 199

గీ. అనినొడివి చనియెను ధాత ♦ యపుడుశంఖ
చూడుఁ డరుసమ్మి దనర న♦చ్చొప్ప రయము
మీఱ బదరీవనంబును ♦ జేరికాంచె
నొక్కచోఁ దపసొనరించు ♦ నక్కలికిని. 200

....* శంఖచూడుఁడు బ్రహ్మశాసనంబునఁ దులసిన్ జేరుట *....

గీ. బమ్మ చెప్పిన నుడికన్నఁ ♦ బలుతెఱఁగుల
నందముల విందుమీఱిన ♦ సుందరాంగిఁ
గాంచి యువ్విళ్ళూరి య♦గ్గలిక మించి
తారసించినవాని న♦త్తన్వి గాంచి. 201

క. పరికించిన మది గరఁగగ, విరిశరముల మరుఁడు విసరి ♦ వేయఁగఁదనలో
మురిసి తలవంచి మ్రొక్కిడి, సరసిజముఖి చేసె నతిథి♦సత్కారములన్. 202

వ. దానవేంద్రుండును దులసీసమర్పితకుశాసనంబునఁ గూరుచుండి మందహాసం
బుతో నాసుందరిఁ గనుఁగొని యిట్లనియె. 203

ఉ. ఎవ్వతె వీవు? కల్కి! కుల ♦ మెయ్యది? నీయభిధాన మెద్ది? నీ
వివ్వనమందు నొంటితప ♦ సిట్లొనరించెద వేమిగోరి! లే

జవ్వనమందు నన్నిటను ♦ జక్కఁగఁ జాలినవానిఁ జెంది యు
ప్పవ్వలవింటిదంటబుణ♦ముస్ సరిపెట్టుట యొప్పదే చెలీ! 204

చ. కనులమెఱుంగు నెమ్మొగము♦కాంతి రదంబులనిగ్గుజగ్గులున్
చనుఁగవపొంకపుందళుకు ♦ సన్ననినెన్నడుమందపుంబసం
దనువగు మేల్‌విఱుందు బిరు♦దొ నవకంబు టొయూర మూర! నేఁ
గనుఁగొనలేదు నిఁ జెనయు ♦ కాంతను నెయ్యెడఁగూడ మానినీ! 205

చ. వలచితి నిన్నుఁ జేడియరొ! ♦ వాస్తవమీయది నన్నుఁ జెందు మ
గ్గలముగఁ గామకేళుల సు♦ఖం బొదవఁ దనియింతు నెమ్మి నీ
తలఁపున కన్యథాత్వమును ♦ దల్ప నొకప్పుడునేనిఁ బ్రేముడిన్
గలయఁగ నీగుఁదెమ్ము పిక♦గానము లొప్పెడు నీవనంబునన్. 206

వ. అనవుడు నమ్మదిరాక్షియును

—* శంఖచూడునితోఁ దులసి సంభాషించుట *—

క. తియ్యని నెయ్యంబుల నిటు, వియ్యముఁ బొసఁగింపఁ దలఁచు ♦ పీరపురుషుఁడా
నయ్యెడ నేత్రాంతంబుల,నొయ్యనఁ గనుఁగొనుచు నంత♦నువిద యిటులనెన్.

గీ. ఏను ధర్మధ్వజుఁడను మ♦హీశుసుతను,తులసియనుదాన శుభమెద♦దలఁచియిట్లు
తపనుఁ జేయుచు నిందుంటిఁ♦దఱులు మీవు,ఒంటిపాటునస్త్రీలఁదా♦పొందఁజనదు

మ. పొలఁతుల్ మాయలమారు లెంతయును న♦ప్పూఁబోఁడు లున్నట్టిచో
నెలమిన్ జేరఁగరాదు బ్రహ్మసయినన్ ♦ హేలావిశేషంబులన్
గలఁతన్‌బుచ్చి యలంతు గిత్తవలె లోఁ♦గన్ జేతు రవ్వారి యం
తలఁపుల్ గ్రూరము లుల్లమున్వినము ని♦ర్దాక్షిణ్య లీనాతుకల్. 209

క. అన నాతం డెలనగవున, వనజేక్షణ కనియె వినుము ♦ భామిని! యెందై
నను ధీరుఁడైనవానికిఁ, జనుఁ బొలఁతుల గోష్ఠి నుండఁ ♦ జనుమానమునన్.

క. స్త్రీలయెడన్ బురుషులయెడ, మేలిమికలవార లువిద ♦ మిన్నా! కల రా
శీలం జెఱుఁగుట కర్జము, లోలాత్మ్మ లెఱుంగలేరు ♦ లోటుఁదనమునన్. 211

క. నిను వెదకుచు వచ్చితి నీ, వనమునఁ గనుగొంటి నేత్ర♦పర్వముగ నిటన్
ననుఁబంచె నీకడకు విధి, నిను గాంధర్వమునఁ బడసి ♦ నెగడుమని సతీ! 212

శ. ననునరయు శంఖచూడుం, డను దానవరాజపుత్రు ♦ నధికతరతపో
ధనునిగ సీమది నెంతయుఁ, జనునె విధిన్ దప్పసేయ ♦ సఖ! యిఁక మనకున్.

గీ. అనిన నామోదమున వాని ♦ యాననంబుఁ
గాంచి మది సంతసించి యి♦క్కరణి ననియె
ధీరుఁడ వటంచుఁ దెలిసితి ♦ నారులందు
ధీరతను గొల్వఁడినవాఁడు ♦ దేఁబెకాఁడె. 214

క. ఎవ్వఁడు స్త్రీవంచితుఁడగు, నవ్వాఁడు మృతుండు వాఁ డ♦నర్హుఁడు సభయం
దవ్వాని హవ్యకవ్యము, లవ్వేల్పులు పితలు సెంద ♦ రారయుమెందున్. 215

అ. స్త్రీపరాజితుండు ♦ సిద్ధమౌశౌచి పం,చత్వ మొందువఱకు ♦ సందియంబు
లేదు దీనికన్న ♦ లేదు మిన్నైన యా,శౌచ మెందునేని ♦ సచ్చరిత! 216

గీ. భావఁ డా శౌచమును బాయుఁ ♦ బదిదినముల
కల్ల తీర్థకులుఁడు ద్వాద♦శాహములకుఁ
బదియునైదు దినములకు ♦ వైశ్యుఁ డొక్క-
నెలకు శూద్రుఁడు శుద్ధిఁగొ♦నెదరు పుడమి. 217

వ. కావున.

క. నిన్నుఁ బరీక్ష యొనర్చితి, నన్నిటఁ దగినట్టివాఁడ♦వైతి వితులఁగా
పున్న నెటు దెలియనయ్యెడుఁ, గన్నియలకుఁ బురుషు తెఱఁగుఁ♦గనఁటొప్పిదమా.

వ. అనుచున్నంతలో నబ్జసంభవుండు దారసించి శంఖధ్వజున్ గాంచి యిట్లనియె.

చ. తడ వొనరింపఁబోకు మిఁకఁ ♦ దన్వినిఁ జెంది మనోజభోగముల్
పడయుముఁ వేగ నేగతను ♦ భామలు దక్కిన నాలసింతురే
బెడఁగగు సోయగంబు గల ♦ బి త్తరి యీపడు చీవు నట్టులే
బెడఁగగు సోయగం బమరు ♦ వేడుకకాఁడఁ వీకేల కొంకుటల్. 220

గీ. తగిన యన్నంబుసరసకుఁ ♦ దగినకూర, నేకుఱుట దుర్లభంబగు ♦ క్షితితలమునఁ
దగినజోడీరలిర్వురిం♦పుగదగెన్ "శు,భస్యశీఘ్రం"మ్మనుడునచ్చుఁ♦బాసియిఁకను.

వ. తులసిన్ జూచి యిట్లనియె.

గీ. తులసి! గోలోకమున నుండు ♦ లలితమూర్తి
యలసుదాముఁ డితఁడు నీవు♦నల్ల రాధి

గోరుశావ వశమ్మున ♦ నుర్వీఁబుట్టి
నారు దంపతులొదురు ♦ మీరలిందు. 222

ఉ. వీఁడు మహాతపస్వి బల♦వీర్యములం దసమానుఁ డెంతయున్
జూడఁగ నొప్పునందముల ♦ సొంపుల కాస్పదమైనవాఁడు నీ
కీడును జోడునై తనరి ♦ యింపుదలిర్చెడువాఁడు వీనిచా
కూడికనొంది భోగములఁ ♦ గొందువు సందియ మొంద వగ్గలీ! 223

క. రమణివి నీవన్నింటను, రమణుఁడితం డెల్ల యెడల ♦ రాజిలు మీయో
గము రమణీయము వీనిన్, గమనీయతరాంగి! చెందు ♦ గాంధర్వమునన్. 224

గీ. కలుములపడంతి వెన్నుకేల్ ♦ గాంచినట్లు
పలుకులవెలంది నాదుచేఁ ♦ బడసినట్లు
చాయ యర్కునిఁ జెందిన ♦ చాయ శంఖ
చూడు నీవొంది సుఖములఁ ♦ జూఱగొనెదు. 225

—* తులసీ శంఖచూడులు గాంధర్వవిధితోఁ గలియుట *—

క. అంత నిటుచెప్పి పద్మజుఁ, డంతర్ధానిఁ జెందె వార♦లన్యోన్యము వే
డ్కొంతయుఁ దలిర్ప నవ్వని, కాంతరమునఁ గామసుఖము♦లందిరి పెలుచన్.

క. అన్యోన్యాలింగనముల, ననోన్యా ఘ్రాణములను ♦ నతిలాలసతో
ననోన్యచుంబనంబుల, ననోన్యక్రీడనముల హాయిఁగొని♦రొగిన్. 227

చ. కొలకులఁ గేళికావనులఁ ♦ గ్రొన్నెలమావులకోనలందు మ
ల్లెలపొదలందు మేల్మిలవ♦లీగృహభూముల గాంగసైకతం
బుల గిరికాననంబులఁ బ♦మోదరసప్రసరాంచికాత్ములై
యలరుచు నిష్టభోగముల ♦ హాళిఁ బెనంగిరి యంగజోద్ధతిన్. 228

ఆ. అంతఁ గొన్ని నాళ్ళ ♦ కాత్మపురంబున, క్షితితోడ దాన♦వేశ్వరుండు
చేరి తల్లిదండ్రు ♦ లూరటఁగొన తన, రాజ్యమేలె ననుర♦రాజి గొలువ.

—* శంఖచూడుఁడు రాజ్యంబు సేయుట *—

క. కులగురుఁడగు భార్గవునిన్, బిలిపించి యమాత్యపదవిఁ ♦ బ్రియముగ నిడి యి
మ్మొలఁదదనుమతినిఁబ్రజలకు, నలవుచునుండెనుబ్రియంబు♦జక్కఁగనపుడున్.

వ. ఒక్కనాడు దైత్యప్రేరితుండై శుక్రునివలన జీవదానవవైరంబును వేల్పులు తమవారలకుఁ జేసిన యనుచితంబు లాలించి కినుకతో జీవతల నిగ్రహింపఁ దలఁచి వరూధినితోఁ జని నాకంబు ముట్టడించుడు.

గీ. ఇంద్రుఁడు సుపర్వబలముల॥ నెల్లననికిఁ దోడుగొనిపోయి యాశంఖ॥చూడుతోడ
బవరమొనరింపఁగా సుర॥వరులు దైత్యవిభునిచే నొచ్చి చచ్చియు॥ వీఁగిరంత,

చ. కనుఁగొని యమ్మహేంద్రుఁడు ని॥కామభుజాబల మేర్పడన్ రయం
బునఁ గులిశంబునన్ దనుజు॥ మోఁదుడు వాఁడఱిసేయ కెంతయున్
గనలి నిశాతభూరివిశి॥ఖమ్ముల నిందుని గాత్రభేదనం
బును నొనరించి యార్చె సుర॥వుంగవు లాతురులై చలింపఁగన్. 308

—* శంఖచూడ మహేంద్రుల యుద్ధము *—

వ. అంత శంఖచూడేంద్రు లిరువురును,

క. కరియుఁ గరియును హరియును,హరియును గిరియును గిరియును॥నటు లుద్ధతులై
దఱుఁగని యుద్ధమొనర్చిరి, సుర లసురులు విస్మయమునఁ॥జూచుచునిలువన్.

ఉ. అంత నిశాచరేంద్రుని భు॥జాబల మెంతయు నంతకంతకున్
వింతగఁ బెర్గుచుండుటను ॥ వృత్రవిభేది యెఱింగి యంతలోఁ
బంతముమీఱి వీఁడు పరి॥పంథివశం బొనరించి సేనలోఁ
జింతిలుచున్ హిరణ్యగిరి ॥ శృంగము చేరువ కేగె నార్తతన్. 231

క. సురపతి యరుగుటఁ గని మే॥ల్బిరు దొప్పఁగ నసురభర్త ॥ పేర్మి సుధర్మన్
దటిసి పదునాల్గు జగముల, దొరగా నభిషేకమొందెఁ ॥ దుష్టియొసంగన్.

గీ. లోకములఁ బాలనము సేయ ॥ వీఁక మీఱు
దనుజపర్యాల నందందుఁ ॥ దగిన తెఱఁగు
నిలిపె నధికారము లొసంగి ॥ నేర్పు మీఱఁ
దనదు శాసన మెంతేనిఁ ॥ దనరు నట్లు. 237

గీ. బలపరాక్రమముల యోగ॥బలమునను మ
హోత్కృఁ డాతఁడు భువనంబు ॥ లందు నేమి
కొఱత లేకుండ నల్లెలఁ ॥ గూర్మి మీఱఁ
బదియు నాలుగు జగములఁ ॥ బ్రౌఢశక్తి. 238

క. పాడియుఁ బంటయు మొండ్రి, యీడెనయని కలిమిపోవు ♦ లింటింటను న
ట్లాడఁగ నే సెబ్బర వె, న్నాడఁగ లేకుండె దనుజ ♦ నాథుని యజ్ఞన్.

క. ఎల్ల జనంబులకును దా, దల్లివలెం దండ్రివలెను ♦ దనరి మనుపుచున్
బెల్లెలఁగుచు నొకవేల్పుల, యుల్లములకు దూయమించుచుండెఁగడిమిమై.

ఉ. వేఁ బు లంతి వఁచురుచు ♦ వేగ విభిన్నగొని వెన్నుఁడున్నయ
ట్లా కేఁజేరి రక్కసుఁడు ♦ భండనమందు జయించి తమ్ములన్
బాలికి శీలకున్ వెలిగఁ బుచ్చుట యంతియుఁ జెప్పి శతృ ను
న్మూలముసున్ బొనర్చుటకు ♦ భోషన వేఁడికొనంగ శ్రీకుఁడున్. 241

గీ. మా మహర్వంబరసి దివ్య ♦ మండలికఁ నెఁపిను డిక సుపర్వులాలఁడును మదీయ
భ్రష్టవర్యుండు గోరాక ♦ సి బాధ, పొందకునఁ సియుసుర్గ్గు ♦ జనన మొందె.

మ. మతిఁ గొన్ నాఁడు భుజాబలంబునఁ దపో ♦ మాహాత్మ్యమునఁ గేసి యె
వ్వరికిఁ జిన్వను లోఁగఁ డు త్తుబల ♦ ప్రావీణ్యతేజోధురం
ధరుఁ డవ్వాని హరుండు శూలహతితోఁ ♦ దా ప్రదుంచు వేఁటే తెఱం
గరయఁ రాదన వేల్పు లంతనె మహేశాభ్యర్థనయూనేచ్ఛలై. 243

క. ముమ్మిగ హరుని డగ్గఱి, యుల్లసుచుఁ బాదములఁబడి మహాత్మా! యొక నం
జ నఁబండి శంఖచూడుఁడు, గడు నుద్ధతుఁ డిన్ని యిమ్మ ♦ గటకటఁబఱిచెన్.

క. ఏలుము మము నసురను నిర్మూలము చేయుము గడంగి ♦ ముగ్ధేందుధరా!
జాలముచేసిన బ్రతుకన్, జాలము దయసేయు మిఁకను ♦ సత్వరము మదిన్.

గీ. అనుడు వారల ప్రార్థన ♦ నాలకించి, యారివేరుఁ డెంది లోఁగాంకధరుఁడు
అసురఁ జంపెదనని పరి ♦ భాదితేయ, సగుల కిచ్చి చిత్రరథుఁడను ♦ వానిఁజూచి.

— * శివుఁడు శంఖచూడునితో కిరాతరూపమున యుద్ధము * —

చ. ధరపయి శంఖచూడుఁ డను ♦ దానవుఁడున్న పురంబుఁజొచ్చి యా
సురరిపుతోడ నా నుడిగ ♦ సూటిగ నిట్లను పోటుబంటవై
వెఱవక దివ్యవర్యులను ♦ వీఁగఁగఁజేసి తదీయమా సిరిన్
బురమునుఁ జూఱఁగొంటి విది ♦ పోలదు వారల కిమ్ము నాకమున్. 247

ఉ. నీదు నివాసమా నగరి ♦ నీవు మెలంగుము భూమినేలు మిం
పౌ దనుజేంద్ర! యిత్తెఱఁగు ♦ నారయ మట్లాడఁబాటుసేయవే

బూదియొనర్తు నిన్నుఁ గ్రతుభుక్కుల కిత్తు సమస్తసంపదల్
మీఁదట వచ్చు నాపదల ♦ మేలుగ నీమది నిర్ణయింపుమా! 248

క. అని నుడివి వాని చిత్తం,బును వేగ నెఱింగిరమ్మ్ని ♦ పొమ్మ్మన నతఁడున్
విని ఖంఖచూడు నగరున, కనువుగఁబని నిచ్చి పట్టు ♦ లనియెన్ సభలో.

చ. హరుఁ డిటుసెప్పి యంపె ఏను♦మా! యసురోత్తమ! దివ్యవర్యు లం
దఱిఁ గదసంబునన్ గెలిచి ♦ తద్ధనమాసవస్తువర్గముల్
బురమును రాజ్యమున్ బడసి ♦ పొంగుచునుంటివి చెల్లదింక స
త్వరముగ నారి సర్వమును ♦ వారలకిచ్చి మసంగఁ జూడుమా! 250

గీ. అల్లు సేయుఁ దక్కినఁ ♦ యసుర! నిన్ను
వేగఁ దెగటార్చి యవ్వారి ♦ విభవమెల్ల
వారి కిచ్చెద హెచ్చులు ♦ వలవ దుడుగు
మనియె నీయుల్ల మట్టులో ♦ యరసి చెప్పుమ. 251

క. అపల్కిన దనుజేంద్రుఁడు, వి లేపము మొగముసంము ♦ వెలయఁగ గంధ
ద్వీపి గతాంగనిఁ యుగయుగు నెమ్మనముస కొక్కింతచేవ♦మానక యిట్టుల్.

గీ. ఏను నా తనజోలి సుంత యే ♦ జాడనేని
దలఁపకున్నట్టి నాయెడ ♦ దాఁడిదలఁప
హరున కిది న్యాయమానొకో! ♦ యనుచితంబు
గాదొకో! నీవ యోజింపు ♦ కౌశలమున. 253

గీ. కాక యటు వెత్తి వచ్చిన ♦ గడఁగి వెగడు
వాఁడనే వీఁక నెఱుఁగరే ♦ వాసి యసదె
జయపరాజయములు కాల ♦ చక్రమొంది
యొడ్డుచుండును వాసిక్కి ♦ వెడఁదఁ కేల. 254

వ. ఇటికిను.

క. వీదో రీతిగ మాదా,యుములు దివిషదులు మేము ♦ ననోన్యంబున్
వాదొనరింతుము గలియుదు, మేదైనను లేదు పరుల♦కిటఁబని యొకఁడున్.

గీ. చెప్పు మిప్పోల్కి చని దూత! ♦ శివునితోడ
ననుడు నాతండు వేచని ♦ యభవుతోడ

నట్లుసెప్పిన "తినుకూడు ♦ నన్నకణము
దాఁకఁ బోకన్న" నుడివోలె ♦ దగుట నెఱిఁగి. 256

వ. వేగంబున ప్రమథ భూతగణంబులకెల్ల శంఖచూడునిపై దండయాత్ర నెఱిం గించి వయనంబుఁదెల్పిన వారందఱు సంతసంబున మిన్నుముట్టి యట్టహాసం బులు సేయుచు నతి త్వరితంబున వారువంబులనెక్కి సాయుధులై యాయోధ నంబునకై నడచిరి. 257

—* శివుఁడు శంఖచూడునిపై యుద్ధమునకు వెడలుట *—

సీ. భైరవుండునువీర♦భద్రుండు నమ్మహా, సేనుండు గంధగ ♦ జాననుండు
చండీశ్వరుండు బా♦ష్కలుఁడను మణిమంతుఁ, డానందియశనిమహాబలుండు
కంకాలకోకిల ♦ శంకుకర్ణులును సం, తానక పిప్పల ♦ భానుకులును
కపిల కుటీచర ♦ కాలజిహ్వాలు బలీ, భద్ర దుర్జయ కాక♦పాదసీలు. 258

గీ. లగ్నికాగ్నిముఖామోఘు ♦ లల్లపూర్ణ
భద్రవికృతవిశాఖ సం♦వర్తకులును
చంద్రతాపన లకులీశ♦సన్నిధులును
తాలకేతు కరాలాక్ష ♦ కాలకులును, 259

వ. మతియు దీర్ఘదంష్ట్రిదుర్గమకేశరాక్ష విరూపాక్ష వికృతాననకందుకకుండవిష్ణం భులును, మధుపింగలావేశన చతుర్వక్త్రికాష్టారూఢ లోకాంతక మహాకాల భృంగిరిటులును, ఉగ్రదశనోగ్రకోటరకాలజిహ్వాకులోచనవశీభద్రసుభద్రు లును నానాయుధధరులై యనేక దివ్యవాహనంబుల నారోహణంబుచేసి బయలు దేఱి రింకను. 259

గీ. శతభుజయు శంఖచక్రాసి ♦ చర్మచాప, బాణ శక్తి గదా శూల ♦ పరశుముసల
వజ్రిముద్గరఖట్వాంగ♦పట్టసాది,హస్తయూథదక్షికాళిక ♦ పరగుమొదవ.

గీ. రక్తమాల్యాంబరంబుల ♦ రక్తమీఱఁ
దాల్చి నవ్వుచుఁబాడుచుఁ ♦ దనదు భక్త
పటలిఁ బ్రోచుచు వికటజి♦హ్వాన్ బొదువుగఁ
జాచి త్రిప్పుచుఁ బులినెక్కి ♦ సాఁగె ననికి 261

క. హరితో హరిహయుతో సుర,వరులొగి వాహనములెక్కి ♦ బహులాయుధము
ల్వరుసఁగొని కదనకేళీ,పరులై నడిచిరి మహేశ ♦ బలము నిడి మదిన్. 262

ఉ. శంకరుఁ డవ్వు దివ్యకవచంబును మై ధరియించి నూతనే
ణాంకకిరీట మొంది వివిధాయుధముల్ గొని గోపతీంద్రమున్
బొంకమువిూఱ నెక్కి ముని ముఖ్యులు భోరుగ స్వస్తిగీతి న
ల్వంకల నిండిచేయఁ బలభంజనుపధింపఁ జనెన్ మహాగ్రతన్. 263

వ. ఇట్లువెడలి పుడమిన్ జేరియందు.

సీ. కపిలమని తపంబు గాంచినయచ్చోటు, పుష్పభద్రానదీ పుణ్యకూల
మపరాంబుధికిఁబూర్వమందునొప్పినయది, మలయగిరికిఁ బశ్చిమంపుఁజోటు.
గంధమాదనగిరి కటకదక్షిణసీమ, శ్రీశైలమున కుదీచీనభూమి
అక్షయవటముచేనమరి సిద్ధాశ్రమం, బనుపేరఁ బరఁగిన యట్టికోన. 264

తే. వామమునగోమతి కరంబు వాసిఁబరగ
నాశరాసతితోఁ గూడి యపరవార్ధి
జేరఁజను పుష్పభద్రకుఁ జేరువఁదన
బలములను డించి యందుండె భర్గుఁడవుడు. 265

వ. అంత శంఖచూడుండు ప్రణిధులవలన శివుని దండయాత్రాగమనంబును విని వేగంబున ననేకశతాక్షోహిణీబలంబుల నలవరించికొని యుద్ధంబునకు సన్నద్ధుండై రేయి శుద్ధాంతంబున నాత్మసతియగు తులసితో మహేశ్వరాహవ యాత్రకు దెలిపి తాఁ బోరునకై పయనంబుసేయుట నెఱింగించిన నాయించుఁ బోఁడి వలదనియు, స్వారాజ్యంబాది లేయుల కీయుమనియు నుద్బోధించిన విరవిర నవ్వి పొల్లయొడలికై పగతురు పై నెత్తివచ్చినప్పు డొడఁబాటొంది లోఁగుట శూరధర్మంబుగా దనియుఁ బ్రపంచం బస్థిరంబనియు సుయశంబు శాశ్వతం బనియుఁ జెప్పి యూరడించి సుముచితాలింగనసురతోపభోగంబుల నాపెక దనియఁ జేసి మఱునాఁ డుదయంబున మజ్జనాదికంబులఁదీర్చి తనయునకు రాజ్య పట్టం బొసంగి తల్లిని భక్తిమెయిఁగారవించు మని యప్పగించి కవచధారణం బొనర్చి ఖడ్గతూణీరశరచాపాదిసాధనంబుల నొంది కాంచనరథారూఢుండై మంగళధ్వానములతో వెడలి మహేశ్వరుండు విడిసినప్రదేశంబున కనతిదూరంబు సైన్యంబుల విడియించి తానొక్కరుండు మహేశ్వరదర్శనార్థమై సిద్ధాశ్రమంబుఁజేరి యం దక్షయవటచ్ఛాయయందు 265

—* శంఖచూడుడు శివుని దరిసించుట *—

సీ. యోగాసనమునఁ గూర్చుండియుండినవానిఁ,దవిలిముద్రాదక్షిఁదనరువాని
మందహాసాంబుర ♦ సుందరాస్యమువాని, బ్రహ్మతేజంబుచేఁ ♦ బరఁగువాని
శుద్ధస్ఫటికవర్ణ ♦ శోభితుండగువానిఁ, గేలఁ త్రిశూలంబు ♦ గ్రాలువాని
వ్యాఘ్రాలచర్మంబుఁ ♦ జక్కఁగట్టినవాని, భక్తుల మిత్తినిఁ ♦ బాపువాని

గీ. సర్వసంపత్కరుని శాంతు ♦ సత్యరూపు, విశ్వరూపుని నాద్యుని ♦ విశ్వనాథు
విశ్వసంహారకారుని ♦ విశ్వకరుని, శంకరుని జ్ఞానబీజుని ♦జక్కఁగాంచి. 266

ఉ. దవ్వులనుండి నమ్రుఁడయి ♦ తత్పదయుగ్మముఁజేరి మ్రొక్కఁగా
నవ్విధుభూషణుండు దను♦జాధిపుఁ గన్గొని దానవేంద్ర! నీ
వివ్విధులన్ సుఖంబెసఁగ ♦ నేలుచునుండుము నాకమీయుమీ
యవ్విబుధాళి కట్లయిన ♦ నందఱు సొందెద రిష్టసౌఖ్యముల్. 667

ఉ. నీవును ధేనులోకమున ♦ నొక్కని మున్ను మహాత్ముఁ గృష్ణునిన్
సేవయొనర్చు గోపుఁడవు ♦ సిద్ధము; రాధికశాప మొంది యి
ప్పీవిధి దానవుండవయి ♦ యెంతయు నొప్పితి వట్లు గాన నీ
భావమునందు నీరసను ♦ భాయుము డాయుము మేల్మి మచ్చిక. 266

గీ. అట్లుగాకున్న రణము సే♦యంగఁ గడఁగు
వేఱుతీరుఁ దలంపక ♦ వీరమూర్తి!
సర్వమును నారయఁగఁజాలు ♦ జాణ వీవు
నాయమగు తెరువును జెంది ♦ నడుచు టొప్పు. 269

—* శంఖచూడుడు శివునితో సంభాషించుట *—

వ. అనిన యసురేంద్రుండు తీవరంబుచెందక మొలకనవ్వులుక ఫాలవినోచనునితో
నిట్టులనియె. 270

ఉ. దేవర సన్నిధానమునఁ ♦ దెంపునఁ బల్కెదఁ గొన్నివల్కులన్
భావమునందు వానికయి ♦ పర్వఁగఁజేయకుఁ డల్కనాయెడన్
దేవత లేము జ్ఞాతులము ♦ ద్రెక్కొనుచుందుము పోరుచుందుమా
దైవవశంబునన్ సిరులఁ ♦ దాకొనుచుందుము మేము వారలో. 271

గీ. వారిక్తె తమరెత్తి రా♦వలయు నొక్కొ?
ఇదియె కడు నాయమొక్కొ? మా♦యదియె నాయ

మునకు దవ్వాయొ? నీవును ♦ బుండరీక
నయనుఁడును సల్పిన దురములో ♦ నాయములొయొ? 271

సీ. మధుకైటభులతోడి ♦ మాయతో దేవురించి వధించె నవ్వారి ♦ శ్రీవిభుండు
త్రిపురరాక్షసుల నెం♦తేని మోసముచేసి, యలయించి చంపితి♦వయ్య నీవు
అమృతంబు సురలనే♦యారగింపఁగఁజేసి, రాహు నోర్వకచంపె♦శ్రీహరి పగ
తారకముఖ్యులా ♦ దైత్యుల గొమరుచేఁ, దునుమాడఁజేసితి ♦ వనఘ! నీవు

గీ. మమ్మ జేజేల నొక్క స♦మానమగను
జూడకిటు పక్షపాతవు♦ జూపుఁజూడ
నగునె? సకలేశ్వరులకిది ♦ యర్హమౌనె?
దివ్యచిత్తంబునకుఁ జక్కఁ ♦ దెచ్చుఁడీశ! 273

ప. అటియు నేదెట్టులైనను.

ఉ. ధీరతఁ బాసి యోటువడి ♦ దీనతనొందఁ దలంప దేవ! దు
ర్వారము కర్మబంధమని ♦ పాఱిజ్ఞులు వల్కెద రద్ది నమ్మెదన్
దీరుపు మొగ్గరం బదియె ♦ దీర్చెద నోర్చెద మీబలంబులన్
సారెకు దివ్యవర్గములఁ ♦ జక్కడగించెదఁ గాంచెదన్ ప్రభన్. 274

క. అని యిట్లు విన్నపంబును, బొనరించి చని కట్టెదురుగ ♦ భూరిదనుజసే
నను మొగ్గరంబుఁ గూరిచి, ఘనముగు రణవాద్యరవముఁ ♦ గావించెఁదగన్.

క. అది వినిదివ్యులు పరిమథులు, గదనమునకుఁ గదలి వేడ్క♦గడలుకొనఁగసాం
ప్రదలిర్చి వ్యూహ మమరిచి, ముదమున సింహధ్వనులను♦బొనరించి రొగిన్.

గీ. ఇరుదెగలవార లంతనె♦హెచ్చుమీఱు, మచ్చరంబున బవరంబు♦విచ్చలవిడిఁ
గడఁగితాఁకిరియొండొరుల్ ♦ఖడ్గముసల, హలగదాశక్తిహస్తులై ♦యద్భుతముగ

సీ. ఏనుఁగురౌతుల♦ల్గ్గనురౌతులతోడ, రథికులట్టులు మహా♦రథులతోడ
గుఱ్ఱపురౌతులు♦గుఱ్ఱపురౌతుల, తోడ బంటులు బంట్ల♦తోడఁ బెనఁగు
చుండిరి మడియుచు♦నుండిరి తలలును, గరములుఁ బదములు♦స్కంధములును
గూలుచునుండెను గుట్టలయట్టులు, కరులును హరుల♦ను ♦ నురిఁగి వుడమిఁ

గీ. గూలుచుండెను నెత్తురుల్ ♦ గొప్పవాఁగు
లగుచుఁ బ్రవహించుచుండె నం♦దక్కజముగ

విటిగి యొరిగిన యరదములో ♦ విరివిగాఁ గ
నన్ బడుచునుండెఁ బడవల ♦ నాడెముగను. 278

వ. అంత మోధాగ్రగణ్యులగువారలలో సమరంబునకుఁ దలపడి యన్యోన్య మిట్లు దాఁకిరి. 279

—* ప్రమథదేవాసుర సంకులసమరము *—

సీ. వృషపర్వుతో గోత్ర♦భేదియు నవ్వి్రవ,చి త్తితో నుష్ణర♦శ్మియును దంభు
తో నచ్యుతుఁడు కాలు♦తోడ దండధరుండు, గోకర్ణుతో నగ్ని ♦ వీఁకమీఱు
కాలకేతునితోడఁ ♦ బౌలస్త్యుఁ డమ్మయు,తో విశ్వకర్మ సం♦తోసమొప్ప
నాభయంకరునితో ♦నలమి త్తి చంచలు,తో గాడ్పు ఘటపృష్ఠు♦తోడ బుధుఁడు

గీ. ఒరసి రక్తాక్షుతో శనై♦శ్చరుఁడు కావ్య
తో గురుఁడు రత్నసాలుని♦తో జయంతుఁ
డష్టవసువులు వర్చశ్చ♦యంబుతోడ
నా దురంధరుతో ధర్ముఁ♦డనిఁ బెనఁగిరి. 280

వ. మఱియు దీప్తిమంతునితో నాశ్వినేయులును, గణకాక్షునితోఁ గుజుండును, రాహువుతోఁ జంద్రుండును, ప్రభాకరునితో విశ్వదేవులును, బిపిటునితో మన్మథుండును గోకాముఖచూర్ణఖడ్గధూమ్రసింహవిశ్వప్రకాపవలాశులతో ద్వాదశార్కులును, వదునొక్కండు భయంకరులతోఁ బదునొక్కరుద్రులును, ఉగ్ర దండాదులతో మణిమంతుండును మూలరాక్షసబలంబులతోడ నందీశ్వరాదులును యుద్ధంబునకు డీకొని యొనర్చుచుండిరి. 281

క. హరుఁడు వటమూలమందుఁ గొ, మరుతోడఁ గాళితో స♦సురమును గనుచున్
హరువుగనుండె నసుర బం, గరుగద్దియ నెక్కి పోరుఁ ♦ గనుచుండె రహిన్.

ఆ. చాలరోజు లిట్లు ♦ శైవబలంబులు, వేల్పులెల్ల దనుజ ♦ వీరవరుల
తోడ నాఁబెనఁగి ♦ దోర్బలంబున వారి, తోడఁ బీడవడుచుఁ ♦ద్రుంగుడువడ.

చ. అరసి గుహుండు కాళికయు ♦ నాలముఁజెంది స్వపక్షకోటికిఁ
బిరుదుతనంబు చేకుఱఁగ ♦ బిట్టుగ దైత్యచమూసమూహముఁ
బొరిగొని జొన్నకోఁతవలెఁ ♦ బొల్పడఁగించుచునున్నఁ గాంచి తీ
వరమున శంఖచూడుఁ డని♦వార్యబలుం డటుఁ జేరి వారలన్. 284

క. పిడుగులఁ బోలిన శరములు, వడివడిఁ గురిపింప వేగ । భద్రాత్మజుఁ డ
ప్పుడు వాని నెడము సేయుచుఁ, గడువడి రథ్కానుని మోఁదెఘనతరశక్తిన్.

క. వారిరువురు శక్తులతో, ఘోరంబుగఁ బోరిపోరి । కుంఠితు లగుడుస్
మీఱి దనుజేంద్రుఁ డందుఁ గు, మారున్ మూర్ఛిలఁగఁజేసె।మహితశరహతిన్

వ. అంత కాళిక కుమారున్ దత్క్షణంబున నెత్తిగొని పరమేశ్వరుసన్నిధికిఁ గొని పోయినంతనె మహాసేనుండు గన్నులువిప్పి మరలఁ బ్రబుద్ధుఁడై బలంబుఁ జెంది యిందుశేఖరుసెల వొంది బవరంబుఁ జెందె నింతలోఁ గాళిక మిగిలి సకలాయుధంబులతో నసురబలంబుల నెల్ల నిర్మూలంబు గావించుచు శోణితంబుఁ ద్రాఁగుచు వీరనృత్తం బొనర్చుచు శంఖచూడునిపైఁ గవిసి గదాదండంబున బిట్టేసిన నతండు వ్రేటుఁబడియు నిల్వరించుకొని కటకటమ్ములఁ గాళింబొదవిన నాయమయు నభ్యాణంబుల నిజశరంబులఁ జూర్ణంబొనర్చి సకలాస్త్రంబుల దానవేంద్రుపైఁ బరఁగింప నవ్వాఁడట్టియస్త్రంబులతో నవ్వాని మరల్చినఁ గినుకతో నామె పాశుపతంబు యోజించుచున్నంత నభోవాణి యెలుఁగెత్తి వీఁడద్దానిచే సురుఁగఁడనియు మహేశ్వరునిచేఁ ద్రిశూలంబునఁ దెగునని యుఁ జెప్పిన భద్రకాళి యద్దిమాని యితరరక్కసులఁ జెండి భక్షించుచు శివున కత్తెఱఁ గెఱిఁగించె నంత నీర్వాణసంబోధితుండై మహేశ్వరుం డాయోధనంబుఁజేరుడు శంఖచూడుఁడు పరికించి చూచి

— * శివుఁడు శంఖచూడుని వధించుట * —

సీ. పెనుగదన్ శివునిపై । విసరి వేసిన నట్టి, గదచేతఁ బొడిచేసెఁ గాలహరుఁడు
ఖడ్గంబు శంకరుఁ।గదసి వేయు హరుఁడు, పరశువుచేఁ ద్రిద్రు।పలు పొనర్చె
శక్తినిఁద్రిప్పి యీ।శ్వరుపై విసర శూలి, భిండివాలమ్మునఁ।బిండిచేసె
ముసలమ్ము బిట్టేయఁ।బురహరుఁ డద్దానిఁ, జీల్చె ఖడ్గంబుచేఁ।జేవమీఱి. ౨౬౪

గీ. అంతఁదోచక విభ్రాంతుఁ । డగుచు ధనువు
లాఁగి వాఁడిశరమ్ముల । వేగ రుద్రు
తనువుఁ దూర్చిన వాని నెం।తయును సరకుఁ
గొనక కాలాంతకుఁడు గడుఁ । గినుకఁ గదిసి.

క. జాలమును మాని రిపుజన, మూలాసంహారకరణ।మహితతరం బా
భీలమును శూలమునుగొని, మేలుగ నద్దాన వేంద్రు । మీఁదన్ వేసెన్

గీ. దాన యసురుండు సమసెను ♦ బ్రాణ మెగసి
గోవ్యుడై వేగఁజెందెను ♦ గోభువనము
విరులవర్షంబు శివునిపైఁ ♦ గురిసె మొరసె
దివ్యదుందుభిరవము లెంతేని మీఱి. 290

—* విష్ణుమూర్తి శంఖచూడరూపంబునఁ దులసితోఁ గ్రీడించుట *—

వ. అంత హతశేషులగు రక్కసులు పలాయితులై పాతాళంబుఁజేరిరి, దేవతలు మహేశ్వరునిఁ బ్రస్తుతించి యవ్వారిదిరుగ రాజతాద్రికిఁ జేరి సెలవొంది స్వస్థానంబులకుఁజేరి సుఖించి రొక్క పుండరీకనయనుండు శంఖచూడ సతియగు తులసి మిగుల యందక లెయ్యగు నెఱింగి యాసుందరాంగి నొందఁగోరి యోగ బలమ్మున శంఖచూడ రూపంబుఁజెంది రథియై నగరుసొచ్చి పౌరులచేఁ గానుక లొంది యవరోధంబుఁజేరిన సతియగుతులసి సంతసంబున జీవితేశుండనితలంచి యుద్ధజయంబెట్లు పొసఁగెనన్న నతండు పెద్దకాలంబు యుద్ధంబొనర్చి జయం బిరువురకు సమకూరకున్నఁ జతురాస్యుండు సతిసి నాశంబుఁ బొకారికిచ్చున ట్లొడంబఱచి సంధిపొసగించెనని యు సంతమోద దానిట్లు వచ్చితననియును జెప్పిన నాయెప్పలకుప్ప మిన్నంది సంతసంబునఁ గౌఁగిలించుఁడుఁ గేశవు డభీష్టసుఖంబులొందె నంతఁ గొంతకాలం బప్పగిది నప్పాటలాధరి హరితో భోగంబులొందుచుఁ గొన్ని నాళ్ళకు దేటమాటలఁ జూపుల సురతక్రీడాకౌశ లంబుల భేదంబుల వార లారసి లాఁతిపూరుషుండని యెఱింగి యోరీ! నీవెవ్వఁ డవు నిజము సెప్పుము తక్కినశపింతునన్న వైకుంఠుండు నిజరూపంబుఁ జూప నప్పడఁతి యేవగించి వగచి యసూర్యంపశ్యయగు తన్నిట్లు మోసగించి చేటి నగరుడకేతనుఁ గాంచి యిట్లనియె. 291

—* తులసి విషుని సెపించుట *—

గీ. పాపమును బున్నెమును లేదె ♦ బండ! నాదు
శీలమంతయు నట్టేటఁ ♦ జెంద నిట్లు
దుండగం బొనరించితే ♦ దోసకారి!
యిండి శిలవయి యిండుము ♦ గండడంగ. 292

వ. అని శాపం బొసంగి విభుండు పొలియు నెఱింగి యక్కుఱంగలోచన పెద్ద యెలుంగున రోదనంబుసేయుఁగఁ దారించి నీరజాక్షుం డిట్లనియె. 293

గీ. చెలువ! గోలోకమున నన్నుఁ గొలుచుచున్న
సతివి; నాయంశజాతుఁడౌ శంఖచూడు
పడఁతివై తి విప్పురుసునఁ బరఁగఁ దిరుగఁ
జేరు గోలోకమున కిప్డు చింతఁబాసి. 294

—* తులసీ శంఖచూడులు విష్ణులోకంబుఁ జెందుట *—

వ. అందు రాధతోపాటు నన్ గూడియుండు వీఁక సీతనువున గండకియను నది యుత్పన్నయగు నద్దాన నేనును సీశాపప్రకారంబు సాలగ్రామశిలలగుదును, నవ్వాని వజ్రకీటంబులు దొలిచి చక్రంబుల నిర్మించు మఱియు నీవు వేఱొండు రూపంబునఁ దులసీపృథ్వింబవై పొడమి దళముల విరుల నాకామోదంబుఁ గూర్పు. నీపతియగు శంఖచూడుని యస్థిశకలంబులన్నియు శంఖంబులై యుద్భవిల్లు నట్టి శంఖోదకంబుతో నన్నభిషేకించుట కరంబుమోదంబిడు, తులసీసాలగ్రామశంఖంబు లొక్కెడ సంతరించి పూజించువార లైహికాముష్మికఫలంబులొందుదు రని యంతర్హితుండైనఁ దులసియు నట్లే దేహంబుఁ బరిత్యజించి గోలోకంబుఁ జేరె. ఇఁక నాయుమతనువున గండకీయనునదియును దులసీపృథ్వింబును జనించిమించె. విష్ణుండును గండకీనదియందు సాలగ్రామశిలారూపంబులొందె. శంఖచూడుని యస్థులెల్ల మున్నీట శంఖంబులై యెసఁగినట్లు శంఖచూడ వధోపాఖ్యానంబు సర్వంబెఱిఁగించితి నిద్దిక్ష్మాతలపతుల్ భాగ్యకులకు భోగమోక్షంబులొసఁగు నీక బాణాసురగాణాపత్యకథనం బెఱిఁగింతు వినుండని సూతుండిట్లనియె.

—* బాణాసుర చరిత్రము *—

....* ఉషా పరిణయము *....

క. ఘనుఁడు బలిసుతుఁడు బాణుం, డనితరబలవిక్రముఁడు సహస్రభుజుఁడు మే
దిని శోణపురి వసింపుచు, ననిమిషులను గెలిచి యొడిసె నాత్రిదివంబున్.

క. అందుఁదనవారి దొరలుగఁ, బొందించి వసింపఁజేసి భూతలమునఁ దాఁ
బొందికనుండె వియచ్చరు, లందఱు నవ్వానిఁగొలుతు రతిజాగరులై. 297

చ. ఒకపరి యాతఁ డీశ్వరుని యొద్దకుఁజేరి వహ్నిపాణులగ్
రక్షుగ వాసుదేవము రాత్రిలఁ దాండవముక్ బొనర్చుచున్

సకలజగన్నియంతయగు ♦ శంకరుఁ డర్మిలిఁజెంది మోరి! కో
రిక నెఱిగింపు మిచ్చెద బి♦తీన వరంబు కరంబు ప్రీతిమై. 299

గీ. అనుడునవ్వాఁడు మురిసిమ♦హాత్మ!నన్నుఁ, బాలనముసేయనాకోట♦వాకిటనుభ
వజ్జనంబులతో నుండ♦వలయు నిదియె, వరమనిన శర్వుఁడట్టులే ♦ వత్తుననియె.

—* శివుఁడు బాణాసురునకు వరంబిచ్చి శోణపురికి వచ్చియుండుట *—

క. భోశాశంకరుఁ డిట్టుల, వైళం బవ్వేళయుండె ♦ వాసియలర సి
ద్ధాశులతోఁ దనయులతో, హాళిఁబ్రమథు లలరఁజేరె ♦ నాసురనగరిన్. 300

గీ. సురలు గంధర్వులు మును ల♦చ్చరలు నచటఁ
జేరి శంకరుఁ గొలుచుచుఁ ♦ జింతఁదక్కి
యుండి రిఁక జగముల నేలు♦చుండె బాణ
దైత్యుఁ డెదురొండులేక యు♦ద్రగుఁ డగుచు. 301

వ. అంతఁ గొన్ని నాళ్ళకు

ఉ. అప్పురిచెంగటన్ వెలయు♦నట్టి ధునీతటమందు నొక్కనాఁ
డప్పురవైరి యొప్పగ వి♦హారము చేయుచునుండె నత్తఱిన్
గుప్పె నుగంధవాతములు ♦ గోయిలలున్ మఱి గోరువంకలున్
గొప్పగ గానముల్ సలిపెఁ ♦ గుందము లింపుగఁబూసి భాసిలెన్. 302

గీ. మఱి యశోకద్రుమంబులు ♦ మాలతీ ల
తలును సంపఁగిమ్రాకు లెం♦తయును వితియఁ
బూసిఁ జెన్నొందెఁ గలువలుఁ ♦ బుండరీక
ములును బలుతీరులొప్ప వి♦స్ఫుటతమిఁ దెఱ. 303

గీ. అట్టితఱి దయితాసంగ♦మభిలషించి, హరుఁడు నందినిఁగని రౌద్య♦ధరముఁజేరి
మండనముఁజెంది రమ్మను♦మాగిరీంద్ర, జాతనిచ్చోటికనఁజక్క♦ఁజని యతండు

క. వేగఁజని చేవదేవికి, వేగమె కైసేసి శివుఁడు ♦ విచ్చేయునెనన్
జాగొనరింప వలవదన, నాగిరిజయుఁ జొళ్ళియంబు♦నమరుచుచు వడిన్. 305

క. నీవేగుము వచ్చెదనిఁక, దేవాధీశానునన్ని♦ధికి నంది! యటం
చా విశ్వజనని పల్కిన, నావాఁడటు శివునిదండ ♦ కరిగి వచించెన్. 307

వ. అంతఁ బువ్వింటివానియలజడి కోర్వక మట్టుమీఱిన దమకంబున నగ్గట్టువిలు దొర నందినిఁ జూచి.

గీ. ఓరి! బసవన్న! యిట్లేల ♦ యురక వచ్చి
నాఁడ వచటికిఁ జనియెఁ బూఁ♦బోడి సిటకుఁ
దోడితెమ్మి మరలఁ బొమ్మి ♦ తొందరింపు
మన నతఁడుచేరెఁ దిరుగ రా♦ప్యాద్రిభూమి. 808

ఉ. అత్తఱి నత్తెఱంగరసి ♦ యచ్చరలున్ మఱి యందమొప్పు లే
చిత్తరు లింకఁ గొంద ఱిదె♦వేళ మహేశ్వరుఁ జెంద నిందు నే
మత్తగజేంద్రయాన శివు ♦ మున్ననలొంది విహారమొందు నా
పుత్తడిబొమ్మ యందఱకుఁ ♦ బూజ్యయగున్ త్రిజగంబులందునున్. 809

చ. అని యిటు నెల్లరాడ వృష♦భాండుని పుత్రిక చిత్రరేఖ యన్
వనరుహనేత్ర యిట్లనియెఁ ♦ బద్మదిశాకుఁడు మున్ను మోహినీ
తనువున శంభుమూర్తి కెటు ♦ దర్పకరాగము నివ్వటిల్లఁజే
సెనొ యటు లేను గౌరిసయి ♦ చిత్తము నుత్తలమొందఁజేసెదన్. 810

గీ. అనుడు వేగఘృతాచిదా♦ననురేఁగాళి, రూపమున నల్లి చాండికి♦రూప మొందె
నల్ల విశ్వాచి సావిత్రి♦యయ్యె రంభ, మేన గాయత్రియయ్యె స♦మేళమొప్ప.

— * ఉష పార్వతీరూపంబు నొందుట * —

క. జయ పుంజకస్థలియు వి,జయ సహజని యయ్యె భాణ♦జయునకు నుషయున్
ప్రియ చిత్రలేఖ మదిఁగొని, రయమున నీహార్శైల♦రాట్సుత యయ్యెన్.

గీ. యోగవిద్యావిశారద ♦ యుమ గిరీంద్ర
జాతనువుఁ జెంది దివ్యల♦క్షణమనోజ్ఞ
మూర్తియైనఁ గనుంగొని ♦ ముదితలెల్ల
మురిసి రేఁతెయు లోన న♦బ్బురముఁ గానుచు 813

వ. అంత

క. వీరందఱు శివసేవలు, జేరి విలాసము లెసంగ ♦ సింగారము లై
వాఱఁగఁ దిఱుగఁగఁ దమిసే, కూరకపోయెను హరునకుఁ♦గొంచెంబేనిన్. 815

గీ. అంత జగదీశకాంత న♦గాధిరాజ
పుత్రి నై నేసిపచ్చి వి♦భున కెఱుంగి

అచటి పొలఁతుల యాకార ♦ మరసి మురిసి
యుషను గనుఁగొని పలెఁ మేఁలొప్ప నిట్లు. 816

—* పార్వతీదేవి ఉషారూపంబుఁజూచి మెచ్చి వరంబిచ్చుట *—

క. బాలలో! నారూపంబిటు, మేలుగ నొందితివి తమిని ♦ మీకొని యైనన్
నీలలితాకారమునకుఁ, జాలఁగ మెచ్చితిని వరముఁ ♦ జక్కఁగొనుమిఁకన్.

సీ. తరుణి! మాధవసిత♦ద్వాదశినాఁ డుప, వాసంబుఁ బొనరించి ♦ పవ్వళింపు
మారాతిరి నిశీథ♦మందు నీకలలోన, నీకోరినట్టుల ♦ నీకు విభుఁడు
శర్వాంశజాతుండు ♦ శంభుభక్తాగ్రణి, చక్కనివారిలోఁ ♦ జక్కనయ్య.
నీయిష్టమీఁడేర ♦ నిన్ను భోగంబులఁ, దనుపు నీకు మగఁడఁ♦తండెకాఁగ

గీ. లఁడని వరంబొసంగి యా♦లలిత యందు
శివునితో భోగసౌఖ్యముల్ ♦ చెందియలరె
వేమధారిణు లందఱు ♦ విశ్వవిభుని
మనమునకు మెచ్చి ♦ యిండ్లకుఁ జనిరి వేగ. 818

వ. ఉషయును సంతసంబున శివావచస్ప్రకారం బొనర్చిరూని సమయంబు నిరీక్షించు చుండెనంత బాణాసురుం డెందును దన్నును గెలుచునట్టివానిని బ్రతియోధునొకనిఁ గానక.

గీ. తన్నుఁగాయఁగ గోపుర♦తలముఁజేరి, యున్న నిఖలేశ్వరునిఁగని ♦ యోడకిల్లు
మకుటతనమున నడ్డి కా♦బకహిమాంశు,నకుట! యొకవిన్నపంబిది♦మదినిఁజేర్పు

ఉ. చేతులు పెక్కొసంగితివి ♦ చేవయు లావును వాసిమీఱు నీ
చేతులకుఁ బరాబరిగఁ ♦ జెన్నలరించితి వయ్య! యెందు నీ
చేతులతీటఁ దీర్పఁగల ♦ చెల్వుఁడొరుఁడనిఁ గాంచకుంటి నీ
వే తొలగింపఁగావలయు ♦ నీదురదసి జగదేకశేఖరా! 820

....* బాణాసురుఁడు మదముచే శివుని యుద్ధంబునకుఁ బిలుచుట *....

గీ. తొడరి పెనఁకువ నాతోడఁ ♦ దునియఁ జేయు
విభుజంబుల నొకగుట్ట ♦ యెత్తుగా మ
హేశ! యట్టుల మదినిచ్చి ♦ యింతనుడుఁ
గడుఁగినుకఁ జెంది యిటులనెఁ ♦ గాలహరుఁడు. 821

ఉ. ఓరి దురాత్మ! యోతులువ! ♦ యోరికృతఘ్న! వలాదపాంగనా!
నోరెటు వచ్చెరా యిటు నటన్ దురమాడఁగఁ బిల్వ నిన్ను నీ
కీరహియెల్ల నే నిడిన♦దేకద యైనను నీదుతోర్కి యీ
డేఱును మత్సమానుఁడు ల♦యింపఁగఁ జేయును నీదుబాహులన్. 323

గీ. అది యచిరకాలమున నై ♦ త్యాధమా! పొ
సంగు భవదీయ మాయుధ♦శాల నుండు
నమ్మయూరధ్వజం బెపు♦డవనిఁ గూలు
నపుడె చేకూరుఁ బెను విగ్ర♦హంబు నీకు. 324

వ అనిచెప్పిన ముదితుండై చని బాణుండు ప్రత్యహంబు మయూరధ్వజపతనంబు నిరీక్షించు చుండెనంత మహేశ్వరీవచనప్రకారంబు మధుమాస శుద్ధ ద్వాదశియందు.

గీ. ఉష యుపాసముచేసి మే♦లొప్పనాఁటి రేయిఁదామరసాక్షు నర్చించి యంతఁ
బవ్వళించిన నడురేయి♦బార్వతీవ,రమునఁ గృష్ణునుమఁడు దా♦రసిలి రహిని.

— ♦ ఉష యనిరుద్ధునితో స్వప్నమున భోగమొందుట ♦ —

గీ. మేలుకొలిపి దనుజరాజ♦బాలనొడిసి, దృఢపరిష్వంగమునఁ జేర్చి ♦ తీయవిల్తు
భోగములనెంతయేని స♦మ్మోదమొదవఁ, జేసి యంతనె ద్వారకఁ♦జేరె మరల.

వ. తెలవాతినయంత నబ్బాణాసురదుహితె మేల్కొని పాన్పున విభునిం గానక శుద్ధాంతంబంత వెదకి వేసారి తాఁ జెలువునితోఁ గలయుట కలయనుట కొడం బడక నిక్కంబకా నమ్మి యుమ్మలికమ్మునఁ బొగులుచు మజ్జనభోజన సుగంధానులేపన వేణీమండనాదికమ్ము లుజ్జగించి హృదయేశ్వరీవిలిత్తయై యలందుచుండఁ జిత్రరేఖ దారసించి కతంబడుగఁగా ననుంగుసఖయగుటెఱిగి యగ్గాణవలన తెన మనోరథంబీడేఱునని తలంచి యిట్లు వక్కాణించె. 326

ఉ. అక్కరొ! చెప్పుదాన వినుశుద్ధమరేతిరి నాదు సెజ్జలో
జొక్కపులేతజవ్వనపుచూపరి యొక్కఁడు సేరి యెక్కుడౌ
మక్కువ బిగ్గకౌగిటుల ♦ మానస మూరఁగఁజేసి ధీరతన్
జక్కరవిల్తు చెయ్దముల ♦ సంతసపెట్టి చనెన్ యథేచ్ఛమై.

ఆ. ఎవటివాఁడొ? జాతి ♦ యేదొ? యెట్టుల నిట
కేగుదెంచెనో? మ ♦ తీడనుండి

మరల యెందుఁజనెనో ! ' మానిని ! వాని నేఁ
బడయఁగలనో ? లేదో ! ' భాగ్యమెట్లో ? 328

చ. చెలియరో ! వాని నీవరసి ' చెచ్చెర నిచ్చటఁ జేర్పకున్న నీ
చెలి కీక నీళ్ళుమోయనగు ' సిద్ధము; మాంత్రికయోగసిద్ధికిన్
బలుతెఱఁగుల్ దనర్పఁగల ' ప్రౌఢికి నీకెవ రీడువత్తు రో
యలికులవేణి ! నాదు బ్రదు ' కంతయు నీవశ మెక్కు డేటికిన్. 329

ఆ. అనుచు నేలవాలి'నట్టి యబ్బాలేందు, నిటలఁ జూచి మిగుల ' నేర్పులాఁడి
యైన చిత్రరేఖ'యభయహస్తముఁజూపి,యనియెఁజెలిమికలిమి'యలరనిటులు.

— * చిత్రరేఖ చిత్రపటంబులను వ్రాసి చూపుట * —

చ. బెదరెదవేల ? నీప్రియుఁడు ' విశ్వమునం దెటనున్నఁ బట్టి తె
చ్చెద ముదమున్ బొనర్చెదను ' జిత్రపటంబుల వ్రాతుఁ జూడుమీ !
త్రిదశుల దైత్యపుత్రుల స'రీసృపమానవరాజసూనులన్
గుదురుగఁ జూచి తెల్పు మిఁక ' గోమలి ! నీమది నున్న రూపసిన్. 331

వ. అని యిట్లు చిత్తర్వులను వ్రాసి చూప నద్దనుజేంద్రకన్యక పటంబులనెల్లఁ
దిలకించి యందుఁ గృష్ణపౌత్రుండగు ననిరుద్ధుపటంబుఁజూచి బెదరి సిగ్గుఁజెంది
మరల జెప్పవేయక చూచి మురిసి తలవంచి జారుపావాటపుప్పసంబు ప్రై
జలువపయ్యెదముసుంగును జక్కఁజేసికొని చక్కని నక్కొమ్మ కిట్లనియెఁ 332

చ. సకి ! యితఁడే యితం డిఁకను ' జక్కఁగ నద్దమరేయి నాదు సె
జ్జకుఁ జనుదెంచి మానధన ' చౌర్యముఁజేసిన తెక్క లీఁదు ని
ల్వకచనె నెందో వేగఁ జెయిఁ ' బట్టుదునో యను శంకఁజేసి తా
పకమవానీయమంత్రగతిఁ ' బట్టుకరమ్మిఁక నాదుచెంతకున్. 333

వ. మఱియు వీని రూపంబు నారసిన నుత్తరాజపుత్రుండనియెఱుకసేయు. నాఁడు
భవాని యొసంగిన వరంబందునను నిశీథలబ్ధపూరుషుండే విభుండగునని చెప్పుట
చేత నుత్తమకులునిగాక యన్యుని సమ్మోహ్యచరిత్ర యెట్లు వశ్యాఁగించు
మఱియు నీసంఘటనంబుగూడఁ దత్ప్రసాదంబుగఁ దలంపఁ నైనను వీని కుల
గోత్ర నామముల నెఱుక సేయుమన్న నచ్చెలువమిన్న యలరియిట్లనియె.

ఉ. ద్వారక గాపురంబు యదు ' ధన్యుఁడు కృష్ణునిపౌత్రుఁ డన్నిటఁ
బేరునుఁ బెంపుఁ జేకొనిన ' వీరుఁడు శంబరవైరిపుత్రుఁడున్

శూరుఁడు ధీరుఁడున్ మిగుల ♦ సుందరుఁడో యనిరుద్ధుఁ డీతనిన్
గూరిచె గౌరి నీదువయిఁ ♦ గూరిమిఁ బైడికి వజ్రమట్టులన్. 335

క. అనినఁ గడుముదిసి తాఁ జిన, తనమాదిగ విష్ణుభక్తి ♦ తత్పర యగుటన్
వనజాతుని మనుమని దా,రను జేసెను గాళి యనుచు ♦ రంజిలి వేగన్. 336

చ. చనుమిఁక వేగిరంబటకుఁ ♦ జాతురి మాంత్రిక యోగశక్తియున్
బెనఁగొని తేజుమీఱు యదు♦వీరునిఁ దెమ్మిటకుం బ్రియమ్మునన్
పెనుపటి మిత్తి వాతఁబడు ♦ నెచ్చెలినిన్ బ్రదికించికొమ్మ్ నా
థుని నిటదెచ్చు నంతకిటు ♦ పోయజనేత! తపించుచుండెదన్. 337

....* చిత్రరేఖ మంత్రశక్తిచే ద్వారకకుఁబోయియనిరుద్ధునిఁ దెచ్చుట *....

గీ. అనుడు నిది యెంత పనియని ♦ యర్ధరాత్రి
వఱకు నచ్చోటనే యుండి ♦ పరమశివుని
రాణికి మహేశ్వరున కెదఁ ♦ బ్రణుతి సల్పి
పరమగురుమంత్రసిద్ధ యం♦బరము నెగసి.

క. కడువడి ద్వారకఁజని సిరి, నడరెను ననిరుద్ధు మేడ♦కరిగి యచట నొ
ప్పెడు నిజసతులన్ రతులన్, బడలిచి నిదురించియున్న ♦ ప్రద్యుమ్ననుతున్.

కీ. కాంచి గాంబరీమాయను ♦ గ్రమ్మఱఁ జేసి, కామనందనుతోఁ గూడఁ ♦ గనకతల్ప
మెత్తికొని రయమొప్ప వి♦యత్తలమును, జేరి వడి శోణనగరినిఁ♦ జేరి మీఱి.

గీ. మట్టుమీఱిన విరహాగ్ని ♦ మునుఁగుచున్న
బాణనందనశుద్ధాంత♦భాగమందు
ధరకు దిగి యటఁ బ్రాద్యుమ్ని ♦ తల్ప మునిచి
యుష కెఱిఁగించి తన వాస♦ముండె వేగ. 341

చ. ఉషయు సుగంధసారకును♦మోదకసేకములన్ బొనర్చి యా
విషమశరాత్మజున్ నిదుర♦వీడఁగఁజేసినఁ దెల్వినొంది యా
సుమనుతనుండు సల్గడలఁ ♦ జూచి నవోఢముగా నెఱింగి యా
విషమవిలోచనన్ గదిసి ♦ విస్మితుఁడై యిటువల్కె ధీరతన్. 342

చ. చెలువ! యెవర్తివీవు! మణి♦చిత్రిత మీ గృహమేలు లక్ష్మివై
యలరుచునుఁటి వియ్యెడకు ♦ నక్కజ మేనెటు రాఁగనేర్చితిన్!

గలనొకొ నిన్నుఁబోల్ కలువకంటిని చూచినయట్లు దోఁచు వే
తెలుపుము సర్వ మిత్తెఱఁగు ♦ తేటగ నీదు సుధామయోక్తులన్. 343

ఆ. అనుడు లోన మురిసి♦యలఁతినగపుతోడ,నుదిరనయన మురుకొ♦మారుఁజూచి
యనియె నెఱుకలేని ♦ యట్టియెడమ నెట్లు, చేరినారొ! మిగుల ♦ చిత్ర మిద్ది.

చ. "కలయెడ నిన్నుఁబోల్ గలువ♦కంటిని చూచితి"నంటి రట్టులే
యలఘుతరౌఢ! నీవనిన♦యట్లుగ నొప్పెడు చెల్వు నొక్కనిన్
గలఁ గనినట్లు నాకుఁ బొడఁ ♦ గట్టుచునుండె విచిత్రమొప్ప నీ
కలకిటు కాళ్ళువచ్చి నినుఁ ♦ గ్రచ్చఱఁ దోడ్కొనివచ్చెనో యిటుల్. 345

గీ. అనుడు మేలము చాలు బా♦లా! యథార్థ
మెఱిఁగి యుండియుఁ గైలాట ♦ మేలనేయ
తెలియఁ బల్కుము వే యనిం♦దిత మనీషు
లెందునుఁ గత్యసారులై ♦ యేపుఁ గాంత్రు 346

క. అన ముసిముసి నగువెలయఁగ, ననిరుద్ధునితోడ నిట్టు♦లనె నాసతియుఁ
ననుమును రతులన్ దేలిచి, ననునే లాఁతిగఁ దలంప ♦ సౌందర్యనిధీ! 347

గీ. అని భవానీవరంబు తీ♦ర్చి గత ది
నార్ధరాత్రంబునందు స♦మాగమంబు
నాత్మసఖ చిత్రరేఖ మా♦యాబలమునఁ
దన్నివుడు దెచ్చుటయును నం♦తయును దెల్పె. 348

—* అనిరుద్ధుఁడుషతోఁ గ్రీడించుట *—

చ. హరిజతనూజుఁ డట్లులు ప్రి♦యావినివేదితవృత్తుఁడై కడుఁ
హరుసముఁ జెంది యారమణి ♦ నక్కునఁ జేరిచి భూరిమన్మథో
ద్ధురకళలన్ బెనంగి పరి♦తోషముఁ గూరిచె బాణపుత్రియున్
గరము రమించుచుండెఁ బ్రియ ♦ కాఁగిటఁ జేరి యహర్నిశంబులున్. 349

గీ. ఇట్లు వారిద్వ రెంతయు ♦ నింపుమీఱి
నంతిపురమున భోగంబు ♦ లందుచుండ
నంత నొకనాఁడు కావలులై ♦ చరించు
భటులు లెఱిఁగి బాణుతోడఁ దె♦ల్పఁగ నతండు. 350

చ. కడువడి రోషవేగమునఁ ♦ గన్నుల నిప్పులు రాలుచుండ నె
వ్వఁడు హరియున్న పెన్గుహను ♦ బాలిశుఁడై యిటుచేరె వాని ని
వ్వుడ కడతేర్చి రండని ప్రభూతబలో త్తమయోధరాజి బం
చుడు వడిఁజేరి వారు యదుశూరుని మోఁదిరి యాయుధంబులన్. 351

ఉ. అంత నతండు నొక్కపరిఘాయుధముఁ గొని వారి నందఱిన్
బంతముమీఱి బాది పరిమార్చి జవంబున నార్చి నట్టి వృ
త్తాంతమెఱింగి వేగముగ ♦ నంతకసన్నిభమూర్తి యన్నిలిం
పాంతకుఁ డెక్కుడైన పృతనాధిపులన్ గని పల్కె నల్కతోన్. 352

చ. మనుజులకన్యలన్ గొనుట ♦ మానవభటుల కొప్పు నెప్పుడే
మనుజుఁడు మానుపాశనకుమారిని బట్టుట వింటిరే! జలం
బున మును గుండ్లు మున్గు నిక ♦ మున్గక తేలుచునుండు బెండు లీ
యనువునఁ దల్లకిందులయి ♦ నట్లుగఁ దోఁచెడు నాదు బుద్ధికిన్. 353

ఉ. ఒక్కఁడు పెక్కుజోదులను ♦ నుక్కుఱఁగొట్టి వధించెనంట! యా
మొక్కలుఁ డెవ్వఁడో పొదివి ♦ ముక్కలుసేయుఁడు ఖడ్గధారలన్
జక్కఁగఁ బొండువేగముగ ♦ శౌర్యము మించు సహస్రయోధులన్
నెక్కొని యక్కజోరుపస ♦ నీతోనరింపుఁడు బాహుసంపదన్. 354

ఆ. అనియు నట్లు సైన్య మర్పించి పంపుఁడు, వా రుపాగృహంబు ♦ పజ్జనరుగ
దవుల వారిఁగాంచి ♦ దర్పంబునన్ నింగి, కెగసి పరిఘవ్రేటు ♦ లేసి చంపె. 355

చ. అది విని యాతుధానవిభుఁ ♦ డాగ్రహమున్మదిఁ జెంది మేటి దు
ర్మదమున నావృషాండుని సమస్తచమూగణనాథుఁ బిల్చి బె
ట్టిదులగు యోధులన్ గొని కడిందిమగంటిమి యుల్ల సిల్లఁగాఁ
గదన మొనర్పఁగాఁ గదలె ♦ ఖడ్గధనుశ్శరపాణియై పడిన్. 356

చ. బిఱబిఱ నా యుపాభవన ♦ వీథినిఁ జేరఁగఁ గృష్ణపౌత్రి డా
సురరిపుఁ జూచి జోదులను ♦ జూరొనరించి ప్రభూతరోషవి
స్ఫురణ దలిర్ప శక్తిఁగొని ♦ పోతర మొప్పుచునున్న బాణుపై
నుఱుముచు వేయ హా! యనుచు ♦ నుక్కుఱ రక్కసి వ్రాలెఁ జేరిలో. 357

ఉ. అసమ వృషభాండు డెంతయు ♦ నక్కజముగ
నక్కుమారుని శౌర్యవీర్యంబులకుఁ గ

డున్ మురియుచుండ నబ్బాణుఁడున్ దెనులియు
నంత మటుమాయమై చేరి ♦ యంబరమును. 358

—* బాణాసురుఁ డనిరుద్ధుని నాగపాశంబుల బంధించుట *—

మ. శరవర్షంబున ముంచి కృష్ణజసుతున్ ♦ జండాహినారాచబం
ధురపాశంబులఁ జుట్టి కట్టి పెలుచన్ ♦ దోర్గర్వ మొప్పార న
చ్చిఱుతన్ జంపఁగఁ గత్తినెత్తఁగ వడిన్ ♦ సేనాధిపుం డాఁగి యి
త్తఱి పీనిన్ జెఱసాల నుంపు మటు మీ♦దన్ జంపవచ్చున్ విభూ! 359

గీ. వంటయింటికుండే లయ్యె ♦ బాలిశుఁడితఁ
డెట్లు తప్పించుకొని పోవు ♦ నింతలోన
బాగుగ విచారమొనరించి ♦ వధయొనర్తు
మెవుడు వేగిరంపుంబ ను ♦ లిడుము లిడును. 360

వ. అనిన నడుఁగకయున్న నప్పిశితాశనునకుఁ బెద్దయెలుంగున నభోభారతి యిట్లనియె.

ఉ. ఏటికి బాణదైత్య! వధి♦యింపఁగఁ జూచెదు వీని మానుమా
రాటముదక్కి యీతఁడు గ♦రంబు మహేశ్వరభక్తుఁ డీతనిన్
బాటలగంధి నీదు సుత ♦ భర్తనుగా వరియించె నీతఁడే
సాటిగ నీకు నల్లుఁ డిఁకఁ ♦ జంపకు తెంపకు కూఁతుతంతువున్. 361

గీ. మఱియు నీవిప్డు వీనిఁ జం♦పఁగఁదలఁచిన,నిపుడె పెన్గీడుమూఁడునీ♦కెంచిచూఁడు
నీధ్వజము గూలునంతకు ♦ నిలుపుఁ దాల్మి, యవల నీమదమంతయు♦నవసిపోవు.

వ. అనిచెప్పిన నప్పు డతం డెట్టకునేనిమాని వాని నవ్వల తుదముట్టంజేయ నెంచి పంజరంబున నునిచి చనినంతననిరుద్ధుండు దందశూకవిషవిద్ధుండై పరితపించుచు నభీష్టమహాదేవియగు దుర్గఁదలఁచి యిట్లనుతించె. 363

గీ. శివ! మహేశ్వరదేవి! గో♦పీణి! ప్రసన్న,దుఃఖనాశిని! వన్నగ♦స్తోమదగ్ధ
తనుఁడనై కట్టఁబడియుంటిఁ♦దల్లి! వేగ,సాఁకుమిఁకదందశూకవి♦షమునఁద్రుంచి.

గీ. నీవతియు నీవు దక్కిన ♦ నితరు లొకరు, గలరె భక్తుల నేల జ♦గంబునందు
సర్వరక్షాంతకారిణి! చండికా! యశోద! లీలమ్మ! రారమ్మ! ♦ సాకు మీవ.

వ. ఇట్లు ప్రార్థించినయంత నమ్మోహదేవి భక్తపరతంత్రయై మహామాయాస్వరూపంబున నమ్మోహరాత్రిఁయందుఁ దటిసి మణినూపురాలంకృతంబగు వామపాదంబు భూతంబునఁ బంజరంబుఁ బగులఁదన్ని యనిరుద్ధు వెడలించి నాగపాశంబులఁబాపి వేవేగఁ దిరస్కరిణీయోగంబున నుషాంతఃపురంబునందుఁ జేర్చిన నతండుఁ బ్రీతుండై యుషతో సుఖంబుండె నంత ద్వారకాపురంబం దనిరుద్ధుని జేవేరులు రతీప్రద్యుమ్నులను నసిరుద్ధునిఁ గానక శోకాకులులై శ్రీకృష్ణున కెఱిఁగించిన నతండు రుక్మిణి మున్నగువారు దుఃఖంబునఁ గ్రాఁగుచుఁ గాలరుల నెల్లయెడల నారసి యనిరుద్ధుఁజాడ నెఱిఁగింపరఁడని పనిచి రంత నాలుగు నెలలమీఁద నొక్కనాఁ డబ్బలితనూజుని మయూరధ్వజం బబ్బురంబుగదుర డబ్బాటుగాఁ బుడమి వ్రాలియుండుటంజూచి యతండు కరకంఠుఁ డాయనని వికవికనవ్వుచు యుద్ధసన్నద్ధుండై ప్రతివీరాగమనంబునకై నిరీక్షించుచుండె

— * శ్రీకృష్ణుఁడు బాణాసురనిమీఁదికి యుద్ధమునకు వచ్చుట * —

నంత నవ్వాసరంబున నా రాదుఁడు శ్రీకృష్ణునిఁ జారసించి యనిరుద్ధోదంతం బెఱిఁగించిన నవ్వానుదేవుఁ డించుక వగచి సత్వరంబున బలభద్రసాత్యకులను, గదప్రద్యుమ్నసాంబసారణాదులను దోడ్కొని ద్వాదశాక్షోహిణీబలంబులతో గరుత్మంతు నధిష్ఠించి శోణితపురంబుఁజేరి నగరంబు ముట్టడించి రణభేరీధ్వను లొనర్చినంత బోటగవను గాచుచున్న బేసికంటిదొర కుమాఁగులందోడ్కొని ప్రమథదనుజానీకినులతోఁగూడి ప్రథనంబునకేతెంచినంత నయ్యిరుతెగలవారి కిట్లు సంకులసమరంబు పొసఁగె. 366

తే. వాసుదేవ శిష్యులకు శం॥బరదమన గు
హులకుఁ గూశ్మాండ కూపకర్ణులకు హలికి
సాంబ బాణసుతులకు వృ॥షగణులకుఁ
దక్కువారల కిట్టులే ॥ తనరె దురము. 367

తే. తవిలి బవరంబుఁ జూడ నెం॥తయును వేడ్క
జేసి యాకసమందు జే॥జేలగములు
సిద్ధ గంధర్వ లచ్చోరల్ ॥ చెలఁగి పుష్ప
కములనెక్కి కనంగ నా॥క్కయ్య మొప్పె. 368

క. కృష్ణుఁడు నడుపఁగ వే జయ, తృష్ణన్ గొని ఘోరకదన ॥ దీక్షాపరతన్
వృష్ణివరు లేచి రణకా, ర్పిష్ణులగుచుఁ బ్రమథదనుజ ॥ సేనల మీఱన్. 369

చ. కనుఁగొని శూలపాణియును ♦ స్కందుఁడు గర్జనముఁ బొనర్పఁగా
వెనుబడియున్న సైనికులు ♦ వీఁకఁజెలంగి కడంగియార్చి రం
తనె మురసూదనుండు పుర♦దానవహంత పయిన్ మహాస్త్రరా
జినిఁ బఱపన్ జదస్త్రములు♦చే శమియింపఁగఁ జేసె శర్వుఁడున్. 370

చ. హరియును మచ్చరంబున వి♦షాగ్నుల నూగక గ్రుమ్మరించు దు
ర్ధరశరరాజి శంకరునిఁ ♦ దాఁ బొదుపన్ విశటాట్టహాసవి
స్ఫురితముఖారవిందుఁడయి ♦ భూధరచాపుఁడుఁ గృష్ణుమేన వి
ష్ణుశరంబు ప్రేఁకఁ నాఁటినఁ గ♦మున్ గమనొచ్చి విషణ్ణమూర్తియై, 371

—: వైష్ణవజ్వరముచే వైష్ణవజ్వర మోడి శివుని సుతించి యభయ మొందుట :—

క. హరి వైష్ణవజ్వరంబును, స్మరియించి పినాకినొంపఁ♦జక్కఁబనుపఁగా
హరుమను శైవజ్వరమున్, సరగఁదలఁచి పంప నవ్వి ♦ సమర మొనర్చెన్.

*ఖ. శాంధవజ్వరా మెగసి వి♦స్తారశౌర్య, సారమేర్పడ శీతల♦జ్వరమనంగఁ
బొలుచు వైష్ణవజ్వరమును♦బొదివివట్టి, మర్దనముచేయ నుంకింప♦మకుఁబాసి.

కీ. పాణభీతినిఁగొని మహే♦శాంతికమును
జేరి నుతుల నలర్పఁగా ♦ శివుఁడు మెచ్చి
యభయవరమిచ్చి యిట్లనె ♦ నపుడు వైష్ణ
వజ్వరముతోడ వాత్సల్య♦భావమెంచి. 374

క. అడలకు శీతజ్వరమా!, విడువుము మజ్జ్వరభయంబు ♦ విశ్వమున నిఁకెవ్వఁడు చదివిన నీవాదం, బడలఁడునుమి! జ్వరభయమున ♦ నాతండెపుమున్.

వ. అనిచెప్పిన సంతనయ్యది సంతసించి శివునకుఁ మ్రొక్కి చనియె నటుమీఁద.

కీ. గుహుఁడు ప్రద్యుమ్నుఁ నొడిచెను ♦ గూపకర్ణుఁ
డల్లకూశ్మాండుఁడున్ వీరి ♦ నాక్రమించి

---

* శివపురాణే యుద్ధఖండే చతుఃపంచాశోధ్యాయే –

శ్లో॥ మహేశ్వరోఽథ తందృష్ట్వా వైష్ణవం స్వంనిసృజజ్వరం । తూ హేశ్వరో వైష్ణవశ్చ । యయుధాతేజ్వరావుభౌ । వైష్ణవోథ సమాక్రంద । న్మాహేశ్వర బలార్దితః। అలబ్ధ్వాభయ మన్యత్ర । తుష్టావ పృథభిథ్వజం । అథ ప్రసన్నో భగవాన్ । విష్ణుజ్వరముతో హరః। విష్ణు శీతజ్వరం ప్రాహ । శరణాగత వత్సలః॥ మహేశ్వర ఉవాచ॥ శీతజ్వరప్రసన్నోహం । ద్వేష్ణు తేమజ్జ్వరాద్భయం । యేనా స్మరతిసంవాదం । తస్యనస్యాత్ జ్వరాద్భయం । సతుక్ష్మా రః – ఇత్యుక్తో రుద్రమానమ్య। గతో నారాయణజ్వరః॥

రాశరాసురపుత్త్రికుం ♦ డడరి సాంబు
నోడఁబుచ్చెను జయశోభ ♦ ముప్పతిలఁగ. 377

క. నందియు శృంగమ్ములతో, డం దార్ప్యవఁగ్రుచ్చికడు నెఁడవుగఁ బడన్ జి
మ్మం దందనోకవైరి క,డింది యసృగ్ధారలొలుక ♦ డీల్వడి పఱిచెన్. 378

—* శ్రీకృష్ణుఁడు శివునిచే నోటుపడి నుతించుట *—

*మ. యదునాథుం గదియెల్ల గన్గొని విరూ♦పాక్షుఁ మహేష్వాసునిన్
గదనంబందు జయింపశేషనుచు న♦ల్కన్ బాసి శ్రీశంకరున్
గదియన్గాఁజని మ్రొక్కి దోయిలిడి వి♦జ్ఞప్తిన్ బొనర్చెన్ మహే
శ! దయాబ్ధీ! శరణాగతార్తిహరణా! ♦ సర్వాత్మ! మృత్యుంజయా! 379

గీ. విశ్వసర్గానుపోషణ ♦ విశనాది, హేతువై బోధరూపుఁడై ♦ యింపెసంగు
శాంతులింగస్వరూపు నీ♦శ్వరునిఁగాలుతు, నెల్ల వేళలనొకభంగి♦ నెనఁగుదొరను.

గీ. కాలము స్వభావమును ద్రవ్య ♦ కర్మజీవ
ములు ఘనులాత్మ యేతెల్సి♦మూఢ వికృతి
బీజరోహ ప్రవాహమై ♦ వెలయు జగము
నీదు మాయయె కొలుతు ని♦ర్జేత! నిన్ను. 381

గీ. విత్తనమునుండి మొలకయు ♦ విత్తు మొలక
నుండి యెట్లో ప్ర♦వాహమట్లొప్పు మీఱి

---

* శివపురాణే యుద్ధఖండే చతుఃపంచాశోధ్యాయే –

శ్లో॥ ఆథ విజ్ఞాపయామాస । నతోభూత్వా కృతాంజలిః । శ్రీకృష్ణ శ్శంకరంభక్త్యా । ప్రపన్నో భక్తవత్సలం । దేవదేవ మహాదేవ । శరణాగతవత్సల । నమామిత్వానంతశక్తిం । సర్వాత్మానం పరేశ్వరం ... ... దేవదత్త మిదం లబ్ధ్వా । సృజోక మజితేంద్రియః । యోసాద్రియే తత్వత్తాదా । సంహర్యోహ్యాత్మపంచకః । త్వదాజ్ఞయాహం భగవాన్ । బాణదోర్ఛేత్తుమాగతః । త్వయైవశప్తో బాణోయం । గర్వితో గర్వహారిణా । నవర్తస్వరణాద్దేవ । త్వచ్ఛాపేన వృథాభవేత్ । ఆజ్ఞాందేహి ప్రభోమేత్వం । బాణస్యభుజకృంతనే । ఇత్యాకర్ణ్యవచస్తస్యుభుః । శ్రీకృష్ణస్య మహేశ్వరః । పత్యువాచ ప్రసన్నాత్మా । కృష్ణమద్యా మహేశ్వరః॥ మహేశ్వర ఉవాచ – సత్యముక్తం త్వయాతాత । సుయాశప్తోభిదైత్యాచ్ । మహాజ్ఞయా భవాన్ప్రాప్తో । బాణదోర్దండకృంతనే । కింకరోమి వదాజ్ఞాధ । భక్త్యాధీన సుదామాహే । పశ్యతోమేకథం వీర । స్యాద్బాణ భుజకృంతనం । అతస్త్వం బ్రుహిణాస్మేణ । మాజ్ఞయాభవ మద్భక్తో । తతిష్ఠం కురుకార్యంస్వం । యథేష్టంచ సుఖీభవ ॥

నెడ తెగక యెంతయేనియు ♦ నెసఁగుజగము
నీదుమాయయె కాదొక్కొ ♦ నిత్యమూర్తి! 382

గీ. వాఙ్మనోయబ్రహ్మమందుగ♦ ప్రముగనున్న, యప్పరబ్రహ్మమీవెని♦న్నకలుపాత్ము
లైనవారుచిదాకాశ♦మనుచుఁజూతు, రద్వితీయమహేశ!యఁ♦నాదిపురుష! 383

క. నీమాయచేత జగములు, వేమఱు మోహాంబుఁజెంది ♦ వి త్తసుతస్త్రీ
కామలయి దురితనీరధి,లో మునుఁగుచుఁ దేలుచుందు♦ లోకార్తిహరా!

క. నీవొసఁగిన యీజగమునఁ, గావలుఁడై నీదు పాద♦కమలములెడన్
దావేడ్కఁ బూనకుండిన, నావాఁ డాత్మఘ్నుఁడగు మ♦హాదేవ! కడున్.

క. కిర్గాడి దైత్యుఁడీతం, డెగ్గనకయె నిన్నుఁజెనక ♦ నే తెంచె నిటుల్
నిగ్గగు నీ శావబలం, బిగ్గతి నను దోడితెచ్చె ♦ నీతని నొంపన్. 386

— * శ్రీకృష్ణుఁడు బాణుని జయించుటకై శివుని సేవయొనర్చుట * —

చ. సెలవునొసంగు వేగ నిఁక ♦ చెన్నటి రక్కసి నిక్కుఁబాపి చే
తులు బలివేతుఁ గాకులకుఁ ♦ దొల్లు మిఁకన్ సమరాంగణస్థలిన్
దలఁపుము నీదు శాప మది ♦ తథ్యవచస్కముఁగాఁగ నీ కృపన్
వెలయఁగఁజేయు మాపయి న♦వీననుధాకరఖండమండనా! 387

వ. అనిన శ్రీకృష్ణునకు శివుం డిట్లనియె.

చ. నిజ మిది దేవకీతనయ! ♦ నీవిఁక వీని భుజాసహస్రమున్
రజమొనరింపఁజెల్లు నయి♦నన్ గనుచుండియు భక్తపీడ నో
ర్వఁజను నె? చెప్పెదన్ వినుము♦పాయము నాపయి జృంభణాస్త్రమున్
వ్రజపరిపాల! వేయు నిదు♦రిన్గా నెదకొ విజయంబు నీకగున్. 388

ఆ. మున్ని యిడితికాదె ♦ మురహర! వరము నీ, కప్రమేయ బలము ♦ నాజిలోన
నన్నుఁదొడరి కదియ♦నాకస్మికన్నయా, పట్టలదియనఁట్లె ♦ యగును గనుము

గీ. అనుడు వనజాక్షుఁ డెక్కుడు ♦ పారుసమొంది
జృంభణాస్త్రంబు నవుడు దో♦ంచి పరప
భక్తవశ్యుఁడై నిదురించె ♦ ఫాలనయనుఁ
డాప్రమథవీరగణముతో ♦ నాయదనున. 389

వ. అంత.

శ. పగతుఱగుండెలు పగులఁగ, మిగుల గుణధ్వనియొనర్చి ' మించు నల హరిన్
దగఁ జేనఁదలఁచి భాణుం, డొగి మూలబలములఁ గొని స'ముద్ధతిమెఱయన్.

గీ. అల వృషాండుని సూతుఁగా ' నలవరించి
ఘనగ దాశరచాపఖ'డ్గములఁ దాల్చి
వీరపాణంబుఁ బొనరించి ' మీఱి రక్త
నేత్రుఁడై రథమెక్కి యు'నికిఁ గడంగి 892

గీ. యుద్ధభూమికిఁ జని యదు'ద్యోధవరుల, నెల్లఁగని నిఁదఁజెందుమ' హేశుఁదక్కు
మారులను జూచి కడుపడి ' శౌరిసేఁ, జొచ్చి కిరులను హరులను'జూరుచేసి.

చ. గరుడుని నొక్కవాలమునఁ ' గాతరుఁజేసి పడిన మాలాయుధుఁ
బిరుదఱఁ బంచభల్లముల ' బిట్టలరించి రణీశు సాత్యకిన్
సరవిగ నిర్వదేసి ఘన'సాయకరాజి వెలార్చి యంత న
మ్మురహరు నూఱుతోలల స'ముద్ధతిఁగప్పి నగెన్ నదింపుచున్. 894

గీ. మేలిజోదుల మదకరి'జాలములను, గుట్టపున్దళములఁ జొన్న ' గోసినట్లు
నఱుక నెత్తురువాఁగులు'విరివిమీఱె, భయదమైతోఁచె యుద్ధభూ'భాగమపుడు.

వ. అంతఁ గృష్ణుండక్కజంపడి తెమల్చికొని యుక్కుమీఱి భాణాసురుఁ జేరి

చ. హరులను జంపి సూతుపయి ' నర్వది భల్లములేసి చాపమున్
విఱుగఁగఁజేసి భాణుపయి ' వేయిశరంబులనేసి యార్చినన్
సురరిపుఁ డోహటింపకయె ' చూపఱు మెచ్చ మఱొండు విల్లునున్
గరమునఁబూని శౌరిపయిఁ ' గాండశతంబు నిగుడ్చి వార్చుచున్. 897

గీ. భాణుశరములఁ బొడిచేసి'వాసుదేవు, డాత్మశంకరుఁదలఁచి ర'యమునభాణు
చేతివిలుఁబొల్లుచేసి యూ'ఱీవిపోవ, ముల శరమ్ములఁ గ్రమ్మఱఁ'బొదివెభాణు.

శ. హరి వేసిన సాయకముల, సరకుఁగొనక దునిమి యసుర'శౌరిన్ గద ను
క్కఱఅమోఁదిన రణతలమున, హరి పడివడి లేచి యంత ' నాఅని కినుకన్.

శా. కంసారాతి ప్రచండరోషమువఁ జక్కఁ జ్రమ్మబట్టి య
మ్మాంసాహారు రయంబునఁ బొదివి దు'ర్మాంసోరుతధ్వాహుల
ధ్వంసంబొందఁగఁ జెక్కుఁదున్మి తలఁ ద్రుం'పన్ బూనఁగా దైవజ్ఞో
త్తంసుం డావరుఁ డ్లేగుదెంచి యనియెన్ ' దానిట్లు పద్మాక్షుతోన్. 400

— * శ్రీకృష్ణుడు బాణుఁడంపఁ దలపడి శివుఁడు వారించుట * —

ఉ. వేయిభుజంబులందు నరవిందవిలోచన! దక్కి నాల్గిఁకన్
నా యిడినట్టి భావవచనంబది చెల్లెను వీని నాశముఁ
జేయకమించ వేమరులఁ జేయుము చక్ర మనుస్మరామునున్
నాయపరాధి వీఁడు వినతిం బ్రణమిల్లి నిజంబు మన్ననన్ దయీఁచి నీయఁగాన్. 401

చ. అన హరునాజ్ఞ నెత్తివిడి యచ్యుతుఁడాతని తోలె బాహుదున్
గనకగిరీంద్రధన్వ! బొడగాంచి కరంబులు మోడ్చి భక్తపా
లన! సకలేశ్వరేశ్వర! కలాధర శేఖర! లోకసుందరా!
నను గరుణించి మన్నితి వనాథ! కృపామయమూర్తి! శంకరా! 402

— * బాణాసురుఁడు శివుని విన్నించి నృత్యంబు సేయుట * —

సీ. నీవె బ్రహ్మంబవు నీవె యప్రమాత్మ, వీవె సర్వవ్యాపి వీవె విభుఁడ
వీవె విశ్వాత్మవు నీవె బ్రహ్మాండతనుండవు సర్వాన్వితుండ వీవె
పొక్కిలి వినుతెప్పు మోనుగ్గిచేతిమ్ము జలము వీపులు దిశలు తలదివంబు
పదములు భువి మనంబరిచందురుసూర్యులు, భానుండు కడుపసుపారవిభుఁడు

గీ. బుద్ధి విధి కుంతలము లంబు ముక్కు లెదయు
ధర్ముఁడు త్రినేత్రము ల్లుణతర్పిమము గోను
రాజి యోషధివితతి సర్వమయమూర్తి
వీవె పురుషుఁడ వమలాత్మ! యిదియె ప్రణుతి. 403

వ. అనుచు నస్మద్గార లొక్కొమ్మడి గుఱిగుచుండ మెల్లనలేచి హరునిముందఱ నాలీఢప్రత్యాలీఢ పరంపరలతో వివిధాకారంబులగు స్థానకంబులతోడను భ్రూ క్షేపసహితంబులగు ముఖవాదగహస్తంబులతోడను శిరఃప్రకంపసహస్రంబులతోడను వివిధాకారంబులగు సమ్మతిను నాదరతాండవంబొనర్చినభక్తవత్సలుండగు పరమేశ్వరుండు సంతోషుండై నాంబడుగుమనిన నలగి బాణుండిట్లనియె.

— * శివుఁడు బాణాసురునకు వరంబు లిచ్చుట * —

సీ. పసుదేవసూనుండు ప్రయ్యలొనర్చిన, చేతులఁ గాయంబు చెల్లుఁగాక
సాతత్యభావంబు జానుమీఱఁగ నీదు, పదభక్తి నిండార బరఁగుఁగాక
అక్షయంబైన నీ యతులగాణాపత్య, మొందిన నిన్ గొలుచుచు నుందుఁగాక
హారితోడ సర్వదివ్యావళితోడుత, నిర్వైరమతి నాకు నెగడుఁగాక

కీ. నాదు తనయకుఁ బొడమిన ♦ నందనుండు, మేలుగా నిప్పరంబును ♦ నేలుఁగాక
తమురదమును ననుఁ బాసి ♦ తలలుఁగాక!, నీదుభక్తులచెలిమి రా♦ణించుగాక!

వ. ఇట్లు గోపనంత శంకరుండు తథాస్తవియొసంగి తనయులతో నంతర్ధానంబు
నొందె నంత బాణుండు గాయంబులయుపాయంబుఁ బాసి సంతుష్టుండై శ్రీకృష్ణునిఁ
గామపాల సాత్యకి ప్రద్యుమ్నాదులను బహూకరించి స్వభవనంబునకుఁ గొని
పోయి యుషానిరుద్ధుల రప్పించి యనునయించి యందఱకు భోజనతాంబూల
చందనసురభిళకుసుమంబు లొసంగి కాంచనాంబరములఁ గట్టనిచ్చి నవరత్నా
లంకృతెజాంబూనదభూషణంబు లనేకంబు లర్పించి కూఁతున కల్లున కపరితా
నేకహిరణ్యరాసుల నొసంగినంత శ్రీకృష్ణుండు బాణుని గారవించి మనుమనితో
మనుమరాలిన్ దోడ్కొని జయభేరులతో ద్వారకాపురంబుఁజేరి సుఖంబుండి
రంత బాణుఁడును శివప్రసాదంబున రుద్రానుచరాగ్రణి యయ్యెనిట్లు బాణా
సురాసుగ్రహాకథనంబుఁ జెప్పితిన్నిట్లు మహేశ్వరుండు కాశీపురియందు గజా
సురుని వధించినంతకును సంజే వ్యాఘ్రరూపియగు దుందుభినిర్హారుండడ్డపై త్యోఁ
బోలియుంచి వ్యాఘ్రేశ్వర లింగంబై యందుఁ బేరొందెనిఁక మహేశ్వరి విద
గోత్పల దానవుల సంహరించెనద్దానినిఁ జెప్పెదనినుండని నూతుండు మునుల
కిట్లనియె. 406

— * నిదరోత్పల దానవ సంహారము *—

క. నిదరోత్పల చాసంబులఁ, బొదలెడు నీరువుర దనుజు ♦ ప్రభుమునిచేతన్
జదియుని యిట్లుల బవ్మజు, పుపరగు నరమొందివిగిలి ♦ కొంపెలయికడున్

ని. వెల్లులందఱుగోడిం తొడ్డి త్తెములను, జూఱగొని యందునంచను♦సాగసుకత్తె
లైసి పడి చులఁబట్టుచు♦నరారిపాఱు, దిర్గచుఁదుపు నెల్లెడ♦దీయసమున. 407

కీ. హరిపోతర మూర్వఁగ ♦ వనజభవుని
యానతిం జేసి నారద ♦ మౌని యొక్క
నాఁడు వారలఁ జేరి యన్నాకరపుల
యర్చలను గొని పర్ణించె ♦ నార్య నిట్లు. 408

క. ఏమని చెప్పఁగల్గుదు మహేశ్వరి చక్కఁదనంపు టక్కఁడం
బామనినీయుఁడో శివుఁడె ♦ యారయఁగాఁ గలవాఁడు నిక్కమా
భూమిభరేంద్రనందనయె♦పూజిత యెల్ల జగంబులం దికన్
భామ యెనర్తెయేని యు♦మాపతిఁబోలఁగలేము రూఢిగన్. 409

క. అనిచెప్పి పల్కులై నంతవె, దనుజుల్లు మనసిజునిమేటి ♦ దాడిలోనై
నవ్వరుచు నెట్టులనేనియుఁ, జని గౌరినిఁ దెత్తుమనుచుఁ♦జటులరయమునన్. 410

క. గొన్నగొని పార్వతీశ్వరులు ♦ నూరిమిఁ గాశినిఁ జేరి యుండుటన్
విని యటకేగి పొంచి యట ♦ విశ్వవిభున్ జగదేక సుందరిన్
గనుఁగొన రోయుచుండ నిఁక ♦ గౌతుక మొప్ప మహేశ్వరాగ్రమం
దనఘ భవాని కందుకవి♦హారము సేయుచునుండె నెంతయున్ 411

క. అయ్యదనునఁ బిశితాశను, లయ్యెడ కరుదెంచిచూచి ♦ యబ్బురపడి పే
ర్గొయ్యలయి యుమనుఁబట్టఁగ, నొయ్యనఁగొని శాంబరీస♦ముద్ధురమాయన్.

ఆ. చదలఁ జేరి గౌరి♦సరసకేఁగఁగ జూచు, వారి సరసి మృత్యు♦భంజనుండు
వేగ నుమకుఁ గన్ను♦సైగచేసిన నంత, యెటిఁగి యగజ యెంత♦యేని నగుచు,

క. చక్కఁ హొంబట్టు బంతి వి♦సరి పలాద
యుగ్మమును గొట్ట వారలు ♦ హూయనుచుఁ బు
డమిని బడి తన్నుకొనుచుఁ బా♦ణములు వదలి
రమరు లలరులఁ గురిసిరి ♦ యంబపైని. 415

క. కందుకమదియును సురము, ని, బృందంబుల యాచ్ఞ నొక్క ♦ పృథులింగంబై
యందమరఁ గందుకేశుఁ డ,నందగె జ్యేష్ఠేశలింగ♦నైకటభూమిన్ 416

వ. అంత హరివిరించనాది సురవ్రజంబు లస్మహాలింగంబు నర్చించి శివునిచే నభీష్ట వరములొంది స్వస్థానంబులకరిగి రిఁక నేమివినవలతు రెఱింగింపుఁడనిన మునులు సూతునకు మహాత్మా! శివుని యష్టాశీతిలీలల నెఱింగింపుమనుటయు.

క. భోగీంద్రహారవిలస,ద్భోగేశ్వర చరణకమల♦పూజాజాగ
ద్భోగార్యసోదరీ! చి,ద్భోగల సచ్చిత్తతోయ♦భూ! లక్ష్మ్యంబా! 418

గద్య. ఇది శ్రీ బుధజనవిధేయ ముదిగొండ నాగపీఠేశ్వరనామధేయ
ప్రణీతంబైన శివపురాణంబందలి యుద్ధఖండంబునఁ
బ్రథమాశ్వాసము సర్వము సంపూర్ణము.



టీకా:— ఈ యుద్ధఖండమందలి యంధకాసురవధోపాఖ్యానము పునరుక్తి గావుండుటచే యిచ్చటఁ బూని లింగావిర్భవఖండమందుఁ జేర్చఁబడినది.

శ్రీ శివాభ్యాన్నమః

శ్రీ శివపురాణము

లీలాఖండము

ప్రథమాశ్వాసము

విలసదుద్భటాన్వయ
జీవనరాశీందుబసవ శివదేశికపా
త్రా! విద్యానందాత్మక!
భానజరిపురూప! వీర భద్రారాధ్యా!

ఇ. అవధరింపు మక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె.

—* శివలీలావతార పరిగణన *—

గీ. శివుని లీలావతారముల్ చెప్పఁగలనె
లెక్క లేనట్లు లొప్పెడుఁ బెక్కు లవ్వి
నుడివె మును కొన్ని నందికేశుఁడు సనత్కు
మారునకుఁ దెల్పె నాతండు మాగురునకు. 3

క. ఒడికమ్మున దేశికుఁ డటు, నుడివెను శిష్యులకు మాకు నుతగుణగణు లి
య్యెడ మీకుఁ జెప్పుదు నాలిం,పుఁడు లోకహితములు భోగిభూషణు లీలల్. 4

వ. మహేశ్వరుండు మున్ను సర్గకాముండై ధ్యానంబొనర్చు పరమేష్ఠికి సాయంబుఁ
జేయఁగోరి శ్వేతలోహితంబను వందొమ్మిదవ కల్పంబు మొదలుచేసి యిరువది
మూడవ కల్పంబువఱకు శ్వేతలోహి తారుణ నీల హేమ ధవళ వర్ణంబులతో

సద్యోజాత వామదే వాఘోర తత్పురుషేశానావతారంబులొందుడు వారొక్క రొక్కరు పుత్త్రచతుష్టయంబు నొంది విధాతకు విజ్ఞానంబును సర్గసక్తి నొసంగిరి. (౫) ఇంకను శివుడు శర్వ భవ రుద్రో గ్ర భీమ పశుప తీశాన మహా దేవ రూపంబులతోఁ గ్రమంబుగ భూ మ్యుదకా గ్ని మరుదా కాశ క్షేత్రజ్ఞ ర్క నిశాకర పదార్థంబుల నధిష్టించి యీ యష్టతనువులతో నిండి చరాచర విశ్వమయుండై యెసంగె. (౧౩) అనంతరంబున స్వరచితంబగు సర్గంబు వృద్ధి నొందమి నారసి విధాత్రుండు మిథునసృష్టిం జేయ నెంచియు స్త్రీసర్గంబునందు శక్తుండుగాక మహాదేవునిగూర్చి తపింపుడు నచిరకాలమ్మున నమ్మహేశ్వ రుండు స్వాంతర్లీనంబగు శక్తి నర్ధతనువునన్ బహిర్గతంబుఁ గావించి యర్ధనా రీశ్వరుండై యజునకుఁ బొడమూపి శక్తిచే నాతనికి స్త్రీసర్గశక్తి నెసఁగించె (౧౪)

ఇంకను ప్రథమ ద్వాపరంబందు శివుండు శ్వేతుండనుమునియై శివతోఁ గూడి హిమవచ్ఛిఖరంబందలి ఛాగలపర్వతంబందు వసించి శిష్యచతుష్టయం బుతో స్వయంప్రభుఁడను వ్యాసునకు స్వాత్మప్రబోధం బొనర్చె-ఇంకను ద్వి తీయ ద్వాపరంబు మొదలుచేసి యష్టావింశద్ద్వాపరంబులనఱకు శివుఁడు సుతార దమన సుహోత్ర కంక లోకాక్షి జైషవ్య దధివాహన ఋషభ యోగి భృగుతుంగ తపో త్రి బలి గౌతమ వేదశిరస్క గోకర్ణ గుహావాసి శిఖండి జటామా ల్యట్టహాస దారుక లాంగలి శ్వేతకేతు శూలి ముండి సహిష్ణు సోమశర్మ లకుటీశ్వరులను నవతారంబులనొంది యథోచితంబుగఁ గొన్నిట శిష్టచతుష్టయంబుతో మఱికొన్నిటఁ బుత్త్రచతుష్టయంబుతోసత్య భార్గవాంగిర స్సవితృ మృత్యు శతక్రతు వసిష్ఠ సారస్వత త్రిధామ త్రివృ చ్ఛతతేజో నారాయణ రహోభ్య తర్యార్యరుణి సోమ దేవకృతంజయ ఋతుం జయ భారద్వాజ గౌతమ వాచశ్రవ శుష్మాయణ తృణబిందు యుక్త శక్తి పరాశర జాతకర్ణ పారాశర్యాఖ్యులను నామంబులనొప్ప వ్యాసునకు బ్రహ్మ విద్యా ప్రబోధం బొనరించె(౨౦) అంతమోఁదశిలాదముని పుత్రార్థియైతపింప స్వాంశంబున నందికేశు నవతరింపఁజేసె (౨౩).

ఆమోఁద భైరవుఁడై యవతరించి యసత్యంబాడిన విధాతృని పంచమ వదనంబును జిదిమివేసె (౨౪) మఱియు హిరణ్యకశిపుని సంహరించిననృసింహ మూర్తి జ్వాలలచే లోకధ్వంసంబగు టూహసి దేవప్రార్థితుండై మహేశ్వ రుండు శరభావతారంబొనర్చి నృసింహతను సంహృతిన్ బొనరించె (౨౫)

విశ్వానరుండనుముని కపత్యంబులేకుండుడు నమ్ముని తపించినంత స్వకీయాం శంబున గృహపతియను నామంబున నాతనికాత్మజునిగ నవతరింపఁజేసె (౪౬)

క. ఆగృహపతి యధికతపో, యోగంబున శివునికరుణ ♦ నొంది స్థిరాయు
ర్భోగంబుల దిక్పాల, శ్రీగరిమముఁ జెంది యలరె ♦ సిద్ధముసీందుర్లీల! 6

వ. ఇంకను హరిసహాయంబుచే రక్కసుల కందనీయక యమృతపానం బొనర్చిన దివ్య లసాంకరింపఁగా యజ్ఞేశ్వరావతారంబొందిం యవ్వారి గర్వంబు నుడిపె (౪౭) మెండియునింక మహాకాలుండు తారుండు భువనేశ్వరుండు శ్రీవిద్యే శ్వరుండు భైరవుండు శివుండు ధూమవంతుండు బగలాముఖుండు మాతంగుఁడు కమలుండను దశావతారంబులొంది మహాకాళి తార భువనేశ్వరి శ్రీవిద్య భైరవి భిన్నమస్త ధూమవతి బగలాముఖ మాతంగి కమల యను నామంబుల చేత నవతరించిన శక్తులఁజేపట్టి లోకరక్షణం బొనరించె (౪౮)

ఇంకను రక్షోబాధితులగు దేవతల యలజడిన్ గాంచి కశ్యపప్రార్థనచే మహేశ్వరుండు కపాలి పింగలుండు భీముఁడు విరూపాక్షుండు విలోహితుండు శాస్త్ర జపాదుం డహిర్బుధ్న్యుఁడు శంభుండు చండుండు భవుండు ననుఁ బదు నొక్కరై యవతరించి యసురులన్ భంజించి వేల్పులను రక్షించె (౪౯) అత్రి యను మునీశ్వరుండు పుత్రకాముండై త్రిమూర్తులఁగొల్చిన మువ్వురయ్యనఘు నకుఁ బుత్రులై పొడమునట్లు వరంబిచ్చినతఱిని శివుఁడు దూర్వాసుండను పేరున నత్రిపుత్రుండై యవతరించె (౫౦) ఇంకను దొల్లి శివవీర్యంబు సంగ్ర హించిన మహాబలుం డద్దాని నంజలియుగము సమర్పింపుడు శివాంశతో హను మానుం డవతరించి రామకార్యంబునందు సాయంబొనర్చె (౫౧) మహాకాలుం డను గణపాలుండు శివాంశపుండై మహేశ్వరునిచే ననుగ్రహింపఁబడి శివశాప ప్రకారంబు శివాంశచే భేతాళుండను భూతపతియై యవతరించె (౫౨) తొల్లి పాతాలవాసినులగు స్త్రీలఁదవిలి విష్ణువు పుత్రులన్గని యందు వసించి లోక రక్షణంబు మానియుండుడు శివుఁడు దేవప్రేరితుండై వృషేశ్వరావతారంబున నిగ్రహించి విష్ణువును స్వశక్తినియంత్రితునిగా నొనర్చె (౫౩) దధీచిమునికిఁ దత్సతియగు సుపర్ణాగర్భమందు స్వాంశంబునఁ బిప్పలాదమునియై యవత రించి తపోవైభవంబు నెఱపె (౫౩) మహానంద యను వేశ్యన్ బరీక్షింపఁగోరి వైశ్యపత్యవతారంబుఁ జెంది యాపెన్ బరీక్షించి మోక్షంబు నిచ్చె (౫౪)

భద్రాయువను మహారాజును బరీక్షింపఁగోరి మాయాశార్దూలావతారంబుఁ
నొంది (౭౫) మాయాద్విజుండై (౭౬) పరీక్షించి శుద్ధుండగు జేనికి వరంబు
లొసంగె. మఱియు యతినాథుండై (౭౭) అహుకుండను భిల్లునిఁ దత్పత్నినిఁ
బరీక్షించి వారికి దమయంతీ నలులుగాఁ బునర్జన్మంబు నిచ్చి కలహాసంబై (౭౮)
యవ్వారి దంపతుల నొనరించె. మఱియు మార్తాండవంశ్యరాజులలో

ఆ. నభగపుత్త్రుఁడైన నాభాగునిఁబరీక్షు, దానొనర్పఁ గృష్ణదర్శనుఁ డయి
నృపుని సత్యవచననియతి కెదన్ మెచ్చి, జ్ఞానమును సవనధనములొసగె. 8

వ. ఒక్కపుడు గురుశుశ్రూషలు కైలాసాది కేగుచుండ నవధూతయై మోసవడిన
యింద్రునిఁ జంపఁబూనియు గురుప్రార్థనచే నాఁగి యింద్రు ననుగ్రహించె.
(౭౯) భిక్షువర్యావతారంబుఁజెంది బ్రాహ్మణి సందేహంబుఁదీర్చి తత్పుత్త్రి
నకును రాజపుత్త్రుఁడగు ధర్మగుప్తునకును బ్రిదోషార్చనావ్రతంబు నెఱిఁగించి
తన్సిద్ధిచే నవ్వారికి శ్రేయంబులిచ్చె (౮౦) మునిపుత్రుండగు నుపమన్యుండు
క్షీరార్థియై తపించుచుండుడు మహేంద్రావతారంబొంది యుపమన్యుఁబరీక్షించి
యటుపై నిజరూపంబుఁజెంది వరంబులిచ్చె (౮౧)

పార్వతీదేవి తపస్సుఁ జేయుచుండఁగా బ్రహ్మచారిగ్రమ్మ వచ్చి యద్దేవినిఁ
బరీక్షించె (౮౩) తపస్సిద్ధినొంది పార్వతి తలిదండ్రులయొద్ద కేగినంత నర్త
కుండై యోషధిప్రస్థంబుఁజేరి మేనకా హిమవంతులకుఁ గన్నె నీయుమని
యర్థించె. (౮౪) అటుపిమ్మట శివునిలీల లెఱిఁగి పార్వతి చిచ్చుట కిష్టపడిన
మేనకా హిమవంతులకడకు వైష్ణవద్విజుండైవచ్చి శివాపకర్షన్ బోధించి కన్నె
నీయవలదని నొడివె. (౮౫) ధనురాచార్యుండను కీర్తిఁబడసిన దోణుండు
పుత్త్రార్థియై శివుని భజింపఁగా స్వాంశమున నశ్వత్థామ యనువానిఁ బుట్టించె.
(౮౬) కౌరవ పాండవ యుద్ధంబు చివరఁ జేయి శస్త్రపాణియై పాండవశిబిరంబుఁ
జొచ్చు నశ్వత్థాముఁ భూతాకృతియై వెఱపించి యాపై ననుగ్రహించె. (౮౭)
పాశుపతాస్త్రంబుఁగోరి తపించుచున్న నర్జునుఁ బరీక్షింపఁగోరి కిరాతపతియై
యాతనితోఁబోరి మరల ననుగ్రహించి పాశుపతం బిచ్చె (౮౮) ఇట్లు పర
మేశ్వరుం డష్టాశీతిలీలారూపంబు లొంది భక్తుల ననుగ్రహించె నిందు గొన్ని
టిని సవిస్తరంబుగా నింతకుమున్ను మీకుఁ బురాణాంతరంబులఁ జెప్పియుం
టిని గావున శివుఁడు విశేషించి కొన్నిలీలలఁ బ్రతిపాదించెద వినుం డని
సూతుండు మునుల కిట్లనియె.

—* నందికేశ్వరావతారలీల *—

శా. సాలంకాయనమానివుత్త్రుఁడు మహే॰శానప్రియుం డుల్లస
చ్ఛీలుండైన శిలాదుఁ డుత్తమసుత॰శ్రీఁగోరి నాకేశ్వరున్
బాలోమిశుఁ దపంబునన్ గొలువ న॰ప్సాకారి యే తెంచి యి
చ్ఛలా? వీవితవంబొనర్చె దన మా॰నీందుర్రిండు మోదంబునన్. 10

క. జేజేలదొరకు మొక్కిక్కి త,నూజు నయోనిజు ననిధను ॰ నుతగుణు నడుగన్
యోజించి మునివరునకు బీ॰డొజుండనె నా కశక్య॰మగు నిట్లొసఁగన్. 11

ఆ. నేనెకాదు వనజ॰నేత్రుండు నలువయుఁ, గూడనొసఁగలేరు॰ఓమరుసిట్లు
వారలేను మృతినిఁ ॰ బడసెదువారమే, యెట్టులొసఁగఁజెల్లు॰నిట్టివరము. 12

చ. హరుఁడొకరుండు దక్కనిఁక ॰ నన్యు లొసంగఁగఁజాల రివ్వరం
బరయు మునీంద్ర! శంకరుఁ డ॰నాదిలయుండు పరాత్పరుండు నీ
వనుసముమీఁ దుగా నియమ॰మారసి యాహరునిఁ॒ భజించినన్
బినుదతఁ డీయఁగాఁగలఁడు ॰ పేరిమి నిట్టివరంబు నింబుగన్. 13

క. అనినుడిని యాతఁడరిగెను, మునివర్యుండంత మోద॰మున నానిమిష
మ్మ్మనఁ దపమారంభము, నొనఁ॰చి భజియించుచుండె॰నుమరాజధరున్. 14

గీ. అన్నపానంబులను బాసి ॰ యభ్రపునండె
డెందమును జక్కఁ జేర్చి యే ॰ కొందలంబు
లేకయుండెఁ దడవుకా॰మేకనియతి
ముని; యతనిపైన వల్మీక॰మును దనర్చె. 15

గీ. వజ్రసూచీముఖంబులై ॰ వనరు కీట
ముల తెగల్ గమ్మ్మికొని నెత్తు ॰ రులను ద్రావి
మూఁగియుండె నసృజ్మాంస॰ములును జర్మ
మును లయంబొందె నొక్క॒ యె॰ముకలు మిగిలె. 16

మత్తకోకిల: అంతఁ దా జగదీశ్వరుం డవు ॰ డాదరంబు భరంబునన్
గాంతతోఁ బ్రమథాళితో సుమ॰నఃకదంబకరాజితో
నెంతయేని మహామునీంద్రస॰మిద్ధబృందముతోడనుఁ॒
వింతగాఁ జనుదెంచి యిచ్చెద ॰ వేఁడు మిష్ట వరంబునాని. 17

చ. కడఁగి సమాధిఁజెంది తన ♦ కాయమునందు మనంబులేక నె
ప్పుడు శివపాదపద్మములఁ ♦ బొందుగ ధారణనొందియున్న న
క్కడిఁది మునీశ్వరుండు శితి♦కంఠ నుడిన్ వినకున్న నంత
శంభుఁడు తన పాణిపద్మమున ♦ ముట్టి మునీంద్రుని మస్త మర్మిలిన్. 18

ఆ. అపుడు గనులుదెఱచి♦యత్తాపసాగ్రణి, శివునిచరణములకుఁ ♦ జేరి మ్రొక్కి
వరముఁగోరు మిడెద ♦ బాడబనల్లజ! యని శివుండు వలుక ♦ నంత మునియు.

క. పరమశివ! నుతు నయోనిజు, నుచిరు నవినాశు నీదు ♦ లోకగువానిన్
బరమకృప నిమ్ము మురిసెద, వర మిదియే సర్వలోక♦వంద్యపదాబ్జా! 20

వ. అనిన లోకనాథుం డిట్లనియె.

మత్తకోకిల: ఓ మునీశ్వర! యట్టులేన్ మిను ♦ మున్న తాత్మ! రయంబునన్
నీ మనోరథసిద్ధిగా నిఁక ♦ నే నయోనిజమూర్తినై
ప్రేమమొప్ప జనింతు నాశపు ♦ పేరులేక యెసంగు న
ట్లోము నన్నిఁక దండివోదు మ♦హూచ్చకీర్తి లెలర్పఁగా. 21

గీ అని మహాదేవుఁ డంత నం♦తర్ధిఁజెంది
నమ్మునియు నాశ్రమముఁజేరి ♦ యందు మునుల
కభవవరదాన మెఱిఁగింప ♦ నంద ఱపుడు
మురిసి రెంతేని నానంద♦భరమెసంగ. 22

—* నందికేశ్వర జననము *—

గీ, కొంతకాలం బెదుగుసూచి ♦ యంత మౌని
జన్న మొక్కఁ డొనర్పఁగా ♦ స్వాంతమందుఁ
దలఁచి మఖశాల నిర్మింప♦దలఁచుటయును
సంతనె శివాంశతో బాలుఁ ♦ డవతరించె. 23

క. తరుణేందుకిరీటముతో, సురుచిరభస్మానులిప్తశుభ్రతనువుతో
వరభుజచతుష్టయముతో, హరువుగ బాలకుఁడు పొడమె ♦ హరునంశముతోన్.

క. విరులుగురిసె శివుపైఁ గి,న్నరులును గంధర్వజనులు ♦ నాడెంబుగఁ బా
డిరి పలుకుచెలువ నలువయు, సిరియు హరియు శివయు శివుఁడు♦చేరి వేడ్కన్.

గీ. నుతియు నింద్రుండు మున్నగు ♦ సురలు మునులు
చేరి వచ్చి శిశుఁజూచి ♦ చెలఁగి మునిని

డజ్జనకుఁ గాంచి మిగుల సంతసముఁ జెంది
మెచ్చి తమ తమ నెలవుల ♦ కిచ్చఁ జనిరి. 26

ఉ. అంత మునీశ్వరుండు సుతు ♦ నక్కునఁ నెక్కొని స్వీయమాశ్రమం
బెంతయు వేడ్కఁ జేర్చ శిశు ♦ వీశ్వరరూపముఁ బాసి బాలుఁడై
వింతగఁ గన్పడి ముని యు ♦ వేగఁ గనుంగొని యించు కాత్మలోఁ
జింతిలి జాతకర్మమును ♦ జేసి మునీంద్రుల సమ్మతంబునన్. 27

గీ. నంద మొసఁగినవాఁడౌట ♦ నంది యనుచు
నామకరణం బొనర్చి నా♦నావిధార్థ
సంచయము నెమ్మిమై యర్థి♦జనుల కిచ్చి
తనియఁ జేసి ముదంబునఁ ♦ దనరుచుండె 28

క. ఐదవయేఁ డుపనయనము, నాదటనొనరించి దేశి♦కాగ్రణులకడన్
వేదాధ్యయనారంభము, మోదమున నొనర్పఁ♦జేయ మునియతఁడంతన్. 29

క. సాంగములగు వేదమ్ములఁ, గీతకళల్ సుశాస్త్ర ♦ షట్కము నెంతే
బొంగుచుఁ గడుసులుపుగఁ బూ, ర్తిం గావించెను గరంబ♦రిదిఁ జెందఁ గురుల్. 30

వ. అట్లు.

గీ. దాఁటె నాతేఱు లంత స♦ప్తమ సమయది
జరుగుచుండఁగ నొకనాఁ డు♦షస్సునందు
ఘనులు మిత్రావరుణులు నా♦మనులువారిఁ
జేరవచ్చినఁ గనుఁగొని ♦ చెలఁగి వేగ. 31

క. బుడుతండను దానుశిలా, దుఁడు నవ్వారలను గొల్చి♦తుష్టిగ నన్నుంబిడి
కుడువఁ జేసి రంతనె, యడరుచు నర్భకునిఁ గాంచి ♦ యనిరిటు వారల్. 32

క. ముని! యీపాపఁడు వదువుల, ననువరిఁ జేసొనెడు నాయు♦వరయఁగ నస
దై కనుపడెడు దీనఁ జెంతయు, వనరక తెలియంగనొప్పు♦భావములోనన్. 33

వ. అనిచెప్పి యంతనే వారు యథేచ్ఛంజనిరి శిలాదముని యవ్వారి వదనంబున
గడువిషాదంబుఁ జెంది కుమారుఁ జూచి ఘోరంబుగ విలపించుచున్నంత నంది
నిజజనకున్ బొడఁగాంచి యిట్లనియె.

చ. వనరెదవేల తండ్రి! వెఱ♦వన్ బని లేదొకకీడు నాకెటన్
బొనరదు కాలుఁడేనియును ♦ భూతము లెవ్వియునేని నన్ను డా

యను దగవింకఁదాల్మిఁగొను ♦ మల్మటఁబాయు మనంగ నంత న
మ్మ్నిని విని యిట్టి తేఁకువను ♦ బూనఁట యెందలిదండిచేవగున్. 35

క. చదువునననుగాని యెక్కుఁడు, చదురగు తపసుననుగాని ♦ జగమున మి త్తిన్
బొదువఁబడ కెట్టులేనియు, బ్రదికినవా రెవ్వరయ్య ♦ పట్టి! చెపుమా! 36

వ. అనిన నంది యిట్లనియె.

క. చదువుననుగాక యెక్కుఁడు, చదురగు తపముననుగాక ♦ జనకా! మి త్తిన్
బొదువఁబడకేను రూఢిగ, బ్రదికెద జముగిట్టినట్టి ♦ భర్గుని కరుణన్. 37

చ. సెలవు నొసంగు దీవెనను ♦ జేయుము హాయెద శర్వుఁ గొల్వఁగా
నలఘుతపోనిధాన! యన ♦ నమ్మ్నిని సంతస మొంది నిన్ను నె
ప్డలయఁగనీక సాఁకు పర♦మాత్మ శివుండఁక నీవు చెచ్చెరన్
బలితపుఁ దాపసవ్రతముఁ ♦ బన్ని గడింపు చిరాయురున్నతుల్. 38

క. అని యానతీయ నందియుఁ, దన తండ్రికిఁ దాతకును ము♦దమ్మున జోతల్
పొనరించి దివ్యధుని ప్ర,క్క నున్న విపినంబుఁజేరి♦శడఁగెఁ దపంబున్. 39

గీ. రుద్రజప మొనరించుచు♦రూఢిమీఱఁ, బరమకరుణాసముద్రునిఁ ♦ బార్వతీశు
మదినిఁ గుదురుగనిల్పి స♦మర్చనంబు, చేయుచుండ నచిరమం♦దశ్రీగళుండు

—* శివుఁడు నందికేశునకుఁ బ్రత్యక్షమగుట *—

క. ఉమతోడుతఁ బ్రమథగణ, ప్రముఖులతో సకలదివిజ♦వర్గముతో మో
దము మీఱఁగ మునిసుతుఁ నా, శ్రమమునఁబొడసూపి బాలుఁ♦జక్కఁగని కృపన్

క. నందిశిరంబునఁ జెయి నా, నందంబున నునిచి వేగ ♦ నాయన! వరమీ
యం దరిసినాఁడఁ జెప్పు ప, సందుగ నీ యభిమతముల ♦ జంకక యనుఁడున్.

క. శైలాది యంత శివుపద, నాళీకంబుల కెఱిగి ఘ♦నశ్రుతిశిఖల
జాలఁగ నజరానిధనుని, నీలగ్రీవుని నుతించె ♦ నేరిమిదనరన్. 43

గీ. అంత శంకరుఁ డొంతేని ♦ యాదరమున
నందిఁ జేకొని కౌగిటఁ ♦ జెంది శివను
గణములను గాంచి యత్యంత ♦ కౌతుకమున
నందితో నిట్టు లనఁ బ్రీమ♦చిందఁ బడిగ. 44

ఉ. నీకు జరామృతుల్ గలుగు నీ సుత! యెన్నఁడునేని నీవిఁకన్
నా కొసఁగై తనర్చెద వసేశ్వరమూర్తివి దివ్యమూర్తివై
శోకములన్ రుజన్ గనక శోభిలుచుండెద వెల్లకాలమున్
నాకడనుండుఁ డీవు నిఁక నాయన నాయన నాయనల్ రహిఁ. 45

కీ. ఇట్లుచెప్పి శిరంబున నెసఁగు హేమ
కమలహారము శైలాది గళమునందు
వేసినంతనె యతఁడును వెలసెఁ బంచ
ముఖుఁడు త్రినయనుఁడును దశభుజుఁడు నగుచు. 46

కీ. శర్వుఁ డావెటనే తన జడలనున్న, హారనిర్మలమగు వారి నంజలిన్ ఘటించి నందిప ఘన్ జల్లెఁ మించిజలము, లైదునదులయిప్రవహించి నక్కజముగ.

వ. అయ్యైవి యైదును త్రిస్రోత, జటోదక, స్వర్ణోదక, జంబూనది వృషధ్వని, యని యైదు నామంబులఁ బరిఁగుచు నచ్ఛోదకంబులు మహావేగంబులునై జపేశ్వర సన్నిధానంబునఁ బ్రవహించుచు రాణించె. నీపంచనదులఁ గృతాభిషేకుఁడై జపేశ్వరు నర్చించి నట్లే డీశ్వరనాయఁడ్యాఁబు నొందు నందు నంది యంబులే దిఁక శంభుఁడు శాంభవీ జూచి చేపీ! యిబ్బాలకుని గణేంద్రునిగా నభిషేకింపనెంచెద నీవెట్లు దలంచెదవనిన నాడగన్మాత యిట్లనియె.

కీ. దేవ! యల్లే యొనర్పు నఁటికి గణాధి, పత్యపట్టాభిషేక మీ బాలకుండు
నాసుతుండగు నెంతయు వాసిఁజెందు, నీదయామృతరసవృష్టి నిండి నగడ.

వ. అనినంత శివుండు గణపాలురన్ గనుఁగొని.

కీ. నంది నాపుత్రుఁ డితఁడు మీ యందఱకును
విభుఁడు పూజ్యుఁడు మీరిపు డీనిఁబూని
చేయుఁ డభిషేక మెంతయుఁ జెలువుమీఱ
నేటినుండియు మిము నేలు నేర్మి నితఁడు 50

— * నందికేశ పట్టాభిషేక వివాహములు *—

వ అని సెలవిచ్చిన నవ్వారలెల్ల సకలసన్నాహంబు లొనర్చి నందిన్ గారవించి యభిషేకించి రనంతరంబునఁ బరమేశ్వరానుమతితో సర్వసుపర్వు లేతెంచి

కీ. హరివిరించనులునుహరి హయుడు తక్కఁ, దిక్పతులును రవీందులా దివ్యమూర్తు
లెల్ల నందికి యభిషేక మింపుదనరఁ, జేసి శిరసుల నంజలుల్ చేర్చిరపుడు. 52

గీ. అభవుఁడంత మనుత్తులఁయుఁగుఱాతు,దీటగు సుకీర్తియను వానిఁ దెచ్చినంది
కొసఁగఁజేసియొనర్పించెఁనుపయనుంబు, సకలమునులును సురలును,సంతసింప.

వ. మఱియు నయ్యవసరంబున

సీ. చందురువెలుఁగులఁజానుమీఱెసుసిత, చ్ఛత్రం బొకండును ' జామరద్వ
యమువానిఁబట్టెడుఁనట్టి సుపర్వీచ, యమ్మును భర్మసిం'హాసనంబు
రవ్వలకెంపులఁరాణమీఱిన హేమ, మకుటాదిభూషణనికరములును
దేవి కంఠమునుండిఁతీసియిచ్చిన నాణి, ముత్యాలదండయుఁమురుపుదనరు

గీ. పసిఁడిదండయుఁ బొండుర ' భద్రగజము
కఁడు బలీవర్ద మల్లసిం'గంపుఁజెక్కి
మమరు బంగారు తేరు ర'యమున నంది
కొసఁగె జగదీశ్వరుండు పెం ' పెసఁగు కరుణ. 54

క. నందియుఁ దత్సతియును బా,లేందుధరున కార్యకును ద్రు'హిణునకునుం
గోవిందున కడుగులపైఁబడి, వందనములొనర్చిరపుడు ' వాసిదలిర్పన్. 55

క. అత్తఱి శివుండుఁ బేముడి, హత్తగ శైలాదికిట్టు ' లనియెఁగుమారా!
యిత్తన్వి సుకీర్తియు నీ,చిత్తమురంజింపఁజేయుఁ ' జెలిమి మెఱయఁగన్. 56

క. నీవును నీదువెలందియుఁ, బావనుఁడు శిలాదమౌని'పతి తత్సుతయున్
నావాసంబున నుండుఁడు, శ్రీవెలయ సుఖములమీకుఁ ' జేకుఱఁజేతున్. 57

క. నాకిష్టుఁడవై మంతిరి, వై కడిఁది బలంబువెలయ ' బాటువునై యీ
లోకములకెల్ల జేతవు,నై కడుపూజ్యుండవగుచు ' నలరెదు వత్సా! 58

గీ. నీదు తండ్రియుఁ జాతయు ' నాదుగణము
లందుఁ బ్రాముఖ్యతంజెంది ' యుందురిఁకను
నేనెచటనుందు నీవందు ' నిలువు మీవు
నెటవసించిన నేనందు ' నెగడి యుందు. 59

వ. అనినంత మృడానియు వరంబులీయనెంచి నందికేశున్ జూచి యిట్లనియె. 60

క. నేనును వరముల నిచ్చెద, మానసవాంఛలను దెల్పు'మా! పుత్త్ర! యనం
గా నంది నీపదద్వయి, మానక తగు భక్తినొసఁగు'మా! జననీ! యనెన్. 61

వ. అంత సఖలాండేశ్వరి తథాస్తని యొసంగి భక్తితోఁగూడ నాతనికిన్ దత్సతికిన్ దివ్యభోగభాగ్యంబులను బుత్రపౌత్రాభివృద్ధి ననుగ్రహించె నంత శివుండు, నంది కేశుని సాన్వయంబుగ సభాంధవంబుగ నిజస్థానంబుఁజేర్చుకొని సుఖంబుగ నుంచె. హరివిరించనాది సకలనిర్వాణులు మున్నగువారు సంతసించి శివానుగ్రహంబుం బ్రశంసింపుచు నిజధామంబులకరిగిరి. ఇది నంది కేశావతారచరిత్రం బియ్యది మీకెఱింగించితి. 62

క. ఈలీల నెవ్వఁడేని య,లోలమతిన్ వినినఁ జదువ ♦ లోకసుఖంబుల్
జాలఁబడసి పరమందున, నీలగ్రీవుని పదంబు ♦ నెయ్యొనుఁ మానుల్! 63

వ. ఇఁకను శ్రీ భైరవలీల నెఱింగించెద వినుండు.

—* శ్రీ భైరవ లీల *—

చ. మానులును నిర్జరోత్తములు ♦ మున్నొకమారు హిరణ్యశైలమం
దనువుగఁ గొల్వునం దమరు ♦ నబ్జజుఁ గాంచి నమస్కరించి పా
వన! కరుణాభిరామ! నిను ♦ ప్రార్థనచేసెదమయ్య యీ జగ
మ్మున నిఁక నవ్యయంబయిన ♦ పొంకపుఁ దత్త్వముఁ దేదొ తెల్పుమా! 64

క. అని యడిగిన వారలఁ గని, వనజాసనుఁ డవుడు ఖండపరశుని మాయన్
బెనఁగొని యప్పరతత్త్వం,బును దెలియక యిట్టులనియె ♦ మోహితబుద్ధిన్. 65

ఉ. నేననుఁడీ జగంబులకు ♦ నిక్కపుఁ గర్తను నీశ్వరుండనున్
నేన సమస్తశక్తులకు ♦ నేర్మిఁబ్రభవర్తకుఁడన్ నివర్తనం
బేనె యొనర్తుఁ బుట్టుటయు♦నీల్గుట యన్నది నేనెఱుంగ నె
వ్వీనె ననశ్వరంబయిన ♦ యీశ్వరతత్త్వము నిశ్చమానసుల్! 66

క. ననుభావింపుం డిట్టుల, నన విని సైరింప కంది ♦ యలరిన నారా
యణునంశమైన క్రతుఁ డి, ట్లనియెను గడు నాగ్రహమున ♦ నబ్జజుతోడన్.

క. ఎఱుఁగక పరతత్త్వంబిటు, నెఱిదొరఁగి వచించెదేల ♦ నేన విభుఁడ నం
చఱిముఱిగా వీరల ముం, దఱి ననుచితమిద్ది యరయ ♦ శామరసభవా! 68

చ. పొరిఁబొరి నీజగంబులను ♦ బుట్టఁగఁజేసితి నేనకాదె! యీ
శ్వరుఁడను యజ్ఞపూరుషుఁడ ♦ సర్వము నేలెడువాఁడ నేన ని
బ్బరమగు తత్త్వమారయుము ♦ పన్నగ నిందరిలోన నిష్ణు పె
ద్దటికముఁ జూపఁబోకు మిటు ♦ తప్పులు పల్కకు నీరజోద్భవా! 69

క. అని యిటు నిద్దఱునున్ వా, దొనరించి యద్దాని మాని ♦ యొప్పగ శ్రుతులన్
గని తమదు తారతమ్యం, బునుఁజూచి యడిగిరిట్లు ♦ పూనికతోడన్. 70

క. ఎందునుబ్రమాణములు మీ, యందుఁగలదు నమ్మకము రఁ♦యమునని గచుములన్
పొందెతిఁగి యవ్యయంబగు, కందువతి త్వం బదేదొ ♦ కడఁగిచెపు డిఁకన్. 71

వ. అని యడిగిన విధివిష్ణుల కవ్వానిఁగో ముందుగ ఋగ్వేదం బిట్లనియె.

క. ఎవ్వనిలోపల జగములు, నివ్వటిలునీ సర్వమెవని ♦ నేర్మినడచు నిం
కెవ్వనిఁ బరత త్వముగా, నవ్విజ్ఞులు చెపుదురొకఁడె ♦ యగు రుద్రుఁడొగిన్.

వ. యజుర్వేదం బిట్లనియె.

క. ఎవఁడెల్ల జన్నముల యో,గవిధానంబునను గొలువఁ♦గాఁబడెడు సతం
బెవఁడిడె మాయెడఁ బ్రాణా, ణ్యవిభవయుతఁడొకఁడె త త్వ♦మగుశివుఁడరయన్

వ. సామవేదం బిట్లనియె.

కీ. ఎవనిచేతను దిరిగెడు ♦ నెల్లవిశ్వ
మెవని యోగులు గొలుతురు ♦ హృదయమందు
నెవని తేజంబుచే విశ్వ ♦ మెల్ల వెలుఁగు
నాత్మలోచనుఁడే యవ్య♦యమగు జోతి. 71

వ. అథర్వణవేదం బిట్లనియె.

కీ. ఎవనిఁజూతురు భక్తితో ♦ నెల్ల జనము
లాతతానుగ్రహముఁగోరి ♦ యర్థులగుచు
నెవఁడు భక్తుల దుఃఖంబు ♦ లొక్కఁజేయు
నతఁడె యవ్యయత త్వమా ♦ సథవ్యుఁడరయ. 72

క. ఈలాఁగున నోలగమున, నాలుగువేదములు చెప్ప ♦ నాళీకభవుం
డాలక్ష్మీశుఁడు కడుమో, దలమున్లై పలికిరిట్లు ♦ నాగమములతో 73

ఉ. నిచ్చలు నాతితోఁ గలసి ♦ నేరిమిఁబాసి శ్మశానభూమిలో
మెచ్చుచుఁ గ్రీడసేయు నొకఁ♦ డేలిమిలేదు దిగంబరుండు పె
న్మచ్చికతోడఁ జిల్వలను ♦ మైధరియించి ప్రమోదమొందు నే
హెచ్చును జూచి త త్వమని ♦ యీశునిఁజెప్పితి రీరిఁకన్ శ్రుతుల్! 74

వ. అనంత సకలవేదశిరోభూషణంబును సకలవేదాగ్రపాఠ్యమానంబును నగు
ప్రణవంబు మూర్తిమంతంబై పద్మి యవ్వారి కిట్లనియె. 75

క. శివుఁ డాత్మభిన్నమై తగు, నువిదను నెపుడేనిఁ గలియఁ ♦ డొప్పగ వినుఁడీ!
శివ యాత్మశక్తి వారి కొ,దవునే భేదం బొకండె ♦ తత్త్వమరయఁగాన్. 76

గీ. శివుని నెడఁబాసి యమరదు ♦ శివ యటులనె
శివను నెడఁబాసి యొనరఁడు ♦ శివుఁ డెపుడును
వారి కన్యోన్యభేద మొ'ప్పట్ల లేదు
చంద్ర చంద్రికలకుఁబోలె ♦ జగమునందు. 77

వ. మఱియు లీలా మూర్తులగు నవ్వారి విహారంబు లోకాభ్యుదయకారణంబై యల రారుననిన మోహతిమిరంబుఁ బాయకయ న్న నాహరివిరించుల యగ్రమందు.

ఆ. తేజమొకఁడ పొడమె ♦ దిక్చక్రమెల్లను, నాకసంబుఁ బుడమి ♦ నావరించె
నందుఁ బురుషుఁ డొక్కఁ'డావిర్భవించెను, ఫాలలోచనుఁడు త్రి'శూలధరుఁడు.

చ. కమలజుఁ డీదుభూషణని ♦ గ్ధిక్కు నఁ జూచి మదంబుడంబు పె
ల్లమరఁగ నిట్లబల్కె ♦ వినుఁ ♦ మర్భక! నాయలికస్థలంబునన్
గొమరుఁడవై జనించితివి ♦ కూరిమి రుద్రుఁడటంచు మున్నె నా
మము బొనరించినాఁడ ననుఁ ♦ మంచిగఁ గొల్వ మనుగ్రహించెదన్. ౮౦

గీ. అని గడున్ గరువంబుతో ♦ నడరు నలువ
తీరుఁగని యీశ్వరుం డప్డు ♦ భూరిరోష
భరితుఁడై భైరవాకృతిఁ ♦ బరఁగు పురుషుఁ
బొడమఁజేసెను నొనని నద్భుతముగాఁగ. 81

వ. అంత నతండు

— * శ్రీ భైరవ ప్రాదుర్భావము *—

ఉ. బంగరురంగులన్ దనరి ♦ భాసిలు మేలి జటాచయంబుతో
నింగిని నేలనుఁ దెసల ♦ నిండి లయాభ్రనినాదమట్లు బల్
భంగుల మోయు నాడమరు ♦ భాసురఘోషముతోఁ గృశానుదృ
క్పంగతభీషణార్చుల ప్ర'కాశముతో నుదయించి ప్రేల్మిడిన్. 82

గీ. పరమశివు నాజ్ఞఁ జేకొని'పంకజభవు, పంచమశిరంబుఁ గొనగోటఁ'బట్టిచిదిమె
సింధుశేంద్రము దా సర'సీవనంబు, డాసి యరవిందమును లీలఁ ♦ గోసినట్లు.

—* శ్రీ భైరవుఁడు బ్రహ్మదేవుని పంచమ శిరంబును ద్రుంచుట *—

క. దోసం బేయుంగంబునఁ, జేసెనొ యద్దానిఁబట్టి ♦ శిక్షించుటయే
వాసియగుఁగాన నవ్విధి, దోసపుఁ బంచమశిరంబుఁ ♦ ద్రుంచెఁ గడువడిన్. 84

గీ. అంత యజ్ఞతనుండగు ♦ నబ్జనయనుఁ, డడలి రుద్రానువాళంబు ♦ లవుడు చదివె
నలువయును నార్తుఁడై కడు♦నలఁగికలఁగి, బెదరి శతరుద్రపాఠంబు♦బిట్టొనర్చె.

వ. అపుడు దయామయుండును భక్తవత్సలుండునగు మహాదేవుండు హరివిరించుల
భయంబుడిపి యనుగ్రహంబుఁ జూపి భైరవునిఁజూచి యిట్లనియె. 86

క. ఈ యజ్ఞపురుషుఁడగు హరి, యీ యరవిందోద్భవుండు ♦ నెపుడును నీకున్
బాయంగరాని పూజ్యులు, నీయకు వీరి కిఁక నీడుఁ ♦ జేయుము చెలిమిన్.

గీ. కాలుఁ డట్టుల రాజిలు ♦ కారణమున
కాలరాజను పేరొంది ♦ కాలఁగలవు
మతియు విశ్వము భరియించు ♦ బిరుదపౌట
భైరవుం డను పేరున ♦ భాసిలుదువు. 88

ఉ. కాలుని గుండెకున్ బెదరుఁ ♦ గల్గఁగఁజేయుటఁ గాలభైరవా
ఖ్యాలలితుండవౌదువు బళగమ్మున భక్తజనంబులోని పా
పాలను ద్రుంగిచేయుటను♦బట్టి కడున్ గలుపాదనాఖ్యనున్
మేలుగ నొందఁగాఁగల వ♦మేయు చరిత్ర! పవిత్ర! నీవిఁకన్. 89

గీ. ఇఁకను దుష్టాత్మకులనెల్ల ♦ నెపుడు మర్దనంబుచేయుటచే భువ♦నంబులందు
గరిమనామర్దనాఖ్య నొ♦నరఁగఁజెంది, ఖ్యాతిఁగాంతువు లోకక♦ల్యాణమూర్తి!

వ. ఇంకను

గీ. వైధసంభైయలకు నీక♦పాలమొంది, బ్రహ్మహత్యాపనోదనా♦ర్థంబు వ్రతము
లోకమున కెఱిఁగింపుచు ♦ వీరభిక్షఁ, గొనుచుఁ గాపాలికవ్రతం♦బునఁ జరింపు.

శివుఁడు బ్రహ్మహత్యాపరిహారార్థమై భైరవుని భూప్రదక్షిణంబు చేయుమనుట

వ. అని యట్లు భైరవున కుపదేశించి యా సమయంబునందు.

సీ. కెంజాయవలువలు ♦ కెంపుపూదండలు, కెంపుగంధములు బల్ ♦ సొంపుగూర్మి
మిట్టపల్వారుసతో♦మీఱు వెన్నాల్కతో, మొకమెంతో వికృతమై♦బుగులుసేయ

అగ్గిజోతులఁబోలు ♦ నిగ్గుగల్గినయట్టి, కన్నుగ్రుడ్లమిగుల నక్కజముఁగూర్ప
నిడివైన కత్తిని♦నెత్తిపున్కనుగీలు, దోయి ధరించిబల్ ♦ దుష్టిమొనఁగ

కీ. దగయడఁగ మాటిమాటికిం♦బగు రుధిరముఁ
ద్రావుచుఁ భైరవునకును ♦దలకు దనరఁ
జేయుఁగా గర్జనంబును ♦ జేయుచున్న
బ్రహ్మహత్యను సృజియించె ♦ భర్గుఁడవుడు. 92

ఆ. ఓకరాళి! నీవు ♦ నీకాలభైరవు, వెనుకఁ దిరుగుచుండ ♦ వెరవుతోడఁ
గాశినెవుడు చేరుఁ ♦ గాలరాజీతఁడు, విడువుమంతవఱకు ♦ వెన్నుఁదగులుమీకి

వ. అనిచెప్పి యంతర్ధానంబుచెందె హరివిరించు లాత్మపదంబులకరిగి రంత భైర
వుండును శివోక్తప్రకారంబుగఁ గాపాలికవ్రతంబు ననుష్ఠించుచు సకలభువ
నంబులఁ ద్రుమ్మలుచు నఖలపుణ్యతీర్థంబులఁ గ్రుంకుచునున్నను బ్రహ్మ
హత్య పాయక వెంటనంటియుండె నట్లొక్కనాఁడు.

—* భైరవుఁడు వైకుంఠమున కేగుట *—

క, వైకుంఠపురికిఁ జనుడుఁ, శ్రీకాంతుం డెదురువచ్చి ♦ చేరి చరణనా
ళీకములకు మ్రొక్కిడి ను, శ్లోకముల నుతించి రమను ♦ జూచియిటులనెన్. 95

మ, చెలువా! చూచితె! దేవదేవుని విభున్ ♦ శ్రీకాంతు శేఖాంతరో
జ్జ్వలపింగోరుజటాకలాపమకుటున్ ♦ శశ్వజ్జగన్మండలీ
విలసత్సర్గకలాభిరక్షణలయా♦భిప్రీతకేళీవరున్
జ్వలదగ్నిప్రతిమానునూ ఘనకృపా ♦ శ్లాఘ్యోకచారిత్రినిన్. 96

చ, కలికిరో! ధన్యవైతివిటు ♦ గాలగలుగ్గని యేను ధన్యుఁడన్
జలజవిలోచనా! యితఁడె ♦ సర్వజగద్రచనాస్పదుండు కా
కలుఁడు విభుండు యోగివరి♦చందన మాత్మ సమస్తభూతతో
టుల కిటువంటి దైవము ♦ డున్ గృపఁజేయుతెఱుఁ బున్న మెంతయో. 97

కీ. ఎవనినామముఁ దలఁచిన ♦ నెల్లవారి, కీతనువ్యధలన్నియు ♦ నిగిరిపోవు
అట్టిదేవర తనువొంది ♦ యిట్టుడాసె, రూపమెద్దియులేకున్న♦రూపరివలె.

కీ. నళినములఁబోలె నిడువైన ♦ నాదుకనులు
చెలియరో! యిందు నిందుశ♦కలశిరస్కు-

హరునిఁగని పండువొంది ధన్యంబులయ్యె
నహహా! మనదైన భాగ్యమెంతనఁగ వచ్చు. 99

గీ. ఇట్టు లిందిరతోఁ బల్కి ♦ చుట్టువాలు
దొర మహాదేవుఁ గనుఁగొని ♦ దోయిలొంది
యడిగె నిదియేమి వేసమో ♦ యభవ! దెల్పు
బిచ్చమేటికిఁ గొనెదిట్లు ♦ ప్రియము మెఱయ. 100

వ. అనిన భైరవుండు వెన్నునకిట్లనియె.

గీ. నలువపంచమమస్తంబు ♦ నఖముచేతఁ
జిదిమి వేసితిఁ గావున ♦ శ్రీవిభుండ!
పాపపరిహారమునకిట్లు ♦ వ్రతముఁబూని
తిరుగుచుంటిని సకలదిగ్దేశములను. 101

వ. అనిన మహేశ్వరుని వచనంబువిని గోవిందుఁడల్లన నగి శిరంబువంచి యిట్లు బలికెదేవా! ప్రభుండవగునీవెట్లు తలపెట్టిన నట్లొనర్పు మైనను. 102

ఆ. నన్నుమాయచేతనలఁగఁజేయకు దేవ!, నీదుసెలవుచేత ♦ నేను గల్ప
కల్పమందుఁ బొడముఁగాఁ జేయుచుంటిని, బొడ్డుతెమ్మివిధిస♦ముత్కరముల.

క. పొరిఁబొరి మముబోటుల దు, స్తరమగు నీమాయచేతఁ ♦ దద్దయు నొంచనీ
వార! యిట్లొనరించెద పిది, యెఱిఁగితినే హృదయమందు ♦ నెనకంబెసఁగన్.

చ. విలయదినంబునన్ దొడరి ♦ విశ్వములన్నియుఁ జక్కఁడంతు వ
వ్వలనున వేల్పులన్ మునుల ♦ శాపలఁబట్టి వధింపకుందువే
బలితవు బ్రహ్మహత్యదవు ♦ పాతక మెందునదూఱు దేవ! నీ
తలఁ పిటుగాక పాపములు ♦ దాఁకొనునే నిను లోకపావనా! 105

క. కడచిన బ్రహ్మలవునుకలు, బెడఁగుగ నీ కంఠహార♦విలసితము లివే
కడపితివెట నా దోసము, లుడురాజకలాపరిష్కృ♦తోజ్జ్వలమకుటా! 106

గీ. కడఁగి పంచమహాపాత♦కములఁ జేసి
యును విభూ! నీదు నామంబు♦లను దలంచి
నాశమొనరించు నాపాప♦రాశి జనుఁడు
నీకు దోసంబు లెటఁగమ్ము ♦ నీలకంఠ! 107

క. ధన్యుండనైతి నేనును, ధన్యయు నాసిరియు నీదు ♦ దరిసెనమున నా
ధన్యులగు యోగులును నే, మాన్యుని దరిసింపలేక ♦ మరగుదు రెదలో.

—* విష్ణుమూర్తి పనుపున లక్ష్మీదేవి భైరవున కమృతభిక్ష నిచ్చుట *—

ఆ. ఇట్లు వలికి హరుని ♦ యింగిత మారసి, రమకు సన్న సేయఁ ♦ గమలనయనుఁ
డంత లక్ష్మి దెచ్చి ♦ యమృతభిక్షొన్నంబు, హరుకరస్థపాత్ర♦యందు నిడియె.

వ. అంత మహావిష్ణువు భైరవదేవునితెనుకనున్న బ్రహ్మహత్యఁ గాంచియిట్లనియె.

క. ఏటికి పరమేశ్వరుఁ బరి,పాటిగ నిటువెనుకఁ దగిలి ♦ పరఁగెద వికనీ
చోట్నువిడి యెందునేనియు, నీటుగఁ జరియింపుపొమ్ము ♦ నీకిష్టముగన్. 111

వ. అనుడు బ్రహ్మహత్య యిట్లనియె.

క. ఇమ్మహచేఁ బరమేశు ము,దమ్మున సేవించుచుంటి ♦ దైత్యాంతక!
నాకెమ్మెయి హరుదరిసెన మి,ట్లిమ్మెనయుఁ బవిత్రనగుదు♦ నెంతయు నేనిన్.

వ. అనిచెప్పి యద్దివ్యకాంతాదేవునితెన్నాడియే యుండెనంత భగవానుండగు భైరవుండు నారాయణుని ప్రహ్వీభూతభావంబునకును గరంబలరి లక్ష్మీనారాయణుల కభీష్టవరంబులిచ్చి యచ్చోట్నువదలి యనేక పుణ్యతీర్థంబులను సేవించుచు నొక్కనాఁడు భాగీరథీతటీ శ్రీశాశీపురిన్ బ్రవేశింపుడు. 118

—* భైరవుఁడు గాశిన్ జేరఁగా బ్రహ్మహత్య పాతాళమునఁబడుట *—

క. కెవ్వునననుచి భయంబున, నవ్వీఱిడి బ్రహ్మహత్య ♦ హా హా యనుచున్
జివ్వునఁ బిలువుల దరిఁబడె, నవ్వైధసకర్పరంబు ♦ నవనిన్ బడియెన్. 114

వ. అంత భైరవుండును మహాహర్షంబున విశ్వేశ్వరుని యనుమతితోఁ గాశీవాసులకెల్ల రక్షకుండై యందుఁగావురంబుండెఁ గపాలవిమోచనతీర్థంబు దన్నాశ్రయించిన వారలకు సకలాఘంబుల బోఁజిమ్ముచు హరుసమ్మోసంగు నీయుపాఖ్యానంబుఁ బదివిన వినిన సకలాభీష్టంబులు చేకుఱఁగల వీకశరభావతారలీల నెఱింగింతు వినుండని సూతుం డిట్లనియె.

—* శ్రీ శరభావతార లీల *—

క. మును గమఠప్రముఖులను, త్తనువులయెడ శివుఁడు విష్ణు♦ దర్పమడఁచి సాఁ
కినయట్లు వచించితి వ, ద్భుతచరితం బానుపూర్వి♦గాఁ జెపు మనఘా! 116

శా. అనఁడు సూతుఁడు విని వారి ధనియెఁ దొల్లి
శివుఁడు హరికిచ్చపాది ప్రసిద్ధభయద
రూపముల నిగ్రహించి యూటోపమణచె
నందు నృహరినిజయము రుచ్యంబు వినుఁడు. 117

మ. మును మానీంద్రుఁడు కశ్యపుండు దితి నేపున్మీఱు పుత్త్రద్వయిన్
గనినన్ వార లుదగ్రమూర్తులయి లోకగ్రామముల్ వేఁవఁగా
ననువొప్పన్ హరి సూకరాకృతి హిరణ్యాక్షున్ వడిన్ గిట్టె నం
తని తద్భ్రాతి హిరణ్యపూర్వకశిపూద్దండుండు చండాకృతిన్. 118

చ. హరిని వధింప నెంచి వనజాసనుఁగూరిచి నిష్ఠఁ బేర్చి య
త్యురుతరతాపసవ్రతము నెన్నఁగ నెంతయు మెప్పుఁగూర్చి స
త్వర మసమానభూరిబల వైభవముల్ దగఁ జెంది యుల్లస
త్తరభుజవీర్యసంపద నశాంతము దిక్కులఁగెల్చి పెల్చనన్. 119

ఉ. తునిమెద నిష్ణు నిష్ణు నతిదుర్లభయుద్ధజయిష్ణుఁ గీటడం
తును మునిరాజసిన్ దివిజ ధూర్వహకోటిని నేటుమీఱి నా
జనకుఁ జిత్తశాంతి నొక చందమునన్ బొనరింతు నాదు కీ
ర్తిని నలుదిక్కులన్ మిగులఁ దేఁదరిలన్ వెలయింతు ప్రేల్మిడిన్. 120

గీ. అనుచు వైకుంఠమునకేగి యబ్జనయనుఁ
దపియఁబోవుడు వారి వాని దర్పమెఱిఁగి
మతిలోనొక్కటి మొఱఁగు బట్టి మట్టువెట్టఁ
దలఁచి యగుపట్టకున్న నా దైత్యుఁడేఁచి. 121

గీ. భీతివై పాఱిపోయె గోవిందుఁడెటకొ
యింకనవ్వాని వెదకుట యేటికనుచుఁ
జక్రస్వారాజ్యమును గైవసంబుఁ జేసి
కొని వసించెను క్షోణపు రిని ముదమున. 122

ఉ. మీఁదటఁ గొన్ని నాళ్ళకు నమేయగుణాఢ్యుఁడు తత్సుతుండు ప్ర
హ్లాదుఁడు విష్ణుభక్తి ననయంబు ప్రియంబుగఁ జేయ వాని బల్
భాదలపెట్టు నయ్యసుర పాసంను నంతముసేయ స్తంభమం
దాదట నారసింహతనుఁడై వనజాతుఁడు దోఁచి యుద్ధతిన్ 123

చ. పొగరడఁగన్ హిరణ్యకశిపున్ వడిఁబట్టి నిజోరులందుఁ జే
రఁగఁగొని సాంధ్యవేళ నఖరప్రతతిన్ హృదయంబు వ్రచ్చిపెఁ
బగఁదెగటార్చె వానిపరివారము లొక్కటఁ బుట్టుముట్ట బి
ట్టగు కినుకన్ వధించి భృశమార్చె ముఖాచ్ఛలజ్వాల లొప్పఁగానన్. 124

వ. అంత

క. దుందుభిరవముల ననిమిష,బృందం బొనరించె లోకభీకరుఁడగు నా
తుందుమురుకక్షసుని మృతి,కిం దనిసియుఁ దనియరై రొగిన్ సురవర్యుల్. 125

మ. అతిలోకంబయి లోకభీనిడు నృహార్యౌస్యమున్ గాంచి యా
తతభీతిన్ దవులన్ వసించి రమరుల్ ♦ దాఁ బద్మసంవాస యు
ద్భుతమా నాథునిమూర్తిఁజూచి వెఱచెన్ ♦ భూతార్థి నీక్షించి వా
కృతిముఖ్యుల్ హరిఁదేర్పఁబంచిరి వెసన్ ♦ బ్రహ్లాదు భక్తోత్తమున్. 126

క. ఆతఁడును డాసి నృహరికిఁ, బ్రీతిన్ జోతలనుసల్పి ♦ ప్రియసంస్తుతులన్
జేతమునకెక్క సల్పఁగ, శీతలమతిఁజెంది యా నృసింహుం డంతన్. 127

మ. తనహస్తంబును భక్తమస్తకమునన్ దాఁజేర్చి యాలింగనం
బును సల్పెన్ ముఖపావకార్చులతతుల్ ♦ మున్నున్నయట్లున్నఁ గ
న్గొని సంతోషముఁదక్క యుక్కఱి సురల్ గోడెవ్విధిన్ బాయునం
చొనరన్ శంకరుఁ జేరఁబోయిరి వి పత్యుద్రేకవిద్రావకన్. 128

ఆ. పరమశివుని యంఘ్రి ♦ సరసీరుహద్వయి, కెఱఁగి లోకసుఖము ♦ నిచ్చగించి
యిట్లు విన్నవించి ♦ రెలమిమై శ్రీమహా, దేవ! దేవదేవ! ♦ దీనపాల!

—* దేవతలు శివునిఁజేరి నృసింహమూర్తికి శాంతిఁగూర్పుమని ప్రార్థించుట *—

ఆ. పెక్కుతడవ లీవు ♦ పెనుదుఃఖములఁ బాపి, కనికరమున మమ్ముఁ గాచితయ్య!
యిపుడు నృహరిప్రకృతికితపునాఁదించి, తొంటియట్ల మరువుఁదుసురుపిపి.

చ. కడలి మథింపఁగా భువనకాండవినాశనహేతువై కడున్
బొడమినయట్టి జ్వాలమునఁ ♦ బొంకమడంగిన మమ్ము నాపదన్
జెడనియటుల్ కృపన్ విషముఁ ♦ జెచ్చెరఁ గంఠమునందుఁ జేర్చి మె
ప్పుడుగను సాకలేదొకో యకుంఠితశక్తిఁ బ్రసన్నవత్సలా! 131

కీ. అనుచు దామోదరోదంత ♦ మంతమనవి
చేసి శాంతినిఁ గోరు రా♦జీవగర్భ

ముఖ్యులన్ గాంచి తద్విధ మునకు మనసు
నొచ్చి నరహరిగర్వంబుఁ బుచ్చఁ గడఁగి. 182

చ. తనయుని వీరభద్రుని నెదఁ దలఁపంగ నతండు దత్క్షణం
బునఁ జనుదెంచి రుద్రునకు ప్రొక్కి కృతాంజలియై ప్రియంబునన్
ననుఁ దలఁపన్ బనేమి భువనప్రభు! వేగమె యానతీయుమా
ఘనమగు నీప్రసాదమును గానఁగఁ జేయుము యీయెడన్ ననున్. 183

—* శివుఁడు వీరభద్రునకు నృసింహావతార శాంతిని గుఱించి చెప్పుట *—

క. అను వీరభద్ర నుడులను, విని ప్రేముడి నిట్టులనియె విశ్వవిభుండీ
యనిమిషుల శకాలంబున, నొనరెను భీ యెంతయేని యుడుపుము దానిన్.

క. నరహార్యనలము మండెడు, దురాపమై దాని నార్పు దోర్బలమున ముం
దఱి హితమును గఱపు మతం, డరయనిచోఁ జూపు మద్భయదభావంబుగ.

గీ. సూక్ష్మమున సూక్ష్మమును నీక స్థూలతేజ
మునను స్థూలంబు హరియించి పుత్త్రి! తెమ్ము
నృహరి వక్త్రంబునున్ గృత్తినీ మదాజ్ఞ
గొనుము చనుమన నజ్జేత కూర్మిమీఱి. 186

చ. మురిసి యటుల్ పొనర్తునని ప్రొక్కి నిజానుదరోత్కరంబు సం
బరమున నార్వఁగా దనుజమర్దనుఁ డున్నెడ కేగుదెంచుడున్
హరి గనియెన్ వివక్షతిమిరాపహ శతార్కవిభాసమానదు
ర్ధరమహనీయతేజు నతిదర్పనృసింహసమూహపూజితున్. 187

శా. మాద్యద్వీరసహస్రసంయుతు బలోన్మత్తారివిధ్వంసన
ప్రౌద్యద్భైరవగర్జితున్ జలధరప్రోన్నిద్రగాత్రోజ్జ్వలున్
ఖద్యోతేందుహిరణ్యవీర్యనయనున్ గ్లౌఃఖండదంష్ట్రాంకురున్
సద్యస్కాలజగత్త్రయక్షయకర స్ఫారాగ్నిసంకాశునిన్. 188

క. పురుహూత ధనుఃఖండ, స్ఫురదురుసుభూలతాధ్య శుభ్రశశికలా
పరిశోభితావతంసున్, బరికించెను నృహరి యవర పరశివమూర్తిన్.

చం. వారినిన్ డాసి మహేశనూనుఁడు మహోగ్రదంబుతో నిట్లనెన్
సరసీజాక్ష! జగంబులన్ మనువ విశ్వగ్రస్తచేమున్ను నే

ర్పణవంగాఁబడినట్లు గాఢకరుణా పాథోధివై పెక్కుమా
ర్గిరవొప్పంగ విపత్తులఁ గడపి నీ పీ క్ష్వముల్ ప్రోవవే. 140

— * వీరభద్రుఁడు నృసింహునకు సామోక్తుల శాంతింపుమనుట * —

సీ. అటుజలజంబవై హయశిరస్కుఁడఁగూల్చి, పరమేష్ఠి కిడితివి ప్రాఁబలుకుల
కచ్ఛపమూర్తివై కవ్వపుగిరిమోచి, యొదరఁజేసితివి పీయూషమబ్ధి
సింగారిపడుచవై జేళ్ల కిడితి వా, యమృతంబు రాకాసు లరిదిఁజెంద
కిటివై హిరణ్యాక్షుఁగట్టి చంపితివి రాఁ, బట్టితి వభిపాల్ పడఁగనీక

ఆ. ఇపుడు నరహరిమూర్తివై యీ హిరణ్య, కశిపుని వధించి సకలలోక ప్రతతుల
కాలుఁబ్రహ్లాదు రక్షించి పాఢకీర్తి, దనరఁజేసితి వాదంద్ర తారకముగ.

క. శింభక్తుఁడవగు నీకీ, భువి నధికుఁడు లేఁడు లేఁడు పో లెడువాఁడున్
భువనములకెల్ల నీవె ప్ర, భవుఁడవు ప్రభుడవు మహాప్ర భావుఁడ వెందున్.

ఆ. ఎప్పఁడెపుడీ జగములకు పొప్పతిప్ప, లుప్పతిల్లునొ యరసి నీ వప్పుడపుడు
భువి నవతరించి యవ్వానిఁ బొలియఁజేసి, సాకుచుందువు ధర్మరక్షైకచతుర!

ఉ. పాతకుఁడో దితిప్రసవపాంసనుఁ డంతముజెందెఁ దత్సుతుం
డాతురతన్ దొరంగి సుఖమందె నిలింపులు చెంది రిష్టముల్
ఖ్యాతిగడించె సీతను విఁకన్ ద్వరగా నవసంహరింపు ని
ర్భీతిగ నెల్లవారలుపొరిగి సుఖయింతు రనంతకాలముల్. 144

క. అని యిటుల శాంతముగ నా డిన వీరుని మృదుభణితుల పొందమునం దాఁ
గొనక కతినోక్తులను రయ, మునఁ బల్కె రదములఁబెదరు పుట్టించు చిటుల్.

— * నృసింహమూర్తి వీరభద్రుని గీసి సంహరించుట * —

క. ఎందుండి వచ్చితివో! నీ, వందే నరియింపు పొమ్మ్ల పాపరతనయా! నా
కిందు హితోక్తుల నడుమునకు, డిందఁగఁజేతును జగముఁ గడిందిఁ బఁ మునన్.

చ. జగముల కేను నాయకుఁడ పాసకుఁడన్ జెఱుతుఁనీ ప్రపంచమున్
మగుఁడ సృజింతుఁ బెంతు నిఁక పూనుఁడు నాకొక శస్త్ర మీస్త వే
ఱుగ నొకఁ డెందులేఁడు వినుపూఢిగ నాదు ప్రసాదమొ ది చ
క్కఁగ సకలమ్మ్ల స్వాస్థ్యమును పాంచి రహించును సర్వశక్తతన్. 147

క. కలిమియుఁ దెలివి విభూతియు, బలమునుగల సర్వవస్తు వర్గమును మదిన్
దెలియుము మామక తేజో, విలసితమని యెల్లయెడల ♦ విశ్వతలమునన్. 148

క. కర్తను విష్టపకోటికి, భర్తను సకలాబ్జజాండ పాళికి నింకన్.
హర్తను సర్వమున కిటుల్, నేర్తురె లాఁతులు మదీయ ♦ నిపుణత నెఱుఁగన్.

గీ. విధులను నిషేధములను వే ఱ్వేఱ చూపి
ధర ప్రవృత్తి నివృత్తులఁ ♦ దనరఁజేసి
యీ సకలలోకములనెల్ల ♦ నేలుచుందు
నాకుఁ గఱవఁగవచ్చితే ♦ లోకహితము. 150

ఉ. పొక్కిలితమ్మి యందఁ జనిఁ ♦ బుట్టఁగఁజేసితి నెక్కుడైన యీ
చక్కని వేదరాశి నిడి ♦ సర్వజగంబుల సంతరించు నే
ర్పెక్కుడు వేడ్కనిచ్చితి మఁ♦తెవ్వఁడు నాకెన? నే స్వతంత్రుఁడన్
నిక్కమెఱుంగువారు గమ♦నింతురు నా యసమాననంపదన్. 151

ఉ. కావున సర్వశక్తులకుఁ ♦ గారణమై యలరారు నన్ను నీ
భావమునం దెఱింగి వెడ ♦ వల్కులమాని నమస్కరించి వే
నీ విపుడేగు మిం దిఁకను ♦ నిల్వకు చేట్పడఁబోకు వీఁకరన్
నావుడు వీరభద్రుఁడు మ♦నంబున నల్లక పల్కెనిట్టులన్. 152

— * వీరభద్రుఁడు నృసింహునిపైఁ గోపించి భాషించుట *—

చ. ఎఱుఁగవె లోకనాయకుని ♦ యెల్లరకున్ హరుఁడైనవాని యి
ట్లతిముతి వెట్టిపల్కులను ♦ నాడుట నీసరివాని కొప్పునే
మఱచితివే మహేశు నస♦మానమహామహిమాభిరాము మేల్
తెఱఁగుఁ దలంపు కీడ్వడకు ♦ తెంపరి! యుడ్గుము దంభవాక్యముల్. 153

ఉ. నీయవతారముల్ నిలుప ♦ నేరిమిగల్గెనె నీకు వీఁకమై
భాయఁగఁజేయఁడే శివుఁడు ♦ పాయనిదర్పమెసంగు వాని నీ
వాయెడరున్ దలంప వివు ♦ డాయత దుఃఖము దారసిల్లెఁ నే
సాయకునర్ప వచ్చితిని ♦ స్వాంతమునందుఁ దలంపు నానుడుల్. 154

చ. ప్రకృతివి నీవు పూరుషుఁడు ♦ భర్తుఁడు నీయెడ వీర్యముంవఁదా
వకమగు నాభివద్మమున ♦ బ్రహ్మజనించెను లోకసృష్టికా

తుకమున నాతఁడున్ దపసు ♦ ధూర్జటిఁగూర్చి యొనర్పఁ బద్మజా
లికమున నుద్భవించె నిజలీల దనర్పఁగఁ జంద్రమౌళియున్. 155

ఉ. ఆహరుఁ డిప్డు నిన్నుఁ దెగ♦టార్పఁగఁ బంచెను లోకరక్షకై
యోహరి! మంచిమాటలకు ♦ నొప్పిన మే లటుగాక యుండినన్
దాహము చేసెదన్ నిను ని♦తాంతరుపాయతవహ్నికీలలన్
మోహమునొంది వాఁడ్నిదఁ♦మున్ పొనరించిన నొప్పునే యిటుల్. 156

క నీకూర్మకపాలంబుల, నీకిటిదంష్ట్రలను బేర్మి ♦ నీలగళుఁడు దాఁ
జేకొని ధరించు నిపుడును, శ్రీకాంతా! మఱచెదేల ♦ చింతింపు మెదన్. 157

మ. ప్రతిహారంబున నీనృసింహశిరమున్ ♦ బ్రస్ఫారరత్నంబుగాఁ
గుతుకంబొప్పఁగఁ జేర్చి కంఠమున నుఁగుం డింపుమైఁదాల్చు నీ
సుతుఁడో బ్రహ్మ శిరంబుఁ ద్రుంచి దురిత♦క్షోభంబు బోకార్చె ని
ట్లతిదర్పం బిది యేల నీకు నృహరీ! ♦ యజ్ఞాతతత్వాత్మతన్. 158

క. ఉపకారము సాధులయెడ, నుపయోగించు నెడఁ జక్క♦నొప్పుగరంబా
యుపకారం బన్యులయెఁ, డపకారముగాఁగమాఱు ♦ నరయుము నృహరీ! 159

క. కావిఁకఁగర్తవు భర్తవు, గావు హరీ! హర్తవెపుడు ♦ గావుదెలియుమీ
యేవలనరయక పల్కితి, వీవు స్వతంత్రుఁడవుగా వి♦కెందేనియునున్. 160

క. ముమ్మరిచక్రమ్మట్టుల, నమ్మన్మథహరుని యిచ్ఛ ♦ నఖిలాకృతులన్
గిమ్మనక యవతరించుదు, విమ్మహి నరకేసరీ! మ♦హేశ వశుఁడవై. 161

ఆ. దడ్డయజ్ఞమందుఁ ♦ దానకోద్ధతిని నేఁ, జూచినాఁడ నీవు ♦ చూడలేదె?
పద్మనయన! యనిని? ♦ భాసిపోవఁగలేదె, యేలయెఱిఁగియెఱిఁగి♦యిట్లు దొడర.

గీ. తామసుఁడవౌట మున్నీట ♦ దండశూక
తల్పమం దెప్డు గాఢని♦ద్రావశుండ
వగుచునుందువు పరమాత్మ ♦ నరయఁజాల
వసురసంహృతి నీకుఁ దో♦డగును హరుఁడు. 162

ఆ. చక్రపాణి! నీవు ♦ చక్ర మెవ్వరిచేతఁ, బడసినావొ! యట్టి ♦ పరమశివుని
మఱచి యిట్టులాడ ♦ మరియాదొకో! చద్ది, తిన్నరేవు మఱచి ♦ తెగడనగునె?

క. మున్ను దధీచిమునీంద్రుఁడు, సన్నుతుఁడు మహేశభక్త♦సత్తముఁ డాజిన్
నిన్నమరులతో గెల్చెను, బన్నము చెందితివి నాఁటి ♦ వస యెఱుఁగ వెదన్.

చ. విభుఁ డఖలేశ్వరేశ్వరుఁడు ♦ విశ్వనిదానుఁడు సర్వశాసకుం
డభవుఁ డనంతవిక్రముఁడు ♦ హంత, హిరణ్మయమూర్తి, దుస్సహం
ప్రభుఁడు స్వతంత్రుఁ డజరుఁడు ♦ భైరవపక్షిమృగస్వరూపుఁ డా
ప్రభునివిధం బెదన్ దెలిసి ♦ పంకజలోచన! శాంతిఁ జెందుమా! 165

క. లేకున్న మహాభైరవు, ఢాకకు గురియగుదు విపు డిటన్ దథోక్తిధా
ఖ్యాకంబగు మృత్యువు నీ,పైకుటికి వారించు వినుము♦పద్మునుము నటుల్.

—* శరభావిర్భావము *—

మ. అన నంతన్ విని యన్నిశాచరహరుం ♦ డత్యంతరుష్టాత్ముఁడై
ఘనరోమంబున మించి యభ్రునుని వీఁకన్ బట్టి గీటార్చుఁబూ
నిక్కని నెట్టొందెనో యన్ని మేషమున నింగిన్ గోటితీక్ష్ణాంశుసం
జనితానూన మహాస్నముత్కరము లుత్సైర్భంగి శోభిల్ల గాన్. 167

ఉ. కాదది సౌరమగ్నిజము ♦ కాదు సుధాకరమూర్తి జంబునున్
గాదు తటిత్ప్రభూతమును ♦ గాదు మహాభరితాంబ రౌజసుల్
గాదు పమానవర్జితము ♦ గాలహరౌజము సర్వతేజముల్
పాదుగ నండడంగి కను♦పట్టఁగడున్ గడు ఘోరరూపమై 168

గీ. అంత వేలుపు లెంతయు ♦ నక్కజముగఁ
జూచుచుండఁగ వ్యక్తమై ♦ తోఁచె బరము
శివునిసంహారతనువు జే♦జేలు జయజ
యధ్వనులు చేసిరెక్కుడు ♦ హర్షమునను. 169

వ. అంత.

*సీ. వేలకుమించిన ♦ వెలయు హస్తములందు, వివిధాయుధంబులు ♦ విస్తరిలఁగ
విరివిమీఱిన జటా♦విసరమధ్యంబున, దరుణేందు శేఖరం♦బఱవు దనర

---

* శివపురాణే శతరుద్రసంహితాయాం ద్వాదశాధ్యాయే —

మహాప్రభాహ్యుజ్జ్వలి । శ్చన్ద్రార్ధ కృతశేఖరః । పమృద్ధోగశతకోటి । పక్షాభ్యాం చంచువాద్యిజః।
అతితీక్ష్ణో మహాదంష్ట్రో । వజ్రతుల్య నఖాయుధః । కంకేకాలో మహాకాయ। శ్చతుష్పాద్వపుస్సహ
మన్నిభః । యుగాన్తోద్యతలేమార్క । భీమఘంటారవస్వనః । వహ్నిపీత కపిత్యాగ్ని । వ్యాపృత్త
వయవత్రయః । స్ఫుటదంష్ట్రో ధరోష్టశ్చ । హుంకారసనవిస్ఫోటః । ఊర్ధ్వగ్రీవ స్వరూపశ్చ।
క్ష్యాగ్ర ఆకర్ణభూనహ । వారిస్తద్దర్శనాదేవ । సనష్ట బలవిక్రమః । బిభ్రద్ధాతు సహస్రాణి

కడుబలిష్ఠంబయి ♦ క్రాలెడు తనవున, జెక్కలునున్ జంచు ♦ వుక్కునిగుడ
పదునాఱువన్నెల ♦ బంగారుకన్నను, మిన్నయైయలరారు ♦ పన్నెమెఱయ

గీ. వజ్రములఁబోలు నఖములు ♦ వాసినెసఁగ
మిగులఁ దీక్ష్ణంపు దంష్ట్రలు ♦ బుగులుగొలుప
నలుక రెయిలికెడు నేత్రత్రయంబువెలయఁ
గంఠమున మేచకచ్ఛాయ ♦ గడలుకొనఁగ. 170

సీ. ప్రళయకాలానల ♦ ప్రతిభటద్యుతులు చూ,డ్కుల కెంతయేని సం ♦ కోచమొదవ
కల్పాంతజీమూత ♦ గాఢభయదనాద, హుంకారశబ్దంబు ♦ జంకునొసఁగ
స్పష్టదంష్ట్రాధరో ♦ ష్ఠంబైన వక్త్రంబు, బ్రహ్మాండకబళన ♦ ప్రౌఢిఁ దెలుప
అతి నిష్ఠురములైన ♦ యష్టపాదంబులు, హారిదష్టకశంబు ♦ లాక్రమింప

గీ. భూమలముడితోడ నొప్పి ♦ స్ఫార్జదుగ్ర,వన్యభరదీప్తదృష్టుల ♦ మంటలెగయ
నృహరి దర్పంబు శూన్యమై ♦ నేలకొదుగ, శరభమూర్తిగనంబడె ♦ సత్వరమున.

క హరి తద్దర్శనముననే, కరమరుదుగ బలము సడలి ♦ గగ్గోల్పడి భా
స్కర ఖద్యోతములకువలె, తెరమెఱఁగి నిజాస్త్రమయము ♦ తప్పదనుకొనెన్.

మ. శరభేశానుఁడు విక్రమించి నిజపక్షద్వంద్వభూతంబుగన్
హరినాథ్యంఘ్రులఁ జీల్చి పున్చమున జంఘాంకంబులంగట్టి బం
ధురహస్తావళితోడఁ దద్భుజములన్ ♦ నొప్పించుచున్ బట్టి దు
ర్ధరపౌనర్భవధార వక్షమున ♦ స్తారంబుగా వ్రచ్చుచుక. 178

రధ: ఖద్యోత విభ్రమం । అథ విధిమ్యా పక్షాభ్యాం । వాఖిపాదాన్వితారయన్ । పాదాన్బంధ ఫుచ్ఛేన । బాహుభ్యాం బాహుమండలం । భిన్దన్నరసి బాహుభ్యా । స్నిజ్రాహ హారోహారం । తతోఽగర్జశ్చ ఖగమ । ద్వైనాన్సనఖమ హీర్షిభి:। సహసైనా భయాద్విష్ణుం। సహిత్యేన యివోరగం। ఉద్ధిప్యో త్థిప్యసంస్యాన్యా । నిపాత్యో చనిపత్యేచ । ఉడ్డీయోడ్డీయ భగవాన్ । పక్షభూత విమోహితం । హరింహన్తు వృషభం । వివేశాన్త యాశ్వరం । అయయా స్తం నురాస్సర్వే । నమో వాశ్యే నతుష్టువు: । ప్రణేమూస్సాదరం ప్రీత్యా। బ్రహ్మాద్యాశ్చ మునీశ్వరా:। నీయమాన: పరవశం । దీనవక్త్ర: కృతాంజలి: । తుష్టావ పరమేశానం । హాస్తం లాలితోత్కరై: । నామ్నామష్ట శతేనైవ । స్తుత్వైతం మృడమేవచ । పునశ్చ ప్రార్థయామాస । నృసింహ శ్శరభేశ్వరం। యదాయదా మమాజ్ఞేయం । మతిసాన్యద్దర్వదూషితా । తిదాతదా పనేతవ్య । త్వయైవ పరమేశ్వర ॥

నంది శ్వర ఉవాచ ॥ ఏవం విజ్ఞాపయస్వీత్యా । శంకరం నరకేసరి । నత్వాశర్వో భవద్విష్ణు । ర్జీవితాంత పరాజిత: । తద్వక్త్రం శేషగాత్రాస్తం । కృత్వా సర్వస్వనిగ్రహం । శక్తియుక్తం తదీయాంగం । వీరభద్రోఽహరత్తదా ॥ నంది శ్వర ఉవాచ॥ అథబ్రహ్మ దయోదేవా । ఓంకారథం రూపమాస్థితం । తుష్టువు: శంకరం దేవం । సర్వలోకైక శంకరం ॥

క. శ్యేనము పన్నగముఁబలెఁ, దా నరహరి నొడిసి మిన్ను ♦ దటిసి బహువిధో
డ్డీనవిపాతశతంబులఁ, బ్రాణాంతదశన్ బొనర్చి ♦ పటుదర్పమునన్. 174

—* నృసింహావతార శాంతి *—

గీ. హరికి సమ్మోహ ముడిపి శాంతాత్మకునిగ
హరుఁ డొనర్చెను బ్రహ్మాది ♦ సురలు మురిసి
యాదరంబున లలితాష్ట♦రాళి నిట్లు
ధ్యాన మొనరించి యలరించి ♦ రా మహేశు. 175

క. హర! సంసారభయంబుల, హరియించుటఁజేసి హరుఁడ♦వైతివి మఱియున్
హరినివుడు నిగ్రహించుట, హరిహరుఁడవటంచుఁ బరఁగె ♦ దయ్యనుహాత్మా!

వ. మఱియును.

సీ. అష్టమూర్తులచేత ♦ నఖిలపరిపంచంబు, విధజించి ధరియించి ♦ వెలసినావు
కల్పంబులోంది ప్రు♦ళ్కఁగఁగాంచి మమ్ము గ,ట్టెక్కించి పేర్మించి♦యేలినావు
పంచకృత్యముల ♦ నర్పుచి రచించుచు, సరియొక్కరుఁడు లేక♦సాకినావు
సచ్చిదానంద ల♦క్షణుఁడవై ఘనుఁడవై, నిర్వికారుఁడవై ♦ నగడినావు.

ఓ. సత్యరూప! పరిభూ! పాద్మజ! ♦ సన్నిధాన!, విబుధనాయక! విశ్వేశ!♦వేదవేద్య!
దీనబంధూ! ప్రభూసి ధు♦ర్ధృతనవెందు, శరభమూ♦ర్తి! నర్పిజాండ♦చక్రవర్తి!

క. కమలాక్ష కమలజన్మ, పరిముఖామరవరుల మునులఁ ♦ బఱుపతి! నీవే
కర్మమునొయి సృష్టిచేసితి, వమితతపోదృశ్యభాస్వ♦రాయుత తేజా! 178

వ. అంత నరహరియును.

మ. విరిసెన్ మోహనుదాంధకారము లస♦ద్విజ్ఞానభానూదయం
బరుసంబొప్పఁగఁ జేకురెన్ శుభము సం♦పాదిస్తిచె దేవేశ! ముం
దఱ నెవ్వేనియు మోహమిట్లు పొనఁగన్ ♦ దచ్ఛాంతిఁ గావించి సు
స్థిరకారుణ్యము నాపయిన్ బరపుమూ ♦ చేమాఱ్పుఁ గావించెదన్. 179

చ. అన వినిశంకరుండు గడు ♦ హర్షమునొంది నృసింహ! నీవు నా
వనపున దైత్యులన్ జదిపి ♦ పాలనసేతువు లోకరాజి జీ
వననిధియందు జీవనము ♦ వైఖరి నాయెడఁ జెందియుండు వి
ధను యశమొందు మక్షయము♦గా నరవిందదళాయతేక్షణా! 180

వ. అంత వీరభద్రుండు శివాజ్ఞ సేసి హరి యభీష్టప్రకారంబు గడంగి. 181

ఆ. నట్టులేక వేగ ♦ నరకేసరి శిరంబు, గత్తిఁదెతికి నఱికి ♦ కృత్తినొలిచి
హారునకొసఁగె శ్రీశుఁ♦డానరహరి తను, వంతఁబాసి నీర♦జాతుఁడయ్యె. 182

వ. అనంతరంబు శివుఁడు నృసింహకృత్తిధరుండై తదీయకుండమూలాభూషితుండై నిజగణంబులుగొల్వ రాజతాద్రిన్ జేరె. వనజాతుండును దక్కిన సురవ్రు లెల్లరు జగచ్ఛాంతి కలరి శివుని వినుతింపుచుఁ దమ స్థానంబుల కేగిరి. 183

—* ఫలశ్రుతి *—

గీ. హారభవచరిత్ర మీయది ♦ చదువ వినిన
భయములను బాపు నవమృత్యు ♦ బాధ మాన్పు
వ్యాధులను గొట్టు శత్రుసం♦హతుల గిట్టు
సకల సుఖములఁ జేకూర్చి ♦ సాఁపు వినుఁడు. 184

క. మఱియును ధూకఁపాపులఁ, గరవృష్ట్యల్పాతివృష్టి ♦ కష్టంబులయం
దురువాతోల్కావాతము,ల రహిఁ జదివిచేనియుఁ దొ♦లఁగు నవ్వి వెసఁగా.

గీ. ఆర్ద్ర జలపూర్ణశి వసమి ♦ నీశ్వరోత్పన్నముల శివలింగ సంస్థాప♦నముల నీమ
హాగతిఁ జెప్పఁజేసి పా♦రాయణంబొనర్చ శివసన్నిధికిఁగార♦ణముగఁదనరు.

—* యజ్ఞేశ్వర లీల *—

ఉ. మున్నసుధార్థులై సురలు ♦ బుణ్యజనుల్ గలశార్ణవంబు న
త్యున్నతితోఁ మథింపఁదొలి ♦ నుద్భవమయ్యె మహావిషంబు దా
నన్నెఱిఁ బాసి కీడ్వడిపి ♦ నాకధరుక్ శివుఁడేరిమ్రొక్కి యా
పన్నులమైతి మీఁ♦దమయుఁ♦బాపి మమున్ బ్రదికింపు మీశ్వరా! 187

క. ఇంచుకనీవిఁక జాగొన,ర్పించినఁ జచ్చెదము నంద్ర♦రేఖామఖుటా!
కాంచి జగమ్ములు చెలఁగుట, గొంచక వెగిరము ప్రోవు ♦ గోపతినాథా! 188

చ. అని యరవింద భవనము♦ఖామరులెల్లరు రక్కసుల్ మునుల్
నినరుచుఁ దన్ను వేఁడ నత ♦ వత్సలుఁడా శివుఁడవ్విసంబుఁ జే
కొని వడిమ్రింగి కంఠమునఁ ♦ గూరిమిమై ధరియించె నంత వే
దనవిడి వాసు శంకరు ను♦ద్ధారుఁ గడున్ గొనియాడి రున్నతిన్. 189

ఆ. గరిమ నఱుతనిట్లు కాలకూటముఁ దాల్చి, కడఁగి శివుఁడు నీల కంఠుఁడగుఁడు
నీలకంఠ! యనుచు నేర్పునఁ బిలిచిరి, పరమమునులు సురలు బరమశివుని.

గీ. పాలసంద్రంబుమరల జే జేలు రక్కసులును జేరి మథింపఁగా సురభి వెల్ల
యేన్గు శ్రీదేవి యచ్చర లిగురుఁబోండ్లు, నిక్కు వీనులజక్కి జనించెనందు.

క. హరిశ్రీదేవిని గొనియెన్, సురపతి గొనె వెల్ల యేన్గు సురభినిగొని రా
దరమున మునులిక జక్కని, మరియుచు బలిదనుజుఁడొంటె భూరిప్రీతిన్.

గీ. అంత నమృతఘటం బుద యంబునొందె
శ్రీపతి యనుగ్రహమున జే జేలు దావి
రసురులెల్లరుఁ గనుచుండి రందు నొక్క
రాహువును దావె దేవవర్గమునఁ దూతి. 193

చ. చందురు కన్నసన్న హరి చక్రముతోఁ దలఁద్రుంచె వాని నా
తుందుడుకండు మ్రింగకయె తుండము మొండెము సిద్ధమౌరి యా
సొంది సుధాకరున్ రవిని నుక్కుఱఁబట్టి గ్రసించుచుండు ద
క్కందఱు రక్కసుల్ వనరి యాతురులై కడుఁ గడ్డమంటఁ జే 194

వ. ఆయుధంబులఁ ధరియించి సురలతోఁ ఢీకొని పోరిత మ్మొనరింపుము. 195

క. శ్రీవిభుని సాయముండుట, దైవతసాయకులు సుధను తాగుటఁ జే సు
శ్రీవిక్రమమున దైతే, యావళి నోడింపఁ బఱచి రహిపదము సురుల్. 196

గీ. దాన నెంతేని గరువంబుఁ బూని సురలు
మిన్నుచూచుచుఁ బెచ్చుగ మెలఁగుచున్నఁ
గాంచి యడురాజమౌళి యుక్కసటుఁదీర్చి
నొక్కనాఁ డొక్క యుక్తురూ పొందివేగ. 197

ఉత్సాహ: పసిఁడిమలకుఁ జేరి యట సుపర్వవితతిఁ గన్గొనన్
బసమెయి న్నిలింపు లెంతో ప్రౌఢగర్వ మేర్పడన్
బిసరుహాక్షుతోడఁ గూడి బింకముల్ గడున్ జవం
బెసఁగఁగొట్టుచున్న డాసి యిట్టులనియె యుక్తుఁడున్. 198

క. ఏమిది పదరెద రింతకు, నేమియొనర్చితిరి సెప్పుఁడీ నాకన సు
త్రామముఖు లనిరి యుక్తున, కీమాడ్కి నహామికఁ బెద్ద డెలుఁగేర్పడఁగాన్.

చ. కడలి మథించి శ్రీరమను ♦ గల్పకభూజముఁ గామధేనువున్
బెడఁగగు నశ్వరత్నమును ♦ వెల్లనియేనుఁగు మానికంబులన్
కడుఁగృశమైన నెన్నడుము ♦ కల్కిచనుంగవ లొవ్వ చెల్వలన్
గుడుచుటకున్ సుధాఘటముఁ ♦ గొంటిమి యీహరి యేము నున్నతిన్. 200

చ. పలలము మెక్కినట్టి యల ♦ బాలిశులోర్వక మమ్మెదిర్చినన్
జలమునఁ బట్టిచంపితిమి ♦ చక్కది యక్కదిలేక రక్కసుల్
పొలిసిరి కొందఱొక్క వెఱ♦పున్ గొని పాతరియూరఁ గాలయం
బిలనిఁక మమ్మెదుర్చుటకు ♦ నెవ్వరు చాలుదురన్న నాతఁడున్. 201

ఉ. సరియె యటులైన నంతకుఁ ♦ జాలువారె
యైన నొకనుడి వినుఁడు ♦ మీరధికబలులు
పూనికఁ గాంచి కదల్పుఁడీ ♦ పూరిరెమ్మి
ననుచు నొకతృణముంచెఁ ద♦డ్రగమందు. 202

....* దేవతలు గడ్డిపరకను గదల్పలేకపోవుట *....

వ. అంత నవ్వారద్దిగాంచి గరువంబున నూర్పునను ముఖపవనంబునను చేతుల నాయుధంబుల మహాస్త్రంబులఁ గదల్పలేక యాకులపాటుఁ జెంది వెకలులై తడఁబడి యుక్కుఁబోసి గ్రుక్కిళ్ళు మ్రింగుచున్నంగాంచి యంబరవాణి పెద్ద యెలుంగుతో నిట్లులనియె. 203

ఉ. మోసముఁ జెందినారిటులు ♦ ముగ్ధశశాంకధరుండె యట్టుఁడ
వ్వేసముఁ జూచి మోసపడి ♦ వీఱిడులైతిరికన్ దలంపుఁడీ
భాసిలు లోకపుంజములఁ ♦ బాయకసల్పియు సాకి మల్పునా
యీసరుఁడంచుఁ జిత్తముల ♦ నింతయు నేనియు దేవనాయకుల్! 204

క. అని యుపదేశించిన వా,రనువుగ నపు డరసి వేగ ♦ యజ్ఞేశ్వరపా
వన చరణములకు మ్రొక్కిడి, ఘనముగ నుతియించి రిట్లు ♦ కరుణాంచితులై.

—* దేవతలు యజ్ఞుని శివునిగా నెఱింగి వినుతించుట *—

చ. ఎఱుఁగక గోతిలోఁ బడితి ♦ మీశ్వర! తప్పు సహింపు మిప్పు డం
దఱిమదమూఢ హారించి విత♦తంబగు నీదు ననుగ్రహంబు సం
బరమునుఁ జెందఁజేసితివి ♦ వల్మలు నీయెదుటన్ ప్రభల్భముల్
బఱపితి మన్ని రోజార్వడగుఁ ♦ జాలక పాలక! సర్వశాసకా! 206

గీ. సర్వమున కీవె కర్తవు ♦ సర్వశక్తు
లకుఁ బ్రవర్తకుఁడవు నివ♦ర్తకుఁడ వెందు
అద్వయంబగు పరమాత్మ ♦ వయ్య! నీవు
నిన్నుఁ దెలియఁగఁగలమె ♦ మన్నింపు మీఁకను. 207

క. అని వినుతించిన శర్వుఁడు, వనజాక్షిప్రముఖ దివ్య♦వర్గమునకు భో
ధనఁజేసి వినయవర్ధితఁ, జనియెన్ శైలాసమునకుఁ ♦ జయ్యన నంతన్. 208

గీ. ఎవ్వఁడేనియు నీలీల ♦ నెంతయేని
భక్తిఁ జదివిన నవ్వాఁడు ♦ పాపజాల
మెడసి యిష్టార్థములఁ జెందు ♦ నీఁకనుఁ బరమ
శివుని దివ్యప్రసాదంబుఁ ♦ జేకొనును నిల. 209

వ. ఇట్లు యజ్ఞేశ్వరలీల నెఱిఁగించితి నీఁక దుర్వాసోముస్యవతార లీల నుపన్య
సింతు వినుండని సూతుఁడు మునుల కిట్లనియె. 210

....* దుర్వాసోముస్యవతారలీల *....

క. అత్రియను నొక్కమునివై, ధాత్రీఁడు బుధమిత్రుఁ డిద్ధతరభాసురచా
రిత్రుఁడు సద్గుణ మణిగణ, పాత్రుం డనసూయనాఁగఁ ♦ బణతియుఁదానున్.

గీ. పుత్త్రిసంతానరతులై త్రి♦మూర్తులను మ,దిన్ భజించుచు నిర్వింధ్య♦తీరమందుఁ
దపసానర్చిరి నూఱేండ్లు ♦ తాపవేద,నన్ గలంగి జగంబులు♦నలతఁజెంద. 213

క. ఆరసి వారలతపసును, నీరజభవ నీరజాక్ష ♦ నీలగళులు వే
తారసిలి వరములిచ్చిరి, వారికిఁగొమరులయి తమరు ♦ ప్రభవించునటుల్.

గీ. అజుఁడు జాబిల్లియై దాన♦వాంతకుండు
దత్తుఁడై కృత్తివాసుండు ♦ తాపసేంద్రుఁ
డైన దుర్వాసుఁడై వారి ♦ యాత్మజులుగఁ
బొడమి రెంతయు నున్నతి ♦ పొల్పుమీఱి. 214

వ. ఆ మువ్వురయందు దుర్వాసుండు మిగుల తపోధనుండై శిష్యులన్ గూడికొని
మేదినిం బుణ్యతీర్థస్థలంబులఁ గ్రుమ్మరుచు నొక్కనాఁడు ద్వారకాపురి కే
శీకృష్ణుచే సత్కారంబు లొంది తన్మందిరంబునఁ గొన్ననాళ్లు వసించె. శౌరి
యును మిగులఁ గోపనుండగు నమ్మునికి విధేయుండై యాతిథ్యంబు నెఱవేర్చి

చుండెఁ. ముని యొక్కనాఁడు పెక్కుసహస్రంబుల వారియన్నంబుఁ దాఁ
నొక్కఁడే మెక్కుచుండు, మఱియొక్కపు డత్యల్పముగ భుజించుచుండు.
కారణంబులేక వికవిక నవ్వుచుండు నట్టులే మిన్నక యేడ్చుచుండు నిట్లు శ్రీ
కృష్ణావసథంబందు మెలంగుచు నొక్కనాఁడు కృష్ణుని శయ్యాస్తరణంబులఁ
గాల్చి యలంకృతలైన గట్టువాలు కన్నెల వాతలఁబెట్టి యలయించి కృష్ణున్
జేరి పాయసంబుఁ దినియెద వండింపు మనుఁడు. 215

క. శౌరియుఁ బాయసమును గో, క్షీరంబున వండఁజేసి ♦ చెలువుగ దానిన్
సారతర భక్ష్యములనున్, భూరితరాన్నోదకములఁ ♦ బొందుగ నొసఁగెన్, 216

వ. అంత నమ్మునియు

ఆ. వేడి పాయసమును ♦ వేగ భుజించి శే, షించినట్టిదాని ♦ క్షిప్రముగను
దనువునంతఁ బూసి♦కొనుము కృష్ణా! యన, నతఁడు నొండుదలఁప ♦ కట్టుచేసె.

వ. మఱియు శ్రీకృష్ణుండు భక్తితో మునిప్రసాద మొక్కొక్కపాదంబులందుఁ దక్క-
తక్కిన శిరోముఖ్యాంగంబులందు లేపనం బొనరించుకొనియె నంత మునియును
గృష్ణుపట్టంపుదేవి యగు రుక్మిణిఁ జూచి 218

గీ. ఇంకను మిగిలిన పాయస♦మెత్తి తెచ్చి, యాపెయొడలునఁబూసి ర♦యమునసామో
బట్టి యొకతేరికింగట్టి ♦ బరవసమున, నెక్కి యూరేగె యాదవు ♦ లెల్లరుఁ గన.

క. మఱియును గృష్ణుఁడు గనఁగా, నొరడాతో నొక్కదెబ్బఁ ♦ గోమలి నేసెన్
బరికించుచుండి హరి త, త్తఱి మొక్కింతేని గానఁడు ♦ తాలిమిబల్మిన్, 220

క. పెఱియాదవు లప్పట్టున, హరియా దానీన్యమును శ♦క్తాత్ముఁడగు మునీ
శ్వరు విధముఁగని కినుకతోఁ, గొఱగొఱలాడంగ నుడిపె ♦ గోవిందుఁడొగిన్.

గీ. మునియు నట్టులె రథమెక్కి♦పురము నెల్లఁ, బరుగుతోఁదిర్గుచుండఁగ♦బథమునందు
నొక్కయెడ రుక్మిణీసతి♦యుక్కుమాలి, వ్రాల నమ్మని గశతోడ♦బాదెమరల.

వ. కృష్ణుండు వీక్షించి మనంబునం దెఱియక యవ్వారితో నడచుచుండె నంతఁ
దాపసుండు కుద్ధుఁడై యరదంబు డిగ్గి పదాతియై గినియుచు వడివడిన్ దెన్ను
మాలి పోవుచుండఁ గృష్ణుం డెదురుపోయి మ్రొక్కి నిలిచి మహాత్మా! యను
గ్రహింపు మనుగ్రహింపుమని వేఁడుటఁ జూచి తేజస్వియగు నమ్మహాత్ముండు
హర్షంబుతో శ్రీకృష్ణున కిట్లనియె. 223

—* దూర్వాసుఁడు శ్రీకృష్ణునకు వరము లిచ్చుట *—

చ. గెలిచితివయ్య! కోపము నొగిన్ బురుషోత్తమ! సుంతప్పు నీ
వలన నెఱుంగ సంతసము ♦ వాటిలెఁ గోరుమిఁకన్ వరంబులన్
గలిమిదనర్ప నిచ్చెదను ♦ గ్రచ్చఱ నెట్టివిమైనఁ జూడు నా
బలితపు వైభవమ్మిపుడు ♦ పాయకసేయు మహార్థసిద్ధుఁ గా. 224

ఉ. ఓదనమందుఁ బ్రాణులకు ♦ నొప్పెడు నెట్లు జగంబునందు నా
మోదము నీయెడన్ దనరు ♦ భూరిగ నట్లుల బుణ్యనూ యశం
బేదుదు వీ త్రిలోకముల ♦ నెల్లను నున్నతిగందు వెంతయో
నాదరపాత్రమూదువు జనార్దన! సర్వజగద్విభూషణా! 225

ఉ. నీనిలయంబునం దికఁను ♦ నే దహియించిన సర్వవస్తువుల్
మానుగఁ దొంటియట్లనురు ♦ మాధవ! యింకను మత్ప్రసాదమున్
బూనిక నెందు నెందునను ♦ బూసితివోయట మిత్తిగల్ల ది
ట్లీ నెఱిఁదప్పి పాదముల ♦ నేలొకొపూయవు మెచ్చనేనటుల్. 226

క. అనినంతఁ గృష్ణుఁడును దన, తనువున్ బరికింప నదియుఁ ♦ దద్దయు తేజో
ఘనమైయుండుటఁ గనుగొని.మనమున నక్కజముఁ జెంది♦మతియున్ మతియున్

ఉ. మానినిరుక్మిణిన్ జూచి♦మానినీమణీ! మగువలందుఁగడుఁ గీర్తి♦నెగడఁగలవు
జరయు రుజయు నీకెప్డు♦దొరయవమ్మ', పుణ్యగంధమై దేహంబు♦పొలుచునీకు

క. పదునాఱు వేలుమించిన, ముదితలు నీసవతులందు♦మురువొప్పుదు వ
మ్మ! దయితుఁడీహరియనుగడు,ముదమునఁగనుఁగొనెమనిన్నుఁ♦బూర్ణేందుముఖ!

క. అనియిటుల వరములను నిడి, ఘనుఁడమ్మునినాథుఁడంతఁ♦గదలియ ధేచ్ఛన్
జనియెను హరియును రుక్మిణి,యను భవనమ్మునకుఁ జనరి♦యుత్సాహమునన్.

ఉ. అందు ముని దహియించిన ♦ యఖిలవస్తు
వులును దొల్లింటికన్న సొం♦పుగఁ గనుబడ
మదులఁగడు నచ్చెరువుఁజెంది ♦ మానివరుని
శక్తి నెంతయుఁ బొగడిరి ♦ సంతసమున. 231

వ. ఇట్లు దూర్వాసుండు పుడమి నసేకులన్ బరీక్షించి యభీష్టవరంబులిచ్చి. కుంతి
భోజునింటఁ గన్నియయై యున్నపు డమ్మహాత్ముం డామెపరిచర్యలకు మెచ్చి

సిద్ధమంత్రంబొసంగె, మఱియుఁ బాండవధర్మపత్నియగు ద్రౌపది కభీష్టవరంబు లిచ్చె. ఇట్లు మహితప్రోధనుండును ముఁకలాగ్రగణ్యుండును నగు దుర్వాసో మునిచరిత్రంబుఁ జెప్పితినిఁక హనుమదవతారలీలఁ గుఱించి యించుక ముచ్చ టించెద వినుండని సూతుఁడు మునులకిట్లనియె. 282

—* హనుమదవతారలీల *—

క. తొల్లి శివవీర్యమున గొని, యల్ల మహాబలుఁడు రమణి యా నంజనియం
దుల్లంబలరఁగఁజేర్చఁగఁ, బ్రోల్లసదతిబలుఁడు హనుమఁ డుద్భవమయ్యెన్.

వ. అంత నతఁడు

ఉ. పుట్టిన పొన్నినాళ్ళకె నభోమణిఁ జూచి ఫలంబు బుద్ధితో
నెట్టనఁ జేతఁబట్టి తిన నిర్మలఁ గడంగుచునుండ వేలుపుల్
చట్టనఁ జేరి కాదిరి ఫలంబు ప్రభాకరుఁడిచ్చుఁ జెప్పి తా
మెట్టలొ వీడఁజేసిరి దినేశుఁ గపీశుని బుజ్జగించుచున్. 284

గీ. ఆతఁడును గొంతకాలంబు నవలఁ జదువఁ
గోరి భానునికడకేగి భూరిమతిని
ఆ నవవ్యాకరణముల నధ్యయనము
చేసె నెంతయుఁ గోవిదుల్ మాసిబొగడ. 285

వ. అనంతరము పరమేష్ఠియనుమతి రామకార్యార్థము సుగ్రీవసముఖమ్మున దాశ రథిన్ జేరి సాగరలంఘన సీతాసందర్శనాది ఘనకార్యంబులొనర్చి రామునికి భాసటయ్యె నెంబరవిత్తులగు రావణాది రక్షోవీరుల విశేషనంబుఁ జేయించి రామ కార్యంబునెఱపి లోకంబున నసమానయశంబున్ బడసె నిది హనుమదవతార లీల యిఁక పిప్పలాదమున్యవతారలీల నెఱింగింతు వినుండని సూతుండిట్లనియె.

—* పిప్పలాదమున్యవతారలీల *—

క. వినుఁడిఁక దధీచమని తూప, జనినాథుని నోడిసి దనుజ భాసనముఖులొ
ననిమేషులను శపించిన, ఘనుఁ డనఘుఁడు శాంభవుండు కారుణికుండున్.

గీ. తత్సతి సువర్చనాఁగ నితాంతనుగుణ, రాశి మగఁకిఁజాయ కరణమెలఁగుచు
సేవఁజేయుచు విభుమనశ్శ్రీ నెఱింగి, సంతసంబునఁ గాలంబు జరుపుచుండె.

క. సురపతి వృత్రాసురుతో, బరిపీడితుఁడై నిలింపవర్గము దానుం
బరమేష్ఠిఁ జేరఁజని య, త్తెఱఁగెల్ల వచింప విని విధియు నిట్లనియెన్. 289

చ. తెలిసె భవన్మహంబిఁక ద'ధీచిమహాముని శర్వసత్కృపా
కలితవరంబునన్ బడసె 'గాటపువజ్రమయాస్థివర్గముక్
జెలిమిని సమ్మునిప్రవరుఁ 'జేరి తదస్థులఁగోరి యడ్గ నా
బలియుఁడు వానిమ్రొగసఁగు 'భద్రము కాఁగలదిట్లు పొండిఁగన్. 240

క. అనవంచిన వారు దధీ,చి* నివాసముఁజేరి మ్రొక్కి. 'చింతావరులై
దనుజుఁడగు వృత్రు వేరం,బునఁ దమపడుపాట్లుదెల్పి 'ప్రకపుఁబొగలఁగా.241

గీ. అమ్మునీశ్వరుఁడపుడు త'దభిమతమును
దెలిసికొని వేగమునఁ దన 'పొలఁతియాఁ సు
వర్చనీక నొకయాశ్రమ 'పదముకనిపి
సురలకన నేమికాంక్షింతు 'రెఱుఁగజెపుఁడు. 242

వ. అని యడుగఁగా నర్థశాస్త్ర ప్రవీణుండగు శక్రుండు స్వార్థపరుండై దధీచి
కిట్లనియె. 243

చ. మునివర! శైవభూషణస'ముజ్జ్వల! చారుయశోనిధాన! నీ
ఘనమగు నస్థివర్గమును 'కాంక్షయొనర్చెద మీయువాని నే
ర్పొనరఁగ నాయుధమ్ములను 'బొందికఁగూర్చి తదీయధార పృ
థ్వినిఁక వానివెన్కఁ జను'దెంచినవారిని గూల్తు మెమ్మెయిన్. 244

గీ. దాన జగముల కగు శాంతి 'మానిచంద్ర!
నీదు కీరితి జగమెల్ల 'నిండి యలరు
నెంతదనుకఁ బ్రపంచ మి'ట్లేపుఁగాంచు
నెంతదను కర్కతాకాండు 'లెలమిఁగాంతు. 245

—* దధీచిముని యోగముచే బ్రాణములఁబాసి తనువును దేవతల కిచ్చుట *—

చ. అన విని మానిచంద్రుఁడు ర'యమ్మున నంతఁ బరోపకారమం
దనురతుఁడై మనమ్మునఁ గృ'పాకరు నీశ్వరుఁగొల్చి పెల్చునన్
దనువును బాసె నట్టర ము'దారమునై తగు బ్రహ్మధామమున్
గొనియెను విగ్రహంబుపయి 'గొప్పగఁ బుష్పవృష్టియున్. 246

గీ. కామధేనువుఁ దెచ్చి దు'గ్ధములఁ దనువు
గడిగి యవ్విశ్వకర్మచే 'గాటమైన

---

* పరా:—ఈ దధీచి దధీశ శబ్దము లికారాకారాంతములు రెండును మూలమందుఁ గలవు.

యష్టివితతినిఁ జేయించి ♦ యాయుధముల
వెన్నెముకఁ జెందె నిందుఁడు ♦ వృత్తి మలుప. 247

గీ. అంతలోన సువర్చ సు'జాశ్రమంబుఁ, గేరి పెఁద్మటి లేమియుఁ ♦ జిదియ్యలైన
తనువు నెత్తురువఱదలు ♦ ననిమిషులను, గని తదీయవిధంబు నం'తను నెఱింగి.

వ. ఎక్కుడు దుఃఖించి యమ్మహాసాధ్వి కినుకతో ననిమేషులన్ జూచి యిట్లని
శాపంబిచ్చె. 249

ఉ. తేరగవచ్చె నన్నములు ♦ దేవశిఖామణులార! యిట్టు లె
వ్వారలు పొట్టఁబోసికొన ♦ వాసిగ మానులఁ బక్కఁడంచిరే?
మీరలెఱుంగరే? వెఱవు'మీఱి యొనర్చితి రిట్లు మీరు మీ
వారలు సౌఖ్యమున్ బడయఁ ♦ దక్కినవారలు చావ నేమగున్. 250

— * సువర్చ దేవతల శపించుట *—

క. పశుకృత్యముఁ జేసితి రిటు, విశయం బొకయింతలేక ♦ వేలుపులారా!
పిశితాశుల ననవలెనా?, పశువులగుదు రింకమీఁద ♦ బాలిశమతితోన్. 251

క. అని వేగమ్మున నాసతి తన పతితోఁగూడ బ్రహ్మ'ధామముఁ జెందన్
వనకాష్ఠంబులతోడఁ జి,తినిఁ బేర్వఁగ గగనభార'తి యనె నిటు లొగిన్.

చ. వల దిటు సాహసింపకుము ♦ వారిజలోచన! నీదు గర్భమం
దలఘుతరౌజుఁ డమ్మునిన'రాగ్రణి తేజముఁ జేరియున్న దు
జ్జ్వలతనుఁడో కుమారుఁ గని ♦ చక్కఁగ నిక్కృతినిన్ బొనర్పు మ
వ్వల; నెటనేని చూల్లొనిన'వారలు గాలను ధర్తతోఁ జితిన్. 253

క. ఆకసపుఁ బలుకు వినియును, నాకులయై యప్పతివ్రతా'భరణము తాఁ
జేకొని యొకశిల నుదరము, శోకఁ బగులఁగొట్ట నందు ♦ శోభితలీలన్. 254

— * పిప్పలాద జననము *—

గీ. తన యుచుల వెల్లు పదిదెసల్ ♦ దనరి మిగుల
రుద్రు సవతారమై కడు ♦ రుచిరమూర్తి
ఘనుఁడగు దధీచి తేజో'భికలితుఁడగుచుఁ
బొడమె నందనుఁ డాకెకుఁ ♦ బొంకముగను. 255

క. నందనుఁగని తనమది నా,నందము నొందియును దనదు ♦ నాథునివేగన్
బెందఁగఁ గడువడిమైఁ జి,చ్చుం దరియఁగ రావినీడ ♦ సుతుఁజేర్చియనెన్.

గీ. రావినీడను మెలఁగు చి♦రంబు తండ్రి!, యెల్లవారలకును సుఖం ♦ బీయఁదలఁపు
నేను పతిలోకమునకేగు♦దాన నీదు,తండ్రి నే నిన్ దలతుము రు♦ద్రస్వరూప!

వ. అని యప్పతిదేవత గొడుకును ముద్దుచేసి రయంబునఁ జిచ్చుటకి పార్థివ తనువుఁబాసి దివ్యదేహంబై పతితోఁగూడి మహాకైలాసంబుఁ జేరఁబోయి యందుఁ బరమశివుఁ గొల్చుచుండె నంత పరిబ్రహ్మాది సురవరులెల్లఁజేరి రుద్రావతారుండగు దధీచిముని తనయున్గాంచి బహూకరించి పిప్పలాదుం డని నామకరణంబు జేసి దేవా! లోకంబులకు సుఖంబొనరింపుమని కోరి దుందుభివాద్యంబులతో గంధర్వగానంబులతో నత్సవం బొనర్చి యంతర్ధానం బొందె రాపిమ్మట బిప్పలాదుం డశ్వత్థమూలంబునఁ దపంబు సేసి యనరణ్యానుతన్ బెండ్లియాడె నాయుద్వాహకథనంబు మున్నొకమాఱు మీకెఱింగించితి-నిఁక యతినాథలీల నారయుండని సూతుండు మునులకిట్లనియె.

—* యతినాథ లీల – అహుకభిల్ల చరిత్రము *—

ఉ. అహుకుఁడన్ వనేచరకు♦లాగ్రణి యొక్కఁడు డబ్బుదార్జితై
నాహుకనాగ నువ్రత మ♦హాశివభక్తయునైన చానతో
నా హరు శంకరున్ శివుని ♦ నర్మిలిఁ గొల్చుచునుండె నంత గో
వాహుఁడు హరి భక్తిఁ గృ♦పామతిఁ గాంచి పరీక్ష సేయుఁగాన్. 259

క. ఆ యెఱుకవానిఁ బోలిన, సోయగమగు మేనిఁదెంది ♦ సొంపుగ యతియై
డాయఁగవచ్చెను వేగిర, మా యర్బుదశైలమునకు ♦ హరుసంబలరన్. 260

ఉ. అత్తఱి భిల్లుఁడున్ దనకు ♦ నాత్మవధూటికి భోజనార్థమై
యుతలమొప్ప నైదువులఁ ♦ గొండు విలున్గొని దవ్వుఁజేరి యు
వ్వెత్తుగ మత్తజంతువుల ♦ వేటునఁ గూలిచి తెచ్చుచుండెఁ బెం
పెత్తినబత్తిఁ దత్పతి మ♦హేశ్వరుఁ గొల్చుచునుండె నిశ్చలాత్మునిన్. 261

ఉ. ఆయతినాథుఁడాస్థలికి ♦ నాయెడఁజేరి వనేచరాకముం
డాయఁగఁబోయె భిల్లుఁ డట ♦ డాసి మహాదర మొప్ప నయ్యతిక
ధ్యాయనిభక్తిఁ గొల్చె యతి♦వల్లభు డప్డు నిషాదుతోనన్
సాయమువేళ యయ్యె నటు♦సాఁగుదు ర్వేఁగఁగఁ గొండకానలోన. 262

ఉ. రాతిరి యెట్టులో వనచరా! భవదీయవుఁ జక్కి లోన నే
బీతిగనుండి తేపటికి ♦ వేగ నటేఁ జనువాఁడనన్న కై
రాతకుఁ డిట్టువల్కె యతి♦రాణ్మణి! నీనుడి నిక్కువంబె నా
యీతగు నీము స్వల్పతర ♦ మెట్లు వసింపఁగఁజేతు నిన్నిటన్. 263

చ. అన యతి దీనదృష్టిఁ గలయట్లని గని పోవఁగనేంచ భిల్లి వే
గనె విభుతోడ నిట్లనియె ♦ కర్జముఁదప్పినఁ దప్పధర్మ మీ
యనఘునిఁబంపఁజూడక గృ♦హంబున నుంచు మితండు నీవు కీ
ముననె పరుండుఁ డే నిరవు ♦ ముందట నిద్దుర పోదు పెల్లలన్. 264

తే. ఆయుధమ్ముల నన్నియు♦నవలఁజేర్చు, సుఖముగా మీరలిద్దఱు♦జొక్కుఁ డిందు
నతిథిమెచ్చును ధర్మంబు ♦ హానికాదు, గేస్తు తెఱఁగిది కాదేని ♦ గెంటువడును.

ఉ. భిల్లి యిట్టుల్వచింప విని ♦ భిల్లుఁడు చింతయొనర్చె నుల్లమం
దిల్లిది చాలదయ్యె నతి♦ధీశ్వరు భూరితరాటవీస్థలిన్
బెల్లగు చీఁకటిన్ విడువఁ ♦ బోరిమి వాయును మాయు ధర్మ మీ
పల్లకపాణి నొక్కఁడిత ♦ నావల గెంటి పరుండఁజెల్లునే? 266

క. ఈ రెండుతీరులందును, నేరమె గన్పట్టుచుండె ♦ నేనే యవలన్
జేరెద నాయుధవర్గము, జేరిపెద బహిస్థ్సలంబు ♦ చేవ యిది యగున్. 267

తే. వీర లిర్వురు నిదురిం♦తు ♦ వేళ్మమందు, కాఁగలట్టిది యగునని ♦ వేగ నాత
డాయుధంబుల నన్నిటి ♦ నవలఁజేర్చి, తానును బరుండె వెలపల ♦ ధర్మమెంచి.

తే. యతియును నిషాదినియును గే♦హంబునందె
నిదురఁజెందిరి చీఁకటి ♦ నిండుకొనియె
నంత నద్దమరేయి సిం♦హములు పులులు
నెఱుకుఁ గని రా నతండును ♦ నేపునూపి. 269

— * భిల్లుఁడు సింగములతోఁ బోరి చచ్చుట * —

ఉ. కైదువుకొంది ధీరతఁ బ్ర♦కాశిల భూతుకజంతుమండలిన్
మోఁదుచుఁ బోరుచుండెఁ బసి♦పూని గభాలున నవ్వి భిల్లు మీ
మీఁదికివచ్చి వ్రచ్చి పొల ♦ మెక్కి యథేచ్ఛమపోయె నంత నూ
ర్ధ్వదయాశేష వయ్యతివ♦రో త్తముఁ డీవలఁ జేరి చూడఁగన్. 270

గీ. భిల్లుఁ డగుపట్టఁడయ్యె యం'దెల్లకడల
శ్రోణితా క్తమా నచ్చోటఁ ' జూడఁబడియె
వానియస్థులఁ గనుగొని ' దీనుఁడగుచుఁ
గటకటా! యని దుఃఖించెఁ ' గరుణమీఱి. 271

గీ. అంత భిల్లియు వేగిర ' మచటఁజేరి, భ ర్త యస్థులఁ బరికించి ' ప్రబలశోక
భారపీడితయై కడు వగచె ' నచటి, కొండలెల్లఁ బ్రతిధ్వని ' గొప్పసేయ.

చ. అటు లొక కొంతసేపు హృద'యంబున నెవ్వగఁజిక్కి పొక్కి యం
తట వ్యసనంబు మాని మది ' ధైర్యముసెంది యతీంద్రవర్యుతో
నిటులనె మామకీనహృద'యేశ్వరుఁ డేగిన తెన్నుఁబట్టి లం
పటనయి పోవుదాన మురి'వంబెసఁగన్ రచియింపుమీ చితిన్. 275

క ప్రారబ్ధకర్మచోదిత, భూరిగహన సత్త్వచయ బు'భుక్షావశుఁడై
నారమణుఁడు మడిసెను విభుఁ, జేరఁజనెద నిదియె నూటి ' చేడెల కెందున్.

క. ధన్యుఁ డితఁడు కృతకృత్యుఁడు, మాన్యుని నినుఁ బూజచేసె'మాపున నిఁక నే
మన్యంబెంచక స్థల మిడె,నా న్యాయవిశేషమట్లు ' లరయుదురె యెరుల్.

వ. అంతఁ గృతకయతియు

గీ. అటవికుబోటి వలుకుల'నాలకించి, తగవిదియటంచు మదిలోనఁ'దలఁచి వేగ
అస్థులను బ్రోగుచేసి శు'ష్కావనీజ, ములనుబేరిచి చిచ్చుర'గులుప నందు.

ఉ. ఆశబరీమతల్లి జల'మాడి విశుద్ధపటంబుఁ గట్టి యా
వేశముతోడ నచ్చితికి ' వేగఁ బ్రదక్షిణ మాచరించి హృ
ద్దేశమునందు సర్వజగ'తీ పరిపాసనకర్తయైన యా
శ్రీశివమూర్తికిన్ నతులు ' చేసి ప్రియంబున నిట్లు వాకొనెన్. 277

క. తెలిసీ తెలియని నాచేఁ, తల ననుచిత మెంతయేని'దనరెడుఁ గృప నా
కలుషములఁ బాపు నిదెజో, తలు నేసెద దేవదేవ! దర్పకదమనా! 278

వ. ఇఁకను

సీ. ఎత్తిన వేడ్కమై ' యెడపక నీపాద, పద్మచింతనమును ' బాయనేని
విభుని దైవముగ భా'వించి తదాజ్ఞఁజే, కొని మేలినడవడి ' మనెదనేని
కల్లనెప్పుడు నాలు'కక జొరనీక స, త్యంబె పట్టని మదిఁ ' దలఁతునేని
అతిథులయందు స'భ్యాగతులందును, బేర్మి నన్నంబు ల'ర్పింతునేని

క. ఇంకను జన్మంబు మరల నా కిడెదవేని, దాసజనుల కభీష్టముల్ ♦ దార్తవేని
భిల్లు నాహ్వయు నే గూర్చు ♦ విభునినాకుఁ, బర్వ నేఁ ద్రసుతానన ♦ వద్మమిత్ర! 279

వ. మఱియును

క. జన్మములెన్నియొసంగిన, నిన్మఱవంజాల నట్టి ♦ నేటగు భక్తిన్
మన్మనమునఁ బెనుపుము తి ర్జగన్మోహన! దివ్యచరిత! ♦ గౌరీకాంతా! 280

క. అని శివునకుఁ దన మానస,మునఁ బూజనొనర్చి వేగఁ ♦ బువ్వఁబోఁడి హుతా
శనుమధ్య కెగసి దుమికెను, ఘనతర సాధ్వీయశంబు ♦ గడలుకొన దిశల్.

వ. అంత శివుం డా కైతపయతి రూపంబు విడిచి ప్రత్యక్షుంబై యప్పతివ్రతా
రత్నంబున కిట్లనియె. 282

—* భిల్లసతికి శివుఁడు ప్రసన్నుండై వరంబు లీయుట *—

ఉ. ధన్యవు ధన్యవీ వినక ♦ తాంతము నిన్ వరియించినట్టి సా
జన్యనిధాన మీశ బర ♦ స త్తముఁ డాహుకనామధేయుఁడున్
ధన్యుఁడు సంతసం బొదవఁ ♦ దద్దయు నీ పరిపూతరీతికిన్
మాన్యచరిత్ర! సందియము ♦ మాని వరంబులఁ గోరు మిచ్చెదన్. 283

వ. అనినంత.

ఉ. ఆతతానందకందమై ♦ యలరు పరమ
శివుని నుడి విని హరుసంబు ♦ జెంది మ్రొక్కి
యూరకుండె నిపాదిని ♦ యురుతరకరు
ణాళుఁడై యిట్లు పలెఁ జం ♦ దార్ధమౌళి. 284

క. ఈజన్మ మిందు గడచె వి, రాజితగతి నీకు భిల్ల ♦ రాయని కిటులన్
బై జన్మమునసిరులు పై, పైఁ జెన్నెసలారఁగలవు ♦ పలెఁద వినుమా! 285

ఉ. చందురు వంగసంబునఁ బ్రశస్తి వహించిన వీరసేనరా
జేందునికిఁ దనూజుఁడయి ♦ యీ శబరుండు నలుండనాఁగ బు
ట్టాఁడుఁ జతుస్సముద్రరశ ♦ నోన్నతదీవ్య దిలాధినాథ సం
క్రందనుఁడై సిరిన్ దనరు ♦ గాధయశంబును జెందు నెంతయున్. 286

ఉ. నీవు విదర్భనేలు నర ♦ నేతకు భీమునకున్ గుమార్తవై
యావటిలంగఁ బేర్మి దమ ♦ యంతి యనన్బడు పేరితో నన

న్యాపహారూపకాంతి సుగుణాకరవై యమరేంద్రిముఖ్యులన్
బోవిడి యర్చలున్ నృపతిపూజ్య వరించి సుఖంతు మెంతయున్. 287

ఉ. ఏను యతీంద్రరూపమున నెంతయు మీ పరిచర్య లొందుటన్
మానిని! రాజహంసనయి మంచిగ నీకును నైష్ఠికాపసీ
జానికి మొక్కలంబయిన చక్కని కూరిమిఁ గూర్చి పెండిలిన్
మానుగఁగూర్తు నిర్వురు సమంచితభోగము లొందుదుర్భవిన్. 288

క. ఒక కొమరుఁడు పుట్టును వా, నికిఁ జంద్రాంగదుఁడనాఁగ నిరుపమశీలుం
డకలుషుఁడు పొడము నవ్వా, నికి నీమంతి శివాధ్వ నిరత సతి యగున్. 289

వ. వీర లిర్వురచే మీవంగడంబుపావనంబై వేదీప్యమానంబుగ లోకప్రసిద్ధంబగు
టయేకాక యనేకజనంబులకుఁ దారకంబై పుణ్యమార్గదాయకంబై యలరు.

మ. అవసానంబున మీర లిర్వురును నా యాత్యంతికంబైన భ
క్తివిశేషంబునుజెంది యోగము మదిన్ శీఘ్రంబ్ది యద్ధాన ను
ద్భవ నాశంబులులేని మోక్షపదమునన్ ప్రాపింతురాఁజెప్పి యా
శివుఁ డవ్వారలచోట లింగమయి వాసిన్ జెందె మోదంబునన్. 291

క. అచలంబగు లింగంబై, నచలముపై వెలసినట్టి యక్కతమున నం
దచలేశ్వరుఁడను నాహ్వాయ, మచలేంద్రసుతావిభుండు వారుఁడొందె నటుల్.

గీ. భిల్లదంపతు లట్లు బల్ పేర్మిమై న, నంతరవు జన్మమందు రాజాధిరాజ
పదవి దంపతులై శివభక్తి నొంది, ముక్తినొందిరి శ్రీశివనూక్తివిధము.

క. ఈ చరితంబు పవిత్రం, బై చెలువగు యతియు రాజహంసంబున్నై
శ్రీచెన్నగు శివులీలల, నేచిన రహి వినినఁ గాంతు రెల్ల సుఖములన్. 294

క. సర్వైహికభోగంబుల. సర్వస్వర్లోకభోగ సౌఖ్యంబులనున్
శర్వునిపై భక్తియుఁ గడు, వార్వుగఁ గాంతురు వినిచిన నన్యులకుఁ దగన్.

వ ఇఁక శివభక్తాగ్రగణ్యుండును బయఃపారావారసాధకుండును బ్రహ్మఋషియు
నగు నుపమన్యుమహాముసీంద్రుని చరిత్రంబుఁ దెలుపు సురేశ్వరలీలను జెప్పెద
భక్తితో నాలకింపుఁడని యిట్లనియె. 296

—* సురేశ్వరలీల - ఉపమన్యు చరిత్రము *—

క. ఉపమన్యుఁడు మునిమాన్యుఁడు, వివులశివకృపానులబ్ధ విమలజనిధనుం
డపగతమోహుఁడోవుఁ డ, నుపముఁడు శ్రీవ్యాఘ్రపాత్తనూజుఁడు వుడమిన్.

కీ. ధౌమ్యమునివూర్వజుఁడతండు ♦ తనదుపూర్వ
జన్మమున సిద్ధుఁడయ్యు నే ♦ చందముననొ
స్వపదముననుండి జాతి యీ ♦ జాడ ముఁకిఁ
గొమరుఁడైవుట్టె దైవయో♦గమునఁజేసి. 298

చ. శివునియనుగ్రహంబునఁ ♦ చిన్నతనంబునఁ బాలపైఁ దమిన్
దవిలి తపంబొనర్చి సత♦తంబు కుమారదశన్ గణేశితన్
శివపరతత్వవక్తను ♦ క్షీరసముద్రము సర్వదైవముఖిన్
శివకరపాదుకాద్వయినిఁ ♦ జెంది భువిన్ సిరులొందెఁ బొందుగన్. 299

క. అని నొడివిన సూతునిఁ, డిని మోదముతోడ మునులు ♦ వేగిరముగ నా
యనఘుని నుపమన్యుచరి, త్రను సర్వముఁ జెప్పుమనుడుఁ♦జక్కఁగ నతఁడున్

కీ. వినుఁడతఁడొకప్డు కడుపసి♦తనమునందుఁ, దల్లితో మేనమామల♦కావుకేగి
కొన్నిప్రొద్దులచొటనుండి♦కోరిమరలఁ,దమయిరవుఁజేరియుండెనఁ♦తనొకనాఁడు

ఉ. తాఁవుట కావుపాలొసఁగు ♦ తల్లి! యనంగఁ దదంబ రాగులన్
దా వెసదంచి పిష్టము ను♦దంబునఁజేరిచి తెచ్చి పాలుగా
నావిడ యీయ నబ్బుడుతఁ ♦ డారసి పాలివి గావు తల్లి! న
న్నీవిటు మోసపుచ్చెదగు♦నే? యన నాపెయుఁ గుంది యాత్మలోన్. 302

వ. కుమారున కిట్లనియె.

ఉ. నిక్కము తండ్రి! నీనుడి; వనిక వసియించి యిట్టున్నవారమా
యెక్కువ యీవుపాలు మన ♦ కెట్లు లభించును? మేనమామగా
రిక్కను గ్రోలితీవు కడు ♦ నింపగు నాలవయన్ను లట్టిపా
చక్కని దుర్లభంబు తను♦జా! ననుఁ బొక్కఁగఁజేయ కీయెడన్. 303

ఉ. సేద్యములే వొకింతయును ♦ చేడ్పడియుంటిమి లేమితో నటుల్
చోద్యముగాదె గవ్య మిటు ♦ చొప్పడు నీకుఁ గుమార! పూర్వమం
దాద్యమహేశ్వరున్ శివుని ♦ నర్చనసేయము ద్రవ్యకాంక్షమై
హృద్యమతిన్ దలంచి యివు ♦ డీశ్వరుఁగొల్వ లభించు దుగ్ధముల్. 304

ఆ. చోళ్ళపిండి నీటఁ ♦ బొప్పించి యిట్టు పాల,వలె నమర్చి యిడితి ♦ వాస్తవంబె
చవి నెఱింగియుంట♦సరగున నవ్వానిఁ,ద్రోసి యిట్లు హఠముఁ♦దొడరఁజనునె?

— * ఉపమన్యుఁడు తపస్సునకై తల్లినిఁ బాలవడుగుట *—

మ. అనినన్ డింభకుఁ డప్డు తల్లిఁగని ధైర్యంబొంది యుమ్మాత్రీఁ బ
లెక్కాను దల్లీ! పొగులంగ మాను మిఁకఁ దా ల్మిన్ జెందు డెందంబునన్
మనదారిద్ర్యముఁ బాసె నేఁటికి మరు న్నాథుండు శర్వుండు నీ
వనినట్లున్నఁ దొడన్ దగన్ గొలిచి నే నార్జింతు దుగ్ధోదధిన్. 306

క. అన నాపెయు నాయన! యే, మనుమానము లేదు శంభుఁ డాద్యుఁడు పరముం
డనుకంపాంచితహృదయుఁడు, ఘనుఁడా ర్యాహృదయవిభుఁడు గలఁడుదృఢముగాన్.

— * ఉపమన్యునకుఁ దల్లి శివుని వైభవంబుఁ జెప్పుట *—

ఉ. ఆతనిచేతనే జగము లన్నియు నిట్లు జనించె మించుగా
నాతనిఁ గొల్తు రెల్లసుర లవ్విధి విష్ణువు లెవ్డు దానులై
యీతని సుప్రసాదమున నత్యరభాగ్యము లొందు రెందు న
ల్లాతఁడె విన్మిఁకన్ మనకు నందఱుమున్ గల దిక్కు పుత్రకా! 309

వ. కావున

ఉ. ఆ హరు నా మహేశ్వరు శుభావహుఁ గొల్వుము లాఁతివేల్పులన్
నీ హృదయంబునన్ దలఁప నేరకు చేరకు వారి జాడకిం
దా హిమశైలజావిభుని నా ప్రమథాధిపతిన్ దయామయున్
గోహయు భాలచంద్రధరుఁ గూరుచు విద్య నొసంగెదన్ సుతా! 310

గీ. సప్తకోటిమహామంత్ర సమితియందు
రాణఁ దనరెడు పంచాక్షరమును వెండు
శివున కిది వాచకంబై ప్రసిద్ధిఁ జెందు
సర్వమంత్రంబు లిటఁజేరి చాల నిగడు. 311

గీ. సర్వమంత్రంబులందుఁ బ్రశస్తమిద్ది, సర్వరక్షాపరంబయి జానుమీఱు
నిది రహస్యములనఁజేరి నేని దుర్లభం బరుదుగానఁ బంచాక్షరంబుఁగొనుము.

గీ. అరయు తజ్జాతమగు నథోరాస్త్రమంత్ర
మును ననుత్తమమై భువిఁ దనరు శైవ
జనసమూహమున కిది రక్షావహంబు
పీనిఁ గూరిమి సేవింపు వేఱు వలదు. 314

గీ. తండ్రి విరజాగ్నిఁగోసిన నుత్తమభవనీతము
గలదు నీకని చాఁచితిఁ ♦ గలుగుపారేము
మంత్రములతోడ నిత్తుఁ గుమారా! కొనుము
దీన నీకగు రక్ష సందియములేదు. 315

ధ్రువకోకిల : అని కుమారున కాపె మంత్రము ♦ లట్లు చెప్పియు నా విభూ
తిని నొసంగి శివంబు నీకిడు ♦ దోషుఁ డల్ల శివుండనా
దనయుఁ డంతఁ గడున్ గడున్ భ్రమదంబునొంది మనంబునన్
జననికిఁ బలుమాఱు మ్రొక్కులుసల్పి యిట్లనె హెచ్చుగాన్. 316

క. సేవించెద శివు నమ్మరొ!, భావించెద మదిఁ దదీయ ♦ పదనళయుగళిన్
గావించెద ఘనతపమున్, శ్రీవించెద శంభుదత్త ♦ సిద్ధుల కలిమిన్. 317

క. రప్పించెద శివు నిచటికి, మెప్పించెదఁ దన్మనంబు ♦ మేలిమి భక్తిన్
దప్పించెద సకలాధులఁ, దెప్పించెదఁ బాలకడలిఁ ♦ దేకువ యెసఁగన్. 318

శా. శ్రీలోలిత్వముమీఱఁ దల్లికి సమీ♦చీనోక్త లిబ్బంగిఁగా
బాలుం డప్డు వచించి తాఁ బయనమున్ ♦ వాంఛింపఁ దన్మాతయున్
వాలాయంబుగ నిన్ను మెచ్చు నగజా♦పాణిగ్రహీశ్వరుం డీశ్వరుం
డాలంబున్ బొనరింపఁ డిచ్చు బరమా♦హ్లాదంబునన్ భద్రముల్. 319

చ. మతియుఁ గుమార! యొక్కనుడి ♦ మంచిగ వినుమీ శివుండు భక్తిఁదా
నెఱుఁగఁగఁగోరి సేయును బరీక్ష చరాచరజంతుమండలిన్
నెఱి నొకచేతనాకృతిని ♦ నొక్కని డాసి భ్రమింపఁజేయు నె
త్తెఱఁగునఁ నేని మాఱ్పడక ♦ తెప్పున నారయుమా! మహేశ్వరుఁ. 320

శా. దుర్విజ్ఞేయుఁడు చావలాత్మల కిలఁ ♦ దుర్దర్శుఁడై యొప్పు నా
శర్వుం డర్భక! తద్విచిత్రగతు లెం♦చన్ జాల రెవ్వారలా
సర్వేశానుని దివ్యరూపములఁ బ్ర♦స్తావింతు యోజింపుమీ
యుర్విన్ భక్తులఁ బ్రోవఁబోవుతఱి డా♦యున్ వాని హర్షంబువల్. 321

—* ఉపమన్యునకుఁ దల్లి శివుని మాయారూపంబులను జెప్పుట *—

క. కమలజమధురిపురుద్రుల, విమలాకృతులను మహేంద్ర విశ్వేదేవ
ద్యుమణివిధుదభ్రరూపము, లమరికఁ జేకొను మహేశుఁ డరయుము పుత్రా!

చ. నరులయు దివ్యవుంగవుల ' నారుల రూపములఁ బిళాచకి
న్నరపరయక్షరాక్షసభ ణాధరభిల్లకిరాతమూర్తులఁ
హరిశరభేభసైరిభవృ 'పాశ్వతరాశ్వతరఋుక్షనూ
కరముల వ్యాఘ్రజంబుకవృ 'కప్రకరంబులమూర్తు లొందెడున్. 328

గీ. మఱియు లూకబలాకోష్ట్రి 'మకరకాక, గృధ్ర చక్రాంగ కృకలాస 'కీరగరుడ
క్రౌంచమేషాజబర్హిశ్వ 'గాత్రములను, దవిలిచేకొని బాలేందు 'ధరుఁడుడాయు.

క. పాడిమొదవై యొకప్పుడు, దూడ యగుచు నొక్కమాఱు 'తోరపు వేడ్కన్
గోడియయి కోడెయయి మేల్, గోడిగయయి యొక్కమాఱు 'గూడఁగవచ్చున్

ఉ. పాములప్రోగులన్ మఱియుఁ ' బాములమేల్మికడెంబులన్ మఱిన్
బాములపేరులన్ బడసి ' పాము నె జందియముఁ బొసర్చి పెన్
బామున గెంజడల్ మిగుల ' వాటముగా బిగియించి కట్టి య
క్కోమలచంద్రమండనుఁడు ' గుల్కుచువచ్చు నెఱుంగు పుత్తికా! 326

క. గొడుగును గమండలంబును, నిడివగు గట్టియును చాల్చి ' నీటొప్పు నొక
ప్పుడు గత్తిని గొడ్డలినిన్, బెడిదపుఁగోకలిని గదను ' బేర్మి ధరించున్. 327

ఉ. ఆడుచునుండు జంత్రముల ' హాయిగ మేళనచేసి రాగముల్
పాడుచునుండు వేదములఁ ' బల్కుచునుండును నవ్వుచుండు బ
ల్వీడుక సేయుచుండు పవ 'ళించియు నుండును నావులించు బి
ట్టేడుచుచుండు వేడబము ' లెంచఁగరావు కుమారచంద్రమా! 328

క. కడుఁ బసిపాపై యొకపరి, కడుముదుకై యొక్కతఱిఁ జొ 'కాటపు యువనై
పొడసూపు నొక్కతడవను, బొడపుగ నొకమాఱు మరల 'బొట్టిగఁబోలుచున్.

క. జోగిగఁగ్రుమ్మరు నలుగడ, యోగిగఁ దనరారుచుండు ' నొక్కెడఁ జెవిసై
మాఁగగఁ గుంటిగ గ్రుడ్డిగ, దాఁగనువడుచుండు శివుఁడు 'తనయా! వినమా!

ఉ. వేలకొలంది బాహువులు ' వేలకొలంది పదంబులఁ మఱిన్
వేలకొలందిగాఁ గనులు ' వేలకొలందిగ వీనులన్ గడున్
వేలకొలంది నాసికలు ' వేలకొలంది తలల్ ధరించి మే
ల్లీలల నొప్పుచుల్లు 'లిగ గనవచ్చు శివుండు పుత్తికా! 331

ఉ. ఏనికమోముతోడ మఱి ' యేనిక గొంగమొగంబుతోడ సొం
పై నుతికెక్కు నెక్కుడు ము 'ఖావళితోడను నూర్ధ్వకేశుఁడై

జానుగ గోష్ఠమధ్యమున ♦ జన్నపు స్తంభమునందు నగ్గినిన్
మానక వేదిమధ్యమున ♦ మారహరుం డలరుచు గుమారకా! 332

క. తెల్లనివాఁడై యొకవరి, నల్లనివాఁడై యొక్కపు ♦ నానావర్ణ
ప్రోల్లలితుండై యొకమా, ఱల్లమహాదేవమూర్తి ♦ యగుపట్టు సుకా! 333

ఉ. కావున నుంతయేని మదిఁ ♦ గళ్మలభావముఁ జెంద కెంతయున్
భావవురస్సరంబుగ శి♦వావిభు నీశ్వరు నమ్మి కొల్వుమా
దైవతపూజితుండు సము♦దారవరంబుల నీకొసంగు ను
శ్రీ విలసిల్ల సిద్ధులను ♦ జేకొని రమ్మిఁక వేగిరమ్ముగాన్. 334

— * ఉపమన్యుఁడు హిమాద్రిఁజేరి శివునిఁగూర్చి తపం బొనరించుట *—

క. అని మూర్ఖంబునఁ జేయుడి, పనిచెను దనుజాతు నతఁడు ♦ పరువున దుహినా
ద్రినిఁజేరి యందు గంగా, ధునితటి నిరవొంది సలిపెఁ ♦ దుశ్చర తపమున్.

గీ. ఎనిమిదిటుకలతోడ నిం♦పెనయు నొక్క-
దేవళముఁ గట్టి యందుఁ బా♦ర్థివము లింగ
మెలమి నెలకొల్పి శివుఁ బార్వ♦తీశు నావ
హించి జలపుష్పతతులఁ బూ♦జించుచుండె. 336

క. పంచాక్షరమంత్రమును జ,పించుచు లింగార్చనమును ♦ వేడ్క-సలుపుచున్
జంచలభావమ్మొందక, పంచాబ్దము లొప్పు విపఁ♦బాలుఁడు చేర్మిన్. 337

గీ. తపసౌనర్చుచునుండఁ గాం♦దఱు మరీచి,శప్తు లైనట్టి మానిపి♦శాచు లవుడు
పాపనిశ్చయ మెట్టి తి♦పంబుఁ జెఱుపఁ,బూన నర్భకుఁ డుడుగక♦పూనిక-మెఱసి.

క. వంచితుఁడుగాక యెపుడును, బంచాక్షర దివ్యమంత్ర ♦ పరతంత్రుండై
మించి యుదంచితశక్తి హ,రించెన్ వైశాచవితతి ♦ కృతవిఘ్నములన్. 339

వ. అంత నవ్వారలు పంచాక్షరీనాదశ్రవణంబునఁ దామసభావంబు వీడి రదిమొద
లా చిఱుతముని కుపచారంబు లొనర్చుచుండి రంత నతండును.

సీ. అవనిని వామపా♦దాంగుష్ఠమున మోపి, ఫలమునఁ దపసొందె ♦ వందయేండ్లు
పండును విడి శీర్ణ♦పత్రంబునునీ దిని, ప్రౌఢిఁ దపంబొందె ♦ వందయేండ్లు

పత్రంబునున్ మాని ♦ పానీయముల నాని, పరగఁ దపంబొందె ♦ వందయేండ్లు
వారిఁగ్రోలుటఁ బాసి ♦ వాయుభక్షణఁజేసి, తపమొందె నేడువం♦దలగునేండ్లు

గీ. వర్షసాహస్ర మిట్లు త♦పంబుఁజెంద, మునితపంబు నెదన్ వెచ్చి ♦ ముఖ్యభక్తుఁ
డని యెఱిఁగియు మది మరి♦నరయగోరి, భర్గుఁడంత మహేంద్రరూ♦పంబుఁదాల్చి

....* శివుఁడు దేవేంద్రుఁడై వచ్చి యుపమన్యునకు వరమిచ్చెద ననుట *....

గీ. అమరగణములతోడను ♦ నప్సరోజ, నములతోడను సిద్ధగం♦ధర్వయక్ష
వరులతోడఁ గిరీటంబు♦వజ్రకుండ, లముల ముక్తావళులఁ దాల్చి♦రొమరుమీఱి.

చ. అమృతమువోలెఁ దెల్లనయి ♦ యదిరివలెన్ ఘనమై కడున్ గడున్
స్తిమితముతో శ్రుతిద్వయ ము♦దీర్ణతరారుణనేత్రయుగ్మమున్
రొమరగు మేలితొండమును ♦ గొప్పమదస్రవమొప్పి నాల్గు దం
తములుగలట్టి ప్రాగిభ ము♦దారత నెక్కి మహోత్సవంబునన్. 345

క. వెల్లగొడుగిరుగడల శో, భిల్లెడు చామరయుగంబు ♦ వెలయఁగఁ బువ్వుల్
చల్లఁగ జేజేల్ గడు రం, జిల్లుచు నచ్చరలు నెలమి♦చే నటియింపన్. 344

గీ. కెలనఁబొలా♦మిపేర్మిమై♦యలర నా స,హస్రనయనుఁడు మునిడాసి♦యనియెనీదు
తపసునకు నేఁగరంబుము♦దంబువడితి, వరములన్ గోరు మిచ్చెద ♦ వాసిమీఱి

క. అనుడు ముని యబ్బిడౌజునిఁ, గని యంత నమస్కరించి ♦ గారవమున నో
యనిమిషనాథా! శివభ, క్తిని నిడుమని తొంటివలెనొ♦గిన్ దపియింపన్. 346

చ. కనుఁగొని దేవవల్లభుఁడు ♦ గర్కొన్న మానికుమారుఁ గాంచి నీ
మనసునఁనున్న గోర్కులను ♦ మా కెఱిఁగింపకయుంటి వోరి! యు
మ్మనసిజవైరిఁగూర్చి యస♦మాన తపం బిటు సేయుచుంటి వా
తనివస నేనెఱుంగనిదె! ♦ తెల్పుము నిల్పుము నానుడుల్ మదిన్. 347

క. అని కొన్ని దూషణోక్తుల, మునికనుతాపంబుగదుర ♦ బురుహూతుఁడు వ
ల్కినవినికిఁకనుగొనియతఁ, డనియెను దుశ్చ్యవనుఁగని♦మహాగ్రహమొదవన్.

—* ఉపమన్యుఁడు దేవేంద్రుని నిరసించుట *—

మ. నిను నేఁగోరను గోర వాంఛితములన్ ♦ నిక్కంబు దేవేంద్ర! నీ
యనుకంపన్ మదిలోఁ దలంప నెవు డ♦న్యాదిత్యసంఘంబుచే
తనుగానీ గొనఁగాఁ దలంప వరముల్ ♦ దథ్యంబు సర్వేశ్వరుం
డిన వందాననలోచనుం డిడెడు నా ♦ కిష్టార్థసామ్రాజ్యముల్. 349

ఉ. ఈ నుడి నిశ్చితంబనుచు ♦ నెంచుము నీ మదిలో నొకించు కీ
ళానుని సర్వదివ్యగణ♦ళాసను నిందయొనర్చి తీయెడన్
గానక వేదపుంజములఁ ♦ గానక నార్షపథంబుఁ గన్నులన్
గానక శార్వ్యవైభవముఁ ♦ గల్లరి యల్లరి మాని విన్మిఁకన్. 350

క. పశుపతినుడి నవుదును నే,ను శచీపతి పురుపునేన♦నోకహామునునేన్
పశుపతి భినోన్నకికి నా, వశమగు త్రైలోక్యలక్ష్మిఁ ♦ బాయుదు నవుడే.

క. హారచరణనళినసేవా,నిరతి యమరు పుల్క-సునిజ ♦ నిన్ బడయుదునా
హారుభ కిన్నిఁగొనని పురం,దరు జన్మముఁగాని యెవుడు ♦ దాల్పను వినుమా!

క. చాలున్ జాలును వేఱిగు, నాలాపము లొందనేల ♦ యన్యకథల నే
వేళను ఋణార్థమేనియుఁ, గాలహరుని భజనవిడక ♦ గడపు జనునకున్. 354

క. ఒకదిన మర్ధదినము నే, నొకఁడు ముహూ ర్తంబునేని ♦ నొకక్షణమేన్న
మ్మికమైనభ కి యొనరదు, సకలేశుననుగ్రహంబు ♦ సమకూరని-చోన్. 355

క. కృమినేనియులేక పతం, గమునేనియు నట్లుకాక ♦ కడునేవపు శ్వా
నమునేని యగుదు శివునుడి, నమరప్రాభవమునొల్ల ♦ నన్యుల నుడులన్. 356

ఉ. నాకముగాని నీయమర♦నాయకపీఠముగాని యల్లనా
ళీకభవాధిపత్యమును ♦ లేక నిరంజనమాపదంబుగా
నీకర మొప్పఁగోరుఁ-ల న♦ళీకములక విడనాడి పేర్మిమై
శ్రీకరుణాళుఁడో శివుని ♦ నివకవృత్తిని గోరెదన్ జుమీ. 357

క. ఎంతవఱకిందురేఖా, కాంతజటాజూటు ♦ డద్రికన్యాచేతఃకాంతుఁడు మెచ్చుఁడో యంతకుఁ, గాంతు జరామరణజన్మ♦ఘనదుఃఖములన్.

చ. రవిశశిపావకగ్రహవి♦రాజితదీప్తులఁ గప్పు దీప్తివై
భవములమించువాని నిర♦పాయమహామహిమంబువాని నీ
భువనకదంబసారమయి ♦ పొల్చెడు నొక్క-ని రుద్రి నాద్యు ను
ద్భవనిధనంబులన్ గనని ♦ బల్లిదుఁగొల్వక శాంతి యబ్బునే? 359

క. నాదోసంబులచే నిఁక, నేదేనియు జనిని మరల ♦ నేనెత్తినయం
దేమత మహేశు డఖయ,మై దైవాతెము ప్రపత్తి ♦ నాదరువగుమున్. 360

వ. అని యిట్లు తన్ను లెక్కసేయక యుర్కుమిగిలి ధిక్కరించుచున్న యమ్మునికుమారుఁగాంచి కినుకమించి నముచినూదనుం డిట్లనియె. 361

క. చల్లని మెల్లని నానుడు, లుల్లంబునఁ దలఁచి వరము లొందఁ గిటుల బల్
త్రుళ్ళి నను గడ్డిపరకగఁ, బిల్లఁడ! నూఁ చెదవె నీదు పెంపెదొ కనెదన్.

క. ఎవ్వం డారుద్రుఁడు? వర, మెవ్వనిచే గొనఁదలంచి? తెచ్చట నుండున్?
దవ్వొలొ? దాపొలొ? దాఁపక, చివ్వునఁ జెప్పుమన్న నతఁడు చెలఁగుచునియెన్

— * కృతకేంద్రున కుపమన్యుఁడు శివునిఁ గుఱించి చెప్పుట *—

ఉ. ఎవ్విభునిన్ బదార్థముగ నెంతురు లేదనుచుందు రట్టులే
యెవ్వనిఁ గంటిమంచు మతి యెవ్వఁడు గన్గొనమంచు నెంతురో
యెవ్వని నొక్కనిన్ భువి న నేకునిగాఁగఁ దలంచుచుందురో
యవ్విభుఁ డీశ్వరుం డతఁడె యభ్యుదయంబు లొసంగు నాకిరన్. 364

ఉ. ఎవ్వఁడు మోహసంతమస మెల్లను భావఁగఁజేయు జ్యోతియా
నెవ్వని రూపెఱింగి మును లెప్పుడు దుఃఖము లొందఁబోవ రిం
కెవ్వని జ్ఞానవైభవము లెంచఁగరాకయె మించియుండునో
యవ్విభుఁ డవ్యయుండు విబుధాధిప! నాకిడు మేటిభద్రముల్. 365

ఉ. ఎవ్వఁడు సర్వభూతముల నేపున భావనచేసి మించెనో
యెవ్వఁడు సర్వజీవముల నేకవిధంబుగ నిండియుండెనో
యెవ్వఁడు సర్వవైభవము లీయఁగఁజాలునొ భక్తకోటికెం
దవ్వనజోదరాదిజన నావహుఁ డీశ్వరుఁ డిచ్చు నిష్టముల్. 366

చ. అవని జలంబు లగ్ని యనిలాంబరముల్ బదియింద్రియంబులున్
సువిహితముల్ దదర్థములు శుద్ధమనంబును బుద్ధ్యహంకృతుల్
శివునిగఁ దత్త్వవేదులు వచింతురు నిన్నును నన్ను దృశ్య మీ
వివిధచరాచరావళిని వృత్రహరా! హరుఁగాఁగ నెంచుమా! 367

ఉ. యోగులు సాంఖ్యవాదులును యుక్తిగఁగొల్తురు లెక్కసేతురే
యోగివరేణ్యతేజమును నొవ్వగ దిక్కులు కాల మర్కతే
జోగరిమల్ గ్రహంబులును శోభిలుతారలు రాశు లేమఱన్
భాగుఁడొ యాతఁడే యరయ పాలకపాలకుఁ డెందుఁవాసవా! 368

గీ. ఊర్ధ్వరేతస్కుఁడై యుండి యిద నెప్ప,డర్ధతనువున ధరియించి యలరు నెవఁడు
చెఱుకువిల్తుం డెవనిచేతఁ జేటువడియె, నాతఁడే విను విశ్వకళ్యాణమూర్తి.

గీ. ఎవనియైశ్వర మసమాన మెవఁడు భూత
తతులతోఁ గ్రీడసేయు నిశాంత మెవని
గణము లతులబలైశ్వర్యఘనము లగుచు
దర్పమునమించు రుద్రుఁడాతండె యరయ. 370

క. వసువుల ధరించు నెవ్వఁడు, పసఁదగు నోషధుల నెవఁడు ప్రభుఁడగు యోగీ
ద్వీసరములు జ్ఞానకళల త్రిద,శేశమితి కర్మగతి నెవని సంసేవించున్. 371

గీ. వినుము తుర మతురంబున విద్యవిద్య
ధర్మమును నధర్మమును గృతం బకృతము
నెవనిచే నేర్పడు నతండె యెఱుఁగు సర్వ
కారణముగాఁగ శకి! నికంబుగాఁగ. 372

గీ. తల్లిచేతను విని మది నెల్ల లాఁటి, వేల్పులను నిచ్చగింపక పీడినాఁడ
వీరలిచ్చెడు వరములవేడికొనుట,"కొఱవితోడుతఁదలగోకికొనుట"గాదె?

క. పిడివాద మేల దడవెదు, వెడలుము ఘోషను దొఱంగి వృత్రిహరా! నీ
వెడఁగుబిఁమికిలకు నే, జడియుదునని తలఁప కెపుడు స్వాంతములోనన్.

క. హరియను విరించి నీవును, సుర లసురులు సర్వసిద్ధచూడామణు లా
హరునే బరమునిగాఁ జెపు,దురు నిరతం బతనికన్న దొడ్డయుఁ గలఁడే!

క. లాతుల హేతువులను పురు హూతా! నుడువంగనేల? యుత్సుకమతి నా
భూతేశ్వరలింగంబును, నాతురులై కొల్తు రరయ మఖిల సుపర్వుల్.

క. మఱి యిఁక నొక్కనిలింగము, ధరలో నెవఁడేనిఁ గొలువఁదలఁచినటులె నీ
వెఱుఁగుదువె? చెప్ప మెవుడేన్, జిరకాలముక్రింద వినినఁ జిత్తంబలరన్.

క. ఎవ్వని లింగము బ్రహ్మయు, నవ్వనరుహాసయనుఁ డీవు నఖిలసురలు మేల్
నివ్వటిలఁ బూజసేతురొ, యవ్విభుఁ డధికుండుగాఁడె యరయ మనమునన్.

క. లేరు ప్రజలు పద్మాంకులు, లేరెటఁ జక్రాంకజనులు లేరెట వజ్ర
శ్రీరుచితాంకులు జగమున, నారయ లింగాంకులును భగాంకలు సర్వుల్.

క. వినుశక్తిచేతఁ బొలఁతులు, కనఁగ భగాంశలు మహేశ! ఘనతరలింగం
బునఁబురుషులు లింగాంశలు, ననువుగ గురుతొందఁబడుదు రరయు వెమ్మువా!

క. ఇప్పగిది శాంకరప్రజ, నెప్పుడు గనుచుండియును శివేతరు నెవఁడేశ
డెప్పినచోఁ గారణమని, యెప్పుదురే! యట్టి దుర్జనోక్తుల విజ్ఞుల్. 881

క. ఈశ్వరుఁడే పుంలింగం, బీశ్వరి స్త్రీలింగ మొందు నిరువురచే నీ
విశ్వము వ్యాప్తంబగుచు న,నీశ్వరముగఁ దేజరిల్లు నాదిత్యపతీ! 882

ఉ. కావున దేవరాజ! యిఁకఁ గర్జము మానినపల్కుఁ బల్కఁబో
కీవిపు డేగు ముండు మిట నిష్టముచొప్పున నేను శ్రీమహా
దేవుని గొల్తు నాతఁ డిడు దివ్యవరంబును లేక శాపమే
దేవురుగొట్టునై యితర దేవుల వేడను గాంక్షితంబులన్. 883

మ. అనుడున్ మానక కిన్క నేదొ నుడి జంభారాతి పల్కంగఁబో
గని యమ్మానికిమారుఁ డీకుటిలుఁ డింకన్ బోవఁ డెబ్బంగి నీ
తనిఁ దప్పించుకొనంగఁజాలుదును భక్తప్రీతుఁడో శర్వుఁ డిం
కను నాపైనిఁ బ్రసాదమున్ సలుపఁ డీ కష్టంబు నెట్లోదెదన్. 884

—— * ఉపమన్యుని మెచ్చి శివుఁడు ప్రత్యక్షమగుట *——

క. అని యంత నఘోరాస్త్రము, మనమున యోజించుచుండ మంజుళభేరీ
ధ్వనులును కాహళమురజ, ధ్వనులును వినయయ్యె నదలు ధ్వళంబయ్యెన్. 885

వ. వెఱంగుపడి దిక్కులు సూచుచున్నంత నైరావతగజంబుతో నాఖండలుం
డదృశ్యుండై యచ్చోట. 886

సీ. హంసకాహ్యేందుకుం దారవిందబిసాళి, ఆ న్వాడు ధవళవర్ణంబుతోడ
వజ్రసారములు సువర్ణపర్వతములు దీ, ర్ఘంబులై మించు శృంగములతోడ
విపులతరస్కంధ విలసితంబును సురూ, పంబైయలరు నూపురంబుతోడ
రంగారు బంగారు రామణీయకతఁ జె, న్నారెడు తోడపుల తీరుతోడ

గీ. మహితమధుపింగళాక్షి యుగ్మంబుతోడ
లీలఁగ్రాలెడు మేల్గంగడోలుతోడ
యింబుమీఱిన కృష్ణపుచ్ఛంబుతోడఁ
దనరు వృషభేంద్రమును మునితనయుఁడు గని. 887

వ. అనంతరంబున

సీ. ఆహిమగిరిఁబోలి ♦ నట్టి వృషంబెక్కి, యుమతోడ మురియుచు ♦ నున్నవానిఁ
బున్నమచందురుఁ ♦ బోలి తాఁజల్లని, వెన్నెలగురియుచు ♦ వెలయువాని
వేయినూర్యులఁబోలి ♦ విశ్వంబులెల్లను, గాంతుల నిండారఁ ♦ గప్పువానిఁ
బ్రళయానలము భంగిఁ ♦ బటుతరతేజంబు, లొక్కమ్మడిగఁ గుప్ప ♦ చున్నవాని

గీ. శివునిఁ బొడఁగాంచి యుద్విగ్న ♦ చిత్తమునను
మరల నిదియేమొ యని యను ♦ మానమొంది
యంతనే సౌమ్యుఁడై విధూ ♦ మాగ్నిపోల్కి
మెఱయు గౌరీశ్వరుని గాంచె ♦ హరుసముననను. 388

ఉ. తెల్లని యంబరంబులును ♦ దెల్లని బూదియుఁ దెల్లగందమున్
దెల్లని పుష్పహారములు ♦ దెల్లని జందెము దెల్లనౌ నగల్
దెల్లనిదౌ ధ్వజంబు గడుఁ ♦ దెల్లనిదౌ యొడ లష్టభూషలున్
నల్లని కంఠమున్ ద్రినయ ♦ నంబులు రంజిలు శర్వుఁ గన్గొనిన్. 389

సీ. పల్లజడలలోనఁ ♦ బద్మకోరకమట్లు, భాలేందు శకలంబు ♦ పరిఢవిల్ల
త్రేతాగ్నులట్లు దే ♦ దీప్యమానములైన, మూఁడునేత్రములు వి ♦ స్ఫూర్తిఁబొదల
బంగారురంగారు ♦ పద్మహారంబులు, వసుధకెల్లను సార ♦ భంబు నొసఁగ
తకధోంధిమింధిమి ♦ ధంధణా యనుచు మ, స్తమున గంగమ్మ నృ ♦ త్తంబుసలువఁ

గీ. దనకు సరిచూఁగు బల మొప్పి ♦ దట్టమైన
యనుచరశ్రేష్ఠు లెల్లెడ ♦ ననుసరింప
మూర్తిమంతంబులగు నస్త్ర ♦ ములును గొలువ
నెదురఁ గన్పడె మునికి స ♦ ర్వేశ్వరుండు. 390

సీ. ఇంద్రాయుధముడాలు ♦ నీసడించుపినాక, మనియెడు సప్తశీ ♦ ర్షాహిధనువు
అఱనిమిసములోన ♦ నఖిలజగములకు, సున్నఁజుట్టించు పా ♦ శుపతమస్త్ర
మవనినెల్లను రజం ♦ బగునట్లు లొనరింపఁ, జాలినయట్టి త్రి ♦ శూలవరము
భార్గవునకొసంగి ♦ పార్థివనిధనంబుఁ, బలుమఱు గూర్చిన ♦ వరశురాజ

గీ. మితరసాధనములును న ♦ నేకవిధము
లగుచు నష్టాదశభుజంబు ♦ లందు నమర

దిక్కరులతూఁగు మాన్పించు • దివ్యడమరు
కార్భటులుమ్రోయఁ గన్పడె • హరుఁడు మునికి. 391

మ. కడివచ్చక్కఁ బరమేష్ఠి హంసముపయిన్ • గూర్చుండి సేవింపఁగా
నెడమన్ బన్నగవైరి నెక్కొని హృషీకేశుండునుఁ గొల్వఁగా
నడుమన్ శ్రీజగదంబ కట్టెదుర ఘంటాశక్తులన్ దాల్చి సఁ
దుఁడు నెమ్మిన్ భజియింప దంతిముఖుఁడున్ • మోడ్తోడ రాణింపఁగా. 392

క. రెండవ శంకరుఁ డనఁగా, నిండగుసిరిఁ దనరునంది • నేరుపుమీఱన్
మెండగు త్రిశూలమును గొని, దండిగ నలుగడలఁ గనుచుఁ • దాఁజరియింపన్.

మ. అల స్వాయంభువముఖ్యులౌ మనువు లా • యంభోజజన్ముఁడులున్
విలసన్మౌనివతంసులౌ భృగుముఖుల్ • వృత్రారిసురఘ్నాది ది
వ్యులు భూతప్రమథాళిమాతృకలునున్ • భూతేశ్వరున్ జుట్టి పె
క్కులు స్తోత్రింపు లొనర్చుచుండిరి కడున్ • గోలాహలంబొప్పఁగా. 394

క. హరి యగ్రసామబుక్కులఁ, బరమేష్ఠిరథంతరమునఁ • బ్రాకారి మహో
త్తరశతరుద్రీయంబున, హరునిఁ స్తుతిఁజేయుచుండి • రవ్యగ్రమతిఁ.

క. పరిధిస్థార్కనివలె ని,ర్జరమధ్య వెలుంగు సాంబ • శంకరుఁ గని సం
బరమొంది మునితనూజుఁడు, ధరఁ జాఁగిలఁబడి యొనర్చె • స్తవమిప్పగిదిఁ.

— * ఉపమన్యుఁడు శివుని స్తుతించుట *—

సీ. దేవదేవ! మహానుభావ! యవిజ్ఞేయ,విగ్రహ! దేవేంద్ర • వేషధారి!
ఆదిత్యలోచన! • ఆదిత్యవక్త్ర! యా,దిత్యబింబగత యా • దిత్యవర్ణ!
నారీనరశరీర! • నాగహారగ్రీవ!, సర్వార్తిభంజన! • సాంఖ్యగమ్య!
యోగివ్రాజిత! యచిం • త్యోదంతదుర్గమ!, సర్వవర్ణోజ్జ్వల! • సౌమ్యమూర్తి!

గీ. కృష్ణపింగళ! సోమ! యగ్నిముఖనేత!
చంద్రసాహస్రలోచన! • సౌమ్యవదన!
చారుమణిమయమకుట! కే • యూరధారి!
వందనము లొనరించెద • వరద! నీకు. 397

క. లోకోత్పత్తి స్థితివిల,యాకర! కందర్పదర్ప • హర! కాలహరా!
నాకారిపురహరా! నా,ళీకోద్భవ శీర్షహర! గొ • లిశద మది నినున్. 398

కవిరాజ విరాజితము } పవనరథోన్నతి•భానుర! భూరిపరి•భంజనరూపవి•భాస్వర! చి
ద్భవన! చిదాత్మక! • పాలితవిష్టప! • భక్తజనార్తి•భంగకరా!
భవ! కరుణాకర! • పాలక! యంధక•భంజక! దుర్భవ•భంజక! శ్రీ
శివ శివ శంకర! • శ్రీకర! జోతల•కేసెదఁ బ్రేముడిఁ • జేకొనుమా!

సీ. సురలయెడను నీ వ•జుఁడవు రుద్రుల నీల,లోహితుండవు నీప•లోలహృదయ!
ఆదిత్యులందుఁ బ•ద్మాక్షుండ నగు దీవు, వసువులయందుఁ బా•వకుఁడ నీవు
అలమరుత్తుల హరి•హయుఁడవు జక్కఁ లయందుఁ గుబేరుఁ డ•వయ్య నీవు
సాంఖ్యమునకు బురు•షప్రతీతుండవు ఎఱుఁ భూతములందు • నాత్మ వీవు

గీ. గ్రహసముచ్చయమందు భా•స్కరుఁడ వీవు
ఋషివితానమున వశిష్ఠ•ఋషివి నీవు
చుక్కలందును జాబిల్లి • వక్కడలులఁ
బాలకడలివి లోకైక • పాలమూర్తి! 400

ఉ. కొండలలోన మేరువువు • గొప్పగుయోగుల శేఖరుండ వీ
వండజరాజియందు విన•తాత్మజమూర్తివి పాములం దనం
తుండవు గామ్యజంతుతతి • దొడ్డ వృషంబవు వర్ణకోటి వి
ప్రుండవు బాపలందునను • పొల్చెద వీశ్వర! దీక్షితుండవై. 401

క. శ్రుతులందు సామవేదము, వలయుయజుర్మంత్రితతుల • మావణించులస
చ్ఛతపుద్రీయంబవు పితృ,తతి వైవస్వతుండ వీవు • దాక్షిణ్యనిధీ! 402

క. వనమృగముల సింగమ్మవై, యనువగు నాశ్రమములన్ • గృహస్థాశ్రమివై
ఘనగతులన్ మోక్షమ్మవై, యనిశము రాణించుచుందు • వసదృశతేజా! 403

మ. పరమేష్ఠి న్నిజదక్షిణాంగమున వి•శ్వస్రష్టఁబుట్టించి శ్రీ
ధరు వామాంగమునన్ జగస్థితికి సు•ధానించి యాపై నెదన్
హారణంబున్ బొనరింప రుద్రునలులే • యావిర్భవింపంగఁ జే
సి రహిన్ జిత్రముఁ జూచుచుందువు జగ•త్సేవ్యా! కృపాంభోనిధీ! 404

చ. ఎఱుఁగక నీమహేంద్రితను • వెగ్గులుపల్కితి మ్రొక్కకుంటి నీ
చరణసరోరుహంబులకుఁ • జక్కఁగ బాద్యము నీయనైతి నా
దరమున మత్కృతంబు దురి•తంబు నడంపు ఱమింపుమింపునన్
వరద! కృపాకరా! ప్రణత•వత్సల! భక్తుఁడ జోతచేసెదన్. 405

క. అని యముగులపై వ్రాలిన, ముని తనయుని గ్రుచ్చియెత్తి ♦ మోవమున శిర
స్సునఁ జేయిడి మృదుసుధురవ, వనములతో నిట్టులనియె♦సాత్వన మొప్పన్.

చ. మది ముద మొందినాఁడ నుప♦మన్యుయుఁ నీశ్వర! భక్తవర్య! నీ
కుదురగు భక్తిఁ గన్గొనఁగ ♦ నొప్పగ నిట్లు పరీక్ష చేసితిన్
జెదరదు నీకు భక్తి యిఁక ♦ జెందుము సిద్ధులఁ గోరికొమ్ము నీ
విదియదియుండుఁ గొంకక యభీష్టవరంబుల నిత్తు వేడుకన్. 407

వ. అనుఁనంత నుపమన్యుండు

తే. ఇవ్వఁడె పుట్టినాఁడ జగ♦దీశ్వర! జన్మ ఫలంబు సెందె నీ
గొప్పసురల్ మునుల్ ఋషులు ♦ గోరి భజించినఁ గాని దర్శనం
బెవ్వఁడొసంగనట్టి పర♦మేశుఁడ విట్టులు దర్శనంబు నా
కివ్వఁడొసంగి యాదరము ♦ నిచ్చితి వింతకు నెక్కు డున్నదే. 408

తే. వరమునకు నేను దగియున్న ♦ నరద! నీదు
భక్తినిడు ముఖలజ్జత్వ♦భాగ్య మిమ్ము
బంధువులతోడ క్షీరాన్న ♦ భక్షణంబు
నొసఁగు మాయాశ్రమమున నీ♦వుండు మెపుడు. 409

— * శివుఁడు ఉపమన్యునకు వరంబు లిచ్చుట * —

వ. అనుటయు మహేశ్వరుండు

సీ. ముదిమి దెవుల్ మృతి♦మున్నగునవి లేక, నిత్యయౌవనముతో♦నెగడుచుండు
యశము తేజమునది♦వ్యజ్ఞానమునుఁ జెంది, ఋషులందుశ్రేష్ఠమా♦వహీలఁదనరు
మాచారమును గుణా♦ధ్యతయు సర్వజ్ఞత, పి(యుదర్శనత్వంబు♦పెంపుఁ జెందు
మమృతసంయుతము క్షీ♦రాన్నంబుఁ గుడువఁగ, పాలసంద(ంబు నీ♦వజ్జనుండు

తే. బంధువులతోడఁబుడమిఁగ♦ల్పంబు మెలఁగి, నన్ను జేరఁగవత్తు వా♦నందమునను
అక్షయంబగు నీవంశ♦మలరుదు రిల, బందుగులు నీకు నాయందు♦భక్తియుము.

క. నీయాశ్రమమున లింగము, నై యుండెద నెల్లకాల ♦ మర్థిదలఁపఁగా
నీయిదు నే దర్శనమును, జేయుము నీకెప్డు మేలు ♦ సేకుఱుఁ బుత్రా(! 411

క. పెంతువు నాభక్తిని గా, వింతువు కృష్ణాదులకు భువిన్ మద్దీక్షన్
మింతువు సరోన్నతి బో, ధింతువు పాశుపతత్వ♦దీవ్యద్దరినున్. 412

గీ. అనినుడివి పాదుకద్వయి ధనమ్ముఁ బొందు, నకుఁగొసఁగి ముద్దుచేసి పినాకధరుఁడు
సూర్యకోటిసమసుప్రభాశోభితుఁడు, జనదుగణములతోడ నంతర్ధిఁ జెందె 413

వ. అంత మునీశ్వరుఁ డవ్యంతసంతుష్టుండై ప్రళయసమాప్తి బొనరించి దివ్యతేజస్వియై తత్క్షణంబు లేచి యాశ్రమంబుఁజేరి నిజజనకపాదారవిందంబులకుఁ బునఃపునర్వందనంబు లొనరించి శివప్రసాదం బాద్యంతంబుఁ దెలిపిన నామహాసాధ్వియు నమితానందంబునొందఁ గుమారు నభినందించె. శివానుగ్రహంబున నవ్వారల కఖండధనధాన్యసమృద్ధియు క్షీరసాగరపార్శ్వియుఁ గలుగ బంధుజాలంబుతో నిత్యంబు క్షీరాన్నభక్షణం బొనరించుచు నీశ్వరు సేవించుచు సుఖంబుండి రీ పావనచరిత్రం బెవ్వరేనిఁ జదివిన వినిన నవ్వారలు మనీషితార్థంబు లొందుదు రిఁక గిరాతేశ్వరలీల నెఱింగింతు వినుఁడని సూతుండు మునుల కిట్లనియె. 414

— * కిరాతేశ్వరలీల *—

(అర్జునాస్త్రప్రాప్తికథ)

ఉ. కౌరవనాథుఁడా శకుని ధైతవమొప్పిన జూదమందు బల్
ధీరులు శూరులై కడిఁది తేజుల మించిన పాండవేయులన్
నేరిమి గెల్చి వారిసిరి నెట్టనఁజేసొనఁ జేసిసొన్న య
క్షీరపుఁబట్టి కానలకు దీనత నేగిరి పాండునందనుల్. 415

— * శ్రీకృష్ణుఁడు పాండవులయెద్దకుఁ వచ్చుట *—

ఉ. వారినిఁ జూచుఁగా నటకు వారిజలోచనుఁడైన శౌరి బల్
వేరెముతోఁ వచ్చి కని బిట్టుగ దుఃఖలుచున్న ద్రౌపదిన్
ధీరులెయయ్యుఁ బెన్వగలఁ దేఁకువమాలిన పాండుపుత్త్రులన్
బేరిమి నూరడించి కడుఁ బెంపును నింపును గూర్చుచుండుడున్. 416

గ. ధర్మతనయుఁ డనియెఁ దామరసాక్ష! యె
ల్లిని యిడుము లోర్చి యీ సమయము
దీగ్చుచార మనలఁ దెరువేది గురు భీష్మ
కర్ణ ద్రోణసుతులఁ గడచుటకును. 417

క. రారాజు దుస్సహసేనుఁడు, వారల తమ్ములను సింధుపతియును గడు దు
ర్వారబలదర్పమును లీక, వీరల నవతి జయింప వీలగు నెట్లున్. 418

చ. మతీయును రాజనూయమున ♦ మారుతితోడను గ్రీడితోడనున్
బరిభవమొందినట్టి జన♦పాలురు మత్సర మొంది యుద్ధతిఁ
గురుపతిఁ జేరి మీఁతి మముఁ ♦ గూల్పఁదలంచుచు నున్నవారు దు
ర్భరమగు వీరినందఱి దు♦రంబున నోర్వఁగఁ బద్మలోచనా! 419

ఉ. ఏది యుపాయ మిందు మము ♦ నెట్టుల సాఁకఁదలంతువయ్యా! దా
మోదర! నీవకాక మఱి ♦ యొక్కఁడు గల్గునె మాకు దిక్కు? నీ
వాదటఁ జిత్తమందుఁ గడు ♦ నారసి మేలగునట్టి మార్గముం
గాదిలిప్రేమఁ దెల్పు మది ♦ గాటపుపూనిక నొనర్తు మిత్తఱిన్. 440

క. అనిన వనజాతుఁ డారసి, యనియెను ధర్మజునితోడ ♦ ననఘచరిత్రా!
మునివరుఁ డుపమన్యునిశా,సనమున నీ శివుఁ గొలిచి ♦ శక్తులు గొంటిన్.

చ. అభవుఁడు సంశ్రితార్తిహరుఁ ♦ డద్భుతశౌర్యదురంధరుం డస
ద్విభవహరుండు మీఁదికను ♦ విశ్వవిమోహనధీరుఁడైన య
వ్విభుని భజించి చేకొనుఁడు ♦ వెగ్గల మొప్ప సమస్త సంపదల్
రభసములేని మార్గ మిది ♦ రాజలలామ! తలంచి చూడుమా! 422

గీ. పరమశివుని కృపోన్నతిఁ ♦ బడసి యేను
గడుబిరుదులైన రిపుల నుక్కఱ వధించి
నాఁడఁ గల్యాణములఁ జెంది♦నాఁడ సుతుల
వరమతులఁ గాంచినాఁడ నృ♦పాలతిలక! 423

— * వ్యాసమహాముని పాండవులయొద్దకు వచ్చుట * —

క. అనిచెప్పి వనజనేత్రుఁడు, చనియెను ద్వారకకు నంత ♦ సన్మునినాథుం
డనఘుఁడు కృష్ణద్వైపా,యనుఁడు ఘనుం డరుగుదెంచె ♦ నవ్వారిఁ గనన్.

ఉ. వచ్చిన మౌనిఁ గన్గొని నృ♦పాలుఁడు చాల ముదంబుఁ జెంది మేల్
మెచ్చినభక్తి నర్చనల ♦ నెంతయుఁ జేసి సుబోధనుండు బల్
మచ్చరమొప్పఁగాఁ గడిఁది ♦ మాయపుజూదము బన్ని గెల్చి రా
లచ్చినిఁ జెంది కాన కిటు♦లన్ దముఁబంచుటఁ జెప్పి రార్తులై. 425

క. మతియున్ బాంచాలియుఁ దన, పరిభవమును దుస్ససేను♦పశుకృత్యమునున్
గురుపతియవినీతియు దు,ర్భరవేదనఁ జేయ కర్ణ♦పరుషోక్తులనున్. 426

క. ఎఱుగంగఁజెప్పి కడు వం,దురుచుండఁగ మానివరుఁడు ♦ ద్రోవదిచింతన్
హరియించుచుఁ బాండవు లకు, గరమనురాగమున నోర్వఁ♦గఱవుచుననియెన్.

ఉ. మీరలు చాలఁ గష్టములు ♦ మేలొనినన్ సుకృతార్థులై హితం
బారసి సత్యమున్ దొరఁగ ♦ రభ్యుదయంబగు మీకు నిట్టులే
ధారుణిలోన సజ్జనులు ♦ దద్దయు బ్రీణవిమోక్షమందునున్
మీఱరు ధర్మపుం దెఱవు ♦ మేరను ధీరమనీషులై పొరిన్. 428

క. కౌరవులును మీరును నా. కారయఁగా నొక్కభంగి♦యైనను ధర్మ
శ్రీ రహిఁజెందుట మీయెడఁ, గూరిమి కరమలరుచుండు ♦ గుణరత్ననిధుల్!

వ. అనినంత

ఆ. పాండవాగ్రజుండు ♦ పలికె మహాత్మ! నీ, విందురా ముదంబుఁ♦జెందె మనము
దీఱిపోయె వగలు ♦ మెఱుపిగా నిఁకమీఁద, సర్వసంపదలు పొ♦సంగఁగలవు.

ఉ. దేవర! పావనుండు వసు♦దేవసుతుండల శౌరి యమ్మహా
దేవు భజించినన్ రిపులఁ ♦ ద్రెళ్ళఁగఁజేయునటంచు నెక్కుడౌ
శ్రీ విలసిల్లు సంపదలఁ ♦ జెన్నెసలారఁగఁ నిచ్చునంచు స
ద్భావము తోడఁ జెప్పి చనె ♦ భర్గుని నెట్లు భజించువారమో? 431

చ. అసిన బుషిం,దుఁ డిట్లనియె ♦ నద్దియె సౌఖ్యనిధానమా పథం
బనితెరతుల్య మా హరు మ♦హత్త్వనిఁగూర్చి తపంబొనర్ప నీ
యనుజుఁడు గర్వడిన్ బనుపు ♦ మాతఁడు ధీరుఁడు కార్యసిద్ధి వే
గన పొనరించి వచ్చెడు నఁ♦కల్మషచిత్త! యటుల్ పొనర్పుమా! 432

క. మీఁటుల సల్పకున్నను, వైరులఁ జెనకంగ లేరు ♦ వాస్తవ మిది యం
కోరవనాథుఁడు పెక్కురు, శూరులసాయమును జెంది ♦ క్షోభిలుచుండెన్.

చ. అలఁతులఁ బోదు రే గురుఁడు ♦ నభ్రధునీతనుజుండు చివ్వలో
నలిగిన వీరి నోర్వఁగల ♦ యాజసికుం డెవఁ డల్లకర్ణుఁడుఁ
బలియుఁడు ద్రోణజుండు పరి♦పంథివిదారణధీరుఁ డట్టివా
రలగెలు పొందువారలె! వృ♦థద్విషు సాయములేక పాండవుల్! 434

చ. పరమశివున్ దగన్ గొలువ ♦ భర్గుఁడు పాశుపతాస్త్రరాజ మా
దరమున నీయఁగాఁగలఁడు ♦ దాన నుదగ్రవిరోధిఖోటులన్

దురమున లెక్కసేయకయె ♦ త్రుంచఁగఁజాలుదు రట్టులౌట శం
కరుని భజింపఁబూనుఁడికఁ ♦ గర్జము నిర్వహిలున్ గుమారకుల్! 435

—* వ్యాసమహాముని చర్జునుని తపస్సానవింపఁ బొమ్మనుట *—

వ. అర్జునున్ జూచి

చ. చనుఁగొక నిఁదగికీలమును ♦ శైలము జహ్నుసుతాతఁ బంబునన్
బొనరు నటన్ వసించి తప ♦ మున్ సలుపంగఁ దలంపు శక్తవి
ద్యను జెపుదున్ మొదల్ దొడరి ♦ వైవతనాయకు నాశయింపుమా
ఘనుఁడిఁక నెట్టివిఘ్నములఁ ♦ గల్గఁగనీక తపంబు సాఁకెదున్. 436

క. అని నొడివిన విశ్వచ్ఛం,ఘను సమ్మదమొంది నే న ♦ టులె నీతుఁ దవం
బనఘా! తపోవిధానం,బును నంత నెఱుంగఁజేయు ♦ పొందికమీఱన్. 437

గీ. అనుటయు నతండు శక్తివి ♦ద్యను నొసఁగి
పార్థివేశసమర్చనా ♦పద్ధతియును
దన్మహామంత్రములఁ దెల్పి ♦ తఱలె నంత
నర్జునుఁడు జెందెఁ దేజశ్చ ♦యంబు లవుగ. 438

వ. అట్లు తేజంబు లొందినమీఁద

ఉ. తక్కిన పాండునందనులు ♦ చొప్పడియున్ గదు దివ్యదీప్తులన్
నెక్కొని మించు నర్జునుని ♦ నెట్టనఁ గన్గొని యుబ్బి వెఱలన్
జక్కడగింతు మింకఁ గొనఁ ♦జాలుదు మేమె జయంబు రూఢిగా
నక్క, ఆకఁత దేవుఁ మ ♦హాకరుణన్ గొని యస్త్రలాభముఁ. 439

క. అని సంతసించి యవ్విజ,యునిఁ బాయుట కాత్మఁ దలఁకు ♦చుండిన నవ్వా
డినిఁ గని కిరీటి యచిరం,బున సిద్ధినిఁ బడసి వత్తు ♦ పొలుపుగ నిటకున్. 440

గీ. నెల వొసఁగుఁడన్నఁ బాండవుల్ ♦ చింతఁదక్కి
పోయి వేగ నె వరసిద్ధిఁ ♦ బొంది రమ్మ
నిరి యటుల్ కృష్ణ! శివమగు ♦ నీకుఁ బథము
శంకరుఁడు శంకరుండగు ♦ సంతతమ్ము. 441

—* అర్జునుఁడు తపస్సుకై యింద్రకీలాద్రికిఁ బోవుట *—

వ. అనుటయు నర్జునుం డన్నలగు యుధిష్ఠిర భీముల పదంబులకెఱఁగి కవలఁ గౌఁగి
లించుకొని పాంచాలరాజసుతఁ గారవించి పసుపఁబొనర్చి యుత్తరాభి

ముఖుండై సుశకునంబులఁ బరికించుచు నింద్రకీలాద్రిఁజేరి యందు గంగాకూలం
బున సమరు నక్షోకవనిఁ బ్రవేశించి యొక సుస్థలంబు నాశ్రమంబు చేసికొని
గురూక్తవిధికారంబుగ నింద్రియంబుల నిగ్రహించి నియతంబుగ గంగావగా
హనంబొనర్చి భస్మపుండ్రాంకితతనుండై త్రికాలంబుఁ బార్థివలింగపూజనం
బొనర్చుచు శక్రవిద్య ననుష్ఠింపుచు మహేశ్వరుఁ గొల్చుచుండె.

— * ఇంద్రుఁడు బ్రహ్మచారిరూపముఁ దాల్చి యర్జునుని బరీక్షించుట *—

సీ. అంత శక్రుండు విజయుని ♦ యాత్మమును బ
రీక్ష సేయఁగ బ్రహ్మచారియయి డాయ
నర్జునుఁడు తత్పదమ్ములఁ♦యందు వ్రాలి
యర్చనము సల్పినంత నా♦యమరవిభుఁడు, 448

క. తపసేటికి నొనరించెదు, విపులమతీ! యనిన శ్రీడి ♦ విప్రోత్తమ! నే
రిపులను జయించి మాదా,యపు సిరిఁ గొనఁ నించి తపసు ♦ నర్థినొనర్తున్.

క. అని తెలిపిన నాతఁడును, ఘనతప మునరించి వుడమిఁ♦గాంక్షింతురె? ము
క్తినిదక్క యొండు నిట్టుల, వినలే దెవ్వఁడేని యనుచు ♦ వికవిక నగుచున్.

క. భోగము మోక్షము రాజ్యముఁ, గోరికొ నజుఁబునిచ్చి♦కొందురె కాచం
బారసి యెవ్వఁడేనియు, ధారుణిలో రాజతిలక! ♦ తలఁపు మిది మదిన్. 446

సీ. అనిన ఫల్గునుఁ డిసియె భ♦రామరేంద్ర! నీవసిన వచనం బెంత♦సక్తమైన
పదియునాల్గవయేటనే♦బగఱగిట్టి, రాజ్య మగ్రజున కొసంగఁ♦బ్రతినఁగొంటి.

క. అక్కతన రాజ్యకాంక్షన్, జిక్కితి నన సతఁడిదేటి ♦ చేష్ట యిపుడునే
నక్కతలు వాసి మోక్షము, దక్కఁగొనుము గానిచో వృ♦థాయగుఁ దపమున్

సీ. అనిన గినుకొంది విజయుఁడా ♦ యగ్నికులునిఁ
గని యనియెఁ బొమ్ము నీకేటి ♦ కనవసరపు
జోలి యన మానకతఁడు హె♦చ్చుగ వచింపఁ
బాలు మాటాడ కీకమీఁద ♦ శాస్తియగును. 449

— * ఇంద్రుఁడు అర్జునునకు నిజరూపముఁ జూపుట *—

క. అనినంత నమ్మహేంద్రుఁడు, తనయునిధీరమతి కాత్మ♦దద్దయు ముదమున్
గొని యంతనె నిజరూపము, బనువుగ ధరియించి గాంచి ♦ యస్తునుఁడంతన్.

క. బిడియపడి యమ్మహేంద్రుని, యడుగులఁబడి యెంతయేని ♦ యభినుతిసేయన్
గడు మెచ్చి యనియె నాకే,శుఁడును గుడాకేశుతోడ ♦ సొంపుగ నిట్టుల్.

క. వర మడుగు మిచ్చెదను స,త్వరము కుమారా! యనుడు న♦తం డంత సురే
శ్వర! శాత్రవవిజయము సే,కుఱఁజేయుము నాకటన్న ♦ గోత్రారియనుక్.

ఉ. ద్రోణుఁడు జాహ్నవీసుతుఁడు ♦ దోర్బలవిక్రముఁ డల్ల కర్ణుఁడుఁ
దోణసుతుండు తావకవి♦రోధివశంబున నున్నవా రని
ద్రాణపరాక్రముల్ సమర♦దక్షులు వారల గెల్వ రెట్టి శీ
ర్వాణులు శూలపాణి యగు ♦ భర్గుఁ డొకండువినాగ ఫల్గునా! 453

ఉ. కావున నీ వవశ్య మిఁకఁ ♦ గవ్వడి! నెవ్వడిఁ గాలకాలునిన్
భావమునందు నెక్కొని త♦పం బొనరింపు మతండు సత్కృపా
శ్రీవిభవాంతరంగుఁడు వి♦శిష్టుఁడు సర్వజగంబులందు నా
దేవుఁడు నీకొసంగు నిఁక ♦ దివ్యము పాశుపతాస్త్రరాజమున్. 454

సీ. దాన నీవిఁక ముకరంబు♦గా నితాంత, శూపలగు భీష్మముఖ్యుల ♦ బీరమణఁచి
ధార్తరాష్ట్రులఁగడపి భ♦ద్రముగ రాజ్య,లక్ష్మిఁ జేకొందువిందు జా♦లంబులేదు.

క. ఇఁక నామంత్రంబు జపిం,పకును పినాకిని సతమ్ము ♦ భావములోఁ బా
యక సేవించుచునుండుము, సకలసుఖంబు లొనఁగూడు ♦ శౌర్యసరణిన్.

క. అని నొడివి యంత సంక్రం,దనుఁడు నిజానుచరులను ద♦నయునకునున్ దో
డొనరించియుంచి క్రమ్మఱఁ, జనియెను స్వస్థానమునకు ♦ సమ్మదమొదవన్.

సీ. అర్జునుండప్డు జనకుని♦యాజ్ఞతీరు, శంకరునిఁ బదిలముఁజేసి ♦ స్వాంతమందు
ఏకపాదమ్మునన్నిల్చి ♦ యేకనిష్ఠ, సలిపెఁ బంచాక్షరీమంత్ర♦జపము రహిని.

సీ. అంతఁ గొన్నాళ్లు జరిగిన♦యంతమీఁద, శంకరుఁడు దయుఁ జెంది♦సవ్యసాచి
నించుకపరీక్షఁజేయఁగ♦ నించి యొక కి.రాతరాజాకృతినిఁ జెంది♦రాణగదుర. 459

—* మూకాసురుఁడు సూకరాకారముతో నర్జునునకుఁ గీడుసేయ వచ్చుట *—

సీ. పలువురు గిరాతులనుగూడి ♦ పాండవేయుఁ
దరియుచుండఁగ నొకమూక♦దైత్యుఁ డప్డు
ధార్తరాష్ట్రుని ప్రేరణఁ ♦ దటిసి మూక
రాకృతిన్ జెంది నర్జును ♦ నంతికమున. 460

క. కడురొదఁ జేయుచు నిటునటు, బుడిబుడిఁ దిరుగుచుఁగిరీటిఁ బొదువఁగ నుంకిం
చెడు చెడునిశాటుఁ గనుఁగొని, యెడఁదన్ యోజించె నప్పు డింద్రజుఁడిట్టుల్.

క. వీఁడెవ్వఁడో రక్కసుఁడిటఁ. బోడిగ నరుదెంచి నన్నుఁ బొదువఁగనునటుల్
చూడఁగఁదోఁచెను మిన్నక, రాఁ డరివర్గంబులోని రక్కసి యితఁడో. 462

క. పలువురు రక్కసులను నే, బొలియించితి వీఁడు వారి పొలఁతుక యగునో
ళులఁడగు దుర్యోధనసఖుఁ, డెలికాఁడై నన్నుఁ బొదువఁ జేరెనో యిట్టుల్.

గీ. ఎట్టులైనను నీతం డహితుఁడు నిజము, వీని గనుఁగొనఁ గలఁగెను మానసంబు
అలరు మిత్రుసిఁ జూచిన నంతరంగ, మరిని గనుఁగొన వ్యాకులం బై తనర్చు.

గీ. కులము నాచారఁ మెఱిఁగించుఁ గుడుపు నెఱుఁగఁ
జేయు దేహంబు శుద్ధిమును జెప్పు వచన
మట్లు స్నేహంబు నెఱిఁగించు నక్షి యెందు
సిందు సందియ మెనర దొక్కింతయేని. 465

క. ఆకృతిచేతను నడచే, జోకఁదనరు చెయిదిచేతఁ జూపులచేతన్
వాకులచే ముఖకలచే, లోకులు దెలియుదురు మనము లోని విధంబున్. 466

వ. మఱియు లాతులఁ జూచునపుడు లోచనంబుజ్వలంబును సరిసంబును వక్రంబు
నార్ద్రకింబున్నై నాల్గువిధంబుల నమగు. 467

గీ. చెలిమిగలవాఁ గనఁగ నుజ్వలమయి తగుఁ
గొమరులన్ జూడ సరిసమై కొమరుమిగులుఁ
గామినులఁ జూచినంతె వక్రిమగుచుండుఁ
బగరఁగనఁగ నార్ద్రమై పరఁగు నక్షి. 468

వ. అట్లు కావున

క. వీనిన్ గనుఁగొనినంతెనె, నానేఁ ద్రియరాజి గలఁగె నాకిఁక వీనిన్
బోనీకపట్టి చంపుఁజె, యీ నుచితవుఁదెఱఁగు గురుని యాజ్ఞయు నిటులే.

వ. అని యిట్లు కృతనిశ్చయుండై

గీ. గాండివము లాగి బాణమ్ము గదియఁ జేయు
చుండ నత్తతిఁ బురకాసనుండు నరుని

పైఁగలట్టి కృపఁ మూక వధ నొనర్పఁ
గడఁగి యొనరించె నొకపాటి ♦ గర్జనంబు. 470

క. రోదసుల నిండి యా ధ్వని, భేదిల్లఁగఁజేసె నెంతొ ♦ బిట్టుగ గిరులన్
మోదమ్మున నర్జునుఁ డా, నాదము విని విస్మయము మ♦నమ్మునఁగొనియెన్. 471

క. ఇట్లు గంభీరమగు నా♦దమీశ్వరుండె,సలిపియుండు చుఱొక్కఁడు♦సలుపలేఁడు
శౌరియును బాదరాయణుం♦డారవీందు, పావకాత్మని లీలలఁ ♦ బలుకలేదె? 472

క. ఆ శివుఁ గొలిచెడివారికి, లేశంబేనియును సేగి♦లే దఘకర్మా
వేశంబున నొకయెడ నా, వేశించిన నడఁగిపోవు ♦ విశ్వేశకృపన్. 473

వ. మఱియు నవశ్యభోగ్యంబగు ప్రారబ్ధసుఖంబునుగూడ నప్పరమేశ్వరుండు గరుణించి యున్మూలనం బొనర్చు. 474

ఆ. విషము నమృతఁబుఁ జేయును ♦ విషముఁజేయు
నమృతమును నిచ్చతోడ నా ♦ యమృతమూర్తి
సర్వమునకు సమర్థుఁడి ♦ చందమెఱిఁగి
కొలిచి సిద్ధులఁ గొందురు ♦ కుశలమతులు. 475

ఆ. ఇట్లు లనుకొనుచుండఁగ ♦ నీశ్వరుండు
దారసిలి యర్జునునిఁగావ ♦ దానవునిప
యిన్ శరంబేసె నంతనె ♦ యింద్రసుతుఁడు
కయిదువును జార్చి కవటసూ♦కరముమీఁద. 476

—*కృతకకిరాతార్జును లిరువురు మాయాసూకరముపై బాణంబులేసి చంపుట*—

ఆ. శివుని బాణంబు పృష్ఠంబుఁ♦జొంది నోట, వెలువడి ధరిత్రిఁ జొచ్చెను♦శ్వేతవాహ
నునిశరమ్మునువక్త్రంబు♦నుంచిపృష్ఠ, మునవెడలిప్రకఁబడియె న♦మ్మూర్ఖుఁడిట్లె 478

క. సూకరతనువున్ బోవిడి, రాకాసి నిజాకృతిన్ బ♦రాసుండయ్యెన్
నాకచరుల్ సుమవృష్టిఁ బ్, నాకి పయిన్ నరునిపై నొ♦నర్చిరి వేడ్కన్. 478

వ. అంత

క. తనయమ్మును గొనిరమ్మా, యనుజీనిని నొకనిఁబంపె ♦ హరుఁ డాతండుఁ
జనుదెంచె సాయుకముఁగొన, దనబాణముఁగొనఁగఁగీడి♦వరిసె నచటికిన్.

ఆ. అచటఁ బడియున్న బాణంబు ♦ హరునియనుచ
రుండు గొనఁబోవఁగా నర్జు♦నుండు వేగ
వాని వెదఁకించి కొనియెను ♦ బాణ మప్పు
డాతఁ డిట్లనె నిదియేటి ♦ యాగడంబు, 480

క. నిడువుము శరమ్ము మునిమా, యొడయనిబాణమనుచు విజ♦యుడుగడుఁగినుకన్
వెడగ! యిటులేల పలెఁకదు, విడిచితి నేఁగాదె నాదు ♦ విశిఖము నివుడే. 481

వ. రేఖారూపంబును మన్నామాంకితము లగు పిచ్చంబులను గనుఁగొనరాదే
యనినఁ గానని చరుం డర్జునున కిట్లనియె, 482

ఆ. తాపసవేస మొంది యిటు ♦ దండిగ నంటివి గాని వెక్కమా
తాపసి వీవుగా వితుల ♦ దబ్బరలాడుదురే ! యటైన చో
వాపముగాదొకో యొరుల ♦ వస్తువుకై యిటు ప్రాకులాడఁగా
నీ పస యంతయున్ బొరయు ♦ నీ కిదిదక్క దెఱుంగు రూఢిగాన్. 483

ఆ. ఒంటిగ నున్నవాఁ డనుచు ♦ నూహ యొనర్చితి వీవు నన్ను బల్
దంటలు భిల్లపుంగవు లు♦దారులు పెక్కురతోడ నిందె ని
ష్కంటకుఁ డాధ్యుఁడౌ నిభుఁడు ♦ చక్కఁ గనుంగొనుచున్నవాఁ డదే
యొంటికొనున్ శరంబు నిడు ♦ మూరక వాకొన కిట్టు లెంతయున్. 484

ఉ. నీ కుపకారముల్ సలుపనే♦గద మాదొర పూనికతోడ ని
ట్లాకులుడ్డె యిటనీ దతిసి ♦ యమ్మునఁ బాణముఁబుచ్చె వీని నీ
వాకృతమున్ దలంప వితు ♦ లక్కట ! నీ కెటు లిచ్చసిద్ధియౌ
వాకున బొంకు మే లిడిన♦వానికిఁ గీడు దలంపు మాయురే ! 485

ఆ. అమ్మున కాసనొందితివె? ♦ యట్టులనేని మదీయనాథు నీ
యమ్మిడుమంచు నడ్గుము మ♦హామహుఁ డాతఁ డొసంగు నిట్టి పె
క్కమ్ములు చాలఁగా దనరు ♦ నాతెసదండ వితండ ! వాదముల్
జిమ్ముము తెమ్ము బాణమును ♦ జెడ్డతనం బొడిగట్ట కిమ్ముగా. 486

వ. అనిన వనేచరునిఁగాంచి సవ్యసాచి మించుటలక్కతో మనంబున శివున్ దలంచి
యవ్వాని కిట్లనియె. 487

ఉ. బాంకులు పల్కుచుంటి వితు ♦ పొల్పుగ నీదగు జాతిశీలమా
నింకను నిన్నెదిర్చుటకు ♦ నేఁడలపన్ దగుకొక్క రాజనై

మంఘకిరాత! నీదుసరి ♦ మానిసియే యొడయం డికేల యీ
పెంకెతనమ్ము లమ్మడుగు ♦ పేర్మి నొసంగెద నిచ్చయున్న చో. 488

గీ. అనవుడున్ భిల్లుఁ డిట్లనె ♦ నకట! నీవు, ఋషివిగా విట్లు గోరెదు♦రి త్త చావు
నిమ్ముమా యేలుదొరసాయి♦కమ్ము వేగఁ, గానిచోఁగడుఁ గ్లేశంబు♦గందువిపుడె.

క. అనఁ దిరుగఁ బార్థుఁ డనియెను, వనచర! దో డ్తెమ్ము నీదు ♦ భ ర్త నతనితో
ననిఁ జేసెద నీతోఁ బెనఁ,గను సింగము చనునె బంబు♦కముతోఁ బోరన్.

క. చూచెదవుగాని నావస, వేదని తో డ్తెమ్ము నీదు ♦ విభునినవనఁ గడుఁ
జూచుచుఁ జని వేగంబె వ, నేచరుఁడు హరునకుఁ దెల్పె ♦ నటుగ నంతన్.

క. విని శంకరుండు సైన్యం,బునుగొని చని క్రీడి కెదురఁ ♦ బొందించి రయం
బున మునుపటి యెఱుకను బం,పెను నర్జును ధైర్య మరచుఁ♦బేరిమి నతఁడున్.

ఉ. ఏటికిఁ గోల్పడన్ దలఁతు ♦ వీ యటవీస్థలిలోనఁ బ్రాణముల్
మాటికి నీదు సోదరులు ♦ మానిని నీదుకళత్రమున్ గడుఁ
గాటపుదుఃఖ మొందుచును ♦ గాండ్రొయినర్తువు నీదు రాకకై
వాటమునీఱు శత్రువుల ♦ పాల్పడు రాజ్యము పాఱఁజూడుమా! 493

వ. అనిన విని యర్జునుండును

గీ. నాదు సోదర్యులును మతి♦నాదుసతియు, శోకమొందేనిఁ బొంది నొ♦చ్చుదురుగాక
నాదు రాజ్యము శత్రుజ♦నము కెదకుఁ, గాక నేనోడుదు ని యెఱుఁ♦కనకు నెందు

క. రమ్మను మీయొడయని నే,రమ్మనుమీ! యిట్టులాడ ♦ రాజులతో ఘో
రమ్మనుమీ! బవరము భా,రమ్మనుమీ! యనృతమెపుడు♦రహినారసినన్. 495

ఆ. అనిన మరల వాఁడు♦హరున కీవచనముల్, వినిచినంత శివుఁడు♦మనమునందు
మెచ్చి పోరుసేయ ♦ మేకొనినిలిచిన, హరునిఁ గుప్పె విజయుఁ ♦ డంపగములు.

క. హరునియనుచరులు సైనిక,వరులు నరుని పైన బాణ♦వర్షముఁబఱుపన్
సరకుగొన కెంతయేనియుఁ, గిరీటి మనమందు హరునిఁ ♦ గీల్కొని వేగన్.

—* మాయాకిరాతార్జునుల యుద్ధము *—

గీ. గణవరులకైదువులను దు♦న్మల నొసర్చి
వాఁడినారసములను ని♦వ్వారిదూఱు

నేయ నెంతయు నొచ్చి నుం॥ తెడముఁజెంది
రుభయు లీశార్జునులు చేయు॥చుండి రనిని. 498

వ. అందు

ఉ. శంకరుఁ డాత్మమందు దయఁ ॥ జాలఁగనొంది కిరీటిపైఁ గడున్
జంకుచు వేయు బాణములు ॥ శక్తిసుతుం డిఁక లాగి లాగి బల్
చీంకముఁ జూపుచున్ శివుని ॥ బిట్టుగ మోఁదుచునుండె నమ్మిల
న్బొంకముమీఱ నీరి దుర॥మున్ గనుచుండిరి నింగి దేవతల్. 499

గీ. అంతఁ గొంతపడికి నర్జు॥నాశుగములు
నస్త్రములు నెల్ల ఖలమయ్యె ॥ నాత్మకవచ
మును నుడిగె నవ్వ కొంకక॥ర్జునుఁడు మల్ల
యుద్ధమునకుఁ దొడంగె స॥న్నద్ధుఁడగుచు 500

క. హాటకుఁడు భాండసుతి॥ నడుసు, గరిమమదుగ మిష్టయుద్ధ॥కౌశలులై బల్
వీగఁదొప్పఁ బోరుచు డీ॥, పారుసమ్మినఁ జూచుచు డి ॥ రిమరులు చదలన్.

గీ. పట్టదలతోడఁ బోరు॥చుఁ ॥ భీష్మ సంపఁ
బూని శిక్షించెదుచు॥ఁ ॥ నభస్థితనాథుఁ
డించుకేని యాయాయక సొ॥సించు మున్న
గాఁచి లజ్జించి యాశ్వా॥ఁ ॥ దఁ చి. 502

— * ఫల్గుణుఁడు మహాదేవుఁడు ప్రత్యక్షంబుగఁ దెలిసికొని స్తుతించుట *—

చ. తెలిసితినయ్య! నిన్నఖల॥దేవశరణ్య! నరేణ్య నీశ్వరున్
బలుమతు గృష్ణుఁడున్ గురుఁడు ॥ ఒన్నగఁ జెప్పిరి నీవినోదముల్
దలఁపఁగలేక యిట్లు దు॥ఁతెమ్మొనరించితి నైన ప్రొ మెట్టులేన్
గలుషచరిత్రు నన్ బరమ॥కారుణికాత్మ! మహాత్మ! యాద్యతిక. 503

గీ. అనిసయంతసె శివుఁడు పె॥ల్లాదిరమున
తనదు రూపంబుఁ జెంద ఫ॥ల్గునుఁడు చూచి
మనమునం దక్కజంబొంద ॥ తనదు చెడ్డ
కైవునకు సుంత వసరి వే॥గముగ మ్రొక్కి. 504

క. ఎవ్వనిఁ గొలుచుచునుంటినొ, ఎవ్వనికృప నివ్వటిలునొ ॥ యీ భువనము లిం
కెవ్వఁడు సర్వేశ్వరుఁడో, యవ్విభు నేఁ దెలియనైతి ॥ నజ్ఞత బలిమిన్. 505

వ. అనిలోని సాష్టాంగపడి శిరమునం దంజలిఁజేర్చి నిలిచియున్న యమునేంద్ర
నందను గనుఁగొని జగన్నాథుం డిట్లనియె. 507

చ. వగవ కొకింతయేని నృప వల్లభ! నీదగు ధైర్య మూరయఁగా
నిగరవు శోధనం బిటుల నే నొనరించితి నీ పరీహారముల్
దగుఁగతి నర్చవోలె నెడఁదన్ దలపోసితి నీదు తప్పు సుం
తగువడ దింకఁ గోరుము రయమ్మున నీదు మనోరథమ్ములన్. 508

వ. మతియు నా బాణమ్మునుగూడ నేనె మాటువఱచి యిట్లు దురంబుఁబొసఁగించితి
ననుటయు నర్జునుండు తిరుగ నమస్కరించి పరమేశ్వరున కిట్లనియె.

గీ. భక్తవత్సల్యుఁడవగు నీ భావమునకుఁ, గన్పడు నె నాదు ననుచిత కార్య మభవ!
యిఁకను నీదు కృపాళుత్వ మెంతయేని, వర్ణనీయమగున్ గాదె వరద! నాకు.

క. చదలున రిక్కలఁ బుడమిక, బొదలెడు రజములను సృష్టి బోసఁగఁబడునా
యుదకకణమ్ముల నీయెడఁ, గుదురగు గుణములను లెక్కఁ గొనశక్యమొకో!

సీ. దేవదేవాయ నుధీగమ్యవిభవాయ, తేజస్స్వరూపాయ తే నమోస్తు
కైలాసవాసాయ ఘనపంచవక్త్రాయ, త్రివిలోచనాస్యాయ తే నమోస్తు
డమరుకపాలఖట్వకరాయ యజగవ, త్రిశిఖాధ్యహస్తాయ తేనమోస్తు
కర్పూరపాండురాంగాయనాగాజిన, దీవ్యచ్చరీరాయ తేనమోస్తు

గీ. త్రిపురదైత్యనాశాయ తేనమోస్తు, మౌనిజననుతచరితాయ తేనమోస్తు
త్రిపథగాయుక్తమస్తాయ తేనమోస్తు, దృఢకిరాతస్వరూపాయ తేనమోస్తు.

క. ఎదియెది జగమునఁగనఁబడు, నదియది నీ తేజమరయ నఖలాత్మక! యొ
ప్పొదవఁగఁ జిద్రూపుఁడవై, పొదలెదవు త్రిలోకములను బురుషశ్రేష్ఠా!

క. వరమేమిగోరవలె శివ!, యెఱుఁగవె నీవెల్లవారి యింగితముల ము
మ్మరులగు నరులమదము నీ, దరిసెనమునఁబాయు సిరులఁ దార్పుము దేవా!

—* శివుఁ డర్జునునకుఁ బాశుపతాస్త్ర మిచ్చుట *—

వ. ఇట్లని పార్థుండు భక్తవత్సలుండగు శంకరునియడుగులన్ బడి దోయిలొగ్గియున్న
మహేశ్వరుండు సంతసించి స్వకీయంబును దుర్జయంబు నగు పాశుపతాస్త్రం
బర్జునున కిచ్చి యిట్లనియె. 514

క. నాయస్త్రంబిది దుర్జయ, మీయెడ నిచ్చితిని నీకు । నింద్రతనయ! దు
ర్జేయుఁడవై యలరెద వీఁక, నీయభియాతినిచయమును । నిర్జించి రహిన్, 515

వ. మఱియు నీకిష్టబంధువుండైన కృష్ణుండు నాకంతరంగభక్తుం డాత్మభూతుం డా
తనిఁ బ్రేరించి నీకు సాయంబుఁ జేయించెద నాయనుగ్రహంబున నీకు విజయం
బగు నిఁక రాజ్యంబు నిష్కంటకంబుగఁ జెంది ధర్మంబేమఱక నడుపుమని చేసాచి
సవ్యసాచిశిరంబందుంచి గారవించి యంతర్హితుండయ్యె నర్జునుండును నస్త్ర
లాభంబునొంది మురిసి శివుని నుతింపుచు నిజాశ్రమంబుఁ జేరి తనరాకకై
ప్రాణంబునట్లు గాంక్షించుచున్న సోదరులకును బాంచాలరాజసుతకును దవో
వృత్తాంతం బాద్యంతం బెఱిఁగించి శివానుగ్రహంబును నస్త్రప్రాప్తియుం దెలి
పిన వారలెల్లఁ గరంబుమురిసి శివునిఁ బెక్కుతీరులఁ గైవారం బొనర్చి రంత
దివినుండి పుష్పవృష్టి గురిసె నావెంట శ్రీకృష్ణుండరుదెంచి యర్జునునిన్ గాఢా
లింగనం బొనరించి మహేశ్వరానుగ్రహం బెంతయేనియుఁ గొనియాడె నిట్లు
కిరాతేశ్వరలీల మీ కుపన్యసించితి నిద్దాని వినినఁ జదివినవారలకు సర్వార్థం
బులు సేకూరు ననుఁడు. 516

క. మాధుర్యధుర్యనువచో. బోధామృతదాన చతుర! బుధజనసేవా
సాధితవిజ్ఞానాసి, చ్ఛేదితశిష్యాఘపాశ! శివభక్తవశా! 517

గద్య. ఇది శ్రీ బుధజనవిధేయ ముదిగొండ నాగపీరేశ్వరనామధేయ
ప్రణీతంబైన శివపురాణంబందలి లీలాఖండంబునఁ
బ్రథమాశ్వాసము సర్వము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ



ప్రకా:— ఈ ఖండములో సురేశ్వరలీలలో 302 వ పద్యమున 2 వ పాదములో
'పిష్టము నుదంబునఁ జేరిచి తెచ్చి' అనునెడ నట్లు మాని
'పిష్ట ముచితమ్ముగ నీకులఁ జేర్చి' అని చదువుకొన వేఁడికోలు.

శ్రీ శివాభ్యాన్నమః

శ్రీ శివ పురాణము

లింగవైభవ ఖండము

పీఠికా న్యాసము

యలరంగ నెవ్వఁడు నిశ్చితముగా వికృతిఁ దొరంగి యా-
త్మీయపుమాయఁ బొందఁ జగత్తీర్ణసూక్ష్మవిదాత్మ భోగమో
క్షాయతనంబు లెవ్వనిక్ష్వాడ్యటూఢములే వెలుం గెదఁ
బాయకకాంతుఁడౌగు లలితోర్వతజాధిపుఁ గొల్తు శంకరున్.

మ. కరుణాక్షోభితవీక్షణంబు స్మితరంగద్వక్త్రపద్మంబు బం
ధురతాపత్రయభంజకంబు హిమపుణ్యోద్గారకాంతంబు భూ
స్వరసౌఖ్యాకర సచ్చిదాత్మకమునన్ భాగ్యలేయుల్ శివా
పరిరంభోజ్జ్వలమైన యీశతను వాపాదించుతన్ సౌఖ్యమున్. 2

క. శ్రీకోటీశనగావా, గూఢకాంచచ్ఛవురాఖ్య, పూస్సంభవ! రా
కాశుభదాప్తజ్యోత్స్నా, శ్రీకరసుయశోభిరామ! శ్రీలఁబ్రోవంబా! 3

వ. అవధరింపుము.

క. శౌనకముఖ్యులు పరమే, శానకథాశ్రవణజనిత సంతోషభర
శ్రీనిధులై యక్కథఁగన, కానతులై యిట్లడిగిరి వరుసన్. 4

క. విన్నారము శివలీలలఁ, గన్నారమనన్యలభ్య కాతక మొదఁ జే
కొన్నార మభవభాగ్యము, మన్నారము దుఃఖతతులు మరలుటవలనన్. 5

— *మునులు సూతునితో జ్యోతిర్లింగాది దివ్యలింగంబు లెఱింగింపుమనుట *—

క. హరచరితశ్రవణంబున, మరిగినమాచేత మద్ది'మాని యలరునే
యురుకీర్తి! చెప్పుమింక శాం, కరలింగంబులను వరుస'గా లెక్కమరన్. 6

క. జ్యోతిర్లింగములను ద, జ్జాతమహాలింగములను ' జక్కఁగఁ దత్సం
భూతియు మా కెఱిఁగింపుము, సూతబుధేంద్రా! నితాంత'శుభగుణసాంద్రా!

కీ. ఇవియునుంగాక పుడమిపై ' నెన్నియేనిఁ
గలవు శివలింగములు వాని ' నెలవులను ద
దీయనామంబులను మాకుఁ ' దేటపడఁగఁ
దెలుపుమయ్యా! సుధీగేయ ' దివ్యచర్య! 8

వ. అనుటయు నక్కథకుండు కరంబుమురిసి యమ్మహామునుల కిట్లనియె. 9

కీ. లోకములమేలుఁగోరి సు'శ్లోకులార!, మీర లడిగితి రెంతయు ' మేల్మిమీఱి
మీపయింగల చెల్మిక'ల్మిన్ నుడివెద, శంభులింగములవిభూతి'సంగ్రహించి.

కీ. లెక్క లేనట్లుగా శివ'లింగమూర్తు, లవని దైవాఱుచున్నవి ' నాకలోక
మందుఁ బాతాళమునఁబెక్కు'లట్టివాని, నెల్లఁ దెలియఁగఁ దరముగా'దెవ్వరికిని.

వ. ఐనను నాయెఱింగినయట్లు మీ సాన్నిధ్యంబునఁ జెప్పెద నాకర్ణింపుఁడు. 12

— * సూతుఁడు మునులకు జ్యోతిర్లింగంబు లెఱిఁగింపుట *—

*సీ. సిరిమీఱు సౌరాష్ట్ర'సీమ సోమేశ్వరుం, డల శ్రీశైరిని మల్లి'కార్జునుండు
ఉజ్జయినీపురి ' నున్న మహాకాలుఁ, డోంకారభూమి నా'ప్పాండు నీశుఁ
డామిహిశాచలం'బందుఁ గేదారుండు, సరవిఢాకిని భీమ'శంకరుండు
అవిముక్తమందు వి'శ్వాధినాథుం డల్ల, గౌతమీతటిఁ ద్ర్యంబ'కవిభుండు

కీ. భవ్యమగు నాచితాభూమి ' వైద్యనాథ, దారుకావని నాగేశ ' ధీరమూర్తి
సేతువున రామనాథాఖ్య'శివుఁడు శ్రీశి, వాలయంబునఘుశ్మేశ్వ'రాహ్వయుండు.

---

* శివపురాణే కోటిరుద్రసంహితాయాం ప్రథమాధ్యాయే—

శ్లో॥ సౌరాష్ట్రే సోమనాథంచ । శ్రీశైలే మల్లికార్జునం । ఉజ్జయిన్యాం మహాకాల । మోంకారే పరమేశ్వరం । కేదారం హిమవత్పృష్ఠే । ఢాకిన్యాం భీమశంకరం । వారణాస్యాంచ విశ్వేశం । త్ర్యంబకం గౌతమీతటే । వైద్యనాథం చితాభూమా । నాగేశం దారుకావనే । సేతుబంధేచ రామేశం । ఘుశ్మేశంచ శివాలయే । ద్వాదశైతానినామాని । ప్రాతరుత్థాయయఃపఠేత్ । సర్వపాప వినిర్ముక్తః । సర్వసిద్ధిఫలంలభేత్ ॥

ఉ. ఈ పదిరెండులింగముల ♦ నెవ్వఁడుగాని కడుంభవత్తిచే
నోపిఁజేరి కొల్చు నతఁ ♦ డొందు శుభంబు లిహంబునందు దు
ష్పాపవపు మోహములఁ ద్రోఁ గొనఁ♦జాలుఁ బరంబునఁ సర్వసిద్ధులన్
జేపెడు నివ్వి భక్తులకు ♦ సిద్ధముగా మునివంశరత్నములే! 14

గీ. లింగములఁ జేరఁబోవఁగా♦లేకయున్నఁ
దవిలి లింగాహ్వయంబులఁ ♦ దలఁచుచుండి
చేనియు సకృత్తుగా స్మరి♦యించి చేని
యును శివుం డట్టివారల ♦ కొసఁగు సిరులు. 15

వ. ఇంక నీ జ్యోతిర్లింగములలోఁ దొమ్మిదిలింగంబుల కుపలింగంబులు తద్జాతం
బులై యెసంగు నవ్వాని వినుండు. 16

— ♦ సూతుఁడు జ్యోతిర్లింగోపలింగంబులను దెల్పుట ♦ —

వ. సోమేశ్వరలింగమున కుపలింగం బంతకేశలింగంబు, వసుమతీసాగరసంయోగం
బున నలరారు, మల్లికార్జునలింగంబున కుపలింగంబు రుద్రేశ్వరలింగంబు,
భృగుకచ్ఛమందు సుఖావహంబై యమరు, మహాకాలలింగజాతంబగు నుపలిం
గంబు దుగ్ధేశలింగంబు, నర్మదాతీరంబునఁ బాపహరంబై ప్రసిద్ధంబై యుండు,
ఓంకారజాతంబగు కర్దమేశలింగంబు బిందుసరంబందు సర్వకామఫలప్రదంబై
యొప్పుండుఁ గేదారేశ్వరజాతంబగు భూతేశలింగంబు యమునాతటంబందు
ద్రష్టలకును బూజకులకును, మహాపాపహరంబై హరుఁడొందు, భీమశంకరసంభూ
తంబగు భీమేశ్వరలింగంబు సహ్యాచలంబందు మహాబలవర్ధక ఖ్యాతిఁగాంచు,
నాగేశ్వరసముద్భూతంబగు వృతేశ్వరలింగంబు మల్లికా సరస్వతీతీరంబున
దర్శనమాత్రంబునఁ బాపహరంబై యుల్లసిల్లు, రామనాథలింగజాతంబగు
సప్తేశ్వరలింగం బఖిలసిద్ధిజనకంబై వెలయు, ఘుశ్మేశలింగజాతంబగు వ్యాఘ్రే
శ్వరలింగం బిహపరసాధకంబై యుండు నీ లింగనవకంబు దర్శనమాత్రంబున
పాపహరంబులై సకలకామఫలప్రదంబులై విరాజిల్లు. 17

శ్రీ కాశి

శా. గంగాతీరమునందుఁ జెన్నలరు ♦ శ్రీకాశీపురం బింపుమీ
ఱంగా లింగము లందుఁ గోట్లశతముల్ ♦ రాజిల్లు విశ్వేశుఁ డం

దుం గొప్పై నవిముక్తకేశ్వరుఁడు దా నున్ *కృత్తివాసేశుఁడున్
బొంగుసి గాంచెదరల్లి వీరిసిరిఁ జూపున్ వృద్ధకాలేశుఁడున్. 18

క. మతియుఁ దశాశ్వమేధే, శ్వరుఁడున్ గేదారనాథ శర్వుం డల్లే
యరుదగు నా తిలభాండే, శ్వరుఁడుఁ బొగడొందువారు జగముల మిగులన్.

— *ప్రాచీన దివ్యలింగములు *—

క. గంగా కూపారంబుల, సంగమముల సంగమేశ శంకరుఁడొప్పున్
రంగొప్ప కాశికీనది, చెంగట నాగేశ్వరుండు చెలఁగు సిరులతోఁ. 20

సీ. భక్తులకు నెల్లసిరుల నొప్పాట నొసఁగు, వలఁతిభూతేశ్వరుఁడు కడువాసిఁదనరు
దరిసెనమున నె సిద్ధులఁదార్చు సిద్ధ, నాథలింగము భువిలో ననన్యశక్తి. 21

సీ. గండకీతీరమునఁ బటుశపభుండు, ఫల్గుసీతీర పూరేశభర్గమూర్తి
తప్తకాతీరవర్తి యుదారకీర్తి, యలకుమాకేశ్వరుం డఖలార్తిహరుఁడు, 22

సీ. తీర్థరాజంబునఁదు బ్రహ్మేశ్వరుండు, మాధవేశ్వరియనుగూర్చుమంగళముల
వెలసి సాకేతపురి దోసములనుఁజిమ్మి, యెల్లసుఖములనొసఁగు నాగేశ్వరుండు

సీ. సింధుతీర కపాలేశశివుఁడు మతియు, నెల్లదోసంబులడఁచు వక్త్రేశ్వరుండు
ధౌతపాపేశ్వరుండు నిరూతభవుఁడు, తరమె భీమేశ్వరునిపెంపుఁదలప నెవుడు

సీ. చంద్రకాంతిపదుండు శ్రీచంద్రకేశ, విభుఁడు సిద్ధేశ్వరుం డిష్టవిత్తదాత
అల్లబిల్వేశ్వరుఁడు మహాహర్షకరుఁడు, పురుడు లేకయె చెలువొందుముజ్జగముల

సీ. ఇలదధీచిరణోర్విజపేశ్వరుండు, ఉత్తరపురిదూరేశ్వరుండురుసుఖదుఁడు
పూర్ణయందొప్పఁ బూరేశభోగిభూషుఁ, డాభరద్వాజవిభుఁగొనియాడఁదరమె

క. అంధకుఁ డెచ్చో శివు గ, ర్వాంధుండై చెనకి కూలె నచ్చో దివిష
ద్బంధర్వులు పాడఁ గృపా, సింధుం డా యంధకేశశివుఁడు వసించున్, 27

సీ. శృంగేశ్వరుండును సేనేశ్వరుండు గో, పేశ్వరుం డమరు వక్త్రేశ్వరుండు
వైద్యనాథేశుండు వామేశ్వరుండును కా, మేశ్వరుండును విమలేశ్వరుండు
వ్యాసేశ్వరుండును భాండేశ్వరుండు సు, కేశేశ్వరుండు భూతేశమూర్తి
శుక్రేశ్వరుండును నూర్వేశ్వరుండు నా, కేశ్వరుండును సంగమేశ్వరుండు

---

* ఈ కృత్తివాస శబ్దము మూలమునలో సంజ్ఞావాచకముగ వాడఁబడినది. కావున నేపట్లే గ్రహించితిని. శివపురాణే కోటిరుద్రసంహితాయాం పఞ్చమాధ్యాయే.
శ్లో॥ కృత్తివాసేశ్వరాన్నాథాత్ । తత్రుద్ధ్యా వృద్ధకాలకః॥

గీ. అనఘుఁడు సురోచనేశ్వరుం ♦ డా ప్రసిద్ధుఁ,డైన సిద్ధేశ్వరుండఖ♦లార్థదుండు
నందికేశ్వుంజేశు లా♦నందకరులు, అల్ల రామేశకుంభేశు ♦ లార్తిహరులు.

వ. వెండియు సోమేశ్వరుండును శూలటంకేశ్వరుండును మాధవేశ్వరుండును లోకేశ
మహాలింగంబును గంగేశుండును వటేశ్వరుండును సర్వపాపహరుండగు వక్త్రేశ్వ
రుండును నందీశ్వరుండును విమలేశ్వరుండును గంటకేశ్వరుండును సర్వలోక
సుఖావహుండగు శరణేశ్వరుండును గర్దమేశుండును అచలేశ్వరుండు ననం
తేశ్వరుండును యోగేశ్వరుండును సప్తేశ్వరుండును భద్రేశ్వరుండును జండీశ్వ
రుండును సంగమేశ్వరుండును మున్నగు దివ్యలింగంబులు పూర్వదిగ్జాతంబు
లిక దక్షిణదిగ్జాతంబులగు దివ్యలింగంబులను జెప్పెద వినుండు. 29

— * దక్షిణదేశ దివ్యలింగములు *—

క. కాలంజరపర్వతమున, వీలగశేశ్వరుఁడు హరుఁడు♦నెగడెడు సిరులన్
లీలాలోకనమాత్రమె, కాలవ్యములెల్ల నడఁచి ♦ కాచెడుఁ బ్రజలన్. 30

వ. నర్మదానదీతీరస్థంబు లగు పాషాణంబులన్నియు శివలింగంబులు. వానిలోఁ
బ్రధానంబులు వినుండు. ఆ రేశ్వరుండును, బరమేశ్వరుండును, సింహేశ్వరుం
రుండును, శశ్మేశ్వరుండును, గుమారేశ్వరుండు, వుండరీకేశ్వనుండు, మండపే
శ్వరుండు, తీక్ష్ణేశ్వరుండు, దుంధుకేశ్వరుండు, శూలీశ్వరుండు, కుంభేశ్వరుండు,
కుబేరేశ్వరుండు, సోమేశ్వరుండు, సుంగకేశ్వరుండు, హానుమత్ప్రతిష్టితుండగు
మహాకపీశ్వరుండును. బ్రహ్మహత్యాదోషనివారకుం డగు నందికేశ్వరుండును
సర్వకామప్రదులై యెసంగుదురు. 31

గీ. చిత్రకూటాద్రి మత్తహ♦స్తిప్రభుండు, ఈశ్వునితూర్పునందుఁ గో♦టీశలింగ
మలరు గోదావరీసరి♦దపరదిశను, బశుపతీశ్వరుఁ డొప్పొందు ♦ భద్రమూర్తి.

క. గోదావరికిం దక్కిన, మాదిశయం డొప్పుమీఱు ♦ నద్రీశ్వరుఁ డా
పాదించె శుభము లనఘా, యాదేవికి నత్రిమునికి ♦ నత్యయ మెనఁగన్. 33

క. పురుషోత్తమపురిదండన్, స్ఫురదురుసుహిమాస్పదుండు ♦ భువనేశ్వరుఁడన్
హరుఁడొప్ప నర్బుదాద్రి శి,ఖరమునఁ గోటీశ్వరుండు ♦ గలుషము లడఁచున్.

గీ. వంశధారాతరంగిణీ ♦ ప్రాంతమందు, నమరు ముఖలింగమనఁగొప్ప ♦ నాదిదేవుఁ
డిప్పుడ్రమాథులలోనయం♦దొప్పుమీఱి, భోయలకుఁగూడ నిచ్చెను♦ముక్తిసాక్ష్యం.

క. హరువొప్ప రాజరాజే,శ్వరితోడన్ గుమ్మకేశ ♦ శంకరుఁడు రహిం
బరఁగుచుఁ బీఠపురంబున, గరమరుదుగ సిరుల నొసఁగి ♦ కాచున్ బ్రజలన్.

క. ఉండున్ రాజమహేంద్రపు,రిం డాలొసి గౌతమీసరిత్కూలమునన్
ఖండేందుశేఖరుఁడు మా,ర్కండేయశివుండు జగము ♦ గాచుచుఁ గరుణన్.

క. ధవళేశ్వరమునఁ గుంభో,ద్భవముఖనివరప్రతిష్ఠఁ ♦ బరఁగుచు నిచ్చల్
శివుఁ డల్ల యగస్త్యేశుఁడు, వివిధసుఖంబులసు భక్తవితతి కొసంగున్. 38

క. కుక్షిస్థాఖలభువనుఁడు, రక్షోదక్షుఁడు డమర ♦ రాజముకుటుఁ డా
ద్రాక్షారామంబున నిట,లాక్షుఁడు భీమేశ్వరుండు ♦ వసియించు సిరిన్. 39

క. మాణిక్యాంబన సమర,శ్రేణీసేవితచరణకు ♦ శేషయ నిర్మి
ద్రాణపరాక్రమ తెద్విభు, రాణి యగుచు మనుచు భక్త ♦ రాజి ననువుగాన్

గీ. ఇఁకను రామేశ్వరుం డగ ♦ స్త్యేశ్వరుఁడు గ,ణేశ్వరుఁడును నాథైర ♦ వేశ్వరుండు
నాకులేశ్వరుఁ డనియెడు ♦ నభవలింగములును భీమేశలింగంబు ♦ పొంతనమరు.

క. వసుముఖశారికుమారుం, డసదృశశరుణామయాత్ముఁ ♦ డార్తహరుఁడు వ
ట్టిసమందు పేరభద్రుఁడు, విసువక భక్తులను గాచు ♦ వేయికనులతో. 42

గీ. గౌతమీశైవలిన్యవా ♦ గ్భాగమందు, వెలయు వేములవాడ శ ♦ ల్మలకు జాడ
ఇందుఁ దిరముండు రాజరా ♦ జేశ్వరుండు, రాజరాజేశ్వరిన్ గూడి ♦ రాణగదురఁ.

గీ. ఈ స్థలికి నాతిదూరమ్ము ♦ నెసఁగ మెసఁగు,చుండుఁ గాళేశ్వరంబను ♦ నూర్జితస్థ
లంబచట సిద్ధులకుఁ దావ ♦ లంబుగాఁగ,నలరుఁగాళేశ్వరుండు పుణ్యములపండు.

సీ పరుగిడు నేవీటి ♦ వడమర విభుజాడ, కృష్ణవేణి సరోజ ♦ కిసలపాణి
ఆంధ్రిమేదినికి నా ♦ యకరత్నమై సిరి, నెసఁగు నేపురవరం ♦ బిపుమీఁటి
ఇంద్రికేలాచలం ♦ బేవీటిసైనిక, శ్రేణికిఁ గోటయై ♦ చెలువుమీఱు
పతియాజ్ఞనే ప్రోలిఁ ♦ బాలించు జగములఁ, గనకదుర్గాదేవి ♦ కాంతమూర్తి

గీ. అట్టినగరీవతంసమై ♦ యలరు విజయ, వాటికాక్షేత్రిమందలి ♦ పర్వతాగ్ర
శృంగమునుజెంది కడిఁది వా ♦ సిందనర్చ,మల్లికార్జునమూర్తి యా ♦ మ్నాతకీర్తి

క. హేలాపురమందుం మహా, కాలుండు జలాపహాక్ష ♦ క్షప్రభుఁ డొప్పున్
లీలాకల్పితవిష్టప, జాలుఁ డగస్త్యేశుఁ డుండు ♦ జానుగఁ బెదనన్. 46

క. ఈవనినిపురిఁ గరుణాంచ, ద్భావుఁ డగ స్వేశ్వరుండు ♦ పరఁగును సిద్ధులన్
గావలుల నడఁచి భక్తుల, నవేళన్ దాటికొండ ♦ యీశ్వరుఁడోమున్. 47

క. విమలోదకకృష్ణాభుని, కమరంగా దక్షిణతటి ♦ నమరావతియం
దమలేశ్వరుండు కరుణో, త్తమ చాముండీశ్వరికి హృ♦దయవిభుఁ డుండున్. 48

క. హారుఁడల్ల శ్రీకపోతే, శ్వరుఁ డంబికతోడ జగము♦నాఁకుచు నెవుడున్
గరమరుదు పున్నెముల కా, కరమా చేజెరలయందుఁ♦గాపురముండున్. 49

గీ. ఎల్లమంద యనన్ బడు ♦ గొల్లమంద
లోన నొక మేటికొండపై ♦ లోకనాథుఁ
డుండు కోటీశ్వరుండు మ♦హోన్నతుండు
అతనికృప లెక్క సేయంగ ♦ నలవియగునె. 50

క. కవిజనకీర్తుఁడు మాదల, వాణించును సాగరేశుఁ ♦ డార్యాయుతుఁడై
ధవళపుర మెవుఁడుపాయఁడు, ధవళేశ్వరదేవుఁ డిద్ధ♦దర్పము మెఱయన్. 51

గీ. శ్రీగిరికిఁ దూర్పు గవనుగాఁ♦జెలువుమీఱి
యలరుఁ దిరువురాంతకమను దీ♦వ్యన్నగంబు
అందుఁ దిరముండు శ్రీతిరు♦రాంతకుండు
తిరుపురసుందరితోఁగూడి ♦ తేఱుచెసఁగ. 52

గీ. శ్రీగిరికి దక్షిణంబగు♦భాగమందు, శ్రీమహానందికేశ్వర ♦ శివుఁడు వెలయు
నార్యతో భోగమోక్ష ♦ భావహుండు, తీర్థకుట నవరూపమై♦తేజరిల్లు

క. ఓంకారక్షేత్రంబున, నోంకారేశ్వరుఁడు వెలయు ♦ నుడుగనికరుణన్
సంకటము లడఁచు నిచ్చలు, కింకరులకు నెల్లవెల్ల ♦ కీరితి కిరవై. 54

గీ. శ్రీనగమునకుఁ బడమరఁ♦గా నలంపు
రిం దనరుఁ దుంగభద్రాస♦రిత్తటమున
జోగులాంబాసహాయుండు ♦ భోగమోక్ష
కరుఁడు బ్రహ్మేశ్వరుఁడు గడు ♦ గరిమదనర. 55

వ. మఱియు నవబ్రహ్మ లిందుఁ బ్రత్యేకంబుగ శివలింగంబులఁ బ్రతిష్ఠించుటఁ జేసి
బ్రహ్మేశ్వరలింగంబుతో లింగనవకం బిందు విలసిల్లు. 56

క. ఏలేశ్వర మనఁబడు శ్రీశైలంబున కుత్తరమునఁ ♦ జక్కని తీర్థం
బాలించి జనుల మొఱలను, బాలించును సోమనాథ ♦ భర్గుం డందున్. 57

గీ. నిడుదవెల్లిగఁ బరుగిడు ♦ నిడుదవెల్లి, వాఁగు దరిఁజేరి కీరితి ♦ వాసివినుతు
నలమహాలింగవిభుఁడు వా♦విలిగుబురులు, దేవళమునుట్టిసేవించు♦దిటవుమీఱి.

క. పెన్నకుఁ దక్కినమున సొం,పెన్నఁగ నెల్లురినిఁజేరి ♦ యెల్లప్రజకుఁ బా
పె న్నలఁతకలఁతలను జూ,పె న్నయము హరిహరవిభుఁడు ♦ పెంపుదలిర్పన్.

క. శ్రీకాళహ స్తివిభుఁ డతి, లోకుఁడు సుశ్లోకుఁ డఖిల♦లోకార్చితుఁడున్
వాకులకున్ జేకూరునె?, జోకఁగ నద్దేవుపెంపు ♦ సొంపు నుతింపన్. 60

గీ. వాయులింగమై యచ్చోట ♦ వాసిఁగాంచు
ముక్తిఁజెందిన శ్రీయుఁబా♦మును గజంబు
లింగమండైక్య మొందిన ♦ లీలలు గను
పట్టు దీవె చలించు నె♦ప్పట్ల నచట. 61

గీ. అలరు జ్ఞానప్రసూనాంబ♦యనఁగ నామ,మీశ్వరునిరాణి భక్తుల♦కెల్లసిరుల
సంతరించును బొనరించు♦సంబరంబు, నలసువర్ణముఖీధుని ♦ యచటఁ బరఁగు.

వ. మఱి యందువెలయు కైలాసగిరియందు హరిహరతీర్థంబు కోటిలింగసన్నిధా
నంబు మున్నగునవి యనన్యవైభవంబులు, 63

క. వేదగిరీశ్వరుఁ డొప్పను, సాదరుఁడై గిరిని నాగ♦మాంబికతోడన్
వేదలసాదల గరుణన్, శ్రీదయితులఁజేయు భక్తి ♦ సేవించినచో. 64

గీ. భక్తవత్సలనాథుండు♦పరఁగుఁదిరువుర, నుందరీదేవియును దోడ♦నందడించు
నందు భుక్తులకూడెడు♦వందురులు గ,డింది మేలొందునని బుధు♦లందురెపుడు.

క. కాంచిధరణీరమణిమసి, కాంచి యచటి వైభవములఁ ♦ గాటవువేడ్కన్
గాంచి యటఁ గాపురంబున్, గాంచి మిగుల నలరెను సహ♦కారవిభుఁ డొగిన్.

గీ. పదియు నెన్మిదిపీఠాల♦పట్టభద్ర, లైనశక్తులయందెక్కు♦డైనతేజు
లెసఁగుకామాక్షి యప్పర♦మేశురాణి,యందుఁదిరముండిబ్రోచుభ♦క్తాళినెపుడు.

క. హరువుమెయి విన్నకంచియు ♦ దలరుఁ బ్రిభుని
స్వాలకుం డెల్లజగముల ♦ పాలకుండు

వరదరాజు లసత్కృపా ప్రవార్ధిమూర్తి
క్షీరసాగరకన్యతోఁ బెలువుమీఱి. 68

క. కొమరుండు తిరుత్తనియం, దమరికతో దాసజనుల ప్రకాయసిద్ధుల్
సమకూర్చుచుండుఁ గడువే, గముతోఁ బ్రేమమున సతము ప్రగంటికి జెప్పెన్.

క. శ్రీరహిమిఁ దెడు నా కా, వేరికి దక్కినపుదెసను ప్రవెలసిరి సిరి మా
యూరేశ్వరుఁ డభయాంబిక, గౌరీ మాయూరమందుఁ ప్రగాచుచుఁ బ్రబలన్.

గీ. ఆ మహాలింగ మొప్పు మధ్యార్జునమున, శ్రీ బృహత్సుందరీదేవి ప్రచిత్తపుండ
రీకమార్తాండ మాశ్రిత ప్రశ్రీకరంబు, దెలియఁ దరమానొకొ! తదీయ ప్రదివ్యశక్తి.

క. చియ్యాళికొండమీఁదను, నెయ్యముఁ దియ్యంబుమెఱయ ప్రనెక్కొని జనులన్
వెయ్యగనులొప్పఁ గాచెడు, నొయ్యనఁగ నుమామహేశుఁ ప్రడరుతరకరుణన్.

వ. కొండదిగువన్ ద్రిపురసుందరీసనాథుండు బ్రహ్మపురీశ్వరుండు దిరముండు త్రిభువన ప్రక్షేత్రంబందు శరభావతారం బెత్తిన కంపహరేశ్వరుండు ధర్మసుందరీ నాథుండుండు. 73

క. హృద్యగతినొప్పు నెపుడన, వద్యముగా భవరుజలను ప్రబాపుచుఁ గడిమిఁ
వైద్యేశ్వరమందు మహా, వైద్యేశ్వరదేవవిభుఁడు ప్రబాలాంబికతోఁ. 74

క. తేజోమయ మరుణాద్రిన్, ప్రజసలింగంబు సకల ప్రదైవతపూజ్యం
బై జానొందును మహిమం, బా జలజజుఁడేనిఁ జూల ప్రడరిసి నుడువఁగా. 75

క. ఆ శివుని రాణివాసము, పేశలకరుణాలయం బపీతకుచయనా
శ్రీశివ రాణించును భవ, పాశంబులఁ ద్రుంచు భక్తపాళి కనువుగాన్. 76

వ. అందలి తీర్థం బసాధారణంబు.

క. కావేరి కనతిదూరం, బై వెలయుఁ జిదంబరము వియల్లింగ మటన్
సేవితమైతగు ముక్తిఁ, దావల మాయెడ శివుండు ప్రతా నటియించున్. 77

గీ. అట నటించు మహానటు ప్రనరయుఁ బేర్మి
తోడ శివకామసుందరి ప్రజోడుగాఁగ
నతనిసిరి కుద్ది ముల్లోక ప్రమందు లేరు
కనకచిద్దివ్యసభ లిందుఁ ప్రగానుపించు. 78

క. మరకతలింగంబును గొ,ల్లురు మఱువ కహర్నిశంబులును గడుభక్తిన్
హరువగు నాపరివస్యల, నరుదుగఁ గనుఁగొనిన నఘము లడఁగున్ద్రుటిలోన్.

కీ. కుంభఘోణము కావేరి ♦ కూల మచట
మంగళాంబికతోడఁ జెలంగు నభవ
మూర్తి కుంభేశ్వరుఁడు వీరి ♦ పొత్తు గలిగి
యలరుదురు బృహద్విభుఁడు నా♦గాహ్వయుఁడును. 80

క. మఱి యుండునందె సోమే, శ్వరుఁడాదిగఁ గల్గునట్టి ♦ శంకరమూర్తుల్
కరమొప్పచుండ్రు ధరణీ. సుర లచ్చోట వేన వేలు ♦ శూరులు త్రయిలోన్.

క. జంబూవనమందు ప్రగరిజం, బూర్జితకరుణాభావు♦సలలితయుండౌ
జంబూకేశానుండు ని, జం బూహావతీత మచటి ♦ చందంబు మునుల్! 82

కీ. ఘోరి తపసొనరించి యం♦దాతితేజి, నట్టి యఖలాండరాజ్ఞి కే♦ల్వట్టి యుండె
వెలసి రిరువురు సూర్యేందు♦కలశజన్మ, రామతీర్థంబులందుఁ గ♦రఁబుమెఱయు.

కీ. వెలసిచెలువొందు మఱియుఁగా♦వేరిదరిని, విశ్వగురుఁడల్లమాతృభూ♦తేశ్వరుండు
గోర్కిలీడేర్చును సుగంధి♦కుంతలాంబ, అంచితోదార యవ్వర♦మాత్మదార.

ఆ. దేవదేవుమఱఁది♦కావేరినడుమ శ్రీ,రంగపట్టణమున♦ బొంగెసంగ
రంగరాజు పాప♦రాసెజ్జపై యోగ, నిద్రఁ జెందియుండు ♦ నేర్పుమీఱ. 85

కీ. పళనియందుఁ గుమారుండు ♦ పర్వతంబు
పైనిఁ జెలువొందు భక్తు లె♦ప్పట్లదరిసి
కొలిచి కొందురు కోర్కిలు ♦ గొనలుసాఁగ
నవ్విభుని తేఱువఁ దలంప ♦ నలవియగునె? 86

వ. తిరువేయూరునందు ధర్మసంవర్ధనీనాథుండు పంచనాథేశ్వరుండు సకుమారుండై
భాసిల్లు 87

కీ. రమ్యపాండ్యావనికిన్ల్లా♦రాజధాని, మధుర యద్దానిఁ బాలించు♦మధురకీర్తి
మందరేశ్వరుఁ డురుకృపా♦సుందరుండు, వరద మీనాక్షి దేవితో♦వైభవమున,

క. వైహాయసనిమ్నగ యం, దే హరువొందును జనంబు♦లెల్ల ముదియఁగా
శ్రీహేమపద్మసరసియు, నాహరు నాయుమను గొల్చు♦నామోదమునన్. 89

క. కడిమియడవులు మూలలిఁ గమునుదరిసి చుట్టుఁజేరియు మినాక్షి చుట్టుఁజేరి
బలిసి కొలుచుచునుండఁబు ప్పవతతుల, నల్లహరిచందనవనంబు నతకరించి.

వ. తిరువణందా రనియెడు దివ్యక్షేత్రంబును నగుణజలేశ్వరుండు బృహన్నాయకీ
విభుండు పాలించుచుండు. 91

గీ. తనరు వృద్ధాచలంబున దాక్ష్య మెదవ వృద్ధగిరినాయకుఁడు పరు ద్వృద్ధుఁడొలమి
వృద్ధబాలాంబతోనందె వినులనారి, చారుముక్తాంబికుని సందడించు. 92

వ. ఉత్తరకోశంబందు మంగళేశ్వరసంగతుండు మంగళేశ్వరుండు వెలయు. 93

క. శ్రీరామేశ్వరభూమిని, నారామేశానుపక్కఁ ♦ హనుమత్ప్రతిష్ఠన్
మీఱిన పిశ్వేశుండు వే, సారక నాసులను సాఁకు ♦ సారెకుఁ గూర్మిన్. 94

క. కడియూరు మోహలక్ష్మికి, గడలుగొను న్మృకండుసుతుఁడు ♦ గాలుని దాడిన్
గడనడలు వాని గాచిన, కడింది వేలుపు మరుండు ♦ గాపుండు నటన్. 95

న. ఇచ్యువి దక్షిణదిగ్భవలింగంబు లిఁక బ్రతీచి నలరు లింగంబులను వినుండు.

— * పశ్చిమదేశ దివ్యలింగములు *—

క. మహితోరనాగబరఁగెడు, మహితోరన్ వరుణచరి ♦ యుతుఁడు దయా
మహితుఁడు నంజుండేశుఁడు, రహి చాముండీపురాధిపుఁడు ♦ రాణింపఁ గటన్.

క. పంపాసరస్సుకడ ననుఁకంప మిగుపాఱఁదీ పురుఁడు ♦ కాళీగుహ్యక్షే
సాంపుగ నుండెడు వానర, సంపాతిలు కరంబు ♦ గల్గుగ నేవల్. 98

క. కడిసి దుహితంబు వెఱపుల, నుడిపి కడుఁగ్రే డొరిల్లు ♦ నొప్పరఁ బుడమిన్
బడనురసంద్రముకడఁ గొమరారు సుబ్రహ్మణ్యుఁ డహుహూరుండనఁ గటన్.

క. గోకర్ణమ్మైనను, గోకర్ణేందోర్విపతి ♦ గొమలగశిరే
ఖాకల్పుండు మహాబలుఁ, డాకేసిముఖుఁ కీర్తి ♦ యులరఁగఁ దనరున్. 100

క. శ్రీవసుదేవసుతుని నెల, వై కొనిసేవింతు రార్యవంద్యార్థ్యమునన్
భూతకాదిపతి యహా, దేవుఁడు సోకర్యశోధరుఁడు ♦ దోడరిఁ గటనిన్. 101

క. ఇంక వెలసియుండుఁ గపిలా, సంగర బుధ గాంధారనాథుం డనఘో
త్తుంగ యుపసర్గిదేశం, బొగిఁ బుడమిరక్షకులలి మేలి ♦ యొప్పిన వానూల్!

క. ఆ మహామాయనగరి రత్నాకరతటిఁ, బరశురామార్చితంబైన వాలుకేశ
లింగమలరెడుఁగొండపై లింగమొందు, కలదుపుణినిమహామాయఁగాచుచుండు.

కీ. పండరీపురమందు శ్రీపాండురంగ,విభుని దివ్యశిరఃపీఠి వెలసియుండు
శంభులింగము కరుణాప్రసాదఘనము, దరిసెనంబిచ్చు హెచ్చగు ధన్యులకిల.

వ. ఇవి ప్రత్యగ్భవలింగంబు లీక నుదీచి నలరు లింగంబులను నారయుఁడు.

క. గంగాద్వారం బిద్ది య్య,నంగ హరిద్వారమని యనంగఁ గలుములన్
రంగారెడు మాయాపురి, సింగారంబొప్ప శివ్రఁడు శివతో వెలయున్. 106

క. తనరు నవరగోకర్ణం, బనఁగ మహావనతలము దశాస్యుప్రతిష్ఠన్
జనుఁ జంద్రభాలనాథుఁడు, వైద్యేశ్వరుఁడనఁగ మహాదేవుఁడటన్. 107

కీ, మిశ్రబుషివరతీర్థం బమేయమందు
వెలయు దాధీచ శివలింగ మలఘుమహిమ
ఒనరుఁజుడి నైమిశారణ్యమున బుషిశ
లింగ మర్చాసఁజేసి నఁడంగు నఘము. 108

క. హత్యాహరతీర్థంబని, స్తుత్యార్హంబగుచు నొప్పు సొంపుగ నచటన్
సత్యద్యుతి శివలింగము, నిత్యంబుగ వెలసి యొసఁగు నిరుపమ రసులన్.

క. దేవప్రయాగతీర్థము, జీవబుషీశ్వరితంబు దివ్యాబచోటన్
వివియలర లలితేశ్వరుఁ డా వాసము దొరసి కాచు సందఱను గృపన్. 110

కీ. పరఁగ నేపాలనగరిలోఁ బశుపతీశ్వ
రుండు లోకార్తినాఁచుచుం డుండు సిరుల
సిరను దరిసెనమొసఁగును బోసిగను నటి
కలిమి బలిమిని బేరొంద నలఁగానఁగలఁగె? 111

వ. మఱియునాలం [illegible]

కీ. తన్నిమోపగలఁ [illegible]

క. అనుదర నాశ్మీరమునకుఁ [illegible]

మీఱఁగా వంగఁదేశ సమీపమందుఁ
చారకేశ్వరుఁడొప్పుఁదు ధన్యులార! 114

గీ. అని యిటులు దివ్యలింగంబు లమరుచోట్లు
వరుసఁ దెల్పుఁడు చావస వరులు మరల
వతని కీ లింగమూర్తు లెట్లవని వెలసి
పేరుగాంచెనో చెపుమన్నఁ బేర్మినంత. 115

గీ. తల్లి! నాపాలికల్పవల్లి! లక్ష్మి!, వీరభద్రగురునిరాణి! విమలకీర్తి!
లింగవైభవఖండమరందమిఁదు, కృతినిఁగొనుప్రథమాశ్వాసమతులసరణి,

గద్య. ఇది శ్రీ బుధజనవిధేయ ముదిగొండ నాగవీరేశ్వరనామధేయ
ప్రణీతంబైన శివపురాణంబందలి లింగవైభవఖండంబునఁ
బ్రథమాశ్వాసము సర్వము సంపూర్ణము.



శ్రీ శివాభ్యాన్నమః

శ్రీ శివపురాణము

లింగవైభవ ఖండము

ద్వితీయాశ్వాసము

యుద్భట్ట వనాదస
మాయూనితపోనిధూతి ♦ మహితస్ఫూర్తీ
కాయజవిపక్షమూర్తీ!
న్యాయానుసరాధ్వనర్తి ♦ నందితకీర్తీ!

వ, అక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె.

ఆ. చిలువఁజేసికేని ♦ నలవికా దివ్వని, తీరుచెల్లనరసి ♦ తేటపఱుప
నాయెఱిఁగినంత ♦ మీయంతికంబునఁ, జెప్పువాఁడ వినుఁడు♦ చెలిమిమీఱ. 2

—* సౌరాష్ట్రము · సోమనాథలింగము *—

క. కలువలదొర దత్తునికూఁ, తులనిర్వదియేడుగురినిఁ ♦ దోయజదళనే
త్రుల నశ్వినీప్రముఖా, రలఁ బెండిలియాడెఁ గడిఁది ♦ రక్తిదలిర్పన్. 3

వ. అంతఁ గొన్ని నాళ్ళకు.

ఉ. చక్కనిచుక్కయై యలరు ♦ జాణను రోహిణి నిచ్చ నెక్కుడౌ
మక్కువ బుజ్జగింపుచు నుమామహేశుఁడుమీఱఁగా వేడ్కనేయుచుఁ
దక్కినయింద్ర నొక్కవు డొదం దలపోయఁగయున్న నందఱున్
బొక్కుచుఁ దండ్రితో ననిరి ♦ భూరివిషాదభరంబుతో నిటుల్. 4

ఉ. అక్కట తండ్రి! మాదువిభుఁ ♦ డందఱి మమ్మొడఁ బీసిపాసి తా
నొక్కఁ తె రోహిణిఁ దవిలి ♦ యొండుదలంపకయున్నవాఁ డిఁకే
దిక్కగు మాకుఁ దాప మెటు ♦ తీరు సహోదరియైనయద్ది మ
మ్మిక్కరణిన్ వెలార్చ నిది ♦ యెట్లు భరించి తరింతు మీవ్యధన్. 5

శా. తానే చక్కదనాలకిక్కయఁట! యం♦దంబందు నేచేడియల్
గానన్ లేరఁట! యుద్ది యుద్దికనియే ♦ కాంతుండు తత్సంగతిన్
మానన్ లేఁడఁట! దోసమిందుఁ దన చే♦మాత్రంబు లేదంట! యెం
చేనిన్ వింటివె ప్రల్లదంబులిటు దం♦డ్రీ! యెట్టులోర్వ్వి దగున్. 6

ఉ. అందఱి నేల యిట్లు జల♦జాదికి నిచ్చితి వొక్కరోహిణి
సుందరి నిచ్చినన్ మిగుల ♦ సొంపుగనుండెడి దెక్కజేవి మా
ఱుం దగుభర్త చిక్కకయె ♦ గొడ్డయిపోవునొ భూమి తండ్రి! యీ
వందురు నెట్లుపాయుదుము ♦ వల్లభుకొల్వెటు చెందు మాకిఁకన్. 7

—* దక్షుఁడు చంద్రుని శపించుట *—

చ. అని పెనువంత నాయిరువ♦దార్గురు దక్షుని నొక్కపెట్టునన్
గని విలపించుచున్ బలుకఁ ♦ గల్వలజేని కతండు మించిభో
ధన మొనరించెఁ జంద్రుఁడది ♦ దాటిమెలంగఁగఁ దొంటికైవడిన్
గినిసి శపించె దక్షుఁడిఁక ♦ గీడ్పడుమీ యటయనంచుఁ జెచ్చెరన్. 8

ఉ. అంతనె యాతఁ డాటయము♦నంది దురంతనిరంతరార్తిమై
యెంతయుఁ జిక్కిపొక్కి తెరు♦వెద్దియుఁగాంచ కలందురన్ మరు
త్వంతుఁడు మున్నుగల్గు సుర♦వర్యులు మానివతంను లాత్మలన్
జింతిలి బమ్మదేవరను ♦ జేరఁగఁబోయి వచించి రంతయున్. 9

శా. చందురు దుండగంబులను ♦ జక్కఁ నెఱింగినయట్టి నల్గు యీ
చందమెసేలు వీని కన ♦ సర్వసుపర్వులు మాను లీ టయన్
జెందినరాజుతో జగము ♦ చెన్నెసలారఁగ బ్రశాశె మొందునే?
యెందదె ప్రాస మీకువల♦మోన్నది? యూరయు మున్న నాతఁడున్. 10

చ. గుణసతిఁబట్టికూడి భ్రొడు♦మన్ గని నాఁపెనుగూడ స్వీయమం
దిరమునుజేర్చె నతిశ్రియును ♦ చేనును బోయి హితేఁదుఁ జెప్పి య

గ్గురున కొసంగఁజేసితిమి ♦ కోమలిన్ మగుడన్ గురుండు మా
యురవగుబోధఁ గైకొనియె ♦ నుగ్మలినిఁ గడులజ్జితాత్ముఁడై. 11

గీ. ఒజ్జ కట్లొనరించె మ♦హోపకృతినిఁ, గట్టుకొన్నట్టిదారలఁ♦గనకయుండె
నొక్కరోహిణితగులంబు♦నొందియుండె, మామదమునినుడి నవ♦మానపఱచె.

ఉ. ఏనను లోకవిఖ్యమును ♦ నారసి చెప్పెద నాప్రభావమ
న్యూనతరాఘుహారియగు ♦ నొద్దిక వీఁడటఁజేరి శంకరున్
బూనికఁగొల్చుచున్ దపసుఁ♦బూని వసించినఁ గొన్ననాళ్ళకీ
గ్లానిని మాన్పఁగాఁగలఁడు ♦ కాలహరుండు ధృఢంబు పొండీఁకన్. 13

క. మృత్యుంజయమంత్రజపం, బత్యంతనియమముతోడ ♦ నారునెలలటన్
నిత్యం బొనరించినచో, సత్యంబుగఁబాయు ఱియ రు♦జయు సురవర్యుల్! 14

వ. అని పంచిన

ఉ. వేలుపులంత సంతసము ♦ వేఱొని యందుల కంప జాబిలిఁ
జాలఁ బ్రపత్తితో నతఁడు ♦ శంకరుఁ గొల్చుచు నాఱుమాసముల్
గాలహరోరుమంత్రమును ♦ గాటపుభక్తి జపించుచుండ మేల్
మేలనుచున్ శివుండటకు ♦ మెచ్చుచు వచ్చి యనెన్ హిమాంశుతోఁ. 15

— * చండ్రుఁడు శివుని యనుగ్రహంబున క్షయరుజ బాయుట *—

గీ. కోరుము వరంబు నాపుత్ర♦ఘోరరుజను, బాపుమన శంకరుం డొక♦పక్షమందుఁ
బాసి వృద్ధిఁగాను మన్య♦పక్షమందుఁ, గుందుచుండుము పుడమికిఁ♦గుశలమొల్లె

క. అని చెప్పినఁ జందురుఁ డ, ట్లనె యనుమతిఁజెంది యమ్మ♦హాస్థలమున నీ
వసిశము వసింపుమన విని, యనఘుఁడు సోమేశుఁ డనఁగ♦ హరుఁడుండె నటన్.

వ. చంద్రుండు ప్రవిమలతీర్థంబు జగద్ధితుండంబనఁబరంగు నఖిలదురితాపహారంబు. అందిప్పగిదిఁ జందురుండు క్షయరోగంబు వ్యవస్థన్ జేసి సాసె. అప్పటినుండి తక్కిన కిళత్రింబుల గారవించుచు మెప్పనడయుచుండె నది మొదలుచేసి యీనవ్యజ్యోతిర్లింగంబుఁ గొలిచినవారలకెల్ల సకలాధివ్యాధులఁ బోకడచుచు శ్రేయంబు లొసఁగుచుండె నిది సోమేశ్వరలింగోత్పత్తినిత్యం బిక మల్లికేశ్వ
లింగోత్పత్తి వినుండని చూతుం డిట్లనియె. 13

— * శ్రీశైలము - మల్లికార్జునలింగము *—

క. ఒకమన్వంతరమందు శి, వకుమారుఁడు కొమరుఁడు గణపతి కోడ్పడి పెం
ద్లికిఁ జెందఁగలిగి సహ్యా,ద్రికటకమునుజేరి యొకఁడె దిరముండె నటన్. 19

చ. కొమరుఁడొకండు సహ్యగిరికూటమునందు విరక్తుఁడుగా
నుమయును శంకరుండు దనయున్ దగఁజేరి బహూకరించి ప్రే
మమునెయిఁ గ్రమ్మఱన్ దమదు మందిరశైలముఁ జేరుమన్న న
క్కొమరుఁడు పోక యచ్చటన భుక్తి యొనర్చె నలక్ష్యలోన్. 20

చ. అది గని శంకరుండును హిమాచలకన్యయుఁ బుత్త్రిఁ బాసి పో
మదిఁగన కట్టిగట్టుకు సుమారుగఁ గొంచెముచూర మున్న య
ట్టిదియగు శ్రీగిరిఁ దటిసి నివిగఁ గాపుర మొంది యందుఁ బెం
పొదవఁగఁ జూచివత్తురు తనూద్భవుఁ బండుగులందు దండిగన్. 21

గీ. మల్లెవిరులను బోలిన వెల్లయనుగు, దివ్యలింగంబుగా నందుఁ జేజరిల్లి
మల్లికార్జునుఁడనుపేర నుల్లసిల్లె, శంకరుఁడు భక్తజనమనఃకింకరుండు. 22

క. మతి చంద్రవతియనానొక, ధరణీభృత్తనయ మల్లెదండనొసఁగి యా
హరుఁ బూజించుట మల్లీ, శ్వరుఁడని పేరొందెనట్టియుఁ జాటుదురు ప్రజల్.

గీ. శంకరార్ధాంగి భ్రామరీశక్తి శక్తు, లరసి కొలువఁగఁ బీఠమందధివసించి
యుండు నట్టిలె లింగంబులుండు వేన, వేలు మల్లీశలింగంబు లిందుమురగి.

ఉ. ఇవ్వసుధాధరం బిటుల నీశ్వరుఁ డీశ్వరి తన్ను జేపుటన్
దవ్వులనుండియే శిఖరదర్శనమున్ బొనరించినంతనే
క్రొవ్వునఁ బాపపుంజములఁ గూలిచి మోక్షధనం బొసంగు నిం
దవ్వను లాకొలంకులును నాస్థలులున్ గలవే జగంబునన్. 25

క. పాతాళగంగనాఁ గృ, ష్ణాతటిని యటన్ గభీరజలసంభృతయై
పాతాళమంటి తనరుచుఁ, జేతోజాతారి నెవుడు సేవించు రహిన్, 26

క. ఇమ్మలె సేవించినవా, రిమ్మహి సంపదలఁ బొదలి హెచ్చుగనిఁక జ
న్మమ్మొందని యుత్కృష్టులు, మమ్మనే చెందుదురు నిజము సన్మునిచంద్రుల్!

....* ఉజ్జయిని - మహాకాళలింగము *....

ఉ. గొజ్జగిపూలతేనియలఁ గ్రోలుచుఁ దేటులదాటు లింపుమై
యొజ్జలవోలె గీతముల నోలిఁబఠింపఁగ శీఘ్రకూలమం

దుజ్జయినీపురంబు గడు నున్నతిమీఱెడు వైభవంబుతో
నిజ్జగమందు నానగరి ♦ కీఁగు పట్టణ మొండులేదెటన్. 28

ఉ. మానస యందు నుండు నిగమప్రియుఁడన్ ద్విజవర్యుఁ డీశ్వరా
ర్చానియతవ్రతుం డఖిలసద్గుణశోభితు డిద్ధకీర్తి య
వ్యాపికి నల్వురాత్మజులు ♦ పావనమూర్తులు లోకపూజితుల్
శూనశరారిపూజలను ♦ బొప్పుచునుండెడువార లెంతయున్. 29

వ. దేవప్రియుండ పిత్రుమేధుండు సుకృతుండు సుక్రతుండు ననఁ నామ్యాయంబు
లన్ బరంగుచు నన్నలువురు శివపూజాపరాయణులై నిచ్చలుఁ బార్థివశివలిం
గంబుఁ బూజించుచుండిరంత 30

చ. నలువవరంబు నొంది మొగిఁ♦నజుఁ డే పరి పోతరించి భూ
తలమున నున్న కర్మములు ♦ ధర్మములెల్ల నడంచి ధైర్యపూ
జలఁ గికురించి సజ్జనుల ♦ సాదులఁబట్టి పలార్చుచుండె న
క్కలుషుని కల్కి పాసి రిలఁ ♦ గన్మిపరుల్ శివకేశ వర్చలన్. 31

ఉ. నిచ్చలుఁ బార్థివేశ్వరుని ♦ సమ్మెథఁజించుచునున్నయట్టి యీ
నిచ్చరనేర్పు లేలనుచెఱ♦సాపాస మగాఁ జని యల్కలేకయే
నిచ్చితో శివార్చనఁ బొ♦నర్చుచునుండఁగ నక్కసుండు పెం
పెచ్చిన మచ్చరంబు నిహి♦యించి వడిం బడి యాలవర్తి యై 33

చ. పొడిచిడి మిమ్ము లీ మును ♦ బూడఁదొలంచినవాఁడ నాఁ జనే
వ్వఁడు కడఁజేసినట్టి పనిఁ ♦ బూనితిఁ బూనిన నాకొసంగెనన్న నిం
చుకే నడలక వారు పార్థివము♦ హాశివలింగము బూని తొంటికె
వడి వడిఁ బల్చనుండఁగ గ♦ణాధిపుఁడే కొనిపోవఁ జెండె నెత్తినన్. 13

చ. కడలక బ్రాహ్మణాళి శివపూ♦జాచతు 'నో మహా' యుంచునుండి ర
ప్పుదనున లింగమూర్తియుఁ ♦ భారములేని బిలంబు దోచి న
ప్పుదవిని దివ్యలింగము వి♦భాయ మదభ్రతేజోదీధితిచ్ఛటల్
బొదలఁగ నుద్భవిల్లి పెను♦బూదియొనర్చెను మేటిరక్కసున్. 14

గీ. దూషణుండని పేర్గొన్న ♦ దుష్టదైత్యు
నట్లు కాల్చి వధించిన ♦ యాతతార్తి

వారుని వారునిఁ గనుంగొని ♦ యుగ్రజన్మ
లుబ్ధ కడువడి సాష్టాంగ ♦ మొరఁగి యుఁరి 85

చ. అలునుగ నెల్లధర్మముల ♦ నడ్డి మమున్ బొలియింపవచ్చు నీ
తులువను జంపి మా వనట ♦ ద్రుంచిన నీదు దయానుయాత్మమున్
దెలిసి నుతింపనోపుదుమె? ♦ దేవర! యీవిటు పోవ నిచ్చలీ
స్థలమున నున్కి నేయుమన ♦ శంకరుఁ డొప్పి వసించె నందటుల్. 86

వ. అదిమొద లమ్మహాలింగంబు మహాకాలలింగంబనన్ బరఁగుచు భక్తజనంబు
లన్ బాలించుచుండె. మహాదేవియును శివుం డదు వసించుటఁజేసి తానును
దత్సమీపచ్ఛాయ యందు మహాకాలి యను నామ్నఁ జెందియుండె నంతఁ గొంత
కాలంబు చనినంత 87

—* చంద్రసేనమహారాజ చరిత్రము *—

ఉ. అప్పురమందు నొక్క శమనాంతకభక్తుఁడు చంద్రసేనుఁడన్
గొప్పన్యపుండు పూతమతి ♦ కోమలచంద్రకిరీటలింగమున్
దప్పక పూజసేయుచు ముదంబునునుండ మహేశ్వరాజ్ఞ నొ
క్కప్పుడు మాణిధద్యుఁడను ♦ నాభ్యుఁడు సిద్ధుఁడు డాసి వాసిగన్. 88

మ ఒక చింతామణి నిచ్చి దీని గళమం ♦ దుత్తంసమున్ చాల్చి మీ
వికఁ నీరత్నము సోక బూహ మెదిసేనే ♦ నీమనంబుగోరి దీని చే
రిక నీసీమను వృష్టిదోషములు మారీభూతపిశాచ కా
దిపీడల్ సొర వెట్టు మంగళము లెంతే సౌఖ్యముల్ నీగుఱిక. 89

చ అని యిటుచెప్పి సిద్ధుఁడు ని♦జానుమతిన్ జనినంత సంతసం
బున నరనాథుఁ డమ్మణినిఁ ♦ బొంకముగా నటుతెచ్చి ధరించి సూ
ర్యునివలె వెల్గె రాష్ట్ర మది♦యొప్పె హరిణ్మయమున్ ప్రజల్ గడునే
ధనవంతులై యెసంగిరి ని♦తాంతము కీర్తిమించి ధారుణిన్. 90

క. నలుదిక్కుల నరపతులీ, యిలుకుఁ విఁ సర్వనురసి ♦ యూసకొనిన నీ
నలు గూర్చికొని యవంతిని, నలుపులపుల ముట్టఁ జించి ♦ నయమెసలారన్. 91

ఉ. కాలకులన్ దగన్బఱిచి ♦ కట్టడిగా నిటు చెప్పియుంపిరా
మేలిమిరత్న మిచ్చి చెలి♦మిక బొనరింపుము లేదయేని నీ

వాలముఁజేర రమ్మొఁక రథమ్మున నంచిటు లవ్వనుంధరా
పాలునిఁ జేరి వాఁ డనుభవ వినీ యాతఁడు భీతచిత్తుఁడై. 42

మ. ఒకఁడో యిద్దఱో ముగ్గురో యయిన చోనుత్సాహమీపార నా
జికిఁ జేరన్ జని నిల్వరించి రిపులన్ ♦ జెండాడుదున్ గాని యీ
సకలోర్వీపతులేక మై యిటుల నుచ్చండప్రతాపానల
ప్రకటజ్వాలలఁ జుట్టుముట్టఁదరమే ♦ వారింప నేకాకికిన్. 43

వ. మఱియు

కీ. అడిదములు బాహులీలలు ♦ నంపగములు
గదలు గుదియలు మొదలుగా ♦ గలుగు నాయు
ధములు దురమొనరింపఁగా ♦ దగినజోదు
లలఁతి నాకడ నెటుచేరఁ ♦ గలను గలఁడు. 44

వ. అట్లుగాక యిమ్మొగిని వీరి మొగంగి చెలికారంబుఁ బడయుదుమన్నను బ్రయోజనంబు లేదు. 45

చ. ఒకరికి నిచ్చినట్టి సుజయము ♦ నొండొకఁ డాజిఁగొండఁగు వీరిలో
నొకఁ డొకఁ డిప్డు ముంచుఁ దన ♦ మోసపుఁ జేయుచుటంచుఁ జెప్పఁ నే
రికి మొగసఁగఁ బలెసి నఁడీది ♦ రిమ్మ పొన గె నరే దుర్లిందు నే
నిఁక నెటు లీ విపజ్జలధి ♦ నీది నరించి పఁగాఁడ నీమెఱఁగన్. 46

మ. అని చింతింపుచు తోఁ బా నప్పు డే యక్షోభ్యు కార్యంబు నె
ఱ్ఱనుఁ యోజింపఁగఁ బాల కీశ్వరుఁ డయూహింపఁ నెమ్మోదిన్ నమ్మి వే
గఁ నె బిల్వాదిసువస్తువ్రజ్ఞ గొని యుహోకాశమున్ దివ్యాలయం
బును జేరన్ జను సుటినీతి మొనరిన్ ♦ బూజింపుచుండెన్ శివున్. 47

* గోపకుఁడు చరిత్రము *—

వ. ఆసమయంబున నీశ్వరమాయావిశేషంబున

శా. ప్రీతియొక్కఁ డో వెలయు ♦ వినఁగ వసింపుచు నొక్క పాకలో
నాతఁడు భావఁడేఁ నుఁ ♦ నుమను వహించి కుమారు నగ్గుడిన్
బ్రీతిగఁ జేర్చి తోఁ ఁ చట ♦ బిల్వగ శంకరుఁ గొల్చుచున్న తీ
ర్థేతము మెచ్చఁ జూపెఁ దన ♦ చిన్నికుమారుని కెంతో వింతగన్. 48

వ. అంత

శా. ఐదాతేడుల బాలుఁ డా శివసపర్యన్ భక్తిమై నాత్మలో
నాదర్శంబువలెన్ ధరించి చని యొక్కశ్మంబు నప్పాకయుం
జేదోమూలఁ బ్రతిష్ఠచేసి శుచియై యింపొప్ప నభ్యర్చలన్
బూదిన్ బత్తిరిఁ దుమ్మిపుష్పములతోఁ బూజించుచుండెన్ రహిన్. 49

గీ. శివునికైంకర్యమందు వసించి యొడలె,ఱుంగ కానందవార్ధి నడంగియున్న
పిన్నపాపని యూకలిగొన్న కడుపు, సరసి కుడువఁగ నవ్వియవ్వ పిలిచె.

చ. పిలిచిన నాలకింపయె ధరిత్రి శివున్ భగనుచున్న బాలకున్
బలుమఱు పిల్చి వేసరి జవంబున నయ్యెడ కేగుదెంచి పే
రలుక సుతుండు సల్పెను శివార్చనమంతయుఁ గ్రొవ్వి వేసి చా
పలమున నల్లలింగమును బాఱఁగనైచెను దిబ్బపై వడిన్. 51

ఉ. అంతనె యార్తిమై హరహరా యని బాలుఁడు మూర్ఛనొందె న
య్యింతియు నల్కతోడఁ జని యొచ్చటనో సిదురించె నంతఁ గా
లాంతకసత్కృపన్ బుసుతఁ బిల్లన గన్నులుదిచ్చి చూచుఁ బా
నెంతయు వింతఁ గన్పడియె హేమమయంబగు దేవళం బటన్. 52

చ. అదిగని లోనికేగ నట నందపునద్రిమయంబులింగముం
జదురుగఁ దీర్చికూర్చిన యందులు శోకవిమగ్నబుద్ధియున్
గుదురగు గర్భగేహమును గోధ్వజమున్ మధురాంబుపూరమా
హ్లాదమును పూలతోటయును నబ్బురుగాఁ గనుపట్టె బాలికిన్. 53

శా. అర్చావస్తువులెల్ల హేమమయపాత్రాళిగ నగర్చెన్ ప్రభా
పూర్ణుల్ శోభిలుచుండె నెల్లెడల దీవ్యద్రత్నపాంచాలిక
ల్ వర్చస్సుల్ నిగుడించుచుండె నిక గర్భాలయమునున్ వింతగా
నర్చిష్మంతుఁడబోలు తేజమును దానద్దాంది వేఁగంబునన్. 54

చ. శివునకు గౌరికిన్ నతులుచేసి నిజాంబయొసర్చినట్టి బి
ట్టవినయకృత్యమున్ సయిపుమించు నుతించి తదంబదెచ్చి వై
భవమును జూపఁగోరి తనపాశకుఁ జేరఁగఁబోవ స్వీయమా
భవనము తేజరిల్లె మశిబంధురధాళధళీపరీతమై. 55

వ, అంత నతండు మఱియు నక్కజంబుతో నిక్కడ జేరి యందొక్క పసిండిమం చంబుపై నిఱుగడల దిండ్లనురించియున్న పట్టుపరుపుమీఁద నెట్టనఁ బవళించి నిదురించుచున్న వేల్పుంబువుఁబోఁడింబోలి కాంతులవెదఁజల్లు తల్లిన్‌గాంచి యచ్చెరువొంది ప్రబోధంబొనరించి కోవెలకుఁదోడ్తెచ్చి యచ్చ్రతంబెఱింగించి చూపింపుడు నవ్వెలఁది వెఱఁగొంది తనచిట్టిబొమరుని గట్టినిష్ఠను దేవుని యకా రుణకరుణాపరీవాహలహరీసోహిత్యంబును సత్యంతంబెఱింగి మెచ్చి తన యపా రాపచారంబును మన్నించుమని యర్థించి తత్పార్శ్వప్రాసాదమందు మహాకాల లింగంబు నర్చించుచున్న చంద్రసేనసృపాలుని కావృత్తాంతం బాద్యంతంబుఁ దెలిపి యన్నరవరున్ దోడ్తెచ్చి స్వాయంభువంబగు నాలింగంబును దేవళంబు మున్నగువానిన్ జూపింప నతం డాశ్చర్యంబునొంది చిట్టివాని ముద్దుగొని శంకరునిన్ బలుమఱు గనియాడుచున్న నప్పట్టున. 59

గీ. ముక్కుపచ్చలాఱని గొల్లఁబుడుతఁ డొకఁడు
భక్తిసేయఁగ లింగ ముద్భవము చెందె
గుడి హిరణ్మయ మవ్వాని ♦ గుడిసె యంత
కనకమయ మయ్యెనని పౌర♦జనులు మ్రోయ 17

గీ. నగరివెల్పున నున్నట్టి ♦ నరబిడౌజు, లెల్ల నివ్వార్తవిని తథ్య ♦ మెఱుఁగఁగోరి
చంద్రసేనునికడకాత్మ♦జనులనంపి, యుతసి యనుమతిఁ బురిఁజేర ♦ నాతఁడలరి.

క. వారఁదఱిఁ దగురీతిగ, నారాధనచేసి వల్ల♦వార్భకభక్తి
శ్రీరచితంబగు కోవెల, జేరిచి చూపింప వెఱఁగు♦జెందిరి వారల్. 19

—* హనుమంతుఁడు ప్రత్యక్షమై గోపబాలుని బుజ్జగించుట *—

ఉ. ఆ సమయంబునఁ దు నభ♦వాలయగోపురభిత్తిచిత్రమై
భాసిలు నంజనీసుతుఁడు ♦ ప్రాణకలన్‌గొని వృద్ధిఁజెంది గో
పీసుతు ముద్దుచేసి వృధి♦పీపతులన్ గని పల్కె మేదినీ
శాసకులారా! కాంచితిరె? ♦ శంకరభక్తుల శక్తివైఖరిన్. 60

చ. కడుఁ బసిపావ వీఁడు శివుఁ ♦ గాటపువేడుకఁ గొల్చి తత్కృపా
బడసె నటుల్ ప్రియంబుగఁ బ♦పంచమునం దిఁక భద్రమై సిరుల్
బడయుఁ బ్రతిష్ఠఁగాంచు సరి♦వారలచేఁ బొగడొందుఁ బద్మనా
భుఁడు హరి వీని వంశమునఁ ♦ బుట్టకఁగాంచును గొన్ని నాళ్ళకున్. 61

వ. మఱియును

క. గొల్లలకెల్ల నాయకుఁడగున్ జుడి వీఁడిఁక శ్రీకరుండనా
నుల్లసిలున్ భవత్ క్షితుల ♦ నుండెడు మందలకెల్ల నీని రా
జిల్లఁగ రాజుఁజేయుఁడిఁకఁ ♦ జెల్మియొనర్పుఁడు చంద్రసేనుతో
వల్లవబాలుతో సతము ♦ భాగ్యములొందుఁడు పొండు వీండ్లకున్. 62

గీ. నరవరుల కిట్లుచెప్పి వా♦నరవిభుండు, వల్లవీసుతు నక్కునఁ ♦ బడసి వాని
కీశ్వరార్చావిధంబెల్ల ♦ నెఱుఁగఁజెప్పి, చిత్తపుల్లోనఁజేరి వి♦చిత్రమొదవ.

వ. అంత నా రాజవర్యులు

చ. బ్రదికితిమింక వాయుసుతు♦పాల్నడకింతకు సీతఁ డిందఱిన్
జదిపిన నెవ్వరడ్డము నృ♦శంసులమై యిటు చంద్రసేనుపైఁ
గదనముచేయ వచ్చితిమి ♦ కాదవునంచు నెఱుంగకిట్లు దు
ర్మదమిఁకఁ బాసి వీరికి న♦మస్కృతిచేసి చసంగ మేలగున్. 64

వ అని రాజులందఱు గొల్లపిల్లవాని నెత్తిపైని ముద్దిడి వసిండిరథంబు లేనుంగులు గుఱ్ఱములును బాడియావులమంద లనడ్వాహంబులు నవరత్నఖచితానేకభూషణంబులు నేవళంబు లెక్కుడరొక్కంబులిచ్చి చంద్రసేనునృపాలునకెఱఁగి తమాపణంబుఁగోరి యాతనిమచ్చిఁకఁ జెంది మహాకాలలింగంబునకు శ్రీకరలింగంబునకు నర్చలుచేసి స్వదేశంబులకేగి యచ్చటి ప్రజంబులకెల్ల శ్రీకరుని దొరఁజేసిరి, మహాకాలలింగఁబును భక్తిచేసి పూజించిన చంద్రసేనుండిట్లావదన్ బాసి సుఖమొందె, శ్రీకరగోపుండును హనుమత్ప్రోక్తానుసారంబుగ శివునిఁ బూజించుచుఁ బ్రశస్తిగాంచెనిది మహాకాలలింగమహాత్మ్యంబిఁక నోంకార నాథలింగంబునుగూర్చి వినుండని సూతుండిట్లనియె. 65

— * ఓంకారక్షేత్రము – పారమేశ్వరలింగము *—

క. నారదమునీంద్రుఁ డొకపరి, గూరిమి గోకర్ణనిభుని ♦ గొలిచి వెడలి సు
శ్రీరంజిలు వింధ్యాద్రికిఁ, జేరఁగ నగరాజు పూజ♦చేసి ప్రియమునన్. 66

చ. మునివర! యెల్లలోకములఁ ♦ బూర్ణుఁ జరించుచునుండు వీవు నా
కెనయనవచ్చు భూమిధర ♦ మెచ్చటనేనియు గల్గియున్నదే?
యనితరలభ్యవైభవ ర♦మాయతభూతుల నొండె దండిమై
నొనరిన మూర్తిసంపదను ♦ నొండె నెఱుంగఁగఁజెప్ప మీయెడన్. 67

చ. అని యడుగంగ మానివరుఁ ♦ డల్లననవ్వి ధరాధరేంద్ర! నీ
కెనయగు పర్వతంబు గల♦దే? యొకఁ డిజ్జగమందు నెందునై
నను విను మా హిరణ్యగిరి ♦ జ్ఞప్తికివచ్చె నవగ్రహంబు లా
ఘనగిరికిన్ ప్రదక్షిణము♦గా నడచున్ బలుమాటలేటికిన్. 68

క. అది యొకటిదక్క వేఱొక, టెదియున్ నినుఁబోలదన్న ♦ నెంతయు వగతో
నది విని చతికిలఁబడి యతఁ, డెదలో సిగ్గొంది కడిఁది ♦ యీరసమొప్పన్.

ఉ. మేరునగంబుకన్నఁ గడు ♦ మిన్నగ మిన్నుఁ గడింది పెంపునన్
జేరి రవీందుమార్గముల ♦ చేవ నడంచెదనంచుఁ బార్థివా
కారము లింగముఁ గొలిచి ♦ భక్తినొనర్పఁగ భక్తదుఃఖని
స్తారుఁ డుదారుఁ డా హరుఁడు ♦ దాఁ గనవచ్చి వరంబు నడ్గుఁడున్. 70

ఉ. పెంపునొసంగు లోకమునఁ ♦ బెద్దగఁజేయుము దేవ! నన్నునాన్
గంపితచిత్తుఁడై శివుఁడు ♦ గర్జమెఱింగి నగేంద్రతోడ నీ
వింపుగఁ గోరినట్లు వర ♦ మిచ్చితి నీవిఁక లోకసౌఖ్యమున్
దెంపరివై యడంపకు మ♦దించి యొనర్చినఁ బాయు నున్నతుల్, 71

క. అని చెప్పఁగ నందలి ముని,జనములు జీవతలుఁ గూడి ♦ శంకరునండే
యునికి యొనరింపుమని ప్రా,ర్థనసేయఁగ మనికిఁజెందె ♦ దహోరి యటన్. 72

క. ఒక తను వోంకారేశ్వరుఁ, డొక తను సమలేశుఁడనఁగ ♦ నొప్పలరుచుఁ దా
సకలము గనుఁగొనుచుండును, సకలంకుఁడు శంకరుండ ♦ నాదివిభుఁ డొగిన్.

గీ. వరఁగ నోంకారవిభుఁ డుశం♦కరుఁడు పృథ్వి,లింగమం దిట్లుచేర బె♦డంగు రంగు
మీఱు నాస్థలమొప్పె నోం♦కారమనఁగ, సాటి యద్దాని కొదె వేఱు♦సవతు లేదు.

వ. ఇఁక నీ యోంకారలింగంబు భక్తులకు సర్వాభీష్టప్రదం బిద్దానిఁ బూజించిన జనుండు పునర్జన్మంబు నొందఁ డిది యోంకారేశ్వరలింగోద్భవచరితం బిఁక గేదారలింగోత్పత్తిని వినుండని సూతుం డిట్లనియె. 75

— * హిమగిరి – కేదారలింగము * —

క. సరనారాయణు లను ని,ష్కురు హరితేజమున ధర్మ♦పుత్త్రికులై శం
కరుఁ గొలుచుచుండు రాహిమ,గిరి మునులు ద్రిలోకహితము♦ల్సూనిమదిలోన్,

ఉ. వార లహార్నిశంబులును ♦ పార్థివలింగసమర్చనంబు వి
స్తారముదంబు పెంపెసఁగ ♦ సల్పుదు నయ్యుడురాజమౌళి యు
వ్వారలఁ జేరవచ్చి యన♦వద్యవరంబును గోరుఁ డన్న న
ద్ధీరు లిటన్ వసింపుమన ♦ దేవర యుండె హిమాటవీస్థలిన్. 77

కీ. తవిలి హిమతిగ్మమైన కే♦దారభూమి
శంకరుం డిట్లు వెలసి ప్ర♦శ స్తికెక్క
దేవతలును ఋషీశ్వరుల్ ♦ దివ్యమునులు
గొలిచి దుఃఖంబులను బాపి♦రొందు రెలమి. 78

శా. అంతన్ గొన్నియుగంబులైన పిదపన్ ♦ పార్యశ్వసంకాశులౌ
కుంతీపుత్రికు లల్ల లింగమును బల్ ♦ కూర్మిన్ సమీపింప నా
ద్యంతాతీతుఁడు శంభుఁ డొక్క మహిమం♦బై పాఱుటన్ గాంచి య
క్కాంతేయుల్ గడుభక్తిమై నొడిసిలా♦గన్ జిక్కి బుచ్చంబటన్. 79

ఉ. దున్న యదృశ్యమై చనుడుఁ ♦ దోఁకయొకం డిటు లభ్యమైన వా
రున్నతి భక్తిమైఁ గొలిచి ♦ యోర్వఁగరాని వగన్ దొలంగి సం
పన్నసుఖంబు లొందిరిఁక♦మస్తక మా*నయపాలభూమిలోఁ
బన్నుగఁ జేరి నిల్చి సుస♦ర్యలఁ గాంచుచునుండె మించుగన్. 80

కీ. పుచ్ఛభాగము కేదార♦భూమియందు, లింగమైవెల్లె నిచ్చలు♦రంగుమీఱు
శీర్షభాగంబు లింగమై ♦ చెన్నుమీఱి, నల్లె నేపాలనగరంబు♦నందుసతము.

క. ఈ కేదారజ్యోతి, శ్శ్రీకరలింగమును నెవఁడు ♦ సేవించినచో
నీకేదారాంబువుఁగొనఁ, జేకొనఁడిఁక మరలజన్మ ♦ సిద్ధమిది మునుల్! 82

వ. ఈ కేదారలింగం బెల్లవారలకు భోగమోక్షప్రదం బిద్ధానిస్వరూపం బెఱింగించి నిఁక భీమశంకరజ్యోతిర్లింగసంభవంబును వినుండని మునులకు సూతుం డిట్లనియె. 83

---

* టిప్పణి — ఈ నయపాలశబ్దము నేపాలశబ్ద రూపాంతరము. నయం (నీతిం) పాలయతీతి నయపాలః
శివపురాణే కోటిరుద్రసంహితాయాం ఏకాదశాధ్యాయే—

శ్లో॥ నయపాలాఖ్యపుర్యాంతు । పశుసిద్ధాయాం మహీతలే ।
లింగం పశుపతీశాఖ్యం । సర్వకామ ఫలప్రదం ॥

....* ధాకిని - భీమశంకరలింగము *....

శా. జానొందుని సిరికామరూపమును దోఁశంబొండుభూమండలిన్
దానన్ గర్కటినాఁగ రక్కసికిఁ బ్రభోఁద్యచ్చండసంరంభుఁడౌ
నూనుం డొక్కఁడు భీముఁడన్ గడిఁది పేఁరొగ్భిల్ల రాజిల్లుచున్
నానాదివ్యమునీంద్రసంచయములన్ ♦ బాధించుచుండెన్ బొరిన్. 84

శా. వాఁడొక్కప్పుడు దల్లితోనసియె నఁవ్వా! నన్నుఁగన్నట్టి యవ్వాఁడెవ్వఁ? డెచటఁ బసించు? నెపుడే ♦ వాఁడఁ గనన్ రాఁడు నీ
జాడన్ దల్వఁ డొకర్తె వేమనుదు నీఁచక్రిన్ నిజంబాడుమా!
చూడన్ వేడుకపుట్టె నాదుజనకున్ ♦ సొంపొప్ప నిప్పట్టునన్. 85

చ. అని యడుగంగ సద్ది యిను♦మంత దలంకి యిటుల్ పచించె నం
దన! వినుమేను గర్కటుఁ డ♦నంబడు రక్కసుకూఁతురన్ విరా
ధుని యనుఁగుంబొలఁతుకను ♦ దోర్బలధుర్యుఁడు రామచంద్రుఁ డా
తనిని వధింప నన్నిచట ♦ సాఁకుచునుండెను దండ్రి యాస్థలిన్. 86

గీ. తల్లి ప్రమ్మసి యనుసది ♦ తండ్రియును, నొక్కనాఁడాకటన్ గడు♦స్రుక్కిభక్ష
ణార్థమై సుమహాత్మ్యుఁడౌ♦నాయగస్త్య, శిష్యుఁ డైనొని భస్మాన♦శిష్టమైరి. 87

ఉ. అప్పటినుండి నాకొకస♦హాయము లేక నిరాశ్రయంబుగా
నెప్పుడు దుఃఖితాత్మనయి ♦ యివ్వని నుండఁగఁ గుంభకర్ణుఁడా
గొప్పనిశౌటవశ్యఁ డిటఁ♦కున్ జనుఁదెంచి యెఱింగి మిత్రమై
యొప్పగ నన్నుఁజూచి మరు♦లొంది మనోజశరాభితప్తుఁడై. 88

ఆ. కదిసి కౌట్టఁబట్టి ♦ కలియఁబూనిన నేను,నాదరించి తొలఁగ ♦ నతఁడు బల్మిఁ
బట్టువిడకమీఁటి ♦ సట్టన భోగించి, చనియె లంక కంతి ♦ శంక లేక. 89

గీ. రావణునితమ్ముఁ డితఁడు శ్రీ♦రామచంద్రు
చేత నన్నయుఁ దానును ♦ జేటుఁజెంది
రంట! నాలంక కేను చే♦రంగఁబోవ
లేదు నిన్ గన్నదాన నా ♦ లీల బడసి. 90

వ ఇది యథార్థవృత్తాంతం బిందు సత్యేతరంబు లేశంబు లేదని యమ్మనుష్యాదిని
నుడువఁ గడుఁగనలి యప్పలాశుండు హృదయంబున 91

ఉ. అక్కట! పక్కిదాల్ దొర మహాబలు మజ్జనకున్ వధించెఁ బే
రెక్కిన పెద్దతండ్రిఁ బొలియించె విరాధుని గీటడంచె నా
మక్కువతాతము త్తవల మాని యొకండటు బూదిచేసె నే
నెక్కరణిన్ సహింతు విది యెల్ల నెఱిఁగి మఱుంగుచున్ మదిన్. 92

ఉ. నేనల కుంభకర్ణుని కనిందితపుత్త్రుఁడనీని శ్రీహరిన్
మానుల దేవతాధముల మట్లము చేసెదఁ గొట్టెదఁ సిరుల్
ధీనిధి నాదు తల్లికి మదిన్ బగదీఱి ముదంబుఁగూర్చెదన్
బూనికమెఁ దపించెద నపూర్వతరోత్తమశక్తులేర్పడన్. 93

చ. అని తనతల్లి సెల్వొగొని యబ్జజుఁగూర్చి మహాతపంబుఁ బే
ర్చినమతిఁసల్ప నాతఁడును జేరి వరం బడుగంగఁగోరె నా
దనుజుఁ డనన్యసాధ్యమయి లెద్దయుమీఱు బహాబలం బతం
డును విధిలేక యిచ్చిచన నొచ్చుచు మానసమం దొకింతయున్. 94

—*భీమాసురుఁడు శివభక్తుఁడగు సుదక్షిణునిఁ దత్పతినిఁ జెరయుదుంచుట*—

చ. అసురయు నంత చేనతల నందఱిఁ గెల్చి సిరుల్ హరించి యు
క్కసుఁగఁగ శ్రీహరిన్ వెదకి యెందును గానఁగలేక వీరని
వ్వసుమతిఁ గామరూపమునఁ భార్గవముఖ్యు సుదక్షిణాఖ్యు న
క్కసుమెయి నొంది వానిసిరిఁ గైకొనియుంచెను బందిగమ్మునన్. 95

ఆ అతనితోడఁ జెఱను నాతని గృహిణి సుదక్షిణయునునుండెఁదగ నిరువురు
పార్థివేశలింగఁ బ్రతిష్ఠలై నిచ్చలుఁ, బూజసేయుచుండి రోజమెఱయ. 96

చ. నిరతము పార్థివార్చనము నెక్కొని శ్రేష్ఠమహాద్రిజప
స్థిరమతులై మహేశ్వరుని చేతముమెచ్చఁగఁ గొల్చుచున్న నా
యిరువురు రాజదంపతుల యీతులఁబాపి సుఖంపఁజేయ శం
కరుఁ డెదనించి యుండెఁ జనఁ గాలమొకింత యనంతరం బటుల్. 97

వ. అంత

ఉ. భీముఁడు లోకభీముఁడయి బిట్టుగ సర్వసుపర్వవర్యులన్
భూమినిలింపులన్ మునుల భూరిమదంబున నేచుచున్ మఖ
స్తోమములందు భాగములఁ జూఱలుగొంచుఁ జరించుచుండె నా
తామసుచేయు బాధలకుఁ దాళఁగలేక నసేకు లేకమై. 98

ఉ. పార్థివలింగపూజనము ♦ భక్తిమెయిన్ బొనరింప వంత స
ర్వార్థకరుండు శర్వుఁడు రయమ్మునఁజేరి యభీష్టముద్దఁగా
నర్థిమెయిన్ మునిప్రవరు ♦ లయ్యసురన్ హరియింపఁగోరిం
ద్వర్థకిరీటుఁ డల్లయని ♦ యారసి దైత్యునినత్యయంబులన్. 99

సీ. తనదు ప్రియభక్తుఁడైన సుదక్షిణుండు,గొలుచు పార్థివలింగంబు♦నలఘుశక్తి
లలరఁ జేరి ఖలున్ బల♦లాశుఁజంప, సమయమారయుచుండె నిశ్శంకుఁడగుచు.

మ. పిశితాశుండును గామరూపపతి చే♦వీయు భక్తుఁడై పార్థివే
శు శివున్ గొల్చెడి తీరెఱింగి యటకుఁ ♦ జొత్తెంచి యవ్వారితోఁ
బశుధర్తన్ గొలువంగ నేమియగు♦ నప్పాటిన్ విడుం డిప్పు ను
ద్యశమున్ బాడుచు నన్నఁ గొల్వు డిఁక మి♦మ్మల్నైన మన్నించెదన్. 101

క. కాదేనిఁ బొడుతు ననఁగా, భూదయితుఁ డొకింత బుగులు♦బొందక యనియెన్
మా దైవంబును గొలిచెద, మే దైవను సరియె సిద్ధ ♦ మెఱుఁగు దురాత్మా!

క. హరుఁడు చరాచరభూతే,శ్వరుఁడు దయాకరుఁడు భక్త♦పరిపాలకుఁ డా
తరులన్ మముఁ గావఁజెడు, సరకుగొనము నీదు డాకఁ♦జను మిఁక దవులన్.

సీ. అనిన దనుజుఁడు బిట్టాగ్ర♦హాంబుఁ జెంది
పండ్లు పటపటఁ గొఱుకుచుఁ ♦ బార్థివేందు
పయిఁ గరాళాసి విసర 'మాం♦పాహి' యనుచుఁ
గనులుమూయఁగ నేడు శం♦కరుఁడు దోఁచి. 104

—* పార్థివలింగమునుంచి శివుఁడు వెలుపడి భీమాసురునిఁ జంపుట *—

క. భక్తులను సాఁకుటయె గడు, యుక్తంబగు వ్రతము నాకు ♦ దోఁపింపుము నీ
శక్తి నిఁక మట్టుపఱుచెద, నక్తంచర! యేను భీమ♦నాథుఁడఁ గనుమా! 105

క. అని యసురుని కరవాలము, బినాశముచేతఁ జిమువఁ ♦ బిండిగ నాతం
డును మరలఁ ద్రిశూలమువే,యను దునుకలు చేసె దాని ♦ నభవుం డలుకన్.

వ. అంత దనుజుండు మరల

ఉ. పట్టిస మేసినన్ శివుఁడు ♦ భగ్నముచేసెఁ ద్రిశూలధారచే
నట్టియెడన్ విశానరుని ♦ యాసతి రక్కసిమూఁక లుక్కునన్

జుట్టి రణంబుసేయుటకుఁ ♦ బొచ్చిన నారదమాని డాసి యీ
చెట్టలఁ జెచ్చెరన్ గడపు ♦ చేయకుజాలము దేవ! నాన్ వడిన్. 107

ఖా. హుంకారం బొనరించెఁ గాలహరుఁ డత్యుగ్రస్వనంబొప్ప నా
తంకంబొందఁ వడిఁ ధరన్ దిరుగుచున్ ♦ దైత్యుండు మూలెన్ మహా
హంకారంబున మీఱు రక్కసులు హాహా యంచుఁ బీనుంగులై
రోంకారధ్వనితో నుతుల్ సలిపి రయ్యగ్నిన్ శివున్ జేవతల్. 108

వ. అంత గౌరీకాంతుండు నుదక్షిణుఁడు దత్పతిని ననుగ్రహించి కామరూపంబున మరల నవ్వారి సభిషిక్తులఁ జేసిన వారును దక్కిన జీవమునిగణంబులెల్లఁ బరమేశ్వరు నాపార్థివలింగంబందె వసింపఁ బ్రార్థింప భక్తవత్సలుం డీయఁగొని యట్లుండెఁ దదాదిగ నీ భీమశంకరలింగంబు రక్షోభూతభేతాళాది భయనివారకంబై భోగమోక్షప్రదంబై భక్తులఁ బాలించుచుండె నీయది భీమశంకరలింగమాహాత్మ్యం బిక విశ్వేశ్వరలింగచరిత్రంబును వినుండని సూతుండు మునుల కిట్లనియె. 109

— * శ్రీకాశి - విశ్వేశ్వరలింగము *—

ఉ. నిర్గుణమై యఖండమయి ♦ నిత్యమునై శివమై యనన్యసం
సర్గమునై ప్రకాశిలెడు ♦ సాధితరోత్తమతేజ మీజగ
త్సర్గముఁగోరి చెల్వమరి ♦ శక్తి శివాఖ్యల *స్త్రీ, పుమాంసుఁడై
నిర్గతిమీన యర్ధకవయె ♦ నేరిమి గారణమయ్యె సృష్టికిన్. 110

క. పురుషుఁడె మహేశ్వరుం డిరవు, దరుణియె యాశక్తి వినుఁడు ♦ తథ్యమిది చరా
చరభువనంబెల్ల మహేశ్వరరూపం బారయుండు ♦ సచ్చరితు లెఱఁగ. 111

గీ. వారు సర్గాదియందు నివ్వారిఁ బ్రకృతి
పురుషులను సృష్టిఁజేయఁగాఁ ♦ బొడమి వారు
గారణులఁ గానఁగాలేక ♦ కడు సడలుచు
నుండఁగఁ దపించుఁడను నూక్తి ♦ యొక్కఁడు విని. 113

— * శివుఁడు కాశీ పంచక్రోశమును సృష్టించుట *—

ఉ. ఎచ్చటనుండి సేయఁగల ♦ మెన్నికమీఱు తపంబు? మాకు చో
టెచ్చటఁ గానరాదు బల♦మే తుదిముట్టఁ జోచుచుండె నాన్

* ఇందు స్త్రీ, పుమాంసుఁడై యని వ్యస్తపదము సమాసము కాదు.

గ్రచ్చుఱి నైదుకోసుల లెటు ♦ గన్పడునేలను స్పష్టిచేసి వా
రచ్చెరువొందఁ జూపి శివుఁ ♦ డందు నసించితపింపుఁడంచనెన్. 113

ఉ. తానును లింగరూపమునఁ ♦ దత్పురిఁజేరి కరంబుప్రీతి న
ద్దానినిఁ బాయకుండుట సతం బవిముక్తసమాహ్వయంబునన్
భూనెఁ బురంబు లింగమునుఁ ♦ బొల్పెసలారెఁ దదాఖ్య శంకరుం
డా నగరిన్ వహించుఁ ద్రిశిఖాగ్రితలంబున నెత్తి నీళులన్. 114

కీ. కడు నసత్కర్మములనెల్లఁ గాశలమున
నొడిసి కర్షణగావించి ♦ సుడియఁజేయఁ
గాశి యనుపేరుఁ జెంది వి ♦ ఖ్యాతమయ్యె
నైదుకోసులఁబరఁ గ ♦ య్యభవభూమి 115

—* విష్ణుమూర్తి చక్రంబునఁ బుష్కరిణీ దర్శనము *—

కీ. అంత నప్పురిఁ జేరి వా ♦ రాస్థమించుఁ
జిరము తప సొనరింపుము ♦ సృష్టిఁ గోరి
పుండరీకేక్షణుని తనూ ♦ ద్భూతఘర్మ
సలిల మొక్కఁడు వాపియై ♦ యలరుటయను 116

—* చక్రపుష్కరిణీ మజ్జనార్జిక యగుట *—

చ. మినుసిగవేల్పు డాసి కడు ♦ మిక్కిలియచ్చము దీయనై న య
వ్వనరుహనేత్రసంకలిత ♦ వాప్యుదకంబును గాంచి మెచ్చువే
డ్కను దలయూఁచినఁ బడియెఁ ♦ గర్ణమునండలి నజ్రిపుండలం
బొనరెను దాన దీర్థ మది ♦ యుర్విపయిన్ మణికర్ణికాఖ్యమై. 117

కీ. దాన మజ్జనమాడిన ♦ మానవులకుఁ, దెవులు దురితంబు డిందు నెం ♦ తేని నభవ
పదముఁజేరెదు రంట గ ♦ న్పట్టి, తీర్థమెడబాయలే రెట్టి ♦ దివ్యజనులు. 118

మ. హరియున్ శంకరమాయచేఁ బ్రకృతితో ♦ నత్యంతనిద్రాళుఁడై
యెరుగన్ దద్విభునాభిపద్మమునఁ దా ♦ నుత్పన్నుఁడై నల్వ శం
కరునాజ్ఞన్ విరచించె నద్భుతగతిన్ ♦ గౌశల్యమొప్పందఁగా
దిరమౌ నేఁబదికోట్ల యోజనమితిన్ ♦ దీపించు భూలోకమున్. 119

కీ. అందు సకలచరాచర ♦ ప్రాణినిచయ
ములను రచియించెఁ జాతురి ♦ పొలుపుమీఱఁ

గాశి సకలప్రళయములఁ ♦ గాండమందు
మునుఁగనీఁడు హరుఁడు శూల♦మున ధరించు. 120

ఉ. ఇమ్ముగ బ్రహ్మదేవుఁడట ♦ నెంతయు భక్తి మెయిన్ దశాశ్వమే
ధమ్ము లొనర్చి లింగ మభి♦ధానము వెల్గఁ బ్రతిష్ఠచేసి శ
ర్మమ్మునుజెందె మీను లమ♦రప్రవరుల్ మనుజుల్ దదీయమా
ర్గమ్మునబట్టి లింగములఁ ♦ గాశిఁ బ్రతిష్ఠనొనర్చి రింపుమై. 121

చ. పరశివశక్తియున్ దనదు♦భర్త శివుఁడట విశ్వభర్తనాఁ
బరఁగెడు దివ్యలింగమయి ♦ వాసముచెందుటఁ జూచి తాను సం
బరమున నన్నపూర్ణయను ♦ భాస్వరనామముఁదాల్చి చేరి శం
కరుకెలనన్ వసించె ముని♦నాథు లెఱింగి చెలంగి పొంగఁగాఁ. 122

ఉ. తాతకుఁదాతలై కపిల♦దారుణరోమమహాగ్నికీలలఁ
భూతిగ నేలఁగూలిన యఁ♦పుణ్యుల నాదృతి నుద్ధరింపఁగాఁ
బ్రీతిమెయిన్ భగీరథుఁడు ♦ పృథ్వికి గంగనుదెచ్చినంత గం
గాతటినీమతల్లి వడిఁ ♦ గాశినిఁజేరి భజించె శంకరున్. 123

క. ఆగంగా స్నానంబున, కేగంగా లేనినునుజఁ ♦ డెంతయుఁ దమితో
నోగంగా గంగాయన, సాగంగాఁ బాయఁగలఁడు ♦ సర్వాఘములన్. 124

గీ. అజునిపంచమశిరము గో♦యంగఁ దన్ను
వెనుకొనిన బ్రహ్మహత్యయు ♦ విధికపాల
మును దొఱఁగిజాఱఁ గాశికా ♦ పురినిఁజేరి
భైరవుండుండె నాఖేత్ర♦ పాలకుఁడయి. 125

వ. మఱియు నం దాకాలభైరవునితోఁగూడి యష్టభైరవులును డుంఠివిఘ్నులగు
నేఁబదియాఱుగురు గణపతులును నవదుర్గలును నేకాదశరుద్రులును ద్వాదశా
దిత్యులును గౌరీనవకంబును నిరువదియిద్దరు కేశవులును నవగ్రహంబులును
స్వనిర్మితతీర్థోదకంబులతో స్వప్రతిష్ఠితశివలింగబుల నర్చించుచు ముప్పది
మూఁడుకోట్ల దేవతలును విలసిల్లుచుందు రిందు మృతిఁజెందినవార లిఁకమాతృ
గర్భంబుఁ జెందక పారమేశ్వరసాయుజ్యంబు నొందుదు రిందు సందియంబులే
దీవిశ్వేశ్వరలింగార్చనం బఖలభోగమోక్షప్రదంబనుటన్యానోక్తిగ సంభా
వింపుడు.

క. కాశీక్షేత్రంబును వి, శ్వేశుండును నన్నపూర్ణ ♦ యిభముఖుఁడాడుం
తీశుండు భైరవుం డఘ, పాశంబులఁ ద్రుంతు రొక్కపరి ♦ దలఁచినచోన్.

వ. ఇట్లు నిశ్వేశ్వరలింగచరితంబు సందర్భంబు సూత్రప్రాయంబుగ మీకెఱింగించితి నిఁక త్రియంబకేశ్వర జ్యోతిర్లింగస్వరూపంబును వినుండని సూతుం డిట్లనియె.

—* గౌతమీతటము - త్ర్యంబకలింగము *—

చ. మునికులమందు గౌతముఁ డమోఘతపోవిభవాఢ్యుఁడై భృశం
బనిశము శైవలింగనియతార్చన సల్పుచుఁ బత్నితో వసిం
చెను హరువొప్ప బ్రహ్మగిరిఁ జేరువ నొక్క వనస్థలంబునం
దనువుగ శిష్యకోటి తనయండఁ బఠింపఁగ న్యాయశాస్త్రములన్. 129

తే. అంతఁ గొండొకకాలంబునందుఁ బుడమిఁ
గడు ననావృష్టిపీడల నొక్కడలఁ గాని
ప్రాప నీళ్ళులు గఱవయ్యె ♦ గాసి మసలె
భూస్యమయ్యెను దెసల నచ్చోటనేని. 130

క. ఆకట మలమలమాడుచుఁ, దోకువసెడి యెల్లప్రజలు ♦ దిగులుపడి కడున్
జీకాకుతోడ నలుగడ, లేకాకులు గాకులగుచు ♦ నేగిరి పెలుచన్. 131

తే. ఆయెడరందు గౌతమమహాబుధి యవ్వరుఁగాన్ జలేశ్వరున్
బాయనిభక్తిఁ గొల్చుచు నపాంపతి యమ్మునికిన్ బ్రసన్నుఁడై
చేయుదు నీకభీష్టమును ♦ జెప్పుమనన్ మునివంశమండనుం
డాయతవృష్టిఁ గోరె నుదకాధిపుఁ డందులకొప్ప కిట్లనెన్. 132

వ. మునీంద్రా! పరమేశ్వరున కిష్టంబులేకయున్న నికాలంబందు నేను వృష్టి కార్యంబునకు సమర్థుండనుగాను. 133

చ. ఎవనిభయంబు నొక్కని సమీరుఁడు నీచు మఱేని యుల్కచే
రవి యుదయించు నేబిరుదు ♦ తాసముఁజేసి మహేంద్రుఁ డగ్గి మృ
త్యువును బనుల్ బొనర్చు రథయుం డఖలాబ్జభవాండనాథుఁ డా
శివుఁడు తదీయమా వశముఁ జెంది తనర్చు జగంబు సర్వమున్. 134

తే. కావున నేను వృష్టి కెటు ♦ గర్తను గాఁగల నొక్కగర్తమున్
నీవిఁకఁ ద్రవ్వికొన్నచట ♦ నీరము నించెద జానుధఘ్ను మ

చ్చో వివిధౌషధీతతిఁ ♦ బ్రసూనఫలదుర్వాదంబమున్ ముదం
బారహిలంగఁ గూర్చికొను ♦ మారకయుండు జలంబు లెప్పుడున్. 135

—* గౌతమమహర్షి వరుణానుగ్రహంబున నొక చిన్నకుంటను నిర్మించుకొనుట *—

చ. అనుడు మునీంద్రవర్యుఁ డటు ♦ లారసి కుంట నొకండు ద్రవ్య జీ
వనవిభుఁ డచ్చనీరమును ♦ వట్టుట లేకయే జానుదఘ్నమై
తనరెడునట్లు నించెను హిఁతమ్మగ గౌతముఁ డెల్లధాన్యముల్
వనరెడుచేలు వువ్వఫల♦పాదపవాటికలన్ దనర్చుచున్, 136

సీ. అవిరళఘననుగం♦ధాఢ్యమరంద ని, ష్యందసుందరసుమ♦కుందకుటజ
మందారమాధవీ♦మాలతీప్రసూనచం, పకకరవీరకే♦తకులతతులు
పరిపక్వఫలరాజి♦భాసురరసాకార, దాడిమ్రీదాక్షాబ♦దరులప్ర్ఫ్
ఫలపూరపనసరం♦భాజంబుజంబీర, లికుచబీజాపూర♦నికరములును

తే. మెండుగాఁబండి చెన్నారి♦మీఱుప్రీహి, యవతిలాఢకచణకపి♦యంగుమాష
రాజమాషమసురముద్గ♦రాజియావ, నాళగోధూమవితతి ♦ఘనముగఁదనరె.

వ. మఱియు వార్తాకకర్కటీజాలీ♦లోశాతకీకూశ్మాండపిండాలుకంద ముఖ్యశాకాటు శాకంబులును జీవంతికోపదీపీలుచాంగేరీపి♦ముఖదళశాకంబులును నమితం బులై పొదలియున్న సమయంబున 138

—* గౌతమాశ్రమమునకు మునులు వచ్చుట *—

సీ. తనశాతశాతకుఁ♦దమ్మునికొమరుని, కొడుకంచు నొక్కండు♦కూడవచ్చె
తనతండి♦తండి యల్లునిచెల్లెలికి మేటి, మఱఁదియం చొక్కండు♦దరలివచ్చె
తనమేనమామ వ♦దిని యల్లునికి భావ, గారని యొక్కండు♦గలియవచ్చె
తనతోడియల్లుని ♦ తండితండికి మేన, యల్లుఁడంచును నొక్కఁ♦డరసిడాసె

తే. ఇట్లు చుట్టతికంబుల♦నెఱుఁగఁ జెప్పి, కొనుచు గుంపులుగుంపులై ♦మునికులజులు
అండ్రుబిడ్డలతో గౌత♦మాశ్రమంబు, వెదకికొనివచ్చిరెంతయు♦విందుమీఱ.

వ. అంత గౌతమమహర్షియును

ఉ. వచ్చినవారికెల్లఁ గడు ♦ వాసిదలిర్పఁగఁ దాను భార్యయున్
మచ్చికతో నెదుర్కొనుచు ♦ మంచిగ మజ్జనభోజనంబులన్
హెచ్చుగ నిచ్చుచుండె శ్రమ ♦ మేదియులేక భుజించుచున్ గడుఁ
మెచ్చుచు నందొ అచ్చటనె ♦ మేలుగనుండిరి గాపురంబులన్. 140

ఆ. గొప్పవారి చెలిమి గొప్పగూర్చును దాని, గొప్పవాడెఱుంగు గొంచెకాడె
ఱుంగడెట్టివాడు బొగ్గసేవించునో, యట్టి ఫలముఁ జెందు నవని నరుఁడు.

క. సింగంబు గుహకుఁజనియే,నిం గొను ముత్యములరాసి నిన్ జంబుకభూ
మిం గడు వేడుకమై డా,యంగాఁ బనుకలును బొక్క లలవడు పెక్కుల్.

ఆ. చందనము చెఱుకు లాఖులు, గుందనమును నొరులకివ్వఁ గూర్చును సుఖముల్
బొందిక నిడు స్వార్థము లే, దెందు నటులెకాదె సుజను లెంతయు భువిలోన్,

గీ. పుడమి విజితేంద్రియుఁడు దయాలుఁడును మదము
లేనివాఁడను నుపకారి యీ నలువురు
స్తంభములయట్లు దాల్తురు సతత మోపి
యీ జగంబును గందియ మింత లేదు 144

వ. అంత

మ. బహుకాలం బిటులేగె నొక్కదివస పాహ్నంబునన్ గౌతమ
ద్రుహిణా డీశ్వరపూజకై జలముఁ దోడ్తేఁడన్నఁ దచ్ఛిష్యులున్
రహిమీఱన్ గలశంబులన్ గొని సరోరాజంబుఁజేరంగఁబో
నహి వేణుల్ మునిభార్య లప్పుడె జలం బాడంగ విచ్చేయుచున్. 145

మ. కని యగ్గౌతమశిష్య లా మునిసతీకాండంబుతో నొక్కప్ర
క్కనుజేరుండు ఘనుండు దేశికుఁడు వేగన్ బూజకై తీర్థమున్
గొనితేరఁ మముఁబంచె నట్లుదకముఁ గొంపోవలెన్ దల్లుల
న్నను నవ్వార లటుల్ దొలంగక కడున్ గర్వం బభర్వంబుగాన్. 146

చ. చనుఁడు చనుండు మీర లిఁక సత్వరి మేమిటఁ తీర్థమాడి నీ
ళ్ళను గొనిపోవఁగావలెఁ జలంబొనరింపకుఁ డల్పు లీరు మా
ఘనత నెఱుంగ కిట్లు బలుకన్ దొరకొంటి రనంగ వార లం
తనె చని యాశ్రమంబునకుఁ దద్గురురాజ్ఞకిఁ జెప్ప నాపెయున్. 147

చ. కడవ నొకండు గైకొని తగన్ సరసీతలిఁజేరి నీరమున్
వడిఁ గొనితెచ్చి యిచ్చెఁ దన భర్తకుఁ దాల్మిని దేవపూజ నా
తఁడు పొనరించె నమ్మునులదార లహాల్య మదంబుతోడ నీ
యెడ మముఁ బల్కరించకయె యేగెను జుల్కనచేసి తానటుల్. 148

—*ముసిసతు లహల్యపైఁ గోపించి తమ భర్తలకుఁ బూటకములు చెప్పుట*—

ఉ. పోవునుగాక యిప్పొగరు ♦ పోఁడిమి యూడఁగఁ జేయకుందుమే?
దేవికి నింత యెల్లిదమె? ♦ జేబెలె మా మగఁ లంతయింతతోఁ
బోవిడువారమే? యనుచుఁ ♦ బోయి స్వభర్తల సన్నిధానమం
దావిధమెల్ల మార్చి కడు ♦ నల్క జనింపఁగఁ జెప్పి రేర్చుచున్. 149

ఉ. అంత మునుల్ గడుక్రమదుల ♦ నాగ్రహమొంది కడిందినిష్ఠతో
దంతిముఖున్ విధానమునఁ ♦ దద్దయుఁగొల్వ నతండు వచ్చి మీ
చింతలుదీర్తు వాంఛితముఁ ♦ జెప్పుఁడనంగ మునుల్ ముదంబుతోఁ
బంతముమీఱ నివ్వనికి ♦ బాఁపుఁడు గౌతమునన్న నాతఁడున్. 150

మ. తగునే? యాకలిదప్పులన్ మఱుఁగుచున్ ♦ దారల్ సుతుల్ శిష్యులున్
మిగులన్ బొక్కుచుఁ బ్రాణభీతి నిటకున్ ♦ మీరేగుదేరన్ దయా
నుగుఁడై గౌతముఁ డెల్లవారి కిడుటల్ ♦ బోనంబు లర్పించి మీ
వగవున్ బాఁపి మనంగఁ జేసె నిపుడా ♦ బ్రహ్మణ్యు నొప్పింతురే? 151

క. కపకృతి సల్పినవారల, కపకృతి సేయంగఁదలఁచు ♦ టతినిందిత మ
ట్లపయశమునకు యొనర్చిన, నృపశువు నశియించు నెంత♦ నేర్వరియేనిన్. 152

ఆ. కాన నుడిగి వేఱొ♦కండు వరముగోరుఁ, డనిన వారు మాన♦కదియెగోరి
పట్టుఁబట్ట నతఁడు♦భవితవ్యమారసి, యల్లెసేతు మీకు♦నఘముపొడము. 153

వ. దయాళుండు నావద్బాంధవుండునగు గౌతముండించుక కాల మిక్కట్టులన్ జిక్కి
వందురినను నయ్యనఘున కయ్యది పరిణామసుఖంబై యెసంగఁగలదు సంది
యంబు లేదు. 154

ఆ. మంచివాఁడు చెడ్డ♦మానిసికాఁబోవఁ, డెపుడు చెడుగు మంచి♦నెంచఁబోఁడు
కుక్క గోవుగాదు♦గోవు గుక్కయుఁగాదు, జగమునందు బ్రహ్మ♦శాసన మిది,

—*మునుల నిర్బంధముచే గణపతి మాయాధేనువై గౌతమునిచేఁ జిక్కుట*—

వ. అని గణపతి యంతర్ధినొందె నంత గౌతమమహర్షియును దత్పత్నియు నమ్మునుల కైతవంబు నెఱుంగక యానందంబున నున్నంత నొక్కనాఁడు గణపతి మాయావిశేషంబున. 156

శా. మిక్కిలిబక్కయా యొకఁడు ♦ మేఁకొని ప్రీహివనంబు మేయుచున్
దొక్కుచునుండ గౌతముఁడు ♦ దొల్లఁగఁజేయఁగఁ బూరిపోవఁ పై
నొక్కటివేసె దాన మొద ♦ వుర్వి నమాంతము గూలి యాఁగె హా!
యెక్కడి దోసమొందితి మ♦హేశ్వర! యంచు మునీంద్రుఁ డేడ్చుచున్. 157

గీ. ఘటజమునననున్న తత్పత్ని♦యును దదీయ, శిష్యులును నా ర్తరుతి విని♦చేరవచ్చి
కారణంబారసి నితాంత♦గాఢశోక,గ ర్తమునఁ గూలి యేడ్చిరి♦యార్తిపడుచు.

వ, అంత

చ. కని మునులున్ దదంగనలు ♦ గౌతముఁ జేరి విధంబెఱింగి గో
ఘ్ను! నిబిడపాపి! యెంతటి య♦కార్య మొనర్చితి వోరి' నీ మొగం
బును గన దోస ముప్పతిలుఁ ♦ బొమ్మొకటేని వనంబుఁ బాసి నీ
యనుచరపుత్త్రమిత్రదయి♦తాదులఁ దోడొకాని వేగ దవ్వులన్. 159

గీ. నీవిచటనఁడ మేమిందు ♦ నిలువరాదు, జీవఋషి పితృకార్యములో♦దీర్పరాదు
హవ్యకవ్యంబులను గొన♦రగ్నిపితలు,సాఁగు సపుటుంబ మెటకేనిఁ♦జక్కనిపుడు.

వ. మఱియును

క. దైవతపితృమఖముల నీ, వేవిధమున సల్పఁగూడ♦దెఱుఁగు మిదిమొదల్
నీవొనరించిన దురితం, బేవడుపున సడలఁబడక ♦ యెక్కడు భరమా. 161

క. అని యెల్లరుఁ దిట్టుము రా, ళ్ళను విసరుచుఁ దఱుము మునిల♦లాముండ్లే
చనియెద మొదలన్ గనికర, మొనరింపుండయ్య! యనుచు♦నొయ్యననవుడే.162

—* గౌతమఋషి యాశ్రమమును విడిచి దవ్వేగుట *—

వ. అవ్వారి శాసనప్రకారంబు గలత్రంబును శిష్యజనంబును దోడొకాని యచ్చోటికిఁ గ్రోశమాత్రపదేశంబం దాశ్రమంబుఁ జేసికొని యం దొకమాసం బట్లు గడపి యెొకనాఁడు మునిజనాశ్రమంబుల కించుకసమీపంబున కేగి యవ్వారినెల్ల నతిప్రయాసంబున నొక్కొడఁగూర్చి విధేయుండై మహాత్ముల్లారా! యీ దురితంబుఁబాసి యేనెట్లు పునీతుండనగుదు ననుగ్రహించి సెల వీయుండని ప్రార్థించిన నవ్వార లిట్లనిరి. 163

క. చేసినదోసము నిష్కృతి, చేసిననేఁగాని శాంతిఁ ♦ జెందదు పుడమిన్
వాసిగఁ బ్రాయశ్చిత్తము, జేసికొని యఘంబుఁబాయు ♦ సిద్ధమిది మునీ! 164

వ. అప్రాయశ్చిత్తంబు లెట్టిం గెటింగించెదము వినుము.

క. ఇమ్మహి గోహత్యా పా, పమ్మును బొనరించినట్టి వాఁడను నేనం
చు మ్మేదిని నంతయునుఁ, ముమ్మాఱు ప్రదక్షిణములఁ బొనరింపు మొదల్,

వ. అటుమీఁద నొక్కమాసంబు చాంద్రాయణవ్రతం బొనరింపుము. తదనం
తరంబున, 166

ఆ. నూటయొక్కమాఱు పాటిగ బ్రహ్మగిరికిఁ బ్రదక్షిణముఁ బొరిన్ సలుపుము
అంతెమీఁద మృన్మయమును లైన లింగంబు, లర్థిఁగూర్చి సేయు మర్చనంబు.

వ. ఇట్లుచేసినచో నఘంబువాయు నిఁక మఱియొక పద్ధతి వినుము,

చ. దినదిన మీశ్వరున్ గొలిచి దివ్యతపం బొనరించి చేవగం
గను నిటఁదెచ్చి తద్విమల కాండమునం దఘమర్షణావగా
హనముఁ బొనర్చినన్ దురిత సంతయు డుల్లు శుభాప్తిఁగోరి యిం
కను శివలింగకోటులను గల్పనచేసి భజింపు మావయిన్. 168

—* గౌతముఁడు పార్థివలింగార్చనం బొనర్చుట - శివుఁడు ప్రత్యక్షమగుట *—

వ. ఈ రెండు లెట్టింగులయందు నీ కిష్టం బెట్టు లట్లనుసరింపుము. శక్తుండవైనచో
జతనంబుగ నీవ్రత ద్వైవిధ్యంబు ననుష్ఠింపుమనుటయు నమ్మునిచందుఁడోం
కారధ్వనిచేసి వెడలి మునిగణోక్తంబులనెల్ల నతిసులభంబుగ నతిత్వరితంబుగ
నొనర్చి ప్రత్యహ మహాల్యయు శిష్యప్రశిష్యులను దన్ను సేవించుచుఁ బార్థివ
లింగసహస్రంబుల నిర్మించి యిచ్చుచు డ నియతమతిఁ బార్థివలింగపూజనం
బొనర్చుచుండె నంతఁ బరమదయాళుండును భక్తజనావనదీక్షాబద్ధకంకణుండు
నగు శివుం డావిర్భవించి వరంబడుగుమన మునీంద్రుండు పరమశివుని శాంత
సుందరరూపంబుఁ జూచి హర్షించి నమస్కరించి స్తుతుల్ బొనరించి దేవా!
నన్ను నిప్పాపునిఁ బొనరింపుమన్న నలరి బాలేందుమౌళి యిట్లనియె. 169

ఉ. ధన్యుఁడ వీవు మానికులతల్లజ! పుణ్యుఁడ వీవు పాపుల్లలో
నన్యులు నిన్ వెలార్చి రిటు లక్కట! యక్కసుతో; ననన్యసా
మాన్య! త్వదీయదర్శనసమాగతపుణ్యగరిష్ఠ బవిత్రమై
మాన్యతఁ జెందు నీ జగము మద్వచనం బెద నమ్మి నిమ్మహిన్ 170

ఉ. వారలె గోఘ్నపాతకులు వారలె కృతఘ్ను లగురుఘ్నపాంసనుల్
వారలె ధర్మబాహిరులు వారలె పుత్రితగహ్యకర్మలుల్

వారలె భూతుకాగ్నిణులు ♦ వారె నృశంసులు వారె జాల్మి లె
వ్వారలు నిన్నుఁ బుణ్యు నటు ♦ వందనఁజేసి కలంచిరో మదిన్. 171

క. వారలసంగతిచే నె,వ్వారలు చూషితులుగాక ♦ పరఁగెద రిలలో
వారికి నిష్కృతిలేదఁక, ధీరతరమనీమ! దీనిఁ ♦ దెలియుము మదిలోనిన్. 172

వ. ఇది యంతయు నీయాశ్రమంబున నీచేఁ బోషితులైన మునిజనులు యోపా
జనప్రేరితులై యొనర్చిన వృత్తంబుగాని యథార్థంబుగా దీ దివ్యదృష్టిన్ జూడు
మని పరమేశ్వరుఁడవలోకింపఁజేసిన మునివర్యుఁడవలోకించి విస్మితుండై పర
మేశ్వరునిఁ జూచి 173

క. ఉపకారమె యొనరించిరి, కృపానిధి! నిజంబు వారు ♦ కించులయిన నీ
కృపకున్ పాత్రమ్మనితిని, నిపుణుఁడనై పడసితొంటి ♦ నీదరిసెనముల్. 174

వ. అని యానందించి చ ట్ట్రయున్నంత వరంబిచ్చెదఁ గోరుకొనుమనుడు. 175

కీ. భీమహాదేవ! నన్నిట్టు ♦ లొమ్మదలఁచి, యంటి పటుగానఁ బ్రేముడి ♦ నొసఁగు జీవ
గంగ నీయెడలోకోప ♦ కారమగును, నాకునుఁ గడున్ ప్రియంబగుఁ ♦ జోకమెఱయ

— * శివుఁడు గౌతమునికై గంగను భువి కవతరింపఁజేయుట *—

వ. అనినంత శివుండు దయాళుండై తథాస్తని నిజజటాజూటమండలాంతర్గామిని
యగు గంగను నియమించి జార్చిన నాపెయు స్త్రీరూపంబునఁ బొడమూపినఁ
గాంచి గౌతమమునీంద్రుండు. 177

క. తల్లిరో! ధన్యవుఁ బుణ్యవు, మల్లోకంబులకు శుద్ధిఁ ♦ బొనరించెద వు
త్తుల్లాబ్జలోచనా! నను, జల్లఁగ నిర్మలునిఁజేయు ♦ శంకరురాణీ! 178

వ. అని యంజలిచేసిన నగ్గంగాదేవి.

క. నీకభిషేకముఁగూర్చి, వీఁకఁజనెద శివునితలకు ♦ వేఁగ నవఁగ బల్
వ్యాకులతుండఁగు మునివ, లోకించి శివుఁడనియె ని♦లువుచుని గంగన్. 179

వ. గౌతమానుగ్రహార్థం బిందు లోకోపకారంబుగ నీమస్వాంతరకాలంబు వసింపు
మనుటయు నద్దేవియు నీవును నిఖిలసుపర్వ లిందు వసించుచు రేని నేనట్లుండెద
నన్న శివుం డంగీకరించి గౌతమార్చితపార్థివలింగంబు నధిష్ఠించి త్ర్యంబకే
శ్వరుండను నాహ్వయంబుఁ జెందియుండె నంత దేవత లట దారిసిల్లి తల్లీ!

జీవుండు సింహరాశిన్ జెందిన వత్సరంబంతయు నీసాన్నిధ్యంబందు నివసించె
దము తక్కినయేఁడులు దివంబున నుండెదమని యొప్పించి యరిగిరి. అంత
గంగయు నదీరూపంబుఁ జెంది బ్రహ్మగిరిశిఖరాగ్రవిరాజితోదుంబరవిటపివిటపా
శ్లిష్టనికట*పురటలతాంతరాళనిర్గతయై 180

శా. రేఖామాత్రము దోఁచి యంతనె కడున్ ♦ రెట్టించి దిట్టంబుగా
శాఖామూలములన్ దిగన్విడిచి యం♦చత్తుంగరంగ త్తరం
గాఖేలత్కలహంససారసరథాం♦గాళీస్వనస్యందధా
టీఖాతస్థలియై విచిత్రగతులన్ ♦ తీవ్ర విరాజిల్లుచున్. 181

తే. గౌతమమౌని తత్సుతియు ♦ గంగను మజ్జనమాడిరంత న
గ్గౌతమశిష్యులందఱును ♦ గాటపుభక్తిని స్నాతులైరటన్
గౌతమియంచు ఖ్యాతిఁగొని ♦ గంగ చెలంగియెసంగఁ గాంచి య
గ్గౌతము నేఁచినట్టి ముని♦కాండము గంగనుఁ జేరవచ్చుడున్. 182

చ. కని ధుని ఘోరపాతకులు ♦ కశ్మలులెందుఁ గృతఘ్నమూర్తులీ
మునులిఁకఁ దానమాడుటకు ♦ ముట్టఁగవచ్చిరి వీరితాఁకు నో
ర్వను గనరాకపోదునని ♦ వైళమణంగి యదృశ్యయయ్యె నం
తని కని గౌతముం డలట ♦ తల్లిరొ! పోయితె పాసి నీసుతున్

చ అని వనరంగ నంతనె ద♦యాళువునై మునిపై ననుగ్రహం
బున నటఁ గొంతదూరమటుఁ ♦ బోవిడి క్రమ్మఱఁదోఁచి దివ్యపా
వనవనపూర్ణమై పొదలి ♦ భాసురతన్ ప్రవహించి మించెఁ గ
న్గొనియది గౌతముం డలరి ♦ కోమలనూక్తులఁ బాడెఁ దద్దతిన్. 184

— * గౌతమ శిష్యులు మునులను సెపించుట *—

వ. అంత గౌతమాంతేవాసివర్గముఖులు

---

* టిప్పణి — పురటలతాంతరాళనిర్గతయై = బంగారు తీవెలవంటి తీవెలయొక్క మధ్యప్రదేశము నుంచి బయలుదేరినదియై

ఇందులకు శ్రీధరీయవ్యాఖ్య – నిక్షిప్తపురటలతాంతరాళస్థలవిహంగమమిథున –

ఇందులకు శ్రీధరీయవ్యాఖ్య –

నికటపుటలతాః సన్నికృష్ట స్వర్ణవల్యః– తాసాంయూడాః స్థలవిహంగమాః తయోరాదయఇ

చ. మును లొనరించినట్టి యఘ'మున్ సకలమ్ము నెఱింగి మట్టుమీ
ఱినవడి గౌతమార్యుఁడు మ'ఱిన్మఱి వారణసేయుచుండినన్
గనలుచు నమ్మునిబు)వులఁ ' గన్గొని యిట్లని శాపమిచ్చి రీ
రును భవదీయవంశ్యులు వి'రోధులు కాఁగల రీశభక్తికిన్. 185

వ. మఱియును

కీ. యాచకులును దరిద్రులై ' యామ్యదిశను
బొడమి యవిభూతిఫాలులై ' పొనరుదురు శ
శాత్మ్మలై నరకంబుల ' ననుభవింతు)
సత్య మిది మా వచనము ని'స్సంశయముగ. 186

వ. అని శపించిన వారందఱుఁ దా మొనర్చిన యకార్యంబునకు మనంబుల నిందిం
చుకొనుచు దక్షిణదేశం బరిగిరి. ఇందు గౌతమమహర్షి సదారుండై శివ్యవర్గం
బుతోఁ ద్రియంబకేశ్వరు నారాధించుచు నిత్యానందంబున నుండె నదిమొదలు
త్ర్యంబకేశ్వరుఁడు భక్తకల్పద్రుమంబై యఖలజగజ్జేగీయమానదివ్యజ్యో
ర్లింగంబై యెసంగె నిది త్ర్యంబకలింగచరిత్రం బీక వైద్యనాథేశ్వరచరితంబు
వినుండని సూతుం డిట్లనియె. 187

— * శ్రీ వైద్యనాథలింగము *—

శా. లంకానాయకుఁడైన రావణుఁడు గై ' లాసాచలాధీశ్వరున్
బంకేజాతముఖామరార్చితపదా'బ్జాతున్ శివున్ శంకరున్
బింకంబొప్ప భజింప నెంచి హిమభూ'భృద్వ్యాప్తమండోర్మియం
దోంకారస్మరణంబు సేయుచుఁ దపం ' బుత్సాహియై సల్పుడున్. 188

క. చిరకాలము దానవునకు, హారుఁ డగుపడకున్న శిరసు ' లాఱును మూఁడున్
నటికి హవనం బొనర్చెను, బరమేశ్వరుఁ డప్పుడును గృ'పన్ గనకున్న. 189

శా. అంతన్ దక్కిన మస్తకంబు నసితో ' నంతంబునొందింప ని
శ్చింతన్ బూన శివుండు దారసిలె వ'చ్చెన్ బూర్వభంగిన్ దలల్
సంతోషంబున శంకరుం డడుగు మి'చ్చన్ గూర్తునాఁ దైత్యుఁ డ
త్యంతంబున్ బలమిచ్చి యేఁడుగడవై ' యస్మత్పురిన్ జేరుమా! 190

క. అని కోరిన విని శంకరుఁ, డెనలేనిబలంబు నతని ' కిచ్చి చనవుతో
ననుపమలింగం బొకఁ డిడి, యనెఁ గొనిచని దీని నుంపు ' నాత్మనగరిలో.

గీ. లింగమం దేను వసియింతు ♦ లీలమెఱయఁ
దెలివితోఁ జేర్పు పురి కని ♦ దేవుఁ డరిగె
నంత లింగంబుఁ జేకొని ♦ యసురవిభుఁడు
వచ్చుచుఁ దెపువున దైవ♦వశముఁ జేసి 193

క. మూత్రోత్సర్జనమునకై, యాత్రింబున నొక్క వల్ల♦వాంజలి నిడఁ ద
న్మాత్రీభరమోపక చి తా, క్షేత్రంబున నాతఁ డుంచె ♦ శివలింగంబున్. 194

వ. అంత రావణుఁడు శుద్ధుండై వచ్చి లింగంబు నెత్తికొనఁబోవ నద్ది సప్తాధోలో
కంబులు దాఁటి వాటంబుగఁ బ్రతిష్ఠితంబై కదల్పశక్యంబుగామిఁడుటఁ జూచి
యందె యర్చించి తన శిరశ్చిదర్చ పరిణంబులనెల్ల వైద్యనియట్లు సులభం
బుగ మాన్పి సుఖంబొసంగినఁదున వైద్యేశ్వరజ్యోతిర్లింగంబని పిలిచి యాత్మ
నగరంబున కేగె ననంతరంబు బ్రహ్మవిష్ణ్వాద్యఖలదివ్యజనంబులును
మునిజనంబులును వచ్చి పూజించి యాలింగంబు భవరోగంబులకెల్ల వైద్యంబు
చేసి మాన్ప సమర్థంబుగావున వైద్యనాథలింగంబని కొనియాడి రటుమీఁద
నొక్కనాఁడు నారదముని జీవజనపోషితుండై రావణునిచేరువకేగి యాతిథ్య
సేవలన్ బడసి యతనికిఁగలిగిన శివప్రసాదంబు తెఱుంగును శివలింగప్రతిష్ఠా
స్వరూపంబును విని పెదవివిఱిచి శివుఁడు కైతవంబొనర్చి నీకిచ్చినబలంబు
కరంబుగరిష్ఠంబయేని నీవిపుడుచని కైలాసాద్రిన్ బెల్లగింపుము దాననంతయుఁ
దెల్లంబగు నీరహస్యం బెవరికిం దెలుపకు నే నరియించుఁ డెదనన్న నతండు
నిక్కంబకావగచి వచ్చి కైలాసాద్రిన్ బెకలింపుచుండుడుఁ దత్రత్యులెల్లరు
వితస్తులై యుండ శివుండు తత్కారణంబడుగఁగాఁ బరమేశ్వరి పరిహసించుచు
నిట్లనియె. 195

ఉ. మేలగు శిష్యుఁడెంతయును ♦ మెచ్చుదనర్చెడు రావణాసురుం
డీలికమీఁదనే గినిసి ♦ యీ డ్డఱఁదారసిలెన్ బళీ! బళీ!
చాలఁగ సంతసంబొదవె ♦ సాత్త్వికశిష్యునిఁ గూర్చిగొన్నవా
రీరహిఁ జెందెఁ దత్కుల మి♦కేసునువారము దేవ! యిత్తఱిన్. 196

క అని సాకూతముగ జగ,జ్జనని నుడువ హరుఁడు వాని ♦ శపియించెఁ గృత
ఘ్నుని నిట్లు లోక! యచిరం,బున నీమద మణఁగఁగాక ♦ పొమ్మిఁక వేగన్.

వ. అంత నుడిగి రావణుండు భయంపడి యపచారక్షమాపణం బర్థించి లంకాపురం
బునకేగె నాఁటనుండి త్రిలోకంబులవార లీ లింగంబు నర్చించి భోగమోక్షం

బుల నొందుచుండి రిది వైద్యేశ్వరలింగచరితం బిఁక నాగేశ్వరలింగోత్పత్తిని
వినుండని నూతుం డిట్లనియె. 197

—• దారుకవనము - నాగేశ్వరలింగము •—

ఉ. దారుక నాగరక్కసియుఁ ' దత్పతి దారుకుఁ డుగ్రమూర్తి వి
స్తారబలంబుతో నపర'సాగరతీరవనస్థలిన్ బొఁకఁ
జేరి సమస్తభూప్రజకు ' సిల్లులు గూర్చుచునున్న నార్యుఁడన్
ధీరమునిన్ శివవ్రతుని ' దివ్యులు మానులుచేరి యార్తిమై. 198

చ. వలఁతివి నీవు రక్కసుల'పాల్బడనీక జనంబు నేల నీ
వలన భయంబుఁ బాపితొన'వచ్చితి మిందఱమన్న నాతఁడుఁ
ఖలులగు దానవాధముల ' కల్మష మారసి వైత్యు లీ ధరా
తలమును బాసి వేఱొకడఁ ' దాము చరింతురుగాక వీరఱఁ. 199

గీ. అట్లు చనరాని నశియింతు ' రిమ్ము శాప
మొసఁగఁగఁగ నిశాచరులు గడు ' నులికి దుఃఖ
శాత్ములై మనుగడ యెట్టు ' లందఱు మిఁక
నెచటి కేగఁగవలయునో ' యెఱుఁగఁబడదు. 200

క. అని వనరుచున్న దారుక, యను నారక్కసి యెయ్యారి ' యన శాంకరి దా
మును నాకిడి నొకఁడువరం,బును దదనుగ్రహమునఁ గడ'వుదము కడలిలోన్.

ఆ. కడలికుక్షియందుఁ'గావురంబుండి యీ, పరిజనులును మనము'ప్రక్కలందుఁ
దిరుగు తరణిజనులఁ ' జెఱఁబట్టి వారల, ధనముఁ జూఱఁగొంద ' మనవరతము.

చ. అని నుడువఁగ దారుకుఁడు ' హర్షమునొంది నిశాచరావళిన్
గొని చని దుర్గమాంబుసధి'కుక్షిభువిన్ వసియించి చేవ జీ
వననిధిలోఁ జరించు యడు'పంబులఁబట్టి ధనంబుఁగొట్టి య
మ్మనుజుల నార్తిఁబెట్టుచుఁ గ్ర'మంబుఁదొరంగి రహించుచుండఁగా. 203

క. ఒకయోడను బేహారము,నకు ద్వీపాంతరముఁ బరిజ'నముతోఁ జనఁగా
నొక వైశ్యుని సుప్రియనా,మకు శివపూజకునిఁబట్టి ' మదమొప్పారన్.

ఉ. బందిగనుంచి దాసజన'వర్గముతో ధనమున్ హరింపఁగా
బందిని వైశ్యుఁడుండి శివ'భక్తిని మానవ పార్థివేశ్వరా

జం దగసల్పుచుండ దనుఁజపఁభుఁ డారసి వచ్చి వేగ నీ
చందము మాను మిట్టి వెడఁజాడఁ దలంచినఁ ద్రుంచివేసెదన్. 205

క. అని తెగటార్పన్ దన జన,మునఁబొన్ గనుసన్నసేయ ♦ మూఁగఁగ వారల్
గని వెఱపుఁగొనియు వైశ్యుఁడు,మనమున శంకరుని నమ్మి♦మఱియిటులనియెన్.

క. రక్షింపుము శంకర! నను, రక్షింపుము సకలలోక♦రక్షాదక్షా!
రక్షింపుము శివ! దుష్టుల, చే క్షయమున్ బొందనీక ♦ సేవకునిఁ గృపతో. 207

క. నీవే యేముగడవు శివ!, నీవే యొడయుఁడవు ద్రవిణ♦నిధివియు నీవే
నీవాఁడను నీదానుఁడ, నీవియె యీ ప్రాణములిఁక♦నిలుపు మహేశా! 208

వ. అని యభ్యర్థించిన నాతఁడంబున శివుండు పార్థివలింగంబందుండి జ్యోతిస్వరూపంబున నెగసి ప్రసన్నుండై పాశుపతాస్త్రంబవ్వైశ్యునకొసంగి తత్ప్రహారంబున రక్కసులనెల్లఁ బొలియించిమించిన దారుకాప్రార్థితయై మహేశ్వరుని పట్టంపురాణి విభునిఁదరిసి

—* పార్వతీదేవి దారుకను రక్షింపుమని శివుని వేడుట *—

ఉ. వేఁకటి నొందియున్నది వి♦వేకనిధాన! నిశాటి దీనిపైఁ
బోకడసేయు మాగ్రహముఁ ♦ బూను మనుగ్రహభావమున్ జిరం
బీకి శిశుత్వమందు ననుఁ ♦ బెంచ్చుగఁగొల్చి వరంబులొందె నా
శీకలనన్ దదాత్మజులుఁ ♦ సింధుతటిన్ వసియింతు్రగావుతన్. 210

వ. అని యిట్లర్థించిన నఖలేశ్వరుం డిట్లనియె.

ఉ. రాణిరొ! నీమనంబరసి ♦ రక్కసినొక్కఁ తెఁగాతు నిష్ఠు పూఁ
బోణి! తదీయనందనులు ♦ పొల్పుగ నిందువసింతు్ర నే నని
ద్రాణతలింగరూపమునఁ ♦ దవ్వక యిందు నెయుందు మానవ
త్రాణముగోరి నీవటులె ♦ రాణదలిర్పఁగనుండు మిచ్చటన్. 211

వ. అనినొడివి భక్తానుగ్రహార్థం బమ్మహేశ్వరుండు నాగేశ్వరుండను నామధేయంబుతో నందుఁజేరి వసించియుండె. మహేశ్వరియును నాగేశ్వరి యను పేరుతో నచ్చోటనే వెలసియుండె నదిమొద లా నాగేశ్వరజ్యోతిర్లింగం బఖలసిద్ధికరంబై యొప్పె నిది నాగేశ్వరలింగచరితం బిఁక రామేశ్వరలింగస్వరూపంబును వినుండని సూతుం డిట్లనియెఁ. 212

— * శ్రీరామేశ్వరలింగము *—

ఉ. నీరజలోచనుండు రజనీచరులన్ వధియింపఁగోరి యీ
ధారుణి సూర్యవంశమునఁ దా జననంబునుఁజెంది జానకీ
వారిజపత్రినేత్రిను వివాహముచెంది పితృప్రియార్థమై
ఘోరతరాటవిన్ దటిసి కోమలిఁ గోల్పడెఁ బ్రక్కకంపచే. 213

ఉ. అంత దురంతచింత హరిదశ్వకులాగ్రణి వానరేంద్రితోఁ
బొంతముచేసి మారుతిసమున్నతవిక్రమదీప్తి మైథిలీ
కాంతవిధం బెఱింగి ప్లవగప్రభుసంకలితోరువాహినీ
క్రాంతతటాంతరుండగుచుఁ గాండనిధిన్ వడిఁజేరి ధీరుఁడై. 214

వ. మంతనంబందు

ఉ. రావణుఁడన్న నల్వుఁడె? యరాతిగణంబుల నుక్కడంచి నా
నావిధసంపదల్ పొదల నాయకుఁడై తగుమేటి యమ్మహా
దేవునిభక్తిఁజేసి కడుఁదేజముఁజెందిన ధీరవర్యుఁడీ
జీవనరాశి నల్పసరసిన్వలె మాఱెడుప్రోడ యారయన్. 215

క. మనమందర మిప్పుడీ యుద, ధిని దాఁటుటయెట్లు పిదప దిశిజాధిపతిన్
బెనఁకువఁ గూల్చుట యెట్లది, యొనఁగూడునె శివునికరుణనొందకయున్నన్.

గీ. వినుము సామిత్రి! యీసింధువేలయందు
శంభులింగార్చనంబు నిష్ఠమెయిసల్పి
తత్ప్రసాదంబుఁ బడసి యుదారశక్తి
నొడిసి దాఁటుద మంబుధిఁ గడప రిపుని, 217

క. అని స్థిరహృదయుండై చ, య్యనఁ గార్థివలింగమొండు హావనికమై స
ల్పి నితాంతభక్తిఁగొలువుఁడుఁ, బినాకధరుఁ డంతఁబొల్చి పేర్ముడిఁబలికెన్.

— * శివుఁడు రామునకుఁ బ్రత్యక్షమై వరంబు లిచ్చుట *—

శా. రామా! దాశరథీ! ముదంబొదవె నీరాజ్యమాణార్చనన్
ప్రేమన్ గోర్కులఁదెల్ప మిచ్చెదనన్ వృషీవరోత్తంసుఁ డో
హేమగ్రావశరాస! రావణుని త్రుళ్ళింకించి సీతార్య ను
ద్దామంబై యలరారుశక్తి నిడుమా దాక్షిణ్య మేపొందఁగాన్. 219

క. మతీయును సేవలతో మే, మతీముతీ ముస్నీరుదాఁట ♦ ననువగుజతనం
బెతీఁగింపు మీస్థలంబున, నెతీమీఁఱఁగ నీవు సతము ♦ నిలువు మహేశా! 220

వ. అని యిట్లు వరంబడిగిన శివుండు రామునకు * రావణనిర్వాపణప్రవీణంబగు సామర్థ్యం బొసంగి సేతుబంధనోపాయంబెఱింగించి రామచంద్రార్చితపార్థివలింగంబందు జ్యోతీరూపంబునఁ బ్రవేశించి రామేశ్వరలింగం బని పేరొంది రామున కిట్లనియె. 221

ఉ. ఎంతటిదాఁక నీకువల♦యేశ్వరుఁ డీరవి యీయుదుప్రజం
బెంతటిదాఁక నీదుగ్రిమము ♦ లీనదు లీభువిఁ బెల్వుమీఱునో
యంతటిదాఁక నే నిచట ♦ హర్వాసఁగన్ భవదీయలింగమం
దెంతయుఁ బ్రేమతోడ వసి♦యింతు యశంబొనరింతు నీకిలన్. 222

వ. అని పెలవిచ్చినంత సకలదివ్యజనంబులు మునిజనంబులు వచ్చి యా రామేశ్వరలింగంబున కర్చనంబు లొనర్చి యానందించి చని రదిమొదలాలింగంబు సుప్రసిద్ధంబై త్రిలోకార్చితంబై వెలసె నంత రామచంద్రుండు

గీ. సేతుబంధన మొనరించి♦సింధుదాఁటి, సపరివారము పౌలస్త్యుఁ♦జిదిపి తత్పు
రికి విభీషణుఁ బ్రీతి నే♦లికనుజేసి, సతినిఁగొని పుష్పకంబెక్కి♦సంతసమున

క. పారావారము దాఁటిన, దారుండగు రాఘవుండు ♦ దా నటుఁబూర్వం
బారాధించిన లింగముఁ, జేరి మహాభక్తిఁగొలిచె ♦ సీతయుఁ దానున్. 225

వ, మతీయు నంత సీతాప్రార్థనఁ జేసి రామచంద్రుండు వేఱొకలింగంబుఁ బ్రతిష్ఠింపనెంచి యాంజనేయునితోఁ గాశినుండి యొక్కలింగంబుఁ దెప్పించి రామనాథలింగంబు సమీపంబునఁ బ్రతిష్ఠించె నాలింగమును గాశీవిశ్వేశ్వరలింగం బనియును హనుమల్లింగంబనియుఁ జెప్పుదురు. 226

---

* శివపురాణే కోటిరుద్రసంహితాయాం తృతీయాధ్యాయే—

శ్లో॥ కృతవాన్ రాఘవః పూజాం । శివధర్మపరాయణః । స్తుతించ వివిధాంకృత్వా । ప్రణిపత్య శివం ముదా । జయంచ ప్రార్థయామాస । రావణాద్దేవదేవ్మనః ॥
తతః ప్రసన్నహృదయో । రామభక్త్యా మహేశ్వరః । జయోస్తుతే మహారాజ । ప్రీత్యాద పునరబ్రవీత్ । ..... పునశ్చ ప్రార్థయామాస । సాంజలి ర్మతిమస్తకః ॥ రామః—త్వయా స్థేయు మిహాస్వామిన్ । లోకానాం పావనాయచ । పరేపా ముపకారార్థం । యదితుష్టోసి శంకర ॥ సూతః— ఇత్యుక్తస్తు శివస్తత్ర్తం । లింగరూపో భవత్తదా । రామేశ్వరశ్చ నామ్నా వై । ప్రసిద్ధో జగతీతలే । రామస్తుత్వ్రిపాదేన । సింధుమూల్యాచాంజసా । రాక్షసాదీన్ నిహత్యాశు । రాక్షసాన్ ప్రాపతాం ప్రియాం ॥

క. ఈ రామేశ్వరలింగము, జేరి నరుం డెవ్వఁడేని ♦ శ్రీగంగాంభో
ధారల నభిషేకించిన, జేరును కైలాసశైల ♦ శిఖరపదంబున్. 227

వ. ఇయ్యది రామేశ్వరలింగచరిత్రం బిఁక ఘుశ్మేశ్వరలింగచరిత్రంబుఁ జెప్పెద
నాకర్ణింపుఁడు 228

— * దేవగిరి శివాలయము - ఘుశ్మేశ్వరలింగము *—

క. దేవగిరి నికటమున భూ, దేవుఁడు బ్రహ్మవిదుఁ డభవ♦దీక్షితుఁ డవనిం
భావనుఁడు భరద్వాజకు, లాఁ రూఢుఁడు సుధర్మ♦నఁడనొకఁడలరున్ 229

క. అతనికి సుదేహాయనునొక, చతురమతి కలత్రమలరు ♦ సమ్యగ్గుణశో
భిత గృహకార్యవిశారద, పతిహిత సుచరిత్ర ధర్మ♦పారీణ గడున్. 230

ఉ. వారలు జీవతాతిథిస♦పర్యలఁ బేర్మి నొనర్చుచుండి ర
వ్వారికి సంతుగాక ఏలు♦వత్సరముల్ చనినంత జింతతో
నూడి సుధర్మదేవి మది♦నుందుచు వై భవ మెంతయుండినన్
నాకొకు దూరుచున్ విధివి ♦ సంతసమొందకయుండె నిచ్చలున్. 231

ఉ. ధీరుఁడుగానఁ దత్పతి మ♦దిన్ గన కెట్టి విచారమున్ మహో
దారతతో నిటుల్ నుడువు ♦ తన్విరొ! వందురనేల? యిట్టు లె
వ్వారికి నెవ్వరొదు లిల ♦ బంధుగులెవ్వరు? తల్లిదండ్రి లె
వ్వారలు? పుత్రులెవ్వ? రిఁక ♦ స్వార్థపరంబు జగంబు సర్వమున్. 232

క. కావున వగవక సతతం, బీవు శివునిఁ గొలుచుచుండు ♦ మింపుగ నన భూ
దేవియు మానక శ్రీస్వా, భావికగతి సుఖముఁదప్పి ♦ వనరుచునుండెన్ 233

గీ. అట్టితతిఁ బొరుగిఁటికి ♦ నరిగి యెడయెు
పనికిఁ దత్పతితో మాట♦పట్టుదలకు
జగడమాడఁగ నాబిడ ♦ దెగడి యిటుల
నుడివెను సుదేహమన సెంతో ♦ నొచ్చి పొగల 234

క. ఓప్పరము లున్నవనుచున్, గొప్పగు నగ లున్నవనుచుఁ ♦ గొప్పననుచు నీ
వెప్పుడుఁ ద్రుళ్ళకు బఁగరు, తప్పులుగల రోసి! నాకుఁ ♦ గొడుకులుఁ గూఁతుల్,

అ. దుడ్డు గలుగనేమె? ♦ గొడ్డుదానవు నీవు, తినఁట కెప్పఁడేని ♦ దిక్కు లేరు
బిడ్డలున్నదాన♦ బేర్మి నా కెనయాదె, తల్లకిందు లగుచుఁ ♦ దపసుఁగొనిన.

క. అనినఁ బివుక్కురుమను మదిఁ, గనలుచు నిజగృహముఁజేరి ♦ కాంతుని కంతన్
బెనువగ వినిచిన నాతఁడు, వినయు వినయియట్లు లుండె ♦ విత్తముఁ డౌటన్.

ఆ. అసుదేహ యంత ♦ కంతకు సంతాన, కాంక్ష యగ్గలింపఁ ♦ గాంతుఁ గదిసి
కలదె లేదె నాకు♦గర్భవైభవమంచుఁ, గ్రుచ్చిగ్రుచ్చియడుగఁ♦గొంకకతఁడు,

ఆ. రెండువిరుల శివుని ♦ దండ నుంచి యొకండు
గొనుము పణఁతి! యనినఁ ♦ గోపలాంగి
యిష్టసుమముఁ బాసి ♦ యావలి పుష్పంబుఁ
గొనినఁ బెదవి విఱిచెఁ ♦ గోవిదుండు. 239

ఉ. ఆరసి యద్ది యంతఁ బతి ♦ కర్మిలి వేఱొకఁ బెండ్లిసేయఁగాఁ
గోరి మహాత్మ! నాకిఁకను ♦ గూనలు గల్గరు తెల్లమయ్యె మేల్
మీఱఁగ వేఱుబాలికను ♦ మీరు వివాహము చెందుఁ డాపెకున్
మీఱిక పుట్టు నందనుఁడు ♦ మేలగు నందఱికున్ ప్రియంబగున్. 240

క. అన విని యిపు డిట్టులె నీ. వనిదవు వేఱోర్తిఁ బెండ్లి♦యాడిన సవతిన్
గని పోరుసేతు వెంతయు, ననుమానము లేదు పెండ్లి♦యాడను మరలన్. 241

వ. అనుటయు

క. నా చెలియలు పదిరెండే.ండ్లేచిన యీ డొప్పుబాల ♦ నిప్పింతు దయుఁ
జూచి వివాహంబాడుము, నా చెలియలి నేచుదాన ♦ నా? యెట్టులైనన్. 242

ఉ. అని దివారాత్రము లెఱతయు ♦ నధిపుతోడ
నొడిని మదిఁ గరఁగించి సె♦ల్వొడిసి తనదు
చెలియలిం దెచ్చి పెఁడిలి ♦ చేసి దాసి
యట్లు సేవించుచుండె న♦య్యనుజ నెవుడు 243

క. ధర్మపదుఁడైనయట్టి సు,ధుమ్నుఁడును సుదేహతోడఁ ♦ దా నిటులనియొన్
నిర్మలమతి! నీచెలియలి, నర్మిలి నివేలుచుండ ♦ నగుఁ బసిదానిన్. 244

ఆ. అనుచు ఘుశ్మ్మ యనిఁ ♦ నాహ్వాయం బొప్పెడు, చిన్నయూలు నప్ప♦చేతఁబెట్టి
సత్యవైభవమున♦ నెగడుచుండె సతిండు, ఘుశ్మ్మ యక్క♦సెలవు♦గొనిముదమున.

క. దినదినము నూటయొక్కఁ, డనుపుగ మృల్లింగములను ♦ నమరించి శివా
ర్చన విధిమై సలిపి ముగిం,చినమీఁదను వానినెల్లఁ ♦ జెఱువునఁ జేర్చున్.

—* ఘుశ్మకుఁ బుత్రుఁడు జన్మించుట *—

క. కొన్నేళ్లు జరుగ లింగము, లన్నియు నొక లక్ష యయ్యె నంత శివకృపన్
జెన్నలరు ఘుశ్మ కింతయుఁ, బిన్నారిసుతుండు పొడమెఁ బ్రీతంబలరన్. 247

క. అందముగాఁ బొడమిన తన, నందను నానందభరమునఁ గని సుధర్ముం
డెందు ననాసక్తుండై, నం దద్దయు ముదముఁగొనె జనంబు లలరఁగాన్. 248

క. బంధుగులున్ లాతులు సిఁక, నందఱు ఘుశ్మున్ గరంబు హరుసంబున మె
ప్పొందఁగఁ గొనియాడిరి వ్యథఁ, జెందె నొక ర్తుక సుదేహ చెనఁటితనమునన్.

వ. అంతఁ గొన్నాళ్ళకు

గీ. రూపలేఖాకలాశీలరుచిరుఁడగుచు, బాలుఁడేపొంద నొకబాడబ్రముఖుఁడు
కడిందిధనికుఁడు దనకూతుఁగారవించి, యిచ్చి పెండిలిచేసె సొంపెచ్చుమీఱ

క. వియ్యపుహారలు వారల, వియ్యంబులు ఘుశ్మ నెంతో వేడుకఁజూడన్
గొయ్యతనంబున నోర్వక, గయ్యాళిసుదేహ మెండుగా దపియించెన్. 251

ఆ. జ్యేష్ఠజ్యేష్ఠయగుచుఁ జెడుమదినొందఁగా, ఘుశ్మయెఱిఁగి వేగఁ గొడుకు గోడ
లును ద్వదీయులమ్మ! మనసుం దెలుంగుము, నాదుమారుకాసు నమ్మిమీఁకను.

క. తల్లిబలెఁ గొడుకు పెనిమిటి, తల్లిబలెన్ గోడ లెదలఁ దలఁచిరి ప్రియమా
నల్లాలిగఁ దలఁచును విభుఁ, డుల్లమున సుదేహనట్టు లొప్పుఁడు ఘుశ్మకా.

క. ఈరీతి వారలుండిన, మీఱిసుదేహ వధూటి మేలొర్వక వి
స్తారపు భావము లోఁగొని, నేరంబుల వెదకికొనుచు నిందితమతియై. 254

గీ. ఘుశ్మకిన్నీరు చేత నా ఘుంగలట్టి, హృదయతాపనలము శమియించుఁగాక!
వేఱువిధమైనఁగాదట్లు నేరమనక, దానినూను వధింతు నంతయును గుదురు.

—* సుదేహ ఘుశ్మకొమ్మఁడఁ జంపుట *—

గీ. పైనిఁ గానున్నదగునని పాపభయము, మాలి చీఁకటిరాతిరి ముందిరమున
బడఁతితోఁ జెజ్జఁగూరుకుఁ గొడుకు నొడిసి, పొడిచిచంపెనుగ త్తితోఁ గడిందివగను

క. కసిదీరినదని కుసినడి, వెసఁగొమరుని తుండెములుఁ వెదకికొని సమీ
పసరస్సున నేసి యడిం, బనరంభైఁజేరె మరల సుందిరభూమిన్. 257

ఉ. తెలనాఁటి రుధిరాక్తమైన పడగం దేరూఁచి యాత్మేశ్వరున్
గలయంగాంచక కోడలార్తయయి యాక్రందధ్వనుల్ సేయఁగాఁ

గలుషస్వాంత సుదేహ నేరి యెఱుఁగం ♦ గాలేనియట్టుల్ వ్యథా
కులఁబోలెన్ విలపించె నెల్లడర బ ♦ ద్దుర్ధూడి హా హా యనన్. 258

గీ. అపుడు ఘుశ్మయుఁ దాఁ బార్థి ♦ వార్చనంబు
సలుపుచుండెను నాథుండు ♦ సరస నుండె
గోడుగోడున నేడ్చుచుఁ ♦ గోడ లవ్వి
ధంబుఁ దెలిపిన ధీరయై ♦ తలఁచె నిట్లు. 259

క. ఎవనివలనఁ గొడుకేర్పడె, నవికలకృపుఁ డతఁడె సాఁకు ♦ నర్భకు భక్తో
త్సవకరుఁడని పేరొందిన, శివుఁడు మహాకాళమూర్తి ♦ సిద్ధం బిందున్. 260

ఆ. కాకయట్లు శివుఁడు ♦ గాపాడకున్నచో
నెవ్వ రేమి యడ్డ ♦ మీ జగమున
మాలకరి విరులను ♦ మహిఁగూర్చు నెడ సేయు
నల్లె హరుఁడు జగము ♦ నవఘలించు. 261

క. కావున వగ పేలని శివ, దేవునియెడ నమ్మకమున ♦ దీవ్యల్లింగా
ర్చావిధ్వంతంబున సర, సీవనమునఁ గలిపి మరలె ♦ శివలింగములన్. 262

వ. అంత

—* ఘుశ్మకొమరుఁడు జీవితుండై వచ్చుట *—

ఉ. వచ్చితి వచ్చితిన్ జనని! ♦ వెళ్ళెమె యేను భవచ్చివార్చనా
సచ్చరితోన్నతిన్ శివు ♦ ప్రసాదసమున్నతి మాఱుఁదల్లి చే
జచ్చియుఁ బుట్టితిన్ మరలఁ ♦ జక్కఁగ నన్ గొనిపొమ్ము శీముషుక్
జెచ్చెరనంచుఁ బుత్రకుఁడు ♦ చేరఁగవచ్చినఁ జూచి తాల్మిమై. 263

క. ఎక్కుడు మోదము లేకయె, యక్కపయిన్ గినుకఁగొనక ♦ యూకె గొమరుపైఁ
జక్కఁగఁ జేయిడెఁ గడుమె, చ్చెక్కఁగ ముక్కంటిసామి ♦ యే తెంచివడిన్.

ఉ. మెచ్చితి నీదుపూజనము ♦ మేలగు నీదగు తాల్మికెంతయున్
హెచ్చుగ నిచ్చెదఁ వరము ♦ నీవిఁకఁగోరుము నీసపత్నిఁ నే
జెచ్చెర ముక్కముక్కలుగఁ ♦ జెండెదనిష్ట త్రిశూలధారనాన్
గ్రచ్చఱ ఘుశ్మ దానడిగెఁ ♦ గావుము నాస్వసనంచు నాదృతిన్ 265

వ. అంత శివుండు

క. ఏమిటి కోమఁగఁజాఁచెద, వీమెను నీవట్టిఁబట్టి ♦ హింసించెను పో
రామిన్ దలఁపఁగఁ జనునే?, పామునకున్ బాలుఁబోయ ♦ భావ్యంబగునే? 266

వ. అనిన ఘుశ్మ యిట్లనియె

క. కీడొనరించినవారికిఁ, గూడ ప్రభూ! మేలుసేయఁగూడుఁగాదే
ఊడదె నీ దరిసెనమునఁ, గూడనితలఁపది సుదేహఁకున్ సుచరిత్రా! 267

గీ. అనిన శివుఁడల్లె వేఁతోళ్ళఁడడుగువరమ, నాఁగ నయ్యెలనాగ వేఁవేగ లోక
రక్షణంబును గోరి యాఁరాజమౌళి, నందె వసియింపుమ నెఁదనఁయూహ్యమున

వ. అనిన శివుండు

క. నీవర్థించినయట్టులె, యీ విమలజలాశయమున ♦ నెంతయు నీపే
రావహిలన్ ఘుశ్మేశుఁడ, నా వెలసెద నాలయం బఁనఁబరు సరసియగా. 269

క. ఇఁక నిట ననుఁగొల్చినవా,రికి నిష్టార్థముల నిడి పోఁరిన్ బోఁచెద మీ
యఖలంకాన్వయ మిది నూ,టికిఁ బాఁక సువ్రతుఁ లొప్పి ♦ వీవిగొను నిలన్.

ఆ. అనుచు లింగరూపుఁడై యుండె శంకరుం, డనఘుఁడగు సుధర్ముఁడాసుదేహ
వచ్చి ఘుశ్మతోడ ♦ వరదు మహేశ్వరుఁ, గొలిచి రంద ఱింపుఁగూరుమదుల.

క. శరదాగమమున నీటన్, బొరసిన కాలుష్య మవియు ♦ పోల్కి సుదేహుం
తరదురితాశయ మెల్లన్, హరదర్శనమునను విరిసె ♦ హరువొప్పొందన్.

వ సుదేహయు జీవితుండైన పుత్రుంగాంచి మురిసి తన చేసిన దోషాంబునకు లజ్జించుచుండ విభుఁడను ఘుశ్మయుఁ బూపహారంబులకు ప్రాయశ్చిత్తంబులొనరింపఁజేసి రంత నంద ఱన్యోన్యప్రేమలఁ బొదలియుండి రదిమొద లా లింగంబు ఘుశ్మేశ్వరలింగంబనియు సరోవరంబు శివాలయంబనియుఁ బేరొందె నిది ఘుశ్మేశ్వరలింగచరిత్రం బిట్లు ద్వాదశజ్యోతిర్లింగచరిత్రంబులఁ జెప్పితి నిఁకేమి వినఁగోరుదురనిన సూతునకు శౌనకాదిమును లిట్లనిరి. 273

— * లింగస్వరూపపరిచ్ఛేదము *—

క. లింగస్వరూప మెట్టిదో?, లింగపదార్థంబెదో? దెలియఁజెప్పుము మా
కుం గరుణమెఱయఁగా దీ, నిం గూరిచి చెప్పుచుండ్రఁ నేక విధములన్. 274

క. అని ప్రశ్నంబుడు సూతుం, డనియెను మునులార! మీర ♦ లడిగిన విషయం
బును దెలిపెడువాఁడ జగ, జ్జనముల శ్రేయంబుఁగొఱకు ♦ సాకల్యముగాన్.

క. అరయఁగ సౌమ్యతతములన్, బొరయుశక్తిల్లు నద్ది ఘోరస్పదమై
ధరఁ బూర్ణమై యఖండ, స్ఫురణంబై యులరు లింగమూర్తి ముసీంద్రా! 276

క. అనితరసాధారణమై, యనుపనుఘనశక్తియుక్తమై యచలంబై
మునులొని సకలజగత్సా, ధనమై లింగంబు వెలయుఁ దాపసవర్యా! 297

క. ఏకంబై చిన్మయమై, వాకులకున్ మదికిఁ దవుల వర్తించునదై
శ్రీకరమై శిలసేవిత, మై కమ్రపుజ్యోతిరూపమై బ్రహ్మంబై. 298

క. అమలంబై వేదపదా, నమునై సర్వార్థిభేదనమునిశివమై
కమలాతీకమలజన్మా, ద్యమరాతీతస్వరూపమై యమరు మునుల్! 299

వ. ఈ లింగస్వరూపవిభవంబుఁగూర్చి నేనకా దెవ్వార లెంతకాలంబైనను సమగ్రంబుగా నుడువలే రేను గుఱుతుకై రవిదీపన్యాయంబుగ నించుక వక్కాణించితి నీక లింగశబ్ద నిర్వచనంబు వినుఁడు. 280

క. విదివగు సీసకలచరా, చరభువనము లెందుఁడిందు సర్వంబల్లే
మరలనెటఁ బొడము జగముల, కిరవెయ్యది లింగమది ముసీంద్రవరంబుల్!

వ. ఇట్లు బ్రహ్మోపాసనయంబలి శివలింగంబుఁగూరిచి కొంద ఱొక్క మైత్రేయాసున్ జెప్పుము రద్దాని నుడివెద నాలకింపుఁడు. 282

— * దారుకావనమునిచరిత్రము *—

ఉ దారువనంబునాఁగ నసు ధాతలమందుఁ గరంబు శీల నొ
ప్పారుచుమీఱు నచ్ఛల మహామహు లిద్ధతబోధనాగ్రిమల్
ధీరులు మాను లుండురు సతీసుతశిష్యగణంబు గొల్వ నా
చ్వారలఁజూచి తొడిమిషవర్యు లడల్గొని యందు రెంతయున్. 283

మ శివభక్తింగొని నిత్య మమ్మునివరుల్ సేవించుచుం దీసు శి
మ్యవరుల్ పుత్రులుగొల్వ నింధనకుశాద్యర్థంబుగా నొక్కనాఁ
డు విదూరాటవికేగి రయ్యెడ శివుండున్ వారలన్ మెచ్చి హె
చ్చుచరంబుల్ దయనీయ నెంచి మదులన్ శోధింపఁగా నింపుమై. 284

— * మునుల పరీక్షకై శివుఁడు దారుకావనంబునకు వచ్చుట *—

మ. కడునందంబగు లేతయావనపుటా కారంబునున్ జెంది యె
క్కుడుపేడ్కొప్ప దిగంబరుండయి ముసీంద్రోక్తస్తసీసన్నిధిన్

వెడఁగొప్పొందఁగ నిడుకొత్తుకొన చూ । పిక్కించి యబ్బార ఆ
వ్వాడవిల్తుఁ గిరుంచినట్టిఁడని బల్విభ్రాంతలై చింతతో. 268

చ. మది గెలువంగ నోడి యల । మారహరున్ వడిఁజేరి విభ్రమా
స్పదమగు తత్తనూజ్వలర । సవ్రిసరంబును గన్నుదోయిఁ బే
ర్మ్రుద మొదవంగఁ గోలుచు గ । ముల్లమ్ములై హరు సన్ని వేశమున్
వదలఁగలేక పైపొనెను । బాళి మరల్చఁగలేక వీఁకతోఁ. 286

— * మునిభార్యలు శివునిఁజూచి మోహించి వెంటఁబడుట *—

క. చక్కఁదివిల్తుఁకోలల, కక్కోమలు లార్తిఁగొని భ । యంబు విడిచి మేల్
నిక్కెడు తనుఁగవఁగుర్చుచు, నక్కుల బిగ్గరఁగ నొడిసి । రమ్మారహరున్.

సీ. చిగురుఁబో డియొకర్తె । చికురబంధముజాఱఁ, గొగిలింపుచుఁ బ్రభూ! । కావుమనియె
చెలువయొకర్తుక । శిపుచేయితన ఘన, స్తనమండలిఁ జేర్చి । సాఁపుమనియె
విరిదండకె వడి । యరమంచు వ్రాలియే, లుము దేవ! యని యొక్క । రనుణియనియె
పొగరుగుబ్బలను వీఁ । ఫలనఁ గ్రుచ్చిననుఁ బ్రోవు, మని వేడెనొక వీక । చాబ్జగంధి

తే. కదిసిపైకొని ముద్దాడఁ । గలికియొకతె. పదమలొత్తుచునిలిచెను । భామయొకతె
రమ్మారమ్మని చెయిలాగె । రామయొకతె, నేనునీదాననిచేరెఁ । జానయొకతె.288

సీ. దిక్కు నీవేసాని । మొక్కుదానను ననుఁ, బాసిపోవకుమంచుఁ । బలెక్కొనొకతె
సారంబులేని యీ । సంసారి మే నొల్ల. నీవె యేడ్డడవంచు । నిలిచెనొకతె
యిల్లొల్ల విభునొల్ల । నీధనంబొల్ల వి, న్నాసించి వచ్చితి । ననియె నొకతె
ఈవె నాప్రాణంబు । వీవెభవనంబు నీకె, విడువలే నంచని । వేఁడె నొకతె

తే. ఆర్యనేలినఁ బుణ్యాత్ము । ననియె నొకతె
కనకసర్వజ్ఞుఁడవు తా । వనియె నొకతె
నన్వడినఁ బాయుదానఁ బ్రా । ణమని నొకతె
అరసి యెటులేవు రక్షింపు । మనియె నొకతె. 289

వ. మతీయును గొందలు గరుపతనంపుప్రోడ లక్కందర్పకేతన్ గాంచి పరవశులై

తే. చనులఁ గదంపఁ జేసె భా । మిని యొకర్తు
చెక్కులను నిమిరె నొయ్యారి । చెలువ యొకర్తు
పయ్యెదఁ జార్చి సరిచేసె । భామ యొకర్తు
దీనదృష్టుల హృదయంబుఁ । దెలిపె నొకర్తి. 138

వ. ఇఁకను వెళ్ళకుండు మని చక్కని పడంతులు బిడ్డపాపల నింటఁబడవైచి వారున్
చారసించి మూఁగిరి. 292

ఉ. ఇందఱు చుట్టుముట్టి సురభీవేచ్చఁ గడున్ గడుఁ దీవరింపుచున్
గందరగోళమున్ సలుపఁగా హరుఁ డెంతయు నిర్వికారుఁడై
యందఱిఁగాంచి యిట్లనియె ' నక్కట! మీ మగలుండ లాఁతిలో
గందువఁ గూడఁగాఁ దగునె? ' కళ్ళల మియ్యది చేరుఁ డిండ్లకున్. 293

చ. అన విని వారలెంతయును ' హా! యిటు ద్రోయఁగఁ జెల్లునే మమున్
ఘనుఁడవు కామతంత్రములఁ ' గాంచిన పోడవు గోరి వచ్చి చే
రిన నినబోంట్ల కామితము ' రిత్తయొనర్చి లోలంగ నొప్పనే?
నిను నిఁక బాసిపోవుటకు ' నేర్తుమె? దోసము గీసమున్నచో. 294

క. అని యిట్టుఁ దెంపునఁ దనపై, ననురాగభరంబు నిలిపి'నట్టి యువతులన్
గని కనికరించి వారల, కనఘుం డవ్వారిమదుల ' కానందమిడెన్. 295

గీ. అంత నక్కాంతలెల్ల ని'శ్శాంతహర్ష, పారవశ్యంబునన్ మీఱి ' పడయరాని
సిరికిఁ జెలరేగి యూరాజ'శేఖరునకుఁ, జెలిమి నుపచారముల నిట్లు'చేసి రంత.

క. గొడుగున్‌బట్టె నొకర్తుక, తడఁబడుచున్ బావలొందెఁ ' దన్వియొకతె బ
ల్వడి వింజామరలొందిరి, బెడఁగొప్పఁగ జతలు జతలు ' బింబోష్ఠు లొగిన్.

క. అద్దముఁబట్టె నొకతె యొక, నిద్దపుజవరాలు భక్ష్య'నిచయశబళముల్
దద్దయు నొసంగుచుండెను, గద్దెను మోచిలొనితెచ్చెఁ'గలికియొకతెయున్.

వ. ఇట్లు మునివనితారత్నంబులెల్లఁ బరిపరివిధంబులఁ బరమేశ్వరుసేవించుచు
మహానందంబున సర్వంబును మఱచి చొక్కియున్న సమయంబున మునివరులు
పుత్రిచ్ఛాత్రిసమన్వితులై బహువిధసమిత్కుశఫలాశప్రసూనఫలమూలంబులఁ
గొని స్వాశ్రమంబులఁ జేరవచ్చి యందు భిక్షుకునిన్ గళత్రింబుల శీలభంగ
దుర్వృత్తంబును గాంచి విస్మితులై వీఱిడులై విన్నఁబోయి వగచి మహా
గ్రహపరవశతన్ భిక్షునిన్ జేరి యిట్లు ధర్షించిరి. 299

—* ముసులు శివునిఁ గోపించి కొట్టఁబూనట *—

ఉ. ఎవ్వఁడవీవు గల్మషుఁడ! ' యేటికిఁ జేరితి వీవనం బిటుల్
గొవ్విదురాత్మకృత్యమున ' ఘన వెనుదీయక మావధూటులన్

బువ్వలుకానిసేఁతలకుఁ ♦ బూనిచి కీలము గంగఁగల్పితీ
వివ్వని నిన్నుఁబూఁజెద మఁ♦కెవ్వరిఁదెచ్చిన వచ్చినన్ సురల్ 300

క, అసదూతీన జడియక య, మ్మునివరులన్ జూచి నగుచు♦ముగ్ధేందుకలా
కనదవతంసుం డూరక, యె నిలిచినన్ వాసి మిగుల♦హెచ్చగుకినుకన్. 801

శా. పాపాణంబులఁ గట్టులన్ బడితెఱన్ ♦ బల్వుర్గుమ్ బ్గూడి వి
ద్వేపావేశము తోడ బాఁద శివుం డెం♦తే వాసిఁ దప్పిప్రభున్
గోపంబునిఁ గొని భిక్షులింగమును వా♦ర్గూలన్ శపింపన్ శివుం
డీప త్తల్లక లింగమున బెఱికి వా♦రీక్షింప వైచెన్ ధరన్. 802

-- * శివలింగము ముఁతలను బాధించుట * --

ఆ. మునులు నూచిచుండ ♦ భోగిభూషణుఁ డద్భుశ్యతనుజెండె నంతె♦జటుల లింగ
మేచి భయదమగుచు ♦ హాస్యమగు జ్వాలల, నింగిమట్టి మునుల ♦ నిగిడి చుట్టె. 803

ఉ. వా రు భయంబునొందిరి ♦ తిరిది♦వంబు మొదల్లలచోట్లకేగ న
వ్వారలవెంటనే యదియుఁ ♦ బాయకయేగి దహింపఁజొచ్చినన్
భూరివిపాదతప్తులయి ♦ పొక్కుచుఁ బద్మజు జేరఁబోయి య
గ్గోరము నెల్లఁ దెల్ప విని ♦ గొబ్బున నాతఁడెతింగి సర్వముఁ. 804

చ. వరదుఁడ భక్తలోలుఁడు ♦ భర్గుఁడు మిమ్మ్ల నుగ్రహించుకో
సరిము భవద్బహాంబులకుఁ ♦ జక్కఁగవచ్చిన మీరు కిందుమీఁ
దరయక తూలనాడి పర♦మాత్మున కెగ్గొనరించి యిట్టి దు
ర్భరమగు చెట్టనొందితిరి ♦ రక్షకు లెవ్వరిఁకఁ మలీమసుల్! 805

తే. మిట్టమధ్యాహ్నమం దెట్టి ♦ చెట్టగాని
యిరవుఁజేరఁగ నాతిథ్య ♦ మీయవలయు
నందు సర్వేశ్వరుఁడె యటు ♦ లరుగుదేర
మొరటులై గీడుచేసితి ♦ రేఱుకఁదప్పి. 306

క. సిరిరా మోకాలొడ్డిన, తెఱఁగున మీరెంతయేనిఁ ♦ జేకువసెడి వే
గిరపడి యభ్యుదయంబును, గరము చెఱుచుకొనిన వారు ♦ కార్పణ్యమునన్.

క. అని యీసడింప గోడున వనరుచు దిక్కాపె యవియె ♦ వహ్నిజ్వాలల్
గను మాహుతియగుదుము నీ, కనుకంప జనింపకున్న ♦ నరవిందభవా!

క. అని యగ్నికశ్యపమగు న,మ్మునిజనులకు గాంచి యజుఁడు । భూరితరకృపన్
గొనకొని జతనము నారిసి, యనె నిట్టుల జడుపు నుడిపి । యతివేగమునన్.

మ. శివ నర్థింపుఁడు వేగ యీశ్వరు కృపాశీలాత్మ గుహ్యాకృతిన్
శివలింగంబును దాల్చి ప్రోచు నితర స్త్రీల్జాల రాలింగమున్
శివగుహ్యాకృతిఁ జెంద నందు నిలుపన్ । జేట్వాటు దప్పన్ వడిన్
భువనంబుల్ సుఖమొందు లాతి తెఱఁగేన్ । బోదార్థి యెంచేగినన్. 310

వ. అంతఁడనుక

ఉ. అష్టదళమేసి యొక కుంభ । మచట నునిచి
పంచపల్లవములను దూర్వాయవాంకు
రములఁ జేరిచి గంగోద కముల నింపి
వేదనూక్తుల మంత్రించి । వినయమెసఁగ. 311

క. నతిఁజేసి లింగమునకున్, శతరుద్రీయమున నీట । స్నాతమొనర్చి
హితమతితో లింగం బీ, గతినిఁదొరఁగి శాంతి నించుఁకనీ గాంచు వెసన్.

—* సముచితార్చనచే శివలింగంబు శాంతిఁజెందుట *—

వ. అటుమీఁద నేఁజెప్పినయట్లు పరమేశ్వరీ పరమేశ్వరుల నేవించి తత్కృపాను భావంబున లింగంబునకు శాంతిఁ గూర్చుండనిన మునులు పరమేష్ఠిన్ బురస్కరించుకొని తదుక్తప్రకారంబున జగన్మిథునులగు మహేశ్వరీ మహేశ్వరుల నర్చించిన నవ్వార లిర్వురు దయామయులై పొడనూపి యందు పరమేశ్వరి యోన్యాకృతిన్ శివలింగంబు నాకర్షింప నయ్యది యందుఁజేరి సుప్రతిష్ఠితంబై శాంతిఁజెందె నంత మును లా యుమామహేశ్వరాత్మికంబగు లింగంబుఁ బూజించి ప్రమోదయుక్తులైరి. 313

చ. ఎఱుఁగక తప్పుఁజేసినను । నెంతయుఁ గూరిమి పెద్దఁ బిట్టు లా
దరమునఁ బ్రోచు నెంతటి యుదారమనంబొ! ప్రశంసచేయఁగా
దరమెయొ! మాదృశాజ్ఞులకు । దర్పకనాశక! దేవదేవ! నిన్
శరణము నొందినార మపచారసహస్రములన్ క్షమింపుమా! 314

శ. తలిదండ్రులు లోకమునకుఁ, దలిదండ్రులు సర్వదేవతాతతి కీరల్
తలిదండ్రలొల మాకటు, గలుపాత్మల మమ్ము నెమ్మనఁగాచితిరి ప్రభుల్!

ఆ. అని నుతులుచేయుచున్న మహర్షివరుల, కీశ్వరేశ్వరు లభయంబునిచ్చి వేగ
నంత నంతర్ధినొందిరి । యఖిలసురలు, చేరి లింగంబు నర్చనఁజేసి రపుడు.

ఆ. ఆ యుమాసహేశ్వరాత్మకంబైన యా,లింగ మద్ది శివుల । లీలమెఱయ
హాటకేశలింగ । మని పేరుచెంది లో,కముల నోముచుండెఁ । గరుణతోడ.

వ. మునులుఁ బరమేష్ఠియు నిజనివాసంబులఁజేరి సుఖంబుండి రీయదియే లింగోత్పత్తి
కారణంబనియు నీ లింగరూపంబును నెల్లలోకంబులవారర్చించుచుండిరనియుఁ
జెప్పదురు. మఱియొందఱు విజ్ఞమూర్ధన్యు లిట్లు వేఱుతీరు చెప్పదు రారయుఁడు,

క. హరుఁ డాద్యంతంబులఁ దాఁ, బొరయక చెలువొందు నట్లి । పొంకపు సిరి నే
ర్పఱులింగముతుదమొదలులఁ,దొరయకయున్నందునఁగొలు।తురుప్రతికృతిగాన్

క. తొల్లి విధిష్ణులకు నని, పెల్లగుడు నఖండదివ్య।పృథులింగంబై
డిల్లఁబడఁజేసి వారల, జల్లార్చెఁదదాజి శివుఁడు । జగములు మెచ్చన్. 320

వ. ఇట్లు లింగోద్భవంబుమొద లెల్లలోకంబులవారఖండంబగునట్టి లింగంబు నర్చిం
చుచుండిరిది లింగస్వరూపచరిత్రం బిఁకేమఱుగుదు రన శౌనకాదులు నూతుని
కిట్లనిరి. 321

—* లింగోద్భవచరితము *—

క. అవ్వనజాక్షున కజునకు, జివ్వఁబొసఁగ శివుఁడు గడిఁది।సిరిలింగంబై
యవ్వారి పోరువాపిన, యవ్వాసి నెఱుంగఁజెప్ప।మయ్య! యఖిలమున్. 322

మ. అనుడున్ సూతుఁడు హర్షమొంది మునులా।రా! చెప్పెదన్ విశ్వభా
వనుఁడౌ శర్వుని మేలిలీల వినుఁడీ । పద్మోద్భవుం డొక్కఁ డే
ళను రాయంచను నెక్కి యుక్కున సురల్ । శేసాధ్వనుల్ సేయ లో
కనికాయంబును జూచువేడ్కఁ దరలెన్ । గాంతాసమేతంబుగాన్. 323

చ. చనిచని దివ్యలోకముల । సప్తఋషీశ్వరమండలంబులన్
దినకరముఖ్యగోళముల । జేవధుసీతటవాటికావలిన్
గని మునిపంబుమీఱి సుర।కాండసమన్వితభూరిసత్కృతుల్
గొనుచు నిశాంతకొత్తుఁ । గుబ్బటిలంగఁ జరింపుచుండఁగాన్. 324

క. అంతకుమున్న సారసద।శాక్షుఁడు చక్రి రమాసహాయుఁడై
యెంతయు వేడ్కఁ బక్షివయి । నెక్కి యిటుల్ భువనంబు లన్నియున్

బంతుగఁ జూచిచూచి నిజ వాసముఁజేరఁగఁ బోవుచుండఁగా
నంతట దైవయోగమున నంబుజసంభవుఁ గాంచె నొక్కచోఁ. 325

—* బ్రహ్మ విష్ణుల కలహము *—

చ. కని ముదమొంది పుత్రకుని గాఢతమున్ బొదరంగ డాసి నం
దన! సుఖమే? యటన్నఁ గడు దర్పముతోడుతి సర్వమట్లు చి
వ్వునఁ గినుకఁ వచించె నిటు పోటుతనం బిది యేటికోయి? నీ
తను విది కూల్తునా హరియుఁ దద్దయు నాగ్రహపూరితాత్ముఁడై. 326

చ. కొమరుఁడవంచు నాకుఁ గడుఁ గూర్చెదు చుట్టనువంచు మించుకూ
రిమి నినుఁ బల్కరించఁగ మతిన్ మతి మీఱి దురుక్తులాడెదే?
రమ యలుగంగనీ భువన రాజి గలంగఁగనీ దురాత్మ! ము
స్తము నిదె తుంచివేసెదను జక్కఁగఁ గన్మిది చక్రధారచే. 327

వ. అనిన సురజ్యేష్ఠుం డిట్లనియె.

చ. తనుజుఁడ నెట్లు నీ కనుచితంబనియెంచక మాటిమాటి కి
ట్లనెదవు కశ్యపాత్మజుఁడ వర్భక! యేను బితామహుండ నీ
కనిశము పూజనార్హుఁడ సహస్రము విస్మరణం బొనర్చి డీ
కొన గమకించెదే? యయినఁ గొంకక నిల్వుము చెల్వ సూచెదన్. 328

క. మతియును సర్గాదిని నే, గతువతనం బమర వికచకమలదళాక్షా!
యుతవుగ సృష్టియొనర్చితి, నెఱుఁగవె యలనాటి విధము నెల్ల మనమునన్.

క. అనుడు హరి యదితిపుత్రుల, వినటను బోనడపఁ దలఁచి వా స్తవముగ నం
శను నొక్కఁడు గైకొనినం,దనధర్మము నట్లు చెందినాఁడ నదితికిన్. 330

వ. ఇంకను

క. నను సర్గాదిని బుట్టిం, చినవాఁడవె? దుడుకుఁదనముఁ జెందియిటుల వె
న్కనుముందుఁ గనక వాగెదు,వినునొకొ! మన్నాభిపద్మమందుఁ బొడమియున్

వ. అనిన నతండును

క. నేనును నల్లే చెందితి, నీనలినోదరమునందు నీరజనేత్రా!
కానక పరపరిమాణము, సూనుఁడ నూనుఁడ యటన్న జొప్పడు నెట్లుల్

క. నీయొక్కనికేగాక నృ,లోకమునకు సర్వదివ్య'లోకమున కహీ
ద్రలోకమునకు సర్వమునకు, శ్రీకాంతా! కర్తనేను ' సిద్ధము వినుమా! 333

చ. అన నవు డేను నేనలఁతి ' వల్వుఁడ నిల్వుము నిల్వు త్రుళ్ళడం
తును నదియేనొ నర్తు నని ' దోర్బలగర్వవిఘూర్ణితాస్యుఁడై
యనికిఁ గడంగి యంపఁగమి'నార్చుచుఁ బేర్చుచుఁ గ్రుమ్మరింపుచున్
వెను గనకే యహర్నిశలు ' వేలకు వేల్ వెడలించి రబ్జముల్. 334

క. వైరించులు వైష్ణవులను, సారెకు బలదర్పవేగ ' శౌర్యోన్నతులన్
మీఱుచుఁ బోరుచునుండిరి, భూరితరగదాసికుంత'పుంజంబులచే. 335

క. వారల సమరముఁగన డై, వాజెడు వేడుక సుపర్వ'వర్యులు చదలన్
జేరి విమానంబుల న, వ్వారల వారలను గనుచు ' వర్తిలి రెలమిన్. 336

ఉ. దానవసూదనుం డపుడు ' తద్దయుఁ గ్రుద్ధతమీఱి ధాతపైఁ
గానఁగరానియట్లు శర'కాండములన్ బరఁగింప నాతఁడున్
మానక విష్ణువక్షమున ' నాటఁగ నించెను మేటిభల్లముల్
మానసమందు వేల్పు లస'మానమహాద్భుత మొంది రోలిమై. 337

మ. అంతన్ దైత్యకులాంతకుండును మహే'శాస్త్రంబు మోచించి దు
ర్దాంతుండై పరమేష్ఠిపై విసర ను'గ్రస్ఫూర్తి బద్మోద్భవుం
డెంతేనల్క వహించి పాశుపత మ'స్త్రీశంబు బిట్టేయఁగా
గంతుల్ వేయుచు వేయితీర్ల నియనుం ' గాటంబుగాఁ బోరుడున్. 338

క. పదివేల వివస్వంతుల, నొదవెడు తేజంబు పొడల ' నువ్వెత్తుగ న
ప్పదనున నస్త్రద్వయమది, కదనముసేయంగ బెదరుఁ ' గాంచి నిలింపుల్,

ఉ. అక్కట! బ్రహ్మ విష్ణు లిటు ' లంతముగానని యాజినొంది యి
ట్లొక్కవడైన నస్త్రముల ' నేసిరి వాసిదొలంగి లోకముల్
నిక్కము వీని మంటలకు ' నెట్టనరూపఱు నిప్డె మేము నీ
యుక్కుకు జత్తుమంచుఁ గడు ' నుక్కిరిబిక్కిరియౌచు నార్తతన్. 340

చ. కలఁడుగదా మహేశ్వరుఁడు ' కాలహరుండు హరుండు సర్వమా
యలఘునిచేతనే పొడము ' నట్టలె పెంపగు నాశమొందుఁ గ
న్నుల కగుపట్టకే చను న'న్నుగహమొందును సర్వకార్యకా
కలుఁడు దయామయుం డలని ' సన్నిధికేగి వచింత మిప్పిడిన్. 341

....* దేవతలు శివునితో బ్రహ్మ విష్ణువుల పోరు మాన్పుమని యర్థించుట *....

చ, అని పది నిశ్చయించుకొని ♦ యా నిమిషంబున రాజతాద్రికిన్
జని వడి నందిసేవ్యుఁగొని ♦ శంకరు నానతశంకరున్ దయా
ఘనుఁ గని జోతచేసి యజ♦కంజదళాక్షుల ఘోరజన్యమున్
జనముల యూర్తినిన్ దెలిపి ♦ సత్వరశాంతినిఁ గోర భర్తయున్. 342

ఉ. ఇంతకుమున్నె యారయుదు ♦ నీ సమరంబును లోకదుఃఖమున్
జింతిలుచుంటి దీనికయి ♦ చెన్నఁటులై యల వార లిర్వు రి
ట్లెంతయు వంతఁగూర్చి రిఁక ♦ నే నడగించెద వీరిగర్వమున్
బొంతమునీఁట లోకసుఖ♦మున్ బొనరించెద దేవపుంగవుల్! 343

సీ. డమరుకభేరీప♦టహకాహళమృదంగ, వేణువీణాధ్వనుల్ ♦ వెలసిమోయ
చిత్రధ్వజంబులు ♦ సింగారపుంజామ, రములు వీవనలొంది ♦ ప్రమథులమర
నలుదిక్కులందును ♦ నాల్గుప్రామినుకులు ♦నొడికార మొప్పఁ♦న్నుతులుసేయ
కైదండఁజేకొని ♦ కాదంబవనరాజ్ఞి. జగదంబ దాపల ♦ సందడింప

గీ. పలువిధములగు వాహన♦వ్రతతులొంది, పొందుగా గణపాలుగు♦ముందునడువఁ
బంచమండలయుతమును♦ప్రణవరూప, మైన తేరెక్కి శివుఁడు ప♦యన మొనర్చె.

ఉ. కత్తియుఁ గత్తళం బమరి♦కఁ ధరియించి శిలాదసూతి బల్
హత్తిన వేడ్కఁ బారిషదు♦లన్ గణపాలురఁ జక్కఁజేయుచున్
మిత్తికిమిత్తిగూ శివుని ♦ మేలిమిసన్నలతోఁ ప్రయాణ ము
ద్యత్తరభంగిఁగూర్చెఁ దృటి♦యందు రణోర్వినిఁ జేరి రందఱున్, 345

వ. తత్కాలంబునందు శివుండు తన జనంబులనెల్ల నించుక దవ్వులనే నిలిపి.

....* తేజోలింగోద్భవము *....

గీ. అగ్నిహేశాస్త్ర పాశుప♦తాస్త్రజనిత, ఘనతరజ్వాలలను హరి♦కమలభవులఁ
గాంచి వాద్యధ్వనులను జా♦లించిమించి, యగ్నిలింగమై యచ్చట♦నవతరించె.

క. అగ్నిస్తంభాకృతి ను,ద్యగ్నులవగ నడఁప విష్ణు♦విధుల యహమికఁ
భగ్నముసేయఁగ గరుణా,మగ్నమతిన్ లింగమై య♦మరె శివుఁడంతన్. 348

గీ. ఆ మహేశాస్త్ర పాశుప♦తాస్త్రములు జ
వంబుతో నడ్డె యగ్నిలిం♦గంబుఁ జెంది

యుండె యంతర్ధిఁ జెందెఁ బ్రహ్మాదిపద్మ
భవులు లింగంబు నాకృతి ♦ పాఱఁజూచి. 349

చ. తుద మొదలుల్ గనన్‌బడవు ♦ దొడ్డగ నాకస మంటియుండె ని
య్యది హరియించె నస్త్రముల ♦ నారయఁగాఁదగు నాది యెచ్చటో
యెదియొకో యంత్యభాగమని ♦ యిర్వురు చాల దిగ్భ్రమిఁజేసి య
య్యదనుననే పర్యాణము ర♦యమ్మునఁజేసిరి వాసిమీఱఁగన్,

—* లింగాద్యంతంబులఁ జూచుటకై బ్రహ్మ విష్ణువులు ప్రయత్నించుట *—

ఉ. అంచ యొకండుగాన మరి ♦ యంతుఁగనన్ బదలొందుచుం బ్రయ
త్నించెను నల్వ యల్లె కిటి♦దేహముఁజెంది మొదల్ గనుఁగొనన్
గాంచనచేలుఁ డెంతయును ♦ గాళ్యపిఁ ద్రవ్వుచుఁ బోవుచుండె న
ద్దెంచఁగరాక వత్సరము ♦ లెన్నియొ దాటుచునుండెఁ బర్వనన్. 351

శా. పెక్కుల్ పర్వము లిల్లె విష్ణుఁడు ధరన్ ♦ భేదింపుచున్‌బోయి తా
సక్కాలాంతకలింగమూర్తి యరుదౌ♦నానున్ గనఁబడ్డి తా
నుక్కున్ గోల్పడి చిక్కి వేమరలి యూ♦యుద్ధోర్వినిన్ జేరి స
మ్యక్కోశల్యమతిన్ వసించె మది వి♦శ్వాత్మున్ శివున్ మెచ్చుచున్. 352

క. ఎగిరి యెగిరి బమ్మయుఁ దా, నగణితమగు నంబరమున ♦ నరిగి యరిగి యెం
దగుపట్టక లింగాంతము, మిగిలియె యలరుటను గాంచి♦మిడుకుచునుండన్. 353

....* కేతకీ సమావేశము *....

గీ. కేతకీపుష్ప మొక్కండు ♦ ధాతకల్గి
గానువట్టుడుఁ బరికించి ♦ కరము మురిసి
దటిసి పుచ్చేళ! యెటనుండి ♦ తరలితీవ
నుడు నదియు లింగమధ్యంబు ♦ నుంచి యనియె. 354

క. మొదలెక్కడ? యన నాతని, కదియన నేనెఱుఁగ నీవు ♦ నారయలేవీ
వెదకుమదిఁ గట్టిపెట్టుము, పదిలంబుగ నిల్లుఁజేసు ♦ పద్మజ! యనినన్. 355

ఉ. సాప్తపదీన మండ్రు వినుఁ ♦ సఖ్యము నిచ్చెలియైతి వీవిఁకన్
గోప్తవుగమ్ము రమ్ము ధర♦కున్ శివమస్తుగంటి నందు నీ
వాప్తతమీఱి సాక్షివయి ♦ యద్దినిజంబనిపల్కి నాకు సం
తృప్తియొనర్పునన్నఁ దలఁ ♦ ద్రిప్పెను బ్రోయఁగలేక యద్దియున్. 356

—* లింగశిరంబుఁ జూచితినని బ్రహ్మ బొంకుట *—

ఉ. అంతఁ బితామహుండును బ్రియమ్మునఁ బృథ్వినిఁ జేరి మీఁటి యం
దంతకమున్నియున్న క్రమలాతునిఁ గన్గొనివచ్చి గంటి లిం
గాంతము కేతకీసుమము । నారయఁ డీయదిసాక్షి యన్న నా
వంతయుఁ గొంకకట్టులది । పల్కుటకుల్క సరోజనాభుఁడున్. 357

ఉ. ఓడితి ధాత! నీవ కడు । నుత్తమమూర్తివి పూజసేతు నేఁ
జూడఁగలేదు మాలమున । శూలధరుం డట దోఁచియెక్కడో
వేడుకతోఁ బ్రసాదమును । వెన్నునిపై వెలయించి ధాత యం
కూఁడని చెల్వుపైఁ గినిసి । క్రుద్ధత రార్ద్రమహాజవంబునన్. 358

శా. భ్రూమధ్యంబుననుండి భైరవు మహాట్టోచ్చండహుంకారలీ
లామాద్యద్రవు వెల్వరింపఁ నతఁ డుల్లాసంబునన్ ఫాలమున్
భూమిన్ సోఁకఁగ మ్రొక్కి యొక్కపని కేఁపున్మీఁటి శాసింపు దే
వా! మోదంబునఁ గూర్తు నొక్కనిమిసంబం దిడ్డె వేగోన్నతిన్. 359

*కి. అనుడు శివుఁ డిట్టులనె వత్స! । యరయు విధిని
జగములకుఁ దొలివేల్పును । జంగ కితని
వాఁడియసిధారఁ గొలువు జఁవంబుమీఁటి
ననుడు విధి కెక్కసమున్ బట్టి । యతఁడు వేగ. 360

క. ఏ శిరసున బొంకాడెనొ, నా శిరసున్ బదిపి తక్కి । నశిరంబులనున్
నాశముసేయఁగఁ గడు నా, వేశముతోఁ గత్తినెత్త । విధి యార్తుండై. 361

చ. మదమును బాసి "భోవరద! । మాంకరుణాకర పాహి" యంచుఁ ద
త్పదములవాలె వెన్నుఁడును । భర్గునిఁజేరి నమస్కరించి పెం
పొదవఁగఁ గావు మింక నజు । నూడఁగఁజేసితి పాపమస్తముఁ
గదయుఁడ! నీవుగా కెవరు । సాఁకఁగలా రిటు లార్తపాలనా! 362

గీ. అని నుతించినయంత దే । వాధినాథుఁ, డపుడు భైరవు వారించి । యజునకనియె
గొప్పకోసరమై యిట్లు । తప్పదారి, తొల్కి కివిగాన నివ్వుడీ । పొమ్ము సూపె.

---

* శివపురాణే – విద్యేశ్వరసంహితాయాం మట్టమాధ్యాయే – శివః.
శ్లో॥ వత్స సోయంవిధిస్సాక్షా॥ జ్జగతా మాద్యదైవతం । నూనమర్చయఖడ్గేన ।తిగ్మేన జవసాపరం॥

....* యజ్ఞాంతంబులఁదక్క బ్రహ్మ కపూజ్యత విధించుట *....

ఉ. ఇఁతియకాదు నీకు గుడి ♦ యెవ్వరు గట్టరు పూజసేయఁబో
రెంతయుఁ దావకోత్సవము ♦ లెవ్వరునున్ బొనరింప రింక యు
జ్ఞాంతములందుఁ గర్మనిచ ♦యాంతములందును నీకుఁ బూజఁ గా
వింతురు లేకయున్నఁ జెడు ♦ విశ్వమునన్ సకలక్రియాతతుల్. 363

వ. అని యిట్లఖలేశ్వరుండు బ్రహ్మహత్యానుగ్రహంబులు బఱపి కూట
సాక్షియగు కేతకిం గాంచి యిట్లనియె. 365

—* శివుఁడు కేతకిని శపించుట *—

క. కేతకి! యంహోభీతిని, ఖ్యాతినిఁ బోవిడిచి కల్ల ♦లాడితి విట్టుల్
పాతకి! నిను నేఁ దాఁకను, నీతముగా నాదుపూజ ♦ నీకు వెలియగున్. 366

క. అని శపియించినఁ గేతకి, మనమున నారటము నొంది ♦ మన్మథహరుఁ గ
న్గొని దేవర! యిమియింపుం, డనదవయిన్ గినుకదగఁ ♦ దనిపున కెందున్.

గీ. కలుపమోమాటమునఁ జెట్ట ♦ నాకుఁ బొడమెఁ
జావలంబునఁ దవిలి యస ♦త్యవచన
మాడితిని నేను మన్నించి ♦ యభవ! కరుణఁ
బఱపు శాపంబుఁ దివ్యము ♦ గరిమ దనర. 368

చ. అని యిటు నేల్రవాలి శర ♦ణాగతయై ప్రతిమాలుకేతకిన్
గని హరుఁ డిట్లనెన్ దృఢము ♦గా నినుఁ దాఁకను నేను మత్కుటుం
బినియుఁ దనూజులున్ బ్రమథ ♦ వీరులు దాల్తురు పొమ్మనెన్ ముదం
బునుగని యంత నయ్యదియుఁ ♦ బోయెను శంకరులీలఁ బాడుచున్.

....* బ్రహ్మవిష్ణ్వాదులు తేజోలింగంబుఁ బూజించి వరము లొందుట *....

గీ. అపుడు హరియు విరించియు ♦నఖలదేవ. గణము లర్చనవస్తు వ ♦ర్గంబుఁగూర్చి
యభవలింగంబుఁ బూజింప ♦నాదరమున, హరుఁడువరమిత్తుఁ జెప్పుఁడన్న ♦నలరి వారు

క. ఈలీల దేవదల్లభ!, యీలింగాకృతిని నిలుచు ♦మిట నిచ్చలనన్
బాలింపుమది శివుఁడు లే,జోలింగమనంగ నుండు ♦ నూహ్యాకృతినై. 371

వ. అనాద్యంతంబగు నీయాకారంబును మాటుపఱచి నూహ్యలింగంబునై యఖల
జనార్చనంబులఁ గొనుచు నెల్లలోకంబులవారికి భోగమోక్షంబు లిచ్చు

చుందును. అగ్నిపర్వతసదృశంబైన లింగంబునై యిందు మార్గశీర్షార్ద్రానక్షత్రంబున నుద్భవించుటంజేసి యీక్షేత్రం బరుణాచలంబున ఖ్యాతిజెందు నిట తీర్థంబు మహత్తరంబై భుక్తిముక్తిజనకంబై తనరారు నిందు మార్గశీర్షార్ద్రయందు నన్ను దరిసించినవారు నాకుఁ గుమారతుల్యులై యొప్పుదురా దినంబున నన్నుఁ బూజించినవారలు వాగగోచరంబగు ఫలంబు నొందుదురు. మఱియిందలి దానహోమజపంబులు కోటి గుణితంబులై ఫలంబు లొసంగు మామకీనంబులగు క్షేత్రంబులందెల్ల నిది శ్రేష్ఠతరంబై విరాజిల్లుచు జనంబుల కెల్ల స్మరణమాత్రంబున మోక్షసాధకంబై వెలయునని నొడివి పరమశివుండంతర్ధానంబు నొందె నంత హరివిరించులు నఖిలసురలును మురియుచుఁ దమ ధామంబులఁ జేరి లింగోద్భవచరిత్రం బెవ్వరేనిఁ జదివిన వినిన నవ్వారికిఁ బరమేశ్వరుండు సకలశ్రేయంబు లొసంగుననుడు మునులు నూతునకు మహాత్మా! మున్ను శివలింగంబు నర్చించి శ్రేయోబలంబులఁ గొన్నవారెవ్వరో యట్టి వారిని వరుసగా వినఁదలతు మెఱిఁగింపుమనుటయు నూతుండవ్వారికిట్లనియె.

— * శివభక్తాగ్రగణ్యులకథ *—

క. రమతో హరియును వాణి, రమణీమణితోడ నజుఁడు ♦ రహిని వశిష్ఠా
దిమునులు సధర్మిణులతోఁ, గమలహితాహితులు మున్ను ♦ గాఁగలగ్రహముల్.

క. కుంభభవుఁ డాత్మసతితో, జంభారిప్రముఖులైన ♦ సర్వదిశుల్
కుంభిని కుదకముఁ దెచ్చిన, యంభోజజనిభుఁడు గౌత ♦ మార్యుఁడు సతితోన్.

సీ. దుర్వాసుఁడును నల ♦ యూర్వుండు నారద, ముని బృహస్పతి శక్తి ♦ ముని పరాశ
రమునియు నల్లసా ♦ రాశరి శుకుఁడును, భార్గవుండు దధీచి ♦ గర్గఋషియు
వాసుదేవుఁడుయాజ్ఞ ♦ వల్క్యుఁడు జైమిని, యువమన్యుఁడునుశిలా ♦ దోగ్రమూర్తి
నందికేశ్వరుఁడుసా ♦ నందుఁడత్రిమృకండ, ముని యుమార్కండేయ ♦ ముని యుగాధి

గీ. జుఁడును జమదగ్ని పరశురా ♦ ముఁడును శ్వేత
కేతుఁడును శౌనకాది వి ♦ ఖ్యాతఋషులు
లింగపూజను సల్పి సి ♦ ద్ధింగనిరి మ
హామహులు వారిఁ దలఁచిన ♦ నఘము దొలఁగు. 176

త. మఱి యష్టవసువులును దుం,బురుఁడును గంధర్వసాధ్య ♦ ముఖులెల్లరు గి
న్నరులును జారణులును గిం,పురుషులు శివలింగమూర్తిఁ ♦ బూజించి రొగిన్-

క. నరనారాయణఋషులు బ,దరికాననమందుఁ దనరి ♦ దారుణనిష్ఠన్
బరమేశ్వరలింగంబును, నిరతమునున్ గొలుచుదురు ము♦నివరేణ్యమణుల్!

గీ. శేషవాసుకి తక్షకుల్ ♦ శ్రీపవాహ
నంబయి యెసంగు నల సుప♦ర్ణపతిభుండు
ఘనుఁడు స్వాయంభవుండునౌ ♦ మనువునుం బ్రి
యవ్రతుండును నాతని ♦ యనుజుఁడెలమి. 378

వ. మఱియు నౌత్తానపాది యగు ధ్రువుండును వృషభుండును భరతుండును శివ
లింగంబులఁ బూజించి సిద్ధులంగాంచి రిఁకను. 379

చ. మునుకొని యీ హిరణ్యకశి♦పుండుతదాత్మజుఁడుగా విగోచనుం
డనఘచరిత్రుఁడైన బలి ♦ యాతని పుత్రుఁడు బాణదైత్యుఁడున్
ఘనుఁడగు రావణాసురుఁ డ♦కల్మషుఁడైన విభీషణుండు నిం
పున శివలింగపూజనముఁ ♦ బూనిక నొనర్చి రనారతంబునుగా. 380

సీ. వైవస్వతమను వి♦శ్వాకు కకుస్థ మాం,ధాతలు ముచికుంద ♦ ధరణినాథుఁ
డా హరిశ్చంద్రమ♦హారాజు కల్మష,పాదుండు సగరభూ♦పాలకుండు
అల భగీరథుఁడు ఖ♦ట్వాంగుఁడును దిలీప,నృపుఁడు రఘుం డజ♦నృపతి దశర
థనృపాలకుండును ♦ దాశరథియు ననుజులును దత్పుత్రులు ♦ సూర్యవంశ

ఆ. రాజవర్యులెల్ల ♦ రాజవంశాగ్రణి
యగు పురూరవుండు ♦ నసముఁడైన
నహుషుఁడును యయాతి ♦ నలుఁడుఁ బందార్గదుం
డల్ల పాండునృపతి ♦ యతనిసుతులు, 381

క. శ్రీకృష్ణుఁడు ప్రద్యుమ్నుం,డా కృష్ణునిఁ జెనయు సాంబుఁ ♦ డల్లజనకసు
శ్లోకనృపాలుండు వర, శ్రీకజరాసంధనృపతి♦శేఖరుఁడెలమిన్. 382

వ. వీరువా రననేల? సుప్రసిద్ధనుహాపురుషు లందఱును దత్ప్రతీమణులును 383

క. శివలింగపూజనంబును, నవధానముతోడఁ జేసి ♦ యా యా సిద్ధుల్
వివిధసుఖంబుల ముక్తి వి, భవమును నార్జించి రట్లు ♦ పావనచరితుల్. 384

వ ఇఁక నేమి వినఁగోరుదు రని న మాతునకు దయాళు! తనివిచాలదింకను గొన్ని
లింగవిశేషంబుల నెఱిఁగింపుమనుటయు సూతుండు మునుల కిట్లనియె. 385

— * అంధకేశ్వరలింగచరిత్రము * —

ఉ. సాగరతీరమందు నొక చండబిలంబున నంధకుండనా
వ్రేఁగరు రక్కసుం డొకఁడు వీరుఁడు సర్వసురాళిఁ గొట్టి త
ద్భాగతసర్వసంపదలఁ బూర్తిగఁ గైకొని యెల్లవారలన్
గ్రాఁగఁగఁజేసి తద్ధనముఁ గావలుఁడై కొనుచుండె నుద్ధతిన్. 886

క. పవలున్ రాతిరి గర్తము, నవసించుఁ దదీయ హితజనంబులతోడన్
వివిధజను లులుకుదురు దా, నవ్వుఁ జేతెంచునొకొ యని మనంబుల నెవ్వుఁగా

వ. అంతఁ గొంతకాలంబు చనినంత

ఉ. దేవతలంతగూడి కడుఁ దెంపుమియిన్ శివుఁ జేరి మ్రొక్కి య
క్కావలుఁడైన యంధకుని ఘాతుకరీతినిఁ దెల్పి యబ్బలున్
జావఁగఁజేసి లోకముల సాఁపమనంగ ననంగశాసనుం
డా వగఁ బావఁగోరి దనుజాగ్రణి ధామముఁజేరి ధీరతన్. 888

క. సురల ననికిఁ బురికొల్పిన, హరునాసర వారు దురమునం దంధకునిన్
దఱుముడు దనుజుఁడు గర్తముఁ, దటియగఁజన హరుఁడు వాని దర్పంబడఁగన్.

గీ. లాఁగి శూలం బెదఁ గుచ్చ లావుసెడి ద
నుజుఁడు గూలుటఁగని సురవ్రజము వాని
యంత్యదశ నీదు దరిసెనం బమరేఁ గాన
వాని ధన్యునొనర్పు కృపానిధి! యన. 890

వ. దయార్ద్రహృదయుండగుచు మహేశ్వరుం డద్దైత్యుంగాంచి నీవెమి వాంఛింతు
విచ్చెదఁ దెలుపుమనిన నవ్వాఁ డిట్లనియె. 892

క. నాపేరట లింగమువై, యీ పారావారవరసమీపస్థలియం
దోపరమేశ్వర! వెలయుము, నీ పరమకృపావిభూతి నెగసి వెలుఁగగాఁ.

వ. అనిన శంకరుం డామోదించి వానిదేహము నాగర్తమందుఁద్రోచి తా నందు
నంధకేశలింగం బను పేరితో వెలసె నంధకుండు శివసాయుజ్యంబునొందె నిఁక
నా యంధకేశలింగంబు త్రిభువనపూజ్యంబై యెసంగె నా లింగంబు భక్తితో
నాఱునెల లర్చించువారలకు సర్వసిద్ధు లొనగూడు. వృత్యర్థ మర్చించినవారు
దేవలకశ్రేష్ఠులగుదురు. 894

—* సుదర్శనుని చరిత్రము *—

చ. పరగ దధీచి నాఁగనొక ♦ బాఁపఁడు సంతత మంధకేశభా
స్వరితరలింగ మర్చనము ♦ సల్పుచు జీవనవృత్తికై యతం
డరిగె మఱొండు గ్రామమున ♦ కాత్మజు నచ్చోట నుంచి, వాఁడునుఁ
బరవిగ లింగపూజనము ♦ సల్పుచునుండె యథాక్రమంబుగనిన్. 394

ఉ. వేరు సుదర్శనుం డనుచుఁ ♦ బిల్తురువాఁడు, దయాలనాఁగఁదా
న్నారి నిరీక్షణశ్యాయఁగ ♦ నాతుక పెన్మిటి నాత్మనశ్యునిన్
గారచియించె నాతఁడను ♦ గాంతకుఁ బోగి మెలంగుచుండు న
వ్వారికి సల్వురాత్మజులు ♦ పరిలుచుండిరి యుండ్రి వాఁడటన్. 395

వ. కొంతకాలంబునకు సర్వజనసేవ్యంబును మహాపర్వంబును నగు శివరాత్రి
యగుదెంచిన. 396

కీ. ప్రొద్దుప్రొద్దున లేచియా ♦ భూవిభుఁడు, శివునికోవెల కేగుచోఁ ♦ జెలువయద్దు
కూలపెన్మిటి నోడిసి ♦ నగుచు, సౌఖ్యమున నుండిపోవు మెచ్చటికినేని.

క. అని వేగ బలాత్కారిం, బొనరించిన నాతఁడెల్లఁ ♦ బాయుగ సౌఖ్యం
బొనరి చియంతగుడికిన్, జని చూచుచు నుండెఁ ♦ జనములు నూడిన్. 398

వ. అంత శివుండు ప్రత్యక్షుండై.

—* ఏడవ సుదర్శనుని చరిత్రము *—

ఉ. ఓరిసురాత్మ! కల్మషమదోద్ధత! హేయచరిత్ర! నేఁడిటుల్
నారసిఁగూడి స్నానము నొనర్పకయే ననుఁబూజఁ జేసితే?
ధీరత యెల్లఁ గోలుపడి ♦ తేజముమాలి జడాత్మవైతివుమా!
నారియనుక్తి మదంబటా మనంబునఁ గుత్సితమ్మునగాక చెచ్చెరన్. 399

వ. అని శపియించిన నాతఁడల్లే యున్మత్తుండయ్యెఁ దత్పత్నియునుఁ బరితపించు
చుండె నంత గ్రామాంతరమునకునున్న దధీచి యెఱింగి యాతురుండై వచ్చి
కొడుకున్గాంచి కోడలి యవివేకకృత్యంబున కనుతాపంబొంది విషాదంబుతో

కీ. శివుఁ డొనర్చిన శిక్షకు ♦ శివ వినాఁగఁ
బెఱలు దప్పింపలేరని ♦ పిల్లయముమెఱయ

నంబికను భక్తిఁ గొలువఁగ ' నార్య యపుడు
వచ్చి వరమిత్తు ననుఁ ని'బ్బడబుండు. 401

చ, తనయినృత్తమంతయును ' దాఁచఁదెల్పి యెలేని వాని వ్యా
ధినిఁ దొలఁగించి ప్రోవుమనఁ ' దేఁకువతో శివపూజ యట్లనే
ధ్యను శివసాయ మర్థిఁ బడ'యన్ వలె శంకరు నిష్ఠఁ గొల్వఁ డీ
యనఁగ నె వార లీశ్వరుని ' నాదర మొప్ప భజింప నాతఁడున్. 402

—* పార్వతీదేవి సుదర్శనుని వటుపు నొనర్చుట *—

సీ. వేగవచ్చిన శివయు ని'ద్ర్వైసూను,దారకునొనర్చి శివుని యు'త్సంగమందుఁ
జేర్చి ఘృతధారస్నాతునిఁ'జేసి యొక్క,జన్నిదంబును మెడ వైచి'సత్వరమున.

క. శివగాయత్రీమంత్రము, నవిరళకృపఁజెప్పి విభుని ' శార్వా! స్వతనూ
భవు వీనిఁగావుమనుమ ని,భవుఁ డామోదమున ననియె ' బాలకుతోడన్.

సీ. భక్తులిల నాతోసంగిన ' వస్తురాజి, నెల్లఁ గొనుచుండు మఖము నీ'కేమిగాదు
నాసమర్చనమున భవా'నీసమర్చ,నమున మ ఖ్యుండవగుచు నం'డమజగమున

క. ప్రాజాపత్యంబున నీ, భోజనమే సిద్ధిఁగూర్చు ' బొసఁగకయున్నన్
రాజిల దానతము సెడున్, యోజింతురుగాక యటుల ' నుర్వీజనంబుల్.

క. స్నానము మడిచకు వస్త్రల, మానటులన్ దిలకముంచు ' మాస్యతలమునన్
మానకు మీఱ శివసంధ్య న,నూనమతిన్ నా సమర్చ ' నొనరింపు పొరిన్.

వ. ఇట్లయిన నీయఘమంతయుఁ దొలంగి భద్రంబగునని సర్వేశ్వరుం డనుగ్రహించినంతఁ బరమేశ్వరియు నానందంబున వాని నంధకేశార్చనంబున నుంచి తత్పుత్రికుల నల్వురవటువుల నాల్గుదిక్కులకు శివార్చనయందు నియుక్తులన్ జేసి వారల కభీష్టవరంబులిచ్చి యంతర్ధానంబునొందిరి. శివానుగ్రహంబున నవ్వారు విస్తరించి రిఁకఁ దపోవ్రతంబుల వెడఁబాసి దేవలకులనఁ బేరుగాంచి రైన నీశ్వరశాసనంబునఁజేసి వార లీశ్వరపూజయం దగ్రణులైరి. ఆదియం దవ్వారిపూజ గానియప్పు డెవ్వారును బూజింపఁదగ దట్లు పూజించి రేని యప్పూజ నిరర్థకంబగు. మంచియేనియుఁ జెడ్డయేనియు వటువును బరిత్యజింపరాదిక బ్రాజాపత్యవ్రతంబున నీ వటుభోజనంబు వ్రతసంపూర్తిన్ బొనరించు నద్దాని వినుం డంధకేశలింగ వరిసరపురంబందు భద్రుండను నొక్క నృపుండు.

క. ప్రాజాపత్యవ్రతమును, నోజన్‌సలుపంగ శర్వుఁడొక ధ్వజమిడి యీ
భ్రాజద్ధ్వజము నుషస్సుల, రాజేంద్రా! యెత్తుమరల ♦ రాత్రులనొరగున్.

ఆ. వ్రతముజరుగకున్న♦ధ్వజమిది యెరగదు, చూడుమనుచుఁజెప్పి♦శూలపాణి
చనియెఁబార్థివుండు♦సల్పుచుండెనువ్రతం, బహరహంబు నీశ్వ♦రార్చనమున.

క. జేలన్ బాపలు సాపడ, లీలఁధ్వజ మెరగునట్లు♦లే వడుగొకచే
నోలిమొదల్ గుడిచిచనఁగ, వైశంబుగఁ బుడమినొరగె♦ ధ్వజ మబ్రముగాన్.

చ. అదిగని రాజవర్యుఁడెద ♦ నబ్బురమొంది మసీషులున్ గడున్
విదులగు బ్రాహ్మణో త్తములఁ ♦ బిల్చియనెన్ భవదీయ జగ్ధియో
బిదపధ్వజంబు బ్రతు కసి ♦ వింతగనేఁడెటో ముందువా లెమీ
ర్మ్మదిఁ బరికించి చెప్పుఁడన ♦ మంచిగయోజనచేసి వారలున్. 412

క. వటుఁడొకఁడు ముందుభోజన, మిట చేసిదనెన్ శివాజ్ఞ ♦ హెచ్చగువాఁడీ
చటులవ్రతమున దానన్, స్ఫుటముగ నాధ్వజము వ్రాలెఁ♦బుణ్యచరిత్రా! 413

క. చండీవృత్రులు వారలు, నిండించుఁదదర్చ పేర్మి ♦ నీలగళునకున్
జండీదీపికి ననిరి వ్ర,భుండలరేఁ బ్రజల్ యశెంబు ♦ భోరుకొననొగిన్. 414

వ. ఇట్లుధర్మకేళిలింగచరిత్రంబును వటుకోత్పత్తియు మీకెఱిఁగించితి నిఁకనత్రిశ
లింగచరిత్రంబును వినుండని సూతుండు మునులకిట్లనియె. 415

—* అత్రిశలింగము *—

ఉ. కామదమంచుఁ బేర్పడిన ♦ కాననమొక్కఁడు దక్షిణావనిన్
రామగిరీట్సమీపమున ♦ రాణఁదనర్చుచునుండె నచ్చటన్
దామరసోద్భవోద్భవుఁడు♦దారతపోనిధి యత్రియుండెఁ ద
ద్భామ పతివ్రతావ్రతని♦ధానమునేనన సూయతోడుతన్. 416

శా. ఛాత్రులు పల్వురెవ్వుడుట ♦ జమ్మున వేదములన్ బఠింపుచున్
శ్రోత్రసుఖంబు సేయుచు వి♦శుద్ధమతిన్ దనుఁ గొల్చుచుండఁగా
నత్రిమహామునీంద్రుఁడు ని♦జాంగనయా నసూయతోడ నీ
ధాత్రిని నేరెఱుంగని యు♦దాత్తతపం బొనరించుచుండఁగాన్. 417

గీ. దైవవశమున నాతోండ్లుఁ ♦ దారుణంబు
గా ననావృష్టి యగుడు వృ♦ష్టిఁబులెల్ల

నెండె నెచ్చోటఁ దడిలేక యుండెఁ బుడమి
నెల్లజంతువు లెచటికో యేగె వగతొ. 418

గీ. నిత్యవృత్తికి లేదయ్యె నీరమెండు, వేడిగాడ్పులు చెలరేగి వీచుచుండె
నెందు హాహారవంబులే యెసఁగుచుండె, నంత ననమూయ యుగనితో ననియెనిట్లు

క. వినఁజాల నార్తనాదము, గనఁజాలఁ బ్రజాతిదాహకష్టంబుల నిం
కను నే సహింపఁజాల న, నిన శివుని దలంచి యట ము నివఁగుండంతన్. 420

—* అత్రిముని తపస్సమాధి నొందుట *—

క. భీమంబగు దుర్భిక్షము, నామెయిఁబరికించి త్రిప్రమప్పుడె ప్రాణా
యామముచేసి సమాధిన్, నేమమునన్ జెందియుండెఁ నేత్రతపమున్. 421

వ. అంతేవాసు లందఱుఁ గలిదప్పల వందుర యెద్దడి నెదురలేక యెందేనిఁ జని
రంతమీఁద. 422

మ. అనసూయాసతి జీవితేశ్వరుని నత్యంతంబు సేవింపుచుఁ
గొనబొ మ్మన్మయలింగ మొక్కఁడు గడున్ బొంకంబుగాఁగూర్చి పా
వనమంత్రంబులఁ గొల్చుచుండె సతమున్ భావోపచారంబులన్
దనుజుల్ గొందఱు తత్తనూజ్వలత కాత్మన్ బొక్కి తామూర్తులై, 423

ఉ. ఆమెను దారసిం చి చటులాగ్నివిధమ్మునఁ జిమ్మి లెచ్చవి
స్తోమముచేత నోరసిలి సోలి యవల్లుఁ పాతి రప్డు స
ర్వామరబృంద మద్దిగని హర్షమునొంది తదీయమూ వనిన్
బ్రేముడిఁజేరి చూచిరి వరేణ్యుల నమ్ముని నమ్మ నీట్సతిన్. 424

—* గంగా శంకరు లనసూయాభీష్టంబుఁ దీర్చుటలఁదుట *—

చ. కని మునిసేయు నత్తపసుకన్న మునీంద్రనిరాణి సేయు పూ
జనము ఘనమ్ముగా నరసి చాలఁగ వారల సన్నుతించి వ
య్యున దివికేగి రందొకొ వియద్ధునియని హరుఁడున్ మనంబులక్
మునిమిథునేప్సితంబులను బొందుగఁ గూర్చఁదలంచియుండఁగాన్. 425

క. మునియుగతపములు మొద లా,దినమున కేఁబదియునాల్గు దీరెను సమలం
తనఁ నేని వృష్టియొనరదు, మునియుగ్మమొనర్చుచుండెఁ బూన్కితపములన్.

ఉ. అంతనె యత్రిమూని తన ♦ ధ్యానము దించి పురంధ్రితోడ న
త్యంతము దప్పి పుట్టెను ర♦యమ్మునఁదె మ్మదకమ్మనాన్ ముసీ
టాఁకంత కమండలంబుఁగొని ♦ కాన జలంబునుగాన కాత్మలోఁ
జింతిలె నేమిసేతు! నెటఁ♦జేరుదుఁ? గాంతుని దప్పిఁ దీర్పఁగాన్. 427

— * గంగాదేవి స్త్రీరూపముతో నసూయకు దర్శనమిచ్చుట *—

ఉ. లేదుదకం బొకంట నని ♦ లేమమనం బురియాడుచుండఁ గా
లూదక యందు నందుఁ గను♦చుండఁగ స్వర్ణది యొక్క నాతియై
యాదృతి నమ్మునీశ్వరుని♦యంగన వెన్కొని పల్కె సాధ్వి! నీ
కేది ప్రియంబు సెప్ప మది ♦ యిచ్చెద వచ్చితి మెచ్చి నిన్నిటుల్. 428

క. నీ సెలవున్ గడుఁగూరిమిఁ, జేసెదఁ జెప్పుమమ్మ! యిట్లు ♦ శివసేవనమున్
నీ సామి సేవనంబున, వాసిగ నొనరించినట్టి ♦ పావన మెలమిన్. 429

క. అనుడ మునిసతియు వెనుకకుఁ, గని యాపెన్ జూచిపల్కెఁ♦గమలనయన! యెం
దుననుండి వచ్చితివి? నీ, ఘనత నొకింతయును దెల్పుఁ♦గాదగు ననినన్. 430

ఉ. గంగను నేను గోక్ష లడు♦గక్షదగు నన్న మునీంద్రపత్ని యా
ప్లాంగముగాఁగ మ్రొక్కి జల♦మడ్గఁగఁ గర్తముఁజేయు నీరమున్
బొంగుగఁ గూర్చునా దపసి♦భోటి యటుల్ పొనరించె గంగ యు
ప్పొంగుచు నింపెఁ దత్క్షణమె ♦ పుణ్యజలంబున గర్తగర్భమున్. 431

సీ. అపుడజలము గమండల♦ముదాని పి,కొనియన్న భర్తకిమ్రొక్కి♦యనియెనిట్లు
తల్లి! నా పతి వచ్చు నీ♦దండ కిప్పు, డంతవఱ కీవు గృహనిట ♦ నాగవలయు,

— * అత్రిముని యుదకముఁ గ్రోలుట *—

క. అన వల్లే యన నాపెయుఁ, జని సలిలము మానికీయ ♦ సత్వరమున న
య్యనఘుఁ డుదకమునుఁ ద్రావి మ,దిని నలరి జలంబు లెందుఁ♦దెచ్చితి వబలా!

చ. ఎపుడెపు డీవొసంగు జల♦మిట్టిది కా దమృతోపమానమై
తపనమునీయు నాహృదయ♦దారుణపీడ హరించె నిద్ది యీ
విపినమునందు దుర్లభము ♦ వేయినుడుల్ పనియేమి నీవిఁకన్
జెపుమెటనుండి తెచ్చితివొ ♦ చెల్వరొ! యిమ్మహురోదకంబులన్. 434

చ. అనియడుగంగ నాపె హృద♦యంబునఁ దర్కముచేసె వాస్తవం
బును దెలుపంగ నాఁడిమి ♦ పొల్పునుదెల్పిన యట్టులౌను గ

ల్లను నుడువంగ నయ్యది ద'లంఘఁగరాని యఘుంబగున్ గటా!
యొనరఁగ జీవితేశ్వరున ' కొప్పగ నెట్లు వచింతునీయెడన్. 435

క. అని యనసూయాసతి నె,మ్మనమున యోచించి తమదు'మహిమమువలనన్
ఘనముగు శివకృపవలనన్, మనవనమునఁజేరె గాంగ'మఘరోదకముల్. 436

గీ. అనిన సతియు నేఁ గాంతు ' ననుచు మురిసి
రాఁ దదీయపతియయుఁ గర్త'రాజనికట
మునకు నేతేఁ గనుపట్టెఁ ' బూర్ణసలిల
రుచిరమై చెలువొందు స'రోవరంబు. 437

వ. కనుంగొని బిరాన యం దతిముని ప్రీతుండై స్నాతుండై నిత్యకర్మంబు లొనర్చికొనియె ననసూయయు నవగాహనంబుచేసె నంతఁ బరమేశ్వరుండును స్వర్థునియు దర్శనఁబిచ్చి యత్రిమునిని ననసూయను బ్రశంసించి వరంబులిచ్చెడ మడుగుఁ డనిన ననసూయ గంగ కిట్లనియె. 438

— * అనసూయ గంగ నెల్లప్పు డట వసింపు మనుట *—

క. తల్లీ! యీ తాపసవని, నెల్లప్పుడు మఱచిపాయ ' కీవుండవలెన్
జల్లఁగ నాయెడఁగల కృప, ఫుల్లాంబుజనయన! భువనములు'పొలుపొందన్.
క. లోకోపకారమును నగు, వీఁకగ గరుణాతిశయము ' వెల్లివిరియఁగా
నీ కమనీయోదకముల, నీకానన్ సతము నిలిపి'తేని మహాత్మా! 440

చ. మునిసతి యిట్లుగోర నల ' ముద్ధశశాంకధరేష్టపత్ని స్వ
ర్థుని యిటువల్కె నబ్జము వా'సున్ భజియించిన పుణ్యమిమ్ము నీ
వసినయటుల్ పొనర్చెద మ'హాత్మ! పతివ్రత! యీపతివ్రతం
బున కెనరావు యోగములుఁ ' బుణ్యములున్ దపముల్ జగంబునన్. 441

క. నీబోఁటి పతివ్రతచే, నాబోటులు శుద్ధఁగాంతి'నా మునిసతి గా
రాబొప్ప నొక్కఁ డేఁటను, దాఁబడయుశివార్చఫలముఁ'దడయకయిచ్చెన్.
వ. దేవధునియు ననసూయ గోరినయ ట్లాపుష్కరిణియందుఁ బుష్కరరూపంబున సాన్నిధ్యంబు చేసియుండె నంత ననసూయాతులు మహేశ్వరు నిట్లుప్రార్థించిరి
శ. మందాకిని యెట్టుల మా, యం దాదరమిసఁగ నిందు ' నమృతమయంబై
పొందికఁజేరి వసించెనొ, యిందుధరా! యట్టులరసి ' యీవుండు మిటన్. 444

క. అని యడుగ శివుఁ డటులెయని, యనసూయారచితలింగ మందుఁబ్రవేశం
బొనరించి జగము లేలెను, జను లతీర్థుఁడని పుడమిఁ జాటి యలరఁగా. 445

వ అంత యథాపూర్వంబుగ వనంబంతయు బహుపల్లవపుష్పఫలాఢ్యంబై చెలు
వొంది యెద్దడిఁ బాసిన వలసఁబోయిన ఋషులందఱు మరలఁ దఱలివచ్చి శాంతి
హోమంబులు నెరపి రవుడు ఘనాఘనంబులు సువృష్టి నాపాదించె మును
లంద ఱానందంబునఁ బొదలి రిది యతీశ్వరలింగచరిత్రం బిఁక నందికేశలింగో
దంతంబును వినుండని సూతుండు మునులకిట్లనియె. 446

— * నందికేశలింగము — బ్రాహ్మణీచరిత్రము * —

క. చేవానదికిన్ బడమర, గా వర్తులతీరమందు ♦ ఘనతరశోభా
సేవితమగు కర్ణికనా, శ్రీవెలయుపురిన్ ద్విజుఁడు వసించు నొకఁడిలన్. 447

చ. అతఁడు తనూజయుగ్మమున ♦ కర్థముఁబంచి యొసంగి యంగనన్
సుతులకు నప్పగించి శివు♦చోటగు కాశికి నేగి యం దనా
రతమును హరున్ భజించి సుక♦రంబుగ నీశ్వరుఁ జెంది నూరిలో
నతనిపురంధ్రి యాత్మజుల ♦ నారయుచుండెను గొంతకాలమున్. 448

కీ. అంతఁ గొన్నేఁడులకు భావ♦నమ్మరుజను
జెంది రోజుచు మృతివేళ ♦ సిద్ధమైన
నునురు లుత్తమణంబు గా ♦ కుంటఁజూచి
యగ్రపుత్రుఁడు దరిసి యి♦ట్లనియె వెగ. 449

ఉ. అమ్మరొ! నీదు చిత్త మిపు ♦ డక్కట! యేదొ కొఱంతఁజెంది యి
ట్లుమ్మలికమ్మునఁజెందు నెద♦నున్న తెఱంగును దెల్పు నీ యభీ
ష్టమ్మును దీర్తు సత్యమనఁ ♦ జయ్యన నాపె దదస్థిరాసిఁ దూ
ర్ణమ్మగ గంగఁజేర్పుమని ♦ నందనుఁ డట్టులె చేసె నంచనెన్. 450

కీ. అంత బ్రాహ్మణి "హరహరా" ♦ యంచు నునురు
విడిచెఁ గొడుకులునున్ విధి♦విహితముగను
శవమును దహించి యస్థిసం♦చయన మొనరఁ
జేసి కర్మాల నన్నియుఁ ♦ జేసి రవుడు. 451

కీ. మాసికశ్రాద్ధ మొనరించి ♦ యా సువాదుఁ
డనెడు విప్రాగ్రసుతుఁడు సు♦దినమునఁదుఁ

తల్లిఋణమును దీర్పఁగాఁ ♦ దలఁచి యుచిత
దానధర్మము లొనరించి ♦ తగినయట్లు. 452

క. తన భార్యాపుత్రులతో, ననుమతిఁగొని శివుని మనము♦నందుఁ దలఁచి యొ
క్కనిఁగూడఁ దోడుకొని గం,గనుగూరిచి తఱలె నస్థి♦కాండముతోడన్. 453

క. నడిచి యొకయోజనము భా,నుఁడు క్రుంకుచునుండ బ్రాహ్మ♦ణుం డొకపల్లెన్
బొడఁగాంచి చేరి యచ్చోట, విడిసి యొకఁడుపాఱు నింటి♦ వేదికయందునన్.

వ. సంధ్యావందనాదికమ్ములను సలిపి సేవకునితోడఁ బవళింపుడు నప్పుడం దొక
వింత జరిగె నద్దానిఁ జెప్పెద వినుండు. 455

—* ధేనువు సాహసకృత్యము *—

ఉ. ఆ యెడలఁ వసించెడి ధ♦రామరుఁ డొండొకయూరికేగి యా
సాయమునందె వేగ నిజ♦సద్మముఁ జేరఁగవచ్చి యావుపా
లాయెడఁ బిండఁగోరి తన♦యాలినిఁ బిల్చి ఘటంబుఁదెమ్మనా
నాయెలనాగ యిచ్చుడు ర♦యంబునఁ ద్రేవును బాపి లాఁగఁగాన్

చ. అదియునుఁబోక బ్రాహ్మణుని ♦ యంఘ్రినిఁ ద్రొక్కఁగ నొప్పిఁజెంది య
ప్పదనున నాతఁ డాగ్రహము ♦ బట్టి కడున్ వడి దానిఁగొట్టె న
మ్మొదవ వది గాంచి యశ్రు♦కణ♦మోచనముఁ బొనరించె దుగ్ధముల్
బిదికి ద్విజుండు లోనికిఁ జ♦నెన్ వృషభోత్తము మాత కిట్లనెన్. 457

ఉ ఏటికి తల్లి! యశ్రు♦వుల ♦ నెంతయు రాల్చితి వింతవంత నీ
కేటికి దాపరించె నన నింత♦కు నెక్కుఁడి కేమి గావలెన్
గాటులు సెందఁగా నొడలు ♦ గాదిలిబిడ్డని బాఁదుచుఁడ నా
రాటము చెంది కుందఁదె క♦రంబు భరంబుగఁ జిత్త మాత్మజా! 458

వ. అనినలేఁగ యిట్లనియె.

క. తొలిజన్మంబున మదమున, సలిపినదోసంబు లురక ♦ చనునే? వానిన్
సాలయకఁ గుడువఁగ వలదే?, తొలఁగునె దోసంబు లెందు♦దూఱినజననీ! 459

క. సుకమును దుఃఖంబును నొం,డొకఁడొసఁగఁగలేఁడు కర్మ♦మొసఁగునుస్వీయం
బిఁక వగవనేల? సర్వము, స్వకృతఫలఁబులని యెఱుఁగఁ♦జను దేహులకున్.

ఆ. అనిన మురభి యిట్టు ' లనియెఁ గుమార! నీ, వనచందమంత 'యును నెఱింగి
యున్నదానవైన ' నుడుగక మోహవశంబుఁజేసి యిట్లు ' జాలివడితి. 461

ఆ. అనుచు మరలఁ గనుల 'నశ్రులు వెలిపుచ్చు, తల్లికనియె లేఁగ ' తగునె మరల
ఎఱిఁగియెఱిఁగి యిట్టు 'లేడ్వఁగా నమ్మనో!, యేమిసేయ దాన ' వేడ్చి యిపుడు.

వ. అనిన ధేనువిట్లనియె.

ఉ. నావలె నీ ద్విజన్ముఁడు ఘ 'నంబుగ దుఃఖముఁజెంది యేడ్వఁగా
నావగ పాయ నంతకుఁ బొ 'సగ్చుటులే పరితాప మిద్ది నే
నేవగనైన వీనుతు ' నెల్లి వధించెద చూఁడునాఁగఁ దా
భావమునందు రోసి వెస ' వత్సము ధేనువుతోడ నట్లనెన్. 468

చ, మునుపటి జాముల 'దుఃఖమున్ బొనరించి పశుత్వమొంది యి
వ్వనటను జెందినార మిఁక ' బ్రహ్మవధం బొనరించి యిప్డు నూ
తనముగ భూరిపాతకము ' దక్క కచేకొనఁగాఁ దలంప నీ
మన సెటులొప్పెనో? యెఱుఁగ ' మాతరో! యీతరణంబు నండిటుల్. 464

క, తా నెవరో? సుతులెవ్వరో?, నానాబాంధవసుహృజ్జ 'నంబు లెవరొరో?
లోనరయ నివ్వ రెవరిన్, గానరు సర్వులును గాంత్రే 'కర్మఫలములన్. 465

గీ. కర్మమున జన్మమొందువు నఁకర్మనాశ,మైనఁ గాని లభింప దా 'యమృతపదము
అందు దుష్కర్మ మొనరించు 'నట్టివారి, కంతులేక దుర్జన్మము 'లనుభవించుండు.

చ. అన వినియావు తా ననియె ' నద్దురితంబును బాపునట్టి చో
టును మదిగు రైఱింగియె యి 'టులే పొనరింపఁగఁ బూనినానన్
విని యురకుండె దూడయును ' వేదికపైఁ బఱపించియున్న బ్రా
హ్మణుఁడు సువాదుఁ డిద్ది విని ' యక్కజమొందె మదిన్ గడున్ గడున్. 467

వ. అంత

చ. తొలతొలవా జఁగా బుడమి 'దేవర యగ్గహనాథుఁ డాత్మజున్
బిలిచి కుమార! పాల్మొదవు ' బిండము నేనొక యూరికేగఁగా
వలె నని చెప్పి వాఁడుడగు ' బావనికిన్ దొలవాతె యాత్రకై
సలుపు ప్రయాణమన్న విని ' చక్కఁగ నాతఁడు వింత జూడఁగాన్. 468

గీ. తలఁచి "పోయెద వించుక ' దడసి యిపుడె
నాక రించుక నొగిలియు 'న్నాఁడ" నంగఁ

బోయె బ్రాహ్మణుఁ డంతఁ దత్పుత్రికుండు
దూడగొని లాగి పిదుకఁబో ♦ దుగ్ధములను. 469

ఉ. గొడ్డు దటాలునన్ వటునిఁ ♦ గొమ్మలతో నుదరంబుఁ గ్రుచ్చి పై
కొడ్డుగ నెత్తి కూల్ప ధర♦కున్ ద్విజబాలుఁడు వాసెఁ బ్రాణముల్
బిడ్డనిఁ జూచి పృథి♦విన్ బడి కూయుడుఁ దల్లి యెల్లరా
పడ్డను బాఁది బాఁది విడు♦వన్ జనె నయ్యది పేరిమొందుచున్, 470

ఆ. బ్రహ్మహత్యచేత♦ బాండురవర్ణంబు, తోఁగి నలువుఁ జెంది ♦ తోఁచెఁబసర
మంత యాత్రికుఁడగు♦ నాసుప్రతుండును, భృత్యుతోడ దాని♦ వెంటనరిగె. 471

ఉ. ఆనది తోకయె త్తికొని ♦ యర్మిలి నర్మదఁ జేరి యందునున్
గేవలఘట్టముల్ విడిచి♦ కేరుచు డగ్గతి నందికేశలిం
గావసథోజ్జ్వలత్తటము♦నం దవగాహమునొంది బ్రహ్మహా
త్యావిలవంకమునీ దొరఁగి ♦ యంతనె వింతగనొందె శౌక్ల్యమున్. 472

చ. కనుఁగొని బ్రాహ్మణుండు మదిఁ ♦ గొంతుక మొంది కడిందిభక్తిఁ బా
వనతరతత్తటాంబువుల ♦ వాసిగ మజ్జనమొంది పోవుచుం
టను గని యొక్క దివ్యకుల♦నారి ద్విజన్మునితోడ బ్రాహ్మణా!
చనె దెట కీవు? సెప్పు మిఁక ♦ సత్యముదప్పక యన్న నాతఁడున్. 473

వ. తన యుదంతంబు నెఱింగించిన నద్దివ్యభామిని నీతల్లియస్థుల నీతీర్థమునం దే
యుంపు మద్దాన నీజనని దివ్యదేహంబునొంది శివలోకంబు సేరఁగల దిది
వై శాఖశుద్ధసప్తమీదినం బీనాసరంబందు భాగీరథి యీతీర్థంబందుఁ గాన్ని
ధ్యంబుసేయు నని చెప్పి యంతర్ధానంబుసేయుటయు ధరామరుం డాపెను గంగా
దేవిగా నెఱింగి మరలి తనతల్లియస్థులతోఁ జక్కఁగం బ్రతీర్థంబందువేయ
నంతలో నతనితల్లి దివ్యదేహంబునొంది గగనపథంబందుండియే కొడుకును
గాంచియిట్లనియె. 474

ద. కొడుక! కృతార్థతన్ బొరసి♦కొంటివి ధన్యుఁడవైతి వేను ని
ప్పుడి సురలోకవాసమును ♦ బొందెద నీ కెడలేక సౌఖ్యముల్
దొడరెడు పాడిపంటలును ♦ దొడ్డగ భాగ్యము సేకుఱున్ గడుఁ
గడు భవదీయవంశ మిలఁ ♦ గాంచును వృద్ధి నఖండరీతిగాన్. 475

గీ. ఇట్లు పలుమఱుదీవించి యింద్రలోక, మరిగి చిరకాల మట సౌఖ్యమంది పిదప
బరమశివకృపఁజెందె ని ర్వాణలక్ష్మి, బాపఁడదిగాంచివిస్మయం బడిముదమునఁ

వ. తక్కిన సగమస్థులనుగూడ నాతీర్థంబదే వేసి సేవకునితోఁ దనపురంబుఁ జేరె
ననుడు మునులు మహాత్మా! నందికేశలింగ చరిత్రంబును వైశాఖశుద్ధస ప్తమీ
తిథియందు మందాకిని యత్తీర్థంబుఁజేరుటకుఁగల కారణంబును జెప్పుమనుడు
నూతుం డిట్లనియె. 477

— * ఋషీకాచరిత్రము *—

చ. ఋషికయనాఁగ నొప్పెసఁ మహీసురవర్యకుమారికామణి బల్
సుమమతనూజ్వలాంగి విధిచోదన బాల్యవితంతువై కడున్
ఋషిశులమెల్ల మెచ్చఁగ సమిద్ధతపం బొనరించుచుండెఁ గ
ల్మషహృదయుండు మూఢుఁడను మాంసభుగగ్రణియొక్కఁ డాపెపై 478

చ, వలపునుజెంది పంచశర భల్లవిదారితచిత్తుఁడై వడిన్
జెలువను దారసించి తనచిత్తముఁదెల్పి బలాత్కరింప స
త్కులజ శివార్చనాపరయుఁ గోవిదయై యలరారు నాపె య
క్కలుషు ననాదరింప వెసఁగన్నను మిన్నను గాన కాతఁడున్, 479

తే. పెంపొన నుద్యమింప ద్విజబాలవితంతువు దిక్కుమాలి యప్పోకిరికిఁ హితోక్తులను బోధనొనర్చియు లబ్ధిలేమికిన్
లోకశరణ్యు శంకరుని లోనఁదలంచి తదీయనామగా
నైకసుసంభృతో నిటులు నాయను నాయము యంచు భీతియై. 480

— * మధురగతిరగడ *—

శివ శివ శివ శివ శివ శివ శంకర!
శివ శివ శివ శివ! శివమునికింకర!
కవిజననుతపద కంజసముజ్జ్వల
రవిశశినయన! హిరణ్యతనూజ్వల!
శ్రీకర! దయ నిటు చిమ్ముము నావయి
వీక నసురఁ దెగ వేయుము ప్రావయి
తేఱువఁ గొనుమీ దివ్యచిత్తమున
నీ కెవ రెదురు త్రినేత్ర! మొత్తమున

నీపదంబులకు । నెయ్యంబు మొరసెద
నాపదల్ బాపిన । నభవా! దక్షేద
వాదమేల? పెఱవానికిఁ జిక్కుదు
మీఁదటఁ గనుఁగొన । మిత్తికి డక్కుదు
తలలొనఁజాల నధర్మము చేవర!
యలవునఁజేరి కృపాకర! పోవర
శంకర శంభో! । శరణుఁ జేసెదను
పంకజారిధర! । పదము డాసెదను
సంకటహర! నిను । సారెకుఁ దలఁచెద
హంకృతివిడి నీ । యమృతులఁ గొలిచెద
కావఁగరావే । కరుణాపూర్ణ!
ప్రోవఁగ నీవే । పూరితకీర్తి!
నానేరమినిఁ గనందగ దిత్తువు
నీనెఱిఁ దప్పిన । నీల్గును బిత్తరి
నీవే త్రాతవు । నీవే నేతవు
నీవే దాతవు । నీవె విధాతవు
భక్తురాల నీపాలఁబడితి నిఁక
శక్తివతి! వే । సాఁతము గొంకక
యెప్పరికించిన । నొప్పునె నీకది
తప్పదు నీకిఁక । దారసింప కిది
రమ్మిఁక రమ్మిఁక । రాజభూషణుఁడ!
నమ్మితి నిన్నా । మ్నాయభాషణుఁడ!
గౌరీకాంతుఁడ! । కలుషవిదారుఁడ!
శ్రీరమణాదిక! । చిత్తవిహారుఁడ!

—* శివుఁడు రక్కసునిఁ జంపి ఋషీకకు వరంబు లిచ్చుట *—

గీ. ఆర్తితో నిట్లు వేడఁగ । హరుఁడు వేగ, భక్తరక్షణదాక్షిణ్య । భంగులలర
వచ్చియసురనువీక్షింప । భస్మరాశి, యయ్యెఁ బలలాశి దత్క్షణం । బందెయచట,

వ. అంత శివుఁడు ఋషీకకు గాంచి

క. కోరినవరము లిచ్చెద, నీరజదళనేత్ర! సుకృతనిశిచరిత్రా!
ధీరమతి! యడుగుమన నెదఁ, జేటి ప్రణుతి నిరతమతినిఁ దెఱవ యిటులనెన్.

క. బ్రదికించినాఁడ వీశ్వర!, సదయహృదయ! జేవ జేవ! శరణావనసం
పదుదార! దీనబంధూ!, మదమెత్తిన యసురఁ గడపి మాన్పితి వార్తిన్.

చ. ఇఁకను పరంబు లేటికి మహేశ్వర! యైనను నీదు పాదసే
వకమతి నీయు మెప్పు డన పాయముగాఁగ జగంబులేల ను
త్సుకత వసింపు మిందనుడుఁ దోడన యీశ్వరుఁడున్ దయామయా
త్మకుఁడయి లింగరూపమునఁ దా వసియించె వనస్థలంబునన్. 486

వ. అఖిలజనానందకరంబగుట నాలింగంబు నందికేశలింగంబని పేరొందె నంత గంగాదేవియునున్ దారసించి యమ్మానిని కిట్లనియె

క. అమ్మరొ! తావకసుతుఁ, శర్మ్మునకే నెంతయున్ ముదంబుపడితి వ
ర్షమ్మున నొకతడవ త్వదీ, యమ్మగు మజ్జనమునొప్పు నప్పలనుండున్. 487

వ. ఈనాఁడు వైశాఖశుక్లసప్తమి యగుట నేఁటి నీదినంబంది తీర్థంబునందుఁ బ్రవేశించి యమ్మహానుభావుఁడు చనుదునని యంతర్ధానంబుఁజెందె నిట్లు నందికేశలింగోత్పత్తియును నర్మ్మదా తీర్థంబునందు గంగాప్రాప్తియును మీకెఱిఁగించితి నిఁ కహరీశ్వరలింగచరిత్రంబు నెఱిఁగించెదఁ వినుండని సూతుండు మునుల కిట్లనియె. 488

— * హరీశ్వర లింగము *—

ఉ. సర్వజగంబులేలు నలశౌరి నిశాచరమండలిన్ నిజా
ఖర్వపరాక్రమోగ్రతనిశాతమలయం బొనరించుచుండినన్
గర్వముతోడ వారు సురశాండముఁబట్టి వలార్చుచుండఁగా
నోర్వఁగలేక లేఖలు రహస్యమునన్నిటి వెన్ననీఁజేరి యూర్తులై. 489

క. తమగోడు విన్నవించి ర, యమునన్ రక్కసులపీచమడఁచి జగములన్
మమునాఁతమనుచు వేడుడుఁ, గమలాకాంతుండు వెరవుగాంచకకించన్. 490

ఉ. ఎందఱిఁబట్టి చఁపిన రణోధ్యులు రాక్షసవర్యు లేచి యీ
చందము వేల్పులఁ గలఁచి సర్వజగంబుల కార్తిసేయుచున్
ముందుకు వచ్చుచుండిరి యమోఘతరంబగు నాయుధంబులే
కిందటి నెట్టు లాజి సమయింతు గడింతు జయశ్రితోన్నతుల్. 491

క. అని యుదీఁదలపోసి వెసన్, జన్నికైలాసాద్రిఁజేరి ♦ శంకరు నెదలోఁ
గొని పార్థివలింగమునకుఁ, గనకాబ్జసహస్రపూజఁ ♦ గావింప నొగిన్. 412

మ. ఒకనాఁ డీశ్వరుమాయఁజేసి హరి దా ♦ నుగ్గార్చియుండున్నవే
ళకు నంభోజమొకండు దక్కువగుడున్ ♦ లక్ష్మీశ్వరుం డీ జగ
న్నికరంబంతయు దివ్యదృష్టిఁగని యన్నీరేజరాజంబుఁ గా
నక యాశ్చర్యభయంబులొంది పెలుచన్ ♦ ధైర్యంబుతో నంతనే. 493

—* విష్ణుమూర్తి శివలింగమునకు నేత్రకమలంబు నర్పించుట *—

క. సునిశితములైన గోళులఁ, దన నయనాబ్జంబు వ్రచ్చి ♦ దండధర హరా
ర్చనసల్పుడు హరుఁడు ముదం, బునవచ్చి యభీష్టమడుగుఁము హరి! యనంగన్.

మ. జలజాతుండు శివున్ గనుంగొని కడున్ ♦ సంతోషమున్ జెంది వే
ల్పులదుఃఖంబులు కల్వభుక్కుల యఘం♦బుల్ దెల్పి యల్వాయుధం
బుల నద్దైత్యులఁ దీర్పరాముకిఁ గృపాం♦భోధీ! జగద్రక్షకై
బలవంతంబగు నాయుధంబు నిడుమా! ♦ ప్రార్థింతు నంతేనియున్, 495

—* శివుఁడు విష్ణుమూర్తికి సుదర్శనము నిచ్చుట *—

*క. అనదేవదేవుఁ డెంతయుఁ, దనమనమున నలరి సర్వ♦దానవపటలీ
హాననచణంబై న సుదర్శనమను దివ్యాయుధము నొ♦సంగి యిటులనెన్. 496

ఉ. ఎందఱి మీఁదవేసిన ర♦మేశ్వర! మీతి క్షణంబులోన నా
యందఱిఁదున్మి తావకక♦రాగ్నిమునందుఁ బ్రవేశమొందు ము
ప్పొందఁగనీక నీకు ముద♦మొందఁగఁజేయు ధరింపు మింక నీ
కుం దెడబాయు లోకముల♦కున్ సుఖమున్ బొనరింపు దీనిచే. 497

క. మతియును వరంబు లిచ్చెద, సరసీరుహనయన! యడుగు ♦ జంగక యన నా
హరి మురిసి ప్రొక్కి యడిగెను, బరమేశ్వర! నీదు పాద♦భక్తినిడు మొగిన్.

వ. వెండియు మత్సమర్పితంబగు నీ పార్థివలింగంబందు నిచ్చలు సాన్నిధ్యంబు నెరపు
మని యర్థించిన శంకరుఁడు తథాస్తని యట్లొనర్చి యంతర్ధానంబునొందె నంత

---

* శివపురాణే కోటిరుద్రసంహితాయాం షట్త్రింశదధ్యాయే—

శ్లో॥ ఏవమాకర్ణ్య దదౌచక్రం । సూర్యాయుత సమప్రభం । సుదర్శనం స్వపాదోత్థం । సర్వశత్రు వినాశనం ॥ విష్ణుర్బాఢి మిత్యుక్త్వా । జగ్రాహోదఙ్ముఖస్తదా । నమస్కృత్య మహాదేవ । మిత్థం వచన మబ్రవీత్ ॥

మాధవుండలరి చని దుష్టదైత్యసంహారం బొనరించి లోకరక్షణంబొనర్చుచుండె
నిది హరీశ్వరలింగచరిత్రం బీక గోకర్ణేశ్వరచరిత్రంబుఁ జెప్పెద నాకర్ణింపుఁ
డని సూతుండు మునుల కిట్లనియె. 499

— * మహాబలేశ్వరలింగము - గోకర్ణము * —

క. గోకర్ణస్థలమహిమము, గోకర్ణేశ్వరమహిమము ♦ గొనకొని నుడువన్
గోకర్ణుఁ డై వేయుఁడు, నాక యొయురులు వలఁతు లవనిఁ ♦ గలరె మునీంద్రుల్!

క. శివలింగకోటు లచ్చట, భవభంజకతీర్థకోటి ♦ పాతకకోటిన్
దవుదవ్వున నవియించును, శివసాయుజ్యాకారసిద్ధి ♦ సేకుఱఁజేయున్. 501

వ. అందు

చ. కమలజవిష్ణుముఖ్యసుర♦కాండహితార్థముగాఁగ రాక్షసో
త్తముఁడగు వజ్రకంఠుని యు♦దాత్తతపఃఫలమై గణేశదో
కమలయుగప్రతిష్ఠ నొరిఁ ♦ గాంచినయట్టి మహాబలేశలిం
గము సకలాఘపుంజములఁ ♦ గ్రచ్చఱఁ బాయఁగఁజేయు రూఢిగన్. 503

క. ఆ పాతాళభువనముల, నేపొప్పఁగ నాకమించి ♦ యెలరుటచేఁ దా
నోపె మహాబలుఁడను ప్రథ, కాపరమేశానలింగ ♦ మచ్చోట సిరిన్. 503

గీ. కృతయుగంబున సితము లో♦హితము త్రేత
ద్వాపరంబునఁ బీతమం♦త్యయుగమందు
శ్యామలంబయి రాజిలు ♦ నా మహాబ
లేశలింగము వినుఁడు ము♦నీశులార! 504

శా. శ్రీనాథుండు విరించి వాసవుఁడు వి♦శ్వేదేవులున్ దస్రులున్
భానుద్వాదశకంబునున్ వసువులున్ ♦ బంకేరుహారాతినా
నానక్షత్రములున్ మరుత్తులు విమా♦నస్థాయులై నిచ్చల
న్యూనప్రీతిని బూర్వగోపురమునన్ ♦ ధ్యోజింతు ధ్యానంబులన్. 505

గీ. అసుర రుద్రగణంబులు ♦ యముఁడు మిత్రి, చిత్రగుప్తుఁడు పితరులు♦ మిత్రభానుఁ
డల్లి దక్షిణగోపుర ♦ మాశ్రయించి, భజన మొనరించుచుందురు♦ భక్తిమీఱ.

క. వరుణుండు సరిత్పతియును, సరిదగ్రణులల్ల జహ్ను♦జాప్తృతులు శం
కరు నిచ్చలుఁ గొలుచుచు నుం,దురు పశ్చిమగోపురమున♦దోరపునిష్ఠన్

గీ. వాయుదేవుఁడు ధనపతిభద్రకాలి, చండికయు మున్నుగల్గుప్రశస్తమాతృ
కలు నుదగ్ద్వారమందొప్పికడిందిభక్తిఁ, గొల్తురు మహాబలేశ్వరుఁగూర్మపీఠి

క. గరుడులు గంధర్వులు కిన్నరులును గుహ్యకులు చారణప్రముఖులు కిం
పురుషులు సిద్ధులు విద్యాధరులు మహాబలునిఁ గొల్చెదరు సతమర్థిన్. 509

క. బేతాళులు పిశితంబులు, భూతంబులు భీతిజనకభూరిబలసం
ద్దైతేయులు శేషపశ్చిము, ఖాతతఫణిపరులు గొలుతురా హరునెపుడున్. 510

చ. కొలిచినవారి కెల్లరకుఁ గొంగున బంగరు తా మహేశ్వరుం
డలఘుతరేప్సితార్థముల నారసి యైహికపారమార్థికం
బుల నిడుచుండు నందుఁ దవమున్ బొనరింతురు పల్వు రమ్మహా
బలశివలింగమున్ గుఱిచిపల్కుదురార్యులు మోక్షదాతఁగాఁ. 511

గీ. మాఘకృష్ణ చతుర్దశీ మహితపర్వమున మహాబలపూజనమున సమస్త
పాపులెల్లరు మోక్షంబుబడయుదురు దిదృక్షనే తెంతు రఖిలదిగ్దేశజనులు. 512

క. స్త్రీలుం బురుషులు వృద్ధులు, బాలురును వితంతువులును బణ్యస్త్రీలున్
నాలుగు వర్ణంబులవా, ర్జాలఁగ శివరాత్రి కటకు సాఁగెద రెలమిన్. 513

గీ. వచ్చి దేవేశు వీక్షించి వైభవమునఁ
గొలిచి కృతకృత్యతన్ గాంతు రెలమి కలిమి
నొక్క చండాలి శివలోక మొందె శర్వ
రాత్రి శివపూజ యొనరించి రాణగదుర. 514

వ. అనిన నూతునకు మహాత్మా! చండాలి యెట్లు శివపూజనొనర్చి శివలోకం
బున కేగెనో అయ్యితిహాసం బానుపూర్విగ నెఱిఁగింపుమని మును లనుటయు
సూతుం డిట్లనియె. 515

— * సోమినీ చరిత్రము * —

క. చండాలి పూర్వమం దొక, దండిద్విజన్మాగ్రణికి సుతయయి పొడమె నా
తండును సోమిని యని మేల్, నిండారఁగఁ బేరుపెట్టి నేటుగఁ బెంచెన్.

గీ. యుక్తవయసొందియున్న నయ్యవిద కర్తృ
డైన వరుఁదెచ్చి తగ వివాహంబు నెరపి

విభుని యింటికిఁ బంప నఁ వ్వెలఁది మగని
తోడ నిష్టసుఖంబు లొంఁదఁ వసించె. 517

గీ. అంతఁ గొన్నిదినంబుల ♦ కాపె పూర్వకర్మవశమునఁజేసి మఁగండు రుజను
డనిమృతిఁజెందెనాపై వైధవ్యమొందెఁ, బఱచుఁదనమున నెల్లరుఁ ♦ బాపమనఁగ.

క. కొన్నాళ్ళవఱకు సోమిని, యున్నతిఁగాఁ గాసరాక ♦ యున్నతమతితో
పున్నెపుఁద్రోవనెమలఁగెను, మిన్నగ బందుగులుఁజెలులు ♦ మెచ్చఁగఁదన్నన్.

వ. అంతఁ గొన్నిదినంబులకు

క. సిగసిగలాడెడు మేనను, నగులేమొగమును ప్రభిక్ష ♦ణము పెరుఁగుపసం
దగుఁగుబ్బదోయి పిఱుఁదును, దగుసోమిఁగని మరునకుఁ ♦ దలికిరియువకుల్.

వ. అంతినాపెయు,

గీ. చక్కఁదనమొప్పు నొడలు సొం♦పెక్కఁ. లేత
ప్రాయమునుజెంది మన్మథ ♦ భల్లములకు
మదినిఁ గాపాడఁజాలక ♦ బెదరి సరసఁ
జేయ యువకులతోఁ బొందు ♦ చేసెనంత. 521

క. చాటుగఁ గొన్నాళ్ళిటు విట,కూటముతో సురతగోష్ఠిఁగూడుచుఁదమిమై
బోటి చరింపుచునుండఁగ, కీటపడియె నందఱకును ♦ డెఱవతెఱఁగొగిన్. 522

వ. అంత.

చ. కులజనులెల్లఁ గూడుకొని ♦ కూడనితెఱ్వునఁజేరి యిట్లు ని
ర్మలమగు నన్వయంబునకు ♦ మచ్చ పొసంగఁగఁజేసి తోసి! వుం
ళ్ళలి! మదమెక్కి యుంటివిఁక ♦ మాకును మీకును బొత్తుగాదు నీ
వలసిన చోటికేఁగుము జ♦వంబుననంచు మహాగ్రహంబునన్ 523

ఆ. కొప్పుఁబట్టి యీడ్చి♦కొనిపోయి యూరికి, దవ్వుగాఁగ విసిన♦తలముఁజేర్చి
యందవిడిచివచ్చి♦రా బ్రహ్మకులజులు,పొలఁతి యచటదెసలఁ ♦గలియఁజూడ.

— * సోమిని శూద్రునకు భార్యయగుట *—

చ. ధనికుఁడు శూద్రుఁడొక్కరుఁ డు♦దారుఁడు దత్సమయంబునందు న
వ్యసపదమందునుండి తన♦వాసముఁ జేరఁగఁ బోవుచుండి రో

దన మొనరించుచున్న నల । తన్విని బ్రాహ్మణము త్తకాశినిన్
గని మరులొంది తారసిలి । కాంతకు నిట్లని పల్కె నింపుగన్. 525

ఉ. ఎవ్వరిదాన? వొంటరిగ । నెంతయు ఘోరనగప్రదేశమం
దెవ్వరు నిన్నుఁ ద్రోసిచని । రిట్టులఁ గట్టఁడి పూనికతోడ వా
రెవ్వరుగాని యేమిపని । యేమఱుపుఁబోవిడి వేగిరంబు నీ
వివ్వనిఁబాసి నామనికి । నిప్పుడు రమ్మిఁక నాకు భార్యవై. 526

గీ. అనిన విని సోమినియుఁ జేయు । నదియు లేక
యనుమతిన్ జూవ నాతఁడు । హరుసమొంది
వేగఁ దోడ్కొనిపోయి య । వ్వెలఁది నాలుఁ
జేసికొని యిష్టసుఖములఁ । జెందుచుండె. 527

క. ఆ సోమిని యా వృషలుని, చే సుతులను సుతలఁ బడసి । చెలఁగి పిశితమున్
వాసిగ మెక్కుచుఁ బలుతీ, ర్థాసవములఁ ద్రావుచుండె । నహనుల రేలన్.

వ. ఇట్లు గొంతకాలంబు జరిగినమీఁద నొకనాఁడు

చ. పనివడి యొక్కయూరికి స్వ । వల్లభుఁ జేయుఁడు రేయి సోమినీ
ననిత గడున్ యథేచ్ఛముగ । వారుణిఁ బానముచేసి యామిపా
ర్థినియయి వత్సులో గొఱెలు । ధేనువులుండెడు గోష్ఠమొంది లే
గను దలఁదున్మ ఖడ్గమునఁ । గైపునఁ గానక యద్ది కూయిడన్, 529

గీ. చంపి నెలవునకున్ గొని । చని యటన్ బ్ర,దీపకాంతికి లేఁగఁగాఁ । దెలిసి యులిసి
'శివశివా' యని యించుక । సేవు చింత, చేసి యామీఁద వంటచే । సికొని మెసవె.

— * సోమిని అంధచాండాలియై పుట్టుట *—

గీ. అంతఁ జిరకాలమునకు రో । గార్తయగుచు
సోమిని లయించె గాలుఁడ । భ్యాము దురిత
ములకుఁ దగినట్లు నిరయబా । ధలను గుడిపి
కడకుఁ బుల్కసయోనిలోఁ । బొడమఁజేసె. 531

గీ. అందు జన్మాంధయై నిక్క । స్తాతిమూఢ, మూ ర్తియై బొగ్గు వన్నియఁ । బోలిచెనద్ది
తల్లి గర్భంబులోనున్న । తతినిఁదండ్రి, సమసెఁ బుట్టుకతోడనే । సమసెఁదల్లి. 532

ఆ. ఇరుగుపొరుగువార లింతయెంగిలిగంజి, కూడువేయ గతిలొనుచుబ్రతికె
నంతఁ గుష్ఠరుజ్మ లార్తనాయంధను, బెండ్లియాడఁడయ్యె బేర్మినెవఁడు. 533

శా. ఆకటమాడుచుండి యొక యష్టినిజేకొని మాలవాడలో
జీకుది యెంగిలన్నమున జీవనమొందుచుఁ జాలకాల మ
ల్లే కడపెన్ వయస్సుడిగె నెంతయు వార్ధక మేగుదెంచె జీ
కాకును జెందుచున్ గడుపఁగన్ విలపించుచునుండె నార్తయై. 534

—* అంధచాండాలి గోకర్ణక్షేత్రమునకుఁ బోవుట *—

గీ. అంత శివరాత్రి యేతేర నద్ది యందు, భక్తి గోకర్ణమున కేగు వారినరసి
వారితోఁబయనముచేసి చేరెనటకు, నశనవసనంబులందలి యాసఁజేసి. 535

క. శివరాత్రి సంత్యజాతి, స్థవిరాంధ గడున్ క్షుధార్తిఁదహతహపడి యు
త్సవమున కేతెంచిన మా, నవబృందమునరసి యాచనను సల్పెనిటుల్. 536

సీ. కమికెడన్నముఁబెట్టి కావఁగా బూనుఁడు, మ్రొక్కు లడ్డులకివే పుణ్యులార!
అడుగుటే యాలస్య మట్లు దీనులమొఱ, లాలించిసాఁకు ధర్మాత్ములార!
చేతికడ్డములేక చెలఁగి దానముచేసి, పేదసాదల నేలు పెద్దలార!
ఆకలిగొన్న దీనాత్మల మొఱములఁ, గానక ప్రోచెడు గణ్యులార!

ఆ. కనులురెండులేని కడిందిముసలిదాన, దిక్కులేని చెడ్డ తెవులుదాన
నన్నువట్టె సురుఁగుచున్నవి ప్రాణంబు, లన్నమొసఁగి ప్రోవుఁడన్నలార!

మ. అని యిబ్భంగిగ నద్ది యాత్రికసమూహంబున్న చోట్లందు య
ష్టిని నూతంగొని సోలుచున్ బడుచు గించిత్తేని నెందన్నముల్
గనదయ్యెన్ శివరాత్రి నెల్లరును గోకర్ణేశు నర్చించి వ
స్తుననుంటన్ శివరాత్రిఁ బస్తమరె నచ్చో నాశ్వపాకాంధకున్. 538

వ. అంత

గీ. అనఘుఁ డొక్కఁడు చండాలి యార్తరవము
విని తనదు హస్తమున నున్న బిల్వదళము
దాని చేవేయ భోజ్యంబు గాని దగుట
నది విసరివేయ శివలింగమందుఁ బడియె. 539

క. దాన శివరాత్రివ్రత మ,ద్దానికి లభియించె నంతఁ ♦ దమి ముగియఁగ న
బ్భానుఁడుపొడుచుడు నది య,చ్చో నశనము దొరకదనుచు♦శ్లోకముతోడన్.

— * అంధచాండాలి మృతిఁజెంది శివలోకమున కేగుట *—

క. తనయూరికిఁ జనఁబో దెరు,వున నడుగడుగునకుఁ బడుచు ♦ రొప్పుచు నొకచో
టనుబడి యసువుల విడిచెను, పినాకి గొనితేర దాని ♦ భృత్యులఁ బనిచెన్.

వ. వారును జంద్రభాస్వరంబగు విమానంబుఁ దెచ్చి యచ్చండాలికి దివ్యరూపం
బును దివ్యనస్త్రీభరణగంధమాల్యాదులొసంగి సత్వరంబు శివలోకంబుఁజేర్చిరి
పూర్వభవంబున వితంతుబంధకియై కులంబుఁబాసి జఘన్యుఁడై జేవట్టి మధు
మాంసాహారయై గోహత్యనొనర్చినపుడు వ్యసాదంబున " శివ శివా " యని
రెండుతడవ లుచ్చరించుటఁజేసి యానుకృతంబున నీజన్మంబున గోకర్ణంబుఁజేరె
నిందు శివరాత్రియం దుపవాస జాగరణంబులును శివపూజయు యాదృచ్ఛికం
బుగ లభించుటచే శివలోకంబుఁజేరి తత్పుణ్యఫలం బివ్వటివఱ కనుభవించు
చుండె నిదియెల్ల సజ్ఞానకృతంబై యిట్లొసంగె నిఁక జ్ఞానంబున మహాబలేశ్వరా
ర్చనం జొనర్చిన వారి కెట్టిసిరి వట్టునో యారయుం డిట్లు మహాబలేశ్వరలింగ
మహత్మ్యంబు దెల్పితి నింకను నద్భుతంబగు తద్విభూతి నే వక్కాణించెద
ననిన సూతుం డిట్లనియె. 542

— * మిత్రసహోపాఖ్యానము *—

క. శ్రీకాంతావాసంబగు, సాకేతపురంబు మిత్రసహుఁడను నృపుఁ డి
హ్యాకుకులోద్భవుఁ డేలు న, లోకపరాక్రముఁడు శూర♦లోకస్తుతుఁడై. 543

క. నలుసకు దమయంతి యటుల్, వెలసెను మదయంతి నృపతి♦వీరుని సతియై
లలితగుణరత్ననిధియై, విలసితధర్మిష్ఠయై వి♦వేకవతియునై. 544

గీ. అనృపుండొక్కపరి మృగ♦యార్థ మటవిఁ, జేరి విహరించుచుండి దు♦శ్శీలు సాధు
దుఃఖకరు నొక్కరక్కసు♦దొడరి చంపె, నంత నవ్వానిసోదరుం♦డలుకఁజెంచి.

క. మోసంబును బన్ని యనా,యాసంబున నఱకి దుఃఖ ♦ మర్పించుట యే
వాసి యని యెఱిఁగి వినతుం,డై సేరఁడు తోడు నూచి ♦ యాదరమొప్పన్.

గీ. తనకు వాని మహానసా♦ధ్యక్షునిగ నొ,నర్చి యవ్వనిఁ గొన్నిది♦నంబు లుండి
తిరిగి దనరాజధాని కే♦తెంచుటయును, వైతృకము దారసించినఁ♦బరమభక్తి.

చ. అనఘుని నవ్వసిష్ఠమని ♦ నవ్వయదేశికునిన్ నిమంత్రితున్
బొనరిచి శ్రాద్ధమున్ గలుపఁ బూన నరామిష మొక్కశాకమం
దనువుగఁగూర్చి వండి మనుజాదుఁడు వడ్డనచేసి తాఁ దొలం
గెను ముని దాని చొప్పరసి ♦ కిన్క సహింపక తేని కిట్లనెన్. 548

— * వశిష్ఠమని మిత్రసహుని నెపించుట *—

క. మనుజాశనుఁబలె నీవీ, మనుజక్రవ్యంబుఁ దెచ్చి ♦ మాకర్పింపన్
జనునే నీవిటు వేగమె, మనుజాశనుఁడ వగుమింక ♦ మదము దిగంగన్. 549

చ. అని శపియించి యద్ది మనుజాధిపకృత్యముగాక లాతియూ
దనుజనికృత్యమం చెఱిఁగి ♦ దారుణశాపము ద్వాదశాబ్దముల్
దనుక సహింపఁజెల్లు నవలన్ మరిలన్ నరపాలమూర్తివౌ
దనె నృపుఁడెల్ల నారసి జలాంజలిఁబూని గురుఁ శపింపఁగా. 550

చ. నిలిచినయంతఁ ద్రదమణి ♦ నీరజశత్రు కడున్ భయంబుతో
వలదు మహాత్మ! నీగురుని ♦ వంచనసేయఁగ నోర్వుమంచు నం
ఘులఁబడి వేడ నామెనుడిఁ ♦ గూర్చినప్రేముడి నల్కఁబాసి త
జ్జలములనాత్మపాదములఁ ♦ జల్లికొనెన్ గడు ధీరచిత్తుఁడై. 551

— * మిత్రసహుఁడు కల్మషపాదుం డగుట *—

క. పదములు గల్మషమొందిన సదయుఁడు కల్మషపాద♦సంజ్ఞన్ బడసెన్
బదపడి గురుశాపంబున, నదరిపడుచు ఘోరదనుజు♦డై పురిఁ బాసెన్. 552

చ. అడవికిఁ జేరఁబోయి గవయంబుల నేనుల లొట్టిపిట్టలన్
గడిఁదివృకంబులన్ బులుల ♦ ఖడ్గమృగంబులఁ జెండి మెక్కుచున్
గడువడి క్రూరులెక్కుచు వికారముగాఁ బరుగెత్తుచున్ వడిన్
మిడిమిడిచూపులన్ గనుచు ♦ మిత్తివలెన్ జరియించుచుండఁగా. 553

వ. ఒక్కనాఁడు

క. ఒకచో నేఁబాయనుదమి, మకరాంకక్రీడఁ జెనఁగు ♦ మానికులకుమా
రకమిథునముఁ బొడగని యమ, తకసన్నిభుఁ డాపలాశ♦నపృముఖుఁడొగిన్.

గీ. మృగకిశోరంబుఁ బులి పట్టి ♦ మింసపుపోల్కి
సతికవుంగిట నొదిగిన ♦ సన్మునినుతు

నొడిసి తినఁబూన నసురపు ♦ నడలి మాని
సతి యిటులు ప్రార్థన నొనర్చె ♦ సత్వరముగ. 555

—* బ్రహ్మరాక్షసుఁడైన కల్మషపాదుఁడు మునిపుత్రుఁ జంపుట *—

చ. వలదు మహాత్మ! నావిభుని ♦ శాల్యనయస్కుని సాధువృత్తునిన్
బొలియఁగఁజేయ కిప్డు తినఁ♦బూనుటెడన్ ననుఁ జంపి మెక్కుమం
జలి యొనరించెదన్ విడుము ♦ చక్కఁగ నావిభు నన్న నాతఁడున్
దలఁకక చంపి మెక్కి చనెఁ ♦ దన్వి గడున్ విలపింప నార్తయై. 556

ఆ. అంత మానికాంత♦యప్పలాదునిఁజూచి, నీవు నారిఁజేరి ♦ భావజన్మ
కేళిఁదేలు నెడల♦ఁగాలంబుఁజెందుదు, వనుచు శాపమిచ్చి ♦ యతిరయమున.

తే. మగనియస్థుల నెత్తి యు♦మ్మగువ చితినిఁ
గూర్చి యగ్నిఁబ్రవేశించెఁ ♦ గుందుమాని
అంత నసురపు శాపాంత♦మగుడు మగుడ
నాత్మరూపంబు పాపింప ♦ నరిగెఁ బురికి. 558

తే. అందు సమస్తనాగరక♦ప్రజను లా నృపచంద్రుఁజూచి యా
నందముఁజెంది యుత్సవ మొ♦నర్చిరి రాజవరుండుఁ బేర్మిమై
నఁదటి గారవించె నిశి♦యందు రతిప్రియుఁడై నిజాంగనా
మందిర మొంద నాపె ముని♦మానినిశాపముఁ దెల్పి కుందుచున్. 559

—* మదయంతి భర్తకు మునిసతీశాపంబుఁ దెల్పుట *—

క. తా వైధవ్యభయంబున, భూవిభు వారించె నతఁడు ♦ పొగిలి కడువగన్
దా వైరాగ్యముఁజెంది మ♦హావిపినస్థలినిఁజేరి ♦ యుండి యుండెన్. 560

త. మునిసుతుఁ జంపిన యఁదలి, ఘనదుర్మితబ్రహ్మహత్య ♦ గడలికొని నృపున్
వెనుకొని వేధింపఁగఁజో, చ్చిన నృపవరుఁ డెంతయేనిఁ♦జింతిలె మదిలోన్,

మ. పలుతీర్థంబులఁ గ్రుంకి నెంతయును దీ♦వ్యన్మంత్రయోగంబులన్
సలిపెన్ బెక్కువ్రతంబులన్ మఖములన్ ♦ సమ్యగ్విధానంబు శో
భిల గూర్చెఁ ముని హత్య యించుకయునున్ ♦ బీభోక బాధింపఁగాఁ
దలఁకుఁ జెంది యయోధ్యఁజేరె మరలన్ ♦ ధాత్రీశ్వరుం డార్తుఁడై. 563

క. అందును బాహ్యోద్యానము, నందుఁ బసన్ జేసియుండ ♦ నచ్చోటికి మా
నీందుఁడు గౌతముఁ డతులా, నందుఁడు చనుదేర మనుజ♦నాథుఁడు వేర్మిన్.

క. కని యర్ఘ్యాది సపర్యను, బొనరించి నతిచేసియున్న ♦ భూభుజుఁగని య
మ్మునిఁ గుశలమడుగుటయు వే, డిని నరపతి నిశ్వసించి ♦ డిల్లవడి కడున్. 564

గీ. తనయవస్థను మాని కం♦తయును దెలిపి
నిష్కృతినిఁగోరి వేఁడ మా♦నికులచంద్రుఁ
డరసి కరుణాంతరంగుఁ డై ♦ యనియెనిట్లు
బ్రహ్మహత్యాభిభూతుఁ డౌ ♦ పార్థివునకు. 565

శా. గోకర్ణంబున కేగు వేగ మచటన్ ♦ గోరాజవాహుఁ డగుచున్
శ్రీకల్యాణకరున్ మహాబలశివున్ ♦ సేవింపు మీ బ్రహ్మహ
త్యాకాలుష్యము నాశ మొందు సుఖముల్ ♦ దై వాఱు సర్వేశ్వరుం
డే కాకారముతో నటన్ దనరు భూ♦మీశానచూడామణీ! 566

క. అన విని సంతుష్టుండై, మునిసెలవున్ గొని ప్రయాణ♦ము సలిపి యటకున్
జని కొల్చి మహాబలుఁ డ, ద్భుతకృప ద్విజహత్యఁ బాసి♦కనియెన్ ముదమున్.

వ. అంతి నచ్చటఁ గొంతకాలంబు వసించి మరల సాకేతపురంబుఁజేరి వశిష్ఠప్రవే
శంబున మదయంతియందు వంశకరుండగు నొక్కపుత్రునిఁ బడసి రాజ్యంబుఁ
దద్వశంబుఁజేసి శివానుగ్రహంబున మోక్షంబుఁ బొందె నిట్లు మహాబలేశ్వర
లింగమాహాత్మ్యంబుఁ జెప్పితి నిఁక నేమి వినఁగోరుదు రన మునులు మహాత్మా!
శివరాత్రివ్రతవిధానంబును దద్భక్తోపాసకభక్తచరిత్రంబు నిఁక నొండు సెల
వీయుమన సూతుం డలరి యిట్లనియె. 568

....* శివవ్రతములు *....

క. మును విష్ణునకు మహేశ్వరుఁ, డనురాగముతోడ నీ వ్రతా♦నుక్రమ మం
తను జెప్పె హరియు నారద, మునికి నుడువ నతఁడు లోక♦మున కెఱిఁగించెన్.

వ. నేనును మద్దేశికుని యువదేశంబు నొందినయట్లు మీకుఁ జెప్పెద,

చ. ఏనుఁడు శివార్చనం బఖిల ♦ వేళలయందును సల్పుఁజెల్లు నై
నను రజనీముఖంబుల నొ♦నర్చుట యెంతయు శ్రేష్ఠభాజకం
బనియును సోమవారమున ♦ నష్టమి నాశివరాత్రియందు నిం
కను బరమోత్తమం బనియ ♦ గాటముగా వచియింతు సన్మునుల్! 570

క. వదీ శైవవ్రతములు సె, వ్వందు రుత్తమమునులు భుక్తిముక్తిప్రదముల్
ముదమున నవ్వానీ నొన, ర్వ్వాదగున్ హితకాములైన వారలు ప్రజమిన్. 571

క. అష్టమురాత్రి భోజన, మిష్టంబుగ నేయవలయు ♦ నెల్లరునున్ గా
లాష్టమి మానఁగవలె వి, స్పష్టముగా భోజనమును ♦ బావనమూర్తుల్! 572

క. శితపక్షైకాదశి నుపి, హితముగ నన్నంబును భుజి♦యింపఁ దగదిఁకన్
శివపక్షైకాదశి, హితవుగఁ గుడుచుఁడు భజించి ♦ యీశ్వరు నిశలన్.

గీ. రహిని శుద్ధత్రయోదశి♦రాత్రి శివునిఁ
గొలిచి కుడువఁగఁదగు ధర్మ♦గోప్తులార!
అసితపక్షంబునందైన ♦ నభవభక్త
వరులు మానఁగవలె జగ్ధి ♦ భరమునాక. 574

గీ. సోమవారంబునందెల్ల♦యామినులనె, శివునిఁబూజించి భజియింపఁ♦జెల్లు నీవ్ర
తంబులందెందు శైవులఁ♦దనదుశక్తి, కొలఁది సావడఁజేయఁగఁ♦గూడు నెప్పుడు.

ఉ. ఐహికపారమార్థిక ప్రశేయంబుఁ గోరువార లీవ్రతంబుల నాచరింపవలయు నట్లు
వ్రతంబు లొనర్పనివారలు దస్కరులై జనియింతు రిఁకను ముక్తి నాలుగు
తెరువు లుపదేశింపఁబడియె నవ్వి వినుండు. 576

క. శివపూజ రుద్రజపమును, శివతిథి నుపవాసమును బ్రసిద్ధంబగు నా
యువిముక్తనగరి మరణము, నివి నాలుగు మోక్షధనము ♦ నిచ్చుఁ బ్రజకిలన్

గీ. అష్టమియు సోమవారంబు ♦ నసితపక్ష, మందలి చతుర్దశియు శివ♦హార్షకరము
లందు శివరాత్రి యున్నతం♦బైయలరుట, నావ్రతం బెల్లరకు ముఖ్య♦మై తనర్చు

— ❁ శ్రీ శివరాత్రివ్రతవిధానము ❁ —

వ. అందును

గీ. మాఘకృష్ణచతుర్దశి ♦ మాన్యతను ద
నరు మహాశివరాత్రి నం♦జ్ఞను ధరించి
అర్ధరాత్రిని వ్యాపిం♦చు ♦ నదియె గ్రాహ్య
మితర మగ్రాహ్యమని యెల్ల ♦ రెఱుఁగవలయు. 579

గీ. ఆ మహాశివరాత్రియం ♦ దఖలజనులు, శివసమర్చావ్రతంబును♦జేయవలయు
నద్ది ప్రమథులప్పుడే♦ప్పుడ ♦ నవధరింపుఁ, డీరు తత్పరమతులై♦మీఁదులార!

చ. తెలతెలవాఱ లేచి కడుఁ ♦ దేకుఁవతోడుత మజ్జనాదులన్
సలిపి శివాలయంబునకుఁ ♦ జక్కఁగ నేగి శివున్ బరాత్పరున్
జలనము లేనియట్టి మది♦ చండము పొందఁగఁ గొల్చి యంత జో
తల నిడి విన్నపం బిటులు ♦ దా నొనరింపవలెల్ ముసీశ్వరుల్! 581

గీ. సీలకంఠ! మహాదేవ! ♦ సీదుపర్వతము, జేయఁబూనితి నిఁక దయఁ♦జేసి విఘ్న
భయముఁబోకార్చి కామాది♦వైరిజయము, సేకురఁగఁ గనసాఁగింపు♦శ్రీమహేశ 582

ఆ. ఇట్లు విన్నవించి♦యిరవునకేతెంచి, యర్చనాపదార్థ♦మంత గుడికి
సాయమందుఁజేర్చి♦స్నానమచ్చోటను, మరలఁజేసి యంత ♦ మడినిఁగట్టి. 583

వ. విభూతి రుద్రాక్షలధరించి సాయంసంధ్యావిధుల నిర్వర్తించి

క. తత్తన్మంత్రంబులతోఁ, దత్తద్వస్తువుల నొసఁగఁ♦దగు శివునకు నీ
మ్రొక్కెని నమఁతోముగా, నెత్తెఱఁగున నొసఁగఁగూడ ♦ దెఱుఁగుఁడు మదిలోన్.

క. శివునకు దక్షిణతలమున, వివిధార్చాద్రవ్యములను ♦ వెలయించి సువా
ద్యవిశేషములును నృత్యము, లవిహతముగఁ దనరుచుండ ♦ నర్చింపవలెన్.

క. దినదినముఁ బార్థివార్చన,మును జేసెడు నెడల సాయ♦మున సంధ్యాదుల్
పొనరిచి పార్థివలింగము, నొనరిచి స్థాపించి పూజ ♦ నొనరింపవలెన్. 587

క స్తుతినొనరించి హరుని స,ప్రతిమంబుగ నలరఁజేయ♦నలయును బిదపన్
ప్రతిమాహాత్మ్యముఁ దా భ,క్త్యతిశయమునఁ బదవవలయు ♦ నాలింపవలెన్.

గీ. నాల్గుయామంబులందును ♦ నాల్గులింగ
ములను రచియించి యాహుతి ♦ మొదలుగా వి
సర్గ మంతకుఁ గొలిచి యు♦త్సవము లొప్ప
జాగరము సేయవలయు ను♦త్సాహమునను.

క మఱునాఁడు వేగ స్నానము, జరిపి యభవలింగము నొగి ♦ సలిపి కొలిచి సం
బరమొప్ప దోయిలొగ్గుచు, శిరసున నతిచేసి యాచ్ఞ♦ సేయవలె నిటుల్.

గీ. ఓ మహాదేవ! నీ యాజ్ఞ ♦ నొంది వ్రతము
చేసి యిప్పుడు విరతిని ♦ జేయుచుంటి
నా యథాశక్తి వెలయ నొ♦నర్పఁబడిన
యీ వ్రతముచే సలరి వెల♦యింపు కృపను. 591

తే. ఇట్టులని కుసుమాంజలి నిచ్చి శివున
కెఱిగి విధితోడ దానంబు లిచ్చి వ్రతము
విడిచి శివభక్తులైనట్టి విబ్రులకు యు
తులకు వన్నంబు లిడి తినవలయుఁ దాను. 592

సీ. ప్రథమయామమునందుఁ బార్థివలింగంబు, నిర్మించి స్థాపించి నిష్ఠమెఱయుఁ
బంచమంత్రంబులఁ బంచవస్తువుల న,ర్పణఁజేసి జలధార వదలవలయు
నష్టోత్తరశతంబు నభవమంత్రంబు జ,పించి లింగంబుపైఁ బ్రీతిపూర్వ
కముగ ధారాపూర్వకముగ నీరంబును, విడువఁగావలయును వేత్తలార!

తే. చిత్రమగు చందనంబుఁ గుశేశయములు, నక్షతములైన బియ్యంబు నల్ల నల్ల
నువులు గన్నేరుబూవులు శివున కిష్ట,నామములచేత నర్చ నొనర్పవలయుఁ

వ. భవశర్వరుద్రపశుపత్యుగ్రమహాదీ మేశాననామంబులను శ్రీకారపూర్వంబులు
గాఁ జతుర్థ్యంతంబులుగా నుచ్చరించి శివునిఁ బూజించవలెను. 594

సీ. ధూపదీపము లిచ్చి తోరంపుఁబక్వాన్న,నైవేద్యములను నొనర్పవలయు
బిల్వఫలార్ఘ్యంబుఁ బేర్మిమై నొసఁగి తాం,బూలంబునర్పించి ప్రొక్కవలయు
ధ్యానమాచార్యమంత్రజపంబును గడు ని,శ్చలమైన మనసుతోఁ జలుపవలయు
నటుగాసియెడలఁ బంచాక్షరంబులతోడ, శివుని సంతోషింపఁ జేయవలయు

తే. ధేనుముద్రను జూపించి తీర్థధారఁ, దర్పణముచేసి యంతకదమనభక్తు
లైన నేవురుబాపల కన్నమొసఁగఁ, జిత్తమందు సంకల్పము జేయవలయుఁ

క. పూజాఫలంబు శివునకు, దాఁజెందఁగ దారవోసి తత్పరమతియై
యాజాము నుత్సవంబుల, తో జానుగఁ గడపవలయుఁ దోరంపుమతిన్.

ఆ. ఇఁక ద్వితీయయామమేతేర సంకల్ప,మును బొనర్పవలయుముందుగాను
నాల్గుజాలనర్చనములకేఁ సంకల్ప,మును రచించి యర్చఁబూనవలయుఁ

క. పూర్వముపలె ద్రవ్యంబుల, శర్వున కర్పింప వలెను జలధారలతోఁ
బూర్వమునకన్న ద్విగుణము, శైవేశ్వరమంత్రజపముసల్పఁగవలయున్.

క. తిలలును యవలును బద్మం,బులు బిల్వదళంబు లొసఁగి పురహరుఁ గొలువన్
వలెఁ బాయసన్నివేద్యం,బలరించి ఫలంబునర్ఘ్యమిడవలెన్. 599

వ. ద్విగుణముగా బ్రాహ్మణభోజనమును సంకల్పించి పూజాఫలంబు శివున
కర్పించి యుత్సవంబుల ద్వితీయయామంబుఁ గడపవలయు నంత తృతీయ
యామంబునందు యథాపూర్వంబుగ నర్పించి. 600

గీ. గోధుమలుఁ బుష్పములు నర్క-ఫలసుమనులను
ధూపదీపంబు లొసఁగి బం-ధురసుశాక
మోదనంబును నైవేద్య మొసఁగి దాడి
మఫలమర్ఘ్యమునిడి ప్రణా-మంబు సలిపి. 601

వ. పూర్వజపంబుకన్న ద్విగుణముగా మంత్రజపంబు నొనర్చి ద్విగుణబ్రాహ్మణ
భోజనము సంకల్పించి యామాంత ముత్సవములతోఁ గడుపవలయు నిక
నాల్గవయామంబందుఁ బూర్వంబువలెఁ బూజించి. 602

చ. మినుములుఁ గొట్టులున్ బెసలు మేలగు తక్కిన సప్తధాన్యముల్
గొనబగు శంఖపుష్పములుఁగోమలబిల్వదళంబు లర్పణం
బొనరిచి మిన్నగారెలను నొప్పగుతియ్యనిభక్ష్యముల్ నివే
దన మొనరించి యంత వివిధంపు ఫలంబుల నర్ఘ్యమీఁదగున్. 603

క. లేనియెడల మోచాఫల, మేనియనున్ దెచ్చి యర్ఘ్య మీయఁదగును మం
త్రానుష్ఠానము ద్విగుణము, గా నెఱవేర్పవలెఁ దొంటి కన్న మునీంద్రుల్! 604

వ. అట్లు ద్విగుణబ్రాహ్మణాభ్యవహారంబును సంకల్పించి నృత్యగీతవాద్యంబు
లతో యామంబుఁ గడపవలయును. 605

సీ. ప్రత్యూషమైన నాహ్లాదంబు నొనరించి, శివునిఁ గ్రమ్ముగఁబూజింపవలయు
నానావిధములగు దానంబులను భక్తి, మెఱిగిఁబ్రాహ్మణులకునీయవలయు
యామసంఖ్యనెఱింగి యతుల కగ్రజులకు, సంతర్పణంబులు సలుపవలయు
వేదఘోషణంబు వెలయఁబుష్పాంజలి, నుదురాజమాళికినొసఁగవలయు

ఆ. ఛత్రచామరవ్యజనములొసంగి ద, ర్పణముఁజూపి శంఖరవముఁజేసి
యంత వ్రతఫలంబు నా శివున కొసంగి, ప్రార్థనంబుసేయవలయునిట్లు. 607

గీ. ఓ మహాదేవ! నీసేవనొసగుమా కు, లంబులందెల్ల నిన్నుఁదలంపనట్టి
కులమునందెట్టి జన్మంబువలదు నీదు, వాఁడ నీయందు నిలిపితిఁబ్రాణములను 608

క. కరుణానిధి! నీయండే, మరగించితి నెవ్వు నాదుమనము నటులు నీ
వరసి తగినట్లుగా నే, ర్పఱుపుము జోతలఁ బొనర్తు బాలేందుధరా! 609

క. ఈ యుపవాసవ్రతమున, నేయున్నతఫలమొ దానినీవే కొని యా
శ్చర్యతమోదమునను సుఖ, దాయకుఁడవు గమ్ము నాకు ధాత్రీన్యనిధీ!

వ. ఇట్లు ప్రార్థించి తిలకాశీస్సుల బ్రాహ్మణులచేనొంది శివుని విసర్జింపవలె నెవ్వ నిచే నిట్లు వ్రతంబుసేయఁబడునో యవ్వానికి శివుండు దవ్వుగ నుండఁడు. వాని పుణ్యంబు నెవ్వరును జెప్పలే రవ్వానికి లభింపని శ్రేయంబు లేదు. మోక్ష బీజంబు వాని యఱచేతికి లభించినది. వేయియేల? సర్వవిధభుక్తిముక్తులను శివుం డవ్వాని కొసంగఁగలఁడు. విష్ణువు మున్నగు వేల్పులెల్ల రావ్రతంబుఁ బ్రీతిమెయి నాచరించిరి. నారదుం డనేకులచే నివ్వడమియం దాచరింపఁజేసె నిఁక నెద్దాని యాచరణంబునఁగాని వ్రతంబు సంపూర్ణము గానేరదో యట్టి యుద్యాపనవిధంబుఁ జెప్పెద వినుండు 611

సీ. పదునాలుగేఁడులుపరఁగ నీశివరాత్రి,వ్రతముఁ బూనిమెయిసల్పంగవలయు
నొగి మాఘకృష్ణత్రయోదశి నేకభు,క్తముఁ జతుర్దశిఁ బస్తుఁగాంచవలయు
శివరాత్రిదినమున శివునిగుడికిఁ బోయి, స్థిరమతి శివునిఁబూ జింపవలయు
పిదప స్వగృహమునఁ బేర్మి గౌరీతిల,కమును మండలముఁ జక్కఁగనమర్చ

గీ. వలయుఁ దన్మధ్య లింగతోభద్ర మనెఁగు
మండలంబు రచించి తన్మండలమునఁ
బదునొకండు కలశముల వస్త్రఫలసు
వర్ణసహితంబులను నించవలయు వినుఁడు 612

వ. ఆ పదునొకండు కలశంబులలో

గీ. కనకకలశంబు మధ్య నొక్కండమర్చి
పలపరిమితంబొ గా కర్ధ పలపరిమిత
మైన బంగరుతోఁ దుహినాదిజాతి
వ్రతిమఁ గూర్చి యందుఁజేర్ఁగ వలయునఁ, 613

వ. ఆచార్యఋత్విగ్వరణంబుచేసి వారలసెలవుతో శివపూజనంబు నాల్గుజాము లొనర్చి జాగరణము చేయవలయును. శక్త్యనుసారము ప్రాజాపత్యేష్టినిఁ బొనర్పవలయు ననంతరము బ్రాహ్మణభోజనము చేయించి భక్తితో దానంబు లీయవలయును. ఆచార్యఋత్విగ్దంపతులకు వస్త్రాలంకారభూషణంబు లొసంగవలయ. మఱియు నాచార్యునకు పసక్కరములతో సవత్సయగు కపిల

ధేనువును శివప్రీతికొనసంగి బంగారుకలశముతోఁగూడిన శివప్రతిమను సమర్పించవలయును. ఆటుమీఁద దోసిలొగ్గి నమ్రుండై ప్రేమతో గద్గదాక్షరములొప్పునట్లు మహేశ్వరునిఁ బ్రార్థించవలయును. 618

కీ. దేవదేవ మహాదేవ! ♦ దేవనాథ! భక్తవత్సల! యీనీదు♦వ్రతముచేతఁ
గరుణఁబఱుపుము నాయెడ ♦ గాథభక్తి, నీదువ్రత మెసరించితి♦నిగమవంద్య!

క. తెలిసియొ తెలియఁడొ దెట్టలొ వ్రతమఁబొనర్చితిని కడున్ గృపనాపై
దలఁచి మహాత్మ వ్రతమ! స,కలమున్ బొగరింపు కౌప్య♦పర్వతనిలయా! 616

కీ. ఇట్లు పరమాత్మయైన మహేశ్వరునకుఁ
బ్రార్థనఁబొనర్చి యంతఁ బు♦ష్పాంజలి నిడి
సాఁగిలంబడి మ్రోతను ♦ సల్పవలయు
నిదియె యుద్యాపనవిధి ము♦నీంద్రులార! 617

వ. ఇట్లను జ్ఞానంబునఁగాక యదృచ్ఛచే శివరాత్రివ్రతంబు నొక్కించుకసల్పి కృతార్థుఁడైన వ్యాధుని చరిత్రంబుఁ జెప్పెద నాలకింపుఁడని యిట్లనియె 618

— * వ్యాధేశ్వరలింగము - వ్యాధచరిత్రము *—

క. కలఁ డర్బుదాచలాంతిక, తిలవని నొకభిల్లుఁ డధిక♦దరోద్ధతుఁ డు
జ్జ్వలబలుఁడు గరద్రుహుఁడని, యలరెడ వాఁ డఖలజంతు♦హననపరుఁడిలన్.

కీ. తల్లిదండ్రుల కెండ్లము♦పిల్లజెల్ల, లొప్పువాఁ డెట్టియఘముల ♦ కొప్పువాఁడు
దొంగతనమందుమేటియై♦త్రోవలందు, బాటసారులఁగొట్టెడ♦వ్యములఁగొనును

కీ. క్రూరుఁడై బాల్యమ ననుఁడి ♦ కొంకులేక
దోసములె చేయు సుకృతంబు♦త్రోవఁ జనఁడు
గడచెఁ బిరకాలమిట్లు లో♦కక్షు సేర
వచ్చె శివరాత్రి బహుపుణ్య♦ఫలవిధాత్రి. 621

చ. గతదినమందె కాననము♦గంబులు గన్నడకుంట నాఁకటన్
వెతవడి తల్లిదండ్రులను ♦ బెండ్లము పిల్లలు వేగిరింపఁగా
జతనముతోడ వీల్లుగొని ♦ సాంద్రతరాటవిఁజేరి యెల్లెడ
వెతకిన బంతివేదియు ల♦భింపకయుండెను బోయ కత్తఱిన్. 622

మ. రవి యస్తంగతుఁడయ్యె నంతని హరి♦ద్రాజి వెలుంగుల్ దొలం
గె బిగాఢంబగు నంధకారము పరం♦గెన్ విశ్వమందెల్ల వ్యా

ధవరుండున్ మదిలోనఁ బల్మాఁగలి హా ! దైవంబ! యెందేనిఁ జం
తు వెదేన్ గన్నడ దిమ్మ్ కే నెటుల బో దున్ శూన్యహాస్తాలతో. 623

ఉ. ఆకొని సోలుచుండిరి మదర్భకులుఁ దలిదండ్రి లాలనున్
జేకొన కెద్ది గాన మిలుఁ జేరి యెటుల్ గనుఁగొందు వారి నిం
చే కనుచుందు జంతువు నె జేని నటం చొక చెక్కచేరువం
దాకులుఁ డౌచు శ్రీఫలన గాగ్రము నెక్కి. వసించె నయ్యెడన్. 624

ఉ. వాఁడును నాఁకటంబడలి ! వచ్చునొకో యొక జంతువేని యీ
జాడకు దానిఁ బంపుకొని ! సద్మము చేరుదునొక్కొ యంచటఁ
బోడిమిఁదక్కి వెక్కసపుఁ బూనికి గనుంగొనుచుండె నంతలోన్
లేడి యొకండు దప్పిఁగొని ! నీళులగ్రోలఁగ రా నతండునున్. 625

వ. గనుంగొని యద్దానిం జంపఁదలఁచి వేగంబుతోఁ

—* వ్యాధునకు శివలింగార్చన పొసగుట *—

గీ. కార్ముకము నెక్కు వెట్ట నకర్ణమునను, దునిగిమాలూరదళ మొం డధోధరిత్రి
వెలయుశివలింగమునహిమ సలిలసిక్త, మైపడుడునాద్యయామార్చ యయ్యెనద్ది

క. ఆయర్ధాఫలమున నా, బోయకు సలాఘములునుఁ బొలిసె నపుడటన్
డాయఁగవచ్చిన మృగియును, భీయొనరఁగ వాని నడిగె ! బిట్టున నిట్టుల్. 627

ఉ. ఏమియొనర్ప నెంచెదవొ ! యిప్పుడు సెప్పు కిరాత! యన్న వాఁ
డామృగి కిట్లనెన్ మిగుల ! యాలొనియుఁటిని యింటిలోన నా
ప్రేమముడిబిడ్డ లాలుఁ గడు వృద్ధులు నాతలిదండ్రు లాఁకటన్
దీమరియుండి రిప్డు నను ! ద్రెక్కొని చేరొనిపోదు భుక్తికై

—* మృగీమృగములు వ్యాధునితో శపథములుచేసి పోవుట *—

క. అన లేడి యడలి యివు డే, మొనరించుదు? నెటకుఁబోదు?నుక్కలుఁ దీతం
డనిలొని యాతని కిట్లనె, వనచర! నే నధికఫలముఁ ! బడయుదు దీనన్. 630

గీ. నాదుపొలమున నీకును ! నీదుజనము, నకును సుఖమైన నేను ధన్యనుగదన్న!
ఓరుల కపకారులగువారి నొప్పవుణ్య, మెన్నఁదరమా నె!నూతేండ్ల కేనిఁబుడమి

గీ. ఐన నొకపల్కు నాదృతినాలకింపు, నాదుబిడ్డలు చెంకినున్నారు వారి
నాదుచెలియలి కేనియు నాదువిభున, కేని యప్పించి వచ్చెద నిపుడు విడిన. 631

శ. కల్లలు నేఁబల్కఁను విను, భిల్లవరా! సత్యమిద్ది ♦ పృథివియు సాద్రిం
బెల్లజలధారలెల్లను, బెల్లుగ సత్యంబుతోడ♦వెలయున్ గాదే! 682

ఆ ఇట్లుచెప్పఁ గఱుకు♦చెఱుక నెనరులేక, వినకయున్న హరిణి ♦ విస్మరించి
బెదరి యిట్లు పట్లు♦బెట్టుకొ నేఁ గిరాత! వినుము నానుడుల వి♦వేక మరసి. 683

గీ. వేదవిక్రీతయై సాధ్వ్య♦విధిని సలుప
నట్టి భావఁడు విభునాజ్ఞ ♦ నతకరించి
మెలఁగు పొలఁతియు ధర్మంబు ♦ మీఱునతఁడు
వడయునఘ మేను బడసెద ♦ భాసఁదప్పి. 684

క. ఇఁకను గృతఘ్నుండను ద్రోహంబగు భక్తివిహీనమతియు ♦ మైత్రీద్రోహుం
డకరుణుఁడు నొందుదోసము, నకుఁ జిక్కుదు నిటుకరాక♦నక్కిన నింటన్. 685

ఆ. ఇట్లు చాల నొట్లు♦నిడి నిల్చియున్న నా,హరిణిఁగాంచి బోయ ♦ డరిగిరమ్మ
నాఁగ నీరు ద్రావి ♦ వేగంబుతో నద్ది, చనియెఁ బేరెమొంది ♦ సద్మమునకు. 686

క. భిల్లుఁడు నిద్దురపోకయె, యెల్లెడలన్ గాంచుచుండె ♦ నింతట మృగికిన్
జెల్లెలు వేఱొకమృగి దా, నల్లనఁ దన యప్పఁజూడ ♦ లరయుచు వచ్చెన్. 687

ఉ. వచ్చిన లేఁడిఁ గన్గొని జ♦వంబున భిల్లుఁడు వింట బాణముఁ
గ్రుచ్చుచునుండ బిల్వదళ ♦ గుచ్ఛము హైమజలార్ద్ర మీశుపైఁ
గ్రగచ్చఱ రాల బోయ కది ♦ గాలెను రెండవయామపూజయై
చెచ్చెర వానిఁగాంచి మృగి ♦ చింతిలి యేమియొనర్తు వీవనన్. 688

గీ. తొంటివలె వాఁడు సెప్పుడుఁ ♦ దొందరేమి
యొంద కిట్లనె మృగి ఫలం ♦ బొందె నాదు
పుట్టు ధన్య ననిత్య మీ♦పొల్లయొడలు
పరుల కుపకారకంబైన ♦ భాగ్య మెంతో. 689

క. ఐనను నా పసికూనలు, నా నెలవునఁ గలరు వారి ♦ నాథుని చేతన్
నేనిడి వచ్చెద నీ సము,ఖానకు విడు మిపుడు వ్యాధ! ♦ కరుణదలిరువన్. 690

గీ. నావుడును వ్యాధుఁడిట్లనె♦నమ్మనమ్మ, నీదు నుడుల వధింతు సం♦దియము లేదు
నాఁగ మృగి గడుభీతయై♦ వేగ పాటు,తోడ నిట్టుల శపథంబు ♦ లాడఁదొడఁగె. 691

నీ పరిణయంబాడిన ♦ పడుచును విడనాడి, పెఱనారిఁ జెందెదు♦బెట్టిదుండు
హరిపూజసేయుచు న♦మ్మహేశ్వరునిందఁ, గావించుచున్నట్టి♦కలుషమూర్తి

ఆమ్నాయధర్మంబు లవులఁబో జిమ్మిక, ల్పితధర్మముల గార విందుమొఱకు
తలిదండ్రులమృతావా ములశూన్యముగఁబుచ్చి తానుమెక్కెడునట్టి దారుణాత్ము

గీ. డొందు నిరయంబులొందెద నిందుబాస, జేసి నేనింటడాగిన సిద్ధమిద్ది
యనుడువనచరుఁడటులై ననరిగిరమ్మ్ని, పొమ్మనఁగసీళులనుగ్రోలిపోయెనదియు

క. ఎఱుకకు నిద్దురలేకయె, జరిగెను బ్రహారద్వయంబు శర్వరి నాలో
నెఱుఁగక మృగులవిలంబము, నరయుచుఁ గాసారమునకు హారిణమేరెన్.

ఆ. మిగులబలిసియున్న మృగమును గన్గొని, కరముపొంగి వేట కాఁడు వింటఁ
దొడఁగిబాణమేయఁదొడరఁదోయదళంబు, లీశుశిరసుపై ప్రవేశమొందె. 641

క. శరరవము విని మృగము వన, చరునకు నిపుజేమిసేయ సంకల్పమనా
నెఱుకఁడు మునుపటివలెనే, యెఱిఁగించెను దనదు హృదయ మేర్పడ నంతన్

క. మృగమది బిట్టులరి తగన్, మృగయునకన్నఁ గృతిని నేను మిక్కిలిపుష్టిన్
దగియుంటి మీరుగడుపా,రగఁదిని తెయియుదురు వనచరప్రముఖ! యిఁకన్.

ఉ. ఎన్వనిమూర్తిచేఁ బరుల కే ముపకారము గల్గకున్న వాఁ
డివ్వసుధన్ వృథాజనితుఁ డెల్లవిధంబుల నించుచూడఁగా
నెవ్వఁడు శక్తియ క్తుఁడయి యే యుపకారము సల్పకుండునో
యవ్వెడవానిశక్తి వితయూ నరకంబునుజొంది కుందెడున్. 647

వ. ఇన నిప్పుడు

గీ. ఎఱుక! వినుమాదు బిడ్డల నెల్లవారి, తల్లులకు నప్పగించి యందఱుఁ జెప్పి
యరుగుదెంచుదునన భిల్లుఁడబ్రమొంది, పలికెనిట్టలమృగముతోఁబరవశముగ

ఉ. ఈవఱి కెన్నియో హరిణు లిట్టులె పెక్కులు నీతులాడి న
న్నీ విపినంబునం దునిచి యేఁగిన వొక్కటి గానరా దిఁకన్
నీవును నట్లె వచ్చి జన నేర్పు రచించితి విట్టు లండఱిన్
బోవిడ మాకు జీవనము పొందగు నెవ్విధి? పంచకాత్మకుల!

గీ. అనిన మృగ మిట్టలనె వ్యాధ! యసత్యమేమి, లేదు సత్యముచేత నాళీకజాండ
మెల్ల శోభిల్లుచున్నది యిప్పగిది న, భీకవాదికిఁ బుణ్యంబు లేదు లేదు.

వ. ఇఁకను నా ప్రతినను వినుము.

సీ. మార్యాగ్రహయుఁ వేళ నురతమొందెడు వాడు, కూటసాక్ష్యము జెప్పి గొనెడువాడు
శివరాత్రి నన్నఁబుఁ బఁబలు మెక్కెడువాఁడు, సంధ్యావార్వని విప్రి జాతివాఁడు
చాలియు నుపశ్రుతి సల్పకుండెడు వాఁడు, పరులుదాఁచినసొమ్ముఁ బడయువాఁడు
వైల్వదళములఁ బర్వమ నఁగోసెడువాఁడు, తినరానివాఁనిఁదినెడువాఁడు

గీ. తనుపునన్ బూది రుద్రాక్ష లొనరనట్టి
వాఁడు శివపూజసేయఁ గూడుఁగుడుచు
వాఁడనఁ జెందుదురితంబుఁ బడయువాఁడ
మరల నీసన్నిధికిరాక మసలియున్న. 651

క. శివపూజచేత దోసము, లవిసి చనుట నాసిపాదుఁ డాశంబరమున్
జవమునఁ జని రవ్మన నడి, యవగధమున్ జేరెదాని యటనుదళములన్ 652

గీ. అందఱును నందుఁజేరి వాఁదరసిగొని ప
రస్పరము సత్యనిష్ఠఁ గీరాతుఁజేర
నిశ్చయించుకొనుడు మగనికి వచించెఁ
బెద్దమ్మగి యిట్లు ప్రేమముడి పెంపుమెఱయ. 653

క. నినుఁగోల్పడి సుతులెట్టులు, మనెదరు మనుగడవుగాదె మాకందఱికిన్
వనభు! యిటనుండు మేనే చనెదను ముందేను బాస సల్పినదానన్. 654

గీ. అనిన రెండవమ్మగి యిట్టులనియె మీఱి
లుండుఁ డిచ్చోట బాలుర నోముగొనుచు
మీకు దాసినిగాదె నేఁ బోదు వ్యాధు
కడకు ననుఁబంపు డిప్పాట కర్మమొఱయ. 655

క. అన మృగమిట్లనె నేనే, జనెదను మీరిండె యుండి సాకుఁడు సుతులన్
జను మాత్మరక్ష బాలుర, కనవరతము ప్రేమమొంది యలరఁగభువిలో. 656

గీ. విభుఁ డిటులువల్క హరిణులు విభుఁడు సనిన
విధవలకు జీవితంబెల్ల వితయగాదె
యనుచు బిడ్డలనూరార్చి యాముగురును
వ్యాధుకడకేగి రెంతో సత్యంబుపేర్మి. 657

— * మృగీద్వయితో మృగమును దచ్చికువులును వ్యాధునిఁజేరుట *—

క. వారినిగని తచ్చికువులు, వారలకేగతియొ యదియె ♦ ప్రభవిల్లెడు మా
కీరాపటికి ననివడి, వారలనే దారసించి ♦ వచ్చెఁబిఱుందన్. 658

క. మృగములనెల్లఁ గనుంగొని, మృగయుఁడుగడుఁబొంగి వానిమీఁదశరములన్
నిగిడింపగఁజాపము నె, త్తగఁబడియెను దోయబిల్వ♦దళము శివునిపై. 659

గీ. దాన నాల్గవయామార్చ ♦ దనరె నిట్లు
భిల్లునకుఁ గూడె శివరాత్రి ♦ వృషభకేతు
పూజ యంతనె మృగములు ♦ బోయఁజేరి
రొనుమనఘ! బాణముల మమ్మఁ ♦ గూలనేసి. 660

వ. అనిన భిల్లుండక్కజంబొంది తన యాతరంగంబందిట్లు వితర్కించె. 661

ఉ. అక్కట! యీమృగంబులు ప♦రార్థము ప్రాణములన్ ద్యజింపఁగా
నిక్కడికేగుదెంచె నిటు♦లెంతయు జ్ఞానము లేనివైన నే
నెక్కుడు జ్ఞానమొప్ప జని♦యించిన మానిసినైనఁ దిండికై
కక్కుఁతితిన్ వధింతు మృగ♦శాండములన్ బ్రతినిత్య మిట్టులన్. 662

అ. ఇప్పుడేని వలదె ♦ యివ్వాని వీక్షించి, తెలివియొంద కీఁకను ♦ దెవులు మాని
తనదు పొట్టకొఱకుఁ ♦ దన వారికొఱకున్, యొరుల ఘాతసేయు ♦ నోర్వనీఁకను.

— * వ్యాధునకు శివుఁడు ప్రత్యక్షమై వరంబు లిచ్చుట *—

క. అని నిశ్చయించి మృగముల, కనియెను పొండీరు యుష్మ♦దాశ్రమమున కే
నును జనియెద నానెలవున, కనఁ జంద్రకలావతంస♦ యటఁదోఁచి యనెన్.

క. సకలైశ్వర్యము లీఁక దా,వక నిలయమునందు వెలయు ♦ వనచరతిలకా!
సుకముల నొందుము గడు నెడ,వక నీ వంశంబు సెందు ♦ బహుతరవృద్ధిన్.

వ. మఱియు నిప్పటినుండి నీవు గుహుండను నామ్యాయంబు ధరించి సాకేతనగరం
బున కనతిదూరంబున గంగాతీరంబందునున్న శృంగిబేరపురంబందుఁజేరి యందలి
నిషాదులకెల్ల నొడయండవై యుండు మందు నీయిరవునకుఁ గతివయత్సరంబు
లగు దాశరథియగు శ్రీరాముఁడు పత్నీభ్రాతృయుతుండై యేతెంచి నీకు
మిత్రుండగును. నీవును నన్నీఁక నేమఱక కొలుచుచుండుము. నీకు దుర్లభం
బగుమోక్షంబు నొసంగెద నన్నంత నతండు విజ్ఞానంబుఁజెంది శివునకు

మొక్కి నంత మృగంబులెల్ల జగదీశ్వరునిఁగాంచి మించుకూరిమి సాష్టాంగం
బెఱుఁగి నిలిచిన శంకరుండు వానిఁ గృపాదృష్టిఁగాంచి శాపావసానంబుఁ
గావించి దివ్యదేహంబులిచ్చి తన లోకంబున్ జేర్చె. భిల్లుఁడును సంతసిల్లి
శివోక్తప్రకారం బభిలసుఖంబులొంది శ్రీరామునిచెలిమిఁబడసి శివానుగ్ర
హంబున శివసాయుజ్యంబు నొందె నజ్ఞానంబున నెఱుఁగక శివునిఁ బూజించిన
బోయ కిట్టి శివసాయుజ్యంబు గలుగ నిఁక జ్ఞానంబున శివార్చనచేసినవార లెట్టి
లేజంబు నొందుదురో యూరయఁజాలుదు రిట్లు 666

చ. అనిశము సోమవారముల ♦ నష్టములందును శైవరాత్రిలం
దును నిశలన్ మహేశ్వరునిఁ ♦ దోయము మించ భజించినట్టివా
రిని సురలేనిఁబోలరు మఱిన్మఱి వారికి సర్వసంపదల్
బొనరిచి యంత్యకాలమున ♦ మోక్షమొసంగు మహేశ్వరుం డిలన్. 667

వ. అనినొడివినన్ గడుసంతసించి సూతునకు శౌనకాదిమునులు మఱియునిట్లనిరి.

క. మోక్షమన నెట్టిదో యఘ, మోక్షణచణనూక్తికుశల ♦ మునినుతశీలా!
దక్షతతోఁదెల్పుము మా, కీక్షణమున ననుడు సూతుఁ ♦ డిట్టులు పలికెన్.

సీ. సంసారదుఃఖభంజనియును నతులితా,నందదాయినియై తనర్చు ముక్తి
సాలోక్య సారూప్య ♦ సాన్నిధ్యసంజ్ఞల, మూడువిధంబులఁ ♦ బొనరియుండు
సాయుజ్యమనెడు నసాధారణంబగు, ముక్తి నాల్గవదియై ♦ మురువుమీఱు
పాశుపవ్రత ♦ ఫలమున నదిగల్గు,నట్టి మోక్షమునకు ♦ హారుఁడె దాత

తే. త్రిగుణములనొప్ప ♦ బ్రహ్మాదిదేవనాథు
లోలి ధర్మార్థకామంబు ♦ లొసఁగువారు
నిర్వికారి పరబ్రహ్మ ♦ నిర్గుణుండు
శివుఁడు తుర్యుఁడు విజ్ఞాన ♦ సేవ్యుఁడెందు. 670

వ. మఱియు నవ్యయుండును సాక్షియు నద్వయుండగు నాశివుండు భక్తులకుఁ
ద్రివర్గంబుగూడనిచ్చి పరిపాకసమయంబున ముక్తినొసంగు నైదవముక్తి సా
ల్యసంజ్ఞనొప్పు నద్దానిలక్షణంబును వినుండు. 671

క. ఎద్దానఁ బొడములోకము, లెద్దానన్ వృద్ధిఁజెందు ♦ నెంతయుమఱి యె
వ్వెద్దాన లయము సెందెడు, నెద్దానన్ నిండఁబడెడు ♦ నీజగమెల్లన్. 672

క. అద్దియె శివరూపంబని, యద్దియె కైవల్యవస్తు వనియు ననఘులో
పెద్దలు సెప్పుదు రెప్పుడు, నద్ది సకలనిష్కళాత్మ యై ద్వివిధంబౌ. 673

చ. ఎఱుఁగఁగలేడు దాని హరి యే నజుఁడేని షడాననాదులే
నెఱుఁగరు నారదర్షియును నించుక వ్యాసుఁడు దత్కుమారకుం
డెఱుఁగడు సర్వదేవతలు నెల్లరు మాను లెఱుంగ రింక దాఁ
మెఱుఁగఁగలేవు వేదతతు లెల్లను శాస్త్రములున్ బురాణముల్. 674

క. సత్యము జ్ఞాన మనంతము, వ్యత్యయరహితంబు సచ్చిదానందంబున్
మత్యతివిషయము పరమా, చిత్యజ్ఞు లెఱుంగవలయు సిద్ధము దానిన్. 675

సీ. నిరుపాధికంబయి నిర్గుణంబయి నిరం, జనమయి యవ్యయం బనఁగఁబరఁగి
శోణంబునన్‌గాక శుద్ధముగాక హ, రిద్వర్ణమునుగాక కృష్ణవర్ణ
మునుగాక యున్నతం బునుగాక ఖర్వంబు, గాక పీనంబునుగాక చిక్క
నదిగాక వాకులు మదియు నిరూపింపఁ, గాఁజాలనట్టి యక్కజపువస్తు

గీ. వాపరబ్రహ్మ మాకస మట్లు నెందు, వ్యాపకము మత్సరవిహీన మచ్ఛతరము
ద్వంద్వరీతులకెపు డతీతంబు పరమ, శివ సమాఖ్యకమై మేల్మి నెన్నుమీఱు.

—* భక్తిప్రాబల్య ప్రతిపాదనము *—

క. అట్టి పరమాత్మ మొందఁగ, గట్టి శివజ్ఞానమునను గారణ మదియున్
నెట్టన భక్తి నొనర్చిన, నట్టిపడును గాన భక్తి నొందఁగవలయున్. 677

గీ. జ్ఞానమునకన్న శివభక్తి కరమునకర, మైనమార్గము గావున దాన శివుని
ముక్తికై భజియింపుఁడు మోక్షదాత, భక్త్యధీనుఁడు శర్వుఁడొప్పట్లవినుఁడు.

ఆ. భక్తి జ్ఞానమాత భుక్తిముక్తిప్రద, సులభ దీనిచేత బలువురిలను
ముక్తిఁజెంది రిద్ధిపొలుమ నాఱువిధంబు, లగుచుఁదెలియఁబఱతు నరయుఁడీరు

వ. సగుణయనియు నిర్గుణయనియు వైధియనియు స్వాభావికీయనియు నైష్ఠికీయనియు
ననైష్ఠికీయనియు విభజింపఁబడియుండు నందుఁ నైష్ఠికీయొక్కం డాఱువిధముల
నొప్పు ననైష్ఠికీయొక్కవిధముగాని యుండు మఱియు నీ భక్తులు విహితాది
భేదములతో ననేకభేదంబుల నొప్పు వాని విస్తరించిచెప్పటకు శక్యంబుగాదు.

సీ. భక్తియుజ్ఞానంబు పఱగవేఱ్వేర్వావు, వలదు భేదముసేయ వాని నెపుడు
భక్తిఁజెందకయున్న వానికి జ్ఞానంబు, గలుగనేరదు పరిపాకమిద్ది

భక్తునకే యొందుఁ ♦ బరిఢవిల్లును జ్ఞాన, మద్దాన శివభక్తి ♦ నందవలయు
సర్వము భక్తిచే ♦ సమకూరు సిద్ధంబు, సందియం బిట లేదు ♦ సన్మునీంద్ర!

ఆ. లార! యీప్రకార ♦ మీరడిగినయట్లు, సెప్పినాఁడ దీనిఁ ♦ జెలఁగి వినిన
వారికెల్ల పాప♦వర్గంబునుండి మో, క్షంబు గలుగు సంది♦యంబులేదు. 681

వ. అని సూతుఁడు శౌనకాదిమహామునులకుఁ జెప్పుటయు.

సీ. తండ్రి! యుద్భటవంశ ♦ముక్తాఫలాయ
మాన! జైవాత్మకకిరీట ♦ మహితతేజ!
లింగవైభవఖండమనఁ ♦ లీలనెసఁగు
కృతిఁగొను ద్వితీయమాశ్వాస ♦ మితవు మెఱయ. 682

గద్య. ఇది శ్రీ బుధజనవిధేయ ముదిగొండ నాగపీరేశ్వరనామధేయ
ప్రణీతంబైన శివపురాణంబందలి లింగవైభవఖండంబునఁ
ద్వితీయాశ్వాసము సర్వము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాభ్యాన్నమః

శ్రీ శివపురాణము

ఉమాఖండము

పీఠికాన్యాసము

శైలయాత్మికాసు
పాశస్యాన్నప్రదాన । భామరతరమ
ల్లేశాదిసోదరత్రీయ
వేశలశమనీయకీర్తి । విలసితచరితా!

వ. అవధరింపుము శౌనకాదిమునీంద్రులు నూతున్‌గాంచి.

శ. తెలిపితివి మున్ను కృష్ణున, కలఘు డుపమన్యుమాని । యభవునిదీక్షన్
జెలువుగ నొసంగెనని కడుఁ, జెలిమిన్ దద్చరిత మిందుఁ । జెప్పము నూతా!

వ. అనిన నక్కథకుండు శౌనకాదిమహాముసీంద్రుల కిట్లనియె,

— ❋ జాంబవతి పుత్రార్థమై శ్రీకృష్ణుని శివునిఁగూర్చి తపింపు మనుట ❋ —

ఉ. మున్నొకనాఁడు జాంబవతి । పుత్త్రజనిన్ మదిఁగోరి నిండువే
డ్క న్నలినాక్షు నిట్లడిగెఁ । గల్మషవర్జితుఁ గాంతవిగ్రహున్
సన్నుతశౌర్య నొక్కనుతు । సామి! భవాదృశుఁ బుట్టఁజేయు నా
కెన్నికమీఱుసంతనము । హెచ్చు ననుగ్రహ మట్లొనర్పుమా!

శా. ముల్లోకంబుల నీకసాధ్యమయి యొప్పన్ జెంద దొక్కండు నీ
యుల్లంబందుఁ దలంపఁ గ్రొత్తజగముల్ । దోఁపింపఁగానేర్చు వు

తుల్లాంభోరుహనేత్రి! రుక్మిణికి సత్పుత్రోదయశ్రీ సుసం
ధిల్లన్ జేయఁగ శంభుమూర్తిని హిమాద్రిన్ గొల్వలేదే విభూ! 4

క. శివువరమునఁ బ్రద్యుమ్న, ప్రవరులఁ బట్టంపుసతికిఁ ♦ బడసితివి తనూ
భవులను నిపు డట్టులె యీ, భవునిఁగొలిచి నాకుఁ బుత్రిభాగ్యం బిడుమా! 5

మ. అన నింతిగని కేశవుండు మదిలో ♦ హర్షించి యెంతేని యి
ట్లనె రాణీ! యటులే యొనర్చెద మదీయంబౌ ప్రయాణంబు నీ
మనమం దారయ మన్న నాసతియు హే♦మంబున్ శివంబున్ గడున్
బొనరన్ జేయుదు రెందు నీకు హరుఁ డం♦భోజోద్భవుండున్ రహిన్. 6

క. మఱి యాశలుఁ దత్పతులును, హారిదశ్వుఁడుఁ జందురుండు♦నఖలమునులు భా
స్వరనదులుఁ గడలి వుడమియు, నిరతము రక్షింతురిగాక ♦ నినుఁ బద్మాక్షా! 7

గీ. అనుచు స్వస్తినిఁ బలికిన ♦ నాతఁ డవుడె
తల్లిదండ్రులకడ కేగి ♦ చల్లగాఁ బ
యన మెఱుఁగఁజెప్పి యవ్వారి ♦ యానతిని బ
లునిసెలవుఁ జొంది సతులకెల్లను వచించె. 8

—♦ శ్రీకృష్ణుఁడు తపస్సుకై హిమగిరికి వచ్చుట ♦—

క. వారందఱి కుశలోక్తుల, చే రహిఁగొని గరుడుఁ దలఁపఁ♦జేరి వడిగ న
వ్వారిజనయనుని హిమనగ, భూరిస్థలిఁ జేర్చి తిరుగఁ ♦ బోయె నతండున్. 9

గీ. అంతఁ బద్మాక్షుఁ డచ్చట ♦ నద్భుతంబు
దివ్యము తపస్విమండల ♦ భవ్య మమర
మాన్యమును బ్రాహ్మ్యలక్ష్మీ స♦మావృతంబు
నైన యుపమన్యుమౌనివ♦రాశ్రమంబు. 10

వ. ప్రవేశించి పరమామోదమ్మున

గీ. అచటి పుష్పలతలసొంపు ♦ నచొటిబహుళ
ఫల లలిత శాఖులయు వన♦స్పతులవిభవ
మందలి విరోధిమృగముల ♦ పొందికయును
నరిసి యమ్మునిఁ జేరి సా♦ష్టాంగ మెఱుఁగ. 11

క. ఆతండును శ్రీకృష్ణున, కాతిథ్యము నెఱపి కుశల ♦ మరయఁగఁ గృష్ణుం
డాతతముదమున మౌనికిఁ, జేతస్పృహ నెఱుఁగఁజేయ ♦ సిద్ధుఁ డతండున్. 12

చ. పడసెద వీవు నందనునిఁ ♦ బంకజలోచన! యాత్మతుల్యు నీ
యెడఁ బరమేశ్వరున్ గొలువు ♦ మిద్ధతపంబున వేడ్కమీఱ నా
తఁడు గిరివ్రితోఁ గడును♦దారరసప్రసరాంతరంగుఁడై
కడుఁగొనియున్నవాఁ డిచటఁ ♦ గాంక్షయొనర్చెద వెవ్వనిన్ గనన్. 13

ఉ. అజగదీశు నా హరుని ♦ నా పరమేశ్వరుఁ గోరి నీవిటన్
దేజముమీఱఁగాఁ దపసుఁ ♦ దీర్చుట యెంతయు శ్రేయ మేను ము
మ్మోజనచేసి యాత్మమున ♦ నొప్పగ నిందె భజించి శంకరున్
రాజతశైలనాయకుని ♦ రాణదలిర్పఁగఁ జూచితిన్ హరీ! 14

అ. ప్రమథదేవమానిఁ ♦ వర్గంబు లలర నా, కిందు దరిసెనంబు ♦ నిచ్చి వరము
లిచ్చిపోయె ఘనగృ♦పేచ్ఛ మహేశ్వరుం, డట్టి పబ్బ మిఁక నొ♦ప్పు డగునె?

క. అనఁ గృష్ణుం డుపమన్యున, కనె నిట మునినాథ! శర్వు ♦ నత్యంతం బ
ర్చన నొనరిచి సిద్ధుల నొం,దినవారలఁ దెల్పు మదికిఁ ♦ దేటపడంగన్. 16

వ. అనిన ముని యిట్లనియె.

—♦ హిమగిరిలో శివునిగుఱించి తపించి సిద్ధు లొందినవారలు ♦—

క. క్రతువల స్వాయంభవుఁడు త్రిశతవర్షము లిందుఁ బుత్ర♦సంతతికై యు
న్నతతపముఁజేసి శివుదయ, నుతులను బడసెను నిశాంత♦శుభగుణయుతులన్.

క. శాకల్యుండను మునియును, శ్రీకంఠు నవాబ్దశతము ♦ సేవించుచు న
స్తోకతపం బొనరించెను, లోకేశుఁడు మెచ్చి యిడె బ♦లువరంబులనున్. 18

క. సావర్ణియనెడు నొకమని, యీవని షష్ట్యబ్దశతము ♦ లింపుగఁ దపసున్
గావించిన మెచ్చి మహా, దేవుఁ డభీష్టంబు లొసఁగెఁ ♦ దేఱువమెఱయన్.

క. వేదవ్యాసుఁడు ఘనుఁ డా, మోదంబున నిందుఁ దపముఁ♦బూని శివుని బ
ల్లాదిలియనుగ్ర♦హంబున, మేదురయశమును బడసె న♦మిత్రవిభూతీ! 20

గీ. వాలఖిల్యమునులు నిందు♦పరిభవంబుఁ, బాపికొనునిచ్చ నిచటఁద♦పంబుఁజేయ
శివుఁడు మెచ్చి సువర్ణని♦ష్ణుజేత, నీరు పుట్టింతురని వరం♦బిచ్చె శౌరి! 21

క. నారదమానియు శంకరు, నారాధనఁజేసి కొలువ ♦ నర్ధేందుధరుం
డా ఋషికి బాడతేజము, గీరితి సంగీతశ♦క్తిఁ ♦ గేరుచు నొసఁగెన్ 22

గీ. ఇంద్రుఁడును గాశికను నిందు నిందుమౌళి
భక్తి నారాధన మొనర్చి ప్రాజ్యమైన
యట్టి స్వారాజ్యమునుఁ జెంది హరుసమునను
నెసఁగుచుండెను వృష్ణికులేశ! యరయ. 24

క. ఇఁక నస్తులలోన హిర, ణ్యాక్షపుఁ డలశివునిఁగొల్చి యొందవిభవ ము
త్తుంకుఁడై గొని యేలె నకం, టకముగఁ బెక్కేండ్లు నంద నందన! వినుమా! 25

క. అతనివృత్తుఁడు మందరుఁ, డాతతశౌర్యుండు హరుని దైవరమునఁ
బ్రీతల్పునిచక్రము బురు, హూతునివజ్రమును గెలిచె హో రాహోరిన్. 26

గీ. మతియు శతముఖుఁడను దైత్యవరుఁడు వర్ష
శతము నిజమాంసహోమంబు సల్పి శివుని
వరమునన్ మోగశక్తి శాశ్వతపుబలముఁ
జెంది నెంతయు విశచరాజీవనయున! 27

క. నేనును నిట శంకరు న, న్యూనదయాసింధుఁగొలిచి యొండిది నాప్యా
జ్ఞానము దగ్ధంబని నీ, వానుని సాన్నిధ్యమును నసం బోజంబున్. 28

గీ. ఇఁకను విష్ణువు శక్తిమునీందుఁడు డాదధీచి కాణాదుఁడును భృగుతిలకుఁ డల్ల
రాముఁడును శివభక్తిఁగరంబుఁజెంది, యొంది రిష్టార్థసిద్ధుల నురవుగాఁగ.

గీ. చూడు మెడపక సర్వర్తుసుఫలాఢ్యములును గంధవహంబులు లలితదళము
లైతనర్చెడు పృథుల తావళు లివె, శంకరుని ప్రసాదంబు సరణి శౌరి!

క. అన మానికనియె నా హరి, వినుముని! ధన్యుండ వీవు వేఱొక్కరు నీ
కెనయూదురే? సాన్నిధ్యం, బునఁ బడసితి విట్లు శివుని భువనేశ్వరునిన్. 30

క. నాకును నిట్టులె నీకృప, నాకల్యాణాదిచావుఁ డా భగవంతుం
డా కైలాసనివాసుం, డా కారుణికుండు కనుల కగుపట్టునొకో! 31

క. అనిన విని మాని యనియెను, వనజేక్షణ! సందియంబు వల దిఁక నచిరం
బున నీ యూరుప్రదేశం, బునఁ జూడఁగఁగలవు శివుని భూతశరణ్యున్. 32

గీ. ఆ శివునిచేత మతి తదీయార్ధమూర్తి
యైన జగదంబచేతఁ బడయు వరము

లొందఁగల విది నిజము ముకుంద! సర్వ
కాలవృత్తములో గాఁతు ముక్కంటికృపను. 33

క. పెక్కుఅసు వరము లిచ్చిన, యక్కారుణికాంతరంగుఁ ♦ డనఘుఁడు నీకిం
దెక్కతన నుప్రసాదము, నక్కజముగఁ జేయకుండు? ♦ నంబుజనేత్రా! 34

క. జీవతలును నిను మెచ్చెద, రీవును బ్రహ్మణ్యుఁడవు ప్రతేజ్యుఁడ వహా! రా
జీవదళలోచన! జవ్యము, నే వేగన్ జెపుము శివుఁ గనెదు వద్దానన్. 35

గీ. అనినఁ జామరసాక్షుఁడు ♦ హరుసమొంది
యనియె మానీంద్ర! నీదు దివ్యప్రసాద
మున దనుజసూదనునిఁ గర్తృభుగ్విభునిఁ గ
నియెద నీయము సద్విద్య ♦ నీవు దయను. 36

—* ఉపమన్యుఁడు శ్రీకృష్ణునకు శైవదీక్ష నిచ్చుట *—

వ. ఇట్లు మహాదేవాశ్రితకథలతో నేడుదినంబులు ముహూర్తంబులట్లు గడిపి యొని మిదవదినంబున నుపమన్యుండు శ్రీకృష్ణుని యథావిధి గంగావగాహనంబుఁ జేయించి దండకమండలుకశమేఖలాచర్మవసనంబు లొసంగి పాశుపతదీక్షనిచ్చి బ్రహ్మవిద్య నుపదేశించె ననంతరంబున నచ్యుతుండు తపం మొనర్చి యొక మాసముపవాత్రిము ఫలాహారంబునఁ గడపి రెండవ నెలనుండి సలిలాశనంబే యొనరించుచు నేకపాదంబున నిలిచి యూర్ధ్వబాహుండై నిస్తంద్రమతిఁదపించుచుండ నైదు నెలలుగడిచి యాఱవ నెల జగుచున్నంత నొక్కనాఁడు.

గీ. ఆకసమునందు సూర్యసహస్రతేజ,మగుపడియె నమ్మహోపుధ్వసుండు మెఱవు
దీవియంబోలు కిటికీలదీప్తియండె, శక్రచాపకృతాంతవాశైలమొఱఁడు.

—* శ్రీకృష్ణుతపంబుమెచ్చి పార్వతీపరమేశ్వరులు సాక్షాత్కరించుట *—

క. అందుఁదపంబునఁ గాంతుల, సుందరతేజమున నలసు ♦ సుదతీమణితోఁ
బందురునికేతనుఁడు ది, వ్యసుందరనినుండట్టులుండె ♦ నభువుండు రహిన్. 39

గీ. అంతఁ గంసాంతకుఁడు రోమహర్షమెసగ
నక్కజమ్మొగఁ గనుఁదమ్మి ♦ లలరఁ గనియె
జమిలిపాముల జన్నిదంబయిన మాని
నఖిలదైవతసంఘాగ్రి ♦ హారుని హరుని. 40

సీ. గద త్రిశూలం బబ్భగవము వజ్రంబు హ, స్తములందు నొంతేనిఁ ♦ దళుకు లీన
నెలబాలుఁడొప్పొందు ♦ లలితకిరీటంబు, నిగనిగలందంబు ♦ నీటునూప
మొలపయిన్ గట్టిన ♦ పులిచర్మమెంతయుఁ, గర్కుటదీధితుల్ ♦ గ్రిమ్ముకొనఁగ
నురమున నొప్పొందు♦చున్న పసిండి త,మ్ములదండ చీలమం♦డలకుఁ దాఁక

గీ. సంజప్రొద్దున శారద ♦ సమయమందు
మేల్మి పరి వేషమందున ♦ మెఱయు చందు
డట్లు విలసిల్లు సఖలాబ్జ♦జాండవిభుని
శంకరునిఁ గనుఁగొనియెను ♦ జక్రిధరుఁడు. 41

క, ప్రమథగణంబులతోఁ గడుఁ, గొమరొప్పఁగఁ జుట్టబడినఁ ♦ గోధ్వజుఁడొప్పున్
రమణీయశరత్పరివే,షమున నలరు ప్రొద్దువలె న♦శక్యుఁడయి కనన్. 42

వ. మఱియు నప్పరమశివుని

క. ఏకాదశశతరుద్రులు, శ్రీకరు లుడురాజశకల♦శేఖరులు ఘన
శ్లోకులు వరమంత్రంబుల, శ్రీకంఠు నుతించుచుండి♦రి కరము పేర్మిన్. 43

క. ఆదిత్యులు వసువులు వి,శ్వేదేవులు నాశ్వినులును ♦ సిద్ధులు సాధ్యుల్
మోదంబలరఁగ శౌర్యమ,హాదేవు నుతించుచుండి ♦ రంతఁ గడువడిన్. 44

గీ. శతముఖుండును విష్ణుండు ♦ శతధృతియు ని
తఁలు నిర్వాణులును రథం♦తరము సామ
మును మహేశ్వరిసాన్నిధ్య♦మునఁ బఠించు
చుండి రెంతయు నుల్లాస ♦ మొప్పుమీఱ. 45

వ. మఱియు నింకను మోగీశ్వరులు బ్రహ్మర్షులు దేవర్షులు భూమ్యాకాశములు ఋక్షములు గ్రహములు నెలలు పక్షములు ఋతువులు నహోరాత్రులు సంవత్సరములు క్షణములు మహూర్తములు యుగములు విద్యలితిహాసములు సనత్కుమారుఁడు మరీచి యంగిరుఁడు నత్రి యగస్త్యుఁడు పులస్త్యుండు పులహుఁడు క్రతువు మనువులు దక్షుఁడు భృగుఁడు వశిష్ఠుఁడు వేదములు జన్నంబులు దక్షిణలు త్రేతాగ్నులు హవిస్సును మూర్తిమంతంబులగు యజ్ఞద్రవ్యంబు లనం తాది నాగరాజులును గంగాది పుణ్యనదులును నాగరంబులును దేవతలును దేవపత్నులును దేవకన్యలును దశదిక్కులును ముగ్గురహస్రంబులు పరమేశ్వరుని నమస్కరించుచుఁ గొలుచుచుండిరఁట్లు తనాదిత్రకోటిమలకుగంధర్వులు నప్సరలు

సాటిసాట లొక్కర్చుచుండి రిఁకను విద్యాధరులు భక్తులు దయ్యములు మున్నగు
నవి కొండలు మ్రాకులు మనోవాక్కారణంబుల మహాదేవు నుపాసించుచుండె
నిట్లు కట్టెదుఁ బరమేశానుండు పొడనూపి వానుదేవునిన్ జగంబును గాంచు
చున్నఁత వారి యధమ్మహాదేవునిఁ గన్గొనలకుండుటయు నమ్మహేశ్వరుం
డెఱిఁగి యతని కిట్లనియె. 46

క. పలుమఱు నీచేతను బూ, జలఁ గొనుచుంటిని హరీ! పరోక్ష చరిత! యి
మ్మ్మిల నినుఁబోలెడు నిష్టుఁడు, గలుగఁడు నాకీ జగతి నొకండేయయునన్. 47

—* శ్రీకృష్ణుఁడు శివుని స్తుతించుట *—

గీ. అనిన విని యూతఁ డిట్లనెనమ్మహాత్మ్మ,నకు; నమస్కార మిద్ది యనారతంపుఁ
బుణ్యకారణునకు బ్రహ్మమును లనుదురు,నిన్ను బ్రహ్మాధిపతినిగా నిగమవేద్య!

వ. మఱియును

క. నారాయణునిగ నరునిగ, ధీరులు సెప్పుదురు నిన్ను దెలిసితిని విభూ!
సారసభవుఁడవు నీవే, శ్రీరుద్రుఁడవీవ యతఁడ జేజేలీవే! 49

ఉ. నీవలనన్ జగంబులిటు నెయ్యొకనెన్ స్థావరజంగమంబులై
యీవిధమొప్ప ప్రాణములు నింద్రియముల్ మనముల్ బ్రతీకము
ల్నీవకుఁడున్ హవిస్సును సవంబులు సోముఁడు వేదమంత్రముల్
నీవె మహేశ! దత్తమును నీవె యధీతము నీవె యీరయన్. 50

క. నీవే యెల్లరహృదయము,లో వాసముసేయునా యలోకపురుషుఁడో
నీవే యణిమవు లఘిమవు, నీవే జ్యోతివి మహాత్మ్మ! నీకివె జోతల్. 51

గీ. ఇట్లు కృష్ణుఁడు పలికిన నెల్ల జగము
లుల్లసిలి యట్లె యనునట్లు లొక్కమాఱు
సింహనాదంబు లొనరించి చెలఁగెఁ గృష్ణు
శిరమునన్ బుష్పవర్షంబు గురిసె మిగుల. 52

గీ. అపుడు భగవానుఁడగు శివుం డధిరయమున
దేవియగు నుమనున్ శబ్దితినిఁ జూచి
నలినసేత్ర్యిన కనె హరి! నాదుభక్తి
కరమొనర్చెద వీవ్యనేఁ గాంచుచుందు, 53

— * శ్రీకృష్ణునకు శివుఁ డష్టవరంబుల నిచ్చుట *—

క. ఎనిమిదివరముల నడుగుము, వనజేక్షణ! నీయభీష్టవాంఛితములు లే
దన కే నొసంగెదను నా, మన మిది ప్రేమించు నిన్ను మానక యెపుడున్.

క. పరమశివుఁ డిట్లు డగ్గఱి, కరుణఁబలికి నట్టినుడుల కర్జమెఱిఁగి తా
మరసాక్షుం డొకకృష్ణుఁడు, శిరమున ప్రొక్కులిడి పల్కెఁ జెన్నుగనిట్టల్.

చ. సుకృతమునందు ధార్ష్ట్యము యశోధనమున్ ఘనమౌబలంబు శ
త్రికులవిఘాతమున్ శతసుతుల్ వరవిక్రమనిష్ఠత్తనుల్
సకలజనప్రియత్వమును సారతరోత్తమయోగశక్తి తా
వరమగు సన్నికర్షము శివా! యొసగంగఁ దలంతు నర్మిలిన్.

*గీ. అనిన నట్లగుఁగా కని నమ్మహేశుఁ
డమ్మహేశ్వరి జగదంబ యనియె నిట్లు
ప్రభుఁ డొసంగెను నీదు వరములఁ గృష్ణ!
యష్టవరముల నేనిత్తు నచ్చి కొనుము. 57

వ. అనుటయు నతం డంబికను శిరంబున ప్రొక్కి యిట్లు వరంబుల నడిగె. 58

— * శ్రీకృష్ణునకుఁ బార్వతీదేవి యష్టవరంబు లిచ్చుట *—

గీ. కాపలం దల్క లేమియుఁ బరమభోగ
మును సుతశతంబుఁ గులమందు ముదముఁ దల్లి
దండ్రియొక్కయు సుపర్వాదములు శమము
దాఢ్యమును నీయుమమ్మ! నెంతయును జనని! 59

క. అనినఁ దథాస్తని త్రిభువన, జనని మతియు ననియె నమరసన్నిభ! యెపుడే
నిని నే హృదయక్కఁ బలక్కను, గనెదవు భార్యాసహస్ర కౌశల్యంబున్. 60

---

* శివపురాణే ఉమాసంహితాయాం తృతీయాధ్యాయే – శ్రీకృష్ణ వచనం —
శ్లో॥ ఇత్యుక్తో నువరాన్ దేహి । దేవదేవ నమోస్తుతే। సర్వేశ్వరం ప్రపద్యేవాని। మత్ప్రభుశ్చవిశేషతః॥
పవత్కుమార ఉవాచ – తస్యతద్వచనం శ్రుత్వా । తమాహ భగవాన్ భవః । సర్వం భవిష్యతీత్యేవం । పునస్సప్రాహశూలాధృక్ ॥ సాంబోనామ మహావీర్యః । పుత్రస్తే భవితాఖిలే ... ... శ్రీకృష్ణ ఉవాచ – శ్లో॥ ఇత్యాహ్యాస్సువరాన్బహూ । పప్రచ్ఛాథ పార్వతీ॥ సనత్కుమార ఉవాచ – తస్య తద్వచనం శ్రుత్వా । దేవీతంచాబ్రవీత్తదా । ఏవ మస్త్వితిభద్రంతే । కాశ్యపీ సర్వకామదా ॥

గీ. మతియు దారలవాల్లభ్య ♦ మరుదుమీఱు
బాంధవ ప్రేమ మతియ♦బలము తనరు
నేడు వేలు ద్విజులు నీదు ♦ నిమ్మునందుఁ
గుడుతు రిష్టంబు తీరు నే♦కూరు తనువు. 61

క. వరముల నిట్లొసఁగి తగన్, వరదులు శివు లంత దివిజ♦వర్గముతోడన్
సరగున నంతర్హితులై, రరుసమ్మునఁ జెంది కృష్ణుఁ ♦ డంత రయమునన్. 62

వ. గురుండగు నుపమన్యునిఁ జేరి మహేశ్వరానుగ్రహాం బెఱింగించినంత మురిసి యమ్మహామహుండు పద్మలో♦చనున కిట్లనియె 63

క. లేఁడు శివుఁబోలు వేలుపు, లేఁడు శివున్‌బోలు దాత ♦ లీలాకారా!
లేఁడు శివుఁబోలు సులభుఁడు, లేఁడు శివున్‌బోలు బిరుదు ♦ లెక్కింపంగన్.

వ. అని సంతసించినఁతఁ గృష్ణుం డాయనఘుని సెలవొంది స్వపురంబుఁజేరి జాంబవతియందు సాంబుండన్ సుమాదునిఁబడసి సుఖంబుండె నిట్లు శ్రీకృష్ణ పుత్ర లాభోదంతం బెఱింగించితి నిఁకేమి వినుదురన సూతునకు మునులు మహాత్మా! మున్నివ్వరెవ్వరు శివమాయామోహితులై జ్ఞానంబుఁబాసి చరించినో యట్టి వారి నెఱుఁగఁజెప్పి యవ్వలఁ బాపభేదంబులను బావభోగ్యంబులగు నరకభేదంబుల నెఱింగింపుమనిన సూతుం డలరి యిట్లనియె.

—* శివమాయా మోహితులు *—

క. కపులాటుండా విష్ణుఁడు, బ్రథమాత్మికంబైన శివుని ♦ బలువగుమాయన్
దెగులఁగలేక యనేక, ప్రమదలసాంగత్య మొందెఁ ♦ బలుతడవ లిలన్. 66

క. నలువయు శివమాయఁగడున్, నలిగి యలవిగానియట్లు ♦ నట్టనిరహిఁచేఁ
గలయఁగ బూనెను గూతున్, బలుమతు లాతులనుఁజూచి♦బాలినలనురెన్.

క. మీఁదున్ గ్రిందును గనకయె, కాదన కనుచితపుసరణిఁ♦గావలులగుచున్
గాదిలిచెల్లెలిని వశి,స్థాదులు గవయంగఁగడఁగి ♦ రభవునిమాయన్. 68

వ. మతియు నదియంబగు నాశివమాయ జేసి,

పీ ఇంద్రుఁడు గౌతము♦ఋషిపత్ని నాయహల్యను మోసఁజేసి క్రీ♦డనుబొనర్చి
అగ్నికృత్తికలను♦నార్యుశవలచి బ,ల్మగులొంది ప్రాణంబుఁ ♦దొఱఁగఁ డొడరె.

నమ్మహా బలుఁడును నంజనిన్ గామించి, క్రీడించి పుట్టించెఁగీశవర్య
మిత్రావరుణు లల్ల మెలతనూర్వశిఁజూచి, గలితతేజస్కులై కనిరి సుతులఁ

గీ. జందురుఁడు గురువనితతో సారతోరు
భోగములనొంది తనయుని బుధునిఁగనియె
శాండిలియనాఁగ నొక కన్న సర్పవైరి
వలచి తెక్కలు గాల్పఁగఁ బడియె వినుఁడు. 69

సీ. వాచస్పతి యటంచు వైభవంబున మించు, జీవుండు రమియించె జ్యేష్ఠురతిని
బ్రహ్మనిభుండు వారాశరుం డల దాశ,కన్యకతోఁ గూడి కనియె వ్యాసు
ఘనుఁడౌ విభాండక ముని లేడిఁగని ముక్త,తేజుఁడై కనియె సుధీగురూరు
నచ్చరయగు మేన యనుపొలంతికిలోఁగి, గాధిపుత్రుఁడు గంగఁగలిపెఁదపను

గీ. ఇఁక భరద్వాజుఁ డనెడుమా నీందుఁడలఘుఁ
డా హరిద్వారమున గంగ యందుఁ గ్రీడ
లాడెడు ఘృతాచి యనుదాని నభిలషించి
సక్కన్నవీర్యుఁడై కనియె నొక్కనిఁ దనూజు. 70

వ వారువీగనలేల? లోకంబందెల్లవారలు శివమాయామోహితులై కామబాణం
బులకు గుఱిగానిహాగులే రిది సిద్ధం బీకను పాపంబుల తెఱం గెఱింగించెద
వినుండు. 71

— * పాపభేదములు *—

క. మనసున నాలుగునున్ వా,క్కున నాలుగు మూర్తి నాలుగును నగు పాపా
లను బూనరించినవారలు, చనుదురు నిరయంబుఁ జేర సన్మునివర్యుల్! 72

వ. అవి యెవ్వియందు రేని వినుండు.

క. పరసతినిఁ గపయఁగోరుట, పరధనముల కాసపడుట భావముచేతన్
బరుల కపకృతినిఁ గోరుట, యిరవుగఁ జెడుపనులఁదలఁచుఁ జెప్పుడుఁదగ వెదనన్

గీ. అప్రియముఁ బల్కుటయుఁ గల్ల లాడుటయును
గొండెములు సెప్పుటయు సుంతఁ గొంకులేక
తిట్టుటయు ననుచు నివి నాల్గు చెట్ట లెప్పుఁ
గాకు నెడ దోసములు వీనిఁ బాయవలయు.

క. తినఁదగనివి దినుటయుఁ బర,ధనముల దొంగిలుట పరుల ♦ దారలతోఁ గీ
డనుబొనరించుట హింసయు, ననుచితములు దేహమునకు♦నారయవలయునే .76

వ. ఇఁకను వరుసగ దోసంబులను వక్కాణించెద వినుఁడు.

క. శివునిన్ గురుఁ దలిదండ్రుల, శివభక్తుని మతియు శైవ♦శిష్టాచార్యున్
శివధర్మంబుల నెవ్వడే, నవమతి నిందింపఁగూడ♦దఘమునుగను గడునే. 77

సీ. శివలింగమును జూచి♦చేమోడ్పనట్టిఁడు, శివుగుడిన్ బొలఁతుకఁ ♦ జెందునతఁడు
శివధనంబులను ము♦చ్చిలిగొనునాతండు, శివరాత్రిఁబవలుబో ♦ సేయునతఁడు
శివవనిఁబుష్పరా♦జిని దెచ్చునట్టిఁడు, శివపూజమాని భు♦జించునతఁడు
శివుసరి పెఱవేల్పు♦జింతసేయునతండు, శివునివ్రతంబులఁ ♦ జెఱచునతఁడు

గీ. గురునిఁ గొలువక పాఠంబు♦గోరునతఁడు, గురునిపరిచర్య సల్పని ♦ కుత్సితుండు
ఆపదన్ గుందుగరుఁబాసి♦నట్టియతఁడు, చేరుదురు నిరయంబును♦సిద్ధమిద్ది. 78

సీ. అశుచియైవేదాధ్య♦యనమొనర్చునతండు, తల్లిదండ్రుల నెప్ప♦డొల్లనతఁడు
పంచయజ్ఞంబులఁ ♦ బాసిమెలఁగునతండు, తను గొప్పగా నెన్ను♦గొనునతఁడు
చదివిన వేదంబు♦వదలి మఱచినట్టిఁ, డాలను బోయల ♦ కమ్మునతఁడు
దేవభూదేవ వృ♦త్తినిఁ జాటిగొన్నట్టిఁ, డాలసుందలు మేయు♦నట్టి పొలము

గీ. నాక్రమించిన యట్టిఁడు♦నాలతెరువు,నందు నగ్గినివేసెడు ♦ నట్టియతఁడు
దీనులగువారిసొత్తు నెం♦తేనిఁగొనిన, యట్టిఁడును నిరయంబుల♦నందఁగలరు.79

క. చెఱువులుఁదోటలు గుఁటలొ,నరిచిన వ్రతములను దనదు♦నాతిని సుతలన్
మఱి సుతులను వెలకమ్మెడు, నరుఁడొందఁగలండు ఘోర♦నారకబాధల్. 80

ఆ. వినుఁ డనాథయైన♦వెలఁదిని బాలను, వృద్ధురాలి మిగుల ♦ నెఱుచుదాని
సతిని దపసుఁజేయ♦చానను వంచన, చేయువాఁడు నరక♦సీమ నుందు 81

క. వేదక్రోతలు మతియ, వ్వేదమునున్ దెగడువారు ♦ వేదవిరోధుల్
వేషముఁ జూచి పఠించెడు, చేదస్తులు నిరయగతికిఁ ♦ జేరుదు రవలన్. 82

— * పంచమహాపాపులు *—

క. బాపనిఁ బంపినవాఁడు సు,రాపుఁడు గురుతల్పగామి ♦ హైమస్తేయుం
డీ పాపులఁ గూడిన పెను, పాపుఁడునుం బంచఘోర♦పాపులు పుడమిన్. 83

సీ. గోవిప్రకన్యల ♦ గురుకార్యములకు వి, ఘ్నంబు చేసెడునట్టి♦కళ్మలుండు
గురుల దోసములేని ♦ కోమలినిన్ బ్రి, జనులఁ బాసినయట్టి ♦ పాపశాలి
చలివందిరుల మేలి ♦ సత్రంబులను సభా, భవనంబులఁ గూల్చు ♦ పంకమూర్తి
బాలవృద్ధులకును ♦ బరిజనులకుఁ బెట్ట, కన్నంబు ముందు ♦ దిన్నట్టి ఖలుఁడు

గీ. విల్లు నమ్మిల కత్తుల♦విసము నమ్మి, వాఁడు పశువులకున్ ముకు♦ద్రాడు వేయు
వాఁడు శిలలను మేకుల♦బాటకడ్డి, నేయువాఁడును నిరయంబుఁ♦జెందఁగలఁడు.

ఉ. కల్లలనాడువాఁడు గురు♦కాంతను నోడక ధిక్కరించువాఁ
డుల్లమునందు నక్కటిక ♦ మూనినివాఁ డభిచారకృత్యముల్
పెల్లుగ సల్పువాఁడు ద్విజుఁ♦బిల్చియు సుంతయు నీకపంపువాఁ
డొల్లమి సాధులౌ ద్విజుల ♦ నూరక దూఱెడువారు పాతకుల్. 85

క. పరివేత్తయుఁ బరినీతియుఁ, దెఱువలనున్ దార్చునతఁడు ♦ దెంపున విసమున్
బరులఁ దినిపించువాఁడును, నిరతము గామాకులుఁడయి ♦ నిగడెడువాఁడున్.

క. కన్నెను జెఱచెడువాఁడును, గన్నియధన మపహరించు ♦ కజటి రజమునో
నున్నసతిఁ గూడువాఁడును, బన్నుగఁ బర్వముల రతినిఁ ♦ బడసెడువాఁడుగా.

గీ. వరుసగానట్టి యీవిధ♦మ్మున సురత మొందు
నరుఁడునుం గూటసాక్షియుఁ ♦ బరుల సొమ్ము
దాచనిడ నపహ్నుతి చేయు ♦ దారుణుండుఁ
బశువులనఁబట్టి కీడించు ♦ పాపశాలి. 88

క. ఒకబంతియందునున్ వం,టకమున భేదంబుఁ జేయు♦టాటోటును దా
నొకవిస్తరివేసుక తలఁ,పక కుడిచెడువాఁడు నరక♦గతులొందు రొగిన్. 89

గీ. ఎవ్వరు దుర్దానములఁ గొంచు ♦ నేవపడక
కల్మషాత్ములకడఁ బ్రతి♦గ్రహముసేయు
నట్టి భాషఁడు నరిగొంచు ♦ నవనిఁ గావ
లేని భూమీశ్వరుఁడును మ♦లీమసులీల. 90

క. కలిమి కడుఁగలిగి పేదల, దలఁపక తగునట్టి యీవిఁ ♦ దక్కినవారల్
బలమైన రుజను గడుశో,షిలు పేదకు మందు లిడని ♦ చెన్నటి వైద్యుల్. 91

క. కూలుదురు వరకమునఁ గడుఁ, జేలుదురు భృత్యార్తులగుచు ♦ బిట్టుగ నగ్నిన్
గాలుదురు తెరువుఁగాందక, పోలుదురు నితాంత భూరి♦శోకాతురులై. 92

—* బ్రహ్మఘ్నసమానులు *—

సీ. దప్పిఁ జెంది జలంబుఁ ద్రావఁగావచ్చు గో, పులముఖ విఘ్నంబుఁ గూర్చువాఁడు
వేదశాస్త్రముల ♦ వివేక మించుకలేక, కొంచక సభల దూ♦షించువాఁడు
కడు నందమున నొప్పు ♦ కన్నకూఁతును దగి, నట్టి వరున కీయ♦నట్టివాఁడు
కడువంగరమ్మని♦గుణశాలియగు బ్రాహ్మ, ణునిఁ బిల్చిమరలఁ బో♦మ్మనెడువాఁడు

గీ. మఱియు గోదైవతంబుల ♦ మాన్యములను
బాడుబునివృత్తి హరియించు ♦ వాఁడు నంధ
పంగుల జడద్రవిణములఁ ♦ బడయువాఁడు
బ్రహ్మఘాతులుగాఁ జెప్పఁ ♦ బడుదు రిలను. 98

గీ. చెలిమిఁ జేయుచు సహితంబు ♦ చేయనతఁడు
పిలిచియు విపాన్నమును దిని♦పించు నతడు
కనుచు హింసను మాన్పని ♦ ఘాతుకుండు
నరకమునఁ బొక్కుచుందు ర♦నారతంబు. 99

గీ. వీరలందఱు నొకవైపు♦వినుఁడుమీరు, మేలు చేసిన వారికి ♦ మీఱి కీడు
చేయువాఁడును నట్టులఁ♦జేయఁదలఁపు, చేయువాఁడును నొకవైపు♦జేరఁగలరు.

క. పరులకలిమికిని సంతసకుఁ, బరుల మహోన్నత్యమునకుఁ ♦ బాయక మదిలో
మత్సరుచునుండెడిచెనటులు, చిరకాలము నరకబాధఁ♦జెందుదురు మునుల్!

సీ. భూదానమొనరించి♦భూమినీయక తామె, యనుభవించుచునున్న♦యట్టివారు
గోదానమొనరించి♦గోద్రవ్యమును దామె, యారగింపుచునున్న♦యట్టివారు
కన్యకాదాన మ♦ర్థ్యఁజేసి కూఁతును, నల్లున కంపని ♦ యట్టివారు
సత్రంబు లమరించి ♦ చాలఁగ నవ్వాని, యుద్దెల కిచ్చుకొ♦న్నట్టివారు

గీ. జన్నములొనర్చుమనుచు వి♦స్తారధనము, నార్జనమొనర్చి యటుసల్ప♦నట్టివారు
విత్తముల నప్పఁగొని యెగ♦వేయువారు, చేరుదురు నరకార్తిని♦సిద్ధముగను.

గీ. ఆలుమగలకుఁదలిదండ్రి♦కాత్మజులకు, నన్నదమ్ములకును నితాం♦తాత్మమిత్ర
లకును గురుశిష్యులకును గొం♦కక విరోధ, మావహిలఁజేసియెడఁబాపు♦నట్టివారు

క. పలదోసంబులు తనయెడఁ, గలిగియు వేఱొకరియందుఁ ♦ గలుగకయున్నన్
జలమునఁ బుట్టిన దెగడెడు, పలుగాకులు దెఱపిగొనని ♦ పాపులు పుడమిన్.

గీ. వసులమేఁతల పంటకుఁ బ్పలను బరులఁ, యిండ్లఁగాల్చెదువారు డబ్బీయకవ్వ
పత్రముల సృష్టిచేసెడువారు వరులఁ, జంపువా రొందుమరు నరకంపువసతి.

ఆ. అడవి నిరపరాధుఁలై యుండుజంతువు, లను వధించువాఁడు ' నాలఁగట్టి
పొలముదున్నువాఁడు'పొంక మొప్పఁగ నెద్దు, నెక్కువాఁడునిరయ'మేగఁగలరు.

క. అతికోపను లతిలోలువు, లతికామను లతిపిశునులు ' నతిగర్వులు నెం
దతివచనులు నతిభక్షులుఁ, గుతుకంబఱయ మునిశిక్షఁ'కున్ బాత్రంబుల్. 102

— * నరకములు *—

వ. ఇఁకను వారల కందఱ కవశ్యానుభోగ్యంబులగు నారకభేదంబుల నెఱింగించెద వినుండు. నిరయంబు లష్టావింశతిపరిమితంబులుగ విస్తములు లెక్కవెట్టిరి. రౌరవంబు, మహారౌరవంబు, తామిస్రం, బంధతామిస్రంబు, కుంభీపాకంబు, కాలసూత్రం, బసిపత్రవనంబు, సూకరముఖం, బంధకూపంబు, కృమికూపంబు, కృమిభోజనంబు, తప్తవాలుకంబు, వజ్రకంటకంబు, శాల్మలియు, వైతరిణియుఁ, బూయోదంబును, విశసనంబును, లాలాభక్షణంబును, సారమేయాదనంబును, నవీచియు, నభశ్శిరంబును, క్రూరకర్దమంబును, రక్షోగణంబును, శూలప్రోతంబును, దండశూకంబును, వటాంధంబును, మహాజ్వాలంబును, సూచీముఖంబును, ననునవియు మఱియు నీయవి యొక్కొక్క డైదువిధంబులతో నొప్పి నూటనలువదివిధంబులై వరఁగు నిందు యామ్యకింకరులు పాపులఁబట్టి పలువిధంబుల బాధించి వేధించుచుందు రిట్టిపాపుల ఘోరదుఃఖంబులఁ బాపఁజాలు దానధర్మంబుల నెఱింగింతు వినుండు. 108

— * పాపహరంబులగు దానధర్మములు *—

గీ. ధేను భూతిలహేమాజ్య 'దివ్యవస్త్ర, ధాన్య గుడ రౌప్యలవణము'ల్దద్దు లైన
బ్రాహ్మణులకీయవలెనివి'పదియు మేటి, దానములు సర్వదోషని'స్తారకములు.

గీ. మేక గేదెయు గొఱియయు ' మేలిదాసి
యీనుచున్నట్టి యావును ' నిలయుఁ గన్నె
పసిఁడి యేనుఁగు గుజ్జంబు ' బండి నాగ
లియు ననడ్వాహమును గడు ' నయముమీఱ. 105

గీ. పల్లకియును సెజ్జయునున్, బెల్లగు ధాన్యములు తల్ప'బృందముగలదొ
నిల్లు పదియాఱు వీనిని, నుల్లసిలుచు నగ్నిజనుల ' కొసఁగఁగవలయున్. 106

క. లలితోపానహపాదుక, లలరెడు ఛత్రంబునున్ ధరాసురుల కిడన్
విలసిలు యూనంబులు ల,క్ష్ముల కిరవగు నిరవు గలుగు ధరుథచారిత్రుల్!

వ. మఱియును

క. పీటలు రతనాల్ రజతము, నేటగు పరిజనుఁడును నవనీతము ఫలము
ల్గాటపు దధి తాంబూలము, లాటంకముఁ దక్కి యీయ నగు బావలకున్.

వ. వెండియు నిఁక దులాపురుషదానం బనన్యసాధారణం బవి యివి యనఁ జేల? యిష్టవస్తువు లన్నియు దానార్హంబు లవ్వాని యోజించి సమయానుసారం బర్థులకు నొసంగవలయును. 109

ఉ. అన్నముచేతఁ బ్రాణిచయ మంతయు నాయువుఁ జెందియుండునా
యన్నము లేనియప్డు విలయంబును జెందును గాన లోకసం
దన్నమె దైవతంబయి సుధానహమై కర మొప్పియుండు నా
యన్నము దానమీయఁ బర మాత్మము మెచ్చు వదాన్యవర్యులన్. 110

వ. కావున

గీ. దానములలోన నుత్తమ దానమన్న, దానమిందునఁ గులము గోత్రంబుఁ గనక
మొల్లవారల కోదనం బీయవలయు, సర్వసౌఖ్యంబు లిడు నిది స్వర్గమిచ్చు.

చ. ఉదకము సర్వజంతువుల కొప్పగ నీయఁగఁ జెల్లుఁ దొట్లయం
దుదకము పోసియుంచ నది యెందెడు నాలు వృషంబు లింక నిం
పొదవ నసేక జంతుతతి యెందు జలంబును నట్టులౌట మీ
రిది మదియండెఱింగి సత మిచ్చ నొనర్చుఁడు నీరదానములే. 112

వ. ఇంకను

క. తలిదండ్రులఁ గొలుచుట యొ,జ్జలఁ గొలుచుట నతిథి రిక్త జనులకు నన్నం
బెలమి నిడుట చెఱువులనున్, గొలఁకుల బావులను ద్రవ్వికుర్పునకృతమూ.

క. చలిపందిరులను నిఁక బూ,వులతోఁటలు ఫలకుజములు పొల్చెడు తోపు
ల్వెలసిలెడు నన్నసత్రము, లలరుచుఁ గూర్పంగ నాక మాతని కబ్బున్.

క. ఇఁక బాఠశాలలును వా,చకమందిరములును బాట సత్తరువులునున్
రకమగు భజనగృహము లు,త్సుకుఁడై కూర్చిన నభీష్టసుఖముల నొందున్.

గీ. శర్వ శక్తి షడాస్య గజముఖ వీర
భద్రభైరవజీవుల ♦ పావనాయ
తనములను నిందిరావిష్ణుధామములను
దదవ రాయతనములు ♦ దాస్యముదము. 116

క. బాలుగకుం జదువుఁజెప్పుట, యోలిగ నన్నంబు బట్ట ♦ లొసగుటయు గడుఁ
వీలుగఁ బొత్తము లిచ్చుట, చాలఁగ సుకృతంబొనర్చు ♦ శర్మము లిచ్చున్.

గీ. మట్టి మామిడి మున్నగు ♦ వ్రాతలను బ
థమ్మునందు వరునగ సంధాన మొనరఁ
జేయువాఁడును దపమును ♦ జేయువాఁడు
బొంకనట్టిఁడు శ్రేయంబుఁ ♦ బొందఁగలరు, 118

వ. ఈ చెప్పినవన్నియుఁ బాపహారంబులై యొప్పు నందుఁ గోభూదానంబులు త్తమోత్తమంబులు, అందునున్ గోదానమందు 119

గీ. వెండిగిన్నెలతోడఁ బసిండికొమ్మ్ల, దోయితోఁ గంచుపాత్రతోఁ దూడతోడఁ
బటుతతో వ్రాసములతోడఁ బాడి మొదవు, బాపనికినీయనలయుద్రవ్యంబుతోడ

క. అటులిచ్చిన నాధేనువు, కుటిలమతిన్ జేసినట్టి ♦ ఘోరతరాంహ
వటలములన్నెల్లఁ గూలిచి, పటుసౌఖ్యములీయు స్వర్గపదము నొసంగుఁ 121

గీ, ఎన్నిగోమంబు లావుయం దెసఁగియుండు, నన్ని వత్సరములు నాక ♦ మందు దాత
చేరియుండును దరియింతు ♦ సిద్ధముగను, సప్తపురుషులవఱకు వంశంబునందు.

వ. ఇఁక సర్వంధర్మానుష్ఠానయోగ్యంబగు భూమండలంబు తెఱం గెఱుంగవలయు నగుట నుపన్యసించెద నాలకింపుడు భూవలయంబునందు, జంబూ, ప్లక్ష, శాల్మలీ, కుశ, క్రౌంచ, శాక, పుష్కరనామకంబులగు సప్తద్వీపంబులు లవణేక్షుసురాసర్పిర్దధిక్షీరజలార్ణవశోభితంబులై యెసంగు. 123

— * భూమి సప్తద్వీపములు * —

క. భూపద్మమధ్యజంబూ, ద్వీపము యోజనపు లక్ష ♦ వెడలుపు నటులే
యా పొడవును గలిగి కడున్, శ్రీపదమై యొప్పు లవణ ♦ సింధువృతంబై.

గీ. లలితముగ దీనిమధ్య ని ♦ లావృతంబు, వర్ష మొప్పెడుఁ దన్మధ్య ♦ వాసిమీఱ
మేరుశైలంబు ధారుణి ♦ నీరజమునఁ, గర్ణికాకృతిఁ దనరుఁ బొంకంబుగదుర.

వ. ఇక్కనకపర్వతంబు పదియూను యోజనంబులభవ్రదేశంబునఁ బీఠభూమిగను భూమినుండి యెనుబదినాలుగు యోజనంబులు పొడవుగను నాఁబదియూను యోజనంబులు శిఖరంబులుగను జెలువొందియుండు నీక నిద్దానికి దక్కిణంబున నిషధ హేమకూట హిమాచలంబులును నుత్తరంబున నీలశ్వేతశృంగి పర్వతంబులును భాసిల్లియుండు. ఈయవి పదివేల యోజనంబుల పరిమితిఁ గల రత్నవంతంబులై యరుణప్రభలు గలిగి యొప్పారుచుండు నీక నిలావృతవర్షంబుతోఁగూడఁ దొమ్మిది యగు భారతాదివర్షంబు లొక్కొక్కటి తొమ్మిదివేల విస్తీర్ణంబుతోఁ గుల శైలంబులతో నొప్పుచుండు. భారతవర్షము కింపురుషవర్షము హరివర్షము కేతుమాలవర్షము భద్రవర్ష మిలావృతవర్షము రమ్యకవర్షము హిరణ్మయవర్షము కురువర్ష మనునవి. అందు మేరువునకు దక్షిణంబున భారత కింపురుష హరివర్షంబులును నుత్తరంబున రమ్యక హిరణ్మయ కురువర్షంబులును మధ్యంబున నిలావృతవర్షంబును దూర్పున భద్రాశ్వవర్షంబును బశ్చిమ కేతుమాల వర్షంబును బరంగునీక నిట్లే యీ మేరువునకుఁ బూర్వాది దిక్కుల్దిశలందు ముందర గంధమాదన విపుల సుపార్శ్వంబులను పర్వతంబులును నచ్ఛిఖరంబులందుఁ గడంబజంబూపిప్పలవట వృక్షంబు లొప్పియుండును. 127

క. జంబూవృక్షములందు గజంబులఁ దుల సేయునట్టి ♦ చక్కనివండ్లో
జంబూధినిరాలి యవియఁగ, జంబూనది యొదవెఁ ద్రవ్యసంబున నచటన్. 123

ఏ. ఆనదీతీరమున నున్న ♦ యఖిల జనులు
తోయముగ నానదీ స్వాదుతోయమును భృ
శముగ దోయిళులన్ ద్రావి యమృతరసముఁ
గాఁగఁ బాటించి మోదంబుఁ ♦ గాంత్రుమిగుల.

క. అది త్రావినవారలకెప్పొదవదు దుర్గంధము జరయును జెమటయునున్
బ్రిదులవు బిగి నింద్రియములు, మదికుత్సాహంబు లగ్గు మఱిమఱి గూర్చున్.

క. ఇందలి మృత్తుకతోడఁ, గుందన మదియొదవు మగలకుం గొమ్మలకున్
జెందించుఁగాంతి నగలను, బొందించును హారసమిదు నపూర్వతరముగాఁ.

వ. ఇఁక మేరువునకుఁ దూర్పునఁ జైత్రరథంబును దక్షిణంబున గంధమాదనంబును బడమటి విభ్రాజంబును నుత్తరంబున నందనవనంబు ననునవనంబులును అరుణోదంబు సుహోభద్రంబు శీతోదంబు మానసంబు ననుసరస్సులును బూర్వాదిగ

నొప్పుచుండు మఱియును శీతాంజనంబును గురంగంబును గురరంబును మాల్య వంతంబునను శైలంబులు మేరువునకు బూర్వకేసరాచలంబులుగను, ద్రికూట శిశిరవతంగరుచకనిషధకపిలగిరులు దక్షిణకేసరాచలంబులుగను సినీవాసము కుసంధము, కపిలము నారదము నాగముమున్నగు గిరులు పశ్చిమకేసరాచలం బులుగను శంఖచూడ ఋషభహంస కాలంజర పర్వతంబు లుత్తరకేసరా చలంబులుగను నొప్పుచుండు నిట మేరువుమీంద మధ్యభాగంబందుఁ గనక మయంబగు బ్రహ్మపురంబు పదునాల్గువేలయోజనంబుల పరిమితితోఁ జెలువొందు

క. ఈవిధి పురంబునకుఁజుట్టు నెంతయేని, యష్టదిక్కులయందేచి ◦ యష్టలోక పాలకులపట్టణంబులు◦పోలిమీఱు, దివ్యజనులంద ఱుండుఁడి◦దీప్తిగాంతు.

వ మఱియు సిద్ధాసి విష్ణుపదవినిష్క్రాంతయగు గంగానది పీతయని, యలక నందయని చక్షువని భద్రయని నాల్గుపేరులతోఁ దూర్పునుండి నలుదెసల నానాశైలవనస్థలులదాఁటి యంబుధిఁజేరు 133

కీ. మేరుగిరిఁజుట్టుకొనియున్న◦ధారుణీధ్ర, దరులయందును నందనో◦ద్యానవనుల దివ్యజను లప్సరస్సుద◦లీరతములు, సంతతంబు సుఖంతురు ◦ శంకదక్కి. 134

క. భారతపర్షంబిఁకను మ, హారగిరికి దక్షిణమున ◦ సంద్రమునకు ద గ్గారుణియై తగుఁదైర్ఘ్యదివ, నారకగతులకిది కడుజ◦నకమై యొప్పున్. 135

కీ. ద్వీపనవకంబులం దిది ◦ తేజరిల్లు
నవసహస్రపరిమితితో ◦ నగవమునఁ
దూర్పునఁ గిరాతు లుందు రిం◦దున్ బడమర
దక్షిణంబున యవనులు ◦ దగఁ జరింతు. 136

క. మఱియు త్తరమునఁదాపసు,లురువుగ బ్రాహ్మణులు క్షత్రియులు వి◦ట్శూద్రుల్ పరఁగుదు రిజ్యాజి తులా, పరిచర్యలఁ గుశలు లగుచుఁ ◦ బ్రోషిమదనరన్.

వ. ఇఁక నిం దుపవర్షంబు లింద్రద్యుమ్న కసేరు తామ్రవర్ణ గభస్తినాగద్వీప సౌమ్య గంధర్వ వారుణ భారత సంజ్ఞల నొప్పుచుండు. ఇది తొమ్మిదవదియగు సిందు సుహోత్రము మలయము సహ్యము సుచామము ఋక్షపర్వతము వింధ్యము పారియాత్రము సను గులపర్వతంబు లేఁగు సుహోత్రనిరిజాతంబు లగు త్రిధామ ఋషిసత్య మున్నగు నదీవరతనయులును గుక్షిసంభవ్య

జాతంబులగు ఋషికుల్య కుమారి మొదలగు నదీమతల్లులును మలయపర్వతో
ద్భవంబులగు కృతమాల తామ్రపర్ణి మున్నగు నదీశిల్పకంబులును సహ్యాచలో
ద్భవంబులగు కృష్ణవేణి మున్నగు మహాధునులును ఋక్షపర్వతవినిర్గతంబులగు
గోదావరి భీమరథి మున్నగు మహావాహినులును వింధ్యోద్భవంబులగు నర్మదా
సురస మున్నగు మహానదులును మంచుఁగొండనుండి ప్రవహించిన గంగ
యమున సింధు బ్రహ్మపుత్ర మొదలగుతటినీవితంసములును గలవు. ఇందుఁగృత
త్రేతా ద్వాపర కలియుగంబులావటిల్లుచుండు ఈభారతవర్షంబునఁ దపంబును
దానంబులు నీశ్వరపూజనంబులు నెక్కుడొనర్తు రిది కర్మభూమియని పేరొందినది
భూమండలంబందెల్ల జంబూద్వీపంబును, నందుననుఁ భారతవర్షంబును శ్రేష్ఠంబని
కోవిదులు వచింతు రన్యంబులు భోగభూములు. వేయింటికొక్కఁడిందు జన్మించు.
స్వర్గాపవర్గాస్పదమార్గంబగు నీభారతవర్షంబునఁ బుట్టుటకు దివ్యులు వాంఛితు
రిట్లు దక్కినవర్షంబులతో నొప్పు లక్షయోజనవిస్తీర్ణంబగు జంబూద్వీపంబు
తెఱంగెఱింగించితి నిఁక దీనికన్న ద్విగుణంబు ప్లక్షద్వీపం బద్దానికవ్వలఁదగింబు
చుట్టు కందకంబైయుండు నందు గోమంతము చంద్రము నారదము దుర్దురము
సోమకము సుమనశ్శైలము వైభ్రాజంబను పర్వతంబులుండు నిందు
దేవగంధర్వులు మానవులు వసింతు రిందలి జనంబులు పదివేలేండ్లు జీవింతు
రిందు, అనుతప్త, శిఖి, పాపఘ్ని, త్రిదివ, కృప, అమృత, సుకృత యనెడు
నేడునదులు ప్రవహించుచుండు నానద్యుదకమును సంతోసంబుతో నందఱుఁ
ద్రావుదురు, అందు యుగావస్థలేదు. ఎల్లప్పుడు త్రేతాయుగంబుఁబోలి యుం
డును. బ్రహ్మక్షత్రియ వైశ్య శూద్రులు స్వధర్మపరులై 118

క. శంకరుని సర్వవిష్టప, శంకరు నిఁక సారసాక్ష సారసభవులన్,
సంకటహరులను గొలుచుచు, జంకకయుండుదురు నితాంతసంతుష్టులునై. 119

వ. ఈద్వీపమధ్యమందు జంబ్వీప్రమాను మధ్యమందుండుటన్ జేసి యిది ప్లక్షద్వీపం
బయ్యె నీప్లక్షద్వీపంబు నావరించి యిక్షురసార్ణవంబు చుట్టియుండు నద్దానిపైన
శాల్మలిద్వీపంబు పూర్వద్వీపంబుకన్న ద్విగుణంబైయొప్పు నిందు శ్వేతము
హరితము జీమూతము రోహితము వైరలము మానసము సుప్రభ మనునవి
యేడు వర్షంబులుండును. ఇఁక పుణ్యోదకంబులు సుశీతలంబులును నగు శుక్ల,
రక్త, హిరణ్య, చంద్ర, శుభ్ర, విమోచన, నివృత్తి, యనునేడు నదులు
ప్రవహించుచుండును. ఇందెల్లను భగవంతుని శంభునిఁ బూజించుచుందురీ

ద్వీపంబందు బూరుగచెట్టు మధ్యయం దుండుట నిద్దిశాల్మలి ద్వీపంబని పేరొందె నిద్దాని సురాసముద్రం బావరించి యుండు నిట్లు గుశద్వీపంబు పూర్వద్వీపంబు కన్న ద్విగుణంబు, అందు రక్కసులు దేవగంధర్వ కింపురుషులు బ్రాహ్మణాది నాల్గుజాతులతో నొప్పమానసులుందురు. వీరిందుఁ ద్రిమూర్తులఁ బూజించుదురు. కుశేశయము, హరి, ద్యుతివంతము, పుష్పవంతము, మణిదుగ్ధము, హేమశైలము, మందరం, బనెడుపర్వతంబులుండును. ధూతపాప, శివ పవిత్ర సమ్మతి, విద్యు, దంభ మహియను పేరులతో నొప్పు నదులుండును. ఈ కుశ ద్వీపంబుమధ్య కుశస్తంభ మొప్పియుండు. ఇది నేతిసంద్రముచేత సమావృతంబై యుండు. క్రౌంచద్వీపంబు తద్ద్విగుణంబు. దధిసముద్రసమావృతంబిద్ది క్రౌంచము, వామనము, అంధకారకము, దివాకృతి, మనస్సు, పుండరీకము, దుందుభి యను వర్షంబులతో నొప్పియుండు. గౌరి కుముద్వతి సంధ్యరాత్రి మనోజవ శాంతి పుండరీక యనునదులు శుభోదకంబులు హిరణ్యవాలకం బుత్తమ యుండు నిందు సువర్ణశృంగంబులగు వర్షశైలంబులందు దేవగణంబులు బ్రహ్మాణీయవైశ్యోద్రులందు రిందు దొంగియగు రుద్రుండు పూజింప బడుచుండును. క్రౌంచంబనఁ బర్వతం బిద్దానిమధ్యమునఁ గలది క్రౌంచద్వీపం బనఁబడియె నిఁక శాకద్వీపము శాకపట్టాభిషిక్తంబు పూర్వద్వీపంబుకన్న ద్విగుణంబు. ఇది క్షీరసముద్రసమావృతి బు. ఇం దుదయగిరి, జలధార, మస్త గిరి, అనికేశము, కేసరి, శితకేసరము, దేవయానం బనెడు పర్వతంబులును, ముకుమారి, కుమారి, సలిని, వేణుక, యిక్షు, ధేణుక, గభస్తి యను నదులును జెలువొందు నిందు నాల్గుజాతుల మనుజులుందురు. ఇందు భగవానుండగు సూర్యుండ పూజింపఁబడుచుండు. పాలసముద్రం బవ్వలఁ బుష్కరద్వీపంబుం పూర్వద్వీపంబుకన్న నిది ద్విగుణంబు. శుద్ధోదకసముద్రసమావృతం బిందు మధ్యంబున హేమపుష్కరం బొప్పియుండు నట్లగుటఁ జేసి యద్ది పుష్కర ద్వీపం బనఁబడు నా కాంచనకుశేశయము బ్రహ్మకుఁ గ్రీడాసంబు ఈద్వీప మధ్యమందు మానసోత్తరంబను పర్వతంబుండు నిది పూర్వాపరంబులనుఁ వర్షంబులకు మర్యాదపర్వతంబుగ నుండు. మఱియు నా మానసోత్తరపర్వతంబు చివర రథచక్రంబు నిరంతరంబు మేరుప్రదక్షిణంబు సేయుచు నహోరాత్రం బులఁ దనరఁజేయుచుండు. ఇందు దివ్యులు పద్మాసనుని బూజింపుచు రుగ్జరా దుఃఖరాగ ద్వేషాధర్మంబులులేక వదివేలసంవత్సరంబులు జీవింతు రిట్లు సప్త

ద్వీపంబులతోఁ బర్వతంబులతో ధాత్రీమండలంబు పంచాశత్కోటివి స్తీర్ణంబై విరాజిల్లు నిట్లు భూగోళంబు తెఱం గెఱిఁగించితి నిఁక భగోళంబుఁ దెఱిఁగింతు వినుఁడు. 140

—* భ గో ళ ము *—

క. ఇలపైన లక్షయోజన, ములపై రవిమండలంబు పొలుపెసఁగుఁ న
వ్వలను బయి లక్షయోజన, ములమీఁదన్ జందురుండు మురుపుగనుండున్.

గీ. వెలయు నటుపయి నొకపది వేల యోజ
నములపై బుధుఁములు దీవ్రు లమర నట్టి
తారకామండలముపైనఁ దనరు బుధుఁడు
బుధున కూర్ధ్వంబనందుఁ గావ్యుఁడు దనరు. 142

క. ఆకావ్యున కూర్ధ్వంబున, నాకుజుఁ డుల్లసిలు నింక నంతకుమీఁదన్
శ్రీకరుఁడైన బృహస్పతి, లోకగఁదనరారు నతుల శోభలు దనరన్. 143

గీ. అందుపైన శనైశ్చరుండమరియుండు, నొనర నాతనిపై లక్షయోజనములు
పైన సప్తర్షిమండలిపరిధివిల్లు, నందుపై లక్షయోజనాయామమందు. 144

క. ధ్రువుఁ డుండు నాతనికిఁ బై, రవికాంతుల నీసడించు రమ్యతరమహా
భువనము చెలువొందు నజో,ద్భవులగు సనకాదులందు భాసిలుదు రొగిన్.

వ. ఆపైన జనలోకంబు వెలయు నందువైరాజులుల్లసిల్లుచుందు రద్దానిపైఁ దపో లోకం బలరు నందుఁ దపస్వులుందు రటుపైఁ గడుదవ్వున బ్రహ్మలోకం బుండు నద్ది భూలోకంబున కెనిమిదికోట్ల యోజనంబులపైనలరు. 146

గీ. అందు బ్రహ్మాణితోఁ జతురాననుండు, వేదఘోషంబు వెలయఁగ వేడ్కనుండు
కుదురుగా నట కెన్మిది కోట్లయోజ,నములపైనుండు వైకుంఠనగరభూమి.

క. అందున నిందిరతో నర,విందాక్షుఁడు పార్షదోరుబృందంబులతో
డం దనరియుండు నచ్చోట, నుందురు చెలువొంద వైష్ణవోద్ధులు గడిమిన్.

వ. అచ్చోటికిఁ బదియాఱుకోట్ల యోజనంబులపైని మహాకైలాసంబుండు. అద్దాని పైన వేఱొండులేదు. 148

గీ. ఇందు బాలేందుమౌళి మహేశ్వరుండు, అమ్మహేశ్వరితో సతమ్మలరుచుండు
కోట్లకొలఁదిగఁ బ్రమథులు గూర్మిసేవ, లాచరించుచునుందురు హరుసమొదవ.

వ. ఇట్లనందు ముక్షీత్రయంబునొందిన మహేశ్వరులు సంతతం బీశ్వరుల సాన్నిధ్యంబొందుండి యవ్వారిం గొలుచుచుందు రద్దాని కించుక సమీపంబున గోలోకంబం దాలఁ బాలించుచు రాధాసనాథుండు కృష్ణుండు వసించి నిచ్చలు గోపీరంబులఁదెచ్చి మహేశ్వరుని కర్పించి యర్చించి మహేశ్వరానుగ్రహంబుఁ బడయుచుండు నది భగోళస్వరూపం బిట్లను మహీతలంబున కర్వాక్ప్రదేశం బగు పాతాళంబుఁగూర్చి చెప్పెద వినుండు. 151

—* పాతాళములు *—

క. వసుమతి కధఃస్థలంబున, నిసఁగును బాతాళ మట ను ప్పొందునియంశం
బసదృశుఁడు రగేంద్రుఁడు తల,ల సుమంబులవలె జగంబు లన్ దాల్చుమునుల్!

గీ. మణివితతిరంజితాయత ఫణిసహస్ర,ముల ననలసంయుతశ్వేత భూధ్రమట్లు
శేషుఁడొప్పుచునుండు న శేషసుగుణ,భూషితుండయి పాతాళ భూమియందు.

క. మతియున్ బడిగెలభారుల, విరిదండలఁ బాలఁదాల్చి ప్రియపదవీ
స్ఫుతరజతాద్రిఁ బోలుచుఁ, గరమలరెసు దందశూక ఫణుఁ డచ్చోటన్.154

గీ. పొంకమగు పైఁడితీవలఁ బోలిమెఱయు
నాగకన్యలు గొలువ నానందమునను
బ్రహ్మదేవుని యనుమతిఁ బట్టి యెపుడు
భువనములనెల్లఁ దలలను మోయుచుండు. 155

క. కడుభయదమహా విషాగ్నిన్, గడుకొని బుసకొట్టుచుండుఁ గద్రూతనయుం
డడరుచుఁ గల్పాంతంబుల, వెడలిచి యవ్విసము భువన వితతిన్ గాల్చున్.156

వ. మతియు,

గీ. మహితఫూర్ణితనేత్రుఁడై మహితుఁడాతఁ
డెప్పుడే నావలించిన నీయిలాత
లంబు కాననతీర్థశై లములతోడఁ
జలన మొందెడుఁ బ్రజలెంతో యలుకఁ జెంద. 157

వ. ఇటకనీ పాతాళంబులు పదివేల యోజనంబుల విస్తారంబుతోఁ గిందుగ గిందుగ, నతల వితల సుతల రసాతల తలాతల మహాతల పాతాళంబులను పేరులతో నేడులోకంబులుండు.

క. ఈయవి రత్నపీఠసా, దాయతములు హేమభూము లతిసుఖదంబుల్
పాయక యిందు వసించెద, రాయసురవరేణ్యులు పవనాశనజాతుల్. 159

క. రాఁడిటకుఁ దపనుఁడును శశి, రాఁడిటకు గ్రహంబు లుడులు రావిఁక నెపుడున్
బోడిమిమీఱఁగ మణులే, జాడను వెలుఁగును దనర్చు సంబరమొదవన్.

వ. మఱియు నందు

క. వనములు పుంస్కోకిలరుతి, ఘనములు కాసారములు వికచపద్మ సుజీ
వనములు శాశ్వతయౌవన, ధనవతు లందంబు మించు తన్వ్యక్తేశుల్.

గీ. భక్ష్యభోజ్యాన్నపానముల్ బహువిధములు
జాళువాపట్టువస్త్రముల్ సౌరభమున
నొప్పు లేపనములు తావి పుష్పములును
రవలసొమ్ములు నింటింట రాసులొప్పు 162

వ. ఱెండియు వీణావేణుమృదంగసంగీతనాదంబు లెంతేనియు సంతసం బొసంగ సిద్ధపూరుషులు దానవులు కాద్రవేయు లచ్చట సుఖంబు లనుభవించుచుందు రిట్లధోలోకంబుల స్వరూపంబు నేర్పడఁ జెప్పితి నిఁక నెల్లధర్మంబులందు స్త్రీరక్షణం బవసరంబు. స్త్రీరక్షణం బొనర్చుకొనకున్న నవ్వారు చెడి సంకరం బొనర్చెద రట్లు గావున మున్ముందు వారల మనంబెఱుంగుట కర్జంబగుట నద్దానిఁ జేటఁబఱతు వినుండు, 163

క. నారదుఁ డొక్కపు డచ్చర, యా రామను బంచచూడ నరుసమ్మొనరన్
జేరి యడిగె స్త్రీమానస, చారిత్రంబును నెఱుంగు చక్కటి సంతన్. 164

— పంచచూప స్త్రీస్వభావము నారదమునికిఁ జెప్పుట —

గీ. పంచచూడయుఁ గేలొగ్గి పలికె నిట్లు
మునికి దేవర! నేనును బోటినై యొ
టుల వచింపుదుఁ బొలఁతుల తలఁపు పొలుపు
నాయమగునొక్కొ! యట్టి దండంబు నాకు. 165

చ. అనవుడు మాని యిట్లనియె సచ్చరలేకు నాతిమిన్న! బొం
కను వచియింప దోసమగుఁ గూడ దటుల్ నిజమైనవృత్తమున్
వినిచిన నేరమెట్లొనరు? వేగమె చెప్పము నీముఖంబునన్
వినఁగఁ దలంచినాఁడ నిటు వెగ్గలమైన కుతూహలంబునన్. 166

క. అనుటయు నారదమౌనీ, వినయమ్మున స్త్రీలతెఱఁగు ♦ వినిపింప మనమ్మునఁబూని చారుహాసిని,యనియె నిటుల్ చెవుదువిను మహాత్మ!ముదమునన్

గీ. మంచికులమునఁబొడమిన♦మానినులును, రూపవతులును నాథుని♦ప్రాపుగలుగువార లుచితవ్యవహారమర్యాద♦మీఱుదురిదె, స్త్రీలయందలిదోసంబు ♦ శిష్టచరిత!

క. వీను ముడిపెన్నలొకం, బునఁ బాపపుఁజాణిలేదు♦కునికులతిలకా!
కనఁగ సకలాఘములకున్, వసతయె మూలం బరసిన♦వాడవు నీవున్. 169

గీ. స్త్రీని సృష్టించి యించుక♦సేమఁజేయ, వానిఁగైకొలఁదిరిగెడు ♦ వానిఁగలసి క్రీడిఁజేయఁదు రొడిరి♦శిబ్బపమల, కించుకేనియ నరయ మా♦నీంద్ర! మదిని.

చ. వెజుఫుననేని పంగిడిపుఁ ♦ బోరిమి గౌరవ మెంచి యేని బల్
సిరిఁగనఁజేసి నాథుమది ♦ చొడ్వడసంచుఁ యేసి మ న్నరీ
తెజువలు గామకాత్మలయి ♦ తెంపున నిర్వినేని జారునిఁ
మరిగి సుఖ లొ రిందు నను♦మ ం మెఱఁకి చుకచేయు నయమిూ! 171

క. మగనిఁయ భావ మెఱిఁగి, బగిలనను♦ బిబ్బమాట♦ బగలున మనఁకిం
దగిఫ్రియ♦ నేకు ం, మగి ల ♦ ం ఁడనఁదొడ్గి♦ యరితుఁదపుఁయిన్,

క కీ బొరిచి రం , దరియు♦ నొ ం డర్థి నైనఁ♦ జేసి
మీఁదుచనుచు♦ చేష్ట, ఁజెఱఁ♦ ం ఁదపఁ♦ నసి ం సా 173

క చూడరు నఁ రు మ, చూ ♦ ం ♦ మ గలమా ♦ చూడరు నిర్దోష
జూడు ధనఁబునఁ మ, వాడోయి ♦ నవర్ధ్రి త్రి ♦ భావిలు మాసీ! 174

కి. అగ్గిదయుఁదిగ్గిలఁ గర్కినఁ
నదుఁబదియుఁ కాలుఁడు ♦ నదియుఁ మ
భూతలేశ ♦ స్థలే ♦ పోలఁతి కెందు
ప్రపుషుఁ గూడి లేఁయఁడు ♦ మిుఁ ♦ ర్వ్ఞ! 175

క. ఎలయఁ గాచిచిన్నినీ, బలుఁబన నడిపిన్ధ్ర ♦ వామనరసోల్
నఁ తెనఁగిని పఁకరిపుల♦ కెలయఁ గేరుదురెఱఁగు ♦ పుర్ధరేసినీ! 176

ఆ. మగనిఁ మెరఁగిఁయిన్ల♦మగనుల ప్రీతిఁ, గన్నిలేలఁగనెఱఁగుఁగూడఁ చూడ్రు
ఇడియెదోసఁ మెచ్చ♦ఁడిగరిబోఁడలకిడు, దోయమాత్మతోసఁరిత్యమూని! 177

క. సిరులను భోగంబులనున్, బరమాలంకారములను ♦ వాంఛింపరిలన్
సురతంబునట్లు కోమలు, లరయుఁగ లోకంబులందు ♦ నవఘచరితా!! 178

గీ. జముఁడు మిత్తియు బాకాళ ♦ సద్మమును వి
సంబు సర్పము లసిధార ♦ చటులపవన
మగ్గియును బడబాముఖం ♦ బళివలును నో
కట మెలంగెడు వారు వి♦న్మృటము వాని! 179

వ. ఇట్లు చెప్పి నమస్కరించినంత నారదుండు నిక్కంబాడితివని యుక్కరంగ నేత్రను మెచ్చిచనియెనిట్లు స్త్రీస్వభావంబును గుఱించి ముచ్చటించితినిఁక గాలచర్యమున మనుజులకు మృత్యుచిహ్నంబులఁ దెల్పుదువినుండు.

— * కాలజ్ఞానము * —

క. దీనిన్ బార్వతి కరుణా, ధీనమతిన్ శర్వు నడుగ ♦ దేవేశ్వరుఁ డ
మ్మానినికిటు లెఱిఁగించెను, మానీందులు సెప్పుదు వినుఁడు♦మనములలరఁగాన్.

గీ. కత మొకించుక లేకయె ♦ గాత్రిమెల్ల, వెల్లనై యమరిన నేని♦వినుము మనుజుఁ
డాఱు నెలలకుల్పల ♦ నంతకపురి, కరుగఁగలఁ డిది నిక్క మ♦హార్యతనయ!

క. మొకము కనులు వీనులు నా,లుకయును స్తంభదళ నొంద ♦ లోకేశ్వరిరో!
యిఁక నాఱు నెలలలో నం,తకు సీమున నతిథి యగును ♦ దథ్యంబరయన్.

సీ. నేయి నూనెలయందు ♦ నీరంబునందు ద,ర్పణమందు మోము గ♦న్పట్టకున్న
అల యరుంధతి నిఁక ♦ నాయుతధ్వని ధ్రువు, నాకసంబునఁ జూడ♦లేకయున్న
గ్రహణంబులేక భా♦స్కరచంద్రులఁదమంబు, మ్రింగెడునట్లు గ♦నంగఁబడిన
కాళులతోఁ బతం♦గంబులతోడను, నూటిగాఁ దానొండు ♦ చుట్టఁబడిన

గీ. నాల్క వాపొంది యెంతయు ♦ నైల్యమొంద
దంతపం క్తియుఁ జాల క్లే♦దంబుఁ జెంద
దిశల గుర్తింపలేక భా♦స్కరుని గొనినను
మనుజుఁ డాఱుమాసములలో ♦ మరణ మొందు. 184

సీ. ఎడపక యొకనెల ♦ నెడమహా స్తంబు శం,పంబును నొకతీరు ♦ వడసెనేని
దవడలున్ గొంతు కెం♦తయును దడిన్మాలి, మించు వైఖరిని శో♦షించెనేని
తన నీడయందు మ♦స్తకము గన్పట్టక, దురుసున మొండెంబు ♦ దోఁచెనేని
కాకమేనియు విహం♦గ బేని యలకపో, తంబేనిఁ దలయెక్కి ♦ తనరెనేని

క. కారణములేక నల్లటిశలను దనను, కేరి పరివేష్టనంబున ♦ మోతెసేసి
అట్టినునుజన్మఁడొక నెలయుండె జముని, ప్రోలికేఁగఁగలం డిదు ♦ బొంకులేదు.

క. పట్టపగలున నుల్కాభిపాతనంబు, నడికిరేయిని నింద్రధ్వనంబుఁజూచె
నేని వాఁడాఱు నెలలలోనిపతనూజ, సన్నిధిఁజేరు లేదిందు ♦ సందియంబు.

వ. మఱియు నింకను ఛాయాపురుష స్వరూపంబుఁగూర్చి చెప్పెదను వినుఁడు. 187

— * ఛాయాపురుష దర్శన ఫలభేదములు * —

క. ఇనుఁడైనను శీతలర, శ్మినినైనను వెనుకఁజేసి ♦ సితవటధరుఁడై
మనసున దైవముఁ దలఁచుచుఁ, దనచాయను జూడవలయు ♦ ధారాధరిరో!

వ. అందు శిరోవిహీనంబైన నాఱుమాసంబులలో మృతిఁజెందు. 189

క. ధవళమైనను నాచాయ ♦ ధర్మమొందుఁ, గృష్ణమైనను నాచాయ ♦ గిల్బిషంబు
శోణమైనను బందిలోఁ ♦ జొచ్చుఁ బీత, మైనఁ గలహంబు వాటిలు ♦ నగపమారి!

చ. మఱి విభుఁడుగాఁ దనర ♦ మ్రింది దు రిష్టబంధువుల్ మొగం
బొఱఁగిన తుద్భయంబు గటి ♦ యున్ గనఁబట్టక యుండెనేనియున్
సురుఁగును భార్య జంఘ లటు ♦ చొప్పడకున్న ధనంబు పోయెడున్
జరణములుఁ గనన్బడని ♦ చందమునన్ బరదేశమేగెడున్. 191

క. అనుటయుఁ భార్వతి శర్వున, కనియెను మరణంబుఁదెలియ ♦ నట్టివితముఁ దె
ల్పినయట్టులె సాంప్రతమున, నసఘా! మృతిఁగెల్చుజాడ ♦ నానతి యిమ్మా!

క. అనుడున్ శంకరుఁ డగజకు, ననె దేవీ! సర్వజనహి ♦ తార్థినివై యి
ట్లనుపుగ నడిగితి వెంతయు, వినుమీఁక నెఱిఁగింతు యోగ ♦ విద్యాసరణిన్.

వ. పృథివ్యప్తేజోవాయ్వాకాశంబులు పంచభూతంబులేతత్సమాయోగంబె పాంచ
భౌతికంబగు శరీరంబు. అందాకాశంబు సర్వవ్యాపియై యుండు, సర్వం బాకాశ
మందు లయించు. 194

క. ఎద్దాని వియోగంబున, నొద్దిక భూతంబులెల్ల ♦ నొందెడు స్వపదం
బద్దాని సన్నిపాతము, నెద్దేవుఁడు స్థిరముగాఁగ ♦ నేర్పడఁజెప్పన్? 195

వ. జ్ఞానులగువారు తపోమంత్రబలంబుల నివి యంతియు నెఱుఁగుదురనినఁ బరదే
వతేశ్వరున కిట్లనియె. 196

గీ. దేవ! మును ఘోరరూపుఁడా ♦ దివ్యమూర్తి
కడుఁ గరాలుండు కాలుండు ♦ గర్వమణఁగ
నీదు శూలహతిన్ జేసి ♦ నిహతుఁడైన మ
రల భవదనుగ్రహంబున ♦ బ్రతుకుఁ గాంచె. 197

క. పొరిఁబొరి నిను సంస్తుతులన్, మతిమతి సంతోషపెట్టి ♦ మరలఁ దనదియా
నురవగు నధికారముఁ గొని, పొరిగొనుచుండెను యథేచ్ఛ ♦ భూతవితతులన్

వనమయూరము: అక్కటన దేవర! దయామతి యెసంగన్
దిక్కతి మృతికిఁ గానెము ♦ దీనుఁను నెంతేఁ
జక్కఁగని చెప్పు మిఁక ♦ సాయమగు మార్గం
బెక్కరణిఁ గాలుని జయింతురో మహాత్మా!

—* మృత్యుంజయ యోగములు *—

వ. అనిన మహేశ్వరుండు,

గీ. ధ్యానపరులైన యోగులెఱిఁగినేని, పంచతనుఁజెంద రిద్ది ధృవంబు వారి
కాలుఁడే గెలుచుటకెదుఁజాలఁడధిప, రమ్యలిరఁగ నీ! పర్వ ♦ రాజవ్రతీ!

వ. అయోగంబుఁ జెప్పెది

క. హిమకరవదనా! చెప్పుఁ [illegible]

గీ. ఆసంబున వాయువు నీ యనిలమునను
నగ్ని యద్దాన నగ్నిఁబు ♦ [illegible]
బృథివి జనియించు నిమము భూతీర్థధారణ
నయనరో! విలోమగతి నగ్ని ♦ లడఁపుఁ జేయుఁ. 2[illegible]

క. ఇల యైదు గుణములతో, నలిమున్ నాలుగుగుణములు ♦ జ్వలనుఁడు మూఁటం
జెలుఁగుగ రెంట గుణారం, బలయంబర మొక్క గుణమునన్ వలనొందుసాధ్వీ! 2[illegible]

వ. శబ్దస్పర్శరూపరసగంధంబులనెడు నీగుణంబులెవ్వడు భూతంబులఁ బాయునో
నవ్వుడవ్వి విపన్నంబులగును. అందువలన [illegible] యోగిచే శబ్దాది
గుణంబులు స్వస్వకాలంబందుఁ జింతనీయంబులు.

క. దేవి! రహస్యముఁజెప్పెద, నీవిఁక నిద్దాని భక్తినిరతుఁడును గడున్
భావనుఁడు శ్రద్ధధానుం, డో వానికిఁ జెప్ప వలవ దన్యున కెవుడున్. 205

కీ. రాత్రులందున దీప వి్రహితమైన
యంధకారమునన్ జను్లఁదఱును ని
దురను జెందుచునున్నప్పు డరసి సెజ్జ
యందుఁ గూర్చుండి సుశ్వాస సుమరుచుండ. 206

వ. యోగంబు సల్పవలయు నది యెట్టింగింతు వినుము.

కీ. రహివిఁదర్భనిచేతఁ గర్ణములనొక్కి, యొక్కమూర్తంబుకాలంబు్నుచితగతిని
అగ్నిసంభూతమైయొప్పునట్టిశబ్ద, మును వినంగవలయు యోగి్పువ్వుఁబోఁడి!

వ. ప్రత్యహంబిట్లు ఘటికాద్వయంబున నాయూకారంబుఁ దెలియుచుండిన 208

క. ఇది సర్వరోగములనుఁ, గదురఁగఁజేయును జయించు్ఘోరపుమృత్తిన్
జదలున వర్షాబ్దములటు, చదుపుచు గర్జిల్లఁజేయుఁ జంద్రార్ధముఖా! 209

వ. మఱియు నానాదంబును వినుచున్నట్టివాఁడు సర్వజ్ఞుండును సర్వదర్శియునై సర్వసిద్ధు లొందును. సంసారబంధంబునుండి ముక్తుండగు. యోగులలో నూత్న తరుండగు. దేవీ! నీకిట్లు శబ్దబ్రహ్మవిధిక్రమంబును జెప్పితిని. 210

కీ ధాన్యమును గోరువాఁడెటు్ దాఁబలాల
మును విడి ప్రయత్నమున ధాన్య్ముమును బడయునో
నిత్యమగు బ్రహ్మమునుగోరు నెన్నువాఁడు
దా నటులు బంధమునువీడఁ దలఁపవలయు. 211

వ. మఱియు నన్నకాంక్షులగువారలు శబ్దబ్రహ్మమునుజెంది యాఁకలి దప్పులఁ బాయుదు రీకను 212

కీ. కాలపాశవిమోహితుల్ కడఁగి మి్తి, జెందువారు కుబుద్ధులు్చెనఁటు లీలను
శబ్దిబ్రహ్మ మెఱుఁగఁగాఁజాల రెందు, వారు సంసారబంధంబు్వదలలేరు.

క. నిద్దుర యాలస్యంబను, పెద్దయరుల్ గలపు వేగఁ బోమి వీనిన్
హద్దుగ లోఁబడనట్టుల, దిద్ది యొనర్పంగవలె సతీ! యోగంబున్. 214

అ. పిన్నపాప మొదలు పృద్ధునివఱి కిటు, లాత్మహితముకై సు్భాసనమునఁ
గూరుచుండి సలుపఁ గూడు శబ్దబ్రహ్మ,యోగకలను నాయు్వుండుదనుక.

వ. ఇద్దాని పరిపాకంబున మృత్యుంజయుడే హాయష్టిమై యాయువును వీర్యవృద్ధిని జెందు. ముదుకసియందుఁగూడ లాభించునని విశ్వాసము కలదిఁక దక్షుణులఁ గురించి చెప్పవలసినదియేమి. 116

ఉ. అక్క-ఱలేదు మంత్రజప ♦ మక్క-ఱలేదిఁక బీజసంచయం
బక్క-ఱలేదిఁకా ప్రణవ ♦ మక్క-ఱలేదిఁక లాఁతిమూర్గముల్
జక్కఁగనిట్లు శబ్దమయ ♦ చారుతరంబగు బ్రహ్మమున్ జనుం
దెక్కడుయన్నమున్ గొని య♦పేక్షితమొక్కఁగఁజెల్లుఁ గోమలీ! 117

వ. ఇశబ్దము నవవిధ ములుగఁ బ్రాణవిధములకు యోగులచేఁ జూపఁబడినది. అనాదస్థితిఁ గ్రమానుసారముగఁ జెప్పెదనువినము. ఘోషము, కాంస్యధ్వని, శృంగరవము, ఘంటానాదము, వీణాక్వాణము, వంశీనినదము, దుందుభిధ్వానము, శంఖారావంబు, మేఘగర్జనమను తొమ్మిదివిధము లివ్వానివిడిచి పదియవదియగు తుంకారమును బాగుగా సభ్యఁపవలయును. ఈ ప్రకార మభ్యసించినయెడల యోగి పాపంబులఁ జెందఁడు. యోగపరిపాకమొందిన మృత్యుంజిత్తగును, ఈనవవిధముల ఫలితంబుఁ జెప్పెద నాలకింపుము.

సీ. ఘోషము చెప్పెడునాశ్మశానస్థశుద్ధిజము రోగహరము వశ్యాకర్షకరమునగుచు
కాంస్యధ్వనియుఁ బ్రాణి♦గతుల నిరోధించు,భూతంబులను గ్రహం♦బులను నిట్టు
సతి! శృంగరవ మభి ♦ చారికాత్రవజనో, చ్చాటనమారణ ♦ సాధకంబు
ఘంటానినాద మూ♦కత్వకరణంబొనరించు, నైలింపసిద్ధక♦న్యలకునేని

గీ. ఇఁకను వీణాక్వణనము ద♦వ్వొందునేని, బరఁగువానిఁ గనంజేయు ♦ వంశనినద
మఖిలతా త్త్వికసిద్ధిని ♦ సమకఁజేయు, దుందుభిధ్వానము జరామృ♦తులనుబాపు

క. విను శంఖారావమున భు,వనములనెల్లను జరించు ♦ వలశియగుఘనా
ఘనగర్జనమున నాపద,లను బాయును నెట్టివైన ♦ లలితాంగి! ధరన్. 120

ఏ. ఇఁకను.

ఆ. ఏకచిత్తమొంది ♦ యెంతయుబ్రహ్మరూ, పంబుగాఁదనర్చు ♦ భవ్యమైన
యనుపమంబునైన♦యల్లతుంకారంబు, వినసాధ్యమొకఁడు♦వెలయఁదెందు.

గీ. మఱియు నాశ్రోత సర్వజ్ఞ♦మండనుఁడును, సర్వదర్శియునైయిఁక ♦ సర్వలోక
చారియునునైచరించు వి♦కారములను, జెందఁడొక్కింతయాతఁడు♦శివసముండు

వ. పరమేశ్వరీ! యిట్లు శబ్దబ్రహ్మస్వరూపంబుతో రేఖింగించితి నీకేమి వినఁ నెంచెద
వసి నఖలేశ్వరి యిట్లనియె దేవా! వాయుమార్గంబు ననుసరించి ప్రాణాయా
మంబొనర్చినవారు కాలుని జయింతురందు గద్దాని నెఱుంగఁ జెప్పుమన్న శంక
రుండిట్లనియె. 223

క జోవీ! చెప్పెద వినుమీఁక, భావనమగు యోగమద్ది ♦ ప్రాణాయామం
బేవుఁ డొమ్మానార్థముఁ, దా విముక్తకసేయు మిత్తి ♦ దాఁటఁగలఁడిలన్. 224

వ. పవనధారణంబువలన జ్ఞాన జ్ఞానంబు లుత్సాహము ప్రవర్తించును, 225

కీ ఎవఁడు పవనంబును జయించి♦యెసఁగు నట్టి
వాఁడు సర్వజగజ్జయు ♦ భాగ్యమొందు
నిల జరామృత్యువులను జ♦యించుఁ ప్రాణ
ధారణధ్యానపరుఁడయి ♦ తేనరవలయు. 226

కీ, లోహకారుఁడు భస్త్రీక♦లోన గాలి
నెట్లునిండించి తిన పను ♦ లెసఁగఁ జేసి
కొను నటులె యోగియగువాఁడు ♦ కూర్మిమీఱ
పవనధారణ మభ్యసిం♦పంగవలయు. 227

కీ. వ్యాహృతిపురస్సరముగ గా♦యత్రీమనువు
రహిశిరసుతోడ నాయత ♦ ప్రాణుఁడగుచు
మూఁడుమారులు నా జపం♦బును నొనర్ప
పలెఁ దదేకాత్ముఁడగుచుఁ బు♦ణ్యాత్ముఁబోడి! 228

ఆ. వాయువీయత త్వ ♦ వరయోగ మీయది, పరమయోగిజనుల ♦ భాగ్యలక్ష్మి
గ్రహము లరయ శేషులు గ్రచ్ఛఉమరలుదు, రెపుడు మరలఁడతివ! ♦ యీసుయోగి

క. నూఱేండ్లు విమలతరళుశ, నీరముగ్రోలుచుఁ దపించు ♦ నేర్పరికిఁగడున్
జేరుడు సుకృతిఫలంబది, చేరుఁబవనధారణంబుఁ ♦ జెందెడుకృతికిన్ 230

వ. వెండియు నివఁడు మాంద్యముఁబాసి యేకాంతమందుఁ ప్రాణాయామం బొన
ర్చినో యవ్వాఁడు ముసలితనమును రోగంబును మిత్తిబాపెల్చి వాయుగమ
నంబున ఖేచరత్వ మొందును మఱియు సిద్ధరూపంబుఁజెంది కాంతిని మేధను
బరాక్రమంబును శౌర్యంబును గాడ్పుతోడుల్యంబగు గమనంబును సుఖంబుగఁ
జెందునిఁకఁ బెక్కులేల ? యేబావఁ డుదయమునలేచి ప్రాణాయామం బొన

రించునో యవ్వాఁడు బ్రహ్మలోకంబును జెందు నిందు సందియంబు లేదిట్లు వాయు సిద్ధిని జెప్పితినిఁక జేజంబువల్లనగుదానిన్ జెప్పదువినుము. మనులెల్ల నిద్రించియున్నపుడు దీవియలేని యంధకారంబందు సుఖాసనంబునఁ గూర్చుండి భ్రూమధ్యమందుఁబకాశించు వహ్నిజ్యోతినిఁజూడవలయు నిది భ్రూచరీముద్రా యోగము. మఱియుఁ జేతివ్రేళ్ళతోఁ గన్నుల నించుకపీడించి సగముముహూర్తమేఁభావుఁడై వెలుంగుజ్యోతినిఁ జూడఁదగుఁ దెల్లనై యెఱ్ఱనై నల్లనై చిత్ర వర్ణమైయొప్పు నిది ఖేచరీముద్రాయోగము. 231

క. కనుబొమలమధ్యయం దలిఁకంబునందుఁ
బరఁగు బాలార్కతేజోవిభాసురమగు
జ్యోతిఁగనుచున్న పురుషుఁడు ♦ సురుచిశ్రేష్ఠ
గాత్రమును జెందునిఁక బరఁకాయమొందు. 232

వ. మఱియు నణిమాదిసంపన్నుండై చూరదర్శన దూరశ్రవణజ్ఞానవంతుండై బహురూపధారణసామర్థ్యంబును ఖేచరసిద్ధినిఁ జెందు నిఁక వేదాధ్యయన సంపన్నులును నానాశాస్త్రవిశారదులును నగువారు సైతము పూర్వకర్మవశం బున మోహంబుఁ బాయలేరు, 233

క. కనుచుఁ గనలేరు వినుచును♦వినఁగలేరు. పాపమోహితులై యంధబధిరులట్లు
తమమనఃపదోలనున్న యత్తపనవర్ణు, నామహాపూరుషునిఁ దెలియంగఁజెల్లు.

ఆ. వినుసహస్రశీర్షుఁడును సహస్రాక్షుఁడు, నున్ సహస్రపదుఁడునయి యొప్పు
నలఁ పురుషుఁడు విశ్వమందు దశాంగుల, సీమనావరించి♦చెన్నుమీఱు, 235

వ. ఇఁక భూతములలో నాలవదగు నుదకభూతంబున నగు నమరత్వంబును జెప్పి దను వినుము. నియతమనస్కుండై యోగి సుఖాసనంబునఁ గూర్చుండి సమున్నతశరీరుండై కూర్పఁబడిన కరపుటములుగలవాఁడై చంచువునుబోలిన ముఖంబున మెలమెల్లగ గాడ్పులీల్చుచుఁ దాలుమూలంబులనుండి జీవదాయ కముఁలై స్రవించు నుదకంబులఁ గ్రోలుచుండవలయు నవి శీతలంబు లమృత జలంబు లిట్లు పానిత్యంబు గ్రోలువాఁడు మిత్తినిఁజెందఁ డాకలి దప్పుల గెల్చి మహాతేజస్వియై దివ్యకాయుండగును మఱియును 236

క. పన్నువంటిబలంబు హరీంద్రమట్టి, వేగము సుపర్ణవంటిమేల్ ♦ పీడణంబు
గలిగి కృష్ణకచములొప్పి ♦ పొలుచుదేవ, గురునిభుండయి దివ్యవత్సరశతంబు

వ. ఇంతకు నొకవిధంబుఁజెప్పెదనవినుము రహస్యము. యోగియగువాఁడు నాలుగను దవడలనువంచి కొంచెముశ్వాసముంచవలయు నట్లైనఁ గ్రమమున లంబికాయోగమును జెందును. అటుమీఁదఁ బ్రసరించు చల్లని జలంబును సుధను బోలెఁ బ్రాఁగినయెడల నమరత్వమునుజెందును. ఇట్లు తపోవ్రత నియమయోగౌషధములచే ధర్మ్మవిదులును నయవినయయుతులగువారు మిత్తిని గెలువవలయు నిట్లు నీవడిగినవానిఁ దెల్పితనని శివుం డుమతోఁ జెప్పెనని సూతుండు మునుల కెఱింగించిన నవ్వారు మహాత్మా! మన్వంతరంబులను దద్వంశంబుల నెఱింగింపు మనుటయు సూతుం డిట్లనియె. 218

ప్రతిసర్గము - మన్వంతరంబులు - వంశములు - తదనుచరితములు

క. ధ్రువుని సమున్నతపదవీ, నివేశితు నెఱుంగఁ జెప్పనేఁ? మును మీకున్
మువిహితుఁ డాతఁడు పెక్కిం, డ్లవనిన్ భాలించె విబుధులందఱు మెచ్చన్.

క. ఆ విభునకు సుతు లిద్దఱు, పావనులగు ష్టి ధాన్య భానురనాముల్
శ్రీవెలయఁగఁ బుష్టికి సుతు, లావిర్భావంబుఁజెంది రైదుగురు తగన్. 240

వ. రిపుఁడు రిపుంజయుఁడు విప్రుఁడు వృకలుఁడు వృషతేజుండు ననువారు. 241

క. సురుచికుమారుం డుత్తము, డురుగుణనిధియైన నాతఁ డొగ గువ్యాకుచే
దురమునఁ జంపంబడినా, పరితాపంబున జనకుఁడు బంధతనొందెన్. 242

వ. ధ్రువసోదరుఁడైన యుత్తరులో జ్యేష్ఠుఁడగు రిపునకుఁ బుష్కరిణియందు సర్వతేజుండను సుతుండు పొడమె నవ్వానికిఁ జాక్షుష మనువు జన్మించె. ఆ మనువునకు నడ్వలయందుఁ బురువు, మూసము, శతద్యుమ్నుఁడు, తపస్వి, సత్యజిత్తు, కవి, అగ్నిష్టోమాతిరాత్రులు, అతిమన్యువు, సుయశుఁడు ననువారు పదిమంది కొమరులు జన్మించిరి. అందుఁ బురువున కాగ్నేయియం దాఱుగురు కొమరులం గుఁడు, సుమనుఁడు, ఖ్యాతి, క్రతు వాఁగీరసుఁడు, గయుఁడు ననువారు జన్మించి రందు సంగునకు సునీథ యను ధర్మ్మపత్నియందు దుష్టచేష్టుండగు వేనుండు పొడమె 243

క. తనయుని చెడునడతలకున్, మనమునఁ గడు రోసి యంగ మనుజవిభుఁడు గా
ననుఁబడి యెడదనేకియఁ, జనియెను చిత్తం బొకింత శాంతిన్ జెందన్. 244

వ. అనంతరము

గీ. రాజుగాఁ దనరిన నేనుఁడోజఁ దప్పి, చెడ్డనేఁతలఁ బ్రజల హింసించుచుండ
దివ్యమును లందఱును జేరి తేఁకువెసఁగ, నుగ్రులై చంపి రవ్వానిహుంకరంచి.

ప. అటుమీఁద సునీథాప్రార్థనచేతను నరాజకంబగు లోకంబుఁ గాంచియును దద్దుఃఖంబుఁ బాపగోరి దివ్యమును లవ్వేనునికుడిభుజంబును మథింప నందు ధ్వజయుం గవచియు సూర్యతేజస్వియు నారాయణావతారంబగు పృథువు జనించె. 246

క ఆతఁడు గడుధార్మికుఁడై, భూతలమును నేలెఁగడిమి పొలుపొప్పఁగవి
ఖ్యాతితంబగు తేజము, ఖ్యాతియునున్ గ్రమ్మిరొనఁగఁ గరమరుదొన్. 247

వ. మఱియు

గీ. రాజసూయాహ్వయమహాధ్వరం బొనర్చి
నట్టి యట్టలతో నీతఁ డగ్రగణ్యుఁ
డశ్వమేధశతంబుల నమరఁజేసె
నర్చియను భార్యతోఁగూడ నాస్థమెఱయ. 248

వ. అమ్మహీనాథుని కర్చి యందు విజితాశ్వుఁడు, హర్యశ్వుఁడను వారలిద్దఱు పుత్రులు లుద్భవించిరి. అవిజితాశ్వునకు శిఖండిని యనుఁబార్చీనబర్హియను వాఁడుపుట్టె. అతండు సముద్రరాజసుతయగు శతధృతియనుకన్యకఁ బెండ్లాడె. ఆపెకు బహుయజ్ఞకరుఁడగు పార్చీనబర్హివలనఁ బదిమందిసుతులు జన్మించిరి. వారిచేతసులన బడు నవ్వారు పితాజ్ఞచే సాముద్రదశంబందుండి రుద్రగీతంబు జపించుచు శివధ్యానపరాయణులై పదివేలేండ్లు తపించిరంతఁ బ్రాచీనబర్హి యస్థమించుదు నరజ్యమానయగు పృథివియందుఁ బ్రజాక్షయంబయ్యె నదికాంచి యంతకుమున్న దపఃఫలంబుఁ జెందియున్న ప్రాచేతసులు నిజరాజధానిన్ జేరుచుఁ బుడమియందలి వృక్షంబులెల్లఁ బెచ్చుపెరిఁగి మార్గంబులను నిరోధించి ప్రబలియుండుటఁగాంచి యవ్వాని దహింపఁబూని ముఖమునుండి యగ్నిమారుతుల విడిచిన నవ్వివనంబులఁ గాల్చుచున్నన్ జూచి భీతపడికి సోముఁడు వానిన్ దారసించి యిట్లనియె. 249

ఉ. శాల్మకుఁడింక భూజములఁ గానన మీయది దగ్ధమయ్యె నిం
దల్పతరంబులౌ ద్రుమము లాయెడ నాయెడ నున్నవిట్టు లీ
స్వల్పములైనవాని నిఁక సాఁకఁదలంపుఁడు మన్యువేగమున్
మల్పుఁడు వేగ మామకకుమారిక యిందు వసించుఁ గాంచుఁడీ! 250

క. ఆకన్నియ వర్చస్విని, మీకడియగు ధర్మపత్ని ♦ మీరిక దానిన్
జేకొని వివాహమొందుఁడు ♦ లోకగ నాదట్టియట్ట ♦ సుతుఁడై పొలుచున్,

క. పదిమంది కొట్టులాలగు, నిది యొకతుక యని మనమున ♦ నెంచంబోకుం
డిది దైవచోదితంబై, యొదవిన దన వారలట్టు ♦ లొడఁబడి పేర్మిన్. 252

ఆ. వృత్తజాతయైన ♦ వెలఁదిని వార్షిని, బెండ్లియాడిరంతఁ ♦ బేర్మిదనర
వారి కాపెయందుఁ♦బ్రభవించె దక్షుండు, చాక్షుషాఖ్యమనువు♦సమయమందు.

వ. అతండు ప్రజాసర్గరతుండై మానసికసృష్టిన్గూర్చ నయ్యది వృద్ధిగామిఁ
జేసి బ్రహ్మచోదితుండై మిథుననిధువనధర్మంబునఁ బ్రజావృద్ధిఁ బొనరింప
నెంచి పరమేష్ఠినూజయగు నసిక్ని యనుదానిన్ బెండ్లాడియున్నంత నాపె
యందు 254

క. ఆదక్షుని కమువదిగురు, పైదలులు జనించి రధిక♦భానుర్చరితల్
స్తోదామినీప్రకాశలు, మేదురతరశేముషీస♦మీహితలు గడున్.

ఉ. వారలలోన ధర్మ్మనకుఁ ♦ బద్గురఁ జంద్రున కిర్వ జేడ్గురన్
ధీరుఁడు కశ్యపాఖ్యక సు♦ధీమణికిన్ బదుమూఁగు రంగిర
స్సూనికిసిన్ గృతాశ్వనకు ♦ సొంపుగ భూతున కిద్ద శిద్దఁజే
గోరి యరిష్టనేమికినిఁ ♦ గూఁతుల నల్వుర నిచ్చెఁ బ్రీతిమై. 256

వ. ధర్మ్మని సతులగు పదుగురు – భానువు, లంబి. కకువ్వు, జామి, విశ్వ సాధ్య,
మరుత్వతి, వసువు, ముహూర్త సంకల్ప లను వారలందు భానువునందు
సుతుండై, ఋషభుండు పొడమిన నవ్వాని కిందసేనుండు జన్మించె లంబి
యందు విద్యోతుండును మేఘంబు లుద్భవిల్లె. కకువ్వునందు సంకటుఁడుపుట్టుడు
నవ్వానికిఁ గీకటుండు జనింప వానికి దుర్గాభిమానులగు దేవతలు జన్మించిరి.
జామికి దుర్గాధిష్ఠాన దేవతలు జన్మించిరి. వారికి స్వర్గుఁడు నందియును బుట్టిరి.
విశ్వయందు విశ్వేదేవులు పొడమిరి. సాధ్యయందు సాధ్యులు జన్మించిరి.
మరుత్వతియందు మరుత్వంతుఁడు (ఇంద్రుఁడు) జయంతుడునను వారుద్భవించిరి
జయంతుండు విష్ణువగు నుపేంద్రుండు ఇంద్రవసువు నందయుఁడు ధ్రువుఁడు
సోముఁడు ధరుఁడనిలుఁడు దనలుఁడు ప్రత్యూషుఁడు ప్రభాసుఁడు ననువార్షి
వసువు లుత్పన్నులైరి. అందయునకు వైతండుండు శాంతుఁడు మునియనువారు
కొమరులైపుట్టిరి. ధ్రువుండనువానికి కాళుండును సోమునకు వర్చుండును నవ్వా

నికి వర్చస్వియు ధరునకు ద్రవిణుండనువాడుఁగను, అనిలునకుఁ బురోజవుఁ డవిజ్ఞానగతియు ననువారును నగ్నికి శరస్తంబమందుఁ గుమారుండు జన్మించుడు నాతనిశాఖలందు శాఖుండు విశాఖుండును బృష్ఠమందు నైగమేయుండును జన్మించిరి. ప్రత్యూషునకు ఋషియను దేవలుండు నవ్వానికిద్దఱు సుతులు మనీషులు ప్రజ్ఞావంతులు పొడమిరి. ప్రభాసునకు విశ్వకర్మజనియించె. ఆ విశ్వకర్మకు మనువుజన్మించె. మహార్తయందు మాహార్తికులను దేవగణంబులునుసంకల్పుఁడగు కాముఁడునుబొడమిరిఁక భూతునకును రూపయనునాపెయందు రైవతాజభవభీమువామోగ్ర్యవృషాకప్యజైక పాదహిర్బుధ్న్యబహురూపమహత్తులను నేకాదశరుద్రులును రుద్రపారిషదులగు భూతగణంబులు నుత్పన్నంబులయ్యె నిఁకఁగశ్యపున కదితి దితి సురస అరిష్ట యిల దను సురభి వినత చేల తామ్ర క్రోధవశ కద్రువు ముని యను పొలఁతులు పదుముగ్గురు భార్యలైరి వారియం దదితికి వైవస్వత మన్వంతరంబునం దింద్రోపేంద్రులును మఱియు నర్యముండు ధాత విధాత, త్వష్ట పూష వివస్వంతుఁడు సవిత మిత్రావరుణులు, అంశుండు, భగుఁ డతితేషుఁడు ననఁ బన్నిద్దఱు సూర్యులు జన్మించిరి. 257

ఆ. దితికిఁ బొడమి రిఁకను ♦ సుతులు హిరణ్యక
శిపు హిరణ్యనయనుఁలు పొలుపమరు
సింహిక యను సుతయుఁ ♦ జెలువొప్ప నా హిర
ణ్యకశిపునకు సుతులు ♦ నల్వు రిలను. 258

వ. అనుహ్లాద సంహ్లాద హ్లాద ప్రహ్లాదు లనువారలం దనుహ్లాదునకు సూర్యయందుఁ బులోముఁడు మహిషుఁడును, హ్లాదునకు ధమనియందు వాతాపీల్వలును సంహ్లాదునకుఁ గృతియందుఁ బంచజనుఁడును, బ్రహ్లాదునకు విరోచనుండును జన్మించి రా విరోచనునకు బలియును నాతని కశన యను భార్యయందుఁ బుత్రశతంబు జన్మించె నందు జ్యేష్ఠుఁడగు బాణుండు శివభక్తాగ్రగణ్యుండై శివుని మెప్పించి తద్దాణాపత్య మొందె నిఁకను. 259

గీ. ఆ హిరణ్యాక్షునకుఁ బుత్రు ♦ లైదుసురగు
కురు శకుని భూతసంతాప ♦ కులును గాల
నాభుఁడును బిరుదగు మహా ♦ నాభుఁడు ననఁ
వార లెంతయు విఖ్యాత ♦ భూరిబలులు. 260

వ. సింహికను విపర్చిత్తి యనువాఁడు పరిగ్రహించె నీక దనువనునాపె కయో
ముఖుఁడు శంబరుండు కపోలుఁడు, వామనుఁడ, వైశ్వానరుండు, పులోముఁడు,
విదార్వణుండు మహాశిరుండు, స్వభానుండు వృషపర్వుఁడు విపర్చిత్తియను
మున్నగువా రనేకు లుద్భవించిరఁదు స్వభానునకుఁ బ్రభయను కన్యకయును
బులోమునకు శచియను వృషపర్వునకు పదారవిహాయశిరశర్మిష్ఠలును
వైశ్వానరునకుఁ బులోమకాలకలను బొడమిరి. 261

సీ. పర్భయనఁగా మె చేఁ బ్టె నాఁ మఁచిని, శచియను జేవట్టి శక్రుఁబ్రీతి
నలయ పదారవి యూహిరణ్యాక్షునిఁ, జెందెను హాయశిరఁ చేరెఁ గ్రతుని
శర్మిష్ఠయు యయాతి జనవాథు వరియించె నీకబులోమయును గాలిక మరీచిఁ
బెండ్లాడి రరువది వేలపుత్రులు వార, లకు నుద్భవించిరి పర్వతబలులు

గీ. ఘనులు పౌలోములను వారు కాలకేయు
లనెడువారు నవధ్యులు నాథ్వచరితు
లాహిరణ్య పురంబున నధివసించి
యుండి రవ్వారు పర్వతవీరుఁ డొండులేక. 268

వ. సింహికయందు విపర్చిత్తికి రాహుపర్వములగువారు పదుమూఁగురు కొమా
రులు జన్మించిరఁదు దామ్రయను కశ్యపపత్నికి. 269

క. కాకియు శ్యేనియు భాసియు, ధూకియు గృధ్రియును శుకి చెలువగశ్వయునున్
జోకగు సుగ్రీవియునున్, వీరకని జనియించి మిగుల వెలసిరి పుడమిన్. 270

వ. ఇవఁ గాకికిఁ గాకులను శ్యేనికి డేగలను భాసికి భాసులను ధూకికి గ్రద్ద
లను గృధ్రికి గద్దలను శుకికిఁ జిలుకలును అశ్వికి లొట్టిపిట్టలను గు-ట్టి
ములు గాడిదలను సుగ్రీవికి శుభపక్షులను జన్మించె. మఱియు నీకఁ గశ్యప
పత్నులందు వినతయందరుణ గరుత్మంతులును సురసయందును నసీక శిరో
మండితంబులగు సర్పశ్రేష్ఠములు జన్మించె ఆసర్పశ్రేష్ఠులలోఁ బ్రధానులు-
శేషుఁడు, వాసుకి, తక్షకుఁడు, ఐరావతుఁడు, మహాపద్ముఁడు, కర్కోటకుఁడు,
ధనంజయుఁడు, ధృతరాష్ట్రుఁడు, కపిలుఁడు, వ్రప్పడంతోఁడు, దుర్ముఖుఁడు,
ఖరరోముఁడు మున్నగువారు. ఇవఁగను సోదరశతమును గదుర్వశతంగూడ నిట్లే
సర్పంబులు పుట్టె మరియొక సోమహీమ శతంబులును నిలకు లతావృక్షంబులు
మృగజాతులు మున్నగువి. యరిష్టకు మహాబలు లేబదిమంది దివ్యులును

మునియును నాకె కచ్చరలును చేలయు దానికి బక్కులు రక్కసులును బొడ
మి రియ్యది కశ్యపసంతానం బిద్దానిచే జగంబెల్ల నిండెనిఁక. 265

క. చందుఁడు దిగువది యేడ్గురు, సుందరులను జేకొనియు శ్వశురుశాపమునన్
గుందువడి యాత్మకాంతల, యందు నపత్యంబుఁ జెందఁడయ్యెను మానుల్!

వ. ఇఁక గురుదారయగు తారయందుఁ జందురునకు జన్మించిన బుధుండు వంశ
కరుండయ్యె. మఱియుఁ గృశాశ్వుం డర్చియను నాపెయందు ధూమ్రకేశుని
ధిషణయందు దేవలునిఁ గని ననిన సూతునకు మహాత్మా! మన్వంతరంబుల
నెఱింగింపుఁడనిన సూతుఁడిట్లనియె. స్వాయంభవుఁడు స్వారోచిషుం డుత్త
ముఁడు తాపసుఁడు రైవతుండు చాక్షుషుఁడు ననువా రతీతమనువులు వ
ర్తమానమనువు వైవస్వతుండు, మఱియుఁగను సావర్ణి, రౌచ్యకమనువు, బ్రహ్మ
సావర్ణి, ధర్మసావర్ణి, రుద్రసావర్ణి, దేవసావర్ణి, యింద్రసావర్ణియనుమనువులు
ముందఱి రాఁగలవారలు. వీరలందఱు పదునాలుగు రీవి వస్వతమన్వంతర
మం దీమనువున కిక్ష్వాకుపు నభగుఁడు ధృష్టుఁడు శర్యాతి నరిష్యంతుండు,
నాభాగుఁడు, దిష్టుఁడు, కరూశకుఁడు, పృషధ్రుఁడు, వసుమంతుఁడుననువారు
పదుగురు పుత్రులు - ఆదిత్యవసురుద్ర విశ్వేదేవమరుద్గణములు దేవతలు-పురం
దరుండను వాఁ డింద్రుండు, కశ్యపాత్రివశిష్ఠవిశ్వామిత్రగౌతమజమదగ్నిభర
ద్వాజులు సప్తర్షులు. కాశ్యపుండగు వామనుండు విష్ణు డిట్టులే యతీతమన్వంత
రంబులందు నాగామినమన్వంతరంబులందు, ఋషీంద్రదేవమనుప్రభృతులు దత్తా
దృశు లొప్పువారిఁక రాఁగల సావర్ణిమనూద్భవంబు నెఱింగింతునినుండు.

— * సావర్ణిమన్వంతరజననము * —

చ. అతులతపోనిధానులు మహాత్మకు లారయుఁ డాధ్యుఁ డావివ
స్వతునకు సంజ్ఞానాఁగ నొక ♦ చాన సధర్మిణి యుండె నాపెకున్
సుతులు జనించి రిద్దఱు యశోధరు లమ్మనువున్ యముండునున్
సుతయు నొకర్తుకాయమున ♦ శోభితనిర్ఝరిణీవతంసమున్ 263

చ. మగని మహోష్మరోచులకు ♦ మానినిసంజ్ఞ కడున్‌నలంగి యి
మ్మొగ నొకకొన్ని నాళ్ళు తన ♦ పుట్టినయింట వసింపఁగోరి చె
ల్వుగఁ దగుదాని చాయయను ♦ పొల్తినొకండు సృజించి యిట్లనెన్
మగువరొ! నేనుబోలె విభు ♦ మానకకొల్చెమనుఁడు మిముదలన్ 264

ఉ. నీకును సంతుగల్గినను ♦ నీవిఁక భేదముసేయు కింతయున్
నాకొమిరన్ గుమారులను ♦ నచ్చికమీఱఁగ నొక్కతీరుగా
సాఁకుచునుండు మివ్వితము ♦ స్వాంతమునందున నుంపు మేరి
కిన్ జోకఁదొలంగి చెప్పకుము ♦ చూడుము నాదుహితంబు సోదరీ! 270

చ. అననది యిట్లుపల్కె విను ♦ మక్కరొ! నావలనైన యంతకున్
బెనఁగివచింప నీవితము ♦ బిట్టగునొత్తిడి తారసిల్లి వే
ణిని గ్రహియించి నప్పుడెటు ♦ నిబ్బరమూనఁగఁ జెల్లు! జెప్పెదన్
మనమున నుంతు నంత కను♦మానముసేయకు సుంతయేనియున్. 271

శ. అనియిటులు వల్క నొడఁబడి, తనసంతతి నప్పగించి ♦ తరుణి దరలి పు
ట్టినయింటికేగి యందుల, మనమది నచ్చనికతమున♦మరలిరయమునన్. 272

ఆ. విభునిఁ గలసిమెలసి♦ వేడుకయొప్పఁగా, నతులసౌఖ్యముల వి♦హారమొందు
చున్నచాయ నప్పు♦ డువిద గనుఁగొని, తనపరివేషమునకు ♦ ననువుఁగనక.

గీ. మూఢమతినయి యిట్టుల ♦ ముందువెనక
లరయ కొకచేడెఁ బుట్టించి ♦ యాత్మవిభుని
బిడ్డలను గావురంబు నర్పించితి నిటు
లేకు మేకయ్యె నివుడిఁక ♦ నెందుఁజొత్తు! 274

శ. అనివనరుచు సంజ్ఞయు వే,గన కురుదేశాటవులకు ♦ గ్రక్కునఁబని యి
వ్వలనునొక ఘోటియై తవ,మును సల్పుచునుండెఁ దనవిభునిఁ గూర్చికడున్.

గీ. పద్మమిత్రుండు సంజ్ఞయున్ ♦ భావమునన
చాయతోడుత సౌఖ్యము ♦ ల్జక్కఁబడయ
ఘనుఁడు సావర్ణి యను మను♦వును శనైశ్చ
రుఁడుఁ దపతి యనెడు కన్యక ♦ పొడమిరంత 276

మ. తనసంతానమునందు నెక్కుడుగ నా♦స్థన్ జూపుచున్ సంజ్ఞసం
తునెడన్ భేదముసేయు చాయఁగని క్రు♦ద్ధుండై యముం డప్డు ద
ల్లినిఁ దన్నన్ బదమెత్త నాపెయు నటుల్ ♦ వీక్షించి నీకాలు మే
దినిఁ గూలంబడుఁగాకనా నతఁడు బల్ ♦ దీనాత్ముఁడై కుందుచున్. 277

ఆ. తండ్రిఁ జేరఁబోయి ♦ తల్లివిధం బిట్టు, లెఱుకసేయ భానుఁ ♦ డెంతయేని
సందియంబుఁ జెంది ♦ చనునె యిట్టులు పట్టి, పాత మంబ కెం ద♦పత్యమందు.

క. తల్లియుఁ బెక్కులు దిట్టినఁ, జెల్ల వపత్యమున నిందుఁ ♦ జెట్ట యదేదో
పెల్లెసఁగెనంచు బాలుని, దల్లడమది వాయ వేగఁ ♦ దరణి యిటు లనెన్. 279

వ. కుమారా! కృములు నీపాదంబందలిగ్రొ వ్వించుశ వారించి పుడమిఁ బొచ్చు. దాన నీకు మాతృళాపంబు చరితార్థంబగు. సత్యవాదివగు నీకిం దరిష్టంబును నఘుంబును బొడమదని చెప్పి సత్వరంబున సతినీ జేరి యిట్లనియె. 280

ఉ. కోమలి! నీవు నాయెడలఁ ♦ గూరిమిచేయుచునుండు వెంతయున్
నీమది నిర్మలం బిపుడు ♦ నీవు గుమారు నటుల్ శపింపఁగా
నామది సందియంబొదవె ♦ నచ్చికతో నెఱిఁగింపు సర్వమున్
తామరసాక్షిరో! యిఁకను ♦ దైవముసాక్షిగ నచ్చుమానుచున్. 281

ఆ. చెప్పకున్న నిపుడె ♦ శిక్షింతునన నాపె, బెదరి సంజ్ఞ నీదు ♦ వేడికోపఁ
జాల కిట్లు నన్ను ♦ జప్పంపఁగాఁ జేసి, నీదుసేవలోనఁ ♦ బాదుకొలిపి. 282

క. తరలెను బుట్టింటికి నా, తెఱఁగిది యన నాతఁడరసి ♦ తెఱవయెడల నే
దురితము లేదనుకొని స, త్వరమున యోగమతి సంజ్ఞ♦వసతి నెఱుంగన్.

— * అశ్వినీదేవతల జననము *—

క. కురుకాననములలో నొ, క్కఁగితయు గోడిగయునై ని♦కామతపంబున్
గురుకొనిచేసెను సాధ్విని, బరికించి మనమున నా ర్తి ♦ వడివేగమునన్ 284

క. ఘోటకమై సకిలింపుచు, ఘోటిక జేరంగఁబోయి ♦ కూరిమిఁగదియన్
బాటించి పరుఁడో యనుపగ, దాఁటుచునుండంగ నినుఁడు♦దన్నుఁదెలుపుచున్

క. హేమలచేయుచు వెనుకొన, యోపారత్నంబు సంజ్ఞ♦ద్యుమణియె దను న
న్వేషించి వచ్చె ననుచు మ, నీష నెఱిఁగినంతఁ దరణి ♦ నెక్కొని బడబ 286

కీ. క్రీడసేయఁగ జనియించి♦రీడులేని
చక్కఁదనమున నిక్కలా♦చారుమూర్తు
లాశ్వినేయులు భాస్వంతుఁ ♦ డంత నాత్మ
తనువుఁగొన సంజ్ఞయు న్నిజ♦తనువుఁ జెందె. 287

వ. అంత లోకబాంధవుం డపత్యకళత్రంబులఁగొని స్వీయమందిరముఁజేరి భార్యా ద్వయంబుతోఁ బుత్త్రికటుంబుతోఁ బుత్త్రీద్వయంబుతో సుఖంబుండె నీ భాస్కర వృత్తాంతంలో జ్యేష్ఠుండగు మనువె యీవర్తమాన వైవస్వతమనువు.

ద్వితీయుండగు యముండు ధర్మనిబద్ధుండై ధర్మరాజనఁ బరఁగి జీవులకుఁ బుణ్య పాపంబుల ననుభవింపఁజేయు నధికారంబున నియుక్తుండయ్యెఁ దత్సోదరియగు యమున పుణ్యనదీవతంసంబై స్వేదోదకస్నానపానంబులఁ జేసి సకలమరీచి ప్రశస్తమని యయ్యె. ఇఁక దృతీయపుత్రుండగు సావర్ణియనువాఁడు రాఁబోవు మనువై యెసంగఁగలఁడిప్డు మేరుశిఖరంబునందుఁ దపించుచున్నవాఁడు. శనైశ్చరుండు శివుఁ గొలిచి తత్ప్రసాదంబున నవగ్రహంబులలో నొకగ్రహంబై బృహస్పతి మండలంబుకన్న నూర్ధ్వభాగంబందు వసించెఁ దపతియనుకన్యను సంవరణుం డను రాజర్షి వరించి పెండ్లాడెనిఁక నాశ్వినేయులు స్వర్వైద్యులై తనరిరంత వైవస్వతమనువు.

— * వైవస్వతమను వంశము *—

క. చిరకాలము సంతతిలే, కరసి వశిష్ఠునిపనుపునఁ యజ్ఞముసేయఁ
గరమరుదుగ నిలయును కూఁ, తురు జన్మింపంగ నడలి ♦ గొబ్బునమనువున్ 289

సీ. దేశికు వశిష్ఠుఁజేరి యా ♦ తెఱఁగుఁ దెల్పి
కూఁతుఁ జేటిఁ బుత్రునొ ♦ కో! యనన్ మ
హాత్ముఁడాతం డరసి శా ♦ కాత్మవద్ని
కూఁతుఁ గోరుట న త్తీరు ♦ హోత ప్రవేల్చె 290

వ. దాన గన్యక జనియించె నైన దీని నా తపోబలంబునఁ బురుషునిఁజేసెదనని యట్లు సాధించి పురుషునొనర్చిన సతండు సుద్యుమ్నుఁడనుపేరఁ బరఁగుచు వర్ధిల్ల వంత మనువు గొమరుని బట్టాభిషిక్తున్ జేసిన నతండు. 291

క. లీలమెయి నొక్కనాఁడు భ, టాళియుఁ గరితురగవితతి ♦ యలరఁగ మృగయా
కేళీరతుఁడై ధరణీ, పాలుం డటవీస్థలికిని ♦ బయనము చేసెన్. 292

వ. అట్లు వెడలి మేరుపర్వతాగ్రారణ్యంబుఁ జేరియందు

మ. పులులన్ దుప్పుల నెల్లుబంటుల వసీ ♦ భూదారరాజిన్ సివం
గుల సింగంబుల నేదువందుల గడున్ ♦ గుట్టల్ వలెన్ గూల్చి వ్రో
మిలి దూపన్గొని నీటికై వెదకి రా ♦ జీవాకరం బొండు ద
వ్వులఁగన్పట్టినఁజేరి రాజనుతుఁ డప్పల్ గ్రోలె నంతేనియన్. 294

క. తోడను వచ్చినవారలు, గూడను గంభాణవరము ♦ గూడజలములన్
బోడిదఁ దాగివఁగ దొర, యొక్కయాఁడుడియయ్యెను జనంబులొండై రిచెనన్.

క. గోడిగ యయ్యెను గుజ్జిము, ప్రీడయు వెలి పగ్గలింప ♦ విపినస్థలి న
చ్చేడియ లెల్లరునున్ గడు, బోడిమిచెడి మెలఁగిరంతొ ♦ పొగులుచువగలన్.

అ. అనిన శౌనకుఁడు మహాత్మ! యట్లేటికి, నాఁడు వారలైరి ♦ అశ్వరత్న
మెట్టులయ్యె ఘోటి యెఱిగింపుమీ యన, సూతుఁడిట్లు సెప్పెఁ జోద్య మొనర.

మ ఒకనాఁ డీశ్వరుఁ డార్యతో సవటఁ గాఁ మోదేగు కిన్ మహిమా
తిశుకుఁడై కేళి యొనర్పఁ జుండెడు మునిస్తోమంబు లాసుస్థలీ
నికటంబున్ దఱియంగవచ్చిన భగానీదేవి లజ్జించెఁ జే
రక దవ్వేగిరి తాపసేంద్రులు నగాఁ గణ్యాంబు వీఱొక్కచోన్. 293

తే. అంత శంకరుఁ డాత్మ ప్రియానురంజ
నార్థమై పూనికతో ♦ నివ్వనాగ్రిభూమిఁ
బురుషు లెవ్వరు చేరినఁ ♦ బొలఁతులగుదు
రంచు శపియించె నద్దాన ♦ నబలలైరి. 299

వ అంత రావపూఁబోడి నెచ్చెలుబంగూడుకొని చింతతో నవ్వనాంతరంబులఁ
దిరుగుచుండెడు దైవేచ్ఛచే రాజనందనుండగు బుధుఁడు డాసి యత్తలోదరిఁ
గాంచి. 300

ఉ. బంగరుబొంగరంబులన ♦ భాసిలునట్టి మొగుంగుగుబ్బదో
యిం గరుకొప్పు మూపుల వహించి యలంచెడి వాలుఁగన్నులన్
రంగగుభృంగమాలయన ♦ రాజిలుపెన్నెఱిదేణియందమున్
హంగుగఁజూచి రాజసుతుఁ ♦ డార్తత నచ్చపలాక్షి డాసినన్. 301

క. అక్కలికియు నక్కాంతుని, నక్కజముగఁగాంచి మరుని యులమటకుఁ గడున్
జిక్కి యనుపతినిఁ జూపినఁ, గ్రక్కున నాతండు చేర్చెఁ గలికిం రతులన్. 302

— * పురూరవశ్చక్రవర్తి జననము * —

తే. ఱోడనె పురూరవుఁడు పుట్టెఁ ♦ దోయజాక్షి
కంత యుకాంతయు వసిష్ఠు ♦ నంతరంగ
మందుఁ జింతింప విచ్చేసి ♦ యమ్మహాత్ముఁ
డరసి తద్వృత్తమెల్లఁ బా ♦ మునికరుణను 303

క. శివుఁడున్ ముని గడుఁగోలిచిన, నవిరళకృపఁ దఱియువచ్చి యుభవుఁడు వరమీ
మి పలతో నోరుమన ముని, ప్రభుఁడు సుమ్యమ్ము ప్రస్తవ భావమునడిగెన్.

చ. అరసి శివుండు శాపగతి ♦ నమ్మునియుండలి కూర్మిఁ బేర్మి న
త్తెఱవను బూరుషుఁ నలువ ♦ ధీరత నాతఁడు వుత్తు తోడుతన్
బురమునకేగి పత్నియెడఁ ♦ బొందికతో గుణధుర్యులైన ము
వ్వురు సుతులఁ గనెన్ ఘనుల ♦ పూర్ణకి సిద్ధులు గల్గుటఁ జేసి! 805

క. అట్లుత్కలుండును గయుండును విమలుండునను వుత్తులు జన్మించిన సుద్యు
మ్నుం డవ్వారిని బెంచి వారలం దుత్కలునఁ కుత్కలదేశంబులను గయునకుఁ
దూర్పు దేశంబును విమలునకుఁ బశ్చిమదేశంబు నొసంగి ప్రతిష్ఠానపురంబుఁ
బురూరవునకిచ్చి యంతఁడపోర్థియై తాను వనంబునకేగినంత మనువు మరల
వుత్తికాముండై శతాబ్దంబులు దపంబొనరించిన నిక్ష్వాకుఁడును శిబినభగుండు
ధృష్టుండు శర్యాతి నరిష్యంతుండు కరూషుండు మృగుండు పృషద్ధ్రుండు క
వియనువారలు పదుగురు వుత్తులు జన్మించిరందు నభగునకు నాభాగుండు
పొడమె. నాభాగునకంబరీషుండు జన్మించె నాతనికి విరూపుండనువాఁ డతనికిఁ
బృషదశ్వుండును నాతనికి రథీతరుండును జన్మించిన యందు రథీతరునకు సంతా
నంబు లేకున్న సంగిరసుండను బ్రాహ్మణునివలన స్వక్షేత్రంబందుబుత్తులం
గనుటయు నవ్వలు రథీతరగోత్తులై వరఁగి రిక్ష వృష్ణుని సంతానంబును
దా ప్లవంబను వంశంబై బ్రహ్మకులంబయ్యెఁగ శర్యాతికి. 806

క. ఆనర్తుండను సుతుఁడు గ,లానిధియు సుకన్యయనెడు ♦ లలితసుతయునున్
మానుగ నుద్భవమొందిరి, మానన్ బెండ్లాడి నకుఁ♦మారియుఁ జ్యవనున్.

కీ. ముదుకమునిఁ బెండ్లియాడియు♦ముదిత మేలి
శీలమున నశ్వినులసాయ ♦ మోలిఁ బడసి
విభుని నుండరుఁ దనుఁగాఁ♦వించి మేటి
భోగములఁ జెంది యలరెను ♦ బూవుఁబోఁడి. 808

క. ఆనర్తసుతుఁడు రైవతుఁ, డానర్తాఖ్యమగు దేశ♦మందుం గడుఁ జె
ల్వొ నగరి గుశస్థలినిన్, దా నిర్మాణంబుచేసి ♦ తనరెనట రహిన్. 809

వ. అవ్యానికిఁ గకుద్మి మున్నగువారు నూర్గురసుతు లుద్భవించి రందుఁగకుద్మి
యనువానికి రేవతియను గన్యారత్నంబు లక్ష్మియట్లు జన్మించిన నవ్వాఁడా
మెకు మగని నడుగుటకై యాపెన్ దోడ్కొని బ్రహ్మలోకంబున కేగి యా
హిరణ్యగర్భునడిగిన నాతండు ముందసూరుంబొనర్చి యిట్లనియె. 810

ఉ. నీ విటఁజేరినంత నవనీవర! నీదగు బంధులెల్లరన్
నీవనుకొన్న రాసుతులు ♦ నీల్గిరి నీదగు రాజధానియున్
గావలులైన రక్కసులు ♦ గ్రచ్చఱ బాడొనరించినారలా
శ్రీవిభుఁడైన కృష్ణుఁడటఁ ♦ జెల్వుగఁ గట్టెను ద్వారకావురిన్. 811

చ. ఇరువదియేడుద్వాపరము ♦ లిప్పటికిం జనె నీవుచేర నిం
దిరువదియెన్మిదొయ్యుగ మహీనతరవ్రత! ద్వాపరంబి దే
జరుగుచునున్న దిప్పుడని ♦ చయ్యన శ్రీబలరామమూర్తికిఁ
గరితనొసంగు మట్లయినఁ ♦ గాంక్షితముల్ సమకూరు నిండుగాన్ 812

వ. అనినఁ దన్నిమేషంబున బ్రహ్మచోదితుండై వచ్చి యక్కన్నెన్ బలభద్రమూర్తికిచ్చి పెండ్లిచేసెనిఁక బృహద్ధ్వనుఁడు వాఁడు గురునిచే గోరక్షణంబున నియోగింపఁబడి యొకచీఁకటి యద్దమురేయి వడిగ వానగుటియుచుండ నొక్కతార్దూలంబువచ్చి కదుపునొకంటింబట్టరానది యెఱిఁగి యఱచిన నతండు ఖడ్గపాణియై వచ్చి కటికిచీఁకటినరయక బెబ్బులియని యావుతలన్ ద్రుంచె నంతఁబులియు నలకొంది పఱచెనంత నతండుమన్ననఁ దెగి పడియున్న మొదవున్ గాంచి దుఃఖితుండై యున్నసమయంబున గురుండెఱింగి తారసించి యిట్లనియె.

గీ. ఓరి! యనవహితాత్మక! ♦ యోరిపాపి!
మరఖిఁ దెగఁదున్మి తిట్టుల ♦ నూటిదప్పి
నీయశ్రుంబిఁక సురుఁగదు ♦ నీకు రాజ్య
లబ్ధి లేదిఁక జను వృషి ♦ లత్వ మొంది. 814

వ. అనుటయు నతండు జ్ఞానకృతదోషంబు హరించునట్లు మఱల గురునిచే ననుగ్రహంబువడసి పెద్దకాలం బడవియందుఁ దపించి నిర్మలుండై శివానుగ్రహంబున మోక్షంబుఁ బడసె నిఁక నృగుండనువాఁడును నజ్ఞానంబున గోదానవ్యత్యయంబునఁజేసి కృకలాసంబై పెద్దకాలంబుఁగడపి కృష్ణునిచే నద్ధరితంబుఁబొసి యుత్తమలోకంబుఁజెందెఁ. కరూశుండనువానికిఁ గారూశులను తనయులఁ బన్నించి యుత్తరంబునన్న కరూశదేశంబునకు రక్షకులైరి నరిష్యంతుండను వానికిఁ బ్రతిసేనుండను పుత్రుండు జన్మించె నవ్వానివంశంబున నగ్నివేశుఁడనువాఁడు జన్మించి మహర్షియయ్యె నాతని సంతతివారు బ్రాహ్మణులైరి

శ్లో. కర్మణ్యగ్రేసరో మాన్యవుండిఁక, గడుఁబుణ్యుఁడు కవిసమూహ్యుఁగనిష్టుఁడు దాఁ
బుడమిని భోగంబులఁబడి, పడసె శివానుగ్రహమును బరమపదంబున్. 816

క. ఇల సిద్ధాశ్వకసృష్టనకు ము,తలు నూర్గురు వారిలోన ఏ దోర్బలధుర్యుల్
విలసితయశులు విఖ్యా మొదలుగా గలవారు మిగులఁదంటలుకడిమిన్ .

వ. అవిఖ్యా పురంజయుఁడనియు నింద్రవాహుండనియుఁ గకుత్స్థుండనియుఁ బేరొంది పెక్కురు రక్కసులం జదిపి వేల్పులఁ బ్రోచె నయ్యనఘునకుఁ బృథుండను సుతుఁడు పొడమె నాతనికి జంద్రుండను వాఁడును నాతనికి యువనాశ్వుండును నాతనికి శావస్తియనువాఁడు జన్మించి శావస్తిని శావస్తిని పట్టణంబుఁగట్టె. ఇట్ల నాశావస్తికిఁ గువలయాశ్వుండు జనించె నాతండు మునిప్రార్థనచేఁ బుత్త్రి శతంబుతో ననికివెడలి దుందుఁడను మహాసురుండగు దానవున్ బొలియించె మతీయు సంగరంబు దా రాజోత్తముని పుత్త్రులలో ముప్పురుదక్కఁ దక్కిన వారు మృతులైరి. మిగిలినవారు దృఢాశ్వుఁడు గపిలాశ్వుండు భద్రాశ్వుండు ననువారు. దృఢాశ్వునకు హర్యశ్వుండును నవ్వానికి కుంభుఁడును వానికిఁ గృతాశ్వుండును వానికి సేనాజిత్తనువాఁడును నవ్వానికి యువనాశ్వుఁడు జన్మించి యనపత్యుండై మహర్షులయనుమతితో నింద్రయష్టి నొనరించి యద్దమరాతిరి పిపాసార్తుఁడై గలశంబందలి మంత్రోదకంబుఁ ద్రాగివే దానఁ జూలే ర్పడ గర్భంబుఁ జించుకొని మాంధాతయను చక్రవర్తి జన్మించె నింద్రప్రసాదంబున యువనాశ్వుండంతమునఁ బొందక జీవించె. మాంధాతయు దిగ్విజయంబు చేసి శశిబిందుఁడనువాని కూతుఁబెండ్లాడి యాపెయందు ముప్పురు కొడుకులను నేబదిమంది కన్నెలనుగని యక్కన్నెల సాధ్వియను మునికిచ్చిపెండ్లి చేసె మాంధాతపుత్త్రులు పురుకుత్సుండు డంబరీషుండు ముచికుందుఁడును నయ్యు. అంబరీషునకు యువనాశ్వుండాతనికి హారితుండుపుట్టె. అంబరీష యువనాశ్వ హారితులు మాంధాతృగోత్రంబునఁ బ్రవరులు ఇంకఁబురుకుత్సుండునువాఁడు నర్మదయను నాగకన్యకఁ బెండ్లాడి యాపె యందుఁ ద్రసదశ్వుండునువాఁడు బుట్టించె నవ్వాని కనరణ్యుండు పొడమె వానిసంతతియందుఁ ద్రిశంకుండు జన్మించె. ౧౬

గీ. గురునిశాపశంబునఁగూలి యంత్య, జత్వమొంది త్రిశంకుండుఁచటులేఁజూ
డైన కౌశికుదయనొంది నాకసమున, నుండి నింతయు దీప్తుఁడఁడిగొనఁగ.

వ. అతనిపుత్రుండు లోకోత్తరుండగు హరిశ్చంద్రుండు డాయనకు రోహితుండను పుత్రుండు నవ్వానికి హారితుండితనికిఁ జ పనాముఁడగు సుతుండుద్భవించి

చంప యను పట్టణంబుఁ గట్టి నా చంపుని సంతతియందుఁ బ్రసుంబుగా బాహు
కుండు జన్మించి శత్రువులగు హైహయులచేఁ బరాజితుండై 120

ఎడఁగన్నును వానఁ బన్నిఁ బుఁగనట్టి
పొలఁతుఁ గని దోడుకొని వేగ భూరిగహన
తలముఁ జొచ్చి కుటీరంబు నౌర్వ తాపసేంద్రు
నాశ్రమముఁ జేరియుండె భయంబు దక్కి. 121

అరసి యేయెండ కాగొడు గంచు నెంచి
భక్తి మియిఁ దాపసేంద్రుని పాదసేవ
నంబుఁ జేయుచునుండి కొన్నాళ్ళ విూఁదఁ
గాలధర్మంబుఁ జెందఁ దత్కాంత లవుడు. 122

వ. చిచ్ఛుక్రశంబూనుము నందొక్కదాని నంతర్వత్నిగా నెఱింగి యాప్యం డాఁపె
నాపె సమ్మానిని చూలొందియున్నపు డోర్వ సవతులు గరళంబుఁ దినిపించి
రద్దాన నాపెయు గర్భస్థపిండంబును సీశ్వరేచ్ఛచే మరణింపఁ మనిరి. 123

ఆ. మంచి తరయందుఁ మంచిలగ్నమునందు, నెదుగ్రహము లుచ్చ యందునుండ
సగరచక్రవర్తి జన్మించెఁ గరముతోఁ, గూడ శత్రుకోటి గుండెలవియ. 124

—* సగరచక్రవర్తిచరిత్రము *—

క. ముదవరుఁడగు నౌర్వుండా, జనపతితనయునకు జాత సంస్కారములఁ
బొనరించి వేదశాస్త్రయుఁ, బును నాగ్నేయాస్త్రమొసఁగెఁ బూర్ణతరకృపన. 125

వ. ఇట్లనారాజపుత్రుండు గరంబుతోఁ జనించుటఁ జేసి సగరుండనఁ బరఁగి మహా
త్ముండై.

చ కడఁగి రిపూత్కరంబులను గార్ముకధారల నస్త్రవహ్నిచే
నుడియఁగఁ జేసి హైహయులఁ బొప్పడఁగించి స్వకీయరాజ్యమున్
బడసి శకాధిరాజులను పారదులన్ యవనాధినేతలన్
జెడుఁగుల గెల్చి పట్టి కడు శిక్షయొనర్చెఁ బ్రతాపమేర్పడన్. 127

క ఆస్పవునకు సతులిద్ద ఱ, నూనవ్రత లిద్ధమతులు యోగ్యచరిత్రా
ధీనలు గేశిని సుమతి య, నానొప్పెసఁగిరి వికచనాళీకముఖుల్. 128

క. వారలలో గేశినికిఁ గు,మారుఁడొకండు వొలిచె నసమంజసుఁడనఁగా
ధీరులు పెక్కుతనయులు, శూరులు జన్మించిరల్ల సుమతికిఁ గడిమిన్. ౪౨౪

క అసమంజసుఁడను వాఁడిల, నసమంజసుఁడైన ప్రజలకు నసిశూలాధల్
విసువక హుంకృచనుండిన, కసితో నృపుఁ డడవి కనిపెఁ గన్నకుమారున్.

క. ఇతనిసుతుఁడంశుమంతుం, డాతతభుజవిక్రముఁడు మహాభాగుం డా
ఖ్యాతుఁడు శూరాగ్రణులం, దాతని మెచ్చెదరు పౌరులందఱొకమతిన్. ౪౨౫

వ. వసుమతీ పుత్రు లఱువదివేలవారు శూరులై యొరుల లెక్కసేయక యుక్కు
తునియలై యొక్కుమ గరువంబుతో మెలంగుచుండి రంత సగరుం డశ్వమేధ
దీక్షితుండై యశ్వంబువెంట రక్షార్థంబు గొడుకులన్ బనిచిన. ౪౨౬

క. జనపదములఁ బట్టణముల, వనపదముల మండలందుఁ బర్వతములయం
దనువుగ వాయుచరించెను, దనుఁ గాఁచుచు సాగరులు నితాంతముమెలఁగన్

వ. అంత

గీ. నారదునిచోదనఁ జేసినాకవిభుఁడు, హయముఁ గొనిపోయితగఁగపిలాశ్రమంబు
ముందఱనే గట్టివేసెను మోసపోయి, హరినిఁగోల్పడిసాగరులాతురులయి ౪౨౭

క. పురమును బురమును గిరినిన్, గిరిని వనంబును వనంబుఁ గ్లేశమనక వే
దిరుగుచు వెదకుచునుండిరి, తురగం బెచ్చోటనుగాని దోఁపకయుండెన్.

గీ. అంత వారలు భూవలయాంతరాళ
మంతటను శోధనయొనర్చి హయము నెందుఁ
గనక వ్యాకులచిత్తులై కడిఁదివగను
బుట్టలనుఁ ద్రవ్వుకొనుచు దవ్వులకుఁ జనిరి. ౪౨౮

క. ఏపుట్ట నెట్టికేషుఁడొ, రాపొనరిపఁగఁ జనునె రాజసుతులు దో
శ్శీపరవశులై యరయక, యీ పగిదిగఁ బృథివిఁ ద్రవ్వియరయుచుండన్

గీ. ఒక్కచోఁ బూరిమేయుచు నున్నయశ్వ
రత్నమునుగని చాలహర్షంబుఁ జెంది
ఎవ్వఁడొకొ వాజిముచ్చిలి యిందుఁజేర్చె
వాని దెగటార్వనలదె మొవ్వాఁడుగాని.

చ. అనుకొని వారలంద ఱరయఁగ కపిలర్షి మహాత్ముకుండు పా
వనుఁ డగుపట్టె నంత వడిఁ ♦ బార్థివనూనులు క్రొవ్వుమీఱి మా
నిని గని యోరి! నిల్వుమిఁక ♦ నీవు మఖాశ్వము గ్రుచ్చిచ్చలించి యిం
దనుపుగ దాఁచికొంటివె? దురాత్మ! యెఱుంగక సాగరావళిన్. 339

—♦ సగరసుతులు కపిలకోపాగ్నిచే బూదియగుట ♦—

క. అనియిటు లహంకరించిన, విని యమ్మునిఁ హుంకరించె ♦ వెగ సగరజుల్
మునుకొని దహింపఁబడి యం, తన భస్మంబైరి తమదు ♦ దర్పముతోడన్ 340

గీ. జన్నమునుగాని జన్నపుం ♦ జక్కగాని
యెఱుఁగక మహాతపంబున ♦ నెనఁగు కపిల
సంయమునిఁ దాఁకి సురిగిరి ♦ సాదురేగి
నేని తల పొలమునఁగాని ♦ నిలువదనరె! 341

చ. కొమరులు రాకయుండుటయు ♦ ఘోటక మాసరిహద్దు నెందు నా
గమనము సేయకుండుటయుఁ ♦ గన్గొని యాసగరప్రభుండు జ
న్నమునెడ దీక్షితుండగుట ♦ నందననందను సంపునుంతు క్రీ
డ్రముగ హయంబు జాడఁగనఁ ♦ బంచెను బావనదీప్తి సంచయున్. 342

గీ. అంత నతఁడును వసుమతి ♦ నంతఁ దిరిగి
గర్తముల దూరి యందందుఁ ♦ గలయఁ జూడ
నొక్కచోఁ గానుపట్టె న ♦శ్వోత్తముంబు
దాని డగ్గఱఁ గనుపట్టెఁ ♦ దాపసుండు, 343

చ. కని మునివర్యపాదముల ♦ గ్రక్కునఁ బ్రాలిన నమ్మహాత్ముఁడా
తనికి సమస్తమున్ దెలిపి ♦ తా హయరత్నమునిచ్చి పంపఁగా
వనరుచు నాతఁడున్ హయముఁ ♦ బట్టుకపోయియుఁ దాతకిచ్చి తా
విసిచెఁ బదీయపుత్రికుల ♦ పృత్తము నశ్రులవెల్లి గొల్పుచున్. 344

గీ. ఘోరమగు వాక్యముల జేఁడు ♦ కూలిపడి క
డున్ గడున్ దుఃఖమునను మి ♦డ్కుచు మఖంబుఁ
గల్పవిధితోడ సంపూర్తి ♦గా నొనర్చి
యవబృథముఁ జెందె భూప్రజ ♦లంతమెచ్చ, 345

చ. మునికినుశన్ గరంగిన యమోఘులఁ బుత్త్రుల నుద్ధరింపఁ బా
వనియగు స్వర్థునిన్ భువికిఁ • బాఱఁగఁజేయుఁ డటంచు నారదుం
డనఘుఁడు సెప్పిపోయె నిఁక • నట్లలొనర్పఁగఁ జాల కెట్టులో
పవరుచు రాజ్యమేలి క్రిదిపఁబునకేగె నృపుండు పేర్మిమై

గీ. అంశుమంతుండు ప్రభుఁడయి • యవనినేలి
ఘనభుజు దిలీపుఁ డనునొక • తనయుఁబడసి
రాజ్యమున వానినిల్పి యరణ్యమునకుఁ
దపముఁజేయుఁగఁ జనియె ను • దారమతిని. 847

వ. అంత

క. భూపుండై చెల్వమరుది, లీప్రుండును నుత్తముఁడు బలీయుఁడునైనన్
బాపఘ్నియైన గంగను, భూపదవినిఁ జేర్పలేక • పొగిలెన్ మదిలోన్ 848

ఉ. ఆన్నపపర్యపత్త్రుఁడు మహాబలుఁ డిద్ధపరాక్రముండు నా
నానరపాలశేఖరఘనద్యుతిరంజితపాదపద్మఁడున్
మానిజనప్రియుండును సమంచితకీర్తియనౌ భగీరథుం
డానరనాథశాసనము • నంది నృపాసనమెక్కి యుర్వినన్ 849

— * భగీరథుఁడు పుడమికి గంగను దెచ్చుట *—

వ. ప్రపితామహులపాటు విని యవ్వారల నుద్ధరించుటకై దేవగంగావతరణంబుఁ
గూరుపఁబూని హిమశైలారణ్యంబునకేగి యందు దేవగంగఁగూరిచి తపించిన
నాయమ పొడసూపి యభిమతంబడుగు మనుఁడు దివినుండి తన్ను ధరిత్రి నవతర
ణంబుసేయుమన్న నా త్రిభువనపావని యిట్లనియె. 850

చ. హరుని భజింపుమా యనఘుఁ • డాశ్రితసౌఖ్యకరుండు నన్ను శం
కరుఁడు వినాగ నొండొకఁడు • కౌశలుఁడై ధరియింపలేఁ డిటుల్
ధరణికిఁజేరవచ్చిన పృథాయగు నీకు ఫలంబుగల్గ ది
త్తెఱఁగునఁ బాతిపోదు బలిధిష్ణ్యముఁ బన్నగలోక ముద్ధతిన్. 851

క. అని యంతర్ధానం బా,ధునివతంసంబు సేయఁ • దోడనె శివునిన్
మనమునఁనిల్పి భగీరథుఁ, డనవుగఁ దపమున్ బొనర్చె • హాయనము విధిన్. 852

గీ. అంత బాలేందుమౌళి ప్రత్యక్షమొంది, యాభగీరథునకు నతివరుసమయ్యె
గంగనుధరించి నీకొసంగఁగల నిన్ను, నీదుపితామహులఘుంబు • నిస్తరింప.

— * గంగావతరణము *—

క. అని మందాకినిఁ దలఁపుడు, ఘన వేగముతోడ నాకె ♦ కనుపడి శివునిన్
గొని పాతాళముఁ జేరుట,కును దలఁప శివుడు కపర్ద♦పురమున ధునిన్ .854

గీ. వేగఁజేరి బంధించి ♦ బిందువొకటి
నృపునకీయఁగ ధారయై ♦ నెగడి ధంధ
ణాధణాధణధణధణ ♦ నాదములను
బెక్కుసేయుచు నురువడి ♦ యక్కుమీఱి. 855

క. కలహంసగతులతోడను, సలలితముగ గంగ వెడలఁ ♦ జక్కగ నృపుఁడా
నెలతలదొరకును గంగకుఁ, బలుతీఱు నుతులుసల్పి ♦ వాహిని కనియెన్.

క. గంగా! మాకలుషము లడఁ,గంగాఁ బొనరింపు మమ్మ!♦ కారుణ్యమెసం
గంగా నీసరిధుని కలు,గంగా వినమెందు నిజము ♦ కంజాతముఖ! 857

క. గంగా గంగా యనుచు మ,దిం గను ఁనుఁ దలఁచి రేని ♦ దేహు లఘములన్
భంగింతురు నాకముకే, గంగలుగదు రిందుఁ గల్ల ♦ గలుగదు గంగా! 858

గీ అని రథంబెక్కి యాన్నృపుఁ ♦ డరుగుచుండఁ
దోడనే గంగయును సము♦త్తుంగ భంగ
రంగదున్నతమానస♦మింగిలాహి
నక్ర చక్రాంగ చక్రాభి♦నందితయయి. 859

చ. చనివచని కాపిలాశ్రమముఁ ♦ జక్కఁగ జేరఁగఁబోయి యందులన్
మునివరకోపదగ్ధుల సము♦న్నతులన్ సగరాత్మపుత్త్రులన్
ఘనజలపూతులన్ సలిపి ♦ గ్రచ్చటి నాకముఁ జేరఁబంపి జీ
వననిధిఁజెందె దివ్యముని♦వర్గ మనర్గళభంగిఁ బాడఁగనే . 860

వ. మతియు భగీరథా నీతయగుట భాగీరథియనియుఁ ద్రోవలో జహ్నుముని గృహీ
తయై తత్కర్ణంబునుండి మరల స్రవించుటంజేసి జాహ్నవియనియు నిట్లనే
కాహ్వయంబుల ధరించియలరె మతియు నీగంగావతరణచరిత్రం బెవ్వరేని
చదివిన వినిన నవ్వా రైహికాముష్మిక సుఖంబులొందెదరిక

ఆ. అల భగీరథునకు♦ నాత్మజుండు శ్రుతుండు,పొడమెవానివంశ♦మునెడల ఋతు
పర్ణుఁ డుద్భవించె♦వానికినిన్ సుదా,సుండు పుట్టె మిగుల♦శ్రుతయశుఁడు 862

మ. అవ్వాని వంగసంబున ఖట్వాంగచక్రవర్తి యునయించె నాతనికి దీర్ఘబాహుండును వానికి రఘుండును రఘునకుఁ బృథుశ్రవుండను నతని కజుండును నాతనికి దశరథుండును జనియించి రా దశరథునకు గౌసల్యాకైకేయీసుమిత్రలను భార్యాత్రయంబునందు శాంతయను గన్యయును శ్రీహరిత్వంబు నాల్గువిధంబులై రామలక్ష్మణభరతశత్రుఘ్నులను నలువారలును నవతరించి రా శాంతను ఋష్యశృంగుండు పెండ్లియాడె నిట్ల రామచంద్రుండు 163

—* శ్రీరామచరితము *—

శా. శివువిల్లు విఱిచి జానకి, నవనీజను బెండ్లియాడె ననుజన్ములు మాం
డవి నూర్మిళ శ్రుతికీర్తిని, సువిహంగగతిఁ జేకొనిరి వసుంధరమెచ్చన్. 164

వ. మఱియు నారామచంద్రుండు పితృజ్ఞాపాలనార్థంబు రాజ్యంబుఁ బాసి జటావల్కలంబులను ధరించి సీతాలక్ష్మణయుతుఁడై దండకారణ్యంబుఁజేరి పదునాలుగేం డ్లదు వసించె నింకను 165

సీ. గాధిజనవనంబుఁ గావఁగాఁబోయి ను, బాహుదైత్యునిఁ జంపె బాహుశక్తి
పదునాల్గువేలపై బదునాల్గురను జన స్థానంబునం జంపె ఖరదూషణాది
ఆవిరాధుని గబంధాసురు వనపథ, మందు వధించెఁ బోరి నకడిమి
నబ్ధి వారిధిఁగట్టి యులపండ్రికంతుని, సమయించె సపరివారముగలంక

తే. రామనాథుఁ బ్రతిష్ఠించెఁ రాణగదుర. నశ్వమేధంబుఁ బొనరించె నతులదీప్తి
బదియువేలేండ్లు భూమినిఁ బాలనంబుఁ, జేసె శ్రీరామచంద్రుండు వాసియలర

వ. మఱియు సహల్యాశాపవిమోచనంబును, మారీచసంహారంబును, వాలినిగ్రహంబును సుగ్రీవవిభీషణానుగ్రహంబును బొనర్చి జానకీదేవియందుఁ గుశలవులను బుత్రద్వయంబుఁబడసె. ఆకుశునకు నతిథియను పుత్త్రుండు జన్మించె నవ్వాని వంశంబున నసేకులు రాజన్యశ్రేష్ఠులయించి రీయది మహనీయంబగు దివాకరవంశచరితంబిఁక జంద్రవంశంబు నెఱింగింతు వినుండు.

—* చంద్రవంశము *—

వ. చిరతనమందు దేశికుని చెల్వను దారను జంద్రుఁ డొందుటన్ గనదురుకాంతిమండలుఁడఖండయశుండు బుధుండు పుట్టె నం దనుఁడు పురూరవుండిల మొదన్ బొడమెన్ శశిసూతి కూర్వశీ వనరుహనేత్ర కాతనికిఁ బల్వురు పుత్త్రులు పుట్టి రుర్వికిన్. 168

వ. ఆయువు శ్రుతాయువు సత్యాయువు జయంతుఁడు విజయుండు ననువారు. అం దాయువునకు నహుషుండును, క్షత్రవృద్ధుండును రజియును రంభుండును ననువారు పుట్టిరి. అందు నహుషునకు యతియు యయాతియు సంయాతియు నాయాతియు వియాతియు గుంతియు ననునార్గురు కొడుకులు జన్మించిరి. వారిలో యయాతి పట్టాభిషిక్తుండై శుక్రసుతాజనకుఁడగు దేవయానిని వృషపర్వసుత యగుశర్మిష్ఠను వివాహంబై హరియందు యదుదుర్వసుద్రుహ్యానుపూరు లను వారిఁ బుత్రులఁబడసె. 369

క. వారలలోనన్ బూరుఁడు, ధీరుండై తండ్రియనుమతిని భూవిభుఁడై
శూరుండై దిగ్విజయము, గూరిచి భూవలయమేలెఁ గుశలత యలరన్. 370

వ. అట్టిపూరుని సంతానపరంపరయందు దుష్యంతుండు పుట్టె. ఆ దుష్యంతునకు శకుంతలయందు భరతుండుజన్మించె ఆ భరతునకుఁ గైకేయియందు వితథమన్యుఁడు పుట్టె నవ్వానికిజాబిలాచమండును వానికి సంవరణుండు జన్మించిసూర్య తనూజయగు తపతికిఁ బెండ్లాడి యాపెయందుఁ గురుండును నుతుఁడు బడసె. వాఁడు కురుక్షేత్రంబునిర్మించె నాకురుని వంశంబునఁ గ్రమంబుగ జేవాపిశం తనబాహ్లికులు జన్మింప నందు శంతనుండు రాజయ్యె ఆశంతనునకు గంగా దేవియందు భీష్ముండును సత్యవతియందు విచిత్రవీర్యచిత్రాంగదులను వారునుజన్మించిరి. భీష్ముండు బ్రహ్మచారివ్రతమును ధరించుటను సాత్యవ తేయు లనపత్యులై నశించుటనుజేసి వ్యాసుండు వారి క్షేత్రంబులందు ధృతరాష్ట్రపాండులన్ గనియె. ధార్తరాష్ట్రులు నూర్వురుపైశున్యంబు నొంది చెనుఁగులగుటఁ బాండుకుమారు లవ్వారిఁ గురుక్షేత్రంబున యుద్ధము చేసి సమయించి రం దర్జునసఖుఁడగు కృతవర్మ్యుండును నాతనికిఁ బరిక్షీ త్తయ్యఘునకు జనమేజయుండును నవ్వానికి శతానీకశంఖులును, శతానీకునకు సహస్రమేధవం తుండను పుత్త్రుండు జన్మించి నవ్వానివంశంబున ననేకులు పొడమి రిందుఁ బురూరవపుత్రులగు శ్రుతాయువు మున్నగువారల వంశపరంపరయందు దివో దాసుండు మున్నగువారలు పొడమి రందుఁగొందఱు బ్రాహ్మణజాతిఁ జెంది రీకయయాతిపుత్త్రుండగు యదుఁడనువాని వంశడంబున శ్రీమన్నారాయణుండు కృష్ణుండై యనంతుండు బలరాముఁడై యవతరించి దుష్టజనసంహారణంబొనర్చి ధర్మరక్షణం బొనరించి రీయది చంద్రవంశచరిత్రం బిఁకేమి వినఁదలంతు రన వవ్వారలు మహాత్మా! వేదవిభాగంబుఁజేసి యష్టాదశపురాణంబులను భార

తేతిహాసంబును రచించిన శ్రీకృష్ణద్వైపాయనుజన్మంబుతీ రెఱిఁగింపుమనుడు నూతుండిట్లనియె.

— * వ్యా స జ న్మ ము *—

చ. ఘనుఁడు వశిష్ఠపౌత్రుఁడు జగద్వినుతుం డల శక్తిమానినం
దనుఁ డనవద్యతాపసధనప్రచయుండు పరాశరుండనా
ముని పతి తీర్థసేవనముఁ బూని రహిఁ యమునాతటిన్ నిషా
దునిఁగని యొండఁగూర్చి ననుఁదొందర నావలిరేవు జేర్పునాన్. 372

క. వాఁడను బోసేయుచుఁ బూఁ,బోఁడినిఁ దనకూఁతుఁజూచి పుత్రిక! నీవీ
యీడెనయని మేటిమునిని, నోడను దాటింపు మవలి యొడ్డుకు ననుడున్. 373

క. అదియను నట్టలనేయని, ముదమునఁ దరినెక్కఁజేసి ముని నవ్వలిగ
ట్టదరికిఁ జేరుచుచుండఁగ, ముదితను బరికించి దివ్యముని పరవశుఁడై. 374

చ. ముసిముసి నవ్వులొల్కు మొగమున్ జెవులందెడు కన్నుదోయి పెం
పెసఁగు మెఱుంగురంగుల వహించిన యందపుగుబ్బజంట నీ
రసమయి తోఁచు నెన్నడుము రాణదలిర్పఁగ లేతప్రాయపుం
బసలఁ బసందులన్ దొలుకు భామనుజూచి స్మరాశుగార్తుఁడై. 375

గీ. నావ దరిఁజేరినంతనె నాతిఁజేరి, చేయిఁబట్టిన నయ్యాది సిగ్గుఁజెంది
ఏమియిది దేవరా! యన నెఱుకచేసెఁ, దనదుహృదయంబుఁబోలికిఁ దాపసుండు

వ. అంత నయ్యాది యింకనుసిగ్గుతోఁ దలవంచుకొని యమ్మునివరేణ్యునకిట్లనియె.

ఉ. భోయకులంబు దాన, విను భూసుర! చేపలకంపు నాయొడల్
హేయముగాదె? నీకిది ముసీందుఁడవెంతయుఁ బావనుండవున్
నాయమె? యిట్టి నీచకుల నారుఁతో మరుకేళి సేయఁగా
నీయెదకెట్లు దోఁచెనొకో? నేర్పునఁగాంచుము ముందువెనక్కులన్ 378

ఉ. అందును నేను గన్నెను మహాత్మక! తల్లియుఁ దండ్రియుం గలా
రందరె గాంచుచుండి రిట నంగజకేళిని నిన్నుఁజెందఁగా
ముందఱి నన్నుఁగైకొనెడు పూరుషుఁ డుండునె? తల్లిదండ్రులున్
దొందరసేయుచేఁ దొయురులు తుందుడుకంచుఁ దలంపరే? గురూ! 379

తరల అనినఁ దాపసుఁ డిట్లనల్కె లతాంగి! విన్మిఁక నీయొడల్
ఘనసుగంధపరంపరావృతిఁ గాంచు నీవిఁక రాజనం

డనవు నిశ్శ్రమ మోయుదన్ నుడి ♦ తప్పు చూడుము కన్నెచో
వ్వను నడంగదు చూడరెవ్వరు ♦ పొంగవా హిమమొప్పిదున్. 880

చ. సురతమునేయు వేగముగ ♦ సుందరిరో! యిఁక నన్నుఁగూడి న
చ్చరలను లేత జవ్వనపుఁ ♦ జానలఁ బల్వుఱు జూచియుంటి నె
వ్వరునునవేని నాముది నిఱబ్బిఁ గరంగకయుండె నేఁడు లో
పరపడుచుండె నీయెడలఁ ♦ దప్పనె దైవగతుల్ మరల్వఁగాన్. 881

కీ. నీవు యోజనగంధివై ♦ నెగడఁగలవు
తపయుఁడు జనించు సత్తపో♦ధనుఁడు ఘనుఁడు
రాణి వగుదువు రాజాధి♦రాజు నిన్నుఁ
బడయుఁ దడవేల చే♦సెదు ♦ పద్మగంధి! 882

కీ. అనిన వది జీవయోగంధ్య ♦ మమరుటయును
మంచు గడుఁ గ్రిమ్మి తవవారు ♦ మఱుగగుటయు
వరసి మునినిఁ దపోధను ♦ నెఱిఁగి మాఱు
వలుకుటకు నోడి రతికిష్ట ♦ వడియె మునికి. 883

ఉ. అంతనె మూని చెల్వఁగొని ♦ యయ్యమునాతటమందునున్న గడున్
సంతస మొప్పఁ బుష్పశర♦సంగరభంగులఁ దృప్తిదీరఁగా
నెంతయుఁ గ్రీడసల్పి చన ♦ సిద్ధ్యుఁడు వ్యాసమహామునీంద్రుఁ డ
శ్రాంతతపోధనుం డొదవె ♦ సారసనేత్రిసమానుఁ డున్నతిన్. 884

శ. ఖడిచేతఁ గమండలువును, నెడమదియగు చేత దండ ♦ మెసఁగంగ జడ
ల్లడుఁదనరఁ గృష్ణతనుఁడై, పొడమి జననిపాదములకుఁ ♦ మ్రొక్కియిటులనెన్.

శ. ఎప్పుడు పనిగలిగిన నీ, కప్పుడె ననుఁ దలఁపవలయు ♦ నాఋణమునచే
నొప్పగ వచ్చియు నాపని, తప్పక నెఱవేర్చువాఁడ ♦ తల్లిరొ! వినవే!

శ. అనియనుమతిఁగొని వేగమె, చనియెను వ్యాసుండు తపసు ♦ సాధింపఁగ నం
తనె యోజనగంధియుఁ బు,త్రుని విడువఁగ లేకవగను♦బొగిలియునుదిలోన్.

వ. సుతునియాకారంబును సద్గుణసౌష్ఠవంబును దలంచుచు మఱల నోడయొక్కి
యవ్వలిగట్టునఁదున్న తల్లిదండ్రులయెడ కరిగె నంత వ్యాసుఁడు యమునా

ద్వీపంబందుఁ బుట్టుట ద్వైపాయనుం డనియు నల్లనివా డౌట కృష్ణద్వైపాయనుం డనియును వేదవిభాగంబు నొనర్చువాఁడౌట వేదవ్యాసుం డనియుఁ బేరులఁ బెంది ముందుగఁ దీర్థరాజంబగు ప్రయాగంబు నొంది యందు నుండి నైమిశంబుఁ గురుక్షేత్రంబు హరిద్వారంబు నుజ్జయిని నయోధ్యను మధురను ద్వారకాపురి నమరావతి సరస్వతిని సింధుసంగమమును గంగా సాగరసంగమమును ద్రయంబకంబును సప్తగోదావరీతటంబును గాలంజరం బును బ్రభాసంబును గేదారంబును బదరీవనంబును ఓంకార క్షేత్రంబును బురుషోత్తమంబును గోకర్ణంబును భృగుకచ్ఛంబును భృగుతుంగంబునుఁ బుష్క రంబును శ్రీశైలంబును ధారాతీర్థంబును గుమారగిరిని సేవించివారణాసిన్ జేరి

క. అందు మణికర్ణికాస్నాన మమరఁజేసి, విశ్వనాథునిఁ బూజించి విఘ్నపతుల
నెల్లసేవించి గౌరుల నెల్లఁగాంచి, కాలభైరవు నర్చించి గణముతోడ. 889

క. శేషుల సఖలదేవా, ధీశుల లోలార్కముఖుల నినవర్యుల యా
శేషుని భజించి తగ వ్యా, సేశుఁబ్రతిష్ఠించి కొలిచి యింపు లమరఁగా. 890

క. శ్రుతులను విభాగమొనరించి యతులితముగఁ
బదునెనిమిదిపురాణములఁ బరఁగ రచన
చేయఁగా నించి తా దృఢసిద్ధి యిందు
నేమహాలింగమును భజియించ నొదవు. 891

క. సంకటహరుఁడై శ్రితులకుఁ, బంకిలచిత్తులకుఁ గలుష భంజకుఁ డనునా
యోంకారేశ్వరుఁడును నత, శంకరుఁడగు విశ్వనాథ సమ్రాట్టుండెన్ 892

సీ. కాలేశ్వరుఁడు వృద్ధకాలేశ్వరుండును, కర్ణేశ్వరుండు గోకర్ణవిభుఁడు
జ్యేష్ఠేశ్వరుఁడు సుర జ్యేష్ఠేశ్వరుండను, జంద్రేశ్వరుఁడు హరిశ్చంద్రవిభుఁడు
హ్లోకేశ్వరుం డను హ్లోకేశ్వరుండును, భాండేశ్వరుఁడు తిల భాండవిభుఁడు
చండీశ్వరుఁడు ద్యుమ చండీశ్వరుండును, భూతేశ్వరుఁడు భార భూతివిభుఁడు.

క. మతియుఁ గలశేశ రత్నేశ మధ్యమేశ, వీరభద్రేశ వీరేశ భైరవేశ
పార్వతీశ్వర ధర్మేశ భామ్రలీశ, కందుకేశ్వర గంగేశ కపిలవిభులు. 893

వ. ఇంకను గృత్తివాసేశ్వరుండును గామేశ్వరుండును దారకేశ్వరుండును దక్ష
శ్వమేధేశ్వరుండును నందికేశ్వరుండును భవానీశ్వరుండును బర్వతేశ్వరుండును
వ్యాఘ్రేశ్వరుండును గోటిరుద్రేశ్వరుండును హాటకేశ్వరుండును భువనేశ్వరుం

డును జైగీషవ్యేశ్వరుండును గోకర్ణేశ్వరుండును బృహస్పతీశ్వరుండును బ్రసన్న వదనేశ్వరుండును మహాలక్ష్మీశ్వరుండును మదాలసేశ్వరుండును నవిముక్తేశ్వరుండును విశాలాక్షీశ్వరుండును వరాహేశ్వరుండును లాంగలీశ్వరుండు మతంగేశ్వరుండు గవర్దీశ్వరుండు యమునేశ్వరుండును నర్మదేశ్వరుండును హరికేశేశ్వరుండును మోక్షేశ్వరుండు ప్రమోదేశ్వరుండు మున్నగాఁగల దివ్యలింగంబులనేకంబులుగల విందు నాయభిమతంబుఁ దీర్చెడు లింగం బెద్దియో యని కొండొకతడవు యోజించి యంతనె యవగతంబైనట్లు సంతసించి యిట్లను మఱచితి 194

సీ. తుంబురుండును నారదుఁడును నెవ్వనిఁగొల్చి, సంగీతవిద్యలోఁజతురులైరి
అంగిరసుఁడును నలశ్రుఁడెవ్వని, భజియించి పాండితీప్రౌఢిఁగనిరి
పౌలస్యుఁడెవ్వనిపరఁగ నర్చించి ధ, నేశుఁడై విద్యాధశేశుఁడయ్యె
ఖట్వాంగుఁడనపత్యకలుషుఁడై యెవ్వనిఁ, బూజించికాంచెనుబుత్రలబ్ధి

గీ. శ్రీకరుఁడు గోపకుం డేనిసేవఁజేసి, ఖాండవగణాధిపత్యంబు సంతరించె
నట్టి శ్రీమధ్యమేశ్వరుండభవుఁడుండ, గొణగనేటికి సిద్ధుల కొఱుకు నేను,

ఉ. నేనును మధ్యమేశ్వరుని నిష్ఠభజించి పురాణకర్తృతా
న్యూనవిభూతిఁ గాంతునని యొప్పగ జాహ్నవిఁ గ్రుంకి యెక్కుడౌ
వూనికి మధ్యమేశ్వరుని బూజ యొనర్చుచునుండఁ బెక్కునా
ళ్ళా నియతిన్ గనుంగొని మహాత్మకుఁ డిందుధరుండు ప్రీతుఁడై. 196

గీ. లింగమధ్యను బాలకలీలఁ దోఁచి, వరము లిచ్చెద నడుగునా వ్యాసమౌని
సంబరంబున వందనశతముచేసి, యిట్లు వినుతించె నెంతయు నింపుగదుర. 198

క. వాఙ్మన మనసునఁ దనువునఁ, జేకొనరాదీశ! నిన్ను జెలఁగెడు శ్రుతులున్
నీగలిమి దెలియవిఁక నీ, వే కర్తవు భర్తవును మహిన్ హర్తవునన్

క. నీవే యమరులకాద్యుఁడ, వీవే భవపాశహరుఁడ వీవే బ్రహ్మం
బీవే యానందమయుఁడ, వీవే యీశ్వరుఁడ వగుచు నెసఁగెదవనఘా! 199

క. లేదీశ! నీకుజన్మము, లేదాహ్వయమెందుఁగలము లేదిఁకగోత్రం
బేదియు లేదైనను నా, పాదింతువు త్రిజగములకు భద్రములరహిన్. 200

చ. ఎఱుఁగఁగలేరు నిక్కముగ నెంతయు ధాతయు నిందిరావిభుం
డెఱుఁగఁగలేఁడు శక్రుఁడును నించనలేరు సుపర్వవల్లభుల్

పరమము యోగిదుర్లభము ♦ భక్తజనప్రియమైన తావకా
మ్తరమగు తత్త్వ మట్టి నిను ♦ స్వాంతమునందు నతింతు నీశ్వరా! 401

గీ. నీవలన సర్వమేర్పడు ♦ నీవెసర్వ, మీశ! పసిబాలుఁడవు యువ♦వెంతయేని
వృద్ధమూ ర్తివి నీకివి♦వినుతిఁజేతు, శక్యనమఁ బరమాత్మకు ♦ శంకరునకు 402

వ. అని యిట్లు వినుతించిన వ్యాసమునికిఁ బ్రీతుండై పరమేశ్వరుండు నీవభిలషించి నట్లు నీకళలవిద్యల నావహింపఁజేసితి నిఁక నీవాక్కసనుండి పురాణేతిహాసం బుల రచింపఁజేయుదుఁ గీర్తికరుండవగుము. నీవు నుతించిన యీ స్తవంబును నెవ్వరేనిఁ జదివిన వినిన వ్యాసు శ్రేయంబులొందెదరని యంతర్ధిఁగాంచెనంత వ్యాసమునీంద్రుండు సంతసంబున బ్రాహ్మంబు, పాద్మంబు, వైష్ణవంబును శైవం బును భాగవతంబును నారదీయంబు మార్కండేయం బాగ్నేయంబును బ్రహ్మ వైవర్తంబు, లైంగంబు, వరాహంబు, వామనంబు, కౌర్మంబు, మాత్స్యంబు, గారుడంబు, స్కాందంబు, బ్రహ్మాండంబను పదునెనిమిదిపురాణంబులను భార తేతిహాసంబును రచించి శిష్యులగు మాకండఋషుఁ జెప్పి నీ పురాణంబులను లోకంబందు వినునట్టి శ్రోతలు పురాణావసానంబందుఁ బురాణవక్తను బూజించి మువ్వ్రంబుల సువర్ణహస్తకర్ణాభరణంబుల సవత్సయగు పాడియావు నేనుం గును సగ్రహారంబును సను స్తవస్తువుల శక్తిశౌర్యంబుసేయక యొసంగి పురాణ గ్రంథమును బూజించి సమర్పించి బ్రాహ్మణభోజనం బొనరింపఁజేసి దక్షిణ లీయవలయు నట్లనఁ బురాణశ్రవణఫలంబు నొందెద రిట్లు మీరడిగిన శ్రీకృష్ణ ద్వైపాయనజన్మచరిత్రంబుఁ జెప్పితి నిఁకేమి వినుదురనిన మునులు సూతున కిట్లనిరి, మహాత్మా! 408

గీ. శివుచరిత్రల విని ప్రీతిఁ♦జెందినాము, శివుసనాతనశక్తియా ♦ శివచరితలఁ
దనరు నద్దేవి దివ్యావ♦తారములను, బోధసేయుము మాకిష్ట ♦ పుణ్యమూర్తి!

వ. అనిన సూతుండు మునుల కిట్లనియె.

చ. సురభుఁ డనంగ నొక్క నృప♦సోముఁడు భూరిబలుండు కోలయన్
బురమును నేలుచుండఁగ రి♦పుల్ చతురంగచమూసమేతులై
పొరిఁబొరి ముట్టడించిరి నృ♦పుండును సేసలనెల్లఁ గూర్చి సం
గరమున కేగి పోరితము ♦ గాటముగా నొనరించె ధీరుఁడై. 406

మ. పగవాం డొక్కడు మూఁకలై సురథునిన్ ♦ బాహాబలం బెక్కఁ డొ
ప్పఁగ నోడించి పరార్థినిన్ జదువఁ దఁత్పౌరుల్ ప్రధానుల్ హితుల్
దగురీతిన్ రిపురాజితోఁ గలసి నే ♦ స్తంబొంది రంతఁ గడున్
వగతోడన్ బురిఁ బాసి యా సురథభూ ♦ పాలుండు చేరెన్ వనిన్

—* సురథుఁడు సుమేధముష్యాశ్రమంబుఁ జేరుట *—

క. అంత నొక శాంతమైన ముష్యాశ్రమంబుఁ
జేర నమ్మునిఁ నవ్వాని ♦ గారవించి
యందు నుండు మునియె నతం ♦ డట్లు లుండెఁ
బిదప నొకఁ డొన్నినాళ్ళకు ♦ బేరుఁ డొఁగఁడు. 408

క. తనవారలతో లోభం, బున వెడలింపఁబడి వచ్చె ♦ భూపుఁడు వైశ్యుం
డును ననోన్యం బరసి జ, తనునొప్పి వసించి రంతఁ ♦ దగులఁగుశోడఁగ. 409

ఆ. అరిజితుండయి నిజజనా ♦ నాదరమున, మరఁగుచుండెను భూజాని♦సుమతదక్కి
వంచితుండయి తనవారి♦వలన వెడలఁ, బడియుఁ గోమటివారికె ♦పలవరించు. 410

వ. ఇట్లద్ద మొకనాఁ డమ్మునివరుండు తీరి కూర్చున్న సమయంబునఁ దారసించి
మ్రొక్కి యందు భూపాలుం డిట్లనియె. 411

ఆ. ఖాత్రివతిరస్కృతుఁడ నౌట ♦ శత్రిజనులఁ
బొరిగొనఁగ నెంచు నామది ♦ పుణ్యమూర్తి!
అదయులై నాదు సచివాదు ♦ లరులఁ జేరి
రుల్లము తపించుచుండెడు ♦ నుడుకుమీఱి. 412

క. ఈ బేరుఁడు తనవారల, చే బిట్టుగఁ దరుమఁబడియుఁ ♦ జెన్నఁటిమతితో
నాబందుగులను జేరఁగఁ, దాఁ బరితాపంబుఁ జెందుఁ ♦ దపతతయమరన్. 413

ప. ఈ రెండు దుఃఖంబులను మోహజాతంబు లగుట నవ్వానిఁ బాపి మమ్మును
గ్రహింపు మనిన రాజునకు ముసీంద్రుం డిట్లనియె. 414

—* సుమేధముని సురథునకు మహామాయావైభవంబుఁ జెప్పుట *—

సీ. వినుమహామాయ శివసనాతని నేర్పరి!, సర్వజనమనములకు నజ్ఞానరూప
మైనరూపంబుఁగూర్చు నద్దాని నిజము, భామలు పాయు లేసుత్యంబువినుమ

క. సురలే యహ్మాయను బడి, పరతత్త్వము నెఱుఁగలేరు ♦ పార్థివ! యిఁక నీ
నరు లెల్లెఱుంగ నేర్తురు, పరఁగ జగన్మాతృరచిత♦బంధాన్వితులై. 416

వ. మఱియు నాయంబ త్రిగుణయై వరదయై విరాజిల్లు.

క. ఆపెయె విశ్వముఁ గూర్చెడు, నాపెయె పాలించుచుండు ♦ నాదరమతితో
నాపెయె హరించు నిఁక జనుఁ, డాపె కృపన్ గనినఁబాయు♦నమ్మోహంబున్

గీ. అనిన నానృపుఁడగిగె మ♦హానుభావ!, యామహా♦మాయ యెవతియో♦యట్టిదేవి
యెట్లుజనియించెనో మాకు♦నెఱుఁగఁజెప్పు, మనినవారల కిట్టుల♦ననియెమౌని.

—* మధుకైటభ సంహారము *—

ఉ. మున్నొకమాఱు సంద్రిము స♦మున్నతవై ఖరి నేకమై తగన్
బన్నగరాజతల్పమునఁ ♦ బద్మజకొఱకుఁడు నిద్రిదూఁగఁగాఁ
బన్నుగ విష్ణుకర్ణయుగ♦వంకభవుల్ మధుకైటభాఖ్యులౌ
నెన్నికమీఱు రక్కసులు ♦ హెచ్చుమెయిన్ బరికించి నల్లడన్. 419

ఆ. కమలనయనునాభి♦కమలముసంభవ్న, విధినిఁజూచి వేగ♦వధయొనర్పఁ
గడఁగుచున్న సంత♦నడలి నల్వ శయానుఁ, డైన హరినిఁజూచి♦యాత్మమందు

గీ. జగదధీశ్వరిఁగూరిచి ♦ చక్కనిట్లు, వందనముఁ బొనరించి క♦డిందిధక్తి
మెఱయసంస్తవమొనరించె♦దురితహంత్రి!, కాలరాత్రి!మహా♦రాత్రి!గాఢరాత్రి!

క. రక్షింపు మహామాయా!, రక్షింపుము నన్ను మోహ♦రాత్రి! దయాభూ!
రక్షింపు యోగనిద్రా!, రక్షింపుము మెఱయలైన ♦ రాకాసులచే 422

ఉ. తల్లిరొ! నీకృపాగతి వి♦శ్రాంతము నేనును బద్మనేత్రుఁడున్
హల్లకబంధుమాళియగు ♦ నాహరుఁడున్ జగముల్ రచించియుఁ
జల్లఁగసాఁతుచున్ లయముఁ ♦ జక్కనొనర్చుచు నుందు మమ్మ! నీ
వెల్ల జగంబులఁ గరిమ ♦ నేలెడు రాణివి, లోకపావనీ! 423

సీ. నీవె స్వాహావు మతి♦నీవె యాస్వధవును, నీవె యాలజ్జవు ♦ నీవె ధృతివి
నీవె సద్బుద్ధివి ♦ నీవె యాసిద్ధివి, నీవె యాపీ్తివి ♦ నీవె మతివి
నీవె యాశాంతివి ♦ నీవె యాక్షాంతివి, నీవె యాదాంతివి♦నీవె స్మృతివి
నీవె యాభ్రాంతివి ♦ నీవె యాకాంతివి, నీవె యాశ క్తివి ♦ నీవె రక్తి

గీ. నీవె తుష్టివి, పుష్టివి ♦ నీవె తుత్తు, నీవె తృష్ణవు జాతివి♦నీవె వృత్తి
నీవె చిత్తువు మాయవు♦నీవె మోస,పరపు మసురుల మేలొక్కల్పు♦వద్మనయను,

కీ. వేధ యిట్టులు ప్రార్థింప వేదమాత, సిద్ధరూపిణి ఫాల్గున శుద్ధమందు
ద్వాదశీ తిథియందు నిశాంతకరుణ, సమ్మహాకాళియై భువి నవతరించె 426

క. నలువను జూచి భయంపడ, వలదిక సత్వరము దైత్య వర్యులమాయన్
బొలియింపఁజేతునిపుడే, జలజాతునికిన్ మెలఁకువ సమకూర్తు విధీ! 427

క. అని వేగ జలజనయను న,యనములు విప్పంగఁజేయ నచ్యుతుఁడును న
ద్దనుజులఁగని వారలతో, ననియొనరించె నైదువేల హాయనములొగిన్. 428

కీ. అంత జగదంబమాయచే నసురవరులు
వారినిఁ గని వరమిచ్చెద మడుగు మొనుమ
నాఁగ వారియును హరుసంబు ననుపచించె
నాకు వధ్యులు గండని నయము మీఱి 429

కీ. వారులాపైనఁ గొంకియు వాపుమీఱి, కర్ణియెల్లెడ నేకమై యమరుటయును
జూచి నీరులు లేనట్టి సుస్థలమునఁ, జంపుమన నలినాతుఁడు సంతసించి. 430

క. తనయూరులఁగొని దైత్యుల, ఘనతర చక్రహతిఁ జంపఁ గమలజుఁడంతన్
మనమున నలరి పరాంబను, ననువుగఁగొనియాడి హరికి నభినుతిచేసెన్. 431

కీ. ఇది మహాకాళికోద్భవం బిఁకను వెవుదు
శ్రీ మహాలక్ష్మ్యవతరణ శ్రీకరచరిత
మింపుమై వినుఁ డొద్దాన నీతులవిసి
సంతసము సమకూర్చు నశాంత ముగను. 432

—* మహిషాసుర చరితము *—

క. రంభాసురతనయుండు వి,జృంభితవిక్రముఁడు దైత్యసింహము మహిషుం
డంభోజోద్భవువరమున, దంభోళిధరున్ జయించి తాఁగొనె దివమున్. 433

కీ. ఇంద్రసింహాసనంబెక్కి హెచ్చుమీఱి, బదియునాలుగుజగములఁ బ్రోషిదనర
వందయేండ్లేలెమహిషుఁడ వంద్యవిధ, భోగభాగ్యసుఖంబులు పొదలుకొనఁగ.

ఉ. దేవతలంతఁ జింతిలి మదిం గడువేసటఁ గుంపుగూడి వా
ణీవిభుఁజేరఁబోయి కడు నిష్టనుతుల్ పొనరించి యెట్టులేఁ
గావలుఁ గాసరాసురుని గండడఁగించి వధించి మమ్మురక్షన్
గావకయున్నఁ జత్తుమని ప్రార్చఁజుఁడే విధాత యత్తఱిన్. 434

గీ. హరిహరులు వేడ్క నొక్కచో ♦ నపుడు చేరి
యుండు చెలిగి విరించి దివ్యోత్కరముల
నెల్ల గొనిపోయి యువ్వారి ♦ కెఱుక జేసె
మహిషుచెొష్ట్యంబు వేల్పులు ♦ మఱి గుటయును. 436

చ. సురలు రమేశ్వరేశులకు ♦ జోతెలొసంగి లులాయదైత్యుని
ర్భరపరిభాధలన్ దెలిపి ♦ వాని వధింపఁగఁగోరసంత న
వ్వారిదులు దేవదుఃఖములఁ ♦ బాపఁగఁగోరి రయంబుమీఱి సం
బరముగనకి మహాంబోరుడ ♦ భాసిలె వారల పత్రజాత్మిు. 437

—* ద్వాదశావతారము *—

గీ. అట్టితేజంబునఁ దమ♦రాధివసతిల, తేజులెల్లనుకో దోదీప్యమాన
కాంతివుంజఁబగుచునొక్క♦ స్నెహెలెఁ, గనియు నియియెఱుఁగని♦కాంతమూర్తి

వ. అట్టియాయమ్మహ.

సీ. శంభుతేజంబున ♦ సంభవించెను మోము, విష్ణుతేజంబున ♦ వెలసె బాహు
లాబ్రహ్మతేజున ♦ నలరెఁ బదంబులు, యామ్యతేజంబుచే♦నమరెఁగురులు
చందురుతేజున♦జానొందెఁజనుదోయి, శచితేజమున నడ్మ♦చక్కనమరె
వరుణుతేజంబునఁ♦బరఁగెఁ బిక్కలు దొడల ,ఱమతేజమున నితం♦బముదనర్చె

గీ. గోత్రరివుతేజమునఁ గరాం♦గుళులు పొదలె
గుమదరిపుమహమునఁ బదాం♦గుళులు దనరె
శ్రీదుతేజున నాస ము♦శ్రీపరంగెఁ
దనరెఁ జిత్తాగ్ని మహము నే♦త్రతేజమున 439

క. రదములు ప్రాజాపత్యా, స్పదములగుచుఁ దనరె గాడ్పు ♦ భాసిలు చెవులై
యొదవెను సాంధ్యమహంబున, గుచురగు కనుతెప్పలమరెఁ ♦ గోమలికట్టల్.

క. అరుణుని మహమున నధరము, శరజన్మని తేజమున నె♦సఁగె నూర్ధ్వోష్ఠం
బరుదొప్ప నిట్లు తక్కు న,మరమహమున నొదవె లాఁటి♦మహితాంగములున్.

గీ. ఇట్లు పొడమిన యిందిర♦ నీక్షఁజేసి, సురలు మురిసి రయంబున♦సుందరాంబ
రము లభూషణములనాయ♦ధములనొసఁగి, సంతసింపఁగఁజేయ ని♦చ్చనఁ బొనర్చి

—* దుర్గాదేవికి దివ్య లాయుధముల నిచ్చుట *—

సీ. దేవి కిచ్చెను మహాశూలంబు, హరియిచ్చెఁ జక్రంబు నంబికకును
పాశ మిచ్చెను శంఖ మాశంబులార్యకు, శక్తికొసంగెను శక్తినగ్ని
అమ్మలపొది ఘంట నశనినిచ్చెను వృష,ధ్వజమగు విల్లిచ్చె గంధవహుఁడు
యముఁడిచ్చెఁ గాలదండమును బ్రజాపతి, యక్షమాలనుదెచ్చి యంబికిచ్చె

గీ. బ్రహ్మయిచ్చెఁ గమండలుఁ బాలసంద్ర, మొసఁగెఁబట్టుపుట్టంబులనురువు మిఱుఁ
రవల కడియాల వేళ్ళకు రవలయంగ, రముల ముత్యాలపేరులఁ రవలనత్తు

క. బంగరు పాంజేపులనున్, బంగరుసందిటికడియములఁ బరువపువేడ్కన్
బంగరుతమ్మలమాలను, బొంగుచు నీరధి యొసఁగె భువనేశ్వరికిన్ 444

గీ. గండగొడ్డలి నల విశ్వకర్మయొసఁగె, డాలుకత్తులనిచ్చెను గాలమూర్తి
కామధేనువొసఁగె వజ్రకవచమును మహాస్త్రములెల్లఁబేర్మిమై సంబికకును

క. నగరాజు సింగమును నె,న్నఁగఁదగు రత్నములనిచ్చెఁ నళినాక్షికి నిం
పుగ మధుపూరితకలశ మొ,సఁగె జక్కులతోడు భువన జనసి వేడ్కన్

వ. మఱియు శేషుండు మణికుండలంబులను విచిత్రరచనాయుక్తంబగు నాగహారంబును సమర్పించె నిట్లు తక్కిన వేల్పులును ననేకరత్నభూషణంబుల నాయుధంబుల నొసంగి రంత జగదంబ దివ్యాంబరభూషణాయుధాలంకృతయై యట్టహాసంబుతోఁ గర్జనంబొనర్చె నంత యున్నాదం బాకసంబునిండి ప్రతిధ్వనియొందనె. త్రిలోకంబులు గలంగె సింధువతుష్టయంబుతో బృథ్వీచలించె.

ఆ. దానవార్ద్యమాన దైవతగణములు, భువనజననిఁజూచి పొంగి మహిమ
రాక్షసేంద్రుఁడింక రహిఁబాసి పోలసెఁడు, నంచు మదిని సంతసించి యంత

వ. జయజయ ధ్వానంబులొనర్చి యనేకవిధంబుల మాతను వినుతించి యెలర్చిరంత నీయలుకుడువిని మహిషానుచరులగు నసురవరులేచి యాకసంబుఁజుట్టి సేనలన్ గూర్చికొని యాయుధంబులు ధరియించి యంబికను దారసించిరి.

—* మహిషాసురుఁడు దుర్గాదేవికడకు యుద్ధమునకు వచ్చుట *—

మ. మహిషుండున్ భువనత్రయంబు నిజధామగ్రామసంఛన్నమున్
రహిమైఁజేయు మహేశ్వరిన్ గనియు గర్జాఘోషమాలించి య
మ్మహిషాకారను నాజినొంపుటవసై మాద్యద్భటశ్రేణితో

విహితోద్యత్సకలాయుధప్రతతితో ♦ విచ్చేసె నుద్దేశమై. 450

కీ. కాసరానుచరులగు చామ్మలుండు చిట్టు
రుండు చామరుండును నుదగ్రుండు నంధ
కుండు నసిలోముండును బిడాలుండు దామ్రు
డును మహాహాను దుర్ముఖులును రయమున. 451

క. నానాశస్త్రాస్త్రంబులతో నంబను బొదువ నార్య ♦ దోర్బలమెసఁగన్
దానవవీరుల శరసం, తానములన్ గరఁగఁజేసె ♦ దర్పాన్వితయై. 452

కీ. మేటినిట్టూర్పు వలన బల్ ♦ మేలిబలము
గలుగు నవకోటిశక్తులఁ ♦ గ్రిమ్మఁజేయ
శక్తులకు రక్కసులకును ♦ సమరమొనరె
ఘనగదాశక్తిముద్గర♦ఖడ్గములను. 453

ఉ. చండియు నంత వేగముగఁ ♦ జండతరాహవలోలయై మహా
ద్దండబలంబునన్ జెలఁగు ♦ దానవసైన్యులఁ బిక్కఁబట్టి ఛే
రుండతరాసిధారలను ♦ ద్రుంచె శిరంబుల నేడ్తఱిన్ గరా
లుండగు సైరిభానురుఁడు ♦ గోలతి నంబను డాసిచెచ్చెరఁ. 454

శా. లాంగూలంబున గెట్టిలన్ మఱియు వ♦ల్లత్తుండచండాహతిన్
శృంగద్వంద్వమునన్ పరాంబికవమూ♦శేషిన్ విదారించి చం
పం గాత్యాయని యంత వానిసయి రా♦యత్నాభ్రమ డద్దైత్యుఁడున్
సింగంబున్ బొలియింప వాల్వడ నసిన్ ♦ ఛేదించె నద్దేవియున్. 455

గీ కాసరుండంతనాగ్రహా♦కలితుఁడగుచుఁ, గొమ్ములన్ బెల్లగించి పి♦న్గొండఁదెచ్చి
చండిపై వేసి గర్జించి♦శౌర్యమెసఁగ, నంబ శరతతి గిరినిఁజూ♦ర్ణంబొనర్చె 456

క. మరల మహిషుండు నట్టులె, యురవగుశైలముల శిలల ♦ నూడబెరికి యే
డ్తెఱి నంబపైని విసరఁగ, శరధారల వాని యుర♦దము చేసెవసిన్ 457

కీ. ఇట్లు మహిషునకును దుర్గ ♦ కేవుమీఱి
జరిగెఁ జిరకాలము దురంబు ♦ సర్వదేవ
తాంబ యంతఁ గినుకమీఱి ♦ యడరిమహిషుఁ
బొల్లుసేయుఁగ నిశ్చ్చిం ♦ బూనియుదిని. 458

చ. కరమునఁనున్న పాశమునఁ ♦ గాసరుకాళ్ళను గట్టినంతనే
హరియయివాఁడు బిట్టగయ ♦ నంబ తదీయశిరంబుద్రుంచె న
త్వర మతఁడొక్క యోధునివి♦ధమ్మునఁ జర్మకృపాణపాణియై
తఱుముచు నంబపైనడరఁ ♦ దా మిశిఖమ్ములఁ గప్పె నంబయున్ 459

—* మహిషాసురసంహారము *—

చ. సరగున దైత్యుఁ డంత మద♦సాయజ్ఞ్ఞ యుమయెక్కి కట్టికే
సరితలఁదుండ కండమునఁ ♦ జక్రముగ మెఱుఁగులీనఁ బూని యుఱికినే
సరసిజనేత్ర వేగనొక ♦ సాయకధారఁ దదీయతుండమున్
విఱుగఁగఁద్రుంచె నప్పనుర ♦ వీరుఁడు మేలొని సైరిభాకృతిన్ 460

గీ. రుష్టుఁడై దీవ్రశరముల ♦ కోదసీకు, పఱపు గుంపి పఱఁ గప్పి రాంబికాఁదఁ
గుటిసి దిక్కులుభేదిల్ల ♦ గొప్పగర్జ, నం బొనర్చినఁగని బగి♦ పఁ బ్రళయలి. 461

గీ. మొనసి పలుమాఱు మధుపాన ♦ మును బొనర్చి
రక్తలోచనయును మద ♦ రాగరుచిర
వదనయును నయి యసురను ♦ భారఁజూచి
యిట్టులనియెను నిగ్రహం ♦ బుట్టిపడఁగ. 462

క. ఓరీ! చలమొనరించెదె, సారెకునాయెదురఁ బెక్కు ♦ చండంబుల బ్రం
దారకులెవరేనియు ననుఁ, మీఱుదురే? దురంబునఁ బదు ♦ మేలరయవిటుల్.

చ. నిలుమిఁక నంచు బిట్టగసి ♦ నెట్టన దైత్యనికర మంఘ్రిఘో
బలమునఁ ద్రొక్కివట్టి నిజ♦భాస్వరశూలముచేత వ్రచ్చినఁ
బొలువఁజి యుత్తరార్ధతను♦ఫున్ బెకలించియు నెట్టులేని న
బ్బలియుఁడు వేగిరంబెగసి ♦ ధల్లములన్ గురియించె నంబపై. 463

వ. అంత

చ. కలకల నవ్వి పూస్కమొయిఁ ♦ గాళిక ఘోటవైరిమస్తమున్
విలసదసిన్ దెగన్నఱుక ♦ వేగ హరీంద్రము దక్కఁదైత్యులన్
బొలియఁగఁజేసెఁ గొందఱికఁ ♦ బొల్పరి జీవితరక్షణేచ్ఛలై
యలభుజగేంద్రలోకమున ♦ కాతురతన్ బఱిగెత్తి రత్తఱిన్. 464

క. కోటిసిరి వువ్వు వాసలు, సురలెల్లరు నంబులైని ♦ సురుచిరగతులన్
మురియుచు నాడిరి యచ్చర,లురువుగ గంధర్వగణము♦లుబ్బుచుపాడన్. 466

క. ఇది చండీచరితంబి,ట్లిది మీకెఱిఁగించినాఁడ ♦ నింకను నేఁజె
ప్పెదను శతాక్షీమహిమం, బుద్గ్రయశో లాలకింపుఁ♦డురుమోదమునన్. 467

—* దుర్గాసురభంజనము *—

క. దుర్మతపోజలుండు ని,ర్దర్మళ విక్రముఁడు రురుమ♦హాసురసుతుఁడౌ
దుర్గాసురుండు దివిమ. ద్వర్గంబులఁ దతిమి స్వర్గ ♦ భాగ్యములొందెన్ 468

ఉ. అంతఁడొకాఁ డైత్యుఁడు మ♦హాబలుఁ డాత్మకుఁడై జగంబునన్
బంతముతోడ వేల్పులను ♦ బాపల నాల సతీప్రజంబు న
త్యంతము వేఁపుచుండ నిఁక ♦ హాయని కూయుచునుండి రెల్లడన్
సుంతెఁడపంబు జన్నము ను ♦ జొప్పడకుండెను ధర్మమెద్దియున్. 469

గీ. మఱియుఁ బ్రాహ్మినుకులనెల్లఁ ♦ గరము సగ్ర
హించి మించి జగంబుల ♦ నేచుచుండె
బాపలెల్ల దురాచార ♦ భరితులైరి
భువి సనావృష్టి పొడలె న♦ప్పులనుసంకె. 470

గీ. ఇంతను మేదిని నెచ్చోట♦నేని నదులు
నదము లంబుధు లుదకశో♦ష్యతినుజెందె
వనతలములెల్ల బయలులై ♦ వనరే జెట్టు
చేమలెవ్వియు లేక న♦శించె నందు

క. జనములు హాహాయనుచును, దినఁటఁ బ్రాపుటకులేక ♦ దీమనమతి రో
దన మొనరించుచు నుండిరి, యనిమేషులు యోగమాయ ♦ నర్చించిరిరున్.

మత్తకోకిల. ఏలు మీలుమమా! మహేశ్వరి! ♦ యీజగంబులఁ బ్రేమమైఁ
జాలుఁగోపము సంహరింపుము ♦ సారభూరి కృపానిధీ!
శాలిశాత్మలఁ జండమండులఁ ♦ బాపు శుంభ నిశుంభునిన్
గూలఁజేసినయట్లు దుర్గము ♦ గూల్పు మమ్మ! రయంబునన్. 478

ఆ. నిదుర మేలుకొలిపి ♦ నీరజాక్షునిచేఁ, గర్ణిలోన మధునిఁ ♦ గైటభుని వ
ధింపఁజేసి యల్ల ♦ దృహిణుని బోధించితి, వమ్మ యోగనిద్ర!♦యరసి దయను

క. ఇంక నుంత తడవు నీదు ను, దికిఁ గృపరాపున్నఁ దిర్పఁగ నీజనములు చా
వక మిగులరు తల్లీ! ర, మ్మింక లెమ్మి నురన్ హారింపు మిదు జీవనము గా.

చ. అడుగడుగందు బాలురకు నక్కట! నేరము లొప్పుచుండు న
య్యెడఁ దమతల్లిగాక యిఁక నేరు సహింతురె భవాని! మాకు నె
వ్వుడు కడగండ్లు వాటిలినఁ బొంకముగా నవతార మవ్వుడే
కడిఁది దయన్ బొనర్చి మముఁ గాచుచునుంటివి తల్లి! దక్కనన్. 476

—* శతాక్షీ ప్రాదుర్భావము *—

క. అని యిటు దుఃఖితులై దను, వినుతించుచునున్నయట్టి వేల్పులఁ గని వ
య్యున ననఘ కృపామయి తా, ననంతనేత్రిమయి తనువు నప్పుడు నూపెన్.

గీ. విల్లునమ్ములుఁ దామర విఱిచు వివిధ
మూలఫలములు నాలుగు కేలులందుఁ
దాల్చి దయనొప్ప మోమునతోఁ దవ్వు లైన
ప్రజలఁ గనుఁగొని కరుణాశు నిధిత యగుచు. 478

క. తొమ్మిది దివసమ్ములు గను, దమ్ముల నశ్రిపులు రాల్ప ధర నల్లడ నీ
రమ్మేర్పడుడు నదులు సం, ద్రమ్ములు బావులు చెఱువులు రయమునను నిండెన్

గీ. దాన ధాత్రియు నంతనే తరులతాన
మృద్ధమై సస్యపూర్ణమై హృద్యశాక
మూలఫలభరితంబునై ముదువు మిగిలెఁ
బచ్చికలు పెచ్చు పెరుగుఁ బరువమిడుచు. 480

వ. అంత

ఉ. వేలుపులుఁ మునుల్ మఱియు విశ్వమునన్ గలవార లెల్లఁ బా
లాఁగ సంతపించి యలశక్తిని సన్నుతిఁ జేసిరంత ది
వ్యాలినిఁ జూచి యార్య యిఁక నన్యమభీష్టముఁ దెల్పుఁడన్న వే
దాలనొసంగు వేగముగఁ దల్లి! యనన్ జగదంబ యిట్లనెన్ 481

గీ. సైవుఁడించుక దడవు ప్రాఁజదువు లిత్తు
నన నలరి యంబ కెఱిగి వారిరిగి రిండ్ల
కాతుణం బంది భయద నిర్హ్లాద మొదవి
భూనభంబులు నిండె నద్భుతము గదుర. 482

— * శతాక్షీ దుర్గాసురుల యుద్ధము * —

క. కారవబలములు వడిఁబా, కారిపురిన్ ముట్టడించె ♦ నదిగని యుమ యు
వ్వారలఁగావఁగఁ జక్రము, ధీరతనందుంచి యసుర♦దెసఁగన్గొనఁగాన్. 483

క సురరిపుఁడు కటపుట్మిల, సురుపుగ జగదేకమాత ♦ యురమున వేయఁ
సరకుఁగొనశమ్మ హేశ్వరి, దురుసగుసారసములేసె ♦ దుర్గాసురుపై. 484

గీ. మఱియు నాయమ్మ మేనుండి ♦ మంజుమూర్తు
లెక్కడుగ మాతలొదవిరి ♦ చక్కనైన
వాసు చంద్రార్ధశేఖర♦భాసమాన
లతులవిద్యుత్ప్రభా ♦ యతలు హితలు. 485

గీ. కాలి కారయు భూమ్ బ♦గలయు ఛిన్న
మస్త శ్రీవిద్య భువనేశి ♦ మఱియు భైర
వియుఁ ద్రిపురసుందరియు మహా ♦ విద్య యనెడు
వారధిష్ఠాత్రులై యొప్పుఁ ♦ బడసి రందు. 486

క. అయనుపులకను మాతల, కాయోధన మొనరఁగా శ♦తాక్షోహిణులో
నాయతదైత్యవరూధిని, కూయిడి తెగటాతె శక్తి ♦ కోటులచేతన్. 487

— * దుర్గాసుర సంహారము * —

ఉ. దేవియు నంత దుర్గమని ♦ దివ్యతరాయతశూలధారతో
జీవయడంగ మోఁదె నొక ♦ చెట్టువలెన్ దనుజుండు నేలపైఁ
గావరమెల్లఁ దీవిపడ ♦ గారియిటుల్ దనుజున్ వధించి యు
ద్దైవతరాజికిచ్చె శ్రుతి♦తండములన్ మరలన్ ప్రియంబుగన్ 488

వ. అంత నిలింపులంద ఆత్యంత సంతుష్టులై యమ్మహాదేవికి జోహారు లర్పించి
యిట్లు వినుతించిరి. 489

— * దేవీస్తుతి * —

క. జననిరో! మాలోఁతై సీ, వనంత నేత్రమయరూప ♦ మర్ధిఁగొనుట ని
న్ననుదురు శతాక్షియని యను, దినము జనంబులు జగమున♦దేఁకువమీఱన్

క. సీకాయముతోఁ బొడమిన, శాకంబులవలన మేలు ♦ సమకూరుటచే
శాకంభరియను పేరును, లోకంబునఁజెందు దీవ♦రోలమసీపా! 491

క. దుర్గమదైత్యుని విష్టవ, వర్గము లలరంగఁజంపి ♦ వైచుటచేతన్
దుర్గాహ్వయమునఁ బరఁగెదు, భర్గాత్మామోదదాత్రి! ♦ పావనగాత్రీ! 493

సీ. విశ్వజననికిని ♦ విజ్ఞానదాత్రికి, యోగనిద్రకు జోత ♦ లొసఁగుదుమి వె
త త్త్వమస్యాదివా ♦ క్యతి బోధితయనంత, కోట్యజాండేశ్వరి! ♦ గొనుతు లివె
వాఙ్మనఃకాయదు ♦ ష్పాప! యినేందు పా, వన నేత్ర! నిను నుతిం ♦ వఁగఁదరంబె
తల్లి! శతాక్షి! నిన్ ♦ దక్కుమాబోటి జే, జేలపై దయనిట్లు ♦ చేతురెవరు.

గీ. ఇట్టి యిడుముల నీక నెప్ప ♦ డెసఁగకుండుఁ
గావుత! జగంబులకు నీశఁ ♦ గన్న తల్లి!
అరసి శత్రునిర్వాణం ♦ బమరఁ జేసి
సాఁతమిట్టుల యత్నంబుఁ ♦ జక్కఁ జేసి. 494

—* శతాక్షి దివ్యుల ననుగ్రహించుట *—

వ. అనినంత మహాదేవి యిట్లనియె.

క. క్లేపులు పరుగిడ నొండొక, వైపుచనఁ యాలు వాని ♦ పజ్జనె యురుకున్
దేవకునటు మీ వెంబడి, కావుగనే వచ్చుచుండుఁ ♦ గ్రద్దఱులేఖుల్! 495

సీ. ఎడపకనాథ కి ♦ నెసఁగుమీఱులు మది, నే చింతసేయకుఁ ♦ డింకమీఁద
మున్ను నంజుడు దిను ♦ మాఁకలఁ జంపితి, నెల్లప్పుడును సమ ♦ యించువారి
భ్రామర రూపంబుఁ ♦ బడసి యరుణుగిట్టి, భ్రామరి యనుపేరు ♦ బరఁగఁదాల్తు
భీమరూపముఁ జెంది ♦ భీష్మదైత్యులఁ ద్రుంది, జేసిభీమాఖ్యను ♦ జెందుదాన

గీ. నంద నందన నాయల ♦ మందలోన
శుంభుని నిశుంభునిని బట్టి ♦ చూఱఁబుచ్చి
నందసుత యనుపేరఁ జె ♦ న్నొందు దానఁ
గాఁచుదాన మిమునీ గల ♦ కాలమిఁకను. 496

వ. అని చెప్పి యమ్మహేశ్వరి యంతర్ధానంబుఁ జెంద నవ్వేల్పులలరి నిజవాసంబుల కరిగిరనిన సురఘుండు మునివరున కమాసేవాప్రకారం బెఱిఁగింపుమనిన మునియిట్లనియె. 497

గీ. సిద్ధకల్యాణి శ్రీదేవి ♦ సేవయందుఁ, గర్మయోగంబు భక్తియో ♦ గంబుమతియు
జ్ఞానయోగంబుగలవిఁక ♦ వానియందు, మొదటఁగర్మయోగంబునే ♦ పూనవలయు

కీ. కర్మయోగంబునన్ భక్తిమార్గంబునొనెడు, దాన జ్ఞానంబు సమకూరు జ్ఞానసిద్ధి
వలన మోక్షంబు చేకుఱు నసుధనెందుఁ, గర్మయోగంబె శ్రేష్ఠమై నానుపించు

క. మాయయనంగాఁ బ్రకృతియె,మాయి మహేశ్వరుఁడు శివుఁడు మహనీయుండా
ధ్యేయుని భేదం బొందని, కాయంబెఱుఁగుటయె ముక్తిగాఁ దెలియఁదగున్.

— * దేవీ పూ జ న ము *—

కీ. దినదినం బర్థిమై మహాదేవిపూజ, సేయు పుణ్యాఢ్యులంబును శివపుదేవ
తంబు నిర్మించి తద్విగ్రహంబునుం బ్రతిష్ఠఁజేసినవాఁడొందుఁ బీజరిలుచు,

వ. ఇంకను.

క. దేవిమూర్తిని నడుమను, శ్రీవెలయఁగనిల్పి తెక్కు దిశలను నా
యావిధిఁ బుట్టప్రతిష్ఠం గావింపఁగ నెగడు సకల కల్యాణంబుల్. 102

కీ. అట్లు చేయంగలేనివాఁ డాత్మయందు, భగవతీకృపఁ గల్గినఁ బట్టుబట్టి
కట్టెదను దివ్యహార్మ్యంబుగారికేని నటఁచుదలఁచినసిరులొందునఘముఁ బాయు

ఉ. ఎవ్వఁడు భక్తితోడఁ బర మేశ్వరి నిచ్చలుఁ గొల్చుచుండు నిం
కెవ్వఁడు తన్మహామనువు నిద్ధమతిన్ జపియించుచుండుఁ దా
నెవ్వఁడు చక్రరాజమున నించుగఁ బండనకుంకుమాగరుల్
మవ్వపు వేడ్కనుంచు ననుమానమె? వాఁడిల ధన్యుఁడౌటకున్. 104

ఆ. దుర్గనెవుడుగాని దులసివిష్ణుక్రాంతిలను సమర్చనంబు నొనరుపకుఁడు
పద్మములను బిల్వపత్రంబులను జాతికునుములను బూజఁగూర్పఁదెపుడు.

వ. మఱియుఁ గేతకీ మల్లికా చంపకాది సుగంధ కుసుమంబులన్నియుఁ బూజా యోగ్యంబులే యిఁకను.

కీ. దేవిఁ బ్రతిమాసశుద్ధ తృతీయయందు, భక్తిమై బూజఁజేసినఁ బడయఁ జనుఁదు
సంపదల నాయురారోగ్యసంతతులను, భోగమోక్షంబులను సిందుఁ బొంకులేదు

— * నవరాత్రపూజ *—

వ. వెండియునిఁక నాశ్వయజశుద్ధ ప్రతిపత్తు మొదలుగఁ దొమ్మిదిరోజులందును శ్రీ దేవిపూజనంబుఁ గల్పోక్త ప్రకారంబొనర్చినట్టి వానికిఁ ద్రిలోకంబులందు దుర్లభంబగు శ్రేయంబులేదసన సురథుండును వైశ్యుండును మిగుల నలరి యవ్వ

నంబున శరన్నవరాత్ర వ్రతంబుగొనర్చి సురథుఁడు నిజరాజ్యంబును, సమాధి యను వైశ్యుండు దుఃఖోపశమనంబుగొంది రిట్ల నీశ్రీదేవీమహాత్మ్యంబును జది విన వినినవారల కిష్టార్థంబులు చేకూఁచునని సూతునకు శౌనకాదిమునులు మహాత్మ! శివవాచకంబై యొప్పు ప్రణవార్థంబు దీరెఱిఁగింపు మనుటయు

శా. కాళీశశిశేఖరపద,నాళీకారాధ్య వ్యాదయ ! నళినవిరాజ
త్కాళీళారాధ్యానుజ!, వ్యాళేశ్వరహారతత్త్వవశ! లక్ష్మ్యంబా! 503

గద్య. ఇది శ్రీ బుధజనవిధేయ ముదిగొండ నాగవీరేశ్వరనామధేయ
ప్రణీతంబైన శివపురాణంబందలి ఉమాఖండంబు
సర్వము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాభ్యాం నమః

శ్రీ శివపురాణము

శ్రీ కైలాసఖండము

పీఠికాన్యాసము

ముదిగొండపులార్ణవ
సోమా! సోమేష్టలింగ ప్రతిష్ఠితపూజా
కామా! కామాదిరిపు
స్తోమ జయోద్దామ! దామ సురుచిరకీర్తీ!

వ. అనఘరింపు మక్కథకుండు శౌనకాదిమహామునుల కిట్లనియె. 1

చ. ఎవఁడు జనించుచుండఁగనె యీశ్వరభావముఁ జెందెనో ముని
పరివరులలోన నెవ్వఁడు విభాసితమోక్షపథోపదేష్టయై
నెవఁడు మహామహుం డతులుఁ డెవ్వఁడు ధ్వస్తగుణత్రయుండు బ్ర
హ్మావిదుఁడు వామదేవుఁడను నాతఁడు దివ్యమునీంద్రుఁ డున్నతిన్. 2

గీ. జ్ఞానియు మహేశనిభుఁడయి ఘనతమీఱు, నమ్మహాముని శిష్య సంఘమ్ముతోడ
ధరను శుద్ధిఁబొనర్చుచు దక్షిణాశఁ, దనరినకుమారగిరినొక్కదినమునందు.

—* వామదేవముని కుమారాద్రిఁజేరి కుమారుని సేవించుట *—

గీ. చేరి స్కంద సరోవరతీరమందు, మజ్జనముఁ బొనరించి కుమారదేవ
సమ్ముఖమునకేగి మునినికరములు గొలువ, వచ్చిలుగీర్వాణగేయు శ్రీపార్వతేయు

క. దరిసించి మొక్కి మనమున, గరముముసి యంజలిన్ దగనీ బూనియిటుల్
వరమధురాక్షరములతో, నమరుగ సుస్తవముచేసె నతిశయభక్తిన్.

సీ. ప్రణవరూపునకును ♦ బ్రణవార్థవేదికిఁ, బ్రణవార్థమునకును ♦ బ్రణవమునకు
నుపనిషదర్థమై ♦ యొప్పినసామికి, నుపనిషద్రూపున♦ నున్నతునకు
నణువునకు ననీయఁ♦డై తగు వానికి, గొప్పకు గొప్పయై ♦ యొప్పువాని
కాత్మగుహారూపు♦డగువాని కాత్మగు, హానిహితునకు గు♦హ్యార్థవేది

గీ. కిని గుహున కర్క-తేజున♦కును మహేశ, సుతునకు మహేశశిష్యున♦కతఁ లితునకు
శివకరునకు శివాస్యరా♦జీవమిత్రి, నకును స్కందునకివె వంద♦నములు సేతు

క. శరకాననశాయికినిన్, గిరిజాపుత్త్రినకుఁ గార్తి♦కేయునకును దు
ర్ధరశక్తిధరున కాశిత, వరదున కసురసముదాయ ♦ భంజమునకొగిన్. 8

క. అల్లమడఱురమూర్తికి, నల్లమడఱురమహా♦దారజ్ఞున కు
త్పల్లారవిందనయనున, కుల్లాసము మెఱయఁ జేతు♦నొగి వందనముల్. 9

గీ. అభ్రగంగాసుతునకు మ♦డధ్వబాహి, నునకు షణ్ముఖునకును శా♦తునకుసింధు
రానన సుబుద్ధి వైభవ ♦ హర్షితునకు, దివ్యనర్గసమాశ్లి♦ష్టదేహునకును. 10

క. సకలామరమణిమకుట, ప్రకటప్రకూజితాంఘ్రి ♦ పంకజునకు మా
మకహృదయాదిష్ఠితగురు, నకుఁ జేసెద వందనముల ♦ నముఁడనగుచున్. 11

గీ. తవిలి యిట్లు నుతించి ప్ర♦దక్షిణత్ర
యంబును సొనర్చి సాష్టాంగ♦మలర మ్రొక్కి
చేతులను మోడ్చి నిలిచిన ♦ శిష్టమునిని
వామదేవుని గన్గొని ♦ భర్గసుతుఁడు 12

ఉ. సంతసమయ్యె నీనుతికి ♦ సన్మునినాయక! యేమొనర్తు నీ
వెంతయు నిస్పృహుండవును ♦ నీడ్యతరుండవు యోగి వెద్దియేన్
సుంతయు నీకు గాంక్షితము ♦ చొప్పడదెప్పు పరోపకారమూ
ర్జింతయొనర్చి యిప్పుడమిఁ ♦ జేరి చరించుచు నుందు విమ్ముగన్. 13

క. వినఁదగినది యెదియేనియు, మనమునను న్న యెడఁ దెల్పు ♦ మాశీశ్వర! నే
ననువుగ లోకాగ్రహ, మునుగోరుచుఁ దెల్పువాఁడఁ ♦ బూనికి మెఱయన్ 14

గీ. అనిన స్కందుని వచనము♦లాలకించి, వామదేవుఁడు ప్రశ్రయా♦వసతుఁడగుచు
మేఘగంభీరనాదముల్ ♦ మెఱయఁగట్లు, వల్కె పాణ్మాతురునతో♦డఁ బ్రౌఢిమీఱి.

ఉ. దేవర! నీసదేశమునఁ ♦ దేఁకువ నేమని విన్నవించెదన్
జీవుల మయ్య! మేము కృపఁ ♦ జేకొని యిట్టులమమ్మ్మ సాఁకుటన్

భావమునందుఁ జన్వమరి ' పల్కెద జంకును గొంపలేకిటుల్
తావకవాఙ్మసారము ను'దారముఁ గోరుచు నల్పమేధతో. 16

క. ప్రణవము శివవాచకమగుఁ, బ్రణవమునకు వాచ్యమరయఁ'బశుపతి శివుఁడా
ప్రణవముతోడ నమరి పశు, గణముల బంధములఁ బాపుఁ'గద లోకమునన్ 17

క. ఓ మనునది బ్రహ్మంబగు, నోమనునది యీసమస్త ' మూహింపంగా
నోమునిపాడెడు సామము, లోమని బ్రాహ్మణుఁడు బ్రహ్మ'మొందుజగమునన్

గీ. ఇట్లు శివతత్త్వమునకన్న ' నితరమొకఁడు
నుండెయనులేదు జగమునఁ ' జూడనభవుఁ
డొక్కఁడె మహేశ్వరుఁడు శివుఁ ' డొప్పుమిగుల
సర్వరూపధరుఁడు శా'శ్వతుఁడు హరుఁడు. 19

— * వామదేవమునికి కుమారస్వామిని ప్రణవార్థము నుపదేశింపుమనుట *—

క. ఇటకను సమష్టివ్యష్టి, ప్రకారముల తీరులొప్పఁ ' బ్రణవార్థము నా
కొకఁడును జెప్పఁడు నేటి ద,నుక దొరకం డొజ్జ యెందు'నుభవాదృశుఁడై

క. తెలుపుము దేవ! తదర్థము, మలవుము నా సందియముల ' మానసమలరన్
నిలుపుము నీభక్తులలో, సలుపుము తావకకృపాప్ర'సారాస్పదుఁగాన్, 21

గీ. ఇట్లు మునియడ్గఁగా బర'మేశ్వరాత్మ
భవుఁడు సంతోసమున మన'పథమునందు
సాష్టత్రింశత్కలాంచితు ' సాంబశివునిఁ
బ్రణవగాతునిఁ గొలిచి తా'పసనుతుఁడు.

వ. ఇట్లు వికాణింప నువశించి.

క. బాగుగ బాగుగ నడిగితి,వో గుణనిధి! వామదేవ! ' యున్నతభావా!
యీగరిమసిద్ధ భావము,లే గుణశాలియను నముగఁ'డెందుమునివరా! 23

— * వామదేవమునికి కుమారస్వామి ప్రణవార్థము చెప్పుట *—

క. శివభక్తవతంసుండవు, వివేకనిధివౌట నిట్లు'పృచ్ఛించితి వీ
వవగతము కాకకాదై, నవచింతను నిను మఖిలజ'నశ్రేయముగాన్. 24

ఉ. లోకములో జనుల్వివయ'లోలుపు లెంతయు భిన్నభిన్న మా
ర్గాకులు లైశివోపాసిత ' లారయలేరు మహేశతత్త్వమున్

నీకు వచించెదన్ వినుము నిష్ప్రపరా! ప్రణవార్థ మల్లసు
శ్రీకరుఁడో శివుండు శశిశేఖరుఁడారయుమీ యథార్థమున్. 25

గీ ఇదియె సత్యము వినుము చేయెత్తి చెప్పు
వాఁడ ప్రమథనుతమీయదే బ్రహ్మవేత్త
లైన మనులు పురాణంబు లందు ధర్మ
శాస్త్రముల యందుఁ జెప్పిరి సత్య మిదియె. 26

గీ ఎవనిదెసనల్ల వాక్కులు హృదయమునను, నరయుఁగా లేకమరలెను నక్కజముగ
నెవనియానందమొఱిఁగిన యిభ్యజనుఁడు, భయపడండొందు నేనియు భవ్యమూర్తి!

గీ. ఎవనివెలుఁగున నినచంద్ర ముష్ణవహ్ని, లాతటిత్తులు వెలుఁగక యస్తియుండు
నెవనివెలుఁగులోఁగి వా మెల్లవెలుఁగు, నెవనివెలుఁగున నీసర్వ మిల్లువెలుఁగు

శ. సర్వేశ్వర్యయుతుండును, శర్వుం డాకాశమధ్య సంచారియునున్
సర్వవ్యాపియునగు నా, సర్వేశుఁడు చిన్మయుండు సంసేవ్యుఁడిలన్. 29

గీ. ఆపరాశక్తి నిర్గుణమై మనోవా
రయమునకై భావగమ్యమై రాణమీఱి
యేవురుషునందు గూఢమై యెసఁగ మెసఁగ
నిష్కలయునయి శివయయి నెగడు నెపుడు. 30

గీ. వెలయు శివరూపమిలను దైవిధ్య మొంది, స్థూలసూక్ష్మావగంబులన్ లీలలొప్ప
మోక్షకాములగుయోగపురుషులరసి, వాసిఁబూజింతురెందు దైవాటనిష్ఠ

శ. సకలము నిష్కలమునియును, నిఁక నొకభేదంబుపొసఁగు నెంతయుజ్ఞానా
త్మకుఁడై పరమాత్మయనన్, రకముగ నిష్కలపురుష్ణి రాజిలు మూనీ! 32

వ. ఇఁక సకలంబగు సదాశివమూర్తి.

గీ. పంచమంత్రతనుఁడు కలాపంచవిగ్రహుఁడును శుద్ధస్ఫటికసన్నిభుఁడును పంచ
వక్త్రుఁడు శతభుజుండు త్రిపంచలోచనుఁడును శీతలరశ్మిప్రభుఁడునయి తగు

—* మంత్రమయమూర్తి *—

వీ. ఈశానమస్తకోపేతుండును బురాత, నుఁడును దత్పురుషానఁనుఁడు నఘోర
హృదయుండు వామదేవదృఢగుహ్యుండును, ద్యోజాతపాదుండు యోగధరుఁడు

సర్వజ్ఞత్వాది షట్చక్తి మడంగక్రమ,తతనుండు శబ్దాది ♦ వితతళక్తి
విస్ఫురితహృదబ్జ ♦ విలసితుండును మనో, మయస్వీయయునగు వాఙ్మళక్తి

గీ. లో సతమ్మును మిగుల వి♦భాసితుఁడయు,సకలనిష్కలమూర్తి ప్రశస్తిమీఱి
దనరునారాయుడు రిది త♦త్వజ్ఞజనులు, వామదేవముసీంద్ర! స♦ద్భావసాంద్ర!

వ. మంత్రాది షడ్విధార్థంబుల యర్థోపన్యాస మార్గంబున సమిష్టివ్యష్టి భావార్థ
పురస్సరంబుగఁ బ్రణవస్వరూపంబు నెఱిఁగింతు నం దుపదేశక్రమంబు ముందు
గాఁ జెప్పెదను వినుము. 35

కీ. ఖిలమనుష్యులు నాల్గు జా♦తులుగ నుందు
రందుఁ ద్వైవర్ణికులకె వే♦దాధికార
మొప్పియుండుటచే స్వాశ్ర♦మోచితమగు
ధర్మమును వారనుష్ఠింపఁ ♦ దగు జగమున. 36

కీ. వినుశ్రుతిస్మృత్యు దితమగు♦విమలధర్మ, మరసిచేయుజనుఁడుసిద్ధి♦నందఁగలఁడు
ఇట్లు వేదపథమును దా♦నెఱుకఁజేసి,నట్టి శివుఁడే వచించె ది♦వ్యమునిచంద్ర!

వ. ఇట్లు ప్రసిద్ధులగు సర్వమునీంద్రులు వర్ణాశ్రమాచార పుణ్యంబులఁ బరమేశ్వరు
నర్చించి తత్సాయుజ్యంబుఁ బడసిరి. 38

గీ. మూఁడు ఋణములతోడఁ దా♦బొడము ద్విజుఁడు
బ్రహ్మచర్యంబునన్ ముని ♦ ప్రవరఋణము
యజ్ఞమున దేవఋణముఁ బు♦త్రాప్తి బితల
ఋణముఁ దీర్పంగ వలయు ము♦నీంద్రవంద్య! 39

క. మానుగ ఋణములఁదీరిచి, వానప్రస్థాశ్రమంబుఁ ♦ బడసి సమమతిన్
బూని విజితేంద్రియుండై, తా సభ్యాసంబు సేయఁ♦దగు యోగంబున్. 40

గీ. ఎపుడు బుద్ధి దృఢంబయి♦యించుకేని, చలన మొందకయుండు నా♦చెండమెఱిఁగి
సర్వకర్మంబులను వేగ♦సన్యసించి, జ్ఞానపూజావరుండయి ♦ కాశివలయు.

వ. మఱియు సన్న్యాసాశ్రమపద్ధ యనన్యాదృశమని యెఱుంగుదువుగదా! 42

క. ఏవిధృతుల నొందకయే, తా విలసిలు నిద్ధియతహృ♦దయులకుఁ బేర్మిన్
శ్రీవెలయ శివైక్యమునఁ, జీవన్ముక్తి ఫలమిడును ♦ సిద్ధము మూనీ. 43

వ. అని యంత సన్న్యాసాశ్రమస్వీకార ప్రకారం బంతయు విధ్యుక్త ప్రకారం బుగ సాంగోపాంగంబుగఁ దెలిపి నంత వామదేవుండు కుమారున కిట్లనియె.

గీ. షడ్విధార్థ పరిజ్ఞాన ♦ సరణి యెట్లు
షడ్విధార్థంబుఁ దెలిపెడు ♦ జ్ఞానమెద్ది
ఇంతయును ప్రతిపాద్య ♦ మిఁకేవ్వఁ డిట్టి
యెఱుక కెయ్యది ఫలమునా ♦ కెఱుఁగఁ జెప్పు. 45

క. ఇవి తెలియక నేఁబసు లా, స్త్రీ విమోహితుఁడనగుచును భృ♦శము శివమాయన్
మివుల భ్రమించుచునుంటిని, శివనందన! మోహమణఁ ప♦ంపుము కరుణన్.

గీ. అనిన గుహు డిట్టులనియె సం♦యమివతంస, నీవడిగినట్టి యర్థంబు♦ నే వచించు
తనరు వ్యష్టిసమిష్టిభే♦దములనొప్పు, ప్రణవశివరూప షడ్విధా♦ర్థముల నిపుడు.

వ. ప్రథమంబు మత్ర్కూపంబు; ద్వితీయంబు మంత్ర్భావితంబు; తృతీయంబు దేవ తార్థంబు; చతుర్థంబు వ్ర్పంచార్థంబు; పంచమంబు గురురూపదర్శకంబు; షష్ఠంబు శిష్యాత్మరూపదర్శకంబునా నివి షడ్విధార్థంబులు. మంత్ర్స్వరూపంబు నెఱింగించు విను మద్దాని విజ్ఞానమాత్ర్ంబున నరుండు జ్ఞానియగు. 48

—* ప్ర్ణవస్వరూపము *—

గీ. అద్యమై యొప్పు స్వరమును♦నై దవదియు, నైన స్వరమును బంచవ♦ర్ణాంతవర్ణ
మును బిదపబిందునాదంబు♦లును సమష్ట్ర్రూపమగుమంత్రరూపంబు♦ జూపినాఁడ

వ. ఇట్లు వేదంబులచేఁ జెప్పఁబడ నందు నాదము సర్వసమష్టియగు బిందావ్యక్తం బగు వర్ణ చతుష్టయంబున శివవాచకంబగు ప్ర్ణవంబు వ్యష్ట్రిరూపంబీశ యంత్ర రూపంబగు శివలింగంబును గుఱించి విను మన్నటికన్న క్రిందుగ లింగపీఠం బును నద్దానికిఁ బైనఁబ్రథమ స్వరంబును దానిపై 'ఉ' వర్ణంబును, అందుపై "మ్" వర్ణంబును దచ్ఛిరంబుపై బిందువును దానిపైన ప్రణవ రూపమైన నాదమును లిఖింపవలయును. ఈ యంత్ర్ము సంపూర్ణంబు జెందిన సర్వ కామంబులు సిద్ధించును. 50

గీ. ఇట్లు యంత్రమ్మును లిఖించి ♦ యింపుమెఱయఁ
ప్రణవవేష్టన మొనరింప ♦ వలయుదాన
నుత్తమగు నాదమునను దా♦నూహసేయ
వలయు నాదావసానంబుఁ ♦ బరమమౌని!

వ. ఇట్లను గూఢంబును శంకరప్రోక్తంబునగు దేవతార్థంబుఁ జెప్పిన వినుము "సద్యోజాతం ప్రపద్యామి" యను నష్టక్షరంబు మొదలుచేసి 'సదాశివో' మనువఱకు బ్రహ్మపంచక వాచకంబుఁ గు నైదుమంత్రంబులు సూక్ష్మంబులైన బ్రహ్మరూపంబు లివియె పంచదేవతలు. ౬౩

క. ఆయీ దేవతలే ఁను, మా యాదిమదేవుఁడైన ' యధిపుని మూర్తుల్
శ్రీయలరఁగ నీమంత్రము, లాయధ్వని వాచకంబులయ్యము మూనీ! ౬౪

వ. మూర్తిమూర్తిమంతంబులకు నెక్కుడుభేదంబులేదు ఈశానముఖోపేతుండగు శివుని విగ్రహము మున్నజెప్పితిమదె! సద్యోజాతాద్యనుక్రమముగా నీశానాంతమువఱకు శివుమఖివాచ్యవాచకంబు చెప్పఁబడినది, మఱియు నీశాన దేవునకుఁ జతుర్వ్యూహపదమందు చతుష్పాత్పంబను సద్యోజాతాంతంబునగు బ్రహ్మరూపంబు చతుష్పదంబు గాదు ఈయది పంచబ్రహ్మ సమష్టియగు నీశానబ్రహ్మరూపంబని తెలుపనైనది పురుషాద్యంబు సద్యోజాతాంతంబగునది వ్యష్టిరూపంబు, అనఁ బాపాయంబగు నీ చక్రిము ప చార్థకారిణంబు, పంచబ్రహ్మైక్యంబు సూక్ష్మ మనామయంబు నిర్వికారంబు

ఉ. తెగ ననుగ్రహామును ద్విషద్భంబుగాఁగ
బరఁగుఁ బ్రభువగు ' నాతిగో భావముఖ్య
గోచరంబును మతి జీవకోటికిం బ
రావరవిము క్తిదంబును ' శ్రీవహిల్ల. ౬౫

వ. సదాశివుని కీయది కృత్యద్వయముగా నుదాహరింపఁ బడినది అనుగ్రహము సృష్ట్యాది కృత్యములలో నైదవది పర బ్రహ్మ స్వరూపులను కల్యాణదాయకులును నగునీ సద్యోజాతాద్యులకు వారిదే భోగతిలకంగ జెప్పఁబడుచున్నారు అనుగ్రహ మయంబగు నీ చక్రము భోగాత్యతీతకలామయంబై చెప్పఁబడినది భావితాత్ములను సదాశివోపాసకులను బ్రణవాసక్తచేతస్కులను నగు యతులకీపదము గమ్యస్థానము. ఈ రీతిమునుబోది విభులంబులగు భోగంబులను బ్రహ్మరూపియగు దేవునితోడ ననుభవించి మహాప్రలయసంభవమందు శివసామ్యంబును బొందుచున్నారు అట్టివారు మఱల సంసారాబ్ధి యందుఁ గూలరు. 'తేబ్రహ్మలోకే' యనెడు సనాతనియగు శ్రుతియిట్లు చెప్పుచున్నది. ఈయదియె శివునియొక్క సమష్టియగు నైశ్వర్యము 'సర్వైశ్వర్యోపసంపన్న'

యునెడు నధర్వశిఖ యిట్లుచెప్పుచున్నది. ఈశివునకే సర్వైశ్వర్యప్రదాతృత్వమును జెప్పుచున్నారు. ఈ సదాశివునియొక్క పదమున్న నధికమగు పదము లేదు. అందు బ్రహ్మప్రపంచవిస్తార ప్రపంచ మగుపట్టుచున్నది. ఈవంచ బ్రహ్మములనుండి నివృత్తిమున్నగు కలలుపొడముచున్నవి. అవ్వి సూక్ష్మభూత స్వరూపంబులు గలవియై యీస్థూలరూపస్వరూపంబగు నీప్రపంచకమునకు గారణములై విశ్రుతంబులైనవి ఐదువిధములుగా నున్న యీబ్రహ్మప్రపంచ కంబిట్లు వేఱువేఱుగ విభక్తంబైనది. పురుషుండు వీనులు వాక్కు శబ్దం బాకాశం బీవంచక మీశానరూపబ్రహ్మముచే వ్యాప్తంబైనది. ప్రకృతియుఁ ద్వక్కు చేయి స్పర్శము గాడ్పు, అను నీపంచకము తత్పురుషబ్రహ్మముచే వ్యాప్తమైనది. బుద్ధి నాలుక పాయువు రస ముదకము వామదేవబ్రహ్మముచే వ్యాప్తమైనది. మనస్సు నాసిక ఉపస్థేంద్రియము పరిమళము భూమి సద్యోజాతబ్రహ్మముచే వ్యాప్తములైనవి. బిందార్ధచంద్రము నేచతుష్టయముగలదో అట్టిపంచవర్ణములకు సమష్టియును శివవాచకంబగు ప్రణవము యంత్రరూపముగా నిట్లుపదేశింపఁ బడినది. శివోపదిష్టమార్గముచేఁ బరమంబును మంత్రాధిరాజంబును శివరూపంబునునగు ప్రణవంబునిట్లు యంత్రరూపంబుగ భావింపవలయును. 56

తే. ఇఁకను జెప్పెద నాలింపుఁ డింపుమీఱు
సృష్టిపద్ధతి శ్రీసదాశివునివలన
నమ్మహేశాదికచతుష్క మమరువిధము
మును శివుం డుమ కానతిచ్చిన తెఱంగు

వ, ఆకాశాధిపతియును, ప్రభుండును నగు సదాశివుండు సమష్టియగు, ఈయన యొక్క వ్యష్టిధర్మంబుఁ జెందినది మహేశాదిచతుష్టయంబు. సదాశివుని యొక్క సహస్రాంశంబున మహేశ్వరుఁ డుద్భవిల్లె నాతండు పురుషులకనురూపుం డగుట వాయుతత్త్వమున కధిపతియై వెలసె. వామభాగంబున మాయాశక్తియుతుండై సకలుండై క్రియాయుతుండై యుండు; ఈయనయొక్క వ్యష్టిరూపం బీశ్వరచతుష్టయంబు; ఈశుఁడు విశ్వేశ్వరుఁడు పరమేశుఁడు సర్వేశ్వరుఁడు; ఇది యుత్తమంబగు తిరోధానచక్రము; తిరోభావము ద్వివిధంబు; అందొకఁడు రుద్రాదిగోచరము, మఱొండు పశువర్గసంతతియొక్క దేహభావముచేతఁ గర్మసామ్యక్షీణమునఱకు భోగానురంజనపరము. కర్మసామ్యంబందు

ననుగ్రహమయుండగు ప్రభుం డొకండుండును. అందు దేవతలందఱు సర్వైశ్వర్యులై పరబ్రహ్మాత్మకులై నిర్వికల్పులై నిరామయులై కీర్తింపఁబడుదురు.

కీ. కను తిరోభావరూపచక్రమిది శాప,సేందకి! శాంతికలామయంబిద్ధతరము
అమ్మహేశ్వరాధిష్ఠితంబలమహేశ, పాదసేవుల కీయది ప్రాప్యమరయ. 59

వ. మఱియు నమ్మహేశ్వరుల కీయది సాలోక్యకర్మంబుగ విముక్తిదాయకంబు. మహేశ్వరుని సహస్రాంశంబున రుద్రమూర్తి జనించె. అతం డఘోరవదనాకారుండు. తేజస్తత్త్వాధిపతి. వామమందు గౌరీశక్తియుతుండు. సర్వసంహారకారుండగు ప్రభుండు. ఈతని వ్యష్టిరూపము శివాదిచతుష్టయము– శివుఁడు హరుఁడు, మృడుఁడు, భవుఁడు – ఇది మహాదివ్యంబును బరమంబు నద్భుతంబు నగు సంహారచక్రము. ఆసంహారము బుద్ధులచే నిత్యాదిభేదంబులతోఁ ద్రివిధమైనదిగాఁ జెప్పఁబడినది. నిత్యము జీవసుషుప్తినామకము, నైమిత్తికము విధిచోదితము మహత్తు విలయము. ఇట్లు వేదనిదర్శితము. జన్మదుఃఖాది క్లేశాంతులును ముషితాత్ములునునగు జీవులకు విశ్రాంతినిమిత్తమై కర్మపరిపాకమునకై మహాతేజస్వియగు రుద్రునిచే నీత్రివిధసంహారము కల్పితంబైనది ఇది రుద్రునికిఁ గృత్యత్రయంబు ఈసంహారము–సృష్ట్యాది పంచకృత్యములలో నొక్కఁడగును. అందుఁ బరబ్రహ్మస్వరూపులును లోకానుగ్రహకారకులునునగు భవాదులు దేవతలుగాఁ జెప్పఁబడుచున్నారు ఇది విద్యారూపకలామయంబగు సంహారాఖ్యచక్రంబు రుద్రునిచే నధిష్ఠింపఁబడిన నిరామయంబైన పదంబు.

కీ. రుద్రపూజానిరతుల కీ భద్రపదము. ప్రాప్య మిదిరుద్రసాలోక్య పదవినుండి
క్రమముగారుద్రసాయుజ్యగరిమనొసఁగు,సందియములేదరయమిశ్చరణభక్త

వ. రుద్రమూర్తియొక్క వేయవయంశంబుచేత విష్ణువుజన్మించె. అతండు వామదేవచక్రాత్ముఁడై యుదకతత్త్వమునకు నాయకుండయ్యె. మఱియు వామభాగంబున రమాశక్తియుతుండును సర్వరక్షాకరుండును జతుర్భుజుండు నరవిందాక్షుండు శ్యామవర్ణుండు శంఖచక్రాదిధరుండునై యనుఁ, ఈయనకు వాసుదేవాది చతుష్టయము వ్యష్టిరూపము. వాసుదేవుం డనిరుద్ధుండు సంకర్షణుండు ప్రద్యుమ్నుండు ననువార లీయదియుత్తమంబగు స్థితిచక్రము, స్థితి యనఁగా ఫలభోగులగు జీవుల కారబ్ధకర్మభోగాంతము సృష్టింపఁబడిన జగ

త్తును గర్తలోఁగూడఁ బాలించుట. ఈస్థితిగూడ పంచకృత్యములలో నొకటి. నిర్వికల్పులను నిరాతంకులను ముక్తులకానందకరులును నగు ప్రద్యుమ్న ముఖ్యు లిందు దేవతలుగఁ జెప్పఁబడిరి. ప్రతిష్ఠారూపంబును నను త్తమంబును జనార్దనాధిష్ఠితంబును బరమపదంబును నగు స్థితిచక్రంబిదియె.

గీ. విష్ణుపాదాబ్జసేవులై వెలయు వైష్ణవులకుఁ బ్రాప్యపదంబయి చెలువుమీఱు
చక్రమిద్ది సాలోక్యాది శర్మపదము, లొసఁగఁగలదిది ముముక్షులకు సరి మాధవ!

వ. ఇంక విష్ణువుయొక్క వేయవయంశంబుచేఁ బితామహుండు పొడమె అతఁడు సద్యోజాతముఖాత్మకుఁడై పృథివీతత్త్వనాయకుఁడయ్యె మఱియు వామాధిష్ఠితవాగ్దేవీసహితుండును సృష్టికర్తయు జగత్ప్రభుఁడను జతుర్ముఖుండును రక్తవర్ణుండును రజోరూపస్వరూపవంతుండనునై విలసిల్లు. ఈయనకు హిరణ్యగర్భాది చతుష్టయంబు వ్యష్టిరూపంబు, హిరణ్యగర్భుఁడు, విరాట్టు పురుషుండు, కాలుండునను వారు, బ్రహ్మపుత్త్రాదిసేవితంబును సర్వకామార్థంబును బ్రహ్మోపాసక సుఖప్రదంబును నగు సృష్టిచక్రమిది. సృష్టియుఁ సంహారంబడిన జీవలోకమునకుఁ బ్రకృతియందు వెనుపలికిఁ దీసి సాధనాంగభోగములతోఁ గూడఁ గ్రమభోగార్థము సంయోజనముసేయుట. ఇది పైతామహకృత్యము వ్యూహానుభావహంబుగ నీజగత్సృష్టి క్రియావైశద్యముతోఁ బరంగు జగత్సృష్టియుఁగూడఁ గృత్యపంచకమందలిదే. ఇందుఁగలాదులు దేవతలుగాఁ బరికీర్తితులైరి.

ఆ. ఇది నివృత్తిరూప మింపగు సృష్టిచ, క్రంబు శోభితంబు కాంచనోద
రాదికృతము పద్మజారాధకులకిది, పాద్మపదము ముక్తిభాగ్యకరము. 65

వ. ఈనాల్గు చక్రములందు మహేశ్వరాది శక్తులుగఁ బ్రిణతము గాఁ బ్రవృత్తిచే వాచకంబగును. ఇది వేదవిశ్రుతి వైభవంబగు జగచ్చక్రము శ్రుతియు 'పంచారంచక్రం' అని స్తవము చేయుచున్నది ఆలాతచక్రభ్రమివలె నవిచ్ఛిన్నలయోదయంబును సృష్ట్యాది పంచావయవంబును బంచారంబును నగు జగచ్చక్రమిది యొక్కటే. అంతట వర్తించునది గనుకఁ జక్రమని చెప్పబడుచున్నది. అమితతేజస్కుండును హిరణ్మయుండునగు శివదేవుని యొక్క శక్తికార్యమగు నీచక్రము హిరణ్యజ్యోతిస్సేవితము. ఇఁక నీచక్రము ముదకముచే నావరింపఁబడినది. అయుదక మగ్నిచేతను నాయగ్ని వాయువుచేతను, వాయు

వాకాశము చేతను నా యాకాశము భూతాదిచేతను నాభూతాది మహత్తు చేతను నామహత్త వ్యక్తముచేతను నావరింపఁబడినది సప్తావరణంబు లిట్లు విశ్వముయొక్క రక్షణమునకై యేర్పఱుపఁబడినవి. ఇఁక జక్రముకన్నఁ బది గుణము లుదకంబెక్కుడుండును. సలిలముకన్నఁ బదిగుణము లెక్కుడుగా నగ్ని యును నట్లుమీఁదఁ దక్కినవికూడను త్తరో త్తరము దశగుణాధికంబులై యుండును. ఇదియే బ్రహ్మాండము. ఈయర్థమునే ప్రకటముగాఁ జక్రసామాన్య మందు జలంబుండుటవలన 'సలిలస్యవధ్యే'యని యిమిడించి శ్రుతిచెప్పినది. శక్తివిశిష్టుఁడగు నొక్కశివుఁడే యీయనఁగసూత్రధారుఁడు సృష్టి స్థితి సృష్టులచే సంతతంబు లీలఁ గావించుచుండును ఇఁక బహుళాకులేల? మునీంద్రా! సారము చెప్పుచున్నాను శక్తివిశిష్టుఁడగు శివుఁ [illegible] నిశ్చిత తాత్పర్యము. అంతెగురూపదిష్టమగు వేదార్థ [illegible] పరమాత్మయందు సందిగ్ధార్థబుద్ధిట్లు పాడరాఁ [illegible] 66

ఉ. జ్ఞానశక్తిధర! పరమానందమూర్తి! స్వామి! నీపుత్రులు నిష్ట దనుగ్రహను
ద్రవిచెందితిశేషమీదార్ఢ్యవనమనమనసదియమాతెఱిన్నమయిఁగె

క. మఱియు నొకఁడడిగెదను గని, కరమన నద్దాఁటిపల్కు ధారుణికాశ్మ!
సిరిమీఱినిన్నుఁబోలెడు, గురుఁడెచటనాకుదొరకు గుహ! పరమగురూ?

ఉ. వినుమబ్రహ్మాదికీటాంతవిశ్వమునకు స్త్రీపుంనపురూపమునస్థితిచెలఁగుచుండు
నిట్టిజగమున కాదియైనట్టి మేటి,కారణ బేధమునఁబొడఁగానకుటి. 69

ఉ. స్త్రీయెపూరుషుఁడొక్కొమాటీయనపుంసకుఁబొసఁగెంబొయన్యమో కారణంబు
పలువురిద్దానఁగూటిచిబహువివాదమునఁనుసల్పుచునుందురుబుధులుభువిని 70

క. జగదుత్పత్తినిఁగూరిచి, తగఁదెల్పెడునట్టి వేదతతులు బహువిధం
బుగఁబల్కుచుండు నిక్కమె,ఱఁగజాలరు హరియునేనిద్రుహిణుండేనన 71

ఉ. కారణోక్తులు సర్వమోకత్వమొందఁ
దెలియఁజెప్పవ! మతొక్కటి దివ్యమూర్తి!
తెలియుచున్నాఁడఁ జేసెద దీనినాడి
వాఁడెవం డాత్మయొక్కొ! తత్పరుఁడొ. యరయ.? 72

వ. సర్వదేహేంద్రియమనోబుద్ధ్యహంకారసంఘంబగు నీవ్యవహారం బాత్మరూ
పంబనుటయందు సందియ మెక్కుడుగల దీసందేహంబులు రెండువిప్రదుమం

బులచందంబున మనోభూమి నావరించియున్న విజ్ఞానసంభూతంబు లగు నవ్వానిఁ బెకలించివేసి శివాద్వైతకల్పవృక్షంబని నొనర్చుమనుడు సుబ్రహ్మణ్యుండు వేదాంతగర్భితంబగు తత్ప్రశ్నద్వయంబునాలించి స్మేరాననుండై మునికిట్లనియె.

—* కుమారుఁడు వామదేవునకు జగత్కారకునిగుఱించి చెప్పుట *—

గీ. ఇదియె మునినాజనకుఁడౌమహేశ్వరుండు,నాదుమాతకుస్మరనగదుహితకు
నే వినుచునుండఁగాఁబెల్పెనీకు దానిఁ, దెలియఁజెప్పెద వినుము సుధీవతంస!

క చాలరహస్యంబైనను, మేలిమిశిష్యుండ వౌట మిముఁగ నీకున్
లోలతఁ జెప్పెద దీనిన్, బాలసులకు నుడువవలదు పాషండులకున్. 75

క. కొందఱు కాపిల దర్శన, మందును దాదృశములందు నాసక్తమతిన్
బొం దెఱుగక వర్తిల్లుదు, రందున వారలకుఁ జెప్పఁగనఘా! దీనిన్. 76

వ. వినుమనుమానప్రయోగంబున కిందవకాశంబులేదు. అయ్యది ప్రతిజ్ఞాహేతూదాహరణోపనయనిగమంబులను పంచావయవంబులతోఁ గూడుకొనిన ధూమంబుయొక్క దర్శనంబునఁ బర్వతంబున కగ్నిసద్భావంబుఁ జెప్పు. పరిత్యక్షంబగు ప్రపంచంబు దర్శనాలంబం బందుచేఁ బరమాత్మయగు పరమేశ్వరుండు జ్ఞాతవ్యుండు. స్త్రీ పుంరూపమయం బగు పరిపంచంబు పరిత్యక్షంబుగఁ గన్పట్టుచున్నది.గదా! 77

గీ. వినుము షడ్రోశరూపమా పిండమందు
అద్యమైనట్టి త్రియము మాతృంశజము త
దన్యమైనట్టి త్రియము పితృంశజముగ
శ్రుతి వచించెడు వినవొ సుశ్లోక! నీవు. 78

వ. ఇట్లు సర్వశరీరంబులందును బరమాత్మయందును జనములు స్త్రీ పుంభావంబు నెఱుంగుచున్నారు. శ్రుతి బ్రహ్మమునకు సచ్చిదానందరూపంబు గలుగుటను జెప్పుచున్నది. అందు సచ్ఛబ్దం బసన్నివర్తకంబై పరమాత్మను జెప్పుచున్నది. చిచ్ఛబ్దము జగత్త్వమునకు నివర్తకంబై విధింపఁబడినది. సచ్ఛబ్దము త్రిలింగములం దొప్పినను నిచ్చటఁ బురుషుండై విధింపఁబడును. మఱియు నది ప్రకాశంబుఁ జెప్పెడిదౌట నప్పురుషుండు ప్రకాశవిశిష్టుం డగును. జ్ఞానశబ్దమునకుఁ బర్యాయమగు చిచ్ఛబ్దము స్త్రీత్వంబు నొందినది. ప్రకాశంబును

చిత్తును మిథునమై జగత్కారణత్వము నొందినది. ఇట్లు సచ్చిదాత్మకము జగత్కారణత్వము నొందఁగా శివభక్తిభావం బొక్కటొడనే విధింపఁబడినది. తొలవర్త్యాది మాలిన్యము వల్లనుంచి ప్రకాశమునకుఁగూడ మాలిన్యము గనుపట్టును. అట్లు మాలిన్య మశివత్వము చిత్ప్రకాశములయం దగుపట్టుచున్నది. అందుచేశివత్వము వివర్తరూపమై నట్లు శ్రుతిచోదితము. ఇఁక జీవాశ్రితంబగు చిచ్ఛక్తికెప్పుడును దౌర్బల్యమొప్పుచుండు. తన్నివృత్యర్థమై శక్తిత్వము సార్వకాలికంబుగ నీశ్వరునియందొప్పు. బలవంతుఁడు శక్తివంతుఁడని వ్యవహారము లోకవేదము లందున్నటను. ఈవిచారము పరమాత్మయందు శివత్వమును శక్తిత్వమును జూపఁబడినది. శివభక్తిసంయోగంబున నానంద ముద్భవిల్లు. అందుచేఁ బరమాత్మను యోజించి మునులు క్షీణకల్మషులగుచుందురు మఱియు శివరూపంబగు నా పరమాత్మయందు మనంబును బదిలపఱచి యనామయంబగు శివతత్త్వమును జెందుచున్నారు. సర్వాత్మత్వము శివశక్తులకేయనియు శివతత్త్వమె బ్రహ్మమనియు నుపనిషత్తులందు గానముసేయఁబడుచున్నది. బృహిధాత్వర్థ మగు బృంహణత్వము బృహత్త్వము బ్రహ్మశబ్దము పంచబ్రహ్మమయుండగు సదాశివునియందు విశ్వప్రతీతితో వెలయుచున్నది. స్వాంగరూపభావంబుల యందు మాయాతత్త్వవిభేదబుద్ధియగు శివుఁడెపుడు పరమైశ్వర్య పూర్వకంబగు స్వకీయరూపంబుదాచి మాయచే సమస్త పదార్థ గ్రాహకుండగుచున్నాఁడో యపుడు పురుషుండను నామ్యాయంబుఁ బొందుచున్నాఁడు. "తత్సృష్ట్వా తదేవానుప్రావిశత్" అనెడు శ్రుతి యీయర్థంబును జెప్పుచున్నది.

గీ. ఇట్టిపురుషుండెసంసారియెంతయేని,మాయచేమోహితుండయిమఱుఁగుపఱుచు
ఈశ్వరజ్ఞానలేశవిహీనుఁడగుచు, బొదలు నానాదురితకర్మ మూఢబుద్ధి 80

గీ. విశ్వమెల్లశివుని కన్నభిన్నమెపుడు, గాకయున్నను దన్ను జగంబు శివుని
కన్నభిన్నఁబుగా నెంచికాంచుచుండు,పశువుకీమోహమది లేదుప్రభునకెపుడు

క. కనుమైంద్రజాలకుని భ్రమ, ఘనుఁడగు శివయోగి యెపుడుగనియటులఁబా
వనుఁడైన సద్గురుని బో,ధను నాత్మైశ్వర్య మెఱుఁగఁదాశివుఁడేయగున్ 82

వ శివునియందు సర్వకర్తృత్వరూపయును సర్వజ్ఞత్వ స్వరూపిణియుఁ బూర్ణత్వ రూపయును నిత్యత్వవ్యాపకత్వస్వరూపిణులగు నైదుశక్తులు సంకుచద్రూప భాస్వరంబులైసుషుప్తిరూపంబున నెప్పుడు ప్రకాశించుచుండునిఁకఁబశువునకు

తే. కలయు విద్యయు రాగంబు ♦ కాలమును ని
యతియుననుం బంచతత్త్వంబు ♦ లమరియుండు
నందుఁగ ర్తృత్వ హేతువై ♦ యులరెడుఁగల
విద్య తత్త్వ సాధకమయి ♦ వెలయునలఁతి

క. ఇఁకరాగము విషయనురం, జకమై తగుఁగాలమదియె ♦ సంగు నవచ్ఛే
దకమెల్ల భావములకుఁ, సకలము లాభాసములకు ♦ సంధాయకమై. 85

వ. ఈయదియె భూతాదియని చెప్పఁబడుచున్నది.

తే. అదియుఁగ ర్తవ్యమిద్ధికా'దనెడునట్టి,నియను మేనియతియగుము'నీ ! యివియు మ
హేశశక్తులువీనియ'హీనకలన, మునఁబశుపుపదుఁభమమందు'మూఢుఁడగుచు

వ. ఈ పంచకంబే స్వరూప వారకంబగుటచేఁ బంచకంచుకంబు. పేరొందినది అంతరంగంబు సాధనంబనిన వామదేవముసీంద్రుండు షణ్ముఖున కిట్లనియె 87

—*వామదేవమునికిఁ గుమారస్వామి శక్తివి శిష్టశివాద్వైతఁబుఁ జెప్పుట*—

తే. జేవర! యధస్థలిన్ బ్రకృతి యలరారు
పురుషుఁడు పరిస్థుఁడిదినేమ ♦ మరయుఁడనుచు
మున్ను చెప్పితి రివుడెట్టు ♦ లన్నెమగును
బ్రకృతిచే సంకుచితుఁడయి ♦ పరిభుఁడెసఁగునె? 88

వ. ఈ సందియంబును విచ్ఛేదించి తత్త్వం బెఱింగింపు మనిన వామదేవ మునికి ముబ్రహ్మణ్యుం డట్లనియె. 89

క. అద్వైతము శివవాదం, బాద్వైతంబును సహింప'దరయుమది నుసీం
దాద్వైతం బశ్వరము శివాద్వైత మనశ్వరంబు ♦ హరువొప్పనిలన్. 90

తే. శివుఁడు సర్వేశ్వరుండును ♦ సర్వకర్త
సర్వసంవేదియుఁ దిద్వైవ ♦ జనకుఁ డగుణుఁ
డరయు సచ్చిదానంద రూ'పాత్మ యైన
సంకుచితుఁడగు స్వేచ్ఛచే ♦ స్వపరికృతికి. 91

వ. అట్టిమాయాసంకుచితరూపుం డేపురుషుండన బరఁగు నాతఁడే కలాపంచకంబు చేత భోక్తముగాఁ గల్పితుండగు. 92

తే. పరికృతితోఁగూడి పురుషుండు ♦ పరికృతిజాత
గుణము లనుభవించుచు నుండుఁ ♦ గుతుకమునను

అట్లు స్థానద్వయాంతస్థుఁడగు పురుషుఁడు
సంకుచన్నిజరూపుండు ♦ శంక లేదు. 93

వ. చిత్తము ప్రకృతిత్వ మయ్యది సత్త్వాదిగుణంబులకుఁ గారణంబు, ఈగుణం బులచేతబుద్ధ్యాది త్రితయంబు సాధితంబు సత్త్వరజస్తమోగుణంబులనుండి వస్తునిశ్చయకారిణియగు బుద్ధి యుత్పన్నంబయ్యె దానివలన మహత్తునద్దాని వలన నహంకారంబును, ఆయహంకారంబున సూక్ష్మంబులగు శబ్దస్పర్శరూప రసగంధములతో శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వానాసికలను బంచజ్ఞానేంద్రియంబులును సంకల్ప వికల్ప కారణంబగు మనఁబును బుట్టఁబడియె. వానితోడ నే స్వకా ర్యసహితంబులగు వాక్పాణిపాదపాయూపస్థ లనెడు పంచకర్మేంద్రియంబు లును బొడము ఈ కర్మేంద్రియ పంచకంబునకు వచనదానాగమనవిసర్గా నందంబులను కార్యంబు లైదు మఱియు శబ్దాదిపంచతన్మాత్రంబులనుండి ఆకాశవాయ్వగ్నిజలభూములను పంచభూతంబు లుత్పన్నంబులయ్యె వీని కవకాశంబునిచ్చుట, వీచుట, కాల్చుట, తడుపులు, మోచుట యనునవి కార్యం బులనిన గుహునకు నమదేవమునీ యిట్లనియె.

గీ. మునుగలాదులనుండియ♦బ్భూతసృష్టి, తెలుప బడియెఁ బ్రళయాంతోండు♦ తెఱఁగుగాను
దెలుపుచుంటివి యెట్లిది♦దేవమేటి! సందియం బుదయించెను♦జక్కఁ బావు. 96

వ. మఱియును, ఆత్మతత్త్వ మకారంబనియును విద్యాతత్త్వం బుకారంబనియును శివతత్త్వము మకారంబనియు బిందునాదంబు సర్వతత్త్వార్థకంబులనియు నీపంచ కంబునకు బ్రహ్మవిష్ణురుద్రమహేశ్వర సదాశివులు దేవతలనియుఁ జెప్పియుంటి వివుడు తన్మాత్రలనుండి భూతపంచకం బుదయించెనని చెప్పిన మెట్లు లనిన సుబ్రహ్మణ్యండిట్లనియె 'తస్మాద్వా' యనెడు శ్రుతి ప్రకారము భూతసృష్టి క్రమ మందుఁ బంచభూతంబులు గలచేఁ బుట్టబడిన విద్ధి నిశ్చిత మీయవి స్థూల ప్రపంచరూపములై పరమేశ్వరుని భోనువులై యొప్పు. శివతత్త్వము మొదలు గొని పృథివ్యంత తత్త్వంబు లిదియక్రమమగుఁ దన్మాత్రలనుండి పుట్టఁబడిన వనుటలోఁ గల్లలేదు, కలలకును దన్మాత్రలకును భూతకారణంబం దవిరుద్ధం బగు నైక్యంబొప్పు-స్థూలసూక్ష్మోత్పత్తిసంబగు నీవిశ్వంబందు సనఘీత్రంబులగు సూర్యచంద్రాది గ్రహంబులను లాతిజ్యోతిర్గణంబులును బ్రహ్మవిష్ణు రుద్రా దిదేవజాతులును నింద్రాది దిక్పాలకులను దేవర్షిభూత మానవకోటులును

బశువులుఁ బక్షులును గీటములుఁ బన్నగంబులు మున్నగు సకల జంగమంబులును స్థావరంబులగు తరుగుల్మలతౌషధులును సప్తకులపర్వతంబులును గంగాది పుణ్యనదులును సప్తసముద్రంబులు మొదలగునవియన్నియు జగంబునఁ సర్వవస్తు జాతంబును స్త్రీపుంసరూపంబగు విశ్వంబంతయు శివశక్త్యాత్మకంబుగ నంతరంగంబున నెఱుంగుము మిమ్ము సుదియుఁబులేదు. ఇట్టి తత్త్వంబే శివజ్ఞాన విశారదులగు నీబోటి విబుధుల యుపాస్యంబు "సర్వం బ్రహ్మాత్మకాసీత సర్వోవై రుద్రః" అనెడు శ్రుతులీ యర్థంబునే చెప్పుచున్నవి. అందువలన సదాశివుండే ప్రపంచాత్మకంబు. అట్టి సదాశివుండను నేననియెడు నా యష్టత్రింశత్కలాన్యాససామర్థ్యసిద్ధశివాద్వైతభావనచే భావితాత్ముండగువాఁడే గురుండును శివుండును నగు.

గీ, సద్గురుమహోపబోధనాహితసకల, బంధనుండయి శంకర ! పాదపద్మ
సక్తుఁడైనట్టి శిష్యునేనిసత్యముగను, సద్గురుండగు వినుఁ తాపసకులతిలక !97

క. ఎందు గుణోన్నతి నొప్పుచు, విందగు నేవస్తువేని ! వెలసినచోఁ దా
నిం దలపు పరిణవాచ్యము, నుం దరితాత్ముఁబుగాఁగనుఁ మునివర్యా! 98

* కుమారుఁడు వామదేవమునిని శివతత్త్వపరిచారకుఁడవౌదు వని చెప్పుట *

గీ. ఇట్టులు శివప్రియంబును ! నీడ్యమైన
నీ శివాద్వైతతత్త్వంబు ! నెలమి తోడ
నీకుఁ జెప్పితి భక్తిచే ! నీవు దీనిఁ
బదిలముగ హృదయంబునఁ ! గుదురు పఱచి. 99

క. పొడువుము సకలాగంబులఁ, దుడువుము పాషండతండదుర్వాదములన్
విడువుము పెఱదర్శనముల, నడువుము శివభక్తపదవినయమెసలారన్. 100

వ. ఎవ్వండేని మదగర్వితుఁడై యీయర్థంబున కన్యథాత్వంబును జెప్పునేని యవ్వానిమస్తకంబు శత్రుకాలాగ్ని కల్పంబగుశక్తిచే ఛేదించెదను. నీవుశివాద్వైతవిదులలో నెల్ల నెక్కుడై శివజ్ఞానోపదేష్టవై శివాచారంబునకుఁ బ్రవర్తకుండ వుగాఁగలవు. 101

ఆ. ఎవని చేత భస్మధారణంబుఁ జేసిన సకలాగంబు పుంజమెల్ల ! నంతరించి
బ్రహ్మరాట్సుతుండు ! వడసె నద్దతినట్టి, నిన్ను నెఱుఁగ నొక్కఁడిర్మలాత్మ!

వ. మఱియు శివయోగివగు నీకటాక్షసంపర్కమాత్రంబున నీ బహువు పశుపతి యగును. లోకోపకారకరణార్థంబిట్లు నీవునన్నడిగితివి-సాధులగు వారల చరిత్రంబిట్టులే. ఇఁకను లోకరక్షణం బొనర్చుచు సుఖంబునొందుమని షడాననుండు నుడివిన వామదేవముని విని వినమ్రమూర్తియై సాష్టాంగముగాఁ బ్రణమిల్లి గురుపాదారవిందమకరందరసాస్వాదనమిళిందుండై సెలవొంది యథేచ్ఛన్ జనియెనని సూతుండు శౌనకాదులకు వక్కాణించిన నవ్వారలు మురిసి సూతున్ గొనియాడి మహాత్మా! మున్ను నైమిశారణ్య వాసులును షట్కులీనులునగు బ్రహ్మర్షులకు బ్రహ్మచోదితుండై వాయుదేవుం డీశ్వరతత్త్వం బెఱిఁగించెనని విందు మద్దాని నీవెఱిఁగి యందువుగావున మా కివుడయ్యది బోధింపుమని యర్థింపుము. 103

క. సమధికతపోవిభూతి, క్రమమంత్రారాధ్యసుత! యుజాతవిరోధీ!
విమలమతికలితశైవా, గమధర్మరహస్య! గలితశోకాలుమ్యతతీ! 104

గద్య. ఇది శ్రీ బుధజనవిధేయ ముదిగొండ నాగవీరేశ్వరనామధేయ
ప్రణీతంబైన శివపురాణంబందలి కైలాసఖండంబు
సర్వము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ



శ్రీ శివాభ్యాన్నమః

శ్రీ శివపురాణము

వాయువీయ ఖండము

పశ్చిమభాగము

వీరభద్రగురురా
జ్ఞో! విమలజ్ఞానదీవ!విలసితహృదయా!
సేవితమహేశపదరా
జీవా! నిరశాన్నదాన!శీలా! జననీ!

వ. అవధరింపు మక్కథపుండు మంగళమధ్యంబుగ జగన్మంగళుండగు పరమేశ్వరు నిట్లు భజనంబొనర్చె 2

తే. సోముఁడునుసగణుండుసనూనుఁడునుబ్రధానపురుషేశుఁడును జగత్సర్గరక్షణాంతహేతువునై కరంబలరునట్టి, శివునకేను బ్రణుతులనుజేయువాఁడ. 3

తే. ఇఁక ననన్యాదృశంబయియెసఁగునెవని, శక్తియైశ్వర్యమెవనిదిసర్వగంబు స్వామియైవిభుఁడై జగంబోమునెవఁడు,అట్టిశివుని భజింతు నేనన్యహాంబు4

తే. ఆయజుని విశ్వకర్మనునవ్యయాత్మ్ను,శాశ్వతుని శివు శ్రితలోకశరణు శర్వు నమ్మహాదేవు వరదుమహాత్మ్నాత్మఁ,గోరిపూజింతుఁగోక్కులుగొనలుసాగ

వ. ఇట్లు వాఙ్మయోపాస్తిఁ బొనరించి శౌనకాది మహామునుల కిట్లనియె.

చ. మునుజిరకాలమందుఁ గడు పూర్వపుఁగల్ప మతీతమైన నం
తన మతినూత్నకల్పమిది తారసిలంగఁ బ్రవృత్తమయ్యె నం
దనువుగ సృష్టికార్యమిఁక నయ్యెడ బోద్ధలుగాఁదనర్చు స
న్మునివరులందు నెక్కుడుగఁ బుట్టె వివాదమొకండు బిట్టుగన్. 7

—* మునులు-బ్రహ్మజిజ్ఞాసులై చతుర్ముఖునియొద్దకుఁ బోవుట *—

చ. ఇది పర మిద్ధికాదనుచు ♦ నెంతయు భూరివివాదశీలులై
వదలక తత్త్వవస్తువును ♦ బ్రౌఢి నిరూపణసేయలేక య
ప్పదనున నంద జోకయయి ♦ బ్రహ్మపదంబను జేరఁబోఁగఁగా
మదినిఁ దలంచి మేరుగిరి ♦ మధ్యమశృంగముఁజేరి యందొగిన్. 8

వీ. సిద్ధచారణయక్ష ♦ సేవితంబగు దాని, ఘనవర్ణమయగహన్ ♦ గలుగుదాని
శుకపికశారికా ♦ సుస్వనంబులదాని, కలహంసయూథముల్ ♦ గలుగుదాని
మరసరోవర ♦ స్తోమంబెసఁగు దాని, స్వర్ణకీకూలమై ♦ పరఁగుదాని
మత్తభ్రమరదీప్య ♦ మానతరులదాని, తరుణార్కసద్మమై ♦ తనరుదాని

గీ. వేదభూమవరీతమై ♦ వెలయుదాని, దురితపరుల కగమ్యమై ♦ తోఁచుదాని
సన్మునికదంబకంబుల ♦ జానమీఱు, దాని బ్రహ్మవనంబున ♦ దటిసిమునులు. 9

గీ. ఆ వనముమధ్య సుందరం ♦ బై తనర్చు
నొకఁడు పురము గలదు నూరు ♦ యోజనముల
పొడువు పదియోజనమ్ముల ♦ వెడలుపును గ
లిగి వసిఁడిమాడుగుల బారు ♦ లొగివెలయఁగ. 10

వ. అందు

గీ. స్ఫటికమణిమయమై యూర్ ♦ సముఁ జేలి
హేమముగ నొప్పు నొక సము ♦ దారహార్మ్య
రాజమున హేమరాజీవ ♦ రాజదగ్ర
పీఠమునఁ గనకాద్రినా ♦ వెలయువాని 11

క. దివ్యధవళ వదనుఁడై, దివ్యకుసుమదామనిచయ ♦ దీప్తనుఁడై
దివ్యానులేపనుఁడై, దివ్యరుచిప్రచయభూరి ♦ దిగ్దుండగచుఁన్. 12

గీ. దేవఋషిగణస్తుతులచేఁ ♦ దేజరిల్లు
వానిఁ బ్రభయట్టి చామర ♦ పాణియైన
వాణితో సేవితుండగు ♦ వాని నజునిఁ
గాంచి సాష్టాంగపడి ప్రొక్కి. ♦ రరము భక్తి. 13

—* మునులు బ్రహ్మను నుతించుట *—

క. మూఁగురు మూర్తుల రూపున, భాగుగ సర్గస్థితిలయ ♦ వైఖరులను బలి
రాగిలుచుఁ గూర్చువ్రధికి వ, చోగురుతన్ బొల్చుదొరకు ♦ జోతలివెయగున్.

అ. ఆ ప్రధానతనున ♦ కాప్రధానక్షోభ, కున కిరువదిమూఁడు♦గు వికృతులను
దెందినను వికార♦మొందని యట్టివా,నికిఁ బురాణపురుష♦నకిదె నుతులు. 15

క. పరమాత్మకు బ్రహ్మకు భా, సురసర్వజగత్పదార్థ♦నుచిరశీలా
కరునకు జగన్మయున కిదె, పరఁగ నొనర్చెదము భక్తి♦వందనశతముల్. 16

క. మించుగ జగంబులను సృ, ష్టించియుఁ బెంచియు హరించి ♦ చేవయెసఁగ రా
ణించుచు నున్నను నిను భా,వించఁగ లేమైతి మకట! ♦ బిట్టగుమాయన్ 17

గీ. అని నుతించుచు నున్న య♦మ్మునులఁ జూచి
వనజసంభవుఁ డనియెఁ దా♦పసవతంసు
లార! మీరంద ఱిచటికిఁ ♦ జేరినట్టి
కారణంబేమొ చెపుఁడన్న♦ గడఁగి వారు. 18

క. కంజోద్భవునకు నెంతో స,మంజసముగ మరలఁ మొక్కి♦యతిశయభక్తి
సాంజలిబంధంబుగ నిటు, లం జనవునఁ దెలిపి రాత్మ♦లన్ గలకుందున్. 19

ఉ. దేవర! యంధకారమున ♦ దెంపనునట్టిది లేకయుండి యే
వేవో యనేకవాదముల ♦ నిచ్చలు సల్పుచునుందు మజ్ఞత
నీవు జగన్నిదానుఁడవు ♦ నేతవు ధాతవు సర్వకారణం
బీవిధ నీవెఱుంగనిది ♦ యెందును లేదొక యించుకేనియున్. 20

ఉ. ఎవ్వఁడు సర్వభూతముల ♦ కెల్లఁబురాణుఁడుగాఁ దనర్చు? నిం
కెవ్వఁడు శాశ్వతుండు? పర♦మేశ్వరుఁ డెవ్వఁడు? నిత్యశుద్ధుఁడౌ
నెవ్వఁడు? చిత్రకృత్యముగ ♦ నెవ్వనిచే జనియించె నీజగం
బెవ్వనియందు సర్వము ల♦యించునో? మాకెఱుఁగంగఁ జెప్పుమా! 21

క. ఎవనికి వశ్యులగు నీ,వివిధములగు భూతములును ♦ వినియోజకుఁ డిం
కెవఁడగు సర్వమునకు నా,యవికారునిఁ జూచు చెట్టు♦లజ! తెల్పఁగదే! 22

—* బ్రహ్మదేవుఁడు మునులకుఁ బరతత్త్వంబును జెప్పుట *—

క. అనియిట్లడిగినఁ బద్మజుఁ, డనఘుల నమ్మునివరులను ♦ నబ్జముఖీ న
వ్వును దొలుపు వీడుణంబుల,గని తడవాత్మమునినోజఁ♦గాంచి'శివుఁ'డనెన్. 23

శా. అనియు నానందకలితస్వాంగుఁ డగుచు
దోయలినిఁ జెంది యిటులనే ' దోయజజుఁడు
సకలజగదంతరాత్మయౌ ' శర్వవిభవ
మరసి చెప్పెద వినుఁడు సత్యముగ మునులు! 24

తే. వాఁక్కులెచ్చోటనుంచి భావంబుతోడ, మరలు నెవ్విధి నిర్ణయింపంగదక్కు
యెవనియానందమెఱిగినయిద్ధమూర్తి, యెందునుండియుభయ మొందఁడెప్పుడేని 25

ఉ. ఎవ్వనిచేత నీయఖిల ' మీవిధివిష్ణులు రుద్రశక్రులున్
జివ్వునఁ బంచభూతములు ' శ్రీయలరారెడు నింద్రియంబులున్
నివ్వటిలంగ నాదిఁదగిఁ ' నేటగుకారణకోటికెల్ల దా
నెవ్వఁడు కారణంబయి రహించునొ శంభుఁడు మింటిమధ్యలోన్. 26

క. ఎవఁడు గనె సుతుని ననుఁ మొద, లెవఁడిడె జ్ఞానంబునాకుఁ హెచ్చుగనిటులిం
కెవని ప్రసాదంబున నీ, శవినుతమగు బ్రహ్మపదముఁ గాంచితి నేనున్ 27

క. ప్రాణువలె నిశ్చలుండై, మానుగ నెవఁ డొకఁడు గగన మధ్యవసించున్
బూనిక నీయఖలంబును, బూనె మహాత్ముఁడెవండు ' పూర్ణముగాగన్. 28

చ. ఎవఁడొక బీజముఁ ధర న ' నేకవిధంబులఁ బుట్టఁజేయు నిం
కెవఁడు సమస్తలోకముల ' నేపున గూర్చెడు బీజరాజిచే
నెవఁ డఖలప్రజాహృదయ ' మింపుగఁ జెంది కనన్ బడండొ తా
నెవఁడొకఁడట్టి రుద్రుఁడు మహేశుఁడు లేఁడు ద్వితీయుఁడెందునున్. 29

క. కాలాత్మయతముతై కడు, గ్రాలెడు కారణములను సకలముల నెవ్వం
డోలిగ ననంతశక్తి, శ్రీలలితుండగుచు నధిపసించును జేర్మిన్. 30

తే. కటికిచీఁకటి తగి పవల్గాని రేయి, గాని లేకయసత్తు సత్తేని లేని
తటి శివుండొకఁడుండె నాతండె సవిత్రి, వంద్యుఁడాతనిచేతనే ప్రజ్ఞ వెడలె. 31

క. ఆతనికిఁ గార్యకరణము, లేతతిని గలుగనేర ' వీడగునట్టిం
డాతనికి మిన్నయును లే, డాతనినిజశక్తి నిత్యమై జ్ఞానదయా. 32

క. ఈరమగు ప్రధాన మమృతా, ఈరమగు పరమాత్మహరుఁడు శంకరుఁడొకఁడే
ఈరరూప జీవుఁడగు నిది, యరసి యెఱుంగఁదగు దేవు నాత్మజ్యోతిన్. 33

క. వెలుఁగఁడుభానుం డచొచ్చట, వెలుఁగఁడు చందురుఁ డుడుగణములు విద్యుల్లతలున్
వెలుఁగవు హవ్యవహుండును, వెలుఁగడు తత్తేజమున నె వెలుఁగు నఖలమున్

క. ఒకఁడే దేవుఁడు శంకరుఁ, డకలంకాత్ముఁడు మహేశుఁడాతఁడె సేవ్యుం
డికఁ నావరమునకన్న న, ధికమగు పద మొండులేదు । తెలియుం డీరల్. 35

క. ఆతని ధ్యానమువలనను, నాతని యోజనమువలన । నాతనితత్వం
బూతగ దెలియుటవలనను, నాతనిమాయ యది దొలఁగు । నవని నరునకున్

ఉ. అందరికన్న మీఁదఁదగు । నావసథంబున నుండువాఁడు బి
ట్టందరియందు నుండెడు మహాత్మకుఁ డెల్ల నెఱింగినట్టివాఁ
డందిక షడ్వికారమయమైన జగంబునకెల్ల వల్లభుం
డండతెఱుంగుఁడీరు పరమాత్మని నిట్లు మహాముసీశ్వరుల్! 37

గీ. ఉత్తరోత్తరభూతాళి కుత్తరుఁడు ని, రుత్తరుండును నానంద । రుచిరభూమి
ప్రభుఁ డరయ ననవచ్ఛిన్నవైభవుండు, నైజశక్త్యమృతాస్వాదనరసికుండు

గీ. అవిరతానందభూరిరసైకమాత్ర,రందసందోహభోగమిళిందమూర్తి
అఖిలజగదండపిండక్రియాపతురుఁడు, అరయ స్వేచ్ఛానియుక్తచరాచరుండు

క. ఈతఁడె యాది జగంబుల, కీతఁ డనంతుండు పరముఁ । డీతఁడె నాథుం
డీతఁడె స్వతంత్రుఁడెంతయు,నీతఁడె పరిపూర్ణమూర్తి । యెఱుఁగుఁడిరమునుల్!

గీ. ఇఁకను నెక్కుడుభక్తిచేనీశ్వరుండి,తండు పొడమూపుఁగానివే।యొండువిధము
తోడ నెప్పుడుఁ గనరాఁడు।దొడ్డతపసు, లేని దానంబులేని యవ్వాని కొఱకె.

గీ. శివునిరూపంబు త్రివిధమై।చెలఁగు స్థూల,సూక్ష్మపరభేదములతోడ।స్థూలమస్మ
దాదిదృశ్యంబుసూక్ష్మమా।యలఘుయోగిదృశ్యము పరంబు నిత్యమై।తేజరిల్లు

వ. ఆ పరరూపంబు జ్ఞానరూపం బానందమయం బిఁక పరమేశ్వరనిష్ఠులును దద్వ్రతపరాయణులునగు నప్సారమేశ్వరులచే నద్ది చూడంబడు నట్టివారు ముక్తులని యెఱుంగుఁడు.

గీ. భక్తిపొడమును శివుని దీవ్యత్ప్రసాద,మున నది జనించు శివుని ప్రభూతభక్తి
బీజ మంకురమున నట్లు । బీజమునను,నంకురంబు జనించెడు । నవనియందు.

వ. సర్వంబులగు నర్థసిద్ధులు ప్రసాదపూర్వికంబులగు నందుచే సకలసాధనంబులు శివప్రసాదంబుచేత సాధింపఁజెల్లు ప్రసాద సాధనంబె పరమధర్మంబని వేదంబునఁ జూపఁబడినది. 45

గీ. అధికధర్మపరుండైన।నఘము పొలియు. గలితమలుఁడగు విజ్ఞాన।కలితభక్తి
సాంబశివునందఁ బొడము దృఢంబుదాన, జగతిభావసమేత ప్రసాదమమరు.

ఆ. ఆ ప్రసాదమునను ♦ నఖలకర్మత్యాగ, మొనరు నది స్వరూప ♦ మునను గాదు
ఫలము గూర్చియుగును ♦ ఫలపరిత్యాగము ను మహేశధర్మ♦మనువు పలికెను.

వ. ఆదియు గుర్వపేక్షంబగియు దదనపేక్షంబగియు రెండు తెఱంగుల నొప్పు నం
దనపేక్షంబుకన్న సాపేక్షంబు శతగుణాధికంబు ఇట్టి శివధర్మాన్వయంబున
శివజ్ఞానసమన్వయంబును సద్దాన సంసారదోషదర్శనంబును దాన విషయవై రా
గ్యంబున, వైరాగ్యంబున భావశోధనంబును- భావశుద్ధునకుఁ గర్మయందుఁ
గాక ధ్యానమందు నిష్ఠయును జ్ఞానధ్యానయుక్తుడగు పురుషునకు యోగలబ్ధి
యును, యోగంబున నుత్తమ భక్తియును ననంతరంబునఁ బ్రసాదంబును,
ప్రసాదంబున మోక్షంబును ప్రాప్తించు ముక్తుడగువాఁడు శివసముండగు
ననుగ్రహ ప్రకారక్రమంబిట్లు మీకుఁ జెప్పఁబడియె. 48

గీ. ఎట్టి యోగ్యతగలిగిన ♦ నట్టనుగ్ర
హముగలుగు బూరుషునకు గర్భముననున్న
వాఁడు ముక్తుడగు మతొక్క♦వాఁడపుట్టుఁ
జెందినంతనె మోక్షంబుఁ ♦ జెందు మునులు! 49

శ. శాలుఁడు తరుణుఁడు ముదకరుఁడు, కాలునిసరకమునను న్నఖలుఁడును దిర్య
గ్జాలములోఁ బ్రాణియునున్, మీఁగ ముక్తిఁగొను శివుని ♦ మేలిమిశరుణన్

క. స్వపదత్యయమున జనుఁడిఁక, నవరపదంబొంది మోక్ష♦మందు నొకఁడు ఖ్రీ
ణపదుఁడయి మతొకజన్మము, విపులమతులా! జెందిమోక్ష♦విభవమునొందున్

గీ. ఊర్ధ్వలోకంబులొంది యం♦దుండియుండి
యొకఁడు మోక్షంబుఁదడవుగ♦నొందఁగలఁడు
యిట్లనేక ప్రకారంబు♦లెసఁగ జేసి
యల్లమోక్షంబుఁజెందెద ♦ రరయు డీరు 52

వ జ్ఞానభావానురూపంబగు శివప్రసాదంబునఁ మోక్షంబు లభించు వేతొక్క
మార్గంబులేదు 53

ఉ. కావున మీరలెల్లరును ♦ గారుణికాగ్రణియైన యమ్మహా
దేవుని సుప్రసాదమును ♦ జేకుఁడనొందఁగఁ గోరి వాఙ్మనఃశ్రీవేయంగ బుత్రకులు ♦ చేడెలుఁగూడి శివున్ మహేశ్వరున్
భావనజేయఁ డెల్లవుడు ♦ భక్తినొనర్పుఁడు లొల్వుఁడీ రహిన్. 54

గీ. దీర్ఘసత్రమొకఁడు ♦ దివ్యవర్ష సహస్ర, శముగఁ గూర్చుఁడుఁగడకు నాదు
సెలవుతో మరుత్తు♦చేరరాఁగలఁ డతం, డానతిచ్చుశేషు♦మా లెఱుఁగు. 55

క. అటుమీఁదవారణాసీ, పుటభేదనమునకుఁ బ్రీతి ♦ బొం డాశితలం
పటుఁడగు విశ్వేశుం డ, చ్చోట నీశ్వరితోడనుండు ♦ శుభకరుఁడగుచున్. 56

గీ. అందు నక్కజమును గాంచి ♦ యవల నాదు
సన్నిధికిఁ జేరరండు మో♦క్షంబు చంద
మంతయును జెప్పెదను నొక్కఁ♦డైన జన్మ
మందె మోక్షంబు దొరకు మీ♦యంజలి యెడ. 57

—* నేమిషతనంబున వసంబు నైమిశారణ్యసంజ్ఞన్ దాల్చుట *—

వ. మనోమయచక్రంబొకండు నిర్మించి యిదియె విమువన్నా నద్దాని నేమి యెచ్చ
ట్రవాలునో యద్ది పావనంబగు తపోయోగ్యప్రదేశంబని యెఱిఁగి యందు
వసించి సత్రంబు సల్పుఁడని యట్లు చక్రంబునిర్మించి విడిచిననంత మునులెల్లఁ
బితామహునికిఁ మొక్కి సెలవొంది చక్రంబు వెంటనడచి రయ్యది యొకవిమల
స్వాదుపానీయశోభితంబగు నొకదివ్యవనంబున నొక్కశిలాతలంబున నెమి
వ్రాలి యొరగిన నలుఁ సెలవుచొప్పున మునులందు వసించిరయ్యది నైమిశవ
నంబని పేరొందె. 58

క. పదునెనిమిది ద్వీపంబులు, పదవిగనేలిన పురూర♦వస్సామాట్టా
పదమున యూర్వశీలీలా, స్పదుఁడయ్యెను దైవయత్న♦పరతంత్రుండై. 59

ఉ. ఎచ్చట మున్ను విశ్వసృజ ♦ లింపుగ సత్రముఁగూర్చిరో మఱిం
కెచ్చట వేదవేత్తలు జ♦యింతురో వేదబహిష్కృతావళిన్
హెచ్చుగ వేదవిజ్ఞుఁడు ♦ లెచ్చట వేదవిధుల్ పొనర్తురో
యచ్చటఁజేరి మానివరు ♦ లాఁదటఁగూర్చిరి సత్రయాగమున్ 60

గీ. స్ఫటికమయపర్వతాశ్మ్ర♦సరదమృతని, ర్ఝాంబురమ్యం బతిరసఫ♦లాగమంబు
వ్యాలసత్వంబు లుఁడని♦మేలివనము, మునులతపసుల కుచితమై♦తనరెమిగుల. 61

గీ. అట్టినుస్థలమందు ది♦వ్యఋషు లందఱ, ఁబిలసి సత్రంబు నారంభ ♦ మొనరఁజేసి
సంతతంబు శివార్చన♦సలుపుచును స, మాప్తిచేసిరి దక్షిణా♦చాలనొసఁగి. 62

—* బ్రహ్మోజ్ఞచే మునులయొద్దకు వాయుదేవుఁడు వచ్చుట *—

గీ. అంత బ్రహ్మోజ్ఞనొంది మ♦హాబలుండు, వారిఁజేరుటయును న♦మ్మారుమురిసి
యెదిరిలొని వందనముచేసి♦హేమమయువు, విస్తరంబొసఁగిబల్♦వేడ్కమిగుల

క. ప్రాణాదులచే నిఖల, ప్రాణుల సర్వాంగములను ♦ భాస్వద్దీప్తులన్
బూనఁగఁ బ్రేరణచేసెను, వాని శరీరములఁ దాల్చు♦వాని మహత్మున్. 64

క. చదలున బుట్టినవానిన్, బొదలఁగ శబ్దంబు స్పర్శ♦మును గలవానిన్
వదలక తనయం దగ్గిని, నొదవించెడువాని నెందు ♦ నుండెడువానిన్. 65

గీ. బ్రహ్మదేవుని శిష్యుఁడై♦పరఁగినట్టి, వాని నణిమాదిశిద్ధుల♦చే నితాంత
మలరువాని నటకువచ్చి ♦ నట్టివానిఁ, బూజచేసిరి ప్రియమంది♦మునితిలకులు.

—* మునివాయుదేవసంభాషణము *—

వ. అంత గంధవహుండు మునులన్ గలియన్ గని పరితోమంబున నిట్లనియె.

చ. కుశలమె మీకు నందఱకు ♦ గొప్పదనర్చిన నిమ్మఖంబునన్
బిశితభుగగ్నిఁబొదవి ♦ విఘ్నములన్ బొనరింపకుండిరే
వసులయి దేవతాపితృల ♦ వాసిగ నర్హగతిన్ భజించి కీ
ర్తిశమగు చెట్టలేకయె వి♦ధిన్ బొనరించినవారె సత్కృతున్. 68

వ. వెండియు సకాలానంతరం బిపుడు మీ రేమిసేయుఁ గడంగియుంటిరి చెప్పుఁడన్న
వాయుభట్టారకునకు మునులు సంతసంబుతో నిట్లనిరి. 69

శా. మాకెల్లన్ గుశలంబు సేకుఱెఁ గడున్ ♦ నూన్యత్వమున్ మాతప
శ్శ్రీకిన్ జెందె మహాత్మ! నీవిటకు మా♦ప్రేయార్థివై వచ్చుటన్
లోకేశుండగు పద్మసంభవుని ము♦ మోఁదించి పూజించ ను
శ్లోకుం డాతఁడు మమ్మ మెచ్చి యనియెన్ ♦ శుభ్రాంతరంగంబునన్. 70

గీ. దీర్ఘసత్రంబుఁ దొడరి యి♦ద్దేవదేవు, పరమకారణు రుమ్ని ♦ భక్తిఁగొలుచు
నాముఖానంతరమున మ♦హాబలుండు, మిమ్మఁ జేరి విజ్ఞానంబు ♦ మీకొసంగు.

క. అనిచెప్పిన మేమందఱు,మును దోయజసంభవునకు ♦ మ్రొక్కి వెడలి యీ
ఘనశైవనమున సవ,మును బొనరించితిమి యబ్ద♦ముల నొకవేయిన్. 72

గీ. అజునినుడి తీరు మీ రిట ♦ శరుగుదెంచి,తిరి మతోండిఁక లేదెద్ది♦త్పట్టునాకు
మీవలనఁ దెందువారమ♦మేయతేజ!, జ్ఞానబోధంబనిన జగ♦త్ప్రాణుఁడలరి.

వ. మీకెద్ది ప్రమ్మస్యంబెద్ది సంసిద్ధంబది యడుగుఁడన్న మునులు వాయుదేవున
కిట్లనిరి. 74

గీ. ఈశ్వరజ్ఞాన మెట్టుల ♦ నెఱుకఁ జెంది
తరయ నవ్యక్తజన్ముఁడౌ ♦ యబ్జభవుఁడ
కెట్లు శిష్యుఁడ వైతివి ♦ యెఱుఁగఁ జెప్పు
మయ్య! మాకందఱకు మహా♦త్మ్య! ముదమున. 75

గీ. అని యడుగ వారలకు వా♦యువనియె శ్వేత
లోహితంబగు కల్పంబు ♦ లోన మున్ను
నాచతుర్వదనుండు స♦ర్గాభిలాషఁ
జేసి తపియించె నెంతయు ♦ వాసిమీఱ. 76

క. ఘనమగు నాతపమున విధి, కనువుగ శంకరుఁడు శ్వేతుఁ♦డనుమునియై ద
ర్శనము నొసఁగి గాయత్రీ, మనువును విజ్ఞానధనస♦మస్తము నొసఁగెన్. 77

గీ. దాన విజ్ఞాన మొందిన ప♦ద్మజుఁడు సర్వ, భూతములను జరాచరం♦బుల రచించె
దేవదేవునివలన నెం♦తేనిబడసి, నట్టిజ్ఞానామృతము నాకు♦నర్థినొసఁగె. 78

వ. అనిన మునులిట్లనిరి.

గీ. ఎట్టిజ్ఞానంబు నొసఁగె ధృ♦తిహీనుఁడు నీకుఁ
దథ్యమగునది యెఱిఁగింపు ♦ తత్త్వతిలక!
యెందు నిష్ఠనుబొనరించి ♦ యీజగమునఁ
బురుషుఁడు సుఖంబుఁ జెందును ♦ పుణ్యమూ ర్తి!

వ. అనిన వాయుదేవుం డిట్లనియె

—♦ వాయుదేవుఁడు మునులకుఁ బశుపాశపతి స్వరూపంబుఁ జెప్పుట ♦—

క. పశుపాశపతిజ్ఞానము, విశదంబుగఁ బడసినాఁడ ♦ విధివలన మునుల!
విషయంబుదీఱ నాయెడ, వశులైకడు నిష్ఠసేయ ♦ భావ్య మమరున్ 80

గీ. అవని నజ్ఞానజన్యమై♦నట్టిసుఖ, మెల్ల జ్ఞానోదయంబున ♦ నింకిపోవు
పరయ వస్తుపరిచ్ఛేద♦మగును జ్ఞాన, మట్టివస్తువు త్రివిధమై ♦ యలరుమునులు!

గీ. అజడముజడంబువానిని♦యంతయనియు, పశువు పాశము పతియని♦పరగుమూఁడు
నక్షరంబు క్షరంబు క్ష♦రాక్షరపర, మనియు నవె చెప్పఁబడియె వి♦జ్ఞానచేత

క. అరయఁడు పశు వక్షరమగు, క్షరమగు పాశంబు తాప♦సతిలకులు క్షరా
క్షరపరమగు పతియన నమ్మరుత్తు కిట్లనిరి మరల ♦ మౌనిశ్రేష్ఠుల్. 84

గీ. ఎద్దిఱరో మఱురంబిఁక ♦ నెద్దిఁయీద్వ
యిఁబరమెద్ది యన నతం ♦ డిట్టులనియె
ప్రకృతి ఱరము పురుషుఁ డఱ ♦ రంబు వానిఁ
బ్రేరణముసేయు బరముఁడు ♦ విశ్వవిభుఁడు. 84

వ. అనిన మునులిట్లనిరి.

గీ. ఏదిప్రకృతి యది పురుషుం ♦ డెవఁడు వీని, కరయ నెద్దాన సంబంధ ♦ మమరు నెవఁడు
ప్రేరకుండగునీశుండు ♦ ప్రియముతోడఁ, దెలియఁజెప్పుమనంగన ♦ నిలుఁడనుడివె

క. మాయయె ప్రకృతి వినుం డ,మ్మాయావృతుఁడా పురుషుఁడు ♦ మలకర్మలచేఁ
జేయంబడు సంబంధం, బాయాశుఁడు ప్రేరకుండు ♦ నగు శివుఁడు మునుల్! 86

వ. అనిన మునులిట్లనిరి.

గీ. మాయయనఁనది యెద్ది య ♦ మ్మాయచేత, నెట్టిరూపంబుతోడుతఁ ♦ జుట్టఁబడియె
పురుషుఁడామల మెట్టిది ♦ వరఁగెనిట్లు, శివుఁడెవఁడుచెప్పుమా! ♦ మాకుఁ ♦ సేవ్యమూర్తి!

వ. నావుడు వాయుదేవుండిట్లనియె

—* వాయుదేవుఁడు మునులకు మాయాస్వరూపంబుఁ జెప్పుట *—

గీ. మాయయన శివశక్తియ ♦ మ్మాయచేతఁ, జుట్టఁబడియెఁజిద్రూపుఁడు ♦ సొంతమైన
మలమెయాచ్ఛాదకంబయ్యె ♦ మఱియిశుద్ధుఁ, డాశివాస్వరూపుండరఁ ♦ యంగఁదగును

వ. అనిన మునులిట్లడిగిరి.

గీ. వ్యాపియగువాని నెట్లు మా ♦ యయ యది యావ
రించు నెకాకారణమున నా ♦ వృతి పురుషున
కేటికింతయు నయ్యది ♦ యెట్లుపాయుఁ
గడఁగిచెప్పుము మాకు ని ♦ శ్శ్రమముగ దేవ! 89

వ. వాయుదేవుం డిట్లనియె

గీ. వ్యాపినైనను గలుగు నా ♦ వరణమిఁకను
నెందునఁ గలాదివ్యాపియై ♦ యెసఁగుచుండు
హేతువగు కర్మభోగార్థ ♦ మిఁక మలక్ష
యంబుననుగది దొలఁగు ధృ ♦ వంబుగాను 90

వ. మును లిట్లనిరి.

తే. ఎడియుగుఁగలాది? యక్కర్మ మేది? యేది
మొదలుగాఁగల? దెయ్యది తుదఁదనర్చు
నట్టి దిఁక దీని ఫలమేది? యాశ్రయ మెది?
యెందు కీభోగ మాభోగ్య మేదొ చెపుము! 91

వ. మఱియు మలత్రయంబునకు హేతు వేది? క్షీణములుండగు పురుషుం డెట్లు
లుండు నెఱుంగఁజెప్పు మన్నఁ బవమానుం డిట్లనియె. 92

—* వాయుదేవుఁడు మునులకుఁ గలాపంచకంబు నెఱింగించుట *—

తే. కలయు విద్యయు రాగంబు కాలమును ని
యతియు ననునైదు నవ్వి కలాదు లనుచు
ఖ్యాతిఁజెందెఁ బురుషుఁడు భోక్తయన నెగడెఁ
గర్మమనఁ బుణ్యపాపాత్మకం బరయుఁడు. 93

తే. ఆది యనాది నిజమలభోగాంతమై త
నర్చు సుఖదుఃఖఫలక మజ్ఞానవేష్టి
నాత్మసంశ్రయ మిఁక భోగమగును గర్మ
నాశమునకయి తెలియుండు జ్ఞానధనులు! 94

వ. భోగ్య మవ్యక్తంబు బాహ్యాంతఃకరణద్వారంబగు శరీరంబే భోగసాధనంబు.
భవాతిశయలభ్యంబగు ప్రసాదంబుచే మలత్రయంబగు. క్షీణములుండగు పురు
షుండు శివసముండనిన మును లిట్లనిరి. 95

ఆ. అక్కలాదులైన నైదుతత్వముల ప్ర, త్యేక మొప్పుకర్మ మెద్దియాత్మ
పురుషుఁడనుచు నిఁకను భోక్తయనుచును నెన్నఁదాన నేర్పడును సదాచరిష్ణు! 96

వ. అవ్యక్తంబే స్వరూపంబుగనుండు, ఎట్టియాకారంబుచేఁ గర్మఫల మనుభవిం
పం గలండు, మఱి యిఁక శరీరంబనిన నెట్టిది యనినఁ బ్రభంజనుం డిట్లనియె.

—* వాయుదేవుఁడు మునులకుఁ గలాపంచకస్వరూపంబుఁ జెప్పుట *—

తే. దృక్క్రియావ్యంజకములు విద్దెయుఁ గలయును
రాగము ప్రవర్తకమయి పరగెడుఁ గాల
మగు నవచ్ఛేదకంబు నియతి నియామి
కయగు నరయుఁడు మానిపకాండులార! 98

వ ఇట్లు గారణంబగు నవ్యక్తంబు త్రిగుణజనకం బిద్దానినే తత్వశాస్త్రవేత్తలు ప్రధానంబనియుఁ బ్రకృతియనియుఁ జెప్పుదురు. మఱియు నీయది యనభివ్యక్త రూపం బైనను గలావశంబున నభివ్యక్తంబగు. ఇట్లు సత్త్వరజస్తమోగుణములఁ ద్రివిధమై సుఖదుఃఖవిమోహాత్మంబు కర్మఫలంబు ననుభవించును. 99

—* వాయుదేవుఁడు మునులకు గుణత్రయస్వరూపంబుఁ జెప్పుట *—

కీ. సత్త్వము రజంబుఁ దమమునా ♦ జను గుణత్రి
యము ప్రకృతిసంభవంబయి ♦ యలరు నిదియుఁ
బ్రకృతియందున సూక్ష్మరూ ♦పమున నుండుఁ
దిలలయందెట్లు తైలంబు ♦ వెలసియుండు. 101

వ సాత్వికి యూర్ధ్వగతియుఁగను దామసి యధోగతియుఁగను రాజసి మధ్యమ గతిగను జెప్పఁబడుచున్నవి. 102

కీ. వినుఁము శబ్దాదులైదును♦బుద్ధ్యాదులు
గాఁగఁదగు నైదుభూతములో ♦ గడిమమెఱయు
జ్ఞానకర్మేంద్రియములు మ♦నంబు బుద్ధ్య
హంకృతులును ప్రధాన మ♦వ్యక్తమగును. 103

వ, మఱియు నది కారణదశాపన్నంబై యవ్యక్తంబనియును గార్యదశాపన్నంబై ఘటాదివలె శరీరాది యగును. 104

కీ ఘటముమున్న గుశార్యంబు♦గడఁగిమృత్తు, మున్నుగాఁగలయవ్వాని♦కన్నభిన్న మెపుడుగానట్లువ్యక్తమౌ♦నీశరీర, మల్లయవ్యక్తమునకు నన్యంబుగాదు. 105

వ, అందువలన నవ్యక్తమునే ముఖ్యకారణంబుగఁ దెలియుఁడు. ఇట్లు నాయవ్యక్తమే యాధారంబుగాఁగల శరీరంబు భోగసాధనం బనిన మునులు బుద్ధీంద్రియ శరీరంబులకన్న భిన్నమైన యాత్మ మెద్ది? అయ్యది యట్టులుంటకు హేతువెద్ది యనిన వాయుభట్టారకుం డిట్లనియె. 106

—* వాయుదేవుఁడు మునుల కాత్మస్వరూపంబును జెప్పుట *—

గీ. వినుఁడు బుద్ధీంద్రియశరీర ♦ భిన్నమయి వి
భువునయిధువంబగుచు నాత్మ ♦ పొలుచు నొకఁడు
అందు హేతువు దుర్విభా♦వ్యముగఁ దెలియుఁ
డఖలవేదములే గొండాడు ♦ నాత్మఁగుఱిచి. 107

గీ. సర్వమాత్మనుగొలుచు నా♦సర్వమందు, శాశ్వతంబయివ్యాపించి♦చక్రనుండు
నాత్మమటులైన నెవ్వరి♦కైన నెందు, వ్యక్తమయిచూడఁబడదు తా♦వసతిలకులు!

క. కాదిది స్త్రీయుం బురుషుఁడు, గాదు నపుంసకముగాదు ♦ కరమూర్ధ్వమునన్
లేదిఁక నెక్కుడుక్రిందన్, లేదడ్డంబయినచోట ♦ లేదు మునీంద్రుల్ ! 108

గీ. ఆరయ శరీరముల నళ♦రీరమగుచుఁ, జలములందును నెల్లెడ ♦ స్థాణువగుచు
మరుఁగకున్నట్టియాత్మను♦జూచు నెవుడు, ధీరుఁడైననరుఁడు జ్ఞాన♦దీప్తిచేత.

క. వలుమాటలేల! వినుడీ!, యలవురుషుఁడు దేహమన్నుఁడని తెలియుం డ
ట్టులగాక దేహమేయని, తెలిసినవాఁ డెవుడు నిజము ♦ తెలియనివాఁడో.

గీ. ఆపదలకెల్ల బీజమై♦యమరు స్వీయ, కర్మమునఁగూడి నరుఁడు దుఃఖంబుసుఖము
ననుభవించునుమూఢుఁడై♦యరయుఁడీరు, మానులార!మహాతమో♦ధానులార!

క. నీటఁ దడుపంబడిన భువి, నీటుగ మొలకెత్తఁజేయఁ♦నేర్చునొ యిటులన్
గాటమగు నజ్ఞతావర, పాటిన్ గర్మంబు దేహ♦వర్గముఁ గూర్చున్. 113

గీ. మిగుల సుఖమొయ్య నట్టియుఁ ♦ దెగులు కెవ్వ
డాటపట్టయినట్టియు ♦ నంతకునికిఁ
జేర్చునట్టియు మునుఁగడ♦చినవి గడవఁ
దగు♦తనువు లాత్మకమరు సం♦తతము వినుఁడు! 114

వ. శరీరంబులు జీర్ణంబులగుచుండ రానురా నీయాత్మ కెచ్చటను వసతియు
లభింపదు. 115

గీ. ఆత్మమిది పెక్కుతనువుల♦నావరింప, బడుచువిడువబడుచునుండుఁ♦బరఁగ నెవుడు
చంద్రమండల మెట్లాక♦సంబునందుఁ, దరళధారాధరావళిఁ ♦ దగిలియుండు.

గీ. వీనికై యొకఁడుండఁడు♦వీఁడొకనికి, నై వసింపఁడు బందుగు ♦ లాత్మసుతులు
జాటయందుగలియుదురు♦పథికులట్ల, వృథగ మోహంబుఁగాంతురు♦విత్తములను

కీ. కడలియం దెట్లు కట్టలు ♦ గలిసి మెలఁగి
యంత నొకపరి యెడఁబాయు ♦ నట్లె యవని
భూతములుగూడు నెడఁబాయుఁ ♦ బొందుమాలి
యెఱుఁగుఁ డిట్టులు బ్రహ్మము♦నీంద్రులార! 118

కీ. అతఁడునూచు శరీరంబు ♦ నవిరతంబు, నాతనిన్ జూడదు శరీర♦మాతనిఁ శ
రీరమును బరికించు ♦దారుఁ డీశు, డాయిరువురీశుఁగనఁజాల♦రరయుఁడీరు.119

కీ. బ్రహ్మదేవుఁడుమొదలు స్థా♦వరమువఱకు
బశువులుగఁ గీర్తితంబులై ♦ పరఁగుచుండు
రిట్టి పశువులకెల్లను ♦ నిది నిదర్శ
నంబుగాఁ జెప్పఁబడియె ని♦క్కం బరయుఁడు. 120

కీ. అజ్ఞుఁడై సుఖదుఃఖంబు ♦ లందుఁదాఁ బ్ర, వేశ నిర్మమములయెడ♦విభుఁడుగాక
యుండునీదేహి విభుచోది♦తుండయి ప్రతి♦వస్తునున్గానిచెందుశ్వ♦భ్రమ్ముగాని.

కీ. అనిన మునులిట్టలనరి మ♦హానుభావ!, యెవ్వఁడాపశు వాపాశ♦మెద్ది వీని
కిని విలక్షణుఁడెవ్వఁడో♦గిన్ విభుండు, మాకెఱుఁగఁజెప్పుమిపుడును♦శ్లోకతిలక!

వ. అనిన వాయుదేవుం డిట్లనియె,

— * వాయుదేవుఁడు మునుల కీశ్వరవిషయంబును జెప్పుట * —

కీ. అపరిమితరమణీయగు♦ణాశ్రయుండు, పశువునకుఁ బాశమువేయు♦పరఁగువాఁడు
విశ్వనిర్మాతయై కడు♦వెలయువాఁడు, కలఁడు పతియొక్కరుండు బ్రహ్మ♦కల్పులార!

కీ. అతఁడు లేకున్న సర్గమె♦ట్లమరుఁగనుఁడు, అజ్ఞుఁడగుపశువున జడం♦బై తనర్చు
పాశరూపప్రకృతిచేతఁ ♦ బరఁగునొక్కొ, బుద్ధిమత్కారణములే♦భూతసృష్టి.

వ. జగంబు గర్భసాపేక్షంబును గార్యంబును సావయవంబునగుటఁ దత్కర్తృ
త్వంబు పశుపాశంబులకు సంభవింప దీన నీపశుపాశపతులయొక్క సత్యంబైన
యంతరంబెఱిఁగినవాఁడు బ్రహ్మవేత్తయై ముక్తుండగును.

కీ. తిలలయందున నూనె దధిన్ ఘృతంబు
నదిని నీళుల నరణి నం♦నలముపోల్కి
జగమున నెసంగు నొక్కఁ డీ♦శ్వరుఁడు విభుఁడు
చూతు రవ్వానిఁదవసున ♦ నూనృతమున. 126

గీ. బాలవంతుండు నొక్కఁడి ప్రాణుఁడాత్మ, శక్తిబృందంబుచేత నీ జగములెల్ల
సృష్టిచేసి ప్రభుత్వంబు చేయు నెప్పు డతఁడు రుద్రుండులేఁడిఁక నన్యుఁ డెటను.

గీ. విశ్వతశ్చక్షుఁ డింకను విశ్వతోము, ఖుండునుఁ గా విశ్వతఃప్రవేష్టుండు విశ్వ
తోంఘ్రిముండునునగు మహత్కుండొకండు, పుడమిదివి నెల్లనురలను బొడమఁజేసె.

గీ. అరసి విశ్వాధికుండు మహర్షియైన, రుద్రుఁడాది హిరణ్యగర్భుని జనింప
జేసెనాతనికన్నను శ్రేష్ఠుఁడునుఁగ, నీయుఁడునులేఁడు తన్మయం బీ యఖిలము.

శ. ప్రమానుపలె నిశ్చలుండై, జానుగ నొక్కరుఁడు గడఁగి ప చదలుననుండునో
బూనిక జగములసలువఁగఁ, బూనినమాత్రమునఁ బొడము భువనములెల్లన్.

ఉ. ఎల్లెడ నొప్పునెమ్మొగము ప లెల్లెడనొప్పు శిరస్సులింకఁదా
నెల్లెడనొప్పుఁ గంధరులు ప నెల్లెడనొప్పు కరాంఘ్రి లట్టులే
యెల్లెడనొప్పు వీనులును ప నెల్లెడనొప్పెడు నీక్షణంబులున్
గొల్లగనొప్పి సర్వజన ప కోశములందు శివుండు వెల్గెడున్. 180

గీ. కనులులేకున్నఁగాంచులోకములనెల్ల, వీనులునులేక యున్నఁదా వినునఖిలము
సర్వమును నారయునతండు సర్వమతని, నారయఁగలేదువినుఁడిఁక ధీధురీణులార!

గీ. సూక్ష్మమునకన్నమిక్కిలి సూక్ష్మమగుచు, సలిలమధ్యంబునందువి శ్వంబుసృష్టి
చేసియవ్విశ్వమునుజుట్టి చెలఁగుశివుని, బహువిధాకారునెఱిఁగితా పంబువిడుఁడు.

గీ. ఈతఁడే పరదైవతం ప బీతఁడే మహేశ్వరుఁడు విశ్వకర్మ యిట్లితని నొకని
జన్మభీతులజాతుగాఁ జక్కఁదెలిసి, రుద్రుదక్షిణముఖుఁ జేరుమురు నిత్య.184

గీ. ఈశ్వరులలోన నెవఁడు మహేశ్వరుండు
దైవతములందును బరమ ప దైవమెవఁడు
పతులలోపల నెవ్వండు ప పరమపతియు
భువనవిభుని నెఱుంగుఁడా ప భూతనాథు. 185

శ. కొందఱు స్వభావమనియున్, గొందఱు కాలంబనుచును ప గొణుగుదురదియెయొ
ప్పొందెడు శివుమహిమయెయో, చందము భ్రమమొందఁజేయు సర్వజనములన్.

గీ. కారణంబులకెల్లను ప గారణమయి
సర్వభూతాంతరాత్మయై ప సాక్షియై ప
శియును నై యాత్మయందుండు ప సేవ్యు నెవ్వ
రెఱుఁగఁ జాలుదురో వారి కే సుఖంబు. 187

తే. ఎవ్వడు చర్మంబు వోలిఁ ♦ నీనభంబు
చుట్టుకొనఁజాలుదురో మనుఁజులు ధరిత్రి?
నవ్వడు శివుని నెఱుంగక ♦ యనువుమీఱి
దుఃఖమును బాయఁగాఁ జాలుఁదురు జగమున. 138

తే. బ్రహ్మముఖమున నాచేతఁ ♦ బడయఁ బడిన
పావనాశనమైన యీఁపరమగుహ్య
మిట్లు మీకెఱిఁగించితి ♦ నివుడు మీరు
శమములేనట్టి వాని కొసంగఁ దగదు. 139

వ. అట్లనంత మునులిట్లనిరి.

—* మునులు వాయుదేవునిఁ గాలస్వరూపంబుఁ జెప్పుమనియడ్డుట *—

క. కాలమునఁ బొడము సకలము, కాలమున వివర్తిఁజెందు ♦ గంధవహా! యు
కాలంబు నపేక్షింపని, దేలాటిది సుంతయెఱుక ♦ నెనఁగదుగాదే. 140

వ. మఱియును.

క. కాలాంతర్గతమై జగ, మోలిగ సర్గంబు లయము ♦ నొందుచు మిగులన్
మేలగు చక్రంబట్టులఁ, జాలఁగఁ బరివర్తనంబు ♦ సల్పుచునుండున్. 141

తే. ద్రుహిణుఁడును శేషుండు రు, ద్రుండు లాఁతి
నిర్జరులు కాలకృతమగు ♦ నియతిఁ జెంది
దాఁటఁగా వలఁతులుగారు ♦ తథ్యమిద్ది
కాలమే సర్వమున కధి♦కారియేమొ? 142

తే. అట్టి యీ కాలమెట్టిది ♦ యెట్టివాని, కిద్ది వశవర్తిగా నుండు♦ నెవఁడు దీని
వశుఁడుగాకుండుఁజెప్పము♦ వాయుదేవ!, సర్వమునుదెలిసినయట్టి♦ జాణవనుఁడు.

వ. వాయుదేవుం డిట్లనియెఁ గలకాష్ఠానిమేషాదికలాఘటితంబగు కాలంబనునది యుత్కృష్టంబగు మహేశ్వరతేజంబు.

తే. వినుఁడు సర్వచరాచర ♦ విశ్వమున కలంఘ్యమైనట్టిదియును బలమయినట్టి
దియు శివాజ్ఞాస్వరూపమై ♦ తేజరిల్లు, నద్ది విశ్వనియామకం♦బై తనర్చు. 145

క. అక్కతనఁ గాలవశమగుఁ, జక్కఁగ జగమది జగతిఁ ♦ స్వాధీనముగా
దక్కాలము శివవశమగు, నక్కాలవశత్వమొందఁ ♦ డాశివుఁ డెప్పుడున్. 146

గీ. అడ్డులేక యెసఁగు శార్వ మైన తేజ, మెలమిఁ గాలంబునన్ నెల కొలుపఁబడియె
నట్టి కాలంబు నెవఁడు ప్రజ్ఞాతిశయము, చేత మీఱఁగఁ జాలెడు క్షితితలమున

క. ఏకచ్ఛత్రంబుగ నీ, లోకంబును నెల్ల నేలు లోకోత్తుఁడున్
వీరన్ దాఁటఁగ జాలం, డీకాలముఁ గడలిదాఁటు నెట్టుల వేలన్ 145

గీ. ఎవ్వరింద్రియముల నిగ్రహించిసకల, మీజగంబునుగడిమి జయించియున్న
వారలేని జయింపఁగ లేరుకాల, మునునిఁక గాలముజయించుఁ బూనివారి

గీ. శీలమున రూపమున బల శ్రీలఁ గులము
చేతఁ జేతనుఁ డేదేనిఁ జంతసేయుఁ
గాలమిఁక నన్యమూపని గడఁగి సేయుఁ
గాలము దురతిక్రమమెందుఁ గనుఁడు మునులు! 150

గీ. యువయు ముదుసలియగు బలీయుఁడును గరము
దుర్బలుండగు భాగ్యవంతుఁడును వేద
యగును గాలవిపర్యయం బైనఁ జిత్ర
మగుఁ దదీయప్రవర్తి సంయమితిలకులు! 151

గీ. అభిజాత్యంబు బలము శీలాభివృత్తి, నైపుణియుఁ గార్యనిర్వహణక్షమములు
గావు కాలము ప్రతిబంధకముగనున్న, నారయుండెడ నిద్ధిమవార్యులార! 152

క. వినుఁడు రసాయనములునున్, ఘనమగు నౌషధములును నకాలంబున సి
ద్ధినిఁగూర్చవు కాలంబది, యనుకూలించిన ఫలంబు నందఁగఁ జేయున్. 154

గీ ఇఁక నకాలంబునను నెవ్వఁడేని సురుగఁ
డెవ్వఁడేనియు జనియింపఁ డెవ్వఁడేని
పుష్టినొందఁడు సుఖమును బొగులుటయును
గాలమునుబట్టి కలుగు నిక్కంబు వినుఁడు.

గీ. కాలమున వీచుఁ జల్లనై గాడ్పుపుడమి, గాలమున వృష్టి చేయు మేఘములగములు
కాలమున నెల్ల సస్యముల్ గమియఁబండుఁ, గాలమున సర్వజీవలోకంబు మనుఁడు

—* కాలప్రమాణములు *—

క. కావున నిట్లు కాలాత్మంబుత త్త్వంబు నిజంబుగ నెవండెఱుంగునో యవ్వాఁడు
కాలాత్మంబు నతిక్రమించి కాలాతీతంబగు పరమాత్మంబును బరికించుననిన-

నూతునకు మునులు మహాత్మా! యీకాలంబునం దెట్టిమానంబున నాయు స్సంఖ్య కల్పింపఁబడినదో సంఖ్యారూపంబగు నికాకాలంబునకుఁ బరమావధి యెద్దియో యెఱింగింపుమనుడు మునులకు నూతుండిట్లనియె-ఱనుతెప్పపాటగు కాలంబు నిమేషంబని కీర్తింపఁబడును. అయ్యది యాద్యమానం బట్టి నిమేషం బులు పదియైదైన నొకకాష్ఠయగును అట్టికాష్ఠలు ముప్పదియైనఁ గలయనఁ బడును. అవి ముప్పదియైన నొకముహూర్తం బవ్వి ముప్పదియైన నొక యహోరాత్రంబగును. ముప్పది యహోరాత్రంబులైన సితాసితపక్ష ద్వయాత్మకంబగు నొకమాసంబగును. అద్ది పితృదేవతల కొకయహోరా త్రము. మాసంబు లాఱైన నొకయయనంబగు నివ్వి రెండైన సంవత్సర మగును. ఈయది దేవతలకొకయహోరాత్రము. అందు దక్షిణాయ నంబు రాత్రియును నుత్తరాయణంబు దినంబునగును. ఇట్టివి ముప్పది యహో రాత్రంబులైన మనుష్యమాసంబువలెనే దేవమాసంబగును. ఆ దేవమాసం బులు పదిరెండైన దివ్యవత్సరంబగు నివ్విధంబున మూఁడువందలయఱువది మనుష్యసంవత్సరములైన నొకదేవవత్సరంబగును. దివ్యసంవత్సరప్రమా ణంబుచేతనే యుగసంఖ్య ప్రవర్తిల్లుచున్నది. ఈ భారతవర్షంబునఁ గృత త్రేతా ద్వాపర కలియుగంబులను నాల్గుయుగంబులు పండితులు పరిగణించిరి. అందుఁ గృతయుగంబున నాల్గువేలవత్సరంబులును నాల్గువందలేండ్లు సంధ్యాం శంబుగను దక్కిన మూఁడుయుగంబులందు నేకాపాయంబుగ సహస్రశతంబులు పరఁగుననుటచేఁ ద్రేతాయుగంబందు మూఁడువేల వత్సరంబులును సంధ్యాత దంశంబు లాఱునూఱులును ద్వాపరంబున రెండువేల వత్సరంబులును సంధ్యా తదంశంబులు నాల్గునూఱులును గలియుగంబున వేయి వత్సరంబులును సంధ్యా తదంశంబు లిన్నూఱేండ్లు నగును. ఇట్లు నాల్గుయుగంబులు పదిరెండువేల సంవత్సరంబులగు ఈచతుర్యుగసహస్రంబు కల్పంబనఁబడును మఱియు డెబ్బదియొక్క చతుర్యుగంబు లొకమన్వంతరంబగును. కల్పంబందుఁ బదు నాల్గు మన్వంతరంబులు పరివర్తనంబుసేయును ఈ క్రమముచేతఁ గల్ప మన్వంతరంబు లనేకంబులు గడిచినవి. అవ్వియండఱకుఁ దెలియనివాటను లెక్కించుటకు శక్యంబుగాని వాటను వాని నానుపూర్వ్యఁజెప్పుటకు శక్యము కాదు. 166

కీ. ఇంకను గల్పంబునునది దృష్టిగోచరమున నొక్క
పగలగు నదేవిధంబు విభావరియును

గల్పయుగ్మంబు దినమిట్లు ♦ కమలజునకు
నవి సహస్రంబయిన నబ్దమగు నతనికి. 157

తే. అందజునిపగలున సృష్టి ♦ యగును రాత్రి
యందుఁ బ్రళయంబొనరు నహరంతమందుఁ
బ్రజలు తత్సమయులును దేవ ♦ రాక్షసులును
భూతపంచకతన్మాత్ర ♦ ములును బోలియు. 158

తే. అటులె రాత్र్యంతమందు సు♦రానురులు, ప్ర
జాపతులనుఁ బ్రజల భూత ♦ సమితి దైవ
తములతోఁ సృష్టిచేయు నెంతయును ధాత
శంకరుని యాజ్ఞచేత నిశ్చలును మునులు! 159

వ. ఇట్లు బ్రహ్మయొక్క సంవత్సరంబు లేఁబదియైన నొకపరార్ధంబనియుఁ దక్కిన యేఁబది మఱియొకపరార్ధంబనియు నసఁబడును. మొత్తంబీబ్రహ్మ వత్సరంబులు శతంబైన బ్రహ్మయుర్దాయంబు సిద్ధము. అపుడు శంకరుని మాయయందు సకల లోకంబులుఁడిందు. ఇంకను బెద్దకాలంబునకుఁ దారతమ్యప్రకారంబుగ విష్ణు రుద్రేశ్వరుల కాయుర్దాయంబమరు. అటుపైన సదాశివునకు లోఁబడి కాలంబు ప్రవర్తించు సనాదినిధనుండగు సదాశివుఁడొకఁడు ఘనసన్నహంబు వఱకుఁ బిండాయ తమఁ బనుపయ ప్రకాశమాత్రుండై వెలయు గిద్ధికాలత్వస్వరూపం బిట్లు చెప్పితి నిఁకేమి వినఁ జెంతరిసిన వాయుదేవునకు మునులు మహాత్మా! పరమేశ్వరుండెట్లు జగంబురచించి క్రీడనొనర్చుచుండునో మొదట నెయ్యది జనించినదో దేనిచేఁ జగమువ్యాప్తంబైనదో పృథుశక్తియగు నెద్దానఁజగంబుఁగ సంపఁబడునో యెఱిఁగింపుమనిన వాయుభట్టారకుం డిట్లనియె. 160

—* వాయుదేవుఁడు మునులకు సృష్టిప్రకారంబుఁ జెప్పుట *—

తే. శాంత్యతీతపదోత్తరశక్తి శక్తి, యంతుఁడగు శివునలన సంభవము చెందె
దానమాయ జనించె సద్దానవెడలెఁబరమ మవ్యక్త మద్దిశాపసతిలకులు. 181

వ. మఱియును

తే. శాంత్యతీతపదముచేత ♦ శాంతిపదము, దాన విద్యాపదమ్ము నద్దాని చేత
నాప్రతిష్ఠాపదంబును♦నలరె దానఁదనరెను నివృత్తియు నెడుప♦దంబు మునులు!

వ. ఈ పంచకముచే సవ్యక్తకారణంబగు నీవిశ్వంబు వ్యాప్తంబై యాత్మాధిష్ఠితంబై యెసగుచునికి నీకలలయెుక్క యానులోమ్యంబున సృష్టియును ప్రాతిలోమ్యంబున సంహృతియును బ్రవర్తించు గతియునికి విశ్వకర్తృత్వం బవ్యక్తంబున కొపచారికంబుగఁ జెప్పఁబడినదికాని యథార్థంబుకాదు. ప్రధాన పరమాణ్వాదులెల్ల నచేతనంబులు. 168

కీ. అట్లచేతనమగుటచే ♦ సాపేక్షతకి, నజ్ఞుఁడైన కతమ్మున ♦ నావురుషున
కీ జగత్కర్తృతెఱుటిల్ల ♦ దిద్దియెట్లు, బుద్ధి మత్కారణములేక ♦ పొసఁగుమునులు!

వ. జగంబు కర్తృసాపేక్షంబును గార్యంబును సావయవంబునగుట నద్దానికి

కీ. సర్వశక్తిసంపన్నుండు ♦ సర్వవేత్త
శక్తుఁడు స్వతంత్రుఁడనుమహైశ్వర్యయుతుఁడు
ఆదిమధ్యాంతరహితుండు ♦ నన్యకల్పుఁ
డీశ్వరుఁడు కర్త యదియుఁ దనిచ్ఛఁబోదలు. 166

— * మాడుదేపుఁ బంచకములరు లయంయితే రెతోంగించుట * —

వ. మఱియు బ్రహ్మయెుక్క నూఱుసంవత్సరంబులకాలముతో నొప్పు బరంబనెడు పేరుగల బ్రహ్మకు ద్వాయ మ్మొక్కపుడు ముగియునో యప్పటివఱకు కీ పొడమిన జగంబు వ్యక్తిపొందదు నప్పుడు ప్రలయంబు నొందును. ఈ పరంబునందలి సగమగు పరార్ధంబని చెప్పఁబడును పరార్ధద్వయకాలాంతంబగు సర్వప్రలయంబుచేతూడినపుడు 167

కీ. ఆత్మకార్యంబయి తగు నవ్యక్తమును గ్రహించి యాత్మము వెలయఁగా ♦ నెల్లవిశ్వతులింకు నుత్ప్రేకముందక్కి ♦ యోర్వకుదురు
ప్రకృతిపురుషు లోతిపోతి ♦ భావయుతులు. 168

వ. అపుడు సర్వము మహాకాలుండగు నీశ్వరునియందె లయించు నంత 169

కీ. శాంతవాతైకనీరమై ♦ సమగుణంబు, నైన యవిభాగపుఁ దమోదయంబునందు
నట్టిజగమును గనుపట్ట ♦ నట్టియప్పు, డీరసుగనుండుఁ దానమ్మహేశ్వరుండు.

కీ. ఇట్టి మాహేశ్వరియగు నా ♦ గట్టిరజని, నెల్లఁగడపి యుషస్సున ♦ నీశ్వరుండు
పొలిఁబ్రధానపురుషులని ♦ ర్వరనుడెంది, మాయతోఁ బ్రోథవఱి మన ♦ మునుజగములు

వ. ఇట్లు పరమేశ్వరాజ్ఞచే నవ్యక్తంబునుండి జగత్సృష్టి యేర్పడు నియ్యది సృష్టి ప్రకారం బెఱిఁగించితి నిఁకేమి వినుదురనిన మునులు దేవా! సృష్టిస్థితి సంహారంబంతయు నీశ్వరవశంబై యున్నట్లను బ్రహ్మవిష్ణులకా మహేశ్వరుండు కారణంబైనట్లు నీ నుడులఁ దెలియఁబడె నిఁక లోకంబున రుద్రుండు బ్రహ్మ వుత్తుండని యొకవచనంబుఁ జెప్పదు రద్దియెట్లుపపన్నంబగు నీవాదవ్యయుం బందు సత్యంబేదియో యెఱిఁగింపుమనుడు గంధవాహుండిట్లనియె.

ఉ. మూఁగురు కారణాత్ములు సమున్నతులా పరమేశ్వరాజ్ఞలన్
యోగధనుల్ విరించిహరిసోములు శాంభవశాసనంబునన్
భాగుగ సృష్టిస్థిత్యవ్యయపరిపాలనసంహృతులన్ బొనర్చుచున్
లోఁగఁగఁజేయ నొండొరుల లోనఁదలంచి కడున్ జవంబునన్ 173

తే. తండ్రియగు పరమేశు నుదారతపము, చేత మెప్పించి శక్తులఁ బొందిరంత
రుద్రుఁడొక కల్పమందు సరోజభవుని, విష్ణునిన్ సృష్టిచేసె బల్వీఁకదనర. 174

తే. అట్లె వేఱొకకల్పమం దజుఁడు విష్ణు,రుద్రులను సృష్టిచేసెబల్ రుచిరతనుల
మఱొకకల్పమునందున మ్మాధవుండు, బ్రహ్మరుద్రులసృష్టించెఁ బ్రౌఢమతుల

వ. ఇట్లు బ్రహ్మ విష్ణుని రుద్రుం డజుని ననేకప్రకారంశులఁ బరస్పరజయేచ్ఛులై గల్పగల్పంబులందుఁ బరస్పరము సృష్టిచేయుచుందు రొక్కొక కల్పంబునం దొక్కొక్క రధికులైయుండుట,ఆయాకల్ప వృత్తాంతంబు ననుసరించి యవ్వారి యాధిక్యంబు మహర్షులచేఁ జెప్పఁబడియె నీ మువ్వురకుఁ బరమేశ్వరుండు కారణుం డాతండే జగత్కారణుండని యెఱుంగుఁడన్న మునులు మహాత్మా! మున్నుశివుండు మృత్యువును సంహరించి మరల నుత్పాదించినట్లు వినియుంటి మదియెట్లు లెఱుంగఁ జెప్ప మనిన వాయుభట్టారకుం డిట్లనియె. 176

—* మార్కండేయచరిత్రము *—

ఉ. శ్రీహిమభూధరాంతికముఁ బొందిన పుణ్యవనప్రదేశమం
దా హరిదశ్వతేజుఁడు మహాత్ముఁడునై న మృకండుమౌని త
ద్గేహినియౌ మరుద్వతిసతీతిలకంబును భూరిశిష్యసం
దోహము గొల్వఁగా నియతితో శివుఁగొల్చుచునుండె నిచ్చలున్. 178

ఉ. కంటికిఁ జెప్పవోలె దనకన్నకుమారులయట్లు శిష్యులన్
దంటయతండు సాఁకుచు సతమ్మును నర్థుల గోకులమ్ములన్

గుటువడఁగ నీక కడఁ ♦ గూరిమిఁబ్రోచుచు నెల్లవారికిన్
బంటవలెన్ దనర్చెడు వి♦భానురభూనురరాజమౌళియై. 179

గీ. అ మరద్వీయను నత్త♦మ వలకను, బ్రీతిమై సేవఁజేయుచుఁ♦ బెన్మిటికి స
లమ్మ ప్రియమొనరించుచుఁ♦డమదుశిష్యజనుఁడల్లివలెన్ గాచు♦సంబరమున

ఉ. ఆముదంపతుల్ సతతి ♦ మాపనియందు గృహస్థధర్మమున్
ప్రేమఁడి నిర్వహించుచును ♦ బెంపెసఁగంగ వసించి యేకో!
యామహనీయమూర్తకు ♦ సక్కట! సంతతి లేకయుండె వా
రేమియుఁ జేసియుఁయె ♦ యీశ్వరుఁగొల్చుచునుండి రిమ్మగన్. 180

—♦ మయూరధ్వజుఁడు బ్రహ్మసభాద్వారంబున నవమానపడుట ♦—

మ. ఒకనాఁడమ్మున బంగరిఁపువీఁటిం ♦ దొప్పొందుపైఁ తామసా
ప్రకటారామముఁజేరి బ్రహ్మసభఁజేరంగన్ బోవ ద్వారంబునం
దకలఁకుండిరు నామ్మకఁడని యపత్యం బడ్డదౌవారికుల్
రకమా నావిధవంబు లేదనె మనీ♦ద్రశ్రేష్ఠుఁ డవ్వారితోన్. 181

గీ. అంత వారు మహాత్మ్ర బ్రహ్మసభ కీవు,చేరఁట కనర్హుఁడవు సంతు♦చెందనట్టి
వారు చేరఁగఁ జలరి♦వ్వైధమున,భూతయుఁబిఱ మరలిపో♦మ్మవలికిపుడు,

చ. అనవిని మానియంతె హృదయంబున నివ్వగఁజెంది కుంది య
వ్వనమనుభాసి స్వీయమగు ♦ మానముఁజేరఁగ వచ్చుచుండె నా
దినమున కొంద ఱింటికి వి♦కేశమునీంద్రులభార్య లిద్ధతో
గిను లరుదేర నత్తపసి♦గేహిని వారలఁ గాంచి ప్రేమమై. 183

గీ. ఎదురుకొనితోడికొనివచ్చి♦యిచ్చవిం ఱుఁ,బీఠములనిచ్చికూర్చుండఁ♦బెట్టియర్ఘా
దత్కృతులనెల్లనలిభో♦జనముకొఱకుఁ,బంచభక్ష్యాన్నములనుంచఁ♦బాత్రలందు

క, వారలు గని నీబిడ్డలఁ, జేరఁగఁబిలువు మిట శీఘ్రులు ♦ చేరిన మేమున్
వారను భోసేయుద మిట, ధీరవతీ యనిన నాపె ♦ దిగులుఁగొని యనెన్.

ఉ. నోములు నోచలేదు కొఱ ♦ నోములదానను దల్లులార! న
న్నోమునఁ డిఁకెట్లులేఁయను ♦ నోదనముల్ దగ నారగించుఁడీ'
శ్రీమహితుల్ దయానిధులు ♦ చెల్వగు మీదు సమాగమం బిఁకన్
నామది వేడ్కఁదీర్చుఁడు ప్ర♦సాదము లివ్వియొనర్తు నర్మిలిన్. 186

— * మరుత్వతి మునిభార్యలచే నవమానపడుట * —

గీ. అనిన వారంద ఱరసి ర॰యమునఁ బీట
లవలికిన్ ద్రోసి శిశులు లే॰నట్టివారి
యన్నములు మేము సావడ॰మంచుఁ గదలి
పోయిరి మరుద్వతియుఁ గడుఁ ॰ బొగుల వగల. 187

ఉ. అంత మృకండుమౌని తన ॰ యాశ్రమభూమికిఁ జేరవచ్చుడున్
జింతమెయిన్ మరుద్వతియుఁ ॰ జెచ్చెర నాథున కాయుదంత మ
త్యంతముఁదెల్పి చాలఁ బరి॰తాపముఁజెందఁగఁ జూచి మౌనిభా
స్వంతుఁడు స్వీయమౌ ప రిభ॰వంబును దెల్పెను భార్య కింతయున్. 188

న. అంత

గీ. భూరితరదుఃఖభరమున॰బొగులుచున్న, యాత్మదేవినిఁగనిన్మాద॰యమునమౌని
వరుఁడు కొండొక తేఱువఁ॰బడసియిట్లు, లనియె నాకెనుంబెంతో॰హరుసమొంద

చ. వనరహ మింక దేవి! భగ॰వానుఁడు రాజకీటుఁ డున్నవాఁ
డనితరతుల్యఁ డాతఁడు ద॰యాళుఁడు భక్తపరప్రదాత య
ఘ్ఘనునినుఁజింప నేఁ దపము ॰ గాటముగా నొనరించి మంచిపు
త్త్రునిఁ బడయంగఁజాలుదు స॰రోజముఖి! ముదమొందు మాత్మలో. 190

ఉ. మున్న శిలాదమౌనిజన॰ముఖ్యున కిచ్చెను గర్తృమాను దీ
వ్యన్నలినాభుఁడైన యదు॰భర్తృఁడు బుత్త్రులనిచ్చెఁ బల్వుగ
బన్నుగ నిచ్చు నందనుని ॰ భర్గుఁడు నాకును సంతియంబులే
దన్నగజాసనోదయితు ॰ నాదృతిఁ గొల్వుము చెల్వ! యీవునున్. 191

చ. అనుటయు నాసతీమణియు ॰ నాత్మమునందుఁ బ్రమోదమంది యి
ట్లనె మునినాథుతో హరుస॰మయ్యె మహాత్మక! ధన్యురాల నౌ
దును దమ కిట్టిభాప మది॰తోఁచిన సర్వసమస్తలీల లా
యనఘుఁడు శంకరుండు కరు॰ణాలఁ డొసంగును బుత్త్రిభాగ్యమున్. 192

చ. తడవిఁక నేల? యీక్షణమె ॰ తాము మహేశ్వరు మానసంబునన్
బడసి తపంబు సేయుటకుఁ ॰ బాల్పడుఁ దేనునుగూడ డెందమం
దొడిసి యుమాశతుని స॰మున్నతిఁ గొల్చుచునుందు నాథ! యో
ర్వడెడు శుభంబు వేగ నిదె ॰ స్పందనమొందెను వామనేత్రమున్. 193

— మృకండుముని తపస్సానరించుట —

క. అనినఁ దత్ క్షణమునఁ దీర్థమాడి మౌని, బూదినిధరించి గణపతిన్ బూజచేసి
యగ్నినిఁ బ్రతిష్ఠచేసి పంచాక్షరీ మ, ఖాత్మకతపంబు దీక్షఁ దానవుడుఁ జెందె.

క. కడఁగి ఫలమూలదళములఁ గ్రమముగను వి
సర్జనముచేసి పూరుతాళనమె గొనుచు
రేయుఁ బవలును నేకాగ్రరీతి శంభు
ధారణ నొనరించుఁదవిలి యతండు దనరె. 196

క. సతి గుణవతియైన మరుద్వతి తనపెనిమిటి నరయుచుఁ దాను నుమాసం
యుతునిఁ బశుపతిని మానస, సతము మదిఁ గొలుచుచుండెఁ గమచితభక్తిన్

క. అట్టులాయిరువుగ నిద్ధమైనభక్తిఁ, గోమలేందుని సిగయందుఁ గొన్నదొరను
గుఱిచి తపమొనరించుచుండిరి కరంబు, తదివు కాలంబుజరిగె నంతట నొకప్డు

క. నారదమౌనీంద్రుండు, వ్వారలఁ జేరంగనచ్చి వారితపంబున్
గూరిమిఁగని రజతాద్రికిఁ, జేరి యుమాశివుల కెరఁగి ప్రీతులనెన్.

చ. కనికరమారయన్ వలదె? గాదిలి భక్తుల సాకరాదె? నీ
మనము దయామయం బిటుల ప్రాస్పడి సేలొకో! తండ్రి! యింకనై
నను మునియగ్రమున్ దలఁపు సమ్మిగతో నినుఁ గొల్చుచున్న వా
రసశము లెమ్ము రమ్ము రయ మాదటఁ గావఁగ వారిలన్ విభూ! 199

క. మాతల్లియోనియును దన, జేతంబున నిన రొకింతఁ జెంది నినుఁ వడిఁ
బ్రీతిమియిఁ బ్రవహుండిన, దాతురతన్ మునిమిఘునము నారసి కావన్. 200

చ. అనినఁ దిగాశమాత దన యాత్మము ప్రుల్లపడంగ నిట్లనెన్
వినుమునీ! నేఁ బ్రతిక్షణము వేఁడుచునుంటిని నిమ్మహాత్ము నం
దనుఁడు జనించునట్లు వర మానము వారికిఁ జేయుమంచు జా
గును బొనరించుచుండె మదిఁ గొంచుచునుంటిని నేను నిట్టులన్. 201

వ. అని యిట్లు నారదమునితోఁ జెప్పి యా యుమలాంజేశ్వరి పాణేశ్వరున కిట్లనియె

ఉ. పోదము వేగ నవ్వనికిఁ బూనికి నొక్కక్షణంబునేనిఁ గా
లూదివసింప నివ్వడె దయోన్నత! లెమ్మిఁక రమ్మి నాదుపై
నాదరముంపు భక్తజను లందిటు జాలముసేయు వెన్నఁడుఁ
మోదముతో నిఁకన్ బయనమున్ బ్రకటింపుము సుది కిమ్మిగన్. 203

వ. అనుటయు నంత

ఉ. పరమశివుండు వారల కృపావచనంబుల నాలకించి తా
జిరునగవొంది నేను నడె చింతయొనర్చుచునుంటి నిట్లు వే
గిరముగఁబోద మచ్చటి కొగిఁ వృషమున్ గయిసేయు నందికే
శ్వర! యవి యానతిచ్చి గరువంబునుజెందఁగ నద్రిజాతయున్. 204

గీ. మేలుమేలని కిన్నెర మేళగించి, శంభుకరుణను గానంబు సల్పి దేవ
మునియుశేచ్ఛన్ జనియెనంతముగ్ధచంద్రధరుఁడుపార్వతితోనపుత్రిముగవేగ

—* పార్వతీ పరమేశులు మునిదంపతులకు సాక్షాత్కరించుట *—

వ. నందికేశాదిగణపాలురతోగూడ యానంబులెక్కి ప్రయాణంబుచేసి మృకండు
ముని యున్న బిల్వవనంబుఁ జేరి యవ్వారిఁదలకినిన వారలుం 206

క. కనుఁగొని గౌరీకాంతుని, మనమున ముదమొంది వేన మస్కృతికృతముఁ
బొనరించి సంస్తుతులఁ బె, ర్కొనరిచి నిలువంబడఁడు మహోల్లాసమునన్.

చ. శివుఁడును మౌనిఁజూచి యనె జిత్తమునన్ దగమెచ్చినాఁడ నీ
దువిమలమైనచిత్తమును దోరపుభక్తిఁ దపంబుపెంపు నా
యువు కడుఁగల్గువారల నయోగ్యులఁ గొమ్మల మచ్చునట్లు నెం
తవాఁ పదియాఱువర్షములతోఁ బరమేశు సుపుత్త్రిఁగోరెదో? 208

క. అని యడిగిన వినిమౌనియు, మనమున సంకోచమొంది ముఱిఁగి తతిఁగి యం
తన సర్వము శివమయమని, యనఘునిఁ బదియాఱుసమల యర్భకు గోరెన్.

—* శివుఁడు మృకండునకు వరమిచ్చుట *—

గీ. ఓమని వచించి గణముల తోడ మహేశుఁడంత సంతర్హితుఁజెందె సంయమివతంసుఁ
డపుడుదీక్షాంతమొనరించి యాత్మదయిత,యగుమరుద్వతితో నిట్టులనియెనరసి

క. ఎప్పటిమేలప్పుడె శివుఁ, డెప్పుడునున్ గలఁడు మనకు నిందుముఖి! నీ
వప్పటిమాటఁ దలంపకు, మప్పుడున్ దోడుపడెడు సఖులేకుఁ డొగిన్. 311

వ. ఇంకను

గీ. కలువురకుమారికులు కలపాంసనులు జనించి దీర్ఘాయు వొందినమంచిదగునె?
కులము సత్పుత్త్రిడొక్కఁడు గలిగెనేని, నెల నభఁబట్లు సన్నుతి నెగడుబగతి

వ. అనినంత నా సాధ్వియును

క. కాఁగలదగు సర్వేశుఁడు, బాఁగే యొనరింపఁగలఁడు ' పస్తుతమున నెం
తే గరువము మనమొందని, లాగున నిమ్మాడ్కిఁగాఁ దలంచి యిటులనెన్.

వ. అని యిరువురు పూర్వంబట్లకలంకమనస్కులై సుఖంబుగనున్నఁ గొన్ని నాళ్ళకు

చ నెలమసలెన్ మరుద్వతికి ' నెట్టనఁ జూచుకములో పొరిం బొరిన్
బలువును నల్పుఁజెందెఁ గడుఁ ' బాండురతన్ జెలువొందెఁ జెక్కులున్
లలితపుదీపయష్టియను ' లావుదొరంగె నెసంగెఁ గోర్కులి
ట్టలముగఁ బట్టములో దగెనఁడలో జడనుగ గడునొప్పె నొప్పుగా. 215

క. పుంగవనమనుఁ సీమంతినిమను మృగండు
మాని సతి గొనరించి యుమామహేశు
లను మది నమ్మియుండి నెలలను దొమ్మి
దియును నిండిన నొక మంచి ' దినమునందు. 216

— * మృకండు పుత్రోదయము *—

క. సామ్యమైనట్టి మేలిన ' క్షత్రమందు, జీవుఁడు విశేషముగఁ జూచు ' శ్రీకరమగు
లగ్నమందుఁ గుమారునిలాగునామృకండుసతిగర్భమున బాలకుండుఁ వొడమెఁ.

వ. అంత నమ్మునీంద్రుండు స్నాతుండై.

క. సారభేయీగణంబుల ' సన్మునులకు
దానములఁ బొనరిచి నిజతనయునకును
జాతకర్మ మొనర్చి సత్సముఖమందు
నామ్యాయంబు మార్కండేయుఁ ' డనుచు నుడివె. 218

క. నెలబాలునివలె బుడతఁడు, చెలువుగ దినదినము పెంపుఁ ' జెందుచుఁగడుఁ గాం
తులఁదనరుచుండెఁ దలిదండ్రులు బంధుగులునుమదులఁగ ' డున్ ముదమొందన్

క. పెన్నిధినిఁ బడిసిన యట్టి ' పేదలట్లు
లామృకండుఁడు తత్సతి ' యనవరతము
ముద్దుగొమరునిఁ గాంచుచు ' హద్దులేని
యరుసమున నోలలాడుదు ' రన్నివిధిచి. 220

క. శివుని వరమవు డప్పుడు ' చిత్తమునకుఁ
దాఁతచుండినఁ గొంకి యం ' తటను దిటము

సేయుచుఁ మానసంబును ♦ శివుఁడె మరల
సాఁకఁగలఁడనుచును ముని ♦ చక్కనుండు. 221

వ. అంత బాలుండు క్రమంబుగ వర్ధిల్లుచు.

—♦ మార్కండేయుని బాల్యవర్తనము ♦—

సీ. నడువఁగావచ్చిన ♦ నాఁటనుండియు శివు, దేవళంబుల కేగు♦దెంచుచుండు
పలుకఁగావచ్చిన♦ప్పటినుండియు"నమశ్శి,వాయ"యంచే ప్రొద్దు♦పలుకుచుండుఁ
చదువఁగా వచ్చిన ♦ సమయంబునుండి శై,వప్రబంధములను ♦ బఠనసేయు
వ్రాయఁగావచ్చిన ♦ వరుసనే శివకోటి, మించినవేడ్క లి♦ఖించుచుండు.

గీ. బూది సర్వాంగములనెట్టుఁ ♦ బూయుచుండుఁ
దవిలిరుద్రాక్షలను మెండు ♦ దాల్చుచుండుఁ
బార్థివేశార్చ యేరోజుఁ ♦ బాయకుండు
భూషణంబయి తనరు న♦మ్మునినుతుండు. 223

వ. గర్భాష్టకంబరసి యంత మునిదంపతులు బాలున కుపనయనంబును పాశుపత దీక్షయు నొనర్చి వేదాధ్యయనంబున కై యొజ్జకప్పగించిన.

ఉ. వేదములన్ దదంగముల ♦ వేగనెనేర్చి శివాగమంబు ల
త్యాదరమొప్పఁగాఁ జదివి ♦ యూరసి దర్శనజాలమంతయున్
మీఁదట శైవతత్త్వమును ♦ మేల్మినెఱింగి శివుండె సర్వసం
పాదకుఁడంచు లోఁ దెలిసి ♦ పాయక కొల్చుచునుండె శంకరున్. 224

వ. అంత మృకండుదంపతులును,

ఉ. చిన్నతనంబునుండి తమ ♦ చిన్నికుమారుని సత్పదార్థసం
పన్నుల కెల్లపెద్దలకు ♦ బందుగులై తగువారి కెంతయున్
మన్ననతోడ జోతల స♦మర్పఁగఁజేయుచు వారిదీవెనల్
చెన్నగునాయువిచ్చు నని ♦ చేతమునందుఁ దలంతు నిచ్చలున్. 225

గీ. అట్లు పదియైదువర్షంబు♦లరిగి పదియు, నాఱవసరత్తు ప్రాపింప♦నారదర్షి
వారిఁజేరఁగవచ్చి కు♦మారుఁగాంచి, యలరివారలతో నిట్టు♦లనియె నపుడు.

ఉ. మేలగు నందనుండితుల ♦ మీ హృదయించెఁ గులంబువెల్లఁగాఁ
జాలఁగ సంతసం బొడవె ♦ సద్గుణశాలి యితండు సంతత

శ్రీలెసఁగంగ నిప్పుడమి ♦ శ్రీయము లందఁగలండు గాని మీ
రాలముసేయ కొక్కనుడి ♦ నారయఁగావలె మూనిదంపతుల్! 227

—♦ నారదుఁడు మృకండునకు మార్కండేయుని యాయువు చెప్పుట ♦—

ఉ. చేరఁగవచ్చుచున్నయది ♦ చేటొకఁ డీతనిజాడఁ జూచుచున్
మీ రిఁక నప్రమత్తులయి ♦ మీఱి తదీయవిధం బెఱింగి వి
స్తారపుశక్తి యేర్పడఁగ ♦ దాని హరింపఁగఁ జేయఁబూనుఁ డే
తీరున నేని పుత్త్రనిమృతిన్ దొలఁగించుకొనుఁడు పూనిక్కమై. 228

క. అనినంతనె వారలు మే, దినిఁ బడి యొడ లెఱుఁగకయె యు♦ద్దీర్ణవిషాదం
బున వాపోవుచు నారద, మునియడుగులఁబడిన నతఁడు ♦ భూరితరకృపన్.

ఉ. కుందఁగనేల? మీరిటులు ♦ కోమలచంద్రధరుండె భక్తులన్
వంచురసీక సాఁపు నదె ♦ వాసిసుమీ! యలశూలపాణి కే
గందరగోళమున్ గొనక ♦ గాదిలిపుత్త్రిఁ దపింపుమంచు ము
న్మందుగఁ బాపుఁడంత శుభ♦ముల్ సమకూరుఁ దొలంగు నంగదల్ 233

క. అని వేగనతఁడు చనియెను, మునులును నిట్టూర్పునిడిచి♦ముద్దుగొమరునిన్
గనిపాయలేక యెంతయు, వనరుచునుండుటయుఁగాంచి ♦ బాలకుఁడనియెన్.

—♦ తలిదండ్రులకు మార్కండేయుఁడు ధైర్యము చెప్పుట ♦—

ఉ. ఏటికి తల్లి! తండ్రి! యిటు ♦ లేకుచుఁ జుట్టిరి తద్విధంబు నా
కేటికి చెప్పరైతి రిఁక ♦ నేనియుఁ జెప్పఁడనుగ్రహించి చే
డ్వాటదియేమొ దానిని దృ♦ఢంబుగఁ బాపి సుఖంబుగూర్తు నా
రాటముఁబాయుఁడీ! మనకు ♦ రాజకిరీటి గలండు తోడుగన్. 232

వ. అనిన నవ్వారలు శివునివరప్రకారంబునంతయుఁ దెలిపి తనకుఁబంచదశవత్స
రంబులు గడచుటయు షోడశవత్సరంబారంభ మగుటయు నేఁడు నారదమునీం
ద్రుండాపదను నూహించి తత్పరిహారంబునకై తన్నుఁదపంబున కనుపుమనుట
యుఁ జెప్పిన నతండువిని యిట్లనియె.

ఉ. ఇంతకె గొప్పచేసియిటు ♦ లెంతయునున్ విలపింప నెల్లనే?
యంతయుఁ జక్కనయ్యె విడ♦నాడుఁడు ధైర్యము మన్యువేగముల్
భ్రాంతినిఁ బొందుఁ డిప్పె యల ♦ శంకరుఁగూర్చి తపింపఁబోయెదన్
చింతలఁదీర్చి యభ్యుదయ♦ సిద్ధినొసంగుఁ బొసంగు సౌఖ్యముల్. 234

—* మార్కండేయుఁడు తల్లిదండ్రుల నెలవొంది తపంబునకేగుట *—

మ. అనుమానం బొక సుంతయేనియును మీ♦రాత్మంబులన్ జెందఁగాఁ
బనిలేదమ్మరొ! నాయనా! వినుఁడు ది♦వ్యంబౌ తపంబొంది నే
ననఘున్ జంద్రకలావతంసుని శివున్ ♦ హార్షింపఁగాఁ జేసి మి
త్తిని భంగంబొనరించి నిశ్చితముగా ♦ దీర్ఘాయువున్ జెందెదన్. 235

చ. తగునొకొ! యంతకుండు ననుఁ♦దారసిలంగ మహేశభక్తకో
టిగతు సహించునే యలత♦టిద్రుచిరోరుజటాకలాపుఁ డిం
పగునది మీఁదటన్ దెలియ♦నయ్యెడు మీకిది చెప్పఁబోలఁ? యి
మ్మొగనిఁక నాజ్ఞనీయుఁడిదె ♦ పోయి శుభంబును జెంది వచ్చెదన్. 236

చ. అనిన మృకండుఁడంత దన♦యాత్మము దిట్టమొనర్చి పుత్రకున్
గని యిటువల్కె తండ్రి! నినుఁ ♦ గన్నఫలంబుఁ గనంగఁ జేయు మా
కనుపమశక్తియుక్తుఁడు మ♦హాకరుణామయమూర్తి శంకరుం
డనయము నీకు భద్రముల ♦ నాఁదటనిచ్చుత బోయి రమ్మిఁకన్. 237

వ. అంత మరుద్వతియును

ఉ. కానక కానకిట్లు నినుఁ♦గంటిఁ దపస్సునరించి, యింతలో
మానకపోయె తాపము కుమార! మనం బురియాడుచుండె నే
నీనగుమోముఁ జూడకిటు♦నేర్చు దినంబులఁ బుచ్చనక్కటా!
దీనత దాపరిల్లెనల ♦ దేవుఁడె తీర్పఁగలండు సర్వమున్. 238

చ. హిమకరశేఖరుండు నుమ ♦ యిందిర యల్ల రథాంగహస్తుఁడున్
కమలజుఁడున్ దదీయసతి ♦ కంజహితుండు కువేలబంధుఁడున్
ఋమయును నాకసంబును ది♦శల్ సురభీవ్రజముల్ గ్రహాంబు లిం
పమరఁగ నిన్నుఁ జూచెద ర♦హస్యశలాత్మజ! తోడునీడవై. 239

గీ. ఇట్లుదీవింప వారంత నెలమిఁజెంది
మునికుమారుఁడు జనకి ♦ జనకునకును
మ్రొక్కులనొనర్చి శుభలగ్న♦మునఁ బ్రయాణ
మునుబొనర్చి హిమాచలం♦బునకుఁ జనియె. 240

గీ. అభ్రగంగాతరంగిణీ♦హారివిమల,వాఃపరిపూరితమ్మై సిరిఁ ♦ బరఁగునట్టి
బిల్వవనమొందుచేరి సం♦ప్రీతి శంభు, లింగసంస్థాపనమొనర్చి ♦ లీలయెసఁగ,

క. శతరుద్రీయజపంబునఁ, బ్రీతిదిగ్ముఁ దిగ్సిద్ధ్యలఁదుఁ ' బదునొకమాఱుల్
గతుకమున సర్చనంబు ని,యతిమి ఱుక సల్పుచుండె'నతిశయనిష్ఠన్. 243

వ. కండమూలఫలాశనంబుల విడనాడి దోఃబిల్వదళమాత్రభోజనుండై యాఱు
మాసంబులు గడపిన నంత సంయమినీపురంబునందు 244

—* యముఁడు మార్కండేయునియొద్దకు దూతలను బంపుట *—

కా. కాలుండగ్రితరాత్ముఁడై యడరి మా'ర్కండేయు హింసింప నా
భీలాకారుల నాత్మదూతులఁ గడున్ ' భీమక్రియాధుర్యులన్
వైళంబారసి పంప వారలు మహా'ష్టంభ మేపారఁగాఁ
బ్రాలేయాద్రితటిన్ వసించు మునిరా'డ్బాలున్ వడిన్ జేరుడున్. 244

గీ. యమునిదూతలఁ గాంచి సం'యమివిభుమారుఁ
డించుక చలింప కాత్మ మ'హేశునందె
స్థిరముగా నుంచి పూజనం'బరుపు మీఱ
గల్పచుండఁగ వారలా ' చండ మెఱిఁగి. 245

ఉ. క్రోలెలా ని కేగటకుఁ ' గొఱికి మసీంద్రజఘోరదివ్యతే
జోవిసరాగ్నులన్ బడలి ' చూడఁగఁ జాలకమానిపుత్త్రికున్
భీవశులై వడిన్ మరల ' భీట్టుగ నంతకుఁజేరఁబోయి య
ప్పావనవృత్తమంతయును ' భాస్కరికిన్ దెలుపంగ నాతఁడున్. 246

చ. కడువడి రోషవేగమున ' గన్నుల నిప్పులురాల వీఁకమై
నడరి చనుండు మీరలు భ'యంకరులు లెండెయుఁ బల్లదంబులన్
బడుగులపోలె నాడుదురు ' బాలు వధింపఁగ నేన పోయెదన్
గడిదిమగం డివండొ'కనుఁ ' గానఁగవచ్చునె గాక యడ్డమై. 247

చ. అనయనచుండ నాతఁడమై ' యంబరభాగమునుండి నారదుం
డనఘుఁడు నేరవచ్చిన వి'నాత్మజుఁ డమ్మని కిష్టసత్కృతుల్
పొనరఁగఁ జేయుఁడ మునియఁ ' బొంకముగా నెవియేమొ ముచ్చటల్
వినుచు మృకండుపుత్రకుఁడు ' వృత్తముఁగూర్చి వచించెఁ బ్రీతిమై. 248

చ అతఁడన నాకించి మని! ' యమ్మునిబాలుని జీవనంబు ను
ద్ధతిఁగొనిపోరె బృథ్వికిఁ ' బ్రాయాణము సేయుచునుంటి నీదు నా

గతిఁగని యింతకాఁగితి నిఁకన్ జనుటొప్పు ననుంగమూని యా
దృతిమెయిఁబలెక్క సప్పిలృపతిన్గని యల్లనఁ బల్లఁగానిటుల్. 249

చ. వినుము దయాళు! నీ వఖిల వేదివి యమ్మునిదంపతుల్గడున్
ఘనతరపుణ్యవర్తను లశల్మష లేకయుమాకు లర్భకుం
డనఘుఁడు శంభుభక్తుఁడు దయాపరవెఁజల్లుము కొల్లగా నెటో
మనుపు మృకండునందనుని మాన్పుము తత్పరితాప మిమ్ముగన్. 250

క. అనుటయు నంతకుఁడది విని, వినుమురి! యాయువదినిండ వేఁకుగఁదలఁపఁ
జనునే యిదుగుమిఁకన్ బో,మనిదే తర్జనికంబుఁ దొలగించుటకై. 251

గీ. అనిన నారదుఁడిట్లనెఁనరయవైతి,నకట! నానుడి మునిశాలుఁడభవుఁగొలుచు
చున్నవాఁడిఁక నీకసాధ్యుండు వాఁడు, జనవలే వీవుకాసవుశమన! యివ్వుఁడు

వ. అనినంత యముఁడా గ్రహంబునకొయ్యగఱచి నారదా! నారద! యేమంటివి? వినుమువినుము,

మహాస్రగ్ధరావృత్తము:

దిననాథుం డెంతయేనిన్ దికమకవడి ధాత్రీతలం బొందెనేనిన్
కనకక్ష్మాభృత్తునున్ లాభవమమరఁ గడున్ గంపమున్ జెందెనేనిన్
వనజాతుండున్ హరుండున్ వనరుహభవుఁడున్ వచ్చి పోరాడిరేనిన్
ఘనశక్తిన్ బట్టి తెత్తున్ గదసికడిఁది వీఁకన్ మునిప్రాణరాజిన్. 264

క. అని రయమునఁబాశంబులఁ, గొని సైరిభమెక్కి కడిమిఘూర్ణిల్లుచు న
మ్మునినిసుతునిఁజేరి తద్వ, ర్తనమంతయుఁ గాంచి యనియెఁ దామసమొదవన్,

—* యముఁడు మార్కండేయుని ధర్షించుట *—

చ. చాలును జాలుఁ బూజనము భర్వుఁడు సంతసమొందె నీకిఁక
గాలము చేరువయ్యె మృతిఁగాంచెదు వెల్పలకేగుదెమ్ము నేఁ
గాలుఁడ నీదుప్రాణములఁ గైకొనఁగా నిటువచ్చితిన్ జుమీ!
మేలుగ నీకుమోక్షమది మేకొను సందియమొండు లేదికన్. 266

మ. అనినన్ బాలకుఁ డంతకున్ గని రవంతైనన్ భయంబొందకి
ట్లనియెన్ భానుజ! నేమహేశ్వరుని నిష్ఠర్చించుచున్నాఁడ న

య్యనఘుం డాధ్యుఁడు సర్వలోకవిభుఁ డా'హ్లాదంబునన్ నన్నుసాఁ
కును నాజీవితమున్ హరింపఁదర మి'ట్లో! నీకుఁ బో పొమ్మిఁకన్. 257

వ. అనుటయు నంతకుండును

ద. తెలియదు పిల్లకాయ వితు'తెంపుగ నోటికి వచ్చినట్టులన్
బలుకఁచునుంటి వొచ్చెముగ ' బైసిఁకజెల్లదు లేచిరమ్ము వే
ల్పులు నిను సాఁకువారె! కడ'ముట్టఁగ జేయుదు సిడ్డి కన్ను నా
యలవును భాశపుంబలిమి ' నర్భక! నిర్భయనూహ్య లింఁకఁగన్. 258

క. శివుఁడు గివుఁ డడ్డమే! యా,యువు చెల్లినవెనక్క నిఁకను'డోయ్యుఁడవని యి
ట్లవబోధము నొనరించితి, నవునిది కాదనియెఱుంగ ' వఁటా తగునే? 259

—* మార్కండేయుఁడు యముని నిరసించి పలుకుట *—

వ. అనిన మార్కండేయుం డిట్లనియె.

ఉ. ఏటికిటుల్ పగిలబ్ధముల ' నింతయు గర్వము మీఱనాడఁగా
మేటితనంబె? శంకరుఁడు ' మిన్నగ గన్పడఁడయ్యెనే! యిఁకన్
మాటలు వేయునేల! నను ' మన్నఁగలండు శివుండు నీవిఁకన్
మోటుతనంబుపాల్పడక ' ముందటిపాటుఁ దలంచుకొన్మెదన్. 260

క. మంచిసెబ్బర లరయక'మందమతులు,ముక్కనూటిగఁజని కర్మ'ములఁబొనర్చి
ముప్పుఁజెందుదురిందు మో'మోటపడక, చెప్పఁచుంటిని దలపోయ'ఁచి త్తమందు

చ. అనినఁ గడుఁ గడున్ గినుక'నంది మహోద్భుతదారుణధ్వనిన్
బొనరిచి చూడు చూడు మిదె ' పొంకమణుంగు సురుంగుఁ బ్రాణముల్
మునిసుత! యంచు జీవాళికి ' ముందటనుండి కరాళపాశమున్
గొని శివుకంధరన్ వఱచి ' కొంకక లాగఁదొడంగె నత్తఱిన్. 263

వ. అంత మార్కండేయుఁ డంతకునిచెయ్యాఁగి తనకు శంకరుండే శరణంబని
కడంగి శివలింగంబు నాలింగనంబు నొనర్చికొని స్థిరమతి నిట్లు శివుని వాఙ్మ
యోపాస్తిఁ జేయుచుండె. 264

—* మార్కండేయకృత శివస్తోత్రము *—

సీ. బంగారుమలవిలుఁ ' బరఁగఁ బట్టినవాని, మెఱిగొండను గతు ' బుమనానిఁ
బాపరానారితోఁ ' బరిధనిల్లెడువాని, వెన్నుఁడు తూపుగా ' వెసయువానిఁ

గడువేగఁ ద్రిపురములో ♦ గాల్చిమీఱినవాని, జేజేలజోతలఁ ♦ జెందువాని
వేల్పుచెట్టులవిరుల్ ♦ వెలయు నడ్గులవానిఁ, గాముఁగాల్చిన యగ్ని ♦ కంటివాని

గీ. బూదిఁబూసిన మెయివానిఁ ♦ బొలియనట్టి
వాని దోసంబులను నెడఁ ♦ బాపు వాని
నేనుచర్మంబుఁ బైగప్పి ♦ యెసఁగు వానిఁ
గొలుతు నెలతలదొర మి త్తి ♦ గెలుతు నివుడు

సీ. నల్వవెన్నులయర్చ ♦ నఁదగు నడ్గులవాని, చదలేటినీరొందు ♦ జడలవానిఁ
జిలువరాపోగులఁ ♦ జెలఁగు వీనులవాని, గిత్తకీలాతంబు ♦ సొత్తువాని
నారదాదుల నుతుల్ ♦ నయముగ వినువాని, నెల్లజగంబుల ♦ నేలువాని
అంధకుండను మేటి ♦ యసుర గూల్చినవానిఁ, జేరుభక్తుల వేల్పు ♦ చెట్టువానిఁ

గీ, జక్కలొడయనిచెల్మి ♦ నఁగంగువాని, భగునికను లూడబెఱికిన ♦ బలియుఁడైన
వానిఁబాములసొమ్ముల ♦ వాని నెలమిఁ, గొలుతు నెలతలదొర ♦ మి త్తిగెలుతునివుడు

సీ. విసముమెక్కుట నల్పు ♦ వెలయు కుత్తుకవాని, గొడ్డలి లేదిఁగై ♦ గొనెడువాని
భవరుజలిక్కట్లు ♦ పాపఁగాఁ దగువాని, ద్రిగుణాత్ముఁడై తేజ ♦ రిల్లువానిఁ
గడగి దక్షసవంబు ♦ నడఁగఁద్రొక్కినవాని, మూడుకన్నులగల్గి ♦ ముతియువాని
భోనంబుమత్తినిఁ ♦ బొసఁగ నిచ్చెడువానిఁ, జెలఁగిదోసముల భం ♦ జించువాని

గీ. భక్తులందునఁ బ్రేముఁడిఁ ♦ బరగువాని, క్షయములేనట్టివానిఁ బ ♦ చ్చనివలువలఁ
గట్టువానినిఁ గొలతలే ♦ నట్టివానిఁ, గొలుతు నెలతలదొర మి త్తి ♦ గెలుతునివుడు

గీ. పొలియఁజేయుచునున్నను ♦ భువనములను
మరల జనియింపఁగాఁజేసి ♦ మనుచువానిఁ
బ్రళయథగణములచేఁ గొల్వఁ ♦ బడెడువానిఁ
గొలుతు నెలతలదొర మి త్తి ♦ గెలుతునివుడు.

గీ. అవని నీళులు నగ్ని గా ♦ డ్వాకసంబు
చదలు మానికమును నిఁక ♦ జలువలదొర
యూజి యనుతనువులఁ జెంది ♦ యమరువానిఁ
గొలుతు నెలతలదొర మి త్తి ♦ గెలుతునివుడు. 268

క. కొండలయొడయనికూఁతును, గొండగు తమిసాము మేనఁ ♦ గొన్నట్టిదొరన్
నిండారు నెనరుకడలిని, నిండగుబ త్తిన్ గొలుతుఁను ♦ నిరసింతు జమున్.

క. అవిరతము రుద్రుఁ బశుపతిఁ, గవిసన్నుతు స్థాణు సీల'శంతు సపర్ణా
ధవుఁ గాలానలమూ ర్తిన్, శివుఁగొలిచెదఁ గాలుఁడేమి'సేయఁగలఁడిశన్.270

క. కాలగ్రుఁ గాలమూ ర్తిన్, గాలవియామకునిఁ గాల'కాలు సనంతున్
శూలాయుధధరుని మహా, వ్యాళధరున్ గొలుతు గెలుతు ' నంతకమూ ర్తిన్.

క. అవ్యయుని శాంతు యోగిజ, నవ్యక్తుని నక్షరక'నద్భుతకరునిన్
దివ్యజనేశ్వరుఁ బరమున్, భవ్యాత్మున్ గొలుతు గెల్తు ' వైవస్వతునిన్. 272

క. ఆనందమయుని నిత్యుని, గోనాథధ్వజుని హరునిఁ ' గువలయ హితకే
ళానద్ధపాటలజటున్, దీనశరణుఁ గొలుతుఁ బిత్సవఁడిన్ గికురింతున్. 273

క. భస్మోద్ధూళితవిగ్రహు, సస్మితముఖు మోక్షదాన'చణు సర్వేశున్
విస్మయకరవైభవు నా, కస్మికకారుణ్యుఁ గొలుతుఁ ' గాలుని గెలుతున్, 274

క. శివ! శంకర! యీశ! సదా, శివ! శర్వ! మహేశ! శేశ'సేవితచరణా!
భవ! కల్పాయువు నాకి, మ్మవఁ గాకర్మపఁ దెమ్మలులేసి ' యట్టులు చక్కన్ 275

వ. అని యిట్లు చింతతపసి మదిన్ గట్టిచేసి గట్టువిలుతుదొర నర్చించుచుండు నంతలో

గీ. నారదుం డట్లు యమునిఁ గ'నాదరించి
మునిసుతుని రక్షయందుఁ బూ'ర్వికుని వహించి
వేగమున నాకసంబున ' వెడలి యల్ల
రజతశైలంబుఁ జేరి బల్ ' రాణగదుర. 277

—• నారదుఁడు మార్కండేయుని రక్షింపుమని పార్వతీశివుల నర్థించుట •—

శంకరప్రియ వృత్తము } కావఁగరావే ' గణపతిలోలా!, ప్రోవఁగలేవే ' మునిజనపాలా!
ఈవెకరుణ్యం ' బిదిగనుమాత్మన్, భావనమూ ర్తీ!పరమసుకీర్తీ!

మ. అని గానం బొనరింపుచున్ గిరిసుతా ' ప్రాణేశ్వరున్ దేవదే
వునిఁ జేరఁ జని ప్రమోక్ష మానిసుతు'విన్మూర్ధ్న త్తపోరీతిఁద
జ్జననీగర్వనపాయదుఃఖగతిని ' ' జండాత్మతన్ మిత్తి పై
కొని వేగంబున వచ్చు నుద్ధతిని సం'హోచంబులే కెంతయున్. 279

గీ. నాడివి రక్షింపుమనుచు నా'యుడుపధిరు, దేవియగు జగదంబను'దేవురింప
శివయురయమునఁ బాలురి'క్షింపుమనుచు, విభుని నెంతయుఁ బ్రతిమాలి'వేడహరుఁడు

చ. మునితనుజన్మకంతమున ♦ మొక్కలుఁడై యముఁ జేసినట్టి యా
ఘనునకు కాలపాశయది ♦ కంఠగతంబయి కానుపట్ట నం
తనె పెనుమ్రోఁత బిట్టడర ♦ దారుణరోషపరీతచిత్తుఁడై
యనువుగ లింగమధ్యమున ♦ నద్భుతరీతిగఁదోఁచి యుద్ధతిన్. 281

* శివుఁడు త్రిశూలధారచే యమునిఁగూల్చి మార్కండేయున కభయ మిచ్చుట *

చ. కరతలశూలధార యగు ♦ కంఠము గ్రుచ్చ నతండు శోణితం
బురవుగఁ గ్రక్కుచున్ దొలఁగి ♦ యుర్వి నమాంతము గూలినంత నా
దరమున బాలునెత్తివయిఁ ♦ దాఁజెయినుంచి కుమార! యీవిభున్
వెఱపునుమాని యిష్టసుల ♦ వేఁడుము బాడముగా నొసంగెదన్. 282

గీ. అనిన మునివృత్తుఁడు ♦ యడుగులంటి
వాఁడి యిక్కాలు బ్రదికింపు ♦ రాజమకుట!
యెట్టులైనను నాకోస ♦ మీశ్వరుఁడిట్టు
లయ్యె నండఱకును శుభం ♦ బగుత సతము. 283

— * శివుఁడు మార్కండేయు ప్రార్థనచే యముని జీవింపఁజేయుట * —

వ. అనిన నమృతాంశుమౌళి యంతకున్ మరల జీవింపఁజేసియూతని కిట్లనియె.

చ. ఎఱుఁగవె? నాదుభక్తుల మహిన్ ఘనశక్తుల బుణ్యయుక్తులన్
మఱచితివే! ననున్ బలసి ♦ మానసమందు నికేని యెట్టిలో
గరువముఁజెంది నాయలరు ♦ గాదిలిభక్తులపైనఁ జేయుడన్
దొరకొన కిట్టిబెట్టిదపుఁ ♦ దుందుడుకుల్ పొనరింపఁబోకుమీ! 285

వ. అనిన నంతకుండు నుదుట నంజలిన్ గదియించి మ్రొక్కి యిట్లనియె.

గీ. దేవరయె పదియూజేసు ♦ లీ వసుగున, కాయువంచు వచించుట ♦ యరసి యేను
పాశమును వేసితిని ముని ♦ బాలునిపయిఁ, దలఁపునకు రాదు నాకు నా ♦ తప్పిదంబు

వ. అనిన శివుఁడు ముదహాసంబుచేసి యిట్లనియె.

గీ. ఎప్పటికిఁ బదియూజోడ్లు ♦ యెలయయున్ను, తోడనొప్పెడునాయువు ♦ బాడిమీఱి
నిచ్చితిని దాని నిప్డు నీ ♦ వెఱుఁగకిట్టు, లాఱడికి నోడిగట్టితి ♦ వైనఁజనుము.

వ. అనుచుండ నారదోద్బోధితుఁడై మృకండుమునియును మరుద్వతియును గుమా
రుని జాడలరయుచు నచ్చటికిఁ బచ్చి యవ్విధమంతయున్ గాంచి యఖిలేశ్వరుని

దయామయత్వంబుఁ జెక్కుభంగులఁ బ్రశంసించుచుండిరి. నారదుండును నచ్చటికి వచ్చి మహేశ్వరునకు మ్రొక్కి యమునిఁ గుశలం బడిగిన నంతనిమోద యముండు విన్నఁబోయి శివుని సెలవొంది నిజపురంబునకుఁ జనియె. శివుండును శివయును మార్కండేయునిఁ జూచి యిట్లనిరి. 289

* పార్వతీపరమేశ్వరులు మార్కండేయునకు బ్రహ్మకల్పాంతాయువు నిచ్చుట *

శా ఎవ్వఁడజకల్పమగునొ యిఁకెవ్వఁ గడలి
జలజనయనుండు పటవ్రతాళాయి యగునొ
అంతవఱ కీవు వుడయిపై నధివసింపు
కరము చిరజీవియగుచు మృకండుతనయ! 290

వ మఱియు నీయొనరించిన స్తవరాజం బెవ్వరేని యస్మదీయలింగసన్నిధిఁ జేరి పఠించిరేని యవ్వారలు మృత్యుభయంబుఁ బొందరని వరంబిచ్చి మృకండు మునినిఁ జూచి మునీంద్రా! వరంబు లింకేమేనిఁగోరుదువేని నిచ్చెద ననిన నతండిట్లనియె. 291

శా. ఇంతకన్నవరంబు నాకేమివలయు, దేవ! తీర్చితివయ్య! నా దీనదశను
దయకుఁ బాత్రునిఁజేసి నన్నదనిపినావు, వరద! యేమనిపొగడుదువలఁతినగుము

వ. అని యమ్మునిదంపతులు మార్కండేయుండును మహేశ్వరులకు మ్రొక్కిన యంత మహేశ్వరు లంతర్ధానంబు నొందిరి. నారదుండును శివుని గానంబు గల్పుచు యథేచ్ఛఁ జనియె. మృకండుదంపతులు గొమరునిఁ దోడ్కొని స్వాశ్రమంబున కరిగి సుఖంబుండిరి. 293

క. ఈచరితం బెవ్వఁడుగా,నీ చదివిన వినిన మిత్తి నెట్టి చిరాయు
శ్శ్రీచెలువుమీఱు సౌఖ్యము, లావందకిరీటిదయను నందుదురు భువిన్.

వ. ఇట్లు శివుండు మిత్తిన్ భంజించి మరల సంజీవితున్ జేసెనని వాయుభట్టారకుఁడు మునులు దేవా! మున్నుపమన్యుమునీంద్రుండు శ్రీకృష్ణునకు శైవదీక్ష యొసంగిన పిదప శివతత్త్వరహస్యం బఖిలంబును దెల్పెనని విందు మా యనఘుండు గోవిందున కెద్దియెల్పెనో యద్ది బోధింపుమనిన ననిలుం డిట్లనియె. శివదీక్ష బొందిన శ్రీకృష్ణుం డుపమన్యుండు యిట్లర్థించె. 295

క. దేవా! వినఁదలఁతు మహా, దేవోక్తము వేదసార దీపిత మాత్మ
శ్రీవిజ్ఞానము నిజభ, క్తావళికిఁ ముక్తిజనక యగునద్దానిన్, 296

గీ. భక్తి లేనట్టి వారి కర్ప్రాజ్ఞులకును, గోచరముగాని దెంతయు ♦ గూఢమైన
వాఙ్మయాతిదడంగములనుసాంఖ్యమునసిద్ధ, తంబయిన దాని దెల్పుము ♦ తాపసేంద్ర.

— * ఉపమన్యుమని శ్రీకృష్ణునకుఁ దెల్పిన ఆత్మజ్ఞానము *—

క. అనుడు నుపమన్యుఁడిట్లనె, వినుమిఁకఁ దెల్పెదను సర్వ ♦ దేవో క్తము శ
ర్వునిచేఁ బరిభాషితమును, ఘనము ననాయాసమోక్ష ♦ కారణము హరీ! 298

మ. మును నవ్యక్తమునుండి శర్వుఁడు జగ♦మ్ములఁ సృష్టిచేయంగ నీ
హను మున్మించుగ దేవపూర్వ నల♦ బ్రహ్మన్ బ్రీతిఁ బుట్టించె న
ఘ్ఘనుఁడున్ దండ్రిని సర్వకారణునిఁ దాఁ ♦ గాంచెన్ మహాదేవు నం
తనె రుద్రుండు సృజింపు విశ్వమని వే♦దంబుల్ సమర్పింపుడున్. 299

గీ. అతఁడు జగమసృజించి వ♦ర్ణాశ్రమవ్య, వస్థ వేత్తలు చేసె స♦వంబులొసఁగు
సోమువెడలించె నాతని♦చొప్పునన్ధ, రాగ్నిరవిసుర రాద్యజ్ఞ ♦ హరులమరిరి. 800

క. వారందఱు వేగంబుగ, శ్రీరుద్రాధ్యాయగీతి ♦ శివుని నుతింపన్
భూరికరుణాలుఁడై య, వ్వారలముందఱను దోఁచె♦వైభవములరన్. 801

గీ. అంత లీలార్ధమై యమ్మ♦హాత్ముఁడవ్వు, వారిజ్ఞానంబును హరింప♦వారలపుడు
నీవెవండవనుచు మోహ♦నిష్ఠితులయి, యడుగసురలకు రుద్రుఁడి♦ట్లనియెవేగ.

గీ. నేనొకండనె పూర్వుండ♦నైన తొలుత, నుండియుండితి నిప్పుడు♦నుంటి నుండఁ
గలను నాకంటె నన్యుఁడొ♦క్కండు లేఁడు, నేనెనడిపెద జగముల♦నెమ్మిఁగనుచు

ఆ. ఇట్లు చెప్పి రుద్రుఁ♦డెలమినంతర్ధినిఁ, జెందెనంత సురలు ♦ చేవదక్కి
పరమశివునిఁ గనక♦భక్తితోడ నథర్వ, శిరసుతోడ నుతులు ♦ చేసిరంత. 804

క. వారల ననుగ్రహింప ను, మారమణుఁడు దేవితోడ ♦ మస్త్యుల యెదుటన్
భూరికరుణాహృదయుఁడై, చేరఁగ నవ్వారుగాంచి ♦ చెలఁగి వ్రణుతులై. 805

గీ. పరమభక్తి యెడమ్రక్క♦భాసిలుగ, సిద్ధులౌ పాశుపతు లోలి ♦ సేవసల్ప
యోగులకు నెదఁ గన్పడు♦చుండువాని, శివునిఁజూచి నుతుల్ చెక్కు ♦ చేసిరంత.

వ. పరమేశ్వరుండును గృపచే నవ్వారిన్ గాంచి సంతుష్టుండనైతి ననుము దివ్య
జను లాదరంబున నిట్లడిగిరి. 807

గీ. దేవ! నీకపచితి యెట్లు♦దీర్చవలయు, నెవనికర్చయుం దధికార♦మేర్పడునొ యా
థార్థమంతయు మాకిప్ప♦డానతిమ్మ, నుమ శివుఁడల్పహాసంబు♦నుంబొసర్చి.

—* శివుఁడు దేవతలకు సూర్యాత్మక విజ్ఞానవ్రత జూపుట *—

క. జీవినిఁ గని యంత మహ, జీవుఁడు సూర్యాత్మకంబు ♦ దివ్యతనువు స
ద్భావంబునఁ జూపుటయున్, దేవతలంతయును జూచి ♦ తేఱువ మెఱయన్.

సీ. ఘోరమనుసకలాశ్చర్యగుణయుతమును,సర్వతేజోమయంబును♦శక్తియుతము
అప్రభుజము చతుర్వక్త్రమద్భుతమును,నర్ధనారీకమనుగాంచి♦మారుసమొంది.

క. తెలిసిదివాకరుఁడవనిఁ, గలుషవిరాజైన జీవిఁ ♦ గనుగొని భువనం
బులు తన్మయములుగాఁగని, సలిలము నర్ఘ్యమునుబట్టి ♦ సల్పిరిటు నుతుల్.

క. సిఁధూరవర్ణనకు సం,ధ్యిందనగోవిందధాత్ర♦కారణునకునున్
సుందరసుమండలున కర, విందధరున కబ్జనేత్రి♦విలసితునకునున్. 312

క. కనకమణిభూషణునకును, ఘనరవిరూపునకు నాది♦కారణునకు వి
ష్ణునకును బ్రహ్మకునున్ రు, ద్రునకు కార్యాసహితునకు నుతులివె శివునకున్.

ఆ. రత్నపూర్ణంబు సనువర్ణరసము సకుళ
సుమమును సుఖంకు మాధ్యంబు ♦ సువ్రిశస్త
మును సహేమపాత్రింబును ♦ మోదమెసఁగఁ
గొను మెసంగెద మర్ఘ్యమున్ ♦ గోశతాంగ! 314

వ. అని ప్రార్థించి పరమపురుషున కర్ఘ్యంబు లొసఁగిరి.

ఆ. ఇట్లు లినమండలఁబ సనఁదివుమీఱి, శివుని నవధానమునఁ బూజ♦చేసి యెవ్వఁ
డర్ఘ్యమిచ్చునో కాలత్రి♦యంబునందు,వాని కిలదుర్లభము లేదు♦పడయుము కీ

వ. మఱియును

క. ఈస్తుతి నెవ్వండేనిఁ బ్ర, శస్తమతిన్ జపముసేయు ♦ జదువుచునుండున్
నిస్తులవిభవములొందును, స్వస్తిన్ జేకొను నతండు ♦ సత్యమిదియగున్. 316

— * తిరోహితశాస్త్రప్రతిష్ఠ *—

ప. అంత మండలాంతర్గతుండగు హరుండు సర్వాగమోత్తరంబగు కాస్త్రంబు
నొసఁగిన నందుఁ బూజాధికారంబు ద్విజాతుల కని యెఱిఁగి మహే
శ్వరుని సెలవొంది బృందారకు లందఱు యథాగతంబుగఁ జనిరంత నెద్దకాలం
బున కాశాస్త్రంబు తిరోధానంబగుడు నొకప్పుడు మహేశ్వరిచే సంబోధితుండై

శివుండు మరల సర్వాగమోత్తరంబగు శాస్త్రంబు ననువదించె, నద్దివ్యబ్రహ్మను మతి నాచే నగస్త్యునిచే దధీచి మున్నగువారిచే స్వయంబుగ శివావతారంబులచేతను లోకంబునఁ బ్రవర్తితంబయ్యెనయుడుఁ గృష్ణుఁడు మహాత్మా! యిఁకను జగత్కారకునిఁగూర్చి శోధింపుమనిన నుపమన్యుండిట్లనియెం. మున్నొక మాఱు ముముక్షులగు మునులు గొందఱు బ్రహ్మవాదులై సంశయాపన్న మనంబులతో నిట్లు వితర్కించిరి.

— * ఉపమన్యుఁడు కృష్ణునకు జగత్కారకునిగూర్చి చెప్పుట *—

గీ. ఎద్ది కారణమగుబ్రహ్మ మెందువలన, బుట్టినాఁడమిఁ గెడ్డాఁడ ♦ బోషితులము
ఎందునున్నారమిట్టుల ♦ నీసుఖ తది,తరములందు వర్తింతుము ♦ తనిలిసతము.

గీ కాలమె స్వభావమొకొ యఁక్కడిదినియతి
యో యదృచ్ఛయో భూతంబు♦లో ప్రకృతియొ
పురుషుఁడో వీనిసంయోగ♦మో యరయఁగఁ
గారణము లొని జడము లెఁక్కడనుగాని. 819

క. పూరుషుఁడునుఖ యుసుఃఖ ము,గారణమగుకొకొ విభుఁడుగానియతఁడిటుల్
సారెకుఁ బరస్పరంబు వి,చారణ యొనరించి ధ్యాన ♦ సంగతినంతన్. 820

గీ. అపుడు నూచిరి ముకులు దో♦వాత్మశక్తి, నీశ్వరునిఁ ద్రిగుణాబుల♦నెతయుచుఁ
గూఢమగుదానిఁ బాశంబు♦గుశలగతినిఁ, ద్రెంచుదాని వివేకంబు♦పెంచుదాని

గీ. ఆపెచే భిన్నపాశులై ♦ యచ్ఛదృష్టి, సర్వకారణకారణు ♦ శక్తిమంతు
నమ్మహాదేవుఁ బొడఁగని♦ర్ప్రమేయు, నేకభేదమై యెల్లెడ♦నిసఁగువాని. 822

వ. అద్దేవుని ప్రసాదయోగంబునఁ బరమంబగు యోగంబునను దృఢంబగు భక్తి యోగంబునను దివ్యపదంబు నొందిరందున. 823

గీ. అట్టి చిచ్ఛక్తితోఁ గూడ ♦ నమ్మహేశు
నెవఁడెఱిఁగి హృదయంబున ♦ నెన్నుఁ జూచు
అట్టి వానికి శాశ్వతమైన శాంతి
యపుడు పెఱకెవ్వ డమర ♦ట్లరయు మెదను. 824

గీ. విప్రయోగంబు శక్తితో ♦ వెలయ దెపుడు
మశక్తుండు శివునకే ♦ చందమునను

ఈ ద్వయంబు ప్రసాదంబు ♦ నెలమిఁ జెంది
కిరతలస్థితముగ ముక్తిఁ ♦ గాంచు జనుఁడు. 325

చ. శివుఁడెటు సర్వశక్తయయి ♦ చెన్నెసలారునొ విశ్వకోటికా
శివయును సర్వశక్తియయి ♦ చెన్నలరారు నటుల్ సతంబిఁకీ
కవకు వియుక్తయుండదు వికర్తనమూర్తికి దీప్తికిఁ బలెన్
గుసలయనాథ కౌముదులకున్ బలెనారయ మబ్జలోచనా! 326

గీ. శివుఁడులేకయె శక్తిరాఁజిల్లఁ దెవుడు, శక్తిలేకయె శివుఁడట్లుఁచెల్వమరడు
శక్తిశక్తిమంతులట్లుఁసంతతము పరస్పరాపేక్షతోనున్కిఁరాణవెలయు. 327

క. శివతో శక్తుండయి తా,శివుఁడు జనంబులకు నెప్పుఁసేయు సకలవై
భవములఁ గైవల్యంబును, శివ చిన్మయి యాద్యశక్తిఁశివునకు శౌరీ! 328

చ. అనవుడుఁ గృష్ణుఁడిట్లనె మఁడాననసన్నిభ! జ్ఞానమూర్తి! నీ
వనయము శిష్యపాశపరిణాధ్యుఁడ వీశ్వరతత్వయోగచిం
తనుఁడవు నీముఖాబ్జశివతత్వసుధారసధార లాని తృ
ప్తినిఁ గొనజాలకుంటి నిటు ♦ దెల్పుము శార్వవిభూతి నింకనున్. 329

గీ. మును జగన్మాతశర్వాంకమునవసించి, లోకనిశ్రేయసంబెంచిలోకగురుని
శివునినేమిప్రశ్నించెనో♦శివకుమారుఁ,డేమి తెల్పెనో యెఱిగింపుమీవుదుదయను.

వ. అనిన నుపమన్యుం డిట్లనియె.

— * ఉపమన్యుఁడు కృష్ణునకు ముఖ్యాంశంబును జెప్పుట *—

న. వినుము యదువంశమౌక్తిక! ♦ విశ్వగురుండు హరుండు మందరా
ద్రిని నొక చారుకందరసరిత్తటదివ్యవనస్థలిన్ జగ
జ్జననియుఁ దా విహారమును ♦ గల్పుము నెచ్చెలి దెచ్చినట్టి నూ
తనవికచప్రసూనదళతామములన్ గయిసేయఁగా నుమన్. 331

గీ. తనదుతొడ నొక్కఁడేసి నితాంతకాంతుకమున కీల్జడఁగైసేసి ♦ కడిందిహర్ష
మొప్పనున్నతతిన్ దేవిఁయొప్పుమీఱి, విభునిలోలోపకృతి కిటుల్ ♦ వేగనడిగె.

గీ. దేనిచే వశమయ్యెదుఁదేవదేవ!, అల్పశక్తులు నశ్వరాత్మలైన యట్టి
మానవులకీవుపచియింపుఁమా!కరంబు, నాదుచిత్తంబుపొంగనానందమునను.

వ. అనియడిగిన మహేశ్వరికి మహేశ్వరుండాదరంబున నిట్లనియె

గీ. కానుపత్యుండ నెవ్వడునుగర్మమునను, జపమునన్‌దపమునను విజ్ఞానమునను
నన్యమున దేనిచేనఁగనవధరింపు, భక్తిచేతను వశమాడుభక్తతతికి. 883

గీ. భక్తియొక్కఁడుగలిగినఁబఁగతి!మాని,నుఁకువశమాడుఁబేమతోఁజూడఁబడుదు
మాటలాడుదుమిట్టిదుమతియు నెంత, యేనిప్రియమొనరింపుదునిగురుఁబోఁడి! 884

శ. దానన్‌బడయఁగ వలయు న,నూనంబగు భక్తి భువి నఁనున్ గోరెడున
మ్మానవులు వర్ణయుక్తులు, మానిని! ధర్మాభివృద్ధి మనుమురుదీనన్, 885

గీ. భామ! వర్ణాశ్రమాచారపరులకే యె,సంగు నచ్చంపుభక్తి పొసంగదన్య
జనులకిది మామకాజ్ఞచేవనబద్ధవుఁడు, వారలకుఁగూర్చుచుండును వైభవముగ

శ. మతీయు వర్ణాశ్రమధర్మంబుగూడ నాచే నుత్పాదింపఁబడి చతుర్ముఖునిచేఁ
బ్రవర్తింపఁజేయఁబడినదాఁట నన్నుఁ గోరువారెల్ల నియతితో వర్ణాశ్ర
మధర్మంబు ననుష్ఠింపవలయును. అట్టి వర్ణధర్మానుష్ఠాతలకే మదీయభక్తిజ్ఞా
నంబులం దధికారం బన్యులకులేదు.

ఆ. అందుఁజేసి మామకాజ్ఞానువర్తులై, వర్ణధర్మనిరతి వాసిమీఱి
భక్తిఁజెంది పాపపాశంబులను బాసి, నన్నుఁజేరవలయు నలిననేత్ర! 889

వ. అనియిట్లు చెప్పినంత నమ్మహేశ్వరి సంతుష్టయై భక్తిభావంబునఁ బరమేశ్వరు
నుపాసించెనని శ్రీకృష్ణుం డాముష్మికఫలదాయకంబగు శివపూజాక్రమంబు
నుపదేశింపుమనుడు నుపమన్యుం డిట్లనియె.

—* ఉపమన్యుఁడు శ్రీకృష్ణునకు శివపూజాక్రమంబును జెప్పుట *—

సీ. వినుముంజకేశ! వి శ్వేశపూజాక్రమం, బాముష్మికఫలంబు నంతనిపుడు
దీనిఁబోలెడునద్ది త్రిభువనంబుల లేదు, పుణ్యాతిశయ యుక్తభూరిగరిమ
అజహరిరుద్రులు హరిహయుండాదియౌ, దిక్పతుల్ భాస్కరాదిగ్రహములు
అలవశిష్ఠాది మహర్షివర్యుల్లు, నంది మహాకాలనాథ ముఖ్య 841

గీ. గణములు రసాతలాదిలోకములనొవ్వ, తక్షకానంత ముఖ్యులౌదందశూక
రాజులీయర్చనంబును రాణగదుర, గలిపి పడసిరి తత్పదంబులనుసతము

వ. కావున నట్టి యర్హాపరికారం బుపదేశించెద సావధానంబుగ వినుము.

గీ. తెల్లనా మంచిగంధంబు తీర్థమునను, శంభులింగంబునఁ శివస్నానమాడ
జేసి యవదాతవిశదశుశేయములఁ, బూజయొనరించిభక్తిమైత్రొక్కవలయు

వ. ఇట్ల ధనవంతుఁడగునేని

తే. రత్నములచేతఁగాని స్వర్ణమునఁగాని, పద్మపీఠంబుఁదీర్చి ' పరగ కేస
రముల మధ్యమునందు లింగమునుగంధ,లిప్తమంగుష్ఠనిభము లలిగఘటించి.

వ. లింగంబుయొక్క వామభాగంబునందుఁ బరాంబికను సంయోజించి బిల్వపత్రిం
బుల గౌరీశంకరుల నర్చించి

తే. అగరుదక్షిణపార్శ్వంబు'నందు నునిచి, మణిశిలన్ బశ్చిమమున న'మర్చియు త్త
రమునఁ జండసమీపుఁగా పూ'ర్వదిశయందు,నిందుగాహరిదళమర్ప'ణంబుచేసి

క. సురభిళకుసుమంబులను రుచిరబిల్వదళంబులను వి'చిత్రసుమములన్
హారువుగఁ బూజించి ఘృతా, గరుగుగ్గులు ధూపమును ద'గనొసఁగి యంతన్.

వ. అతినూత్నంబులు ధవళంబులగు వస్త్రంబుల సమర్పించి సర్వోర్వీపంబుల వెలి
గించి ఘృతమిశ్రితంబగు పాయసంబును నివేదించి ప్రదక్షిణనమస్కా రస్తవం
బులొనర్చి తీమాపణంబు నర్థింపవలయు ననంతర ముపాసకుఁడు దక్షిణా
మూర్తి నాశ్రయించి సర్వోపహారసమ్మిశ్రంబగు నైవేద్యంబును శివమంత్రం
బులతో శివునకు సమర్పింపవలయు నిట్లు పంచగంధమయంబును శుద్ధంబును
నగు లింగంబు నెవ్వండు నిత్యంబర్చించునో యట్టివాఁడు సర్వాఘముక్తుండై
శివలోకంబునొందు నందుసందియంబులే దీరహస్యంబగు శివలింగ మహాప్రతంబు
భక్తుండవగు నీకుఁజెప్పితి నీవును శివభక్తుఁడుగాక మఱియొకని కొసంగకు
మనుటయు శ్రీకృష్ణుండింకను శివలింగతత్త్వంబును బూజావైభవంబును యోగ
రహస్యంబులనుగూఁచి యడిగి తెలిసికొని కృతార్థుండయ్యెనని వాయుదేవుండు
మునులకుఁజెప్పి యంతర్హితుండయ్యె నంత నటునాఁటి ప్రభాతంబునఁ దపో
ధనులగు నానామునీయశులు సత్రాంతంబున నవభృథంబునొనర్చి బసన్న
స్వాదుసలిలయగు సరస్వతీనదిన్ జేరి యందు శివులగు తేజ్జలంబులస్నానమాడి
దేవతితర్పణంబు లొనర్చి పూర్వవృత్తాంతంబును స్మరించి వారణాసికేగిరి.

తే. అందు నత్తరవాహినీనైన గంగ, మునులలొనరించియల యవిముక్తనాథ
లింగమును విధినర్చించిలీలమఱలు, చుండ నచ్చోట నొకతేజ ముద్భవించె 147

క. ఆతేజ మర్కకోటి,ప్రాతఃప్రతిమానమగుచు ' పరుసగ రోదఃస్థితంబై కరమలరుడుఁ, గాతుకమున మునులు మహాము'గాఁచుచునుండుఁ.

గీ. పాశుపతులగు సిద్ధులుపరమమునులు, భస్మసంఛన్నతనులు తపస్వి లట్టి
తేజమునవచ్చి చేరి యందే విలీను, లైరియత్తేజమటుమీఁదనంతరించె. 349

క. అదిగని నైమిశవనమునఁ, బొదలెడు నమ్మునివరులు ప్రభూతాశ్చర్యం
బొదవఁగ నిది యేమని యజ, సదనమునకు మేరువనికిఁజనిరి రయమునన్. 350

—* నారదుఁడు తుంబురునితో సామ్యంబుఁ బడయుట *—

క. ఇంతకుమున్నే పవనుం, డెంతయు వేగముగ నటకునేగి విధికిఁ గా
లాంతకతత్త్వము మునులకు, నంతయుఁ జెప్పితిని సత్రమవసితమయ్యెన్. 351

గీ. నీవు సెల వొనరించితి నిగమవంద్య!
యనుచు విజ్ఞప్తి యొనరించి యబ్జభవుని
యానతిఁ గొని నిజపురి కరిగె నంత
బ్రహ్మ యాస్థానికోగ సురలు గొలువఁగ. 352

గీ. అందుఁ దుంబురుతోఁ గలహాశనర్షి
గానమున స్పర్ధసేయుచుఁ గడిఁది పూనికి
నాఁడు తనశక్తిఁ జూపింప వేఁడుటయు వి
రించి యియ్యకొనియెను జేరిరి పలువురు. 353

వ. గంధర్వోలప్సరోజనంబులు గీతవాద్యతత్పరులగువారు చేరి రాసమయంబున
సభాప్రదేశంబు మిక్కుటంబుగ నిండియున్న కతంబున ద్వాస్థులనులు నైమి
శారణ్యమునుల నడ్డగించుటఁజేసి యవ్వారు సభాలయంబుఁ బ్రవేశింపలేక
తత్కార్శ్వంబునఁగూరుచుండి యుండిరంత. 354

గీ. నారదుం డాతితేటి గానమున నాఁడు
తుంబురునితోడఁ దాఁ దులఁదూగె నపుడు
బ్రహ్మదేవుండు మెచ్చి నారద మునికిని
దుంబురున కనపాయసఖ్యంబుఁ గూర్చె. 355

వ. అంత నారదుండును

క. కైలాసపర్వతంబున, శైలాదిమునీంద్రనతను శంభునకును వీ
ణాలలితకౌశలంబును, జూలఁగఁజూపింప గీతచతురుల తోడన్. 356

వ. తుంబురుఁ దోడ్కొని బిరబిర జనుచుండ నైమిశమునులు దాసి బ్రహ్మ
సభాప్రవేశంబు నర్థింపుము నతండు బ్రహ్మకొఱఁగాఁది యాస్థానముఁ జేయుఁడని

దొవారికులకుఁజెప్పి చనుటయు వార లట్లొనర్ప నమ్మునులు బ్రహ్మన్‌జేరి సాష్టాంగమొంది కలిచిన నలువయు నవ్వారల కుశలం బడిగి యిట్లనియె. 357

క. మీసమాచారమంతయు నాసదాగతి ముఖమునను నింతకున్ మున్నె తెలిసికొంటి నలఁడు మీసముఖముఁ బాసి యవలకేగి, నంతమీఁదియుదంతంబు నంతఁ జెప్పుడు

వ. అనుటయు మనులవబృథావసానంబున వారణాసి కేగుటయు నందు గంగాస్నానం బొనరించి దేవప్రతిష్ఠితంబులగు శివలింగంబుల దర్శించుటయు నవిముక్తేశ్వరలింగంబు సర్శించుటయును నాకాశంబున మహాతేజం బొకఁడు గన్పట్టుటయు నందుఁ బాశుపతసిద్ధమునులు చెంది తిరోధానంబు నొందుటయు నద్దాని యాధాత్మ్యంబు దెలియకుండుటయు నటుమీఁదఁ దమ సన్నిధానంబున కరుగుదెంచుటయ ను జెప్పి పరిణమిల్లిన విని చతుర్ముఖుండు శిరఃకంపం బొనరించి గంభీరవాక్కుల నిట్లనియె. 359

తే. దానొ నె మోక్షలక్ష్మి నియతమ్ముగ సత్రిమునందు శంకరున్
లోకగురున్ భజించితిరి లోలతఁదక్కి మునీంద్రతల్లజుల్!
మీకిది భావినూచకము మీరలు గన్గొనినట్టి తేజమా
శ్రీకరుఁడౌ మహేశ్వరుఁడు చెందుదు రీరలు దత్ప్రసాదమున్. 360

క. అట్టిసమయమునఁడగ్గ్రతొనధవశ్యపను, మీరలిఁక దక్షిణంబగు మేరుశిఖర
మునకుఁ జేరుఁడు మామక పుత్త్రుఁడౌస, నత్కుమారుండచటనుండు నందిఁగొనుఁడు

—బ్రహ్మ సనత్కుమారుఁడొందెయై శాపమోక్షమొందిన తెఱఁగు చెప్పుట—

చ. శివుఁడును మున్ను నాఁగొమరుఁ జేరఁగవచ్చినఁ జూచి నాతనూ
భవుఁడు భ్రమంబుఁ జెంది గరువంబున వందనపూజనాదికా
ర్హావిధుల సల్పకున్నఁగని యక్కట తండ్రుఁడు గిన్కమేటిలో
ఁబవయి చరింపుమిందని శపించిరయంబున శాపమీయుఁడున్.

క. పుత్త్రికుఁడు లొట్టియై కిడుఁ బొరుబుచుండ
నే మహాదేవు నంబను నిష్ఠఁగొలిచి
నందినిన్ బుజ్జగించి నానందనుకథ
నుష్ట్రితనుఁ బాపితి స్వమూర్తి నొందెనతఁడు

తే. అత్తతి దేవదేవుఁడు మహాదృతి నందినిఁ జూచివల్కె ధీ
రోత్తమ! బ్రహ్మపుత్త్రుఁడితఁ డుల్లమునన్ ననుఁబోల్చలేక కిం

చిత్తప్రచారంబెంది యిట్లు । శిక్షితుండయ్యెనీ రీతి మదీయ భా
స్వత్తరత త్వమున్ దెలుపు । చక్కని శిష్యుండునీకుఁ జేకుఱెఁ. 864

గీ. ఇట్లు నందికిఁ జెప్పి మ। హేశ్వరుండు, నందియును జిత్తనందు నా।నందమొంది
విభుని యాజ్ఞతలన్ దాల్చి। వేగనిటకు, రాఁగడఁగియుండెనీ।గతి వేగమాను,

గీ. నాదుసెలవున నందిప్ర। సాదమొంద, నందుఁ దపియించుచున్న నా।నందనుఁడుస
నత్కుమారుని కడకేగి। నందికేశ, బోధలను వినుఁడిఁకమీఁద। మునితిలకులు!

— * నైమిశమునులు స్కందసరోవరంబుఁ జేరుట *—

వ. దానమీ రచిరంబుగ శివప్రసాదంబు సమకూరుననుటయు నవ్వారలు సుమేరు
దక్షిణంబందలి కుమారశిఖరమ్మునఁ దనరు నమృతాచ్ఛస్వాదుశిశిరాగాధల
ఘూదకంబును సర్వర్తుస్ఫుటకుసుమసుందరీరంజితానేకతరువాటికాచ్ఛాదిత
ఫలదిబ్మఖంబును, వరితస్సంఘటితాయశవిభాస్వరస్ఫాటికోపలవేదీవిరాజితం
బును స్థూలనీలశిలామయసుధావతరణారోహవిలసితంబును గాంచనారవింద
సంచయానేకకుముదేందీవరసుందరంబును, రంగదుత్తుంగాభంగతరంగసంఘోభి
తంబును నగు స్కందసరోవరంబుఁగాంచి యందు

సీ. ఒకచోటమునుఁగుచు। నొకచోటఁ దేలెడు, గజయూథపతులన। క్కజముఁగనుచు
నొకచోటఁబల్దూప। నొందిబల్ వగువుల, బరతెంచులేళ్ళ యా।తురతఁగనుచు
నొకచోటఁ దటమున। నున్ఖాతకేళుల, నొనరించు వృషముల। యొప్పుఁగనుచు
నొకచోట నుదకంబు। నొంటియచ్చటినుండి, వెడలెడు నిమ్నాల। వేడ్కఁగనుచు

గీ. నొక్కచోనవగాహంబు। లొంది దేవ, మునిపితలతర్పణముసేయు। మునులఁగనుచు
నొక్కచోనంచపిండుల। నొక్కచోటఁ, గోకములమూఁకఁగనుచుబల్। పుతుకమునను

వ. అన్వేషింపుచుఁ బని సరోవరో త్తరతీరంబందుఁ గల్పవృక్షంబునీడను వజ్రమయ
వేదియందు మృదులంబగు మృగచర్మంబందుఁ గూర్చుండియుండినవాని నప్పుడే
సమాధినుండి బహిర్గతుండయినవాని యోగీంద్రులగు వలువురు మునీంద్రులచే
సేవింపఁబడుచున్న వానిఁ గుమారాకారుని సనత్కుమారమునినిఁ గన్గొని
ప్రణతులై తత్ప్రశ్నంబుననుసరించి తమ వచ్చినకతంబుఁ జెప్పుచున్నంత
నాకసంబునందు దివ్యులనగారామోఁతలతో భానుసన్నిభంబగునొకవిమా
నంబు దోఁచి యందుఁ గణేశ్వరబృందంబులతోఁ బరివేష్టితుఁడై సేవింపఁబడు
చున్న సుకీర్తి పాణివల్లభుం డపరవారుండు పొడనూపిన సనత్కుమారుం

డెదురొక్కని భోతఁగావించి గముచిశార్చనలఁ బ్రీతుఁజేసి దోయిలొగ్గి షట్సు లీయ లగు సైమిళమునలు బహ్మానుజ్ఞచేఁ దమయనుగ్రహార్థమై వచ్చిరని మూపిన నజ్జీవుఁడు సనత్కుమారునిపుఁడు లాలకించి దృష్టిపాతమాత్రంబున మునులపాశంబులఁ బ్రెంపివేసి యైశ్వర్యంబగు శివజ్ఞానయోగంబు సనత్కుమారునితోఁగూడి మనుల కొసంగి జయధ్వానములతోఁ దిరుగ శివసన్నిధానంబునకేగె సనుడు శౌనకాదిమునులు సూతునిఁగాంచి మహాత్మా! నందికేశుండు సనత్కుమారునకును షట్కులీయములుఁజకుఁ జెప్పిన శివజ్ఞానయోగంబందలి ముఖ్యసారంబు మా కెఱిఁగింపుమన సూతుం డిట్లనియె. 869

నందికేశుఁడు సనత్కుమారునితో మనులకుఁ జెప్పిన ముఖ్యసారము

— * లింగధారణము *—

గీ. వినుఁడు జ్ఞానసారంబున విమలమను బవిత్రమునగు శివలింగ విధధారణముఁగుఱించి వచించెను నందికేశుఁ, డెఱుఁగుఁడీ యదిమీరు మీఁద్రులార!

గీ. భ్రమరసంగతి టంబు భ్రమరమైన, కరణి శివలింగసంగతిఁగాంచి జీవుఁడభవుఁడగు నిట్లుశ్రుతిచెప్పు హరివిరించి, ముఖులుశివలింగధారణంబునుబడసిరి

క. మతియున్ గౌతమముఖుమని, వరులును దిక్పాలకులును వాసిగఁబాణిన్ శిరమునఁ బవిత్రమనుచును, హరువుగ శివలింగమొందిరరయుఁడు తపసుల్!

వ. ఆ లింగధారణంబునందును

గీ. స్ఫాటికంబును బాణంబుఁ బందికాంత
మయమునున్ దినమణికాంతమయము హేమ
రాప్యకృతమును శ్రీగిరి గాంవకృతము
నైన లింగంబు ధరియింప నగును మునులు! 878

వ. తక్కినవి పూజ్యంబులగవు, ధారణార్హలింగంబులెల్లఁ బంచసూత్రిఘటితంబులై యుండవలయు నీ లింగధారణంబు నిగమాగమకల్పోక్తప్రకారంబుగ నొంది యాసజ్జీవం బనపాయంబుగ శివలింగంబు నర్చించవలయు నిది వేదసారంబు జ్ఞానసారం బని యువదేశించె. 874

క. వులిపాకపత్రమక్తా, ఫలమఁజమూర్తి! పరమపావనకీర్తి!
లలితస్వచిత్తపద్మళ, సలదంబా! గిరిశమిథున జనసీ! లక్ష్మీ! 875

శా. ధవళేశలింగసంగత, ధవళపురీరాజ్యవిభవ ! దక్షిణభగినీ!
కవిజనసన్నుతచరితా! శివతత్త్వవిచారపూత ! శేముషి! జననీ! 376

శా. నాగేడ్భూషణపదరత, నాగాంబానుజ! నగేంద్రినాథకుమారీ
నాగాజినచేలార్చా, జాగరహృదయా! దయావిశా! లక్ష్మ్యంబా! 377

గద్య. ఇది శ్రీ బుధజనవిధేయ ముదిగొండ నాగపీఠేశ్వరనామధేయ
ప్రణీతంబైన శివపురాణంబందలి వాయవీయఖండంబు
సర్వము సంపూర్ణము.

శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీ శివాభ్యాన్నమః

శ్రీ శివపురాణము

విద్యేశ్వరఖండము

పీఠికావతారము

యాద్యటకులమండన!
శ్రేయస్సంపాదకేందు శేఖరపూజా
వ్యాయత్తాత్మాంబుజ! యన
పాయయశోధుర్య! వీర భద్రారాధ్యా!

వ. అవధరింపుము

క. సూతునితో మునితల్లజు, లాతతసంప్రీతి నిట్టు లనిరి మహాత్మా!
చేతము శుద్ధంబయ్యెఁ బు, నీతులమైతిమి కరంబు నీడగుబోధన్. 2

గీ. లింగపూజావిచారంబు లింగభేద, సంగతిని భూతి రుద్రాక్షసంగతులను
క్రమముతోడుతనవ్వానిఁగల్పమెఱిఁగి, తెలియఁజెప్పుముమాకిందుఁ జేటపడఁగ

వ. నావుడు సూతుండు

చ. మునివరులారా! లింగమును బూజయొనర్పఁగఁజెల్లుఁ బీఠమం
దున నిఁక హస్తపీఠమునఁ దోరపుభక్తిఁ జెలంగ వేదవి
ధ్యనియతి నాగమోక్తవిధిఁ దద్విధమున్ మును గొంతదెల్పియుం
టిని నిపుడున్ వచింతు వినుఁడీ సకలంబు ముదంబుమీఱఁగన్. 4

— * హస్తపీఠంబులందుఁ లింగమును బూజించిన ఫలములు *—

గీ రహిని వార్చనమందు బోరమునులింగ, మును యజించెద రద్దాన ముఖ్యమగుచు
లింగసంపూజనం బొప్పెసంగుబేర, పూజనముకూడ యుక్తమై పొల్పుమీఱు

క. పెఱవేల్పులకెల్లను నె, వ్వరునునఁ బ్రతిమార్చనంబె ' పరిభవిలు నిఁకన్
బరముఁడగు శివునకొక్కఁ, డరుదుగ నిత్తెఱఁగు ద్వివిధ'మర్చ తనర్చున్. 6

గీ. ధరఁ బ్రవృత్తనివృత్తపథంబునఁ'దనరి సతత,మైహికాముష్మికసుఖంబులనుమాత్ర'మభిలషించు
వాఁడు పీఠస్థలింగంబు'వాసియమరఁ, బూజసేయుఁగవలయును ' బొంకముగను.

వ. శాల్యన్ననై వేద్యం బొసంగి పూజావసానంబున సంపుటంబునందఁ చి పూజా
గృహంబున నుంచవలయును. 8

గీ. ఇఁక ప్రవృత్తినివృత్తుల'నెసఁగుమోక్షంబులను జెందఁ'బూనువాఁడు
ఆత్మకరపీఠమున లింగ'మర్థి సముచి,తార్చనముసేయువలయు నా'హ్లాదమొప్ప

వ. స్వభోజ్యపదార్థంబు నివేదనం బొనరించి పూజావసానంబందు లింగంబును
శిరోముఖోత్తరకాయంబునందు ధరించవలయును. 10

— * లింగభేదంబులు *—

గీ. తృతీయనకెవ్వ్ బాణలిం'గంబు రాజ్య,సంపదావహమగు నూరు'జాతునకు సు
వర్ణలింగంబు ధనధాన్య'వర్ధమిచ్చుఁ, బాదజుల కశ్మలింగంబు'వైభవమిడు. 11

గీ. స్ఫాటికము బాణలింగంబు'సర్వులకును, సర్వకామద మగును దో'షాపనంబు
లందుఁ బార్థివలింగమా'యైదువులకుఁ,బటికపున్లింగము వితంతు'భామినులకు

వ. పూజార్హంబై యభీష్టావహంబై యొప్పు

క. మఱియు నివృత్తిపథంబునఁ, బరఁగెడు విధవలు యజింప'వలె రసలింగం
